8306

సమోసు సంఖ్య 1.51...
25.1C

విషయ సూచిక.

118

ఐబిక్సు మేక ... 561
ఐబీరియగ్ పెనెన్సులా ... 561
ఐరన్ క్రాస్ బిరుదుచిహ్నము ... 561
ఐరన్ గ్గేట్సు నదిమార్గము ... 561
ఐరావతి నది .. 561
ఐరిష్ ఫ్రీస్టేటు ... 561
ఐరోపాదేశముల కాలమానము 561
ఐరోపా ఖండము ... 562
ఐరోపాలోని చిన్న సంస్థానములు 568
ఐర్లాండు దేశపు కౌంటీలు ... 568
ఐర్లాండు దేశము ... 568
ఐలంకుగ్రీసు భాగము ... 570
ఐంగారము ... 570
ఐశ్వంకస గోత్రము ... 570
ఐశ్వర్యము తగ్గితే ఆకలి ఎక్కువయగును 571
ఐశ్వర్యమున కంతములేదు ... 571
... ఐములు ... 571
ఐస్లాండ్ స్పార్ ... 571
ఐస్లాండు ద్వీప దేశము ... 571
ఐస్ బెర్గు ... 572
ఐస్ ఏజి సిద్ధాంతము ... 572
ఒఅక్షరమునకు జెందిన క్రైస్తవనామములు 572
ఒంటరులు (ధోరలు) ... 578
ఒంటికొమ్ము నీటిగుఱ్ఱము ... 578
ఒంటిమిట్ట ... 573
ఒంటిరెక్క వెల్లులి ... 574
ఒక అబద్ధమును కప్పుటకు నాల్గు ఇతర- 574
ఒక కంచానతిని ఒకమంచాన పరుండేవారు 574
ఒక కన్ను కన్నుగాదు ఒకకుమారుడు గతి- 574
ఒకచేయి ఎంతఊపినా చప్పుడుగాదు రెండు- 574
ఒకటేదెబ్బ రెండే ముక్కలు 574
ఒకనాటి విందు మరునాటికి మందు 574
ఒకరాజధాని నగరమున నితరదేశపు రాయ- 574
ఒకరికి ఉన్నదని దుఃఖపడుటలేదికక కన్ను 574
ఒకఒరలో రెండుకత్తులిముడవు. 574
ఒకఊర్కనేకత్రోవలు ... 574
ఒక్కాటిజమ్ ... 574
ఒక్కొకరాయి తీస్తూంటే కొండలైనా - 574
ఒడయర్ వంశ నృపతులు ... 575
ఒడలు తిరుగుటకు కారణములు 575
ఒడలు స్వాధీనంగాని ఇల్లాలు కాలిమట్టె - 575
ఒడలెఱుంగని శివమాడువారుందురా ? 575
ఒడ్డెపూడి పెద్దయ్యకవి ... 575
ఒడ్డిచెట్టు (మొండాశింగి) ... 575
ఒపేరా ... 575
ఒమార్ ఖాయ్యామ్ కవి ... 576
ఒరావోజాతివారు ... 576
ఒరిస్సాదేశము (ఓఢ్రదేశము) ... 576
ఒచ్ఛాసంస్థానము ... 577
ఒసేలా క్షత్రియులు .. 577
ఓ. అక్షరమునకుజెందిన క్రైస్తవనామము- 577
ఓంకార మాంధాత క్షేత్రము 578
ఓంకారము (ప్రణవము) ... 598
ఓకాలాజీ ... 579
ఓక్సాలిక్ ఏసిడ్ ... 579
ఓగ్స్టామ్ ప్రాంత విధానము ... 579
ఓగిరాల జగన్నాథ కవి ... 579
ఓగిరాల రంగనాథ కవి ... 579
ఓఘ (ప్రవాహ) చతుష్టయము 579
ఓఘవతీ నది ... 579
ఓజోకరైట్ ... 579
ఓజోస్,గాలి ... 580
ఓట్సు ధాన్యపు వ్యవసాయము 580
ఓటోమాన్ తురుష్కులు ... 580
ఓడలు ... 580
ఓడలు బరువుమోయు లెక్క 581

ఓఢ్రదేశము ... 581
ఓతప్రోత న్యాయము ... 582
ఓనమ్ పండుగ ... 582
ఓపనివారికి వద్దనినవారే బంధువులు 582
ఓపనివారు కోరని వస్తువులూ ఓర్చనివారు- 582
ఓపల్ రత్నము ... 583
ఓపియర్ ... 583
ఓపెర్ ... 583
ఓపెర్ ఫాండేర్మ్ ... 583
ఓపెర్ పట్టణము .. 583
ఓబీ ఓబీ నీవు దంచుతూంటు నేను ప్రక్కలు-583
ఓబ్లేటు స్ఫిరాయిడ్ ... 583
ఓమపు చెట్టు .. 583
ఓమార్ భాగము .. 583
ఓమ్నియమ్ స్టాకు ... 583
ఓమ్యూక్తవర శాఖ క్షత్రియులు 583
ఓరియంటలిజమ్ ... 583
ఓరుగంటి సోమశేఖర కవి ... 584
ఓరుగల్లు ... 584
ఓరోగ్రాఫీ ... 584
ఓర్లోఫ్ వజ్రము ... 584
ఓర్ఖాన్ ఇన్స్క్రిప్షనులు .. 584
ఓర్చితే ఓరుగల్లు పట్టణమౌతుంది అన్నట్టు 584
ఓర్చిన పసరముసకు దేటనీరు 584
ఓర్బిట్ ... 584
ఓర్మసు ద్వీపము ... 585
ఓలాజాతి ... 585
ఓలి తక్కువయని గ్రుడ్డిపిల్లను పెండ్లాడితే- 585
ఓలింపియా ... 585
ఓలింపైనిజమ్ ... 585
ఓల్డెన్బర్గ్ గ్రాంథుడచ్చీ . 585
ఓవర్ ... 585
ఓవెనిజమ్ ... 586
ఓషధులు ... 586
ఓషక్ కర్రెంటు ... 588
ఓషనోగ్రాఫీ ... 588
ఓస్మాసిస్ ... 588
ఓషీనియా ... 588
ఓస్మియమ్ లోహము ... 588
ఔఖ్యగోత్రము .. 589
ఔజపతశయనగోత్రము ... 589
ఔటవృక్షగోత్రము ... 589
ఔడులోమిగోత్రము ... 589
ఔడ్ (అయోధ్య) రాష్ట్రమేలిన నృపతులు 589
ఔతథ్య ఉపగణము ... 591
ఔక్షానా (జలయంత్రము) ... 592
ఔదధిగోత్రము ... 592
ఔదమేఘ గోత్రము .. 592
ఔదమేఘి గోత్రము ... 592
ఔదరి గోత్రము ... 592
ఔదకి గోత్రము ... 592
ఔదలి గోత్రము ... 592
ఔదవాహి గోత్రము ... 592
ఔదాజాయన గోత్రము ... 592
ఔద్గాలకి గోత్రము ... 592
ఔద్గాహమాని గోత్రము ... 592
ఔద్దాలకి గోత్రము ... 592
ఔథేయుకు ... 592
ఔపకత్సకి గోత్రము ... 592
ఔపగ దేశము ... 592
ఔపగవి గోత్రము ... 592
ఔపదవ గోత్రము ... 593
ఔపదహాని గోత్రము ... 593
ఔపధి గోత్రము ... 593
ఔపబిందు గోత్రము ... 593
ఔపమన్య గోత్రము ... 593

ఔపమర్కటాయని గోత్రము 593
ఔపమర్కటి గోత్రము ... 593
ఔపమిత్య గోత్రము ... 593
ఔపలేఖ గోత్రము ... 593
ఔపవత గోత్రము ... 593
ఔపవ్య గోత్రము ... 593
ఔపశ్వి గోత్రము ... 593
ఔపస్వస్థ గోత్రము ... 593
ఔమిల గోత్రము ... 593
ఔరశి గోత్రము ... 593
ఔరుక్షాయన గోత్రము ... 593
ఔర్ణనాభి గోత్రము ... 593
ఔర్వుఁడు ... 593
ఔలపి గోత్రము ... 593
ఔలోకి గోత్రము ... 593
ఔలోప్య గోత్రము ... 593
ఔవేయ గోత్రము ... 594
ఔశనస ఉపగణము ... 594
ఔశనస గోత్రము ... 594
ఔశీనరుఁడు ... 594
ఔషధప్రాయముగ మద్యపానము — 594
ఔషధమునకు అపథ్యమునకు చెల్లు — 594
ఔష్ప్రతిమ గోత్రము ... 594
ఔషస గోత్రము ... 594
ఔసిజ గోత్రము ... 594
ఔస్థకాయన గోత్రము ... 594
ఔహల గోత్రము ... 594
కంకంటి పాపరాజుకవి ... 595
కంకణ గ్రహణములు ... 595
కంకణబద్ధ పాణిగ్రహణము ... 595
కంకణములచెయ్యా కడియములచెయ్యా—595
కంకణరేఖ ... 595
కంకణుఁడు ... 595
కంకాదేవి ... 595
కంకాళమ్మ ... 595
కంకాళీ క్షేత్రము ... 596
కంకుఁడు ... 596
కంకుష్ఠము (స్వర్ణక్షీరి) ... 596
కంకుస్థానది (కకుస్థ) ... 596
కంకోష్ఠ వచనములు ... 596
కంగ్ ... 596
కంగ్ ఫుట్సు మతము ... 597
కంచి వీరశరభామాత్యకవి ... 597
కంచు ... 597
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా 598
కంజాతునులు ... 598
కంటకత్రయము ... 599
కంటకద్వీపము ... 599
కంటకన్యాయము ... 599
కంటకాక్షిత్రయము ... 599
కంటత్రయము ... 599
కంటికి దగులదగిన పుల్లను మొదటనే — 599
కంటికింపైతే కడుపున కింపగుట 599
కంటికిరెప్ప కాలికి చెప్పు కూడా — 599
కంటికోష్ఠి కానది ... 599
కంటేంగో ... 599
కంట్రకము ... 599
కంట్రాక్టు ... 600
కంఠకుబ్జ సన్నిపాతము ... 600
కంఠచామీకరన్యాయము ... 600
కంఠరి గోత్రము 600
కంఠేరణి గోత్రము 600
కండెన్సుడ్ మిల్కు పరిశ్రమ 600
కండెన్సుడుస్వీట్మిల్కు (డబ్బాపాలు) 600
కంత ... 600
కందకుతేని మరది బచ్చలికా ? 600

ట్ట ... 601
సనము ... 601
లపు కుంపల వ్యవసాయము 601
లము దుంప తీగ (గెనుసుగడ్డ) 602
శము . . 602
ట్ట . 602
రాయి . . 603
, తేనెటీగ .. 603
కీక కందు గోత్రము .. 603
శము . 603
రి సీమ . 603
రి రుద్రయ్యాచారి కవి 603
వ్యవసాయము ... 604
సన్నిపాతము .. 604
తము . . 604
దిక్కులుచూపు యంత్రము 604
నగరము .. 605
ము ... 605
నిర్ణేజన న్యాయము ... 605
బర్హి . 605
గాయన గోత్రము ... 605
ము ... 605
నుదు (పురంజయుడు) . . 605
) ... 606
.. 606
కుక్కవద్దకు కన్న కుక్కవద్దకు - 606
పాల చెట్టు ... 606
దూరు సంస్థానము ... 600
ం ... 606
కాయి చెట్టు ... 606
దేశము ... 606
స్టేటు ... 606
రపు చెట్టు ... 606

కచ్ఛదేశము, కచ్ఛదేశము, అశ్వకచ్ఛము,- 607
కచ్ఛేశ్వర దేశము ... 607
కజిలిర్మాకునది ... 607
కటకగవోదాహరణ న్యాయము 607
కటకము ... 607
కటకాముఖ హస్తము ... 607
కటకపయాది లెఖ్ఖ విధానము... 607
కటాయని గోత్రము ... 609
కటాస్ ... 609
కటాక్ష క్షేత్రము (కటాస్ గ్రామము) 609
కటికనేని రామయ్యకవి ... 609
కటుకరోహిణి చెట్టు ... 610
కటుకి గోత్రము ... 610
కటుచాతుర్జాతకము ... 610
కట్టు కథ . 610
కట్ట వరదరాజభూపతి ... 610
కట్టెకు ఇంటికి లోపనులు చెప్పేవారు- 611
కట్టెవాక పొయ్యితీర్పును ... 611
కట్ల చెట్టు . . 611
కట్ పరస్సు ... 611
కట్ యువర్ స్టిక్ అండ్ గో ఎవే 611
కఠోర గోత్రము ... 611
కఠోరకృత్ గోత్రము ... 611
కడచి బ్రతికితిమని గంతులు వేయరాదు 611
కడప జిల్లా ... 611
కడలి (కాయ) చెట్టు ... 612
కడలూరు జిల్లా ... 612
కడవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ 612
కడవ్రేళ్లైనా భూమియ్యందు మిగిలితే- 612
కడి గండముగాచును వత్తి మృత్యువుంగాచును612
కడుపుకూటికేడిస్తే కొప్పుపువ్వుల కేడ్చినదట612
కడుపు చించుకుంటే కాళ్ళపై నే పడుతుంది 612
కడుపుతోఉన్నమ్మ కనకమానదు వండినమ్మ-612

వ్యాసము	పుట
కడుపునిండితే గారెలు చేదగును	612
కడుపునిండిన బేరము ...	612
కడుపులోలేని ఆపేక్ష కౌగలించుకుంటే-	612
కడూకర గోత్రము ...	612
కణపకసపు చెట్టు ...	612
కణాదుడు ...	612
కణికుడు ...	616
కణ్వ ఉపగణము ...	612
కణ్వ గోత్రము ...	613
కణ్వ మహర్షి ...	613
కణ్వవంశ నృపతులు ...	613
కణ్వాశ్రమములు ...	613
కతారగామా దేవస్థానము ...	613
కతీరా ...	614
కతృణ గోత్రము ...	614
కత్తితీసి గంపలోవేసి పిడుదీసి పొడుచు-	614
కత్తినిచ్చుట ...	614
కత్తిపోటుకన్న కలముపోటు బాధకరము	614
కత్తిపోటుతప్పినా కలముపోటు తప్పదు	614
కత్తిమందు ...	614
కత్తిమందు చెట్టు ...	615
కత్తిమెత్తన అత్తమంచి ఉండదు	615
కత్తిసాము ...	615
కత్తు ...	619
కత్రిపుర బేరము ...	619
కథ లేక కథ్య గణము ...	616
కథక గణము ...	619
కథక గోత్రము ...	619
కథ (కథ్య) గోత్రము ...	619
కథాకాలి ...	619
కదంబకుల గోత్రము ...	620
కదంబకోరక న్యాయము ...	621
కదంబవంశ నృపతులు ...	621
కదంబ వృక్షము (కడిమి చెట్టు)	621
కదనార్భటుల్కు ...	621
కదమ్ నడక ...	621
కదలిక ...	621
కదళికారణ్యము ...	621
కదళీ వృక్షము	621
కదిరీపతినాయకుడు ...	621
కద్రువ ...	622
కధాత్రయము ...	622
కనక పురము ...	622
కనకము మంచిదైతే కాల్చునకు గీటునకు-	622
కనకవతి (పురము) ...	622
కనంద్రమ్ ...	622
కనడాదేశపు ప్రభుత్వము ...	622
కనడాదేశము ...	622
కనికరము ...	625
కని గుడ్డి విని చెముడు ఉండవు	625
కనుపర్తి అబ్బయామాత్య కవి	625
కనుబొమలు ...	625
కనుము పండుగ ...	625
కనెమ్‌స్టేటు ...	625
కన్నడ (కర్ణాటక) దేశపు సామెతలు	625
కన్నడ (కర్ణాటక) బ్రాహ్మణులు	626
కన్నతల్లికైనా కనుమరుగు ...	627
కన్నుకొట్టిన దేవుడు మరిని ఇచ్చినట్లు	627
కన్నుపోయేటంత కాటుక పెడుదురా?	627
కన్ను ఎటిగింపకున్నను కడుపు ఎటిగించెడిని	627
కన్ను ఎఱ్ఱనయైనా మిన్ను ఎఱ్ఱనయైనాసరే	627
కన్నెకొమ్మలిచెట్టు ...	627
కన్ఫరమ్ లేక కన్ఫర్మేషన్ ...	627
కన్ఫెస్సర్ ...	627

వ్యాసము		పుట
కన్వర్టు	...	627
కన్వెన్షన్	...	627
కన్నము	...	628
కన్నికరేమర్	...	628
కన్నెమర్న	...	628
కన్సైన్మెంటు నోటు	...	628
కన్యకాపరమేశ్వరి	..	628
కన్యకులగోత్రము	...	631
కన్యాకుబ్జదేశము	...	631
కన్యాకుబ్జ బ్రాహ్మణులు	...	633
కన్యాతీర్థము	...	635
కన్యారాశి (అధిపతి బుధుడు)		635
కన్స్ట్రక్టివ్ ట్రస్టు	...	635
కపరిశుద్ధము	..	635
కపాలమోచనతీర్థము	...	635
కపాలిగోత్రము	..	636
కపికపగణము	...	636
కపికేశగోత్రము	...	636
కపిగోత్రము	...	636
కపింజలగోత్రము	...	636
కపిత్థహస్తము	...	636
కపింజలన్యాయము	...	636
కపిముఖగోత్రము	...	637
కపిలగోత్రము	...	637
కపిలదేశము	...	637
కపిశదేశము	...	637
కపిలధార	...	637
కపిలమహర్షి	...	637
కపిలయోగిఆశ్రమము	...	637
కపిలర్షి	...	637
కపిలవస్తు (రాజ్య) దేశము	...	637
కపిలవస్తుపురము	...	638
కపిలషష్ఠి	...	638
కపిల (నది)	...	639
కపిలానది	...	639
కపిలాశ్వుడు	...	639
కపిలుడు	...	639
కపిశానది	...	639
కపిశ్రోతగోత్రము	...	639
కపిష్ఠలగోత్రము	...	639
కపిస్థరిగోత్రము	...	639
కపిస్థలిగోత్రము	...	639
కపిస్థలతీర్థము	...	639
కపిస్థలపురము	...	640
కప్పలు సాసర్లు	...	640
కపూర్తలాసంస్థానము	...	640
కపైతరగోత్రము	...	640
కపోతరోముడు	...	640
కపోతవేదిక	...	640
కపోతీగుడన్యాయము	...	640
కపోతహస్తము	...	640
కపాలభాతి (క్రియ)	...	640
కఫోల్బణ సన్నిపాతము	...	641
కబంధ దేశము	...	641
కబంధుడు	...	641
కబళమనిన నోరుతెరచి కళ్లెమనిన నోరు —		641
కబీరు	...	641
కబీరు మతము	...	642
కబీరువాడి	...	642
కమలకుల గోత్రము	...	642
కమలపాలిక	...	642
కమలాఫలపు చెట్టు	...	642
కమస్పతి (కోశానది)	...	643
కమిటీ అఫ్ ఇన్స్పెక్షన్	...	643

వ్యాసము		పుట
కమిషన్	...	643
కమోడేటమ్	...	643
కమ్మదేవతా బ్రాహ్మణులు	...	643
కమ్మనాటి సీమ	...	643
కమ్మవారు	...	643
కమ్యూనిజమ్	...	644
కమ్‌డివిడెండు	...	645
కమ్‌డ్రాయింగు	...	645
కమ్ న్యూ	...	645
కయ్యొటోర్ జలపాతము	..	645
కరకపాలకుల గోత్రము	...	645
కరక్కాయ చెట్టు	...	645
కరకోటకులు లేక కరకోటకవంశ నృపతులు		646
కరగోణ్య గోత్రము	...	646
కరఘు గోత్రము	...	646
కరచక్రదాది గోత్రము	...	646
కరంజ ఋష్యాశ్రమము	...	647
కరటకుల గోత్రము	...	647
కరణకమ్మ దేవతా శాఖవారు		647
కరణకమ్మలు	...	647
కరణకమ్మ వ్యాపారులు	...	647
కరణము కాటికిపోయినా తస్కరణము—		647
కరణ	...	647
కరతలామలక న్యాయము	...	647
కరతోయానది	...	647
కరత్వానది హాల్హల్యానదీ సంగమము		648
కరంధమ మహారాజు	...	648
కరబచాంద్రమస గోత్రము	...	648
కరంభ గోత్రము	...	648
కరంభి	...	648
కరంభి గోత్రము	...	648
కరభి గోత్రము	...	648

వ్యాసము		పుట
కరమధ్య (ఎత్తు)	...	648
కరమేనియా	...	648
కరవ ప్రమాణము	...	648
కరవాక	...	648
కరవిన్యస్తబిల్వన్యాయము	...	649
కరవీరపురము	...	649
కరసిఖడుగోత్రము	...	649
కరహాటకకొంకణము	...	649
కరాచీజిల్లా	...	649
కరాచీ రేవుపట్టణము	...	649
కరాలపాటి రంగయ్యకవి	...	649
కరాస చెట్టు	..	650
కరాళి, కరేలి గోత్రము	...	650
కరిఘంటా న్యాయము	...	650
కరిదినములు	...	650
కరిబృంహిత న్యాయము	...	650
కరిభూజపాను (కర్బూజా)	..	650
కరివేపచెట్టు	...	651
కర్రితాళము	...	651
కరీబియన్ సముద్రము	...	651
కరీరాంభిగోత్రము	...	651
కరుగేటెడ్ ఐరన్	...	651
కరుణతాళము	...	652
కరుణాయనగోత్రము	...	652
కరువు కొంచెమైనా గాబరా లావుగల్గిస్తుంది		652
కరువు కొద్దికాలమైనా జ్ఞాపకం చాలాకాల-		652
కరూరు	...	652
కరూశదేశము	...	652
కరూశుడు	...	652
కరూషదేశము	...	652
కరోటగోత్రము	...	653
కర్రై టీయూదశాఖవారు	...	653

వ్యాసము		పుట
కర్కటకసన్నిపాతము	...	653
కర్కట హస్తము	...	653
కర్కాటకరాశి	...	653
కర్కాటకశృంగిచెట్టు	...	653
కర్కాటకసంక్రాంతి	...	653
కర్కోటకనగరము	...	653
కర్జూరాయణగోత్రము	...	653
కర్ణకౌంతేయన్యాయము	..	654
కర్ణగంగ	..	654
కర్ణప్రయాగ	..	654
కర్ణజంఘగోత్రము	..	654
కర్ణసుతగోత్రము	.	654
కర్ణల్ ఆల్కాటుగారు	.	654
కర్ణసువర్ణపురము	...	654
కర్ణాటలఘువు	..	654
కర్ణాల్ జిల్లా	..	654
కర్ణావతీనది	...	654
కర్ణాశినది	.	654
కర్ణిక	..	654
కర్ణికము	...	654
కర్ణికసన్నిపాతము		654
కర్ణికాపురము	.	655
కర్ణికానది		655
కర్ణికారవనము	..	655
కర్ణుడు	.	655
కర్ణునివంశావళి	..	655
కర్నూలుజిల్లా	...	655
కర్తరీముఖహస్తము	...	655
కర్తార్ పూర్ సిక్కుక్షేత్రము		655
కర్తారాగములు మేళకర్తలు	...	656
కర్త్రిపురదేశము, కత్రిపురదేశము		656
కర్దమర్షి ఆశ్రమము	...	656

వ్యాసము		పుట
కర్బ్యూజాపాడు	...	656
కర్ఫ్యూ	...	656
[illegible], కర్మలు	..	656
కర్మ[illegible]ండాలురు	...	659
కర్మజిత్తు	...	659
కర్మఠిగోత్రము	...	659
కర్మనాశ నది	...	659
కర్మ భూయస్త్వాత్ఫల భూయస్త్వమితి —		659
కర్మవాదిమతము	...	659
కర్మవాది మతమునకు నిషేధములు		660
కర్మవిపాకము	...	660
కర్మసాక్షులు	...	660
కర్మస్థానములు	...	660
కర్మేంద్రియములు	...	660
[illegible]	...	660
కర్రపెండలము	...	660
కర్ర లేనివానిని గొర్రెకూడా కరవవచ్చెడిని		660
కర్రాపురము	...	661
కర్రికుక్క కపిలధేను వగునా ?		661
కర్రెంటు ఎకౌంటు	...	661
కర్రెన్సీ	...	661
కర్లింగు ఆట	...	661
కర్షము	...	661
కర్హాడ,కరాడ,కర్హాటకదేశము,కర్హాటదేశము		661
కలకత్తా చీకటికొట్టు	...	662
కలకత్తా మఱ్ఱిచెట్టు	...	662
కలంకారి పరిశ్రమ	...	662
కలకాల దొంగ ఒకనాడెప్పుడైనా—		666
కల గోత్రము	...	666
కలబంద	...	666
కలబోలిజమ్	...	667
కలము	...	667

వ్యాసము		పుట	వ్యాసము		పుట
కలరావ్యాధి	...	667	కల్యాణపురము	...	672
కలశపురస్సరప్రాసాద (దేవాలయ)		667	కల్యాణి మొచ్చినా కక్కొచ్చినా ఆపలేరు		672
కలశభవులు	...	667	కల్యాణికలవణము	...	672
కలశరేఖ	...	667	కల్లబొల్లి కబుర్లు	...	672
కలశి గోత్రము	...	667	కలింగోత్కల దేశసీమలందు రాజ్యపాలన -		672
కలహాకంటకి	...	667	కల్లిగ్రాఫీ	...	673
కలహాగ్రామము	..	667	కలెక్టివిజమ్	...	673
కలహారి ఎడారి	...	667	కవచము	...	673
కలాన్నగరము	...	667	కవదగ్రహ ఎత్తు	...	674
కలాపగ్రామము	...	667	కవర్ లేక హావిరా	...	674
కలాపహార నగరము	...	668	కవి కవులు	...	674
కలాల్దమన్	...	668	కవిగోత్రము	...	675
కలావతి	...	668	కవిభల్లటుడు	...	675
కలాహాపహాడ్	..	668	కవిరాక్షసుడు	...	675
కలిగినవారు కన్నెత్తి చూచేవరకు—		668	కవిరి (కవిరె లేక కాచు)	...	675
కలిగినవారి కందరు చుట్టాలే...		668	కవి మష్టము లేక గవిమట్కము		676
కలిగినవాడు కలవానికే చేర్చును—		668	కవిష్టావధానము	...	676
కల్మి కులములకు మిండడు	...	668	కవులపేర్లు తెలియని గ్రంథములు		676
కలిమిలేములు కావడికుండలు		668	కశానేయ గోత్రము	...	676
కలుగానుగ చెట్టు	...	668	కశ్యపగోత్రము	...	676
కలువచెట్టు	...	668	కశ్యపప్రజాపతి నక్షత్రము లేక గోళము		676
కల్కిద్వాదశి	...	669	కశ్యపప్రజాపతి	...	676
కల్పచికిత్స (కాయకల్పచికిత్స)		669	కశ్యపమహర్షి	...	677
కల్పములు	...	670	కశ్యపమహర్షి ఆశ్రమము	...	677
కల్పవృక్షముం జుట్టుకొన్న గచ్చపొద		671	కశ్యపమహర్షి భార్యలు	...	678
కల్పవృక్షములు	...	672	కశ్యపి గోత్రము	.	678
కల్క్యతారహస్తము	...	672	కషాయ మూలములు		678
కల్క్యవతారస్థలము	...	672	కష్టములు ౮ (అష్ట కష్టములు)	.	678
కల్పిత స్వప్నములు	...	672	కష్టమ్ము ఎగుమతి దిగుమతి సుంకము		678
కల్మాష గోత్రము	...	672	కష్టీథలీ	...	678
కల్మాషపాదుడు	...	672	కసరత్తు (శరీర వ్యాయామము)		678
కల్మాశాఖ క్షత్రియులు	...	672	కసివింద చెట్టు	...	678

వ్యాసము		పుట
కస్టమర్	...	679
కస్టమ్సు ఉద్యోగశాఖ	...	679
కస్యపర్షి గోత్రము	...	679
కస్తూరి	...	680
కస్తూరిబెండ చెట్టు	...	680
కస్తూరిరంగ కవి	...	681
కహల్గగాన్ (కలహిగ్రామము)		681
కహ్వారము	...	681
కహ్లణుడు	...	682
కహావారియా శాఖ క్షత్రియులు		682
కళలు	..	682
కళాప్రాణము	...	683
కళింగ కోమటులు	...	683
కళింగ దేశము	.	684
కళింగరాష్ట్రము చెట్టు	..	685
కళింగుడు	...	685
కళుతె వీరరాజు	...	685
కచ్ఛ దేశము	...	685
కచ్ఛల గోత్రము	...	685
క్రంతుశారి గోత్రము	...	686
క్రకచ సన్నిపాతము	...	686
క్రకుచంద్రుడు	...	686
క్రకుచేహందు (క్రకుచేంద్రుడు)		686
క్రతు గోత్రము	...	686
క్రతుసత్రము లేక గోశము		686
క్రతువు సంతతి	...	686
క్రథక గోత్రము	...	686
క్రథక గోత్రము	...	686
క్రధువు	...	686
క్రమవిపర్యాస న్యాయము	...	686
క్రమశిష్టకుల గోత్రము	...	686
క్రమసరస్సు	...	686
క్రస గోత్రము	...	686
క్రస్టేసియా	...	686
క్రప్పు కర్మాగారము	...	686
క్లబ్బు	...	687
క్లయింటు, కస్టమరు	...	687
కాంకాయన గోత్రము	...	688
కాంకోలోజీ	...	688
కాంక్రీటు, రీఇన్ఫోర్స్డ్ కాంక్రీటు		688
కాంగ్రెసు సభ	...	688
కాంగోనది	...	688
కాంగో ఫ్రీస్టేటు	...	688
కాంచనక్షీరి చెట్టు	...	689
కాంచనుడు	..	689
కాంచీపురము (కంచి)	...	689
కాంటినెంటు	...	689
కాంటినెంటల్ డ్రిఫ్టు సిద్ధాంతము		689
కాంటినెంటల్ షెల్ఫు సిద్ధాంతము		689
కాంటియానిజమ్	...	690
కాంట్రాక్టు	..	690
కాండక్షులు	...	690
కాండరథి గోత్రము	...	690
కాండవాయన గోత్రము	...	690
కాండవృద్ధి గోత్రము	...	690
కాండాయన గోత్రము	...	690
కాండేయ గోత్రము	..	690
కాండ్రేగు చెట్టు	.	690
కాంతలోహము	...	690
కాంతికృత్ గోత్రము	...	690
కాంతిపురి లేక పురము	...	690
కాంధాహార్పురము (గాంధారపురము)		690
కాంపనోలోజీ	...	690
కాంపిల్యుడు	...	690

వ్యాసము	పుట
కాంపౌండ్సు ...	690
కాంబలోదరి గోత్రము ...	691
కాంబినేషన్ బ్లాక్సు ..	691
కాంబే స్టేటు ...	691
కాంభోజ దేశము ...	691
కాంబోడియా దేశము ...	691
కాంబోడియా ప్రత్తి వ్యవసాయము	691
కాంస్యభోజి న్యాయము ...	691
కాంసేయ గోత్రము ...	692
కాకడి ద్వారక ...	692
కాకతాళీయ న్యాయము ...	692
కాకతీయ వంశ నృపతులు ...	692
కాకతుండము ...	692
కాకందకి గోత్రము ...	692
కాకదంత పరీక్షా న్యాయము...	692
కాకదధిఘాతక న్యాయము ...	692
కాకనదము ...	692
కాకపిక న్యాయము ...	692
కాకమాని మూర్తి కవి (పెన్నామూర్తి)	692
కాకమాంసం శునోచ్ఛిష్టం స్వల్పంతదపి–	692
కాకరకాయ (పాదు) చెట్టు ...	693
కాకరపర్తి కృష్ణకవి ...	693
కాకరపర్తి తిరుపతిపాత్ర కవి ...	694
కాకరపర్తి బుచ్చిపాత్ర కవి ...	694
కాకవంధ్యత్వము ...	694
కాకవేణీనది ...	694
కాక (కాకుల) శాస్త్రము ...	694
కాకశీర్షి గోత్రము ...	695
కాకాతూపక్షి (కాకాతువ్వా)...	695
కాకాధి కరణత్వ న్యాయము...	695
కాకాయము ...	695
కాకాక్షి గోలక న్యాయము ...	695
కాకిచంపు చెట్టు ...	695
కాకిని తెచ్చి పంజరములో పెడితే చిలుకవలె-	695
కాకిపిల్ల కాకికి ముద్దు ...	695
కాకిపుట్టే నలుపే, పెరిగీ నలుపే	695
కాకిముక్కున దొండపండు ...	695
కాకీముద్ర ...	695
కాకీ వాలినది పుడూ పండినది	696
కాకునూరి అప్పకవి ...	696
కాకురి గోత్రము ...	696
కాకులంగొట్టి గ్రద్దలకు సంతర్పణ జేసినట్లు	693
కాకోగ్రాఫీ ...	696
కాకోలూకనిశావదితి న్యాయము	696
కాకోళీచెట్టు (క్షీరకాకోళీ) ...	696
కాక్లి గోత్రము ...	696
కాక్ ఎండు బుల్ స్టోక్ ...	696
కాఫ్ వైస్యూని నిర్ధారణ సూత్రములు	697
కాఖ్సు పోస్సు లేట్సు ...	697
కాగల కార్యములు గంధర్వులే తీర్చెదరు	697
కాగితముల పరిమాణములు ...	697
కాచకి గోత్రము ...	699
కాచకుంభకారి పరిశ్రమలు ...	699
కాచమణి న్యాయము ...	700
కాచవిభుండు, విరలరాజు ...	700
కాచాయన గోత్రము ...	700
కాచింగు ఎ టార్టార్ ...	700
కాచినచెట్టుకు రాళ్లదెబ్బలుకాని కాయని-	700
కాచు ...	701
కాజపాయన గోత్రము ...	701
కాజాన్ పురము సీమ ...	701
కాజ్మొగొనీ ...	701
కాజ్మొలొజీ ...	701
కాటకుల గోత్రము ...	701

వ్యాసము	పుట	వ్యాసము	పుట
కాటికి కాళ్లుచాచుకుని తిండికిచేయిజాచినట్లు	701	కాన్సర్వేటివ్ కక్ష ...	706
కాటుక గింజల చెట్టు ...	701	కాన్స్టలేషన్ ...	706
కాణాద పెద్దన సోమయాజి కవి	701	కాపత్యుడు ...	709
కాణాద మతము ...	702	కాపన్ ఆక్సైను పరిశ్రమ ...	709
కాణ్య గోత్రము ...	703	కాపాలమతము ...	709
కాణ్వ బ్రాహ్మణులు ...	703	కాపిల మతము ...	709
కాణ్వాంజలి గోత్రము ...	703	కాపీరైట్ ...	709
కాణ్వాయులు ...	703	కాపుటి గోత్రము ...	709
కాత్యాయన గోత్రము ...	704	కాపులు ...	709
కాత్యాయుస గోత్రము ...	704	కాఫీచెట్టు ...	709
కాత్యాయని గోత్రము ...	704	కాఫరుజాతివారు ...	711
కాత్యాయనీ గోత్రము ...	704	కాఫర్ బ్రెడ్ ...	711
కాత్యాయనుడు ...	704	కాఫ్రిస్థానము ...	711
కాత్రిముగ్రీక ఉపగణము ...	704	కాబా దేవస్థానము ...	711
కాథరైన్ అర్చిపిలెగో ...	704	కాబాలిజమ్ ...	712
కాదోవమేక గోత్రము ...	704	కాబాల్ ...	712
కాద్రవ్య గోత్రము ...	704	కాబాశాఖ క్షత్రియులు ...	712
కాద్రేయ గోత్రము ...	704	కాబూల్ నగరము ...	712
కాద్వాయన గోత్రము ...	704	కామంతకగోత్రము ...	713
కానజంహ గోత్రము ...	704	కామందకము ...	713
కానన్ (కాన్యర్) ...	704	కామకాయన గణము ...	713
కానాయన గోత్రము ...	704	కామకాయనగోత్రము ...	713
కానాల నరసింహ కవి ...	704	కామకాయనిగోత్రము ...	713
కానికాలమున కట్టియే పాముగునట	705	కామకోటిక్షేత్రము లేక, పీఠము	713
కానికూడు తిన్నా కడుపు నిండవలయును	705	కామధేనువు ...	713
కానుకుల గోత్రము ...	705	కామసూరి కృష్ణయ్యకవి ...	713
కానుగచెట్టు (కాగుచెట్టు) ...	705	కామరూపదేశము ...	713
కాన్సర్ ...	705	కామలగోత్రము ...	714
కాన్ఫ్యూకస్ ...	705	కామలాయనగోత్రము ...	714
కాన్వాయన గోత్రము ...	705	కామశాస్త్రము ...	714
కాన్వొంటు ...	705	కామశిగోత్రము ...	718
కాన్షన్ను ఫండు ...	706	కామశిష్టగోత్రము ...	718

వ్యాసము	పుట	వ్యాసము	పుట
కామా ...	718	కారల్ ...	723
కామాఖ్య ...	718	కారవాహా .	723
కామానది ...	719	కారవాలిగోత్రము	723
కామాశ్రమము ...	719	కారాచగోత్రము	723
కామికారణ్యము ...	719	కారాస్కరులదేశము ..	723
కామిల ...	719	కారాప్రదేశము ...	723
కాముడిపున్నమ ..	719	కారికేచర్లోజీ ...	723
కాముడు, కామము ...	719	కారిగోత్రము ...	723
కామెంట్సు ...	719	కారిరోమాప్లాజు ...	723
కామేపల్లిసీమ ...	721	కారిరాత్రిగోత్రము ...	723
కామేపానకిగోత్రము ...	721	కారిశాస్త్రులు ...	723
కామేశ్వరకవి ...	721	కారిషిగోత్రము ..	723
కామ్చట్కాద్వీపకల్పము ...	721	కారీషితగోత్రము ...	723
కామ్యకవనము ..	721	కారీక్షిగోత్రము ...	723
కామ్యగోత్రము ...	721	కారుంజయగోత్రము ...	723
కామ్యాయనగోత్రము ..	721	కారుకుబ్జపురము ..	723
కామ్యాయనిగోత్రము ...	721	కారుపవన లేక, కారాత్మ, లేక కైలావత-	724
కామ్‌కోటక్ క్షత్రియులు ...	721	కారుపథిగోత్రము ...	724
కాయకల్ప చికిత్స ..	721	కారుపాయనగోత్రము ...	724
కాయగతానుస్మృతి ...	722	కారూంబా ...	724
కాయగోత్రము ...	722	కారూశుడు ..	724
కాయనగోత్రము ...	722	కారెక్యాలు ...	724
కాయసిద్ధి ...	722	కారెళ్ళవ్యవసాయము .	724
కాయావరోహణక్షేత్రము ..	722	కారేణిగోత్రము ...	724
కారకపంచకము ...	722	కారేణుపాలిగోత్రము ...	725
కారకోరమ్ పర్వతములు ...	722	కారేణుఫాలిఉపగణము ...	725
కారగ్రీవిగోత్రము ...	722	కారేణుఫాలిగోత్రము ...	725
కారణగుణప్రక్రమన్యాయము	722	కారేయుగోత్రము ...	725
కారణనాశే కార్యనాశః కార్యనాశే—	722	కారోలైన్ ద్వీపములు ...	725
కారణములు ...	722	కార్టునోటు ...	725
కారపులిగోత్రము ...	722	కార్టూనిస్ట్రు ...	725
కారల్సుబాద్ ...	722	కార్టోగ్రాఫీ ...	725

వ్యాసము		పుట
కార్డిమొగ్రైటు	...	725
కార్తవీర్యార్జునమహారాజు	...	725
కార్తవీర్యార్జునుని వంశావళి	...	726
కార్తికేయపురము	...	727
కార్దమాయనిగోత్రము	...	727
కార్పాతదేశము	...	727
కార్పాసక్షేత్రతాంతవృష్టాంతన్యాయము		727
కార్పెటిక్రీ	..	727
కార్పెట్ బేగ్	.	727
కార్బన్	...	727
కార్బన్ డైయాక్సైడ్ గాలి	..	728
కార్బన్ డయాక్సైడ్	.	728
కార్బన్ బైసల్ఫైడ్	...	728
కార్బన్ మొనాక్సైడ్	..	728
కార్బానిక్ సంఘము	...	728
కార్బొసేప్సు	..	729
కార్బొరండమ్	...	729
కార్బొలిక్ ఏసిడ్		729
కార్బురోగము	...	729
కార్ముకములు		729
కార్ముకాసనము	...	729
కార్యభాసిత గోత్రము	...	729
కార్యాచరణము	...	729
కార్వారు జిల్లా	...	730
కార్ష్వ		730
కార్ష్ణాయని గోత్రము	..	730
కార్ష్ణ్యాయన గోత్రము	...	730
కాలంబాయని గోత్రము	...	730
కాల	..	730
కాలక వనము	...	730
కాలకాయన గోత్రము	...	780
కాలకేయులు	...	730

వ్యాసము		పుట
కాలకుంఠము	...	730
కాలకూటము	...	730
కాలకృత్ గోత్రము	...	730
కాలకౌశికుడు	...	730
కాలకౌక్షేయుడు	...	730
కాలమాయుడు	...	730
కాలజ్ఞానసిద్ధి	...	730
కాలప్రాణము	...	730
కాలపృష్ఠము	...	731
కాలభైరవ సప్తమి	...	731
కాలభైరవాష్టమి	...	731
కాలభైరవుడు	...	731
కాలమానము	...	731
కాలము	...	731
కాలముల మార్పులు	...	733
కాలవిజ్ఞాన శాస్త్రము	...	733
కాలవిత్ గోత్రము	...	734
కాలవిధానములు	...	734
కాలవిభజనము	...	735
కాలాకాబల్వాలా	...	736
కాలాంజరపురము	...	736
కాలాంజరము	...	736
కాలాజ్వరము లేక కాలాఅజార్ రోగము		736
కాలానలుడు	..	737
కాలాయని గోత్రము	...	737
కాలాయన గోత్రము	...	737
కాలాయ గోత్రము	...	737
కాలాశి గోత్రము	...	737
కాలాహజార్	...	737
కాలికి వేస్తే మెడకు మెడకు వేస్తే కాలికి		737
కాలి గోత్రము	...	737
కాలిజోళ్ల మడమలు	...	737

వ్యాసము		పుట
కాలిడోఫోన్	...	737
కాలితో చూపితే వేలితో చెయ్యవలయును		737
కాలికిజుట్టుకున్న పాము కరవకమానునా?		737
కాల్సియము	...	737
కాలీకాలని మొరడు	...	738
కాలీడోస్కోప్	...	738
కాలీఫ్ హారూన్ అల్రషీద్ చక్రవర్తి		738
కాలుగాలిన పిల్లివలె తిరిగేవాడు		738
కాలుజారితే తీసుకోవచ్చుగాని నోరుజారితే-		738
కాలుపట్టుకొనిలాగితే చూరుపట్టుకొని		738
కాలువలు, పంటకాల్వలు, ప్రయాణపు-		738
కాలూమ్ శాఖ క్షత్రియులు	...	739
కాలూప్పాసల్ క్షత్రియులు	...	739
కాలేకడుపుకు కూడా వేడిగంజే కావలెను		739
కాలేయ గోత్రము	...	739
కాలోరిమీటర్	...	739
కాలోలాజీ	...	739
కాలోహావి గోత్రము	..	739
కాల్	...	739
కావాధి గోత్రము	..	740
కావాల్య గోత్రము	.	740
కావాక్షి గోత్రము		740
కావిధి గోత్రము	...	740
కావిష్ఠిర గోత్రము	...	740
కావేపావ గోత్రము	...	740
కావేరీ భవానీ సంగమము (భవానిపురము)		740
కాజ్జవంశ నృపతులు	...	740
కావ్యగుణములు (దశవిధ గుణములు)		740
కావ్య దోషములు (౬౬)	...	740
కావ్య లక్షణ	...	741
కావ్య చతురార్థము	...	741
కావ్యము	...	741
కావ్య లక్షణము	...	741
కావ్య విధానము	..	747
కావ్యుడు (శుక్రుడు)	...	748
కాశ్లోర్	...	749
కాశకుశావలంబన న్యాయము		749
కాశికిపోతే కర్రికుక్క గంగిగోవగునా?		749
కాశికిపోయి కుక్కబొచ్చు తెచ్చినట్లు		749
కాశిక గోత్రము	...	749
కాశితకి గోత్రము	...	749
కాశీదేశము	...	749
కాశీక్షేత్ర త్రయము	...	749
కాశ్మీర దేశ చరిత్ర	...	749
కాశ్మీరదేశపు సామెతలు	...	754
కాశ్మీరదేశము	...	754
కాశ్మీరదేశపు సుప్రసిద్ధోద్యానవనములు		755
కాశ్యపగణము	...	757
కాశ్యప గోత్రము	..	757
కాశ్యప బుద్ధుడు	...	757
కాశ్యపి	...	757
కాశ్యపీగంగ	...	757
కాశ్యపుడు	...	757
కాస్యుడు	...	757
కాశ్యహాయనగోత్రము	...	757
కాషన్ మనీ	...	757
కాష్టరేఖి గోత్రము	...	757
కాష్గార్ దేశము	...	757
కాష్ఠాయన గోత్రము	...	757
కాస	...	757
కాసఖ గోత్రము	...	757
కాసరనాడు (సీమ)	...	758
కాసరి చెట్టు	...	758
కాసరి తీగె (పాదు)	...	758

వ్యాసము	పుట
కాసలి గోత్రము ...	758
కాసా ...	758
కాసుకు గతిలేదు, నూటికి ఫరవాలేదు	758
కాసు గొడ్డుకు మాక బాదె ..	758
కాసోరు గోత్రము ...	758
కాసె సర్వప్ప కవి ...	758
కాస్టిక్ సోడా ..	758
కాసు (కిమ్మతు లేక వెల) ...	759
కాస్టు అండ్ ప్రైసు ..	759
కాస్పియను సముద్రము ..	759
కాస్మాఫియిజమ్ ...	759
కాహుల గోత్రము ...	759
కాహ్వాయన గోత్రము ...	759
కాళికాష్టమి	759
కాళింగులు ..	759
కాళింద లేక కుళింద దేశము...	761
కాళింది ...	762
కాళిందీ నది ...	762
కాళిదాస త్రయము ...	762
కాళిదాస మహాకవి ...	762
కాళిదాసు మహాకవి ...	762
కాళీకుమార్ డివిజను ...	763
కాళీగండకీనది ...	763
కాళీఘట్టము ...	763
కాళీనది జన్మస్థానము ...	763
కాళీయుడు ...	763
కాళేశ్వరము ...	763
కాక్షీవ గోత్రము ...	763
కాక్షీవత గోత్రము ...	763
క్యాయిక్తిదో గోపురము (బర్మా)	764
కాంతేశ్వర క్షేత్రము ...	764
క్రావ్ ఫోర్డు ...	764
క్లాన్ నా గయల్ సంఘము...	764
క్వార్టరు డే ...	764
క్విట్రెంటు ...	764
క్వాడ్రిలియను ...	764
క్వాదియర్ మిర్జామేహిన్ది ...	765
క్వార్ట్జైట్ ..	765
కింగ్ ఓస్కారుస్కాలన్ ...	765
కింగ్డమ్ రాజ్యము ...	765
కిండర్గార్టెనిజం ...	765
కింపురుష దేశము .	765
కికాశ గోత్రము ...	765
కికీవని (పాలపిట్ట) శాస్త్రము..	765
కిక్కసగడ్డి చెట్టు ..	766
కిక్రి బక్కెట్ ..	766
కితకితలు .	766
కిత్తినార చెట్టు ..	766
కినెటోస్కోపు ...	767
కినేమటోగ్రాఫ్ ..	767
కిమజ్ఞానస్య న మృగ్యతః ..	767
కిమార్ద్రకవణిజో వహిత్రచింతయా-	767
కిమోస్కోప ...	767
కిమ్మెర్య దేశము ..	767
కిమ్మెరుసీమ ...	767
కియాటాంగు బుద్ధవిగ్రహము	767
కియూషియూ ద్వీపము ...	767
కియోస్ద్వీపము ...	768
కిరాత (త్రిపుర-టిప్పెరా) దేశము	768
కిరాతాదిగణము ...	768
కిరీటకోన (కిరితకోన) ...	768
కిలాలిగోత్రము ...	768
కిసిమిసిపండు (తీగ) చెట్టు ...	768
కిలోసైకిల్ ...	768

వ్యాసము		పుట
కిల్కిలా (కైక్కిలా) పురము లేక, నగరము		768
కిల్కినృపవంశము	...	768
కిష్కింధ	...	769
కిష్కింధ పర్వతము	...	769
క్రికెట్టు ఆట	...	769
క్రిటీద్వీపము	...	769
క్రిప్టోగ్రాఫీ	..	769
క్రిమినోలాజీ	...	769
క్రిమిభూపతి	...	769
క్రిమి రోగము	...	769
క్రియులు	...	769
క్రిమాశ్వ గోత్రము	...	770
క్రియా ప్రాణము	...	770
క్రియాభేదాత్ఫల భేదరీతి న్యాయము		770
క్రియాశైవము	...	770
క్రియాహివికల్ప్యతేన వస్తు ఇతి న్యాయము		770
క్రియోమీటర్	...	770
క్రివిదేశము (పాంచాలదేశము, అరాటదేశము)		770
క్రిస్టలోగ్రాఫీ	...	772
క్రిస్టలోజెనీ	...	773
క్రిస్టలోమెట్రీ	...	773
క్రిస్టమసు ద్వీపము	...	773
క్రిస్టలైజుడు ఫ్రూట్ పరిశ్రమ	...	773
క్రిస్టియన్ బ్రదర్సు	...	773
క్రిస్పియన్, క్రిస్పిన్, క్రిస్పస్	...	773
క్రిస్టియన్ సైన్సు బోధ	...	773
క్రిస్టాఫర్, క్రిస్టోఫ	...	773
క్లినికల థర్మామీటర్	...	773
క్లినోమీటర్	...	774
క్లిమెటోలాజీ	...	774
క్లియరెన్సు	...	774
క్లియోపాత్రా	...	774
క్లియోపాత్రానీడిల్స్	...	776
క్వింటిలియను	...	776
కీకటదేశము	...	776
కీడెంచి మేలెంచుమన్నారు	...	776
కీప్ హౌస్	...	776
కీచీశాఖ క్షత్రియులు	...	776
కీయా చిలుక	...	776
కీరిగ్రామ (ము)	...	776
కీలిన్ కంబు	...	776
కీలిగోత్రము	...	776
కీర్తిరథుడు	...	777
కీర్తిరాతుడు	...	777
కీర్తిస్తంభము	...	777
కీల ప్రతికీల న్యాయము	...	777
కీలు కెనాల్	...	777
కీలు పనులు	...	777
కీలోమీటరు కొలత	...	778
కీళ్ల జ్వరము	...	778
క్రీక్	...	779
క్రీటీ (లేక) క్రీటు లిపి	...	779
క్రీటీ ద్వీపము	...	779
క్రీడకాళము	..	779
క్రీడా బ్రహ్మవాద మతము	...	779
క్రీవ గోత్రము	...	780
క్రీస గోత్రము	...	780
క్రీస్తుప్రభువు జన్మకాలము	...	781
క్రీస్తుప్రభుని పన్నెండుగురు శిష్యులు		781
క్రీస్తుప్రభువు జన్మించిన పిదప మొదటి——		781
క్రీస్తుప్రభువు జీవితము	...	782
కుంకుడు చెట్టు	...	783
కుంకుమపువ్వు చెట్టు	...	783
కుంచములో కడుల్లుపోసినట్లు	...	784

వ్యాసము	పుట
కుంచెడుగింజలు కూలికిపోతే తూమెడుగింజ-	784
కుంజరస్నాన న్యాయము ...	784
కుంజరుడు ...	784
కుంటికాలికి జారిపడుటయె ముఖ్యముకు—	784
కుండధారోపాస్తి న్యాయము ...	784
కుండల ...	785
కుండలమధ్యకు గుఱ్ఱాన్ని తోలినట్లు	785
కుండలరేఖ ...	785
కుండినర్షి (లేక, కౌండిన్య) గోత్రము	785
కుండినగణము ..	785
కుండినగోత్రము లేక, కౌండిన్యగోత్రము	785
కుండినపురము ..	785
కుండేబగోత్రము ..	785
కుండోదరాయణగోత్రము .	785
కుంతలదేశము ...	785
కుంతిభోజుడు ...	786
కుంతిభోజదేశము ...	786
కుంతీదేవి .	787
కుంతీదేశము .	787
కుంతీపురము .	787
కుంతీభూపాలుడు ..	787
కుంభనాథుడు ...	787
కుందగాను ...	788
కుందచతుర్థి ...	788
కుంకుడ్డి మెకెగాచలకవి ..	788
కుందేలు (చెవులపిల్లి) ...	788
కుంపటిలో తామరమొలవునా?	788
కుంభకము ...	788
కుంభకయోగము ...	789
కుంభకర్ణుడు ..	789
కుంభకోణము ...	789
కుంభము ...	790
కుంభరాశి (అధిపతి శని) ...	790
కుంభసంభవులు (కలశభవులు)	790
కుంభస్థానము ...	790
కుంభిల ...	790
కుంభిలాపురము (కూర్పము)...	791
కుంభీధాన్యన్యాయము ...	791
కుకుభపర్వతము ...	791
కుకురుడు ...	791
కుకురుదేశము, దశారదేశము...	791
కుక్క ...	791
కుక్క కాటుకు చెప్పుదెబ్బ ...	795
కుక్క-గులాబిచెట్టు ...	795
కుక్క-గొడుగు ...	795
కుక్క-చిలుకకూర చెట్టు ...	795
కుక్క తోక పట్టుకొని గోదావరి ఈదు—	795
కుక్క తోక వంకరకుదరదు ...	795
కుక్క తోకాడించుట ...	795
కుక్కదొరికితే బెడ్డదొరకదు, బెడ్డదొరికితే-	796
కుక్కను అందలంలో కూర్చుండబెట్టితే—	796
కుక్కనుపెంచితే గంట్ల కూటికుండలకు—	796
కుక్కను సింహాసనమెక్కిస్తే చెప్పులంజూచి-	796
కుక్కనోట్లో కఱ్ఱపెడితే లొర్లుమంటుంది	796
కుక్కనోటిలోపన్ని గొగ్గిపళ్లి...	796
కుక్క పిల్లుల జాతివైరము ...	796
కుక్క-పొగాకు చెట్టు ...	796
కుక్క వేమంవేస్తే మొలిగకలీరదు	796
కుక్షిపరిమాణము ...	796
కుక్కుటధ్యానన్యాయము ...	796
కుక్కుటపాదగిరి ...	796
కుక్కుటాసనము ...	797
కుక్కుద్వీపములు ...	797
కుగ్గిరశాఖ క్షత్రియులు ...	797

వ్యాసము	పుట
కుచంచలికూర ..	797
కుచేలుడు ...	797
కుటికా నది	797
కుటితగోత్రము ..	797
కుటిలానది ...	797
కుటీచక సన్యాసాశ్రమము ..	797
కుట్టుపని ...	797
కుట్టుయంత్రము ...	799
కుఠారచ్ఛేద్యన్నాం గుర్వ్యాన్నఖచ్ఛేద్యా—	800
కుడ్యం వినాచిత్ర గర్మేవ ఇతిన్యాయము	800
కుడ్వాత్షీ గోత్రము ...	800
కుడిచేతి వాటము ...	800
కుడుక్క తాళము ...	801
కుడుములు వండడంచేతగాని ఆసుదీ-	801
కుడువబోతూ రుమలడిగినట్లు..	801
కుతకుకోలుక దేశము ...	801
కుతుబ్మినారు స్తంభము ...	801
కుతుబ్ వంశ నృపులు ...	802
కుత్స గోత్రము ...	802
కునింద దేశము ...	802
కుపథ దేశము ...	802
కుపిత గోత్రము ...	802
కుప్పుడగులబెట్టి పేలాలు వరుసు తినేవాం	802
కుప్పింటచెట్టు ...	802
కుఫ్రివాంత ...	803
కుబేరుడు ...	803
కుబ్జానది ...	803
కుబ్లైఖాన్ ...	803
కుభానది (కాబూల్ నది) ...	803
కుమారతంత్ర బాలవైద్యము...	804
కుమారధూర్జటి ...	804
కుమార రాజ్యము ...	804
కుమార వనము ...	804
కుమారశిష్ట: గోత్రము ...	804
కుమారషష్ఠి ...	804
కుమారీనది ...	804
కుముదగంధ గోత్రము ...	805
కుముద పర్వతము ...	805
కుముదవతి ...	805
కుముదాక్షుడు, కుముదుడు	805
కుమ్మర మొల్ల ...	805
కుమ్మరిఆవములో కుండలేగాని బిందెలు—	805
కుమ్మర (కుండల) ఆవములో గచ్చకాయ—	805
కుమ్మరి కష్టమంతా ఒక్కదెబ్బకు లోకువ	805
కుమ్మరిపురుగు వాటము ...	805
కుమ్మరివీధిలో కుండల నమ్మనేగినట్లు	805
కురటకుల గోత్రము ...	805
కురాన్ ...	805
కురాసాం దేశము ...	806
కురింజ చెట్టు ...	806
కురుజాంగలారణ్యము ...	806
కురుజాంగల దేశము ...	806
కురుజాతి ...	807
కురుదేశము ...	807
కురుకుస్థానము ...	807
కురుధాముడు ...	808
కురునాధ్య గోత్రము ...	808
కురుబజాతివారు .	808
కురువసుడు ...	808
కురువశువు ...	808
కురువింజి చెట్టు ...	808
కురువు ...	808
కురువేరు చెట్టు ...	809
కురుక్షేత్ర గోత్రము ...	809

వ్యాసము	పుట
కురుక్షేత్రము	809
కురుక్షేత్రవనములు ఏడు	810
కురుక్షేత్రసమంతపంచకము	810
కురూపిని ఎందుకు జన్మించితివనిన సురూపు-	810
కుర్కీ-హార్ పర్వతము	810
కుర్జరోమాశాఖ క్షత్రియులు ...	810
కుర్దుజాతులు	810
కుర్రంలోవ మార్గము ...	810
కులకి గోత్రము ...	810
కులగౌరవముగల ఇంటికోతియైనన్ను శ్రేష్ఠమే	810
కులపర్వతములు ...	810
కులము నెఱిగి చుట్టరికము స్థలము నెఱిగి—	811
కులాలచక్రన్యాయము ..	811
కులూతదేశము ...	811
కులూతభూమి	811
కుల్మామగోత్రము ..	811
కుల్యాప్రణాయనన్యాయము	811
కుల్లినాన్ వజ్రము	811
కువలయాశ్వమహారాజు ..	811
కువలయాశ్వుడు	812
కుశనాభుడు ...	812
కుశప్రస్తము ...	812
కుశమిత్రగోత్రము ...	812
కుశలహస్తము ...	812
కుశస్థలి ...	812
కుశాగారపురము, పాటలీపుత్రము	812
కుశాగ్రుడు ...	812
కుశాపురము ...	812
కుశావతి ...	812
కుశావర్తము ...	812
కుశావార్ పురము (దేశము) ...	813
కుశికగణము ...	813
కుశికగోత్రము ...	813
కుశికగోత్రము లేక, కౌశికగోత్రము	813
కుశికుడు ...	813
కుశీదగోత్రము ...	814
కుశీలవుడు ...	814
కుశుడు ...	814
కుశ్వాహారాజపుత్రులు ...	814
కుషానువంశనృపతులు ...	814
కుష్టురోగము ..	814
కుష్ఠానరాజ్యము ...	816
కుసుంబపూవుచెట్ల వ్యవసాయము	816
కుసుంబా చెట్టు ...	817
కుసుంబుడు ...	817
కుసుమ పురము ...	817
కుసుమ రోగము ..	817
కుసుమాంజనము ...	817
కుస్తీ (ఆంగ్ల విధానము) ...	817
కుహకచకితో లోకః సత్యేఽపి అపాయ—	817
కుహావ గోత్రము ...	817
కుహూదేశము ...	817
కుహూదేవి ...	818
కుహూనాడి ...	818
కుళింద (కులత, కునింద) దేశము	818
కుత్సిమహారాజు ...	818
కుత్సు గోత్రము ...	818
క్రుము నది ...	818
క్లుప్తపఱ్చబడిన ఆంగ్ల రూపములు	818
కూచిమంచి జగ్గకవి (లేక జగ్గరాజు)	823
కూచిమంచి తిమ్మకవి ...	823
కూబీజమ్ ...	823
కూజిత దోషము ...	823
కూటకర్షాపణ న్యాయము ...	824

వ్యాసము	పుట	వ్యాసము	పుట
కూటపాకము ...	824	క్యూబా దేశ ప్రభుత్వము ...	828
కూటపాలకము ...	824	క్యూబా ద్వీపము ..	829
కూటికి పేదలైతే కులానికి పేదలా ?	824	క్యూలెక్సు జాతి దోమ ...	829
కూడు గుడ్డలు డబ్బు అడగకపోతే అందరికీ-	824	క్రూర గ్రహములు ...	829
కూడుటయే చేతగాకపోయినచో గుణ—	824	కృక్వ గోత్రము ...	829
కూత ఆర్భాటమెక్కువ కుప్పలోగింజలు—	824	కృణి గోత్రము ...	829
కూతురుఖండము ...	824	కృతక రత్నములు ...	829
కూత్బర్ట్ ...	824	కృతకుడు ...	829
కూనను పెంచితే గండ్ర కరవ వచ్చినట్లు	824	కృతప్రత్యూడు ...	829
కూనూరు ...	824	కృతస్మృతి ...	829
కూపఖానక న్యాయము ..	825	కృతప్రవణుడు ...	830
కూపయంత్ర ఘటికా న్యాయము	825	కృతభాగ గోత్రము ...	830
కూపస్థ మండూక న్యాయము	825	కృతమాలా నది ...	830
కూరోనివో ...	825	కృతవర్మ ...	830
కూర్గుదేశము ...	825	కృతవీర్యుడు ...	830
కూర్చుండి తింటూంటే కొండలైనా అగవు	825	కృతివైహారి గోత్రము ...	830
కూర్చుండి పరుండవలెను, ముంగుసుచ్చుని-	825	కృతాగ్ని ...	830
కూర్మం ...	825	కృతాయువు ...	830
కూర్మహస్తము ...	826	కృతాశ్వుడు ...	830
కూర్మద్వాదశి ...	826	కృతి ...	830
కూర్మపురాణము ...	826	కృతిమతుడు ...	830
కూర్మాంగ న్యాయము ...	826	కృతుడు ...	830
కూర్మాచల దేశము ...	826	కృతౌజస్సు ...	830
కూర్మాసనము (లేక గోముఖాసనము)	827	కృత్తిక నక్షత్రము ...	831
కూలికివచ్చి పాలికి మాట్లాడినట్లు	827	కృత్రిమాకృత్రిమయోః కృత్రిమే కార్య-	831
కూష్మాండ నవమి ...	827	కృత్వాచింత న్యాయము ...	831
కూసేగాడిదవచ్చి మేసేగాడిదను (బుద్ధి)-	827	కృత్సన గోత్రము ...	831
క్యూ అక్షరమునకుం జెందిన క్రైస్తవ—	827	కృత్స్నమదుడు ...	831
క్యూ అక్షరమునకుం జెందిన క్రైస్తవస్త్రీ-	827	కృధుడు ...	831
క్యూబెక్కు ...	827	కృపాచార్యుడు ...	831
క్యూనీఫారము వ్రాత ...	827	కృపి ...	831
క్యూనిఫారమ్ లిపి ...	828	కృపుడు (కృపాచార్యుడు) ...	831

వ్యాసము		పుట
కృశుఁడు	...	831
కృష్ణకవి	...	831
కృష్ణగిరి పత్రి	..	832
కృష్ణ గోత్రము	.	832
కృష్ణచంద్ర గోత్రము	..	832
కృష్ణజిల్లా	...	832
కృష్ణతామర (నల్లతామర)	...	832
కృష్ణదాస కవి	...	832
కృష్ణదాసకవిరాజుగారు	..	832
కృష్ణభట్టు (మహానుభావుఁడు)		832
కృష్ణమిశ్రుఁడు	...	832
కృష్ణయ్య కవి	...	832
కృష్ణశీర్షక గోత్రము	...	832
కృష్ణుని వంశావళి	...	833
కృష్ణాంగారక చతుర్దశి	..	834
కృష్ణాగరు చెట్టు	.	834
కృష్ణాగరు సంస్థానము	...	834
కృష్ణాజిని గోత్రము	.	834
కృష్ణాత్రేయ గోత్రము	.	834
కృష్ణాదేవి	...	834
కృష్ణానది	...	834
కృష్ణావతార హస్తము	..	834
కృష్ణాష్టమి	...	834
కృమ్య (క్రిమి)	...	835
క్రూప్ (క్రుప్పు) కర్మాగారము		835
కె అక్షరమునకుఁజెందిన క్రైస్తవ పురుష-		836
కె అక్షరమునకుఁజెందిన క్రైస్తవ స్త్రీల-		836
కెంటకీ మహాకందరము (గుహ)		836
కెంబ్రిడ్జి	...	837
కెందూగీ	...	837
కెంపు	..	837
కెజియిన్ లేక పెరుగు పరిశ్రమ		837

వ్యాసము		పుట
కెథటోమీటరు	..	838
కెనాలైజేషన్ పద్ధతి	...	838
కెన్నరీ ద్వీపములు	...	838
కెన్యా దేశము	...	839
కెప్లరు పండితుని సిద్ధాంతములు		839
కెప్లర్సు త్రి లాస్ ఆఫ్ ప్లానెటరీ మోషన్సు		840
కెమికల్లీ ఫారమ్డు రాక్సు	...	841
కెమిస్ట్రీ	...	841
కెమోరిజమ్	...	841
కెయిర్న్	...	841
కె[illegible]ర్డ్ ఫౌండేషన్	...	842
కెయిసియమ్ లోహము	...	842
కెరడాక్ కేరక్టేకస్	..	842
కెరవానికా ప్రత్తి వ్యవసాయము		842
కెరొలీ సంస్థానము	...	842
కెర్గ్యూలియర్ ద్వీపము	..	842
కెల్టుజాతివారు	...	842
కెల్ప్	.	843
క్రెడిట్	...	843
క్లైమొంట్	...	843
క్లైమర్	...	843
క్వైటిజమ్	...	843
కేండియా ద్వీపము	...	843
కేంద్రములు	...	843
కేకటుఁడు	...	843
కేకయ దేశము	...	844
కేకయుఁడు	...	844
కేజార్ క్షత్రియులు	...	844
కేఝులేటి గోత్రము	...	844
కేటబోలిజం	...	844
కేటరాక్టు	...	844
కేటలిజమ్	...	844

వ్యాసము		పుట
కేట్సు పా	...	844
కేడూసియస్ ధ్వజము	...	844
కేడ్మియన్ విక్టరీ	...	844
కేయిసన్	...	844
కేతకీవనము	...	845
కేతనకవి (మూలఘటిక కేతన)	...	845
కేతనమంత్రి	...	845
కేతలపుత్ర దేశము	...	845
కేతుమంతుఁడు	...	845
కేతుమాలవర్ష దేశము	...	845
కేతురథుఁడు	...	845
కేదార నవమి	...	846
కేదారనాథము	..	846
కేదారములు	...	846
కేదారారణ్యము		846
కేర్న	...	846
కేన్నిలింగ్	..	846
కేపిటలిజమ్	..	846
కేపిటల్	...	846
కేపు అగ్రము	...	846
కేపుకాలనీ	..	846
కేపువర్డ్ ద్వీపము	...	847
కేప్నెమాన్ని	...	847
కేపి తేజఃకందరము	...	847
కేప్ ఆఫ్ లిబర్టీ	...	847
కేబిలు వార్తలు	...	847
కేబేజి చెట్టు	...	847
కేయిర్న	...	848
కేరట్ లేక కేరట్టు	...	848
కేరళ (కొంకణము)	...	848
కేరళ కళా మండలము	...	848
కేరళదేశము (కేరళపుత్రము, కేతలపుత్రము)		848
కేరళపుత్ర దేశము	...	849
కేరళ మహారాజు	...	849
కేర్సినోలోజీ	...	849
కేరి	..	849
కేరేయ గోత్రము	...	849
కేలండరు	...	849
కేలాకిలయువనులు	..	849
కేలిఫోర్నియా మహావృక్షములు		849
కేలిఫ్ హారూన్ అల్రషీద్	...	850
కేలివినిజా	...	850
కేలిస్థనిస్ట్రీ	...	851
కేలీఫాత్ (ఖలీపాత్)	...	851
కేలోరిమిట్రీ	.	851
కేవలకాశ్యప గణము	...	851
కేవల కుంభకము	..	851
కేవల భరద్వాజ ఉపగణము	...	852
కేవల భృగు (గోత్రము) గణము		852
కేవలాగస్త్య ఉపగణము	..	852
కేవలాంగిరస గణము	..	852
కేవలాంగిరస గోత్రము	..	852
కేశరవయ గోత్రము	...	852
కేశవ చంద్రసేనుఁడు	...	852
కేశవతీ (విష్ణుమతీ) నది	..	852
కేశవ వ్యూహము	...	852
కేశి	...	852
కేశిధ్వజుఁడు	..	853
కేశిని	...	853
కేశిభ గోత్రము	...	853
కేష్	...	853
కేసరి	..	853
కేసరివంశ నృపతులు	..	853
కేసరిహిందు పతకము	...	853

వ్యాసము	పుట	వ్యాసము	పుట
కేసరీయ క్షేత్రము ...	853	కైలావత దేశము ...	856
కేస్ నీడ్ లేక కేసాఫ్ నీడ్ ...	853	కైలాస శిఖరము ...	856
క్రేటం ...	854	కైవలాయన గోత్రము ...	858
క్రేనియోమెట్రీ ...	854	కైవాల్య గోత్రము ...	858
క్రేన్మర్	854	కైశికివృత్తి ..	858
క్రేమర్షి గోత్రము ..	854	క్రైమతి గోత్రము ...	858
క్లేశ పంచకము ..	854	క్రైస్తవ అరియన్ మతశాఖ...	858
క్లేశలబ్ధ మధికారాదరదం ...	854	క్రైస్తవ ఏంగిలస్ సర్వీస్ ...	858
క్వేకరిజమ్ .	854	క్రైస్తవ నామములు ...	858
క్వేకరులు ...	854	క్రైస్తవ మత పర్వదినములు, పండుగలు	859
క్వేక్ ..	854	క్రైస్తవ మతము ...	862
క్వేయింటాల ..	854	క్రైస్తవమత శిలువ భేదములు	865
కైకత రాజ్యము .	855	క్రైస్తవమత సప్తగుణములు...	865
కైకసి ..	855	క్రైస్తవమత సప్త దోషములు	865
కైకసి గోత్రము	855	క్రైస్తవమత సప్త సత్కార్యములు	866
కైకేయి .	855	క్రైస్తవమున సప్త యోధాభిమానులు	866
కైజాలి గోత్రము ...	855	క్రైస్నెంట్ ...	866
కైతవాయన గోత్రము ...	855	క్లైమెట్ ...	866
కైదారిక న్యాయము ...	855	కొంకణ దేశము ..	866
కైనోమటోగ్రాఫీ ...	855	కొంకణ పురము ...	867
కైపమాయన కవి ...	855	కొంకణ సప్తకము ...	867
కైముతిక న్యాయము ...	855	కొంకిపిసిని (తీగ) ...	867
కైరజ గోత్రము ...	855	కొంకిపురుగు వ్యాధి ...	867
కైర దేశము ...	855	కొంగమ దేశము ...	868
కైరమాలి దేశము ..	855	కొంగు దేశము ...	868
కైరా ...	855	కొండకు వెంట్రుకకు ముడి వేసేవాడు	868
కైరాత గోత్రము ...	855	కొండగోగు చెట్టు ..	868
కైరాతి గోత్రము ...	856	కొండచెముడు చెట్టు ...	868
కైరోగ్రాఫ్, కైరోలోజీ ..	856	కొండంత మగడుపోతే పిడికెడు బొచ్చు-	868
కైరో నగరము ..	856	కొండంత దూదిని గాల్చుటకు కొండంత-	868
కైలవర్ధని గోత్రము ...	856	కొండ తలక్రిందనుంచుకుని రాళ్లకువెతికి—	868
కైలాకిలులు లేక కిలాకిల వంశ యవన—	856	కొండనాల్కకు మందువేస్తే ఉన్ననాల్క-	868

పమోదు సంఖ్య .. 18122
తేది 25.10.80

వ్యాసము		పుట	వ్యాసము		పుట
కొండంజూచి కుక్కలు మొఱిగినట్లు		868	కొరోస్నా	...	877
కొండం ద్రవ్వివైచి ఎలుకం బట్టుకొన్నట్లు		868	కొర్నాటి చీరలు	...	877
కొండపల్లి దుర్గము	...	868	కొర్నాలీ పంజాబు క్షేత్రము...		877
కొండప్రత్తి వ్యవసాయము	...	869	కొఱ్ఱ (గింజల) చెట్టు	...	878
కొండమడుగు పురుషోత్తమ కవి		869	కొలంబస్	...	878
కొండలు మ్రింగేవానికి గోపుర మొక —		869	కొలంబియాదేశపు ప్రభుత్వము		878
కొండవీటి సీమ	...	869	కొలంబియా ప్రజా ప్రభుత్వ రాష్ట్రము		879
కొండవీటి సీమ చాంతాడు	...	869	కొలత పరిమాణము	...	879
కొండవీడు	...	869	కొలనుపాక క్షేత్రము	...	879
కొచ్చిన్చీనా దేశము	...	871	కొలాబాజిల్లా	...	881
కొచ్చిరాజ్యము	...	871	కొలాల్పురము	...	881
కొటికా (శాఖ) క్షత్రియులు...		871	కొలియనులు	...	881
కొటికెలపూడి వెంకటకృష్ణ కవి		871	కొల్యాక్ ప్రదేశము	...	881
కొశేమన్నార్కులు	...	871	కొల్లాగ పురము	...	882
కొట్టకుండా ఏడుస్తున్నావేమి పిల్లవాడా—		871	కొల్లా పురము	...	882
కొడగుదేశము, క్రోడదేశము—		871	కొల్హాపూర్ స్టేటు	...	882
కొడిశచెట్టు	...	871	కొల్లేటరల్ సెక్యూరిటీ	...	882
కొడుకు బాగుండవలెను, కోడలు ముండ-		872	కొల్లేరు సరస్సు	..	882
కొత్త అమావాస్య	...	872	కొళంబు చెట్టు	...	882
కొత్తలంక మృత్యుంజయ కవి		872	కొత్తగా అప్పుకు ప్రయత్నించేస్తే పాత-		882
కొత్త వింత, పాత రోత	...	872	క్రొత్తసేటికి చేపలెను రెక్కినట్లు		882
కొత్తిమిరి (ధనియపు) చెట్టు—		872	కో-ఆపరేషన్	...	883
కొన్నవాడు తిన్నవాడు	...	873	కోకక్ పండితుఁడు	...	883
కొనేది వంకాయ కొసిరేది గుమ్మడికాయ		873	కోక క్షేత్రము	...	883
కొబ్బరి చెట్టు	...	873	కోకిల గోత్రము	...	883
కొయిలీసిరియా	...	875	కోకిల ప్రియము	...	883
కొయిలమన్ ప్రభుత్వము	...	875	కోకిలానది	...	883
కొరవజాతి	...	876	కోకిలాసనము	...	883
కొరవితో కొప్పుం గోకికొనినట్లు		876	కోకో	...	883
కొరవి దయ్యము	...	876	కోకో చెట్టు	...	883
కొరియా దేశము	...	876	కోకోలజీ, కోకోగ్రాఫీ	...	883
కొరుర	...	877	కోక్	...	884

వ్యాసము	పుట	వ్యాసము	పుట
కోఖాన్కనాత్తు ..	884	కోడూరు వేంకటాచల కవి ...	888
కోచిహస్తి గోత్రము ...	884	కోతికి అద్దము జూపినట్లు ...	888
కోచ్ బండి ...	884	కోతికి కొబ్బరికాయ ఇస్తే ఏమిచేయగలదు?	888
కోజాగర పౌర్ణమి ...	884	కోతికి జల్తారు కుళాయి ...	888
కోజికి లేక కోజికిని హారాంగి...	884	కోతిచేతికి పాము దొరకినట్లు...	888
కోటగిరి ...	884	కోతిపుండు బ్రహ్మరాక్షసి ...	888
కోట, దుర్గము ..	884	కోదండములు ...	889
కోటమరాజు నాగయ్యకవి ...	885	కోనసీమ ...	889
కోటరాయ రఘునాధ శౌరామార్—	885	కోనాదిత్య క్షేత్రము ..	889
కోట, వర్ణాట, కాకతి, పరిచ్ఛేద, క్షత్రియు	885	కోనార్కము ...	889
కోట శివరామయ్య కవి ..	885	కోపస్కాపి ...	890
కోటా సంస్థానము .	886	కోని ద్వీపము ...	890
కోటికాస్యుడు ..	886	కోపయజ్ఞ గోత్రము ...	890
కోటికి బడగ నెత్తుట ..	886	కోపర్నికస్ పండిత సిద్ధాంతము	890
కోటికోదృశ్యమానోక బృంహణ న్యాయము	886	కోప్పులు ...	891
కోటి తీర్థములు ...	886	కోబాల్టు ...	891
కోటిఫలి క్షేత్రము ..	886	కోబ్రెక్ ..	891
కోటివిద్యలూ కూటికొరకే ...	886	కోబ్డెనిజను	891
కోటి వెంకనార్యుడు ...	886	కోమటులు ..	891
కోటీశ్వర కవి ..	886	కోమశాయన గోత్రము	891
కోటీశ్వర దేశము ...	887	కోమోరు ద్వీపములు	891
కోటుగుస్సీలు ...	887	కోయజాతివారు ...	891
కోటులకు చేతుల కడను గూడేలుంగుట	887	కోయంబుత్తూరు జిల్లా ...	892
కోటోసాక్షి ...	887	కోయిల దేశము ...	892
కోతము ...	887	కోయిల్నది ..	892
కోడలు కుమారుణ్ణి కనెదనంటే వలదనే—	887	కోరమ్ .	892
కోడలు గృహప్రవేశము అత్త గంగాప్రవే—	887	కోరింత్ కెనాల్ ...	892
కోడి (కొడి) ...	888	కోరింత చెట్టు ...	892
కోడిగ్రుడ్డు పగులగొట్టుటకు గుండ్రాయి—	888	కోరింత దగ్గు ...	893
కోడిచెర్ల శ్రీనివాస కవి ...	888	కోరింతు పురము ..	893
కోడిజుత్తు చెట్టు ..	888	కోరియోగ్రాఫి ..	893
కోడిపిల్లమీద పండిపిల్ల బలాదూర్	888	కోరిలేమన్ ..	893

వ్యాసము		పుట
కోరుంకోల పురము		893
కోరోగ్రాఫి	...	893
కోర్కెలేనిపెట్టు తాడులేని కట్టు		893
కోర్టిస్	...	893
కోర్టుమార్షల్	...	893
కోర్మోజెనీ	...	893
కోర్సికా ద్వీపము	...	893
కోర్సు ఆఫ్ ఎక్సుఛేంజి	...	895
కోర్టేనే	...	895
కోలగిరి	...	895
కోలర్	...	895
కోలపర్వత పురము	...	896
కోలపాలకూర చెట్టు	...	896
కోలఆడితే కోతి ఆడుతుంది	...	896
కోలాచల (పర్వత) ము	...	896
కోలాహల పర్వతము	...	896
కోలాహలుండు	...	896
కోల్జాతివాగు	...	896
కోవర్డేల్	...	896
కోవలె గోపరాజు కవి		896
కోవాపరిశ్రమ		896
కోవిలకుంప చెట్టు	.	897
కోశన గోత్రము	..	897
కోశములు (సంచి లేక తిత్తి) ఐదు		897
కోశానది	...	897
కోశిలానది	..	897
కోష్టు	...	897
కోష్ట గోత్రము	..	897
కోసారీకా దేశ ప్రభుత్వము	...	897
కోస్టారీకా ప్రజాపరిపాలన దేశము		897
కోహల గోత్రము	...	897
కోస్సర నాగము	..	897
కోస్టలాండు ప్రోవిన్సు	...	897
కోహినూర్ వజ్రము	...	898
కోహిలాశాఖ క్షత్రియులు	...	898
కౌత్స గోత్రము	...	898
క్రోఆటియా	...	898
క్రోకెట్ ఆట	...	898
క్రోడ దేశము	..	899
క్రోధన (క్రోధిన) గోత్రము	..	899
క్రోధము	...	899
క్రోధవశ	...	899
క్రోనోగ్రాఫీ	...	899
క్రోనోఫర్	..	899
క్రోనోమీటర్	..	899
క్రోనోలాజి	...	899
క్రోన్స్టాట్ కెనాల్	...	899
క్రోనోస్కోపు	..	900
క్రోమియమ్ లోహపుపూత పరిశ్రమ		900
క్రోమోగ్రాఫీ	...	902
క్రోమో లిథో గ్రాఫి	...	902
క్రోమ్‌టానింగ్	...	903
క్రొవ్వొత్తి కాలుట	...	903
క్రోష్టకి గోత్రము	...	903
క్రోష్ట గోత్రము	...	903
క్రోష్టువు	...	903
క్లోరిక్ అసిడ్	...	903
క్లోరిన్ వాయువు	..	903
క్లోరిమీటర్	...	903
క్లోరైల్	...	903
క్లోరోఫారమ్	...	903
క్లోష్టుః కృపచసీరాజనా ఇతిన్యాయము		904
కౌండిన్య గోత్రము	...	904
కౌండాయన గోత్రము	...	904

వ్యాసము		పుట
కౌండిన్య గోత్రము	...	904
కౌకసాడి గోత్రము	...	904
కౌకాక్షి గోత్రము	...	904
కౌకుల్య గోత్రము	...	904
కౌక్రోల్య గోత్రము	...	904
కౌచవాండి గోత్రము	...	904
కౌజలి గోత్రము	...	904
కౌటక ద్వీపము	...	904
కౌటక నగరము	...	905
కౌటలి గోత్రము	...	905
కౌటిల్య గోత్రము	..	905
కౌటిల్యుని అర్థశాస్త్రము	...	905
కౌతప గోత్రము	..	906
కౌతలకి పురము	..	906
కౌత్స గోత్రము	...	906
కౌనాభి గోత్రము	...	906
కౌపిశాయన గోత్రము	...	906
కౌభేయ గోత్రము	...	906
కౌభోజ గోత్రము	...	906
కౌముండ ఉపగణము	..	906
కౌమండ గోత్రము	...	907
కౌమార గోత్రము	..	907
కౌమారవత్స గోత్రము	...	907
కౌముది గోత్రము	...	907
కౌముదీ పౌర్ణమి	...	907
కౌరకృత్ గోత్రము	...	907
కౌరజాయన గోత్రము	...	907
కౌరవులు	..	907
కౌరవ్య గోత్రము	...	908
కౌరివ్యా గోత్రము	...	908
కౌర్ణమణి గోత్రము	...	908
కౌలకి గోత్రము	...	908
కౌలాక్షి గోత్రము	...	908
కౌలాంత్రయ గోత్రము	...	908
కౌలి గోత్రము	...	908
కౌవలి గోత్రము	...	908
కౌవెల్ సిద్ధాంతము	...	908
కౌశాంబి నగరము	..	908
కౌశాంగేయ గోత్రము	...	909
కౌశికర్షి గోత్రము	...	909
కౌశిక గోత్రము	...	909
కౌశికీ అరుణానదుల సంగమము		909
కౌశికీ కచ్ఛదేశము	...	909
కౌశికీదేవి	...	909
కౌశికీనది	...	909
కౌశికీనది జన్మస్థానము	...	910
కౌశికీ సంగమములు	...	910
కౌశికుడు	...	910
కౌశికేయ గోత్రము	...	911
కౌశి గోత్రము	...	911
కౌశిదక లేక కాశీదక గోత్రము		911
కౌసల్య గోత్రము	...	911
కౌసల్య	...	911
కౌసల్యాయన గోత్రము	...	911
కౌక్షివ గోత్రము	...	911
క్రౌంచ గోత్రము	...	911
క్రౌంచ పర్వతము	...	911
క్రౌంచ పురము (వనవాస పురము)		911
క్రౌంచ రంధ్రము	...	911
క్రౌంచాక్షి గోత్రము	...	911
క్రౌంచుడు	...	911
క్రౌత క్రౌశికా నది	...	911
క్రౌంశాయన గోత్రము	...	911
క్రౌయన గోత్రము	...	911

వ్యాసము	పుట
క్రౌర్యము ...	911
ఖంఖమిత్రేయ గోత్రము ...	912
ఖంజనాసనము ...	912
ఖండగిరి గుహాలు ...	912
ఖండజాతి తాళములు ...	913
ఖండిత గోత్రము ...	913
ఖండేశ జిల్లా ...	913
ఖండోశా క్షేత్రము ...	913
ఖగద గోత్రము ...	914
ఖగముఖుడు ...	914
ఖగేవస గోత్రము ...	914
ఖగోళ గ్రహ గమనస్థల విభాగము	914
ఖగోళ గ్రహ చిహ్నములు ...	915
ఖగోళ శాస్త్రము ..	916
ఖటాంగ ప్రపాతము ...	916
ఖట్మాండూ (ఖస్తమండప పురము)	916
ఖట్వాంగుడు ...	916
ఖట్వాహస్తము ...	916
ఖడ్గి (కత్తి) రేఖ ...	916
ఖడ్గవంశ నృపతులు ...	916
ఖనాత్తు ...	916
ఖత్తు ..	916
ఖనిజములు ...	916
ఖనిత్రుడు ...	920
ఖరాయము ...	920
ఖరింక గోత్రము ...	920
ఖరుండ గోత్రము ...	920
ఖర్జూరపు చెట్టు ...	920
ఖర్జూర పురము ...	921
ఖరోష్ఠీ లిపి ...	921
ఖల్వటకః ...	921
ఖల్యాయన లేక ఖల్వాయన గోత్రము	921
ఖల్వాటబిల్వీయః న్యాయము ...	921
ఖల్వాయని గోత్రము ...	921
ఖలాయని గోత్రము ...	921
ఖలి గోత్రము ...	922
ఖలీఫాత్ ...	922
ఖల్లీ ...	922
ఖలే కపోత న్యాయము ...	922
ఖస్తమండప పురము ...	922
ఖాశ్కాయన గోత్రము ...	922
ఖాఙ్ఖలాయన గోత్రము ...	922
ఖాండవ ప్రస్తము ...	922
ఖాండవ వనము ...	922
ఖాండిక్యుడు ...	922
ఖాత (శాస్త్రము) గణితము...	923
ఖ్యాతి ...	923
ఖ్యాతి వాదములు ...	923
ఖాదంతీముఖ గోత్రము ...	923
ఖాదర్మాయన గోత్రము ...	923
ఖారమాయన గోత్రము ...	923
ఖాకీ ...	923
ఖారోష్ట్ర దేశము ...	923
ఖాలిధ ...	924
ఖాస దేశము ...	924
ఖీవాఖనాత్తు ...	924
ఖుజ్జ ...	924
ఖురాసాన దేశము ...	924
ఖుల్నా జిల్లా ...	925
ఖేచరనాథ మఠము ...	925
ఖేచరీముద్ర ...	925
ఖేటకము ...	925
ఖేమవతీ నగరము ...	925
ఖేరీజిల్లా ...	925

వ్యాసము	పుట	వ్యాసము	పుట
ఖైబరు పేస్ ...	926	గంతకుదగిన బొంత ...	936
ఖైరా జిల్లా ...	927	గంధం అమావాస్య ...	936
ఖైరాలు శాఖ క్షత్రియులు ...	927	గంధమాదన పర్వతము ...	936
ఖైర్పూరు స్టేటు ...	927	గంధమాంసీ చెట్టు ...	937
ఖోజా ...	927	గంధములు ...	937
గంగకవి ...	927	గంధర్వ కుమారుడు ...	937
గంగరావి చెట్టు ...	927	గంధర్వ నగర న్యాయము ...	937
గంగలు ...	928	గంధర్వులు ...	937
గంగలో మున్గితే కాకి హంస యగునా?	928	గంధవతి ...	939
గంగవంశ నృపతులు ...	928	గంధసీలకుల గోత్రము ...	940
గంగవంశపు కళింగ భూపతులు	928	గంధాష్టకములు ...	940
గంగవంశపు కళింగ భూపతుల వంశవృక్షము	929	గంభీరానది ...	940
గంగా గండకీ నదుల సంగమము	930	గగనగోమంథ న్యాయము ...	940
గంగాద్వారము (హరిద్వారము)	930	గగనారవిందము ...	940
గంగానది (భాగీరథీగంగ) ...	930	గజకచ్ఛప కలహము ...	940
గంగాయన గోత్రము ...	932	గజకర్ణుడు ...	940
గంగాసింధూరము (చంద్రము)	932	గజ జంపె తాళము ...	940
గంగారిదేశ కాళింగము ...	933	గజతాళము ...	940
గంగాసాగర సంగమస్థలము ...	933	గజపతి వంశ నృపతులు ...	940
గంగోత్పత్తి సప్తమి ...	933	గజపతులు ...	940
గంజాము జిల్లా ...	933	గజభుక్త కపిత్థ న్యాయము ...	940
గంజాయి చెట్టు ...	933	గజలక్షణము ...	941
గంజీఫా ...	934	గజాంగములు ...	941
గంటుబొంగి చెట్టు ...	934	గజాయము ...	941
గండకీ గంగానదుల సంగమము	934	గజనీ వంశము ...	941
గండకీ నది ...	934	గజేంద్రమోక్ష స్థలము ...	941
గండఫెరోజా ...	935	గటపరచా ...	941
గండమాల ...	935	గడ్డముగల తాబేళ్లు ...	941
గండి ...	935	గడియారము ...	941
గండిషు గోత్రము ...	936	గణ కూటము ...	942
గండో స్టేటు ...	936	గణగారి గోత్రము ...	942
గండ్రగొడ్డళ్లు ...	936	గణపతి గోత్రము ...	942

వ్యాసము	పుట	వ్యాసము	పుట
గణపతి నవరాత్రములు ...	942	గవర కులమువారలు ...	947
గణపతి న్యాయము ...	942	గవర కోమటులు ...	948
గణపతులు ...	942	గవల గోత్రము ...	948
గణపవరపు వేంకటకవి ...	942	గవాక్షుఁడు ...	948
గణముఖకుల గోత్రము ...	942	గవిష్ఠిర గణము ...	948
గణాచారము ...	942	గవిషిర గోత్రము ...	948
గణి గోత్రము ...	943	గవేరణి గోత్రము ...	948
గణితము ...	943	గసగసాల చెట్టు ...	948
గతిలేని అమ్మకు గంజే పానకము	943	గహ్లోక్ (శాఖ) క్షత్రియులు...	949
గదబజాతి ...	943	గళగ్రహము ...	949
గదలము ...	943	గళస్థ పాదుకా న్యాయము ...	949
గదాగ్రణి ...	943	గచ్చ (పొద) చెట్టు ...	949
గదారేఖ ...	943	గజ్జి, దాని పురుగు ...	949
గదుగలగంధము ...	943	గద్దరికా ప్రవాహ న్యాయము	950
గదుఁడు ...	943	గద్వాల్ రాజ్యము ...	950
గనుపు ...	943	గద్యము లేక వచనకావ్యము...	950
గబిధుమతీ (కుదార్కోట) పురము	943	గద్వాల సోమభూపతి ..	950
గభీరవేది (భద్రజాతి) గజము	944	గన్నేరు చెట్టు ..	950
గయ ...	944	గన్మెటల్ ...	951
గయమహారాజు ...	944	గమ్మాక్రేస్ ...	952
గయాక్షేత్రము ...	944	గర్గ ఉపగణము ...	952
గయుఁడు ...	945	గర్గర్షి ఆశ్రమములు ...	952
గరళము ...	945	గర్గ గోత్రము ...	952
గరిక (గడ్డి) చెట్టు ...	946	గర్గశత దండన న్యాయము ...	952
గరిమాసిద్ధి ...	947	గర్గుఁడు ...	953
గరుడ తాళము ...	947	గర్జపురము (ఘాజీపూర్) ...	953
గరుడ పురాణము ...	947	గర్జిత లక్షణ పరీక్ష ...	953
గరుడవర్ధనపు చెట్టు ...	947	గర్డ్లు ...	953
గరుడాసనము ...	947	గర్తవర్తి గోధామాంస విభజన న్యాయము	953
గరుడ హస్తము ...	947	గర్తస్థమృతసర్ప న్యాయము ...	953
గరుడుఁడు ...	947	గర్ధభ గోత్రము ...	953
గలాగలి గోత్రము ...	947	గర్ధభీముఖ గోత్రము ...	953

వ్యాసము		పుట
గర్భర్తు లక్షణ పరీక్ష	...	953
గర్భ స్రావము	...	955
గర్భాయణ గోత్రము	...	955
గర్భాశయము	...	955
గర్భాసనము	...	955
గల్లలత్తుక	...	955
గల్ఫు	...	955
గల్ఫుస్ట్రీమ్	...	955
గజ్జేరు చెట్టు	...	956
గవ్య పంచకము	.	957
గవ్యాయన గోత్రము	...	957
గ్రంథరచన, ముద్రణము, ప్రకటనము—		957
గ్రంథాక్షర లిపి	..	957
గ్రంథి తగరపు చెట్టు	...	957
గ్రంథి తగరము	...	957
గ్రంథిభేద నాసనము	..	957
గ్రంథులు	...	958
గ్రద్న్నమద గణము	.	958
గ్రహపాటు లక్షణ పరీక్ష	...	958
గ్రహణములు	...	959
గ్రహణి	..	963
గ్రహబాల లక్షణ పరీక్ష	...	963
గ్రహములు	...	965
గ్రహమ్స్ లాను	...	965
గ్రహ [illegible]యు	.	965
గ్రహలక్షణ పరీక్ష	..	966
గ్రహరాట్ క్షత్రియ వంశము		966
గ్వాటిమలా దేశపు ప్రభుత్వము		966
గ్వాటిమాలా దేశము	...	966
గాంగదేశము	...	967
గాంగాయన గోత్రము	...	967
గాంగిపుర రాజ్యము	...	967
గాంగిశోగాక్షి గోత్రము	...	967
గాంగేయ గోత్రము	...	967
గాంగోదకి గోత్రము	...	967
·గాండీవము	...	967
గాంధార దేశము	...	967
గాంధారాయణ గోత్రము	...	969
గాంధారి (దేవి)	...	969
·గాంధారి నాడి	...	969
గాంధారుడు మహారాజు	...	969
గాంభోజ	...	969
గాజరగడ్డి	...	969
గాజులబలిజ కులము	...	969
గాజులబేరము భోజనమునకు సరి		969
గాడిదగడప చెట్టు	...	969
గాడిదకు గంధపువాసన ఎట్లు తెలియుట?		970
గాడిద పుండుకు గాడిదే మందు		970
గాదస్భి గోత్రము	...	970
గాదిక్రిందిఎలుక గాదిక్రిందనే బ్రతుకుతుంది		970
గాధి గోత్రము	..	970
గాధిన గోత్రము	..	970
గాధిపతి గోత్రము	...	970
గాధిపురము	...	970
గాధిమహారాజు	...	970
గానాభినయ నృత్య (నాట్య) కళాంగములు		970
గాయత్రీ ముద్రలు	...	970
గాయని గోత్రము	...	971
గాయపు (ఆకు) చెట్టు	...	971
గాయపు సంధి	...	971
గారకి గోత్రము	...	971
గారచెట్టు	...	971
గారడీవిద్య	...	971
గారుడ (పక్షి) శాస్త్రము	...	971

వ్యాసము		పుట
గాలవర్షి ఆశ్రమము	...	972
గాలవ గోత్రము	...	972
గాలవుఁడు	...	972
గాలికి పుట్టి ధూళికి పెరిగినట్లు		972
గాలిజల్లుట	...	972
గాలిచెక్క	...	972
గాలితీగ	...	972
గాలితుపాకి	...	972
గాలి పరుపులు	...	973
గాలి బిళ్లలు	...	973
గాలిలో దీపంబెట్టి దేవుడా నీమహాత్మ్యం—		973
గాలియొక్క ఒత్తిడి	...	973
గాలివీచు ఏర్పాటులు	...	973
గాలిహారారు	...	973
గాలీ వానా వస్తే కథయే మానెనన్నట్లు		974
గాళుపులు	...	974
గాట్ల అమావాస్య	...	974
గాడ్పులు	...	974
గాత్రము	...	974
గార్గాయని గోత్రము	...	975
గార్గ్యి గోత్రము	...	975
గార్గ్యాయణ గోత్రము	...	975
గార్గ్యుఁడు	...	975
గార్ధభాయణ గోత్రము	...	975
గార్భాయన గోత్రము	...	975
గార్హపత్యాగ్ని	...	975
గార్హస్థ్యాశ్రమము	...	975
గార్త్స్నమద గోత్రము	...	975
గార్నిష్మెంటు	...	975
గాల్వనైజుడ్ ఐరన్	...	975
గాల్వనో గ్రాఫీ	...	975
గాల్వనోమీటర్	...	976
గాల్వనో ప్లాస్టీ	...	976
గాల్వనిజమ్	...	976
గాస్ ఎంజిన్	...	976
గ్యారంటీ ఫండు	...	976
గ్రాండ్ ఫాదర్ క్లాక్కులు	...	976
గ్రాంథిక భాష	...	977
గ్రాఫ్	...	977
గ్రాఫైటు లోహము	...	977
గ్రాఫోమీటర్	...	977
గ్రాఫోలాజీ	...	977
గ్రామ్యభాష	...	977
గ్రామ్యాయణ గోత్రము	...	977
గ్రావిటేషనల్ ఎస్ట్రోనొమీ	...	977
గ్రావిమీటర్	..	977
గ్రావ్ణి రేఖేవ ఇతిన్యాయము	...	977
గ్వాలియరు చింతచెట్టు ఆకు	...	977
గ్వాలియరు సంస్థాన రాజ్యము		978
గ్లాడియా టోరిజమ్	...	978
గిన్ని	...	978
గిన్నిగడ్డి వ్యవసాయము	..	978
గిప్సీజాతివారు	..	979
గిబ్బన్సు	..	979
గిరికర్ణిక		979
గిరినగరము	...	979
గిరినది	...	980
గిరినార్పర్వతము	...	980
గిరిపంచకము	...	980
గిరిమాల పంచకము	..	981
గిరిముత్పాట్య మూషికో ధృతా		981
గిరియేల్		981
గిరివ్రజ పురము (రాజగిరి)	...	981
గిరొసెప్ప జలపాతము	...	981

వ్యాసము		పుట
గిలిగిచ్చ చెట్టు	...	982
గిలిగోత్రము	...	982
గివ్ ఆన్	...	982
గిల్బర్టు ద్వీపములు	...	982
గిల్డ్ సోషలిజమ్		982
గ్రిగోరియన్ కాలమానము కేలండరు		982
గ్రిధ్రకూట పర్వతము	...	982
గ్లిఫోగ్రఫీ	...	982
గ్రీకు దేశమునందలి అతీనియములు		983
గ్రీకు నృపతులు	...	983
గ్రీకుభాష అక్షరములు	...	983
గ్రీనిచ్ నక్షత్ర శాల	...	983
గ్రీనిచ్ మీన్ టైము	...	983
గ్రీన్లాండు ద్వీపము	.	983
గ్రీసు దేశము	...	984
గుంటకలగర చెట్టు	...	986
గుంటూరు జిల్లా	...	987
గుండగకుల గోత్రము	...	987
గుండ్లుతేలి బెండ్లు మునిగినట్లు చెప్పేవారు		987
గుంభీభా	...	987
గుగ్గిలము	...	987
గుగ్గులి గోత్రము	...	988
గుజరాతు జిల్లా	..	988
గుజరాతు స్టేట్సు	...	988
గుజరాతు పట్టణము	...	988
గుజరాన్వాలా జిల్లా	...	989
గుడజిహ్వికా న్యాయము	...	989
గుడశ్లేష్మ న్యాయము	...	989
గుడారు వెంకటదాసు కవి	...	989
గుడిపాటి కోదండపతి కవి	...	989
గుడ్ బై	...	989
గుణకారము	...	989

వ్యాసము		పుట
గుణదోష న్యాయము	...	989
గుణమతీ	...	989
గుణములు	...	989
గుణశైవము	...	990
గున్సు అండ్ ఫాటిల్సు	...	990
గుణాస్సర్వత్ర పూజ్యన్తే	...	990
గుణపూడి జంగాలు, తేలుకు దాసరులు		990
గుడ్విల్	...	990
గుడ్డెద్దు జొన్నచేలో పడినట్లు		990
గుడ్డికన్ను కంటె మెల్లకన్ను మేలు		990
గుడ్డికన్ను తెరచినా మూసినా ఒకటే		991
గుడ్డిగుఱ్ఱానికి పండ్లు తోమినట్లు		991
గుడ్డివానికి కుందనపుచాయ ఏమి తెలుసును?		991
గుదకీలః (లేక) గుదాంకురః	...	991
గుదకుందః	...	991
గుప్తగ్రహణములు	...	991
గుప్తవంశ నృపతులు	...	991
గుప్తాసనము	...	991
గుమ్మడి చెట్టు	..	991
గుమ్మడిపాకు	...	991
గుమ్మడిరేగు చెట్టు (కట్పల వృక్షము)—		993
గుయానా దేశము	...	993
గురజకాయ చెట్టు	...	994
గురుక్కళ్	..	994
గురుగుకాయ చెట్టు	...	994
గురుగుచెట్టు శూరుండిచెట్టు	...	994
గురుడు	...	994
గురుదత్త పాదము	...	994
గురుదాస్పూరు జిల్లా	...	994
గురుపాదగిరి	...	994
గురురాజ కవి	...	994
గురువారము	...	995

వ్యాసము	పుట
గురువును మించిన శిష్యుడు...	995
గురుస్వామి (కుమారస్వామి)	995
గురూదయాబ్దములు ...	995
గుర్గాం జిల్లా ...	995.
గుర్రపు సుడులు ...	995
గుర్రపుపిల్లకు గుగ్గిళ్లుతినడము నేర్పవలెనా?	995
గుర్రమంత కుక్కనుపెంచి రెడ్డి తానే—	995
గుర్రము గుడ్డిదైనా దాణాకు తక్కువ—	996.
గుర్రము తోకవుంటే తానే విసురుకుంటుంది-	996
గులాబీచెట్లు జాతులు ...	996
గులివింద (గురిగింజ) చెట్టుపాదు	997
గులేబకావలీ స్థలము ...	998
గుల్మ	998
గుల్షబుచెట్టు (వేరుసంపెంగ) .	998
గువ్వలచెన్నడు ...	999
గుహమాత ...	999
గుహాలేత్ క్షత్రియులు	999
గుహుడు .	999
గుహ్యకులు	999
గుళ్లోదేవునకు నైవేద్యము లేకపోయినా—	999
గ్రుండైజమ్ ...	999
గ్రుడ్డివాండ్ల అంగ్లాక్షరములు...	1000
గ్రుడ్డు (అండము) పిల్లను వెక్కిరించినట్లు	1000
గ్రుడ్డు లేక, అండము	1000
గృత్సమదుడు ...	1000
గృష్టిక్షీరము ...	1000
గృహాల గోత్రము .	1000
గృహస్థః స్త్రీయముద్వహేత్	1001
గృహీత్వార్ధంగతాశ్చోరాః కస్తానాచ్ఛేత్త-	1001
గూర్ఖాలు ..	1001
గూళికంటి వేంకటరమణ కవి .	1001
గెజట్ ...	1001
గెనుసుగడ్డ తీగ ...	1001
గెయిషా వనితలు ...	1001
గెయిసర్సు ...	1002
గెలీషియా ...	1002
గేదంగి (పూవుల) చెట్టు ...	1002
గేసురాళ్లు ...	1002
గెలాక్సీ ...	1002
గేలికేనిజమ్ ...	1002
గెస్ ...	1002
గెసోమీటర్ ...	1003
గేల్వానోలోజీ ...	1003
గద్దాయన గోత్రము ...	1003
గేస్ట్రోనొమీ ...	1003
గేస్ట్రాలాజీ ...	1003
గల్లా గోత్రము ...	1003
గ్లేసియర్సు ...	1003
గ్లేసియోలాజీ ...	1004
గ్రేట్ ప్లేగాఫ్ లండన్ ...	1004
గ్రేట్ పవర్సు ...	1004
గ్రేగ్నాగ్రీస్ ...	1004
గ్రేటు బారియర్రీఫ్ ...	1004
గ్రెమేర్ ...	1004
గ్రేవింగు ...	1004
గ్రేసియా సామంత ప్రభువులు	1004
గ్రేస్ డేస్ ...	1004
గైరిక ద్వయము ...	1005
గైరిక్షిత గోత్రము ...	1005
గైక్వార్సు డామినియన్సు ...	1005
గొంగమ దేశము ...	1005
గోండా ...	1005
గోండా జిల్లా ...	1005
గోండాల్బేటు ...	1005

వ్యాసము	పుట
గొండోలా నావ	1005
గొంతెమగోరు తీగ	1005
గొంతెమ్మ కోరికలు	1005
గొంతేటి సూరన్న కవి	1005
గొడగలవాండ్రు	1005
గొడుగు	1006
గొడాన్	1006
గొట్టిగడ్డ చెట్టు	1006
గొడ్డు గోతంబడితే తలో బెడ్డ వేస్తారు	1006
గొడ్డువాడు గొడ్డుకేడ్చితే గొడారి తోలు	1006
గొడ్రాలికేమి తెలుసునురా బిడ్డముద్దు	1006
గొనార్ధ	1006
గొప్పభవనములు, అందు కూర్చుండుటకు	1006
గొబ్బిచెట్టు	1008
గొర్రెఏడ్చునని తోడేలుకు కనికరమా?	1008
గొర్రెకొవ్వేసదంతా గొల్లవానికే లాభం	1008
గొఱ్ఱెలు	1008
గొలకోరి (గడ్డి) చెట్టు	1010
గొలిమిడి (ఇక్షుగంధ చెట్టు)	1010
గొలుగుచెట్టు	1010
గోకర్ణ నృపాలుడు	1011
గోకర్ణ క్షేత్రము	1011
గోగు (గోంగూర) చెట్టు	1011
గోగు నార వ్యవసాయము	1012
గోగ్రా (ఘర్ఘరా) నది	1012
గోచారము	1013
గోచికి పెద్దా కొల్లాయిగుడ్డకు చిన్నా	1014
గోటమీటితే పొయ్యేదానికి గొడ్డలివేల ?	1014
గోడబాగుంటె చిత్తరువులెన్నైనా	1014
గోడలకుంగూడ చెవులుంటవి	1014
గోడలు	1014
గోధా (శాఖ) క్షత్రియులు	1014
గోతమేశ్వర (జైన) విగ్రహము	1014
గోథిక్ ఆర్కిటెక్చర్	1014
గోదాయని గోత్రము	1014
గోదాయన గోత్రము	1015
గోదావరీనది (గౌతమీనది)	1015
గోదావరి (గౌతమీ) నది వైనతేయశాఖ	1015
గోది-హాలాల్ హాగ్	1015
గోదోహన న్యాయము	1016
గోధనగిరి	1016
గోధుమలు చెట్టు	1016
గోధుమ వ్యవసాయము	1016
గోధూళికాలము	1017
గోనాగ సర్పములు	1017
గోనాగ క్షేత్రము	1018
గోనిరో మేటక్	1018
గోపక పురము	1018
గోపక వనము	1018
గోపకవనరాష్ట్రము లేక గోపవనరాష్ట్రము	1018
గోపన గోత్రము	1018
గోపరాష్ట్రము లేక గోపరాష్ట్ర దేశము	1018
గోపవన గోత్రము	1019
గోపవస్య గోత్రము	1019
గోపాచలము	1019
గోపాయన గోత్రము	1019
గోపాల కుండము (గోల్కొండ)	1019
గోపాలకృష్ణ గోకలే	1019
గోపాల నృపతి	1020
గోపాలి గోత్రము	1020
గోపాలున సింగయ కవి	1020
గోపి గోత్రము	1020
గోపీనాథము వేంకటకవి	1020
గోపీచందనము	1020

వ్యాసము		పుట
గోపుచ్ఛయతి	—	1020
గోపుచ్ఛాగ్రము	—	1021
గోపోదంతి గోత్రము	—	1021
గోబలీవర్ధ న్యాయము	—	1021
గోబాలమఖాలీ పుత్రస్వామి	—	1021
గోబీ ఎడారి	—	1021
గోభానుడు	—	1021
గోభిల గోత్రము	—	1021
గోమంతగిరి	—	1021
గోమతి	—	1021
గోమతీ ద్వారక	—	1021
గోమయపాయస న్యాయము	—	1021
గోమాయన గోత్రము	—	1022
గోమాల్పాస్ మార్గము	—	1022
గోమహిషీ న్యాయము	—	1022
గోముఖ పర్వతము	—	1022
గోముఖ వ్యాఘ్రము	—	1022
గోముఖుడు	—	1022
గోమూత్ర గోత్రము	—	1022
గోమేధికము	—	1022
గోయ ల్వాల్ క్షత్రియులు	—	1022
గోరంటచెట్టు	—	1022
గోరంటకుల గోత్రము	—	1023
గోరంతవుంటే కొండంత చేసినట్లు		1023
గోరక్పూరు జిల్లా	—	1023
గోరక్ష గోత్రము	—	1023
గోరక్షాసనము	—	1023
గోరాత్రి త్రయోదశి	—	1023
గోరాష్ట్ర కొంకణము	—	1023
గోరాష్ట్ర దేశము	—	1023
గోరీ వంశము	—	1023
గోరుచిక్కుడు చెట్టు	—	1024
గోరుచుట్టుపై రోకటిపోటు	—	1024
గోరోచనము	—	1024
గోలకొండదుర్గము (తొల్లింటి పాలకొండ)		1024
గోలకొండ పేటలు	—	1026
గోలాగోకర్ణ నాథము	—	1026
గోలేయ గోత్రము	—	1027
గోర్జి	—	1027
గోర్డియన్ నాట్	—	1027
గోల్కొండ భట్టుర్లు	—	1027
గోల్కొండ వ్యాపారులు	—	1027
గోల్డు జాతివారు	—	10?8
గోల్డు డెలివరీ	—	1028
గోల్డు బాండ్సు	—	1028
గోల్డెన్ గేటు	—	1028
గోల్డెన్ హారన్	—	1028
గోల్డెన్ ఏజ	—	1029
గోల్ఫు ఆట	—	1029
గోవత్స ద్వాదశి	—	1030
గోవర్ధన మఠము	—	1030
గోవర్ధన పురము	—	1030
గోవ రాష్ట్రము	—	1030
గోవింద ద్వాదశి	—	1030
గోవింద భగవత్పాదాచార్యుడు		1030
గోవింద వ్యూహము	—	1030
గోవిశాన దేశము	—	1030
గోవుతోక పట్టుకుపోనా	—	1031
గోవులులేని ఊరిలో గొడ్డుగేదె శ్రీమహా-		1031
గోవ్యాధి గోత్రము	—	1031
గోశ్వపిగిలి గోత్రము	—	1031
గోశ్వాపి గోత్రము	—	1031
గోష్ఠాయన గోత్రము	—	1031
గోస్సల మఠము	—	1031

వ్యాసము	పుట	వ్యాసము	పుట
గోళ్లపై నపను తెల్లనిమచ్చలు	1031	గౌరముఖుడు —	1037
గ్నోస్టిసిజమ్ —	1031	గౌరవీత గోత్రము —	1037
గోశీలకుల గోత్రము —	1031	గౌరాంగుడు —	1037
గోహిల్ శాఖ క్షత్రియులు —	1032	గౌరాత్రేయ గోత్రము —	1038
గోళార్ధము భూగోళార్ధము —	1032	గౌరాంభో గోత్రము —	1038
గోక్రీసన ప్రతిపత్తు —	1032	గౌరి గోత్రము —	1038
గోత్రములు —	1032	గౌరిత్రయ గోత్రము —	1038
గోద్వేషి గోత్రము —	1033	గౌరిపురము —	1038
గోప్రజార్చన పతితు —	1033	గౌరాయన గోత్రము —	1038
గోల్లీ —	1033	గౌరీ ఉదయాక్ గుహ —	1038
గౌడదేశము —	1033	గౌరీ కళ్యాణము పాట —	1038
గౌడపాద పర్వతము —	1033	గౌరీ తపోవ్రతము —	1038
గౌడపాదాచార్యులు —	1033	గౌరీ నది —	1038
గౌడపురము —	1034	గౌరీ లేక గౌరీదేవి —	1039
గౌడ బ్రాహ్మణులు —	1034	గౌరీ పౌర్ణమి —	1039
గౌడలి గోత్రము —	1035	గౌరీ లతాలింగ మండలము —	1039
గౌడి —	1035	గౌరీశంకర శిఖరము (ఎవరెస్టు శిఖరము)	1041
గౌణచాంద్రమాన మాసము—	1035	గౌళి (బల్లి) శాస్త్రము —	1041
గౌణముఖ్య యోర్ముఖ్యే కార్యసంప్రత్య-	1035	గౌష్టాయన గోత్రము —	1043
గౌణిపథి గోత్రము —	1035	గౌర్వాయన గోత్రము —	1043
గౌతమ గణము —	1035	గౌర్వస్య గోత్రము —	1043
గౌతమ గోత్రము —	1035	గౌల్సు జాతి —	1043
గౌతమ మహర్షి —	1035	గౌజ్జిగ గోత్రము —	1444
గౌతమర్షి గోత్రము —	1036	గ్రౌండు రెంటు —	1044
గౌతమాశ్రమములు —	1036	గ్రౌండేజ —	1044
గౌతమీనది —	1036	ఘజనీ —	1044
గౌతముడు —	1036	ఘటకర్పరుడు —	1044
గౌధవి గోత్రము —	1036	ఘటప్రదీప న్యాయము —	1044
గౌరగి గోత్రము —	1036	ఘట్టప్రభుప్ప కవి —	1044
గౌరనమంత్రి కవి —	1036	ఘంటకుల గోత్రము —	1044
గౌరగ్రీవి గోత్రము —	1037	ఘంటలు —	1044
గౌరప్య గోత్రము —	1037	ఘంట సింగయ్య కవి —	1046

వ్యాసము		పుట
ఘంటాకర్ణ శివలింగము	—	1046
ఘంటాకర్ణునకు అష్టాక్షరీ మంత్రోప—		1046
ఘంటా వేదిక	—	1046
ఘంటాశుల గోత్రము	—	1046
ఘంటాస్థూలకుల గోత్రము	—	1046
ఘట్టము	—	1047
ఘటారోహిణ న్యాయము	—	1047
ఘటికాసిద్ధి	—	1047
ఘటీయంత్ర న్యాయము	—	1047
ఘటోత్కచుడు	—	1047
ఘడవాలు జిల్లా	—	1047
ఘడవాల్సంస్థానము	—	1047
ఘనలోల గోత్రము	—	1047
ఘనశీల గోత్రము	—	1047
ఘనశ్రీలకుల గోత్రము	—	1047
ఘనీభవించిన (మంచు) జలపాతము, లేక-		1047
ఘగ్గరానది	—	1048
ఘుస్మృశ్వరుడు	—	1048
ఘాగ్రా (ఘగ్గరా) నది	—	1048
ఘాజీపూర్జిల్లా	—	1048
ఘాట్రామేశ్వర క్షేత్రము	—	1048
ఘానిక గోత్రము	—	1048
ఘారానది	—	1048
ఘారాపురి	—	1048
ఘుణాక్షర న్యాయము	—	1049
ఘూర్జర దేశము	—	1049
ఘూర్జర దేశమునందలి పంచ పురాతన-		1050
ఘూర్జర బ్రాహ్మణులు	—	1051
ఘెట్టో	—	1053
ఘోంటకకుల గోత్రము	—	1053
ఘోటక బ్రహ్మచర్య వ్రతము		1053
ఘోటముఖ గోత్రము	—	1053

వ్యాసము		పుట
ఘోర అంగిరస్సు	—	1053
ఘోషమణి	—	1053
ఘోష్టిసిజమ్	—	1053
చంచలి (నారం) చెట్టు	—	1054
చంచుజాతివారు	—	1054
చంద్రచెట్టు	—	1054
చందకకుల గోత్రము	—	1055
చందన వృక్షము	—	1055
చందనగిరి (మలయగిరి)	—	1056
చందన న్యాయము	—	1056
చందనా నది	—	1056
చందనావతి దేశము	—	1056
చందకుల గోత్రము	—	1056
చందూశాఖ క్షత్రియులు	—	1056
చంద్రకళలు	—	1057
చంద్రకళాహస్తము	—	1057
చంద్రకాంత చెట్టు	—	1057
చంద్రకాంతమణి	—	1057
చంద్రకుల గోత్రము	—	1057
చంద్రకేతుడు	—	1057
చంద్రగిరి దుర్గము	—	1057
చంద్రగిరి శిఖరము	—	1057
చంద్రగుప్త మహారాజు	—	1057
చంద్ర గ్రహణము	—	1057
చంద్ర చంద్రికా న్యాయము	—	1057
చంద్ర తీర్థము	—	1058
చంద్ర నాగోరుపురము	—	1058
చంద్ర పరిక్రమము	—	1058
చంద్ర పరివేషము	—	1058
చంద్ర పురము	—	1058
చంద్ర ప్రభునాథుడు	—	1058
చంద్ర బింబములు	—	1059

వ్యాసము	పుట
చంద్రభాగా నది	1059
చంద్రమశిష్ట గోత్రము	1059
చంద్రము	1059
చంద్రవక్త్రుడు	1059
చంద్రశర్మ	1059
చంద్రశేఖర పురము	1059
చంద్రాతిథి గోత్రము	1059
చంద్రాదిత్య పురము	1060
చంద్రావతీ నది	1060
చంద్రావతీ పురము	1030
చంద్రాస్వుడు (లేక దండాశ్వుడు లేక	1060
చంద్రిక	1060
చంగ్రంపు (గోత్రము)	1060
చంపక చతుర్దశి	1061
చంపక దేశము	1061
చంపక త్తపురము	1061
చంపమహారాజు	1061
చంపయవన దేశము	1061
చంపాదేశము	1061
చంపానది	1062
చంపాపురము	1062
చంపారణ్యము	1062
చంపారం జిల్లా	1062
చంపావతి	1062
చంపావతీదేవి	1062
చంపాషష్ఠి	1062
చంపువు	1062
చంబ	1062
చంబాస్టేటు	1063
చకర్క్ గక్	1063
చక్కిలం బతికింగావా చద్దితింటావా అంటే-	1063
చక్రతీర్థము	1063
చక్రధర్మి గోత్రము	1063
చక్రభ్రమణ న్యాయము	1063
చక్రమూలకుల గోత్రము	1063
చక్రరేఖ	1063
చక్రవర్తి (కూర) చెట్టు	1063
చక్రవర్తులు లేక మహారాజులు	1064
చక్రవాకీ చక్రవాక న్యాయము	1064
చక్రహస్తము	1064
చక్రాసనము (లేక వస్త్రలాసనము)	1064
చక్రుండు	1064
చటకస్య మాంసంభాగ శతమ్	1064
చటలా (చిట్టగాంగు) పురము	1064
చణాయన గోత్రము	1064
చణాయని గోత్రము	1064
చచ్చుత్పుట తాళము	1064
చచ్చినంత కలగంటే పెండ్రాలే మేల్లో-	1064
చచ్చినపాప (పసిబిడ్డ) కండ్లు చేరడేసి-	1064
చచ్చేవానికి సముద్రము మోకాలిలోతే	1065
చతురంగుడు	1065
చతురశీతి లింగదేశము	1065
చతురహస్తము	1065
చతురాశ్రములు	1065
చతుర గోత్రము	1065
చతుహూమణములు	1065
చతురోపాయములు	1065
చతుర్జాతకములు	1065
చతుర్దశ చాటువులు	1065
చతుర్దశ భువనములు	1065
చతుర్దశ భువన లోకములు	1065
చతుర్దశ మనువులు	1065
చతుర్దశ మహారత్నములు	1065
చతుర్దశ విద్యలు	1065

వ్యాసము	పుట
చతుర్దశ శైవభేదమతములు	1065
చతుర్దశారణ్యములు	1066
చతుర్ధికా	1066
చతుర్బీజములు	1066
చతుర్ముఖము	1066
చతుర్విధ జన్మములు	1066
చతుర్విధ పురుషార్థములు	1066
చతుర్విధ ప్రమాణములు	1066
చతుర్విధ బౌద్ధమత పక్షములు	1066
చతుర్విధ బౌద్ధములు	1066
చతుర్విధ వాద్యములు	1066
చతుర్విధ శాంతములు	1067
చతుర్విధ సంగీతములు	1067
చతుర్విధ క్షీరములు	1067
చతుర్వింశతి గాయత్రీముద్రలు	1067
చతుర్వింశతి గుణములు	1067
చతుర్వింశద్యవతారములు	1067
చతుర్వింశతి తత్వములు	1067
చతుర్వ్యూహా న్యాయము	1067
చతుర్వేదవిత్ న్యాయము	1068
చతుర్హస్తశాఖ క్షత్రియులు	1068
చతురశ్రజాతి తాళములు	1068
చతురశ్ర వర్ణము	1068
చతుష్పాద శైవము	1068
చతుష్పీఠ పర్వతము	1068
చతుష్షష్టి కళలు	1068
చతుష్షష్ట్యుపచారములు	1068
చతుష్షష్టితంత్ర గ్రంథములు	1068
చతుష్షష్టి తంత్రములు	1069
చతుష్షష్టి విద్యలు	1069
చతుస్తాళము	1069
చతుస్సమములు	1069

వ్యాసము	పుట
చదరంగము ఆట	1070
చదివినవానికన్న చాకలివాడు నెరవన్నట్లు	1073
చదువవేస్తే ఉన్నమతి పోయినదట	1073
చదువుల సోమలింగయ్య కవి	1073
చద్దికూడుతినినభార్య మగనిఆకలి నెఱుగ-	1073
చనశిష్ట గోత్రము	1073
చనిపోవుట	1073
చనుబాల చెట్టు	1073
చన్నచర్ల (గడ్డ) చెట్టు	1073
చన్నికుల గోత్రము	1073
చన్నిగుల గోత్రము	1073
చపల భస్మము	1073
చప్పి చప్పిడి	1073
చమత్కార పురము	1073
చమసోద్భేదము	1074
చమూ	1074
చమ్మ (గాయ) తీగ	1074
చరకుల గోత్రము	1074
చరపంచకము	1074
చరణాద్రి	1074
చరికొండ ధర్మనకవి	1074
చరిత్ర	1074
చరిత్ర (లేక చారిత్రక పురము) జగన్నా-	1075
చర్చరి తాళము	10[illegible]
చర్ది	10[illegible]
చర్మములు పదునుచేయుట	107[illegible]
చర్మపు ముడతలు	1075
చర్మణ్వతి	1076
చర్మరోగములు	1076
చర్విత చర్వణ న్యాయము	1076
చలన	1076
చలిమిడి చెట్టు	1076

వ్యాసము	పుట	వ్యాసము	పుట
చలియందు ఊపిరి బయటకు విడచుటరి-	1076	చాతుర్థికము లేక చాతుర్థిక గణము	1080
చలుభి గోత్రము	1077	చాతుర్మాస్య ద్వితీయ	1080
చలువపందిరిలోని కుండలకు కన్నములు-	1077	చాదరాసెనూర	1080
చలువ (తోక) మిరియములతీగె లేక చెట్టు	1077	చానల్ ద్వీపములు	1081
చల్లకువచ్చి ముంత దాచనేల	1077	చానగరి గోత్రము	1081
చల్లగడ్డలు లేక సఫేదు ముస్లీ	1077	చాపములు	1081
చల్లపిల్ల నరసకవి	1077	చాపరేఖ	1081
చస్తున్నతః స ధ్యమంత్రము	1077	చాపచిరిగితే చదరంత	1081
చక్షునది	1077	చాను (మూపల) చెట్టు	1081
చక్షుర్దీప న్యాయము	1077	చామరద్వయము	1081
చక్షువు	1077	చామర రేఖ	1081
చక్షుష్మతీవిద్య	1077	చామలచెట్టు	1081
చ్యవనప్రాశము	1077	చామోయిస్ చర్మము	1081
చ్యవన మహాముని	1078	చామోరు పురము	1082
చ్యవనర్షి ఆశ్రమములు	1078	చారకి గోత్రము	1082
చాందాపురము	1078	చారణులు	1082
చాందేస్	1078	చారపప్పు చెట్టు	1082
చాంద్రమానము	1078	చారిత్రకులు లేక కథకులు	1082
చాంద్రమానమాసము	1079	చారుపు లేక చారుపమండు	1082
చాంద్రాయణ గోత్రము	1079	చారుదేష్ణుడు	1082
చాంద్రాయణ వ్రతము	1079	చారుహాసుడు	1082
చాక్రాయణ గోత్రము	1079	చార్లిమాన్ చక్రవర్తి	1082
చాగ (చెట్టు) తీగ	1079	చార్వాక మతము	1083
చాదపుట తాళము	1080	చాలని న్యాయము	1084
చాటుధార పద్యములు	1080	చాలుక్య క్షత్రియులు	1084
చాటువులు, చాటుధారలు	1080	చాలోగ్రాఫీ	1086
చాళ్లీమాశాఖ క్షత్రియులు	1080	చావు రెండుసార్లు రాదు	1086
చాణక్యుడు	1080	చావ గోత్రము	1086
చాతకజీమూత న్యాయము	1080	చాసరాయణి గోత్రము	1086
చాతుర్భద్రకములు	1080	చాసైరా క్షత్రియులు	1086
చాతుర్జాతము	1080	చాహుమానశాఖ క్షత్రియులు	1086
చాతుర్మాశ్య ఏకాదశులు	1080	చాళుక్య భీమవరము	1086

వ్యాసము	పుట
చాళుక్యులు —	1086
చాక్షుస మనువు —	1087
చింతకుల గోత్రము —	1087
చింతకుంట కోదండరామ కవి	1087
చింత (చెట్టు) చచ్చినా పులుపు చావదు	1088
చింతచెట్టు —	1088
చింతమశిష్ట గోత్రము —	1088
చింతలపల్లి వీరరాఘవ కవి —	1088
చింతలపూడి ఎల్లనార్య కవి	1089
చింత్యకుల గోత్రము —	1089
చింతాపూర్ణి క్షేత్రము —	1089
చింతామణిం పరిత్యజ్య కాచమణి గ్రహణ-	1089
చింతాలకుల గోత్రము —	1089
చింతిత గోత్రము —	1089
చికిత్సాంగములు —	1089
చిక్షిర గోత్రము —	1089
చికెన్పాక్సు వ్యాధి —	1089
చిక్కుడు (పాదున్న) తీవచెట్టు	1089
చిజ్జుళ తిమ్మభూపాలుడు —	1090
చిట్టగాంగు పురము —	1090
చిట్టిఅంకుడు చెట్టు —	1090
చిత్తము శివునిపైని భక్తి చెప్పులపైని	1090
చిత్తవిభ్రమ సన్నిపాతము —	1090
చితాభూమి (చిద్భూమి) —	1090
చిత్తా నక్షత్రము —	1090
చిత్తూరు జిల్లా —	1091
చిత్రకవి అనంతకవి —	1091
చిత్రకవి పెద్దనకవి —	1091
చిత్రకవి రమణకవి —	1091
చిత్రకవి సింగరార్యకవి —	1091
చిత్రకుడు —	1091
చిత్త (కార్తి) చిత్తగించి, స్వాతి (కార్తి)—	1091
చిత్రకూట (పర్వత) ము —	1092
చిత్రకేతుడు —	1092
చిత్రగుప్తుడు —	1092
చిత్రంతవి గోత్రము —	1092
చిత్రమూలపు చెట్టు —	1092
చిత్రరథుడు —	1093
చిత్రరథానది —	1093
చిత్రరేఖ —	1093
చిత్రరోగము —	1093
చిత్రాంబుఘు —	1093
చిత్రవాహనుడు —	1093
చిత్రవిగ్రహములు (ప్రతిమలు)	1093
చిత్రసేన గోత్రము —	1095
చిత్రసేనుడు —	1095
చిత్రాంగదుడు —	1095
చిత్రాంగనా న్యాయము —	1095
చిత్రాంగి —	1095
చిత్రోత్పలా నది —	1095
చిదంబరము —	1095
చిదురుపెళ్ల గోత్రము —	1096
చిద్రూపకుల గోత్రము —	1096
చిద్భూమి —	1096
చిన్న ఆంటిలీ ద్వీపములు —	1096
చిన్న ఆసియా దేశము —	1096
చిన్నగండకీ నది —	1096
చిన్నటిబెట్టు దేశము —	1096
చిన్న పామునైనను పెద్దకఱ్ఱతో గొట్టవల—	1096
చిన్న పుస్తకము —	1096
చిన్ని చెట్టు —	1097
చిన్నిపూదేన —	1097
చిప్పగడ్డి —	1097
చిమ్మపూడి అమరేశ్వర కవి—	1097

వ్యాసము		పుట
చిరకారి	—	1097
చిరగిడము దూప చెట్టు	—	1097
చిరంజీవులు	—	1098
చిరంతలి చెట్టు	—	1098
చిరాయువు లేక శతాయువు	—	1098
చిర్రాపుంజి	—	1098
చిరింజి (పప్పు) చెట్టు	—	1098
చిఱివేరు చెట్టు	—	1098
చిర్రికూర చెట్టు	—	1098
చిరోగ్రాఫీ	—	1098
చిరోపోడీ	—	1099
చిరోమేన్సి	—	1099
చిలకతల్లి	—	1099
చిల్డ్రన్స్ హాండ్రెడ్సు చీపు కనిస్టేబిల్ పదవి		1099
చిలుక (కూర) చెట్టు	—	1099
చిలుక పలుకులు	—	1099
చిల్లికుండలో నీళ్లునింపడము యిల్లంతా—		1099
చిల్లిగవ్వను వెతకబోయినతని చింతామణి-		1099
చిలుక ద్వాదశి	—	1099
చీకటకొన్నాళ్లు వెన్నెలకొన్నాళ్లు		1100
చీకటి మ్రాను	—	1100
చీకటిలో జీవరత్న పరీక్ష	—	1100
చీట్లపేక ఆట	—	1100
చీనా తురుష్కస్థానము	—	1100
చీనాదేశపు గొప్ప గోడ	—	1100
చీనాదేశపు ప్రభుత్వము	—	1101
చీనాదేశపు సామెతలు	—	1101
చీనాదేశము	—	1101
చీనాబాదము	—	1104
చీనా- మహాచీనాదేశము	—	1104
చీనా మహారాజ్యము	—	1104
చీపురుపుల్లల (గుబ్బ) చెట్టు	—	1104

వ్యాసము		పుట
చీమ గంగాయాత్ర	...	1104
చీమలు	...	1104
చీలకుల గోత్రము	...	1105
చుంబనములు	...	1105
చుక్కనది	...	1105
చుట్టములకుమాలిము నీటికిచేరువ చాలా-		1105
చునార్ (దుర్గము) పురము	...	1105
చూటియా నాగపూర్	...	1105
చూడచుట్టము మ్రొక్కదైవము లేనట్లు		1105
చూడచుంచు, చేసేవిపందికొక్కు చేష్టలు		1105
చూడగా చూడగా గుఱ్ఱం గాడిదగా—		1105
చూళి	..	1105
చూళిక భాష	..	1105
చూళికా పైశాచిభాష	...	1105
చెంగల్పట్టు జిల్లా	..	110 6
చెంగలికోష్టు చెట్టు	...	1106
చెకుముకిరాయి	.	1106
చెక్కు	...	1106
చెక్ లేక చెక్కు	...	1106
చెట్టుఎక్కించి నిచ్చెనతీసివేసే మహాత్ముడు		1106
చెట్టు చెడేకాలమునకు కుక్కమూతి—		1106
చెట్టునరికి పైన వేసుకొన్నట్లు		1106
చెట్టు నాటినవాడు నీరుపోయడా ?		1106
చెట్టుముందా విత్తుముందా?	...	1107
చెల్లెకు చేపలు	...	1107
చెట్టై వంగనిది మ్రానై వంగునా ?		1107
చెల్ల కొమ్మలు	...	1107
చెడిపోయినవానికి చచ్చినగోవును దాన-		1107
చెడి స్నేహితునింటికి చేరవచ్చునుగాని -		1107
చెదుబా ద్వీపము	...	1107
చెన్నమరాజు చెన్నమరాజు కవి		1107
చెన్నరాజధాని రాజ్యము	...	1107

వ్యాసము		పుట
చెన్నకుల గోత్రము	...	1109
చెన్నూరి శోభనాద్రి కవి	...	1109
చెప్పినబుద్ధీ కట్టినచద్దీ ఎంతకాలమునిలచెడిని?		1109
చెప్పు తట్ట (ఆకు) చెట్టు	...	1109
చెప్పులు (కాలిజోళ్లు) కిర్రు	...	1109
చెప్పులు తొడుగుకొనినవానికి భూమి-		1109
చెప్పేవానికి సిగ్గులేకపోతే వినేవానికైనా-		1109
చెంబేలీ (చమేలీ) చెట్టు	...	1109
చెముకు చెట్టు	...	1110
చెఱకుతీపిఅని వేళ్లుసహా నమిలి మ్రింగు-		1112
చెఱకు	...	1112
చెఱకువండిన తావునకు చీమలు అవేచేరు-		1113
చెరువు నిండితే కప్పలకు కరువా ?		1113
చెవిటివానికడ శంఖము పూరించినట్లు		1113
చెవ్వాకు	...	1113
చేకొణిద చెట్టు	...	1113
చేగోళ్ళ గోత్రము	...	1113
చేటా	...	1113
చేతికర్రలు	...	1113
చేతియుద్ధకము	...	1113
చేతివ్రేళ్ల నీడలు	...	1113
చేతివ్రేళ్ల సంజ్ఞల ఆంగ్లాక్షరములు		1114
చేతియగిరి	...	1114
చేతీయ నగరము	...	1114
చేది	...	1114
చేది దేశము	...	1114

వ్యాసము		పుట
చేది పురము	...	1114
చేదిషుండు	...	1114
చేను గోత్రము	...	1114
చేపపిల్లల కీత నేర్పనక్కరలేదు		1114
చేపల దృష్టి	...	1114
చేప పొలుసు	...	1115
చేపలు	...	1115
చేపలు నీటియందు మునుగుచున్నందులకు-		1115
చేమకూర వేంకటరాజ కవి	...	1115
చేమంతి (పువ్వుల) చెట్టు	...	1115
చేవ్యము	...	1116
చేరదేశము	...	1116
చేరల గోత్రము	...	1117
చేలక గోత్రము	...	1117
చేలగంగ	...	1117
చేలోపత్తిపంట చేలోవుండగానే బట్టల-		1117
చేష్టా శకునములు	...	1117
చేసికొనిన వారికి చేసికొన్నంత		1118
చేసికొనేవే అనుభవించడము		1118
చైకేత గోత్రము	...	1118
చైతకి గోత్రము	...	1118
చైతన్య చరితామృతము	...	1118
చైతన్య దేవుని తలవెంట్రుకలు		1118
చైతన్యమత నిషేధములు	...	1118
చైతన్యము	...	1118
చైతన్య మతము	...	1118

గి. చెవ్వాకులు. పై గురు వన్నెలును గలది ముత్తైదువ.

ఐబిక్సు మేక (Ibex) — ఇది అడవి లేక కొండజాతిమేక. ఇవి నానాజాతులు. అన్నిటి కొమ్ములు తిన్నగనుండక వెనుకకు వంగి యుండును. ఆల్ప్సు పర్వతములపై నుండు నీ జాతిమేకలకు నలువదిఅంగుళముల కొమ్ములుండు నట. ఆసియాజాతుల కేబదిఅంగుళములుండును. వీనిచర్మమును బాగుచేసి కాలిజోళ్లు (బూట్సు) చేయుదురు.

ఐబీరియను పెనిన్సులా — ఐరోపాఖండమున నున్న ద్వీపకల్పము. ఇందు స్పెయిను దేశము (స్పానియాదేశము), పోర్చుగలుదేశము (పోర్చుగీసుదేశము), బ్రిటిషువారి జిబ్రాల్టరును (బ్రిటిషువారి సైనికదుర్గమున్న చోటు) కలవు. (ఐరోపాఖండము చూడుఁడు). వైశాల్యము ౨,౩౪,౦౦౦ చతురపుమైళ్లని అంచనా వేయఁబడినది

స్పెయిను, పోర్చుగలు దేశములు పీఠభూములు. జిబ్రాల్టరు మధ్యధరాసముద్రములోనికిఁ జొచ్చుకొనివచ్చియున్న శిలాతల ప్రదేశమును, క్రింది సముద్రతీరప్రదేశమును అయియున్నవి. ఆసియాఖండపువారగు ఐబీరియను లీద్వీపకల్పమున కాపురము కుదిరిన కారణమున నీద్వీపకల్పమున కైబీరియను పెనిన్సులాయని పేరయ్యెను. వారు అనార్యులనియు స్పానియాయందాదిమనివాసులగు తరువాతి వారివలన నెన్నఁబడిరట. వారి సంతతివారగు బస్క్యూస్ జాతివారిప్పుడు స్పానియాదేశమునందున్నారు.

పోర్చుగలు దేశమునకు రోమనులు లూసిటానియాయని పేరిడిరి. జిబ్రాల్టరు దుర్గమున్న కొండకు Gibel అనిపేరుండెనట. దానిపైఁ దొలుత దుర్గము నిర్మించినభూపతిపేరు తారీఖని

చెప్పఁబడినది. ఆయన నామధేయమున కచటి సెటిల్మెంటుకు తనపేరిడియెనట. ఈయన మూరు జాతివాఁడు. కొండపేరు, ఆ సెటిల్మెంటుపేరు కలసి బ్రిటీషువారిచే జిబ్రాల్టరునామమిడఁబడినది. ఇది క్రీ. శ. ౧౭౦౪ లో బ్రిటిషు ప్రభుత్వము వారి హస్తగతమైనది

ఐరన్ క్రాస్ బిరుదచిహ్నము — జర్మను ప్రభుత్వమునందలి సైనికులలో గొప్ప సాహస శౌర్యధైర్యములను యుద్ధరంగమునఁ జూపినవారికి బహుమతిగ నొసగఁబడు బిరుద చిహ్నము. ఇనుముతోఁ జేయఁబడి కొనలు వెండితో ముగింపఁబడియుండును. ఆంగ్లప్రభుత్వము వారి విక్టోరియాక్రాసునుబోలిన బిరుదు చిహ్నము గలదు

ఐరన్ గేట్సు నదీమార్గము — డాన్యూబు నది, గాల్కను పర్వతములు, కార్పేతియను పర్వతముల సందునుండి యరుగు సుప్రసిద్ధ నదీమార్గము. ఇది తొల్లి నదిపై నడచు నోడల కాటంకకరముగ నుండెనుగాని, నదీపరిపాలన అంతర్జాతీయ సంఘము (International Commission) వారి వశమైనపిదప వారు దీనిని లోతుచేసి అంచులను నిర్మించి గనునాళములుగఁజేసి నదియందు నడచెడి ఓడల కే యాటంకము కలుగకుండఁ జక్కగ నడపుచున్నారు. డాన్యూబునది చూడుఁడు

ఐరావతీ నది — దీనినిప్పుడు రావి యనుచున్నారు. ఇది పాంచాలదేశములోనిది. సింధునదియందుఁ జేరును. బర్మాదేశమునఁ బ్రధాననదియగు దానికైరావతి యనిపేరు. ఇది రంగూన్ పట్టణము ప్రక్కనుబడి పారుచున్నది.

ఐరిష్ ఫ్రీస్టేటు — ఐర్లాండు చూడుఁడు.

ఐరోపాదేశముల కాలమానము- కాలవిభజనము, కాలవిధానము, కాలము, కాలమానము చూడుఁడు.

ఐరోపా ఖండము – ఐరోపాఖండము చిన్నదియే యైనను, ఐకమత్య రహస్యధర్మములను చక్కగా గుర్తెఱిగిన గొప్ప సాంఘికబలము చేకూర్చుకొని పిదప నైహిక విద్యలను తమతమ దేశముల వ్యాపింపఁజేసి జాతికబలములగు యాంత్రిక సాహాయ్య సాహసములు కూడఁగల్గి ఇతరఖండవాసుల కజేయమై తనరారుచున్నది. పూర్వగోళార్ధమున నింతటిబలాఢ్యమగు ఖండము మఱియొకటి లేదు. ఆముష్మికమైన యాధ్యాత్మికధర్మవిధు లెట్టులున్నను ఐహికవిద్యలం దారితేఱిన ప్రజలచే నిండినదైన యీఖండమునందలి దేశము లితరఖండములలోని దేశములంగూడ నేలుచున్నవి. సముద్ర తీరము- ఐరోపాఖండమునాశ్రయించి ఇంచుమించు ౨౧,౦౦౦ మైళ్లు పొడవున నుండు ఓడవర్తకమునకు ఐరోపా అపరిమితానుకూల పరిస్థితులు గల్గియుండుటను వేఱుగ వ్రాయ నక్కఱయుండదు. సముద్రయాన మహాఫల మింతటితో నాగరిక ప్రజలకు విదేశసంచారావకాశము లొసంగి దేశపరిస్థితులందు పెక్కుమార్పులను గల్గించుటకు కారణమయ్యెను. దీనితో దేశాచారము, పూర్వాచారములును మాఱుచు నామమాత్రావశిష్టము లగుచుండుటయు నూతనాచారపద్ధతు లవలంబింపఁ బడుచుండుటయు, ఈ ఖండవాసులకు సర్వసామాన్యమయ్యెను. కాన తామే నాగరికులమని చెప్పుకొనుట యేర్పడియెను అధికారా మైరోపాకు సామాన్యగుణమయ్యెను. విద్యావంతులై, ధనవంతులై, బలవంతులైయున్న దేశము లధికారమునం దభిలాష గల్గియుండుట తప్పనిదిగాన లోకువ యగు నితరఖండముల వారిపై నధికారగరిమఁ జూపుచుండుట గానవచ్చెడిని. గడుసుతనమున వికారములు, అంతఃకలహములు లేనివారు.

ఇతరఖండములందువలె నెత్తైన పర్వతము లీ ఖండమున లేవు. సర్వసాధారణముగా దేశము సముద్రపునీటిమట్టముపై ౬౦౦ అడుగులలోపున భూమి ఎత్తుగల్గియుండునని చెప్పఁబడినది. ఐరోపాఖండమునకుఁ దగిలిన సముద్రభాగములను ముఖ్యముగ వివరింపవలయును. ఏలన నివియే లేకున్న ఓడలవర్తకమింతగా నీఖండమున నభివృద్ధిం జెంది యుండదు.

తెల్లసముద్రము- (White sea) ఇది రష్యాదేశమున కుత్తరమున నున్నది. అట్లాంటిక్కుమహాసముద్రశాఖ. సంవత్సరమున చాలభాగము ఇది మంచుగ ఘనీభవించి తెల్లగ నగుపడుచుండుటచే నీపేరయ్యెను

బాల్టిక్కుసముద్రము- (జలసంధుల సముద్రము). స్వీడనుదేశ మొకవైపునను, రష్యా, జర్మనీ లొకవైపునను గల సముద్రము. దీని యుత్తరభాగమునకు బాత్నియాసంయుక్తాగ్రగుడమని పేరు తూర్పుభాగమునకు ఫిన్లాండు సంయుక్తాగ్రగుడమని పేరు. ఫిన్లాండుసంయుక్తాగ్రగుడము ద్వారమున రీగాసంయుక్తాగ్రగుడము కలదు అచటికి దక్షిణభాగమున డాన్జిగ్ సంయుక్తాగ్రగుడము కలదు. బాల్టిక్కుసముద్రము ఎక్కువ లోతుకలదికాదు. అందులో నెక్కువ నదీజలములు కలయుటఁజేసి నీరంత యుప్పగ నుండదు.

నార్తుసముద్రము- దీనిని జర్మన్ ఓషన్ అనియు నందురు. ఇది ఐరోపా ఖండదేశము లొకవైపునను, గ్రేటుబ్రిటనుద్వీపమొకవైపునను కలది.

కేట్టగాట్- దీనికి Steeve అని యర్థము. డెన్మార్కుస్వీడనులమధ్య నున్నది.

స్కాగరాక్- డెన్మార్కు నార్వేలమధ్య నున్న సముద్రము. నార్తుసీ బాల్టిక్కు సీలం గల్పు సముద్రభాగము.

జూడర్జీ- దీనికి దక్షిణసముద్రమని యర్థము హాలండున కుత్తరమున నున్నది.

ఎయిడర్ కెనాల్- ఇది కాల్వకాదు. నార్తుసీ బాల్టిక్కుసీలం గల్పు సముద్ర భాగము.

ఐరిష్‌సముద్రము- ఇంగ్లాండు, ఐర్లాండుల నడుమనున్న సముద్ర భాగము.

బే ఆఫ్ బిస్కే- అట్లాంటిక్కుమహాసముద్రపు శాఖాసముద్రము. ఫ్రాన్సుదేశపు పశ్చిమమునను, స్పానియాదేశపు ఉత్తరమునను ఉన్న సముద్ర భాగము.

మధ్యధరాసముద్రము- (మెడిటరేనియన్ సీ). ఐరోపాఆఫ్రికాలకునడుమను పోర్టుసయ్యాద్ నుండి జిబ్రాల్టరు జలసంధివఱకు వ్యాపించి యున్నది నదులు దీనియందుం జేర్పు నీటికన్న నెక్కువ నీరు ఆవిరియై దీనినుండి ఎగిరిపోవుచుంట దీని యుదకములు మహాసముద్రములందలి యుదకములకన్న నెక్కువ ఉప్పు గల్గియుండును. తొల్లింటికాలపు వారీసముద్రప్రదేశమును భూమికి మధ్యభాగమని తలంచి యీపేరు వాడసాగిరట. ఐనను కాకపోయినను, రెండు భూభాగముల నడుమ నమరియుంట నీనామము తగియేయున్నది

లయోన్సు సింధుశాఖ- మధ్యధరాసముద్రపు శాఖ. ఫ్రాన్సుదేశపు దక్షిణమున నున్నది. ఇందు తఱుచు తుపానులు గొట్టుచుండును.

జెనోవా సింధుశాఖ- ఇటలీ దేశమునకు వాయవ్యదిశగానున్న సముద్ర భాగము.

టరాంటో సింధుశాఖ- ఇటలీ దేశమున కాగ్నేయదిశగానున్న సముద్ర భాగము.

ఎడ్రియాటిక్కు సముద్రము- ఇటలీ టర్కీ దేశములకు నడుమగానున్న మధ్యధరాసముద్ర శాఖ. దీనియందకస్మాత్తుగా తుపానులు కొట్టుచుండును.

ఈజియన్ సముద్రము- దీనిని ఆర్కిపిలెగో యనుటయుంగలదు. ఇది గ్రీసు టర్కీ దేశముల నడుమనున్న మధ్యధరాసముద్రపుశాఖ.

మార్మోరా సముద్రము-ఇందుగల(మార్మర్) మార్బెల్ ద్వీపమునుండి పేరుకల్గినది. ఐరోపాలోని టర్కీభాగమునకును, ఆశియాలోని టర్కీభాగమునకును మధ్యనున్న సముద్ర భాగము.

నల్లసముద్రము- దీనియొక్క ఉత్తరతీరము రష్యాదేశము (యూరప్) నకును, దక్షిణతీరము ఆసియా మైనరునకును చెందియున్న భూమధ్య సముద్రము. నీటిరంగునుండి పేరొందినది ఇది ఉప్పునీటిసరస్సు అని చెప్పవచ్చును. ఇది చాల పెద్దది. పదినదు లింపు చేయుచున్నవి దీని నీరు సముద్రపునీరంత యుప్పగానుండదు ఇందు ఐరోపాలో కురిసిన వర్షపునీటిలో మూడవవంతు చేరుచుండునని చెప్పంబడినది. దీని తొల్లింటిపేరు యూక్సైన్ సముద్రము.

బాతినియా సింధుశాఖ- బాల్టిక్కు సముద్రము యొక్క ఉత్తరపుశాఖ

ఫిన్లాండు సింధుశాఖ- బాల్టిక్కు సముద్రపు తూర్పుశాఖ ఫిన్లాండు కడనున్నది.

రైగాసింధుశాఖ - గల్ఫాఫ్‌ఫిన్లాండు ముఖ ద్వారమున దక్షిణముగా నున్నది.

డాంజిగు సింధుశాఖ - బాల్టిక్కుసముద్రపు దక్షిణభాగమున జర్మనీదేశము నాటియున్నదాని శాఖాసముద్రము.

జ ల స ం ధు లు — డోవరు జలసంధి- ఇది ఇంగ్లీషుఛానలు నార్తుసీలంగలుపు జలసంధి మార్గము.

జిబ్రాల్టరు జలసంధి - ఇది మధ్యధరాసముద్రమును, అట్లాంటిక్కు మహాసముద్రమును కలుపు జలసంధిమార్గము.

డార్డెనల్సు జలసంధి- దీనిని తురుష్కులు హెల్లిస్పాంటనియెదరు. ఈజియన్ను, మార్మోరాసముద్రములంగలుపు జలసంధి.

బాస్ఫరస్- మార్మొరాసముద్రమును, నల్లసముద్రమును కలుపు జలసంధి.

గ్రేటుబెల్టు- బాల్టికు సముద్రముఖమున గల జలసంధి.

లిటిల్‌బెల్టు- బాల్టికు సముద్రముఖమున గల జలసంధి.

సౌండు- బాల్టికు సముద్రముఖమున గల మార్గము.

నార్తుఛానెల్- ఉత్తరదిశకేగు మార్గము. సముద్రశాఖ

సెంటుజార్జిస్ ఛానెల్- ఐరిష్ సీ నుండి దక్షిణముకు సముద్రమార్గము.

బొనిఫేషియోజలసంధి - కోర్సికా, సార్డీనియాలనడుమ జలసంధి

మెస్సీనాజలసంధి- ఇటలీ, సిసిలీల నడుమ జలసంధి.

ఒట్రాంటోజలసంధి- ఏడ్రియాటిక్కు సముద్రమున జలసంధి.

డార్డనేల్స్- మార్మొరా, సీ ఆఫ్ ఏజియను కలుపు జలసంధి

ఐరోపాలోని పర్వతము లెక్కువ ఎత్తైనవి కావు ముఖ్యములు పేర్కొనబడుచున్నవి అగ్ని పర్వతములును చాల తక్కువగా గలవు

యూరల్ పర్వతములు - ఇది పర్వతపఙ్క్తి ఐరోపా కీశాన్య సరిహద్దున రష్యా సైబీరియాల నడుమనున్నది ఇందు రత్నములగనులు సుప్రసిద్ధములు. దీనియందెత్తుగల శిఖరము ౬,౪౦౦ అడుగులు ఎత్తుకలది గలదు.

కాకేసస్ పర్వతపఙ్క్తి- ఐరోపా కాగ్నేయమున నున్నది. దీనియందెత్తైన శిఖరము ఎల్బ్రజ్ ౧౮,౫౦౦ అడుగుల ఎత్తు.

ఆల్ప్సు పర్వతములు - ఐరోపా మధ్య పీరభూమియందున్న పర్వతములు. వీనియందెత్తైన శిఖరము మాంట్ బ్లాంకు (శ్వేత శిఖరము) ౧౬,౦౦౦ అడుగుల ఎత్తు. ఐరోపా మధ్య భాగమున నొక పీరభూమి ౨,౦౦౦ అడుగుల ఎత్తైనది కలదు. అందు ఆల్ప్సు పర్వతములున్నవి. వీటియందు ౭,౦౦౦ అడుగుల ఎత్తు నుండి ఉపరి భాగము మంచుచే గప్పబడియుండును. ఆల్ప్సునందున్న లెక్కకు మీరిన లోయలు, చక్కని పచ్చిక బయళ్లు, గోగ్రాసపు భూములుగ నున్నవి.

ఎపినైను పర్వతపఙ్క్తి- ఇటలీ దేశములోనిది. ఇది ఆల్ప్సునుండి బయలుదేరునదిగా నున్నది. సగటున ౪,౦౦౦ అడుగుల ఎత్తుగలదు ఇందలి ఎత్తైన శిఖరము మాంట్‌కార్నో, ౯,౫౪౩ అడుగుల ఎత్తు మంచుచే గప్పబడి యుండును.

కార్పేతియను పర్వతపఙ్క్తులు - ఆస్ట్రియా హంగేరీలయందు కలవు. ఇందెత్తైన శిఖరము ౯,౫౩౭ అడుగుల ఎత్తు గలది.

బాల్కను పర్వతములు - బ్లాక్సీనుండి టర్కీ గుండా వ్యాపించిన పర్వతములు ఇవి కార్పేతియను పర్వతముల నుండి బయలు దేరినవిగా నున్నవి డాన్యూబునది లోయగుండా కలవు. సగటున 3,౦౦౦ అడుగుల ఎత్తనియనెదరు. ఇందలి ఎత్తైనశిఖరము టెహార్డాగ్ (Tebardagh) ౯,౪౫౦ అడుగుల ఎత్తుగలది కలదు.

పిరనీస్ పర్వతములు- ఫ్రాన్సు, స్పెయిను దేశముల హద్దున నున్నవి ఇవి సగటున ౭౦౦౦ అడుగుల ఎత్తనియు, వీనియందెత్తైన శిఖరము ౧౧,౧౬౮ అడుగుల ఎత్తనియు చెప్పబడినది.

కాంటాబ్రియను పర్వతములు- బే ఆఫ్ బిస్కే సముద్రమునకు దక్షిణముగా నున్నవి. ఇవి పిరనీస్ సంబంధము.

సెవెనీస్ పర్వతములు - ఫ్రాన్సు దేశమున ఆగ్నేయ దిశయందున్నవి.

సిరానివాడా పర్వతములు - ఇవి స్పానియా దేశపు పీఠభూమియందున్నవి. దీనియందెత్తైన శిఖరము ముల్హాసెన్ శిఖరము (మంచు శిఖరమని యర్థము). ౧౧,౬౬౧ అడుగుల ఎత్తు.

స్కాండినేవియను పర్వతపఙ్క్తి - నార్వేదేశమున ఉత్తర సముద్రతీరము నంటి వ్యాపించి యున్నవి. నార్వే స్వీడనులు కలసిన ద్వీపకల్పమునకు స్కాండినేవియా యని పేరు. దానినుండి ఈపేరు కల్గెను. వీని మధ్యభాగమున వీటికి, డోవ్రిఫీల్డు పర్వతమని పేరు ఈ పర్వతపఙ్క్తి యందెత్తైన శిఖరము గాల్డుహాపిగ్ శిఖరము ౮,౧౮౬ అడుగుల ఎత్తుగలది.

డోవ్రిఫీల్డు పర్వతము - స్కాండినేవియా పర్వతపఙ్క్తి మధ్యభాగము.

గ్రాంపియన్పర్వతములు - స్కాట్లాండు దేశమునగల పర్వతపఙ్క్తి. ఇందెత్తైన పర్వతశిఖరము బెన్నివిస్ ౪,౪౦౬ అడుగుల ఎత్తు.

వెసూవియస్ అగ్నిపర్వత శిఖరము - ఇటలీ దేశమున నేపిల్సు నగరమునకుఁ గలిపయి దూరమునఁ గలదు.

ఎట్నా అగ్నిపర్వత శిఖరము - సిసిలీ ద్వీపమున నున్నది ఎత్తు ౧౦,౮౪౦ అడుగులని చెప్పఁబడినది.

స్ట్రాంబెల్ అగ్నిపర్వత శిఖము - ఇది లిపారీ ద్వీపమునందున్నది. సిసిలీకి (సిసిలీ కుత్తరదిశను) జేరిన ద్వీపము. మెడిటరేనియన్సీలోనిది.

హెక్లా అగ్నిపర్వత శిఖరము - ఇది ఐస్లాండు ద్వీపమందున్నది.

ఐరోపాఖండపు నదులు సర్వసాధారణముగ వాయువ్య దిక్కునకుగాని, ఆగ్నేయ దిక్కునకుం గాని ప్రవహించును. ఏలనన నీరెండు వైపులకు భూమి ఏటవాలుగ నించుక తగ్గియున్నది. ఇంకు ఆగ్నేయదిశ ఏటవాలుప్రదేశము పెద్దదిగానున్నది.

పెటుఛోరానది - ఉత్తర వాహినియై ఆర్కిటిక్కు మహాసముద్రము నందుఁ జేరుకొనును. పొడవు ౯౦౦ మైళ్లు.

డ్వైనానది - వైట్సీ యందుఁ జేరుకొనును. పొడవు ౮౦౦ మైళ్లు

డూనానది- రైగా సింధుశాఖ యందు సంగమించును.

విస్చులానది- బాల్టిక్కు సముద్రమున సంగమించును. పొడవు ౬౫౦ మైళ్లు.

ఓడర్నది- బాల్టిక్కు సముద్రమున సంగమించును.

ఎల్బునది- నార్తుసీ లేక జర్మనోషనునందు కలియును. ౬౩౦ మైళ్లు.

వేసర్నది- నార్తుసీ లేక జర్మనోషనునందు గలియుచున్నది.

మ్యూస్నది- దీనిని మేస్నదియనియు నందురు ఇది నార్తుసీ యందు కలియును.

థేమ్సునది- దీనికి తొల్లింటిపేరు Tems అని యుండెను ఇది ఇంగ్లాండునందు లండను గుండా నడచి నార్తుసీయందు సంగమించును.

రైనునది- ఎడమతట్టు ఆర్నది, మొసెల్లీనది (మొసెల్నది) యును, కుడితట్టు నెకార్నది, మైన్నది ఉపనదులై తనయందు చేర, కల్పుకొని ప్రవహించుచు, ఉత్తర సముద్రముకడ ముఖద్వారముకడ గొప్ప డెల్టానేర్పర్చి అందనేక పాయలుగఁ జీలి సముద్రగామియగును. అందు ముఖ్యమగు పాయకు వాల్ అనిపేరు రైనునది పొడవు ౭౦౦ మైళ్లు. దీనిని The most picturesque river అనియెదరు.

సీనునది- ఇది ఫ్రాన్సునందు పారిస్గుండా ప్రవహించి అట్లాంటిక్కు మహాసముద్రమునం జేరుకొనును. ల్యారునది (Loire), గారోన్ నది, డౌరో, టేగస్, గువాడియానా, గువాడ

పెక్సీవక్ నది- ఇవి అట్లాంటిక్కు మహాసముద్రమున సంగమించును.

రోమునది- ఇది ఎక్కువ ఒడిదుడుకుగ ప్రవహించుచు మధ్యధరాసముద్రమునందు సంగమించును.

పోనది - ఎడ్రియాటిక్కు సముద్రమున చేరును

నీస్టర్ నది (Dniester)- బ్లాక్సీయందు కలియును.

నిపర్ నది (Dnieper)- ౧,౦౦౦ మైళ్లు పొడవు బ్లాక్సీయందు చేరును

డాన్యూబు నది - పొడవు ౧,౭౦౦ మైళ్లు. దీని లోవ ౩,౦౦,౦౦౦ మైళ్లు దీని ఉత్తరమున థీసునది (Theiss, ప్రూత్ నది (Pruth) యును, దక్షిణమున లీచ్ నది, ఇజార్ (Isar) నది, ఇన్ నది, డ్రేవ్ నది, సేవ్ నది యును ఉపనదులుగ తనయందు చేర్చుకొనుచున్నది ఇది ఆల్ప్సు పర్వతముల పైనను, దాను నదులతో గలసి పుట్టును

డాన్ నది - పొడవు ౧,౦౦౦ మైళ్లు రష్యా గుండా ప్రవహించి అజోవు సరస్సున సంగమించును.

వోల్గానది- పొడవు ౨,౨౦౦ ఇది ఐరోపా యందు పెద్దనది కాస్పియన్ సముద్రమున సంగమించును రష్యాదేశపు ౬,౬౦,౦౦౦ మైళ్ల లోవ

యూరల్ నది- కాస్పియన్ సముద్రమున సంగమించును పొడవు ౯౦౦ మైళ్లు

ఐరోపా ఖండము నార్తు టెంపరేటు జోను నందున్నది. అందొక చిన్నభాగము నార్తు ఫ్రిజిడ్ జోను నందున్నది గాన శీతలభూమి యని చెప్పవలయును. ఉత్తరమున శీతల మధికముగా నుండును. ఆర్కిటిక్కు మహాసముద్రమునుండి వీచు చలిగాలులు అతిశీతలములై యుండును. ఒక్కొకతరి ఆఫ్రికాలోని సహారాలోనుండి వీచు వేడిగాడుపులు శీతలవాయువు నెదుర్కొని సమశీతోష్ణము గలుగజేయుచుండును. లేనితరి ఇటలీ, స్విజర్లాండు దేశములందు వీచు ఫోహన్ ఉష్ణవాయువగను, అట్టి ఇతరపేర్లతో దక్షిణ సీమలందు వేడిగాడుపులువీచి కొండలోవలందు నిల్వైన మంచును కరుగజేయుచుండును. సముద్రములనుండి వీచుగాలులు వేసవియందలి ఉష్ణమును, శీతలమును కూడ ఉధృత మడంగ జేసి యనుకూలపఱచుచుండును. తూర్పుదేశములందు సగటున చలిగాని, ఉష్ణముగాని అధికముగా నుండును. పండితులు పరిశీలించినవారు ఐరోపా శీతోష్ణస్థితిని ఒకద్వీపమునందలి శీతోష్ణస్థితివంటిదని యనుచున్నారు పశ్చిమదిశను వర్షమధికము తూర్పున కేగినకొలంది వర్షములు తక్కువగా కురియుచుండును.

ఐరోపాదేశములందు ఇనుము, రాక్షసబొగ్గు, తగరము, సీసము, రాగి, పాదరసము, సైంధవ లవణము, బంగారము దొరకెడిని అవి వేర్వేఱు దేశములందు తెలియనగును. యూరల్ పర్వతసీమలందు బంగారు, రత్నములు విస్తారము దొరకుచున్నవి బ్రిటన్ మహాదేశమున ఇనుము రాక్షసబొగ్గు అధికముగ దొరకుచుండ, చేతిపనులు యంత్రములు మొదలగు ఇనుపపను లధికముగ జరగ వీలగుచున్నది. స్పానియాదేశము రాగి, సీసము, పాదరసము, కొంతవఱకినుము దొరకుటకు పేరందినది. ఆస్ట్రియాయందు పాదరసమును, స్వీడనులో ఇనుము దొరకును.

ఐరోపాప్రజలు వ్యవసాయవిద్యను చక్కగ నెఱింగినవారైనను సగటున ఐరోపావ్యవసాయముపై నాధారపడిన భూములు ఎక్కువగాకలది కాదని చెప్పవలయును. ఇందు ఫలించుపంటలు ఆయాదేశములందు తెలియనగును. పండ్లతోటలు

కొంతవఱకు బాగుగ నేకలవు. ద్రాక్షలు, బంగాళ దుంపలు సమృద్ధిగ పైరగుచున్నవి.

నార్తు లాటిట్యూడ్ నందు 64 డిగ్రీలదనుక గోధుమలు పైరగును. 65 డిగ్రీలదనుక ఓటు ధాన్యమును, 67 డిగ్రీలవఱకు రై (Rye) ధాన్యమును, 70 డిగ్రీలవఱకు బార్లీధాన్యమును పైరగుచుండును. ఆలివ్ చెట్లు 44 డిగ్రీలవఱకుం జక్కగ పెరిగి కాయును ఆపిల్ 55 డిగ్రీలవఱకును, ద్రాక్షలు 51 డిగ్రీలవఱకును, పీర్సండు చెట్లు, చెర్రిచెట్లు, ప్లంపండ్లచెట్లు 63 డిగ్రీలవఱకును పెరిగి ఫలించును అడవిజాతి ఫిర్ (Fir) వృక్షములు 68 డిగ్రీలవఱకును, Willow and Birch వృక్షములు 70 డిగ్రీలవఱకును, చక్కగ పెరుగును. ఉత్తరమున కటనుండి ఏగినకొలది చెట్లు పెరుగుట తగ్గి పొట్టివగుచుండును. కఠిన శీతలప్రదేశముల నవి కొన్ని అంగుళముల పరిమాణమునకు మాత్రమే యెదిగి వృద్ధాప్యదశ నందును

ఐరోపాయందు సింహములు, పెద్దపులులు, చిరుతపులులు లేవు. ఉత్తరపు మంచుప్రదేశములందు రైన్ డీర్ మృగములును, ఎస్కిమో జాతి కుక్కలును మంచుపై స్లెడ్జెస్ నీడ్చుచుండును. అచట నే యితరమృగములు జీవించవు గాని, ఒక్కొకచోట తెల్లయెలుగుబంట్లు, తోడేళ్లు అడవిమృగములుగ నున్నవి. దక్షిణదేశములందు గుఱ్ఱములు, ఎద్దు, దున్నలు, గొఱ్ఱెలు, మేకలు, పందులు, కుక్కలు, గాడిదలు, పిల్లులు కలవు. రష్యా దక్షిణభాగములందు ఒంటెలు కలవు. స్పానియాదేశపు గాడిదలు పెద్దవిగను అందమైన మృగములుగను ఉన్నవి. కోతులు జిబ్రాల్టరు నందు కలవు. దక్షిణదేశములందు పట్టుపురుగులు పెంచఁబడుచుండును.

తక్కిన ఖండములందుకన్న నైరోపాయందు జనసంఖ్య దట్టముగ నున్నది. సగటున చతురపు మైలునకు సాక్సనీయందు ౭౩గి గురును, బ్రిటిషు దీవులందు ౪౬౫ గురును, ఫ్రాన్సునందు ౧౮౮ గురును, రష్యాయందు ౪౭ గురును, నార్వేయందు ౧౬ గురును చతురపుమైలు ప్రదేశమునందు వశించు జనులుగ లెక్కింపఁబడినది. ఐరోపాప్రజలు కాకాసియను జాతులవారును, మంగోలియన్ జాతులవారు ననియు చెప్పఁబడినది. మఱియు పరిశీలకులు వీరిని లాప్సుఅనియు, ఫాస్కున్ అనియు, కెల్టున్ (Kelts) అనియు, లాటిన్సు అనియు, ట్యూటన్సుఅనియు, శాక్సన్సు అనియు, ఆంగ్లికన్సు అనియు, రోమానిక్సు అనియు, స్లావ్సు అనియు, టర్కున్ అనియు, షామేక్ అనియు మొదలగు పేర్లిడియున్నారు, కాని, నిజమునకిది వాడుకయందివి గానరావు వారు నివసించు దేశనామములు సంబంధపదములతే జాతినామముగ వాడుచున్నారు.

ఇంక ఇంగ్లాండు, వేల్సు, స్కాట్లాండు, ఐర్లాండు దేశములం గల్పి బ్రిటిషు దీవులనియు, ఇంగ్లాండు, వేల్సు, స్కాట్లాండులు కలసిన ద్వీపమునకుం గ్రేటుబ్రిటన్ అనియు, నార్వే స్వీడనులు కలసిన భూమికి స్కాండినేవియా యనియు, స్పెయిను పోర్చుగలు దేశములు కలసిన భూప్రదేశమునకు ఐబీరియస్పెనిన్సులాయనియు, రుమేనియా, బల్గేరియా, గ్రీసు, యుగోస్లేవియా, రాష్ట్రములుకలసిన ప్రదేశమునకు బాల్కనుస్టేట్సు అనియు, హాలండు బెల్జియములుకలసిన ప్రదేశమునకు నెదర్లాండ్సు అనియు పేర్లు వాడఁబడుచున్నవి.

ఐరోపాఖండమునందలి దేశములు- బ్రిటిషు దేశము (ఇంగ్లాండు, వేల్సు, స్కాట్లాండు, ఐర్లాండులు), డెన్మార్కు, నార్వే (నార్గే), స్వీడను (సర్గె), రష్యా, జర్మనీ (౪ దేశములు, ౪ గ్రాండు డచ్చీలు, ౧ డచ్చీ), ఆస్ట్రియా, హంగేరీ, హాలండు, బెల్జియమ్, ఫ్రాన్సు, స్విడ్జర్లాండు,

స్పానియా, పోర్చుగల్, ఇటలీ,పాపాలుస్టేట్సు, గ్రీసుదేశము, టర్కి, కేండియా, పోలెండు, జకోస్లోవేకియా, బాల్కనుస్టేట్సు, లక్సెంబర్గ గ్రాండుడచ్చీ, ఐర్లాండుదేశములు.

ఐరోపాలోని చిన్న సంస్థానములు

(Minor States of Europe) —

౧. ఆండొర్రా(Andorra in the Pyrenees)- ఇది ౫ రూపాలితము ౧౭౫ చతురపుమైళ్లు ౬,౦౦౦ జనాభా.

౨. డాంజిగ్ (Danzig)- బాల్టిక్కు సముద్ర తీరమునందున్న ఫ్రీ సిటీ సంస్థానము ౭౨౧ చతురపుమైళ్లు ౪,౦౧,౦౦౦ జనాభా గలది

3. లీక్టెన్స్టైను (Liechtenstein)- రైను నది పైభాగమునందున్న (Principality) సంస్థానము, అఱువదైదు చతురపుమైళ్లు. ౧౨,౦౦౦ జనాభా గలది

౪ లక్జెంబర్గు (Luxemburg)- జర్మని, ఫ్రాన్సు బెల్జియము లందునున్న Grand Duchy వెయ్యి చతురపుమైళ్లు వైశాల్యము. 3.౦౦,౦౦౦ జనాభా గలది.

౫. మొనాకో (Monaco) రివైరా యందున్న Principality మాంటీకార్లో, గమింగు హౌస్ ఇందులోనిది ౨3,౦౦౦ జనాభా

౬. పాపల్ స్టేటు (Papal State)- పోపు గారి రాజ్యము. వాటికాన్ ఇందులోనిది. (వాటికాన్ చూడుము,రోమకపురిచూడుము).

౭. సేన్‌మారినో (San Marino)- ఇటలీ దేశములోని అపెనీను కొండలలోనున్న ప్రజా ప్రభుత్వము. 3౮ చతురపుమైళ్లు వైశాల్యము గలది. పదిమూడువేల జనాభా.

ఐర్లాండుదేశపు కౌంటీలు – ఇంగ్లీషు యొకప్పు డైర్లాండు దేశము కౌంట్సు అను ఉద్యోగబిరుదనామముగల సామంతభూపతులచే పాలింపఁబడుచుండినది. ఒక కౌంటు పాలించిన దేశభాగమునకు కౌంటీ యనియు, లేక షైరు అనియు పేర్లవచ్చెను నేఁటికవి పరిపాలనా విభాగములై మనదేశపు జిల్లాలంబోలియున్నవి. ఐర్లాండుదేశమున నిట్టి కౌంటీలు 3౨ కలవు. (ఐర్లాండుదేశము చూడుఁడు).

లించెస్టరు కౌంటీలు ౧౨- లాంగుఫోర్డుషైరు, వెస్టుమీతుషైరు, మీతుషైరు, లౌతుషైరు, కింగ్సుకౌంటీ, క్వీన్సుకౌంటీ, కిల్డేర్ షైరు, డబ్లి షైరు, కిల్కెన్నీషైరు, కార్లోషైరు, విక్లోషైరు, వెక్సుఫోర్డుషైరు.

అల్స్టరు షైర్లు ౯- డోనెగల్ షైరు, లండన్డెరీ షైరు, ఏన్ట్రిమ్‌షైరు, టైరోన్ షైరు, ఆర్మాగ్ షైరు, డౌన్ షైరు, ఫర్మానాఘ షైరు, మోనా గాన్ షైరు, కేవన్ షైరు

కన్నాటు కౌంటీలు ౫- మేయోషైరు, స్లిగో షైరు, లీట్రిమ్ షైరు, గాల్వేషైరు, రాస్కామన్ షైరు

మున్స్టరు కౌంటీలు ౬- క్లేరుషైరు, టిఫరెరీ షైరు, కెర్రిషైరు, లిమరిక్ షైరు, కార్కుషైరు, వాటర్‌ఫోర్డుషైరు మొత్తము ముప్పదిరెండు కౌంటీలు

ఐర్లాండు దేశము — ఐరోపా ఖండమున బ్రిటీషుద్వీపములందలి యొక ద్వీపము. దీనికి స్వదేశస్థులు పాడుకొను పేరు ఎరిన్ (Erin) అని. ఆంగ్లభాషకులోనైన పిదప ఐర్లాండాయెను వైశాల్యము 3౨,౫౦౦ చతురపు మైళ్లు. ఇది చుట్టు సముద్రముగల ద్వీపమే. పశ్చిమతీరమున సముద్రము భూమిలోనికిం జొచ్చుకొనివచ్చి లోన ననేక జలమార్గముల నేర్పఱచియున్నది.వీటికి స్కాట్లాండు దేశమునందు వలె (Lough or Lochs) లోక్సు అని పేరు.

అట్టివాటియందు ఉత్తరమున Lough Foyle, Lough Swilly అనునవియు, పశ్చిమమున Galway Bay యును, నైరుతిదిశయందు Bantry Bay యును, ఈశాన్యదిశయందు Belfast Lough అనునదియు ముఖ్యములు. ఇట్టిజలములనడుమ మిగిలియున్న ఎత్తైన భూప్రదేశములకు హెడ్ అన్నిపేరు. అట్టివాటియందు డబ్లిన్‌నగరము కడనున్న Howth Head అనబడునదియు, ఉత్తరమున Malin Head అనునదియు, దక్షిణమున Cape Clear Head అనునదియు ముఖ్యములైనవి. ఉత్తరమున రత్లిన్ ద్వీపమును, అచిల్ ద్వీపమును ఐర్లాండుకు చెందిన పెద్దద్వీపములు. రత్లిన్‌ద్వీపముకడ నొక పెద్దబాటవలె దానికిరుప్రక్కల గల రాతిస్తంభములవలెను నైసర్గిక శిలాస్థలము వింతగ నుండెడిని. ఐర్లాండుయొక్క మధ్యభాగము సమతలము. పశ్చిమమునను దక్షిణమునను కొండలు కలవు. ఇందెత్తైన తావునకు Carntual అని పేరు అది ౩,౪౧౪ అడుగులు ఎత్తుకలది. షానన్నది (౨౨౪ మైళ్లు) బ్రిటీషు దీవులందు పొడవైనది. ఇందు ౨౧౩ మైళ్లు ఓడలు పోదగిన లోతుంగల్గియుండును ఇది నైరుతి దిగ్వాహినియై Allon Lough, Ree Lough, Derg Lough లగుండా నడచి అట్లాంటిక్ మహాసముద్రమున సంగమించును. బారోనది తన ఉపనదియగు సూయిర్ నదింగల్పుకొని ఆగ్నేయ వాహినియై సెంటుజార్జిస్ఛానెలు నందుగలియును. బోయిన్నదియు, లిఫేనదియు నీశాన్యదిశగా నడచి ఐరిష్‌సీ యందు సంగమించును. ఐర్లాండునందు సరస్సు లనేకములు కలవు Lough Neagh (లాక్నే) ఈశాన్యదిశయందుకలదు. చాలపెద్దది. కిల్లర్నే సరస్సులు చాలా సౌందర్యవంతములని పేరందినవి. భూమిసదా ఆకుపచ్చని పచ్చికతోం గప్పంబడియుంటచే దీనిని Emerald Isle అనెదరు. మంచువిస్తారము పడుచుండు దేశము. భూములు చాలభాగము పసుగ్రాసోపయోగములైనవి. ఓటుధాన్యము, బార్లీ ధాన్యము, బంగాళాదుంపలు పైరుచేయబడు చున్నవి. సముద్రము నుండి వీచు పడమటిగాలి తడియైనది. ఇది చాలముందుగా నీదేశమున వర్షింపజేయును ఐర్లాండునందు విషనాగములు లేవు

ప్రజలు కెల్టిక్ తెగవారు, అనగా స్కాట్సువంటివారు. వారి Gaelic భాషవంటి స్వభాషను పశ్చిమభాగములందు వాడుచునేయున్నారు. ౧౮౪౧ నాటికి జనాభా చాల నిండియుండెనుగాని, అనగా ౩౦,౧౦,౦౦౦ కు దాటెనుగాని, ౧౮౪౭ కాటకమును, దానితో నమెరికా వలసపోవుటయు, ప్రజలు తగ్గిపోవుటకుం గారణములు నెన్న, లినెన్‌బట్టనేత తప్ప, చేతిపరిశ్రమలు లేవు. అల్‌స్టర్ ప్రజలు ఎక్కువ శ్రమపడి పనిచేయువారును, ధనవంతులు నై యున్నారు

మొత్తమున నైర్లాండుదేశస్థులు ఔదార్య సాహసములు కలవారు. సమయస్ఫూర్తి నెఱింగినవారు సాయిలాపాయిలాగా సంతోషించుచు, సంతోషింపజేయుచుండువారు ఒకమాట ప్రత్యుత్తరమీయందగిన తావులం దిరువదిమాటలను ప్రసంగించు నైజము కలవారు దేశమునందు రోమన్‌కాథలిక్కు క్రైస్తవమతస్థులు ఎక్కువమంది కలరు. కొందఱు ప్రొటస్టాంటు క్రైస్తవులు, కొంతమంది ఎపిస్కోపల్ చర్చివారు, కొందఱు ప్రెస్బిటేరియను క్రైస్తవులునుకూడ కలరు. దేశమున మతనిర్బంధము లేదు.

తొల్లింటికాలమున నైర్లాండు ద్వీపము నాల్గు సంస్థానములుగనుండి నల్గురు భూపతులచే పాలింపబడుచుండినది. అవిఉత్తరమునఅల్‌స్టరుస్టేటులు మధ్యను లీన్‌స్టరు స్టేటు, కన్నాటు స్టేటు అను

రెండును, నైఋతి దిశయందు మున్సటరు స్టేటుగను ఉండెను. అవి యిప్పుడు ప్రోవిన్సులనం బడుచున్నవి. పిదప నివి ఏకీభవించినతరి డబ్లిన్నగరము రాజధానిగానై ఐర్లాండుపార్లమెంటు ప్రభుత్వ స్థానములు నెలకొనియుండెను. ఇంగ్లాండుతో చేరక గల్గుతరి నది లండనునకు చేరి పోయెను. ఇదియు నిర్లాండు, స్కాట్లాండులవలెనే ముప్పది రెండు కౌంటీలు లేక షైరులుగ విభజింపబడి యున్నది క్రీ శ ౧౮౦౦ లో గ్రేటు బ్రిటను ప్రభుత్వమున కలసిపోయినది. ఇటీవల ఐరిషు ఫ్రీ స్టేటనియు, అల్సటరు ప్రభుత్వముగను ద్వివిధములుగ పాలనగల్గి బ్రిటిషు ప్రభుత్వము నుండి విడివడెను

పట్టణములు

డబ్లిన్ నగరము - 3,౭౧,౦౦౦ జనభా దేశమున ప్రధాన నగరము . లిఫీనదిపైనున్నది, ఐర్లాండు రాజధాని సౌందర్యవంతమైన నగరము ఇచట ట్రినిటీకాలేజి, విశ్వవిద్యాలయము సుప్రసిద్ధములు ఇది బ్రిటిషురాజప్రతినిధి నివాసము. దీనికి కింగ్సుటౌనను రేవు స్థలము పశ్చిమముగా కతిపయదూరమునందుగల మేనూత్ నాబడు తావున రోమనుక్యాథలిక్కు సర్వకళాశాల కలదు.

బెల్ఫాస్టునగరము - (౪,౧౫,౦౦౦) ఇది గొప్ప వర్తకస్థానము, చెలిపనూలు, ఓడలుగట్టు తావులును గలవు

కార్కునగరము - (౮౦,౦౦౦), కార్కునిన స్వదేశ భాషయందు బురదనేలయని యర్థమట. ఇట గొప్ప హార్బరుగలదు, భోజన పదార్థముల వర్తకము కలదు. కార్కు ప్రజల కన్యోన్యానురాగము మెండు. పరిచయములేకుండినను ఇతర తావులందుండిన కార్కువారు ఏకస్థులైయుందురు. వృత్తినిగాని, స్థితిగతులంగాని పాటింపక అభిమానులై యుందురు.

లిమరిక్కుపురము- (3౯,౦౦౦), షానోను నది పైనున్న రేవు పట్టణము. లేసు అల్లికలకు పేరందినది.

లండన్డెరీపురము - (33,౦౦౦). ఉత్తరమున ఫోయిల్నదీతీరము, భోజన పదార్థముల వర్తకమున్న తావు.

ఆర్మాపురము :- ఇది ఆర్చిబిషప్పుగారి నివాస స్థానము.

వాటర్ఫోర్డు - విశేష వర్తకముగల రేవు స్థలము. సూయి నదీతీరము

డ్రాయెడాపురము - వెనుకనిట ౧౬౯౦ లో యుద్ధము జరిగెను

కిల్కెన్నీపురము - ఉన్ని బట్టలనేత గల పురము

గాల్వే - రేవు పట్టణము.

స్లిగో - రేవు పట్టణము.

యోఘాల్పురము - ఇట నాదికాలమున సర్ వాల్టర్ రేలీగారి భూములందు బంగాళాదుంప వ్యవసాయము మొదలుత జేయబడెనట వారికిట నివాసభవన ముండెనట.

ఐలండుగ్రీసుభాగము — గ్రీసు దేశములోని భాగము (గ్రీసుదేశముచూడుడు). ఇందు డిలోసుద్వీపము, ఆండ్రోసుద్వీపము, నాక్సిసుద్వీపమును పెద్దవి, ముఖ్యములు.

ఐలారము — ఇది యొక వనమూలిక యని తలంపబడుచున్నది. దీనిచెట్టు యెర్రగలిజేరు చెట్టువలె నుండునందురు. విరేచనముకాజేసి మూత్రమును విస్తారముగ వెడలించి ఉబ్బు జాడ్యము నివారించుననియు, జలోదరము, మేహకారకము, అత్యుష్ణములు, క్షయరోగముల ఉధృతము నివారించునందురు.

ఐక్ష్వాంకసగోత్రము — కుండినగణము చూడుడు.

ఐశ్వర్యము తగ్గితే ఆకలి ఎక్కువయగును — ఆంధ్రలోకోక్తి

ఐశ్వర్యమున కంతములేదు — ఆంధ్రలోకోక్తి.

ఐశ్వర్యములు ౮ — ౧. ధనము, ౨ ధాన్యము, ౩. సంపద, ౪. జయముసిద్ధించుచుండుట, ౫. ధైర్యము, ౬. ఆయుధబలము, ౭. రాజ్యము, ౮. మోక్షార్హమగుచర్య. వీనిం గల్గియుండుటను అష్టైశ్వర్యములం గల్గియుండుట యనంబడును.

మఱియు వీటినె ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, సంపల్లక్ష్మి, జయలక్ష్మి, ధైర్యలక్ష్మి, (ఆయుధ) బలలక్ష్మి, రాజ్యలక్ష్మి, మోక్షలక్ష్మి అని యష్టలక్ష్ము లందురు.

ఇంకను ౧. దాసీజనము, ౨ భృత్యులు, ౩. పుత్రులు, ౪. మిత్రులు, ౫. బాంధవులు, ౬. వాహనములు, ౭. ధనము, ౮. ధాన్యములుం గూడ నష్టైశ్వర్యము లనంబడును.

ఐస్లాండ్‌స్పార్ — ఇది స్వచ్ఛమై, రంగులేని Calcite అని పోల్చంబడినది ఐస్లాండు ద్వీపమున దొరకుటచే నీపేరందినది దీనికి Double refractive Power గలదట. సూక్ష్మదర్శనములు చేయుటయం దుపయోగించుచుందురట.

ఐస్లాండుద్వీపదేశము — ఐరోపా ఖండములోని డెన్మార్కుదేశమునకుం జెంది, అట్లాంటిక్కుమహాసముద్రమున నుత్తరభాగమునందున్న ద్వీపము. ఐర్లాండునకంటె ఐదవవంతు పెద్దదేశమని చెప్పంబడినది. ఇది ఆర్కిటిక్ సర్కిల్ కడ నున్నదిగాన చాల శీతలప్రదేశము. ఇట్లనుటవలన ఐస్లాండుపేరునకు మంచుసంబంధార్థముకాదు. ఇది జైడుభాషయందలిపదము. ఐస్లాండనిన ఐలెండు, అనగా ద్వీపమని యర్థము. ఈ మాటయందు మంచుసంబంధ మేమియును లేనేలేదని యెఱుంగునది.

ఐస్లాండుదేశము తొల్లింట నెప్పుడు నొక ప్రభుని పాలనక్రింద నుండియుండలేదు. ప్రజలే రాజ్యకార్యనిర్వాహణ మొనర్చుకొనువారు. ఆ సభకు ఆల్తింగని పేరు. ఆ సభలుకూడు తావునకు ఆల్మన్నాగ్జా అనిపేరు అది తింగవెల్లీరు కడ నున్నది. తింగవెల్లీ రనిన సభాభూమియని యర్థము. ఐస్లాండు ఆదిని నాడ్డోడు అను దొంగల నాయకునిచే క్రీ. వె. తొమ్మిదవ శతాబ్దమున కనుంగొనంబడినదట. పిదప Ingolf అనువాడును, Hjorleif అనువారును, (నార్వేజియను సామంతనృపులు) వారితో కొందఱనుచరులు నట వలసచేరిరట. ఇది క్రీ వె. ౮౭౪ అని చెప్పంబడినది. నేటికిని వారు నగిన తావులను Ingolfshofdi అనియు, Hjorleifshofdi అనియు పిలచుచున్నారు. ఐస్లాండు దేశభాషయందు Hofdi అనిన రేవనియో, తావనియో యర్థమట ఆ కాలపు ఐస్లాండుచరిత్ర పాటలందు గలదు. దానికి Landnamabok అనిపేరు. పిదప ననేకులు చేరిరి వీరు నార్వేదేశస్థులు. క్రీ. వె. ౧౦౦౧ మొదలు క్రైస్తవమతస్థులైరని చెప్పుదురు దేశమప్పుడు నార్వేక్రిందనే యుండెను. పిదప నార్వేతోసహా డేనుల క్రిందికి వచ్చెను. తరువాత నార్వేవేఱైపోయినను ఐస్లాండు డెన్మార్కుతో కలసియేయున్నది. ప్రజలు ఐస్లాండర్సు అనంబరగుచున్నారు. లూథర న్వోధాన క్రైస్తవులు. రైక్జావిక్కుపురము ప్రధాన నగరము. ఇది రేవుపట్టణము. వర్తకస్థలము. నదులు పెద్దవిలేవు.

ఈ దేశమున జలపాతములు, జల బుద్బుదములు, వేడినీళ్ళయూటలు, ఉద్ధృతజలవినోదములు, చూడదగినవెన్నియో కలవు. మంచు

మయమైన గుహాలు కలవు. హెక్లాయని పేరుగల యగ్నిపర్వతము సుప్రసిద్ధమైనది. ప్రజలు అతిథి అభ్యాగతుల నెక్కువగా నాదరించి భోజన మిడుచుందురు. ఈదేశమున సుర్ట్సు కేవు (గుహా) మానవులచే చేయుబడిన చిత్రవిచిత్రముల ఆకారములు, వింతలు, గదులు, బావిములు గల గొప్ప గుహ. చూడదగినది. సుర్టగు తొల్లింటి కాలపు రాక్షసుడని వారనెదరు (డెన్మార్కు దేశము, ఐరోపా, ఫారోయీద్వీపము చూడుడు)

ఐస్ బెర్గు (Ice Berg)-ధృవప్రదేశము (Polar regions) లందుండు గ్లేసియరుల నుండి విరిగిపోయిన మంచు ముక్కలు ఇవి పర్వతముల వలెనుండి నీటిలో దేలుచు పోవుచుండును ఓడలకు దాకిన వాటిని చితుకగొట్టగలవు గాన, నావికులు వీటికి చాల వెరతురు. ఇవి ధృవప్రదేశములు దాటి యివ్వల కేతెంచుకొలది కరంగిపోవును. వీటి శీతలము కడుదూరము వ్యాపించి గాలిని శీతలముగ నొనర్చును గ్లేసియరు చూడుడు.

ఐస్ ఏజిసిద్ధాంతము(మంచుకాలము) తొల్లింటి యాదికాలమున నుత్తరభూగోళార్థమున ఉత్తర ధృవమునుండి భూమధ్యరేఖ దెసను ఏబది డిగ్రీల ప్రదేశము మంచుచే గప్పంబడి యుండె ననియు, అది రాను రాను భూమధ్యరేఖ నుండి ఉత్తరదిశకు క్రమముగ వెచ్చనగుచు మంచు కరంగి భూమి, పర్వతములు మొదలగునవి బయల్పడుచు నిప్పుడున్న రీతిగనై, ఇంకనూ అగుచున్న దను సిద్ధాంతము.

ఉత్తర దేశములందు దచ్చటచ్చటం గన్పించు గ్లేసియరు హిమనిలయము లీకాలమునాటి హిమశేషములేననియు, గొప్ప గొప్ప పర్వతములందీ సిద్ధాంతమునకు పెక్కు యానవాళ్లు కలవనియు కొందఱు పరిశీలకు లనుచున్నారు.

దీని దక్షిణపు టెల్ల ఇంగ్లాండు దేశమున లండను నగరము దనుకను, వేల్సుదేశమంతయు ఐర్లాండు దేశభాగములు, ఆల్ప్సు పర్వతములు, పిరినీసు పర్వతములు, కనడాదేశము మున్నగున వింకుఁగోనివే యని యందురు.

ఒ అక్షరమునకుంజెందిన క్రైస్తవ నామములు —

Octavia, Octavie, Octave- లాటిన్పదములు, ఎనిమిదవ సంతానమని యర్థము. దీని నుండి కల్గిన ముద్దుపేరు Tavy. Octavia అను నామె రోమక చక్రవర్తి అగస్టసు తోంబుట్టువ. ఈమె సుందరియు, సద్గుణవతియు నై యుండెను. అక్కాలమున పెక్కండ్రీమె పేరిడ నారంభించిరట.

Odile, Odila- ట్యూటోనిక్కు పదములు, సమృద్ధి యని యర్థము.

Olga- రష్యను పదము, పవిత్రతయని అర్థము. St. Olga ఋషిపేరు.

Olive, Olivia- లాటిన్పదములు, అర్థము స్పష్టము.

Olwen- ఐరిషుపదము.

Olympia, Olympias, Olympie- గ్రీకు పదములు, స్వర్గమని యర్థము. ఇది Alexander the Great తల్లిపేరని ప్రచారమందినటుల తలంపఁబడుచున్నది.

Ondine- లాటిన్పదము.

Onora, Orore- లాటిన్పదములు, గౌరవనీయమని యర్థము. Honora యొక్క వికారరూపపదములు

Ophelia- గ్రీకుపదము, నాగమని యర్థము.

Ortensia- లాటిన్పదము, తోటవాఁడని యర్థము. Hortensia అంటి యర్థముగల పదమే దాని వికారరూపమే.

Osberta- ట్యూటోనిక్కు పదము, దేవునిసంబాధమగు తెలివి యని యర్థము. Osbert యొక్క స్త్రీవాచకపదము.

Ottilie- Ottilia- ట్యూటోనిక్కు పదములు, సుఖకరముగ సంగరమొనర్చు వదుచు అని యర్థము.

Ottoline- ట్యూటోనిక్కు పదము, సమృద్ధియని యర్థము. Otto యొక్క స్త్రీవాచకపదము.

Owena- కెల్టిక్కు పదము, యౌవన యుద్ధవీరురాలని యర్థము. Owen యొక్క స్త్రీవాచకపదము

ఒంటరులు (ధొరలు) — తెలఁగాలు చూడుఁడు. ముసలిదైన అడవిపందికిఁగూడ ఒంటరి యనియెదరు.

ఒంటికొమ్ము నీటిగుఱ్ఱము — (Unicorn) ఇక్కాలపు నవనాగరికులు నమ్మి నను నమ్మకున్నను,తొల్లింటికాలమున స్కాట్లాండు దేశపుసముద్రముల నొంటికొమ్ము నీటిగుఱ్ఱములు, చీనాదేశమున డ్రేగను (Dragon). భరతదేశమున సింహళమున రక్కసులు, మనయరణ్యముల గండభేరుండపక్షులు, చక్రవాకములు, గోనాగసర్పములు, ఇంకను ఆంజనేయుఁడు, గరుత్మంతుఁడు, జాంబవంతుఁడును ఉన్నట్లు వాడుకలు కలవని యెల్ల రెఱింగినదే.

అట్లే స్కాట్లాండుదేశమేలుచుండిన నరపాలుఁడొక్కం డొకతరి మారువేషమున సముద్రతీరమునం గూర్చుని యొకబాటసారిం గొన్నిప్రశ్న లడుగ నాతండును ప్రత్యుత్తరము లొసంగుచు, సముద్రపుగుఱ్ఱము తన్నుం దరుముకొనిరాఁ దప్పించుకొన్నట్లుఁ దెల్పెనట. ఆభూపాలుం డాగుఱ్ఱముపోల్కి యడుగ నాతఁ డది గుఱ్ఱము వలెనేయుండి ఎక్కువ వెండ్రుకలం గల్గియుండు ననియు, తలపై ముందునకేగు నొకకొమ్ము వంకరలేక గల్గియుండుననియు, నీటం బహుట కది వెఱవదనియుఁ దెల్పెనట. భూపాలున కది వినోదము గల్గింప తనరాజచిహ్నమున నారూపమును గూర్పించెనట. నాఁటాదిగ స్కాట్లాండుదేశపు రాజచిహ్నము (Coat of Arms) ఒంటికొమ్ము గుఱ్ఱముగ నేర్పడియెనట.

అట్టిజంతువునకు లాటిన్ భాషయందు యూనికారన్ (Unicorn) అనెదరు అనగా నొంటికొమ్ము గలదని భావము తొల్లి స్కాట్లాండుదేశము స్వతంత్రరాజపాలన మందుండుతరి నాయేకశృంగాశ్వము జాతీయగౌరవముల నందు రాజచిహ్నమై యుండుచు స్కాట్లండు దేశపుపాలకుఁడగు జేమ్సు ఆంగ్ల సింహాసనమునఁగూడ నాసీనుఁడౌటతో నాంగ్లరాజ చిహ్నమగు సింహమున కెనరుగ స్కాట్లాండు రాజచిహ్నమగు ఏకశృంగాశ్వమమర్చబడి నేఁటికి నట్లె తనరారుచున్నది. ఇట్లు సింహము, ఏకశృంగాశ్వము (Unicorn) గూడ నొకే రాజచిహ్న మగుట స్కాట్లాండు ఇంగ్లాండుదేశముల యైక్య పాలనమును సూచించుచుండును.

ఒంటిమిట్ట — ఆంధ్రదేశమున నిదియొక గ్రామము. కడప మండలమున నున్న తావు. మెడ్రాసు సదరన్మరాటా రెయిల్వే బొంబై లైనుపై కడపనుండి పదునాల్గుమైళ్ల దూరము. ఇట కొండపైఁ నొక శ్రీరామాలయము కలదు. దానిని ఒంటఁడు, మిట్టఁడు ననుపేరుగలవా రిర్వురు కట్టిరని ప్రతీతి కలదు. ఒంటిమిట్టయను

నోకేరాయి యని యీ గ్రంథము భాగవతము నాంధ్రీకరించిన బమ్మెర పోతరాజు జీవించినవాఁడని యనియు, ఇచటనే భాగవతము తెనిఁగించెననియు, ఎందు చెప్పఁబడిన ఏకశిలానగర మిదియే ననియు కొందఱు ఇటీవల కొంతవాదమును బయలుదేరదీసిరి. కాని పరిశీలనలవలన నాఁటి ఏకశిలానగరము ఓరుగల్లు (ఇప్పటి వరంగల్లు) అని స్పష్టపడినది.

ఒంటిరెక్క వెల్లుల్లి — ఉల్లి చూడుఁడు.

ఒక అబద్ధమును కప్పుటకు నాల్గు ఇతరఅబద్ధము లాడవలసి యుండును — ఆంధ్రలోకోక్తి.

ఒక కంచానతిని ఒక మంచాన పరుండేవారు — ఆంధ్రలోకోక్తి.

ఒక కన్ను కన్నుగాదు ఒక కుమారుడు గతీగాదు — ఆంధ్రలోకోక్తి.

ఒకచేయి ఎంతఊపినా చప్పుడు కాదు - రెండు కలసినప్పుడే చప్పుడగుట — ఆంధ్రలోకోక్తి.

ఒకటేదెబ్బా రెండే ముక్కలు — ఆంధ్ర లోకోక్తి.

ఒకనాట్రి విందు మరునాటికి మందు — ఆంధ్రలోకోక్తి.

ఒక రాజధాని నగరమున నితర దేశపు రాయబారుల స్థితి — ఇతర దేశపు రాయబారులు (Foreign Ambassadors) ఆయా యితరదేశముల రాజులకో, ప్రభుత్వములకో ప్రతినిధులుగాను, వారి దేశము నందలి ప్రభుత్వమున కాయావిదేశములతోఁ గల మైత్రికి సంబంధించినవారగుట నతిథులుగఁ జూడఁబడుదురు. వారి యుద్యోగ నివాసము (Official residence) ను, దానికి సంబంధించిన ఆవరణయు నీదేశమునందుండినను, ఆయా విదేశప్రభుత్వమున కాక్రమాస్థము, అక్కడి ఆవరణములతో స్వాధీనపర్చఁబడియుండు నా యావరణమున నీదేశపు శాసనములమేరకైన పరిపాలనముగాక, ఆయా విదేశములందలి శాసనముల పరిపాలనమే జరుపఁబడుట యాచారముగ నున్నది. కాన విదేశ రాయబారులను నిర్బంధింపవీలులేదు వారిపై న్యాయస్థానపు తీర్మానములు చేయ వీలుండదు. ఆయావరణమునకు పన్నులు, బాదెలు విధింపఁబడరాదు. ఇంక యేమనిన, ఆయావరణప్రదేశమట్లు స్వతంత్రభావము నుండునంతకాలము, ఆయా విదేశపు (చిన్న) ప్రదేశముగనో లేక ప్రదేశతుల్యముగనో ఎంచఁబడవలసినదిగనుండి ఎక్స్ట్రా టెరిటోరియల్ లేండ్ (Extra Territorial Land) అని చెప్పఁబడుచున్నది.

ఒకరికి ఉన్నదని దుఃఖపడుటతో ఒక కన్ను తనకులేదని దుఃఖపడుటతో ఒకకన్ను పోయినట్లు — రెండు కన్నులు పోయినవని భావము (ఆంధ్రలోకోక్తి).

ఒకఒరలో రెండుకత్తులిముడవు.

ఒక తొడిమెకు రెండు కాయలు కాయవు — ఆంధ్రలోకోక్తి.

ఒకఊరి కనేకత్రోవలు — ఆంధ్ర లోకోక్తి.

ఒక్కామిజమ్ (Occamism)— విల్లియమ్ ఆఫ్ఒక్కామ్ (William of Occam) అనువాని తత్వశాస్త్రమునకు సంబంధించిన సిద్ధాంతము.

ఒక్కోకరాయి తీస్తూంటే కొండ లైనాతరిగిపోతవి — ఆంధ్రలోకోక్తి.

ఒడయర్ వంశనృపతులు — వీరు మైసూరురాజ్య మేలుచున్నవారు. యాదవ సంతతి క్షత్రియులు. చంద్రవంశము. ఇప్పటి మైసూరుప్రభువులు ఒడయర్‌లు.

ఒడలు తిరుగుటకు కారణములు- కొందఱు బాలురాడుకొనుచు తమకుతాము చుట్టు గిరగిర తిరుగుదురు. వారికి నొడలు తిరుగును. చాల నెత్తగు ప్రదేశములనుండి లోతు గల క్రిందికిం జూచితిమేని యొడలు తిరుగును. దీనిని కండ్లు తిరుగుచున్నవనియు ననుటకలదు. మేధావయవములోనికి రక్తముపోవుతరి నిట్లు ఒడలు తిరుగుననియూ లేక దృష్టి కొంచెము తప్పి (సరిగా గన్పించక ఎచ్చుతగ్గులుగా) కన్పించుననియు వైద్యశాస్త్రజ్ఞులు సోల్చిరి. పాత్తికదుపునందలి తబ్బిబ్బు దీనిగల్గించునని పండితులు నుడివియున్నారు. దీని ఫలితముగ చైతన్యము తాదాతుగా (Temporarily) పటిమ గోల్పోవును. యోచనశక్తి సరిగా నడువదు. కొంత చీకాకుగను, కొంత బాధగను దోచెడిని. గ్రహించుశక్తి సరిగానుండదు ఒక్కొకప్పుడు మన చుట్టుపట్ల మనకగుపడునదంతయు తిరుగుచున్నట్లగుపడును. పైత్యాధిక్యము దీనిం గల్గించునని కొందఱనెదరు. విశ్రాంతియు, శైత్యోపచారములును దీని నివారించునందురు.

ఒడలు స్వాధీనంగాని ఇల్లాలు కాలిమట్టెలకుం గందినదట — ఆంధ్రలోకోక్తి.

ఒడలెరుంగని శివమాడువారుందురా? — ఆంధ్రలోకోక్తి.

ఒడ్డెపూడి వెద్దయ్యకవి — ఆంధ్రకవులయం దాధునికులలో పరిగణింపఁబడిన వాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. కాశ్యపస గోత్రుఁడు తండ్రిపేరు వేంకట్రామాత్యుఁడు. ఒడ్డెపూడియను గ్రామమున కితఁడు కరణమని తెలుచున్నది ఈతనికాలము కృష్ణదేవరాయని కాలముతర్వాతసనియు, బహుశః క్రీ వె ౧౬౬౦ ప్రాంతమనియు, రా. బ కందుకూరి వీరేశలింగం పంతులువా రభిప్రాయపడియున్నారు.

ఈతఁడు రచించినది ఆంధ్రమున వాయుపురాణము దీనిని కొండపల్లె (కృష్ణామండలము) తూర్పుగానుండిన పురుషోత్తమపట్టణనివాసులగు దాసరి చినగంగయ్యచౌదరి (కమ్మవారు) కిం గృతియిచ్చెను.

ఒద్దిచెట్టు (మెండాశింగి) — లా. Rhus odina అనియు, Odina pinnata అనియు, Asclepias gemenata అనియు పేర్లు.

సం. గృహద్రుమ, చక్షురవాహల (చక్షుర్వహన), మేషశృంగి, సర్వసాధారణముగ మెండాశింగి యని వాడెదరు. ఇది వైద్యోపయోగకరమగునది.

దీనిచెక్క రసము, లేక కషాయము, ఉబ్బురోగము, మధుమేహము, వమనములు, విషదోషములు, విదాహము, శీతజ్వరముల నడంచును. చెక్కను చూర్ణము (గుండ) చేసి నూనెం గల్పి పూసిన నన్ని వ్రణములు మానుననియు, ఒద్ది కాయలు చేదుగ నుండి విరేచనముజేసి, ఆకలిని వృద్ధపర్చి, కఫము, క్రిమి, కుష్టు, మేదోరోగము, మేహముల నడంచుననియుం జెప్పఁబడినది.

ఒపేరా (Opera) — గొప్ప వెలుతురు మూలమున Film బొమ్మలప్రదర్శనమున కనుబంధయుక్తముగ గ్రామొఫోనుపాటలం గల్పి కూర్చిన ప్రదర్శనము.

ఒపేరాచరిత్ర క్రీ. వె. ౧౫౯౭ లో ప్రారంభమైనను, ౧౬౩౭ లో వెనిస్‌నగరమున బహిరంగ

ముగ నొక ఒపేరా తెలుగుమనలకు వ్యాపకము గాంచలేదు. ఇటలీదేశస్థుండగు Ales Sandro Scarlatti అనునాయన దీనిరచయిత. ఆయన క్రీ. శ. ౧౬౬౦—౧౭౨౫ కాలమువాడు. ఆయన సర్పాటుమేరకు Recitativo secco అనియు, Recitativo stromento అనియు, ఇరు తెలుంగులుగా నుండెనట. పిదప నారంభమైన ఫ్రెంచిదేశపు ఒపేరా ఇటలీదేశపుగానమునే పాడినది. ఆంగ్లదేశమున ౧౬౭౩లో ప్రారంభమై అభివృద్ధినంది ఇప్పటిరూపమునంది భరతదేశమునకుం జేరియున్నది.

ఒమార్ ఖాయ్యామ్ కవి — ఈమహనీయుని ఒమార్ ఖాయ్యామ్ హాకీమనియు నందురు. పారశీకదేశస్థుఁడు. క్రీ. శ. ౧౦౫౦—౧౧౨౩ కాలమువాఁడు గొప్ప కవి ఖగోళశాస్త్రవేత్తయగు జ్యోతిష్కుఁడు గణితశాస్త్రవిశారదుడునై యుండెను. ఖొరాసానుదేశమున నిషాపూర్ నందు జన్మించినవాఁడు పెర్షియన్ కాలెండరును సంస్కరించి యుద్ధరించినవాఁడు అను పెక్కు జ్యోతిషపథకములం జేర్చిన విద్యానిధి అంకగణితమునను పెక్కు పథకములు కల్పించి వన్నెదెచ్చినవాఁడు ఒక ఆల్జిబ్రా గ్రంథమును జేసి పేరందెను. ఈకవికృతమైన రుబాయత్ అను గ్రంథము మిక్కిలి పేరందినది బహు రసవంతమైనది. ఈకావ్యము ముఖ్యప్రపంచభాష లన్నిటిలోనికి ననువదింపఁబడినది.

ఒరావోంజాతివారు — వీరు ఛోటానాగపూరు ప్రాంవిన్సునం దున్న కొండజాతి ప్రజలు

ఒరిస్సాదేశము (ఓఢ్రదేశము) — ఉత్కలదేశపు తొల్లింటి చరిత్రవేత్తలచే వివరింపఁబడినది. బంగాళాఖాతపు తీరమునంటి ఆంధ్రదేశమునకుత్తరమునన్నున్న దేశము. గంజాము మొదలు బంగాళముదనుక వ్యాపించియున్నది. వైశాల్య మించుమించు ౨౪,౦౦౦ మైళ్లుండునని అంచనావేయఁబడినది. మహారాష్ట్రులు దీని నాక్రమించియుండిరి. వారినుండి క్రీ. శ. ౧౮౦౩ లో బ్రిటిషువారికిం గలసిపోయినది. సముద్రతీరములు పల్లముగబురద గల్గియుండును. సముద్రపుపోటుపాటు లధికములు. లోనఁగల కొండలు చాల సారవంతములు. కొండలు అరణ్యమయములు, కౄరమృగ యుక్తములుగ నున్నవి. మహానది, బ్రాహ్మిణి, వైతరణీనదులీదేశముగుండా నడచి బంగాళాఖాతమునం జేరును. ఋషికుల్యానది ఆంధ్రదేశమువైపున కలదు. హుగ్లీ కటకముల నడుమ పంటకాల్వ నౌకల కుపయోగించుచున్నది. కొన్ని చిన్నచిన్ననదులు సస్యోపయుక్తము లైయున్నవి. కొండలప్రదేశము లనారోగ్యవంతములు, ధాన్యములు మొదలగు పంటలన్నియుంగలవు. ప్రజలు ఓఢ్రులు (ఉత్కలులు చూడుఁడు). కొండ ప్రదేశముల మన్యపుజాతులవారు వసించుచున్నారు. వారి భాష లనేకములు కలవు ఓఢ్రులు ఓఢ్రభాష మాటలాడుదురు. కొండల ప్రదేశములందు చిన్నచిన్న రక్షితసంస్థానము లనేకములు కలవు. వాటికి మహాలులందురు తీరమునం దుత్తరమున బాలేశ్వరంజిల్లా, దానిక్రింద కటకంజిల్లా, దానిక్రింద పూరీజిల్లాయుంగలవు. దానికిందక్షిణమున గంజాముజిల్లాయున్నది. (ఇది అచిరకాలముననే కొంత ఉత్కలదేశమునకును, కొంత ఆంధ్రదేశమునకుం జేర్పఁబడినది). మహాలుభాగములేగాక కొన్ని పెద్ద స్వదేశసంస్థానములును కలవు. దేశమున సగటున మూడింట రెండుభాగముల కన్న నధికముగనే స్వదేశసంస్థానముల రాజ్యములని యనుట అతిశయోక్తి కానేరదు.

కటకము ముఖ్యపట్టణము. ఇది మహానది యందలి ద్వీపమునందున్నది. ఇట మహానది

యందానకట్టయు, గొప్ప పంటకాల్వలు ప్రారంభ మగును. బట్ట, కలపవర్తకము విశేషముగ జరుగుచుండు తావు. దీని రేవు ఛండీబాలేశ్వరము (ఛాందబ్బాలీ). ఇది మహానది ముఖద్వారముకడ నున్నది. దీనిని ఫాల్సుపాయింటనియు నందురు కటకమనిన దేశమధ్యమని యర్థమట. తరువాతఁ జెప్పఁదగినది పూరీపట్టణము. దీనిని జగన్నాథక్షేత్రమందురు (చూడుఁడు). బాలేశ్వరము వర్తకస్థానము, రేవునై యున్నది. వైతరణీనదీతీరమందున్న జాజిపూర్ (యాజపురము) పుణ్యక్షేత్రముగ నున్నతావు. ఇట యజ్ఞవరాహ దేవస్థానము (యజ్ఞములతావు), విరజాదేవిదేవస్థానము (పార్వతీక్షేత్రము), నాభిగయ, సప్తమాతృకా దేవస్థానము మొదలగునవి కలవు. శ్రీజగన్నాథము (పూరీ) సుప్రసిద్ధ విష్ణుదేవస్థానము. ఇది రేవు పట్టణము ఇచటికిం గతిపయ దూరమున నున్న భువనేశ్వరము సుప్రసిద్ధ శివక్షేత్రము. పూరీ కిరువదిమైళ్ల దూరమున కొనార్కమను నొకగొప్ప సూర్యక్షేత్రముండెను. అది యిప్పుడు భగ్నమై జగన్నాథదేవాలయము ఆవరణమందొకచో నుంచఁబడి యున్నది. పూరీపట్టణము పురుషోత్తమక్షేత్రమనంబరగుట నాపేరు ఆంగ్లోచ్చారణమునకు • పూరీ యనంబరగుచున్నది. ౧౯౩౬ సంవత్సరము ఏప్రిలుమాసములో ఒరిస్సాదేశ మొకప్రత్యేకరాష్ట్రముగ నేర్పరుపంబడి, ఒకగవర్నరుపాలనక్రింద నుండెను. గంజాము జిల్లా మన్యప్రాంతములు, పర్లాకిమిడి మున్నగునవి కొన్నియాంధ్రదేశమునకుఁ జెందినవే యైనను ఒరిస్సాలో నీసందర్భమునఁజేరిపోయినవి.

ఒర్ఛానంస్థానము — సెంట్రలిండియా ఏజన్సి రాజ్యములలో నొక చిన్న రాజ్యము. ప్రభువు బుందేలా క్షత్రియ కులోత్తంసుఁడు. ఈయనను బుందేల క్షత్రియులకుఁ గులపెద్దయు, మాన్యుఁడునని దెల్పుచున్నారు. సెంట్రలిండియా ఏజన్సి చూడుఁడు.

ఒనేబా క్షత్రియులు — శిశోదియా క్షత్రియులు చూడుఁడు.

ఓ అక్షరమునకుం జెందిన క్రైస్తవ నామములు —

Oates - నవీన పదము.

Obadiah - హిబ్రూ పదము, Servant of God అని యర్థము.

Obed - హిబ్రూ పదము, అర్చన యొనర్చువాఁడని యర్థము.

Octavius, Octavus, Octave - లాటిన్పదము, ఎన్మిదవ వాఁడుగ జన్మించిన వాఁడని యర్థము. దీని ముద్దు పేర్లు Tave, Tavy. రోమకపురి నేలిన ప్రసిద్ధ స్రామాటునకు Octavian Augustus అని పేరు

Odo - ట్యూటానిక్కు పదము, Rich అని యర్థము.

Offa - ట్యూటానిక్కుపదము, Wild boar అని యర్థము.

Offley - నవీన పదము.

Ogilvie - ఉచ్చారణ, O'gle-vy అని. నవీన స్కాచిపదము.

Olaf, Olave, Ole - ట్యూటోనిక్కు పదము, పూర్వపు పదార్థమని యర్థము.

Oliver - లాటిన్పదము.

Opie - నవీన పదము.

Orlando - ట్యూటోనిక్కు పదము, Fame of the land అని యర్థము. See Roland.

Ormerod, Orme - నవీన పదము.

Orm - ట్యూటోనిక్కు పదము, నాగము అని యర్థము.

Osbert - ట్యూటోనిక్కు పదము, Divinely Bright అని యర్థము.

Osborn, Osborne - ట్యూటోనిక్కు పదము, Divine bear అని యర్థము.

Oscar - కెల్టిక్కు పదము, Bounding warrior అని యర్థము.

Osmond, Osmund - ట్యూటోనిక్కు పదము, Divine Protector అని యర్థము

Oswald, Oswold - ట్యూటోనిక్కు పదము, Divine power అని యర్థము St. Oswald ఋషిపేరు ఈపేరిటి బాహాలుకూడ నుండెను.

Othello - ట్యూటోనిక్కు పదము, Rich అని యర్థము.

Other - ట్యూటోనిక్కు పదము, Happy warior అని యర్థము.

Otto, Otho - ట్యూటోనిక్కు పదము, Same as Othello ఒక జర్మను రాజు పేరు. Rich అని యర్థము.

Otway - నవీన పదము.

Owen - కెల్టిక్కు పదము, Young warrior అని యర్థము. వేల్సుదేశమున వాడుక యందున్న పేరు.

ఓంకార మాంధాత క్షేత్రము — గ్రేటిండియన్ పెనిన్సులా రెయిల్వే ఖాండ్వాస్టేషను మీఁదుగా చిన్నలైనులో మూర్టక్కాస్టేషనునుండి పదిమైళ్లదూరమున నర్మదానదియందలి ద్వీపము నందలి శివక్షేత్రము. సర్వదా దేవళమున వినఁబడుచుండు ఓంకారనాదమునుండి పేరందినది. గొప్ప శివక్షేత్రము వింధ్యపర్వతప్రాంతము. దీనికెదురుగ నది కవ్వలనుండు పర్వతమునఁగొంత యెత్తున అమరేశ్వర మనఁబడు దేవస్థానము కలదు. అమరేశ్వరము మహాలయక్షేత్రమని కూర్మపురాణము ౨ 3 యందు పేర్కొనఁబడినది.

ఓంకారము (ప్రణవము) —

ఓంకారమునకుఁ బ్రణవమనియు, తారాయనియు, తారకమనియు నామకనామములుకలవు ఓంకారము పంచ భూతములను రక్షించునది దని చెప్పఁబడినది. అమరకోశమునందు "ప్రకృష్టోనవః ప్రణవః" అనగా నమస్కరింపఁబడఁ దగినది గాన ప్రణవమనఁబడునని చెప్పఁబడినది. "తరంత్యనేనేతితారః" దీనిచేతఁ దరింతురు గాన, తారయనియు గూడ నందేకలదు. "ఓమితిజగ దఖిలాశ్యాత" ని చెప్పఁబడియుంటను, సూతసంహిత యజ్ఞవైభవ ఖాడమున "ఓంకారశబ్దస్సర్వార్థవాచకః" అని చెప్పఁబడియుంటను, సర్వజగత్తును ప్రణవమగు ఓంకారము వివరించునని చెప్పవలయును కావుననే సర్వజగత్తును పరమేశ్వర నిజపదార్థ మగుట అద్వైత మతసిద్ధాంతమున 'ఓమిత్యేకాక్షరం బ్రహ్మ' అని ప్రణవమును పరమేశ్వరునిగఁ జెప్పియున్నారు. మాండూక్యోపనిషత్తు ప్రారంభము ననే ఓంకార వివరణముకలదు. ఓంకారమునందలి భాగములు- అ. ఉ. మ్. అనియు, అందు అ+ఉ= ఓ. యనియు, దానికి మ్ చేర్చ 'ఓమ్' లేక 'ఓం' అగు ననియుఁ జెప్పఁబడియున్నది. ఈ మూఁడువర్ణములకు విశేషార్థము లనేకములు చెప్పఁబడినవి. పరమేశ్వరుని యాజ్ఞ మేరకుఁ

గుహాంతస్వామి ప్రణవార్థమును వివరించి 'గురుస్వామి' యని పేరందెనని స్కాందమునందుఁ జెప్పఁబడినది. హిందువుల వేదమంత్రముల నుచ్చరించుటకు తొలుత బ్రణవముతోఁ నారంభించెదరు. ఇంతియే గాక వేదము బాటించు నద్వైతులును, శైవులును, వేదమును సరకు గొనని వీరశైవులనఁబడుచున్న లింగాయతులును, అనైదికులనఁబడుచు ప్రత్యేక (త్రిపిటక) వేదము బాటించు బౌద్ధులును గూడ తాముజపించు, పవిత్ర వేదమంత్రములందాదిని ప్రణవముంచి, మఱి యామంత్రజప మొనర్చుచున్నారు. ఇట్టి ప్రణవలక్షణములనే గల పవిత్రోచ్చారణ పదము పాశ్చాత్యులందు గ్రీక్కులలో లాగోస్ (Logos) అనునది యుండెను. దానింగూర్చి ఇక్కాలమున వివరించుట నిరర్థకము.

ఓకోలాజీ (Occology) — ఎకోలజీ చూడుఁడు

ఓక్సాలిక్ ఏసిడ్ (Oxalic Acid) - దీనికి సంజ్ఞ $H_2C_2O_4$ అనియు, దీనికి Solid organic అని వాడుక గలదనియు, మెత్తనికఱ్ఱల రంపపుపొట్టునుంచి చేయుదురనియు, రంగులందుపయోగించుననియుఁ దెలియుచున్నది.

ఓగ్హాము వ్రాఁత విధానము — (Ogam Writing) బ్రిటీషుదీవులందు రోమను లాక్రమించినదాదిగ పదియవ శతాబ్దకాలము వఱకు ఓగ్హామువ్రాఁతప్రచారమునందియుండెనట. ఇవి ఇఱువదియొక్క ధ్వనులు. ఇట్టి వ్రాఁతలు మూఁడువందల వఱకు దొరకినవని చెప్పఁబడినది. ఏనింబజమువువిధానము Ballymote అనంబడిన వ్రాఁతప్రతియందు వివరింపఁబడియుండి దొరకినదట. అది పదునాలవ శతాబ్దపు ప్రతి యని తలంచుచున్నారు.

ఓగిరాల జగన్నాథకవి — ఆంధ్ర కవులలో. నాధునికులందుఁ బరిగణింపఁబడిన వాఁడు. ఆరువేల నియోగిబ్రాహ్మణుఁడు. ఆపస్తంబసూత్ర భారద్వాజసగోత్రజుఁడు. నివాసము ఏనాముదరినున్న నీలపల్లి. తండ్రి వేంకటరాజు. రచించినది సుమనోమనోరంజనము ప్రబంధము.

ఓగిరాల రంగనాథకవి — ఆంధ్ర కవులలో నాధునికులందుఁ బరిగణింపఁబడిన వాఁడు. రచించినది ద్విరేఫదర్పణము వ్యాకరణ గ్రంథము. ఈతఁడు పిడిప్రోలు లక్ష్మణకవికిని, శిష్టు కృష్ణమూర్తి శాస్త్రికవికిని సమకాలికుఁడని చెప్పఁబడినది.

ఓఘ (ప్రవాహ) చతుష్టయము- బౌద్ధమతధర్మమున ౧. కామము, ౨. భవము, ౩. దృష్టి, ౪. అవిద్య. ఈనాల్గును ఆగిపోవు వఱకు నెడతెఱపిలేక ధారవలెనే ప్రవహించునవి యని, ఓఘము (ప్రవాహము) లనియెదరు.

ఓఘవతీనది — మార్కండేయ నదికీపేరుకలదు. పంజాబు గెజిటీర్ పుట ౫౯ యందు (అంబాలాజిల్లా ౧౮౮౪ సం.) ఓఘవతీనది అపగ కాదని చెప్పఁబడినది. ఓఘవతీతీరమున పృథ్వీశ్రితు ధాక ఉండెను దీనిని పిహోఅ యనుచున్నారు. దీనిని మార్కండేయ సరస్వతీసంగమమున నున్న పురముగ పోల్చియున్నారు. ప్రశంస వామన పురాణము ౫౮ యందు కలదు. మహాభారత శల్యపర్వము ౩౮ యందుఁ జెప్పఁబడిన ఓఘవతి వేఱనితోఁచెడిని. ఆర్కియాలాజికల్ సర్వేరిపోర్టు ౧౪ వాల్యుం ౮౮ పుటయందుఁ చెప్పఁబడినదిది కానేరదు.

ఓజోకెరైట్ (Ozokerite) - ఇది ఘనీభవించిన (గట్టిపడిన) Hydro-carbon అనియు, ఇది ఖనిజసంబంధమనియు చెప్పంబడినది. తేనె మైనమువలె నుండునది. పెట్రోలియము

ఉష్ణ తావుల భూమియం దేర్పడి దొరకును. శాస్త్రజ్ఞులు చేయుటయం దుపయోగించుచున్నారు

ఓజోన్ గాలి - దీని సంజ్ఞ "O_3" అని చెప్పబడినది. ఇది ఆక్సిజెన్ యొక్క పరిణామ రూపము. దీనిని రసాయన శాస్త్రమున "This is a form of oxygen containing three atoms in the molecule against two atoms in the molecule of ordinary Oxygen" అని వివరింపఁ బడినది ఓజోనులు పెక్కు గలవు. ఓజోను ఆక్సిజను యొక్క రూపాంతరము. వజ్రము కార్బనుయొక్క రూపాంతర మగునట్లు కొన్ని కారణములచే ఆక్సిజెను ఓజోనై సరిగి నెలుగింపబడినది

ఓజోను ఉక్కివలెను, క్లోరిను వలెను వాసన గల్గి యుండును దీనిం గాచిన ఆక్సిజెనుగ మారును. ఓజోను, నూనెలను, మైనములను, దంతమును పరిశుభ్రపర్చుట కుపయోగింపబడు చున్నది మఱియు దీనిని దాహోదకము గూడ పరిశుభ్రపర్చ నుపయోగింతురట.

కాని డాక్టరు బెంజామిన్ మూరు పండితుఁడు సముద్రతీరపు గాలియందలి ఓజోను వేఱుపదార్థమనియు, అది Nitrogen Peroxide అను పదార్థము గాని ఆక్సిజెన్ కాదనియుం దెల్పి వాదించు చున్నాఁడు. ఈయన National Institute for Medical Research సంస్థకుం జెందిన పరిశోధకుఁడు.

ఓట్సు ధాన్యపువ్యవసాయము — భరతదేశమునకు క్రొత్తగా పాశ్చాత్యదేశములనుండి రప్పింపఁబడిన క్రొత్తపంట. తొలుదొలుత సైన్య స్థానములప్రాంతభూములందు పైరుచేయఁబడుట ప్రారంభమై, క్రమక్రమముగ నితరప్రాంతములకు వ్యాపించినది. ఇది విస్తారము వేడిలేని సమశీతోష్ణప్రదేశము లందుఁ బైరుచేయఁదగినదిగఁ జెప్పఁబడినను, ఈదేశపరిస్థితులకు సరిపడి, ఇతర తావులందునుగూడ పైరగుచున్నది. మీరటుజిల్లా, ఢిల్లీజిల్లా, హిస్సారుజిల్లా, పూనాజిల్లా, అహమ్మద్నగరుజిల్లా, అహమ్మదాబాదుజిల్లా, సతారా జిల్లాలం దీపైరు గాననగును. హిమవన్నగసీమలం దీపంట విస్తారముగఁ గలదు. ప్రశస్తమైన ఓటుధాన్య మచటనే గాననయ్యెడిని.

ఇది సర్వవిధముల యవలంబోలిన పంట. ఇట్టిభూములే దీనికిని సరిపోవుచున్నవి. మరమ్మతులు నట్టివియె (యవధాన్యపువ్యవసాయము చూడుఁడు). యకరమునకు ౧౦౦ పౌనుల విత్తనములుజల్లుదురు మూడు లేకనాల్గు నెలలలో పండి కోతకు వచ్చును. కోత నాలస్యముచేసిన గింజలు నేల రాలిపోవును ఆలస్యముచేసిన నాగడ్డికూడ పసువులకు రుచికరము గాదందురు. యకరమునకు ౧,౮౦౦ మొదలు ౨,౨౦౦ పౌనుల ధాన్యము పండును.

ఓటుధాన్యము గుఱ్ఱములకు దాణా వేయుదురు. పిండి రొట్టెలు జేతురు. గడ్డి గుఱ్ఱములకు బలకరము. వేడిదేశమునపొలములకు నీరుకట్టి పెంచుచున్నారు. నీరసపడి చెడిపోయిన పసువులకు పచ్చిఓటుగడ్డి మేపుటవలన సత్వరముగ నారోగ్యవంతములగుటయేగాక బలియఁజేయును.

ఓటోమాన్ తురుష్కులు(Ottoman Turks) — వీరు సెల్జూక్ తెగకుం జెందిన తురుష్కులు. క్రీ. శ. ౧౩౦౦ ప్రాంతముల వీరికి ప్రధానాయకుఁడుగా నుండిన ఉత్మాను (లేక ఉస్మాను) అనువానినుండి వీరి కీపేరయ్యెను. ఐరోపాప్రభుత్వములవారు వీరిని ఇట్లు వ్యవహార సంబాధముల వాడుచుండిరి. (పోర్టీ చూడుఁడు).

ఓడలు — నీటియందుఁ దేలుచు బయనములుచేయునవి ఓడలనియు, దీని రాక పోక ప్రయాణమునకు 'సబురు' అనియు వాడుదురు. తొలుత వెదురు

తెప్పలుగా కట్టినవాటితోఁ బ్రారంభమయి, పిదప కఱ్ఱదుంగలు చేర్చి కొంతయాకారముఁగుదిర్చి చేసిన నావలుగనై రానురా నభివృద్ధిం జెంది తెర చాపలు ఏర్పడి పెద్ద పడవలై, నేఁటికి పెద్దపెద్ద పొగయోడలుగ నావిరిబలముచే నడచుచు ననేక రూపములు గలవిగఁ దనరుచున్నవి.

ఇంచుక పెద్దదియగు పడవ

ఇంకు యుద్ధమున కనుకూలించునట్టుల ఆయుధములం ధరించినవి వేర్వేఱు తెఱఁగుల నిర్మింపఁబడినవి కలవు. ఈనావికా నిర్మాణవిద్య ఇంగ్లాండు, జర్మనీ, ఫ్రాన్సు, జపాను దేశములందు చక్కఁగ నభివృద్ధి నందియున్నది. అమెరికా దేశమున నిటీవల బాగుగ వ్యాపించి అభివృద్ధిగ నున్నదని చెప్పవలయును.

ప్యాసింజరు స్టీమరు

పొగ యోడలు ఏర్పడుట కిక్కాలమున మహాసముద్రములేగాక జలసంధులు లోతుచేయఁబడియు, కాలువలు త్రవ్వఁబడియు, దారుల పొడవునను మార్గములంజూపు దీపస్తంభము లమర్పఁబడియు, ఓడలునిలచి సరకులెక్కించుకొనుట, దింపుటల కొఱకు రేవులందు హార్బరులు (నిలచుస్థానములు) ఏర్పరుపఁబడి నిర్మింపఁబడినవి కలవు.

ఇక్కాలపు పెద్ద లైనరు (స్టీమరు).

ఇక్కాలమున పొగ యోడలు నీటియావిరి యంత్రపు బలముచే నడపఁబడును. కొన్ని చిన్న నావలు మోటారు యంత్రబలముచే నడపఁబడుచు నతిత్వరితముగ పరువిడును. పడవలు తెరచాపలగాలిచే నడచును. తెడ్డులతోఁ గొన్నిటిని నడపింతురు.

ఓడలు బరువుమోయు లెక్క — ప్రతిఓడను ఇన్నిటన్నుల బరువు మోయగల్గినది యని లెక్క చెప్పుచుందురు. అట్లు లెక్కించుటకు విధానమిది. ఓడలోపలిభాగపు పొడవు, వెడలుపు, ఎత్తులు కొలచి ఒకటితోనొకటి గుణించి ఘనపరిమాణపు అడుగులలెక్కను (Cubic feet) కుదిర్చి నూరుఅడుగుల స్థలమందొక టన్ను బరువుండనగునని గణింతురు. ఇది గ్రాస్‌టన్నేజి (Gross tonnage)

వర్తకపుటోడలంగు నికరముగ (Net tonnage) లెక్కింపఁబడును. ఆలెక్కనే అవి రిజిష్టరు చేయబడును యాత్రములందు గదులు, నౌకర్ల గదులు మొదలుగునవి డబ్బుగడించునవిగావు గాన, వానిని మినహాయించి శేషించిన స్థలమునే కొలచి పైప్రకారము టన్నేజి పరిగణింతురు.

యుద్ధనావలంగు సొమ్ముగడించు తావే యుండదు, కాన, ఆయోడ నడచుతరి నెంతనీటిం ద్రోసికొనిపోవునో దానింబట్టి లెక్కింతురు. కాన టన్నేజి లెక్క వర్తకుల యోడలకు, యుద్ధ నావలకు నేసంబంధము లేనిదిగానుండును.

ఎటులున్నను నావలు ప్రయాణములొనర్పు తరి దారిపొడుగునఁ జెల్లించుచుండవలసిన డాక్ డ్యూస్ (Dock dues), పైలటేజి (Pilotage), టోయేజి (Towage), సేల్వేజి (Salvage), దీపస్తంభములు (Light houses), ఇన్సూరెన్సులు (Insurances) మొదలగునవన్నియు టన్నేజి లెక్కపైనే చెల్లింపఁబడవలయును.

ఓఢ్రదేశము — ఉత్కలదేశము. ఓఢ్ర శబ్దము ఉఢ్రశబ్దమునుండి కల్గినది. (ఒరిస్సా దేశము చూడుఁడు).

ఓతప్రోతన్యాయము – బట్ట నేయుతరి పడుగునకు ఓతయనియు, పేకకు ప్రోతయనియు నర్థము. పడుగుపేక నేకీభవించి బట్టయగునని భావము.

ఓనమ్ పండుగ — ఇది కేరళదేశమున జాతీయపండుగగఁ జెప్పఁబడుచున్నది. ప్రతి సంవత్సరము సెప్టెంబరు మొదటివారమున వచ్చుచుండును. ఈదినము కేరళదేశమున వ్యాపించియున్న శకసంవత్సరమున మొదటి నెలయగు చింగోమమాసపు మొదటిదినమట. దీనిని తిరుఓనమ్ దినముచుటయుఁ గలదు. దీనిప్రాముఖ్యత యాదేశమున నధికము

నైఋతిదిగ్వర్షములు కురిసి భూమి చల్లఁబడి పొలములు పంటలకాయత్తమగుచు, సస్యములతో నిండి, వృక్షములు పుష్పఫలభరితములై యంతటను సంతసము, ప్రమోదము వ్యాపించియుండుకాలమున నాదేశపు సంవత్సరాదియగు తిరుఓనము దినమున సత్పరిపాలనకు పేరొందిన బలిచక్రవర్తియు, కేరళభూమిని సృష్టించిన పరశురాముఁడును ఈదేశము నేఁటటదర్శించి నాల్గుదినము లిటనుండుచుందురట. కావన నీ నాల్గుదినము లోనముపండుగ లాచరింతురట అందు మొదటిరోజునకే తిరుఓనమని పేరు. (పరశురాముఁడు మూలుఁడు).

ఇంక నీ తిరుఓనమునసే మళయాళదేశ శకమారంభమాయెనట. పెరుమాళ్లలోఁ గడపటి వా డితిరుఓనమునసే యదృశ్యుండాయెనట. కోలాధిశనృపతు లీదినమునసే స్వాతంత్ర్యము బడసి రట. ఈ దేశపు నాయరు లీపవిత్రదినమునసే కంగాలములుగ నేర్పడి వీరులై యుద్ధరంగమున నాతితేఁ జయముగాంచిరట.

మళయాళదేశమున నాయరుకుటుంబములం దీపండుగ చాల ముఖ్యమని తోఁచెడిని. పది దినముల ముందునుండి ప్రయత్నములు గానవచ్చుచుండు, ఇండ్లు బాగుచేసుకొనుట, అలంకరించుట, ఉయ్యాలలువైచుట కేర్పాట్లు మొదలిడుదురు తిరుఓనము దినమున నుదయముననే యభ్యంగనములకుంబిదప నాయత్తపడి భోజనములందు అనఁటిపండ్లను బెల్లమునందుడికించి చేసిన భక్ష్యముల నారగించినతోడనే యజమానులు తమకుటుంబమువారలకేగాక నౌకరులకు, ఆశ్రితులకుఁ గ్రొత్తబట్టలనిచ్చి గౌరవింతురు. రైతులు భూమియజమానులకుం గూరగాయలు, పండ్లు సర్పింప వారలకు నూతన వస్త్రములనిచ్చి యాదరింతురు పిదప బాలురు ముగ్గురుఁ జేయుంబడిన విల్లంబులంబూని యుద్ధము లొనర్చుచున్నటుల నాటలనాడ మొదలిడుదురు పెద్దవారు పేకాటలు, చతురంగము, బలాభ్యాసాలు కాలితో తన్ను బంతులాటలతో కాలము వినోదముగ జరపెదరు. స్త్రీలు మనోహరముగ పాటలం బాడుచు నుయ్యేల లూగెదరు. కొంద అలంకరింపఁబడిన నావలపై నెక్కి పాటలంబాడుచు సలిలవిహారక్రీడలం బ్రొద్దుపుచ్చెదరు. ఇంకా గొందఱు నేర్పరులు నావల పందెములను నీటఁ జరుపుదురు.

పెక్కండ్రు వినోదనాట్యము లొనర్చుటయుం గలదు. ఆ నాట్యముల కాదేశమున "తిరువతిరకాలి" యనిపేరు. దీనికిం బాటలయనునయముండెడిని. ఇటుల నాల్గు దినములు గడచెడిని.

ఓపని వారికి వద్దనినవారే బంధువులు - (ఓపనివారనిన గర్భిణీ స్త్రీలని యర్థము.) ఆంధ్రలోకోక్తి.

ఓపనివారు కోరని వస్తువులూ ఓర్వనివారు అననిమాటలూ ఉండవు (ఓపనివారనిన గర్భిణీ స్త్రీలు, ఓర్వనివారనిన సహింపు లేనివారని భావము). ఆంధ్రలోకోక్తి.

ఓపల్ రత్నము - దీనికి రసాయనశాస్త్రమున Hydrous Dioxide of Silican అని పేరిడఁ బడినది. ఇది Non- Crystalline (Amorphous) జాతులలో నొకటి. అనఁగా స్వచ్ఛతంగల్గిన రత్నముకాదు. ఇందనేక రంగులు కలవు. సూర్యకిరణములు దీనిపైఁ బ్రసరింపఁ జేసిన వింత వింత తళుకులతో నారంగులు కనపడుచును. తొల్లింటి కాలమున నైరోపాదేశముల వారీ ఓపల్ నిరుష్టమైన దానిని ధరించువారికి శ్రేయములు కల్గుచుండునని తలంచు చుండెడి వారు.

మంచివి జకోస్లోవేకియా దేశమునను, దక్షిణ అమెరికా, న్యూసౌత్ వేల్సు, యునైటెడ్ స్టేట్సు లందు దొరకుచున్నవి. మెక్సికో దేశమున ఎఱ్ఱని ఓపల్సును, ఎఱుపుపై పసుపుపచ్చ ఆకుపచ్చ ధాతువులు గల ఓపల్సును దొరకు చున్నవి. మఱియు నరుసుగ తెల్లఓపల్సుకూడ దొరకునట.

ఓపియన్ – ఉపనివేశదేశము చూడుఁడు

ఓపెన్ (Open) — వాణిజ్యసంబాధ పరిభాషాపదము. సర్వసాధారణముగా బహిరంగపు అని యర్థము.

Open- అందఱికి సావకాశముగల యని యర్థము. తీసికొనివచ్చిన వానికి సొమ్మిచ్చునటుల "Payable to bearer on presentation" వ్రాయఁబడిన Uncrossed chequeనకు Open cheque అనియెదరు. పూచీఆస్తిగాని, హామీ ఆస్తిగాని లేకుండా ఒక Banker యిచ్చెడి credit నకు Open credit అని పేరు. ఒకనికి అట్లే Letter of credit యీయబడినను అదే పేరంబరగెడిని. ఒక మెరైను ఇన్సూరెన్సుపోలిసీ యందు ఆస్తి యంతయు స్పష్టపడకమునుపు మొత్తము వ్రాయబడకుండ యిచ్చిన పోలిసీకి Open policy అనెదరు. అట్టి పోలిసీసందర్భమున Under writer సంతకముక్రింద యీయబడిన slips of papers నకు Open slips అని పేరు.

ఓపెన్ ఫౌండేషన్ (Open foundation) — పునాది చూడుఁడు

ఓప్పెన్‌పట్టణము — బూడాపురము. హంగేరీ చూడుఁడు.

ఓబీ ఓబీ నీవు దంచుచుండు, నేను ప్రక్క తెగురవేయుచుండుదునని పల్కినదట — ఆంధ్రలోకోక్తి.

ఓబ్లేటు స్ఫిరాయిడ్ (Oblate Spheroid)— గుండ్రముగ బంతివలెనుండిన వస్తువుయొక్క రెండుకొనలు అణుమాత్రము కొంచెముగ చదునుచేయఁబడి యుండినచో దానిని Oblate Spheroid అనెదరు. (Flattened sphere) భూమి గుండ్రముగ నుండియు ఉత్తర దక్షిణధృవములుకడ కొంచెము చదునుగ నుండు నట్లు గ్రహింపఁబడుచుంట భూమిని Oblate spheroid అనుచున్నారు.

ఓమపుచెట్టు — వామపుచెట్టు చూడుఁడు.

ఓమాన్ భాగము — అరేబియా చూడుఁడు.

ఓమ్నియుమ్ స్టాకు (Omnium Stock) — వాణిజ్య పరిభాషయందు ఇతర వాటాలతో లేక ఇతరవాటాలలోనికిఁగలసిపోవు భాగములుగ విభజింపఁదగిన వీలుగల వాటాలు.

ఓమ్యూతవరశాఖ క్షత్రియులు— ప్రమారశాఖ క్షత్రియులు చూడుఁడు.

ఓరియంటలిజమ్ (Orientalism)- ప్రాచ్య దేశములయొక్క మత, సాంఘిక, రాజకీయ, వాఙ్మయముల సిద్ధాంతములకు సంబంధించి

నది. ప్రాచ్యదేశముల విజ్ఞానమునకే Orientalism అనునది చెల్లును.

ఓరుగంటి సోమశేఖరకవి - ఆంధ్ర కవులలో నాధునికులందు పరిగణింపఁబడినవాఁడు. బ్రాహ్మణుఁడు, కౌండిన్యసగోత్రము, గొప్పకవి. ద్రావిడి, కాపురము విశాఖపట్టణ మండలమున వీరవిల్లి తాలూకాలోని పెదనందిపిల్లి అగ్రహారము

రచించినది రామ కృష్ణార్జున రూపనారాయణీయము ఇది రాఘవ యాదవ పాండవ్యాఖ్యములనే గాక, దేవిపరమగు నర్థములం గూడ స్ఫురింపఁజేయుచు రంజకమై యున్నది. దీనిని శ్రీ పూసపాటి నారాయణ రాజుగారికి గృతి నిచ్చెను నరసభూపాలరాజీయమను వేఱొక గ్రంథము శ్రీపూసపాటి నారాయణరాజుగారి సుతులగు నరసభూపాల రాజుగారికిం గూడ కృతి నొసంగెను

ఓరుగల్లు – ఏకశిలానగరము చూడుఁడు. తెలింగానాదేశము చూడుఁడు.

ఓరోగ్రాఫీ (Orography) — పర్వతముల నిర్మాణములను పరిస్థితులను గూర్చిన పరిశోధనము

ఓర్లోఫ్ వజ్రము — దీనిచరిత్ర సరిగా తెలియరాదు దేశమునందలి వాడుక. ఇది శ్రీరంగమునందు నేత్రస్థానమునందో లేక నగలయందో అమర్పఁబడియుండెననియు, ఫ్రెంచి యుద్ధముల గడబిడలలో నొక ఫ్రెంచిసైనికుఁడీదేవాలయమున రక్షకుఁడుగానుండుచో వానిహస్తగతమై వానిచే నొక కెప్టెనుకు ముప్పదివేలకు విక్రయింపఁబడెననియు, అత్తరినది ౧౯౦౦ రతుల బరువుండెననియు వాడుకగలదు. ఆకెప్టెను దాని నొక లండనునగరపు రత్నాలబేరగానికి లక్షాఎనుబదివేల రూప్యముల విలువకు విక్రయించెనట. పిదప నీరత్నము మఱికొన్ని మార్పులకు లోనై ఎట్టకేలకు రష్యాచక్రవర్తిగారి సన్మానపాత్రుఁడైన ఓర్లాఫ్ రాజకుమారునకు విక్రీతమై ఆయనచే కేథరైన్ చక్రవర్తినిగారి కర్పింపఁబడి రష్యా రోయల్ స్కెప్ట్రియం దమర్పంజేయఁబడి నానాఁటికి సోవియట్రష్యావారి వశమైయున్నదట.

ఓర్ఖాన్ ఇన్స్క్రిప్షనులు (Orkhon Inscriptions)-ఇవి మంగోలియా దేశమునకు వాయవ్యదిశగా ఓర్ఖాన్ లోవయందు బైకాల్సరస్సునకు దక్షిణముగ నున్నవి. క్రీ. వె. ౧౮౯౦ లో కన్గొనంబడినవి ఈ లోవయందిట్టి వ్రాతలు పెక్కు శిలలపై గానవగును. అందు ప్రధానశిల నాల్గుపలకలు గల్గినది ఈఇన్స్క్రిప్షనులు క్రీ వె 233 నాఁటివని తలంపఁబడు చున్నవి. ఇవి చీనాజాతుల యొక్కయు, టర్కీజాతుల యొక్కయు Tribal records అని తలంపఁబడుచున్నవి. Aramaic alphabet అక్షరములని కొందఱనెదరు ౮౦౦ గి కాలము నాఁటిది ఇటీవలి Inscription అనియు, అవి ఉన్నియుంగలసిరాసిన Turkic and Viguric జాతులప్రజలు అనాగరికులయ్యు గుఱ్ఱపుకాతులనియు, వారికి స్థిరనివాసములు లేకున్నను కొన్నివిద్యల నెఱింగినవారనియు తలంపఁబడుచున్నది. ఇవి Finno- Vgrian సంబంధము గలవిగ తలంపఁబడుచున్నవి. వీటికి స్కాండినేవియాకు సంబంధము లేదందురు.

ఓర్చితే ఓరుగల్లు (వరంగల్లు) పట్టణమవుతుంది అన్నట్లు — ఆంధ్ర లోకోక్తి.

ఓర్చినపనరమునకుఁ దేటనీరు — ఆంధ్రలోకోక్తి.

ఓర్బిట్ (Orbit) — లాటిన్ భాషయందు Orbit అనిన circle లేక, తిరుగుమార్గ మని యర్థము.

భూమి సూర్యునిజుట్టు తిరుగు మార్గము. కొంచెము పొడవగు గోళాకారము (Oval) గ నుండుంగాన Ellipse అనఁబడుచున్నది. ఆచుట్టి వచ్చు మార్గమునకు Orbit అనుచున్నాము. (గ్రహణములు చూడుఁడు)

ఓర్మసుద్వీపము — ఆసియాలోని పారశీక దేశమునకుం జెందినది. తొల్లింటపోర్చు గీసువారి వర్తకస్థానముగ నుండినది. గొంబ్రూను (బాదరబ్బాసు) పురముకడ నున్నది.

ఓలాజాతి — రూమేనియనులకు హంగేరీయుండు పేరు. హంగేరీదేశము చూడుఁడు.

ఓలి తక్కువయుని గ్రుడ్డిపిల్లను వెండ్లాడితే నెలకు రెండాముములు కుండలు పగులగొట్ట నారంభించిన దట — (ఓలి=కన్యాశుల్కము, ఆముము=కుండల ఆముము, వాటకుండలని భావము) ఆంధ్రలోకోక్తి.

ఓలింపియా (Olympia) — గ్రీసు దేశమున పెలోపొన్నెస్ (Peloponnese) అను తావునగల ఒక పాటిమైదానమున కీపేరు గలదు. పూర్వ మిటనే Olympic Games ఆటలు జరుగుచుండినవి.

తొల్లికాలమున నిట Zens అను దైవారాధనగ ఇచట నాలుగేండ్ల కొకసారి యైదేసి దినములు సాములు, కుస్తీలు మొదలగు బలప్రదర్శనవినోదములు సల్పుచుండెడివారు. కాన నాకాలమునుండి నాలుగేండ్లకాలమును Olympiad అనుచుండుట వాడుకయయ్యెనట. క్రీ.పూ. ౭౭౬ సంవత్సరమున గొప్ప యాటలు జరిగెననియు, అంతకుపూర్వము చిరకాలమునుండి యీ యాటలు జరగు యాచార ముండెననియుఁ జెప్పఁబడినది.

ఈ ఆటలమధ్యమున జెయుస్ దేవత నుండు స్థాన ముండెడిది. ఆటలస్థానమునకు వెలుపల ౭౧౦ × ౧౩౦ అడుగుల ప్రదేశమున కావరణ మేర్పరిచి కుస్తీలకుగాను ఉంచువారు. దేవత నుండు పవిత్రస్థలికి ఆల్టిస్ అని పేరు వాడుక యుండెను. కుస్తీలయావరణమునకు Palacstra అని పేరుండెను.

క్రీ. వె ౩౯౪ సంవత్సరమున ఆటలు నిల్పివేయఁబడినవట. కాని తిరుగ ౧౮౯౬ సంవత్సరమున తిరుగ ప్రారంభమైనవిగాని, ఆతావునగాక, క్రీ. వె. ౧౮౯౬ లో అథెన్సు నగరమునను, ౧౯౦౦ సంవత్సరమున పారిస్ నగరమునను, ౧౯౦౪ లో సెంటులూయీస్ నగరమునను, ౧౯౦౮ లో లండనునగరమునను, ౧౯౧౨ లో స్టాకుహోమ్‌నగరమునను, ౧౯౨౦ లో ఆంట్వెర్పుపురమునను, ౧౯౨౪ లో తిరుగ పారిస్‌నగరమునను, ౧౯౨౮ లో అమ్సటర్డామ్‌పురమునను, ౧౯౩౨ లో లాస్‌ఆంగ్లిసీస్‌పురమునను ఆటలు జరిగినవి.

ఓలింపైనిజమ్ (Olympainism) — హోమరు కావ్యములందు ప్రాచీన గ్రీకుమతము "ఓలింపైనిజమ్" అనిపేర్కొనఁబడెను. 'ఓలింఫస్' అను పర్వతము దేవతా నివాసమని వారి నమ్మకము.

ఓల్డెన్బర్గు గ్రాండుడచ్చీ - ఐరోపాఖండమున జర్మను దేశములోని మైనరు స్టేట్సునకుం జెందిన గ్రాండుడచ్చీ. (జర్మను మైనరుస్టేట్సు జర్మనీ దేశము చూడుఁడు).

ఓవర్ - వాణిజ్య సంబంధ పరిభాషా పదము. Over- ఐపోయినది అని యర్థము. కావలసినది యైపోగా పైగానున్నదానిం గూర్చి యనియొప్పుగునది. వర్తకవ్యాపార భాషయందు పైగా యనియర్థము. Over Capitalisation అన ఒక సంస్థను నడపుటకనువగు సొమ్ముగాక

ఎక్కువ సామ్మొందుట కర్థము. ఇతర వ్యయములు (దానికి అవసరముగ తగలవలసినవి) కలిపి దానికగు ఖరీదు మూల్యమునకు Overhead price అని యందురు. ఒక ఓడయందు గొంపో వలసిన నిర్ణీత సరకున కవసరమగు తావు లేక సామర్థ్యముకన్న నదనముగా జాగా గాని, దానిబలముగానియుండెనేని దానిని Over Tonnage అనియెదరు. తన నిల్వసొమ్ముకన్న నదనముగా నొక Bank యందు వాడుకొనుటకు Over draft అనియెదరు.

ఓవెనిజం (Owenism) - రాబర్టు ఓవెనులనునతడు ప్రబోధించిన పరస్పర సహాయ పద్ధతి క్రీ. శ. ౧౭౭౧ ౧౮౫౮ ఇతడు న్యూటనునందు జన్మించెను.

ఓషధులు (Drugs) — ఓషధులు, వనమూలికలను, ఇతరపదార్థములును రోగముల నదిరించునవి అన్నియు ఓషధులనియు, కొన్ని కొన్నిటింగల్పి అర్హ గుణమునకుగాను చేయఁబడునవి ఔషధములనియు చెప్పఁబడును ఔషధములందు వనౌషధులు, ఇతరఓషధులు గూడ శుద్ధిచేయఁబడుట కొంత వాటియందలి దోషము పరిహారమై గుణముమాత్రము నిలచియుండు ననియు, కేవలౌషధులందు అట్లుగాక వాటి నైసర్గికమగు గుణదోషము లన్నియు నట్లేయుండు ననియు నెఱుంగునది

మనదేశమున ఓషధీవైద్యమనఁబడు ఒక విధానము కలదు. మఱియు దానిని మూలికావైద్యమనియు నందురు. ఆంగ్లవైద్య విధానమున ఓషధులు (Drugs) Stimulants అనియు, Remedies అనియు ముఖ్యభేద జాతులురెండు. అందు Stimulants, General stimulants అనియు, Local stimulants అనియు తిరుగ రెండు భేదములు. రెండవది యగు Remedies నందు Chemical remedies అనియు, Mechanical remedies అనియుద్వివిధములు కలవు. వాట్లయందు దిరకను అంతర్భేదములు గలవుగాన వాట్లను వరుసగ వివరింతుముగాక. ఆంగ్ల వైద్యవిధానమున సర్వసాధారణముగ పెక్కు మందులను Drugs అనివాడుచుండుట యుంగలదు. కాని అపాయకరమగు కొన్నిటిని జాగ్రతగా వాడవలయును. అవి Cocaine Opium, Heroin, Morphia అనంబడునవి. అందు Opium మన నల్లమందే.

ఆంగ్లవైద్య విధానము చక్కని పరిశీలనల నంది యిప్పటి స్థితికిం దేబడకపూర్వము Drugs మానవ శరీరములను రోగములనుండి రక్షించుటకు సాధకములని తలంపఁబడుచుండెను గాని, ఇటీవల అవి మానవ శరీరముల కపాయకరములని గూడ తలంపఁబడ నారంభమాయెను. నల్లమందు మొదలగునవి యపాయకరములగు దురభ్యాసములని గ్రహింపఁబడెను. వీని అమ్మకమునకు కఠిన పద్ధతులు విధింపఁబడి వాడుక తగ్గింపఁబడి వైద్యుల సలహామీఁదను వీటివాడుక నిర్బంధింపఁబడుచున్నది. ఈ నిర్బంధము Stimulant nature గల వాటికిఁ గొంతవఱకును, అపాయకరమగు వాటికి పూర్తిగను విధింపఁబడినదని యెఱుంగవలయును. తక్కినవాటికినిర్బంధములేదు.

౧ Stimulant Drugs — (ఇవి రెండు విధములు) ౧. General stimulants- (ఇవి నాల్గు విధములు). ౧. Tonics- These are used to tone up the system. ౨. Astringents- These have tonic effect also; but their effect is rather by the contraction of the muscles and tissues to reduce excessive discharges. ఇవియు రెండుభేదములంగల్గియున్నవి. ౧. Mineral Astringent Stimulants-

These include Alum chalk. ౨ Vegetable Astringent Stimulants These include Tanin, Oak-bark Etc. 3. Narcotics- These if misapplied will cause trouble; they have the effect of dulling the nervous system. Alcohol and opium are of this Narcotics kind. ౪. Anti Spasmodics - These have an anodyne effect, where inflammation is not apparent, overcoming the spasms of muscles, and allaying pain. Valerian, Ether, Chloroform are ante-spasmodics of this class, Calomel also is of this kind of Drugs.

౨ Local Stimulants—These are emitic drugs for the production of either purging or vomiting- వమనము గాని, విరేచనముగాని చేయునవి. ౧. Laxatives- ఇవి కాలవిరేచనములను ఇంపుకై బలముతో గల్గించు ఓషధులు. ఇవి Purgatives అంత బలముగ పనిచేసి విరేచనములు గల్గింపఁజాలవు. కాని Purgative జాతివంటివే. ౨. Purgative drugs-ఇవి Bowels యొక్క పనిని విస్తారబలముతో జరపును అనఁగా విరేచనములంగల్గించును. నేపాళమిూజాతికిం జేరినదియే. 3. Diuretics- ఇవి మూత్రము నధికముగ వెడలఁజేయునవి. ౪. Diaphoretics- ఇవి శరీరమున చెమటంబట్టించునవి. ౫. Expectorents- కఫమును వెడలఁ జేయునవి. ౬. Sialogogues- ఇవి Saliva (నోటి నీరు లేక ద్రవము) ను అభివృద్ధిపరచునవి. ౭. Epispastics- These are used to blister and cause redness of the skin suface. ౮. Rubefacients- ఇవియు Epispastics వంటి పనులకే ఉపయోగింతురు. ఆవాలు ఈ తెగకుం జెందినవి. Cantharides and Ammonia are also examples. ఈ Stimulant drugs నాకు Cocaine, Opium (నల్లమందు), Heroin, Morphia అపాయకరమగునవిగ జెప్పఁబడినవి వీని హెచ్చుతగ్గు మిశ్రమములను అట్టివేనని చెప్పఁబడినది

౨. Remedies Drugs-(ఇవి రెండు తెగలు) – ౧. Chemical Remedies (ఇవి నాల్గు తెగలు)– ౧ Refrigerants–ఇవి చల్లదనముం గల్గించునవి. Citric acid, Tartaric acid మొదలగునవి ఈ జాతికిం జెందిన Durgs గా చెప్పఁబడినది. ౨. Antacids - These will act like alkalis for relieving excessive acid in the stomach. Bi-carbonates of soda and magnesia are of this class of drugs. 3. Antalkalis- ఇవి Antacids కు వ్యతిరేకముగ పనిచేయునవి. ౪. Escharotics They are used for destroying parasitic growths as warts, ringworm etc. Blue-stone and Lunarcaustic are of this class of drugs.

౨. Machanical Remedies- (ఇవి నాల్గు విధములు). ౧ Anthelmintics- These are of Ganiboge class and will be used to destroy worms and other parasites. ౨ Demulcents - These are used to reduce irritation by protecting the parts with viscoid matter. Limseed, Liquorice, Arrowroot etc are Demulcents. 3. Diluents- These consist fluids like water Gruel and will dilute infusions of penny royal etc. ౪. Emollients- These are used externally as poultices (ఉడికించి పైనకట్టు కట్లు), ointments (పైపూత పూయునవి).

ఓషన్ కర్రెంట్సు – మహాసముద్రములు చూడుఁడు.

ఓషనోగ్రాఫీ (Oceanography) — సముద్రములందలి అడుగుభూమిం గూర్చియు, వానియందలి పరిస్థితులు, అచటి ఉదకముల శీతోష్ణస్థితులు, అచటి శిలలు మొదలగువానిం గూర్చి వివరించుశాస్త్రము.

ఈ గ్రంథములందు తరుచుగ సముద్రముల అడుగుభాగములు సమముగ బయళ్ల వలెనే యుండుననియు, అందచ్చటచ్చట శిలామయ పర్వతములుగూడ నుండుననియు, కొన్ని తావులందు విశేషలోతులుగల ప్రదేశము లుండు ననియు మొదలగు సంగతులు చెప్పఁబడినవి.

పసిఫిక్కు మహాసముద్రమున లోతు అధికముగాఁ గల ప్రదేశము లుండునట. ఆపల్లములకు ఆంగ్లమున డీప్స్ (Deeps) అని పేరిడియున్నారు. అవి మూఁడువేల అడుగుల లోతువఱకు నుండునని చెప్పఁబడినది. అట్లాంటిక్కు మహాసముద్రమున రెండువేలఅడుగుల లోతుగల Deeps ఉండునని చెప్పఁబడినది. ఒక్కొక తావులందు నల్లరాళ్లును, ఒక్కొక తావులందు పగడపుకొండలును కలవని చెప్పఁబడినది. ఓషన్‌కర్రెంట్సుగల తావులందు మెరకయగుటయు, పల్లముగ కోసివేయుటయు జరగుచుండునట. కొన్ని ప్రవాహములు సముద్రమున వేడిగగ్గి నడచుచుండును.

ఓయాసిస్ (Oasis) — నిర్జలప్రదేశమగు ఎడారిమధ్య నచ్చటచ్చట నీరు భూమిపై భాగమునకు సమీపముగ నుండ సంభవించునేని ఆ తావుల చెట్లను, పచ్చికయు జీవించి పెరుగును. దానికి ఒయాసిస్ అని పేరు. ఎడారిగుండా నడచు మార్గస్థులు నీరుగల్గుతావుగాన, నటవిడసి పోవుచుండుట గలదు. సర్వసాధారణముగ ఒయాసిస్ సందొక నూయి త్రవ్వఁబడియుండును.

ఓసీనియా (Oceania) — ఓషన్ అను ఆంగ్ల పదమునకు మహాసముద్రమని యర్థము. ఇందు పసిఫిక్ మహాసముద్రము చాల గొప్పది. ఇది ప్రపంచ పరిమాణమున మూఁడవ వంతుండునని చెప్పఁబడినది. ఇందు లెక్కకు మీరిన ద్వీపములు కలవు. వీనిని భూగోళ శాస్త్రజ్ఞులు ఓసీనియా యని ఆంగ్ల నామమున వాడుచుందురు. ఓసీనియా (ద్వీపములన్నియుంగల్పి) ఇంచుమించు నలుబది లక్షల చతురపు మైళ్ల వైశాల్యము కలదనియు, అందు ఇంచుమించు నాల్గు కోట్ల జనులు వసించుచున్నారనియు సంచనా వేయఁబడినది.

పసిఫిక్ మహాసముద్రము నందు నార్తు ఈక్వెటోరియల్ కర్రెంటనియు, సౌత్ ఈక్వెటోరియల్ కర్రెంటనియు రెండు ప్రవాహములు కలవని చెప్పఁబడినది. ఉత్తరపు కర్రెంటు చీనాదేశము, జపాన్ దేశములం జుట్టియుండుట చెప్పఁబడినది.

ఓసీనియాయందలి ద్వీప సముదాయములను శాస్త్రజ్ఞులు ఐదు భాగములుగ విడదీసిరి. ౧. మలేషియా – ఇది వాయువ్య దిశ యందున్న ద్వీపసమూహము. ౨ ఆస్ట్రలేషియా – ఇది దక్షిణ దిశనున్న ద్వీపసమూహము. 3. మెలనేషియా – ఇది తూర్పు దిశ యందున్నది. ౪. మైక్రోనేషియా – ఇదియును దూర్పు దిశయందున్నది. ౫. పోలినేషియా – ఇదియుఁ గూడ తూర్పు దిశ యందే యున్నది. ఈ ద్వీప సముదాయము లన్నిం గూడిన దానినే ఓసీనియా యని వాడెదరు.

ఓస్మియన్ లోహము — ఇది క్రీ. శ. ౧౮౦౩ లో కనిపెట్టఁ బడిన అరుదైన లోహము. దీని Chemical symbol Os. అనియు.

Atomic weight 190·8 అనియు, Atomic number 76 అనియు, Specific gravity 22·0 అనియు, Melting point సెంటిగ్రేడు థర్మామీటరు 2500 డిగ్రీల వేడి యందనియు చెప్పఁబడినది. ఊదా ధాతువుతో తెల్లని రంగు కలది.

ఔఖగోత్రము — వీతహవ్య లేక యాస్కగణము చూడుఁడు.

ఔజతశయన గోత్రము — జమదగ్ని వత్స ఉపగణము చూడుఁడు.

ఔటవృక్ష గోత్రము — నిధ్రువగణము చూడుఁడు.

ఔడులోమి గోత్రము — వశిష్ఠ గణము చూడుఁడు.

ఔడ్ (అయోధ్య) రాష్ట్ర మేలిన మహమ్మదీయ నృపతులు — ఇరాను రాష్ట్రములోని ఖొరాసానునందుఁగల నైషాపూరు సయ్యదు వంశీయులగు మహమ్మదీయులు క్రీ. వె. పదునెనిమిదవ శతాబ్దాంతమున హిందూ దేశమునకు వచ్చియుండిరి. ఔడ్ (అయోధ్య) రాష్ట్ర మేలిన నృపతు లీవంశమువారే. ౧౭౦౮ వ సంవత్సరమున మీరుమహమ్మదు అమీను అనునాతఁడు హిందూదేశమున అజీమాబాదు (ఇప్పటి పాట్నా) నకుఁ దన తండ్రిని జూడ నేతెంచి పిమ్మట మొగలుసామ్రాజ్యమున నేదే నొక యుద్యోగము సంపాదింప ఢిల్లీకేగెను. ఇతని శక్తిసామర్థ్యములకు ముదితుఁడైన ఫరూఖ్సియార్ సామ్రాట్టు ఇతనికి నానాఁటికి గొప్ప గొప్ప పదవులనిచ్చుచు నభివృద్ధికిఁదెచ్చి, "బర్హానుల్ ముల్కు" అను బిరుదమునిచ్చి గౌరవించెను.

౧౭౨౦ సంవత్సరమున నీ మీరుమహమ్మదునకు "బహాదూరుజంగు" అను బిరుదము కలిగెను. క్రీ. వె. ౧౭౨౧ లో నాతఁడు ఆగ్రారాష్ట్రపు గవర్నరుగాఁ జేయఁబడెను. ఈపదవిలోనుండగా నీతఁ డారాష్ట్రాభివృద్ధికై చాల కృషిజేసెను. ౧౭౩౨ లో నీతఁడు తిరిగి సాదతుఖాను అనఁబడు హోదాతో ఔడ్ (అయోధ్య) రాష్ట్రమునకు రాజప్రతినిధిగా నొనర్పఁబడియెను ఇతని ముఖ్యపట్టణము ఫైజాబాదు. రాష్ట్రమున కేంద్ర ప్రభుత్వము బలపడుటకీతఁడు పాటుబడెను

ఇతని యనంతర మితనికిఁ బుత్రులు లేకుండుటచే నీతని యల్లుఁడగు నిసార్ మహమ్మదు ఖానను నాతఁడు (౧౭౩౯-౫౪) అయోధ్య సింహాసనమెక్కెను. ఇతని యసామాన్య సాహసమునకు చిహ్నముగ "సాఫ్దరుజంగు" అను బిరుదము నీతఁడు బడయఁగల్గెను. ఈసమయమునసే అహమ్మదుషా ఢిల్లీలోఁ బాలించుచుండెను. 'సాఫ్దరుజంగు' యొక్క ధైర్యసాహసములను గమనించి యాతనిని తన సామ్రాజ్యమునకు ప్రధానమంత్రి (వజీరు) గా నొనర్చుకొనియెను. ఇంతేగాక "మీర్-ఇ-అతీష్" (సర్వసైన్యాధిపతి) అను బిరుదముగూడ నాతనికొసంగెను. ఇంతటి నుండియు అయోధ్య రాజప్రతినిధికి 'నవాబ్ వజీరు' అను పదము వాడుకయయ్యెను. ఇతని యనంతరమీతని పుత్రుఁడగు షుజాఉద్దౌలా (౧౭౫౪-౧౭౭౫) నవాబు వజీరయ్యెను. ఇతని

పాలనమున వర్తకవ్యవహారములు, పరిశ్రమలు నభివృద్ధియయ్యెననునది ముఖ్యవిషయము. ఈస్టు ఇండియా కంపెనివారిచే నోడింపఁబడిన వంగ దేశపు నవాబగు మీర్ ఖాసిం రక్షణకై ఈతని వద్దకుఁ జేరెను. మీర్ ఖాసిం పక్షమువహించిన షుజా-ఉద్దౌలాను బ్రిటిషుసైన్యములు పరాజితునిగా నొనర్చెను. ఈవజీరు వివేకి కార్యదక్షుఁడు సర్వసమర్థుఁడు ప్రజాదరణ పాత్రుఁడు. అసఫ్ ఉద్దౌలా (౧౭౭౫-౧౭౯౭) – తండ్రి చనిపోవ గనే యూతఁడు రాజ మాక్రమించి రాష్ట్ర ముఖ్యస్థానము ఫైజాబాదునుండి లక్నోకు మార్చెను. నాఁటినుండియు లక్నో ప్రాముఖ్య మునకువచ్చి గొప్ప పట్టణముగను, వర్తకకేంద్ర ముగను మారెను. వెనుకటి మొగలు ఆస్థాన ములకే కాక, ఆనాఁటి ఢిల్లీకిఁగూడ లేని సాపద్వి భవసౌభాగ్యములతో నితని సంస్థానము తుల దూఁగుచు ననేకులదృష్టి నాకర్షించెను. ఈతఁ డపుత్రకుఁడై ౧౭౯౭ సెప్టెంబరులోఁ జనిపోయెను.

అసిఫుద్దౌలా యనంతరము వజీరు అలీ యను యువకుఁడు సింహాసన మాక్రమించెను. కాని, అసిఫుద్దౌలాకు వరుసకు తమ్ముఁడును, షుజా ఉద్దౌలా చిన్నకొడుకు నగు సాదతుఅలీఖాను రాజ్యమునకై యూతనితోఁ గలహించి ౧౭౯౮ జనవరిలో సింహాసనమాక్రమించెను. వజీరుఅలీ చేయునదిలేక లక్నోలోఁ గల బ్రిటిషు రెసిడెం టును చంపి, పారిపోయి తుదకుఁ బట్టువడి కలకత్తాలో మరణించెను. సుశిక్షిత, ఉదారా శయుడును, విశాలహృదయుడును, గొప్ప సామ ర్థ్యము మున్నగుగుణవంతునిగ సాదతుఅలీఖాను, స్లీమను మొదలగు చరిత్రకారులచేఁ బ్రశంసింపఁ బడియెను.

సాదతు అలీఖాను, రాజ్యమునకు తన పెద్ద కుమారుఁడగు ఘజియుద్దీను హైదరు హక్కులను త్రోసిపుచ్చి, చిన్నకొమరుని తనకు వారసుగాఁ జేసికొనియెను. కాని తుదకు ఘజియుద్దీను హైదరే అయోధ్యరాజై, బ్రిటిషు వారిచే రాజ బిరుదమునంది స్వతంత్రుఁగ పాలన మొనర్చెను. ఈతఁడు 'అబూముజఫర్ మొయిజుద్దీను, షాహీ జమాన్, ఘజియుద్దీన్ హైదర్ షా, పాద్షాహి ఔడ్' అను 'గౌరవపదవీ నామములతో రాజయ్యెను

అతని యనంతరము అతని పుత్రుఁడగు నసీ రుద్దీను హైదరు (౧౮౨౭-౧౮౩౭) రాజయ్యెను ఇతఁ డీతని పాలనాకాలమున ననేక సంస్కరణ ములఁ బ్రవేశపెట్టెను. ధగ్గుల యభివృద్ధికిని, మనుజుల నమ్ముకొని జీవించెడి బానిసవ్యాపార నిరోధమునకు ననేక ప్రయత్నము గొనర్చెను. ఔడ్ రాష్ట్ర మేలినవారిలో బీదసాదలకును దీను లకును ఆధారమైన రాజీతఁడేయను ప్రశస్తి యితనికిఁ దక్కినది. మహితవర్తనుఁడగు నీనృపతి ౧౮౩౭ జూలైలో మరణించెను. ఈతని మృతికి సానుభూతిచిహ్నముగ కలకత్తా ఫోర్టువిలియమ్ కోటలో నతని వయసునకు సమానసంఖ్యాయగు ౩౫ ఫిరంగులు పేల్చఁబడియెను.

ఇతనికి పుత్రులులేనికారణమున నొకప్పుడీతఁడు తన పుత్రునిగా భావించిన మున్నాజాను సింహా సనమునకు రాగానే నసీరుద్దీను హైదరు మేన మామయగు నసీరుద్దౌలా యాతనినోడించి రాజ్య మాక్రమించెను. పిదప మున్నాజాను తన మాతా మహితో చునార్ దుర్గమున ప్రవాస మనుభ వించి ౧౮౪౬ లో మరణించెను.

మహమ్మదుఅలీషా యను నామముతో నసీరుద్దౌలా ఔడు రాష్ట్రమునకు రాజై గొప్ప సామర్థ్యముకలవాఁ డనిపించుకొనియెను. కార్య నిర్వహణమున నైపుణిగల యీ రాజు ప్రజా దరణ పాత్రుఁడై నాలుగేండ్లనను పాలింపక ముందే ౧౮౪౨ లో మరణించెను.

ఈతని పుత్రుఁడగు అమ్జద్ ఆలీషా (౧౮౪౨-౧౮౪౭) పిదప రాజై రాజ్యమును సమర్థతతోఁ బాలించెను. పాలనాధికారి కుండవలసిన సుగుణములన్నియు నీతని కుండెనట. మఱల నింకొకసారి రాజ్యమున వర్తకమునకు దోహదమొసంగిన దీప్రభువే. రాజ్యపాలనయందే కాక సాహిత్యమునందుఁ గూడ ప్రవీణుఁడై 'బ్రౌగాముప్రభు కృతమగు శాస్త్రగ్రంథము (Lord Brougham's Treatise on Science) నొకదాని ననువదించి ప్రసిద్ధి వడసెను. ఇంకుల శాంగ్లగ్రంథకర్త మోదమంది తన యర్థశాస్త్ర గ్రంథమును (Treatise on Political Economy) గూడ ననువదింప నాతనికి బహూకరించెనట. ఈతఁడైదేండ్లే పాలనమొనర్చెను. దేశీయులచేగాక ఆంగ్లేయులచేఁగూడ నీతఁడు సన్నుతింపఁబడియెను.

ఈతని చిన్న కొడుకగు వజీద ఆలీషా (౧౮౪౭-౧౮౫౬) రాజయ్యెను. ఈతఁడు రాజ్యపాలనమునందే దృష్టినిలిపి గొప్ప రాజనీతివిజ్ఞుఁడనిపించుకొనియెను. రాజ్యపాలనా నిర్వహణమున ప్రభుత్వశాఖలన్నిటిని పునర్నిర్మాణము గావించి కార్యదక్షతతోఁ బాలనము నడపెను. ఆంగ్లేయ పద్ధతిని నీతఁడు తన పాలనము సాగించెనట. న్యాయదృష్టియు, దయార్ద్రహృదయము కల యీతనిని రాజ్యప్రజలందఱును గౌరవముగ జూచుచుండిరి. మహమ్మదీయ ధర్మనిర్ణయానుసారముగ నీతఁడు తన ప్రజలనుండి వచ్చిన ప్రతివిన్నపమును పూర్ణముగ విని న్యాయమును నెఱపుచుండువాఁడు. ఇతని చుట్టునున్న దుర్మార్గుల కుట్రచే నీతఁడు ౧౮౫౬ ఫిబ్రవరి ౭ తేదీని రాజ్యభ్రష్టుఁడు కావలసివచ్చెను. తన తర్వాతి జీవితము నీతఁడు కలకత్తాలో ప్రవాసమునఁ గడపవలసివచ్చెను. ఇతని వంశీయు లింకను చాల మంది లక్నో, కలకత్తాలలోఁ గలరట. (అయోధ్య ప్రోవిన్సు చూడుఁడు).

ఔతథ్య ఉపగణము — ఆంగీరస సంతతి- గౌతమగణములోని ఒక ఉపగణము. ౧౧ ఔతథ్యఉపగణము, గోత్రములు ౧౩౩. కాత్యాయన సూత్రోక్త గోత్రములు (౩౫) — ౧. అభిజిత్, ౨. ఉపవిందు, ౩. కదూకర, ౪. కరగోణ్య, ౫. కరాళి, ౬ కరేలి, ౭. కారవారి, ౮. కారోట, ౯. కుండేబ, ౧౦. కౌటిల్య, ౧౧. గతవ, ౧౨ తుండ. ౧౩. తోమ్యకాణి, ౧౪. తౌలేయ, ౧౫. నరోహిత్య, ౧౬. నీచిర్వా, ౧౭. నైమకి, ౧౮. పాథిర్వ, ౧౯. భాగల, ౨౦. మాంధర్య, ౨౧. మైదహాయన, ౨౨. కావాక్షి, ౨౩. రోహితాయిన, ౨౪. లాగాక్షి, ౨౫. సధూప, ౨౬. సపుష్పిర్వా, ౨౭. సమూలిర్వా, ౨౮. సాబ్కర, ౨౯, స్కాండ, ౩౦ సార్వ, ౩౧ సైంధవ, ౩౨. సోమని, ౩౩. ఘౌమ్యాండి, ౩౪. క్షుపోర్వాగ్ని, ౩౫ క్షీరకరంట.

మాత్స్యసూత్రోక్తగోత్రములు (౩౦) — ౧. అరుణాయని, ౨. ఉతథ్య, ౩. కాసోరు, ౪. కైరాతి, ౫. కోష్ట, ౬. కౌసల్యాయన ౭ గౌతమ, ౮. టికి, ౯ నగ, ౧౦. సాత్విక, ౧౧ పుష్పవంత, ౧౨. పౌష్కజతి, ౧౩. భాగవిత్తి, ౧౪ బాహుకర్ణి, ౧౫ జాధి, ౧౬ నిబోరాణి, ౧౭. రేవి, ౧౮. రోధోమూలి, ౧౯. రౌహిణేయ, ౨౦ వాడాలక, ౨౧ వాసు, ౨౨. విశ్వ, ౨౩. విశ్వాంతి, ౨౪ వీర, ౨౫ సామలోమకి, ౨౬. సుగోమాక్షి, ౨౭. సుతప, ౨౮. సురైషిణ, ౨౯. సోమదాయన, ౩౦. సౌపురి.

ఇతర గ్రంథోక్తగోత్రములు (౬౭) — ౧. అజగంధి, ౨. అభిజల్, ౩. ఆయాశ్య, ౪. ఐటికి, ౫. ఔదాజాయన, ౬. ఔపబిందు, ౭. ఔశనస, ౮. కఠోర, ౯. కాక్షీవ, ౧౦. కారేణి, ౧౧. కారేణుపాలి, ౧౨. కాశిక, ౧౩. కాష్టరేఖి, ౧౪. కిలాలి, ౧౫. క్షీరకరంభ, ౧౬.

కౌముండ, ౧౭. ఔపమన్యు, ౧౮. కౌమారవత్స్య, ౧౯. ఖరింక, ౨౦. గణి, ౨౧. తాండి, ౨౨. తైషకి, ౨౩. తాదేవ, ౨౪. దరిభి, ౨౫. దిస్య, ౨౬. దీర్ఘతమస, ౨౭ దేవకి, ౨౮. నిహాతనైకరిష్ట, ౨౯. నైకషి, ౩౦. ప్రశస్థ, ౩౧ పార్థివ, ౩౨ పౌష్టిష్ఠ, ౩౩ బృహన్ముఖ, ౩౪. బాల్యోద, ౩౫. భావ్య, ౩౬ భాభ్య, ౩౭ భార్షణ్య, ౩౮ మహాహావర, ౩౯ మాధుతుర, ౪౦ మాముధరేమణ, ౪౧. మాసురాక్షి, ౪౨. మాసుకేషి, ౪౩. మూషరథ, ౪౪. రఘువ, ౪౫. రాజాయన, ౪౬ రామాయగణ, ౪౭. రౌహిణ్య, ౪౮ వాత్కి, ౪౯. వాముదేవ, ౫౦. వాయున, ౫౧ వాస్త్రవ్య ౫౨ వాసిరి, ౫౩ విశంపాంత, ౫౪ శరద్వాంత, ౫౫ శాలాపి, ౫౬. శ్వేతీయ, ౫౭ శ్రోణీచేమక, ౫౮ శౌనరి, ౫౯. సత్యకి, ౬౦ సాత్యముగ్రీక, ౬౧. సుగోమాక్షి, ౬౨ సుబధ్య, ౬౩ సుహంపాక్షి, ౬౪. సైన్వదేహ, ౬౫ సోమరాజక, ౬౬. సౌముచయ, ౬౭ సౌమూము

ఈ (ఔతథ్యఉపగణ) గోత్రములకుఁ బ్రవరరూపములు నాలుగు— ౧ ఆంగీరస, ఔతథ్య, గౌతమ. ౨ ఆంగీరస, ఔతథ్య, ఔసిజ. ౩. ఆంగీరస, ఆయాస్య, గౌతమ ౪. ఆంగీరస, గౌతమ, శారద్వంత.

ఔత్థానా (జలయంత్రము) — ఎత్తుప్రదేశమునుండి నేలకుఁగొట్టముగుండా నడిపించిన నీటి నొకరంధ్రముల ద్వారా గుండా పైకెగురునట్లు చేయుదానికి ఔత్థానా యనిపేరు. ఇది హిందూస్థానీపదము. ఈజలయంత్రము లనేక రూపములుగ నుండును. ఉద్యాన వనములందు సౌందర్యమునకు స్థాపించుదురు. దీనిచుట్టుపట్ల గాలి చల్లబడి వేసవియందు మనోహరమై యుండును.

ఔతిథి గోత్రము — ఆత్రేయగణము చూడుఁడు.

ఔదమేఘు గోత్రము — శాండిల గణము చూడుఁడు.

ఔదమేఘి గోత్రము— భరద్వాజ ఉపగణము చూడుఁడు.

ఔదరి గోత్రము — కుశిక గణము చూడుఁడు.

ఔదకి గోత్రము — లౌగాక్షిగణము చూడుఁడు.

ఔదక్రి గోత్రము— నిధ్రువ గణము చూడుఁడు.

ఔదవాహి గోత్రము — లౌగాక్షి గణము చూడుఁడు

ఔదాజాయనగోత్రము— కారేణుపాలి ఉపగణము, ఔతథ్య ఉపగణముచూడుఁడు.

ఔద్గాలకి గోత్రము — ఆత్రేయ గణము చూడుఁడు

ఔద్గాహాయని గోత్రము — ఉపమన్యు గణము చూడుఁడు.

ఔద్దాలకి గోత్రము — శార్ధక గణము చూడుఁడు

ఔధేయుడు — అత్రి, చంద్ర, పూరువు కురుసంతతి క్షత్రియుఁడు తండ్రి పాండవాగ్రేసరుఁడగు యుధిష్ఠిర మహారాజు (ధర్మరాజు). తల్లి దేవిక. భిన్నోదర సోదరుఁడు ప్రతివింధ్యుఁడు.

ఔపకత్సకి గోత్రము — లౌగాక్షి గణము చూడుఁడు.

ఔపగదేశము — కాంభోజ దేశము చూడుఁడు.

ఔపగవి గోత్రము — విష్ణువృద్ధ ఉపగణము చూడుఁడు.

ఔపదవ గోత్రము — వశిష్ఠ గణము చూడుడు.

ఔపదహాని గోత్రము — అగస్త్య ఉపగణము, కుశిక గణము చూడుడు.

ఔపథి గోత్రము — జమదగ్ని వత్స ఉపగణము చూడుడు.

ఔపబిందు గోత్రము — ఔతథ్య ఉపగణము, శరద్వంత ఉపగణము చూడుడు

ఔపమన్య గోత్రము — ఔతథ్య ఉపగణము చూడుడు.

ఔపమర్కటాయని గోత్రము — కణ్వ ఉపగణము చూడుడు.

ఔపమర్కటి గోత్రము — గర్గ ఉపగణము చూడుడు

ఔపమిత్య గోత్రము — ఆత్రేయ గణము చూడుడు.

ఔపలేఖి గోత్రము — ఉపమన్యు గణము చూడుఁడు.

ఔపవత గోత్రము — వశిష్ఠగణము చూడుఁడు.

ఔపవ్య గోత్రము — నిధృవ గణము చూడుఁడు.

ఔపశ్వి గోత్రము — భరద్వాజ ఉప గణము చూడుఁడు.

ఔపస్వస్థ గోత్రము — కుండిన గణము చూడుఁడు.

ఔమిల గోత్రము — సావులల గణము చూడుఁడు.

ఔరశి గోత్రము — జమదగ్నివత్స ఉప గణము చూడుఁడు.

ఔరుక్షాయన గోత్రము — తార్క్ష్యస్య లేక మిత్రయు ఉపగణము చూడుఁడు.

ఔర్ణనాభి గోత్రము — గవిష్ఠర గణము చూడుఁడు.

ఔర్వుఁడు — ఋషి - ఊర్వుని ఊరువుల యందు జనించెనని చెప్పఁబడినది. ఈతఁడు జ్వాలా మాలియయి సముద్రమున బడబా (గుఱ్ఱము) ముఖమున వసించుచు సముద్రోదక మాహార ముగఁ గొనునటులను విధాత ఏర్పఱచెనట.

ఔర్వుని పుత్రుఁడు ఋచీకుఁడు. ఋచికుని భార్య విశ్వామిత్రసహోదరి (గాధిరాజపుత్రిక) యగు సత్యవతీదేవి. ఇతనికి మున్నూరు పుత్రులనియు, అగ్రజుని పేరు జమదగ్ని యనియు, (ఈతఁడు పరశురాముని తండ్రి జమదగ్ని కాఁడు) రెండవయాతనిపేరు శునశ్శేపుఁడనియుఁ దెలియుచున్నది

ఇంకను చ్యవనుని కుమారుఁడు ఔర్వుఁడు. తల్లిపేరు మనుకన్య. ఇతనికి నూర్వురు పుత్రులనియు, అందు ఋచికుఁడు జ్యేష్ఠుఁడనియుఁ జెప్పఁబడినది.

ఔలపిగోత్రము — ఉపమన్యుగణము చూడుఁడు.

ఔలోకిగోత్రము — కుశికగణము చూడుఁడు.

ఔలోహ్యగోత్రము — కుశికగణము చూడుఁడు.

ఔవేయగోత్రము — భరద్వాజఉప గణము చూడుడు.

ఔశనస ఉపగణము — ఇది ఆంగీరస సంతతి. గౌతమగణములోని యొక ఉపగణము. (గోత్రములు ౮). ౧ ఔశనస, ౨. దివ్య, 3. నివాత, ౪. సుహోత్రావస, ౫. సుబధ్య, ౬. సురూపాక్ష, ౭ ప్రశస్త, ౮. వికంహాంత, ఈ (ఔశనస ఉపగణ) గోత్రములకుఁ బ్రవర రూపము ౧. ఆంగీరస, గౌతమ, ఔశనస.

ఔశనస గోత్రము — ఔశనస ఉపగణము చూడుడు.

ఔశీనరుఁడు (శిబిచక్రవర్తి)— అష్టకాది చతుష్టయము చూడుడు.

ఔషధప్రాయముగ మద్యపానము చేయవచ్చునని చెప్పినశాస్త్రము ధర్మశాస్త్రమనిపించుకొనదగదుగాని మద్యపానశాస్త్రమగునేమో— ఆంధ్రలోకోక్తి.

ఔషధమునకూ అపథ్యమునకూ చెల్లు–రోగం పైపెచ్చు — ఆంధ్రలోకోక్తి.

ఔషప్రతిమ గోత్రము — నిధృవ గణము చూడుడు.

ఔషనగోత్రము— ఆత్రేయ గణము చూడుడు.

ఔసిజగోత్రము — ఇది ఆంగీరస, సంతతి గౌతను గణము నందలి ఔసిజ గణమునఁ జెప్పఁబడిన గోత్రము. దీనికి ప్రవర రూపములు నాలుగు కలవు. ౧. ఆంగీరస, ఔసిజ, కాక్షీవత, (త్ర్యార్షేయ రూపము). ౨. ఆంగీరస. ఆయాస్య, ఔసిజ, గౌతమ, కాక్షీవత. 3 ఆంగీరస, ఔతథ్య, గౌతమ, ఔసిజ, కాక్షీవత, ౪. ఆంగీరస, ఔతథ్య, కాక్షీవత, గోతమ, కామస్త.

ఔష్ఠకాయనగోత్రము — నిధృవ గణము చూడుడు.

ఔహాలగోత్రము—సాహుల గణము చూడుడు.

కంకంటి పాపరాజుకవి—ఆంధ్రకవులలో నాధునికునిగ పరిగణింపఁబడినవాఁడు. నియోగి బ్రాహ్మణుఁడు. ఆపస్తంబసూత్ర శ్రీవత్సస గోత్రము. తండ్రిపేరు అప్పయ్య. తల్లి నరసాంబ. తమ్ముఁడు నరసింహుఁడు. నెల్లూరుమండలవాసి. ప్రళయకావేరి యను యూరనీతఁ డుద్యోగమున కొంతకాలముండినవాఁడట. ఈ కవి రచించినది ఉత్తరరామాయణము. ఇది ప్రబంధశైలిని రచింపఁబడిన పురాణము. ఇంకను విష్ణుమాయావిలాసమను యక్షగానమును రచించెనట. పాపరాజుకవి పితామహునిపేరు అయ్యన్నమంత్రి. ప్రపితామహునిపేరు వల్లభరాజు అని చెప్పఁబడినది.

కంకణ గ్రహణములు (Annular Eclipses) — ఇవి సూర్యబింబమునకుంగలు గ్రహణములు. (గ్రహణములు చూడుఁడు. ఎస్ట్రోనోమీ చూడుఁడు)

కంకణబద్ధ పాణిగ్రహణము — ఇది యుత్తరహిందూస్థానమునందలి రాజకుటుంబములలో నుండు నొక ప్రాచీనాచారము అవివాహితయగు నొక రసపుత్రకాంత తానాపదలో నున్నప్పుడుగాని, తనకిష్టములేని వరునితో బలవంతమున వివాహముజరిపించునపుడుగాని, తన్ను రక్షించుటకు సమర్థుఁడని తోచినట్టియు, తాను పెండ్లియాడదలఁచినట్టియు రాజకుమారునకొక కంకణము పంపును. ఇదియే వీరకంకణమని చెప్పఁబడును. ఆ స్త్రీని పై యాపదనుండి రక్షించి పెండ్లియాడుటకు తనకు శక్తియున్న యెడల తానాకంకణము ధరింపవలయును; లేనిచో తిరిగి పంపివేయవలయును. తిరిగి పంపివేయుట క్షత్రియలక్షణము కాదు. "క్షతత్రాత యితి క్షత్రియా" యన్నట్లు క్షతమునుండి రక్షించువాఁడే గదా క్షత్రియుఁ డనిపించుకొనుటకుఁ బాత్రుఁడు.

ఒకప్పుడా చిన్నదానిని వివాహమాడుటకు తనకిష్టములేకపోయినను భ్రాతృభావముతో నేనీవీరకంకణముధరించుచున్నాను, అనిచెప్పి ఆమె నాపదనుండి రక్షించుటకయి కత్తిమీఁద చేయి వైచి ప్రతిజ్ఞ చేయవలయును.

కంకణముల చెయ్యా కడియముల చెయ్యా కలసినట్లు - (ఆంధ్రలోకోక్తి).

కంకణ రేఖ - పురుష సాముద్రికము చూడుఁడు. స్త్రీ సాముద్రికము చూడుఁడు.

కంకణుఁడు - యదువంశ క్షత్రియుఁడు. నిమ్రోచికిఁ గనిష్ఠ సోదరుఁడని చెప్పఁబడినది.

కంకాదేవి - తండ్రిపేరు ఉగ్రసేనుఁడు, భర్త కంకుఁడు (ఈతఁడు వసుదేవుని కనిష్ఠసోదరుఁడు)

కంకాళము - ఇప్పుడు హరిద్వారమునందలి యొకభాగమైయున్నది. హరిద్వారము యోగక్షేత్ర మగుట నందు సన్యాసులు, యాత్రస్థులు గాక గృహస్థులు నివాసముగా నుండరట. హరిద్వారమున వసించు పండాలు మొదలగు గృహస్థులు (సంసారులు) కంకాళముననే వసించుచున్నారు. కంకాళము కడ గంగానది మూడు పాయలు సంగమ మగును. కంకాళమునను దక్షప్రజాపతి యాశ్రమముండెను అక్కడ దక్షప్రజాపతి ప్రతిష్ఠిత శివలింగము కలదు. సతీదేవి (దక్షపుత్రిక) దక్షయజ్ఞమున భౌతిక దేహము దహింపఁజేసి పార్వతిగ హిమవంతుని సుతయయ్యెను దక్షయజ్ఞకుండమును దక్షేశ్వర దేవస్థానమునకు వెలుపల జూపుచున్నారు. బహుశః ఆప్రాంత ప్రదేశమంతయు దక్షప్రజాపతి యాశ్రమమై యుండనోపు. దక్షాధ్వరధ్వంస మొనర్చిన వీరభద్రస్వామి చేతిదని యొక త్రిశూలమునటఁ జూపెదరు. అది రాయియో, లోహమో ఇంతవర కెవ్వరును పోల్చి యుండలేదందురు.

కంకాళమున గంగాతీరమున మంచి యిండ్లును వాటింజుట్టిన చక్కని పూఁదోటలును కలవు.

కంకాళీక్షేత్రము — బంగాళములోని వీరభూమి (బీర్భూమ్) జిల్లాయందు ఉత్తర వాహినియగు కొపాయినదీతీరమున కంకాళీ యనంబడు తావున గల క్షేత్రము. ౫౧ పీఠములలో నొకటిగ తంత్రచూడామణియందు చెప్పఁబడినది. శక్తిపేరు కంకాళీదేవి. దేవస్థానము శ్మశానవాటిక యందున్నది.

కంకుఁడు- తండ్రి శూరుఁడు. భార్య పేరు దేవకీదేవి కుమాళ్లు శ్రీకృష్ణ, బలరాములు. సోదరులు వసుదేవుఁడు (జ్యేష్ఠసోదరుఁడు).

యదువంశ క్షత్రియుఁడు. భార్య ఉగ్రసేనుని కుమార్తెయగు కంకాదేవి. ఇంకను కంకర్షి యనువాఁడొక ఋషికలఁడు. భార్య ప్లమోచ, కూతురు మనీష.

సంపాతి వంశస్థుఁడగు నొక పక్షిరాజు పేరు కంకుఁడు. అతని కనిష్ఠ సోదరుఁడు కందరుఁడు.

అజ్ఞాతవాస కాలమున యుధిష్ఠిర మహారాజు కంకుభట్టుఁడను విప్ర నామధారియై యుండెను. మరియు యమునకుం గంకుఁడని పేరుకలదు

కంకుష్ఠము (స్వర్ణక్షీరి) — లా. Cleome felena సం కంకుష్ఠ, పీత దుగ్ధి, స్వర్ణక్షీరి. ఇది వైద్యోపయోగకరమగు వనమూలిక వెగటు చేదు రుచులంగల్గి వేడిచేసి విరేచనముం గావించును కడుపులోని నులిపురుగులం జంపి వెడలించును. శూలలను హరించును.

మఱియు ఉదరరోగములు (ఉబ్బులు మొదలగునవి), గుల్మము, కఫము, అనాహములపై మంచి పనిజేయునందురు. వీర్యవృద్ధికరమగునది.

కంకుష్ఠానది (కకుస్థ) — బౌద్ధగ్రంథములందు కకుత్త యనిరి. మహాపరినిబ్బాణ సుత్తమను బౌద్ధగ్రంథమున బుద్ధభగవానుఁడు పావా (అపాపపురి) నుండి కుశినగరమున కరుగుచో దీనిని దాటెనని చెప్పంబడినది. ఇది చిన్ననది. ఇప్పుడు బార్హియనుచున్నారు. కాశియాకు దిగువను ఎనిమిది మైళ్లలో ఛోటాగండకీనదియందు సంగమించును. మేజరుజనరల్ కన్నింగ్హాము పండితుఁడు తన Ancient Geography of India లో దీని గూర్చి వివరించెను.

కంకోన్ష వచనములు — కంకోష్ఠము లన నొంటెపెదవులని యర్థము. ఇవి చాల మెత్తనివి. చాల మృదుతరమై యుండును. వీనితో నతివాడి గల గట్టిముండ్లను లొట్టిపిట్ట తిని వేయుచు తీయని మధురవాక్కులతో కఠినమగు సంగతులం దెలుపు నేర్పు మాటల కీ యుక్తిని వాడుచున్నారు.

కంగ్— కంగ్ఫుట్సూ మతస్థుల యైన మతగ్రంథముల సముదాయమునకుఁ బేరు. (కంగుఫుట్సూమతము చూడుఁడు) ఈమతమును పాశ్చాత్య క్రైస్తవులు Confucius మతమని తమఉచ్చారణ సౌకర్యమునకు వాడుచున్నారు.

౧. Yih-kung- This is the book of Changes.
౨. Shi-kung- „ „ Songs.
౩. Shu-kung- „ „ Annals.
౪. Chuntslu-kung- „ Spring and Autumn.
౫. Le-kung- „ „ Rites.

ఇందు మొదటినాల్గును కంగ్ఫుట్సూ మహాత్ముని విరచితములనియు, ఐదవ పుస్తకము • వారి మార్గానుచరులగు ముఖ్యశిష్యులు రచించి చేర్చిరనియు ననెదరు. వారా యైదవపుస్తకమును కంగ్ఫుట్సూ మహాత్ముని బోధనలం జేర్చి కూర్చిరని చెప్పఁబడినది. ఇవి చీనావారి మతమం దగ్రగణ్యములు. వారికి ౮,౦౦,౦౦,౦౦౦ మతగ్రంథములు కలవట.

కంగ్‌ఫుట్సు మతము — ఈమతమును Confucius కీర్తిగాగల Confucianism అని పాశ్చాత్యులు వాడఁదొడఁగిరి. ఇది వారికి సదుపాయమగు నుచ్చారణగాన నట్లుపల్కు చుందురట. ఈమహాత్ముఁడు గొప్ప తత్వజ్ఞాని. చీనాదేశస్థుఁడు. క్రీ పూ. ౫౫౧ యందు జన్మించి డెబ్బది మూఁడు సంవత్సరములు జీవించినవాఁడు. ఈమహానీయుఁడు కొంతకాల మొకభూపతి కడ మంత్రిగనుండెనట కాని యీమహనీయుని జీవితకాలమంతయు మతధర్మ విషయములను సంగ్రహించుట, కూర్చుట, చేర్చుట, గ్రంథరచనమొనర్చుట, బోధించుట లతో నిండినదని చెప్పఁబడినది. వీరు రచించినవి తొమ్మిదిసుప్రసిద్ధ గ్రంథములు కలవు. అందు మంబ్బుస్తకములు నాల్గింటియందుఁ దర్కింపఁబడిన ధర్మ విధానములును, మహాధర్మనిరతు లని పేరందిన యైనుగురు చక్రవర్తులనాఁటి ధర్మ పద్ధతులు విపులముగ చర్చింపఁబడి, విమర్శింపఁ బడి వీరిగ్రంథములందు పొందుపర్చఁబడినవి. కొన్ని క్రొత్త ధర్మములును వీరివి కలవు. తత్వ పరిశీలనము తఱచు గానఁబడుచుండును. ఈయన గ్రంథమునకు 'జీవదశయందలి నిజము' అని యర్థ మిచ్చు పేరు పెట్టఁబడిన దట. పెద్దలందు పిన్నల కుండవలసిన భక్తి, విధులు వీరిగ్రంథమున చెప్పఁ బడిన వని చీనాదేశస్థు లనెదరు. చీనాదేశమున నింటింటనొకతావున నొకఫలకమునుంచి దానిపైఁ బూర్వులపేర్లు మొదలగునవి వ్రాసి వాటికి అర్చ నలు, నివేదనలు సల్పుచుండుట ఈమతధర్మమే. ప్రజా క్షేమాభివృద్ధులకై వలసిన ధర్మవిధుల నీ మహాత్ముఁడు బోధించెనుగాని దైవసంబంధ మేమియుం దెల్పలేదట చీనాదేశమున నిపుడు వ్యాపించియున్న మతములలో నిదియె మొదటి మతము. ఇంక తాయిమతము, బౌద్ధమతము మొదలగునవి తరువాతి మతములు. ఇందు విచిత్ర మేమన చీనాదేశమున నన్నిమతములు నొకేతరి వ్యాపకము గాంచి యుండును. బౌద్ధమతము ప్రాణముయొక్క గతికైన విధులందెల్పును. తాయిమతము పదార్థ తత్వవిజ్ఞానములను దెల్పును. కంగ్ఫుట్సూ మతము సర్వధర్మములం దెల్పును. ఆదేశమున సర్వమును దెల్పి విధించు నేకమత మేదియును వ్యాపించి యుండలేదు.

కంచి వీరశరభామాత్య కవి - ఆంధ్ర కవులలోమధ్యకవులందు పరిగణింపఁబడినవాఁడు. నియోగి, శైవుడు, కాస్యపస గోత్రజుఁడు. తండ్రి శోభనాద్రీశుఁడు. తల్లి గురువమాంబ, ఈమె పండితారాధ్యుల వీరనారాధ్యుని కుమార్తె.

రచించినది హరిశ్చంద్రోపాఖ్యానము. శంకర కవియు నొక హరిశ్చంద్రోపాఖ్యానము రచించి యుండెను. ఇర్వురు సమకాలికులేనని తలంపఁ బడుచున్నారు. (శంకరకవి చూడుఁడు).

కంచు — ఇది ఉపలోహము-భూమినుండి త్రవ్వి ఎత్తబడెడి అసలు లోహము కాదు. రాగితో తగరముం గల్పిగాని, రాగితో తుత్తినాగము, సీసము, తగరములు కల్పి గాని చేయఁబడునది. రాగితోఁ గల్పి చేయఁబడు నుపలోహము చాల పురాతన కాలమునుండి యున్నది. పాశ్చాత్య సీమలందు ఆదికాలముల రాతిపనిముట్ల కాలముగడిచి,ఇనుప పనిముట్లు చేసికొననేర్చిన కాలమువఱకు కంచు పనిముట్లు, ఆయుధములు ఉండెనందురు, కాని, అద్దములు తఱచు వాడబడని తొల్లింటికాలమున భరతదేశమున కంచుఅద్దములువాడబడుచుండుట, పురాతన మత గ్రంథములందు కాంస్యదర్ప ణము నుడువఁబడియుండుటవలన తెలియుచున్నది. ఈజిప్టు దేశమున పూర్వకాలములందు చేయఁ బడిన రాతిపనులకు కంచు పనిముట్లతో రాళ్లు చెక్కబడెనని కనిపెట్టబడినది. అట్లగునేని యా

నాటి కంచు, ఇక్కాలపు కంచు కన్న నెక్కువ గట్టిగల్గి యుండవలయును. గ్రీకుశిల్పు లాది కాలమున కంచుతో గొప్ప చిత్రముల రచించి యుండిరని చెప్పబడినది. అట్టివానిలో రోడ్సు పురమునగల నూరడుగుల విగ్రహ మొకటియు, తర్వాత ఒలింపిక్ పురముకడ జూయస్ (Zeus) దేవాలయమునందున్న విగ్రహము అరువది యడుగుల ఎత్తుగల దొకటియు ముఖ్యోదాహరణములు. ఈ లోహముతో రోమనులుగూడ నెక్కువ పనులు జేసిరని తెలియు చున్నది. రోమను చరిత్రకారుడగు ప్లినీ వ్రాసి నాడు, ఒక నాటకశాలగూర్చి వ్రాయుచు నందు మూడువేల విగ్రహములకుపైగా నలంకా రార్థ ముంచబడినవని వివరించెను ఇవి కంచు విగ్రహములు, ఈవిగ్రహము లన్నియు గుల్లగ పోతపోయబడినవి. మూసలంగట్టి పోత పోయ బడినవట ఇక్కాలమునందున్న గొప్ప కంచు విగ్రహము, అమెరికా సంయుక్తరాష్ట్రములందలి న్యూయార్కు నగరమునగల నౌకాశ్రయము (Harbour) న నమర్పబడిన లిబర్టీవిగ్రహము ఇది అమెరికాదేశమునకు ఫ్రెంచిదేశస్థు లొసంగిన బహుమానము దీనిఎత్తు ౧౫౧ అడుగులు దీనిని చేసిన పనివానిపేరు బార్తోల్డీ (F. Bartholdi) అనియు, క్రీ. శ. ౧౮౮౬ సంవత్సరమున ప్రతి ష్ఠింపబడినదనియు చెప్పబడినది. ఇది విశ్వదీప ముల బ్రజ్వరించి స్వాతంత్ర్యమునకు వెలుగు జూపించు చుండును

కంచుతో గంటలు, చెంబులు,పోయుట యనా దిగ భరతదేశమునఁ గల విద్యయె. హిందువుల దేవస్థానములందు కంచుగంటలు వ్రేలఁదీయఁబడి యుంట సుప్రసిద్ధమే. రామాయణమున కంచు ఆయుధములం గూర్చిన ప్రశంసలుకలవు. కంచు నందు నాదమును చక్కగ నిలిపి పాటం బాడు గుణము కలదుగాన నోంకారనాదముం బలుకు నటుల పనను, దళసరి, ఆకారపరిమాణములు లెక్కప్రకారము కుదిర్చి, నాదముం బల్కు గంట లెన్నియో యనాదిగ జేయఁబడి దేవస్థానముల నమర్పఁబడియుంట సుప్రసిద్ధమే.

ప్రశస్తమైనకంచుచిలుముపట్టదుగాన, దానితో నన్నముం దిను గిన్నెలు పోతపోయుదురు. ఉత్తర హిందూస్థానమున కంచుపళ్లెములందు భుజించు చుండుట సర్వసామాన్యమే.

కంచుగంట ధ్వనికిప్రసిద్ధమేగాన, అధికప్రసంగ మూరక నదేపనిగ విధివిరామములు లేక చేయు వారిని కంచుగంటగ పోల్చి సామెత బల్కుదురు. ఎంతకొట్టినను దుర్గుణములు వీడక దెబ్బలను సరకుగొనని వారిని 'కంచుగోలు'అని యనుటయుం గలదు

గంటలకుఁ బనికివచ్చునటుల పాళ్లంగూర్చిన కంచున కాంగ్లమున Bell metal అని పేరు. కంచునం దించుక భాస్వరము భాగముం గూడ గల్పిన నది గట్టిపడిన లోహమగును. ఆకంచుతో నోడలనుముందునకు నడపు యంత్ర చక్రములకు రేకులం జేయుదురు ఈజాతి కంచు నకు Phosphor Bronze అని ఆంగ్లనామము.

ఆయుర్వేదవైద్యులు కంచును క్రమముగ శుద్ధిజేసి భస్మముగ నొనర్చి వాడుదురు. అది త్రిదోషములను శమింపఁజేసి ఆరోగ్యమును స్థిర పర్చుననియు, చక్కగ శుద్ధికాని కంచుభస్మము పైత్యవికారము, శ్లేష్మోద్రేకము, విదాహములం గల్గించుననియు, దానికి విరుగుడు చింతపండుపులు సనియుఁ జెప్పఁబడినది.

కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా? — ఆంధ్రలోకోక్తి.

కంజంక్షనులు (Conjunctions) — సంధియని యర్థము. ఎస్ట్రానొమీ శాస్త్రమున

గ్రహణ సందర్భములను, అమావాశ్యలందు భూమి, చంద్రుడు, సూర్యుడు, ఒకేవరుసగ నుండుట కీ పేరిడియున్నారు. (గ్రహణములు, ఎస్ట్రోనొమీ చూడుడు).

కంటకత్రయము — ఆయుర్వేదవైద్య శాస్త్రమున వాకుడుచెట్టు, నేలములగచెట్టు, పల్లేరుచెట్లకుం గంటకత్రయమని పేరు.

కంటక ద్వీపము — బంగాళములోని బర్ద్వాన్ మండలమున నిప్పుడు కట్వాయని పిలువఁబడుచున్న పురము. దీనికిఁ దొల్లింట కంటకనగరమనియుఁ బేరుండెను. కంటకద్వీపము కాలము గడచినకొలఁది కటద్వీపమై, కాటాదియాయై కట్వాగా మారెనట.

ఇది చైతన్యుల యాత్రాస్థలము. చైతన్యదేవుఁడు తన ఇరువదినాల్గవయేట నిల్లువిడచి యిట కేశవభారతి యనుపేరుగల గోసాయికి శిష్యుఁడై యాయనవలన చైతన్యవైష్ణవదండి యాయెను. అప్పుడు తీసివేయబడిన యాయన తలవెంట్రుక లొక చిన్నదేవళమున భద్రపఱచి యున్నారు. మరియు చైతన్యస్వామియొక్క యాకృతి (Autograph) కట్వాకు దక్షిణముగ ౧౮ మైళ్ల దూరమునఁగల దండూరను గ్రామమున గలదు. కట్వాకుత్తరమున నాల్గుమైళ్లదూరమున ఝూమత్పూరను గ్రామము చైతన్య చరితామృతము రచించిన కృష్ణదాసుకవిరాజునకు నివాస గ్రామము. కట్వాకు నైఋతిదిశగా ౧౫ మైళ్ల దూరముననున్న నన్నూరను గ్రామము పెక్కు చైతన్యవైష్ణవగ్రంథముల రచించిన చండీదాసు జన్మస్థలము. కట్వాకు మహమ్మదీయ ప్రాబల్య కాలమున మూర్షిద్‌గంజియను మహమ్మదీయ నామ మీయబడెనటకాని, ఎవ్వరు దానిని వాడుచుండుట మాత్రము లేదు.

కంటకన్యాయము — కాలిలోముల్లు విరిగితే మరియొకముల్లుతోఁ దీసి, పిదప రెండు ముళ్లను పరిహరించుకుందురు. ఒక శత్రువు నింకొక శత్రువు సాహాయ్యమున నడంచివైచి యిద్దరిం బరిహరింపవలయునని భావము.

కంటకారీత్రయము — ఆయుర్వేద వైద్యశాస్త్రమున వాకుడు, రేవటిదూలగోవిల, నల్లి చెట్లకు కంటకారీత్రయమని పేరు.

కంటత్రయము - త్రికంటముచూడుడు.

కంటికి దగులదగిన పుల్లను మొదటనే ఉత్తరించవలసి యుండును- అనగా శత్రువుని ఆదియందే దూరముగ నుంచవలసి యుండునని భావము. ఆంధ్రలోకోక్తి

కంటికింపైతే కడుపున కింపగుట- ఆంధ్రలోకోక్తి.

కంటికి రెప్పా కాలికి చెప్పూ కూడా అయ్యేవాఁడు — అనగా చాల ఉపచరించే వాఁడని భావము. ఆంధ్రలోకోక్తి.

కంటికోష్టికానది - అయోధ్య పరగణాయందు రామగంగలో చేరినది. రామాయణము అయోధ్యాకాండము ౨౧ యందు ప్రశంసింపఁబడినది.

కంటేంగో (Contango) - వాణిజ్య సంబంధ పరిభాషా పదము. స్టాకు ఎక్సుఛేంజి వ్యాపారమునం దొక వ్యాపారమును ఒక తీర్మానపు దినమునుండి వేఱొక దినమునకు నిలిపి యుంచుట కీపేరు వాడుదురు. అట్టిదినమునకు Contango day అనియు నందురు.

కంట్రకము - ఈశబ్దము సరియైనది కాకున్నను వాడుకయందున్నది. కంట్రగించుటయన అడిపోయుట. అదేపనిగ నిందించుచుండుట యని

భావము. నిందించుటను, ఆడిపోయుటలను కంట్రకమని వాడుచున్నారు.

కంట్రాక్టు (Contract)-(వాణిజ్య సంబంధ పరిభాషా పదము). ఒకరికొకరు కొన్ని పనులం జేయుటకును, దానికి ప్రతి ఫలమును నిర్ణయించుకొని ఉభయులుఏర్పఱచుకొనిన సమాఖ్య కార్యము. అట్టిసమాఖ్యకు Contract note లేక Contract deed అని పేరు.

కంతకుబ్జసన్నిపాతము - సన్నిపాత దోషము చూడుడు

కంఠచామీకర న్యాయము- తనమెడనున్న కంఠాభరణము తానెఱుగకుండుట యని వేదాంత శాస్త్రమున చెప్పఁబడిన న్యాయము

కంఠరిగోత్రము - కపి ఉపగణము చూడుడు.

కంఠేరణిగోత్రము - జమదగ్ని వత్స ఉపగణము చూడుడు

కండెన్సుడ్ మిల్కు పరిశ్రమ (Condensed Milk)- పాలయందలి ద్రవపదార్థము ఆవిరియైపోవునట్లుచేసిన మిగిలినపదార్థమునకు సుక్రోజు లేక సీకరైను అనఁబడు శర్కర చేర్చిగాని, చేర్చకగాని యుపయోగింపఁబడు పాలకు Condensed Milk అనిపేరు.

ఈకండెన్సుడు మిల్కులో రెండురకములు గలవు. ౧ శర్కరచేర్చినది. ౨. చేర్చనిది. రెండురకములును గాలిప్రవేశింపఁజాలనట్లు సీలుచేయఁబడిన రేకుడబ్బాలతోడనే యితర దేశముల కెగుమతిచేయఁబడును.

సాధారణముగా మార్కెటులో రవానా చేయఁబడుచున్న Condensed Milk లో చాల భాగము పాలనుండియు, పాలయొక్క యుప పదార్థములగు (Skim Milk) మీగడ వేఱు చేయఁబడిన పాలు, మజ్జిగ, వెన్న మొదలగువానినుండియే తయారుచేయఁబడుచున్నవి.

ఉత్పత్తి చేయు విధానమును బట్టియు, వానిలో వేయు నుపపదార్థములను బట్టియు, Condensed Milk పలువిధములగు వర్తక నామములతో విక్రయింపఁబడుచున్నది. మధురపఱుపబడిన Condensed Milkలో Suckrose అనఁబడు నొకరకపు పంచదార కలుపుదురు.

లోనున్న ద్రవపదార్థము ఆవిరిమూలముగా నిగురునట్లు చేయఁబడి పంచదారకలుపని పాల పదార్థమునకు Evaporated Milk అని పేరు. ఇవియునుమధురపఱుపఁబడినCondensed Milk వలెనే గాలిచొరరాని రేకుడబ్బాలతోడనే ఇతర దేశముల కెగుమతిచేయఁబడును.

Plain Condensed Milk అనురకము Condensed Milk లో Suckrose చేర్చి - Sterilize చేయకుండా అమ్మకమునకు సిద్ధము చేయఁబడుపదార్థము.

Skim Milk వలన తయారుచేయఁబడి Suckrose కలిపిన Condensed Milk నకు Sweetened Condensed Skim Milk అనిపేరు

కండెన్సుడుస్విస్మిల్కు (డబ్బాపాలు) - స్విట్జర్లాండు దేశము చూడుడు.

కంత — ఇది వివాహములందు వధువునకు నాభరణప్రదర్శనము. ఇందు ఆభరణములను బంధువులకుఁ జూపుటయు, వానిని పూజించి వధువునకిచ్చి ధరింపఁజేయుటయు నడచు నుత్సవము జరగును. కంతయనిన దొంగతనముఁ గూర్చి యున్నదని తెలియుచున్నది.

కందకులేనిదురద బచ్చలికా? — ఆంధ్రలోకోక్తి.

కంద చెట్టు— లా **Tacca pinnatifida.** లేక **Arum campanulatum.** సం. ఓలః, అర్శోఘ్నః - చిత్రదండకః. కందదుంప రుచికరమగు శాకము. ఇందు పెక్కుజాతులు కలవు. ఆంధ్రదేశమున నెల్లూరు ప్రాంతములందు పైరగు పెద్దదుంపలు మొదలు, గంజాము మండలమున పైరగు చిన్నదుంప వఱకు పలు జాతులుగనున్నది. తంజావూరుమండలమున పైరగు పొడవుజాతి కందయు నీజాతులలోని దనియె చెప్పవచ్చును. ఇందు దురదగల్గినవి తరిగిన నెఱ్ఱని రంగు కన్పించును. అది యధమపుజాతిదని చెప్ప నగును ఇంక దురదలేనివి ఉత్తమజాతి అవి తరిగిన తెలుపు, లేక పసుపుపచ్చని రంగు కనపడెడిని. కందచెట్టునకు పసువులపేడ, లేక బాగుగ ముక్కని గెత్తమును ఎరువుగ వేసినచో దుంపలందు దురదకల్గునని చెప్పుదురు. కంద ఆరుమాసముల కాలమునకు సిద్ధమగును. ఐనను త్రవ్వకొనక వదిలిన తిరుగ నాటుపనుండియే మరుసటిసంవత్సరము వర్షములకు మొక్కపుట్టి దుంపపెద్దదగుచుండును ఇట్లు నీజాతిని వృద్ధి చేయవచ్చునందురు.

కంద దుంప భోజనపదార్థము. వేడిచేసి గురుత్వముగనుండి జీర్ణమగునది. జఠరమునకుం దీప్తినిచ్చి కఫము, మేదోరోగము, మూలవ్యాధి, వాతరోగముల నడంచి బలము, వీర్యపుష్టినిచ్చి విరేచనము చేయును. ఇంకను కడుపులోని బల్లలు, కడుపుబ్బరము, గర్భవాతముల నడంచి మేహరోగమును బలపర్చెడిని. కందకు కల్లు, తమలపాకులు, నెయ్యి, పులుసు, బెల్లము విరుగుడులని చెప్పంబడినది. (అడవికంద చూడుడు).

కందపీడాసనము — యోగశాస్త్రమునం జెప్పంబడిన ఆసనములలో నొకటి. రెండు మోకాళ్లను నేల నాన్చి వాటిపై నిలచి, రెండు పాదములను నాభికడ నుంచుట కందపీడాసన మనంబడును. ఇందువల్ల నాడులందుమలశుద్ధిగలిగి, అపానవాయువు క్షీణించును. కుండలినీప్రబోధ మగును. ప్రాణవాయువు సుషుమ్నగత మగు నని చెప్పంబడినది.

కందమూలపు దుంపల వ్యవసాయము – ఇది భరతదేశమునం దనాదిగగలదు. ఋషులనాడునుసైతము కందమూలాశనము చెప్పం బడినది ఇదిలేని సీమలవారిలో కొందఱు దక్షిణ అమెరికానుండి ఇటీవల రప్పింపంబడిన దనుచుం దురుగాని, ఇది పూర్వకాలములందు లేకపోలేదు. దీనికి వేర్వేఱు సీమలందు వేర్వేఱు పేరులు వాడుకయందున్నవి. గుంటూరు, బెజవాడ, బాదరు ప్రాంతములందు దీనిని గెనుసుగడ్డ యనెదరు. కొన్నిసీమలందు దీనిని చిలగడ మనియు, మోహనమనియునెదరు గాని నిజమునకవి ప్రత్యేకపు జాతి దుంపలుగ నుండుట గానవచ్చును.

కందమూలపు దుంప లెఱ్ఱని పైపొర రంగు గలవిగను, తెల్లనిపై పొరరంగు గలవిగను రెండు జాతులుగ నున్నవి. కొన్నిసీమల వారెఱ్ఱనివాటి నెఱ్ఱ దుంపలనియు, తెల్లని వాటిం దెల్లదుంప లనియుం గూడ వాడుచున్నారు తెల్లదుంప లధిక వాతముం గల్గించుకతన ననారోగ్యములని చెప్పం బడుచున్నవి. ఇవి భరతదేశమున భోజన పదార్థములుగ నున్నవి. ఇవి పూర్వకాలమున నడవులం దుండిన జాతులే.

తేలిక యయిన యిసుకభూములు, గరపభూములు కూడ వీటి కనుకూలములే. బాగుగా కుళ్లిన ఆకుల యెరువు, పసువుల గెత్తము, కాలిన బుగ్గి విస్తారమువీటి కెరువులుగ వాడంబడుచున్నవి. యకరమున ముప్పది బండ్ల ఎరువు పోసి కలియదున్ని, కలుపు పెరుగకుండశుభ్రము చేయుచుంట

గాన నగును. కందమూలపు త్రవ్వకు రెండు లేక మూడు కణుపు లుండునట్లు ముక్కలుగ నరికి వర్షముల ప్రారంభమున నాటి, వర్షములు కురియు తరి నీరు తోడనక్కరలేదు. నూతులనుండి నీరెడవలసి నచో చిన్నమళ్లనుగట్టి నీరు తోడి పారింతురు. మళ్లు తడియుచుగ పది యడుగుల చౌక ముండును. కణుపులనుండి వ్రేళ్లు ప్రారంభమై అవియే దుంపలుగ నేర్పడును. దుంపలను కొన్ని సీమలవారు గడ్డ లనియెదరు. తీగయొక్క కొనలనున్న లేత భాగములు విత్తనమునకుం బనికిరావు. అడుగు దూరమున కొకటిగ నాటుదురుగాని, అడుగున్నర దూరమున కొకటిగ నాటుట శ్రేయము, ఏల నన నిది విరివిగ తీగలం బెంచి పొలమంతయుం గప్పివేయును పిదప కలుపు పుట్టిన నదియే పెరుగలేక చచ్చును.

భూస్వభావముంబట్టి వారమున కొకతడిగాని పదిదినముల కొకతడిగాని, పదినేను దినముల కొకతడిగాని తగులుచుండునట్లులం జూడ వలయును. తీగలు వచ్చిన దాదిగ తీగలు నేలకాని నాటుకొనకుండ చూడవలయును. లేకున్న నిరర్థకము లగు వ్రేళ్లుపారి, అసలు దుంపల పుటు దగ్గించును. కందమూల మైదు నెలలు మొదలారు నెలలకు పండి త్రవ్వుటకు సిద్ధమగును. ఆకులు పండ బారుటం గాంచి రైతులు దీని నెఱుంగ గలరు. నీరు పారించుట మాని తొలుత తీగ- గోసివైచి వేళ్లు తావునందు నాటి ముందు విత్తనమునకై యుంచుకుని నీరు పోయుచు పెంచు చుందురు. కందమూలముం ద్రవ్వుతరి బారికెలపోటు దుంపలకుందగులరాదు. త్రవ్వుట యాలస్య మగు నెడల దుంపలు చిత్తగొట్టు నటులనై పుచ్చునుగాన, వెంటనే త్రవ్వకొన వలసి యుండును యకరమున కరువది రూప్యములు ఖర్చులు పోను లాభము వచ్చునని చెప్పం బడినది.

కందమూలము దుంపతీగ (గెనుసుగడ్డ) — లా. Dioscorea, aculeata. ఆంగ్ల. Country (or Sweet) potato. వీనిని దుంపలని సామాన్యముగ వాడుదురు. ఇవి ఎఱుపు, తెలుపురంగులభేదముచే ద్వివిధముగాన, వీనిని ఎఱ్ఱదుంపలనియు, తెల్ల దుంపలనియు నాడుదురు. గుంటూరు మండలమున గెనుసుగడ్డ లందురు. మరికొన్ని తావుల మాదిఫలపు దుంపలనుచుందురు కొన్ని సీమ లందివి యెక్కువ కోలగ వంకరలు గల్గియు, కొన్ని సీమల నెక్కువ వలముగల్గియు నుండెడివి. ఇందెఱుపురంగుగలవి శ్లేష్మమనియు, తెలుపు రంగుగలవి వాతదోషము నుద్రేకించు ననియు నందురు ఇవి భోజనోపయోగ పదార్థము. వాతముగల్గించి కోన సుద్దంగల్గించును. రక్తవృద్ధి, బలముగల్గించును. జ్వరము నుద్రేకించును. శ్లేష్మము గల్గించును. దీనికి విరుగుడు పంచదార, పాలు, ఉప్పు, మోరంగ చెక్క రసము నని చెప్పంబడినది

కందర్పతాళము — తాళములు చూడుము.

కందిచెట్టు - లా. Cajanus indicus. ఆంగ్ల Red gram లేక Pigeon pea. సం. ఆఢకీ, తువరికా, తువరీ, శణపుష్పికా అని పేర్లు. కందులు కందిచెట్టు కాచు కాయలలోని గింజలు. వీటి పప్పు భోజనపదార్థము. కందులందు పెద్దగింజలుగలవి శ్లేష్మము కాదు. చిన్నగింజలు పండు జాతి చాల శ్లేష్మము. కందిపప్పునందు దేహపుష్టి, బలము, జీర్ణశక్తి, రక్తమును శుభ్ర పఱచుగుణము, పైత్యములేని గురుత్వము గుణములుగ చెప్పంబడినవి. శ్లేష్మవాతమును, మేహ పైత్యమును, కుసుమరోగమును బలపఱచు దుర్గుణములు కలవని చెప్పంబడినది.

అజీర్తిని, కఫమును, గ్రహణిని, జ్వరమును జ్వరాతిసారమును, వాతమును నివర్తించును. వాతకొప్పులకు కంబళులు వేయించి కాచిన నిమ్మళించునంటురు. దీనికి విరుగుడులు ఉదకము, వామము, ఉప్పు, కరక్కాయ, శొంఠి, దీని చూర్ణము, పిప్పళ్లు, నెయ్యి, తేనె, పులుసు, మజ్జిగ, కలిసీళ్లు.

కందిపొడిరాయి (Sand stone) — ఇది గ్రనైటువలె గట్టిరాయి కాదు. గ్రనైటు రాయి కొన్ని కారణములచే పగిలి గుండయ్యి తిరుగ మట్టితోకలసి యారుముబడి నదీపాక మున Mineral matter అధికముగ గల్గియుండిన గట్టిగను, తక్కువగ గల్గియుండిన కేవలము పిండిరాయిగను ఉండెడిని. ఇంకుందు రాతిపదార్థము Quartz, Crystal powder ముఖ్యముగ గలిగియుండునని పరిశీలనవలన తేలినది. Felsparmica మొదలగు ఖనిజపదార్థములుకూడ నుండునంటురు. పంకమునందు బురద, సిలికా, సున్నముగూడ నుండుటకలదు. ఈజాతి రాళ్ళు ఎఱ్ఱగను, పసుపుపచ్చగను, ఆకుపచ్చగను ధాతువులంగల్గియుంట కలదు ఎఱ్ఱనిధాతువు కలదానిని ఎఱ్ఱకందిపొడిరాయి యనెదరు. ఇదియె విస్తారముగ నుండును. ఇది నల్లఅభ్రకమాదలి యినుము వలన గల్గుచుండురంగు.

గ్రనైటురాయి యాదలి ఖనిజములును, కందిపొడిరాయియాదలి ఖనిజములును ఒకేరీతి నున్నను, ఇది తిరిగి చేయంబడుటచే చాల మెత్తని దిగ నుండి గట్టిని గొల్పోవును. ఈభేదముచేయం బడు విధానభేదములచే గల్గినది.

రసాయనశాస్త్రమున దీనికిDetritic Stone అనిపేరీయంబడినది. Detritus అనిన రాతిపొడు అని యర్థము.

కందిరీఁగ, తేనెటీఁగ — కందిరీఁగలు తేనెటీఁగలు కుట్టినేని జరగుపని ఇది:- ఈకీట కములకు మొగమున నొకసూదియగుముల్లుండును. ముల్లు గొట్టములోన గుల్లగనుండి యంకు మంట గలుగజేయు విషముండును. కందిరీఁగ కుట్టుటయన నాముల్లునుగుచ్చి విషమునిడుట. తోడనే కుట్టిన చోట మంటకల్గును

పిదపకందిరీఁగ తనకాలుసేతులనటనాని తాను గుట్టిన గాయపుగుంటనుండి తనముల్లును బయటికి పెరుకుకొనవలసి యుండును. అంతదనుక వ్యవధి లేకుండనే కుట్టబడిన యాతఁడా కందిరీఁగం బరిమార్చును లేకున్న బలాత్కారముగ నటనుండి త్రోసివేయును. ఈబలాత్కారపుకార్యమున తన ముల్లు విఱిగిపోవ కందిరీగ (బ్రతికియుండెనేని) బయటపడును ఆముల్లు విరిగిన గాయమే ఆయీఁగమృతికి త్వరలో కారణము ఐను.

తేనెపట్టునందు ఒక తల్లియీఁగయు, తక్కిన తేనెటీఁగల సముదాయమును ఉండును. తక్కిన సామాన్యపుటీఁగలే ఇట్లు కరచునవి. తల్లియీఁగ తన జాతినైరిపైమాత్రమే కలహించి దాడివెడలుంగాని, సర్వసాధారణముగ తేనెపట్టునకై వెడలి వారితో కలహింప నిచ్ఛగింపదు. (ఈఁగ చూడుఁడు)

కందు లేక కండు గోత్రము — పరాశర గణము చూడుఁడు.

కందుక తాళము — తాళములు చూడుఁడు.

కందుకూరి సీమ – ఇప్పటినెల్లూరి మండలములోనున్న కందుకూరిప్రాంత దేశమని యర్థము. ఒకప్పుడు దీని ఉచ్చకాలమున కృష్ణానది మొదలు పినాకినీ (పెన్న) నదివఱకు కందుకూరిసీమగాఁ బరగుచుండెను.

కందుకూరి రుద్రయ్యాచారి కవి- ఆంధ్రకవులలో మధ్యకవులందు పేర్కొనఁబడిన వాఁడు. విశ్వబ్రాహ్మణుఁడు. తండ్రిపేరు పెద

లింగన్నాచార్. గుంటుపల్లి భాస్కరునకు ఆస్థానకవి. క్రీ. శ పదునేడవ శతాబ్దారంభము నందుండినవాడు. అనగా ౧౬౨౦ ప్రాంతము. రచించినది నిరంకుశోపాఖ్యానమను ప్రబంధము

కందుల వ్యవసాయము — కందుల వ్యవసాయము ఆఫ్రికాదేశమునుండి తక్కిన దేశములకు వ్యాపించినదని వాడుకగలదు. భరతదేశమునందేగాక ఆసియాఖండ మంతటను, వెస్టు ఇండీసుదీవులందునను పైరుచేయబడుచున్న పప్పు దినుసునకు. ఇందైదు భేదజాతులు కలవు పెద్దగింజలుగల జాతిని పెద్దకందియనియు, కొందలు గోండ్లకందులనియు నందురు ఇది అధమపు జాతిగ నెంచబడుచున్నది మధ్యరకపు కందులు సర్వసాధారణపుజాతి చిన్నగింజలుగల దానిని చిటికందులనియు నందురు ఇది యుత్తమ జాతిగ నెంచబడుచున్నది. ఇవి ఆంధ్రదేశము నందు నాలుగు జాతి కందులు గుంటూరు ప్రాంతము చిటికందులజాతియు, నైజాము రాజ్యమునందలి సిద్దిపేట ప్రాంతముల విస్తారముగ పైరగు పెద్ద జాతి కందియు, మిగుల రుచ్యములగుట నెక్కువ ధరకమ్ముడుపోవుట కలదు గుజరాతు దేశమున తెల్లనిరంగుగల కందులు రెండుజాతులు కందులు పైరుచేయుబడుచున్నవి

ఎఱ్ఱరంగుగల రేగడభూములందు పైరు చక్కగా నగును. నల్లరేగడి భూములందునను, ఇసుకగలసిన మట్టిభూములందునను ఒక మోస్తరుగా పైరగును ఇసుకయందు కందిచేను పెరుగక గిడసబారి చచ్చిపోవును. వర్షములు అధికముగ సరిగా పడకుండిన కందిచేను చక్కగా పెరిగి ఫలించదు. దీనిని సజ్జ, జొన్న, నువ్వుచేల యందు కల్పిగాని ప్రత్యేకముగగాని వేయుచుందురు. మెట్టవరితో కల్పి కొన్ని తావులందు వేయుదురు. వర్షములేక నీరులేడిపిన మంచి పంట లభింపదు. కందిగింజల పైపొట్టు పశువులకు మంచియాహారమగును. కందిచెట్లుంగాల్చిన బూడిదతో తుపాకిమందు చేయుచుండిరి. కంది పప్పు భరతదేశమున భోజనపదార్థముగ వాడంబడుచున్నది.

ఇపుడు సంయుక్తరాష్ట్రమునందలి కొన్నిచోట్ల ప్రాంతములయందు ప్రశస్తమైన కందిపప్పు ఇటీవల సర్వప్రాంతములకు వ్యాపించి రుచ్యమైన భోజన పదార్థముగ నుపయోగింపబడుచున్నది.

ఆంధ్రదేశమునందు కొన్నిచోట్ల కందిచెట్లు వృక్షములవలె పెరిగి యేటేట కాయుచు నారు సంవత్సరములవఱకు జీవించు నొక జాతి కలదు. కాని యిది విరివిగా పైరుచేయబడుటలేదు.

కంపనసన్నిపాతము — సన్నిపాత దోషము చూడుడు

కంపవాతము — ఎగురువాతము చూడుడు.

కంపస్, దిక్కులుచూపు యంత్రము — ఇది క్రీ. శ ౧౧౧౯ లోనే దీనిని చీనావారెఱిగి యుండిరని తెలియుచున్నది. మార్కోపోలో, చీనాయందుద్యోగము చేసి క్రీ. వె. ౧౨౬౦ లో యూరపున కొక కంపసు దెచ్చెననియు,

అమాల్ఫీ కాపురస్తుడగు Flavio Gioja అను నాయన (నేపిల్సునందునావికుడు) క్రీ. శ ౧౩౦౨ లో Compass Needle ను వ్రేలాడదీయుటను కన్పెట్టెననియు, తర్వాత ౧౪౯౨ లో కొలంబసు దీని Variation కనిపెట్టెననియు, తర్వాత ౧౫౭౬లో Wappeag కాపురస్తుడు Robert Normand అను నాయన Dip of nēedle ఏర్పర్చి యభివృద్ధి పర్చెననియు, తరువాత Mr. William Barlowe అను నాయన

౧౭౦౮ లో Hanging Compass ను Compass box ను రచించెననియు చెప్పఁబడినది. Measuring compass యంత్రము క్రీ. శ. ౧౬౦౨ లో Hesse కాపురస్తుఁడు Jos Bing అనునాయన కనిపెట్టెనట. (దిక్కులచూపు యంత్రము చూడుఁడు). ఇది సూదంటు రాతియందు గల శక్తిసహాయమున సూత్రము మొదలగు పదునారు దిక్కులం దెలుపు సాధనము, ఓడలు సముద్రమధ్యమున నడచుతఱి రాత్రులందు దిక్కులు తెలియకుండుంగాన నీయంత్ర (Mariner's Compass) సాహాయ్యమున దిక్కుల నెఱింగి యోడల నడుపుకొనెదరు. (దిక్కులుచూడుఁడు). వృత్తములంగీయు పనిముట్టునకుం గూడ Compass అని పేరు గలదు.

కంపిలానగరము (కాంపిల్యము లేక కాంపిల్యనగరము) — దక్షిణ పాంచాలమునకు తొల్లిటి రాజధానిగా నుండిన పురము. పాంచాల దేశము చూడుఁడు. ఇది ద్రుపదమహారాజునాఁటి రాజధాని చర్మన్వతీ నదీ తీరము దనుక నిది వ్యాపించియున్నదని తెలియుచున్నది.

కంపిల్లకము - లా. Mallotus philippinentis అనియు Rottlera tinctoria అనియు, సం కంపిల్లక, రక్తచూర్ణక, లోహితాంగ యనియుం బేర్లు.

ఇది వైద్యోపయోగకరమైనది. కారము, చేదు రుచులు గలది. ఇది ముదిమిం బోగొట్టునదిగ చెప్పఁబడిన యోషధి. కాకజేసి విరేచనము గల్గించునది.

దీనిచూర్ణము కడుపునొప్పి, కఫము, గుల్మము కాస, శ్వాస, క్రిమి, వాతమున కల్గిన ఎక్కిళ్లు, వ్రణములు, శూలలు, పైత్యభ్రాంతులు, ఉదర రోగములు, మలబద్ధముల నడచి ఆకలిం జక్క పఱచి, యౌవన బలమున శరీరము నిల్పునని చెప్పఁబడినది.

కంబల నిర్ణేజనన్యాయము - కంబళి నుతుకుట యని యర్థము తన పాదములపై కంబళి నుతుకుటవలన కంబళియందలి మురికియుం బోవును. తనకాళ్లయందలి ధూళియు (మురికియు) వదలును. రెండు ఉపయోగములని భావము.

కంబలబర్హి - అత్రి, చంద్ర, యాదవ, క్షత్రియుఁడు. తండ్రి అంధకుఁడు. సోదరులు భజమానుఁడు, శుచి, కుకురుఁడు.

కంసాలాయన గోత్రము - విధృవ గణము చూడుఁడు.

కంసుఁడు - అత్రి, చంద్ర, యాదవ క్షత్రియుఁడు తండ్రి ఉగ్రసేనుఁడు కంసునకు దేవకీదేవి సుతుని వలన మరణమని జ్యోతిష్కులు చెప్ప, వారిం జెరసాలయందుంచి నిర్బంధము జరిపెను వారిపిల్లలం బెక్కండ్రను బలిమార్చెను. ఎట్టకేలకు శ్రీకృష్ణునితో కలహించి నిహతుఁడయ్యెను. ఈతని మామగారగు (మగధ నృపాలుఁడు) జరాసంధుఁడును శ్రీకృష్ణునిపైఁ బగబూని యుండి యాతనితో కలహమున నిహతుఁడయ్యెను

కకుత్స్థుడు (పురంజయుడు) — మరీచి ఇక్ష్వాకుసంతతి సూర్యవంశ క్షత్రియుఁడు. తండ్రి వికుక్షి. పితామహుఁడు కుక్షి. సోదరుఁడు బాణుఁడు. సుతుఁడు అనరణ్యుఁడు లేక అనేనస్సు. మఱియు సుయోధనుఁడను నామాంతరమును కలవాఁడు. ఈతఁ డొకరాక్షసునితో దేవహితార్థము సంగర మొనర్పవలసివచ్చి, వృషభరూపుఁడగు దేవేంద్రుని మూపురముపై నెక్కి యుద్ధ మొనర్చుటంజేసి ఇంద్రవాహనుఁ డనియు, వారిం జయించుటచే పురంజయుఁడనియు పేరందినవాఁడు. ఈతనిసోదరుఁడు బాణుఁడుగ కొన్ని తావుల గానన య్యెడిని.

ఈసంతతివాఁడగు వేఱొక కకుత్స్థుఁడుకలఁడు. తండ్రి భగీరథమహారాజు కుమారుఁడు అంబరీషుఁడు

కకుద్దేవి — దక్షప్రజాపతి కుమార్తె ధర్ముని భార్య.

కకుద్మి — అనువంశ క్షత్రియుఁడు. తండ్రి పేరు రైవతుఁడు. కుమార్తె రేవతి. అల్లుఁడు శ్రీకృష్ణుని జ్యేష్ఠసోదరుఁడగు బలరాముఁడు

కక్కిన కుక్కవద్దకు కన్న కుక్క వద్దకు పోవుట అపాయకరము — ఆంధ్రలోకోక్తి

కక్కుపాలచెట్టు — లా Zizyphus trinervivus ఇది వైద్యోపయోగమగు వనౌషధి. దీనియాకు కషాయము పొక్కు, సవాయి, సెగ, వ్రణములవలన చెడిన శరీరమందలి రక్తమును శుభ్రపచ్చి రోగనివృత్తి గల్గించునని చెప్పఁబడినది

కచి బీహారు సంస్థానము — ఇది భూటాన్ దేశమునకు దక్షిణముగానున్న స్వదేశ సంస్థానము మహారాజు బ్రహ్మసమాజ మతస్థుఁడు కుచిబీహార్పురము రాజధాని.

కచుఁడు — తండ్రి బృహస్పతి తల్లి తార శుక్రాచార్య శిష్యుఁడై యాయనను డి మృతసంజీవనివిద్య నేర్చినవాఁడు. మృతసంజీవని విద్య యీతనికి మ్పటకు తొలుత శుక్రుఁడు వెఱచెగాని పుత్రికయగు దేవయాని ప్రోత్సాహమున నట్టకేలకిచ్చెను దానిప్రతిఫలముగ దేవయాని తన్ను పరిణయమగుమనికచునిఁగోరెను. ఆతఁడు గురుపుత్రికగాన తగదని యామెను నిరాకరించెను. ఆమె యలిగి మృతసంజీవిని విద్య నీకు ఫలింపకపోవుఁగాకయని శపించెను. కచుఁడు మృతసంజీవని నుపయోగించఁజాలక పోయెను గాని, యాతని శిష్యులుపయోగింప వీలయ్యెను. దేవయాని పిదప యయాతిమహారాజుం బరిణయమయ్యెను.

కచ్చడికాయచెట్టు — ఇదియు ఈదెపండువంటి నారింజజాతిలోనిది కాయ పుల్లగ రుచిగా నుండును ఆయుర్వృద్ధి నొసంగు నంతటి యారోగ్యకరమని చెప్పఁబడినది కండ్లకు చలువజేయును. చర్ది, దాహము, మూలవ్యాధి, వాతదోషములను శమింపజేయును

కచ్చిదేశము— కచ్ఛదేశముచూడుఁడు.

కచ్చిస్టేట్సు — బొల్లింటి భరుకచ్ఛ దేశము ఇది అర్ధచంద్రాకారముగనున్న ద్వీపకల్పము. దీనికిం దక్షిణమున కచ్చి సాయుత్తాగ్రగుడ సముద్రము (గల్ఫాఫు కచ్చి) కలదు. దీనికిని సింధుదేశమునకును నడుమనున్న మెరకతంపరకు రన్నాఫు కచ్చి యనియు, గ్రేటు రన్ననియు ననుచున్నారు. ఇది ఇసుకమయమగు పల్లపు, ప్రదేశము. సొతు వెస్టుమాన్సూనుల (వర్ష) కాలమున నిరుండును. తక్కినకాలములం దెండి పోవుచుండును ఈ ప్రాంతముల నడవిగాడిదలు తిరుగుచుండును ఈఁగలు విస్తారము. దేశమున హిందువులు, మహమ్మదీయులు చెరిసగముగ నున్నారు. దేశమేలు ప్రభువునకు మహారావని బిరుదము కలదు ఆయనకులోఁబడిన సామంత రాజులు రెండువందలమంది యున్నారు. భుజపురము (భూజ్) రాజధాని. ఇది దేశమధ్యమందున్నది సముద్రతీరమందున మాండవిపురము రేవుపట్టణము. క్రీ. శ. ౧౮౧౯ లో కల్గిన భూకంపము దేశమున చాలభాగమునష్టపర్చినది.

కచ్చూరపుచెట్టు — లా. Curcuma zedorea అనియు, Curcuma zerumbet అనియును, ఆంగ్లమున Round zedoary అనియు, సం కచ్చురా, కచ్చూరికా, గంధ

కచ్చూర, చంద్ర యనియుం బేర్లు కలవు. ఇంకను కొందఱు గంధాఢ్య (జవ్వాది) యనియుం గూడ కచ్చూరమునకు పేరు వాడియున్నారు. మఱికొందఱు చంద్రమూలిక యని వాడిరి ఇవి సువాసనగల్గిన దుంపలు (అల్లమువలెనే భూమి యందు పారునవి). కఫవాతము, ఉబ్బు, పార్శ్వపునొప్పులు మొదలగు తలనొప్పులు, గొంతుకయందలి నుస, జలుబు, పొండుపు, పైత్యము, దగ్గులు, మేహదోషములు, వ్రణములు, శ్లేష్మము, సన్నిపాతముల నివారించునని చెప్పఁబడినది.

శ్రీగంధముతో దీనిని పరిమళమునకుం గల్పు చుందురు. మఱియు గంధకచ్చూరమని ఇంకొక శ్రేష్ఠమైన జాతిభేదము కలదు అది వెగటు చేదు రుచులంగల్గి వాతము, కడుపులోనిబల్లలు,(గుల్మ) మూలవ్యాధి, నీరసముల నడంచును. దీనిం గొందఱు పెద్దకచ్చూరమందురు. సంస్కృతమున గంధమాదిని, గంధమూల, గంధమూలిక, వేదముఖ్య అని యందురని తెలిసెడిని.

కచ్ఛదేశము, కక్షదేశము, అశ్వకచ్ఛము, మరుకచ్ఛము, కోటీశ్వర దేశము, కచ్ఛేశ్వరదేశము ఇప్పటి కచ్ఛి దేశము (Cutch)— రుద్రదమనుని శాసనమున దీని ప్రశంస కలదు మహాభారతము సభాపర్వ ౩౨ యందీదేశమునకు కోటీశ్వర దేశమనియు, కచ్ఛేశ్వరదేశమనియు పేరులు చెప్పఁబడినవి. బృహత్సంహిత ౧౪ యందు మరుకచ్ఛమని చెప్పఁబడినది. (మరు శబ్దమునకు సేద్యోపయోగముకాని యని యర్థము). ఇటుల చెప్పుట కాసకీ కచ్ఛనుండి దీనిని వేఱని చెప్పుటఁదెల్పెడిని. "ఇరానా" యన ఉప్పుపట్టయని యర్థము. కావున దాని క్లుప్తరూపమగు రాన్ ఆఫ్ కచ్ఛి అని ఈదేశమును వాడుచున్నారు. రాజధాని ఔదుంవర, లేక ఔదుంబర పురము. గుజరాతు నందిప్పుడు ఖేడాయనఁబడు కైరా పట్టణము కచ్ఛపుర సంజ్ఞకమనియు నందురు. ఇది వేత్రవతీ నదీతీరము. వేత్రవతి యిక్కాలమున బట్రాక్కు నదిగ నున్నది

కచ్ఛేశ్వరదేశము — కచ్ఛదేశము చూడుఁడు

కజిలిర్మాకునది — ఏషియామైనరు నందున్ననది. ఎఱ్ఱనది యని యర్థము తొల్లింటి పేరు హాల్యాసునది బ్లాక్సీయందు కలియును (ఏషియామైనరు చూడుఁడు)

కటకగవోదాహరణన్యాయము – ఆవరణలోని యావని యర్థము. ఆప్రు ఆవరణలో నుంచబడినకతన వెలుపలినుండి రక్షణకలదనియు, లోననే దానికేదేని విపత్తు సంభవించిన తప్పించుకొన వీలుకూడ లేదనియు ఇట్టి అపాయోపాయములు రెండును కలిసియున్నస్థితి యని భావము.

కటకము - ఉత్కలదేశమున నిప్పుడు ప్రధాన నగరమై యున్నది మహానది, ఖడ్జూరీ నదుల సంగమమున నదునుచున్నది ఇచట మహానది కడ్డముగ నానకట్టుంగట్టియున్నారు.

దీనికి తొల్లి వినీతపురమని పేరుండెను. (ఉత్కలదేశము చూడుఁడు).

కటకాముఖహస్తము - హస్తాభినయము చూడుఁడు. భరతశాస్త్రము చూడుఁడు.

కటకావర్ధన హస్తము - హస్తాభినయము చూడుఁడు భరతశాస్త్రము చూడుఁడు.

కటపయాది లెఖ్ఖవిధానము — ఈలెక్కవిధానము జనకరాగము (కర్తారాగము) ల సంఖ్య నెఱుంగుట కుపయోగింతురు. ఇది ఇంచుక చిత్రముగ దోచును. జనకరాగము యొక్క సంఖ్య నెఱింగినకతన దానియందలి స్వరములం దెలిసికొన వీలగును. దానిని ముందు వివరింతుము.

"కాదిదశ, టాదిదశ, పాదిపంచ, యాద్యష్ట" యని దీనికి మూలసూత్రము. దీనిని మనసునం దుంచుకొనవలయును. కాదిదశ యనగ 'క' మొదలు పదియక్షరములని భావము. టాదిదశ యనగ 'ట' మొదలు పదియక్షరములని భావము. పాదిపంచ యనగ 'ప' మొదలు ఐదక్షరములని భావము. యాద్యష్ట యనగ 'య' మొదలు ఎనిమిదక్షరములని భావము

సంఖ్య	౧	౨	౩	౪	౫	౬	౭	౮	౯	౧౦
కాదిదశ	క	ఖ	గ	ఘ	ఙ	చ	ఛ	జ	ఝ	ఞ
టాదిదశ	ట	ఠ	డ	ఢ	ణ	త	థ	ద	ధ	న
పాదిపంచ	ప	ఫ	బ	భ	మ					
యాద్యష్ట	య	ర	ల	వ	శ	ష	స	హ		

కర్తారాగములలో రెండవరాగము రత్నాంగి, ౧౬ చక్రవాకము, ౧౭ సూర్యకాంతము, ౪౬ షడ్విధమార్గిణి, ౪౮ దివ్యమణి, ౫౪ విశ్వంభరి, ౫౭ సింహేంద్రమధ్యమము, ౬౬ చిత్రాంబరి యనునవి యెనిమిదిరాగములు తప్ప, తక్కిన ౬౪ రాగములలో దేనియొక్కయైనను మొదటి రెండక్షరములు ఏయేపట్టులలో దొరకునో వాటిపైనుండు అంకెలను తిరగవ్రాసిన వచ్చునసంఖ్యయే యా రాగసంఖ్యయని తెలిసికొనిని. ఉదాహరణము- ధీరశంకరాభరణరాగముయొక్క ప్రథమాక్షరము ౯వ సంఖ్యకును, ద్వితీయాక్షరము రెండవసంఖ్యకును దిగువగ నున్నవిగాన ఆసంఖ్యలు ౯౨ అగును దానిని తిరగవ్రాసిన ౨౯ యగును అది ధీరశంకరాభరణరాగసంఖ్యగ తెలియవలయును

ఇట్లనే కామవర్ధని రాగముయొక్క ప్రథమాక్షరము ౧ సంఖ్యకును, ద్వితీయాక్షరము ౫ సంఖ్యకును దిగువగ నున్నవిగా ఆసంఖ్యలు ౧౫ అగును. దానిని తిరగవ్రాసిన ౫౧ యగును, అది కామవర్ధనిరాగముయొక్క సంఖ్యగ తెలియవలయును

ఇంక తక్కిన ఎనిమిది రాగములు ఈ క్రింది విధానముననే ప్రథమ ద్వితీయాక్షరములుగ (నిజముగా కున్నను) విభజింపఁబడవలయును. అట్లు విభజింపఁబడినచో పైపద్ధతులమేరకు రాగసంఖ్య తెలియనగును.

౨ రత్ నాంగి (ఇచట 'రత్' ఒకయక్షరము 'నా' రెండవ యక్షరము).

౧౬ చ క్ర వా కము (ఇచట 'చ' మొదటి అక్షరము 'క' రెండవ యక్షరము),

౧౭ సూర్య కాంతము (ఇచట 'సూర్య' మొదటి అక్షరము 'కా' రెండవ యక్షరము),

౪౬ ష డ్వి ధ మార్గిణి (ఇచట 'ష' మొదటి అక్షరము, 'డ్విధ' లోని 'డ'కి వత్తు లేకున్నను ఉన్నట్లు భావించి ఢ్వి అని చూడవలెను).

౪౮ దివ్యమణి (ఇచట 'వ్య' యందలి 'వ' అక్షరమునే రెండవ యక్షరముగ లెక్కించవలెను).

౫౪ విశ్వంభరి (ఇచట ప్రథమాక్షరము 'వ', ద్వితీయాక్షరము 'శ' అని చూడవలెను)

౫౭ సింహేంద్ర మధ్యమ (ఇచట 'స' ప్రథమాక్షరము 'మ' ద్వితీయాక్షరముగ (కాకున్నను తలంచి) చూడవలయును)

౬౬ చిత్రాంబరి (ఇచట 'చ' ప్రథమాక్షరముగను త్రా లోని 'త' ద్వితీయాక్షరముగను చూడవలయును).

ఇంక దీనియుపయోగముగు రాగసంఖ్యవలన రాగమునందలి స్వరముల నెఱుఁగుటగూర్చి వివరింపఁబడును.

౧ రాగము- ఏకచక్రమునందైనను షడ్జమ పంచమ స్వరము లొకేరీతి నుండుంగాని భేదములుండవు.

మొదటియారు చక్రములందు- అనగా ౧ మొ॥ ౩౬ వ చక్రము కడదనుక శుద్ధ మధ్యమస్వరమును, తక్కినయారు చక్రములందు అనగా

౩౭ వ రాగము మొదలు ౭౨ వ రాగము కడదనుకను ప్రతిమధ్యమ స్వరమును ఉండెడిని.

రిషభస్వరము- మొదటి మూడుచక్రములు, ఏడు, ఎనిమిది, తొమ్మిది చక్రములందలి రాగములకు అనగా ౧ మొదలు ౧౮ వ రాగము కడవఱకును,, ౩౭ మొదలు ౫౪ వ రాగము కడవఱకును శుద్ధ ఋషభ స్వరమును,

౪, ౫, ౧౦, ౧౧ చక్రములందలి రాగములకు అనగా ౧౯ మొ॥ ౩౦ రాగము కడవఱకును, ౫౫ మొదలు ౬౬ వ రాగము కడవఱకును చతుశ్శ్రుతిఋషభస్వరమును,

౬, ౧౨ చక్రములందలి రాగములకు అనగా ౩౧ మొదలు ౩౬ వ రాగము కడవఱకును, ౬౭ మొదలు ౭౨ వ రాగము కడవఱకును షట్శ్రుతిఋషభ స్వరమును ఉండును.

గాంధారస్వరము- ఒకటవ చక్రమున అనగా ౧ మొదలు ౬ వ రాగము కడవఱకును, ఏడవ చక్రమున అనగా ౩౭ మొదలు ౪౨ వ రాగముకడవఱకును శుద్ధగాంధారస్వరమును,

రెండు, నాలుగు, ఎన్మిది, పది చక్రముల రాగములందు- అనగా ౭ మొ॥ ౧౨ కడవఱకును, ౧౯ మొ॥ ౨౪ కడవఱకును, ౪౩ మొ॥ ౪౮ కడవఱకును, ౫౫ మొ॥ ౬౦ కడవఱకును రాగములందు సాధారణ గాంధార స్వరముండెడిని.

మూడు, ఐదు, ఆరు, తొమ్మిది, పదునొకండు, పండ్రెండు చక్రముల రాగములందు- అనగా ౧౩ మొ॥ ౧౮ కడవఱకు, ౨౫ మొ॥ ౩౬ కడవఱకు రాగములందునను, ౪౯ మొదలు ౫౪ రాగము కడవఱకును, ౬౧ మొ॥ ౭౨ రాగము కడవఱకును అంతర గాంధారస్వరముండును.

దైవతస్వరము - ప్రతి చక్రమునందు మొదటి మూడురాగములందు శుద్ధ దైవతస్వరమును, తర్వాతరెండురాగములందు చతుశ్శ్రుతి దైవత స్వరమును, తర్వాత ఒక్కరాగమునందు షట్శ్రుతిదైవతస్వరమును ఉండును. అన్ని చక్రములందు నిట్లేయుండును.

నిషాదస్వరము- ప్రతి చక్రమునందు మొదటి రాగమున శుద్ధ నిషాద స్వరమును, రెండవ, నాల్గవరాగములందు కైశికీనిషాద స్వరమును తక్కిన మూడవ, ఐదవ, ఆరవ రాగములందు కాకలీ నిషాద స్వరమును ఉండును అన్ని చక్రములందు నీవనసనే యుండును

ఈవిధమున కర్తారాగములందుండు స్వరముల అంతర్భేదముల నెఱింగిన, వాటి జన్యరాగములందు కూడ నా యంతర్భేద స్వరములే యుండు నని తెలియగలదు.

కటాయని గోత్రము — జమదగ్ని బీధాతపగణము చూడుడు.

కటాస్ — కటాక్షక్షేత్రము చూడుడు.

కటాక్షక్షేత్రము (కటాస్ (గ్రామము) — పంజాబునందు జీలంజిల్లా పిండుదాదన్ఖాన్ తహస్సీలులో నార్తు వెస్ట్రన్ రెయిల్వే ఖేవ్రాస్టేషనునుండి పదునొకండున్నర మైళ్ల దూరమున గల గొప్ప యాత్రాస్థలము.

ఇట నొకపుష్కరిణి శివాజ్ఞచే నిర్మింపబడిన దట. ఇది అజ్మీరువద్ద పుష్కరిణివంటి దందురు. ఇట సప్తదేవస్థానములు కలవు. ఇవి పాండవ నిర్మితము లందురు. వారిట కొంతయరణ్యవాస మును గడపిరట. పుష్కరిణియందు చైత్రమాస మున లక్షమంది జనులు స్నానము లొనర్తురట.

కటికనేని రామయ్యకవి — ఆంధ్ర కవులలో నాథునికులందు పరిగణింపఁబడినవాఁడు.

ఈ కవి పద్మనాయక కులజుఁడు (వెలమవారు), చెరుకుమాళ్ల గోత్రము. తండ్రిపేరు సూర్యనారాయణింగారు. తల్లిపేరు బుచ్చమ్మారావుగారు.

రచించినది కువలయానందప్రకాశము ఇది అలంకార శాస్త్రమగు కువలయానందమునకు ఆంధ్రపద్యరూపకావ్యము.

కటుకరోహిణి చెట్టు — లా. Pierorrhias kurroa అనియు, Helliborus niger అనియును, ఆంగ్ల Hellibore అనియును, స. ఆమఘ్నీ, కటుకా, కృష్ణబేధా అనియును పేరులు కలవు. ఇది నల్లనిది తెల్లనిది యని ద్వివిధము. అందు నల్లనిది శ్రేష్ఠము. తెల్లనిది అపాయకరముగాన నతిజాగ్రతగా వాడవలయును. కటుకరోహిణి పంచతిక్తములలో నొకటిగఁ జెప్పఁబడినది ఇంక ప్రధానము వేరు మాత్రమే

నల్లకటుకరోహిణి- వెగటు, చేదు రుచులఁగల్గి నాలుక తిమ్మిరెత్తఁజేయును. ఎలుక, తేలు, జెర్రి వీటి విషమును హరించును. గాఢవిరేచనము వమనము గల్గించును. చూర్ణముగాని, కషాయముగాని జాగ్రతగా లోనికిచ్చిన స్త్రీల ఋతురక్తమును వెడలించును. గుల్మరోగము మొదలగు నుదరరోగములు ఉన్మాదము (పిచ్చి), పక్షవాతము, వాతరోగములు, శ్వాసకాసలు, శీతజ్వరములు మొదలగు జ్వరములు నివృత్తియగును. పైన పట్టు వేసినగంధముతో గుండెలలోని నొప్పి తగ్గును. కటుకరోహిణి కల్గించు దోషములకు బాదంగురు (కతేరా), బాదంపూస విరుగుడులని చెప్పబడినది.

తెల్లకటుకరోహిణి- ఇది నల్లకటుకరోహిణిం బోలి తెల్లగ నుండును. ఇదియును వేరే. ఇది ఎక్కువ దారుణవిరేచనములను వమనములను గల్గించును. కొంత అధికమైన ప్రాణముం గూడదీయునంతటి ఘోరమైనదిగాన నందఱు తఱచు వాడరు.

ఉదరరోగములు, ఉన్మాదము, మూర్ఛలు, తలత్రిప్పు నివృత్తియగుననియు, పైపూతచే తామర, పల్లికలు, దద్రు మొదలగు చర్మరోగములు మానుననియు చెప్పఁబడినది. ఇది కల్గించు దోషములు తలతిరుగుడు, తలదిమ్ము, వణుకు, మూర్ఛ అధికముగ వాడినని కల్గునని చెప్పఁబడినది.

కటుకి గోత్రము — గవిష్ఠరగణము చూడుఁడు.

కటుచాతుర్జాతకము — ఆయుర్వేద వైద్యశాస్త్రమున ఏలకులు, ఆకుపత్రికము, దాల్చినచెక్క, మిరియాలు, ఈనాల్గింటికి కటుచాతుర్జాతక మని పేరు

కట్టుకథ (Fable) — కథనము అనగా చెప్పఁబడినది. జరిగినచరిత్రను జరిగినట్లు యథార్థముగా కథనమొనర్చి చెప్పినదానికిఁ గథ యని పేరు. కల్పించి చెప్పినదానికి కట్టుకథయని పేరు. కట్టుకథ కల్పితముగాన నిందు నసాధారణపు శక్తులుకొన్ని కొందఱికిఁగల్పింపబడుట సహజము. మృగములు, పక్షులు మొదలగునవి మాటాడునట్లు, అచేతనములు చేతనములవలె చూచినట్లు, పనులు జేసినట్లు మొదలగునవి కట్టుకథలయందు గాన్పించును ఈకల్పనాకథలకు ఈసప్పు ఫేబిల్సు ఉదాహరణములుగ జెప్పవచ్చును.

కట్ట వరదరాజభూపతి — ఇతఁడు శ్రీకృష్ణరాయసార్వభౌముని యల్లుఁడగు అళియ రామరాయల పినతల్లి కొమరుఁడు. క్రీ. శ. ౧౬౫౦ సంవత్సర ప్రాంతమువాఁడు. ఇతఁడు రచించినది శ్రీరంగమహాత్మ్యమను పద్యకావ్యము. శ్రీరంగనాథునకుఁ గృతినిచ్చెను.

ఇతనిది మృదువై, మాధుర్యమై, ప్రాచీనకవుల కవితంబోలిన గమనికగల కవిత్వము. వేఱొకకవి శైరవుండను బ్రాహ్మణుఁడొక శ్రీరంగమహాత్మ్యము రచించియున్నాఁడు. అది ఎక్కువ జటిలముగను, రసపుష్టిం దక్కువగ నున్నదని పరిశీలకులు చెప్పెదరు

వరదరాజభూపతి ఇంకను పరమభాగవతచరిత్రమును, ద్విపదరామాయణమును కూడ రచించెనట.

కట్టినయింటికి లోపములు చెప్పేవారు చాలామంది ఉంటారు — ఆంధ్రలోకోక్తి

కట్టెవంక పొయ్యి తీర్చును—(కట్టె-వంటచెరుకు, వంక=వంకర). ఆంధ్రలోకోక్తి

కట్లె చెట్టు— దీనిఆకుల రసము, చెక్కరసము లేక కషాయము, కారము, చేదు, వెగటు రుచులంగల్గి వాతపైత్య శ్లేష్మముల నివారించుచు విషదోషములను హరించును. ఉదరరోగములం దగ్గించును విరేచనములం గావించును దీని పండ్లను కూరచేతురనియు, అది వెగటుగనుండియు రుచిగానుండుననియు, చలువజేసి మూలవ్యాధిని, గుల్మమును, కఫవాతముల నడంచుననియుం జెప్పుదురు.

కట్ పర్సు (Cut Purse) — జేబులు కత్తిరించుదొంగ. పూర్వకాలమున నాంగ్లేయులందు సంచులలో డబ్బుంచుకొని మొలకుం గట్టుకొనువారట. జనసమ్మర్దము గలతావులలో నా మొలసంచులం గత్తిరించి డబ్బు దొంగిలించువారలకు Cut Purses అని పేరయ్యెనట. తర్వాత, ధరించు చొక్కాలు, కోట్లు మొదలగు వస్త్రములకు జేబులంగుట్టి అందు డబ్బు ఉంచుకొనుట వాడుకలోనికి వచ్చెనట. ఆజేబులం గత్తిరించి దొంగిలించువానికి పిక్‌పాకెట్ అని పేరయ్యెను.

కట్ యువర్ స్టిక్ అండ్ గో ఎవే (Cut your stick and go away)— నీచేతనైనపనిం జేసికొమ్ముపొమ్ము, అని నిరసనగా తూలనాడుటకీపదసముదాయము నుపయోగించుచున్నారు. పూర్వకాలమునాంగ్లేయులందు పాలు, రొట్టెలు మొదలగువాటి ననుదినము గృహములకుం దెచ్చి యమ్ముచుండువారు ఒక కఱ్ఱపై ననుదినమొక గంటునుబెట్టుచు నిచ్చుచుండువారట. కడకా గంట్లమొత్తముంబట్టి వారికి సొమ్ము చెల్లింపఁబడుచుండెడిదట. వేఱొకకఱ్ఱ దీని నకలుగ నమ్మునారికడ నుండెడిదట వాటి లెక్కలలో భేదాకలిగి కొనినవారు సామ్మీయక నిరసించుతఱి Cut your own stick and go (నీకఱ్ఱపై గంటుపెట్టుకొనిపో) అని నిరాకరించుచుండిరట నేఁటికాలమున నాయాచారము పోయినను, మాటసామెతయై వాడుకయందున్నది.

కఠోర గోత్రము — ఆయాస్య ఉపగణము చూడుఁడు.

కఠోర గోత్రము — ఔతథ్య ఉపగణము చూడుఁడు.

కఠోరకృత్ గోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

కడచి బ్రతికితిమని గంతులు వేయరాదు --- ఆంధ్రలోకోక్తి.

కడప జిల్లా — ఆంధ్రదేశములోనిది. చెన్నరాజధానియందుఁ జేరినది. ప్రత్తిపంట యీ జిల్లాయందధికము కడప ముఖ్యపట్టణము. ఇట నేత పరిశ్రమ కొంతవఱకు గలదు. గుత్తి, సిద్ధవట్టము వేఱుపట్టణములు. సిద్ధవట్టము దోసకాయలకు పేరందినతావు. మదనపల్లి సమశీతోష్ణస్థానము ఒంటిమిట్ట శ్రీరామక్షేత్రము. ఒకప్పుడీ ఒంటిమిట్టను బమ్మెరపోతరాజు నివాసముగు ఏకశిలానగరమని భ్రమగల్గుచుండెడిదిగాని పరిశీలనల వలన కాదని తేలినది.

ఈ కవి పద్మనాయక కులజుఁడు (వెలమవారు), చెరుకుమాళ్ల గోత్రము. తండ్రిపేరు సూర్యానారాయణింగారు. తల్లిపేరు బుచ్చమ్మారావుగారు.

రచించినది కువలయానందప్రకాశము. ఇది అలంకార శాస్త్రమగు కువలయానందమునకు ఆంధ్ర పద్యరూపకావ్యము.

కటుకరోహిణి చెట్టు — లా. **Pierorrhias kurroa** అనియు, **Hellıborus nıger** అనియును; ఆంగ్ల Hellıbore అనియును; సం. అమఘ్ని, కటుకా, తృష్ణబేధా అనియును పేరులు కలవు. ఇది నల్లనిది తెల్లనిది యని ద్వివిధము అందు నల్లనిది శ్రేష్ఠము తెల్లనిది అపాయకరముగాన నతిజాగ్రతగా వాడవలయును. కటుకరోహిణి పంచతిక్తములలో నొకటిగఁ జెప్పఁబడినది. ఇంగు ప్రధానము వేరు మాత్రమే.

నల్లకటుకరోహిణి- వెగటు, చేదు రుచులుగల్గి నాలుక తిమ్మిరెత్తఁజేయును. ఎలుక, తేలు, జెఱ్ఱి వీటి విషమును హరించును. గాఢవిరేచనము వమనము గల్గించును. చూర్ణముగాని, కషాయముగాని జాగ్రతగా లోనికిచ్చిన స్త్రీల బుతురక్తమును వెడలించును. గుల్మరోగము మొదలగు నుదరరోగములు, ఉన్మాదము (పిచ్చి), పక్షవాతము, వాతరోగములు, శ్వాసకాసలు, శీతజ్వరములు మొదలగు జ్వరములు నివృత్తియగును. పైన పట్టువేసినగంధముతో గుండెలలోని నొప్పి తగ్గును. కటుకరోహిణి కల్గించు దోషములకు బాదంజిగురు (కతేరా), బాదంనూనె విరుగుడులని చెప్పఁబడినది

తెల్లకటుకరోహిణి- ఇది నల్లకటుకరోహిణి వలె తెల్లగ నుండునది. ఇదియును వేరే. ఇది ఎక్కువ దారుణవిరేచనములను వమనములను గల్గించును. కొంత అధికమైన ప్రమాణము గూడ దీయనంతటి ఘోరమైనదిగాన నందఱు తెలిసి వాడరు

ఉదరరోగములు, ఉన్మాదము, మూర్ఛలు, తలత్రిప్పు నివృత్తియగుననియు, పైపూతచే తామర, పల్లికలు, దద్రు మొదలగు చర్మరోగములు మానుననియు చెప్పఁబడినది. ఇది కల్గించు దోషములు తలతిరుగుడు, తలదిమ్ము, వణుకు, మూర్ఛ అధికముగ వాడినయెడ కల్గునని చెప్పఁబడినది.

కటుకి గోత్రము — గవిష్ఠరగణము చూడుఁడు.

కటుచాతుర్జాతకము — ఆయుర్వేద వైద్యశాస్త్రమున ఏలకులు, ఆకుపత్రికము, దాల్చినచెక్క, మిరియాలు, ఈనాల్గింటికి కటుచాతుర్జాతక మని పేరు

కట్టుకథ (Fable) — కథనము అనగా చెప్పఁబడినది. జరిగిన చరిత్రను జరిగినట్టు యథార్థముగా కథనమొనర్చి చెప్పెడుదానికిఁ గథ యని పేరు. కల్పించి చెప్పెడుదానికి కట్టుకథయని పేరు. కట్టుకథ కల్పితముగాన నిందు నసాధారణపు శక్తులుకొన్ని కొందఱికి గల్పింపబడుట సహజము. మృగములు, పక్షులు మొదలగునవి మాటాడునట్లు, అచేతనములు చేతనములవలె చూచినట్లు, పనులు జేసినట్లు మొదలగునవి కట్టుకథలయందు గాన్పించును. ఈకల్పనాకథలకు ఈసప్పు ఫేబిల్సు ఉదాహరణములుగ జెప్పవచ్చును.

కట్ట వరదరాజభూపతి — ఈతఁడు శ్రీకృష్ణరాయసార్వభౌముని యల్లుఁడగు అళియరామరాయల పినతల్లి కొమరుఁడు. క్రీ. శ. 1620 సంవత్సర ప్రాంతమువాఁడు. ఇతఁడు రచించినది శ్రీరంగమహాత్మ్యమను పద్యకావ్యము. శ్రీరంగనాథునకుఁ గృతినిచ్చెను.

ఇతనిది మృదువై, మాధుర్యమై, ప్రాచీనకవుల కవితంబోలిన గమనికగల కవిత్వము. వేఱొకకవి ఖైరవుండను బ్రాహ్మణుడొక శ్రీరంగమహాత్మ్యము రచించియున్నాడు. అది ఎక్కువ జటిలముగను, రసపుష్టిం దక్కువగ నున్నదని పరిశీలకులు చెప్పెదరు.

వరదరాజభూపతి ఇంకను పరమభాగవతచరిత్రమును, ద్విపదరామాయణమును కూడ రచించెనట.

కట్టినయింటికి లోపములు చెప్పే వారు చాలామంది ఉంటారు — ఆంధ్రలోకోక్తి.

కట్టెవంక పొయ్యి తీర్చును—(కట్టె వంటచెరుకు, వంక=వంకర). ఆంధ్రలోకోక్తి.

కట్లె చెట్టు — దీనిఆకుల రసము, చెక్కరసము లేక కషాయము, కారము, చేదు, వెగటు రుచులంగల్గి వాతపైత్య శ్లేష్మముల నివారించును. విషదోషములను హరించును. ఉదరరోగములం దగ్గించును విరేచనములం గావించును. దీని పండ్లను కూరచేతురనియు, అది వెగటుగనుండియు రుచిగానుండుననియు, చలువజేసి మూలవ్యాధిని, గుల్మమును, కఫవాతముల నడంచుననియు జెప్పుదురు.

కట్ పర్సు (Cut Purse) — జేబులు కత్తిరించుదొంగ. తొల్లింటికాలమున నాంగ్లసీమలందు సంచులలో డబ్బుంచుకొని మొలకుం గట్టుకొనువారట. జనసమ్మర్దము గలతావులలో నా మొలసంచులం గత్తిరించి డబ్బు దొంగిలించువారలకు Cut Purses అని పేరయ్యెనట. తర్వాత, ధరించు చొక్కాలు, కోట్లు మొదలగు వస్త్రములకు జేబులంగుట్టి అందు డబ్బు ఉంచుకొనుట వాడుకలోనికి వచ్చెనట. ఆజేబులం గత్తిరించి దొంగిలించువానికి పిక్ పాకెట్ అని పేరయ్యెను.

కట్ యువర్ స్టిక్ అండ్ గో ఎవే (Cut your stick and go away)— నీచేతనైనపనిం జేసికొమ్ముపొమ్ము, అని నిరసనగా తూలనాడుటకీపదసముదాయము నుపయోగించుచున్నారు. తొల్లింట నాంగ్లసీమలందు పాలు, రొట్టెలు మొదలగువాటి ననుదినము గృహములకుం దెచ్చి యమ్ముచుండువారు ఒక కఱ్ఱపై ననుదినమొక గంటును బెట్టుచు నిచ్చుచుండువారట. కడకా గంట్లమొత్తముంబట్టి వారికి సొమ్ము చెల్లింపంబడుచుండెడిదట. వేఱొకకఱ్ఱ దీని నకలుగ నమ్మువారికడ నుండెడిదట. వాటి లెక్కలలో తేడాకలిగి కొనినవారు సొమ్మీయక నిరసించుతరి Cut your own stick and go (నీకఱ్ఱపై గంటుపెట్టుకొనిపో) అని నిరాకరించుచుండురట నేటికాలమున నాయాచారము పోయినను, మాటసామెతయై వాడుక నున్నది.

కఠోర గోత్రము — ఆయాస్య ఉపగణము చూడుడు.

కఠోర గోత్రము — ఔతథ్య ఉపగణము చూడుడు.

కఠోరకృత్ గోత్రము — జమదగ్ని వత్స ఉపగణము చూడుడు.

కడచి బ్రతికితిమని గంతులు వేయరాదు — ఆంధ్రలోకోక్తి.

కడప జిల్లా — ఆంధ్రదేశములోనిది. చెన్నరాజధానియందుం జేరినది. ప్రత్తిపంట యీ జిల్లాయందధికము కడప ముఖ్యపట్టణము. ఇటనేత పరిశ్రమ కొంతవఱకు గలదు. గుత్తి, సిద్ధవట్టము వేఱుపట్టణములు. సిద్ధవట్టము దోసకాయలకు పేరందినతావు. మదనపల్లి సమశీతోష్ణస్థానము. ఒంటిమిట్ట శ్రీరామక్షేత్రము. ఒకప్పుడీ ఒంటిమిట్టను బమ్మెరపోతరాజు నివాసమగు ఏకశిలానగరమని భ్రమగల్గుచుండెడిదిగాని పరిశీలనల వలన కాదని తేలినది.

కదలి (కాయ) చెట్టు – ఇది మిక్కిలి పైత్యము, శ్లేష్మము చేయుననియు, వాతమును హరించి జఠరదీప్తి నధికముగఁ గల్గించుననియు చెప్పఁబడినది

కదలూరు జిల్లా — దక్షిణార్కాడు జిల్లా చూడుఁడు

కదవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ — ఆంధ్రలోకోక్తి

కడ వ్రేళ్ళైనా భూమియందు మిగిలితే గరికగడ్డి చిగర్చక మానదు — ఆంధ్రలోకోక్తి

కడి గండముగాచును వత్తి మృత్యువుంగాచును — (కడి=ముద్ద భోజనమిడుట వత్తి లేక వర్తి యనిన దీపారాధనము చేయుట యనిభావము) పరోపకారపు సబబు లేక ఎంగిలిపు. ఆంధ్రలోకోక్తి.

కడుపుకూటికేడిస్తే కొప్పుపువ్వులకేడ్చినదట — ఆంధ్రలో[కోక్తి]

కడుపుచించుకుంటే కాళ్ళమీదనే పడుతుంది — తనవారిని తానే నిందించుట తనకేగౌరవలోపమని భావము. ఆంధ్రలోకోక్తి.

కడుపుతోడున్నమ్మ కనకమానదు వండినమ్మ తినక మానదు-ఆంధ్రలోకోక్తి

కడుపునిండితే గారెలుచేదగును ఆంధ్రలోకోక్తి

కడుపునిండినబేరము - అనగా తొందరలేని ప్రయత్నమని భావము. ఆంధ్రలోకోక్తి

కడుపులోలేనిఆపేక్ష కౌగలించుకుంటే వస్తుందా? — ఆంధ్రలోకోక్తి.

కడూక్షర గోత్రము—ఔతథ్య ఉపగణము చూడుఁడు.

కణపక్రనవు చెట్టు (గడ్డి) - ఇది రెల్లువలెనుండు నొక జాతి పెద్దగడ్డి. దీని కాడలలో గట్టివి చెక్కి కలముల క్రింద వాడుదురు.

కణపగడ్డివేళ్లరసము లేక కషాయము తియ్యని రుచినిగల్గి వీర్యమునకు వేడిం గల్గించును. కఫమును, పైత్యమును, రక్తవాతమును హరించును.

కణాదుఁడు - ఈతఁడు కణాద మతమునకుం గర్త. వైశేషిక మనఁబడు తర్కశాస్త్ర గ్రంథము రచించిన వాఁడు. ఆగ్రంథమున తన మతముం జొప్పించినవాఁడు గాన నీతని మతమునకు వైశేషికమతమనియుం బేరుకల్గెను. ఈతఁడు అంతరంగకయను నగరమేలుచుండిన బలశ్రీయను భూపతి యాస్థానమున నుండినవాఁడట (కణాద మతము చూడుఁడు). ఈతఁడు తర్కశాస్త్ర గ్రంథము రచించి యందు "విశేషము" అను పదార్థ మొకటి యధికముగఁ జెప్పియుంటం జేసి వైశేషికమని పేరయ్యెనట.

కణికుఁడు - శకుని కాప్తుఁడగు మంత్రి.

కణ్వ ఉపగణము — ఇది ఆంగీరసస తతియందు కేవలాంగిరస గణములోని యొక ఉపగణము. ఇందు ముప్పదియారు గోత్రములు కలవు మాత్స్యసూత్రోక్త గోత్రములు ౧౨. ౧. అమరనాశన, ౨. అష్టాగ్ని, ౩ గర్ధభ, ౪. గోదాయన, ౫. చతుః, ౬. నాడాయన, ౭. నారి, ౮ ప్రాగావసు, ౯. రధి, ౧౦. శ్యామాయన, ౧౧. శ్యామాయని, ౧౨ శైవేటి.

కాత్యాయన సూత్రోక్త గోత్రములు (౧౧). ౧. కణ్వ, ౨. కరఘు, ౩. ఖరుండ, ౪. ప్రసాద. ౫. భరుండ, ౬. మర్కట, ౭. మర్కటి, ౮, రమణ, ౯. శాకటాయన, ౧౦. సణ, ౧౧, సౌనారి.

బోధాయన సూత్రోక్త గోత్రములు (౯). ౧. ఔపమర్కటాయని, ౨. పౌలావాపి,

౩. భాష్కల, ౪. మౌంజి, ౫. పౌంజి, ౬. పౌంజి గవ, ౭. వాజయు, ౮. వాజిశ్రవ, ౯. విజిగవ.

ఇతర గ్రంథోక్త గోత్రములు (౪). ౧. అజమైద, ౨ ఆంగీరస, ౩. గర్ధభ, ౪ మర్కటాయని.

ఈగోత్రములకు ప్రవర రూపములు (కన్వ) ౧. ఆంగీరస- అజామీఢ, కాన్వ. ౨ ఆంగీరస- అఘోర, కాన్వ.

కణ్వ గోత్రము - కణ్వ ఉపగణము చూడుడు.

కణ్వ మహర్షి-

పూరు వంశస్థుడగు అతిసారుని కుమారుడు. తపము వలన ఋషి యైన వాడు. శకుంతల పెంపుడు తండ్రి ఈమె దుష్యంత మహారాజు భార్య.

ఈతడు తపముచే వచ్చి బ్రాహ్మణత్వ మందిన వాడు. మహారాష్ట్ర బ్రాహ్మణ శాఖలోని కణ్వులను (ఉపశాఖ) వారీతని సంబంధులే యని తెలియు చున్నది.

ఈతని సంతతి కణ్వాయనులనబడు బ్రాహ్మణులు. ఇంకను మగధభూపతి యగు దేవభూతి కడ మంత్రిగ నొక కణ్వుడుండువాడు. ఇతనికి వసుదేవుడనియు పేరుండెను. దేవభూతి సంగ వ్యసనుడగుట నీకణ్వుడాతనిం జంపి తాను రాజాయెను. అతనితర్వాత నతని సంతతివారు నలువురు మగధదేశమును నలువది యైదు సంవత్సరములు పాలించిరి.

కణ్వవంశ నృపతులు - వీరు శుంగ వంశ నృపతులకుం బిదప మగధ రాజ్యమును క్రీ. పు. ౭౬ మొదలు ౩౧ వరకు నలుబది యైదు సంవత్సరములు పాలించిరి. వీరిలో కడపటి వానిని శ్రీముఖశాతకర్ణి యోడించి పదభ్రష్టునిగా నొనర్చెను. (ధరణికోట రాజ్యము చూడుడు. మగధరాజ్యము చూడుడు).

కణ్వాశ్రమములు - సహారాన్పూరు అయోధ్య మండలముల గుండా ప్రవహించు మాలినీనదీ తీరమున (ఇప్పటి చూకానది) కణ్వాశ్రమముగలదు. ఇది హరిద్వారమునకు పశ్చిమముగా ముప్పది మైళ్ల దూర మందును. ఇట శకుంతల పెరిగిన దందురు ఈ ప్రశంస శతపద బ్రాహ్మణమున ౧౩-౫-౪-౧౩ యందు నాదపీర మని చెప్పబడిన తావునగలదు.

రాజపుత్ర స్థానమున కోటాపురము నుండి ఆగ్నేయదిక్కుగా నాల్గుమైళ్ల దూరమున చంబల్ నదీ తీరమున నొక యాశ్రమము దీని ప్రశంస మహాభారతము ౮౨ యందునను, అగ్నిపురాణము ౧౦౯ యందునను కలదు. ఇచట నాశ్రమారణ్యమునకు ధర్మారణ్యమని పేరు.

నర్మదా నదీతీరమున నొకకణ్వాశ్రమ ముండెనని పద్మపురాణము ఉత్తర. ౯౪ యందు చెప్పబడినది.

కతారగామా దేవస్థానము — బహుశః ఇది క్షత్రగ్రామ శబ్దమునుండి కల్గినది గానోపు. ఇది సింహళద్వీపములోనిది. కుమారస్వామి దేవళ మిచటగలదు దీని నాదేశస్థులు భక్తిపారవశ్యమున సింహళదేశపు వారణాశియను చున్నారు. మాణిక్య గంగానదీతీరము, అరణ్యమధ్యమున నొకపాటి కొండపైనున్న దేవస్థానము. ఇట సరియైన గ్రామములేదు. కొండపై నొక సమతల ప్రదేశమున సుబ్రహ్మణ్య ప్రధాన దేవళమును, వల్లీదేవి యాలయమును, మరికొన్ని యితర దేవళములున్న తావే గ్రామముగ నెంచబడుచున్నది ఇట మార్గశిర శుద్ధ షష్టి మొదలు పదునేను దినములు యాత్ర జరుగును తక్కిన పదునొకండు నెలల పదునేను దినములందా తావు నిర్మానుష్యమే.

ఈ ప్రాంతములందు కొండజాతుల యడవి మనుష్యులలో వెడ్డా జాతివారు కలరు. వారి

సింహళమున కాదిమ నివాసుల మని చెప్పుకొందురు. కుమారస్వామి వివాహమాడిన వల్లీదేవి ఇచటి వెడ్డా జాతి యామె యగుచున్నదనియు, కుమారస్వామి తమ జాతివారికి అల్లుండనియు నచటి వెడ్డా జాతి వారనుచుందురు. ఈ యాత్రకు హిందువులు, మహమ్మదీయులు, బౌద్ధులు కూడ నరుగుట గానగుచు భారతదేశమునుండి కూడ యాత్రికు లేతెంతురట. రెండువేల వత్సరములుగ నీయాత్ర నడచుచున్న నిదర్శనములున్నవందురు.

నిదర్శనము లెంతవరకు లభించునో తెలియదుగాని, క్రీ పూ రెండవ శతాబ్ద కాలమున ఎలారాయను పేరుగల ఒక కేరళభూపతి సింహళ మేలుచుండ (అనూరాధపురమప్పటి రాజధాని) వారిని పరిమిపవేయ నేరికి దరముగాకుండెననియు, కవంతిస్సా కుమారుడగు దుతుగెమును యను సింహళుడు కతరగామా కుమారస్వామి క్షేత్రమున గొప్ప తపము చరించి సంగరమున ఎలరా భూపతిని జయించి రాజ్యమాక్రమించి పలుచు నచటి దేవళములు గట్టించె ననియు వాడుక గలదు. దేవాలయ నిర్మాణము క్రీ పూ ౧౬౦ అని చెప్పుచున్నారు. అరణ్యములగల యడవి జంతువులు యాత్రికులను బాధింపవని వాడుక గలదు.

ఇట్లు యాత్రముగించి మాణిక్యగంగాస్నానము మహాఫలప్రదమని గొప్ప వాడుక కలదు. మ్రొక్కుకొనిన వారు నీయాత్ర యందిట నుపవసించుట కలదు. ఆకాలమున నెటుగన్నను, ఎట విన్నను 'హరో హర' యనియు, 'సాధు సాధు' యనియు ఘోషలు మిన్ను ముట్టునట్లుండును.

కతీరా — ఆంగ్ల. Tragacanth. ఇది బంక. ఇంచుక తెల్లగ, పెళుసుగనుండి నీటియందు కొంత కరంగియు, కొంత కరుగకయు నుండును. చిన్నఆసియా (Asia Minor) దేశమున నేవో కొన్ని జాతులచెట్ల బంకయు, రసము ఘనీభవింప నిదియగునని చెప్పబడినది. లోనికిచ్చిన రక్తమును శుభ్రపఱచి, దుష్టపదార్థజన్యవికారముల నడంచి వీర్యవృద్ధిగల్గించునని చెప్పబడినది.

కతృణ గోత్రము — విష్ణువృద్ధ ఉపగణము చూడుడు.

కత్తితీసి గంపలోవేసి ఏకుదీసి పొడుచుకున్నదట — ఆంధ్రలోకోక్తి.

కత్తినిచ్చుట — తొల్లి యైరోపాదేశములందు యింటివాడుకయం దుపయోగించుటకు ప్రత్యేకముగ కత్తులులేకుండినవట. కైజారులనే యింటివాడుకయం దుపయోగించుచుండిరి. మరియు నక్కాలమున నట్టికత్తి నొకనికందిచ్చుట విరోధభావమును సూచించుచుండెడిదట. తన సేవకులకు నొసంగుతరి, తన యజమానున కొసంగుతరి, తనమిత్రునకొసంగుతరి నొకతావున నిడవలయుంగాని చేతికందీయరాదు. ఒకరి చేతికి కత్తినిచ్చుట నీచలక్షణమై కలహమునకుం గాలుద్రువ్వు విరోధభావమును సూచించెడిదట. అట్టితరి రెండవవాండు కలహింపంజాలండేని కత్తినటబెట్టి తావెడలిపోవుట యాచారము. ఇప్పు డాపద్ధతియాచారము లంతరించినవి.

కత్తిపోటు కన్న కలము పోటు బాధకరము — ఆంధ్రలోకోక్తి

కత్తిపోటుతప్పినా కలముపోటు తప్పదు — ఆంధ్రలోకోక్తి

కత్తిమందు — ఇదికాడలవలె పెరుగు గుబురు, దానియందు చిన్నముండ్లు కల చెట్టు. తొలుత ఈస్టుఇండిసు దీవులనుండి వ్యాపించినదని ఆంగ్లవృక్షశాస్త్రవేత్తలనిరిగాని, భరతదేశపు కొండలందెల్లెడల నెవ్వరు నాటిపెంచకనే కన్పించుచుంట భరతదేశపు వృక్షమే యని తేలుచున్నది.

నరకిన పాలుగార్చుచెట్టు. నరకినకొమ్మను త్రాతిన నాటుకొని బ్రతుకుచుండును నీరులేని గొడ్డు మెరకలందు వర్ధిల్లును దీనిపాలనెండించి కణికలవలె నమ్ముదురు. దానినే కత్తిమందనియెదరు. అనాదిగ భరతదేశమున కత్తిఅలుగులను పిడులందుంచి వెచ్చఁజేసిన కత్తిమందుతో నంటించు నాచారముకలదు. ఇప్పటికి నది యట్లేయున్నది. మేహవాతపునొప్పులను, వాతనొప్పులను కత్తి మందుపట్టు నివారించునని ఆయుర్వేదవైద్యులనుచున్నారు.

కత్తిమందు చెట్టు — లా. Euphorbia antiquorum; ఆంగ్ల. Triangular Spurge సం వజ్రకంటకా, వజ్రక్షీరి. కొందఱు దీనిని బొంతచెముడనియు, బొమ్మచెముడనియు వాడుదురు. కత్తిమందు పాలు వండి, ఎండించిన కత్తిమందనఁబడును. దానిని వెచ్చఁజేసిన కరఁగి మెత్తబడును. అత్తరి కత్తులను (ఖడ్గములను) అనగా కత్తిఅలుగు (Blade) లను పిడులందు కత్తిమందుతో బిగింతురు. కత్తిమందుచెట్టు ముండ్లనుగల్గి గొడ్డుభూములందు శిలలమధ్యను పనికిరాని మెరకప్రదేశముల ప్రతికి విస్తరించును. పలకలుగల్గి ఆకులు లేక పైకి పెరుగుచు కంచెయందు వేయఁదగినట్లోయున్నట్లుండును. కత్తిమందుపాలు లేక కత్తిమందు చెట్టు రసము దారుణమగు వేడిజేయును. దారుణమగు విరేచనములంజేయును. పాలు పైనపట్టువేయుట వలన ప్రాతనొప్పులు, వాతములు, రాచపుండ్లు, వ్రణములు, గ్రంథులు, అండవాతములు, పక్షవాతపునొప్పులు నివారణమగునని చెప్పంబడినది. దీనికివిరుగుడులు- పెరుగుఅన్నము, చల్లతోచేసిన కండశర్కరపానకము, పెసరపప్పు బియ్యము కల్పి కాచినజావ, శీతలప్రదేశవాసము.

కత్తి మెత్తన అత్త మంచి ఉండదు — ఆంధ్రలోకోక్తి.

కత్తిసాము (Sword Exercise)-కత్తిసాము భరతదేశమునందు ధనుర్విద్యతోపాటుగ ననాదిగ గలదు. ఆదికాలములందు శత్రువులనొకొక్కని భారతవీరులు ఖడ్గములం బట్టుచూడిరని చెప్పఁబడియున్నది. ఇందువలన కత్తిసాము వారు నేర్చియుండిరని తెలుచున్నది నేటికిని భరతదేశపు తాలింఖానాలనఁబడు వ్యాయామస్థానములందు భరతదేశపు విధానపు కత్తిసాము నేర్పఁబడు చుంట గానఁగును.

ఇంకనాంగ్లసైన్యములందు వాడఁబడుచున్న కత్తిసాము కొంతవేఱువిధానముగనుంట గానఁగు చున్నది అదుగంటియున్న భరతదేశపువిధానము కన్న నుచ్చదశయందున్న ఈ యాంగ్లవిధానమున గలమెళకువలు భరతదేశపు విధానమునకుం గల్పుకొనుట నిక్కాలమున సమంజసమని తోఁచెడిని. ఖడ్గమునందు ముఖ్యభాగములు రెండు గలవు. అవి కత్తియనియు (Blade), కత్తి బట్టుకొనుటకైన పిడి (Hilt) యనియునై యున్నవి కలహములందు కత్తి పొడుచుటకును, నరకుటకు నుపయోగించును. ఆంగ్లవిధానమున పిడి శత్రువులు నరకు దెబ్బలం గాచికొనునటుల నభివృద్ధిపర్చఁబడినది. దానియందైదు ముఖ్య భాగములుకలవు

౧. Button.- ఇది కత్తిపిడికి మొదటనుండు మరమేకు (Screw) ఇది కత్తి (Blade) ని, పిడినికల్పి బిగించి పట్టియుంచుచున్నది.

౨. Hood- ఇది తలుపుగ గట్టియుక్కుతో చేయఁబడుచున్నది. పిడిని చుట్టియుండును.

3. Handle- ఇది నిజమగు పిడి. సాధారణమైన కఱ్ఱతో చేయఁబడి Shark-skin చర్మముచే జుట్టబడి తీగెలచే బిగింపంబడి యుండును. దీనిగుండా లోనున్న రంధ్రమున కత్తి అలుగుయొక్క సన్ననిభాగ మేగియుండి

Button తో బిగిసియుండును దానికి tang అనిపేరు.

౪. Ferrule- ఇది చిన్నఉక్కుతో చేయంబడిన hoop అయి యున్నది handle నున్నూ, hood నున్నూ కల్పి పట్టుచుండునది.

౫. Guard - ఇది ఉక్కుతో చేయంబడిన రక్షణ భాగమై యున్నది. ఆకారము వాకరతిరిగి పట్టుకొనిన చేతిభాగముం గప్పియుండును. శత్రుప్రదెబ్బలనుండి చేతిం గాపాడునది. దానియందుగల రంధ్రముగుండా కత్తిఅలుగు (tang) పిడిలోని కేగుటయు, పిడికడను button తో బిగింపంబడుటయు నుండుటచేత నిది బలముగ బిగిసియుండును.

రెండవది ముఖ్యభాగమునకు కత్తిఅలుగు (Blade) నాను పొడవు మూడు సమభాగములును, పిడిలోనికి జొచ్చియుండు tang భాగమును గల్గియుండును. పిడిలోని tang గాక, తక్కినకత్తికి గ్లేడు అనియుం బేరు వాడుదురు. Blade మూడు సమభాగములుగ నొనర్చిన పిడివైపు మొదటిభాగమునకు Forte అనియుం దర్వాతిభాగమునకు Middle అనియు, కడభాగమునకు Feeble అనియుం బేరులు. కత్తికొనకు Point అనెదరు (కత్తిచిత్రము చూడుడు.) ఈకత్తింగూర్చి యీ సందర్భముననే వివరింపందగిన రహస్యమింకొకటి కలదు. కత్తియొక్క Centre of Gravity పిడికి రెండంగుళములకు మించనిదూరమున నుండవలయునని గ్రహింపంబడినది. ఆట్టిఖడ్గములు చేతియందు తేలికగా నుండి ఇష్టమువచ్చినరీతిని బలముగ పనిచేయును. Centre of Gravity దూరమైన, చేతికిం గత్తి బరువగుటయు సరిగా పనిచడవకపోవుటయు నెఱింగిన యాంగ్లఖడ్గశాస్త్రవేత్తలు జాగ్రతం గొని ఖడ్గములం జేసెదరు.

ఇంక నీఖడ్గముం బట్టుకొనుటయందును విధానము కలదు. తర్జని (చూపుడువ్రేలు), మధ్యమ, అనామిక, కనిష్ఠిక (చిటికెన) వ్రేళ్లతో కత్తిపిడిం బట్టుకుని బొటనవ్రేలు అంగుష్ఠము కత్తి (Blade) వైపు వెనుకభాగమున చూపుడు నుంచవలయుంగాని, బొటనవ్రేలిని తక్కిన నాల్గువ్రేళ్లకెదురుగ ముడువరాదని చెప్పంబడినది.

కత్తిసాము కొనర్ప నాయత్తపడినవారి స్థితికి On the command అని పేరు. మఱియు దీని నారువిధములుగం బ్రదర్శింతురు.

౧ Attention- ప్రారంభమున నప్రమత్తుండై యుండుట.

౨ Stand at ease - అదనునకు నిరీక్షణము.

3 First Position.

౪. Directing line-నిలువంబడి కత్తిని శత్రువు వైపు చూపుట.

౫. Sword in line.

౬. Salute- కత్తినిపైకినిలువంబెట్టుట. ఇది One అనియు, Two అనియు, Three అనియు మూడువిధములుగ నొనర్తురు.

కసరత్తునందు కలహమునకుం గడగుస్థితికి On Guard అనిపేరు. అర్హమగు దూరముననే నిలచి కలహాసన్నద్ధుండగుట కిదియర్థము. ఇందు 1. Distance, 2. Advance, 3. Beating the attack with the right foot, 4. Retire, 5 Jump, 6 The line of offence, 7. Target అను సప్తక్రియలు కలవు. Target నందు Upper Division, Lower Division, Inner Division, Outer Division అని నాల్గుభాగములు చెప్పంబడినవి. వీటిని నాల్గు Lines అనియు ననుటకలదు. పిదపం జెప్పంబడినది, కత్తులంగల్పి ఒకరికొక రెదుర్కొనుట. దీనికాంగ్లమున Parries అనెదరు. ఇది

1 First parry యనియు, Second parry యనియు, Third parry యనియు, Fourth parry యనియు, Fifth parry యనియు, Sixth parry యనియు నారువిధములు. ఇవి యిరువురి కత్తులం గల్పుటలోఁగలభేదములు. అందు Third and Fourth parry ల యందు Low parry, High parry యని రెండు భేదములుకలవు. Low parry క్రింది భాగమునను, High parry పై భాగమునను కత్తులంగల్పుటయై యున్నది. ఇంక నీపెర్రీలయందు ఒకపెర్రీనుండి వేరొక పెర్రీకి కత్తుల విన్యాసమును మార్చుకొనుటయు, లేక ఒకేపెర్రీయందె యుండి ఇరువు రిటునటు కదలుచుంటయుకూడ కలదు.

కలహామునకుం గాలుద్రువ్వుట యనందగు కవ్వించుట కాంగ్లఖడ్గవిద్యయందు Invites అని పేరు ఇది Simple invite అనియు, Invite by binding అనియు ద్వివిధము. కత్తితో కత్తిం దాకక కవ్వించుట Simple invite అనంబడును కత్తితో కత్తిం దాకుచు కవ్వించుటకు Invite by binding అనెదరు ఇట Binding అన తనకత్తి యొక్క Forte తో పగతుని కత్తియొక్క Feeble ను తాకుటయని చెప్పఁబడినది.

కత్తిసామునందుసాధ్యములగు పోటువరుకులం గూర్చి ఈక్రింద వివరింపంబడినది. ఈవిద్యయందు వివరింపంబడినవి.

౧. Lunge - కాలా త్రిప్పనటుల వృత్తాకారమున ముందునకు, వెనుకకు సాముగా దడుగులు.

౨. మొనతో గుచ్చు పోటు.

3. Direct Point - తిన్నగ నెదుర్కొనిన పోటు.

౪. Point by Graze - పై పైననే తాకు (గుచ్చు) పోటు.

౫. Point by Disengage-వదలి మరలు వో పొడుచు పోటు.

౬. నరకులు (Cuts) - ఇవి Direct cuts అనియు, Circular cuts అనియు, Cut over అనియు మూడు విధములు

౧. Direct Cuts - ఎదుర్కొని నరకుట. ఇది తలపై నరకు, కుడిదవడ నరకు, ఎడమదవడ నరకు, కడుపు గుండెలు హృదయము నరకు, ప్రక్కనరకు నను భేదములు కలదిగ నున్నది

౨. Circling cut ఇది కత్తిం ద్రిప్పి నరకుట. ఇందు తలనరకు, ఎడమదవడ నరకు, కడుపు నరకు, హృదయము నరకు నను భేదములు కలది ఇంకను కుడిదవడ నరకు, కుడిప్రక్క నరకు నను మరిరెండు విధముల నరకులు వేఱుగఁ జెప్పఁబడినవి ఇచ్చట Circling cut అనుటవలన మనిషి తిరుగక, చేయి, కత్తి తిరుగునటుల నని యర్థము. ఈనరకులను తెలుపుగ Circling cuts Number One, Two, Three, Four, Five, Six అనియు వాడుటకలదు. కొందఱింకను ఒక్కొకదానియందు One, Two, Three అనియు వాడుచున్నారు.

3. Cut Over- ఇది Cut over outside అనియు, Cut over inside అనియు ద్వివిధము. ఈ నరకులు చేతుల పట్లనున్న Simple reposte అనియుం గూడ కలదు.

౭. Counter Parries- కత్తుల నెదుర్కొని కలుపుట.

౮. Feints- ఒకతావునచూపి వేఱొక తావునం గొట్టు మాయదెబ్బ. ఇది నవవిధభేదములు కలది. (దొంగదెబ్బ).

1. Feint of direct point.
2. Feint by Graze.
3. Feint by Disengage.

4. Feint direct cut
5 Feint circling cut
6. Feint cut over.
7. Double feint
8 Trible feint.
9 Reposte with feint.

౯. Transport- పరవశ్యతం గల్గించు క్రి (గాబరా కల్గించునేర్పు).

౧౦. Deviation- తప్పుడు దెబ్బల విధానములు.

౧౧ Changement- అకస్మాత్తుమార్పులు

౧౨. Beat- ఒకింపు

౧౩ Reattack- తిరిగి ఎదుర్కొనుట

౧౪ Repeated attacks- పునఃపునః ఎదుర్కొనుటలు

౧౫ Disengage in time- సమయ విరామము

౧౬ Assault- ఎదుర్కొని కలహించుట.

ఈ కత్తిసామునందు పనుచేయు మెలకువలును, ఆరు జాగ్రతలును చెప్పబడినవి వాటి సర్లే వివరింతుముగాక

1 Before commencing the assault care must be taken that the equipment is in order.

2 It is necessary to be in good distance when taking First possession to avoid surprises when coming on guard

3 When ignorant of adversary's style of play better to be cautious in advancing and study his play executing actions by graze etc.

4 When fencing with an opponent who is quick in attack, better to try to interrupt him by acting in time and attacking very often

5 When fencing with an opponent with strong defence, better to attack seldom and go on with double feints preceded by beats or efforts.

6. Opposing a fencer, who acts in time, better to fein to attack him with impetuosity and instead of so doing advance being ready for parry and act with second intention, first try to find if the opponent times simply or with feints If simple times, parry and return, or if he acts with feints or his feint in time, better time him on the arm (that is counter time him)

7 In case the adversary returns quickly, better to attack him with half blows so as to be able to parry his returns and then return at him.

8 If powerful adversary, better avoid keeping contact with his blade to prevent him executing beats, deviations, efforts or disarms and if he tries to do that, better act in time.

9 If a tall opponent acts in time, advance with second intention so as to be able to approach him Better use attacks against such opponents finishing in the low line

10. If the opponent is wild and impetuous, better to develop times continually at the arm, and return as soon as possible when his blade is on the parry

11 If the opponent is short, better to keep him out of distance, and avoid the contact of his blade. Act in time with or without feints finishing in the upper time.

12. If you understand that the adversary is going to execute an attack, and have confidence in being able to oppose a valid defence to him, better to allow him to develop his attack, but if such confidence is not felt, it is better to disturb him with sudden attacks so as to prevent him from carrying out his intention.

13. It is right to practise assaults with both strong and feeble opponents on study.

ఇవి ఖడ్గవిద్యా సంబంధమైన మెలకువలు. ఇందింకను నాల్గుమర్యాద సంబంధమగు నాచారములుకలవు.

1. Salute the opponent and any person of good possession present, both before and after the assault

2. Never complain of or criticise the opponent's play.

3 Acknowledge by indicating with the left hand, the part hit or hit you receive.

4. If from any cause the opponent becomes "Hors de combat" (be disarmed) you should not hit him at that time.

ఇంక నారుజాగ్రతలు వివరింపఁబడును.

With the opponents:—

1. Who always parry, attack seldom.

2. Who always attack, alleck often

3. Who always act in time, counter time

4. Who always attack with many feints, act in time.

5. Who always attack with actions by graze, beat, deviation or efforts, avoid the contact of the blades.

6. Who always use efforts and disarms, act in time.

కత్తు — ఖత్తు చూడుఁడు.

కత్రిపురదేశము — కత్రిపురదేశము చూడుఁడు.

కథ (లేక కథ్య) గణము — విశ్వామిత్ర మహర్షి సంతతిలోని యొకగణము. ఇందు గోత్రములు ౩౦ కలవు.

బోధాయనసూత్రోక్త గోత్రములు (౧౦) - ౧. కథ, ౨ కథ్య, ౩. కరంథ, ౪ కౌసుల్య, ౫ పిండగ్రీవ, ౬. సారాథ్య, ౭. నారాయణ, ౮. సాంహితేయ, ౯. సైరంధ, ౧౦ వాజాయన.

లాగాక్షిమాత్స్య సూత్రోక్తగోత్రములు(౧౧) ౧. ఇంకువలి, ౨. కరీరాంభి, ౩ కాత్యాక్షి యని, ౪. తార్క్ష్యాయణి, ౫. తార్క్ష్యాయణి, ౬. నైకాయని, ౭. చాంకాయని, ౮. లావలి, ౯. శాలఙ్కాయని, ౧౦ శౌశిరి. ౧౧ సైరకాయని.

ఇతరగ్రంథోక్త గోత్రములు (౯)- ౧ కాలి, ౨. గోదాయని, ౩ చోరాయని, ౪. తుంగాయని, ౫. మేదాయని, ౬. వేదాయని, ౭. రాణి, ౮. వేనాయని, ౯. శతకేి

ఈ కథ లేక కథ్య గణమునందలి ౩౦ గోత్రములకు ప్రవర (౧)- విశ్వామిత్ర, కాత్య, అత్కీల.

కథక గణము — ఇది విశ్వామిత్ర సంతతిలోని యొకగణము ఇందు గోత్రములు నాలుగు కలవు. ౧. అధు, ౨. ఉదూర్ణవ, ౩. కథక, ౪. క్రథక. ఈ కథకగణమునందలి నాలు గోత్రములకు బ్రవరరూప మొక్కటి కలదు. ప్రవర; విశ్వామిత్ర, కాథక, క్రాథక.

కథక గోత్రము — కథకగణము చూడుఁడు.

కథ (కథ్య) గోత్రము — భరద్వాజ ఉపగణము, కథ లేక కథ్యగణము చూడుఁడు.

కథాకాలి (నాటక ప్రదర్శన కళ) - ఇది కేరళదేశమునకున్న నాటక ప్రదర్శన విద్య. నిజమున నిదియొక విధానము. దీని నింతదనుక నెవ్వరు గ్రంథముగ వ్రాసియుండలేదు. కాని సంపూర్ణతనందిన కళగాని లోపములులేవు. గురుముఖతః ఈవిద్యం గఱచి యభ్యసింప వలయును

గాని, వేఱుమార్గము లేకుండుట, విద్యార్థులతిజాగరూకులై కడుశ్రద్ధగ జ్ఞాపకముంచుకొనవలసిన విద్యయని కథాకాళి విద్యావిశారదు లనుచున్నారు. ఈవిద్యయందు వగ, ఒడ్డికలు, అభినయ భాషయు (Gesture language), వాటి పద సముదాయము (Vocabulary of words) ను, వాని లక్షణముల పద్ధతులు (Rules) ను, వాక్యసముదాయ సంబంధ వ్యాకరణమును (Grammar), పదముల కూటములకు వాక్య ధర్మవిధి విధానములు (Syntax) కూడ కలవు. ఇట్లగుటవలన నిది శబ్దములచే పలుకఁబడు భాష కానేరదనియు, మనోభిప్రాయములను శరీరేంద్రియావయవములచే నటించి, తెలుపఁబడు మూక భాష యని మనము మరువరాదు. ఈవిద్యయం దభినయ ప్రదర్శనములే పదవాక్యవితతులై తనరెడిని. అందలి వ్యాకరణాది సమస్త ధర్మవిధులు నిశ్శబ్దముగనే పాటింపఁబడఁ దగినవిగా నెఱుఁగునది. ఈకఠిన విద్య నభ్యసింప సంవత్సరముల కాలమాక్రమించు ననుచున్నారు. ఇంక దీని నభ్యసింప సాంప్రదాయానుసారమున నుండవలయునుగాన వీరు మాటలాడుటగాని, పాటలం బాడుటగాని యుండక శరీరావయవాంగుల భేద ప్రదర్శనములచే మనోభిప్రాయములం దెలుపవలసి యుండునని మనస్సునం దుంచుకొనవలయును. మఱియు నిట్లగుట నిందలి తప్పులు, భిన్నాభిప్రాయములను ప్రదర్శించుట లేక నిజాభిప్రాయము లను సరిగా దెలుపలేక పోవుటయో నగునుగాన నిష్కర్షగా విద్య యలవడుట యత్యవసరము.

ప్రదర్శనములందుఁ గొన్ని పాత్రములకు ముఖాకార నిరూపణ వస్తువులను (Masks) ఒక్కొక్కతరి వాడుటయుం గూడ గలదు. దస్తులు కూడ సర్వారీతినుండెడిని. ప్రదర్శనములం దొట్టి పాత్రలు, సాత్త్విక, రాజస, తామస పాత్రలుగ త్రివిధము. ఇంకను అసుర, బ్రాహ్మణ, దైవ, మిత్ర, శత్రు, సేవక, స్త్రీ, భార్య, పుత్రాది పాత్రము లర్హాగుస్తులం గల్గి ఉచిత వేషములనే యుందురు. వేర్వేఱు వేషధారుల యభినయములందుఁ గాంచఁదగిన విశేషమేమన, ప్రదర్శనాధిక్యతగాని, ప్రదర్శనన్యూనతగాని కానరాక, అన్నియు స్వతస్సిద్ధ స్వభావ ధర్మమునందే యమరియుంట నచ్చెరువు గొల్పెడిని.

ఈకేరళదేశపు కథాకాళి విద్య ఇతర దేశము లాదలి సోదరీవిద్యల నధిగమించినదిగ పెక్కండ్రు ఐరోపా నాటకకళావిశారదు లనుచుందురని తెలిసెడిని. భావప్రకటన మొనర్పఁజేయు ప్రదర్శనముల పట్లు నిలిపియుంట (Poses) అత్యాశ్చర్యముగఁ దోఁచి ప్రదర్శకుని విద్యావిశారదత్వము స్ఫురించుచుండెడిని. ఇంతియెగాక పాదముల విన్యాసములు, నడకలు మనోహరములుగ నుండును. వీనికిం దోడు అనుసరించు గానమును చక్కఁగ నమరి యుండును.

ఈవిద్యయందలి నాట్యమున పెక్కుముద్రలు చెప్పఁబడెను. ఇవి స్వతంత్రములు, భావప్రదర్శనానుకూలములును యోగశాస్త్రమున వివరింపఁబడిన ముద్రలకు వీనికి సంబంధము లేదని యెఱుఁగునది

కేరళదేశపు విద్వాంసులు కథాకాళీ కళానైపుణికి శరీరావయవాభ్యాసము మాత్రమే చాలదనియు, మనస్సు, అనుభవజ్ఞానము (Feeling), చతురతల (Intellect) ను కూడ నిశ్చలత నందుచు వాటియందు లీనమగునటుల విద్యావంతములుగఁ జేయఁబడు చుండుననియు ననుచున్నారు.

కదంబకుల గోత్రము — ఆర్య వైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. వైశ్య గోత్రములు చూడుఁడు.

కదంబకులగోత్రము- ఏకాక్షేయ గోత్రము (౪౧), తొల్లింటి సంస్కృతగోత్రము కుత్సస.

లేక కౌత్సకస, కుత్సగణము, ఆపస్తంబ సూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథము ధర్మసింధు నిర్ణయసింధు, సమానగోత్రము మహాతేజస్కస, నందీశుఁడు దేవత, భార్య నంది సద్వామ, నర్మదాతీరము తపస్థానము, నంది సరస్సు తటాకము, జపము పదివేలు, దీపములు ౪౦, క్షేత్రసంఖ్య ౪౦, కన్యకే దానము, నల్ల కలువ వర్జనీయము.

కదంబకోరకన్యాయము — కదంబ చెట్టు పుష్పములు పూర్వసూచనలు లేక అకస్మాత్తుగా బయల్పడినటుల, అకస్మాత్తుగా జరగిన యొక కార్యముం దెల్పుటయం దీన్యాయము వాడుదురు.

కదంబవంశ నృపతులు — వీరు గోపకవనరాజ్యము లేక, గోపవనరాష్ట్రమును పాలించిరని చెప్పఁబడినది. ఆరాజ్యము గోవా పట్టణప్రాంతమని తెలుచున్నది. గోపక వన పురము మారి, గోవాగా నిలచియున్నదట

కదంబవృక్షము (కదిమిచెట్టు) — లా. Nauclea, cadamba. సం కదంబః, కదంబకః, కదంబికా, నీపః, ధారాకదంబ లేక కేళికదంబ, నీపరాజః.

కదంబ- పెద్దకదంబ యనియు, చిన్నకదంబ యనియు రెండుభేదములు కలది. పెద్దకదంబను రాజకదంబయనియు, కేళికదంబయనియు, ధారా కదంబ యనియు, నీపకదంబ యనియు కూడ నందురు. ఇది శ్లేష్మమగునది. దీని పూవులు ముండ్లబంతులవలె పెద్దవిగ నుండును. చిన్న కదంబపూవులు చిన్నవి. శాక్తేయులు కదంబ చెట్లపూవులు దేవీప్రీతిగ నెంతురు. ఆదిశక్తిని "కదంబవనవాసినీ" యనెదరు.

కదంబ ఆకు, చెక్కల రసకషాయములందు జ్వరము, పైత్యదోషము, రక్తదోషము, రక్త స్రావముల నడంచుగుణము కలదని చెప్పఁబడినది.

కదనార్భటులు — వీరిని కదనార్భట వీరులనుటయుం గలదు. కదనమన సంగరము, లేక యుద్ధము. అం దార్భాట మొనర్చువారని భావము.

కదనార్భటులు లన యుద్ధవీరులు కారనియు, ఆర్భాట మొనర్చువారనియు, డాబులుచెప్పువా రనియు, హేళనగా ననుచుందురు కార్యశూరులు కాని వారికి, అనగా కేవలవాగాడంబరపరుల కీపేరు వర్తించెడిని

కదమ్ నడక — హిందూస్తానీజాతి గుఱ్ఱములు ఒయ్యారముగ నడచు నడక ఇగి స్వారీ గుఱ్ఱములకుఁ గొననగునది

కదలిక (చలనము) — జరగుటను కదలిక యనెదరు. నిజమున చలనమే కదలికయగును. దశదిశలందెటుల చలించినను కదలికయే. Sir Issac Newton (పిదప న్యూటన్ప్రభువు) కదలి కను త్రివిధములుగ వివరించెను. ఆమహనీయుని వాక్యములు వివరించుట సమంజసము. 1. Every body continues in its state of rest or uniform motion in a straight line unless it is compelled by an impressed force to change that state. 2. Change of motion in proportion to the impressed force takes place in the direction of the straight line in which the force acts. 3 To every action there is always an equal and opposite reaction. కదలిక External force యొక్క పనిగా నెన్నఁబడినది.

కదలికారణ్యము — అరణ్యములు చూడుఁడు.

కదళీవృక్షము— అరఁటిచెట్టు చూడుఁడు

కదిరీపతినాయకుఁడు - ఇప్పటి యనంత పురముండలములోని కదిరి తన రాజధానిగ నా ప్రాంతసీమనేలిన ప్రభువు క్రీ. శె. ౧౬౩౦

సంవత్సరపు ప్రాంతము వాఁడు. ఈయన రచించినది శుకసప్తతిపద్యకావ్యము. ఇది వ్యభిచారపరమగు గ్రంథమైనను, స్వభావోక్తులు చక్కఁగ వివరింపఁబడి ఎంతటివారి చిత్తములనైన నాకర్షింపఁగల మాధుర్యచాతుర్యములు గల్గిన రచనలతో విలసిల్లెడిని. ఈతనికిఁ జగచ్చక్షువనియు, సర్వేంద్రియ వ్యాపారుఁడనియు వాడుకనామములు కలవు.

కద్రువ — ఈం స్త్రీ దక్షప్రజాపతి. భర్త కస్యపుఁడు. ఈమె సంతతివారు నాగగణ మని భారతమునఁ జెప్పఁబడినది (కస్యప మహర్షి భార్యలు చూడుఁడు)

కథాత్రయము — తర్క-శాస్త్రమున వాదించునపుడు- ౧ వాదము- నిజము గనుఁగొనుటకుగాను తర్కించి వాదించుటకు వాద మని పేరు. ౨ వితండము- స్వపక్షస్థాపనము నకుగాను అన్యవాదములను ఖండించుచు చేయు వాదము ౩. జల్పము- స్వపక్ష స్థాపనము ప్రధానముగాక కేవల అన్యవాదఖండనమే ప్రధానముగ గలపువాదము ఇది సారెసారెకు అడ్డుదగులునది ఈమూటికి సాముదాయకముగ కథాత్రయమని పేరు

కనక పురము — దక్షిణ మళయాళములోని తిరువనంతశయనము (తిరువాన్కూరు) న కీపేరు వాడుకయందుండెను

కనకము మంచిదైతే కాల్పునకు గిట్టునకు వెఱవదు — ఆంధ్రలోకోక్తి

కనకవతి (పురము) — యమునానదిలో పయశ్విని (పైశుని) సంగమించు తావు దరిని యమునానది దక్షిణతీరమున (కాశాంపురమునుండి పడమరగా ౧౬ మైళ్ల దూరము) ఇప్పుడు కానోకోట లేక కనకోట్ అనంబడుచున్న గ్రామము. దీనిప్రశంస అవధానకల్పలత ౧౦౬ యందు గాననగును.

కనండ్రమ్ (Conundrum) — రిడిల్ కనండ్రమ్ చూడుఁడు.

కనడా దేశపు ప్రభుత్వము – ఉత్తర అమెరికాఖండమునందలి బ్రిటీషు డొమినియన్ Constitutional Country. ముప్పదియారు లక్షల నలుబదియెన్మిది వేల ఐనువందల చతురపు మైళ్ళు వైశాల్యమనియు, ఎనుబదిఏడు లక్షల ఎనుబది ఎనిమిదివేల ఐన వందలు జనసంఖ్యగఁ జెప్పఁబడినది. మాంట్రీల్నగరము రాజధాని.

కనడాదేశము (Canada) — ఇది బ్రిటీషు నార్తుఅమెరికాలోని గొప్పదేశము. దీనియొక్క ఉత్తరభాగము కడు శీతలప్రదేశము. ఆర్కిటిక్కుసముద్ర ప్రాంతము దానికిం దొల్లింట Hudson Bay Territory అని పేరుండెను. ఇప్పుడు నార్తువెస్టుటెరిటరీయను పేరం బరగుచున్నది ఇది తూర్పునకు ఏటవాలుగల గొప్ప సమతలప్రదేశము. ఇం దనేక సరస్సులు కలవు. వీటిపై ననిమిదడుగులదళసరిని మంచు పేరుకొనుచుండును ఈ ప్రదేశమున ఉత్తరభాగమున ఎస్కిమోజాతివారును, దక్షిణభాగములందు ఇండియన్ జాతులవారును ఆదిమ నివాసులు. వీరికి వేట చేపలంబట్టుటయు వృత్తులు. చర్మములు, బొచ్చు (Fur) వర్తకపు దినుసులు, ఇటీవల గొప్ప బంగారుగనులు దొరకుటచే కొంత మార్పు గల్గినది. ఇది యూకాన్ నదీతీరమున క్లోండైక్ ప్రాంతముల నీ గనులు బయల్పడినవి. ఈప్రాంతము అలాస్కాకుసమీపము. ఇటనుండి ఉత్తరమునకు పోలార్ప్రాంతమని పేరు అందు ఆరునెలలు రాత్రియు, ఆరునెలలు పగలునై యుండెడిని. అరోరాబోరియాలిస్ అను ప్రకాశము, కాంతి గల మేఘము లాకాశమున సంచరించునటుల చీఁకటివేళల కాన్పించుచుండును. ఈప్రాంతములనుండి వాయువ్యదిశగానొకసముద్ర

మార్గము భరతదేశమున కేర్పాటుచేయు ప్రయత్నములు జరగినవిగాని, మంచు వీలీయదాయెనట. (ఉత్తరబ్రిటీషుఅమెరికా నార్తువెస్టుపెరిటరీ చూడుడు.)

కనడాదేశమును ఆంగ్లదేశస్థులు Dominion of Canada అనియెదరు ఇందు ప్రధానభాగములకు ప్రోవిన్సు లనియెదరు. అవి ౧. అంటారియో, ౨. క్విబెక్కు, 3 మానిటోబా, ౪. శాస్కాట్చువాన్, ౫. బ్రిటీషుకొలంబియా, ౬. నోవాస్కోషియా, ౭ న్యూబ్రన్సువిక్కు, ౮. ఆల్బర్టా యనంబడునవి. ఇంకను ౧ ప్రిన్సు ఎడ్వర్డుప్రోవిన్సు అనియు, న్యూఫౌండ్లాండనియు, మెకంజీలాండు అనియు, యూకాన్ అనియు, ఉంగావా యనియు, లాబ్రడార్ అనియు, మఱియూకు పరగణా లిందు చేరినవి కలవు ఇవి యన్నియును గలసి డొమినియన్ ఆవ్ కనడా యను పేరునం బరగుచున్నవి. ఇది స్వపరిపాలన మందిన బ్రిటీషు సామ్రాజ్యములోని ప్రత్యేక రాజ్యమై ఒక బ్రిటీషుగవర్నర్ జనరల్ క్రింద నున్నది

కనడారాజ్యము బ్రిటీషు సామ్రాజ్యమున మూడవవంతని చెప్పంబడినది. తూర్పున అట్లాంటిక్ మహాసముద్ర తీరమందున్న హాలిఫాక్సుపురమున ఇంపీరియల్ లిమిటెడ్ అనంబడు త్వరితగమనము గల ఇనుపదారిబండిని సోమవారముదయముననే ఎక్కిన, నోవాస్కోషియా, న్యూబ్రన్సువిక్కు, క్విబెక్కు, ఒంటారియో, మానిటోబా, శాస్కాట్చువాన్, ఆల్బర్టా బ్రిటిషు కొలంబియా ప్రోవిన్సులగుండా నడచి శనివారము ఉదయమునకు పశ్చిమమున పసిఫిక్ మహాసముద్ర తీరమందున్న వేన్కోవరు చేరుదుమనిన దేశవిస్తీర్ణము తెలిసెడిని.

ఉత్తరభాగములందు చలి మిక్కుటము. శీతకాలమున వేడి Zero కు దిగువ ౫౫ డిగ్రీలుండును. జనులు చాలతక్కువగ నట నివసించుచున్నారు. దక్షిణభాగములందు జనసంఖ్య యధికమైన పెద్ద పెద్ద పట్టణములు కలవు. తూర్పునుండి పడమరకు గల కనేడియన్ పసిఫిక్కు రెయిల్వే 3,౦౦౦ మైళ్లు పొడవున్నది. ఇది తూర్పున మాంట్రీలు హాలిఫాక్సులనుండి పశ్చిమమున వేన్కోవరు వఱకు వేయంబడినది

౧. ఒంటారియో (Ontario)- ఈప్రోవిన్సునందు నాల్గుసరస్సులు ప్రధానదృశ్యములు. ఈ సీమయంతయు నొక తోటవలె నుండును దీని తొల్లింటిపేరు అప్పరుకెనడా యనియుండెను. భూమిసారవంతమైనది. గోధుమలు, జొన్నలు, నార విస్తారము పైరుచేయబడుచున్నవి. అరణ్యప్రదేశములు విస్తారముగనుండును కలప ఎగుమతి చేయబడుచున్నది. శీతకాలమున బండ్లు చక్రములు తీసివేయబడి స్లెడ్జిలుగా మార్పునగును. ప్రజలు బ్రిటీషుదేశమునుండి వలసవచ్చి యిచ్చట కాపురము కుదిరినవారు నారందఱు ప్రొటస్టాంటు క్రైస్తవ మతస్థులుగనున్నారు. ఈ ప్రోవిన్సునందున్న ఒటావాపట్టణము కెనడా దేశమునకంతకు ప్రభుత్వస్థానము. ఇందు ౮౫,౦౦౦ జనులు వసించుచున్నారని తెలిసెడిని ఒంటారియో సరస్సు పశ్చిమతీరముననున్న టొరొంటోపురము ౧,౮౦,౦౦౦ జనసంఖ్య కలది. చక్కని సౌందర్యవంతమైనది. కింగుస్టన్ వేఱొక పట్టణము

౨ క్విబెక్కు (Quebec) - ఈప్రోవిన్సునకు తొల్లింటి కాలమున లోవరు కెనడాయని పేరుండెనట. భూమిసారవంతమైనది, గోధుమలు, జొన్నలు, నార విస్తారముగ పైరు చేయబడుచున్నవి. అరణ్యప్రదేశములు విస్తారముగం గలవు, కలప ఎగుమతి చేయంబడుచున్నది. శీతకాలమున బండ్లు చక్రములు తీసివేయంబడి స్లెడ్జిలుగా

మాట్లాడబడు చుండును ప్రజలు ఫ్రెంచి దేశము నుండి ఇటకు వలసవచ్చినవారు. వీరు క్రీ శ. ౧౭౬౩ వరకును నీలి చేసుకొనిరి. దేశము ఫ్రెంచివారి వశమునుండెను. పిదప ఫ్రెంచివారీ సీమను బ్రిటీషువారికి వశపఱచిరి. ఇందు సెంటు లారెన్సు ద్వీపమున మాంట్రీల్ (౨,౫౦,౦౦౦) నగరము కలదు మఱియు సెంటులారెన్సు నదీ తీరమున క్విబెక్కు (౬౯,౦౦౦) పురము కలదు ఇచటి స్వర్గము చాల బలవంతమని ప్రతీతి

౩ మానిటోబా (Manitoba) - ఈ ప్రోవిన్సు నకును దిశగానున్న సీమ ఇందు అడవులు లేవు దీనికి నొకప్పుడు Red River Settlement అని పేరుండెను ఇందు న్యూసౌత్ వేల్సు అనియు నామము కలదు. దీనిని Rolling Wide Prairies అని నామముచున్నారు ఇందు ప్రధాన పురమునకు విన్నిపెగ్ అని పేరు.

౪ సాస్కట్చివాన్ (Saskat-chewan) - ఈ ప్రోవిన్సుతయు Rolling Wide Prairies అనబడు చున్నది.

౫ బ్రిటీషు కొలంబియా (British Columbia) - ఈ ప్రోవిన్సు కనడాదేశమున చాల ప్రాముఖ్యమైనది కడుసుందరమైనది. వినోదకరము ఫలవంతము నైయున్నది. దీనిని అచటివారు Little Paradise (చిన్నస్వర్గము) అనిరెదరు. సంవత్సరముపొడవునను గులాబీలు, చేమంతులు, చెంగల్వలు విధివిరామములేకుండ దేశమంతయు బయుళ్లయందుసహా అపరిమితముగా పూచుచుండును. ఫలవృక్షముల తోటలు మితి మీరి కలవు. ఓకనగాన్ లోయయు, కుట్నీ లోయయు, ఫలవృక్షముల మయమైయున్నవి.

ఈసుహాసీమ మధ్యభాగమున సెల్కిర్కు పర్వతపఙ్క్తియు, పుర్సెల్ పర్వతపఙ్క్తియు చాల నత్తైనవి వీటి శిఖరములు పసిఫిక్కు మహాసము ద్రమునుండివచ్చు వర్ష మేఘముల నడ్డుకొని అధిక వర్షములను గురియఁజేయును. అడవులందు Douglas Fir అను నొక జాతి వృక్షములు కలవు. అవి చాల గొప్పచెట్లు. వేన్కూవరు పట్టణపరిసరములనున్న Stanley Park ఉద్యానమునఁ గల ఒకచెట్టులోని కాళీస్థలమొక గది యంతకలదు. అందు యాత్రస్థులు నిలువంబడి ఛాయాపటములు దీయించుకొనెదరు. ఆచెట్ల అడ్డుకొలత ముప్పదియడుగులుండును

పసిఫిక్కు మహాసముద్రమునందు దరినే వేన్కూవరు ద్వీపమునయున్న విక్టోరియాపురము గొప్ప రేవుస్థలమును, ఈ బ్రిటీషు కొలంబియాకు ప్రధాననగరము నైయున్నది ప్రిన్సు రూపర్టు ద్వీపమును, అందలి యాపేరుగల పట్టణము మరి యొక రేవుస్థలము, దీనికిఁజెందినవియే. వేన్కూవరు ద్వీపము ఐర్లండుదేశములో సగముండును. బ్రిటీషు కొలంబియాయందలి పర్వతములలో కొన్ని ౭,౯౦౦ అడుగుల ఎత్తుకలవి కలవు. వేన్కూవరు ద్వీపము, క్వీన్ ఛార్లట్ ద్వీపములు బంగారము, కలప, రాతిసొగ్గులకు పేరొందినవి New West-minster అనునది వేఱొక పెద్దపట్టణము

౬ నోవాస్కోషియా (Nova Scotia) - దీనికి న్యూస్కాట్లాండని యర్థము. ఈప్రోవిన్సు ఒక ద్వీపకల్పము. చలిప్రదేశము. ఇనుము, రాతిసొగ్గు విస్తారము గనులందు దొరకు చున్నవి. కలపవ్యాపారము, మత్స్యముల సలాపము విస్తారము. ఇందు హాలిఫాక్సుపురము (౪౦,౦౦౦) ప్రధానస్థానము ఇట చక్కని పెద్దనౌకాశ్రయము (హార్బరు) కలదు. ఇది రేయిల్వేకొన. ఇట నుండి ఇంగ్లాండునకు రాకపోకలు విస్తారము జరుగు చుండును. అనేకఓడలరైనులు కలవు. కేపు బ్రిటన్ ద్వీపము దీనికిఁజెందినది.

౭. న్యూ బ్రన్సువిక్ (New Brun's Wick)- ఈ ప్రోవిన్సునం దడవులు విస్తారముగాన, కలప వర్తక మధికముగా నుండెనట. కాని ఇప్పుడు ఫండీ బే తీరమున, సెంటుజాను నదీముఖద్వారమునం గల సెంటుజానుపట్టణమున నోడల నిర్మాణ మధికముగా జరుగుచున్నది ఇట Fundy Bay యొక్క గొప్ప కెరటములు డెబ్బది యడుగుల వఱకు లేచుచుండును

౮. ఆల్బర్టా ప్రోవిన్సు (Alberta)- దక్షిణమున నున్నది. ఇందడవులు లేవు. ఇది Rolling Wide Prairies అనంబడుచున్న సీమ.

ఇవిగాక Prince Edward Province అనియు, Rupert Land అనియు, Mackanzie Land అనియు, Yukan Land అనియు, Ungava (దీనిని New Briton అనియు నందురు) అనియు ప్రదేశములు కనడాకు జెందినవియే.

కనికరము — ఇది కరుణతో సంబంధము కలది దనుజముక్క పాపక్షస్థితి, దాతృత్వము నుండి కల్గు నవస్థ కనికరము హృదయము నాశ్రయించియుండు శక్తి. తనకన్న భేదముగల యన్యులంగూర్చి కల్గు కరుణసంబాధమగు మనస్సునందలి శక్తి.

కని గుడ్డి విని చెముడు ఉండవు - (కని=చూచి, విని=ఆకర్ణించి) ఆంధ్రలోకోక్తి.

కనుపర్తి అబ్బయామాత్య కవి — ఆంధ్రకవులలో నాధునికుండుగ పరిగణింపఁబడిన వాఁడు. ఆర్వేలనియోగి బ్రాహ్మణుఁడు. కౌండిన్యస గోత్రుఁడు. తండ్రి పేరు రాయనమంత్రి. తల్లి నరసాంబ అన్నగారిపేరు యోగానందము. రచించినవి- ౧. అనిరుద్ధచరిత్రము, ౨. కవిరాజ మనోరంజనము నను ప్రబంధములు. ఇది వసుచరిత్రంబోలి రసవంతమైనది. దీనికిం బురూరవచరిత్ర మనియుం బేరుకలదు.

కనుబొమలు- ఇవియేలదియుఖముమునందు ఏర్పఱ్చబడవలయునని ప్రశ్నించువారు లేక పోలేదు. వీటిఉపయోగము పైకికానరాకున్నను లేకపోలేదు. ఇవి అందమునకని కొందఱు తలంతురు కాని ఉపయోగ మెక్కువగఁగలదు. వేడికి లేక పనిచేయుతరి ముఖమున, అందుముఖ్యముగ నుదుటను చెమటపట్టును చెమటనీరు లోపలి విషములను పైకితెచ్చునదికాన పరిశుభ్ర జలముకాదు. కనుబొమ్మలే లేకుండిన నాచెమట నీరు కన్నులలోనికి దిగజారెడిని. అట్లులఁగాకుండ కనుబొమలు చెమటనీటిని ప్రక్కలకుమళ్ళించును.

కనుము పండుగ — మకరసంక్రాంతి పండుగ చూడుఁడు.

కనెమ్ స్టేటు — ఆఫ్రికా ఖండమున సూడాన్ లేక నిగ్రిటియాదేశముననున్న స్టేటులలో నొకటి. స్వతంత్ర రాజ్యములలోనిదై బాగిర్మి, వాడై స్టేటులతోకలసి ఒకసుల్తాన్ ఏలుబడిలో నున్నది. (ఆఫ్రికాఖండము సూడాన్ లేక నిగ్రీటియా దేశము, బాగిర్మిస్టేటు వాడైస్టేటు చూడుఁడు).

కన్నడ (కర్ణాటక) దేశపు సామెతలు
(లోకోక్తులు చూడుఁడు)

అవ్వను చూచుటకు తాత బయలుదేరినట్లు. ఆముదముకొలిచే తవ్వ అన్నికాలములను జిడ్డే ఈఁగను కప్పమ్రింగితే కప్పనే పాము మ్రింగును. ఎద్దుకు కొబ్బరికాయ యిస్తే ఏమి చేస్తుంది. ఏనుఁగనుచూచి కుక్క మొఱిగినట్లు కంచెయే పొలమును మ్రింగితే కాసేవారెవ్వరు ? కప్పలు కూస్తే వర్షంపడినట్లు కస్తూరిపోయి గాడిద వలె గిన్నెడన్నము ఉడికినదీ లేనిదీ ఒక్క మెతుకు చెప్పితే చాలును. చంకను దుడ్డుకఱ్ఱ; చేతులతో వందనము. చేపలు నీటిలోమున్గుతూ ఉండుటకు స్నానఫలమా ? చిన్న తలకాయకు

పెద్ద తలపాగా. చిరకాలపు రోగి చిన్న వైద్యునికన్న నయమే. చిలకను పెంచి పిల్లి కప్పగించినట్లు. చేతికందినగాని నోటిదాకా రాదు. గుడిసెలోనైతే మాత్రము దీపాలు వెలుగవా? దున్నపోతుపై వర్షించినట్లు గున్నపోతు ముందు వీణవాయించినట్లు. దొంగకూ దొంగకూ పరిచయము లేకపోయినా స్నేహితులే. నల్లావుపాలు కూడా తెల్లగానే ఉంటవి. నీరు లేని తావని మొరకను గ్రామం కట్టుకున్నట్లు నూతిలో నీళ్ళు తోడుకోవలెగాని గంగతట తానే సైకివస్త్ర వాని దేశమును నేలుతూంటే నేమి? భార్య దాపురించనే గాని వియ్యం రాదు పటాలముంటే కదా సైన్యాధిపతి, భార్యకు బానిస మైనట్లు ప్రీతిలేని భర్త పెనుగొండలో ఉన్నా ఇంట్లో ఉన్నా ఒక్కటే ప్రీతిలేని భర్త పెరుగులో రాళ్ళు వచ్చాయన్నాడట పులిచారలు చూచి నక్క వాతలు పెట్టుకొన్నట్లు బంగారపు కత్తి అని కడుపులో పొడుచుకుంటారా? పుట్టపై బాదితే పాము చచ్చునా? గొర్రెపుకాపరివానికి చెప్పులు బాగాలేకపోయినా రాయివానిబాగాలేకపోయినా ఒకటే ఎద్దు పరాయివాడిదని మూతి కొట్టు మాదిరి పీకట్లు వియ్యం చల్లితే కాకులు కావలసినన్ని స్వామి చిక్కకుండను పగులగొట్టి పోక ప్రమాదము కావలయునా? ముక్కు నత్తు ముక్కుకంటె బరువైతే ఏలాగ. ముగ్గురికి తెలిసిన రహస్యం మూడులోకాలా ప్రాకినదే రాజుగారికెక్క గుఱ్ఱమే కాలు త్రొక్కితే నొప్పి చేయదూ? రోటిలో కూర్చుంటె రోకలిపోటుకు సిద్ధపడిఉండవలసినదే వస్త్రమునకు కొత్తదనమే యౌవనం (గాల్యమే లేదని భావము). శత్రువు చేత క్షౌరం చేయించుకున్నట్లు. సాగదీసినదే చిరుగునది, పాతపైనదే విరుగునది. సీసపు శూలంతో గాలిని తొలువ గలమా?

కన్నడబ్రాహ్మణులు (కర్ణాటకబ్రాహ్మణులు) — పంచద్రావిడశాఖలలో నొక శాఖ. (బ్రాహ్మణులు చూడుడు.) వీరు కర్ణాటకదేశనివాసులు. (కర్ణాటకదేశము చూడుడు.) వేర్వేరు కాలముల చీలిన కర్ణాటకశాఖలు పదమూడు నేటికి గానవగుచున్నవి. వీరు శాఖాహారులుగ నున్నారు. అద్వైతులగు స్మార్తులుగ కొందఱును, ద్వైతులగు వైష్ణవులుగ కొందఱు నున్నారు. వైష్ణవులు ఆనందతీర్థస్వామి శిష్యులు గాని, రామానుజీయవైష్ణవులుకారు. ఆంధ్రదేశమున కేతెంచి యిచట కాపురముగుదిరిన ఈవైష్ణవులు మధ్వులనిపించుకొందురు. కన్నడదేశమున గల రామానుజీయవైష్ణవులుద్రవిడదేశస్థులేగాని, ఇచటివారిలో గానరారు

౧ కన్నడబ్రాహ్మణశాఖ, ౨ అరవత్తొక్కలు, 3. ఉరుచిబ్రాహ్మణశాఖ, ౪. కుమ్మెశాఖ, ౫. నగరబ్రాహ్మణశాఖ, ౬. బొబ్బరబ్రాహ్మణ శాఖ ఈ యారుశాఖలవారిని గూర్చి కన్నడ స్మార్తులనుటకన్న నేమియును దెలియరాకున్నది.

౭. వీరు కన్నడస్మార్తులు. వీరు అరువురుగ గానగుచున్నారు. వీరిని గూర్చి ఏమియును తెలియరాకున్నది.

౮. నంబూరిబ్రాహ్మణులు- వీరికి నంబూద్రీలనియు నామాంతరములు. వీరు కన్నడదేశపు నంబూరీలనియు, మళయాళదేశపు నంబూరీలనియు రెండుతెగలుగ నున్నారు. మళయాళదేశమందు ఎక్కుడుగ గానగుదురు.

౯. అమలవాసీలు- వీరు స్మార్తశాఖ. దేవస్థానములందు అర్చకులుగ గానగుచుందురు. వీరు కన్నడదేశమునందేగాక మళయాళసీమలందును గుడిపూజారులుగ వ్యాపించియుండుట గాననయ్యెడిని.

౧౦. పొట్టి బ్రాహ్మణులు- ఈశాఖయు దేవాలయములం దర్చకులుగ గానవగుచున్న స్మార్త శాఖ. వీరిగూర్చి సరిగా తెలియదు.

౧౧. ముత్తుకు బ్రాహ్మణులు- వీరు కన్నడ స్మార్తశాఖ. మళయాళమునందుగూడఁ గానవగుచున్నారు.

౧౨. పట్టర్ బ్రాహ్మణులు- వీరు నంబూరీల కన్న శ్రేష్ఠమగు శాఖవారు మాదురు. అరుదుగ మళయాళమునగూడ గానగుచున్నారు

౧౩. వైష్ణవులు- వీరు ద్వైతులు. ఆనందతీర్థ శిష్యులు. వీరి మఠగురువు లుండు ప్రధానమఠములు ఉడిపి (రజతపురి) యందు కలవు. ఆంధ్ర దేశమున కాపురములు కుదిరిన ఈ వైష్ణవులు మధ్వులనిపించుకొనుచున్నారు. వీరిలో తాక్యులాదఱుకు రావు, రాయుడు, గౌడ యను బిరుద నామములను, వైదికవృత్తిచే జీవించువారు ఆచారిగళు అను బిరుదనామమును చేరునకుం బిడప నుంచుకొందురు

కన్నతల్లికైనా కనుమరుగు — ఆంధ్రలోకోక్తి.

కన్నుఁబోగొట్టిన దేవుడు మతిని (బుద్ధి లేక జ్ఞానశక్తి) ఇచ్చినట్లు— ఆంధ్రలోకోక్తి

కన్నుపోయేటంత కాటుకపెడుదురా? — ఇది అభరణము లపాయకరము లగునట్లు చేయుదురా అనుసామెతవంటిది. ఆంధ్రలోకోక్తి

కన్నుఎఱిగింప కున్నను కడుపు ఎఱిగించెడిని — అనగా పోల్కి ఎఱుగక పోయిన తనకుకనిన తల్లిని ఎఱుగనగును. ఆంధ్రలోకో.

కన్నుఎఱ్ఱనయైనా మిన్నుఎఱ్ఱనయైనా నీరే— అనగా కన్ను ఎఱ్ఱనవలన కంటినీరు వచ్చును. మిన్ను=ఆకాశము ఎఱ్ఱనయై గానవచ్చిన వర్షించును. ఆంధ్రలోకోక్తి.

కన్నెకోమలిచెట్టు — దీనికంప వెగటు రుచిగల్గి జిగటగానుండి త్రిదోషములను హరించును. వీర్యవృద్ధిజేయును. తాపము, విదాహము, పైత్యము, శుక్లదోషములు నడంచుననియు, దీనియాకుపసరు కాలినచోట శమింపఁజేయుననియుం జెప్పఁబడినది దీనికంప నెండించి జూర్ణముగఁజేసియు వాడుటకలదు

కన్ఫరమ్ లేక కన్ఫర్మేషన్ — (వాణిజ్యసంబంధ పరిభాషాపదము). Confirm or Confirmation ఖాయపరుట, స్థిరపడుట యని యర్థము. కొనుగోలు వ్యాపారములందు ఒకరు ఇచ్చిన Offer కు రెండవవారంగీకరించుట కన్ఫర్మేషను అనఁబడును.

కన్ఫెస్సర్ (Confessor) — మార్టిర్ కన్ఫెస్సర్ చూడుఁడు.

కన్వర్టు — వాణిజ్యసంబంధ పరిభాషా పదము. Convert- అన మార్చుట యని యర్థము. "On Demand" నోట్లు మొదలగు తక్షణము నగదుగా మార్చఁదగిన కాగితపు సొమ్మును Convertible Paper Currency అనిమెదరు. ఇటులనే ఎప్పుడు జకితే అప్పుడు నగదుగా మార్చఁదగిన Securities కన్వర్టెబిల్ సెక్యూరిటీస్ అనఁబడును.

కన్వెన్షన్ (Convention)— రాజకీయ కక్షులు కలసి ఆవశ్యకిరాగావలసిన ఏర్పాటులొనర్చుకొనగూడిన ప్రత్యేకసభ. అమెరికా సంయుక్తరాష్ట్రములలో నన్ని కక్షులవారునుగలసి అగ్రాసనాధిపతి నెన్నుకొనగూడిన సభకు ఈపేరు వాడుదురు. అట్లే భరతదేశమునను భేదాభిప్రాయములగు కక్షులవారు కలసిసాముదాయిక సఖ్యతకై చేయుసభకు నిదే పేరు.

కన్నము — కుంచముగా నిరూపించినది. (ఆయుర్వేదమానముం జూడుండు).

కన్సిడరేషన్ (Consideration) ప్రతిఫలము- వాణిజ్య సంబంధ పరిభాషా పదము — ఇది నగదురూపముగం గాని, సరకుల రూపముగం గాని, ఉపకార రూపముగం గాని, పరిచర్య రూపముగం గాని ఉండవచ్చును. ఇది ధన రూపముగ నుండునెడల దానిని Consideration Money అనెదరు. క్రయములు వేఱ్వేఱుగంగాని, రెండు మూడు వరుసలుగగాని జరుగుచో స్టాంపు మొదలగు ఖర్చులు పైగా గలిపినచో నట్టివి యీ పేరుం బరగంజాలవు.

కన్సెషన్స్ (Concessions)— వాణిజ్య సంబంధ పరిభాషాపదము రైల్వేలు వేసికొనుటకు, గనులను త్రవ్వించుకొనుటకు మొదలగు పనులకును, వేఱుకార్యములకును, భూమిని గ్రాంటుగా నిచ్చుట మొదలగు సహాయములను ప్రభుత్వమువారొసంగుటకీపేరువచ్చెడిని

కన్సైన్మెంటు నోటు— (Consignment note) వాణిజ్య సంబంధ పరిభాషా పదము రైల్వే మొదలగు సంస్థలద్వారా సరకుపంపించుచో వాటివివరములను తెలుపుచు గొంపోవఁగోరి పంపించువారలు ఆసంస్థకు వ్రాసియిచ్చుపత్రము.

కన్యకాపరమేశ్వరి – ఈదేవి (లేక శక్తి) ఇంద్రాణియగు శచీదేవియొక్క అవతారమని చెప్పంబడినది. ఇప్పటి పశ్చిమగోదావరీమండలములోని నరసాపురపుకాల్వదరినున్న పెనుగొండ యను పేరుగల నగరమందు ఉద్వాహకులగోత్రోద్భవుడగు కుసుమశ్రేష్ఠియను పేరుగల యార్యవైశ్యప్రముఖునకు సహధర్మచారిణియగు కుసుమాంబయందు పుత్రకామేష్టి యొనర్చిన ఫలితముగ వరపుత్రికయై జన్మించెను. తలిదండ్రులీమెకిడిన పేరు వాసవాంబ. ఈమెసోదరుని పేరు విరూపాక్షశ్రేష్ఠి. కన్యకాపురాణంబునం దీ దేవి జన్మతిథి వైశాఖ శుద్ధదశమి శుక్రవారమనియు, వారు కవలవారనియు చెప్పంబడినది.

తలిదండ్రులు కడు ధనికులును, తండ్రి కులపెద్దయగు ప్రముఖుండు నౌటయు, వారికి లేక లేకం గల్గిన సంతానమగుటయు నా బాలబాలురతిగారాబముతో పెంపం బెరుగుచుండిరి. ఆబాలికకు యుక్తవయస్సురాగా వైశ్యకులాచారము మేరకు శ్రేష్ఠిగారు మేనల్లునకిచ్చి పరిణయమొనర్ప సమకట్టియుండి రట. కాని యట్లు జరుగలేదు.

ఆకాలమున పెనుగొండ (నగరము) వేంగిదేశములోనిదిగ నుండి, విష్ణువర్ధనుం డను భూపతిచే పాలింపంబడుచుండెనట. ఆ మహారాజు మార్గవశమున పెనుగొండ కేతెంచి నగరేశ్వరుని దేవస్థానపుమంటపమున సుఖాసీనుండై యుండ వైశ్యు లాయనను బహూకరించుటయు, వైశ్యభామిను లాయనకు మంగళహారతు లిడుటయు జరిగెనట. అత్తఱిం దల్లియగు కుసుమాంబతో సుతయగు వాసవకన్యకయుం గూడ నట కేగియుండ, భూపాలుం డాబాలం గాంచి సౌందర్యాతిశయంబున కచ్చెరువంది యనురాగవశంబున నా సుందరాంగిఁదనకుం బరిణయంబు సేయుమని తన మంత్రులద్వారా రాయబారమంప నాకుసుమశ్రేష్ఠి పగునన్నిరదివైశ్యపురంబులనుండియు వైశ్యప్రముఖులను రాంబనిచి వారి కెఱింగింప వారీయరా దనిరట. దానిని విని భూపాలుం డుగ్రుండై వైశ్యుల రాయబారులం జెర నుంచెనట. ఎట్టకేల కెట్టకేల్లో నారిం జెరనుండి విడిపించుకొని వైశ్యులు దూరాలోచనమొనర్చి వాసవకన్యతో సహా యగ్నిగుండంబునం బడెదముగాని, కులాచారమును విడంజాలమని తీర్మానించుకొనిరట.

ఆసభనుండి ఎన్బదిగోత్రములవారు ప్రాగ్దిక్కును, రెండువందల గోత్రములవారు దక్షిణము

నకును, నూటయెన్బదియారు గోత్రములవారు పశ్చిమమునకును, నూటముప్పదినాల్గు గోత్రములవా రుత్తరదిశకును, పద్రెండు గోత్రములవారు పలుతెఱంగులకును చావునకుం దెగింపక పారిపోయిరనియు, వారందఱారువందలపద్రెండు గోత్రములవారనియు, తక్కిన నూటరెండుగోత్రములవారు అగ్నిగుండంబునం బడ నిలచిరనియు, కన్యకాపురాణమునందు చెప్పఁబడినది.

వారటుల నగ్నిగుండంబునఁ బడుతరి వాసవాంబ నూరేగించి అగ్నిగుండంబుకడకుం దెచ్చినతరి నాయామ్యల కామె శక్తిస్వరూపిణిగఁ గన్పించి తాను శచీదేవి ననియు, విష్ణువర్ధనమహారాజు నంతము నొందింప నవతరించితి ననియు, తా నగ్నిగుండంబునం బడిన వార్త వినినతోడనే యా భూపతి శిరంబు వేయి వ్రక్కలగుననియు వచించి, తననుఁ బూజించుచుండు నట్టివారి నుద్ధరించి యభివృద్ధికిం దెచ్చి రక్షించుచు నుందుననియు, బాలురకు నభయంబొసంగి యగ్నిం బ్రవేశించి శరీరంబు వీడె. ఆనూటరెండుగోత్రములపెద్దలును తోడనే యగ్నిం బడి యామెతో భౌతికశరీరంబుల వీడి స్వర్గమున కేగిరని చెప్పఁబడినది. వారి సంతతి వారే ఇప్పు డార్యవైశ్యు లనంబడుచున్న కోమటులుగ నున్నారు.

ఇంకం గన్యకాపురాణమున వివరింపఁబడిన ఇందలి పూర్వోత్తరగాథల నిట వివరించుట సమంజసము. ఇవి కన్యకాపురాణమున వివరింపఁబడిన మూడు ముఖ్యగాథలు- వైశ్యులు భూమికిం జేర్పఁబడక పూర్వము కైలాసవాసులై యుండువారట. అత్తరి నొకసారి బ్రహ్మలోకమున కేగి బ్రహ్మ సభయందుండుతరి పరమేష్ఠి నిండుకొల్వున నుండి బ్రహ్మ క్షత్రియ వైశ్యులం దెక్కుడుగోత్రంబు లెవ్వరియం దున్నవని ప్రశ్నింప, వైశ్యులు తమయం దేడునూరులపదునాల్గుగోత్రంబులును, అన్నిగణములును గల వనిరట. తోడనే వారియం దారునూఱుల పద్రెండు గోత్రములవా రతిశయమున తక్కిన వర్ణములం గేలిసేసి నగిరట. సభయం దున్న దూర్వాస మహర్షి కోపించి, "వైశ్యాధములారా! గర్వింపకుఁడు. మీగర్వ మడంగి మీరు కొంతకాలము వేదవిహీనులు కర్మభ్రష్టు లగుదురుగాక!" యని శపించెనట. పరిహసింపని నూటరెండుగోత్రములవా రచ్చటఁ బ్రాధేయపడి వేడ, కనికరించి, "వగవకుఁడు మీలోక కన్యకం గూర్చి వారి నుండి వేఱై శాపానుభవవిముక్తిం గాంచి యభివృద్ధినందుదురు" రనియెనని చెప్పఁబడినది.

మఱియొకప్పుడు సోమకాంతుఁడను యక్షుని పత్ని సుశీలయను నామె తనకు నూటొక్క పుత్రులుండి, పుత్రికలు లేక నింద్రాణిం బూజించుచుండ నామె వరంబీయ గర్భంబు నిలచి శచియంశంబున నొకపుత్రికం బడసెనట. ఆబాలికను చిత్రకంఠుఁడను గంధర్వసుందరుఁడు మోహింప నాబాల యియ్యకొనకున్న నాతఁడు భూమియందు జన్మింపుమని శాపమిచ్చెనట. ఆబాలయు "నీవును నావలెనె భూమియందు జన్మించియుఁగూడ విఫలమనోరథుఁడవై అకాలమృతిం బొల్పుదువు గాక!" యని ప్రతిశాపంబిచ్చె నని చెప్పఁబడినది.

ఇంకొకతరి బ్రహ్మదేవుం డొకయజ్ఞ మొనర్ప సమకట్టి యజ్ఞభంగంబు సేయనున్న శతజిహ్వుం డను రక్కసునితో యుద్ధమున కేగుమని నలకూబరుని కానతీయ నాతండు వెఱగంది, ఏగడాయె నట. అందునకుం గినిసిన పరమేష్ఠి భూమియందు జనింపుమని శపించి శచీదేవి తనయుఁడగు జయంతు నేగుమనియెనట. అందునకా ఇంద్రాణి తన తనయుఁడు బాలుండుగాన యుద్ధమున కేగఁజాలఁడనిన విధాతయుల్గి, నీవును భూలోకంబునం బుట్టుమని యామెను శపించెనట. అదివఱకే

యారక్కసునితో పోరి వానినోడింపుమని యే తెంచి, ఇంద్రుని దానాపమును గల్గుటనిని అవ్వునై దీనత బ్రాహ్మణ దయార్హుడై 'పురందరా వెలువవలకు ఇంద్రాణీ భూలోకంబునఁ బుట్టియు కన్యకగను యాతరం బగ్నియందు పడి నీకడకుఁ జేరు' నని యభయము నిచ్చెను.

ఇట్టి ప్రస్తుతాంశంబుల నావలకూబరుఁడు కుసుమశ్రేష్ఠిగను, శచీదేవియే వాసవకన్యకగను, సోమకాంతుని నూటొక్క మంది పుత్రులు నూటొక్క గోత్రముల మూలపురుషులుగను, చిత్రకంఠుఁడు విష్ణువర్ధన మహారాజుగను జనించిరని కన్యకాపురాణమున చెప్పఁబడినది.

ఇఁక నికపిల నిల్లువదలి వాసవ కన్యకాపరమేశ్వరీ యవతార కాలమునకు మొలుదముగాక. కన్యకా పురాణము కలియుగము రెండువేల నన్నూటయిరువది సంవత్సరములు గతించినతరి నని వ్రాయఁబడి యున్నది. ఇట్లే యగునేని క్రీ. పూ. ౭౮౦ సంవత్సర ప్రాంతముగానోపు. అక్కాలమున వేఁగిదేశమే లేదు. రాజమహేంద్రవరము నిర్మింపఁబడనూ లేదు. విష్ణువర్ధనుఁ డను పేరుగల చాళుక్యనృపతి పాలనమును లేదు ఇది సత్యదూరమే కావచ్చును.

చాళుక్య భూపతులు వాతాపీ (ఇప్పటి బాదామీ) పురము రాజధానిగ మహారాష్ట్ర దేశమేలుచుండిరి. ఆరాజ కుటుంబమున సుప్రసిద్ధుఁడై, అశ్వమేధయాగ మొనర్చినటులఁ జెప్పఁబడిన మొదటి పులికేశి మహారాజు (సుప్రసిద్ధుఁ డగు జయసింహుని మనుమఁడు) పౌత్రులగు రెండవ పులికేశియు నాతని కనిష్ఠ సోదరుఁడగు కుబ్జవిష్ణువర్ధనుఁడును, తమ పూర్వ రాజ్యమును బంచుకొని పశ్చిమచాళుక్యులు, తూర్పుచాళుక్యులనంబరగుచు రెండుగఁ జీలిరి. అందెట్లో కుబ్జ విష్ణువర్ధనుని సైన్యాధిపతుల మూలమున (అది వఱకు స్వదేశ భూపతుల వశమందుండిన) వేఁగి దేశమాయన వశమాయెననియు, ఇది క్రీస్తు వెనుక ఐదవ శతాబ్దాంతమో లేక ఆరవ శతాబ్ద ప్రారంభ కాలమో అని పరిశీలనమున నిదివఱకే నిర్ధారణమై యున్నది. వీరు పూర్వ చాళుక్య నృపతుల వంశము వారు.

ఈకుబ్జవిష్ణువర్ధనుఁడు వేఁగిదేశమునందు కాపురముండినటులఁ గాని, ఈయనకుఁ బిదప రాజ్యమునకు వచ్చిన రాజ రాజ నరేంద్రుఁడు లేక రాజమహేంద్రుఁడను పేరు గల కుమారుఁ డున్నట్లు గాని యెక్కడను తెలియఁబడుట లేదు. ఉండు నేమో యని యూహించినను, కాలమనుకూలించుట లేదు. కాన ముందునకుం జనుట సమంజసము. చరిత్రలవలన పిదప నెఱుంగఁబడిన తర్వాతి నృపాలుఁడు చాళుక్య భీమనృపతి. ఈతఁడు ఇప్పటి చామర్లకోట రైల్వేస్టేషను కెదుటనున్న భీమవరము తనరాజధానిగ నిర్మించి తన కుటుంబ నివాసమునకు శ్యామలా దుర్గము నిర్మించిన వాఁడు. అదియే ఇప్పుడు చామర్లకోటయై యున్నది. (చాళుక్య భీమవరము చూడుఁడు). ఆయనకుఁ బిదప విజయాదిత్యుఁడు తూర్పున సింహాచలము దనుక తన రాజ్యమును వ్యాపింపఁజేయఁ దొడంగెను. ఈతనికిం బిదప నీతని సుతుండగు అమ్మరాజు విష్ణువర్ధనుఁడను భూపతి రాజ్యమునకువచ్చి రాజమహేంద్రవరము తన రాజధానిగ నిర్మించెనని తేలినది. ఆయనకుం బిదప నాయన జ్యేష్ఠ సుతుండు బేతరాజ విజయాదిత్యుండును, పిదప దాయాదియగు తాళరాజును, పిదప విక్రమాదిత్యుఁడును, భీమరాజు (బేతరాజు తమ్ముఁడు) ను, పిదప యుద్ధమల్లుఁడు (తాళరాజు కుమారుఁడు) ను రాజ్యమేలిరి. ఈ యుద్ధమల్లుఁడు క్రీ. వె. ౬౨౭ - ౬౩౮ రాజ్య మేలినవాఁడు.

పిమ్మట రెండవ చాళుక్యభీముఁడను నృపతి (అమ్మరాజు విష్ణువర్ధనుని సవతితమ్ముఁడు) రాజ్యమునకు వచ్చెను. ఈయన శత్రునిర్మూలన మొనర్చి ప్రజారంజకముగను, నిష్కంటకముగను రాజ్యమేలి పేరుప్రతిష్ఠలం గాంచినవాఁడు. ఈయనకే చాళుక్య భీమ విష్ణువర్ధనుఁడను బిరుదనామ ముండెను. ఈయన సుతుండగు అమ్మరాజునకు విజయాదిత్యుండనియు, రాజమహేంద్రుఁడనియు బిరుదనామము లుండెను.

సుతుండగు అమ్మరాజ విజయాదిత్యుని (రాజమహేంద్రుని) పట్టాభిషేకము క్రీ. వె. ౯౪౫ డిశంబరు ౫వ తేది యనియు, ఇతఁడు గొప్ప రాజనీతిజ్ఞుఁ డనియు నిదర్శనములు పెక్కులుండెను గాన, రెండవ చాళుక్యభీమ విష్ణువర్ధనుని కడదినములలో నీకన్యకాపరమేశ్వరి యగ్నిగుండ ప్రవేశము జరగియుండనోపు ఆదేవికప్పటికి పదమూడు వత్సరముల వయస్సుండునని యనుకొనినచో క్రీ. వె. ౯౩౩వ సంవత్సర ప్రాంతమున జననమై యుండును. ఇదియె నిజమగునేని క్రీ. వె. ౯౩౨ నందనయో, లేక ౯౩౩ విజయయో జన్మసంవత్సరమై యుండును. ఇంక వైశాఖ శుద్ధ దశమి నాఁటికి ఏప్రెల్ నెల కడదినములు గానోపు. (వేఁగిదేశము చూడుఁడు). ఇంకపిదపఁగూడ పరిశీలింతముగాక. ఈఅమ్మరాజ విజయాదిత్య రాజమహేంద్రుని పాలనము క్రీ వె ౯౭౦ వఱకునని తేలుచున్నది. ఈతనికింబిదప నీతని సవతితమ్ముఁడును, పిదప కీర్తివర్మయు రాజ్య మేలిరి. కీర్తివర్మ ౯౯౯ మొదలు ౧౦౧౧ వఱకు పాలించెను. పిదప విజయాదిత్యుఁడు ౧౦౨౨ వఱకుఁ బాలించెను. ఈతనిపుత్రుండే విష్ణువర్ధనుఁడని నన్నయభారతమున చెప్పఁబడిన రాజరాజనరేంద్రుఁడు. ఈతఁడే ఆంధ్రభారత కృతిపతి. ఈతనికింబిదప నీతని సుతుండీరాజ్య మేలుచు నిటనుండ నేలేదు. మాతామహులు నింటబెరుగుచు దక్షిణదేశమున చోడచక్రవర్తి యగుటనే యుండెను. ఆయనపేరు రాజేంద్రచోడుఁడు. ఆయనపేరే రాజరాజనరేంద్రుని సుతుం కిడిరి. రాజరాజనరేంద్రునకుం బిదప విజయాదిత్యుఁడును రాజ్యమునకు వచ్చెనుగాని సుతుఁడగు రాజేంద్రచోడుఁ డీదేశమున నుండి యేలలేదు. పిదప నీరాజ్యము చోడుల హస్తగతమాయెను. ఇట్టి స్థితియుండఁగ వేంగీశ విష్ణువర్ధనుండును, అతని సుతుండును (రాజమహేంద్రుఁడో లేక రాజనరేంద్రుఁడో) కుమారుట లేక యైనను ఇంకను పరిశీలనలు జరుగఁదగును.

కన్యకులగోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి (వైశ్యగోత్రములు చూడుఁడు) కన్యకులగోత్రము- ఏకాక్షేయ గోత్రము. గొల్లి ంటి సంస్కృతగోత్రము ఉత్కృష్టస, ఉత్కృష్టగణము. ప్రమదికర్షి, ఆపస్తంబ సూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథ మాధ్య ప్రవరఖండ, సమానగోత్రములు ఉత్కృష్టస, ప్రమదస, భైరవేశుఁడు దేవత, భార్య రామహస్త్యంబ, కూర్మాచలము తపస్థానము, హస్తిసరస్సు తటాకము, జపము కోటి, దీపములు ౫౦, క్షేత్రసంఖ్య ౫౦, గజదానము, నేగడి పడ్లు వర్జనీయము

కన్యాకుబ్జదేశము — కుశనాభుఁడను ఋషియొక్క నూర్వురుపుత్రికలు వాయు శాపముచే కుబ్జలుకాగా నాతఁడుబ్రహ్మదత్తుఁడను ఋషి నాశ్రయించి యాతనికిచ్చి వారింబరిణయ మొనర్చెననియు, నాతఁడు తపంబొనర్చి యా తపోమహిమచే వారికుబ్జత్వమువాపి వారింగూడి సంతానమును గనెననియు, వారిచే నివసింపఁబడిన దేశము కన్యాకుబ్జదేశమున బరగసాగెననియు చెప్పఁబడినది. రాజధానిగనుండిన తొల్లింటి కన్యాకుబ్జపురము నిప్పుడు కనూజగఁ బోల్చి

యున్నారు. ఎట్లన నిది కనూజపురము ప్రాంతదేశ మని చెప్పవలయును. ఈపురమునకు మహోదయమను పేరు ప్రసిద్ధిగలదు. విశ్వామిత్రమహర్షి తండ్రియగు గాధిరాజు పాలనమున గాధిపుర మనియు నామకరణ మైనది. ఒకప్పుడు కుశస్థలి యనియు నామకరణ మైనది. కాళీనది పశ్చిమ తీరము. ఈనది ఇటకారు మైళ్ల దూరమున గంగానదిం జేరుకొనును. రామాయణము బాలకాండ మున నిది గాధిరాజునకు రాజధానియనియు, విశ్వామిత్రుని జన్మస్థానమనియుం జెప్పఁబడినది. పద్మపురాణమున శ్లో. 3౪ అధ్యా- ఉత్తర ౪3 అధ్యాయమున ను ఇచట ప్రసిద్ధవామన దేవస్థానముండినట్లు చెప్పఁబడినది.

నాతిభాస్కరమను గ్రంథమున శ్లో. శృంగి వనస్థలమారభ్య దాల్భ్యస్యాశ్రమ మావుతః। కోసలా ద్దక్షిణోదేశః కాన్యకుబ్జ ప్రచక్షతే అని చెప్పఁబడినది. దక్షిణమున శృంగిబేరపురము (ఇప్పటి రామచౌరాలహాబాదునకు పశ్చిమోత్తర దిశ) ఉత్తరమున దాల్భ్యాశ్రమము, (ఇప్పటి దాలామే రాయబెరిల్లీజిల్లా U P) ఇది కోసలకు దక్షిణదేశమని చెప్పఁబడినది.

హ్యూయనత్సాంగు, కన్యాకుబ్జదేశము దక్షిణమున ప్రయాగ, ఎటావాల నుండి ఉత్తరమున గోగ్రానదీ తీరమున కైరాబాదు తాలూకాల వఱకు నని సూచించెను. దీనికే కన్నింగ్హామ్ సరిహద్దులుగ వివరించి యున్నాఁడు. పృథ్వీరా జైరియగు జయచంద్రుఁడు పాలించిన దీకన్యాకుబ్జ దేశమే. మఱియు కుశుని సుతులలో నొకఁడగు కుశనాభుఁడు కుశావతి యనుపేరున (తనపేరుగ) రాజధానిగ పురమును నిర్మించు కొనెననియు, అది పిదప కన్యాకుబ్జ మనంబడి నేఁటికి కనూజ్ ఆయెననియుఁ దెలియు చున్నది.

కన్యాకుబ్జ పురమున నైఋతి దిశగా నిప్పటి లాలామిశ్రీ టోలా యనంబడు తావున మూఁడు గొప్ప బౌద్ధ విహారము లుండెడివనియు, అం దొకదానియందు ఇప్పుడు సింహాళమున కేండీ యందలి దేవస్థానమున భద్రపర్చఁబడిన బుద్ధభగ వానుని నోటిపన్నొకటి కొంతకాలముంచి భద్ర పర్చఁబడిన దనియు చెప్పఁబడినది. మఱియు నిచట పురాతన హిందూరాజులనాఁటి కోటయు, ఆగుడిన రంగమహాల్ భవనమును, (నైఋతి మూలను) అజపాలుఁడను నృపతి కట్టెననియు, అతఁడు క్రీ. వె. ౧౦౨౧ సంవత్సరమున నిహతుఁ డయ్యెననియు తెలుచున్నది. కోట యానవాళ్లు త్రికోణాకారముగ నున్నటుల నేఁటికిని చిహ్నములు కలవు. ఈకోట యందలి మహలు నుండియె సంయుక్తా దేవిని పృథ్వీరాజు కొనిపోయెనని అచటి వారి నెదరు. కొన్ని పర్యాయములు కనూజనేలిన కొందఱు భూపతు లితర పుర ములకు రాజధానిని మార్చి కనూజను వదలు చుండిరి.

పాహియాన్ క్రీ. వె ఐదవ శతాబ్ద ప్రారంభమునను, హ్యూయనత్సాంగు క్రీ. వె ౬౩౬ సంవ త్సరమునను కన్యాకుబ్జ పురమును దర్శించినట్లు వ్రాసి యున్నారు. మఱియు హ్యూయనత్సాంగు దర్శించినతఁడు (అనగా క్రీ. వె. ౬౩౬) రెండవ శిలాదిత్యుఁడను హర్షవర్ధనుఁడు పరిపాలించు చుండెనని వ్రాసియున్నాఁడు. మాక్సుముల్లరు పండితుఁడు హర్షవర్ధనుని పాలన కాలము క్రీ. వె. ౬౧౦ మొదలు ౬౪౦ వఱకని లెక్కించెను గాన, నీకాలము మహమ్మదు జగద్గురుని సమకాలము. హిజరాశకము అనగా మక్కానుండి మదీనాకు మహమ్మదు వెడలుట క్రీ. వె. ౬౨౨ అని లెక్కింపఁబడి యున్నది. కాన వీరిద్వరు సమకాలికులే యగుదురు. హర్షవర్ధనుని కాల మున నే అతని యాస్థానమున కాదంబరిని, హర్ష చరితమును రచించిన బాణభట్టును, నాగానంద మును రచించినటుల తేలిన ధావకుఁడును, ఆస్థాన

విద్వాంసులుగ నుండెడివారు. మఱియు సంతకు పూర్వము మౌఖరివంశ నృపతు లీదేశమును పాలించు చుండిరనియు, హర్షవర్ధనుఁడు వారిం జయించి రాజధానిని స్థానేశ్వరము నుండి కనూజకు మార్చెననియు పరిశోధనం వలన తేలుచున్నది.

యశోవర్మ నృపతిపాలనకాలము భవభూతి యను పండితుఁడిట నాస్థానమున నుండెననియు, లలితాదిత్యుఁడను కాశ్మీర రాజీకన్యాకుబ్జము జయించి తిరుగ కాశ్మీరమునకు మరలుతరి యాతనితో నాపండితుఁడును కాశ్మీరమున కేగినట్లుల రాజతరంగిణి యందు చెప్పఁబడినది.

కనూజ భూపతి జయచంద్రుఁడు పృథ్వీరాజునకు నైరి. ఈతని కాలమున జయచంద్రపుర మని పేరుండెననియు, ఈతని యాస్థాన పండితుఁడు శ్రీహర్షుఁడు నైషధమును రచించెననియు, తెలిసెడిని. జయచంద్రుని పూర్వులం గూర్చిన విషయములు తామ్రశాసనములు కలవని Journal of Asiatic Society of Bengal 1841, P. 98 యందు కలదు. జయచంద్రుఁడు క్రీ. శ. ౧౧౯౩ సంవత్సరమున మహమ్మద్‌ఘోరీతో కలహమున మడిసెను. పిదప రాజధానిపేరు ఫిరోజాబాదుగ మార్చబడె ననియు నందురు. ఇది కనోజపురమో లేక వేరొక రాజధానియో పరిశీలింప వలయును. బౌద్ధులకాలమున కనూజపురమే రాజధానిగ నుండెను. పదియవ శతాబ్దమున నిది పాంచాల దక్షిణభాగమునకు రాజధానిగ రాజశేఖరుని కర్పూరమంజరి తృతీయాంకమున చెప్పఁబడినది.

కన్యాకుబ్జ (కాన్యకుబ్జ లేక ఖాన్యకుబ్జ) బ్రాహ్మణులు —

పంచగౌడశాఖలలో నొకశాఖవారు. (బ్రాహ్మణులు చూడుఁడు). కన్యాకుబ్జదేశపు బ్రాహ్మణులు కన్యాకుబ్జు లనంబడిరి. (కన్యాకుబ్జదేశము చూడుఁడు) కన్యాకుబ్జదేశపుబ్రాహ్మణులును క్షత్రియవీరులవలెనే రణవిశారదులని శ్లొప్లింటికాలమునం జెప్పఁబడినది. జాతిభాస్కరమను గ్రంథమున శ్లో॥ కస్యపశ్చ, భరద్వాజః, శాండిల, స్సాంకృతిస్తథా । కాత్యాయ, నోపమాన్యాచ, కాశ్యపశ్చ, ధనుంజయః । కవిస్తో, గౌతమో, గర్గో, భరద్వాజస్తథైవచ । కౌశికశ్చ, వశిష్ఠశ్చ, వత్సః పారాశరస్తథా । ఇత్యేతే కాన్యకుబ్జానాం, గోత్రాశ్యాహుశ్చషోడశ। అని చెప్పఁబడియుంట కన్యాకుబ్జులు- ౧. కశ్యప, ౨. భరద్వాజ, ౩. శాండిల్య, ౪. సాంకృతి, ౫. కాత్యాయన, ౬. ఉపమన్యు, ౭. కాశ్యప, ౮. ధనంజయ, ౯. కవి, ౧౦. గౌతమ, ౧౧. గర్గ, ౧౨. భరద్వాజ, ౧౩. కౌశిక, ౧౪. వశిష్ఠ, ౧౫. వత్స, ౧౬. పారాశర యనంబడు పదునారుగోత్రముల వారని తెలిసెడిని

కన్యాకుబ్జులు రణవిశారదులని పేరందియుండిరట ఇక్కాలమున వర్తకనైపుణిం గలవారని పేరందియున్నారు బికనీరురాజ్యము, మార్వాడ్, మేవాడ్ మొదలగు రాజపుత్రస్థానపుసీమలలో నున్న కన్యాకుబ్జులు జసమ్మిన్మార్ శాఖవారనియు, పల్లీవలశాఖవారనియు నిరుతెగలుగ నున్నారు. వీరు శాకాహారులని తెలియుచున్నది. వీరు ధనవంతులును, వర్తకులు నట వీరినుండి విడిపోయిన నందవనపల్లీవలులను వేఱొకశాఖవారు అశ్వములపై సవారిజేయు వారలై పేరందిరట. వారు శుభకార్యములందు నేటికిని గుఱ్ఱపుకళ్ళెములం బూజింతురు వీరిక్కాలమున వర్తకులై యున్నారు

ఇటీవల కొందఱు కన్యాకుబ్జు లస్సాందేశమునకు వలసపోయి, యచట మంగోలుజాతివారితో సంబంధబాంధవ్యము లొనర్ప నారంభించిరనియు

తెలిసెడిని కొందరు కన్యాకుబ్జులు చాంబల్ నర్మదానదులమధ్య మధ్యప్రదేశములందుండు గాన నగుచున్నారు వీరు రాజకీయములందు పేర్వడ సినవారు. వైదికాచారపరాయణులు

అయోధ్యాప్రాంతవాసులగు కన్యాకుబ్జులు సరయూపారీ, లేక సరయూపారీణబ్రాహ్మణు లనం బడుచున్నారు. మఱియు వీరివారే కొందఱు సనాఢ్యబ్రాహ్మణు లనంబడుచున్నారు వీ రొక తెగవారైయే వేఱైనను పరస్పరసంబంధబాంధ వ్యము లేర్పరచుకొనరు బృందావనసనాఢ్యు లెక్కువగా గలరు గాను వర్తకులై బాగా శమున నున్నవారు కన్యాకుబ్జశాఖవారము అని చెప్పుకొందురు. కన్యాకుబ్జులలోను శాక్తేయులు, శైవులు, వైష్ణవులు అనబడు మూడు మతముల వారు గానంబడుదురు

కన్యాకుబ్జులందు పదమూడు అంతశ్శాఖల వారు గలరు.

౧ మిశ్రబ్రాహ్మణశాఖ- మిశ్రయన శ్రేష్ఠ వాచకము. ఇది వీరి బిరుదనామము. ఋగ్వే దులును, శుక్ల యజుర్వేదులును వీరియందు గలరు. కాత్యాయన సూత్రము వీరికి ప్రధానగ్రంథము, కణ్వశాఖ

౨ శుక్లబ్రాహ్మణశాఖ శుక్ల యజుర్వేదులు, మాధ్యందినశాఖ కాత్యాయనసూత్రము ప్రమాణ గ్రంథము.

౩. శివా బ్రాహ్మణశాఖ- సామవేదులు, కౌతుమ శాఖ ప్రమాణగ్రంథము గోభిల సూత్రము

౪. దూబే (దువే)- శుక్ల యజుర్వేదులు సామ వేదులనుగూడ నైయుంట ద్వివేదు లనంబడు చున్నారు. ద్వివేద్యము ద్వివేదసంబంధమనట. మాధ్యందినశాఖ. వీరి ప్రమాణగ్రంథము గోభిల సూత్రము.

౫. పాఠకబ్రాహ్మణ శాఖ- యజుర్వేదులు; సేద్యము వీరి కాదివృత్తియట. ఉపాధ్యాయ వృత్తివలన గౌరవనామముగ పాఠక యని పే రందినవారని చెప్పుదురు. (వేదవిద్య.)

౬. ఉపాధ్యాయబ్రాహ్మణశాఖ- యజుర్వే దులు. సేద్యము వీరి కాదివృత్తియట. ఉపా ధ్యాయవృత్తివలన గౌరవనామముగ ఉపాధ్యాయ అని పేరొందినవారని చెప్పుకొందురు. బడిపంతు ళ్ళుగ నుండిరట.

౭. చౌబే (చౌవే)- వీరు ఋగ్యజుస్సా మాథర్వణవేదములు నాల్గింటికిని జెందియుంట చతుర్వేదులని పేరొందిరనియు, ఐనను వీరిలో కొందఱికి యజుర్వేదమును, కొందఱికి సామవేద మును ప్రధానవేదములనియు తెలిసెడిని.

౮ దీక్షితబ్రాహ్మణ శాఖ- శుక్ల, కృష్ణ యజుర్వేదులు ఇరు తెగలుగ జెందినవారు వీరికి దీక్షితో అధ్వర్యకర్మ ప్రధానమైయుంట దీక్షిత యనునది సాముదాయకనామమయ్యెనందురు.

౯. వాజపేయబ్రాహ్మణ శాఖ- వీరిని లఖనే వాజపేయ యనియు నందురు. ఇది సుప్ర సిద్ధుండగు లక్ష్మణవాజపేయ సంబంధమును సూచించుచున్నది. వాజపేయక్రతువు నుండి పేరొందినవారు

౧౧. పాండే-శాక్యవృత్తివలన పండితశబ్దము నుండి ఈపేరుగల్గెను ఆంధ్రదేశమున పంతులు అను పేరును ఇట్టిదే.

౧౧ సరవరీయా- దీనిని సరయూపారీ అనియు ననుట గలదు. సరయూనదీతీరవాసము వీరి కీ పేరు గల్గించెను.

౧౨ కనిష్ఠబ్రాహ్మణశాఖ- వీరిం గూర్చి సరిగా తెలియరాకున్నది.

౧౩. విశిష్ఠబ్రాహ్మణశాఖ- వీరిం గూర్చి సరిగా తెలియరాకున్నది.

కన్యాతీర్థము — కురుక్షేత్రమున నొకటియు, కావేరీనదియందొకటియు కన్యాతీర్థము లున్నవని చెప్పఁబడినవి. తిరువాన్కూరు రాజ్యమున దక్షిణదిశను సముద్రమున (బంగాళా ఖాతము అరేబియా సముద్రము) పూర్వపశ్చిమ సముద్రములు కలియుతావున కన్యాకుమారి అగ్రముకడ కన్యాకుమారీ తీర్థముకలదు ఇట కన్యాకుమారీదేవి దేవస్థానముకలదు. దీనినిం గూర్చినప్రశంస మహాభారతము వనపర్వమున కలదు.

కన్యారాశి(అధిపతి బుధుఁడు) — ఇది ఉత్తరానక్షత్రము నందలి ౨, ౩, ౪, పాదములును, హస్తానక్షత్రమునందలి ౧, ౨, ౩, ౪, పాదములును, చిత్తానక్షత్రమునందలి ౧, ౨, పాదములును కలసినయెన ౯ పాదములరాశి. ప్రమాణము ఘడి ౫-౧౫, లేక గంట ౨-౬. కన్య సౌమ్యరాశి, ద్విస్వభావము, వైశ్యజాతి, స్త్రీలక్షణరాశి, చిత్రవర్ణము, పాదజలరాశి, దక్షిణదిగ్రాశి, శీర్షోదయరాశి. పగలుబలమధికము, కటిస్థలము బలావయవము. కన్యారాశి, బుధునకు స్వక్షేత్రము. మూలస్థానము బుధునకు ఉచ్చ, నీచ శుక్రునకు, మిత్రక్షేత్రము చంద్ర, శుక్ర, శనులకు, శత్రుక్షేత్రము కుజ గురులకు, సమక్షేత్రము, రవికి, కన్యాలగ్నమునకు రవి ద్వాదశస్థానమునకును, చంద్రుడు ఏకాదశ స్థానమునకును, కుజుఁడు తృతీయ, అష్టమ స్థానములకును, బుధుఁడు లగ్న దశమ స్థానములకును, గురుఁడు చతుర్థ, సప్తమ స్థానములకును, శుక్రుఁడు ద్వితీయ, నవమ స్థానములకును, శని పంచమ షష్టమ స్థానములకును అధిపతులగుదురు.

కన్స్ట్రక్టివ్ ట్రస్టు (Constructive Trust) — ఒకట్రస్టును ఏర్పర్చు ఉద్దేశమాది నెవ్వరికిని లేకున్నను పద్ధతి నమలుజరుపుట వలన నేర్పడిన ఒకట్రస్టు. ఇది ఈక్విటీధర్మమును మీర కేర్పడుచుండునది. ఒకనికి, ఇంకొకరిద్రవ్యము వేఱుకారణములచేనందిన ఆద్రవ్యముచే మొదటి యాతఁడు ఒకగృహమును గొనుటయో నుపయోగించెనేని ఆగృహము రెండవవాని దగుట సహజము అది రెండవవానికి స్వాధీన పర్చఁబడుదనుక మొదటివాఁ డాగృహమునకు ట్రస్టీయగును. అట్టిట్రస్టునకు కన్స్ట్రక్టివ్ ట్రస్టు అనిపేరు.

కపరిశుద్ధము — ఇది Vitriol అని కొందఱును, కాదని కొందఱును అనుచున్నారు పైనబూసిన విషదోషములడంచి నేత్రరోగముల నివారించునని యు దీనిని శాస్త్రోక్తముగ భస్మమొనర్చి లోనికిచ్చిన పై దోషములే గాక కుష్ఠురోగముగూడ నివర్తించునని యు, వ్రణములు మానునని యు, సరిగా శుద్ధిగానిచో వమనము, దాహము మొదలగు కొన్నివికారములు కల్గునని యు, దీనికి విరుగుడు వరిపేలాలు, నిమ్మపండ్లరసమునని యు చెప్పఁబడినవి

కపాలమోచనతీర్థము — ఒక ఋషికింగల్గిన శాపమునుండి కాలికంటుకొనిన యొకకపాలమిట జలకుండముల స్నానమొనర్చు కతనవదలిపోవుటం జేసి ఈపేరందినట్లు. యాత్రాస్థలము, పంజాబుదేశమున అంబల్లాజిల్లాలోని జగద్ధితవాళ్ళీలు జగద్ధ్రీపురమునుండి తొమ్మిది మైళ్ల దూరమున నీక్షేత్రముకలదు ఇట కొన్ని స్నానతీర్థకుండములు దేవస్థానములు కలవు.

తొల్లి శ్రీరామునిచే వధింపబడిన మహోదరుడను పేరుగల యసురుని కపాలము (పుఱ్ఱె) ఒక తపస్వి కాలికిం బ్రమాదవశమున దగుల్కొని ఊడిరాక బాధింప నతఁడు వేదన నందుచుండ, తొల్లింట నొకప్పుడు శుక్రుఁడు తపమొనరించి యాపవిత్ర క్షేత్రమున తీర్థమున మున్కలిడ నా

కపాలము వదలిపోవునట్లు చేసి నాటనుండి కపాల మోచన తీర్థమని అసరస్సునకును, యీతావున కును పేరయ్యెనని చెప్పఁబడినది.

మఱియు కాశీయందొక కపాలమోచనతీర్థము కలదు. దీని ప్రశంస శివపురాణము ౧-౪౯ యందు కానవచ్చును. వేఱొక కపాలమోచనము మాయాపురి (హరిద్వారము) యందు గానవచ్చును దీని ప్రశంస పద్మపురాణము ఉత్తర. ౫౧ యందు గానవచ్చెడిని, మహాభారతము శల్యపర్వము ౪౦ యందు కురుక్షేత్రమున సరస్వతీ నదియందు ఔశనస తీర్థమనియును పేరుగల కపాలమోచన తీర్థముగూర్చి ప్రశంసింపబడినది ఇంకను గుజరాతునందలి సబర్మతీ నదియు కొంకణియు, బంగాళమునందలి తామ్రలిప్త పురమునందు మొదలగు కపాలమోచన తీర్థములు గానఁగు చున్నవి

కపాలి గోత్రము - ఉపమన్యువత్స ఉపగణము చూడుఁడు

కపి ఉపగణము — ఇది ఆంగీరస సంతతి. ౨ భారద్వాజగణమందు కపి ఉపగణము (౪౭ గోత్రములు). కాత్యాయన సూత్రోక్త గోత్రములు (౧౫) ౧. అధ్వాసు, ౨ అమావాస్యాయన, 3. కరుణ, ౪ కపిస్థలి, ౫ కలశి, ౬. కాత్యాయన, ౭. చైతకి, ౮ త్రైపరంతి, ౯. దండి, ౧౦. పతంజలి, ౧౧. భూయామాశి, ౧౨ రాజకేశి, ౧3. విను, ౧౪. శక్తి, ౧౫. స్వస్తరి.

బోధాయన సూత్రోక్త గోత్రములు (౯) ౧. పతిశాయన, ౨. కరకేఖఁడు, 3 కాసఖ, ౪ కాండిన, ౫. పౌష్పి, ౬. భోజస, ౭ మైపీతకి, ౭. వైతల, ౮ సాగర

హిరణ్యకేశి సూత్రోక్త గోత్రములు (౬). ౧. జలంధు, ౨. తరస్వాన్, 3. తల, ౪. ద్వ్యాద్వాక్షి, ౫. విను, ౬. శాలు.

మాత్స్యసూత్రోక్త గోత్రములు (౧౨). ౧. ఊర్వసు, ౨. కపైతర, 3. కాయ, ౪. తుపేయ, ౫. కుశీద, ౬. గాధి, ౭. జలసింధకి, ౮. ధాన్యాయని, ౯. సావస్యాయని, ౧౦. సాసవిసల్లి, ౧౧. స్వైదతర, ౧౨ సౌజరి.

ఇతర గ్రంథోక్త గోత్రములు (౫). ౧ అత్వరి, ౨. ఆత్వగి, 3. ఆత్మభవ, ౪ భరద్వాజ, ౫. మంత్రవర.

ఈ కపి ఉపగణగోత్రములకు ప్రవరరూపములు— ౧. ఆంగీరస, అమహీయువ, ఔరుక్షయ. ౨ ఆంగీరస, బార్హస్పత్య, భరద్వాజ. 3. ఆంగీరస, బార్హస్పత్య, భరద్వాజ, మంత్రవర, ఆత్మభవ ౪. గార్గ్య, రౌక్షాయణ. ౫ ఆంగీరస, శైన్య, గార్గ్య. ౬. ఆంగీరస, త్రైత్రి, నాపిభువ ౭ ఆంగీరస, వందన, మాతవచస. ౮ ఆంగీరస, బార్హస్పత్య, భారద్వాజ. ౯ ఆంగీరస, బార్హస్పత్య, భారద్వాజ, శైన్య, గర్గ (లేక గార్గ్య). ౧౦. ఆంగీరస, గారేవిత, శజ్కృత్య ౧౧ శక్త్య, గాంవత, శజ్కృత్య ౧౨ ఆంగీరస, గార్గ్య, శైన్య ౧3. భరద్వాజ, గార్గ్య, శైన్య

కపికేశ గోత్రము— ఉపమన్యుగణము చూడుఁడు.

కపి గోత్రము — గర్గ ఉపగణము చూడుఁడు

కపి గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

కపింజల గోత్రము — ఉపమన్యుగణము చూడుఁడు.

కపిద్ధహస్తము — హస్తాభినయము చూడుఁడు. భరతశాస్త్రము చూడుఁడు.

కపింజలన్యాయము — వసంతాయ కపింజలానాలభేత యనుతరి అనగా, వసంతుని

కొలఁదికి కపింజల పక్షులు లభించునట. వసంత ఋతువు సమీపించుతరి కపింజలపక్షులం దఱచు చూడఁగల్గుదుమని భావము.

కపిముఖ గోత్రము — పరాశర గణము చూడుఁడు,

కపిల గోత్రము — కౌశాయన ఉప గణము చూడుఁడు

కపిల దేశము — ఈపేరుగల రాజ్య మొకప్పుడుండినదిగ తెలియుచున్నది దీనిగూర్చి పూర్తి వివరములు ఏమియుం దెలియరాకున్నవి

కపిశదేశము— వ్యాకరణ సూత్రకారుఁడగు పాణిన్యాచార్యుఁడు దీనిని కాపిశీదేశ మని వ్రాసెను. డాక్టరు. సర్. భాండార్కరు పండితుఁడు ఉత్తరఆఫ్ఘన్ దేశమని పోల్చెను. హిందూకుష్పర్వత ప్రాంతమున కుభానది (ఇప్పటి కాబూల్నది) కుత్తరమున గల ఆఫ్ఘనుస్థాన ప్రాంతదేశభాగమని పోల్చఁబడినది. కపిశా పట్టణము ప్రధాననగరమై యుండెను. అది యొకప్పుఁడు గాంధారమునకుఁగూడ రాజధానియై యుండెనట.

కపిలధార - కపిలయోగి ఆశ్రమము కలతావు ఇది విష్ణుదేవుని ఏక వింశద్యవతారము లలో నొకటిగ జెప్పఁబడిన కపిలుని యాశ్రమముగ జెప్పఁబడినది. (అమరకంటకము చూడుఁడు. ఉపప్లవ్య దేశము చూడుఁడు).

కపిల మహర్షి - ఈయన విష్ణుదేవుని ఏక వింశద్యవతారములలో నొకటిగ వర్ణించి యున్నారు. సేశ్వర సాంఖ్యయోగ గ్రంథకర్త; కర్దమప్రజాపతి కుమారుడు. తల్లిపేరు దేవహూతి. కపిలుడు శ్యామరశ్మి యను పేరుగల మునితో వేదము ప్రమాణమని వాదించి యోడించి యొప్పించినవాఁడు. ఈయన ఆశ్రమము ఇప్పుడు గంగాసాగర సంగమముకడ సగరద్వీపమునఁగల కపిలాశ్రమమని చెప్పఁబడినది.

సగరచక్రవర్తి పుత్రులు యజ్ఞాశ్వమును వెదకుచు నీ కపిల మహర్షియె దానిని హరించిన వాడని అపోహపడి ఆయనను బాధింప, యలిగి వారి నాయన తన కోపాగ్నిచే భస్మముగా నొనర్చెను. వారిసంతతివారి తపంబుల మాహాత్మ్యమున సగరుని మునిమనుమడు భగీరథుఁడు పరమేశ్వర ప్రసాదమున గంగగొనివచ్చి ఈ మహనీయుని ఆశ్రమముగుండా నడిపించి తనపూర్వులు కాలిపోయియున్న బూడిదె దడిపి వారికి సద్గతిం గల్గించెనని చెప్పఁబడినది.

కపిలులు అనేకులు గలరు. అందొకఁడు నిరీశ్వరవాది గాన, కపిలులను జాగ్రతగా పరిశీలించి చూడవలసి యుండును.

కపిలయోగి ఆశ్రమము - కపిలధార, అమర కంటకము ఉపప్లవ్య దేశము చూడుఁడు

కపిలర్షి- ఇతడు సాంఖ్యమతకర్త ఈతని సాంఖ్యమునకు నిరీశ్వర సాంఖ్యమని పేరు. ఇతని తండ్రిపేరు తెలియదు కొందఱు కర్దముఁడను చున్నారు తల్లిపేరు దేవహూతి, ఈమె స్వాయంభువమను పుత్రికయని కొందఱనెదరు నివాసము పుష్కర క్షేత్రమనియు, విష్ణ్వంశా సంభూతుఁడనియు, గంగాసాగర సంగమముకడ యోగసిద్ధి నందినవాడనియు, కొందఱనెదరు. ఈతఁడు నిరీశ్వరవాది తత్త్వములను సంఖ్యచేసి తెల్పెనుగాన నీతని మతమునకు సాంఖ్యమతమని పేరయ్యెనట. సేశ్వరసాంఖ్య మీతని మతము కాదు.

కపిలవస్తు(రాజ్య)దేశము — రాజధానియగు కపిలవస్తుపుర పరిసరప్రాంత దేశము కపిలవస్తుదేశము. ఇది బుద్ధభగవానుని సంబంధ దేశముగాన బౌద్ధులకు పవిత్రభూమి.

కపిలవస్తు పురము తొల్లినాడు, ఇప్పటి తిలౌరా, సాద్వా, రామ్ఘాట్, చిత్రాదేయి గ్రామములుండిన తావున నుండెడిదిగ జెప్పబడినది. బాగా తిలౌరా ఉన్న తావున కోటయు, రాజగృహములును ఉండెడివందురు బాణగంగ యను నామాంతరము గల భాగీరథి నది తూర్పు తీరమున నున్నది

లుంబినీవనం బనఁబడిన తావిప్పుడు రుమ్మిని దేయి యనంబడును కపిలవస్తునుండి తూర్పునకు పదిమైళ్లు దూరమున తూర్పుగను, భాగ భాన్పూరు నుండి రెండు మైళ్లు దూరమునను జెప్పఁబడినది. అందుగల యశోక శాసనస్తంభ మున 'లుమ్మినిగామ' అని యున్న నిది నిస్సంశయముగ తెలుపఁబడినది. ఇటనే బుద్ధభగవానుని తల్లియగు మాయాదేవి యాల యము కలదు. గర్భవతియై యుండి కపిలవస్తు నుండి బయలుదేరి రోహిణి నది కవ్వలనేయున్న కోలిపురమునకు పుట్టింటికి పురిటికేగుచో దారిలో నిట నొక సాళ్వ (గుగ్గిలము) వృక్షము క్రింద ప్రసవమై బుద్ధభగవానుని గనెనట. ఈ సాధ్వియును కోలిపురాధి నాథుఁడగు సుప్ర బుద్ధుని నామాంతరము గల అంజనరాజు కుమార్తెలగు మాయాదేవియు, ప్రజాపతియను నామాంతరము గల్గిన గౌతమియు నిర్వురును బుద్ధభగవానుని తండ్రియగు శుద్ధోదనుని భార్య లని యెఱుఁగ వలయును

బుద్ధభగవానుని మేనమామ పేరు దండపాణి యని యు, ఈతని సుతయగు యశోధర యను ముద్దు పేరుగల గోపాదేవిని బుద్ధభగవానునకు బాల్య మున వివాహము చేసిరనియు నిమె గర్భముననే రాహులుఁడు (బుద్ధుని సుతుఁడు) జనించెననియు, చెప్పఁబడినది. తిలౌరా నుండి నాల్గు మైళ్ల దూరమునం గల గుటివ యను గ్రామమును తొల్లింటి క్రకుచంద్రుని జన్మస్థానమగు ఖేమ (క్షేమ) నగరముగఁ జెప్పి యున్నారు

బుద్ధత్వ మందిన పిదప తండ్రియగు శుద్ధోద నుని ప్రార్థనముకు తండ్రిపంపిన ఉదాయితో బుద్ధభగవానుఁడు కపిలవస్తునకేగుతరి వసించిన న్యగ్రోధారామము, అందలివిహారము పెద్దదిబ్బగ గుటివనుండి తూర్పుగ నొక మైలు దూరమున లోరికుడను దక్షిణమునఁ గానగును (తిలౌరా నుండి అరమైలు దూరము).

ఈ న్యగ్రోధారామమే బుద్ధుని సుతుఁ డగు రాహులునకు సవతి తమ్ముఁడగు నందునకు బౌద్ధదీక్ష నిచ్చిన తావందురు.

మఱియు శరకూప మను తావు పిప్రవ మను తావుకడ నున్నది. ఆగ్రామముననే బుద్ధ భగ వానుఁడు నిర్వాణపద మందినపిదప ఆయన యస్థులనుంచి (అస్థులయం దెన్మిదవభాగముంచి) శాక్యులందఱు నిర్మించిన స్థూపము కలదు. తులౌరాకోట స్థలమునుండి ఉత్తరమున రెండు మైళ్లు దూరమున గల సగర్వ యనంబడు స్థలము శాక్యులను విరుద్ధకుఁడనువాఁడు బలాత్కార వధ గావించిన తావని జూపుదురు

ఈ శాక్యులును, కొలియులును ప్రజా ప్రభుత్వ పద్ధతిని రాజు నెన్నుకొను వారట శుద్ధోదనుఁడును అట్లెన్నుకొనఁ బడిన భూపతియె నట. ఇటులనే ఉజ్జయనులు, విశాలీదేశస్థులగు లిచ్ఛవులు, కుశినగరరాజ్య ప్రజలగు మల్లులు, పావాదేశపు ప్రజలు గూడ రాజు నెన్నుకొను నాచారముండెనట. వారి సభా భవనములకు శాంతాగారములని పేరని చెప్పఁబడినది.

కపిలవస్తు పురము — కపిలవస్తు రాజ్యము చూడుఁడు.

కపిలషష్ఠి — భాద్రపద బహుళ షష్ఠి దినమున రోహిణీనక్షత్రము, వ్యతీపాతయోగము,

కుజపాతము, ఆదివారము సంభవించిన దానికి పేరుకలదు. అందు సూర్యపూజ, కపిలగోదానము లొనర్తురు. (అవముచాంద్రమష్టి, పండుగలు చూడుడు).

కపిల (నది) — సింధునదిలో కలియు నుపనదియొకటి కపిలానదికలదు. కశ్యపునిభార్యలలో నొకతెయగు దక్షప్రజాపతి కుమార్తెకుం గపిలాదేవియని పేరుకలదు. ఈమెసంతానము పశుగణము, మఱియు నీమెకు సురభియనియుం బేరుకలదు. ఇంకను పుండరీకమను దిగ్గజముయొక్క భార్య ఆడయేనుంగునకు కపిలయనిపేరు అమరకంటకమున నర్మదానది జనించుతోవున బహుజలధారా (జలపాతమున)కు కపిలధారయని పేరు

కపిలానది — మైసూరురాజ్యమున నంజనగూడియందలి క్షేత్రము ప్రక్కగా ప్రవహించు నదికి కపిలయనిపేరు. దీనింగూర్చిన ప్రశంస మత్స్యపురాణము ౨౨ ౨౭ యందు గాననగుచున్నది ఇట నీలకంఠరుద్ర శివలింగము ప్రసిద్ధమైనది. దీనిని నంజుండేశ్వర శివలింగమని కన్నడభాషయందు వాడుచున్నారు. నంజుండయనగ విషభక్షణ (యొనర్చిన) యని యర్థము. మఱియు నర్మదానది అమరకంటక పర్వతముపై జనించిన దాది రెండుమైళ్లదూరమున జలపాతమై కపిలధారగ పడువఱకు ఆనదీభాగమును కపిలానది యనుచున్నారు. కపిలధారప్రశంస పద్మపురాణ స్వర్గ ౨౨ యందు కలదు. వేరొక కపిలధార ప్రవాహమునర్మదానదిలో అమరేశ్వరమనుచోట సంగమించెడిని. దీనిని కపిలాసంగమ మందురు.

కపిలాశ్వుడు — తండ్రి కువలయాశ్వుడు. కువలయాశ్వునకు దుంధుమారుడనియుం బేరుకలదు. కుమారునిపేరు దృఢాశ్వుడు.

కపిలుడు — ఋషి. తండ్రి కర్దమ ప్రజాపతి. తల్లి దేవహూతి సాంఖ్యయోగ ప్రవర్తకుడు. ఈతడు విష్ణుదేవుని యవతారముగ జెప్పబడినది. సగరచక్రవర్తి కొడుకులను భస్మముగావించినవాడీ కపిలుడే (గంగానది చూడుడు). ఇంకను దనుపుత్రులలో నొకనికి కపిలుడని పేరు కలదు (అమరకంటకము చూడుడు).

కపిశానది — బంగాళములోని మేదినీపురము (ఇప్పటి మిడ్నపూర్) మండలము గూడా ప్రవహించునది దీని నిప్పుడు కస్సైనది యనుచున్నారు రఘువంశమున చతుర్థాధ్యాయమున ౩౮ శ్లోకమున కపిశానది ప్రశంసకలదు. దానినికొందరు ఉత్కలములోని సువర్ణరేఖానదితో పోల్చిరి గాని, కపిశానది ఇప్పటి కస్సైనదియె యనుట నిస్సందేహము.

కపిస్రోత గోత్రము- పరాశరగణము చూడుము.

కపిష్ఠల గోత్రము - వశిష్ఠగణము చూడుము.

కపిస్థరి గోత్రము - కపి ఉపగణము చూడుము.

కపిస్థలి గోత్రము - భరద్వాజ ఉపగణము చూడుము

కపిస్థల తీర్థము - పంజాబు దేశములోని కర్ణాల్మండలమున కర్ణాల్ నుండి ౩౮ మైళ్ల దూరమున ఇప్పుడు కైతాల్ అని పిలువబడుచున్న తావు. ఇదియొక సుప్రసిద్ధ సాగరతీరము నంగున్నది. దీనియందు సోపానములు, తీరమున దేవళములు మొదలగు పవిత్రస్థల లక్షణము లన్నియుం గలవు. ఇది యుధిష్ఠిర ప్రతిష్ఠితమనియు, ఆంజనేయునితో సంబంధము కల

దనియు ననెదరు. పేరు కపిస్థల నని యొక శాసనము కలదు.

కపిస్థల పురము - పాంచాలమునందు కర్నాల్ మండలమున కర్నాల్ పురమునుండి 30 మైళ్ల దూరమున నున్న కైతల్ అనబడు పురము.

దీనిని యుధిష్ఠిర మహారాజు నిర్మించెననియు, ఆంజనేయునితో సంబంధము గల తావనియు, చెప్పబడును. ఇది పెమారము దీనిం జుట్టియు నమము నున్న పెద్ద సరోవర తీరమునందున్నది. దీని ప్రశంస బృహత్సంహిత గ్రంథము లందు కలదు.

ఇట నన్నిటి ప్రతిష్ఠచే గట్టబడిన కోట గలదు. నూతము గొంతకాలము సిక్కుల హస్తగతమై యుండెను. దక్షిణపంజాబు రైల్వేలైనుపై నున్నది.

కప్పులు సాసర్లు (Cups & Sausers)

గొలుత తేయాకు కషా యము (Tea) ద్రాగు కప్పులు (Cups) చిన్న మూకుడు (Basin) వలె నుండెడివి. దానికి క్రిందిపళ్లెము (Saucer) లేకుండెను. రాను రాను గొంతు దొంతర క్రిందనే దేశమున టీ వాడుక ఎక్కువ యయ్యెనట. త్రాగునపుడు ఒలికి బట్టలపై బడ నొక గుడ్డను కప్పు క్రింద నుంచి త్రాగ మొదలిడిరట. ఆబట్టకు (Tea cloth) అను వస్త్రమిచ్చు పద మును వాడుచుండిరట. ఇప్పుడు కప్ (Cup) అను ఆంగ్లపదము ఫ్రాంసుభాషా పదమగు Coupe అను మాటనుండియె జనించెను.

కాలానుగతమున ఒకపూట సరకు లోతగు పళ్లెమును క్రిందనుంచు పళ్లెము లేక క్రిందనుంచు కోపి (Sou Coupe) అని వాడుక నుపయో గింపం గొడంగిరట. అది ఇప్పటి సాసర్ రూప మునకుమారి సాసర్ అనిపేరంది ఇంగ్లాండు నందు వెలసెనట. ఇటుల కప్ సాసర్ (Cup & Saucer) అనుపదములు ఫ్రాన్సు పదముల నుండియె జనించినవి.

కపూర్తలా సంస్థానము – పంజాబు దేశములోని బ్రిటీషురక్షితములగు ముప్పదినాల్గు సంస్థానములలో నొకటి. సిక్కుసంస్థానము కపూర్తలాపురము రాజధాని.

కపిశేతర గోత్రము — కపిఉపగణము చూడుడు.

కపోతలోముడు — యదువంశ క్షత్రియుడు. తండ్రి విలోమతనయుడు.

కపోతవేదిక - శిల్పశాస్త్రమున దేవాలయ శిల్పమగు విమాన నిర్మాణమునందు చెప్పబడిన సప్తవేదికలలో నొకటి. (విమానలక్షణము చూడుడు) ఐదుదశముల వేదికలనుధ్య చిలుకల బారును చిత్రించిన నది కపోతవేదిక యగునని చెప్పబడినది పురుషవిమానములందు కపోత వేదికకు దుర్గుడును, స్త్రీవిమానములందు అష్ట వసువులును, మిశ్రవిమానములందు దగ్నియు, నపుంసకవిమానములందు దాకాశమును, అధిదేవత లనియు, అన్నివిమానము లందునను కపోత వేదికకు భరద్వాజుడు ఋషియనియు చెప్ప బడినది

కపోణీ గుడన్యాయము - మోచేతి కంటిన బెల్లము నాకుటకందదని యర్థము. తనకు స్వాధీనముకానట్టి లాభకార్యమని తెల్పుట కీన్యాయమును వాడుచుందురు.

కపోతహస్తము — హస్తాభినయము చూడుడు. భరతశాస్త్రము చూడుడు.

కఫాలభాతి (క్రియ) — యోగా భ్యాసమున వాత, పైత్య, శ్లేష్మ దోషసంజనిత

రోగములు కలుగకుండ నిరోధ పరిహారముగను, ప్రాణాయామాభ్యాసము నడచుచుండుటకును షట్క్రియలు చెప్పఁబడినవి. (యోగాభ్యాస క్రియాషట్కము చూడుఁడు). అందు కఫాలభాతి క్రియయొకటి. ఇది వ్యుత్క్రమము, వామక్రమము శీతక్రమము నని మూడు తెఱఁగులు. ౧. వ్యుత్క్రమ కఫాలభాతి క్రియ- నాశికా రంధ్రములగుండా నీటిపీల్చి నోటిగుండా వెడలించుట, ౨. శీతక్రమ కఫాలభాతిక్రియ- నోటితోపీల్చిననీళ్లు ముక్కు రంధ్రముల గుండా బయటికి వెడలించుట. 3. వామక్రమ కఫాలభాతి క్రియ- ఇది వాయుసాధనము ఎడమముక్కు గుండా గాలిపీల్చి కుడిముక్కుగుండా బయటికి వదలుటయు, కుడిముక్కుగుండా గాలిపీల్చిఎడమ ముక్కుగుండా బయటికి వదలుటయు నభ్యసించుట వామక్రమ కఫాలభాతి యనబడును. ఇవి ఆరోగ్యాభివృద్ధికరములని చెప్పఁబడినవి.

కఫోల్బణ సన్నిపాతము – సన్నిపాత దోషము చూడుఁడు

కబంధదేశము — ఇప్పుడు సరీక్కుల్ అనఁబడు తావునఁగలదేశమని తలఁపఁబడుచున్నది రాజధాని తస్కుర్ఘాన్ అనఁబడుచున్నది ఇప్పుడు తగ్దుంబష్పాదిూక్‌లో నున్నతావు. దీనింగూర్చి సరిగా తెలియకున్నది.

కబంధుఁడు — గానాసురుని మంత్రియగు కూశ్మాండుఁడనఁబడు వానికి కబంధుఁడనియుంబేరుకలదు. మఱియు దనువను గంధర్వుఁడొకడు స్థూలకేశర్షి వలనఁగల్గిన శాపమువలన రాక్షసత్వముకల్గి కబంధుఁడనుపేరున దండకారణ్యమున నుండెను. శ్రీరామలక్ష్మణులు సీతాదేవిం గోల్పోయి యామెను వెతకుచుండుతరి కబంధుఁడు వారింబట్టి మ్రింగఁబోవ వారితని చేతులం దెగనరుక నీతనికి శాపవిమోచనము కల్గి పూర్వరూపము కల్గెనని పురాణగాధ కలదు.

కబళమనిననోరు తెరచి కళ్లెమనిన నోరుమూయడము — ఆంధ్రలోకోక్తి.

కబీరు — ఈ మహాత్ముఁడు భక్తుఁడని

మహమ్మదీయులు గూడ నియమనను సంభావించుచుండిరి. ఒకబ్రాహ్మణ వితంతువునకు జన్మించిన బాలుఁడనియు, ఒకమహమ్మదీయుఁడీతని పెంచెననియు వాడుకగలదు. చిన్ననాఁటనుండియు భక్తియందు మనస్సుగల కబీరు రామానందగురువు నాశ్రయించి మంత్రోపదేశముచేయుమని కోరెనను, అతఁడు వెనుదీయుచుండెనట. రామానందులు బనారస్‌పట్టణ నివాసిగాను, కబీరు నతనిసేయుచుండువాఁడు. ఎట్టకేలకు రామానందుల శిష్యుఁడై, మహాభక్తుఁడైన కబీరు అనేకగీతముల రచించి, పాడుచు భజన చేయుచుండెను. ఈతఁడు బట్టలునేయుట వృత్తిగాఁ గలవాఁడు కబీరుకనేకమంది శిష్యులు చేరి రానురాను కబీరుసాంప్రదాయ మొకమత ముగనయ్యెను. ఈమతస్థులందు కబీరునకువలెనె జాతిమతభేదములేదు. అన్యోన్యప్రేమయు, అందఱు సోదరులవలె మెలఁగుటయు, భక్తులై భజనజేయుచుండుటయుఁ గానవగును. ఇది సిద్ధాంతమని స్పష్టముకాదు. మొత్తమున శ్రీరామునియందు భక్తికల్గియుండుడు తెల్లనిజెండా కబీరుసాంప్రదాయ మతస్థులకుఁ జిహ్నము. ఈతనిపాటలందు కులాచారములు నిషేధించుచుండుట గానవగును. విగ్రహారాధన మీమతస్థులందుఁ గానరాదు. మాగరుఅనఁబడు గ్రామమున నీతఁడు మరణించెను. అప్పుడీతఁడు కప్పుకొనియుండిన బట్టదొలగింప నందు పువ్వులరాసి యుండెనని వాడుకగలదు. అటహిందువులు కబీరుగుడిరమును, మహమ్మదీయులు కబీరుమశీదును నిర్మించుకొనియున్నారు. (కబీరుమతము, రామానందుఁడు చూడుఁడు).

కబీరు మతము - కబీరు రామానందుల శిష్యుఁడు. ఈతఁడు కాశీపట్టణవాసిని యగు నొక బ్రాహ్మణ స్త్రీకి సుతుఁడనియు, కాలవశమున బాల్యమునందె అరణ్యమున నొక తురక నేతపనివానివలన పెంపఁబడి బట్టలనేత వృత్తియె జీవనముగఁ గల్గి యుండెననియుఁ జెప్పుదురు. కబీరను పేరును తురక పేరుగూడయున్నది.

కబీరు గొప్ప భక్తుఁడు. రామానందుల కడ రామనామమంత్ర ముపదేశ మొందినవాఁడు (రామానందమతము చూడుఁడు). కబీరు తన మతమును వేలుగ శిష్యులకుపదేశించినవాఁడు. ఈతని మతమునం దాచారము, కర్మ, సిద్ధాంత ధర్మములు గానరావు. ఈతనికి భక్తియే ప్రధానము. ఈతఁడు, ౧ మనుష్యులందు భేదములులేక సమానులనియు, అల్లా మొందెరులను భావించుచుండ వలయుననియు, ౨ పరమేశ్వర సృష్టియందు భేదబుద్ధిలేక ప్రేమించుట మతధర్మములలో ముఖ్యమనియు, ౩. పరమేశ్వరుని భక్తి విశ్వాసములతో ధ్యానింప వలయుననియు, భజన మొనర్ప వలయుననియు, మూఁడు ధర్మములను మత విధులను బోధించిన వాఁడు.

కబీరు మతస్థులు బందగీ యనియు, లేక సత్ సాహేబు అనియు వందనములను జేసి కొందరు రామభజన మొనర్తురు. భజనకడ తెల్లజెండా వైచెదరు, లేక తెల్లబట్టను చుట్టును మరుగు కట్టుదురు. కబీరు కృతములగు కీర్తనలను భజన జేయుదురు. తెంగలతిరుమణిని బొట్టని శ్రీచూర్ణముతో ధరింతురు. వీరి మతమున జాతిభేదము, విగ్రహారాధనములు లేవు. కబీరు జీవించి యుండుతరి నాచార కర్మల నిరసించు పాటలం బాడుచు, భక్తిని, సర్వసమత్వమును బోధించుచు దేశాటన మొనర్చుచుండెనట. హిందువులు, మహమ్మదీయులు ఏకభావమున కబీరుమహాత్ముని గౌరవించు చుండిరట. కబీరు మాగరు గ్రామమున మరణించెనట. వారికి సంస్కారము లొనర్ప హిందువులు, మహమ్మదీయులు కూడ నేగి, కబీరుపైఁ గప్పిన బట్ట తీయు నంతు శవములేక పూవులుండెనట. వానిం బంచుకొని మాగరు గ్రామమున హిందువులు కబీరు మందిరమును, మహమ్మదీయులు కబీరు మశీదుం గట్టుకొనిరి. (కబీరు చూడుఁడు)

కబీరువాది — శకలతీర్థము చూడుఁడు.

కమలకుల గోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. వైశ్యగోత్రములు చూడుఁడు.

కమలకుల గోత్రము- ఏకాగ్నేరు గోత్రము ([illegible]), కొల్లేటి సాంస్కృతగోత్రము శౌనకస, శునకగణము, శుకర్షి, ఆపస్తంబ సూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథమాద్యపవగఖండః; సమానగోత్రములు శునకస, తృణశిష్టస, శన కాలకుల, ధనదకుల ముక్తీశుఁడు దేవత, భార్య ముక్తాంబ, కమలాలయతీరము తపస్థానము, ముక్తిసరస్సు తటాకము, జపము కోటి, దీపములు ౭౩, క్షేత్రసంఖ్య ౭౩, ముక్తాహారము దానము. తామర వర్జనీయము.

కమలపాలిక — ఇది హిడింబకు నామాంతరము అన్న హిడింబాసురుఁడు పుత్రుడగు ఘటోత్కచుఁడు భారత యుద్ధమున మడిసెను హిడింబ పాండవులలో నొకఁడగు భీముని భార్య.

కమలాఫలపు చెట్టు — లా. Citrus aurantium. ఆంగ్ల. Kamala fruit tree. సం. కమలా, కులపాలక, కురుంబ. ఇది నారింజ కుటుంబములోని దని తలంపఁబడినను నిజమున వేఱుజాతివలె నున్నది. మన్యమునందే కాని ఈచెట్టు

దీని ఫలరస మారోగ్యకరము. చలువజేసి పైత్యశాంతి, మేహశాంతి గల్గించును. దాహ మడంచి, వమనమును ఆపును అధికమైనచో దగ్గును కల్గించి మెదడునకు హానిజేయునని చెప్పబడినది.

కమలాఫలము గల్గించు సుగ్గుణములకు విరుద్ధములు- దూలగొండివిత్తుల చూర్ణము, పంచదార, సజ్జాక్షారము (సజ్జాకారము) నని చెప్పబడినది.

పండుతొక్కయందు అల్కహాలు కలదు. ఘాటుగను, వెగటుగ నుండి జీర్ణమొనర్చు శక్తి దానికిం గలదు.

కమస్వతి (కోశానది) — దీనిని పెక్కండ్రు పొరబడి కసయినదిగా పోల్చిరి. అది సరికాదు. మహాభారతము భీష్మపర్వము న యందు కోశ యని పేర్కొనబడినది కసయినది మిడ్నపూర్ (మేదినిపురము) కడ నున్నది కపిశయను నగి ఆఫ్గనిస్థానపు హద్దులనున్న నది.

కమిటీ ఆఫ్ ఇన్స్పెక్షన్ – (వాణిజ్య సంబంధ పరిభాషాపదము). Committee of inspection- ఒకసంస్థ (Company) కు నష్టములుకల్గి దివాలాసిద్ధమైన (Winding up) తరి నప్పులవాండ్రందఱు కలసి తమలో కొందఱి నెన్నుకొని ఒక కమిటీ నేర్పఱచి, వారి పరిముఖమున ఆస్తిఅప్పులు మొదలగునవి పరీక్షించుచు నడుపజేయుదురు. ఆకమిటీకీపేరు వర్తించెడిని.

కమిషన్ (కమీషను) — (వాణిజ్య సంబంధ పరిభాషాపదము). Commission- ఒక వర్తకుని కార్యములం జక్కబెఱచి నెఱపు వేఱొక వర్తకుడు తీసికొను మూల్యము (Commission). ఇవి నూటికింతని యుండెడిని. ఇటుల మూల్యము (Commission) తీసికొని పనిజేయు వర్తకునకు కమిషన్ ఏజెంటు (Commission agent) అనిపేరు. ఈ పదము క్రియగా వాడినతరి నియమించుట యని యర్థమిచ్చును. ఇట్లే యొక కార్యమొనర్ప నియమింపఁబడినవారిని కమిషనర్ (Commissioner) అనియెదరు.

కమోడేటమ్ (Commodatum) — వాణిజ్యసంబంధ పరిభాషాపదము. కొన్ని సరకులు బదులుపుచ్చుకొని వాటినే తిరిగి తీర్చివేయుపద్ధతి ఏర్పాటునకుపేరు. ఇది లాటిన్పదము.

కమ్మదేవతా బ్రాహ్మణులు — కరణకమ్మవ్యాపారులు చూడుఁడు

కమ్మనాటిసీమ (కమ్మనాడు)— ఆంధ్రదేశమునందు గోదావరీ ప్రాంతసీమలలో పావులూరు ప్రాంతప్రదేశమునకు కమ్మనాడు లేక కమ్మనాటిసీమ యని వాడుకనామము కలదు. బహుశః ఈప్రాంతమున కమ్మవారు (చౌదరీలు) విశేషముగనో ప్రాబల్యముగనో ఉంట నీ పేరు నామకమైయుండవోపు.

కమ్మవారు — వీరాంధ్రులలో నొక తెగవారుగ నున్నారు క్షత్రియ శాఖలలో నొకటిగఁ జెప్పుదురు. వీరికి "చౌదరి"లని కుల బిరుదము కలదు. ధనవంతులగు జాతిగఁ జేరందినవారు సిరియందు గంపకమ్మలనియు, పెద్ద కమ్మవారనియు రెండు భేదశాఖలు కలవు. గంపకమ్మవారిని తూర్పుకమ్మలనియుం గూడ నందురు

వీరి కులోత్పత్తి-గూర్చిన గ్రంథములు గాన రాకున్నవి గాని, వీరిలో ననుశ్రుతముగ వ్యాపించి యున్న కథనములు మూడు కలవు. తొల్లింట దండకారణ్యము రాక్షసాక్రాంతముగ నుండినతరి ఋషుల తపోయాగాదులకు రాక్షసులవలన భంగములు కలుగుచుండ వారు విష్ణుదేవుం బ్రార్థించి మహాలక్ష్మిదేవి కర్ణాభరణమగు కమ్మల

నారాధించి వానినుండి సనూర్గురు క్షత్రియవీరు లుద్భవింప వానినుండి రక్షణనందిరట. అది యాదిగ నావీరులు కమ్మవారనఁబడిరట. వారి సంతతివారు పరీక్షిన్నరేంద్రుని నిరసించుటఁ జేసి యాభూపతి వీరిని శూద్రులుగఁ జూడఁబడునట్లు శాసించెనట.

పిదప కాలానుగుణముగ నాంధ్రదేశము నకు నేలిక త్రిలింగదేశాధీశుఁడగు ప్రతాపరుద్ర రాజ్యమునం దుద్యోగులుగ నుండుటకుఁ గలెనట. అక్షరి నామహారాజు చెవికమ్మలు శత్రువులచే నపహృతములు కాగా నీరెక్కువ యుపాయసాధన ములం బ్రయోగించి శత్రువులనడంచి వానినుండి వాటిం దెచ్చి యాభూపాలున కిచ్చినకతన కమ్మ వారను కులనామము వీరికిఁ గల్గి స్థిరపడియెనట.

ఇంకొకతెగ స్త్రీలకు నంత పురవాసముగ పురుషుల కగపడని నిర్బంధము తగదని వీరును, తగునని యిప్పుడు వెలమవారనంబడుచున్నవారికొందఱును నభిప్రాయభేదములు కలవారై వీరందఱు నొక సమాఖ్యను దాల్చి కమ్మలయాకులపై వ్రాసికొని యుంట నాకమ్మలను డీ కమ్మవారను కులనామ మునకుం బాల్పడిరనియుఁ గూడ ననుటకలదు.

వీరందఱు చౌదరి లను కులబిరుదముం గల్గి యున్నను కొందఱు 'నాయఁడు' అని పిలువఁబడు టయుం గూడ కలదు. కృష్ణానదీతీరమందలి ధాన్యకటకమున (అమరావతి) రాజ్యపాలన మొనర్చిన సుప్రసిద్ధుండగు వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడను నృపతి కమ్మకులజుఁడని చెప్పఁ బడినది. కృష్ణామండలము లోని చల్లపల్లి,ముక్త్యాల సంస్థానాధిపతు లీకులమువారే. విశాఖపట్టణ మండలమున కొంచెముగను, గోదావరిజిల్లాలు రెంటియందునను, కృష్ణా, గుంటూరు, చిత్తూరు మండలముల నధికముగను, ఇంక నితరమండలము లందు కొంతగను వీరు గానవచ్చుచున్నారు.

కమ్మవారియందు కల ముఖ్యభేదము లేవనగ శ్రీ వె. ౧౮౯౧ం జనాభారిపోర్టువలనఁ దెలియును.

౧. బంగారుకమ్మవారు- వీరిస్త్రీలు బంగరు ముక్కరలం ధరింతురట చిత్తూరు జిల్లాయందు వీరు గానవగుదురని చెప్పఁబడినది.

౨. గంపచాటువారు- పరపురుషుల ముఖ ములఁ జూడరాదని గంపలో ముఖము మరుగు పఱచుకొనుటచే వీరికీ పేరందిరట.

3. గోషచాటువారు- చిత్తూరు, చెంగల్పట్టు మొదలగు ప్రాంతమందున్నారు వీరి స్త్రీలకు ఘోషావాస మధికము

౪ ఇలువెల్లని కమ్మవారు- ఘోషావాసపు స్త్రీల యాచారమునుండి పేరందిరట. అనంత పురము, నెల్లూరు, కృష్ణామండలములందున్నారు.

౫ పెద్దకమ్మవారు, ౬. చావడికమ్మవారు, ౭ తెలుగుకమ్మవారు.

కమ్యూనిజమ్ (Communism) — దేశము, దేశమునందుండు ఆస్తులు, ప్రజలకు సాముదాయికమనియు, దేశప్రజలందఱు సమ ముగ వాటిననుభవింపఁదగినవారనియు, కొందఱు హెక్కువగను, కొందఱు తక్కువగను గల్గియుం డుట యధర్మమనియు, దేశమందలి ప్రజాసాము దాయకమైనది ప్రభుత్వముగాన, ప్రభుత్వమున కరాజకము (రాజు లేకుండుట) ధర్మమేయనియు వివరించు రాజకీయ సిద్ధాంతము.

తొలుత నిట్టివాది ఫ్రెంచిదేశమున నుత్పన్న మయ్యెను Communard అనునాతఁడు దీని కర్త ఇదియె ఫ్రెంచి విప్లవమునకు మూలమన్ని కొందఱందురు ఇది భయంకరమగు పరిస్థితి యందురు. ఈ రాజకీయమతము తిరుగుబాటు (Revolution) నకు మూలము గాననగుచుండును. మార్క్సు, ఎంజిల్సు ఈసిద్ధాంత వ్యాఖ్యాతలలో ముఖ్యులు.

కమ్‌డివిడెండు (Cum-dividend) — (వర్తకసంబంధ పరిభాషాపదము. డివిడెండునకు సావకాశముగల వ్యాపారము.

కమ్ డ్రాయింగు (Cum-drawing) వాణిజసంబంధ పరిభాషాపదము. ముందురాగల Drawing నందు ఎంత లాభము రా వీలుగల పత్రముల అమ్మకపు వ్యాపారము.

కమ్ న్యూ (Cum-new)— వాణిజ్య సంబంధ పరిభాషాపదము. ఒక సంయుక్త వర్తక సంఘము (Joint stock company) యొక్క వ్యాపారమువలన వచ్చిన లాభమును వాటాలు గల భాగస్థులకు పంచి యిచ్చుటకు బదులుగ వ్యాపార మభివృద్ధిజేయు తలంపుతో మూలధన మెక్కువజేయుటకై యాదాయమును వాటాల క్రింద మార్చి భాగస్థులకే యిచ్చుటకు పేరు.

కయ్యెటోర్ జలపాతము (Kaietur Falls)-బ్రిటిషు గినియాదేశమునందు ఎస్సెక్విబో యను పేరుగల నదియొక్క ఉపనదియగు పోతారోనదియొక్క జలపాతము. ౭౪౧ అడుగుల ఎత్తునుండి క్రిందికిపడు జలపాతమని చెప్పబడినది

కరకపాలకుల గోత్రము — ఆర్య వైశ్యుల (౧౦౨) గోత్రములలో నొకటి. వైశ్య గోత్రములు చూడుడు.

కరకపాలకులగోత్రము- ఎకార్షేయగోత్రము (౯) దీనిని కరకపాలగోత్ర మనియు నందురు. తొల్లింటి సంస్కృతగోత్రము కౌశికస, కుశిక గణము; ఆపస్తంబ సూత్రము యజుశ్శాఖ, ప్రమాణగ్రంథమాద్యప్రవరఖండ, గౌరీసుంద దేవత, భార్య కర్ణాంబ, బదరికాశ్రమము తప స్థానము, గర్గసముద్రము తటాకము, జపము దశ లక్ష, దీపములు ౩౨, క్షేత్రసంఖ్య ౯, వస్త్ర దానము, జిల్లేడు వర్జనీయము.

కరక్కాయ చెట్టు — లా. Terminalia chebula. ఆంగ్ల. Chebula myrobalan. సం. హరీతకీ, అభయ, హైమవతీ.

కరక్కాయలు వైద్యోపయోగ మగుకతన విలువం గల్గియున్నవి కాయ మోతపెద్దదిగ నున్న నంతవిలువం గల్గియుండునందురు. ఇది త్రిఫలములలో నొకటిగ (తాని, ఉసిరిక, కరక) చెప్పంబడినది. కరక్కాయచెట్టు విస్తారముగం గల చిత్తూరుజిల్లాలోని తిరుపతిప్రాంతములందు కరక పిందెలను పచ్చడిగం జేసి భోజనపదార్థముగ నుపయోగించుచున్నారు. "కరక్కాయ" పదము లేదనుటకును, కార్యము కాకపోవుటకును హీనపదముగ నాంధ్రభాషయందు వాడంబడు చున్నది.

ఇంచుక వగరురుచి గల్గియుండును త్రిదోష హారమైనది. జఠరదీప్తినిచ్చు జీర్ణముచేయును బుద్ధికిని పంచేంద్రియములకును బల మొసంగి, సమస్తచర్మరోగముల నడంచి, దంతముల గట్టి పఱచి వయోబలమును నిలపియుంచి ఆయుర్వృద్ధి నొసంగునదిగం గరక్కాయ చెప్పంబడినది. "దశ మాతా హరీతకీ" కరక్కాయ పదితల్లుల పెట్టు అని సుప్రసిద్ధలోకోక్తియుం గలదు.

కరక్కాయపిందెలు విరేచనము జేయును. విచారపుపిచ్చును నివారించును. కరక్కాయ పువ్వులు గర్భిణీస్త్రీలకుం గల్గిన కుసుమరోగము నివారించును. విరేచనములు కట్టును. స్త్రీల గర్భమునకు బల మొసగును.

కరక్కాయచూర్ణముతో పండ్లు తోముచుండిన దంతరోగములు నివారణమగును. కరక్కాయను వసంతఋతువునందు తేనెతోడను, గ్రీష్మఋతువున బెల్లముతోడను, వర్షఋతువునందు సైంధవ లవణముతోడను, శరదృతువున తెల్లశర్కరతోడను, హిమవంతఋతువునందు శొంఠితోడను, శిశిర

ఋతువునాగు పిప్పళ్లతోడను సేవించుచుండిన నేరోగములను దరిఁ జేరనీయక యౌవనమును నిల్పునని వైద్యులాగురు. మరియు, కరక్కాయను బెల్లము తైలము (నూనె) అనుపానముతో సేవించిన శరీరమందలి వాతప్రకోపమును, నెయ్యి పంచదారల అనుపానముతో సేవించిన పైత్యోద్రేకమును, తేనె పిప్పళ్లతో సేవించిన శరీరమందలి శ్లేష్మాతిశయమును తగ్గించు శక్తి గలదని చెప్పఁబడినది.

ఇంకను కరక్కాయను కవిరి (కాచు) తో సమభాగములుగ నీళ్లతో నూరి కండ్లపై పట్టు వేసిన నేత్రరోగములు నివారణమగునని యందురు. కరక్కాయను శుద్ధిచేయక కరక్కాయ నుపయోగించిన వీర్యము చెడుపునియు, కరక్కాయ లోని పలుకులు పురుషులకు నపుంసకత్వముఁ గల్గించునియు చెప్పఁబడినది. మరియును కాలిన కరక్కాయలు, చవిటిభూములందు పండిన కరక్కాయలు, నీటఁబడి నానియుండిన కరక్కాయలు. పుచ్చిన కరక్కాయలు, బురదయందు పడి నాని పోయిన కరక్కాయలు, భిన్నమై విడిపోయి యుండిన కరక్కాయలు వర్జనీయములుగ ఋషులు చెప్పిరి.

విదాహముగలవారు గొంతుక ఆరియుండుటచే బాధపడువారు, కార్శ్యము (దేహము క్షీణించి యుండురోగము) గళగ్రహము నవజ్వరము గల రోగులు, పైత్యరోగులు, మార్గాయాసమందిన వారు, లంఘనమున్న వారు (ఉపవాసము) హనుస్తంభ, హీనశేతస్కులు, గర్భిణీస్త్రీలు, రక్తస్రావముగల స్త్రీలు కరక్కాయలను వాడరాదనియు వారికది విషతుల్యమనియును జెప్పఁబడినది.

మఱియును కరక్కాయ అతిసారము, ఉదర రోగములు, ఉబ్బులు, ఊరుస్తంభ వాతము, కామెర్లు, క్రిమిరోగములు, గ్రహణి, గుల్మము, చర్ది, దగ్గు వగరపు, ద్వందరోగములు, నేత్ర రోగములు, పాండు రోగములు, పిచ్చ (అపస్మారోన్మాదము), పీనస, ప్లీహ, పురాణజ్వరములు, పైత్య శ్లేష్మ వాతములు, మలమూత్రబద్ధ రోగములు, మూర్ఛ, మూలశంక రోగములు, మేహ రోగములు, విసర్పి, విషదోషములు, విషమజ్వరములు, శిరో రోగములు, శూలలు, శోషలు, హృద్రోగములపై చక్కఁగ పనియొనర్చి నివారించునని చెప్పఁబడినది.

కరక్కాయకు విరుగుడులు, కరక్కాయను ఉపయోగించుతరి కొంచెము కాల్చుటయు (కానిల్వయుండరాదని భావము), నెయ్యి మొదలగు చమురు పదార్థములు గాదంపప్పులు నని చెప్పఁబడినది

కరక్కాయ జాతియందు "జాగిలీహాల్దా" యనఁబడు పెద్దజాతి కరక్కాయ గలదు. ఇది ఎక్కువ బలముగ పనిచేయును. దీనియందు ముదము, కంఠములందుఁ గల శీతలము నివారించు గుణమున్నదనియు, ఇది తలవెంట్రుకలను నెరయనీయక నిలుపుననియు, పురుషులకు పుంసత్వముం దగ్గించు ననియుం జెప్పఁ బడినది. కరక్కాయయందలి సుగుణములన్నింటిని గల్గియుండును

కరకోటకులు లేక కరకోటక వంశ నృపతులు - క్రీ. వె ఆరువందలు మొదలు ఎన్మిదివందల సంవత్సరముల వఱకు కాశ్మీర దేశమున రాజ్యమేలిన నృపతులు.

కరగోణ్యగోత్రము - ఔతథ్య ఉపగణము చూడుఁడు.

కరఘు గోత్రము - కణ్వ ఉపగణము చూడుఁడు.

కరచక్రదామి గోత్రము — ఉపమన్యు గణము చూడుఁడు.

కరంజ ఋష్యాశ్రమము - బీరారు దేశమున అకోలాజిల్లా మూర్తిజపూర్ తహశ్శీలు నందు అమరావతీ పురమునకు 33 మైళ్ల దూరమున కరంజ యను గ్రామము కలదు. ఇట కరంజ ఋషి యాశ్రమ ముండెనట ఆ ఋషి పుత్రుండు ఒక ఘోరమగు రోగమునకు పాల్పడి, ఇట గొప్ప తపంబొనర్చి రోగవిముక్తిం గాంచెనట. ఇప్పుడిది రోగవిముక్తి నిచ్చు యాత్రా స్థలముగ నెన్నంబడు చున్నది.

కరటకుల గోత్రము — కరటకుల చూడుము.

కరణకమ్మ దేవతాశాఖవారు — కరణకమ్మ వ్యాపారులు చూడుడు

కర్ణకమ్మలు - ఆంధ్ర బ్రాహ్మణులు చూడుము

కరణ కమ్మ వ్యాపారులు — వీరాంధ్రదేశమున కాపురము కుదిరిన యొక బ్రాహ్మణశాఖ. తొలుత మహారాష్ట్రదేశస్థులు. వీరందఱు మహారాష్ట్రశాఖలలోని దేశస్థులు అనంబడువారు నాశిక పట్టణము దరినున్న కొబరిగాన్ గ్రామమునుండి కొబరిగాంవారనియు, గుల్బర్గాపురమునుండి కలబరిగివారనియు, బీజాపూర్ (తొల్లింటి విజాపూర్) నుండి విజాపురపు వారనియు ఇంటిపేరులు గల్గియున్న కుటుంబములు వీరియందు కలవు. అందు విజాపురపువారు మధ్వమత మవలంబించిరట

మరియు నాభి, బీరకాయల, సబ్నివీసు, మొసలికంటి, పీష్వానా మొదలగు నింటిపేర్లు వారి పూర్వులొనర్చిన ఉద్యోగానులనుండి వచ్చినవని చెప్పుచున్నారు. ఇంకను వసంతరావు మొదలగు కొన్ని ఇంటిపేర్లవారు పూర్వపు మూలపురుషుని నామము నింటిపేరుగం గల్గియున్నారనియు, మైసూరువారు మొదలగు కొన్నికుటుంబములు కన్నడులనియు తేలుచున్నది. గ్రామనామములు లింటిపేర్లుగ వీరియందు విస్తారము కలవు.

వీరందఱు ఋగ్వేదులు కన్నడులైనను ఋగ్వేదులగుకతన మధ్వమతస్థులతో వీరుసంబంధ బాంధవ్యము లొనర్తురు.

వీరియందు కరణకమ్మ వైదికశాఖ యొకటి కలదు వారికిం గరణకమ్మదేవతలనియు, దేవతాశాఖవారనియు గూడ వాడుకగలదు. వారు తక్కినవారికి గురుకుటుంబములుగను పురోహితులుగ నుందురు. వారు సాలగ్రామమువారనియు, తాటికొండవారనియు ఆంధ్రదేశమున ఇంటిపేర్లు గైకొనినవారివి కొన్ని దేవతాకుటుంబములు కలవు. ఇట్టివారికి మహారాష్ట్రదేశమున కుల బ్రాహ్మణులని పేరుకలదట వారట పౌరోహిత్య మొనర్పు అగ్రశాఖయని తెలిసెడిని కరణకమ్మ శాఖవారందఱు నిప్పు డాంధ్రులుగనే యున్నారు.

కరణము కాటికిపోయినా (గడుసుతనము) తన్కరణము మాన్డు — ఆంధ్రలోకోక్తి.

కరణ — కరణములు ౧౧ - కరణము తిథియొక్క పంచాంగములలో నొకటి. ౧ బవ, ౨. బాలువ, 3. కౌలవ, ౪ తైతులాకరణము, ౫. గరజి, ౬. వణజి, ౭. భద్రాకరణము, ౮.శకుని, ౯. చతుష్పాత్కరణము, ౧౦. నాగకరణము, ౧౧. కింస్తుఘ్నము.

కరతలామలక న్యాయము — అరచేతిలోని ఉసిరికకాయ యనియర్థము. హస్తామలకన్యాయము (చేతియందలి ఉసిరికకాయ), కరవిన్యస్తబిల్వన్యాయము (బిల్వమన మారేడుకాయ) ఇట్టివియె

కరతోయానది — బంగాళమున రంగపూర్, దినాజ్పూర్, బోగ్రామండలముల గుండా

ప్రవహించు పవిత్రమగునది. మహాభారతము వనపర్వము నందిది కామరూప, వంగదేశ ములమధ్య నున్నట్టుగా చెప్పఁబడినది. హైమవతీ పరిణయకాలమున పరమేశ్వరుని చేతినుండిజారిన యుదకములు క్రిందికి ప్రవహింప నీపవిత్రజల మేర్పడినదని చెప్పఁబడినది ఇది గోల్లిపుండ్రక దేశముగుండా ప్రవహించునది. పెక్కండ్రు పరిశోధకులు కరతోయానదియు సదానీరయు నొకటియని పొరబడి తలంచిరిగాని, సదాతోయా నది వేఱనియు. యాజ్ఞవల్క్యమహర్షి శతపథ బ్రాహ్మణము రచించుతఱి సదాతోయానదియె ఆర్యనివాసమునకు తూర్పుహద్దుగానుండినదనియు తెలియుచున్నది. (శతపథబ్రా- ౧-౪). సదాతోయానది నేఁడుగనగినది మహాభారతము భీష్మపర్వము నందుఁ గానవచ్చెడిని

కరత్వానది హోల్లాల్యానదీ సంగమము - ఈనదికలసమౌతి జల్పాయిగురి నుండి దక్షిణముగ నిగవది నాల్గు మైళ్లు దూరమునఁగల గోరూరా పరిసరముల సామ్మోని (బహుశః సప్తముని) యనఁబడుతావున హోల్లాల్యా నది నూగు సంగమముచేసిన. ఈపవిత్రతీర్థమున స్నానము మహాఫలప్రదమని చెప్పఁబడినది

జల్పాయిగురిసిలిగురినుండి డార్జిలింగున కేగు ఇరుకుబాటపై నున్నగిల్ స్టేషను కలదు

కరంధమ మహారాజు - యయాతి మహారాజు సంతతియందు తుర్వసుని ముమ్మనుమడు, వహ్ని పౌత్రుడు. గోభానుని పుత్రుఁడు.

మహాబలాఢ్యుఁడగు నృపతి. కరంధముఁడనునది బిరుదు వానికలో నీతని పేరు బలాశ్వుడు. ఈతని పుత్రుని పేరు ధుర్యజిత్తని చెప్పఁబడినది. మఱియు నవిక్షిత్తనియుఁ గానవచ్చెడిని

కరబచాంద్రమస గోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

కరంభ గోత్రము — కశ్యప శాక కశ్య ఉపగణము చూడుఁడు.

కరంభి — యదువంశ క్షత్రియుఁడు. ఇతనికి కుంతియనియు పేరుండెను. తండ్రిపేరు శకుని

కరంభి గోత్రము — అగస్తి ఉప గణము చూడుఁడు.

కరభికి గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

కరమధ్య (ఎత్తు) — రెండుతులముల ఎత్తు ఆయుర్వేద మానము చూడుఁడు

కరమేనియా — ఆసియామైనరులోని యొక ప్రోవిన్సు. (ఆసియామైనరు చూడుఁడు).

కరవప్రమాణము — ఆయుర్వేద మానము చూడుఁడు .

కరవాక - ఈప్రదేశమునకు కరవాక యను పేరే వాడుకయందున్నను న్యాయతః దీనిని కరవాకసీమ యనుటయే సమంజసమని తోఁచెడిని. ఇందలి వాకశబ్దము ప్రదేశార్థమున వాడఁబడి నను అది కరవాకసీమ యనిన నెల్లరకు చక్కఁగ స్ఫురించునని తోఁచును.

కరవాక ప్రదేశము చాల యొక ప్రదేశము; విశాఖపట్టణపు మండలములో నున్నది. బహుశః ఆగ్నేయమున సుమారు మొదలు వాయవ్య మున సింగవరమునది దనుక సముద్రము వఱకు మదరాసు-కలకత్తా రాజబాటనంటి ఇంచుమించు ఆరువందల చౌకపు మైళ్ల ప్రదేశమున కీపేరు వర్తించెడిని. ఇందు వేమకోటి పరగణా యనియు భోగాపురపు పరగణా యనియు రెండుఖండములు పూర్వ మెప్పుడో యుండెనటఁగాని, ఇప్పుడట్టి ఏర్పాట్లు లేకున్నను ఆపేరులు మాత్రము వాడుక యందు నిలచి యున్నవి.

కొల్లింట మొరకనుంట నిర్జనమై పోయినగా కరవాకయని వారు చూడిరట. ఇక్కాలమున పరిస్థితులట్లుగాక తోటలు, చెరువులు, నూతులు, వ్యవసాయములు గల్గి జననివాసములతోనున్నను కరవాక యనిన మెట్టప్రదేశము నగ్రముతోనే వాడుకయున్నది. కొల్లింట బిడారపు వర్తకులీ ప్రాంతమును దర్శించు చుండిరి. నాటి నిర్మాణము లచ్చటచ్చట (బిడారువర్తకులచే నిర్మింపఁబడిన వసతి గృహములు) కలవు.

కరవిన్యస్తబిల్వ న్యాయము — సంశయమునకు తావులేకుండిన విస్పష్టస్థితి యని తెల్పుట కీన్యాయము వాడుచుందురు.

కరవీరపురము — దీనినిప్పుడు కొల్హాపూర్ అనుచున్నారు. కొల్లింటి కాలమున శైలహార దేశమునకు రాజధానియై క్షుల్లకపురముగ నుండెను. కాలగతిని నూరి నేటికి కొల్హాపురమైయున్నది ఇక్కడివారు దీనిని కార్వీర్ అనెదరు. అది కొల్లింటి కరవిరసంబంధమై యున్నది (శైలహారదేశము చూడుఁడు) ఇట మహాలక్ష్మీపీఠము (దేవస్థానము) మిగుల ప్రసిద్ధమైనది. పద్మపురాణము ఉత్తరఖండము ౭౫ దేవీభాగవతము ౭-౩౦, ౩౮, మత్స్యపురాణము ౧౩ ల యందు ప్రశంసింపఁబడినది. కృష్ణానదిలో సంగమించు వేణీనదీతీరము ఇంకను బ్రహ్మావర్త దేశమున ద్విషద్వతీ నదీతీరమున వేఱొక కరవీరపురము కల్కిపురాణము ౪౮-౪౯ యందు చెప్పఁబడినది.

కరసిఖడు గోత్రము — కపి ఉప ఉపగణము చూడుఁడు.

కరహాటక కొంకణము — సప్త కొంకణములలో నొకటి. (కొంకణ దేశము చూడుఁడు).

కరాచీ జిల్లా — బొంబైరాజధానినుండి వేఱైన సింధ్ (సింధు) ప్రోవిన్సులోనిది. కరాచీ పురము ప్రధానస్థానము. (బొంబైరాజధాని చూడుఁడు)

కరాచీ రేవుపట్టణము (కొల్లింటి, తట్టాపురము) — కరాచీపట్టణమును, ఆపేరుగల నవీననిర్మాణమును. సింధు రాష్ట్రమున గొప్ప సముద్ర రేవుస్థలముగ నున్నది. ఇట సింధునది సముద్రగామినియగుట గొప్ప రేవుగ వర్తకస్థలమై యున్నది. పంజాబుదేశపు పంట యీపురమున సముద్రపుటోడల కంపెడిని. క్రీ. శ. ౧౮౪౩ లో నిర్మింపఁబడినది. అంతేయు నిది సింధురాష్ట్రమునకు ప్రధాననగరముగఁగూడ నున్నది. ఇచట నిర్మింపఁబడిన గొప్ప హార్బరు వచ్చిపోవు ఓడలకుఁ జాలదనిపించెడిని. ఇటనుండి పశ్చిమోత్తరపు సరిహద్దు పరగణాకు ఇనుప బాటమార్గమున గొప్ప ప్రయాణస్థలముగ నుండ నున్నది. ఈరేవు చాల శాంతికరమై సౌఖ్యమునదందురు. ఇచట ౫,౫౧,౭౦౭ మంది జనులు వసించుచున్నారు. ఇంక నిట కొల్లింటి కాలమునందుండిన తట్టాపట్టణమును గూర్చి పరిశీలనలు జరుగవలసియేయున్నది. దానియానవాళ్లు చక్కఁగఁ గన్పట్టుచుండును.

కరాలపాటి రంగయ్యకవి — ఆంధ్రకవులలో నాధునికులందు పరిగణింపఁబడినవాఁడు. వైష్ణవర్ణులనాబడు వైష్ణవవైశ్యకులజుఁడు. తండ్రి పేరు రామయకవి. తాత నారాయణసూరికవి రంగయార్యుఁడు చెన్నపురియందు పచ్చయప్ప కళాశాలయందు కొంతకాలమును, ప్రెసిడెన్సీ కళాశాలయందు కొంతకాలమును ఆంధ్రపండితుఁడుగా నుండిన విద్వాంసుఁడు. భారత భాగవతరామాయణములను మొట్టమొదటదిద్ది లేఖకప్రమాదజనితదోషముల సవరించి పరిష్క-

రించి ముద్రింపఁ జేసిన దీమహానుభావుఁడే. ఈయన రచించినవి కవిజనమనోహరము, భూతపురీ (శ్రీ పెరుంబూదూర్) మాహాత్మ్యము అను పద్య కావ్యములు. అందు భూతపురీమాహాత్మ్యము మూఁడాశ్వాసములు కాకముందే ఇతఁడు మరణించుటచేసి గ్రంథము సంపూర్తికాక నిలచిపోయెను.

కరాస చెట్టు - దీనిని బరివెంక, బ్రరెంక, బిరికయని కొందఱు తప్పుగా పిలుతురట గాని. ధాణికెట్టు ఏనితో నేస సంబంధము లేని వేఱు చెట్టు. కరాసచెట్టు ఆకు చాలగ మెరుగ్గి యుంటచే నిల్వయుంచుకొని నానితోకట్టుసామానులు నమవుఁజేయ నుపయోగింతురు.

కరాసమాపుచెక్క, ఆకుల రస మిశ్రము చూర్ణములు కుష్ఠువ్యాధి సుదర్శనవియు, స్త్రీలపాలు ఎండిపోవు గుణము గలదనియుఁ జెప్పుదురు. మేకలకు సైతము కరాసఆకులు మేపి పాలుఎండిపోవునని వాడుకగలదు వైద్యము జేయుదురు.

కరాళి, కరేలి గోత్రము— పౌతవ ఉపగణము చూడుము.

కరిఘంటాన్యాయము — ఏనుఁగు మెడకుఁ గంటకట్టుటయని యర్థము. దేహబలము కన్న బుద్ధిబల మధికమని తెల్పుటకీన్యాయము వాడుదురు.

కరిదినములు — అరవదేశమునందిది ఎక్కువప్రచారమునందియున్నవి. చిత్రినెల ౬,౧౫ దినములు. వైయాసినెల ౭,౧౬,౧౭ దినములు. ఆనినెల ౧,౬ దినములు. ఆడినెలయందు ౨,౧౦,౨౦ దినములు. ఆవణినెలయందు ౨౯,౨౭ దినములు. పెరటాసినెలయందు ౧౬, ౨౯ దినములు. అర్పిసినెల ౬,౨౦ దినములు. కార్తికనెల ౧,౧౦,౧౭ దినములు. మార్గళినెల ౬,౯,౧౧ దినములు తైనెల ౧,౨,౩,౧౧,౧౭ దినములు. మాసినెల ౧౬,౧౭ దినములు. పంగునినెల ౬,౧౫,౧౯ దినములు. ఇవి శుభకార్యాచరణమునకు నిషిద్ధదినములుగ వాడుచున్నారు.

కరిబృంహితన్యాయము — ఏనుఁగు ఘీంకారమని యర్థము. బృంహిత యనుటయందే ఏనుఁగు ఘీంకారమని యర్థముగలదు గాన, ఇట కరి (ఏనుఁగు) అనవసరోక్తి. ఇట్లే గజఘటాన్యాయము, నవేందీవరన్యాయము (నల్లకలువ), వాజిమందిరన్యాయము (గుఱ్ఱాల శాల), మృగవాగురన్యాయము, పర్వతాధిత్యకాన్యాయము, పర్వతోపత్యకాన్యాయము, కరకంకణన్యాయము మొదలగునవి కలవు. అన్నియు ననవసరోక్తులు.

కరిభూజ పాదు (కర్బూజా) లా. Cucumis melo ఆంగ్ల Musk melon (Sweet melon) - సం కర్బూజా (కస్తూరిజా) మధుఫలా, మధుమ్లఖా, మధుశేఖా, మధుపాకా, వృత్తేర్వారు అను పేళ్లు కలవు. ఇంతియె గాక తిక్తఫలా, శిక్తా యను పేళ్లు కూడఁ గానవయ్యెడిని. బహుశః ఇది రెండును చేరగ నూడు యీజాతి పండునకని తోఁచెడిని. ఇదియును దోస జాతిలోనిదే నని ఆంగ్ల వృక్ష శాస్త్ర వేత్తలు నుడువు చున్నారు. కొందఱు దీనిని అతి చలవ జేయునదిగ ఘంటాపథముగ వచించు చున్నను, ఆయుర్వేద వైద్య శాస్త్రమునందు మేహశాంతి నొసఁగి, బలమొసంగి, సమశీతోష్ణస్థితి శరీరమున కిడునంతటి చలువఁ జేయునదిగ వివరింపఁబడినది. కర్బూజా పండునందు రుచియేగాక పరిమళము గూడ గలదు.

కర్బూజాపండురసము నందు త్వరితముగ జీర్ణమై, ఇతర పదార్థముల నతివేగముగ జీర్ణింపఁజేయు శక్తియు, శరీరము నంతటను వేగ

ముగ వ్యాపించు శక్తియుం గలదని చెప్పంబడినది బుద్ధిని స్థిమితపఱచి వాత, పిత్త, శ్లేష్మములను సమపఱచి మల మూత్ర నిరోధమును విడఁగొట్టి మేహశాంతియు, వీర్యవృద్ధియుం జేయును మూత్రపుతిత్తిలోని దోషములను జయించి ఇంచుక మూత్ర మెక్కువగ వెడలించును. విషపు రసిపొక్కులు గలవారీపండును కొంతకాలము తప్పక తినుచుండిన నవి నివారణ మగును.

కరిబూజ విత్తుల చూర్ణమునందున నీ గుణములే గలవు. విత్తుల కషాయము దోషజ్వరము (Typhus Fever) నివారించు ననియు, జెప్పంబడినది విత్తుల కషాయముగాని, చూర్ణముగాని పరగడుపున పుచ్చుకొనరాదు, తల నొప్పియు, పైత్యజ్వరమును గల్గించును మొత్తమున పైత్యతత్వము గలవారును, శరీరమున వల సినంతకన్న నధిక రక్తము గలవారును, అధిక విరేచనములు గలు తత్వము గలవారికిని విత్తుల చూర్ణముగాని, కషాయముగాని విషప్రాయమై యుండి సేవించరానిదని చెప్పంబడినది

తేనె, మిరియాలగుండ, పటిక పంచదార, పాలు, పుల్లదానిమ్మపండు, గుల్కంగు విరుగుడు లని చెప్పంబడినవి (కరిబూజాపాదు) చూడుడు.

కరివేపచెట్టు — లా. Corchorus capsularis అనియు, Bergera koenigh అనియును, ఆంగ్ల. Curry leaf tree అనియును, సం. కాలశాక, కృష్ణనింబ, సురభినింబ అనియుం బేర్లు. దీని ఆకులు భోజన పదార్థములంకు పరిమళమునకై ముఖ్యముగఁ జేర్చుకతన దీని యుపయోగ మేర్పడినది.

కరివేప ఆకును, చెక్కయు, వేరును రసము లేక కషాయముగ వాడుదురు. ఇది చలువజేసి యార్చి వేయును. జిహ్వకు అరుచి దోషము బాపును. దేహమునకు పుష్టినిచ్చును. ఆకలిని బలపర్చును కఫము, గ్రహణి, దారుణాతిసారము, వాంతులనే గాక కలరాయందలి వాంతులను గూడ నడంచును. ఆకులు వేడిచేసి రక్తగ్రహణిని సహా ఆపును. విష జంతువుల విషము హరించును. ఆకులునూరి పైనిపూసిన కురుపులు, పొక్కులు మానును. చెక్కగంధము పైనిపూసినను పొక్కులు పల్లికలు మానును. పండ్లు, రక్త పైత్యము, దాహము నడంచునని చెప్పంబడినది, కరివేప పువ్వు వాసన చాల ఆరోగ్యకరమనియు, రోగవ్యాప్తి నాపుననియుం జెప్పంబడినది.

కర్తితాళము — తాళములు చూడుడు.

కరీబియన్ సముద్రము(Caribbean sea) — దక్షిణ అమెరికాయందు గయానా యను దేశముకలదు. అందు ఆదిమనివాసులు కరీబుజాతి ఇండియనులు అధికసంఖ్యాకులు నివసించుచుండిరి. వారిదేశమున కొకప్పుడు వారినుండి కరీబియాయను పేరును ఆప్రాంత సముద్రమునకు కరీబియా సముద్రమను పేరును గలిగెను. ఇప్పుడాపేరు వాడుకయందు లేకున్నను సముద్రగామియై వదలకున్నది. (గయానా దేశముచూడుడు)

కరీరాంభిగోత్రము — కథ లేక కిథ్యగణము చూడుడు.

కరుగేటెడ్ ఐరన్ — ఇనుపరేకును వంకరలుగఁజేయుట (Corrugate) వలన దాని యందలి బలమధికమై వంగిపోక నిలచునట్టి గట్టి దగును అంతదళసరిమెగల సాదాఇనుపరేకున కాగట్టియుండక దన్నుచాలని తావుల వంగి పోవును వర్షపుధారల నెదుర్కొనవలసిన ఈ రేకులు వంగినతావులు గలవగునేని ఆపల్లముల నీరునిలచుట యనర్థకము. ఇంక దోనెలంబోలు వంకరలంగల్గిన కరుగేటెడ్ రేకులైనచో వర్షపు

వీరాదోనెలలోబడి క్రిందికి తిన్నగ జారుంగాని నిలువజాలరు నీటిని జంకుశేకులనియు నను చున్నారు.

కరుణతాళము — తాళములు చూడుము

కరుణాయన గోత్రము — భరద్వాజ ఉపగోత్రము చూడుము

కరువు కొంచెమైనా గాబరా లావు గల్గిస్తుంది — ఆంధ్రలోకోక్తి

కరువు కొద్దికాలమైనా జ్ఞాపకం చాలాకాలముంటుంది — ఆంధ్రలోకోక్తి

కరూరు — చేరదేశము చూడుము

కరూశదేశము (అధిరాజదేశము) — దీని గూర్చి యభిప్రాయభేదములున్నవి. దీని కధిరాజదేశమనియు బేరుండెను చంద్ర వంశపు ఇక్ష్వాకుమహారాజు కనిష్ఠసోదరుఁడగు కరూశుఁడు దీనిపాలించుటచేఁ గరూశ మని పేరయ్యె నందురు. రామాయణము ౧ ౨౪ సర్గను, బ్రహ్మాండపురాణము పూర్వ ౧౬ వ అధ్యాయము నను కరూశదేశ ప్రశంసలు కలవు. వామనపురాణము ౧౩ వ అధ్యాయమునఁ నీ దేశము వింధ్య పర్వతపాదమునందుండు దేశముగఁ జెప్పఁబడినది. కరూశ బాహ్లీక దేశములు కలసిన భాగమునకుం గరూశదేశమని పెక్కండ్ర తలంపు. శ్రీకృష్ణునిచే యుద్ధమున నిహతుఁడైన దంతవక్త్రుని రాజ్యమని పద్మపురాణము ౩౧ వ పటలమునఁ గలదు. పాండవకనిష్ఠుఁడగు సహదేవుఁ డీరాజ్యమును జయించెనని మహాభారతము సభాపర్వమున జెప్పఁబడినది. హరివంశమునందు దీని కధిరాజ మని పేరు కలదనియు దంతవక్త్రుని దేశమనియు గలదు.

కరూశదేశము తూర్పు పడమర భేదములచే రెండుగఁ జెప్పఁబడినది. మహాభారత భీష్మ పర్వము ౯ అధ్యాయమున నిది మత్స్య భోజ దేశముల మధ్యనున్న దేశముగను, ఇతరగ్రంథముల నిది వింధ్యకు వెనుకనున్న దేశముగను చెప్పఁబడినది. పార్గిటార్ (Pargitar) పరిశోధకుఁడు ఉత్తరమున కాశీదేశము, వత్సదేశమును, పశ్చిమమున చేదిదేశము, తూర్పున మగధదేశము, ఎల్లలుగాగల్గి కైమూరు పర్వతప్రదేశములం గల్గియున్న దేశముగ నిరూపించియున్నాఁడు. ఇది ఇప్పటి రివాసంస్థానప్రాంతమని తేలుచున్నది.

నిజము స్పష్టముగ తేలకున్నను బీహారములోని షహాబాదు మండలభాగము అనగా శోణభద్ర కర్మనాశ నదుల మధ్యప్రదేశవాసులు తమది కరూశదేశమని చెప్పుచున్నారు. ఇది కరూశపాలితమై యుండెనేమో. ఇంకను పుష్కరి దేశమునకుం గూడ కరూశదేశమని పేరుండెను. పాణినిసూత్రములు ౪-౧-౧౭౮ నను కరూశ ప్రశాసకులగు కారూశదేశము వరకే మలదదేశముండెనట.

కరూశుఁడు — ఇతఁడు సూర్యవంశ క్షత్రియుఁడు. తండ్రి వైవస్వతమనువు. పితామహుఁడు వివస్వంతుఁడు (సూర్యుఁడు). సోదరులు ఇక్ష్వాకుమహారాజు, నృగుఁడు, దిష్టుఁడు, ధృష్టుఁడు, శర్యాతి, నరిష్యంతుఁడు, నభగుఁడు, పృషధ్రుఁడు, కవి. ఈతని సంతతివారి పేర్లు సరిగా తెలియకున్నను వారికి కరూశులనిపేరు. మఱియు నీతఁ డేలిన దేశమునకు కరూశదేశమని ఈతనినుండియె పేరుకల్గెను. ఈతఁడు ఇక్ష్వాకుమహారాజునకు సామంతభూపతియై యుండెనని తెలిసెడిని.

కరూషదేశము — పుండ్రదేశము చూడుడు.

కరోట గోత్రము — ఔతథ్య ఉపగణము చూడుఁడు

కరైటీ యూదశాఖ వారు — యూదులలో నొకశాఖవారగు కరైటీయూదులు (Jews) బైబిలునందలి ప్రాతనిబంధన (Old Testment) నంగీకరించెదరు గాని దాని తాల్మూడీ వ్యాఖ్యానముల నంగీకరింపరు. వీరు క్రీ శ ౭౬౦ లో బోధకులగు రబ్బీల నాగ ర్వానిరుగబడినవారు, నేఁటికిని వారినంగీకరింపరు. Moses the Law giver గారి ధర్మములను గౌరవింతురు యూదులు క్రీస్తుప్రభుని శిలువవేయుటకు గనుక నను కఠినముగ నిరాకరింతురు

కర్కటక సన్నిపాతము — సన్నిపాత దోషము చూడుఁడు.

కర్కటి హస్తము — హస్తాభినయము చూడుఁడు. భరతశాస్త్రము చూడుఁడు

కర్కాటకరాశి — అధిపతి చంద్రుఁడు ఇది పునర్వసునక్షత్రముయొక్క ౪వ పాదమును, పుష్యమి యొదలి నాలుగు పాదములును, ఆశ్లేషానక్షత్రముయొక్క నాలుగు పాదములును కలసియైన ౯ పాదములరాశి దీని ప్రమాణము ఐదున్నర ఘడియలు లేక రెండు గంటల పండ్రెండుమినిట్ల కాలము

కర్కాటకము సౌమ్యరాశి, చరస్వభావరాశి, బ్రాహ్మణవర్ణరాశి, స్త్రీస్వభావరాశి, పాటల వర్ణము, పూర్ణజలరాశి, ఉత్తరదిగ్రాశి, పృష్టోదయరాశి, రాత్రి బలమధికము హృదయబలము అని చెప్పఁబడినది.

కర్కాటకము చంద్రునకు స్వక్షేత్రము. మూలత్రికోణ మెవ్వరికింగాదు. ఉచ్చ గురునకు, నీచ కుజునకు, మిత్రక్షేత్రము రవి, కుజ, గురులకు, శత్రుక్షేత్రము, బుధశనులకు; సమక్షేత్రమెవ్వరికిం గాదు. కర్కాటకము లగ్నమగునేని రవి ద్వితీయాధిపతిగను, చంద్రుఁడు లగ్నాధిపతిగను ఉందురు. కుజుఁడు పంచమదశమస్థానములకును బుధుఁడు తృతీయద్వాదశస్థానములకును, గురుఁడు షష్ఠనవమస్థానములకును, శుక్రుఁడు చతుర్థైకాదశస్థానములకును, శని సప్తమ అష్టమస్థానములకును అధిపతులుగ నుందురు

కర్కాటక శృంగిచెట్టు – లా. Rhus succedanea అనియు, Pistacia integerrima యనియు. ఇంగ్లి. Galls సం కర్కాటకశృంగి, కుళింగా, విషాణి యనియుం బేరులు దీనిని చూర్ణముజేసియు, కషాయముగాచియు వాడుదురు. చేఁగగనుండును. ఉదరరోగములు, ఊర్ధ్వవాతము, కడుపుబ్బు, కాస, జ్వరములు, విషమువలనఁ గల్గెడిబాధలు, శ్వాసలు, శ్లేష్మరోగములు నివారించునని చెప్పఁబడినది ఇది కేవల వైద్యోపయోగమగు నోషధి

కర్కాటక సంక్రాంతి — సూర్యుఁడు కర్కాటకరాశిం బ్రవేశించు సమయమునకుఁ గర్కాటక సంక్రాంతి యని పేరు ఇది దక్షిణాయనమునకుఁ బ్రారంభము. ఇందు పితృర్చన (శ్రాద్ధము) విధింపఁబడినది. రవి కర్కాటకరాశికిం బ్రవేశించుటకుపూర్వ మిరువదిఘడియలకు ముందుగనే పితృర్చన జరుపవలయును. (పండుగలుచూడుఁడు).

కర్కోటక నగరము — సంయుక్త రాష్ట్రములలోని అలహాబాదు పురమునకు వాయవ్యదిశగా ౪౦ మైళ్ల దూరమునఁ గల కర్కోటకనగరమిప్పుడు కిర్రా యనుపేరం బరగుచున్నది ఇది ౫౨ శక్తిపీఠములలో నొకటి. సతీదేవికర మిట పడినదఁట.

కర్పూరాయణ గోత్రము — లోహితగణము చూడుఁడు.

కర్ణకౌంతేయ న్యాయము – కర్ణుడు తాను రాధేయుఁ డని (రాధపుత్త్రుఁడని) తలంచుచుండి పిదప శ్రీకృష్ణునివలన కుంతీదేవి కుమారుఁడైనట్టు తెలిసికొని కౌంతేయుఁడుగ గ్రహించినట్లు. (రాజపుత్రన్యాయన్యాయము చూడుఁడు).

కర్ణగంగ — దీనిని పిండారిగంగ యనియు నందురు కర్ణుఁ డీనదీతీరమున నొకయాగ మొనర్చి తపమొనరించిన కతమున కర్ణగంగయని వాడుక గల్గెను అనుశోద దేశమున (గద్వాల్ సంస్థానము) అలకాన దానదిలో కర్ణప్రయాగయను పేరుగల తావున సంగమించును.

కర్ణప్రయాగ — పిండారిగంగ, అలకానందల సంగమము. హిమాలయముపై నున్న పంచప్రయాగలలో నొకటి సంగమముకడ కర్ణ ప్రతిష్ఠితమై శంకరభగవత్పాద పునఃస్థితమైన ఉమాదేవి దేవస్థానముకలదు. హరిద్వారము నుండి నాటుదారినిపోవగును (హిమాలయ మార్గములు చూడుఁడు. పంచప్రయాగలు చూడుఁడు)

కర్ణజంఘ గోత్రము – కుశికగణము చూడుఁడు

కర్ణనుత గోత్రము — కౌత్సాయణ ఉపగణము చూడుఁడు

కర్నల్ ఆల్కాటు గారు — వీరు అమెరికాదేశస్థులు వీరుస్థాపించినది థియాసఫికల్ సొసైటీ. వీరు భరతదేశమునకువచ్చి దయానంద సరస్వతీస్వామి (ఆర్యసమాజస్థాపకుఁడు) శిష్యులైరట గాని, వారిబోధలు రుచింపమి వారిని వీడి వెళ్లిరని చెప్పఁబడినది వీరు దివ్యజ్ఞాన సమాజమును గొప్పదైయుండు స్థాపింపఁజూచిరి కాని యచటివారి కీమతవిధానము రుచింపనందున నచ్చోటువాసి చెన్నపట్టణమున అడయారునందు ఆశ్రమము నిర్మించుకొని యాపని ప్రారంభించిరి.

(థియాసఫీ చూడుఁడు). వీరికింబిదప అడయారు దివ్యజ్ఞాన సమాజము డాక్టరు ఏనీబీసెంటమ్మగారి కాలమున నభివృద్ధిగాంచెను

కర్ణసువర్ణపురము - అధికరూక నృపాలుని పాలనమున వంగదేశపు రాజధాని ఇప్పుడు రంగతుడి యనంబడుచు మూర్షదాబాదు జిల్లాలోని బరంపురమున కారుమైళ్ల దూరమందున్నది దీని ప్రశంస కుబ్జకాతంత్రమున ఏడవ యాథ్యాయమున కలదు.

కర్ణాటలఘువు (కరాటకలఘువు) — సంగీత శాస్త్రమున జాతి (లయ) ప్రాణమున చెప్పఁబడిన దశప్రాణములలో నొకటి ౧౬ అక్షరములకాలము. (జాతి (లయ) ప్రాణము చూడుఁడు).

కర్నాల్ జిల్లా - కర్ణాలుపురము ప్రధాన స్థానము (పంజాబుదేశము చూడుఁడు)

కర్ణావతీనది - ఆర్కియాలజికల్ సర్వే రిపోర్టు రెండు, ఇరువదియొకటి వాల్యములందు బుందెల్ఖండులోని కేన్‌నదిని కర్ణావతిగా వ్రాసిరి గాని ఏ పురాణమునను నిదర్శనములు గానరావు. మత్స్యపురాణమున ౧౧౩ శ్లో ౨౭ ధోరణివలన కెన్న్ని శ్యేని నదిగా నన్వయించు చున్నది. (ఋజాభుక్తి దేశము జూడుఁడు).

కర్ణాలీనది — దామోదర కుండము. (గండకీనదిచూడుఁడు) గండకీనదిని టిబెట్టుదేశస్థులీపేరున వాడుచున్నారు. ఈనదియే (సాలగ్రామి) టిబెట్టుదేశపు వాయువ్యమునున్న తకలాకోట (మండీ) వద్ద నుండి ప్రవహించుతరి నీపేరు అధికముగ ప్రసిద్ధమయ్యెను.

కర్ణిక - ఆనకుని భార్య కర్ణిక, ఇంకను కర్ణిక యను నప్సర యొకతె కలదు.

కర్ణిక్రమము - బౌద్ధాగ్రములు చూడుఁడు.

కర్ణిక సన్నిపాతము — సన్నిపాత దోషము చూడుఁడు.

కర్ణికాపురము దీనికి కర్ణాళి,కర్ణపురము, భద్రకర్ణిక యనియు పేర్లు కలవు. బృహచ్ఛివ పురాణము ౧-౭౫ యందు కర్ణిక యని చెప్పబడినది. నర్మదానదియందు ఉరినది సంగమము కడనున్న ప్రసిద్ధ శివక్షేత్రము మహాశివ పురాణము ౧-౧౫ యందునను, మహాభారతము వనపర్వము ౮౮ యందునను ప్రశంసింపబడిన క్షేత్రము

ఉరినదిని ఇప్పుడు ఎరాండి యనుచున్నారు. బరోడా రాజ్యమున ప్రవహించు నది పద్మ పురాణమున ఆది సర్గ. ౯ యందు దీని ప్రశంస కలదు.

కర్ణికానది - కావేరినది యొక్క ఒకశాఖ. ఇప్పుడు కొల్లడమనియు, ఆంగ్లమున కొల్లరూన్ అనియు పిలువబడు చున్నది తిరుచునాపల్లి మండలములోని శ్రీరంగమున కొకతట కావేరియు, రెండవతట్టు కర్ణికయు ప్రవహించి చుట్టుకొని యున్నవి.

కర్ణికారవనము - మేరుపర్వత ప్రాంతమున నెచ్చటనో గల వనము సరిగా తెలియదు.

కర్ణుడు - అంగదేశాధిపతి అంగదేశము చూడుడు.

పాండవుల తల్లియగు కుంతీదేవి కన్యకగా నుండునపుడు ఆమెకు సూర్యాంశమునఁ గల్గిన సుతుడు. ఇతఁడు జనింపఁగనే కుంతీదేవి యొక మందసము దీపాలునుంచి గంగానది యందు వదలివేసెను.

అది సూతవంశజుడగు అతిరథునకు దొరకిన వాతఁడును, ఆతనిభార్య రాధయును అతి ప్రేమతో పెంచ నీతనికి సూతపుత్రుఁడనియు, రాధేయుఁడనియు వాడుకపేర్లు గల్గెనట. ఈ బాలుఁడు సూర్యాంశనుజనించుట సహజకర్ణకుండలుడుగాన కర్ణుడనియు, వసువర్మధరుడై యుంట వసుసేనుఁడనియు పేర్లు వాడుక యయ్యెనట వసువనిన స్వర్ణము, వర్మ మనిన కవచ మనియు నర్థము. ఈతనికి ద్రోణాచార్యుఁ డస్త్రవిద్య నీయక నిరాకరించుకతన బ్రాహ్మణ వేషమూని ధరించి పరశురాముని కడ విలువిద్య నేర్చెను ఈతఁ డర్జునునకు ప్రబల విరోధి. దుర్యోధనున కాప్తుఁడగు సామంతుడు. మహాదాత యని పేర్గాంచిన వాడు. భారతయుద్ధమున నర్జునునిచే నిహతుఁడాయెను.

కర్ణునివంశావళి (అంగభూపతి) — గాంధారభూపతి వంశావళి, పాండ్యభూపతి, చోళభూపతి, కేరళభూపతి, ఉశీనరభూపతి, పుండ్రభూపతి, కళింగభూపతి, వంగభూపతి, సుద్రభూపతి, కేకయభూపతి, సుహీరభూపతుల పూర్వవంశావళి. సహామనుహారాజు సంతతి, చంద్రవంశము అత్రిసంతతి.

కర్నూలు జిల్లా — ఆంధ్ర దేశములోనిది చెన్నపురిరాజధానిఁ జేరియున్నది. కర్నూలు ప్రధాన స్థానము తుంగభద్రానదీతీరము నందియూలు పురము వర్తకస్థానము గిద్దలూరు, కంభము యితరపట్టణములు. మహానంది స్నానతీర్థము నందియాలుకడనున్నది సుప్రసిద్ధమగు శ్రీశైల క్షేత్రము యీజిల్లాలోనిదే. ద్రోణాచలము యినుపదారికూడలి స్థానము

కర్తరీముఖ హస్తము — హస్తాభినయము చూడుడు భరతశాస్త్రము చూడుడు.

కర్తార్ పూర్ సిక్కు క్షేత్రము — పంజాబుదేశమున జలంధరుజిల్లా జలంధరునుండి తొమ్మిదిమైళ్ల దూరముననున్న పట్టణము. ఇట సిక్కుమతస్థుల గురువులలో నొకఁడగు రామదాసుగురునకు కొంతప్రదేశము ఒసంగబడెనట. ఆయనతరువాత గురుడైన అర్జునగురుఁడట నివాసభవననిర్మాణ మొనర్ప సమకట్టిన, అటకొక

చెట్టుపై నుండిన భూతి మిల్లక దానినాటంకపర్చె నట. ఆగురుండును దయార్ద్రహృదయుండై అభూతము జోలి కెవ్వరు రారని యభయమిచ్చి భవన నిర్మాణ మొనర్చెనట. నాండాదిగ నది గురువులకు నివాసభవనమై పవిత్రస్థలిగ నెన్నంబడియెనట. ఇప్పటికిని సిక్కులకు యాత్రాస్థలమై యున్నది.

కర్తారాగములు మేళకర్తలు — ఉపాంగరాగములు, సంగీతము చూడుడు

కర్త్రిపురదేశము, కత్రిపురదేశము ఈరాజ్యము ఆల్మోడా. కుమాన్, గదవాల్, కాంగ్రా ప్రాంతములన్నియు కలిసి, ఈపేరబిలువంబడుచు నౌనట. సముద్రగుప్తచక్రవర్తి దీనిని జయించి యాక్రమించెనని చెప్పబడినది

కర్దమర్షి ఆశ్రమము — ఇప్పటి బరోడాసంస్థాన రాజ్యమున (పూర్వపు గుజరాత దేశము) సరస్వతి యనంబడు మిన్న ఒక చిన్ననది ఉత్తరభాగమున గల సిద్ధపురము (ఇప్పటి పేరు సిధ్పూర్ లేక సిత్పూర్) అను తావున బిందు సరోవరమను సరస్సుకడ కర్దమఋషి ఆశ్రమము కలదు. ఇదియె కపిలమహర్షి జన్మస్థానము బిందుసరోవరము విష్ణుదేవుని కన్నీరని భాగవత పురాణము ౩-౨౧ యందు చెప్పబడినది

కర్ఫ్యాజాపాడు - కిరిభూజ చూడుడు.

కర్ఫ్యూ (Curfew) — సాయంకాలము వాయింపబడు గంటను వాడబడుచున్న పదము నార్మనులకాలమున సాయంకాలముల నగ్నిం గప్పుచుండుట పద్ధతియుండెనట అగ్ని విజృంభించి ప్రమాదములు గల్గింపకుండుట కట్లొనర్చు వారట Cover Fire అను పదములు క్లుప్త పరచబడి యిట్లైనదట

కర్మ, కర్మలు — చేయుపనికి కర్మ యని పేరు కర్మ సత్కర్మగంగాని, దుష్కర్మగం గాని యుండవచ్చును సత్కర్మ సత్ఫలములను, దుష్కర్మ దుష్ఫలములను ఒసంగునని చెప్పంబడినది.

ద్వివిధ కర్మలు- ౧. ఇష్టకర్మలు- యాగములు, క్రతువులు. ౨. పూర్తకర్మలు- కూప తటాకాదులను ధర్మార్థముగ నిర్మించుట మొదలగు ధర్మకార్యములు.

త్రివిధకర్మలు- ౧. ఆగామికర్మ- ప్రస్తుతము తానొనర్చుచుండు కర్మ దీనిఫలము ముందుగతన కనుభవమునకు రానున్నది యని భావము. ౨. సంచితకర్మ యన- వెనుక తానొనర్చి ఇప్పుడు తాననుభవించెడిది యని భావము ౩. ప్రారబ్ధ కర్మ యన- వెనుక తానొనర్చినది తన యనుభవమునకై నిలచియున్న కర్మ యని భావము ఈ ఆగామిసంచితప్రారబ్ధములను బాధత్రయ మనియు నందురు.

కర్మచతుష్టయము ౧. కృచ్ఛ్రము, దానములు యథావిధిగా నొనర్చుచుండుట. ౨. చాంద్రాయణము- తీర్థయాత్రార్థియై దేశదేశముల వెంబడితిరుగుట. ౩. నిత్యకర్మానుష్ఠానము- అనుదినావశ్య నిత్యకర్మల నొనర్చుచుండుట ౪. నైమిత్తిక కర్మానుష్ఠానము- ఆయా పర్వతిథులు మొదలగు నిమిత్త కాలముల కర్హములగు కర్మల నొనర్చుచుండుట

కర్మపంచకము (తర్కశాస్త్రమున)-౧. ఉత్క్షేపణము (పైకిఎత్తుట). ౨ అవక్షేపణము- (క్రిందికిదించుట లేక పడవేయుట, క్రిందికిం ద్రోయుట). ౩. ఆకుంచనము- (వంచుట లేక ముడుచుట). ౪. ప్రసారణము- (చాచుట లేక సాగదీయుట లేక తిన్నగనుండునటుల నొనర్చుట) ౫. గమనము (నడచుట, పోవుట, చలించి ముందునకుసాగుట).

షట్కర్మలు, షట్కర్మానుష్ఠానములు, షడ్వైదికకర్మలు ౧. యజనము- (తానయాగాదు

లొనర్చుట). ౨. యాజనము- (యాగములు చేయించుట). ౩. అధ్యయనము- (వేదములు మొదలగు విద్యల నొకరియొద్ద చదువుట, అభ్యసించుట మొదలగునవి). ౪. అధ్యాపనము- (వేదములు మొదలగు విద్యలను ఇతరులచే జదివించి నేర్పుట). ౫. దానము- (ఇచ్చుట). ౬. ప్రతిగ్రహము- (దానమును పుచ్చుకొనుట).

నిత్యకర్మాష్టకము (అష్టకర్మలు)-౧. స్నానము, ౨. సంధ్య, ౩. జపము, ౪. హోమము, ౫. స్వాధ్యాయము, ౬. దేవపూజనము, ౭. ఆతిథ్యము (ఇచ్చుట), ౮. వైశ్వదేవము ఇవి నిత్యకర్మలు.

షోడశకర్మలు-మానవార్హకర్మలు పదునారు. ఇవి తానుగర్భమందు పడుటకుముందుగ ప్రారంభమై తనమృతికిఁబిదప బూర్తియగును. ఈకర్మలు పదునారును ఒకరిచే జేయఁబడునవి కానేరవు మొదటి ఎన్మిదియు పితృకర్తృకములు, తండ్రి చేయునవి. పిదప ఆచార్యకర్తృకకర్మలు రెండు పిదప అన్యకర్తృకములు రెండు. పిదప ఆత్మకర్తృకములు మూడు (తానొనర్చుకొనునవి). కడకు పుత్రకర్తృకము(కుమారుఁడు చేయుకర్మ) ఒకటి. ఇవి షోడశకర్మలు.

పితృకర్తృక కర్మలు (ఎన్మిది)- ఇవి అనిర్దేశ్యములు, నిర్దేశ్యములు అని ద్వివిధము.

అనిర్దేశ్యములు ౩- ౧. గర్భాదానము, ౨. పుంసవనము, ౩. సీమంతము. ఇవి తన తండ్రి యొనర్చునవి. ఒక నిర్దేశ్యము లేకయే యొనర్పఁబడునుగాన, అనిర్దేశ్యములని పేరు.

నిర్దేశ్యకర్మలు ౫- ౧ జాతకర్మ (బారసాల), ౨. నామకర్మ (నామకరణ మహోత్సవము), ౩. అన్నప్రాశనము, ౪. చౌడము (చెవులు కుట్టుట) ఇది కుడిచెవితమ్మి, ఎడమచెవితమ్మి యని యెఱుఁగునది. ౫. ఉపనయనము (తనకు వడుగు తండ్రి చేయుట). ఇందు సంబంధ కర్మలు ఉదయమాధ్యాహ్నిక సాయంసాధ్య కర్మలును, ఔపాసనకర్మలు నైయున్నవి. ఔపాసనములందు నిత్యములు ప్రాతస్సాయంకాల అగ్నిహోత్రములును, ప్రాయశ్చిత్త సంబంధమగు సమస్తహోమములు నైయున్నవి

ఇంక నైమిత్తిక హోమములు— ముఖ్యపక్షములుగ, గ్రహణహోమమును పండ్రెండు నెలలందు శుద్ధ పాడ్యమి, బహుళ పాడ్యమి యందొనర్పఁదగిన శాలిపాక హోమములునైయున్నవి.

ఇటుల పితృకర్తృకకర్మలగు జాతకర్మ, నామకర్మ, అన్నప్రాశన, చౌడ, ఉపనయనములు నిర్దేశించియె చేయుకర్మలుగాన నిర్దేశ్యకర్మలని యెఱుఁగునది. ఇటుల అనిర్దేశ్యకర్మలు ౩,నిర్దేశ్యకర్మలు ౫ మొత్తము అష్టకర్మలును, తనకుంగాను తండ్రియొనర్చు (పితృకర్తృక) కర్మలు.

ఆచార్యకర్తృకకర్మలు రెండు- ౧. అశ్రమ వేదవ్రతము. దీనినే దీక్షయనియు నందురు. ౨. వైశ్వదేవము

అందు అశ్రమవేదవ్రతము- ౧. ప్రాజాపత్యమనియు, ౨ సౌమ్యమనియు, ౩ ఆగ్నేయమనియు మూడుగనున్నది. కడపటిదియగు ఆగ్నేయము ౧. ఔపాశనాగ్ని, ౨ లౌకికాగ్ని యని రెండువిధముల అగ్నులుగలది.

రెండవదియగు వైశ్వదేవము:- మహాహుతులు, చతుర్ద్వాంశతిబలులు, పంచయజ్ఞహోమబలులు, అగ్రదానహోమములు రెండు, అగ్రదాన బలి ఒకటియు నైయున్నవి.

మహాహుతులు- ౧. అగ్నినిగూర్చి, ౨. విశ్వేదేవులగూర్చి, ౩. ధృవభూములగూర్చి, ౪. ధృవక్షితుంగూర్చి, ౫. అచ్యుతక్షితుంగూర్చి, ౬. స్విష్టకృదగ్నింగూర్చి నైయున్నవి.

చతుర్వింశతిబలులు- ౧. ధర్మదేవత, ౨. అధర్మదేవత, ౩. ఉదకములు, ౪. ఓషధీవనస్పతులు, ౫. రక్షోదేవజనులు, ౬. గృహ్యాములు, ౭. అవసానములు, ౮. అవసానపతులు, ౯. సర్వభూతములు, ౧౦. కాముడు, ౧౧. అంతరిక్షము, ౧౨. యదేనాముడు, ౧౩. పృథ్వి, ౧౪. అంతరిక్షము, ౧౫. దివి, ౧౬. సూర్యుడు, ౧౭. చంద్రుడు, ౧౮. నక్షత్రములు, ౧౯. ఇంద్రుడు ౨౦. బృహస్పతి, ౨౧. ప్రజాపతి, ౨౨. బ్రహ్మ, ౨౩. స్వధాపితరులు, ౨౪. పశుపతిరుద్రుడు. వీరలం గూర్చియైయున్నవి

పంచయజ్ఞములందలి హోమములు (౨) — ౧. మనుష్యయజ్ఞమునందలి హోమము, ౨. దేవయజ్ఞమునందలి హోమము.

పంచయజ్ఞములందలి బలులు (౩) — ౧. బ్రహ్మయజ్ఞమునందలి బలి, ౨. భూతయజ్ఞమునందలి బలి, ౩. పితృయజ్ఞమునందలి బలి

అగ్రదాన హోమములు (౨) — ౧ ధాన్యములంగూర్చిన హోమము, ౨. పరమేష్ఠిం గూర్చిన హోమము.

అగ్రదాన బలి — యోభూ. . గూర్చిన బలి.

ఇటుల ఆచార్యకర్తృకకర్మలు, ఆశ్రమవేదవ్రతము, వైశ్వదేవమునని ద్వివిధములు—

అన్యకర్తృకకర్మలు (౨) — ౧. సమావర్తనము, (దీనినే స్నాతకమందురు) ౨ సహధర్మచారిణీవ్రతము (దీనిని వివాహమందురు).

ఆత్మకర్తృకకర్మలు (౩) — ఆత్మకర్తృకమన తననిమిత్తము తానొనర్చుకొనియెడి కర్మ. ఇవి ౧. పాకయజ్ఞములు, ౨ హవిర్యజ్ఞములు, ౩. సోమయజ్ఞములునని త్రివిధయజ్ఞములుగ నున్నవి. ఈ మూడు ఒక్కొకటి ఏడువిధములుగ నుంట మొత్తము ఇరువదియొక భేదములుగ నున్నవి.

సప్తపాకయజ్ఞములు — ౧ అష్టకశ్రాద్ధములు (౩) మాఘబహుళమున సప్తమి, అష్టమి, నవమి దినములం దొనర్చునవి మూడు.

౨ పార్వణశ్రాద్ధములు (౨౪)— సంవత్సరమునందలి పంద్రెండు నెలలయొక్క శుక్ల పాడ్యమి, బహుళపాడ్యములం దొనర్చునవి ఇరువదినాలుగు.

౩ మాసశ్రాద్ధములు— సంవత్సరమునందలి పంద్రెండు మాసములందు పితృతిథి నొనర్చు శ్రాద్ధములు పంద్రెండు.

౪. శ్రావణికర్మ- శ్రావణశుద్ధపౌర్ణమి సర్పబలి.

౫. ఆగ్రహాయనికర్మ- మార్గశిరశుద్ధపౌర్ణమి సర్పబల్యుత్సర్గము.

౬. చైత్రి లేక శూలగవకర్మ- చైత్ర శుద్ధ పౌర్ణమి, ఈశానబలి.

౭. ఆశ్వయుజ లేక హేమంత ప్రత్యవరోహణకర్మ- ఆశ్వయుజశుద్ధ పౌర్ణమి

సప్తహవిర్యజ్ఞములు- ఇవి ౧ అగ్న్యాధేయము, ౨ అగ్నిహోత్రము, ౩. దర్శపూర్ణమాసములు, ౪. చాతుర్మాస్య హవిర్యజ్ఞములు (ఇవి ౧. వైశ్వదేవము, ౨. వరుణప్రఘాసము, ౩. సాకమేధము, ౪. సునాసీరయము నని నాలుగు), ౫. ఆగ్రాయణేష్టి, ౬. నిరూఢపశుబంధనము, ౭. సౌత్రామణి

సప్తసోమయజ్ఞములు-ఇవి ౧. అగ్నిష్టోమము, ౨. అత్యగ్నిష్టోమము, ౩. ఉక్థ్యము, ౪. షోడశి, ౫. వాజపేయము, ౬. అతిరాత్రము, ౭. ఆప్తోర్యామము నని. ఇటుల ఆత్మకర్తృక కర్మలు పాక, సోమ, హవిర్యజ్ఞములు.

౧౬. పుత్రకర్తృకకర్మ ఒకటి- దీనినే అంత్యేష్టియనియు, పితృకర్మయనియు నందురు. ఇది తాను మృతినందినపిదప తనకుమారుడు తనకై యొనర్చు యంత్యకర్మ. దీని నపరకర్మ యనియు ననుట గలదు.

ఇటుల ౮ పితృకర్తృకకర్మలు- ౨ ఆచార్య కర్తృకకర్మలు, ౨ అన్యకర్తృకకర్మలు, 3 ఆత్మ కర్తృకకర్మలు, ౧ పుత్రకర్మ కలిసి షోడశకర్మ లగును.

కర్మఛండాలురు - వీరిని కర్మఛండాల చతుష్టయ మనియు, జన్మవలన ఛండాల పంచక మనియుంగూడ ననెదరు.

శ్లో॥ అసూయకః పిశునశ్చ। కృతఘ్నో దీర్ఘరోషకః।
చత్వారః కర్మఛండాలా। జన్మతశ్చాపిపంచమః॥
వశిష్ఠోక్తిః

అసూయాపరుడు, పిశునిగొట్టు (కొండెములు చెప్పు గొట్టుడు), విశ్వాసములేని కృతఘ్నుడు, దీర్ఘక్రోధి వీరు ఛండాలురనియు, జన్మఛండాలుడు కూడ నయ్యోనేని ఛండాల పంచకమనియు చెప్పబడినది.

కర్మజిత్తు - మగధ బార్హద్రథ సంతతి క్షత్రియుడు. తండ్రి బృహచ్ఛేనుడు, పితామహుడు సురక్షితుడు. పుత్రుడు శ్రుతంజయుడు.

కర్మథి గోత్రము ధనంజయ గణము చూడుడు

కర్మనాశ నది - సగోదకమను గ్రామముకడ నలబుద్ధగిరిమున జనించి బీహారము, సంయుక్త రాష్ట్రముల మధ్య సరిహద్దుగా ప్రవహించి షహాబాద్ జిల్లాకు పశ్చిమపు హద్దుగ దాటుచు గంగానదియందు సంగమించుచున్నది. దీని యుదకము లపవిత్రవంతములని తెలుపబడుచున్నవి. విశ్వామిత్ర మహర్షి యభిమానించిన త్రిశంకుని పాపచయమింతను గలిపి నీటిని అపవిత్రవంతముగ నొనర్చెనని వాయుపురాణము ౮౮-౧౧౩ యందుకలదు. ఈనదిందాటిన దోషము పరిహారముగ గంగానది స్నానము చేయదగినదని యందురు. ఇది తొల్లింటి కీకటిదేశములోని నది యని తెలియు చున్నది. కీకటిదేశముం గూర్చి ఇంతకన్న నేమియుం దెలియరాకున్నది.

కర్మ భూయస్త్వాత్ఫల భూయస్త్వమితి న్యాయము - ఎంత శ్రమపడి పని జేసిన నంతగా ఫలించునని తెల్పుట కీన్యాయ ముపయోగింతురు.

కర్మవాదిమతము - దీనికి మీమాంసకమతమనియు, పూర్వమీమాంసామతమనియు, జైమిని మతమనియు వాడుక పేరులు కలవు. వ్యాసుని శిష్యుండగు జైమిని ఈమత కర్త. పూర్వమీమాంస సూత్రములు (జైమినికృతము) ఈమత గ్రంథము, వీనిపై శబరస్వామి భాష్యమును రచించెను. (మీమాంస శాస్త్రము చూడుడు) ఇది కర్మప్రతిపాద్యమై వేదార్థమును విచారించును.

ఈమతమున వేదము ఋగ్యజుస్సామాథర్వణాత్మకము గనుక స్వతః కల్పితమిగాని పరమేశ్వరాగతమని చెప్ప నివర్తకములు లేవు. అది స్వతః ప్రమాణము. జగత్తు సత్యము గాని, మిథ్య గానేరదు వేదమునందు చెప్పబడుటయె ఈశ్వరుండున్నాడని ఎరుంగ బడుచున్నది కాన ఈశ్వరుడు స్వతః ప్రమాణముగాక పరతః ప్రమాణముగ నున్నాడు వేదమునకును, జగత్తునకును ఆద్యంతములు లేవు వేదము కర్మమును దెల్పుగాన ధర్మాధర్మముల నెరుంగ జిజ్ఞాస చేసి సత్కర్మల నాచరించిన సత్ఫలములను, దుష్కర్మల నాచరించిన దుష్ఫలములను ప్రాణి స్వర్గమందునను, నరకమందునను అనుభవించుటయెగాక, ఐహికమునను పెక్కుజన్మల ననుభవించనగుచున్నది. ఆత్మ ఆద్యంతములు లేనిది. తానొనర్చిన కర్మ ననుసరించి జన్మముల ఫలానుభవము నందుచుండును. ఈమతమున ప్రత్యక్ష అనుమాన ఉపమాన శాబ్ద ప్రమాణము లంగీక

రింపఁబడినవి బ్రహ్మజిజ్ఞాస, పరమేశ్వరారాధనాదుల వలన మోక్షము గల్గుట, భక్తి ఇవి అంగీకరింపఁబడ లేదు.

కర్మవాది మతమున ఆత్మ యోగాభ్యాసము వలన నెఱుఁగదగినదనియు, మనోగ్రాహ్యమనియు అద్వితీయమనియు ఆత్మకన్న వేఱుగ నీశ్వరుడను నది లేదనియుం జెప్పఁబడినది.

కర్మవాది మతమునకు నిషేధములు — సమ్యకర్మ, నింద్యకర్మ, పరమేశ్వరార్చన, అనాచారము. ఇవి నాల్గు నిషేధకార్యములుగ చెప్పఁబడినవి

కర్మవిపాకము — ఇది పూర్వకర్మానుభవములంగూర్చి తెల్పుగ్రంథము జాత్యాయనోక్త సుఖదుఃఖానుభవములం గూర్చి వివరింపబడినది సూత్రరూపకముగ రచింపఁబడి దానికి భాష్యము కూడ వ్రాయంబడినది

కర్మసాక్షులు — మానవులొనర్చు సకలకర్మలను గాంచుచుండువారగు సాక్షిభూతులు.

శ్లో. సూర్య స్సోమో యమః కాలో । మహా భూతానిచ పంచ । యేతే సుభాశుభస్యేహ ।
కర్మణో నవ సాక్షిణః ౧ సూర్యుడు ౨ చంద్రుడు, ౩, యముడు ౪ కాలము, ౫. పృథ్వి, ౬, జలము, ౭ తేజస్సు, ౮ వాయువు, ౯. ఆకాశము.

కర్మస్థానములు (చత్వారింశతి కర్మస్థానములు ౪౧)---కృత్స్న కర్మస్థానములు ౧౦, అశుభ ౧౦, అనుస్మృతి ౧౦, బ్రహ్మవిహార ౪, అహార్య ౪, సంజ్ఞ ౧, వ్యవస్థా ౧.

కర్మేంద్రియములు — ఇంద్రియములు చూడుఁడు.

కర్రంట్లుపండ్లు (Currants fruits) ఆదికాలమున వీటిపేరు కోరింతమని యుండెను. గ్రీసు దేశమున కోరింతమనుండి యీపేరు గల్గి రాను రాను ఆంగ్లభాషయందు కర్రెంట్సాయెను. నల్లని గింజ లేని ద్రాక్షజాతిపండ్లు. ఈచెట్లు అన్ని చోట్లను పెరగవు. చెట్లుకల తావున కొంచెము దూరములోనె నాటిన బ్రతుకునను నమ్మకముండదు. ఇది గ్రీసుదేశపు వాక్కు అని చెప్పఁబడినది. ప్రపంచమందలి యన్ని దేశములకు ఆదేశమందలి కొరింతు రేవునుండియు, కలామతా రేవునుండియు, పెట్రాస్ రేవునుండియు ఎగుమతి చేయంబడు చున్నవి

కర్రెంట్లు క్రీ. శ. ౧౮౧౭ నుండి ఇతర దేశముల కెగుమతి చేయఁబడు చున్నవి కోరింతు పురప్రాంతమునను సముద్రమున గల జంటిద్వీపమునను, కేఫలోనియా ద్వీపమునను పిదప వీటిని పెంచుట ప్రారంభించిరి. సముద్రతీరమునతప్ప ఇతర తావుల నివి పెరుగవని తేలుచున్నది. ఇటీవల ఆస్ట్రేలియా యందు కొన్నితావుల స్వల్పముగా పెరిగి కాయుచున్నవి గాని అది చాల స్వల్పమాత్రమని చెప్పఁదగినది

కర్రపెండలము - కర్రపెండలము పెండలపు జాతితో సంబాధము కలది గానేరదు. ఇది చిన్నచెట్టు. దీనికర్రలను తిరుగ ముక్కలుగ కొట్టి నాటిన బ్రతికి అడుగున నుంపఁబారును. తీగగాదు.

కర్రపెండలము భోజనపదార్థము. దీని దుంపలాగు బలముగల్గించు గుణము గలదు. ఇది వాతము నుద్రేకించి విరేచనబద్ధము గల్గించి ఆమవికారము జేసెడిది. కొందఱీదుంపలనుండి పంచదారం దీయుదురు. కాని అది అంత శ్రేష్ఠము గాదు. విస్తారముగనూ రాదు.

కర్రలేనివానిని గొర్రెకూడా కరవవచ్చెదిని - ఆంధ్రలోకోక్తి.

కర్రాపురము- తొల్లింటి కర్కోటకనగరము చూడుఁడు.

కర్రికుక్క కపిలధేను వగునా ? ఆంధ్రలోకోక్తి.

కర్రెంటు ఎకౌంటు- (వాణిజ్యసంబంధ పరిభాషా పదము) - దీనిని ఎకౌంటు కర్రెంటు అని వాడుచుందురు. వడ్డీలేకుండ దాచి నిల్వయుంచిన ధనము. కోరగనే ఈయ వలసిన ధనము.

కర్రెన్సీ (Currency)- (వాణిజ్యసంబంధ పరిభాషాపదము). నాణెములు, రూకలు. దేశమున ప్రచారమునందున్న నాణెములు, నోట్లు మొదలగునవి యని యర్థము. నాణెముల్తో నిమిత్తములేక లెక్కమాత్రము చూచుకొనుటకు Currency by Tale అనియందురు నాణెములను రూకలుగ ముద్రించుట మెఱుగని తొల్లింటికాలమున బంగారు, వెండి మొదలగు లోహములను తూచి విలువక్రింద నిచ్చుచుండెడివారట. దానికి Currency by Weight అని పేరు. ఆదేశమున ప్రచారమునందుగల నాణెములలో అసలువృద్ధుల నిచ్చుపద్ధతిని Issue చేయఁబడిన అప్పుపత్రములకు Currency Bonds అనిపేరు. బ్యాంకివ్యాపారమునందు Credit కు సరియగు Debit (loans) మాత్రమే నడపుచు తనకు లభించు Commission పైని మాత్రమే ఆధారపడి వ్యాపారము నడపుపద్ధతికి Currency Principal అని పేరు. వడ్డీలేకుండా బాంకియందు సొమ్ము నిల్వయుంచి ఎప్పుడు కావలసినప్పుడు తీసికొనుచుండు ఏర్పాటునకు Current Account అనిపేరు.

కర్లింగు ఆట (Curling) — ఇది చలికాలపుటాటగా నెంచఁబడినది. ముప్పదిరెండులేక నలుబదిరెండు గజముల పొడవున మంచుచే గప్పఁబడిన ప్రదేశమున ఆడబడుఆట. ఈరంగస్థలికి రింకు(Rink)అని పేరిడియున్నారు. ఇరుకక్షుల వారిచే నాడబడుచుండును కక్షకు నల్వురాటకాండ్రుందురు వీరు రెండు శానాపురాళ్లతో నాడుదురు. అవి ౪౪ పౌనుల బరువునకు మించనివిగనుండి ఇనుపసాధనములను పట్టుకొనుటకు అమర్చఁబడియుండును. ఇది డాల్సుఆటవంటిదే నని చెప్పఁబడినది. కాని కొంచెక భేదములగు పద్ధతుల మేర కాడఁబడుచున్నది, మన దేశమున వ్యాపకమందలేదు.

కర్షము — రెండుతులములఎత్తునకు కర్షప్రమాణమని పేరు. మరియు ఉదుంబరమనుటయుం గలదు. (ఆయుర్వేదమానము చూడుఁడు).

కర్హాడ, కరాడ, కర్హాటక దేశము, కర్హాటదేశము — బొంబై రాజధాని సతారాజిల్లాలో కరాడపురమున్నది. ఇది కృష్ణాకోయనముల సంగమమునందుని కలదు. ఇది తొల్లింటి కర్హాడపురము. ఈప్రాంత దేశము కర్హాటక దేశము స్కాందపురాణ సహ్యాద్రిఖండమున వేదవతీనదికి దక్షిణమునను, కోయనానదికుత్తరపు టెల్లగను గల దేశమని చెప్పఁబడినది. మహాభారతము సభాపర్వము ౩౧ యందు నకులుఁడు జయించిన దేశమని ప్రశంసింపఁబడినది. ఒకతరి కర్హాడపురరాజ్యమును శైలాహారవంశనృపతులు పాలించిరి. కుంతలదేశమును కల్యాణనగరము రాజధానిగ (షోలాపూరు ప్రాంతము) ఏలిన రెండవ విక్రమాదిత్యనృపతి కర్హాటక ప్రభుండగు నొక శైలాహారవంశనృపతి కుమార్తెయగు చంద్రరేఖం బరిణయమయ్యెనని విక్రమాంకదేవచరిత్రము ౭ వ అధ్యాయమున చెప్పఁబడినది.

కలకత్తా చీఁకటికొట్టు - దీనినాంగ్ల చరిత్రకారులు Black Hole of Calcutta అని వాడియున్నారు. కలకత్తా నగరమున డల్హౌసీ స్క్వేరు వాయవ్య దిశగా నున్న పాలరాతి కట్టడము దీని గొందలు హాల్వెల్ జ్ఞాపక చిహ్నమనియు నచట కలదు. ఈ మహనీయుఁడు ఈస్టు ఇండియా కంపెనీ నాఁటి గవర్నరులలో నొకఁడట. నిజస్థితి ఏమోకాని దీని గూర్చిన కథనములు రెండు వ్యాపించి యున్నవి. ఒక కథనము బంగాళాదేశ మేలిన కడపటి నవాబు సిరాజుద్దౌలాగారు క్రీ శ ౧౭౫౬ లో కలకత్తాపై దండెత్తి కంపెనీవారి కోటను నాక్రమించెను. పట్టుబడిన ౧౪౬ ఐరోపా సైనికులను పదునెనిమిది చదరపు అడుగుల విశాల పరిమితి గల ఈచీఁకటికొట్టునందు బంధించిరట. మరునాఁటి ప్రాతఃకాలమున కొట్టు తెరచి చూచునప్పటికి ఇరువదిముగ్గురు మాత్రము జీవించియుండిరనియు తక్కినవారు దైవ సాన్నిధ్యమును చేరియుండిరనియు S C Hill చరిత్రకారుఁడు వ్రాసియున్నాఁడు.

ఇది రెండవ కథనము, ఇది నిజమైనదనవచ్చును గాని, హాల్వెల్ [illegible] సిరాజుద్దౌలాగారి పేరునకు శాశ్వతముగ అపవాదము [illegible] కలకత్తా [illegible] పేరిడి కట్టడ నిర్మాణము మొదట వాడుక సాగించెనట. ఇంకను నేఁటి కథనము క్రీ శ ౧౮౨౧ ప్రాంతమున నేఁడో యొక కట్టడము నిర్మించుటకుఁగాను ఈకొట్టు నాశనము పొందెను. మరల ౧౯౨౦ లో విక్టోరియా కున్న కట్టడము పునర్నిర్మాణమైనదనియు చెప్పుచున్నది. పిదప అక్షయ కుమార మిత్ర బాబుగారను చరిత్రకారుఁడు మొదటి కథనమును సంశయించి వ్రాసెనట. ఇది చరిత్రాత్మకమగుట కథనత్రయములు గూర్చి పరిశీలనలో స్థితియు దిదమిత్థమని వివరింప వీలుగా కున్నది. పరిశీలన లింకను జరుగఁదగునని మా తలంపు.

కలకత్తా మఱ్ఱిచెట్టు — నదికవ్వల సిబ్‌పూరు అనఁబడు ప్రదేశమున వేయఁబడిన వృక్షశాస్త్రోద్యానవనమున నున్న పెద్ద మఱ్ఱిచెట్టు రెండు యకరముల నర ప్రదేశము నాక్రమించుకొని యున్నది. ఊడలు భూమి నానుకొని స్తంభములవలె వృక్షముయొక్క భారము వహించియుండ మొదటి మఱ్ఱిచెట్టు పాటికి భగ్నమగుచు తానువృక్షమునకై చేయుసేవను ఊడల కప్పగించిచేయుచున్నట్లు తోఁపక పోదు. ప్రతి లేత ఊడయు అతి జాగ్రత్తగా భద్రపఱచి రక్షింపబడుచున్నదనియు ఇంక నేబది సంవత్సరములలో [illegible] దెకరముల ప్రదేశము నాక్రమింపవచ్చుననియు అచటి పరిశీలకు లనుచున్నారు. ఊడల సంఖ్య రెండు వేలకు పైగా యున్నవి.

కలంకారి పరిశ్రమ — మన దేశమున చిరకాలము నుండియు మిగుల రాణింపుతో నాచరింపఁబడుచున్న పరిశ్రమలలో కలంకారి పేరు గన్న కలంకారీ పరిశ్రమ. కలంకారిపని యనఁగా వస్త్రములపై అద్దకము వేయు పరిశ్రమము. ఆడంబరజీవనము నందభిరుచిగల ధనసంపన్నుల హృదయముల నాకర్షించునట్టి అద్దకపుఁ బనితనము. కొన్ని సంవత్సరముల క్రిందటి వఱకు తుర్కిదేశపు ఎఱ్ఱరంగు అద్దకపు చీరలను పూర్వకాలపు పద్ధతుల యందభిమానముగల స్త్రీలు మాత్రమే ధరించుచుండువారు. రానురాను ప్రస్తుత కాలములో ప్రతివానికిని రంగురంగుల యద్దకములను ధరించుటయందు మొగ్గు అధికమగుచుంట యొక యభిరుచి హెచ్చిపోయినది. మనదేశమునందు ఆదిని బందరు అద్దకము, ఆమీద మధుర యద్దకము, ఉత్తరదేశమునందు బనారసు, హిందూ దేశమునందు ప్రాచీనకాలమునుండియు కాళికీ అద్దకము ప్రతీతిలోనుండి మిగుల ప్రఖ్యాతిగాంచి

నది. ముద్రణయంత్రముల మూలముగా అద్దకము ప్రపంచమంతయును గప్పివేయుచున్న యీ దినములలో భారతీయులు తమ తాతలనాఁటి చేతి యద్దకము విడువకుండినచో అనాది సిద్ధముగా అద్దకపుపనియందు తమకున్న పేరుప్రతిష్ఠలు నిలబెట్టుకొనఁజాలరు. అందుచేఁ బూర్వపుపద్ధతులను గూర్చి యిందు విపులముగాఁ జెప్పక ప్రస్తుతపద్ధతులనే వివరించుచున్నాము. పక్కారంగు గలిగి వివిధములగు విదేశపు నమూనాలకు దీసిపోనప్పుడే మన దేశపు అద్దకపు సరకునకు విదేశీసరకుముందు గిరాకీనిలచును.

అద్దకపు విధానములు- ౧. చేతి యద్దకపుఁబని. దీనినే Block Printing by Hand అందురు.

౨. యంత్రముల సహాయమున అద్దకము- దీనిని Block Printing by Machine (Surface and Perrotine) అందురు.

3. లోహపు రేకులను వలసిన నమూనాలకుఁ దొలచి రంగుపూచి యద్దుట- Flat Press లేక Stencil Printing అనియందురు.

౪. నమూనాలు చెక్కఁబడిన లోహపురోలరుల సహాయమున అద్దకము (Cylinder) పై నుదహరింపఁబడిన విధానచతుష్టయమునందును చేతియద్దకము మిక్కిలి సులువైనది. Cylinder అద్దకము పనివానితనమునందేమి, సున్నితమునందేమి, మన్నికయందేమి మిగుల నెన్నిక గన్నది. Perrotine అద్దకము నాలుగురంగులకు మించని చిన్నచిన్న నమూనాలకుమాత్రమే యుపకరించును. Flat Printing వలన నిడివియైన నమూనాలు విడుపులేకుండ నద్దుటఁ గడుకష్టము. Hand block printing వలన పెద్ద పెద్ద Pattern ఎన్నిరంగులనైనను సున్నితముగా నద్దకము చేయవచ్చును. ఏదైనను నొక నమూనా (Pattern) ఒక బ్లాకులో పూర్తిగాకపోయినపుడు అనేకములైన బ్లాకు లలో నది పెంచి పూర్తి యగునట్లు చేయవచ్చును. పనితనము కచ్చితముగాను, సున్నితముగాను కావలసివచ్చినపుడు Cylinder Printing ఉపయోగింతురు. Cylinder Printing లో తక్కువ వెలలో అధికముగ పని వచ్చును. కాని Hand Block Printing అంతనాణ్యముగా నుండదు. ఒక నమూనానుబట్టి (Block) దిమ్మలు చేయుటకు ముందు ఎటువంటి Printing ఏర్పాటు చేయఁబడెనో ముందాలోచించుకొనవలయును. Block Printing నకు దిమ్మమీఁద Design ఉబ్బి యుండవలయును. అప్పుడు దానిని రంగులో ఒక బట్టపై నద్దుటకు వీలుగా నుండును. Cylinder Printing లో నమూనాలు చెక్కబడిన రాగిరోలరు గాని రోలరు గాని యద్దకము ముద్రించుట కుపయోగింపఁబడును. ఒక్కొక్క రకము రంగున కొక్కొక్క రోలరు వాడఁబడ వలయును.

కావలసిన పరికరములు -అద్దకము పని సులువుగా చేయుటకు సమ మట్టముగా నున్న చతురస్రమువు బల్ల. అది దిట్టముగు కర్రతో జేయఁబడినదియై యుండ వలయును పరిమాణము అవసరోచితముగా నుండును. ఎప్పుడైనను బట్ట వెడల్పుకన్న బల్ల వెడల్పు అధిక మయినదై యుండ వలయును.

బల్ల మీఁదిభాగము నందు ఉన్ని దుప్పటి యొకటి బిగువుగా నుండునట్లు అమర్చఁబడి యుండును. బల్లయొక్క ఒక కొసను రెండు రోలరులకు (Rollers) బ్రాకెట్లు (Brackets) అమర్పఁబడి యుండును. వాటిమీఁదనే (Black cloth) గుడ్డయును అద్దకముచేయువలసిన గుడ్డయు గుత్తముగా బిగింపఁబడి యుండును. క్రింది రోలరుమీఁదినుండి బిగింపఁబడిన (Black cloth Unbleached) కోరా కాలికో (Calico)

గుడ్డయై యుండును. అది అద్దకము చేయఁబడ వలసిన వస్త్రమునకును, ఉన్నిదుప్పటికి నడుమ నమర్పఁబడి యుండును. అందువలన అద్దకము వేయునప్పుడు రంగుచెదరుట కవకాశముండదు. Printing Table రెండవ కొనను మూడవ రోలరుండును. అది టేబిల్ పొడుగునను అద్దకము పూర్తియైన వెనుక Black cloth ను తిరిగి ముందునకు లాగుట కుపకరించును. అద్దకము పూర్తియైన తరువాత Loop లనబడు కొక్కెములకుఁ దగిలించి ఆరఁ బెట్టఁ బడును. ఒకప్పుడు ఆవిరివలన వేడిగా చేయఁబడిన Cylinders సహాయమున ఆరఁబెట్టుటయుఁ గలదు.

అద్దకపు కుంచెలు (Brushes) :- రంగు పాత్రలలోని రంగులను సమ మట్టముగా నుండునట్లు అద్దకపు తొత్తులపై (Pads) పారించుటకు కావలసిన పరికరములలో అద్దకపు కుంచెలు (Brushes) ప్రధానములైనవి. ఒక్కొక్క రంగునకు ప్రత్యేకముగా నొక్కొక్క కుంచె వాడుక చేయఁబడ వలయును. సాధారణముగా ఆరంగుళముల Shoe Brush మూడు కుంచెలు గాఁ జేయఁ బడును. Block లలో అగత్యమయిన దానికన్న నధికముగా రంగు పట్టినయెడల దానిని తొలగించుటకు చిన్న Painters Brushes కూడ కావలసి యుండును.

అద్దకపు దిమ్మలు (Blocks) :- రంగులు అద్దకము వేయుటకు దిమ్మల విషయములో ప్రత్యేకపు జాగ్రత్త పుచ్చుకొనవలయును. అవి శిల్పపుఁ బనివాని తనము కలిగి మంచి నమూనాలతో కూడినవియై ఏమాత్రపు టరుగుదల కనిపించినను వెంటనే మార్పఁబడు చుండవలయును. ఈ రెండు రకములలో నొకటి Ordinary Blocks, రెండవది Combination Blocks. ఒకేరంగు అద్దకపుఁబని చేయవలసి వచ్చినపుడు Ordinary Blocks ను, రెండు మూడు కలిసిన Combination Blocks ను పలు రంగులు ముద్రింపవలసి వచ్చినపుడు నుపయోగింపఁ బడును.

నమూనాను బట్టియు, కావలసిన పని స్వభావమును బట్టియు Hand block పరిమాణము మారు చుండును. అయినను సాధారణముగా ౯, ౧౦ అంగుళముల పొడవును, ౫, ౬ అంగుళముల వెడల్పును గలిగి యుండును. సులువుగా పట్టుకొనుటకు వెనుకభాగమున (Handle) పిడి అమర్పఁబడి యుండును. ఈ బ్లాకులు పూర్వ కాలము నుండియు చేవచింతకఱ్ఱతో చేయఁబడు చుండుట యాచారము. కాని యిందులో నరుగుదల విశేషముగా నుండుట యిటీవల కనిపెట్టి, రాగితీగలు బల్లపరుపుగా సాగగొట్టి అంచు కట్టి ఆదిమ్మమీద నమూనా ఉబికించి యుపయోగించు చున్నారు.

రంగుల జల్లెడ (Sieve) — రంగుల జల్లెడలో మూడు ప్రత్యేక భాగములుండును. ౧. Swimming Tub అనఁబడు పెద్ద కర్ర తొట్టెయొకటి మూడువంతులు అద్దకపురంగుతో గాని, పిండిపేస్టుతోఁ గాని నింపఁబడియుండును. ౨. Mackintosh అనఁబడు నొకజాతి రబ్బరు పూతగుడ్డతో నొకయంచున మూయఁబడిన drum. Swimming Tub మీద నీ drum తేలియాడుచుండవలయును. కాని ప్రక్కలకు పోరాదు. 3. రంగులజల్లెడ యనఁబడు మరియొక drum ఒకయంచున ఉన్నివస్త్రముతో మూయఁబడియుండవలయును. ఈ drum మొదటి drum లో నుంచవలయును.

ఒక్కొక్క రంగునకు ప్రత్యేకముగా నొక్కొక్క రంగుల జల్లెడ వాడుకచేయఁబడు చుండవలయును. కాని యెన్నిరంగులకైనను ఒకే

Swimming tub చాలును. Swimming tub లో పిండిపేస్టు వేయుటయందలి యుద్దేశము బ్లాకునకు రంగు ఏకరాసిని పారించుటకై యున్నది. Swimming tub లోని పేస్టుమీద రంగుపడి పాడుచేయకుండ మొదటి డ్రమునకు కట్టిన Mackintosh గుడ్డ ఆపును.

ఆవిరిచే తడియార్చు పరికరములు (Steaming apparatus) - ఇవి తప్పనిసరిగా నుండ వలసిన పరికరములు ఈక్రింద వ్రాయబడిన వివరముల వలన వాని యుపయోగము విశదము కాగలదు. ఇంకను గావలసిన యితర పరికరములు గరిటెలు, చిప్పలు, కొలపాత్రలు, త్రాసులు, గుళ్ళు మొదలగునవి.

వేఱు వేఱు రంగుల ద్రావకములంగాని, పేస్టులనుగాని, ఉడకబెట్టుటకు సామాన్యము లగు ప్రొయ్యలైనను పనికి వచ్చును.

రంగులు వాళ్ళు .- ఇంక నుపయోగింపఁదగు రంగులను గూర్చి తెలుప వలసి యున్నది. ప్రస్తుత కాలమునందు హిందూదేశపు పచ్చిరంగు లగు నీలి, తొగరు, చాబరా మొదలగునవి కాక Synthetic రంగులు వానికి బదులుగా వాడుక చేయఁబడు చున్నవి. పక్కా-రంగులు, Chlorine వలనగాని, ఉతుకుట వలన గాని ఎండవలన గాని చెడిపోని Alizarine colours, Naphthol colours మొదలగునవి ఉపయోగింపఁబడు చున్నవి

బట్టలను దట్టపఱచు సాధనములు .- ఈసాధనములలో రెండు విధములు కలవు. ౧ మొట్ట మొదట రంగుపట్టుటకు చాలినంత మట్టుకు దట్టము కలిగించుటకు మాత్రమే యుపయోగింపఁబడి తరువాత రంగునకుగాని, అద్దకపు నమూనాలకుగాని భంగము లేకుండ తీసివేయుటకుఁ దగిన సాధనము మొదటి రకము.

ఇందులకు చింతఅంబలి, గంజి, సెనిగాంబియా జిగురు, ట్రగాకాంత్ జిగురు మొదలగునవి యుపయోగింపఁ బడును.

౨. రంగులలో నవిభాజ్యములుగాఁ గలిసిపోయి బట్టను దట్టపఱచుటకును, రంగును నిల బెట్టుటకును గూడఁ బనికి వచ్చు Albumen, Casein, Glue (సర్వేసు) మొదలగునవి రెండవ రకము సాధనములలోఁ జేరును.

నూలుపోగుల యందు సుఖువుగాను, సమముగాను రంగు పట్టునట్లు చేయుటకే గంజి, సర్వేసు మొదలగు చిక్కబఱచు పదార్థములు వాడుక చేయఁబడు చున్నవి. అవి రంగు చెదరకుండ కాపాడును. బట్ట యొక్క స్వభావమును బట్టి చిక్కఁబఱచుట కే పదార్థ ముపయోగింపఁ బడ వలయునో నిశ్చయించుకొని వలసి యుండును. మెత్తని యద్దకము కావలసిన బట్టలమీద గంజి బిగి పనికిరాదు. అట్టివానికి Senegal, Tragacanth or Dextrin అను జిగురుపదార్థములనే వాడుక చేయ వలయును. మోటద్దకమునకు గంజిబిగి ముఖ్యము రంగు రేకు ప్రక్కలను సమానముగా నాటుకొనవలయునేని Tragacanth ఉపయోగింప వలయును.

బట్టలకుపెట్టు గంజి (Starch) - గోధుమ, మొక్కజొన్న, ఉరలగెడ్డలు, వరిబియ్యము మొదలగువాని గంజి (Starch) చల్లని నీటిలో విశేషము పనిచేయకుగాని, ఉడుకునీటిలో నాంచిపని చేయును.

Acetic Acid తప్ప తక్కిన Acid లన్నియు పలుచని Starch పేస్టులు తయారుచేయుట కుపకరించును. బ్రిటీషుదేశపుబంకను Starch కు బదులుగా వాడుకచేయుచుండుటయుఁ గలదు. అద్దకపుఁబని కుపయోగింపఁబడు గంజి లన్నిటిలో గోధుమగంజి మంచిది. గోధుమగంజిలో తగు

మాత్రము Olive oil చేర్చి మాగడవలె తయారగునట్లు కొంచెము చల్లనినీటిని పోసినయెడల మొదటిరకపు గోధుమ Starch తయారగుచున్నది.

Tragacanth బంక - బట్టకు దట్టముచేయుటకిదియొక ప్రకృతిసిద్ధమగు బంక అద్దకపుబని కెంతయు నుపయుక్తమైనది. దీనిని గంజితోఁ జేర్చి యుపయోగపఱచినయెడల కేవలము గంజిని చేర్చినప్పటికంటె రంగు సమపాలుగా నంటి అద్దకపుబని నాణ్యముగా నుండును నాణ్యమును స్పష్టత్వమును చెడకుండ పెద్దపెద్ద రేకులపై నద్దకము గాఢమున నగు రంగు అద్దకముచేయుపట్ల దీనియుపయోగము కలదు.

Dextrin and British Gum - గంజిని (Starch) విశేషముగా నుడకబెట్టుటవలన పైనుదహరించిన బంకలు తయారగు చున్నవి. ఇవి లేతరంగు గాని, ముదురు రంగు గాని, కలిగి యుండవచ్చును ఆభేదము చిక్కఁదనము శక్తిననుసరించి యుండును. Dextrin గాని, British Gum గాని తయారుచేయుటకు Starch అంతయు నీటిలో కలిసి పోవునట్టి స్థితి వచ్చుకును మరగించుచు నుండవలయును. లేతరంగు బంకలు ముదురురంగు వానికన్న నధికముగా అసలు Starch గుణమును కలిగియుండును. పైని వివరించిన రెండురకముల బంకలలో నేదియును రంగు బట్టలోనికిఁ జొచ్చుకొనిపోనీయదు అందుచే ముదురురంగు వేయుట కేతమాత్రము నుపకరింపవు. చిక్కఁదనముకొఱకు నుపయోగించు British gum లో 20% మొ। 30% కరుఁగకుండ మిగులు Starch ననుసరించి చిక్కఁదనము కలిగియుండును. కాని యీయధికపు వివరింపఁబడిన పాళ్లు ననుసరించుట సమంజసము. లేతరంగులయద్దకపుజిగురు రెండుమూడు పౌన్లకు ఒక గాలను నీరు కలపవలెను. ముదురు రంగులయద్దకపుజిగురుకు ఆరు మొ। పది పౌనులవఱకు నొక గాలను నీరు కలపవలెను. ఈ జిగురులను నీటిలో మరగించి చల్లార్చినఁ జాలును.

సెనిగల్ (Senegal) గమ్ము, అరబిక్ గమ్ము - బట్ట యాంతర్భాగమునకు గాఢముగా రంగు ప్రాకిపోవకుండునటులై పైనిచెప్పిన రెండు రకముల బంకలును ఉపయోగింపఁబడును.

ఇంకనుపయోగింపఁబడు రసపదార్థములు - అద్దకపుబనికి Neutral gum solution అనఁబడు నొకవిధమగు జిగురుపదార్థమును, Standard ఎఱ్ఱసారాయము, సీసపు Sulphate ద్రావకమును, తగరపు పొర (Tin pulp) మొదలగునవి యవసరములు వీనిని తయారుచేయు విధానమును గూర్చి Neutral gum solution, Standard red liquor, Lead sulphate solution, Tin pulp అను ప్రత్యేక వ్యాసములు చూడుఁడు

కలశాల దొంగ ఒకనా దెబ్బ పైనా దొరకకపోడు — ఆంధ్రలోకోక్తి

కల గోత్రము — రోగాక్షి గణము చూడుఁడు.

కలబంద లా. Aloe indica మరియు, Aloe carbadensis. ఆంగ్ల Indian aloes సం. ఘృతకుమారీక, అమరా.

కలబంద వైద్యోపయోగమగు ఓషధి. ఉత్తర హిందూదేశమున దీనిని భోజన పదార్థముగఁ గూడ వాడుచున్నారు కలబంద తెల్లనిదియు, ఎఱ్ఱనిదియు నని ద్వివిధములు. అందెఱ్ఱనిది శ్రేష్ఠమైనది. కఫము, కుష్ఠువ్యాధి, సెగరోగము, కండ్లెఱుపులు, కండ్లనీరు, పుసికట్టుచుండుట, కండ్లనొప్పులు, ప్లీహము, గర్భములోని పుండు, విరేచనబద్ధము, మేహవాతపు

నొప్పులు నివారించును. చలవజేసి మేహశాంతి పైత్యశాంతి నొసర్చును. కపురుదెబ్బనొప్పులు మాన్చును

కలబందపువ్వు క్రిమి, శ్లేష్మ రోగములనడంచి మేహశాంతి, చలవ జేయుటయేగాక వాతోద్రేకము గల్గించును. శాకతత్వము గలవారి కనుకూలమై యుండును. వాత శరీరులకు పనికిరాదు.

కలబోలిజమ్ (Calabolism) — Katabolism చూడుము.

కలము (Pen) — సిరాయందు ముంచి కాగితముపై వ్రాయు పనిముట్టును కలమనియెదరు సంస్కృతమున దీనిని లేఖని యనియెదరు. లేఖని యన వ్రాయు పనిముట్టనియె యర్థము ఆంగ్లమున దీనికి Pen అని పేరు. ఈపదము లాటిన్ భాషయందలి Penna (పక్షిరెక్క) పదమునుండి యేర్పడినది. అనగా తొల్లిటికాలమున ప్రాశ్చాత్యదేశములందును భారతదేశమునందును వెనుక పక్షిరెక్కల ఈకల గుల్ల భాగములో నొక్కి సూదిగ నా



నర్చి వ్రాయుచుండిరని తెలియుచున్నది. ఇక్కాలమున ఉక్కుపాళీలతో కూడియుండిన లేఖనులకుం గూడ నా కలమను పేరే ఒప్పుచు వాడుకనందియున్నది.

కలరావ్యాధి — విషూచి చూడుము.

కలశపురస్సర ప్రాసాద (దేవాలయ) నిర్మాణ తుల్య న్యాయము — దేవాలయనిర్మాణ మొనర్చి శిఖరప్రతిష్ఠ యొనర్చుటవంటిదని యర్థము. ఓర్పుతో శ్రమచేసి పని పూర్తిచేయుట యని భావము.

కలశభవులు — అగస్త్యమహర్షి, వశిష్ఠ మహర్షి, ద్రోణాచార్యులు వీరు కలశభవులు లేక కుంభసంభవు లనంబడుదురు. వీరు మైత్రావరుణుల తేజంబు కలశంబునం బడ యందుండి జన్మించిరని చెప్పంబడినది

కలశరేఖ — పురుష సాముద్రికము చూడుము. స్త్రీసాముద్రికము చూడుము.

కలశి గోత్రము — కపి ఉపగణము చూడుము.

కలహకంటకి — కాలకౌశికుని భార్య పేరు. కలహప్రియురాలగు యువతి నీపేర హేళనగా నుడివెదరు. హరిశ్చంద్రుని చరిత్రమున నిది విపులముగం గలదు.

కలహగ్రామము (కహల్గాన్) — అంగదేశము చూడుము

కలహారీ ఎడారి — ఆఫ్రికాఖండమున నైరుతిదిశగానున్న ఎడారి. ఆరెంజినది కుత్తరముగ నాలుగువందలమైళ్ళు దనుక వ్యాపించియున్నది. లక్షా ఇరువదివేల మైళ్ళప్రదేశమట.

కలాన్నగరము — దీని నిప్పుడు కలట్ అనుచున్నారు. బాలోత్సు (బెలూచిస్థానము) దేశపు రాజధాని (బాలోత్సు చూడుము.)

కలాప గ్రామము — మరుడు, దేవాపి యను నిద్దరు చంద్రవంశపుక్షత్రియులు తపంబొనర్చిన తావు. వీరు కల్క్యవతారమున విష్ణుదేవుం డన్యరాజ్యముల సమయం జేసినపిదప తామిద్దరు ఒకరయోధ్యకును, రెండవవారు హస్తినాపురమునకును ప్రభుత్వ మొనర్పంగోరుచు తపం బొనర్చినవారుగ కల్కిపురాణము 3-౮ యందు చెప్పంబడెను. మహాభారతము వాసల పర్వము ౮ యందును భాగవత పురాణము ౧౦-౮౭-౭ యందును బృహన్నారదీయ

పురాణము ఉత్తర ఖండ యందు నను, కలాప గ్రామము హిమాలయముపై బదరీక్షేత్రమున నున్నదని చెప్పబడినది.

వాయు పురాణము 41 యందు ఊర్వశి కొంతకాలము పురూరవునితో గడపిన హిమాలయోత్తరభాగ ప్రదేశమని వివరింపబడినది. క్రొ. కెప్టెన్ రేపర్ పాశ్చాత్యుడు గఢ్వాల్ సంస్థానము బదరీనాథ ప్రాంతమున అలకానందలో చేరుకొను సరస్వతీ జన్మస్థానమునకు సమీపమున నుండియుండునని తెల్పియున్నాడు.

కలాపహార నగరము — మందరగిరి కడనుండిన పురము అంగదేశము చూడుడు.

కలాల్బమన్ — హితోపదేశము చూడుడు.

కలావతి — తండ్రి పారుడను పేరుగల ఋషి. తల్లి పుంజికస్థలయను పేరుగల అప్సరస. సౌందర్యవతురాలనియు పార్వతీదేవి ఈమెకు పద్మినీవిద్య నొసంగెననియు, అది కోరిక సౌఖ్యము లొసంగు విద్యయనియు, నామె దానిని మహాధినీ పుత్రుడగు స్వారోచికిచ్చి తానాతని భార్యయైనదనియు చెప్పబడినది. స్వారోచి మనువని యెరుంగునది.

కలాహపహాడ్ - కోలాహాల పర్వతము చూడుడు.

కలిగినవారు కన్నెత్తి చూచే వరకు వారి ప్రాణం పోతుంది — ఆంధ్రలోకోక్తి

కలిగినవారి కందరు చుట్టాలే - ఆంధ్రలోకోక్తి

కలిగినవాడు కలవానికే చేర్చును లేనివాడు కలవానికే చేర్చును — ఆంధ్రలోకోక్తి

కల్మి కులములకు మిండడు — భాగ్యవంతుడు శ్రేష్ఠకులజుడుగ తలంపబడు నని భావము. (ఆంధ్రలోకోక్తి).

కలిమి లేములు కావడికుండలు - ఆంధ్రలోకోక్తి.

కలుగానుగ చెట్టు — లా. Ficus heterophylla సం. త్రాణం, త్రాణా, త్రాణీ, త్రాయంతీ, త్రాయమాణా, బలభద్రా, బలభద్రికా, వాస్నికీ. ఇది వైద్యోపయోగమగునది. దీనిఆకు, చెక్క, వేరులను, రస, చూర్ణ,కషాయ రూపముల వాడుచున్నారు ఉన్మాదములు (పిచ్చి), కఫపైత్యములు, జ్వరములు నివారణ మగునని చెప్పబడినది. ఈచెట్టు రాతిమీదనే పుట్టి మట్టి (మన్ను) సాయమక్కరలేకనే పెరుగు స్వభావముకలది.

కలువచెట్టు — ఇది నీటియందు మునుగున భూమిపై జేరియుండు బుగదలోనుండి పుట్టినగుంప నుండి నీటిపైకి కాడలగుండా లేచి ఆకులు నీటిపై తేలుచుండు విప్పు, మటనేపూచు నీటిచెట్టు. దీనిపూవులు కొన్నిదినములు జీవించును. అత్తరి నవి చంద్రోదయముతో రాత్రులందు వికసించును తెల్లవారినపిదప ఎండ బలపడుటతో ముడుచుకొనిపోవుచు, తిరుగ చంద్రోదయమున రాత్రియందు శీతలత వ్యాపించు కతన తిరిగి వికసించుచుండుటచేగాన, చంద్రునితో సంబంధము గలవిగ జెప్పబడినవి. కవులు స్త్రీల నేత్రములను కలువరేకుల (పూవునందలి రేకులు) తో పోల్చి వర్ణించుచుందురు. కలువలు తియ్యని నీటియందే పై పరిస్థితులలో పెరుగుంగాని భూమిపై పెరుగునవి కావుగాన తియ్యనినీటి జలనిలయము లందు (ప్రవాహజలములందుగాదు) మాత్రమే పెరిగెడిని. తెల్లకలువ యనియు, ఎఱ్ఱకలువ యనియు, నల్లకలువ యనియుం గలువజాతి

త్రివిధము. అందు నల్లకలువ (నీలోత్పలము) ఇంచుక యరుదుగఁ గానవచ్చుచుండును. కలువలు సరోవరములు కలంకారములుగ నెంచఁబడు చున్నవి.

తెల్లకలువ- ఇది కలువజాతులలో సామాన్య మైనది. దీనికి లా. Nymphaea anthers ఆంగ్ల. Water lily white. ఇందీవర, ఉత్పల, కువలయకుముద, శశిప్రియ యని పేర్లు కాని ఈ సంస్కృతపుపేరు కలువకు సామాన్య నామము లుగ నున్నవి. సుగంధయుతమైనది. తెల్లకలువ దుంప రసము, కషాయము లేక చూర్ణము మేహము, పైత్యమును, శ్లేష్మమును నివారించు ననియు, తెల్లకుసుమ రోగము పై స్త్రీలకు చక్కగ పనిచేయుననియు, స్త్రీల గర్భమందలి పిండములను రక్షించుననియు చెప్పఁబడినది. ఇం కను కొందఱు ఋషులు జ్వరములను, విదా హము, అతిసారములం గూడ నివారించు ననిరి. చలువ జేయును.

ఎఱ్ఱకలువ లా Nelumbium speciosum. ఆంగ్ల. Red water lily. సం. రక్తోత్పల, రాజీవ, కోకనద. ఎఱ్ఱకలువదుంప రసము, కషాయము, చూర్ణము స్త్రీలకు గల్గెడి ఎఱ్ఱ కుసుమ రోగముపై చక్కగ పనిచేసి నివారించు ననియు తక్కిన గుణములు తెల్ల కలువ దుంప వలెనే ననియు చెప్పఁబడినది. పూవులు కండ్లకు చలువజేసి తాపము, కాస, పైత్య వికారముల నడంచును.

నల్లకలువ- Nymphaea stellata ఆంగ్ల. Black water lily. సం. నీలోత్పల. దీని దుంప రసము, కషాయము లేక చూర్ణము కలువ సామాన్య గుణములే యైనను స్త్రీల రక్త కుసుమ రోగము, రక్తపైత్యము, రక్తస్రావము లపై చక్కగ పనిచేయు ననియు, ఎక్కువ బల ముగ పనిచేయుననియుం జెప్పఁబడినది.

కొందఱు ఋషులు కలువజాతులన్నియు శిరో రోగములపై చక్కగ పనిజేయు ననియు, కలువ ఆకులందు భోజనము మాత్రము అనారోగ్యకర మగునంతటి విసర్జనీయమనియు నుడివియున్నారు.

కల్కిద్వాదశి — ఉపేంద్ర ద్వాదశి చూడుఁడు.

కల్పచికిత్స (కాయకల్పచికిత్స) — కల్పింపఁబడినది లేక కల్పనమది కల్పము. ఇచ్ఛా ప్రాప్తియని యర్థము కల్పలత యను పదమును కల్పవృక్షమను పదమును ఈయర్థమునందే శ్రేష్ఠ వాచకములై దనరెడిని. వైద్యశాస్త్రవిదులు పునరుద్భవ కారణములుగ కల్పమున కర్థము చెప్పిరి. శ్వేతవరాహకల్పము మొదలగు పదము లందుకూడ పునరుద్భవకాలమనియే అర్థమగును. ఈ "కల్పము" ఔషధము కల్గించు పునరుద్భవ స్థితికి ఆంగ్లవైద్యశాస్త్రమున Rejuvenation అని పేరిడిరి.

ఆంధ్రదేశమునం దీకల్పౌషధములు సర్వ సాధారణముగ వాడుకయం దున్నను కల్పచికిత్స యను ప్రత్యేకవిధానము వాడుకగా నుండమి క్రొత్తయైనట్లు తోచినను తోచుచుండును వసంత కుసుమాకరము, పుష్పబాణరసము మొదలగు ఆయుర్వేదీయఔషధములు కల్పౌషధములే. వీటి యందు రస, విష, గంధకాదులు కలియును. కల్ప చికిత్సావిధానము శరీరరోగముల నడంచి రోగికి సుఖ మొసంగు ఔషధప్రయోగ మనుటకన్న తొలుత రక్తశుద్ధిం జేసి శరీరధాతువులను మంచి స్థితియందు స్థిరపర్చి శరీరావయవసముదయమును (Cells) పునర్నిర్మాణ మొనర్చుటమూలమున సమస్తరోగనివారణం గల్పించి పునర్జన్మ మెత్తించ యటుల నారోగ్యమిచ్చునది యనదగునని శాస్త్ర మున చెప్పంబడినది. ఈ మహాఫలితములను చ్యవనమహర్షి చ్యవనప్రాశ సేవనమున నంది

యుంట నీవిధానవైద్యప్రభావమే. (చ్యవనప్రాశము చూడుఁడు.)

ఇంకను శ్రీ కాశీమహారాజు శస్త్రచికిత్స మూలమున నీఫల మందెననియు, ఋషులనేకులు యోగాభ్యాసమున నీఫలము నందిరనియుఁ జెప్పఁబడుట ఔషధసేవ లక్కరలేకనే కేవలోపచార పథ్యాదులచే నీ ఫలము లందిరని తోఁచెడిని

కల్పచికిత్స- బుద్ధికల్పచికిత్స యనియు, కేశకల్పచికిత్స యనియు, కాయకల్పచికిత్స యనియు త్రివిధము. బుద్ధికల్పములు మనస్సును బుద్ధిని దృఢపఱచి జ్ఞాపకశక్తిని విజృంభింపఁజేసి బలము గల్గించెడిని. కేశకల్పములు రోమకూపములను బలపఱచి, కేశము (వెండ్రుక) లకు నల్లని నిగనిగలాడు రంగును, కోమలమును స్థిరముగఁ గల్గించెడిని. కాయకల్పములు శరీరావయవసముదాయము నంతటను దృఢము గల్గించి యౌవన లక్షణములతో బలము చేకూర్చి శరీరకోమలమును గల్గించెడిని

కాయచికిత్స (మూఁడవది) ఎంగుటకు పూర్వము పంచకర్మలచే శరీరశోధన మొనర్చి బహిః పరిశుద్ధిని, అంతరపరిశుద్ధిని కల్గింపవలెనని చెప్పఁబడియున్నది. మఱియు నిట్టిది కుటిప్రవేశకల్పమనియు, వాతాతపికకల్పమనియు ద్వివిధము

కుటిప్రవేశికకల్పము మిగుల కష్టమైనది. దీని నాంగ్లవైద్యులు Sealed cell treatment అని వాడుచున్నారు. దీనికి భక్ష్యము శీతోదకము, దాహమునకుఁ దగదు కపిలధేనువు (నల్లఆవు) పాలు ఆహారము శరీరావయవము లేపనిఁ జేయకయు, బుద్ధియం దేయూహలు యోచనలు లేకయు, సంపూర్ణవిశ్రాంతి గల్గియుంట విధింపఁబడినది. శాస్త్రమునం దీకష్టతరమైన కుటిప్రవేశచికిత్సయే సంపూర్ణఫలప్రదమని చెప్పంబడినది

తరువాత దగు వాతాతపిక కల్పచికిత్స కొంత సుకరముగ నుండెడిని. ఇందు కదలమెదలకుండు నిర్బంధములు లేవు. విశ్రాంతి విధింపఁబడినను శ్రమకలుగకుండ నటు నిటు తిరుగాడవచ్చును. నిత్యకృత్యములం దీర్చికొనుచు, అల్పభోజన మొనర్చుచు, దీని కర్హకాలము నియమింపఁబడకున్నను, శీతకాల ముత్తమ మని కల్పచికిత్సానైపుణ్యులనుచున్నారు.

నల్లఆవునకుఁ గాని, అదిలభింపనిచో నల్లమేకకుఁగాని లోని కౌషధమిచ్చుచు దానిపాలు నలువదిదినములును, పిదప దాని కౌషధమిచ్చుట మాని దానిపాలనే ఇంక నలువదిదినములును, రోగి ఎనుబదిదినములు ఔషధముగ త్రాగుచుండ వలయును ఈకాలమునందు ఉప్పు, పులుసు, కారములు వర్జనీయములని పథ్యము విధింపఁబడినది. మిరియములకాఁగ నించుక వాడవచ్చునని కొందఱనియున్నారు. మూఁడువారములలో దీని గుణ మగునట. వేఱొక (కల్ప) విధానము పది దినములలో పనిచేయునది కలదట

కల్పచికిత్సలు మృత్యుంజయములనవి కావనియు జీవితకాలమునందే తిరుగ జన్మించినట్లొనర్చి నూతన యౌవనమును, నవకోమలదేహముల నొసంగి బలవంతులుగఁ జేయునవనియుఁ జెప్పంబడినది

ఇటీవల మదనమోహనమాలవ్యపండితులును హరదత్తశాస్త్రిపండితులును (కాంగ్రెసులోనొకరు జోగిన సుకేతసంస్థానపు రాజగురువు) పొందిరని చెప్పంబడిన కాయకల్పచికిత్సలు, కుటిప్రవేశిక కల్పచికిత్సలని తెలిసెడిని. (ఆయుర్వేదము చూడుఁడు)

కల్పములు (బ్రహ్మమానపు మాసము నందలి 30 దినములు) — బ్రహ్మమాన మాసమున గలముప్పది దినములను ముప్పది కల్పములనంబడును. ఇవి మనుష్యమానపు

మాసమునందుగల పాడ్యమి, ద్వితీయ, తృతీయ చతుర్థి మొదలగు తిథులం బోలినవి. (మత్స్య పురాణ ౨౨౮ అధ్యా).

౧. శ్వేతవరాహకల్పము, ౨. నీలలోహిత కల్పము, ౩. వామదేవకల్పము, ౪. రాథంతర కల్పము, ౫. రౌరవకల్పము, ౬. దేవకల్పము, ౭. బృహత్కల్పము, ౮. కందర్పకల్పము, ౯. సత్యకల్పము, ౧౦. ఈశానకల్పము, ౧౧. తమః కల్పము, ౧౨. సారస్వతకల్పము, ౧౩. ఉదాన కల్పము, ౧౪. గారుడకల్పము, ౧౫. కౌర్మ కల్పము, ౧౬. నారసింహకల్పము, ౧౭ సమాన కల్పము, ౧౮ ఆగ్నేయకల్పము, ౧౯. సోమ కల్పము, ౨౦ మానవకల్పము, ౨౧ తత్పురుష కల్పము, ౨౨ వైకుంఠకల్పము, ౨౩. లక్ష్మీ కల్పము, ౨౪ సావిత్రీకల్పము, ౨౫ ఘోర కల్పము, ౨౬. వరాహకల్పము, ౨౭. వైరాజ కల్పము, ౨౮ గౌరీకల్పము, ౨౯. మహేశ్వర కల్పము, ౩౦. పితృకల్పము.

ఇందు శ్వేతవరాహకల్పమును ప్రతిపత్తిథి యనియు, కౌర్మకల్పమును పౌర్ణమి యనియు, గౌరీకల్పమును మాసదేవీరాత్రిగను, మహేశ్వర కల్పమును మాసశివరాత్రిగను, పితృకల్పము నమావాస్యగను కూర్మ, మార్కండేయ, బ్రహ్మాండ పురాణములందు చెప్పబడినది. ఇంకను ఒక్కొక కల్పమునందు మనుష్యమాన సంవత్సరములు ౮౬౪౦౦౦౦౦౦౦ లును, ముప్పది కల్పములు గలిగిన ఒక బ్రహ్మమాన మాసమున ౨౫౯౨౦౦౦౦౦౦౦౦ సంవత్సర ములును ఉండెడిని దీనినే సర్వసాధారణముగం బాటించుచున్నారు.

ఇంకను భవిష్యపురాణ ప్రతిసర్గ (3) పర్వ మున చతుర్యుగఖండ కలియుగేతిహాస సముచ్చ యమునం దిరువదియైదవ అధ్యాయమున పదునెన్మిది కల్పములు చెప్పబడినవి అవి ౧. కూర్మకల్పము, ౨ మత్స్యకల్పము, ౩ శ్వేత వరాహకల్పము, ౪. నృసింహకల్పము, ౫. వామన కల్పము, ౬. స్కాంధకల్పము, ౭ రామకల్పము, ౮. భాగవతకల్పము, ౯. మార్కండేకల్పము, ౧౦. భావిష్యకల్పము, ౧౧ లింగకల్పము, ౧౨ బ్రహ్మాండకల్పము, ౧౩ అగ్నికల్పము, ౧౪. వాయుకల్పము, ౧౫ పద్మకల్పము, ౧౬. శివకల్పము, ౧౭ విష్ణుకల్పము, ౧౮. బ్రహ్మ కల్పము

ఇవి ఇట్లుండ వాయుపురాణ పూర్వార్ధ ౨౧, ౨౨, ౨౩ అధ్యాయములందు కల్పనిరూపణ మిటుల చెప్పబడినది. ౧. భవకల్పము, ౨ భువ కల్పము, ౩. తపఃకల్పము, ౪. భవ్యఃకల్పము, ౫. రంభఃకల్పము ౬ ఋతుకల్పము, ౭. క్రతు కల్పము, ౮. వహ్నికల్పము, ౯ హవ్యవాహన కల్పము, ౧౦ సావిత్రికల్పము, ౧౧ ఉసిక కల్పము, ౧౨. కుశికకల్పము, ౧౩. గంధర్వ కల్పము, ౧౪. ఋషభకల్పము, ౧౫ షడ్జ కల్పము, ౧౬. మార్జాలీయకల్పము, ౧౭. మధ్య మకల్పము, ౧౮. వైరాజకకల్పము, ౧౯. విషాద కల్పము, ౨౦. పంచమకల్పము, ౨౧. మేఘ వాహనకల్పము, ౨౨. చింతకకల్పము, ౨౩. ఆకూతికల్పము, ౨౪. విజ్ఞాతికల్పము, ౨౫ మనః కల్పము, ౨౬. భావకల్పము, ౨౭ బృహత్క ల్పము, (ఇవి ౨౧ అధ్యాయమునను), ౨౮. శ్వేత లోహితకల్పము, ౨౯. రక్తకల్పము (ఈ రెండు ౨౨ అధ్యాయమునను), ౩౦. పీతవాహన కల్పము, ౩౧. సితకల్పము, ౩౨ విశ్వరూప కల్పము (ఈ మూడు ౨౩ అధ్యాయమునను) చెప్పబడినవి.

కల్పవృక్షముం జుట్టుకున్న గచ్చపొద — గచ్చపొద ముండ్లపొద. చోర శక్యముకానిది. ఒక యోగ్యుడు దాతయు నగు

భాగ్యవంతునికడ నున్న సుష్టునింగూర్చి చెప్పు సామెత (ఆంధ్రలోకోక్తి).

కల్పవృక్షములు(పంచకల్పవృక్షములు) - ౧. మందార, ౨. పారిజాత, 3. సంతానవృక్షము, ౪. హరిచందనవృక్షము, ౫. కల్పవృక్షము. వీటికి పంచకల్పవృక్షములని పేరు.

కల్క్యతారహస్తము — హస్తాభినయము చూడుడు, భరతశాస్త్రము చూడుడు

కల్క్యవతారస్థలము — శంబలాపురి చూడుడు

కల్పిత స్వప్నములు – స్వప్నశాస్త్రము చూడుడు

కల్పాష గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుడు

కల్మాషపాదుఁడు — ఇక్ష్వాకు సంతతి సూర్యవంశపు క్షత్రియుఁడు. తండ్రి రఘు మహారాజు సోదరుఁడు శంఖణుఁడు ఇతనిపేరు మిత్రసహుఁడు

కల్మశాఖ క్షత్రియులు - ప్రమాణ క్షత్రియులు చూడుడు

కల్యాణపురము - చూ. మహారాష్ట్ర దేశములు చూడుడు.

కల్యాణ మొచ్చినా కక్కొచ్చినా ఆపలేరు — ఆంధ్రలోకోక్తి.

కల్యాణకలవణము — సుశ్రుతుని ఆయుర్వేద వైద్య గ్రంథమున వివరింపబడిన యొక ఔషధ విశేషము. ఇది స్వాతస్సిద్ధలవణము కాదు.

కల్లబొల్లి కబుర్లు - ఆంధ్రభాషా సాంప్రదాయిక పదము. అబద్ధములు, సుబద్ధములు కలసియుంట విశ్వసింపఁ దగనివియు, కేవల వినోదార్థ మగు ప్రసంగము లని హేళన వాడుక. కల్లయనిన అసత్యమని యర్థము బొల్లి యనఁ హేయమని యర్థము.

కలింగోత్కల దేశసీమ లందు రాజ్యపాలన వత్సరములఁ బరిగణించు విధానము — ఆంధ్రుల కేలుక యగునంతవఱకు నిపరిగణనవిధానము పర్లాకిమిడి, పెద్దకిమిడి, చిన్నకిమిడి మొదలగు జమీందారీ ప్రాంతములం దాచరణయందున్నది. ఇది క్రీ. వె. ౧౦౭౮ రాజ్యమున కరుదెంచిన అనంతవర్మ చోడగంగదేవ భూపతినాఁటిదండి యని కొందఱును, అంతకుపూర్వమునుండి యని కొందఱును వాడుకయందున్నదనుచున్నారు. గంగవంశపు రాజుల శాసనములందిది గానవచ్చుచుండును.

సంవత్సరసంఖ్యయందు ఆరవ సంవత్సరములును పరిగణింపక వదలివేసెదరు పదిసంఖ్య కాక తక్కిన సున్నతో నంతమగు సంవత్సరములను పరిగణింపక వదలివేసెదరు అనగా ఐదునకు తరువాత (ఆరంకెను వదలి) ఏడంకెను లెక్కించుటయు, పదినొకండునకుంబిదప (పదునారంకెనువదలి) పదునేడును, ఇట్లనే తక్కినవియు లెక్కించెదరని యెఱుంగునది. ఇది యేబదితొమ్మిదితో నాపి (అఱువదిని లెక్కింపక) తిరుగ రెండవ సారిగ మొదటినుండియు పైవిధముననే లెక్కించుచుందురు. ఒకభూపతి మరణించిన సంవత్సరముననే తర్వాతిభూపతి రాజ్యమునకు వచ్చుటచే నాసంవత్సరమును ఇర్వురిపాలనలందును కూడ పరిగణించెదరు. ఈవిధానమున లెక్కించు సంవత్సరములకు భాద్రపద శుద్ధ ద్వాదశినాఁడు క్రొత్త సంవత్సర మారంభమగుచుండును. ఇందొక విచిత్రము గమనింపఁదగినది కలదు. వారు భాద్రపద శుద్ధ పౌర్ణమి సంవత్సరాంతమని చెప్పుచు, పాటింపుచు ద్వాదశినాఁడు సంవత్సరారంభముగ లెక్కించుచుందురు. అనగా నేకాదశి సంవత్సరాంతముగను, ద్వాదశి సంవత్సరాది యనియు భావముకాని, సంవత్సరాదిని ఒకటవ

దినముగ భావించక పం(ద్రెం)డవదినముగ లెక్కించుట విచిత్రముగఁ దోచును.

కల్లిగ్రాఫీ (Calligraphy- Good hand writing)— కుదిరిన చక్కని దస్తూరీ వ్రాయగలనేర్పు లేక కళ. ఇంక కొందఱి మత మున అక్షరములపొంకము లేక కుదిరిక. చక్కని పదవిన్యాస (Style hand writing) విధానపు వ్రాతశక్తియుం గలసి Calligraphy అగునందురు. అందమగు వ్రాతయు, అలంకార యుతమగు వ్రాతయుం గల్లిగ్రాఫీ యని తేలుచున్నది.

కలెక్టివిజమ్ (Collectivism) — పంటభూములు మొదలగు ఫలవంత ప్రదేశము లన్నియు జాతీయసామ్యగతమై యుండవలయు నను సిద్ధాంతము.



కవచము - కవచము యుద్ధములందు శరీరరక్షణము నకై ధరించునది. ఇది ఇనుము, ఉక్కు, రాగి మొదలగు లోహముల రేకులతో జేయంబడి వేఱ్వేఱు భాగములుగ శరీర భాగముల నన్నిటిని లోహపు రేకులచే గప్పి శత్రువుల కత్తిపోటులకు, ఈటెపోటులకు వెఱవకుండునటుల శరీర రక్షణ మొనర్చునది. భరతదేశమున నాదినుండి వాడుకయందున్నదియె. కర్ణునకు కవచకుండలములు సూర్యుని వలనను, అర్జునునకు ఇంద్రునివలనను ఈయబడినటుల భారతమున చెప్పంబడియుంట భరతదేశపు తొల్లింటికాలపు శూరులకీ క్రొత్తగాదని తేలుచున్నది. కర్ణార్జునులు కలియుగమునకుఁ బూర్వమున ద్వాపర యుగాంతమున నుండిన వారని యెఱుంగునది. హిందువుల మంత్రములందు కవచమని యొకటి కలదు. అది ఆత్మరక్షణకైన ప్రయోగము. ఇంక నీభరతదేశపు కవచమును వీడి పాశ్చాత్య దేశముల కవచములగూర్చి విచారింతము గాక.

పాశ్చాత్యులు తమ యుద్ధనావలకుఁ గూడ కవచరక్షణ మొసంగు చుండిరి. వారియందు కవచమును ధరించిన వారిలో ముఖ్యులు గ్రీకులు రోమనులునై యున్నారు. ఈరెండు సామ్రాజ్యములు శిథిలములైనకతన లోహపు కవచములు తగ్గిపోయి ఈజిప్టు, అస్సీరియాల మాదిరి తోలు కవచముల వాడుక కొంతవఱకు తిరుగ తలనెత్తెనట. క్రీ. వె. ౧౮౦౦ ప్రాంతముల కవచములందు ముఖ్యభాగములు అనగా హృదయము, చేతులు, మోకాళ్లు ఇనుప రేకులు వేయంబడి తలపై ఉక్కుటోపి (Helmet) కుదర్పంబడియుండెను. నైట్సు (Knights) పూర్తియగు ఇనుప కవచములు ధరించువారుండిరని తెలియుచున్నది.

క్రీ. వె పదునారవ శతాబ్దమునుండి తుపాకులు, ఫిరంగులు మొదలగు ఆగ్నేయసంబంధ ఆయుధవ్యామోహ మధికమై వాటియుపయోగ మతిశయించి కవచములు పాతబడి మూలలకుం జేరినవి. పదునేడవ శతాబ్దమున ఇనుపటోపిలు (helmets) మాత్రము వాడుకయందుండెను.

ఇటీవలి ఐరోపాసంగ్రామమున ఇనుపటోపీల నందఱు నేదోవిధమునవాడుచునేయుండిరి. జర్మను సైనికులు హృదయకవచము నినుపరేకులతో ధరించియుండిరి. ఇంక వేఱ్వేఱు భాగముల నినుపరేకు రక్షణము లమరియుండెను. నావికా సైన్యమునకు సంపూర్ణ కవచరక్షణమే యవసర

మని తెలిసినది. అందు ముఖము ముఖ్యము. ఆంగ్లదేశమునందలి షెఫీల్డునగరవా(డవి నావికా సైన్యమునకు చేయుచున్నారు. పాశ్చాత్యకవచములు ఇన్ని మార్పులు జెందినవి.

పాశ్చాత్యసీమలం దీ కవచధారణము క్రీస్తు మునుపు పండ్రెండువందల సంవత్సరములకుం బూర్వము ట్రోయి(Troy) సైనికులు కవచధారణ మొనర్చినటుల సుప్రసిద్ధ పాశ్చాత్య కవి యగు హోమరు వ్రాతలందు కలదు. బైబిలునందు కవచధారణ ప్రశంసలు గానంబడుచున్నవి.

పాశ్చాత్యదేశపు కవచములు మూడు తెగలుగ నుండినవి ౧. Mail armour - తోలు అంగీపై అంటగుట్టబడిన చిన్న చిన్న ఇనుప రేకులుగలదిగ శరీరమంతయు ఇనుపరేకు మయముగఁ జేయునది ౨. Chain armour- చిన్న ఇనుపతీగె రింగులతో నల్లబడిన బట్టను తోలుఅంగీకి టక్కి శరీరమంతయు ఇనుపజల్లిక మయముగఁ జేయునది 3. Scale armour - కొన్ని జాతుల చేపల శరీరమందలి పొలుసుల వలెనే ఇనుపరేకుల చిన్న బిళ్లలను తోలు అంగీకంటగుట్టి శరీరమంతయు ఇనపపొలుసుబిళ్ల మయముగఁ జేయు కవచము. ఇందలి ఇనుప బిళ్లలు గుండ్రముగ పెద్ద చేపపొలుసు బిళ్లలా పోలియుండునవి.

ఇంక పాశ్చాత్యులు తలపై ధరించుటోపీలు (Helmets) ఉక్కుతో చేయబడినవి ధరించుటయు కవచము ధరించుటలోనిభాగమే యగును. ఐరోపా మహాసంగ్రామకాలమున నీ ఇనుప టోపీలు తిరుగ తలలెత్తి వాడుకలోనికి తప్పని వచ్చెనట. ఇవి తుపాకి గుండ్లనుండి తలను గాచెనట. వీని నందఱుసైన్యములు ధరించిరి.

ఇటులనే మోటారుబండ్లకు ఇనుపకవచములు కూర్చి వాటిని యుద్ధరంగప్రదేశములకు సరకులం జేర్చినపుడట చేర్చిరి. స్టీమరులకు ఉక్కురేకులందగిల్చి కవచరక్షణము గల్పించి యుద్ధపు ప్రదేశపు సముద్రములందు నడుపఁబడుచుండిన వని వినుచున్నాము. నీటి అడుగున మునిగి అటపనిచేయువారికి చేపలవలన బాధలేకుండ ధరించునదియగు ఒకవిధమగు కవచము కలదు. ఇటీవల రైలుబండ్లకుంగూడ ఉక్కురేకుల కవచములమర్చి యుద్ధభూములకు సైన్యములను సరకులను మందుగుండు సామానులను జేర్చుట వినియున్నాము.

ఇంక సృష్టియందు జన్మతః తాబేలు మొదలగు కొన్ని జంతువులకు కవచయుత శరీరమే కలదు.

కవచగ్రహ ఎత్తు — రెండుతులములు. ఆయుర్వేదమానము చూడుఁడు.

కవర్ లేక హామీ—(వాణిజ్యసంబంధ పరిభాషాపదము) cover. ఒకవర్తకుడు తనకు Stock exchange వ్యాపారమున నష్టము సంభవించునేని దానికిహామీగా నుంచునటుల చెల్లించిన (deposited money) సొమ్ము లేక అట్లుచెల్లించవలసిన వానిపక్షమున అన్యులుచేసిన ఇతర ఏర్పాటులు ఇవియన్నియు నావర్తకునికి నష్టములు వచ్చినయెడల దానికి హామీగా నిలచునవి యైయుండవలయును.

కవి-కవులు — కవి కవిత్వము లేక రచనయొనర్చువాడు గద్యరూపమున గాని పద్యరూపమునగాని గ్రంథముల రచించువాడు కవి. కవులునాల్గు విధములు ౧. కవి. గ్రంథమును రచించువాఁడు. ౨. గమకుఁడు. గ్రంథమును వేరొకభాషలోనికిఁ గాని వేఱొక విధముగగాని మార్చి యనువదించువాఁడు. తర్జుమా లేక భాషాంతరీకరణ మొనర్చువాడు. 3. వాది- గ్రంథమును సమర్థించుచు వాదించువాడు. వ్యాఖ్యాన మొనర్చు వాడు. ౪. వాచ్యుఁడు

గ్రంథాలయము

గ్రంథాలయ సంఖ్య . కవిరి.

గ్రంథవ్యాపకమునకుగాను చమువుట మొదలగు పనులచే వ్యాపింపఁజేయువాఁడు. వీరందఱు కవులనంబడుదురు.

కవిత్వము ౧ ఆశుకవిత్వ (ఎప్పటికప్పుడు ప్రసంగవశముగ రచించునది) మనియు, ౨. చిత్ర కవిత్వమనియు (శబ్దచిత్ర అర్థచిత్రములతో రస వంతముగఁ జెప్పుట). 3. బంధకవిత్వ మనియు, (నిర్ణీతనియమములతో పామువలె నాగబంధము, పద్మమువలె పద్మబంధము మొదలగునవి చెప్పుట) ४. శ్లేషకవిత్వమనియు (కథానుసారముగ నర్థ మిచ్చుచు వేఱ్వేఱర్థములకు గుదురుచుండునట్లు రచించుట), నాల్గువిధములు.

సప్తవిధకవులు — ౧. వివేకి- గణ, యతి, ప్రాస, శబ్దార్థ, గుణ, దోష, అలంకారముల నెఱింగిన రచయిత ౨. వాచకకవి- అనుప్రాసాదిబంధనియమములతో రచించువాఁడు. 3. శాబ్దికుఁడు- మృదుమధురశబ్దార్థముల రుచి స్ఫురించునటుల రచించువాఁడు. ४. అర్థకుఁడు- అర్థగాంభీర్యము, స్పష్టార్థము గల్గునటుల శబ్దముల నెన్నుకొని రచించువాఁడు. ౫. శిల్పకుఁడు- యమకప్రధానముగ శబ్దాలంకారములం గూర్చుచు రచించువాఁడు. ౬. భూషణార్థి- అలంకారలక్షణమే ప్రధానముగ నమర్చుచు రచించువాఁడు. ౭. మార్దవస్ఫుటకరుఁడు- లేతమాటలతో విరళార్థవంతములై దనరునటుల రసప్రధానముగ మృదుత్వసరళిని రచించువాఁడు.

గద్యపద్యాత్మకమగు కావ్యములను రచించు గ్రంథకర్తకుఁ గవియని ప్రతీతి కలదు. దానవ గురుండగు శుక్రనితండ్రికిం (భృగునిపుత్రుఁడు) గవి యని పేరు కలదు. మరియు ఋషియుని కుమారుఁడును కవియను పేరుగలవాఁడే. ఋషి యుఁడు పూరువంశ క్షత్రియుఁడు. మహావీర్యుని కుమారుఁడు. ఈతనికి ౧. పుష్కరారుణి, ౨. కవి, 3. త్రయ్యారుణి యని ముగ్గురు పుత్రులు. ఈముగ్గురునంతతివారు బ్రాహ్మణులైరని చెప్పంబడినది.

ఇంకను వైవస్వతమనువు కొడుకు (ఇక్ష్వాకు సోదరు) లలో నొకఁడు కవియను పేరుగలవాఁ డొకఁడు బాల్యమునందే మరణించెను.

కవిగోత్రము — ఆర్ష్టిషేణగణము చూడుఁడు.

కవి గోత్రము — నిధ్రువగణము చూడుఁడు

కవిభల్లటుఁడు — ఆంధ్రకవి. ఆంధ్ర సంస్కృతములందు గొప్ప పాండిత్యము కలవాఁడు. ఈతఁడు సంస్కృతనిఘంటువు, పదమంజరి, విక్రమార్కచరిత్రము, వేఱొక లక్షణ గ్రంథమును రచించెనని తెలియుచున్నది రావు బహదూర్ కందుకూరి వీరేశలింగం పంతులు వారీతనిని పూర్వకవులలో లెక్కించియున్నారు.

కవిరాక్షసుఁడు — ఆంధ్ర కవి. ద్రాక్షారామనివాసి నన్నయభట్టు, తిక్కన సోమయాజులకు నడిమికాలమువాఁడని రావు బహదూర్ కందుకూరి వీరేశలింగం పంతులు వారు నిర్ణయించియున్నారు ఈకవి రచించినవి కవిరాక్షసీయము, ఆదినారాయణ చరిత్రము నని చెప్పఁబడినది. రావుబహదూర్ కందుకూరి వీరేశలింగం పంతులువారీతనిని పూర్వకవులలో లెక్కించియున్నారు. ఈతఁడు కవియగుటచే కవిరాక్షసుఁడను పేరితనికిఁ గలిగినది. అమాత్యుఁడగు రాక్షసుఁడింకొకఁడు కలఁడు. ప్రతిభాశాలి. (అమాత్యరాక్షసుఁడు చూడుఁడు).

కవిరి (కవిరె లేక కాచు) — లా. Mimosa catechu, Acacia catechu. ఆంగ్ల Catechu. సం. ఖైరసార. పోకచెట్ల కాయలను కత్తిరించి వండి పోకచెక్కలుగ

జేయుతరి దిగిన వగరుపదార్థమును వడకట్టి శుభ్ర పఱచి గట్టిపదార్థముగఁ జేసిన కవిరి లేక కాచు అనఁబడును. ఇందుకొన్ని పరిమళ ద్రవ్యములం జేర్చుటయుఁగూడ కలదు. కవిరి తాంబూలము నందు చేర్తురు. ఉత్తర హిందుస్థానమున నున్నమునకిది కల్పఁబడి తమలపాకులకుఁ వ్రాయబడి బీడాలుగ నిర్మింపఁబడును. ఇది చలవ లేక సమ ధాతువు-గల్గించి బిగదీసెడు లక్షణముగలది. కర్ణ రోగములు, నేత్రరోగములు, మేహము, శ్లేష్మ ద్రోకముల నివారించును ఇంచుక విరేచన బద్ధము జేయును. ఆమవిరేచనములు, రక్త విరేచనములు, నీళ్ళవిరేచనములుంగట్టును. నెగ రోగోద్ధృతి నడచును. దంతపటుత్వము గల్గించి, ఇంచుక ధాతుపుష్టిగల్గించును. నాలుకపూత, నోటిలోనిపూత, పండ్లవెంట రక్తముపడుట నివారించును. అధికముగదినిన నరములబలహీనత గల్గించును దీనికి లవంగాలు, తమలపాకులు, అంబరు విరుగుడులు రాత్రులందు తాంబూలముఁ కవిరి ఉపయోగించరాదని చెప్పఁబడినది.

కవి షష్టము లేక గవిషట్కము

ఈఆర్గురు కవులెవ్వరో సరిగ తెలియదు. అప్పకవి తనఅప్పకవీయమున తృతీయవ్గ సరళమునకు రాచమల్లుహరి షష్టస్కంధమున ప్రయోగము కలదని వ్రాసియుండినట్లు చెప్పుటకన్న వేఱు పరికరములు గానరాకున్నవి. వీరురాచమల్లు వారను ఇంటిపేరో, లేక బిరుదునామమో గల అర్గురుకవులుగానోపు. ఇదినిశ్చయమని చెప్పవీలు గాదు.

కవిష్టావధానము — అవధానములు చూడుడు

కవుల పేర్లు తెలియని గ్రంథములు — ఆంధ్ర వాఙ్మయమున ఎవ్వారు రచించినది తెలియని, అనగా కవులపేర్లు తెలియని పద్యకావ్యములు కొన్ని యచ్చటచ్చట గాన నగుచున్నవి. ౧. ఆదినారాయణ చరిత్రము, ౨. చమత్కార రామాయణము, ౩. చారు దేష్ణ చరిత్రము, ౪. పంచబాణ విలాసము, ౫. ప్రద్యుమ్నోపాఖ్యానము, ౬. దేవీ విజయము, ౭. భేతాళ పంచవింశతి, ౮. మధుసేనము, ౯. విజయసేనము, ౧౦. శశిబిందు చరిత్రము, ౧౧. శూద్రకరాజ చరిత్రము, ౧౨. శివ ధర్మము. ఇంకనెన్నియో కలవు.

కశానేయ గోత్రము — ఉపమన్యు గణము చూడుడు.

కశ్యప గోత్రము — కాశ్యపగణము చూడుడు.

కశ్యప గోత్రము — శాండిలగణము చూడుడు

కశ్యప ప్రజాపతి నక్షత్రము లేక గోళము — దీనిని ప్రజాపతి నక్షత్ర మందురు. నక్షత్రములు భారతీయులు గుర్తించినవి చూడుడు.

కశ్యప ప్రజాపతి — ఇతఁడును ప్రజాపతిగ చెప్పఁబడినది. మరీచి (బ్రహ్మమానస పుత్రుఁడు) కి భార్యయగు కళయందు జనించిన వాఁడనియుం జెప్పఁబడినది. ఈతనివలన సృష్టి వృద్ధినందెను. గొప్పగొప్పవారగు సూర్యవంశ క్షత్రియప్రభుసంతతివారిలో నున్నారు.

భార్యలు- దక్షప్రజాపతి కుమార్తెలు పదముగ్గురు ఈతని భార్యలు.మరియు వైశ్వానరు పుత్రికలిద్దరును ఈతనిభార్యలే గాన, పదునేను గురని తెలియుచున్నది.

౧. దితి- దక్షపుత్రిక, ఈమె సంతానము దైత్యులు.

౨. అదితి.- ఆదిత్యులు- ౧. ధాత, ౨ మిత్రుఁడు, ౩. అర్యముఁడు, ౪. శుక్రుఁడు,

౫. వరుణుఁడు, ౬. అంశుమంతుఁడు, ౭. భగుఁడు, ౮. వివస్వంతుఁడు, ౯. పూషుఁడు, ౧౦. సవిత, ౧౧. త్వష్ట, ౧౨. విష్ణువను నామాంతరము గల ఇంద్రుఁడు. వీరు వైవస్వతమన్వంతరమున ఆదిత్యులుగను, చక్షుర్మన్వంతరమునతుషితులుగను ఉండువారు. తొలుదొల్త సృష్ట్యాదిని జయులు అని సృజింపఁబడియు సృష్టివిముఖులగుటచేత బ్రహ్మచే ప్రతిమన్వంతరమున తిరుగతిరుగ జన్మించుచుండునటుల శపింపఁబడినవారు.

౩. దనువు- దానవులు. ౪. అనాయువు లేక అనుగ- సిద్ధులు. ౫. ప్రాధ- గంధర్వులు. ౬. ముని- మానేయులు. ఇది గంధర్వశాఖ. ౭. సురస- యక్షులు, రాక్షసులు. ౮. ఇల- వృక్షలతాతృణజాతులు. ౯. క్రోధవశ- పిశితాశనములైన సింహవ్యాఘ్రాదులు. ౧౦. తామ్ర- అశ్వ, ఉష్ట్ర, గార్దభ, శ్యేన, గృధ్రాదులు. ౧౧. కపిల (ఈమెకు సురభియనియుం పేరు కలదు)- గోకులము. ౧౨. వినత- గరుడకులము అనూరుఁడు. ౧౩. కద్రువ- నాగ (సర్ప) కులము.

౧౪. కాల- (వైశ్వానరుఁడను రాక్షసుని కుమార్తె) ఈమె సంతానము కాలకేయులు. వీరును రాక్షసులే. సముద్రమున డాగియుండి దేవతలను బాధించుచుండ దేవతలచే ప్రార్థితుఁడై అగస్త్యుఁ డాసముద్రజలముల బానమొనర్చి వీరిం బయల్పడజేయ నర్జునునిచే నిహతులైరని చెప్పఁబడినది.

౧౫. పులోమ- ఈమెసంతతి పౌలోములను రాక్షసులు. వీరును అర్జునునిచే నిహతులైరని చెప్పఁబడినది. ఈపౌలోములలో నొకపులోముని కుమార్తె యగు శచీదేవి ఇంద్రుని భార్య.

ఇంకను పర్వతుఁడను దేవర్షియు, విభండకుఁడను బ్రహ్మర్షియు కశ్యపుని పుత్రులని చెప్పఁబడినది గాని భార్యపేరు తెలియదు.

ఇంకను పరశురామునిచే అశ్వమేధ యాగకాలమున భూమిని దక్షిణగాగొని (భూమికి కాశ్యపి యను పేరు దెచ్చి)న ఋషికిని కశ్యపుఁడని పేరుకలదు. వసుదేవుని పురోహితుఁడును కాశ్యపుఁడే. మరియు వేఱొక పౌరాణికునకు కాశ్యపనామము కలదు (కశ్యప మహర్షి చూడుఁడు).

కశ్యపమహర్షి—మరీచిమహర్షి పుత్రుఁడు తల్లిపేరు కళ. ఈమె కర్దమప్రజాపతి కుమార్తె. ఇతఁడు ప్రజాపతులలో నొకఁడు ఈతఁడు దక్షప్రజాపతి కుమార్తెలలో పదముగ్గురిని వివాహమాడి సంతానముంగనెను. (దక్షప్రజాపతి చూడుఁడు). ఇంకను కశ్యపమహర్షి వైశ్వానరుని కుమార్తెలిర్వురం బరిణయమై సంతానము గనెను ౧ కాలాదేవి. ఈమెయందు గల్గిన సంతానమునకు కాలకేయులని పేరు. ౨. పులోమాదేవి. ఈమెయందు కల్గిన సంతానమునకు పౌలోములని పేరు. ఇటుల కశ్యప మహర్షి భార్యలు పదునార్గురు. ఇంకను పర్వతుఁడను పేరుగల దేవర్షియును, విభాండకుఁడను పేరుగల బ్రహ్మర్షియుం గశ్యపుని పుత్రులని చెప్పఁబడినది. పరశురామునిచె అశ్వమేధ యాగకాలమున భూమిని దక్షిణగా గైకొని కాశ్యపియని పేరందజేసిన వేఱు కశ్యపుఁడొకఁడును, వసుదేవుని పురోహితుఁడొకఁడును, పౌరాణికుండగు వేఱొకఋషియు కశ్యపనామములు గలవారే. (కశ్యపప్రజాపతి చూడుఁడు).

కశ్యపమహర్షి ఆశ్రమము – కాశ్మీరములోని శ్రీనగరమునకు కొంచెముదూరమున హరముఖ పర్వతమున ఆశ్రమముండిన తావుం జూపుదురు. ఇటనే శారికాదేవి పీఠము (దేవస్థానము) కలదు. ఇత్తావుననుండియే కాశ్యప మహర్షి తొల్లింటి సతీసరస్సునందలి నీటిం బ్రవహింపఁజేయించి కాశ్మీరభూమిని బయలు

పఱచి నివాసయోగ్యవస్థకుం దెచ్చెనని చెప్పంబడినది

కశ్యపమహర్షి భార్యలు — కశ్యప ప్రజాపతి చూడుడు

కశ్యపి గోత్రము — వీతహవ్య లేక యాస్క-గణము చూడుడు

కషాయ మూలములు — దశకషాయమూలములు- ౧ నల్లఉప్పివేళ్లు, ౨. తెల్లఉప్పివేళ్లు, 3 కోలాకుపొన్న, ౪. ముయ్యాకుపొన్న, ౫ చిత్రమూలము, ౬. శీతాఫలము, ౭. వావిల, ౮. చేఁపాట్ల ౯. వసగోకి, ౧౦ నేల ఉసిరిక, పేటివేళ్లను దశకషాయమూలములందురు.

కష్టములు ౮(అష్టకష్టములు)- ౧. దాసత్వము (తానొకరివద్ద బానిసవలె నుండుట), ౨. దారిద్ర్యము (లేమి, ద్రవ్యహీనత), ౩. దారాహీనము (భార్యలేని జీవనము), ౪. స్వయంకృషి (ఇతరుల సహాయము దొరకకుంట తానే పనులు చేసుకొనుట), ౫. యాచన (ఇతరుల నర్థించుచు చులకనైయుంట), ౬. తనను యాచించినవారికి లేదని చెప్పుచుండుట, ౭. ఋణము (అప్పులలో బడియుండుట), ౮. మార్గగమనము (నడచుచు ప్రయాణము మొనర్చుట, కాలినడక).

కష్టమ్సు ఎగుమతి దిగుమతి సుంకము — (వాణిజ్యసంబంధపరిభాషా పదము). Customs- విదేశములనుండి వచ్చు సరకుపై విధింపబడు పన్నునకు Customs అనియు, Customs duty అనియు పేరులు. ఇవి స్వదేశమునందలి పనిపాటుల నభివృద్ధిపరుప విధించు పన్నుగా నుండెడిని. పంటలు చాలని కొన్ని దేశములం దితరదేశములనుండి దిగుమతియగు భోజనపదార్థములు మొదలగువాటిపై నీపన్ను లుండవు. తఱచుగ నితరదేశములనుండి దిగుమతియగు Luxuries పై దిగుమతిపన్నులు విధింపబడుట యాచారమై యున్నది. స్వదేశమున నవసరమగు సరకు లితరదేశముల కెగుమతి గాకుండ నిరోధముగ గూడ నెగుమతులపై బన్నులు విధింపబడుచుండును. విదేశమునుండి వచ్చు దిగుమతిసరకుల పూర్తిజాబితాలకును, ఎగుమతియగు సరకులజాబితాలకును, Customs Bill of Entry అని పేరు. దేశమున నుత్పత్తియగువస్తువు లితరదేశముల కెగుమతిచేయబడులేరి, ఒకవేళ యవి తిరుగ వచ్చునేని వాటిపై నప్పుడు వసూలుచేయబడినసుంకము తిరిగి వారికే వాపసు చేయబడునని కష్టమ్సు ఉద్యోగులిచ్చిన ఒప్పుదల పత్రములకు Customs Debenture Bonds అనియు, Customs Debentures అనియుం పేరులు. ఎగుమతి జేయు సరకుల వివరములను వివరించుచు కష్టమ్సు కచేరీయందు ఎగుమతిచేయువారిచ్చిన పత్రమునకు Customs Declaration అని పేరు మరియు దీనినే Customs Entry అనియు నందురు.

కష్టిథలీ — కుశస్థలి చూడుడు.

కసరత్తు (శరీరవ్యాయామము)— భరతదేశపు పూర్వకాలమున శరీరవ్యాయామ పద్ధతి దండెములుతీయుట మొదలగు పను లుండినవి. మహమ్మదీయ పరిపాలనకాలమున వారి మోస్తరు వ్యాయామమును "తాలింఖానా"లను, పీరుతావులను స్థాపించి అందు నేర్పుచుండిరి. బానాకత్తి గుర్కాలు త్రిప్పుట అందలిపద్ధతులందు గాన్పించుచునే యున్నది. ఇక్కాలమున పాశ్చాత్య పద్ధతిని పాఠశాలలందు విద్యార్థులకు శరీరవ్యాయామము నేర్పుచున్నారు. వీరిపద్ధతిని పరుగిడుట కూడ వ్యాయామమే. ఇంకను అనేకరకములు వ్యాయామములు కలవు.

కసివింద చెట్టు — లా. Cassia occidentalis, ఆంగ్ల. Negro coffee, సం.

కాసారి, కాసమర్ధ, దీపన. దీనిని కసివింద చెట్టని వాడుచుందురు. వైద్యోపయోగ మగు ఓషధి. కసివిందకాయలు లేతవి కూరగ జేయుదురు. అది కాస, శ్వాసలు, జ్వరములు, వాతములు హరించు నందురు. ఆకును కొందఱు కూర జేయుదురని తెలియుచున్నది.

కసివిందఆకు- వాతములు, విషము హరించు నని చెప్పబడినది. కండ్లకుం గట్టిన ఎఱుపులు మొదలగు నేత్రరోగములును, నూరి పైనవేసి కట్టిన గాయములు వ్రణములు మానుననియుఁ జెప్పఁబడినది. చర్మరోగములు మానును. ఆకు రసము మర్దనచేసిన పక్షవాతములనడంచి బలము గల్గించును.

వేరు- నూరి లోనికిచ్చిన ఉబ్బులు, కుక్షిలోని రోగములు, చర్మవ్యాధులు, దోషగుణము, సన్నిపాతము, మూత్రనిరోధము వీటి నడంచునని చెప్పఁబడినది. ఆకులు, వేరు, చెట్టుపెట్ట, చితుకగొట్టి ఎండించి చేసిన చూర్ణము తేనె మొదలగు వాటితో గల్పి వ్రణములు, పల్లికలు, పొక్కులు, తామర మొదలగు చర్మవ్యాధులపై పూసిన మానును. విత్తులచూర్ణము తేనెతో కల్పి లోని కిచ్చిన అతిమూత్రము తగ్గును.

కసివిందజాతిలోనే ఇంచుక భేదముతో కమ్మ కసివింద యని వేఱొకజాతి కలదు. దానియాకులు మంచివాసన గల్గియుండును. అది లోనికిచ్చిన కాకజేసి మలబద్ధము గల్గించును. వాతముల నడంచుశక్తిగలదిగ జెప్పుచుందురు. మరియు కొండకసివింద యని వేఱు జాతి కలదు. దానిని లాటిన్ భాషయందు Toddalia aculeata అనియు, సంస్కృతమున యాస, యవానకా, వికర్ణికా యని పేర్లను కొందఱు వాడుచున్నారు. దీనికి మనదేశమున తీటకసివింద, ములుకసివింద యను పేర్లు కలవు. డొంకవలెఁ బ్రాకు తీగె. దీని చెక్క, ఆకు, (ముఖ్యముగ) దీనివేరు కారముగ నుండి, కాక, ఇంచుక పైత్యము జేయును. దీపనకారి (Stimulant) యై పొట్టకు బలము గల్గించి, రోగసంబంధమైన నిస్త్రాణల నడంచు ననియు, జ్వరము, అందు ముఖ్యముగ మన్యపు జ్వరము, నీరసము, నీళ్ళవిరేచనములు, వాతపు నొప్పులు, వాతములు, సన్నిపాతములు నివారించునందురు.

కస్టమర్ — క్లయింటు చూడుఁడు

కస్టమ్సు ఉద్యోగశాఖ — ఇతర దేశములందు వసించువారు నీదేశ ప్రభుత్వమునకే పన్నును చెల్లించువారుగకారు. వారిదేశభక్తియు వారి స్వదేశముపైననే గురియుండుగాని ఈదేశముపై నుండదు. కాన నట్టివారొనర్చు వర్తక సందర్భమున వారి వర్తకదినుసు లీదేశముగుండా నడచుటకుగాని, వారిదేశమున కేతెంచుచో కూడ దీసుకొనివచ్చు సామానుల నూరక గొంపోవుటకు గాని, వారిదేశమున సివిల్‌రక్షణస్వాతంత్ర్యములం గల్గియుండుటకుగాని ఏహక్కును లేదు. కాన వారి సామానులపై కొంత సుంకము విధింపఁబడి తత్ఫలితముగ నీదేశప్రభుత్వమునుండి సివిల్ రక్షణ స్వాతంత్ర్యము (Civil rights of protection) ఒసంగబడుచుండును మధ్యకాలముల నీరక్షణము నరపాలుఁడొసంగునదిగాన, ఈసుంకమునకు నరపాలుని మామూలని (King's customary tax) పేరయ్యెను. కొంతకాల మీ ప్రత్యేకపు పన్ను ప్రభుని స్వాంతబొక్కసమునకు జేరుచుండెం గాని పిదప నన్నిపన్నులతోపాటు ప్రభుత్వవశమైనను పేరట్లేనిలుచియున్నది కాలానుగుణ్యముగ పేరునందు కొంత తగ్గింపు గల్గినను కస్టమ్సు (Customs) శాఖయని పేరు నేఁటికి నిలచి యున్నది.

కస్యపర్షి గోత్రము – (శిష్టకరణములు చూడుఁడు). వీరికిఁ బ్రథానర్షి కస్యపుఁడనియు, ప్రవరరూపము కాస్యప, ఆవత్సర, అసిత, యను

క్షాత్రేయులనియుం జెప్పంబడినది. శిష్టకరణము లలో ౧. కస్బావారు, ౨. కోటగండ్రేడువారు, 3. డబ్బీరువారు, ౪. త్యేడవారు, ౫. పద్మాపురంవారు, ౬. పురుషోత్తమువారు, ౭. రాజపురంవారు, ౮. లావేటివారు, అను ఇంటిపేర్లవారు క్షేత్రజులై యున్నారు

కస్తూరి - లా. Moschus moschiferus ఆంగ్ల. Musk సం. కస్తూరికా, మృగః, మృగజా, మృగనాభిః, మృగమదః, మృగాంకజః, మృగాంగజా, మృగాండజః, యోజనగంధా, యోజనగంధికా. కస్తూరి, కస్తూరి మృగమనంబడు ఒకజాతి లేడి కడుపులోనుండు తిత్తులందు లభించెడిని ఈ తిత్తులకుం గస్తూరివీణ లందురు. కస్తూరిలేడికి ఆంగ్లమున Musk deer అనియు, సంస్కృతమున కస్తూరిహరిణః, కస్తూరిపాలికా, కస్తూరిమృగః అనియుం బేర్లు. ఎక్కువ పరిమళమును, చాల ఘాటును గల సుగంధద్రవ్యము. ఇతరద్రవ్యముల పరిమళముకన్న కస్తూరి పరిమళము చాలకాలము నిలచియుండెడిని. కస్తూరి ఒక చిన్న రేణువు లక్షలకొలది అడుగుల పరిమాణముగల గాలిప్రదేశమును, దాని గురుత్వము పోగొట్టుకొనకయే పరిమళింపజేయును. అనగా కర్పూరమువలె కస్తూరి తన బరువు గోల్పోదని భావము. సుగంధద్రవ్యములలోను, ఔషధములలోను దీనిం గల్పి వాడుదురు. కస్తూరి మృగములు హిమవన్నగప్రదేశమునను, టిబెట్టు, అసాములోని కొన్నిభాగములందునను, గానవచ్చెడిని. కస్తూరికాకున్నను కస్తూరిం బోలిన పదార్థమొకటి కస్తూరి ఎద్దు, కస్తూరిబీవరు అనుమృగము, కస్తూరి ఎలుకలందు కూడ దొరకునని ఇటీవల కనిపెట్టంబడినది. కస్తూరి ఎద్దు తొల్లింటి కాలమున సైబీరియా దేశమునను, ఐరోపాఖండముకలి ఉత్తరసీమల నుండెంగాని ఇక్కాలమున గానరాక, ఉత్తరధ్రువసీమలందు (Arctic regions) అందు ముఖ్యముగ ఉత్తర అమెరికాకుం జేరిన ఉత్తరధ్రువ ప్రదేశములందు మాత్రము నిలచియున్నవందురు. తక్కిన కస్తూరిబీవరును, కస్తూరి ఎలుకయు చాల అరుదై క్షీణించిపోయినవందురు.

ఆయుర్వేద వైద్యులు కస్తూరిని ఎక్కువ విలువగల ఓషధిగ నెంతురు. వేడిచేసి సర్వాంగములను బలపర్చి దేహదార్ఢ్యమిచ్చి త్రిదోషములను, సర్వవాతశ్లేష్మరోగముల నిర్మూలించు మహౌషధియని చెప్పంబడినది. క్షీణించిన నాడిని బలపర్చును, శరీరపు నైసర్గికపు వేడిని వృద్ధినందించును. స్త్రీలకు కస్తూరి తగదని నిషేధింపఁబడినది. కస్తూరి నించుక తాంబూలమున గూడఁ వైచెదరు. కస్తూరితో సమానమగు గుణము గల్గించు పదార్థమును, పరిమళమునిచ్చు పదార్థమును వేఱొకటి లేదని సామెతగవల్కుదురు. కస్తూరి అధికమైన వేడి ఎక్కువచేయుచు దీనికిం గొబ్బరికాయలోనిజలము, పచ్చకర్పూరము, తవాక్షీరి, మంచిగంధము, శర్కరంగల్పిన ఆవునెయ్యి, ఉసిరికాయలరసము విరుగుడులని చెప్పంబడినది.

కస్తూరిబెండ చెట్టు — ఈచెట్టు పేరిట్లున్నను నిజమునకిది బెండయునుగాదు, కస్తూరి సంబంధమునుకాదు. లా. Abelmoschus moschatus అనియు, Hibiscus abelmoschus అనియుపేర్లు. ఆంగ్ల. Musk mallow. సం. లతాకస్తూరికా. దీని విత్తుల చూర్ణముగాని, చెట్టుయొక్క సమూలచూర్ణముగాని నీళ్లతోకల్పి లోనికిచ్చుటయు, పైకి పూయుటయు వలన జంతువిషములు హరించి గుండెలకు బలముగల్గించును. విత్తులందు సువాసన గలదు.

కస్తూరిరంగ కవి — ఆంధ్ర కవులలో ఆధునికులందు పేర్కొనఁబడినవాఁడు నియోగి బ్రాహ్మణుఁడు. తండ్రిపేరు వేంకటకృష్ణయామాత్యుఁడు. తల్లి కామాక్షమ్మ క్రీ. శ. ౧౭౯౦ ప్రాంతమున తంజావూరు సంస్థాన విద్వత్కవిగా నుండినవాఁడు. ఈతఁడు రచించినవి కృష్ణార్జున సంవాదమను పద్యకావ్యము, సాంబనిఘంటువు, రంగరాట్ఛందస్సు (లక్షణ చూడామణి) అను గ్రంథములు. శంకరవిజయము రచించిన యాంధ్ర కాళిదాసు ఈరంగకవి శిష్యుఁడట

కహల్గాన్ (కలహిగ్రామము)- అంగదేశము చూడుఁడు

కర్పూరము (Camphor)—ఇది యొక సుగంధద్రవ్యము దీని ననేకరూపముల వినియోగింతురు. కర్పూరహారములు, కర్పూరనీరాజనములు, కర్పూరతాంబూలములు, కర్పూరాసనములు మొదలగువానికిఁ గర్పూరము నుపకరించును పిల్లలకు గర్పూరము వేసితిమని చెప్పునది సుగంధద్రవ్యమగు కర్పూరముగాదు. కర్పూరమువలెఁ దెల్లగానుండు రససంబంధమగు నొక యౌషధము.

కర్పూర మొక చెట్టునుండి లభించును. కర్పూర వృక్షములు చీనా, జపాను దేశములందును, చీనా ప్రాంతముననుండు ఫార్మోజా ద్వీపమునందును, హిందూమహాసముద్రమునందలి సుమిత్రా, జావా, బోర్నియో ద్వీపములందును విశేషముగా గాననగును. కర్పూరపుఁజెట్టు ౧౦౦ అడుగుల యెత్తువఱకుఁ బెరుగు నొక వృక్షముగాని చిన్న మొక్కగాదు. దానికి బహుశాఖలుండును పట్టనున్నగా కొంచెమాకుపచ్చరంగుగలిగియుండును. ఆకులు పచ్చగా నిగనిగలాడుచు నల్లే యాకారమునఁ బొడవైన తొడిమలతో వృక్షమునంటియుండును. అవి నలిపి యాఘ్రాణించిన ఘాటు కప్పురపువాసనగొట్టును. పుష్పములు చిన్నవి; తెల్లగా నారుదళములు గలిగియుండును. ప్రత్యేకముగాఁ జేయునగత్యములేకుండఁ గర్పూరము వృక్షగర్భమందును, కణుపులయొద్దను, తొఱ్ఱలయందును పెల్లపెల్లలుగా దొరకును. సుమిత్రా, బోర్నియో దీవులయందు చెట్లు కొట్టి కర్పూరము దీయు వ్యాపారముగలవారు కలరు. ఒక్కొక్క పెద్దచెట్టునుండి యిరువది పౌనుల కర్పూరమువఱకు లభించును. చెట్టుకొట్టి మంచి గట్టికఱ్ఱను కలపగా నుపయోగించి మిగిలిన కొమ్మలు, రెమ్మలు మొదలగువానినుండి కర్పూరము తీయుదురు. కర్పూరము తీయువిధములు వేఱువేఱు స్థలములయందు వేఱువేఱు విధముల నున్నవి. ఫార్మోజావా రొకరీతిగను, చీనావా రొకరీతిగను కర్పూరము తయారుచేయుదురు జపానువారు కర్పూర మందఱికంటె సులువుగను సున్నితముగను తయారుచేయుదురు. పాశ్చాత్య దేశములనుండివచ్చు కర్పూరము సున్నముతోను, సున్నితమగు నినుపపొడితోడను శుద్ధిచేయుదురు

కర్పూరముయొక్క యుపయోగము లనేకములు. దీనివాసనతాఁకిన, గుడ్డలుకొట్టు పురుగులు దరికిరావు. కర్పూరపుఁగఱ్ఱ తేలికగను, తెల్లరంగుగలదిగను నుండును, కాని గట్టిది. దీనితో పెట్టెలు మొదలగునవి చేయఁబడును. సుగంధి దారువగుటచేఁ జెదలుగాని, పురుగులుగాని దాని పాడుచేయనేరవు. వైద్యులు లేపనముగాఁ జేసి కర్పూరము నొప్పులకు వాడుదురు. దీనిని "కాంఫర్ లినిమెంట్" టందురు. ఘనసారము లేక పచ్చకర్పూరము సజ్జాగింజలతో శుద్ధిచేయఁబడిన పరిశుభ్రమగు కర్పూరమేకాని వేఱుకాదు. కర్పూరపువాడుక హిందూదేశమునందు ప్రాచీనకాలమునుండియుఁ గలదు. కర్పూరములు చంద్రకళలంబోలి పదునారని వైద్యశాస్త్రమున చెప్పఁ

బడినది. కర్పూరమాదియగు కర్పూరపుచెట్ల రసమునుండి చేయబడునదియైనను, వేర్వేఱు వంటలకుఁ గాలాట వేర్వేరుగుణముల నిచ్చునదియై వేర్వేఱు పేరుల నందును. ఇందు ఘనసారమనంబడు పచ్చకర్పూరము చాల శ్రేష్ఠమైనది.

౧. ఘనసారకర్పూరము (దీనిని పచ్చకప్పురమనెదరు) ౨. భీమసేనము, ౩. ఈశావాసకర్పూరము, ౪. ఉదయభాస్కర కర్పూరము, ౫. కమ్మకర్పూరము, ౬. ఘుటికకర్పూరము, ౭. తుషారపాకకర్పూరము, ౮. తుషారకర్పూరము, ౯. హిమము, ౧౦. దగ్ధము, ౧౧. రసకర్పూరము. ౧౨ హారతి, ౧౩. శుద్ధకర్పూరము, ౧౪ హిక్కరికర్పూరము, ౧౫. పోతాశ్రయము, ౧౬. పోతాసము.

కహ్వాఁడు — యదువంశ క్షత్రియుఁడు తండ్రి ఉగ్రసేనుఁడు (మధురాపురాధీశుఁడు). జ్యేష్ఠ సోదరుఁడు కంసుఁడు

కహొార్రియా శాఖ క్షత్రియులు- ప్రమార శాఖ క్షత్రియులు చూడుఁడు.

కళలు — కళలు (౬). ౧. నివృత్తి, ౨. ప్రతిష్ఠాకళ. ౩. విద్యాకళ, ౪. శాంతికళ, ౫. శాంత్యతీతకళ, ౬. శాంత్యతీతోత్తర కళ శైవసిద్ధాంతమునఁ పరమేశ్వరుని భావనాశరీరమున పాదములు మొదలు మోకాళ్ల పర్యంతము నివృత్తికళ యుండును, అటనుండి నాభివఱకు ప్రతిష్ఠాకళ యుండును, అటనుండి కంఠమువఱకు విద్యాకళ యుండును, అటనుండి లలాటము వఱకు శాంతికళ యుండును, పిదప శాంత్యతీతకళ, శాంత్యతీతోత్తర కళలయుండును వ్యాపకము గల్గియుండునని సిద్ధాంత నైమిత్తిక కాండయందున షడధ్వశోధన ప్రకరణమునను, క్రియాసారమునందునను చెప్పఁబడినది. ఈ ఆరు కళలు కళాధ్వగా వివరింపఁబడినది.

అగ్నికళలు (౧౦)- ౧. ధూమ్రకళ, ౨. అర్చికళ, ౩. జ్వలినీకళ, ౪ జ్వాలినీకళ, ౫. విస్ఫులింగినీ, ౬. సుశ్రీకళ, ౭. స్వరూపకళ, ౮. కపిలాకళ, ౯. హవ్యవాహనకళ, ౧౦ కవ్యవాహనకళ.

బ్రహ్మకళలు (౧౦)- ౧. సృష్టికళ, ౨. బుద్ధికళ, ౩. స్మృతికళ, ౪. మేధా, ౫. కీర్తి, ౬. లక్ష్మీకళ, ౭. ధృతి, ౮. స్థితి, ౯. స్థిరా, ౧౦ సిద్ధికళ

విష్ణుకళలు (౧౯)- ౧. జరాకళ, ౨. పాలినీకళ, ౩. శాంతి, ౪. ఈశ్వరీకళ, ౫. రతీకళ, ౬. కామికాకళ, ౭ వరదాకళ, ౮. హ్లాదినీకళ, ౯. ప్రీతికళ, ౧౦ దీర్ఘాకళ.

రుద్రకళలు (౧౦)- ౧. తీక్ష్ణా, ౨ రౌద్రీ ౩. భయా, ౪ నిద్రాకళ, ౫. తంద్రీకళ, ౬ క్షుత్కళ, ౭. క్రోధిని, ౮. క్రియాకళ, ౯. ఉద్గారిణీకళ, ౧౦. మృత్యుకళ.

సూర్యకళలు (౧౨)- ౧. తపిని, ౨. తాపినీ, ౩. ధూమ్రా, ౪. మరీచీకళ, ౫. జ్వాలినికళ, ౬. రుచికళ, ౭. సుషుమ్నాకళ, ౮ భోగదాకళ, ౯. విశ్వకళ, ౧౦. బోధినీకళ, ౧౧. ధారుణీ, ౧౨ క్షమాకళ.

చంద్రకళలు (౧౬)— ౧. అమృతకళ, ౨. మానదకళ, ౩ పూషాకళ, ౪. తుష్టికళ, ౫. సృష్టికళ, ౬. రతీకళ, ౭. ధృతికళ, ౮. శశినీకళ, ౯. చంద్రికాకళ, ౧౦.శాంతికళ, ౧౧. జ్యోత్స్నకళ, ౧౨ శ్రీకళ, ౧౩ ప్రీతికళ, ౧౪. అంగదాకళ, ౧౫. పూర్ణాకళ, ౧౬. పూర్ణామృతకళ.

ఈశ్వరకళలు- ౧. నివృత్తికళ, ౨. ప్రతిష్ఠాకళ, ౩. విద్యాకళ, ౪. శాంతికళ, ౫. శాంత్యతీతకళ, ౬. శాంత్యతీతోత్తరకళ. ప్రకారాంతరమున ౧. ఈశ్వరకళ, ౨. ప్రీతికళ, ౩. శ్వేతకళ, ౪. అరుణాకళ, ౫. అసితాకళ, ౬. నాదకళ.

దీనినే సదాశివకళ యందురు. ౭. నివృత్తి కళ, ౮. ప్రతిష్ఠాకళ, ౯. విద్యాకళ, ౧౦. శాంతి కళ, ౧౧. రాధికాకళ, ౧౨. దీపికాకళ, ౧౩ రేచికాకళ, ౧౪. మోచికాకళ, ౧౫. పరా కళ, ౧౬. సూక్ష్మాకళ, ౧౭. సూక్ష్మామృత కళ, ౧౮. జ్ఞానామృతకళ, ౧౯. ఆప్యాయనీకళ, ౨౦. వ్యాపినీకళ, ౨౧. వ్యోమరూపాకళ, ౨౨ జీవాకళ, (ఇరువది రెండు).

విష్ణుకళలు ప్రకారాంతరమున- ౧. వైష్ణవీ కళ, ౨. జరాకళ, ౩ పాలినీకళ, ౪. శాంతి కళ, ౫. ఈశ్వరీకళ, ౬. రతీకళ, ౭. కామినీ కళ, ౮. వరదాకళ, ౯. లాదినీకళ, ౧౦. ప్రీతికళ, ౧౧. దీర్ఘాకళ, ౧౨. రుద్ర కళ, ౧౩. తీక్ష్ణకళ, ౧౪. రౌద్రకళ, ౧౫. భయాకళ, ౧౬. నిద్రాకళ, ౧౭. తంద్రీ కళ, ౧౮. క్షుత్కళ, ౧౯. క్రోధినీకళ, ౨౦. క్రియాకళ, ౨౧. ఉద్గారీకళ, ౨౨. మృత్యు కళ.

సదాశివకళలు పదునారని చెప్పఁబడినవి.

ఇంక నిఁక బ్రహ్మకళలు పదియును, విష్ణు కళలు పదియును, రుద్రకళలు పదియును, ఈశ్వర కళలు ఐదును, సదాశివకళలు పదునారును మొత్తము ఏబదియొక కళలును దేవాలయ ప్రతిష్ఠలందు యంత్రకలశములు, తీర్థకలశములు ప్రతిష్ఠించుటయందు ప్రతిష్ఠించుచున్నారు.

కళాప్రాణము — సంగీతశాస్త్రమున దశ ప్రాణములలో నొకటి. కళ (ప్రాణము). కళలు నాల్గు- ౧ లఘువు (ఒకకళ), ౨ గురువు (రెండు కళలు), ౩. ప్లుతము, (మూడుకళలు), ౪. కాక పాదము (నాల్గుకళలు). చచ్చత్పుట, చాచపుట, షట్పితాపుత్రిక, సంపద్వేష్ట, ఉద్ఘట్ట ఇవి కళ లనంబడును. (దశ ప్రాణములుచూడుడు).

కళింగకోమటులు — వీరు వైశ్య జాతికిం జెందిన తెగలలోనివారు. వీరిం గూర్చి ద్వివిధములగు కథనములు గలవు. కొందఱి యభి ప్రాయమున వీరు కాళింగులవలెనే విశ్వామిత్ర సృష్టివంటివారు. మఱికొందఱి మతమున వీరు తొల్లింటి వైశ్యశ్రేష్ఠుల సంతతివారగు వైశ్యులే యనియు, కన్యకాపరమేశ్వరితో నగ్నిగుండంబు నం బడక తప్పించుకొని వచ్చియు, కళింగదేశమున నివాసము కుదురుకతన కళింగకోమటు లనంబడి రని కొందఱును తలంచుచున్నారు. వీరిగోత్రములు ఈమధ్యకాలమున వాడుకొనుచుండిన తెలుగు గోత్రములం బోలియుండును. అవి సంస్కృత గోత్రముల వికారరూపములే యని యందురు. ఇంటిపేరులును ఇతరాంధ్రులకువలెనే వీరికిం గలవు. శుభకార్యముల తగవులందు భోజనభాజ నాదిమర్యాదలయందు వీరిలో వైశ్యరాజు అను ఇంటిపేరు గలవారికి రాజమర్యాదలును, స్వగ్రామమున కా గ్రామముననే పుట్టుబడి గలవారు మంత్రిమర్యాదలను పొందుచుండుటయు ఆచారములో నున్నది. తొల్లింట నీమంత్రిమర్యాదలం గొంట పొట్నూరువారికే చెందినవి. వీరిలో వివాహ జరుపుకొనుచుండుట యాచారమై సనాతన ముగ నున్నది. కళింగకోమటులు కన్యకాపర మేశ్వరినుండియే కల్గినవారని వీరనుచున్నారు.

వీరియందొక వింతపద్ధతికలదు. ఉత్తరభాగము లందు నుండూరు, సుండా ప్రాంతవాసులగు కళింగకోమటులకును, దక్షిణసీమల వసించు కళింగ కోమటులకును కులగోత్రములేగాక, ఇంటిపేరులు గూడ నొకటిగనే యున్నను, ఏ యనుబంధమును పాటింపక అన్యకులజులవలె మెలంగుచుందురు. వీరాంధ్రులేయైనను ఉత్కలసీమల వసించువా రుత్కలులవలెను, ఆంధ్రసీమల వసించువా రాంధ్రులవలెను ఆచార వ్యవహారాదులం గల్గియుందురు. వీరియందు దంతశాఖలు ఏర్పడియున్నటుల గానరాదు. వీరిలో నిప్పుడు పెక్కండ్రు మత్స్య

మాంసములను భుజింపక, సదాచారముగవర్తించు చున్నారు వీరియం దుపనయనము వివాహము నాదే ముఖ్యవిధులు. జరపు ఆచారము కల దొంకా స్త్రీలకు పునర్వివాహములు వీరి యందు లేవు

వర్తకము జీవనవృత్తిగాఁ గలవారు ధనహీను లైన బీదజాతివారు కారని వాడుకగలదు. బరంపుర ప్రాంతములందు కొందఱుకృషి తక్కినవారందఱు వ్యాపారులు. వీరు గంజాము మండలమునందు ఎక్కువగ వ్యాపించియున్నారు విశాఖపట్టణ మండలము విశాఖపట్టణమునకు [illegible] చుండు సముద్రతీరములందున్న లోభాగము లందు చక్కఁగఁ గలరు. వీరియందు దైవికమతాభి మానములధికమనియు, వారిలో నొక బీదవాఁడు తిండికి లేనివాఁడైనచో వానికి సహాయమొసర్చి కుంటి [illegible] దోషముగ నెంచు దనియు చెప్పుదురు. నిజముగ వీరిలో నట్టివాడే లేడు. తమలోన్నవారు బుద్ధిశాలులు మితవ్యయ మొనర్చువారు. క్రొత్తతావులు దర్చిగాలము నకు సాధించుకొనిపోయి త్వరగా ధనము నేర్పు కలవారని అప్పుడ [illegible] వీరిలో వైష్ణవులకు [illegible] వారును, వైష్ణవులకు శ్రీభాష్యం వారును గురువులై యున్నారు. (లాభాలవారు చూడుడు)

కళింగకోమటులు ఆర్యవైశ్యులకు శ్రీ వేంగి [illegible] తెలుపునవిన్నానము లెక్కయు గాకపవచ్చుటచేత [illegible] వీరియందు వారందరికి చెప్పుకొనఁబడుచున్న కథ యొకటిగలదు. అదియు విమర్శకులకు నిరాధారమైనదని తోచినను దాని నీక్రింద [illegible] చున్నాము. ఆదికాలమున [illegible] నుండి పూర్వము రాజు (శ్రీజగన్నాథము) దక్షిణాదియాత్రల కరుగుచో మార్గమధ్య మున వైశ్యుల ప్రధాననగరమగు పెన్గొండ పురమునవిడిచి తానింటినుండి గైకొనిన ద్రవ్యము యాత్రలందు వ్యయమగుచుండుటయుం గాంచి వైశ్యులను బకలీయఁ గోరెనట. వారును వల్లెయని ధనముం గైకొనియెనట ఆ ఋణ దాతలును అక్కాలమున దక్షిణయాత్రల కరుగ సమకట్టియుండుట భూపాలునిపరివార రక్షణమున తామును బయలుదేరి యాత్రలకరిగిరట. దారి యందు భూపాలునితో మైత్రియధికమై యన్యోన్యముకలసి విందులారగించుచు యాత్రలు ముగించుకొని తిరుగ పెన్గొండ చేరువఱకచటి వైశ్యవరులు మత్స్యభుక్కులగు ఉత్కల బ్రాహ్మణ పాకము భుజించిన కారణమున పునరాగతులను తమతోఁ గల్పుకొనకొల్లక వారి నాభూపాలునిరాజ్యమునకరిగివాణిజ్యమొనర్చుచు సుఖంబున మనుచుండిరట. ఆభూపతియు స్నేహాతి శయంబున వారల నాదరించుచు వారిదనరాజ్య మునకు ఋణమొసంగి ఋణములందీర్చి బహూకరించుచు తన రాజ్యభాగముల వారిని వర్తకులుగ స్థిరపరచి తగురీతి గౌరవించుచుండె నట. నాఁటనుండి తాము స్వదేశమునుండి కళింగ మున [illegible] నివసులై కళింగకోమటులనంబరగు చున్నారను నీకథనము వారియందనుశ్రుతముగ నిలచియున్నది.

కళింగదేశము — ఉత్కలమునకు [illegible] దేశము కొంతకాల ముత్కలదేశ భాగములోఁ గల్పి పాలింపఁబడినది. సముద్ర ప్రాంతభూమి ఒకప్పుడు మహానది మొదలు గోదావరినదివఱకు వ్యాపించియు, వేరొకప్పుడు ఉత్కలభాగమున వైతరిణీవఱకు వ్యాపించియు, ఒకప్పుడు దుత్కలదేశభాగముం గోల్పోయియు, మరియొకప్పుడు మగధరాజ్యమునకు లోనై అశోకచక్రవర్తి మరణానంతరమున స్వతంత్ర రాజ్యముగ నుండియు కనిష్కుని కాలమువఱకు

నిలచినదేశము కళింగ యని చెప్పఁబడినది. బలి చక్రవర్తి మూఁడవ సుతుఁడగు కళింగభూపతి పాలనమున వానిపేరందిన దేశమని బలమగు ప్రతీతికలదు. కూర్మి తామ్రశాసనమున మక్కో (మధ్య) కాళింగము, గంగారిదేశకాళింగము, కాళింగము నని కళింగము త్రికళింగములని చెప్పఁబడినది. దీనిని పరిశోధకులు కాళింగమన నాంధ్ర దేశ కాళింగమనియు, మధ్యకాళింగము ఉత్కళ కాళింగమనియు, గంగారిదేశకాళింగ మనఁగ గాంగా నదివఱకు అనగా రాఢాదేశముదనుక వ్యాపించిన మధ్యకాళింగమునకు పైనున్న భాగమనియు పోల్చిరి. మహాభారతకాలమున ఉత్తరపు ఎల్ల వైతరణి యని తోఁచెడిని. రఘువంశమున మహా కవి కాళిదాసు కళింగోత్కళములు వేఱని వివరించెను. కళింగదేశమేలిన ఇంద్రవర్మయొక్క పర్లాకిమిడి శాసనము వలన కళింగపట్టణము రాజధానిగ నుండినట్లు తేలుచున్నది. ఇది యిప్పుడునా పేరున నెఱగుచు వంశధారానది సముద్రగామి యగు తావుననున్నది. ఆనవాళ్ళేమియుఁ గానరాకున్నవి. పెక్కుగ్రంథ పరిశోధకులు వేఱ్వేఱుకాలముల వేఱ్వేఱుతావులు రాజధానులైయుండ నాయా కాలముల నన్నియు కళింగపట్టణము లేక కళింగ నగరమను పేరంబరగుచుండెననియు అట్లే మణిపురము (ఇది చిలుకసరస్సున పల్లెయైయున్నదట) రాజపురము (బహుశః రాజమహేంద్రవరము), పిష్టపురము, జయంతపురము, సింహపురము, ముఖలింగము (ఇది క్షేత్రముగ పాములమ్మనిస్సై యున్నది. పెక్కు శాసనములు కలవుగాని తెలియకున్నవి. వంశధారానదీతీరము. ఇటనున్న సోమేశ్వరము దేవస్థానము మంచిపనితనము గలది), నగరికటకమును అట్లేయుండినవని తలంచుచున్నారు.

కళింగరామ్రము చెట్టు — ఇది వైద్యోపయోగమగు ఓషధి. దీని వేరునకే కళింగ రాష్ట్రమని వాడుచున్నారు. ఇంచుక కారము, వెగటు రుచులంగల్గి విరేచనము చేయును జ్వరములు, దగ్గులు, వాతము, శ్లేష్మము వీటిపై చక్కగ పనిజేయును. దీనిని చూర్ణమొనర్చియు, గంధమతీసియు వాడుదురు.

కళింగుఁడు — అత్రిసంతతి చంద్ర వంశక్షత్రియుఁడు. తండ్రి బలి. ఈతనినుండి ఈతఁడేలిన దేశమునకు కళింగదేశమని పేరయ్యెను. మఱియు నితనిసంతతి నృపాలవంశమునకు మూలపురుషుఁడయ్యెను. కళింగుని సోదరులు అంగుఁడు, వంగుఁడు, పుండ్రుఁడు, సుహ్ముఁడు లేక సుబ్రహ్మఁడు (కళింగదేశము చూడుఁడు)

కళులె వీరరాజు — ఈతఁడు క్రీ. శ. ౧౬౮౭ సం॥ ప్రాంతమువాఁడు. మహాసూర రాజాధిరాజగు దేవరాజునకు, చిక్కదేవరాజునకును సేనాధిపతి (దళవాయి) గానుండి, పిదప మధురాపురమున నుండినవాఁడట. ఈతఁడు రచించినవి భారతవచనకావ్యమును, ఎక్కదేవకల యనంబడిన పద్యకావ్యమునైయున్నవి. వచన భారతము కవిత్రయ మార్గమున నడచినదిగాక వ్యాసభారతమునకు ఆంధ్రానువాదముగ నున్నది. ఇతనిది గంభీరమై మనోహరమగు వచనము. మఱియు నీతనిది వీరభూపాలీయమను ఛందో గ్రంథముకలదు. అది మూలగ్రంథమనియు, దాని నుండియె అప్పకవి తన యప్పకవీయము రచించెననియు కొందఱు తలంతురు. ఇది ఎంతవఱకు నిజమో పరిశీలింపవలసియున్నది. ఈతని సుతుండును పెక్కు వచనగ్రంథముల రచించెనట.

కక్షదేశము — కచ్ఛదేశము చూడుఁడు.

కక్షల గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

క్రంకుకారి గోత్రము — పరాశర గణము చూడుడు.

క్రకచ సన్నిపాతము — సన్నిపాత దోషములు చూడుడు.

క్రకుచంద్రుడు — క్షేమవతీపురము చూడుడు.

క్రకుం చేహుండు (క్రకుం చేంద్రుడు) — క్షేమవతీనగరము చూడుడు.

క్రతు గోత్రము — అగస్తిఉపగణము చూడుడు.

క్రతునక్షత్రము లేక గోళము — నక్షత్రములు భారతీయులు గుర్తించినవి చూడుడు.

క్రతువుసంతతి — క్రతువు బ్రహ్మమానస పుత్రుడు నవబ్రహ్మలలో నొకడు. ఈతని సంతానము వాలఖిల్య మహర్షులనబడుదురు, అరువదివేలమందిగురు అంగుష్ఠమాత్ర దేహులు తపస్సంపన్నులు వీరు సూర్యుని పరివేష్టించి యుందురని చెప్పబడినది. ఇతను బ్రహ్మ రోమకూపములనుండి జనించినవారనియు నొకచో గాంగయ్యేడిని పేర్లు తెలియవు.

క్రథకగోత్రము — కథకగోత్రము చూడుడు.

క్రథక గోత్రము — కౌశికగణము చూడుడు.

క్రథువు — అత్రి, చంద్ర, యాదవ క్షత్రియుడు. తండ్రి విదర్భుడు. సోదరులు కుశుడు, సోమపాదుడు. పుత్రుడు కుంతి. పౌత్రులు ధృష్టముడు, దాశార్హుడు.

క్రమవిపర్యాసన్యాయము - క్రమము తప్పించి చేయుట, ముందది వెనుక, వెనుకది ముందు చెప్పుట, ఇట్టి క్రమము లేని విధానములకు నీ న్యాయము వాడుచుందురు.

క్రమశిష్టకుల గోత్రము — ఆర్య వైశ్యుల (౧౦౨) గోత్రములలో నొకటి. వైశ్య గోత్రములు చూడుడు.

క్రమశిష్టకుల గోత్రము ఏకార్షేయ గోత్రము (౪౯) దీనిని క్రమశ్రేష్ఠకుల యనియు నందురు. తొల్లింటి సంస్కృతగోత్రము శరభంగస, శరభంగ గణము, ఆపస్తంబ సూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథ మాద్యప్రవరఖండ, సమానగోత్రము కాశ్యపస, జమదగ్నిగురు దేవత, భార్య రామాంబ, శ్రీశైలము, జాహ్నవి తటము, తపస్థానములు, పావన సరస్సుతటాకము, జపము దశకోటి, దీపములు ౯౧ క్షేత్రసంఖ్య ౩౨, స్వర్ణ దానము, నీలగోరము, కందమూలము వర్జనీయములు.

క్రమసరస్సు (కోస్సలనాగము)- మత్స్యావతార స్థలము. కాశ్మీర దేశము చూడుడు.

క్రస గోత్రము — హిమోదక ఉప గణము చూడుడు

క్రస్టీసియా (Crustecea) - వెన్నుపై పెంకు చిప్పలున్న పీతలు మొదలగు వానిం గూర్చిన కల ఎంటమోలొజీ చూడుడు.

క్రప్పుకర్మాగారము-(Krup factory) జర్మనీదేశమున వెస్టుఫేలియా రాష్ట్రమున ఎస్సెన్ పట్టణముకడ నియంత్రశాల (కర్మాగారము) కలదు యుద్ధపరికరములను, ఆయుధములను, ఫిరంగులు మొదలగువానిని మందుగుండు సామానులను చేయు కర్మాగారములందు ప్రపంచమునం దిది పెద్దకర్మాగారమని చెప్పబడినది. పీటరు ఫెడరిక్ క్రుప్పును అను వానివలన స్థాపింపబడినది. ఆయన సుతుడు అతుకులు లేని రైలుబండి చక్రములం జేయుట కనిపెట్టి దానివలన

చాల ధన మార్జించి ఆధనమంతయు నీ కర్మాగారమును వృద్ధిచేయుటయందే వినియోగించి ఫిరంగులం జేయుట వృద్ధిపఱచెనట. ఇందు నలువది వేల్వేఱు పనులం జేయు కర్మాగారములు కలవట. దీనియావరణములోననే వేల్వేఱు తావులకు సరకులనందిచ్చు ఇనుపదారులు ముప్పదిమైళ్ల పొడవున కలవని చెప్పఁబడినది. కర్మాగారమునకు వెలుపల సరకుల నితర తావులకుం జేర్చు ఇనుపదారి నలువదిమైళ్ల పొడవున కలదందురు. ఈకర్మాగారమంతయు పనిచేయుచుండుతఱి నలుబదివేల పనివాండ్రును, నాల్గువేల యుద్యోగులును పనిచేయుదురట. ఈకర్మాగారమునకు కొన్ని బొగ్గుగనులు గలవు, అందు పదివేల మంది పనివాండ్రు పనిచేయుచుందురట. కీలు నగరమున వీకి నౌకానిర్మాణమునకై కర్మాగారములు కలవనియు, అందు పెక్కండ్రు పనిజేయుచుందురనియు వినుము.

క్లబ్బు (Club) — రాజకీయ కార్యములకుంగాని, స్నేహ కార్యములకుంగాని, సాంఘిక కార్యములకుంగాని, ఇట్టికార్యములకు వేటికైనను కూటములకు, కార్యనిర్వాహకమునకు ఆయా సంఘములవారు కూడుచుండుట కేర్పఱచుకున్న తావును క్లబ్బు అనెదరు. తఱుచుగ నీభారత దేశమున పెద్ద స్థలములయందు సోషల్‌క్లబ్బుల (Social clubs) గాననగుచుండును. టౌన్ హాలు క్లబ్బు చూడుఁడు.

క్లయింటు, కస్టమరు (Client and Customer). పైకి రెంటికిని అర్థమొక్కటి గనె స్ఫురించు చుండునుగాని నిజమున ఉపయోగమునం దర్థభేదము కలదు.

ఐరోపాయందు రోమనుల ఆధిక్యత కాలమున రాజానుగ్రహ పాత్రతం బడసిన వారికి నైట్సు (Knights) అనియును, ఆనోబులు నాశ్రయించి యుద్ధమున గాని, పరిపాలనమున గాని, సేవ యొనర్ప సంసిద్ధుఁడై వేచియున్నవానికి క్లయింటు (Client) అనియును వాడుక యుండెను.

ఇప్పుడు విద్యాధికులై నేర్పరులైన న్యాయవాదులు, వైద్యులు, మొదలగు వృత్తుల జీవనము గలవారికి సొమ్మిచ్చి వారి శక్తి సామర్థ్యముల నమ్మి తమ యవసరములను వారిమూలమున చక్కబఱచుకొను చుండువారు, ఆ వృత్తిజీవనములు గల వారికి క్లయింట్లు (Clients) అనబడుదురు.

ఇంక, ఉభయులు సమాన యోచనలతో ద్రవ్యార్జనమే పనిగాగల్గి అన్యోన్య సమాన భావములతో నొకరియొద్ద నొకరు కొనుట, ఒకరి కొకరమ్ముట మొదలగు వ్యాపారములం జేయు వర్తకులు ఒకరి కొకరు కస్టమరులగుదురు (Customers). ఇంక న్యాయవాది వృత్తి, వైద్యవృత్తి మొదలగు నాటి నవలంబించియుండు వారి కడ కరిగి తమ కార్యములను వారి పరిముఖమున చక్కబఱచుకొనుచు వారికి ప్రతిఫల ద్రవ్య మొసంగు వారిక్కాలమున క్లయింట్లన బడుచున్నారు.

కాంకాయన గోత్రము – జమదగ్నివత్స ఉపగణము చూడుడు.

కాంకొలొజీ (Conchology) — జంతువుల చిప్పలు (Shells- ముత్యపుచిప్ప, నత్తగుల్ల, గవ్వ, శంఖము మొదలగునవి) ఆ జంతువులంగూర్చిన శాస్త్రము వాటిం గూర్చిన కళ. ఇవి సర్వసాధారణముగ 1. Univalves, 2. Bi-valves, 3 Multivalves అని మూడు తెగలుగలవు.

కాంక్రీటు, రీఇన్ఫోర్స్డు కాంక్రీటు (Concrete and reinforced concrete)- నైసర్గికముగ రాయి గట్టిపదార్థముగ మానవుల యుపయోగార్థముగ నిర్మింపబడినది. రాళ్లు పెక్కు తెగలుగలవు. ఇండ్లకు పునాదులువేయుట మొదలు ఆభరణములలోని రత్నములవఱకును రాళ్ళు వివిధరూపముల నుపయోగించుచున్నవి మానవబుద్ధి బలము నైసర్గికముగ సృష్టిచేసినంగడిన వస్తువులతో తృప్తిజెందక విశేషోపయోగమగు కృతకపదార్థములను దొరకగ చేసి యుపయోగించుకొన జూచుచుండును అట్లు కాంక్రీటును రీఇన్ఫోర్స్డు కాంక్రీటును కనిపెట్టంబడిన కృతకములు రెండును రాతికి ప్రతులే (Imitation Stones). రాతిని మనకు వలయు రూపమున సిద్ధపఱచుట మిగుల శ్రమకరము శ్రమకరమున వ్యయమెక్కువ గాన, రాతిగుండయు, సున్నమును పోర్ట్ సిమెంటును పాలుగూర్చి పునాదులయందుబోసి దట్టించిన నది రాయివలెనె బరువునాపగలదు. కాన రాతికి ప్రతియగుదానిని రాతికన్న నగ్గువగ నిర్మించుకొనుచున్నారము. కాని దీనికి రాపిడిబలము నెదుర్చుచు నిలువగల శక్తిలేదు అనగా రాతిని నేలపఱచి చప్టాగా నొనర్చి దానిపై ఎంతనడచియు, కూర్చునియు, సామానులనునిచియు, లాగియు, నీడ్చియు ఎంత వాడినను చెడక నిలచియుండునట్లు కాంక్రీటు నిలువజాలదు. కాన నాపనుల కుపయోగింప కుండెడిని. కాంక్రీటును రీఇన్ఫోర్సు చేసినయెడల పైవిధమగు రాపిడులకాగి నిలచును గాన, చప్టాలకు Reinforced concrete నుపయోగింతురు. ఇది కొంచెము వ్యయమెక్కువగల్గించును.

కాంగ్రెసు సభ — సర్వసాధారణముగ ప్రజాప్రతినిధిసభకు పేరు. ఇండియా దేశమున నట్లేయున్నది. అమెరికా సంయుక్తరాష్ట్రములం దీపేరుగల సభ అచటి ప్రభుత్వముచే నంగీకరింపంబడియుండుట గాననగును ఇది సెనెటు సభ యనియు, హౌస్ ఆఫ్ రిప్రజంటెటివ్సు అనియు ద్వివిధముగ నేర్పడి రెంటికిని కాంగ్రెస్ పేరు వర్తించెను. యిరోపాదేశములలో కొన్నిటియందీ పేరు కలదు. భరతదేశపు జాతీయ మహాజన సభాధ్యక్షులు చూడుడు.

కాంగోనది– పశ్చిమఆఫ్రికా చూడుడు.

కాంగోఫ్రీస్టేటు (బెల్జియన్ కాంగో)- ఇది చాల పెద్దదేశము. కాంగోనది బేసిను కల్పుకొని తంగనాయిక సరస్సువఱకు వ్యాపించియున్నది. ఆఫ్రికా ఖండమున పశ్చిమ భాగమున లోయరు గినియాదేశమున కలదు. ఇది తొలుత బెల్జియమ్ భూపాలునకు స్వంతఆస్తిగా క్రీ. శ. ౧౮౮౫ లో ఏర్పాటుచేయబడి యీయబడినది. ఆయన దానిని బెల్జియమ్‌రాజ్యమున కిచ్చివేసెను. ౯,౦౦,౦౦౦ చతురపుమైళ్ల వైశాల్యముగల దేశము. మూడుకోట్లజనులు వసించుచున్నారని తెలియుచున్నది. ఇండియా రబ్బరు, కోకో, కాఫీ, పామ్‌ఆయిలు (Palm Oil) విస్తారము పైరుచేయుంబడుచున్నవి. ఏనుగుదంతములు దొరుకుతావుల పోగుచేయుంబడి ఎగుమతి చేయుంబడుచున్నవి. విదేశవర్తకము విశేషముగ నడచుచున్నది. ౨౫౦ మైళ్ల పొడవుగల ఇనుపబాటకలదు. అది మటాడినుండి స్టాన్లీపూల్

వలకు వేయబడినది. కాంగో దిగువభాగమున బోమా ప్రధానస్థానము. మటాడీ, స్టాన్లీపూల్ ముఖ్యవర్తకస్థలములు

కాంచనక్షీరి చెట్టు (చిరుపాలచెట్టు) - సం. తిక్తదుగ్ధా, హిమావతీ, క్షీరిణీ. దీనిని చిరుపాల చెట్టనియు నందురు. దీనిచెక్క కషాయముగను, చూర్ణముగను ఉపయోగింతురు. క్షీరకంచుకిని ఉపయోగింతురు.

సర్వదోషములును, విషమునుగూడ హరించునని చెప్పబడినది. కఫము, క్రిమి, కుష్ఠు, గురదలు, పైత్యము, శ్వాస, హృద్రోగములు కాంచనక్షీరి వలన నివారణమగు నని చెప్పబడినది

కాంచనుఁడు-అత్రి సంతతిలోని చంద్రవంశ క్షత్రియుడు. తండ్రి భీముఁడు, కుమారుఁడు సుహోత్రుఁడు.

కాంచీపురము (కంచి)- దక్షిణ దేశమునగల సుప్రసిద్ధ క్షేత్రము సప్తమోక్షదాయక పురములలో నొకటి ఇచటి ఏకాంబరేశ్వర శివలింగమును పృథ్వీలింగ మనెదరు. కామాక్షి దేవస్థానము సుప్రసిద్ధము. లలితాసహస్రనామము లీక్షేత్ర సంబంధములే యని ప్రతీతి. వరదరాజస్వామి విష్ణుదేవస్థానము శ్రీవైష్ణవ మతస్థులకు ప్రధాన దివ్యస్థలములలో నొకటి. కొంతకాలము కాంచీపురము రాజధానిగ నుండెనట. గొప్ప పనితనముగల మంటపములను శ్రీ కృష్ణ రాయ సార్వభౌముఁడు నిర్మింపఁజేసెను.

ఇది దక్షిణ దేశమున చెంగల్పట్టు మండలమునఁగల పట్టణము. ఒకప్పుడు చోళదేశమునకు రాజధానిగ నుండెను. సప్తమోక్షదాయక పురములలో నొకటి కామాక్షీ శక్తి దేవస్థానము సుప్రసిద్ధము. రామానుజీయవైష్ణవ దివ్యతిరుపతి క్షేత్రములలో పెక్కులిచటనే యున్నవి. అరువది వేల జనాభా గల్గిన పురము. కడు పురాతన శివక్షేత్రమని తేలిన కైలాసనాథ దేవస్థానము ఇటీవల త్రవ్వి బయలుదేరఁ దీయఁబడినది.

కాంటినెంటు (Continent)—పెద్దదియగు భూమి ఖండము. ఇందు పెక్కు దేశము లుండును. ఆ దేశము లొండొకటితో సంబంధముగాని పోల్కిగాని యుండినను లేకఉండకున్నను, ఒకే ఖండమునందా దేశము లిమిడి యుండుటచే ఆయా దేశముల నాకి నా ఖండ వాసు లనియెదరు (Land Portions చూడుఁడు)

కాంటినెంటల్ (డ్రిఫ్టు సిద్ధాంతము (Continental Drift)- ప్రపంచము నందలి ఆసియా, అమెరికా మొదలగు భూఖండములు మెల్లగ (సర్వసాధారణముగ పశ్చిమదిశకు) జరగుచున్నవిగాని ఒకే తావున నిలచియుండునవి కావను సిద్ధాంతము. దీనికిఁగొన్ని యాధారాలఁజూపి కొందఱుపరిశీలకులు వాదించుచున్నారు.

కాంటినెంటల్ షెల్ఫు సిద్ధాంతము (Continental shelf) — అనగా ఆసియా, అమెరికా మొదలగు భూఖండముల చుట్టి సముద్రము మెరకగనుండును. ఈలోతులేని సముద్రములందే కొన్నితావుల ద్వీపములును కలవు దీనినుండి పూర్వకాలమున భూభాగము లన్నియుకలసియే యుండెననియు, మెల్లమెల్లగ సముద్రము ప్రబలుచు వాటిని వేఱుచేయుచుంట నాలోతుతక్కువ ప్రదేశము లట్లున్నవనియు, కొందఱు పరిశీలకులు వాదించుచున్నారు. బ్రిటను ద్వీపము, ఐరోపాఖండము లట్లే యొకప్పుడు కలసియుండెననియు, ఐర్లాండు, బ్రిటనుద్వీపములు కలసియుండెననియు; భరతదేశము, సింహళము

కలసి యుండెననియు ఇట్లు పెక్కులుగాల్చి వాదించుచున్నారు.

కాంటియానిజమ్ (Kantianism)- కేంట్ అను తత్వశాస్త్రజ్ఞని విధానము. ఇతఁడు జర్మను దేశస్థుఁడు. క్రీ. శ. ౧౭౨౪ - ౧౮౦౪ మధ్య నుండినవాఁడు. ఈతఁడు గొప్ప ప్రపంచ విఖ్యాతి నొందిన వాఁడు.

కాంట్రాక్టు — కంట్రాక్టుచూడుఁడు.

కాండర్షులు ఋషులు చూడుఁడు.

కాండరథి గోత్రము - జమదగ్ని బీధా ఉపగణము చూడుఁడు.

కాండవాయన గోత్రము విశ్వామిత్ర గణము చూడుఁడు.

కాండవృద్ధి గోత్రము - వశిష్ఠ గణము చూడుఁడు.

కాండాయన గోత్రము విశ్వామిత్ర గణము చూడుఁడు.

కాండేయగోత్రము వాత్స్యస్వ లేక మిత్ర ఉపగణము చూడుఁడు.

కాండ్రేగుచెట్టు - లా Flacourtia sepearia అనియు, Flacourtia romontchi, స . వికంకత, గ్రంథిలః, స్వాదుకంటకః, స్రావ వృక్షః వ్యాఘ్రపాదకీ, వృశ్చికర, స్రువా వృక్షః, స్రువారు, కంటకపత్ర, బ్రహ్మపాదపా, పిండారా హింసః, పూతికీ-కీ, రావణా, పాదరోహిణా అని వైద్య గ్రంథములందు వాడిరి. దీనిని కానరేగనియు, ముళ్లువెలగ అనియుం గూడ వాడుట కలదు.

దీని వేళ్లకషాయము, ఆకులరసము, చూర్ణము సర్పవిషమును నివారించును. దీని చెక్క నూనెలో నూరి కాచిగాని, కాచకగాని పైన పూసి వర్ధిని చేసిన వాతనొప్పులు, మేహవాత నొప్పులు, ఆమవాత నొప్పులు నివారణమగును. పండ్లుతిన రుచిగా నుండి అజీర్ణము జయించి యాకలి గల్గించును.

కాంతలోహము — అయస్కాంతము చూడుఁడు.

కాంతికృత్ గోత్రము— జమదగ్ని వత్స ఉపగణము చూడుఁడు.

కాంతిపురి లేక పురము – స్కాంద పురాణము నాగరఖండము ౪౭ యందు చెప్పఁబడిన కాంతిపురము గ్వాలియరు సంస్థానపు రాజధాని పురమునుండి ఉత్తరముగ నిరువది మైళ్ల దూరమునఁగల కొత్వాల్ పురముగ కన్నింగ్హామ్ పండితుఁడు పోల్చియున్నాఁడు. విష్ణుపురాణము ౪-౨౪ యందు గంగాతీరమున ప్రయాగ సమీపముగ నొక కాంతిపురము ప్రశంసింపఁబడినది

కాంధాహార్పురము (గాంధార పురము, — ఇది ఆల్లింటి గాంధారదేశపు రాజధానియగు గాంధారపురమని పోల్చఁబడు చున్నది (గాంధారదేశము, అపగదేశము, ఆఫ్ఘనుస్థానము చూడుఁడు)

కాంపనోలోజీ (Campanology)— గంట (Bell) ను వాయించునేర్పు లేక విధానము గూర్చిన కళ.

కాంపిల్యుఁడు — అత్రి చంద్రపూరువంశస్థుఁడగు క్షత్రియుఁడు తండ్రి భర్మ్యాశ్వుఁడు. కాంపిల్య నగరనిర్మాత. (పాంచాల దేశము చూడుఁడు).

కాంపౌండ్సు (Compounds) — రెండుకాని అంతకు ఎక్కువగగాని కలసిన ద్రవ్యముల కూటములకు కాంపౌండ్సు అనిపేరు. ఇక్ష్వాలములకు మొత్తంగియున్నంతవఱకు మూడు వందలవఱకు Compounds కలవు. అవి మూడు

తరగతులుగ విభజింపఁబడినవి. ౧. పేరాఫిన్సు (Paraffins)- వీటిని Saturated fatty hydro-carbons అనియెదరు. ౨. ఓలిఫిన్సు (Olefines) వీటియందు Olefiant gas అనం బడునది, అనగా Ethylene మొదటిదైయుంట నీపేరయ్యెనట 3. ఏసిటిలిన్ జాతివి- ఇవి అధమపుఁజాతివిగ చెప్పఁబడినవి.

క్రాంబలోదరి గో్త్రము — జమ దగ్నివత్స ఉపగణము చూడుఁడు.

క్రాంబలోదరి గో్త్రము— నిధృవ గణము చూడుఁడు

క్రాంబినేషన్ బ్లాక్సు (Combination Blocks)- కలంకారి పరిశ్రమ చూడుఁడు.

క్రాంబే స్టేటు — బొంబై రాజధాని ప్రభుత్వపు టధికారమునకు లోఁబడిన చిన్న స్వదేశసంస్థానము మాహీనది ముఖద్వారము కడనున్న కాంబేపురము రాజధాని. ప్రభుఁ వుక నవాబు మహమ్మదీయుఁడు.

క్రాంభోజదేశము (బౌహఁ దేశము)— డా స్టెయిను పండితుఁడు రాజతరంగిణి ౧-౧౩౬ యందు తూర్పు అఫ్ఘనుభాగము కాంభోజ మనియు, అఫ్ఘనుపదము అశ్వకాన్ పదవికార రూపమనియు వ్రాసెను. మహాభారతము సభా పర్వము ౨౭-౫౧ యందు అశ్వము లచటివి మిగుల శ్రేష్ఠములని చెప్పఁబడినది. మార్కం డేయపురాణము ౫౭వ అధ్యా. కాంభోజప్రశంస కలదు. కాంభోజదేశము అఫ్ఘనుస్థానపు తూర్పు, ఉత్తరభాగములని పోల్చఁబడుచున్నది. కాంభో జమున ద్వారక యని యొక రాజధాని యుండె నట. మరియు లోహభూమి యని ఈదేశమునకు వాడుకయుండెనట. మరియు గజినీపర్వతప్రాంతము లొకప్పు డీదేశములోనివేనట. ఇప్పటి హిందూ కుష్పర్వతప్రాంతవాసులగు షియాపోష్ అను జాతి నామముగలవార లీకాంభోజముగ ఆదిమ నివాసులుగ చెప్పఁకొనుచున్నారు. పదియవ శతాబ్దమున కడపటి క్షత్రియనృపతి మహమ్మదీ యులచే నిహతుఁడయ్యెను. నాఁటాదిగ మహమ్మ దీయ దేశమైయున్నది. అఫ్ఘనుశబ్దము అపగదేశ శబ్దముయొక్క పరిణామరూపమని పోల్చబడినది. (అపగదేశము చూడుఁడు).

క్రాంబోడియా దేశము — ప్రాచి కొచ్చిన్ చైనా చూడుఁడు.

క్రాంబోడియా ప్రత్తి వ్యవసాయము - దీనికి ఎరుబది పాళ్లిసుకయు, ఇరువదిపాళ్లు బంకమట్టియుఁ గలసిన గుల్లనేలలు, గరపనేలలు తగినవి కేవలము చవిటిభూములు తప్ప తక్కిన ఇతర భూములలో గొప్పగనో గొప్ప గనో పెరుగుఁగాని పెరుగక పోను (ప్రత్తి వ్యవ సాయము చూడుఁడు) ఎక్కువ బలముగలభూము లందు కాపు తక్కువకాచునని ఇటీవలి పరిశీలనలు తేల్చుచున్నవి. ఆకులు పెద్దవిగను ఎక్కువ పసరుఁగల్గి రంగుగనుండును. ఐదునుగుల వరకుఁ బెరుగును పుష్పము తెలుపుగను, కాయలు జామికాయల వలెను యుండు, కొందఱు రైతులు దీనిని జామికాయల ప్రత్తియని వాడుదురు. ప్రత్తి చాలా తెలుపు, సన్నదారము వచ్చుట మిగుల ధరగల్గి యుండును మొక్కలు రెండు మూరల దూరముండునటుల నాటుదురు. కలుపు తీయకున్న మొక్క బలక్షీణమగును. ప్రత్తినాటిన ఆరు నెలలకుం గాయ నారంభించి వర్షాధారము వల్ల బ్రతుకునేగాని నీరు కట్టనవసరమే లేదు. కాపు ప్రారంభించిన పిదప నాలుగైదు నెలలు కాయుచునే యుండును.

క్రాంస్యభోజి న్యాయము — లోకోక్తి

కాంనేయ గోత్రము – జమదగ్ని వత్స ఉపగణము చూడుము

కాకడిద్వారక - ద్వారకలు చూడుము.

కాకతాళీయ న్యాయము - కాకి వ్రాలుటయు తాటిపండుపడుటయు నని యర్థము. అప్రయత్నముగ దానియంతట అదే ఏపనియైనను నడచుటయు, ఆ తరుణముననె అచటికే తెంచిన వానివలన నీకార్యము జరిగెనని భ్రమజెందునట్లు పరిస్థితులుండుట యని భావము

పండిపోయి నేలకు రాలనున్న తాటిపండు కడ కాకి హఠాత్తుగా వ్రాలుటయు, ఆపండు తత్తరమునే పట్టుసడి నేలం బడుటయు ఒకేసారి (అన్యోన్య సంబంధము లేకనే) సంభవించుటను గూర్చిన న్యాయము.

వానంతట అవేగా జరిగిన పనులందన్యోన్య సంబంధ భ్రమను గూర్చి యీ న్యాయమును వాడుదురు.

కాకతీయ వంశ నృపతులు — ప్రతాపరుద్ర మహారాజు పేరెఱుగనివారులేరు రుద్రదేవుని శాసనములు సుప్రసిద్ధములు వరంగల్లు (ఏకశిలానగరి ఓరుగల్లు పురము) రాజధానిగ త్రిలింగరాజ్య మేలినవారు వీరి పాలనకాలము క్రీ. శ. ౧౦౦౦ - ౧౩౨౩ అని చెప్పబడినది వీరిరాజ్యమునకు తర్వాత కాలమున తెలంగాణా యనియు వాడుక గల్గెను

కాకతుండము — బాణాగ్రములు చూడుము

కాకందకి గోత్రము — శాండిల గణము చూడుము.

కాకదంతపరీక్షా న్యాయము — కాకికి పండ్లున్నను లేకున్నను నిరర్థకము. కాన కాకి దంత పరీక్ష నిరర్థక ప్రయత్నము.

ప్రయోజనములేని పనికిం బ్రయత్నించుట యందీన్యాయమును వాడుచుందురు.

కాకదధిఘాతక న్యాయము — పెరుగును కాకి తాకిన, దానిని వాడరాదని యాచారము కలదు. ఇట్టితరి కాకి తాకకుండ పెరుగును జాగ్రత చేయుమని చెప్పుటయందు ఇతర అన్నిబాధలనుండియు పెరుగును భద్రపర్చు మని భావము. కాకులబాధ తరుచుగా గల్గుచుండునదిగాన దానిం జెప్పుట వాడుకయైనదని యెఱుంగునది.

ప్రధాన బాధం దెల్పిన, దానికింగల్గు ఇతర బాధలను వేరుగ చెప్పకనే యర్థమిచ్చునని భావము.

కాకనదము - ఇది భోపాలు రాజ్యమున గల సాంచి స్థూపమునుండిన తావునకు పేరు.

కాకపిక న్యాయము - కాకీ నలుపే కోకిలా నలుపే. ఐనను కోకిలను గౌరవ మీయ మగనెంతురు. రంగుతో పనిలేదని భావము

కాకమాని మూర్తి కవి (పెన్నా మూర్తి) ఆంధ్రకవులందు ఆధునికులలో పరిగణింపబడిన వాడు. కాకుమానిశాఖ బ్రాహ్మణుడు, కౌండిన్యసగోత్రము,తండ్రిపేరు రామలింగభట్టు, ఇంటిపేరు పెన్నావారని తెలియుచున్నది.

రచించినవి పాంచాలీ పరిణయము, రాజవాహన విజయము అను ప్రబంధములు. కృతి శైవపర మొనర్చెను. ఈతడు కాకమాని గ్రామ నివాసి యని (చిత్తూరుజిల్లా చంద్రగిరికి సమీపము) తెలియుచున్నది. వసు చరిత్ర మూర్తికిం దరువాతి వాడని తెలిసినది.

కాకమాంసం శునోచ్ఛిష్టం స్వల్పం తదపి దుర్లభమ్ - కాకి మాంసమే హీనత. అందు కుక్క ఎంగిలిచేయుట ఏహ్యము. అదీ స్వల్పముగా నునుట ఇంకనూ దుర్లభ మగుట

కర్కోటకి యని భావము. ఇది సంస్కృత లోకోక్తి.

కాకరకాయ (పాదు) చెట్టు - కాకరకాయ ప్రసిద్ధమగు భోజన పదార్థము. ఇందు పెద్దజాతి కాయలు శ్రేష్ఠములు. జాతి తక్కువ యైన కొలందియు కాకరకాయలు చిన్నవియై చేదు రుచి అధికమగు చుండును. పెద్దజాతి కాయలందు తెల్లరంగు గలవియు, ఆకుపచ్చ రంగుగలవియు ద్వివిధము. ఆకుపచ్చ రంగు బలముగ నున్న కొలది కాయలు ఎక్కువ చేదుగనుండెడివి. తెల్లకాయ యందు పైనుండు ముండ్లమొనలు వాడిగనుండినవియు, ఇంచుకతగ్గి ఉన్నతము గాన రాకుండునవియునని భేదము కలదు. ఉన్నతము లేకుండు జాతియందు చేదింకనూ తగ్గియుండును.

ఇందు తెల్లజాతియె, చేదు తగ్గి యుండు జాతియే భోజనపదార్థములందు శ్రేష్ఠమని చెప్పంబడు చున్నది. దీనికి లాటిన్భాష యందు **Momardica charantia** అనియు, ఆంగ్ల. **Better Gourd,** అనియు పేర్లు. సం. కటిల్లకీ, కారవేల్ల, కారవేల్లక, కారవేల్లీ, సుకాండ, సుకాండికాయనియు పేరులు కలవు.

కాకరకాయలు లేతవి త్రిదోషహరములనియు, ముదురుకాయలు విరేచనకారులనియు చెప్పంబడినది. పండుకాయ కఫమును జయించి పైత్యవాతముం గల్గించును. సగటున కాకరకాయలు కండ్లకు చలువజేసి అగ్నిదీప్తిం గల్గించి సర్వరోగహారమని చెప్పంబడినది.

కాకరకాయలు - కాసలు, కుష్ఠురోగము, జ్వరములు, మేహము, వాతములు, శ్వాసలు నివారించుననియు, అతిసారము, క్రిమిరోగము, శ్లేష్మములపై చక్కగ పనిజేయుననియు జెప్పంబడినది. మూలవ్యాధికి నీకాకరకాయ చక్కగ పనిజేయు నందురు.

కాకరఆకు - కాయలకన్న నెక్కువ ఆరోగ్యప్రదమని యందురు. కుక్క, నక్కల విషములను (కరిచిన విషము), క్రిమిరోగము, చర్మరోగములు, పాండురోగము కూడ కాకరాకు (ఆకు ముఖ్యముగ పసరు) వలన నివారణమగునని చెప్పంబడినది. క్షయరోగము, కడుపుబ్బును నివారించునని కొందఱు నుడివిరి.

పొట్టికాకరకాయలు - ఇవియును భోజనము నందు కూర మొదలగునవిగ రచింతురు. ఇవి కొంచెమెచ్చు తక్కువగ గుండ్రనై యుండును. చిన్నవి. కాకరకాయ గుణములే కలవి.

పొట్టికాకర సమూలరసము అర్ధ్వారీతిని కొన్ని ఇతరవస్తువులతో కల్పి లోనికిచ్చినను పైకి రాసినను కుక్క నక్కల విషములు, గజ్జి, చిడుము, పల్లికలు, సర్పి మొదలగు చర్మవ్యాధులను నివారించును. కాకరజాతికి నెయ్యి, పులుసు, ఆవాలగుండ, మోదుగమాడల కషాయము, అంగాకరకాయలు, దోసకాయలు, పెద్దములంకాయలు విరుగుడులు.

ఈకాకర జాతికిం జేరియు పొట్టికాకరయుం దడవిజాతిగ నెన్నంబడు చుండునది, మట్టకాకరయను వేఱొకజాతి కలదు. ఇది పొట్టికాకర కన్నను చిన్న కాయలం గాచును. ఇదియును కొందఱు తినెదరట.

ఇది ధాతుపుష్టి, దేహదార్ఢ్యము, జఠరదీప్తులం గల్గించు ననియు, కఫ, క్రిమి, గుల్మములపై చక్కగ పనిజేయు ననియు, తాపమును, పైత్యమును, వాతమును, నివారించుననియుం జెప్పుదురు.

కాకరపర్తి కృష్ణకవి—ఆంధ్రకవులలో నాధునికులందుపరిగణింపంబడినవాఁడు. వెలనాటి బ్రాహ్మణుడు. తండ్రి తిరుపతిపాత్రుఁడు తల్లి సీతమ్మ రచించినవి శశిరేఖాపరిణయము, ముఖలింగక్షేత్రమాహాత్మ్యము నను పద్యకావ్యములు.

కాకరపర్తి తిరుపతిపాత్రకవి — ఆంధ్రకవులలో నాధునికులలోను పరిగణింపఁబడిన వాఁడు వెలనాటిబ్రాహ్మణుఁడు. విశాఖపట్టణ వాసి. శ్రీగోడే జగ్గారాయణింగారను ప్రభువున కాశ్రితుఁడు కాకరపర్తి కృష్ణకవి యితని సుతుఁడు ఈకవి రచించినది సత్యభామా కృష్ణసంవాద మను ప్రబంధము. దీనిని శ్రీగోడే జగ్గారాయప్రభుఁ కంకితమొనర్చెనని చెప్పఁబడినది

కాకరపర్తి బుచ్చిపాత్రకవి—ఆంధ్రకవులలో నాధునికులలోఁ పరిగణింపఁబడినవాఁడు. వెలనాటి బ్రాహ్మణుఁడు కాశ్యపసగోత్రము తండ్రిపేరు కృష్ణకవి (ఈకృష్ణకవి మఖలింగ క్షేత్రమాహాత్మ్యకర్త). కాపురము విశాఖపట్టణ ప్రాంతము. రచించినది సత్యవతీపరిణయ మను ప్రబంధము ఇది జటిలమై ప్రౌఢకావ్యముగ నున్నది ఈని కృతిపద్యములు రచింపకమున్నె కవి మృతినొంద, కవిసోదరపుత్రుఁడగు వేంకటశాస్త్రి కవిసంకల్పము మేరకు శ్రీగోడేనారాయణ గజపతిగారు మహారాజగారికి తాకృతిపద్యముల రచించి కృతినిచ్చి పూర్తిగావించెను.

కాకవంధ్యత్వము — వంధ్యత్వము చూడుఁడు

కాకవేణీనది — ఇది గండకీనది పూర్వ భాగమునకు పేరు. ఇంకను సాలగ్రామ యనియు నందురు (సాలగ్రామ క్షేత్రము చూడుఁడు, గండకీనది చూడుఁడు).

కాక (కాకుల) శాస్త్రము —

ప్రయాణసందర్భమున ఊరి నుండిగాని, ఇంటినుండి గాని బయలుదేరుతరి, కాకులు కుడి వైపునుండి ఎడమవైపునకేగిన కార్యము జయమగుననియు, ప్రవేశసందర్భమున ఊరియందుగాని, ఇంటియందుగాని ప్రవేశించుతరి, కాకులు ఎడమవైపునుండి కుడివైపునకేగిన శుభమనియు చెప్పఁబడినది. ప్రయాణకాలమునను, ప్రవేశకాలమునను తప్ప తక్కినకాలములందు మార్గమధ్యమున కాకుల శకునములు పాటింపఁబడ నక్కరలేదని బుధులు వల్కుచున్నారు. ఇట్టిసందర్భములందు కుడినుండి ఎడమకేగు కాకి యొక్కటియె యగునేని మేలుకల్గుననియు, రెండగునేని శుభప్రదమనియు, మూడుకాకు లగునేని భూలాభ మనియు జెప్పఁబడినది.

కాకములు తొలుత కుడివైపునుండి ఎడమ వైపునకేగి, వెంటనేమరలి, ఎడమవైపునుండి కుడి వైపున కేతెంచిన మృత్యుతుల్యమగు ఆపద కల్గుననియు, ఎడమ వైపునుండియె బయలు దేరి కుడివైపున కేగిన దైన్యముగల్గునని కొందఱనిరి. రెండు వైపులకుఁ గాకులూరక తిరుగుచుండుట కార్యసిద్ధి సూచకమని పెక్కండ్రు బుధులు వల్కియున్నారు కుడి నుండి ఎడమవైపున కేగుటయందు వెనుకనుండి ముందునకుఁ గాకులేతెంచిన కార్యసానుకూల మనియు, ఎడమనుండి కుడికేగుతరి వెనుకనుండి ముందునకేతెంచుట కార్యమునకు విఘ్నములు గల్గుననియు చెప్పఁబడినది దూరమునుండి కాకులు ఎగురుచు కుడినుండి ఎడమవైపున కేగునేని యాలస్యముగ జింతితకార్యసిద్ధి యగుననియు, సమీపమునుండి ఎగురుచుఎదురై గుడివైపునుండి ఎడమవైపున కేగనేని మేలనియు, మొత్తమున గాకులు వెనుకనుండి ముందునకేగుట శుభ మనియు, ముందునుండి (ఎదురై) తనవెనుకకేగుట కార్యహానియనియుం జెప్పఁబడినది.

ఆహారముకాని, కట్టెపుల్లంగాని కాకినోటం గరచుకొని తన కుడినుండి ఎడమవైపునకేగిన లాభమును, ఎక్కువ సంఖ్యాకములగు కాకులు

కుడినుండి ఎడమదిక్కున కేగుటయు, ఒక్క కాకి వాటికెదురుగ ఎడమదిక్కునుండి కుడిదిక్కున కేగుటయు, తన కెదరుగ సంభవించుట తాను దానిం జూచెనేని మిక్కిలి శుభప్రదమనియు, జోడుకాకులు రెండుమూడు పర్యాయములుగ తన కుడివైపునుండి ఎడమవైపున కేగుచేని తా దలంచుచున్న కార్యమగుట దుర్ఘటమనియు వాయస శాస్త్రానుభవజ్ఞులగుబుధులు నుడివెదరు. వాయసమైథునముం జూచుట యాపత్కర మనియు, కాకి తనతలను తన్నుట కార్యహాని, అశుభము, భయప్రదముననియు, కాకులుగూళ్ళు విస్తారముగ గట్టుకొనుట క్షామసూచకమనియుం జెప్పఁబడినది.

కాకశీర్షి గోత్రము—గవిష్ఠిరగణము చూడుఁడు.

కాకాతూపక్షి (కాకాతువ్వ) — దీనిని చిలుక తెగపక్షిగ చెప్పుదురు నెత్తిపై జుత్తు నిలవఁబడియుండును. ఆస్ట్రేలియాయందు చుట్టు పట్ల ద్వీపములందు తరుచుగ గానవగును. దీని నింకను తెల్లచిలుకయని గూడ నందురు.

కాకాధికరణత్వ న్యాయము — కాకి వ్రాలుట నానవాలుగా చెప్పుట కర్థము. కాకి వ్రాలియుంట ఒక ఆనవాలుకానేరదు. అది క్షణమందైనను ఎగిరిపోవును అనిశ్చితముగు ఆనవాలని భావము.

కాకాయుము — అష్ట విధాయుములు చూడుఁడు.

కాకాక్షిగోలకన్యాయము — కాకి రెండుకండ్లకును ఒకటే గ్రుడ్డుండుననియు, అది అవసరముకొలది ఇటునటు తిరుగుచుండుననియు ఒక ప్రతీతికలదు. అట్లే ఒకచోట నుండుతరి రెండవతావున లేకుండుటయు, ఒకేస్థితి రెండు మూడు తావుల నప్పుటప్పుట సంభవించుచో, ఒకేతావుననుండి తక్కిన తావుల గలుగకుం టయు దెలుప నీ న్యాయమును వాడుచుందురు.

కాకిచంపుచెట్టు — లా. Menispermum Cocculus. దీనింగూర్చి యంతగా తెలియదు. దీని యాకులు మునగయాకులం బోలియుండుననియు, దీనికాయలు తొలుత ఎరుపు పిదప తెలుపు, పిదప నలుపురంగులుగ మారు ననియు చెప్పఁబడినది. కాయల చూర్ణము తైలమునకు గల్పి పైని రాయుటవలన గజ్జి, చిడుము, తామర, పల్లికలు, పురుగుకాటు విషము, సర్పి నివారణమగుననియు, ఆహారమున నించుక గల్పి పక్షులకిడిన నవి మత్తెక్కి ఎగుర జాలకుండుననియు, చిన్న చెరువులందు చేపలున్న తావుల నీ కాకిచంపుచెట్టు కొమ్మలు, ఆకులు కొన్ని పడవైచిన వాటిసారము నీటంగలియు కతన చేపలు చచ్చి పైకి తేలుననియు దీనిం గూర్చి చెప్పఁబడినది. ఇందువలన నిది యొక మోస్తరు విషమని తేలుచున్నది

కాకిని తెచ్చి పంజరములో వెడితే చిలుకవలె మాట్లాడునా? — ఆంధ్రలోకోక్తి.

కాకిపిల్ల కాకికిముద్దు — ఆంధ్రలోకోక్తి.

కాకిపుట్టీ నలువే, పెరిగీనలువే- ఆంధ్రలోకోక్తి.

కాకిముక్కున దొండపండు — (అనగా తగని జోడాయని భావము). ఆంధ్రలోకోక్తి.

కాకీముద్ర — యోగాభ్యాస విధాన మున జెప్పఁబడిన వింశతిముద్రలలో నొకటి. కాకి చంచువుల పోల్కిని నోటితో వాయువును లోనికి పీల్చుట కాకీముద్రయనియు, ఇది సకల రోగహారమనియుం జెప్పఁబడినది.

క్రాకీవాలినది పండూపండినది — ఆంధ్రలోకోక్తి.

కాకునూరి అప్పకవి - ఆంధ్రకవులలో మధ్యకవులందు పరిగణింపఁబడినవాఁడు. గొప్ప లాక్షణికుఁడు వెలనాటిశాఖ బ్రాహ్మణుఁడు. తంగేటినగరమునకు కాలెంపల్లి కాపురము. ఇది కాశీక్షేత్రతుల్యమగుక్షేత్రమని ఇతఁడనియున్నాఁడు.

ఇతఁడు రచించినది అప్పకవీయమను లక్షణ గ్రంథము ఇతనిగూర్చిన కథలు కొన్నికలవు. అవి ఈ గ్రంథమునం దప్రస్తుతము మరియు నవి విమర్శనీయములుగ నున్నవి కాని యప్పకవి గొప్ప లక్షణవిదుఁ డని చెప్పకతీరదు (అప్పకవి చూడుఁడు)

కాకురిగోత్రము — వసిష్ఠగణము చూడుఁడు.

కాకులంగొట్టి గ్రద్దలకు సంతర్పణ జేసినట్లు — కాకుల జంపి యామాంస మును గ్రద్దలకు భోజనమిడినట్లని యొక యర్థము. కాకుల నవ్వులకుం బారదోలి, అవి తినకుండ గ్రద్దలకు భోజనమిడినట్లని రెండవ యర్థము. ఆంధ్రలోకోక్తి

కాకోగ్రాఫీ (Cacography) — వర్ణక్రమభంగము (Incorrect spelling) తెలియని వ్రాతదస్తూరి(Bad hand-writing). దీనికి వ్యతిరేకమైనది Orthography (or correct spelling) and Calligraphy (or Good hand-writing).

కాక్రోలూకనిశావదిత్ర న్యాయము- కాకికిపగలుగనుపడు దివసమునం దులూకము (గుడ్లగూబ) రాత్రింజేసుకొని నిద్రించును. గుడ్లగూబ మేల్కొనియుండు రాత్రియందు కాకి నిద్రించుచుండును. ఒకరికనుకూలత వేఱొకరి కననుకూలముగను, అట్టి (వేఱొకరి) యనుకూలత మొదటివారి యననుకూలతగను ఉండుపరిస్థితిం గూర్చి యీన్యాయము వర్తించును.

క్రాకోళిచెట్టు (క్షీరక్రాకోళీ) - దీనిం గూర్చి యంతగ తెలియదు. వైద్యోపయోగమగు నౌషధి. కాకోళియనియు, క్షీరకాకోళియనియు ఇది ద్వివిధమైనది. కాకోళికి (సం) జీవనీ, జీవనీయగణః యనియు, క్షీరకాకోళికి జీవనీయ గణః, శుక్లక్షీరా, శుక్లావయస్థా, వయస్థా యని యు పేర్లు. అసంసిద్ధముగ వాడఁబడియున్నవి. క్షీర కాకోళిని క్షీరమధురా యనియు వాడియున్నారు. కాకోళిచూర్ణము లేక కషాయము త్రిదోషహార మనియు, దేహపుష్టి, వీర్యవృద్ధిం గల్గించునవియు, జ్వరములు, తాపములు, మేహము, క్షయల నిర్మూలించునవియు, క్షీరకాకోళి రసము లేక చూర్ణము లేక కషాయము వీర్యవృద్ధిఁగూర్చి వయస్సును నిల్పుననియు, శరీరకాంతిఁ గల్గించు ననియు, కఫపైత్యములు, కాస, జ్వరము, తాపము, శ్వాస, హృద్రోగములు, క్షయ వీటిని నివారించుననియు చెప్పఁబడినది.

కాక్లి గోత్రము — పరాశరగణము చూడుఁడు

క్రాక్ ఎండు బుల్ స్టోరీ (Cock and Bull Story)— అసందర్భపు కథలును, అసంభవములగు సంగతులు గల కథలకును ఈపేరు సామెతగ దనరెడిని. పూర్వకాల మీజిప్టు దేశమున, జంతుజాలములు వృక్షములు మొదలగు చిహ్నములతో చెక్కఁబడిన భాషయుండెను. దాని పేరు Hieroglyphy. ఆభాష దుర్భేద్యముగ చాలాకాలముండి ఎట్టకేలకు గ్రహింపఁబడినది. అందుఁగల చరిత్రలలో నసందర్భము లగు రెంటిం గైకొని పై పేరున సామెతగా నసందర్భ చరిత్రకు వాడుచున్నారు.

కాఖ్ వైద్యుని నిర్ధారణ సూత్రములు — ఈమహనీయుడు గొప్ప వైద్య శాస్త్రవిదుడు. ప్రాశ్చాత్య వైద్యవిధానమున గొప్ప పరిశీలనలొనర్చినవాడు. Germ Theory బాగుగ పరిశీలించి అంటువ్యాధుల వ్యాపకమునా దైను సూత్రములను నిర్ధారణపఱచి (అంటు వ్యాధులంజూడుడు) వెల్లడించెను. ఇవి ప్రాశ్చాత్య వైద్యులచే గౌరవింపబడుచున్నవి.

౧. ఒక వ్యాధికి కారణమని ధృవపరుపబడిన సూక్ష్మజీవి, అదే వ్యాధిగల ప్రతియొక శరీరమున కనబడవలయును. ౨. అట్లు కనిపెట్టబడిన క్రిములు వృద్ధిజెందుటకనుకూలమైన పరిస్థితులు కల్గుటం జేసి యవి బాగుగ పెరుగవలెను. 3 అట్లు పెరిగిన క్రిములు వేఱుచేసి ఆరోగ్య వంతమగు శరీరమున ఎక్కించినచో నారోగ లక్షణము లగపడవలెను. ౪. అట్లు రోగ లక్షణము లగపడినపిదప రోగి శరీరమున తిరిగి ఆ క్రిములు కనిపెట్టబడవలెను. ౫. అట్లు క్రిములు మరల నింకొక శరీరమున నావ్యాధిం గల్గింపగల శక్తిగలవై యుండవలెను

కాఖ్సు పోశ్చులేట్సు (Coch's Postulates) — కాఖ్ వైద్యుని నిర్ధారణ సూత్రములం జూడుడు

కాగల కార్యములు గంధర్వులే తీర్చెదరు— ఆంధ్రలోకోక్తి.

కాగితముల పరిమాణములు— కాగితములు వ్రాయుటకును, ముద్రించుటకును, పైనిచుట్టుట, అట్టలువేయుట మొదలగు పనుల కుపయోగించెడివి తొల్లింటికాలమున భరత దేశమున తాటియాకులపై వ్రాయబడుచుండిన గ్రంథములు, పత్రములు, లేఖలు కాగితముల నిర్మాణమారంభమైనపిదప కాగితములపై వ్రాయం బడుచున్నవి. ఇంకను ముద్రించుట ప్రారంభమైన పిదప కాగితముల నన్నివ్రాతపనులు ముద్రింపం బడుట ప్రారంభమయ్యెను. ఇంకను వార్తాపత్రికలు పెక్కులుగ వెలువడు నిక్కాలమున కాగితముల ఉపయోగ మింతింత యనరాకున్నది.

కాగితములు పలుతెఱంగులుగ నుండును. మరియును వానిని పెక్కు పరిమాణములలో చేయు దురు. వాటియందు ముఖ్యములగునవి- ౧ అచ్చు (Printing paper) కాగితములు, ౨ పుస్తకముల కాగితములు (Book paper), 3. ఆంటిక్ పేపరు (Antique paper), ౪. పైనిచుట్టు కాగితములు (Wrapping paper) అనునవి.

౧ అచ్చు కాగితములు- ఇవి Wood, Pulp అను పదార్థములతో చేయుదురు చేయువిధాన మును Sulphite Process అనియెదరు. దీనిని మూటి నొక పాలుగల్పి చేసెదరట ఈకాగితములు చౌకగ తయారగునవి గాన, వార్తాపత్రికలు మొదలగునవి ముద్రింతురు. వాటి పరిమాణములు వివరింతును.

పోస్టు (Post)	అంగుళములు	$19\frac{1}{2} \times 15\frac{1}{2}$
డెమ్మి (Demy)	,,	$22\frac{1}{2} \times 17\frac{1}{2}$
షీట్ అండ్ హాఫ్‌పోస్టు (Sheet & Half Post)		$23\frac{1}{2} \times 19\frac{1}{2}$
మీడియమ్ (Medium)		24×19
రోయల్ (Royal)		25×20
డబుల్‌ఫూల్సుకేపు (Double Foolscap)		27×17
సూపర్‌రాయల్ (Super Royal)		$27\frac{1}{2} \times 20\frac{1}{2}$
డబుల్‌క్రౌన్ (Double Crown)		30×20
ఇంపీరియల్ (Imperial)		30×22
డబుల్‌పోస్టు (Double Post)		$31\frac{1}{2} \times 19\frac{3}{4}$
డబుల్‌డెమ్మి (Double Demy)		$35 \times 22\frac{1}{2}$
డబుల్‌రోయల్ (Double Royal)		40×25

కాగితములు ౨౪ లేక ౨౫ ఒకదస్తాగను, ౨౦ దస్తాలొక రీముగను లెక్కింపఁబడును తెలుపుగ రీము కాగితములు రౌనుకట్టలుగ కట్టఁబడి విక్రయింపఁబడుచోట సరిరీములుగ చిక్కుడిని. రీము నకు ౪౮౦ మొదలు ౫౦౦ కాగితములుండును. పీచుబరువు కాగితముల దళసరి ననుసరించియు, కాగితముల నునుపు చేయఁబడుటనుండియు వేఱు వేఱు విధములుగ నుండెడిని రీము కాగితములు ఎన్మిదివీసెలు మొదలు నూనుపౌనుల వఱకు బరువు తూగునదిగ చేయఁబడుచుండును ౮, ౧౧ పౌనులబరువు కాగితములను రఫ్ అనియెదరు

౨. పుస్తకముల కాగితములు (Book paper)- రెండురకములు ఇవి అచ్చుకాగితములవలెనే చేయఁబడి ఆర్ట్నయయుండెడిని. మంచి రకములకు పాతగుడ్డపేలికలు కూడ కలియును పలురకములతో సీకాగితములు చేయఁబడును. ఈకాగితములు చేయుటయందు చిత్రములకు సైజింగు అనఁబడు ఒక Vegetable matter నూర Woodpulp యందు కలుపుదురు. ఇందువలన కాగితముపై సిరా చిమ్మకుండును. ఇట్టి కాగితములను Sized paper అనియెదరు ఇందు చీనామట్టి (China clay) అనఁబడు నొక జిగురు మన్నులోని పదార్థమును కూడ చేర్చెదరనియు, Gelatine అను వస్తువును చేర్చెదరనియు కూడ చెప్పియున్నారు ఇది యంతయు కాగితమును సైజ చేయుటకే నని యెఱుంగవలెను ఇక కాగితములను ఒకదానిమీద నొకటి వరుసగా పేర్చి తరువాత వేడిచేయఁబడిన సిలెండరుల గుండా నడచునట్లు చేయుదురు దీనిని Calendering అనియెదరు ఈ Calendering వలన కాగితము నునుపై మెరుగుదేరెడిని. Calendering ఎక్కువగ సాధించిన కాగితములకు Super Calendered paper అనియెదరు. కాన కాగితములు S (Sized paper) అనియును, S. & C. (Sized and Calendered paper) అనియును, S & S. C. (Sized and Super Calendered paper) అనియును మార్కులం గల్గియుండెడిని. చిత్రములను ముద్రించు ఆర్టు కాగితమును కొందఱు Enamelled paper అని యనుటయుఁగలదు. ఇది ఎక్కువగగాని, కొంత దనుకగాని దళసరిగను మిగుల నునుపుగల్గి మెరయునదిగను ఉండును. దీనికి విలువయు ఎచ్చుగనే యుండెడిని. ఇందు Gelatine ఎక్కువ కలుపఁబడును మరియు ఎక్కువగ Calender చేయఁబడును.

3. ఆంటిక్ కాగితములు (Antique paper)- ఇది ఎక్కువజాతి కాగితము. దీనికి సైజుచేయుట, కేలండరుచేయుట యుండదు. కాగితముల పరిమాణములు అచ్చుకాగితములందు వివరింపఁబడినరీతినే అన్నిరకముల కాగితములకుండునుగాని (పుస్తకములు మొదలగునవిగ) మడిచెడుటయందు భేదములుండి వేత్వేఱుపేరులం బరగెడిని వాటిని వివరింతుము.

Demy 8 Vo	మడత అంగుళములు	$8\frac{7}{8} \times 5\frac{3}{4}$
Post 8 Vo	,,	$7\frac{7}{8} \times 5$
Crown 8 Vo	,,	$7\frac{1}{2} \times 5$
Demy 12 Mo	,,	$7\frac{1}{2} \times 4\frac{3}{4}$
Foolscap 8 Vo	,,	$6\frac{3}{4} \times 4\frac{1}{4}$
Demy 8 Mo	,,	$5\frac{7}{8} \times 3\frac{3}{4}$
Demy 16 Mo	,,	$5\frac{1}{2} \times 4\frac{3}{4}$
Imperial 32 Mo.	,,	$5\frac{1}{2} \times 3\frac{1}{4}$
Foolscap 12 Mo.	,,	$5\frac{1}{2} \times 3\frac{1}{4}$
Royal 32 Mo.	,,	$5 \times 3\frac{1}{8}$
Demy 32 Mo	,,	$4\frac{3}{8} \times 2\frac{5}{8}$
Crown 32 Mo.	,,	$3\frac{3}{4} \times 2\frac{1}{4}$

౪. పైనిచుట్టు కాగితములు (Wrapping paper) - ఇవి పలురకములు. వేత్వేఱు దళసరులతో చేయఁబడును. పరిమాణములలో

ముఖ్యములెన్మిది రకములు గానవచ్చుచున్నవి కాని ఇంకను కలవు.

Casing	అంగు.	46 × 36
Double Imperial	,,	45 × 29
Elephant	,,	34 × 24
Double four pound	,,	31 × 21
Imperial cap	,,	29 × 22
Haven cap	,,	26 × 21
Bag cap	,,	24 × 19½
Kent cap	,,	21 × 18

ఇంక ఉత్తరముల కాగితముల పరిమాణములు తఱచుగ మారుచుండుటను వ్రాయ వీలుండదు కాన వివరింపక వదలివేసితిమి.

కాచకిగోత్రము — భరద్వాజ ఉప గణము చూడుడు.

కాచకుంభకారి పరిశ్రమలు —

గాజుతోడను, మట్టితోడను జనోపయుక్తములగు పాత్రములను నిర్మించు పరిశ్రమలకు కాచకుంభకారి పరిశ్రమలని పేరు. ఇట్టిసామానులను చేయుట హిందూదేశమునం దనాదిసిద్ధముగా నున్నది. గాజుతో చేయబడిన గులాకాని విశేషముల ప్రశంస ఋగ్వేదమునందు గలదు. నిలువుటద్దములు, కాచపాత్రములు, గాజు కుప్పెలు మొదలగు గాజుసామానులు వేద కాలమునుండియు హిందూదేశమునందు వాడుకలో నున్నవి.

ఇటీవల పదునారు, పదునేడవ శతాబ్దముల యందు మొగలాయీ ప్రభుత్వములో రంగు రంగుల గాజుకూజాలును, ఇనామిల్ పాత్రలును మహమ్మదీయ ప్రభువుల సంబంధములలో విశేషముగా వాడుకచేయబడుచుండినట్లు మనకు దేశచరిత్రవలనం దెలియుచున్నది. మనోహరమగు గాజుసామానులును కిటికీలకుం గూర్పబడు నద్దపు తలుపులును ఢిల్లీయందునే తయారు చేయబడుచుండెను.' ఇంక హిందూదేశమునందు చేయబడిన కుంభకారపరిశ్రమయందలి కొన్ని కొన్ని రకముల సామానులు వివిధదేశములలో విఖ్యాతి వినుతులకు కారణభూతములైనవి. కాని గాజు పరిశ్రమమాత్రము హిందూదేశము నందంతగా నభివృద్ధిం జెందలేదు. ఇంకను పూర్వపుం బద్ధతినే సామాన్యముగు గృహపరిశ్రమ వలెనే గాజు తయారుచేయబడుచున్నది. ఇది మైసూరు పంజాబు, బీహార్, బొంబాయి, బెంగాల్ ప్రెసిడెన్సీల యందుమాత్రమే గలదు.

గాజుచే చేయబడు సామానులను రెండు ముఖ్య భాగములుగా విభజింపవచ్చును. ఒకటి పుణ్యస్త్రీలు హస్తాభరణములుగా నుపయోగించు వేలువేలు రకముల గాజులు, రెండవది సీసాలు, బుడ్లు, కూజాలు, చిమ్నీలు, గొట్టములు, కప్పులు, సాసర్లు, పలకలు మొదలగు వివిధములగు గాజుసామానులు

సర్వసాధారణముగా గాజులు మొదలగు మొదటిరకములలోం జేరిన హస్తాభరణ విశేషములు విదేశములనుండి వచ్చుచున్న గాజు సామానులలో పగిలిపోయినవానిని తిరిగి కరగించిన పదార్థముతో తయారు చేయబడుచున్నవి. రెండవరకమునందు గూడ చాలవస్తువులు అట్టి గాజుతోడనే చేయబడుచున్నవి.

గాజు తయారుచేయుటకుం గావలసిన ముఖ్యములగు కోరా పదార్థము లేవియన సిలికా, సోడాకాంపౌండులు, పొటాసు, కాల్చగా నుసియైన బుగ్గి ఇందులో గాజు తయారుచేయుటకు సిలికా ప్రధానద్రవ్యము. సామాన్యముగు నిసుకకే సిలికాయనిపేరు. కాని సిలికా ఘనరూపావస్థలోనున్న క్రొవ్వురాయి, సున్నపురాయి, చెకుముకిరాయి, పిండిరాయి మొదలగు

నవి పొడిచేసి వానినుండి సిలికా సంగ్రహింపఁబడును. పిదప సిలికాను పలువిధములగు రసాయనిక ద్రవ్యములతో కలిపి కరఁగించి పలువిధములగు కాచభేదములు చేయఁబడును. ఇందులో నుపయోగింపఁబడు ముఖ్యములగు రసాయనిక పదార్థములు 1. కార్బొనేట్ ఆఫ్ సోడా, 2. సల్ఫేట్ ఆఫ్ సోడా, 3. సున్నము లేక ఉప్పు, కార్బొనేట్ ఆఫ్ సోడాతో సిలికాను కలిపి చేసిన గాజు పెళుసుగానుండును. కాని దీనిలో సున్నము కలిపినయెడల బలముగా నుండును.

అన్నిరకములయిన గాజు తయారుచేయుట యందును సున్నము ముఖ్యముగా కలుపఁబడవలయును. ఫ్లిట్‌గ్లాస్ కంటియద్దములు - వీని కొఱకై తయారుచేయఁబడు గాజులో బోరిక్ ఆసిడ్ (Boric Acid) గాని, పొటాషియమ్ కార్బొనేట్‌గాని ముఖ్యముగా కలుపఁబడవలయును. మెరుగుదనము తళుకు కావలసిన యెడల సీసము కలుపవలయును. రంగు లేని గాజు కావలసిన యెడల అల్యూమినియమ్ చేర్చవలయును.

హిందూదేశమునందు తయారగుచున్న గాజులో కలుపఁబడు కొరావస్తువు లేవియన్న సిలికా, సున్నము, అల్కలి, సీసము మఱికొన్ని రసాయనిక ద్రవ్యములు, నేలబొగ్గు.

సిలికా, సున్నపురాయి హిందూదేశమునందనేకభాగములయందు విశేషముగా దొరకును. ఉత్తరపుషాన్‌స్టేటులలోని సిల్వర్, లెడ్, జింకు గని యొద్ద సీసము విశేషముగా దొరకును. అల్కలి, సోడియం కాంపౌండ్సు మొదలగు నితర రసాయనిక పదార్థములే హిందూదేశమునందు అరుదుగా లభించుటచే విశేష వ్యయప్రయాసముల కోర్చి విదేశములనుండి తెప్పించు కోవలసియున్నది. వంగదేశమునందు నేలబొగ్గు విశేషముగా లభించినను, ఇతరరాష్ట్రములవారి కదియు నిబ్బందిగానేయున్నది. ఇదిగాక గాజు తయారుచేయుటకు నధికోష్ణప్రదేశము లనుకూలింపవు. పై పరిస్థితులే హిందూదేశమునందు ఈ పరిశ్రమ యింకను అభివృద్ధి కాకుండుట కంతరాయములై యుండవచ్చును.

కాచమణి న్యాయము — గాజురాయి రత్నమున కీభావమువాడుదురు. పరీక్షాకాలమున తెలిసి పోవునని భావము.

కాచవిభుఁడు, విఠలరాజు — వీరిద్దఱు సోదరులు బుద్ధరాజు కుమారులు. ఆంధ్రకవులందు పూర్వకవులలోని వారుగఁ బరిగణింపఁబడిరి వారు తమతండ్రి కోర్కె మేరకు ఉత్తర రామాయణమును ద్విపద కావ్యముగ రచించిరి. వీరి కవితాధోరణి రంగనాథ రామాయణముఁబోలియుండునని తలంపఁబడుచున్నది.

కాచాయనగోత్రము — నిధృవగణము చూడుఁడు.

కాచింగు ఎ టార్టార్ (Catching a Tartar) — తానే యితరులకు లోఁబడుటకు వాడఁబడుచున్న ఉక్తి. కొల్లింట తార్తారులతోడి కలహమున నొక ఇంగ్లాండుదేశపు సైనికుఁడొక తార్తారు సైనికునిఁ బట్టుకొని బిగ్గరగ "నేనొక తార్తారుని బట్టుకొన్నాడ" నని యరచెనట. అతని పై యధికారి 'వాని నాకడకు దెమ్మని' వాఁడు 'నన్నటులరానీయుడ' నెనట. తోడనే యా తార్తారుఁ డా ఇంగ్లాండు సిపాయినీడ్చుకొని తనశిబిరముఁ జేర్చి నిర్బంధించెనట. ఇక్కాలమున నాతఁడరచిన యగపు తానే యితరులకు లొంగిపోవుటం దెల్పు సామెతగానున్నది.

కాచిన చెట్టుకు రాళ్ల దెబ్బలు కాని కాయని చెట్టువై ఎవ్వరు

రాళ్లు విసరుదురు ? ఇట రాతిని విసరుట పండును నేలబడజేయుటకు. ఆంధ్రలోకోక్తి

కాచు (కవిరె)-కవిరె చూడుడు.

కాజపాయనగోత్రము- ఉపమన్యుగణము చూడుడు.

కాజాన్ పురము సీమ - సోవియటు రష్యాలోని తార్తార్ సీమ. ఈ దేశమునందు తోళ్లపని పేరందినది కాజాన్పురపు పాదరక్షలు సుప్రసిద్ధములు

కాజ్మొగొనీ (Cosmogoney) — కాజ్మొలొజీ (Cosmology) చూడుడు.

కాజ్మొలొజీ (Cosmology) -జగత్తునందలి పదార్థ వితతి, ఉన్నది ఉన్నటుల పరిశీలించు కళ. దీనికి గొంత భేదముగల ఇట్టికళయె యగు Cosmogoney జగత్తును అందలి పదార్థము లెట్లుండెనో ఆస్థితి. పిదప మారుట విమర్శించి పరిశీలించు కళయై యున్నది. Cosmology వర్తమాన స్థితిని, Cosmogoney తొల్లింటి స్థితిని విమర్శించు శాస్త్రములు.

కాటకుల గోత్రము—ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములు లలో నొకటి. (వైశ్య గోత్రములు చూడుడు) కాటకుల గోత్రము ద్వ్యాష్ణేయ ౧౮ గోత్రము- దీనిని కాటకుల, కోటకుల, కోలకుల గోత్రమనియు నందురు తొల్లింటి సంస్కృత గోత్రము కణ్వాయనస, కణ్వగణము, కణ్వర్షి, ఆపస్తంబసూత్రము యజుశ్శాఖ, ప్రమాణగ్రంథములు ఆశ్వలాయన సూత్రము,నిర్ణయసింధు, ధర్మసింధు. దాక్షేశుడు దేవత, భార్యరామాంబ, గంగాసాగర సంగమము తపస్థానము, రామాంబుధితటాకము, జపము దశలక్ష, దీపములు ౨౦, క్షేత్రసంఖ్య ౨౦, ఒంటె లొట్టిపిట్ట) దానము, తెల్లకందులు వర్జనీయము.

కాటికికాళ్లు చాచుకు నిద్రింది కి చేయిజాచినట్లు — ఆంధ్రలోకోక్తి

కాటుకగింజల చెట్టు - లా. Epomaae hederaceae ఆంగ్ల Kaladane. కాలాదానా యన హిందూస్థాన్ భాషయందు నల్లగింజలని యర్థము. ఈచెట్టుంగూర్చి అంతగా తెలియదు. ఈగింజలుమాత్ర మీదేశమున దొరకెడివి. వైద్యోపయోగముగ దీని నెఱుంగుదుము. సీటికి కొల్లివిత్తులనియు, జిరికివిత్తులనియు వాడుక నామములుకలవు. ఈచెట్టు జిగురు కాయలలోని గింజలును ఉపయోగింతురు. గింజలనొడించిగాని, కొంచెము వేయించిగాని గుండజేసి లోనికిచ్చిన విరేచనములగును. అట్టిభేగులు శ్లేష్మము, పైత్యము, క్రిములు చక్కగవెడలి, ఏవికారములు, కడుపునొప్పి మొదలగు బాధలు లేక సుఖవిరేచనములగును. చెట్టుజిగురు విరేచనకారియని చెప్పబడినది కాని దీని నితర విరేచనౌషధములందు కలుపుదురు. గింజల చూర్ణము స్వతంత్రముగనే విరేచనముల నొసర్చును.

కాణాద పెద్దనసోమయాజికవి – ఆంధ్రకవులలో నాధునికునిగఁ బరిగణింపఁబడినవాఁడు. నందవరీక నియోగిబ్రాహ్మణుఁడు. ఆశ్వలాయన సూత్రుఁడు. ఆత్రేయసగోత్రుఁడు తిమ్మనార్యపుత్రుఁడు. నిజామురాజ్యములోని గద్వాల సంస్థానపు ప్రభువగు ముష్టిపల్లి సోమభూపాలుని ప్రోత్సాహమున ముకుందవిలాసము, అధ్యాత్మ రామాయణము నను గ్రంథములు రచించినవాఁడు. ఇంకను "శేషశైలేశలీల" యను గ్రంథమును క, ఖ, గ, ఘ, ఙ, చ, ఛ, జ, ఝ, ఞ, ట, ఠ, డ, ఢ, ణ, త, థ, ద, ధ, న, ప, ఫ, బ, భ, మ అను నక్షరము లిరువదియైదు రాకుండునట్లు వదలి రచించెనట. ఈతఁడు

సంస్కృతాంధ్రములందు గొప్ప శబ్దస్వాతంత్ర్యము గలవాఁడు. శబ్దాలంకారమెచ్చుగ తారకవిత్వమున వాడినవాఁడు. చిత్రకవిత్వము, బాధకవిత్వము, శ్లేషకవిత్వము రచించుటయందు ప్రౌఢ. అంత్యనియమముల సొగసు ఈతనికధికము.

కాణాదమతము — దీనికి వైశేషిక మతమనియు పేరు కలదు. తర్క శాస్త్రము నందనను నైయాయిక శాస్త్ర మతమునను చెప్పఁబడిన పదార్థముల కన్న నీ శాస్త్రమున విశేషమను వేఱొక పదార్థమధికముగఁ జెప్పఁబడి యుంట దీనికి వైశేషికమను పేరు గల్గెను.

ఈమతకర్త కణాదుఁడు గాన దీనికిం గాణాదమని పేరు కల్గెను. కణాదునకు కణభుక్ అనియు పేరుగలదట. ఈమహాత్ముఁడు అంతరంజికయను పురము పాలించిన బలశ్రీయను భూపతి కడ నుండెను వాఁడని కొందఱనిరి గాని, నిదర్శనములు సరిగాఁ గానరాకున్నవి. ఈతఁడు గొప్ప విద్వాంసుఁడు, తార్కికుఁడు.

వేదముస్వతఃప్రమాణమై, సర్వధర్మక్రియాప్రతిపాదకమైయున్నది. జగత్తు శాశ్వతములగు పరమాణువులచే నొప్పునది. కాన జగత్తు వస్తుతః సత్యమే గాని మిథ్య కానేరదు. జగత్సంబంధ దుఃఖములును వేదనలై తనకెడిని ప్రాణులు వాని ననుభవించుచుండుదురు. ఆ వేదనానుభవము నుండి తప్పించుకొనుటకు పరమేశ్వరానుగ్రహమే కారణమగును. దానిని శ్రవణమనన నాదుల వలనఁ గల్గించుకొనవలయును.

జగత్తు మిథ్యాజ్ఞానమయమై, సత్యమగు జ్ఞానము మరుగుపడి, నామ రూపములచే నాక్రమింపఁబడిన సత్యమగు జగద్వస్తు సముదాయమంతయు మిథ్యగా భ్రమింపఁజేయుచున్నది. అది లెక్కలేని జగద్వేదనల కాస్పదము గాన ప్రాణులకు వేదనలు తప్పకున్నవి.

మిథ్యాజ్ఞానము నశించినంతనే రాగద్వేషాదులు నశించును రాగద్వేషాది దోషపుంజము లడఁగనేని ధర్మాధర్మ రూపమైన ప్రవృత్తి నశించును. ప్రవృత్తి నశించుట సంభవించిన పిదప దేహప్రాప్తి రూపమగు జన్మ కలుగనేరదు. జన్మనాశన మన దుఃఖనాశనమే. కాన పదార్థ తత్త్వజ్ఞానము దెలుపు విద్యకన్న మిథ్యాజ్ఞానము నంత మొందించు వేరు సాధనము లేదు.

శ్లో॥ ఆగమేనానుమానేన। యోగాభ్యాసబలేనచ।
త్రిధా ప్రకల్పయన్ప్రజ్ఞాం। లభతే యోగ
ముత్తమమ్॥

అని చెప్పఁబడి యుండుట ఆగమ, అనుమాన, యోగధ్యానాభ్యాస బలముచేతను (బ్రహ్మజ్ఞాన) యోగము బడయుట చెప్పఁబడినది.

ఆత్మ, దేహేంద్రియాదులకు వ్యతిరిక్తుని యెఱుంగుట మనన మనియు భావము. ఈభావన అనుమాన సాపేక్ష్యము ఇంక అనుమానము వ్యాప్తిజ్ఞానాపేక్షము, వ్యాప్తిజ్ఞానము పదార్థ వివేకసాపేక్షము గాన, పదార్థ వివేకజ్ఞానము విముక్తి కత్యవసరము. అట్టి పదార్థ వివేక జ్ఞానము గలిగి పరమేశ్వర ప్రసన్నతామూలకముగ లోకవేదనల నుండి తప్పించుకొనఁగల్గుటయె ముక్తి.

ఈమతమునకు కణాద భాష్యము ప్రధాన మతగ్రంథము. ప్రత్యక్ష ప్రమాణము, అనుమాన ప్రమాణము ననునవి రెండు ప్రమాణములు ఈమతము నాస్తిక మతములను ఖండించుటయందు సామర్థ్యము కలది. మననము ప్రధానముగఁ జెప్పఁబడినది. కణాదుఁడు పరమ శైవుఁడని శైవులు స్తుతింతురు.

ఈ మతమున పృథివి, జలము, అగ్ని, వాయువనని నాల్గుభూతములు. ఇవి అనిత్యములుగ చెప్పఁబడినవి. అనగా నీనాల్గుభూతములు పరమాణువు సముదాయములనియు, ఆ

పరమాణుసముదాయ మెప్పటికిని స్థిరముగనుండు ననియు, కాని వాటి పరిణామములు ఒక్కొక్క రూపముం జెందుటతోన ఒక్కొక్కనామముచేం బరగుచు నారూపము నశించునంతనే ఆనామముం గోల్పోవుచు ననిత్యములై అస్థిరములుగ దనరు చుండును. కాన చతుర్భూతాత్మకమగు జగత్తంతయు వస్తుతః సత్యమయ్యు నామరూపములచేం బరగుతరి మిథ్యయై బరగునని యుం జెప్పంబడినది. ఇంక నైదవభూతమగు ఆకాశము (పరమాణువులు వేర్వేఱు రూపములం జెంది వేర్వేఱు నామములచేం బరగుచు నశించుచు మిథ్యయనం బడునట్లుగాక) స్థిరమై ఏమార్పునకు లోంగాక, నశింపక స్థిరముగ నట్లేయుండి సత్యమైయుండు ననియు చెప్పంబడినది. మరియు దిక్కులు, కాలము నను రెంటను నిత్యములుగ నేమార్పును చెందనివిగలవనియు (ఇవి భూతములకన్న వేఱుగ నుండుననియుం) జెప్పంబడినది

ఈ మతమున ఆత్మలు పైకి కనుపింపని యాకారముగలవిగను, నిత్యములుగను, అనేకములుగను, భౌతికశరీరములకన్నను శరీరేంద్రియములకన్నను, వేఱుగ నుండునవిగ చెప్పంబడినవి. ఆత్మలు నశించునవి కావు.

మనస్సు నిత్యము. ఇది జ్ఞానమునకు హేతువగ జెప్పంబడినది. ఇది శరీర, శరీరేంద్రియ, భూత, దిక్, కాల, ఆత్మలకన్న వేఱుగనుండు నదిగ జెప్పంబడినది.

ఈ పంచభూతములు, దిక్కులు, కాలము, ఆత్మలు, మనస్సు నవద్రవ్యములు లేక ద్రవ్యపదార్థములని చెప్పంబడినవి. ఇంక రూపాదులు గుణపదార్థములని పేర్కొనంబడినవి. గుణపదార్థము లిరువదినాలుగు. అవి ౧. రూపము, ౨. రసము, ౩. గంధము, ౪. స్పర్శము, ౫. సంఖ్య, ౬. పరిమాణము, ౭. పృథక్త్వము (అనగా వేర్వేఱుగానుండు స్థితి), ౮. సంయోగము (కలసియుండుస్థితి), ౯. విభాగము (వేఱగుట), ౧౦. పరత్వము (అన్యపదార్థమగుట), ౧౧. అపరత్వము (ఏకజాతి లేక స్వజాతి పదార్థమగుట), ౧౨ గురుత్వము (బరువగుట), ౧౩. ద్రవత్వము, ౧౪. స్నేహము, ౧౫ శబ్దము, ౧౬. బుద్ధి, ౧౭. సుఖము, ౧౮. దుఃఖము, ౧౯. ఇచ్ఛ(కోర్కె), ౨౦. ద్వేషము, ౨౧. ప్రయత్నము, ౨౨. ధర్మము, ౨౩ అధర్మము, ౨౪ సంస్కారము, (పూర్వవాసన లేక స్మృతికి సాధనమగునది యని భావము).

కర్మపదార్థము లైదు ఈ మతమున అంగీకరింపబడినవి అవి ౧. ఉత్క్షేపణము (పైకి ఎత్తుట లేక ఎగురవేయుట), ౨. అవక్షేపణము (క్రిందదించుట లేక పడద్రోయుట, పడుట), ౩ ఆకుంచనము (వంచుట, వంగునట్లుచేయుట లేక వంగుట), ౪ ప్రసారణము (చాచుట, సాగుట, వ్యాపించుట, వ్యాపింపజేయుట), ౫. గమనము (నడచుట, నడపుట లేక జరగుట లేక పోవుట) అనునవి.

సామాన్య పదార్థములు ద్వివిధములు. ౧. పరసామాన్య పదార్థములు, ఉండుట, చేయుట, చూచుట, తినుట మొదలగునవి. ౨. అపరసామాన్యములు - గోత్వము, ఘటత్వము, వృక్షత్వము మొదలగునవి.

కాణ్వగోత్రము — ఉపమన్యుగణము చూడుడు.

కాణ్వ బ్రాహ్మణులు — కాణ్వాయులు చూడుడు, మహారాష్ట్ర బ్రాహ్మణులు చూడుడు.

కాణ్వాంజలిగోత్రము — భరద్వాజ ఉపగణము చూడుడు.

కాణ్వాయులు — కణ్వుని పుత్రుడు. మేధాతిథి (అప్రతిరథుని పౌత్రుడు). ఇతనికి

ప్రస్కందుడు మొదలగు సుతులు జనించిరి. వారందఱు బ్రాహ్మణులైరి. కాణ్వబ్రాహ్మణులు మహారాష్ట్రులలో కొకశాఖ.

కాత్యాయన గోత్రము—భృగుసంతతి (ఆర్ష్టిషేణగణము చూడుఁడు)

కాత్యాయన గోత్రము-కపిఉపగణము చూడుఁడు.

కాత్యాయని గోత్రము — కిధ లేక కధ్యగణము చూడుఁడు.

కాత్యాయనీ తంత్రము — ఇది తంత్ర గ్రంథము. శివప్రణీతముని చెప్పఁబడినది. కాత్యాయనీదేవి అర్చనావిధి విధానము లిందు వివరింపఁబడినవి.

కాత్యాయనుఁడు — యాజ్ఞవల్క్య మహర్షికిఁ గాత్యాయనుఁడని పేరు. వైశంపాయనునివద్ద యజుర్వేదాధ్యయనము చేసి యాతని కపరాధమొనర్చి కోపింపఁబడి, అది యతనికి వదలివేసి తిరుగ సూర్యునిగూర్చి తపమాచరించి యాయనునుండి తిరుగ యజుర్వేదము గ్రహించెను. కాని దానిని శుక్లయజుర్వేదమనియు, వాజసనేయశాఖ యనియు చెప్పుదురు. వైశంపాయనునుండి తిత్తిరి గ్రహించెగాన దానికి కృష్ణయజుర్వేదమనియు, తైత్తిరీయశాఖ యనియు చెప్పుదురు. యాజ్ఞవల్క్యమహర్షి రచించిన గ్రంథమునకు యాజ్ఞవల్క్యస్మృతి యని పేరు. ఇది అష్టాదశస్మృతులలో నొకటి. ధర్మశాస్త్రము. దీనికి విజ్ఞానేశ్వరయోగి మితాక్షర యను వ్యాఖ్యను వ్రాసెను. ఆరెంటికి కలసిన గ్రంథమునకు విజ్ఞానేశ్వరీయమని వాడుచున్నారు. ఇతడు పాణినివ్యాకరణ సూత్రములకు వార్త్తికము (వృత్తి) రచించిన వరరుచికికాత్యాయనుఁడని పేరు కలదు (వరరుచి చూడుఁడు, ఉజ్జయని చూడుఁడు).

కాత్రముగ్రీక ఉపగణము — ఆయాస్య ఉపగణము చూడుఁడు.

కాథ్యరెన్ అర్చిపెలెగో (Catherine Archipelago) — ఈ ద్వీపసముదాయమును Aleestian Islands అనియు నందురు. అలాస్కా ద్వీపప్రాంతములనుండి వ్యాపించిన ౧౫౦ ద్వీపములకు చేరియున్నవి ఇందు కొన్ని అగ్నిశిఖరములు గల పర్వతమయములుగ నున్నవి. కాపురస్తులు ఎస్కిమోజాతికిం జెందిన అలేయూటి తెగవారు.

కాదోవమేక గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

కాద్రవ్యగోత్రము — సాంకృతి ఉపగణము చూడుఁడు.

కాద్రేయగోత్రము- ఆత్రేయగణము చూడుఁడు.

కాద్వాయనగోత్రము— జమదగ్ని వత్స ఉపగణము చూడుఁడు.

కానజింహగోత్రము-ఆత్రేయగణము చూడుఁడు

కానన్(క్యాన్యన్) Canon (Canyan)- నదులు ప్రవహించుచతటి నెత్తని భూప్రదేశమున ఎక్కువలోతుకు భూమిని తెగకోసికొని లోతు గండిగ చేసినచో దానిని అమెరికాదేశమున Canon అనెదరు ఇతరదేశముల నాంగ్లమున Gorge అనిపేరు (నదులు చూడుఁడు).

కానాయనగోత్రము- గర్గఉపగణము చూడుఁడు.

కానాల నరసింహాకవి — ఆంధ్రకవులలో నాధునికులందు పరిగణింపఁబడినవాఁడు. నందవరీక బ్రాహ్మణుఁడు. నియోగి. వాశిష్ఠ గోత్రము. తండ్రి వేంకటేశయ్య. నివాసము

తరిగొండగ్రామము. రచించినది శేషధర్మము, పద్యకావ్యము. ఇది హరివంశములోని యాశ్చర్య పర్వమునందలి శేషధర్మము.

కానికాలమున కఱ్ఱయె పామగునట — ఆంధ్రలోకోక్తి.

కానికూడు తిన్నా కడుపు నిండ వలయును — ఆంధ్రలోకోక్తి

కానుకుల గోత్రము—ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి (వైశ్యగోత్రములు చూడుడు)

కానుకులగోత్రము ఏకాగ్నేయగోత్రము గా-తొల్లింటి సంస్కృత గోత్రము, ఔత్కృష్టస, ఉత్కృష్టగణము, పుండరీకర్షి, ఆపస్తంబసూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథ మాధ్యప్రవరఖండ, సమానగోత్రములు ప్రమదస, పుండరీకస, కామేశుడు దేవత, భార్య కామాంబ, సరస్వతీ తీరము తపస్థానము, కామసరస్సు తటాకము, జపముకోటి, దీపములు ౨౦, క్షేత్రసంఖ్య ౬౦, గజదానము, ఎఱ్ఱముల్లంగి వర్జనీయము.

కానుగచెట్టు (కాగుచెట్టు)- లా. **Dalbergia arborea** అనియు, **Galedupa indica** యనియు, **Pongamia glabra** అనియు, ఆంగ్ల. **Indian Beech**, సం కరజ-కరంజ, కరంజక, చిరబిల్వ, తమ, తమా, తమాల, తమాలక యని పేర్లు. దీనికి చీకటిమ్రాననియు, కాగుచెట్టనియు, గానుగచెట్టనియు వాడుక నామములును కలవు. చేదురుచికలది. చల్లని నీడ నిచ్చునది. దట్టమైన నీడకల్గి చల్లగనుండునది. దీని వేరు, చెక్క, ఆకులరసము, కాయలపై చెక్కలు, లోనిగింజలు (పలుకులు) చూర్ణము, కషాయము, భస్మములుగ నొనర్చి వైద్యులుపయోగించు చుందురు. గింజలనూనెయు వైద్యోపయోగ మైనదే. కాగుగింజలను నీటిలోనూరి పైనిపూసిన సకల చర్మరోగములు నివృత్తి యగుననియు, లోనికిందినిన కుష్ఠురోగము నివృత్తిమగుననియు చెప్పబడినది. ఆకులునూరి కట్టిన పురుగులుపడిన వ్రణములైనను మానుననియు, సమస్త చర్మ వ్యాధులు నివారణమగుననియు, పసరు లోనికిచ్చిన సెగరోగము, నీరుపుబ్బు, అగ్నిమాంద్యము, నీళ్ళవిరేచనములు కట్టుననియు, పూవులందినిన అతిమూత్రవ్యాధి తగ్గుననియు, కాయలపై చెక్క చూర్ణమొనర్చి లోనికిచ్చిన ఎగరొప్పుదగ్గు నివారణమగుననియు, వేరురసము పిచికారీచేసిన భగంధరము నివారణమగుననియు, కాగుపుల్లతో అనుదినము దంతధావన మొనర్చుచుండిన దంతరోగములు నివృత్తిమై దంతములు చిగుళ్ళలో గట్టిపడుననియు చెప్పబడినది. నోటిపూతయు కాగుచెక్కరసమున నివారణమగును. సమూలరసము లేక కషాయము వెఱ్ఱినక్క వెఱ్ఱికుక్కల విషమును హరించునందురు. సగటున కాగుచెట్టువలన కఫము, క్రిములు, ప్రమేహము, కడుపులోని బల్లలు, వ్రణములు, వాతము, రక్తపైత్యము, చర్మరోగములు, యోనిరోగములు నివారణమయ్యెడిని. కాగుపిక్కలనూనె చర్మరోగములన్నిటిని, వాతనొప్పులను నివారించుట యేగాక, లోనికిచ్చిన కుష్ఠురోగమును కూడ నాపునని చెప్పబడినది. కాగుకఱ్ఱలు కాలినధూమము వేడి, కుష్ఠురోగము గల్గించునని తెలిసెడిని.

కాన్మన్ — కానన్ చూడుడు.

కాన్ఫ్యూకస్ — కంఫ్యూటూస్ మతము చూడుడు.

కాన్వాయన గోత్రము — గర్గ ఉపగణము చూడుడు

కాన్వెంటు (Convent) — అబ్బే చూడుడు.

కాన్షన్సుఫండు (Conscience Fund) పశ్చాత్తాప నిధియని దీని భావము. క్రీ. వె. ౧౮౧౧ సంగు పేరూ తాఘ్రా బయల్పడని యొకండు (బహుశః న్యూయార్కు U. S. A. కాపురస్తుడని తలంపబడు చున్నాడు) ఒక డాలరు మూల్యమును వాషింగ్టనులోని ప్రభుత్వ మువారి ప్రజాకీప పుచు తాను ద్రోహమొనర్చి దానిని హరించితి ననియు, పిదప పశ్చాత్తాప పడి దానిని పంపితి ననియు వ్రాసెను. అదియే ఈఫన నిలయపు ఫండు నకు పునాదియుట పిదప నేబది సంవత్సరముల వఱకు ఇట్టిపేరుతో నెవ్వరూ రాలేదు. పిదప ౧౮౬౧ లో ౨,౦౦౦ డాలర్లు పత్రములు అటకేచేః Sorely tried Conscience could no longer endure its burden of Guilt అని యొక లేఖ యుండె నట. పిదప నట్లే చేరుచుండిన ద్రవ్యములన్ని యుం గలసి ఇప్పటికి మూడు లక్షల డాలరులుగ చేరి యున్నదట మఱియు నింకొకరు తన భార్య విదేశమునుండి తెప్పించు కొన్న నగలపై ప్రభుత్వము వారికి చెల్లింపవలసిన సుంకము పన్ను నెగ్గు తప్పించుకొన్నట్లు వ్రాయుచు ౧౮,౬౬, ౯౬౦ డాలరు లంపెనట. ఇది క్రీ వె ౧౯౦౧ సంవత్సరమని తెలిసెడి. ఇక్కింత మొత్తమో కూడి యుండును కాని, యింత డ్యూటీ చెల్లుట కెన్ని నగ లామె కొనెనో వారెంత ధనవంతులై యుం డవలెనో, అయ్యయుండియు నిట్టి నీచ కార్యము కట్లొడంబడిరో ఆశ్చర్యము కలుగక పోదు

కాన్సర్వేటివ్ కక్ష (Conservative Party)-బ్రిటిషు సామ్రాజ్య మందలి రాజకీయ కక్ష. తొందరగ మార్పుజేయ నొల్లనివారు. యూనియనిష్టులతో వీరికి సంబంధములు కలవట.

కాన్‌స్టలేషన్ (Constallation) — ఒకే సంబంధము గల్గినవియు, ఒకేసారి చూడం బడునవియు, ఒక సముదాయముగ నమరిన నక్షత్రముల గుంపునకు కాన్‌స్టలేషన్ అనిపేరు. ఇట్టి వనేకము లాకసమున జూడనగును

పీటినన్నింగుట కాకసమును ఎస్ట్రోనొమీ శాస్త్రజ్ఞులు మూడు భాగములుగ విభజించి, వాటియందు చూడం దగిన కాన్‌స్టలేషనులను పేర్కొని యున్నారు. (ఫిక్స్‌డ్ స్టార్సు చూడుడు) భూమధ్యరేఖ (Equator) చుట్టి పైగానుండు ఆకాశమును పండ్రెండు ఖండములుగ విభజించి, పండ్రెండు కాన్‌స్టలేషనులను వివరించిరి ఈ పండ్రెండు కలసిన మధ్య భాగమును Zodiacal constallation ప్రదేశమని నామకరించిరి. ఇవి జాతు సంబాధమని యిష్టమిమ్ము గ్రీకుపదజన్యమని చెప్పం బడినది ఈ పండ్రెండును భరతదేశపు జ్యోతిష శాస్త్రము నందలి ద్వాదశ రాసుల కన్వయించు చున్నవి. ఇంక దాని కుత్తర భాగము నందు గన్పించు వానిని Northern constallations అనియు, దక్షిణ భాగమునందు గన్పించు వానిని Southern constallations అనియు ననుచున్నారు. ఉత్తరపువి ౩౮ నూ, దక్షిణపువి ౪౭ నూ Constallations కలవందురు

జోడియాకల్ కాన్‌స్టలేషనులు, పండ్రెండు—

౧ Arica- ఆంగ్లమున Ram, మేషరాశి

౨ Taurns- ఆంగ్లమున Bull, వృషభరాశి. ఇందు ప్రధాన నక్షత్రము Aldebaran అని చెప్పబడినది

3 Gemini- ఆంగ్ల Twine, మిథునరాశి. ఇందు ప్రధాన నక్షత్రములు Castor Pollux అనునవి.

౪. Cancer- ఆంగ్ల Crab, కర్కాటకరాశి.

౫. Leo- ఆంగ్ల Lion, సింహరాశి ఇందు Regulus అనునది ప్రధాన నక్షత్రము.

౬. Virgo- ఆంగ్ల Virgin, కన్యారాశి. ఇందు ప్రధాన నక్షత్రము Spica Verginia అనంబడునది.

౭. Libra- ఆంగ్ల Scales, తులారాశి.

౮. Scorpio- ఆంగ్ల Scorpian, వృశ్చికరాశి.

౯. Sagittarius- ఆంగ్ల Archer, ధనస్సు రాశి.

౧౦ Capricornus- ఆంగ్ల Goat. ఇది బహుశః మకరరాశి

౧౧. Aquarius- ఆంగ్ల Water bearer. కుంభరాశి.

౧౨. Pisces- ఆంగ్ల Fishes మీనరాశి.

Northern constallations ౩౪. ఇందు ముఖ్యమైనవి ౧౮ మాత్రము చెప్పంబడినది

౧ Ursa major- ఆంగ్ల Great Bear. ఇది Double star అని చెప్పం బడినది.

౨. Ursa minor- ఆంగ్ల Lesser Bear ఇది Pole Star.

3. Perseus- ఇందు ప్రధాన నక్షత్రము Algenib అని చెప్పంబడినది.

౪. Auriga- ఆంగ్ల Waggoner. ఇందు ప్రధాననక్షత్రము Capella అనంబడునది.

౫. Bootes- ఇందు ప్రధాన నక్షత్రము Areturus అనంబడునదిగా చెప్పంబడినది.

౬. Draco- ఆంగ్ల Dragon

౭. Triangulam- ఆంగ్ల Triangle.

౮. Corona, Borealia- ఆంగ్ల Northern Crown.

౯. Serpens- ఆంగ్ల Serpent.

౧౦. Hercules- ఆంగ్ల With the branch.

౧౧. Lyra- ఆంగ్ల Harp. ఇందు ప్రధాన నక్షత్రము Vega యని చెప్పంబడినది.

౧౨. Sagetta- ఆంగ్ల Arrow.

౧3 Aquila- ఆంగ్ల Eagle. ఇందు ప్రధాన నక్షత్రము Altair అని చెప్పంబడినది.

౧౪. Dulphinus- ఆంగ్ల Delphin.

౧౫. Cygnus- ఆంగ్ల Swan ఇందు ప్రధాన నక్షత్రము Deneb Adege.

౧౬. Cassiopela- ఆంగ్ల Lady in her chair.

౧౭ Pegasus- ఆంగ్ల Winged horse.

౧౮. Andromeda

Southern Constallations ౪౫. ఇందు కొన్నిటి ప్రధానములు చెప్పంబడినవి.

౧. Bridanus- దీనికి ఆంగ్ల River Po. ఇందు ప్రధాననక్షత్రము Achernar అని చెప్పంబడినది.

౨. Cetus- దీని Whale అని ఆంగ్లమున వాడెదరు.

3. Noah's Dove- ఇందు Betelgeuse ప్రధాననక్షత్రమని చెప్పంబడినది.

౪. Orion- ఇందు Canopus ప్రధాననక్షత్రమని చెప్పంబడినది

౫. Argo Navis- దీని Ship Argo అనియెదరు

౬. Leanis major- దీని Greater Dog అనియెదరు ఇందు Sirius నక్షత్రము ప్రధానమని చెప్పంబడినది.

౭. Leanis minor- ఆంగ్ల Lesser Dog. ఇందు Proeyon ప్రధాననక్షత్రమని చెప్పం బడినది.

౮. Hydra- ఆంగ్ల Water Serpent. ఇందు ప్రధాననక్షత్రము Car Hydrae అని చెప్పంబడినది.

౯. Piscis Australia- దీని Southern Fish అనియెదరు ఇందు Fomalhant ప్రధాననక్షత్రమని చెప్పంబడినది.

	1st	2nd	3rd	4th	5th	6th.	Total
	5	16	14	120	183	645	1014
Nor-thern	6	24	95	200	291	635	1251
Sou-thern	9	36	84	190	221	323	863
Totals	20	76	223	510	695	1604	3128

ఇగు నక్షత్రముల మొత్తము.

Zodiacal Constallations		12
Northern	do	34
Southern	do	45
కాన్స్టలేషనుల మొత్తము		91

ఈకాన్స్టలేషను లందలి గోళములకు నక్షత్రములను గూర్చి వివరించు శాస్త్రమునకు ఉరనోగ్రాఫీ అనిపేరు.

ఇటీవలి పరిశోధకులు మరికొన్ని కాన్స్టలేషను లను గల్పించి వానికి Modern constallations అని పేరిడి యున్నారు వీటిలో ౧౩౧ కాన్స్టలేషనులు

Northern Modern Constallations ౮.

౧. Camelopardalis- ఆంగ్ల Giraffe
౨. Canes Venatici-ఆంగ్ల Grey hounds
౩. Coma Berenices- ఆంగ్ల Hair of Berenice
౪. Lacerta- ఆంగ్ల Lizard.
౫. Lio minor- ఆంగ్ల Lesser Lion
౬. Lynx- ఆంగ్ల Lynx
౭. Monocerous- ఆంగ్ల Unicorn.
౮. Vulpecula-ఆంగ్ల Fox and the Goose.

Southern Modern Constallations ౩౨

౧. Antlia (Pneumatica)- ఆంగ్ల Air Pump
౨. Apus- ఆంగ్ల Bird of Paradise.
౩. Carina Argo Navis. ఆంగ్ల Argo.
౪. Chamaeleon- ఆంగ్ల Chameleon.
౫. Circinus- ఆంగ్ల Compass.
౬. Caelum (Cacla Scalptoris)
౭. Columba (Noachi)- ఆంగ్ల Noah's Dove
౮. Crux- ఆంగ్ల Cross
౯. Dorado ఆంగ్ల The Sword Fish.
౧౦ Fornax (Chemica)- ఆంగ్ల Chemical Furnace
౧౧ Grus- ఆంగ్ల Crane.
౧౨ Horologium- ఆంగ్ల Clock.
౧౩ Hydrus- ఆంగ్ల Water snake.
౧౪ Indus- ఆంగ్ల Indian
౧౫ Malusargo navis- ఆంగ్ల Mast of the ship Argo
౧౬ Mensa (Mons Mensae)- ఆంగ్ల Table Mountain
౧౭. Microscopium-ఆంగ్ల Microscope.
౧౮ Musca (Apis Musca Australis).
౧౯. Norma (Quadra Euclidis)- ఆంగ్ల Role or Euclid's Square
౨౦ Octans (Hadleianus)- ఆంగ్ల Hadley's Octant.
౨౧ Pavo- ఆంగ్ల Peacock
౨౨. Phoenix- ఆంగ్ల Phoenix.
౨౩ Pixis Nautica- ఆంగ్ల Mariner's Compass
౨౪ Puppis Argo Navis-ఆంగ్ల Poop of the Ship Argo.
౨౫. Reticulum (Reticulus Rhomboidalis).
౨౬. Sculptor (Apparatus sculptoris ఆంగ్ల Sculptor's workshop.
౨౭. Sextans (Uranie)- ఆంగ్ల Sextant of Urania.

౨౮. Teles Copium-ఆంగ్ల Telescope.

౨౯. Toucan-ఆంగ్ల Toucan American Goose.

౩౦. Trangulam Australis— ఆంగ్ల Southern Trangle

౩౧ Vela Argo Navis- ఆంగ్ల Sails of the ship Argo

౩౨. Volans (Piscis Volans)-ఆంగ్ల Flying fish

కాపత్యుడు — పారియాత్ర పర్వతారణ్యమున వసించిన ఒక బోయకులజుడు ధర్మ గుణసంపన్నుడు.

కాపర్ ఆక్సైడు పరిశ్రమ (Copper Oxide)— సర్వసాధారణముగ నిది Cupric Nitrate మొదలగు Cupric Salts సాంద్ర్యా మక్ నకు Caustic Potash ఎక్కువ భాగముగ కల్పుదురు. పిదప Boiling point వఱకు వేడిగల్పించి ఉడకబెట్టుదురు. దానిని గ్రోగు చేసి కడిగి శుభ్రపఱచి ఎండింతురు ఇది సర్వసాధారణపద్ధతి.

కాపాలమతము — ఇది అతిమార్గిక మతములలో నొకటి అతిమార్గిక మతములు- ౧. పాశుపతము, ౨. మహావ్రతము. 3 కాపాలము నను త్రిమతములుగ నున్నవి. ఈ మూడు మతములందు ఋగ్యజుస్సామాధర్వణాత్మక వేదము పాటింపబడక, ఆగమములను ప్రమాణమగు మతగ్రంథముగ గైకొనంబడినది కాపాలమత మీశ్వరతత్వస్థ రుద్రప్రోక్తమని చెప్పబడినది. ఈమతధర్మము దీక్షనందు విధానము మాత్రము పాశుపత, మహావ్రతమతములనుండి వేఱుగనున్నది. కాని తక్కిన ధర్మములన్నియు నీమూడు మతములకు సమానముగనే యున్నవి. కాపాలమత విధానమున దీక్షనంది ఈ మత ధర్మముమేరకు ఒక్కొక్కదిక్కున జెండానగుర వేయుచు ననగా పతాకధ్వజము వేయుచు నాల్కు ననే భిక్షంగూర్చి తిరిగి సంపాదించుకొనుచు లభించిన భిక్షాన్నాంశుల నొక మనుష్యకపాలము (పుఱ్ఱెక) నందు గ్రహించి భుజించుచుండవలయు నని చెప్పబడినది. ఈ మతమునకు ఈశ్వర తత్వము ప్రధానతత్వమని చెప్పబడినది.

కాపిల మతము — కపిల మహర్షి ప్రవర్తించిన మతము దీనికిబ్రమాణము కపిల సూత్రము. ఇందు ప్రకృతి జగత్సృష్టికి కారణ మనియు పురుషుడు నిర్లిప్తుడనియు మొదలగు సిద్ధాంతములు గలవు మరియు నొక ఉప పురాణమును కాపిలమను పేరుగలదియే కలదు.

కాపీరైట్ (Copyright)—ముద్రణ స్వాతంత్ర్యము లేక ముద్రించుకొను స్వామ్యము. పునర్ముద్రితపుహక్కు (లేక కాపీరైటు) వాణిజ్య సంబాధ పరిభాషాపదము ఒక ముద్రింపఁబడిన అక్షరగ్రంథము గాని, చిత్రముదు గాని ఇతరులు ముద్రించుకొని నిలుపకుండ తన స్వామ్యమును నిలుపుకొనుటకు ప్రభుత్వపు శాసనముద్వారా రక్షణసంకు ఏర్పాటు.

కాప్పటి గోత్రము—లౌగాక్షిగణము చూడుడు. కుండినగణము చూడుడు

కాపులు — తెలగాలు చూడుడు. వీరు మోటాటికాపులు, తూర్పుకాపు లని ఇరుఁ తెఱఁగులుగ నున్నారు. చూడుడు.

కాఫీచెట్టు — లా. Coffea arabica అనియు, Coffea tetrandra అనియు, ఆంగ్ల. Coffee Plant అనియు, సం. అటుత్రి, మ్లేచ్ఛ ఫల అని పేర్లు కాఫీచెట్టుకజ్జ చేతిక్కనుగఁ జేయఁబడుటవలనను, గింజలచూర్ణమును కషాయము దీసి పాలు పంచదార కల్పి త్రాగుటవలనను, ముఖ్యముగ వాడుక నందియున్నది.

కాఫీగింజలను పచనముగ వేయించి చూర్ణము జేసి కషాయము దీయుదురు. దీనికిం బాలు శర్కరలం జేర్చి పానము సేయుదురు. దానికిం గాఫీ యని వాడుకనామము గలదు. శీతలదేశములవారి శరీరములకుంగాఫీ మేలుచేయుననియు, ఉష్ణదేశముల వారి శరీరములకు కాలము గడచినకొలంది కీడు చేసి రోగములం బుట్టించుననియు, ఇంకను ఏదేని లఘుతరముగ నాహారముం దినినపిదప కాఫీ సేవనము మేలుచేసియు, పరగడుపున (కడుపులో నేమియు లేకుండునపుడు) త్రావినకాఫీ దుర్గుణములం గల్గించి రోగములం గల్గించుననియు, సీనమను నే ఘనవైద్యుండు కనిపెట్టియున్నాడు

కాఫీయం దొకవిధమగు విషపదార్థము కలదు. కాఫీగుండపై వేడినీళ్లుపోసిన తోడనే దిగినకషాయము పరిమళయుతమై రుచికరమై యుండెడిని. మఱియు నాలసించిన పిందలివిషమునూడ కషాయమునం జేరుకొని నాలుక జిలజిలలాడునట్లుం జేయును. అ స్త్రీ నాకాఫీ యనారోగ్యకరమని చెప్పంబడినది. కాఫీ చేయు నారోగ్యగుణాతత్వ మెట్టుంగ దగినది. కాఫీవ్యామోహ మెల్లెడల వ్యాపించి యుండుకతన దానిగుణదోషముల రెంటిని వివరించుట ఈగ్రంథము యొక్క కర్తవ్యములలో నొకటియై యున్నది

కాఫీగల్గించు దుర్గుణములు- విరేచనబద్ధము, పైత్యవికారము, నోరు చెరుకకట్టిన ట్లుండుట, కాకజేయుట. దేహము నార్చివేయుట, అతి మూత్రమును, ఉన్మాదమును బలపర్చుట, ఎక్కువ యగునేని మనిస్థుంతమును జెరపి చీకాకుం గల్గించుట.

కాఫీవలనగల్గిన దోషములకు- పంచదారయు, పాలును, శికంజబీనును పరిహారము (విరుగుడు) లని కనిపెట్టంబడినది. కాఫీ అలవాటుపడినవార లకు నల్లమందువలెనే అదేళకు భ్రాంతి దానిపై ననే యుండునట్టి నిర్బంధవాడుకం గల్గియుండెడిని.

కాఫీయందు గల గుణములు- కలరాలోని వాంతుల నివారించును. గర్భవాతము నడంచును. దీపనకారియు బలకారియునై యుండును. నెత్తురు గడ్డలుగుంగల్గెడి పోటు నివారించును. ఉద్ధకము, కునికిపాట్లు రాకుండంజేసి ఒంటికొప్పులను బడలికను నివారించును. శరీరమందలి రక్తములోని వేడిని అడంచును. మఱియును ఆయాసముకల వారికి, ఉబ్బసపుదగ్గు కలవారికి, తలనొప్పి కల వారికి, నరములందలి వికృతి, నరముల నొప్పి, నరముల బలహీనతకలవారికి, పాత్తికముపునకు వ్యాధులుకలవారికి, నీళ్ల విరేచనములగుచుండు వ్యాధికలవారికి, మూలవ్యాధికలవారికి, మూత్ర బద్ధముకలవారికి, రొంప పడిశెములు కలవారికి, అనుకూలమై వారిరోగము యొక్క ఉద్రేకమును తగ్గించును.

కాఫీగింజలం దనేకజాతులు కలవట. అందు నిమ్మగింజలజాతియు, బద్దగింజలజాతియు సర్వసాధారణముగం గానవచ్చుచుండును నిమ్మగింజల జాతి శ్రేష్ఠమైనది కాఫీ అబ్సీనియాదేశమున ప్రప్రథమమున వాడుకలోనికి వచ్చెనట. అట నుండి క్రీ. శ. ౧౫ వ శతాబ్దప్రారంభకాలమున అరేబియాకు తేబడినదట. అట మోచాప్రాంతముల విస్తారము పైరుచేయంబడెనట. మెక్కా నుండి బాబాబూదానను పేరుగల మహమ్మదీయ భక్తుండు భరతదేశమునకు ఇప్పటి మైసూరు రాజ్యములోని దత్తాత్రేయపర్వతమునకుం దెచ్చి యట తాను వసించుట కారంభించెనట. అతండు సుప్రసిద్ధుం డగు భక్తుండగుట మహమ్మదీయ మతస్థు లందఱు నాండాదిగ నాపర్వతమును బాబాబూదాన్ పర్వతమని వాడసాగిరి.

ఆపర్వతమున నాటంబడిన కాఫీపంట అభివృద్ధి నంది, దక్షిణదేశమంతటను కాఫీవాడుక నతిశయింపంజేసి స్థిరపడెను. ఇప్పుడు బాబాబూదాన్ నందు కాఫీపంట మానినను దక్షిణదేశమున

కాఫీవాడకము తగ్గనిస్థితియందు స్థిరపడియున్నది. ఇంక నితరస్థలములందును కాఫీ నాటుచున్నారు. అరవదేశమునుండి ఆంధ్రదేశమునకుం జేరి స్థిరపడి వ్యాపించుచున్నది. అరవదేశస్థులగు కాఫీ హోటల్ యజమానులు ఆంధ్రులకు కాఫీరుచి మప్పిరనియనెదరు.

కాఫరుజాతివారు — దక్షిణాఫ్రికా దేశమున అరబ్బులు దాడివెడలి యెల్లరను మహమ్మదీయ మతమునకుం గలుప బలాత్కరించు తరి దొరకక, లొంగక, తప్పించుకొని దాగియు, మతస్వీకరణ మొనర్పని వారికినసూయతగా నరబ్బులీపేరిడిరట. ఇట్టిజాతులు బెచుయానాలును, బసుటోజాతివారునని తెలియుచున్నది. ఇంకను ఓవాంబోజాతివారును, హెరిటోజాతివారును కూడ కలరనియు, అందఱునుకలసి యఱ్ఱాలమున నలుబదిమైన లక్షలవఱకుండిరని అచటి వారనెదరు. ఇప్పుడువీరికి వ్యవసాయము, పసువులం బెచుట, వేట, వృత్తులుగనున్నవి. వీరినివాసముల సముదాయములకు కాఫర్ కరాల్ అనిపేరు. వీరియందును గొన్ని మతసంస్కారములు కలవట. అత్తగారి నల్లుడు చూడరాదట. స్త్రీలు మగని పేరు వచింపరట. తమపూర్వులం బూజింతురు. వీరిదైవము స్వాజిస్ అంకులంకు లని పేరుగల వాడట. వీరిజనసంఖ్య అభివృద్ధిగాగుచున్నది. వీరు ఎక్సోసా యనుభాషను మాటలాడుదురు. ఆఫ్రికాఖండమున వీరువసించు దేశమును కాఫ్రిస్థానమందురు. ఇంకను దక్షిణముగ కూడ వీరు కలరు. వీరియందు పదునెన్మిది అంతర్భేద శాఖలు కలవందురు. అందొకశాఖ ఎక్కువనల్లనివారు, ఎక్కువపొడుగిడగల త్వాలిగమనులు. వారిశాఖకు షియాపోష్ అని పేరు. వారు మహమ్మదీయ మతమునకు లొంగక నిలచినవారమని గర్వముగం బల్కుచుందురు.

కాఫర్ బ్రెడ్ (Farinaceous Peth)- కాఫరుజాతివారికిది యాహారముగ వాడంబడు చుంట నాంగ్లేయులీపేరిడియున్నారు ఆదేశమునం గల ఒకవిధమగు చెట్టునకు Br ed tree అని పేరుకలదు (కాఫరుజాతివారు చూడుడు). దక్షిణాఫ్రికా యందు విస్తారముగంగలవు. ఇరువది యడుగులదనుక చెట్టుపెరుగును. చాలనలంకార వాతముగ నుండు వృక్షము. దీనినె కాఫర్ బ్రెడ్ వృక్షమనియెదరు

కాఫ్రిస్థానము — ఆశియా ఖండమున చిత్రాల్సంస్థాన రాజ్యమునకును, ఆఫ్ఘనుస్థానమునకుం గాబూలు పరగణాకును నడుమనున్న ప్రదేశము. ఇది ఇప్పుడు ఆఫ్ఘనుస్థానమునకుం జెంది యున్నది (ఆఫ్ఘనుస్థానము చూడుడు).

కాబా దేవస్థానము— ఇది మహమ్మదీయ దేవ స్థానము. ఇస్లాం మత ప్రధాన స్థానము దీనిని బైతుల్లాయని ఖురాను నందు వాడం బడి యున్నది. దైవ గృహ మని యర్థము అరేబియా దేశమునందు, మక్కా నగరమునందు మశీదు ఆవరణమున నడుమగా నున్న కట్టడము. ఇది హాజీ యాత్రా ప్రధాన స్థానముగ నున్నది. నలువది యడుగుల పొడవు, ముప్పది యడుగుల వెడల్పుం గల్గి, ఏబది యడుగుల ఎత్తుగ నిర్మింపం బడిన గదివలె నున్నది దీనికి వెండి రేకు తాపం బడినది. ఒక ద్వారమును, తలుపులు కలవు అవి సదా మూయం బడి యుండి, ఒకతరి పురుషుల కొఱకు, ఒకతరి స్త్రీల కొఱకు, ఒకతరి శుభ్రపఱచుటకును, మూడు సారులు మాత్రము సంవత్సరమునందు తెరువం బడుచుండును.

ఆదిని మొదటి మనుష్యుండగు ఆదము మహాత్ముండు, తోటనుండి వెడల గొట్టం బడిన కతన తొలుత నీ (కాబాయుండిన) తావున నొక

గుడారమునందు దేవుని నారాధించె ననియు, ఆ గుడార మాతని కడకు స్వర్గము నుండియె పంపం బడెననియుం జెప్పం బడినది. సేత్ అను నాయన మన్ను రాళ్లతో కాబా నిర్మించెనట కాని, యది జల ప్రళయపు ముంపునను పడి పోయెననియు, పిదప అబ్రహాము మహమ్మేదును, ఇస్మాయెలు మహమ్మేదును పునర్నిర్మాణ మొనర్చి రనియు, ఇప్పుడున్న కాబా కట్టడము క్రీ శ ౧౬౨౭ నాటి దనియుం జెప్పం బడినది.

ఈ కాబా నిర్మింపంబడియున్నతావు భూమి యొక్క మధ్యభాగమనియు, స్వర్గమునం దిట్టి కాబా యుండినతావునకు దిన్నగా క్రింద భూమిపయినున్నదనియు, ఇస్లాంమతస్థు లనియెదరు. స్వర్గమునుండి ఒక రాతిబడవేయ నది భూమిపై విస్తాపనంబడెననియు వారేయనెదరు ఆ శిల మొదట తెల్లగ పాలవలె నుండెనట. దాని నీకాబాయొక్క కోణముల ప్రతిష్ఠించి యున్నారు దానిని యాత్రస్థులు తాకుచు స్పృశించుచుండ వారిపాపముల పీల్చుకొని ఇప్పుడు నల్లగ కన్పించుచున్నదనెదరు అది కాబా వెలుపలనే వాయువ్యదిశమూల సమర్పింబడి యున్నది. ఈ శిలయే కాబాయొక్క ప్రధానము. ఇది దేవుని కుడిహస్తమువలెనిగం జెప్పంబడినది దీనికొఱకే మహమ్మదీయులు సమాజానర్చు కాలములయందు తిరుగవలయును.

కాబా దేవస్థానముంజుట్టి పిదప నిర్మింపంబడిన మశీదు గొప్ప భవనము. ఇందు బంగారు మలామాపనిగల నిర్మాణములు కలవు కాబాపై నల్లపట్టు గలీబు కప్పంబడుచుండును దీనిని కలీఫాయగు టర్కీ సుల్తా నంపుచుండువాఁడట. దానిపైని ఖురానులోని పవిత్రవాక్యములు జల్తారు బుటేదారీపని చేయుబడును.

క్యాబాలిజమ్ (Cabbalism) — ఇది యొకమతము. ఈమతమున క్రైస్తవమతముతోం గొన్ని సమానలక్షణములు కలవు. కాని ఈ మతస్థులకేగాని యన్వయింపని గూఢార్థములు గల్గియుండును. సాధారణముగ అన్వయించని గూఢార్థపదములకు Cabbalistic sentence అని వాడుక సర్వసాధారణముగ గలదు. కాన గూఢార్థముగ మాటలాడగల ప్రతిభ (శక్తి లేక సామర్థ్యము) ను Cabbalism అనియెదరు. ఇది ఇట్లొక కళగా నేర్పడినది.

కాబాల్ (Cabal)—దీని యుత్పత్తిం గూర్చి ఇట్లు తెలియుచున్నది. తొల్లింట ఇంగ్లాండునందు రెండవ ఛార్లెసుభూపతి పాలనమునగల పరిపాలక సంఘము (Cabinet) నందు Clifford, Arlington, Buckingham, Ashley, Lauderdale అనుపేర్లుగల యైదుగురు సభ్యు లుండిరి. వారిపేరుల ప్రథమాక్షరములం గూర్చి Cabal అనుపదము కూర్పబడి అతిరహస్యమున కర్థముగ నేర్పరుపంబడినదట. Cabalistic అను మాటకు రహస్యశాస్త్రమని యర్థము దీనికన్య భాషాపదములు క్లిక్కు (Clique) అనియు, గూడుపుఠాణీ యనియు, గూఢాలోచన మని యుం దెలిసెడిని.

క్యాబాశాఖ క్షత్రియులు - ప్రమార శాఖ క్షత్రియులు చూడుండు.

కాబూల్ నగరము — ఇది అఫ్ఘను స్థానదేశపు రాజధాని కాబూల్ (కుభా) నదీ తీరము, ఎత్తగు పర్వతపాద పీఠభూమిపై నిర్మింపంబడినది పరిసరములు మిగుల సారవంత ములై ఫలవంతములుగ నుండును. ఇట నుండిన బాలాహిస్సారను దుర్గము భగ్న పఱుపంబడినది. గొప్పవర్తకస్థలమై, పలుబాటలు కలియుతావుగ నున్నది. తివాచులు, పట్టుబట్టలు, ఇంగువ, ఎండినపండ్లు ఇట విస్తారముగ నమ్మఁడు బోవును.

తైమూర్ లేక తామర్లేన్ చే పట్టుకొనబడి క్రీ. శ. ౧౩౯౮ న ఈదేశపు రాజధానిగఁ జేయం బడినది. నాదర్షా దీనిని ౧౭౩౯ లో పట్టుకొని మొగలాయి రాజ్యమునకు ప్రధాన నగరముగ జేసెను. కాని ౧౭౪౭ లో నిది ఆఫ్ఘను రాజధాని యైనట్లు నిదర్శనములు కలవు. అటులే నేటికిని నిలచియున్నది ఎనుబది వేల ప్రజలు నివసించు పట్టణము.

కామంతకగోత్రము— కుశికగణము చూడుడు.

కామందకము — రాజనీతిని దెల్పెడి యొక యుద్గ్రంథము.

కామకాయనగణము — ఇది విశ్వామిత్ర సంతతిలోని యొక గణము కామకాయన గణమున ౬ గోత్రములు కలవు ౧ కామకాయన, ౨ కాలకాయన, 3. దేవశ్రవస, ౪. దైవతరస, ౫ విశ్వామిత్ర, ౬. క్రౌమత ఈ కామకాయనగణమునందలి గోత్రములకు ప్రవర రూపములు ౨. ౧ విశ్వామిత్ర, మాధుశ్ఛందస, అజ ౨. విశ్వామిత్ర, అశ్మరథ్య, వాధూల.

కామకాయనగోత్రము — కామకాయనగణము చూడుడు భరద్వాజశుపగణము చూడుడు.

కామకాయనిగోత్రము- అశ్మరథ్య గణము చూడుడు.

కామకోటి క్షేత్రము లేక పీఠము- దక్షిణదేశములోని చెంగల్పట్టు మండలములోని కాంచీపురము. దీనిని సర్వసాధారణముగ కంచి యనెదరు. ఇటంగల కామాక్షీ దేవస్థానమును కామకోటి పీఠమనెదరు. ఇందు చిదగ్నికుండము శ్రీచక్రము కలదు. కామాక్షీదేవి యిట పంచ ప్రేతాసనాసీనయై లలితా సహస్రనామముల లక్షణములచే దనరును.(కాంచీపురముచూడుడు). కాంచీపురము విష్ణుకంచి యనియు, శివకంచి యనియు రెండుభాగములు. విష్ణుకంచిని చిన్న కంచి యనియునందురు. ఇందు దివ్యతిరుపతి యగు వరదరాజస్వామి దేవస్థానమొక చిన్న మెట్టపై నున్నది (దివ్యతిరుపతులు ౧౦౮ చూడుడు). శివకంచియందు ఏకాంబరనాథ దేవస్థానము కలదు. ఏకాంబర శివలింగమును పృథ్వీలింగమందురు. (పంచభౌతిక లింగములు చూడుడు). శివలింగమునకు ఉదకముచే నభిషేకించక పుష్పములతోనే యభిషేకింతురు. కామాక్షీ దేవస్థానము శివకంచియందే వేఱుగ నున్నది. ఈమెను ఏకాంబరేశ్వరుని దేవియనుచున్నారు. కాంచీపురము తొల్లింట నొకప్పుడు చోళదేశపు రాజధానిగ నుండెను. కామాక్షీదేవాలయము శంకరభగవత్పాదులనాటి ఆలయమై యున్నది.

కామధేనువు - సురభి చూడుడు

కామనూరికృష్ణయ్య కవి - ఆంధ్ర కవులలో నాధునికులుగా పరిగణింపబడినవాడు. నందవరీక నియోగి బ్రాహ్మణుడు. తండ్రి పేరు గోవిందరాజు

రచించినది ఇందుమతీ పరిణయమను ప్రబంధము. ఇది కాళిదాస మహాకవి రచించిన రఘువంశ కావ్యములోని యొక కథ.

కామరూపదేశము - కామరూప దేశము ఇప్పటి అస్సాందేశమందలి గౌహతిపుర ప్రాంత దేశము. బ్రహ్మపుత్రా నదీతీరము. ఇప్పటి గౌహతిపురముకడ పురాతనపు దిబ్బలు, పెద్ద కొలతలుగల కోటగోడల యానవాళ్లు, తొల్లింటి కామరూప దేశపు రాజధాని యగు ప్రాగ్జ్యోతిషము లేక ప్రయాగజ్యోతిష పురపు ఆనవాళ్లు గలవు. నరకాసురుడును, అతని సుతుడు భగదత్తుడు నీదేశ మేలిరి. ఈ ప్రశంస

మహాభారతమున గలదు. ఆనాటి దేవస్థాన మొక పాటి కొండపై నున్నది. దేవిని కామాఖ్య యనియు, కామరూపిణి యనియు నందురు. ఈశక్తిపీఠపు ప్రశంస దేవీభాగవతము ౮ ౧౧ యధ్యాయమున కలదు. ఈ దేవస్థానము నుండియే ఈ దేశమునకీపేరు గలిగినదందురు. అచట బ్రహ్మపుత్రానది మధ్య నొక శిలాద్వీపముపై కామేశ్వర శివలింగము లేక ఉమానందస్వామి దేవస్థానము కలదు.

ఈదేశమున కుత్తరముగ భూతానగ దేశము (ఇప్పటి భూతాన్ దేశము) ఒకప్పుడిందు చేరియుండెనో యప్పుడు వేలాగ నుండియు ఉత్తరపు హెల్లగ నుండెనని చెప్పబడినది. ఇంకను మణిపూర్ జయంతియము, కాచార్, మైమన్సింగులోని భాగములు, సిల్హెట్టు పరగణాలు అంతగనో కొంతగనో ఇందు చేరుచు తిరిగ విడిపోవుచు నుండె ననియు భగదత్తుని పాలనకాలమున రంగపూరు పరిసరములు కూడ నిందు చేరి యుండెననియు అందుకు రంగపూరుకడ భగదత్తుని దేశనివాస భవనము (Country House) ప్రబల నిదర్శనమనియు తెలియుచున్నది.

కామాఖ్యగిరికి నీలకపర్వత మనియు, నీలకూట పర్వత మనియు వాడుక పేర్లు. కాళికా పురాణము = ౨ అధ్యాయమున చెప్పబడినవి.

నీలధ్వజుండను కామరూపదేశ నృపతి కామాతపురమను క్రొత్త రాజధానిని కట్టించె నట. ఇది యిప్పుడు కామాతాపురమను పేరం బరగుచు రంగపూరు జిల్లాయందు కుచ్ బీహారు సంస్థానపు హద్దున నున్నది. మఱియు నీ కామోత్పురము బ్రహ్మపుత్రానది కుత్తర తీరమున అశ్వక్రాంత పర్వతోపరిభాగమున కలదట. శ్రీకృష్ణుండు నరకాసురునితో యుద్ధమొనర్చినటాపుగ బ్రహ్మపురాణము ౫౧ యధ్యాయమునను, బృహద్ధర్మ పురాణము మధ్యఖండము ౧౦ యధ్యాయమునను కలదు.

మహాభారత ఉద్యోగపర్వమున భగదత్తుడు సుయోధనుని మిత్రునిగ జెప్పబడినది. యోగినీ తంత్రమను గ్రంథమున నరకాసుర సంతతిం గూర్చి కొంత వివరింపబడినది. Journal of Asiatic Society of Bengal 1838 - P. 5 నందు మైనావతీ సుతుండగు గోపీచంద్రుని చరిత్రము, అతనిసుతుండగు గవచంద్రుని చరిత్రము వివరింపబడినవి. వీరందఱును కామరూప దేశమేలిన వారే.

క్రీ. శ. ౧౩ వ శతాబ్దమున ప్రారంభ కాలముననే తూర్పుదిక్కునుండి అహోంవంశ నృపతులు ఆసామునకు చేరిరనియు చెప్పబడినది. కొందఱు పరిశోధకులీఅహోంసంతతి నృపతులు నరక సంతతి వారని తెల్పుచున్నారు. అహోంసంతతి నృపులం గూర్చి కాళికా పురాణము ౩౭ యందు ప్రశంస కలదు.

కామరూప దేశపు ఈశాన్య దిక్పరిమాణమున దల్పని నదీతీరమున త్రామ్రేశ్వరి దేవస్థాన ముండెననియు, ఆదేవి గుడి రాగిరేకులచే చేయబడిన దనియు బుచానన్హామిల్టను నుడివి యుండినటుల Journal of Asiatic Society of Bengal 17 P 462 యందు కలదు. మఱియు అశ్వక్రాంత పర్వత ప్రశంస యోగినీ తంత్రమను గ్రంథమున ఉత్తరఖండము మూడవ అధ్యాయమున కలదు.

కామలగోత్రము — జమదగ్నివీథా ఉపగణము చూడుడు.

కామలాయనగోత్రము – అశ్మగర్భ్య గణము చూడుడు.

కామశాస్త్రము—ధర్మార్థకామమోక్షములను పురుషార్థములలో కామము మూడవది. కామము అన కామించునది, కోరునది యని యర్థము. శరీరేంద్రియములచేత నపేక్షింపబడు

విషయానుభవసుఖకాంక్ష యని భావము. ఇది సుఖాతిశయమువలన నైహికముగను, సంతానము గనుటవలన ఆముష్మికముగను ఫలప్రదమైనదని చెప్పఁబడినది. మన్మథుఁ డధిదేవతగాఁగల పురుషార్థము. విశాలాక్షునిచే రచింపఁబడిన వైశాలాక్షమను పేరుగల దండనీతిశాస్త్రములో నీకామశాస్త్ర మొకభాగ మని చెప్పఁబడినది.

కామశాస్త్రము కృతయుగమున వేయియధ్యాయముల గ్రంథ మునుండెనఁట. త్రేతాయుగమున శ్వేతకేతు వను ఋషి ఏనూరధ్యాయములుగ సంగ్రహించెనఁట. ద్వాపరయుగమున బాభ్రవ్యర్షి దానిని ౧౫౦ అధ్యాయములుగ క్లుప్తపఱచెనఁట. పిదప దానినే దత్తకర్షి, చారాయణర్షి, సువర్ణనాభర్షి, ఘోటకముఖర్షి, గోనర్దీయర్షి, ఘోటకకాపుత్రుఁడు, కూచిమారుఁడు సప్తాధికరణగ్రంథముగ బాభ్రవ్యర్షి కృతగ్రంథమునుండి ఇంకను క్లుప్తపఱచి అందఱు తలకొకయధ్యాయము చొప్పున ఏడ్గురు ఏడధ్యాయములు రచించిరఁట. దానికి వాత్స్యాయనుఁ డనుపేరున చాణక్యుఁడు సూత్రములుగఁ జేసి, ముప్పదినాలు గధ్యాయములుగ సప్తాధికరణ శాస్త్రగ్రంథమును రచించెనఁట దానికే వాత్స్యాయనకామసూత్రము లని పేరు

ఈగ్రంథమునకు వజ్రభృద్ధరాచార్యుఁడు భాష్యము రచించియున్నాఁడు. దానికి భాస్కరనృసింహశాస్త్రి వృత్తిగ్రంథమును రచించెను. పిదప సద్దానికే జయమంగళ వ్యాఖ్యయు రచింపఁబడెను.

ఈగ్రంథమును మాతృకగాఁగైకొని పెక్కండ్రు కవులు శ్లోకరూపమునఁ గొక్కోకము, రతిరహస్యము, అనంగరంగము, కామకళానిధి మున్నగు వేర్వేఱు కామశాస్త్రగ్రంథములను రచించిరి. ఇవియన్నియు సంస్కృతశ్లోకములు. అందు వైశ్యదత్తుఁడు రచించిన కొక్కోకమును తెనిగించి ఎఱ్ఱన యను నొక కవి కళాశాస్త్ర మను గ్రంథము నాంధ్రపద్యముల రచించియున్నాఁడు.

కామశాస్త్రమునుండి తెలియదగినవి స్త్రీపురుషుల సంగమము (రతి) లందలి కార్యవిధాన ధర్మమర్మములు అవి ఎనుబదినాల్గు విధముల సంగమములును, వాటి కంగము లగనో లేక ఉపాంగములుగనో అనుబంధములుగ వాడఁదగిన ఆలింగనములు, చుంబనములు, దంతక్షతములు, నఖక్షతములు, సీత్కారములు, తాడనములును ఈసాంగత్యమున నెఱుఁగఁదగిన మఱికొన్ని ఇతర విషయములునై యున్నవి. వాటినిగూర్చి తెల్పబడును

సంగమములకు రతులనియు, బంధనములనియు పేరులు కలవు. అవి (౧) ఉత్తానకరణ బంధములు (వెల్లకిల పరుండగా పైకొని రమించు విధానములు ౪౧). (౨) తిర్యక్కరణబంధములు (ప్రక్కగ నభిముఖులై పరుండి రమించు విధానములు ౮) (3) స్థితకరణబంధములు (కూర్చుండి పైకొని రమించు విధానములు ౮). (౪) ఉత్థితకరణబంధములు (గోడ మొదలగువాట్ల కానించి నిలచి రమించువిధానములు ౬) (౫) వ్యానకరణబంధములు (తిర్యగ్జంతువులవలె పైకొని రమించువిధానములు ౧౦). (ఇవి అదూషితము లందురు). భావదూషితములు ౧౧ ను కల్పి ౮౪. ఇటుల బంధములు ౮౪ చెప్పఁబడినవి. మతాంతరములుగ చిత్రబంధములు మూడును విపరీతకరణములు నాల్గునుగూడ చెప్పఁబడినవి.

వీటి కనుబంధములగు ఆలింగనములు- జాతస్మరాలింగనములు, అజాతస్మరాలింగనములు అని ద్వివిధము. అవి ౧౨ విధములు.

చుంబనములు ౧౫- దంతక్షతములు సప్తవిధభేదములును, నఖక్షతములు ఆరు విధములుగఁ జెప్పఁబడినవి.

బంధములు.— ౧ ఉత్తానకరణబంధములు ౪౧ విధములు- ౧ గ్రామ్యబంధము, ౨. నాగరబంధము, ౩ ఉత్ఫుల్లకము, ౪ విజృంభితబంధము, ౫. ఇంద్రాణికము, ౬. ఇంద్రకము, ౭ పార్శ్వసంఘటితము, ౮. ఉత్తానసంఘటితము, ౯ పీడితము, ౧౦ వేష్టితము, ౧౧ బాడబికము, ౧౨. ఉద్భుగ్నకము, ౧౩ ఉరస్ఫుటనము, ౧౪. అర్ధాంగపీడితము, ౧౫. జృంభితబంధము, ౧౬ ప్రసారితబంధము, ౧౭ వేణువిదారితము, ౧౮. శూలచితబంధము, ౧౯ కార్కటకము, ౨౦. ప్రేంఖాయితము, ౨౧ పద్మాసనము, ౨౨. అర్ధపద్మాసనము, ౨౩ బంధురితము, ౨౪. నాగపాశబంధము, ౨౫ సంయమనబంధము, ౨౬ కౌర్మకబంధము, ౨౭ పరివర్తనము, ౨౮. నిష్పీడితబంధము, ౨౯ సమపాదబంధము, ౩౦. త్రివిక్రమబంధము, ౩౧ వ్యోమపదబంధము, ౩౨ స్మరచక్రబంధము, ౩౩ అవిదారితము, ౩౪ సౌమ్యబంధము, ౩౫ అజృంభితము, ౩౬ నౌకము, ౩౭ ధనుర్బంధము, ౩౮ కీరపాదము, ౩౯. సాచీముఖము, ౪౦ అర్ధచంద్రబంధము ౪౧ ఉపాంగబంధము.

౨ తిర్యక్కరణబంధములు ౮ విధములు ౧. సముద్గకబంధము, ౨ పరివర్తితబంధము, ౩. సమాంగబంధము ౪ అభిత్రికము, ౫. సంపుటబంధము, ౬. వేణుకబంధము, ౭. కుక్కుటబంధము, ౮ మాసితబంధము

౩ స్థితకరణబంధములు ౮ విధములు - ౧. యుగపదబంధము, ౨. విత్థరితము, ౩. మార్కటము, ౪ ఘట్టితము, ౫. సమ్ముఖీకరణము, ౬. ప్రస్ఫుటబంధము, ౭. ఉద్గ్రీవబంధము, ౮. జాఘనబంధము.

౪. ఉత్థితకరణబంధములు ౬ విధములు- ౧. జానుకూర్పరము, ౨. సింహవిక్రమము, ౩. కీర్తిబంధము, ౪. ద్వితలబంధము, ౫. పార్శ్వవేష్టితము, ౬. ధృతబంధము.

౫. వ్యానకరణబంధములు ౨౧ ఇవి అదూషితములనియు, భావదూషితములనియు ద్వివిధము.

(౧) అదూషితవ్యాన కరణబంధములు ౧౦ విధములు- ౧ వ్యానతము, ౨. నివతము, ౩ నిఘాతకబంధము, ౪. చటకవిలసితము, ౫. జుష్టబంధము, ౬. వరాహఘాతికము, ౭. వృషాభిఘాతకము, ౮ ధైనుకము, ౯. ఇభము (ఏనుగు), ౧౦. మార్జాలబంధము. (౨) భావదూషి వ్యానకరణ బంధములు ౧౧ విధములు- ౧ సార్గాలబంధము, ౨ గార్దభబంధము, ౩. ఔష్ట్రము, ౪. పౌండరికము, ౫. విపరీతబంధము, ౬ ఐణబంధము, ౭. పారావతబంధము, ౮. మయూరబంధము, ౯. మహిషకబంధము, ౧౦. భేరుండబంధము, ౧౧ గరుడబంధము

మతాంతరమున చిత్రబంధములు రెండు- ౧ సంఘాటబంధము, ౨ ఉపపదబంధము.

విపరీతకరణ బంధములు (మతాంతరమున) నాలుగు ౧ పురుషాయితము, ౨. భ్రమరబంధము, ౩ ఉద్గతబంధము, ౪. ప్రేంఖావతీబంధము.

ఈ చౌశీతి (ఎనుబదినాలుగు) బంధముల కనుబంధములుగ ఆలింగన, చుంబన, దంతక్షత నఖక్షత, సీత్కార, తాడనములు గలవని మున్ను వివరింపబడినవి. వాటిని వివరింతుము.

౧ ఆలింగనములు ౧౨. ఇవి జాతస్మర, అజాతస్మర లని ద్వివిధము. (౧) జాతస్మరాలింగనములు(ప)మత్త పూర్వకముగునవి)౮ విధములు- ౧. లతావేష్టితము, ౨. వృక్షాధిరూఢము, ౩. తిలతండులము, ౪. నీరక్షీరము, ౫. ఊరూపగూహనము, ౬. జఘనోపశ్లేషము ౭. కుచాశ్లేషము, ౮. లాలాటకము.

(౨) అజాతస్మరాలింగనములు (అప్రయత్నముగ సంభవించినతరి చేయు నాలింగనములు) ౪- ౧. స్పృష్టకాలింగనము, ౨ విద్ధకాలింగనము, ౩. ఘృష్టకాలింగనము, ౪. పీడనము.

౨ చుంబనములు ౧౫, చుంబన స్థానములు ౧౦- ౧ నేత్రములు, ౨. అధరము, ౩. కుచములు, ౪ గళము, ౫. చెక్కులు, ౬. నాశికము, ౭. లలాటము, ౮. హస్తమూలములు, ౯. నాభి, ౧౦. మర్మావయవము

చుంబనములు ౧౫- ౧. నమితచుంబనము, ౨ స్ఫురితము, ౩ ఘటితము, ౪. భ్రాంతచుంబనము, ౫. తిర్యగచుంబనము, ౬. పీడితచుంబనము, ౭ విఘటితము, ౮. అధరచుంబనము, ౯ ఉత్తరచుంబనము, ౧౦. సంపుటచుంబనము, ౧౧ అనాదరనము (అనువదనము), ౧౨ అస్వర్థము, ౧౩ ప్రాతిబోధకము, ౧౪ ఛాయికము, ౧౫ క్రాంతికము.

౩. దంతక్షతములు ౭- ౧. మూఢకము, ౨. ఉచ్ఛూనకము, ౩ ప్రవాళమణి, ౪. బిందుకము, ౫. మణిబిందుమాల, ౬. ఖండాభ్రకము, ౭ కోలచ్చూరితము లేక కోలచర్వితము.

౪. నఖక్షతములు స్థానములు ౯- ౧. హస్తములు, ౨. ఊరువులు, ౩ బాహుమూలములు, ౪. ఊరుమూలములు, ౫. జంఘములు, ౬. పిరుదులు, ౭. హృదయము, ౮. కంఠము, ౯. వక్షస్థలి.

నఖక్షతకాలములు ౪- ౧. దూరదేశయాత్రాసమయము, ౨. భ్రాంతినొందినసమయము, ౩. నుత్తిల్లినసమయము, ౪ కోపముగల్గినసమయము.

నఖక్షతములు ౬- ౧. వర్ధిష్ణత లేక చురితము, ౨. అనువినత లేక అర్ధచంద్రము, ౩. మృదుత లేక మండలకము, ౪. ఉజ్వలిత లేక మయూరపదము, ౫. నిశేఖిత లేక శశప్లుతము ౬. స్ఫుటిత లేక కుముదపత్రము.

౫. సీత్కారములు లేక రతిధ్వనులు ౯ - ౧ సీత్కృతధ్వని, ౨. ఉత్కృతధ్వని, ౩. పూత్కృతధ్వని, ౪. హుంకృతధ్వని, ౫. శ్వసితధ్వని, ౬. రోదనధ్వని, ౭ స్తనితధ్వని, ౮. ఛూత్కృతధ్వని, ౯ మణితధ్వని

౬. తాడనములు ౨ విధములు - ౧ సమతాడనము, ౨ ముష్టితాడనము. తాడితాంగములు- ౧. శిరము, ౨. రొమ్ము, ౩ పార్శ్వము, ౪. వీపు, ౫. గుహ్యాంగము

౭ కూజితములు ౫ - ౧. మయూరకూజితము, ౨. మరాళకూజితము, ౩ కోకిలాకూజితము, ౪. పారావతకూజితము, ౫ లకుముకి

కళలు ౬౪ - ఇవి ౧ ఔపరిష్టము ఎన్మిది విధములు, ౨ దంతక్షతములు ఎన్మిదివిధములు, ౩ నఖక్షతములు ఎన్మిదివిధములు, ౪. సంప్రవేశనము లెన్మిదివిధములు, ౫. గళస్వనము లెన్మిదివిధములు, ౬. పురుషలీల లెన్మిదివిధములు, ౭. చుంబనము లెన్మిదివిధములు, ౮. ఆలింగనము లెన్మిదివిధములుగలసి యరువదినాల్గును కామశాస్త్రకళ లనంబడును.

కళాస్థానములు - ప్రథమదినమున తలయందు కళయుండును. రెండవదినమున ఎదురొమ్ము, ౩ వ దిన చేతులు, ౪ వ దిన. కుచములు, ౫ వ దిన తొడలు, ౬ వ దిన. నాభి, ౭ వ దిన. నుదురు, ౮ వ దిన. కడుపు, ౯ వ దిన. పిరుదు, ౧౦ వ దిన. వీపు, ౧౧ వ దిన. చంకలు, ౧౨ వ దిన. మర్మస్థానము, ౧౩ వ దిన మోకాళ్లు, ౧౪ వ దిన. పిక్కలు, ౧౫ వ దిన. పాదములు, ౧౬ వ దిన. బొటనవ్రేలు కళాస్థానములనియు, ౧౭ వ దినము మొదలు తిరుగ ఋతుమతి యగువఱకు స్త్రీలు నిష్కళావంతులనియుం జెప్పఁబడినది.

కామశాస్త్రమునందింకను ఎఱుంగఁదగినవి ప్రేమలు ౫ - ౧. అభ్యాసయోగప్రేమ, ౨. అభి

మానజప్రేమ, ౩. సంప్రత్యయోగప్రేమ, ౪. వైషయికయోగప్రేమ, ౫. స్వభావసాత్వప్రేమ.

దశావస్థలు (౧౦)- ౧. కనులఁజూచుట, ౨. మనస్సంగమమగుట, ౩. తలంపుగల్గుట, ౪. జాగరమగుట, ౫. కృశించుట, ౬. అన్యములందు విముఖత కల్గుట, ౭ సిగ్గుదూరమగుట, ౮. ఉన్మాదము గల్గియుండుట, ౯. మూర్ఛ జెందుట, ౧౦. చావునకుఁ దెగించుట.

స్త్రీల జవ్వనభేదములు -

౯ వ సం॥ మొ॥ ౧౨ వఱకు లేతజవ్వనము గౌరి
౧౨ ,, ౨౦ ,, నెరజవ్వనము బాల
౨౦ , ౩౦ ,, నిండుజవ్వనము ముగ్ధ
౩౦ ,, ౪౦ ,, మించుజవ్వనము విదగ్ధ
౪౦ ,, ౫౦ ,, బలజవ్వనము ప్రగల్భ
౫౦ ,, తరువాత వీడుజవ్వనము ఇచ్ఛామతి

మతాంతరమున జవ్వనములు- ౧౬ సంవత్సరములవఱకు బాలయనియు, పిదప ౩౦ వఱకు యౌవనియనియు, పిదప ౫౦ వఱకు ప్రౌఢయనియు, పిదప లోలయనియుం జెప్పఁబడినది.

చతుర్విధ ప్రీతులు ౧. అభిమానప్రీతి, ౨ విభవప్రీతి, ౩. సదృశప్రీతి, ౪. విషయప్రీతి

మోహములు ౪. ౧ లజ్జామోహము, ౨. విభవమోహము, ౩ కరుణామోహము, ౪. మోహము. మతాంతరమున కూర్మమోహము త్తమమనియు, మత్స్యమోహము మధ్యమమనియు మృగమోహ మధమమనియుం జెప్పఁబడినది.

నాయక చతుష్టయము- ౧. అనుకూలుఁడు, ౨ దక్షిణుఁడు, ౩. ధృష్టుఁడు, ౪. శఠుఁడు.

నాయకసఖులు- ౧ విటుఁడు, ౨. విదూషకుఁడు, ౩. పీఠమర్దుఁడు, ౪. చేటుఁడు.

పురుషజాతులు- ౧. పాంచాలుఁడు, ౨. కూచిమారుఁడు, ౩. భద్రుఁడు, ౪. దత్తుఁడు. మఱియు శశజాతి, వృషభజాతి, తురగజాతి యని యవాంతరజాతులు చెప్పఁబడినది. స్త్రీజాతులు పద్మిని, చిత్తిణి, శంఖిణి, హస్తిని యనియు, అవాంతరజాతులు హరిణీజాతి, తురగీజాతి, హస్తినీజాతి యనియుం జెప్పఁబడినది.

కామశిగోత్రము — శాండిలగణము చూడుఁడు.

కామతిష్ఠగోత్రము— ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి (వైశ్యగోత్రములు చూడుఁడు). కామశిష్టసగోత్రము, ఏకార్షేయగోత్రము (౪౦) గొల్లింటి సంస్కృతగోత్రము కాంతేయస, కుంతేయగణము, కామ్యకర్షి, ఆపస్తంబ సూత్రము, యజుశ్శాఖ, ప్రమాణ గ్రంథమాద్య ప్రవరఖండ, సమాన గోత్రము కామ్యకస, పూర్ణేశ్వరుఁడు దేవత, సుగోత్రకామభార్య, కాళిందీ తీరము, తపస్థానము, కామాంబుధి తటాకము, జపము అర్బుదము, దీపములు ౨౦. క్షేత్రసంఖ్య ౩౮. స్వర్ణదానము, కర్పూరము, కందమూలము వర్జనీయములు.

కామా (Comma) - ఇదియాంగ్ల భాషా సాంగత్యము నుండి యాంధ్రభాష లోనికి తెచ్చికొనిన ఒకగురుతు కొంచెపు ఆపుదలను సూచించును. వ్రాతలందిది కేవలము అర్థాన్వయము కొఱకె ఉపయుక్తమని యెఱుంగునది. వాక్యసంగము లందిది, ఊపిరి తీసి కొనుటకు అర్థస్థలముగ అర్థాన్వయమును స్పష్టము గదెల్పు తావుగ నుండెడిని. ఇది వాక్యములోని దని ఎఱుంగునది.

కామాఖ్య — కామరూపజిల్లా (అస్సాము దేశము) ప్రధాననగరమగు గౌహతి పరిసరముల నీలకూటపర్వతముపై కామాఖ్య లేక కామరూపిణీదేవి పీఠము. దీనింగూర్చిన ప్రశంస బృహద్ధర్మ పురాణము ౧, ౧౪ యందుకలదు.

(కామరూపదేశము చూడుడు). పంజాబుదేశము నందు దేవికానదీతీరమున నిదేపేరుగల దేవి దేవస్థానము కలదు. ఇది దేశప్రసిద్ధ దేవస్థానము. దీనింగూర్చిన ప్రశంస పద్మపురాణము సర్గ ౧౧ యందుగలదు.

కామానది — దీని పూర్వచరిత్ర సరిగ తెలియదు

తొల్లింటి యార్యుల కాలమున దీనిపేరు కామ్యద లేక కామద యని యుండియుండనోపు. ఇప్పుడు కునార్ అనెదరు. ఇది ఋగ్వేదమున నివర్ణింపబడిన కుభా నది (గ్రీకులు కాఫెన్ అనియు, ఆఫ్గన్ మ్లేచ్ఛులు కాబూల్ అనియు నందరు) యందు సంగమించెడిని కునార్నదికి అర్రియన్ చారిత్రకుడు చోయీస్ అని పేరిడెనని Journal of Asiatic Society of Bengal of 1840 p. 472 లో గలదు.

కామాశ్రమము — బాలియాజిల్లా లోని కొరంతేడి యనంబడు తావున కుత్తరముగ నెన్మిదిమైళ్ల దూరమున కారోన్ అనంబడు తావునంగల కామఆశ్రమము. ఇది పరమేశ్వరుడు మన్మథుని తననేత్రాగ్నిచే దహించిన తావుగ పోల్చియున్నారు. దీనింగూర్చిన ప్రశంస రామాయణము బాలకాండము ౨౩ యందుకలదు. తొల్లింట నిట సరయూనది గంగానదిలో సంగమించుచుండెనట. కాని ఇప్పుడు ప్రవాహగతి మారి తూర్పుగానడచి (ఛప్రాపురమున కెన్మిది మైళ్లలోనున్న) సంగియనుతావున సంగమమగు చున్నది. ఇట కామేశ్వరనాథ శివలింగముకలదు. అద్దానిని కాలేశ్వరమనియు నందురు రఘువంశము ౨, ౧౩ యందు చెప్పంబడిన మన్మథ తపోవనమిదియె యందురు. కాని స్కందపురాణము అవంతిఖండము (అవంతీ క్షేత్రమహాత్మ్యమున) ౩౮ యందు కామదహనము దారుకావనమున జరిగినదని చెప్పంబడుటచే నిది కేవలమన్మథ తపస్థానముమాత్రమె యైయుండెడిని. ఇటశివలింగము మన్మథ ప్రతిష్ఠ యనుచున్నారు.

కామికారణ్యము — అరణ్యములు చూడుడు.

కామిల (కామెర్లు) - ఆంగ్ల Jaundice. కండ్లు, పిదప శరీరావయవములు పసుపుపచ్చరంగు ధాతువుంగల్గి అగ్నిమాంద్యలక్షణము, తంద్రలక్షణములు, విదాహము, నీరసము మొదలగు లక్షణములంగల్గియుండు జబ్బు ఇది పాండురోగ జాతులలో నొకటిగఁ జెప్పఁబడినది.

కాముడిపున్నమ — డోలాపౌర్ణమి చూడుడు.

కాముఁడు, కామము— ధర్మునకు శ్రద్ధ లేక సంకల్పయందు జన్మించెనని చెప్పఁబడినది. భార్య రతీదేవి. మన్మథునకు నామాంతరముగ నెంచుచున్నారు

కామెట్లు (తోకచుక్కలు) — తలయందు తోకయుంగల్గి ప్రకాశించు నక్షత్రముగ తోకచుక్క యనియు, గ్రీకుభాషయందు తలవెండ్రుకల కల్గియుండు పదముండి యేర్పడినది గాన Comet అనియు పేరొందినపదము తొల్లింట పెక్కు దేశములందు తోకచుక్క లగుపడుట ఘోరాపదలకుం గారణమని తలంచి ప్రజలు భయమందుచుండెడివారట జోసెఫస్ అను పేరు గల యూదుండను చరిత్రకారుడు కత్తింబోలిన యొక తోకచుక్క జరూసలెం పట్టణమునకు పైగా నాకసమునందు జరూసలెంనందుండిన యెహోవా మహాదేవాలయము నాశనముచేయంబడుటకు మున్నొకసంవత్సరముగఁ గన్పట్టుచుండెనని వ్రాసియున్నాఁడు

వీటినిగని పెట్టుట పరిశీలించుట కనిపెట్టు యంత్ర పరికరములు చాల కలవు. వాటిని Comet finder అనియు, Comet seeker అనియు నందురు మఱియు నీశాస్త్రమునకు కామెటాలొజీ యనిపేరు. తోకచుక్కల పునరాగమనములు తెల్పుటకన్న ప్రాశ్చాత్య ఎస్ట్రానొమీ శాస్త్రవిదులు వీటినిజలిత్వ మనసిద్ధమని సరిగా తెలుపజాలకున్నారు పునరాగమనపు భవిష్యత్సూచనలు పెక్కులు నిదర్శనములైనవి కొన్ని తప్పిపోయినవి. పరిశీలన లధికముగానే జరిగినవి.

కామెట్లు- ప్రకాశించు శరీరములు కలవి. తోకలత కొంచెముగ గప్పుకుని పెద్దవిగ విజృంభించి త్వరితగతిని గగనవిగనై సూర్యునివైపు కదలుచు తగ్గిపోయి తుద కదృశ్యములగునని చెప్పంబడినవి నక్షత్రములంత వెలుగిచ్చునవి కావు. మేఘములంబోలిన శరీరములు కలవి. పొడుగైన తోకలు, పలుచగనుండు శిరములు, కలవి యని తలంపబడుచున్నవి. కొన్నిటిగుండా నక్షత్రము లగుపడుట నవి Transparent శరీరములని తలంపబడుచున్నవి. వీని తోకలు సూర్యునకెదురుతిరిగియుండుట గానవచ్చెడివి. (తోకచుక్క చూడుడు)

నూరు తోకచుక్కలు పరిశీలింపబడినవనియు, ఇవి వేయివఱకుండవనియు చెప్పంబడినది పెక్కులు సూక్ష్మదర్శనితోగాని గానరానంత చిన్నవిగను, పలుచనివిగను నుండును. Dr Herschel గారు పరిశీలించి, ఇవి నీటియావిరి యని తెల్పిరి. ఇవి భూమికిం దగిలిన నిర్బాధకమనియు, ఏపాటియైన కల్గెనేని అది తత్ప్రదేశప బాధమేగాని యన్యప్రదేశములకు నిర్బాధకమే ననియు ఋజువుపర్చిరి.

మరికొందఱు పరిశీలకులు సూర్యునివైపునకుం దిరుగువారు దాని శరీరము తగ్గిపోవుచు తుదకు నశించునని తలంచుచున్నారు. Sir Issac Newton గారు వీటి దేహములు నీటియావిరి సంబంధమనిరి Dr Hamilton పరిశీలకులు వీటి శరీరములు గుల్లగ నుండుననియు, అవి నక్షత్రములనుండి తప్పించుకొనుచుండెడి Electric matter అనియు, ఇవి యా Matter ను తిరిగి తెచ్చుచుండుననియు నభిప్రాయపడియున్నారు.

క్రీ. శ. ౧౬౮౦ లో నొకతోకచుక్క చాల గొప్పతోకతో గన్పించెను ఇష్టంబులుగ గరమున నక్షత్రము భూవలయ కేంద్రకడను Zenith నాకు దానితోకయుండుట నది సూర్యుని వెడలుపునందారవభాగము తోకగలదియనిరి అదియొకసారి తిరిగివచ్చుటకు ౭౬ సంవత్సరములు పట్టుననిరి. ఇదియె ౧౯౧౧ లో తిరిగికన్పించిన నక్షత్రముగ దలంపబడుచున్నది క్రీ శ ౧౩౦౧, ౧౪౫౬, ౧౫౩౧, ౧౬౦౭, ౧౬౮౨, ౧౭౫౯, ౧౮౩౫, ౧౯౧౧ సంవత్సరములలో గన్పించుచుండిన తోకచుక్క ఒకటిగానే యనియు, దీని పునరాగమనములను Dr. Halley పరిశీలకుడు సరిగాం జెప్పుటచే దానికి Halley's Comet అని పేరిడంబడినదనియు, ఇది సూర్యునిజుట్టి తిరుగుతరి శరీరము చాలభాగము నశించుచుండినను తిరుగం దిరుగ చేసుకొనుచుండుట గల్గుచున్నదనియు చెప్పంబడినది. క్రీ. శ. ౧౭౭౦ లో కన్పించిన తోకచుక్క అయిదున్నర సంవత్సరములలో తిరిగి కన్పించునని లెక్కించిరిగాని, కన్పింపలేదు. దాని మార్గము మారిపోయినదనియు, అది భూమియంత పరిమాణము కలదియనియు, భూమికెక్కువ దగ్గరగావచ్చిన తోకచుక్క అదియె ననియు సుప్రసిద్ధ ఫ్రెంచి ఎస్ట్రానొమీశాస్త్రవేత్తయగు Laplace పండితుఁ డభిప్రాయపడియున్నాడు. క్రీ. శ. ౧౮౪౩ లో నొకటియు, ౧౮౮౧ లో నొకటియు తోకచుక్క లగుపడెను.

౧౮౭౨ లో నొకటి మార్సెలీసు నగరమునం దగపడి Transparent గ నుండెను అదిసూర్య బింబమును దాటిపోయెను (ఎస్ట్రోనొమీ, ఫిక్సెడ్ స్టార్సు చూడుడు).

కామేపల్లిసీమ - ౧౬ టూరు మండలము లోని కామేపల్లి ప్రాంత దేశము. కామేపల్లికి తంగేటినగరమని పేరుండినటుల అప్పకవీయమున చెప్పఁబడినది. ఇది క్షేత్రమట.

అప్పకవి అప్పకవీయము నిటనే రచించి దేవున కుం గృతినిచ్చెను అతఁడిచటి కాపురస్థుఁడేమొ

కామేపానకి గోత్రము - ని ధృవ గణము చూడుఁడు.

కామేశ్వరకవి (లింగనమఖ కామేశ్వర కవి) -ఆంధ్రకవులలో నాధునికునిగా పరిగణింపఁ బడినవాఁడు, నియోగి బ్రాహ్మణుఁడు, కాపురము దక్షిణ మధురాపురము. అట రాజాస్థానకవిగా నుండినవాఁడు, ఇంటిపేరు లింగనమఖవారు, తండ్రి పేరు నాగనామాత్యుఁడు, తల్లి పేరు కామాక్షమ్మ రచించినది సత్యభామా సాంత్వనము దీనిని మధురాపురాధీశుఁడగు ముద్దళగిరి భూపతికిం గృతి నిచ్చెను అతఁడుసుప్రసిద్ధుఁడగు తిరుమల నాయకుని సుతుఁడు. మఱియు నీకవి రుక్మిణీ పరిణయమను ప్రబంధముఁ గూడ రచించెనట

ఈకవి కాలము క్రీ. శ. ౧౬౫౦ సంవత్సర ప్రాంతముగా తెలిసెడిని.

కామ్చట్కా ద్వీప కల్పము (కామ్ చట్కా) - ఆసియా ఖండమున సైబేరియా దేశమునకుం జెంది పశిఫిక్కు మహాసముద్రమున నున్న ఒక ద్వీప కల్పము. ఇది ఆర్కిటిక్కు మహాసముద్రము నంటియుంట శీతలమధికము. పొడవునను పర్వతపంక్తులును, అందగ్ని శిఖర ములును, కొన్ని యేరులును కలవు. ఫర్ నిచ్చు మృగములు విస్తారము. ప్రజలు భూమి యందు గోతులు త్రవ్వి అందు నివాస గృహ ములు నిర్మించుకొని యుందురు. పెట్రోపాలో వస్కిపురము ప్రధాన పట్టణము. ఫర్ వర్తక స్థానము.

కామ్యకవనము - వ్రజ

మండలమున మధురకు సమీప మున కామ్యక వనము వ్రజ మండల వనములలో నొకటియై దన రెడిని ఇది యమునాతీరము శ్రీకృష్ణుని బాల్య లీలలతో సంబంధము కలది.

కురుక్షేత్రమున స్థానేశ్వరముకడ నొక కామ్యక వనముండెను. ఇది సరస్వతీ నదీతీరము. పాండ వులు ద్యూతమున నోడి రాజ్యభ్రష్టులైన కతన ఇచట (స్థానేశ్వరమున కాగ్నేయ దిశగా నాలు మైళ్ల దూరమునగల) కామోద యను పేరు గల గ్రామముకడ ద్రౌపదీదేవి వంటచేసిన పాండవులు భుజించిన తావని చెప్పుదురు. మహాభార తము వనపర్వము ౫ యందు వివరింపఁబడిన కామ్యకవన మిదియె. మఱియు వామన పురా ణము ౪౮-౪ యాదిగనిదె వివరింపఁబడినది

ఈ కామ్యకవనము తొల్లింటి కురుజాంగల దేశములోనిది. పాండవులిం దరణ్యవాసము గడపి రని చెప్పఁబడినది. కురుక్షేత్ర వనములలో నొకటియై యున్నది.

కామ్యగోత్రము — విష్ణువృద్ధ ఉప గణము చూడుఁడు.

కామ్యాయన గోత్రము — భర ద్వాజ ఉపగణము చూడుఁడు.

కామ్యాయనిగోత్రము — వాసిష్ఠ గణము చూడుఁడు.

కామ్బోటిక క్షత్రియులు — శిశో దియాశాఖ క్షత్రియులు చూడుఁడు.

కాయకల్ప చికిత్స — కల్ప చికిత్స చూడుఁడు.

కాయగతానుస్మృతి — దశబోధ్యాను స్మృతులు చూడుడు.

కాయగోత్రము — కపిఉపగణము చూడుడు.

కాయనగోత్రము — భరద్వాజఉపగణము చూడుడు.

కాయసిద్ధి — కాయసిద్ధి యన శరీరమునకు వ్యాధులు, ముదిమి, మృతి బాధింపకుండ యోగాదిసాధనములవలనను, ఓషధులవలనను మణిమంత్రములు మొదలగు సాధనములవలను శరీరదార్ఢ్యమును గల్గించుటకు కాయశుద్ధి యనిపేరు.

కాయావరోహణక్షేత్రము (నకులీశ క్షేత్రము) — నకులీశక్షేత్రము చూడుడు.

కారకపంచకము — బౌద్ధవైభాషికులు కర్మేంద్రియములైదింటికిని కారకపంచకమని పేరు.

కారకోరమ్ పర్వతములు — మధ్యఆసియాయందు నాల్గవవంతు ఎత్తుగల పర్వతములు హిందూకుష్

పర్వతపంక్తి నుండి హిమాలయము కల్పునది. దీనియందలి (౨౮,౨౫౦ అడుగులయెత్తు) గాడ్విన్ ఆస్టిన్ శిఖరము ప్రపంచమునందు రెండవ శిఖరమనుచున్నారు. కాశ్మీరదేశమునకు దీశాన్యదిశగానున్న పర్వతపంక్తి.

కారగ్రీవిగోత్రము — భరద్వాజఉపగణము చూడుడు.

కారణగుణప్రక్రమన్యాయము — కారణము యేగుణములు గల్గియుండునో దానినుండి జనించినకార్యమును ఆగుణములనే గల్గియుండు నని యర్థము. ఏరంగునూలుతో నేయబట్ట ఆరంగుతోనే యుండెడిని.

కారణనాశే కార్యనాశః కార్యనాశే కారణనాశః — కార్యము నశించిన కారణము నశించును. కారణమునశించిన కార్యము నశించు నని భావము.

కారణములు — తర్కశాస్త్రమున, వాదసౌకర్యమునకు గాను మూడువిధములగు కారణముల నేర్పఱచుకొనిరి. కారణమన కార్యమునకు పూర్వముండునది యని ఇటభావము — ౧ నిమిత్తకారణము, ౨ ఉపాదానకారణము (లేక సమవాయికారణము), 3 సహకారి (లేక అసమవాయికారణము). కుండలను మట్టితోచేయు 'కుమ్మరి' ఆకార్యమున నిమిత్తకారణముగను, అతడు కుండలజేయు మన్ను ఉపాదానకారణమును, ఆమన్నుయొక్క జాతి (బంక, మన్ను లేక రేగడిమన్ను మొ॥) రంగు (అనగా ఎఱ్ఱమన్ను పచ్చమన్ను తెల్లమన్ను మొ) లక్షణములు సహకారికారణముగను ఎఱుగవలెను. అనగా కర్తను నిమిత్తముగను, ప్రధానపదార్థమును ఉపాదానముగను ప్రధానద్రవ్యలక్షణములను, సహకారి కారణముగను ఎరుగవలెను.

కారపులిగోత్రము — ఉపమన్యుగణము చూడుడు.

కారల్సాబాద్ (Karlsbad) — భరతదేశమున చేయుబడుచున్న ఎగ్రెడ్ వాటర్సు సంగ్రాన్ని కారల్సాబాద్ పేరిటంబడియుండుట పెక్కుండ్రెటిఁగియే యున్నారు. కారల్సాబాదు పట్టణము ఐరోపాఖండమునందలి (బాల్కన్ స్టేట్సు) బొహీమియా దేశమునందలి యుగోస్లావికా సీమయందు కలదు. కారల్ అను పేరుగల భూపతి పేరడంబడినపురము. తొల్లింట ఆస్ట్రియా సంస్థానరాజ్యమునకుం జేరియుండి ఇటీవల వేరైనది. టెపిల్ నదీతీరము ఆనది ఈగరు నదిలో సంగమించు తావుకడ నున్నది.

ప్రేగునగరమునకు వాయువ్యదిశగా ౧,౦౦౦ అడుగుల ప్రదేశమున నిర్మింపబడిన పురము. పురప్రదేశమునను, పరిసరములను, వేడిగల Alkaline Springs కలవు. వాటివేడి ౮౫° మొదలు ౧౬౩ డిగ్రీలవరకు ఫారెన్‌హీట్ థెర్మోమీటరు వేడి గల్గియుండెడిని. శరీరారోగ్యము చెడినవారు ఏటేట డెబ్బదివేల మంది ఇట స్నానపానములచే నారోగ్య మందుచున్నారని లెక్కింపబడినది. ప్రజలు ౧౭,౦౦౦ మందికలరు. అందఱును జర్మనులే. ఏప్రెల్ మొదలు అక్టోబరు వఱకు జనులబత్తిడి గల్గియుండును ప్రభుత్వపు నామము Karlovy Vary

కారల్ (Carl) ట్యూటోనిక్కు నామము. ఆంగ్లశబ్దమగు Charles నకు Danish రూపము. ఒకచక్రవర్తి పేరని వాడుచున్నారు. మానవత్వమున కర్థము. పురుష నామము. (క్రైస్తవ నామములు చూడుడు)

కారవానా (కాయావరోహిణక్షేత్రము) - దీనిని నకులీశ క్షేత్రమనియు నందురు. (కాయావరోహిణ క్షేత్రము చూడుడు)

కారవారిగోత్రము ఔతథ్య ఉపగణము చూడుడు.

కారాచ గోత్రము - జమదగ్ని వత్స ఉపగణము చూడుడు.

కారాస్కరుల దేశము - కారాష్ట్ర దేశము చూడుడు

కారాష్ట్ర దేశము - కారాస్కరుల దేశము. జైనులు, బౌద్ధులు ఆక్రమించిన దేశము. వారు వేదమును పాటింపని వారు గానను, తీర్థయాత్రావిరహిత ప్రదేశముగానను, కారాస్కరదేశమనియు, కారాష్ట్రమనియు నక్కాలపు ఆర్య వేద మతస్థులు పిలచిరట. దక్షిణ దేశమున కారెక్కాలు అని పిలువంబడు పురప్రాంతము. ఇప్పుడిది ఫ్రెంచివారి పరిపాలనయందున్న సీమ.

మహాభారతము కర్ణపర్వము ౪౪ యందునను, మత్స్యపురాణము ౧౧౩ యందునను దీని ప్రశంసలు కలవు.

కారికేచరోలోజీ(Caricatureology)- కార్టూనిస్ట్రీ, కార్టోగ్రాఫీ చూడుడు.

కారి గోత్రము — గర్గ ఉపగణము చూడుడు.

కారియోప్లాజం (Karyoplasm) — వృక్ష జంతుజాలములు పరమాణుపదార్థ పరిణామమునుగూర్చిన విధానము.

కారిరాత్రిగోత్రము — గర్గ ఉపగణము చూడుడు.

కార్తి కార్తులు — నక్షత్రములు, చరిత్ర చూడుడు

కారీషిగోత్రము — కుశికగణము చూడుడు

కారీషితగోత్రము — వశిష్ఠగణము చూడుడు.

కారీషిగోత్రము—హారిత ఉపగణము చూడుడు

కారీక్షిగోత్రము— ధనంజయగణము చూడుడు.

కారుంజయ గోత్రము — శాండిల గణము చూడుడు

కారుకుబ్జపురము — కథియవాడు దేశమునందలి జూనఘడ్పురమున కిది యాది నామముగ చెప్పంబడినది. ఇది అంతర్గృహక్షేత్రమని స్కాందపురాణ ప్రభాసఖండమునందు చెప్పంబడినది.

కారుపథ లేక కారాప్థ లేక కైలావత దేశము — ఈదేశమును బన్ను జిల్లాలోని నీలికొండలనంబరగు సాల్టురేంజి కొండల పాదమున సింధునది కుడిగట్టు (అనగా పశ్చిమ తీరమున) కాలాబాగ్ అనియు, కారాబాగ్ అనియు పిలువంబడు పురప్రాంతదేశమని పోల్చియున్నారు. కారాబాగ్పురమునకు కాలాబాగ్ అనియు, బాఘా అనియు వాడుకపేర్లు కలవు. అది ఇప్పటి అఫ్ఘనుస్థాన రాజ్యమున కాందహారు నుండి ఘజినికిపోవు పెద్దరస్తాపైనున్న పురము. ఇది తొల్లింట కారుపథరాజ్యపు రాజధానిగ నుండెను. అప్పుడు కారుపథపురమని పేరుండెను. ఇది ఘజనీనుండి నైరుతిదిశగా ముప్పదిమైళ్ల దూరము.

బృహత్సంహిత ౧౪ అధ్యాయమున కైలావతమని చెప్పబడిన తొల్లింటి వాడుకనామమే కాలాబాగ్ గా మారియుండనోపు ఇది ఇక్ష్వాకులమున ఎక్కువ ఫలవంతమగు సీమగా నున్నది. రఘువంశము ౧౫వ సర్గ, ౯౦వ శ్లోకమున శ్రీరాముడు తనరాజ్యమును పంచియిచ్చుటలో లక్ష్మణుని కుమారుడగు అంగదునకీరాజ్యమిచ్చినటుల చెప్పబడినది. రామాయణము ఉత్తర ౧౦౨ సర్గ యందు దీనిప్రశంస కలదు. అందు మల్లదేశమని పేర్కొనబడినది.

కారుపథి గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుడు.

కారుషాయనగోత్రము – భరద్వాజ ఉపగణము చూడుడు.

కారూబా — అంబరు చూడుడు.

కారూకుడు— వైవస్వతమను పుత్రులలో నొకడు. ఈతని సంతతివారు కారూశ వంశస్థులు. వారు ధర్మక్షత్రియులగుట బ్రాహ్మణులయిరి. మరియు వీరిలో పెక్కండ్రు ఉత్తరాపథమున రక్షకులైరి.

కారెక్కాలు–ఫ్రెంచిఇండియా చూడుడు.

కారాష్ట్ర దేశముం జూడుడు.

కారెళ్ల వ్యవసాయము — దీని కాంధ్రనామ మెద్దియో తెలియకున్నది. ఇది కన్నడభాషయందలి పేరు. గుజరాతీలు

రామ్తిలయనెదరు. మహారాష్ట్రులు ఖురాసాంతిల యనెదరు. బహుశః ఆ దేశమునుండి తొలుత వచ్చియుండనోపు. భరతదేశమున విస్తారముగ పైరుచేయబడుచున్నది. తొలకరిపైరులలోనిది బొంబై రాజధానియందు కన్నడసీమలందు గానగుచున్నది. ఇది మూడుమాసముల పంట.

దీనికై నాలుగైదుచాళ్లు భూమిదున్నుదురు. యకరమునకు నాల్గుమొదలైదు పౌనుల విత్తులను నాటుదురు ఐదు రోజులలో నవి మొలచెడిని. గాలి ప్రసరించుట వీటికి ప్రధానము లేకున్న పంట నష్టమగుచుండును. ఒకటి రెండుసార్లు కలుపుతీసి గొప్ప శ్రద్ధయుంచవలెను వీటి గింజలును, ఆకులును కొబ్బరియాకులవలె జాలి యుండును. పశువులు వీటిని దిని పాడుచేయవు.

గింజల నూనె నువ్వులనూనెకంటె శ్రేష్ఠమని ఎంచబడుచున్నది. భోజన పదార్థముగ వాడబడుచున్నది. పిండి పశువుల కాహారముగ వేయబడుచున్నది. పాడిపశువులకిది ప్రశస్తమందురు. గింజలందు నూటికి ముప్పది లేక ముప్పదిరెండుపాళ్ళ చమురుగల్గియుండును. నల్లరేగడిభూములీపంటకు ప్రశస్తములు. పరిస్థితి, కాలములు బాగుండెనేని ఇసుక, రేగటిలందు కూడ చక్కగ ఫలించెడిని.

కారేణి గోత్రము - ఆయాస్య ఉపగణము చూడుడు. కౌతథ్య ఉపగణము చూడుడు.

క్రారేణుపాలి గోత్రము - కౌశిక్య ఉపగణము చూడుడు.

కారేణు పాలి ఉపగణము - ఇది ఆంగీరస సంతతిలోని గౌతమ గణము నందలి యొక్క ఉపగణము ఇందు ఏడు గోత్రములు కలవు.

౧. అజగంధి, ౨. ఔదాజాయన, 3. కారేణుపాలి, ౪. వాజిష్ఠ, ౫. మాధుక్షర, ౬. వాస్తవ్య, ౭. శ్వేతీయ

ఈ (కారేణుపాలి ఉపగణ) గోత్రములకు ప్రవర- ఆంగీరస, గౌతమ, కారేణుపాల.

క్రారేణుఫాలి గోత్రము - కారేణు పాలి ఉపగణము చూడుడు.

క్రారేయ గోత్రము- శాండిల గణము చూడుడు.

కారోలైన్ ద్వీపములు (Caroline Islands) - పశిఫిక్కు మహాసముద్రపు వాయవ్యదిశను ఆర్కిపిలెగో అనంబడు చున్న ద్వీపములు. 3౯౦ చతురపు మైళ్ల వై శాల్యము. తొల్లింటి స్పానియా దేశపువై యుండి, క్రీ. శ. ౧౮౯౯ లో జర్మనీ కమ్మబడి ౧౯౧౪ లో జపాన్ వారిచే నాక్రమింపబడి నానాజాతిసమితి ఉత్తరువు (మాండేటు) మేరకు జపాను వారి పాలనయందున్నవి. ౧౯3౦ జనాభా మేరకు 3౮,౬౪౭ మంది జనులు వసించు చున్నారు.

కార్టు నోటు (Cart Note) — (వాణిజ్యసంబంధ పరిభాషాపదము). Custom duty వసూలుచేయదగిన సామానులను దిగుమతిచేయు ఓడనుండి Bonded godown నకుగాని, ఒక Bonded godown నుండి వేరొక Bonded godown నకు గాని గొంపోవుటకు వ్రాసంగబడిన యుత్తరవు.

కార్టూనిస్ట్రీ (Cartoonistry) — Cartoon అనగా స్పష్టముగ నర్థమిచ్చు భావమును దెల్పుటకు వ్రాయంబడిన బొమ్మ. ప్రస్తుతకాలమున రాజకీయభావములను దెల్పుటకు తత్సంబంధులగు మనుజరూపములతో వ్రాయబడు బొమ్మలకు వాడుచున్నారు. దీనిని Caricature అనియు నందురు.

కార్టోగ్రాఫీ (Cartography) — దీనిని Cartoonistry అనియు గొందఱనెదరు గాని కొంత భేదముగలదు. ఫ్రెంచిభాషయందు Carte-map, జర్మనుభాషయందు Graphein అన to draw or write గాన ఈకళకు map or chart making అని అర్థముకాగలదు.

Cartoonistry తాను జెప్పదలంచుకొనిన భావమును పెద్దగా, స్పష్టముగా బోధపడునట్లు బొమ్మలను సంబంధించిన మనుష్యుల పోలికలతో లిఖించి చూపుటయగును. దీనిని Caricaturology అనియు ననుటకలదు (చూడుడు). అట్టి బొమ్మకు కార్టూను యని పేరు.

కార్డియొరెటు (Cordierite) — దీనిని ఆంగ్లరసాయనవేత్తలు "Hydrated silicate of alumina, iron and magnesia" అనుచున్నారు

కార్తవీర్యార్జున మహారాజు — యదువంశక్షత్రియుడు హైహయవంశజాతుడు. చేదిదేశమేలిన నృపతి. తండ్రి పేరు కృతవీర్యుడు. ఈతనిపేరర్జునుడయ్యు కృతవీర్య సుతుడగుటన కార్తవీర్యార్జునుడనియు వాడుక బలమయ్యెను. మాహిష్మతిపురము రాజధాని (చేదిదేశము చూడుడు). వింధ్యపర్వత సీమయందు నర్మదానదీతీరము. ఇతడు యదుమహారాజుయొక్క జ్యేష్ఠపుత్రుడగు సహస్రజిత్తు సంతతిలోనివాడు. మహాబలాఢ్యుడు. పరశురాముని తండ్రియు,

విశ్వామిత్రుని మేనమామయు నగు జమదగ్ని మహర్షి యొక్క ధేనువును కార్తవీర్యార్జునుడు బలత్కారముగ నపహరింప, పరశురాముడలిగి కార్తవీర్యార్జునుని వధించెను. అతనిసుతులు పగంబూని జమదగ్నిని జంపిరి. అత్తరినట లేకుండిన పరశురాముడరుదెంచి పితృవియోగ దుఃఖమున క్షత్రియులొనర్చిన మత్తత దుష్కార్యములకు గినిసి యుగ్రుడై దేశమున క్షత్రియ శూన్యత గల్గింతునని బయలుదేరి ఇరువదియొక సారులు క్షత్రియులపై దాడివెడలుచు క్షత్రియులంజంప మొదలిడి నాశనమొనర్చెనట. అత్తరిం బరశురామునిబారికి దొరకనివారు కార్తవీర్యార్జునను పుత్రులలో నైదుగురు గలరు వారు- 1. జయధ్వజుడు, 2. శూరసేనుడు, 3. వృషణుడు, 4. మధువు, 5 శూరుడు లేక ఊర్జితుడు అనువారలు.

కార్తవీర్యార్జునుని వంశావళి — కార్తవీర్యార్జున మహారాజు (సంతతి) వంశావళి.

- యదుమహారాజు.
  - క్రోష్టువు. ఈతని సంతతివారు సత్యవ్రతుడు, శ్రీకృష్ణుడు, సత్రాజిత్తు, కంసుడు వంశములు
  - నలుడు.
  - సహస్రజిత్తు.
    - శతజిత్తు.
      - వేణుహాయుడు.
      - హేహాయుడు.
        - మాహిష్మంతుడు. (మాహిష్మతీపుర నిర్మాత).
          - పృశ్ని.
            - వృష్ణి
              - ఉశనస్సు.
                - మహిష్మంతుడు
                  - కృతవీర్యుడు.
                    - **అర్జునుడు** (కార్తవీర్యార్జునుడు)
                      - జయధ్వజుడు.
                        - తాళజంఘుడు.
                      - వృషణుడు. (తాళజంఘుని సంతతివారు తాళజంఘు లనంబడిరి).
                      - మధుడు.
                      - శూరుడు.
                      - శూరసేని. ఈతనినుండి ఈతడు పాలించిన దేశమునకు శూరసేని దేశమని పేరయ్యెనట.
                    - కుమార్తె భానుమతి. (అహంయాతి భార్య).
                  - కృతాగ్ని.
          - కుంతి.
            - సనాజిత్తు. (సోభంజి)
      - మహాహాయుడు
  - రిపుడు.

హేహాయమహారాజు పాలన నుండి ఆయన పాలించిన దేశము (చేది) హేహాయవంశరాజ పుత్రుల పాలితమని (ఈయనది హేహాయవంశమని) చెప్పంబడినది

కార్తికేయ పురము — సంయుక్త రాష్ట్రములకుఁ జెందిన కుమాన్ జిల్లాయందు ఆల్మోడాపురమునుండి ౮౦ మైళ్లి దూరమున వైద్యనాథము, బైజనాథ్ అనుపేరఁ బరగుచున్న గ్రామము. దీనికి కార్తికపురమనియుఁ బేరుండెను. దేవీపురాణము ౯ అధ్యాయము నందు ప్రశంసింపఁబడినది.

కార్దమాయని గోత్రము — అత్రి పేణగణము చూడుఁడు

కార్పాతదేశము — కారుపథదేశము చూడుఁడు

కార్పాసరక్తతాదృష్టాంతన్యాయము లత్తుక దూదియందలి యెఱుపురంగు దూదికిం దగిలింపఁబడిన రంగుచే గల్గినది కాని ప్రత్తిగింజలకిని మొలసినను ఎఱ్ఱని ప్రత్తి పండింపఁబడలేదని భావము.

ఈ న్యాయమును (కర్మయేలేదను) బౌద్ధులు వాడియున్నారు

కార్పెటిస్ట్రీ (Carpetistry) - తివాచీలం గూర్చియు వాటిం జేయు లక్షణ విధాన ధర్మములం గూర్చి తెలుపు కళ

కార్పెట్ బేగర్ - ఇక్కాలపు పనికిరాని నాగరికములతో సోట్లు మూటలు తోల్లితోడను, కేన్వాసు గడ్డలతోడను చేయఁబడిన పూర్వపు పూర్వపు వాడుకొనుచుట్టి గైలు సంచులు బోలిన సంచు లింగ్లాండునందును, అమెరికా దేశమునందునను వాడుకయందుండెనట. ప్రయాణములో నట్టి వారీసంచుల బట్టలు మొదలగునవి గొని చేతంబూని పోవువారట. కాన తొలుదొలుత నెప్పుడు తిరుగుచుండు ప్రయాణస్థులను కార్పెట్ బేగర్ (Carpet bagger) లనుచుండెడి వాడుక యుండెనట.

పిదప రాను రాను ఈపేరు నగరముల నుండి ఏవేవో అనుదినోపయోగములగు సరకులంగొని మాయమాటలం జెప్పుచు నెక్కువ ధరలకు పల్లెటూళ్ల స్త్రీలకు, బాలుర కంటగట్టి తమసొమ్ముల ని పుర్కొని తరలిపోవుచుండెడి మధ్యబేరగాండ్లగు వర్తకులకు Carpet bagger అని వాడుక గల్గెనట

తర్వాత నమెరికాదేశమున బానిసలకు స్వేచ్ఛ లభించినప్పుడు తమ్మకునాక్షు (Voting qualification) కల్గిన పిదప అట్టివారు నాస్ట్రోలను మాయమాటలు చెప్పి నమ్మించి వారి వోటుల సంపాదింపఁ దిరుగు చుండెడి దేశభక్తులకీ నామము వర్తింప నయ్యెనట

ఇప్పటికిని రాజకీయములు, దేశసేవయు చక్కగా దెలియక, గొప్పకొఱకు గద్దకొఱకు తిరుగు వేషధారులకీనామము వాడఁబడుచున్నది. ఇంగ్లాండు నందెక్కువ వాడుక గలదు

కార్బన్ (Carbon)-ఇది Non-metallic elements లో ముఖ్యమైనదిగా చెప్పఁబడినది. దీనికి Symbol C అనియు, Atomic weight ౧౨ అనియు, Atomic number ౬ (ఆరు) అనియు చెప్పఁబడినది

కార్బను గూర్చిన Chemistry కెమికల్ సైన్సునందు గొప్పది. కార్బన Mineral పదార్థములందు Carbonate రూపమునఁ భూమియొక్క ఉపరిభాగమున విస్తారముగ నుండెడిని మఱియు Animal and Vegetable matters నందు అన్నిటియందు నుండునది. గాలియందు Carbonic acid gas రూపమున గలదు. సూర్యుని Atmosphere నందు అతివిస్తారముగ నుండునని చెప్పఁబడినది. వజ్రము కార్బన పదార్థమే. గ్రాఫైటు (Graphite) అనఁబడిన పెన్సిలు లోహము కార్బన రూపమే, రాక్షస

బొగ్గు కార్బన్ రూపమే, పెట్రోలియం విస్తారముగ ఉపచరించు ఈపదార్థమే.

కార్బన్ డయాక్సైడ్ గాలి (Carbon Dioxide Gas) - మహావాయు పథమున అనేక గాలులు కలవు. అందు ఆక్సిజన్ అను గాలియు, కార్బన్ డయాక్సైడ్ గాలియుం గూడ కలవు. మనుష్యులు మొదలగు ప్రాణులు ప్రాణవాయువును ఉపయోగించుకొని మిగిలిన గాలులను (ఊపిరి తీసిన గాలినుండి) వదలివేయునటుల మొక్కలు చెట్లు మొదలగునవి గాలిని లోనికి పీల్చుకొనునని ఇదివరకుగా గనిపెట్టబడినది. ఇంక విశేష మేమన, మొక్కలు గాలిని తినివేయునని తేలుచున్నది. అనగా గాలినో లేక గాలియందున్న కార్బన్ డయాక్సైడ్ గాలినో లోనికి పీల్చుకొని అందున్న కార్బను పదార్థమును తమ శరీరమునందలి పదార్థముగ జేసికొనుచు బలపడు చుండును. కాన మొక్కల శరీరము బలపడుచుండ నాని కార్బన్ పదార్థము ట్లు ఏర్పడుచున్నదని మన మెఱుంగ వలయును.

ఆక్సిజెను గాలియు, కార్బను కలిసిన సమ్మేళనమునకు కార్బన్ డయాక్సైడ్ అని పేరు. దీనిని విభజించి కార్బనును తా ముపయోగించుకొని ఆక్సిజన్ గాలిని వదలివేయు శక్తి మొక్కలకు గలదని తేలుచున్నది.

కార్బన్ డియాక్సైడ్ (Carbon Dioxide) — దీనికి కార్బానిక్ ఏసిడ్ గాస్ (Carbonic acid gas) [CO_2] అని యందురు. ఆంగ్లరసాయన వేత్తలు "Heavy colourless and odourless gas found in nature in free state, and also combined with alkali metals and other elements is a constituent of atmosphere and a product of respiration" అని దీనిని వివరించుచున్నారు. కార్బన్ డి యాక్సైడు నిప్పునార్ప పనికివచ్చును. ఇది Combustion ను support చేయదు. పురాతనపు నూతులందు రాక్షసబొగ్గు గనుల గోతులందు Cellers యందు ఉండును దానికి choke damp అని పేరు. అది గట్టిపడునేని మాచుపలేరు. దానిని వాతావరణమున బహిరంగ పరచిన కొంతసేపు తగ్గిపోక నిలుచును. పుల్లలవలె గట్టిపడునటుల చేసినది Caustic అనబడి శస్త్రకార్యములం దుపయోగించును.

కార్బన్ బైసల్ఫైడ్ (Carbon bisulphide)— దీని నాంగ్లరసాయన వేత్తలు "Colourless liquid with an ethereal odour when pure, but generally with a dis-agreeable sulphurous smell" అని వివరించుచున్నారు. ఇంకను దీనింగూర్చి It is used for extraction of oils and fats, as a solvent for chloride of sulphur in rubber volcanising, to recover sulphur from mineral ores, and as a germicide, and also insecticide అని చెప్పబడియున్నది.

కార్బన్ మొనాక్సైడ్ (Carbon monoxide) — దీనిని Carbonic oxide అనియు నందురు. ఆంగ్లరసాయనవేత్తలు దీనిని "Colourless odourless gas, and will burn with a pale blue flame" అని వివరించుచున్నారు. బొగ్గుల నొక కుంపటియందు కాల్చిన, కార్బన్ మొనాక్సైడ్ బయలుదేరును. ఇది చాల విషవాయువుగ చెప్పబడినది. గాలి ప్రసరించని గదులలో బొగ్గులకుంపటిం గాల్చిన మృతి సంభవించుటయుం దబ్బర మేమియు లేదు.

· కార్బొనరీ సంఘము (Carbonari Association)-కార్బొనరీయన ఇటలీభాషలందు బొగ్గులంగాల్చునది యనియర్థము. తొలుత ఇటలీయందునను, తర్వాత ఫ్రాంసుదేశమునను ఏర్పడి

చేరందిన రహస్యసంఘములు. ఇవి ౧౭ వ శతాబ్దపు ప్రారంభకాలమున నుండెను. ఈరహస్య సంఘములు రాజకీయసంఘములై పనిచేసెను.

కార్బొనేట్సు (Carbonates) — కార్బన్ డియాక్సైడ్ నకు బేసిక్ ఎలిమెంట్సుతో కూటమిసంభవించిన లవణము (Salts) గా నేర్పడును వాటిని కార్బొనేట్సు అనెదరు ఆంగ్ల రసాయన వేత్తలు "Carbonates are widely found in nature in distributed state అనియు, Calcium carbonate being met with as marble whiting and lime stone and in the fish shells అనియు, Double carbonate of magnesium and calcium is known as dolomite అనియు ఆంగ్ల రసాయన వేత్త లనుచున్నారు

కార్బొరండమ్ (Carborundum) - ఆంగ్ల రసాయనవేత్తలు దీనిని సిలికన్ కార్బైడ్ అనియు, Silicide of Carbon అనియు నందురు ఇది Blue, Green, Brown, Crystals వలె ఏర్పడునది సెంటిగ్రేడు థర్మామీటరు ౨,౨౨౦ డిగ్రీల వఱకు వేడికి జెడదు ఆమ్లముల (Acids) వలన నష్టపోదు, వాతావరణమునకు మార్పుచెందదు చాలగట్టిగ నిలచునది

దీనిని కృతకముగ జేయుచున్నవని చెప్పబడునది కార్బొరండమును కురువిందపుపొడికి (Corundum Powder) మారుగా నరకటియు పనుల కుపయోగించు చున్నారు.

కార్బొలిక్ ఏసిడ్ (Carbolic acid)- ఆంగ్ల రసాయన శాస్త్రవేత్తలు దీనిని Phenol అనియు, Body prepared by distillation of coal tar అనియు నందురు.

"When pure it is a colourless crystalline substance but it rapidly absorbs water from the air assuming a pinkish colour and eventually becomes a thick liquid" అని ఒకసుప్రసిద్ధ రసాయన వేత్త వ్రాసియున్నాడు.

ఇది పుండ్లు మాన్ప నుపయోగించు విషమై యున్నది.

కార్శ్యరోగము- ఆంగ్ల. Emaciation. శరీర రక్త మాంసములను క్షీణింపజేసి మొగింపజేయు రోగము. దీనిని ఎండురోగ మనియు నందురు

కార్ముకములు (కార్ముక బాణములు)- చాపములు, కోదండములు, ధనస్సులు అని త్రివిధము (ధనుర్విద్య చూడుడు). శ్రీరాముని కార్ముకము కోదండ మని చెప్పబడినది.



కార్ముకాసనము - యోగశాస్త్రమున జెప్పబడిన యాసనములలో నొకటి మతము లై మకొని పద్మాసనమునం గూర్చుని (పద్మాసనము చూడుడు) కుడిచేత నెడమబొటనవ్రేలును ఎడమచేత కుడిబొటనవ్రేలును పట్టుకొనుట కార్ముకాసనము ఇందువలన శరీరమున నిస్సత్తువ తగ్గునని చెప్పబడి ని.

కార్శ్యభాసిత గోత్రము — ముద్గల ఉపగణము చూడుడు.

కార్యాచరణము (కాయికముకాని మానసికము కాదు) - ఈ మతమును ఆంగ్ల దేశస్థులు ఆటోమేటిజమ్(Automatism) అనెదరు. కార్యాచరణము శరీరావయవములు కదగా చేయుంబడుంగాని మనస్సు (Brain) కాదని వారి యభిమతము. ఇంక తనంతటతానే ఏపని నైన చేయుటను Automation అని యెదరు.

కార్వారుజిల్లా - ఉత్తర కన్నడా జిల్లా బొంబై రాజధాని చూడుడు.

కార్వీ (బలాత్కారపు బని) — అధికార బలముచే ప్రజలను బలాత్కరించి సరియగు ప్రతిఫలమీయక భోజనసామగ్రి మాత్రమొసంగుచు చేయించిన నిర్బంధపు పనులకు కార్వీ యని పేరు. ఈదేశమునకు ఏమో తెలియదు. ఫ్రాంచి దేశము, ఈజిప్టు దేశములలో ఈపనులు బాగుగ జరుగుచుండెను. ఈజిప్టు దేశమునందలి కట్టడములు ఇట్లు కట్టబడిన వని రోమను సామ్రాజ్యమున బలాత్కారపు పనులుండినట్లు చెప్పబడినది. బానిసత్వము కూడ ఇటువంటి బలాత్కారపు పనియే.

కార్ష్ణాయని గోత్రము— ఆత్రేయ గణము చూడుడు

కార్ష్ణ్యయన గోత్రము — పరాశర గణము చూడుడు

కాలంబాయని గోత్రము — విష్ణువృద్ధ ఉపగణము చూడుడు

కాల— దక్ష ప్రజాపతి కుమార్తె కశ్యప మహర్షి భార్య ఈమె సంతతి కాలకేయులు (కశ్యప మహర్షి భార్యలు చూడుడు)

కాలక వనము — ఓరుగంటి దండు లోని రాజమహల్ ఉద్యానవనము ... మహా ... యొక్క ... మను ... ... యనియును చెప్పబడినది



కాలకాయన గోత్రము— కామకాయన గణము చూడుడు

కాలకేయులు — ఇది ఒక జాతి. వీరు కశ్యపప్రజాపతి భార్యలలో నొకతె యగు కాల (దక్షప్రజాపతి కుమార్తె) యందు జన్మించిన జాతివారు. బహ్మనురాగ్గులు సముద్రమున దాగియుండి దేవతలను బాధించుచుండిన వారు. దేవతల ప్రార్థనమున కాలకేయు లున్న సముద్రము నగస్త్యుడు పానముచేయగా నర్జునుడు వీరినందఱిని నాశనముచేసె నిశ్శేష మొనర్చె నట్లు చెప్పబడినది.

కాలకుండము (గోల్కొండ) — కాలకుండము కొన్నాళ్లకు గోపాలకుండముగ మారి పిదప గోలకొండయై నైజామురాజ్యమున రాజధానియగు హైదరాబాదు నగరమున కారు మైళ్ల దూరమునందున్నది. ఇది సర్వదర్శన సార సంగ్రహము, పరాశరమాధవీయాది గ్రంథముల రచించి విద్యానగరరాజ్యమున మంత్రియై విద్యారణ్యస్వామి యనబరగిన మాధవాచార్యుల జన్మస్థానమని యందురు.

కాలకూటము — ఇది భాగవతమునందు సముద్రమథనమున (నివాసము) వెడలిన

కాలకృత్ గోత్రము — గర్గ ఉప గణము చూడుడు

కాలకౌశికుడు— కాశీనివాసి యగు నొక విప్రుడు హరిశ్చంద్రమహారాజు భార్యయగు చంద్రమతీదేవిని గొనినవాడు

కాలకౌక్షేయుడు — క్షేమున్ను నను భగవతము కోసల దేశాధీశుడై యుండు కాలమునాతని యాస్థానమందు గ సూడినవాడు రాజధర్మ విశారదుడని చెప్పబడినది

కాలచూరులు — ఉత్తరమాళవ మహాకోసలప్రాంత సీమల నేలినవారు. కలాచూరిస్ యనిపిలుతురు.

కాలజ్ఞానసిద్ధి – అంజనాద్యష్టసిద్ధులు చూడుడు

కాలప్రాణము — దశప్రాణములు సంగీత లయ, చూడుడు. సంగీత

శాస్త్రమున కాలప్రాణములారు విధములు. ౧. ప్రథమకాలము, ౨. ద్వితీయకాలము, 3. తృతీయకాలము, ౪. చతుర్థకాలము, ౫. పంచమకాలము, ౬. షష్ఠమకాలము అని కాలప్రాణము సంగీతలయమొక్క దశప్రాణములలో నొకటి

కాలపృష్ఠము — కర్ణుని ధనస్సు, ధనుర్విద్య చూడుడు.

కాలభైరవ సప్తమి — మిత్రసప్తమి చూడుడు.

కాలభైరవాష్టమి – మార్గశిర శుద్ధ అష్టమినాడు కాలభైరవక్షేత్రములందు పూజలు, యాత్రలు నడచును (పండుగలు చూడుడు)

కాలభైరవుడు — కాశీపురమును రక్షించెడి ఒక అధిదేవత.

కాలమానము (Measurement of Time) - జ్యోతిశ్శాస్త్రమును సారమగు కాల విభజనము. ఇది మనుష్యమానము సూదితో తామరాకుపై పొడుచు కాలము త్రుటి యనబడును. ఇది కడుస్వల్ప కాలము. ౧౦౦ త్రుటుల పరిమాణమగు కాలము ఒక లవ మనంబడును 3౦ లవములు (3,౦౦౦ త్రుటుల) కాలము ఒక నిమిషము (రెప్పపాటు కాలము), ౧౮ నిమేషములు (౫౪౦ లవములు) ఒక కాష్ట (పరిమితి) యనబడును రెండున్నర కాష్టల కాలము (౪౫ నిమిషములు) ఒక ప్రాణము ౬ ప్రాణములు (౨౭౦ నిమిషములు) ఒక విఘటిక కాలము ౨ విఘటికలు (౫౪౦ నిమిషములు) ఒక కల 3౦ కలలు (౧౦౮౦ నిమిషములు లేక ౬౦ విఘటికలు) ఒక ఘటిక.

దీని నాంధ్రమున ఘడియ కాలమనియు, ఆంగ్లమున ౨౪ మినిట్లనియు నందురు. ౬౦ ఘటికలు (లేక ఆంగ్లమానమున ౨౪ గంటలు) ఒక దినమగును. ౧౫ దినములు (చాంద్రమానమున శుద్ధపాడ్యమి మొదలు పౌర్ణమి అంతమునకుం గాని, కృష్ణపాడ్యమి మొదలు అమావాస్య అంతమునకుం గాని) ఒక పక్షమనంబడును. ౨ పక్షములు ఒక మాసమనబడును (ఇది చాంద్రమానపు లెక్క). ౨ మాసములు ఒక ఋతువు (సంవత్సరమునకు ఋతువులు ఆరు). మూడు ఋతువులు (లేక ఆరు మాసములు) ఒక అయనము ౨ అయనములు (లేక ౬ మాసములు ఉత్తరాయణమును, ౬ మాసములు దక్షిణాయనమును కలిపి మొత్తము పండ్రెండు మాసములు) ఒక సంవత్సరము ౧౦౦ సంవత్సరము లొక శకమనంబడును.

కృతయుగము ౧౭,౨౮,౦౦౦ సంవత్సరములు పరిమితి గలది. త్రేతాయుగము ౧౨,౯౬,౦౦౦ సంవత్సరములు పరిమితికలది. ద్వాపరయుగము ౮,౬౪,౦౦౦ సంవత్సరములు పరిమితికలది. కలియుగము ౪,3౨,౦౦౦ సంవత్సరములు పరిమితి కలది మహాయుగము ౪3,౨౦,౦౦౦ (నాల్గు యుగములు కలసి ఒక మహాయుగమగును) డెబ్బదియొక్క మహాయుగములు 3౦,౬౭,౨౦,౦౦౦ సంవత్సరము లొకమన్వంతరమగును. ఇట్టిమన్వంతరములు పదునాలుగయ్యేనేని అనగా ౪,౨౯,౪౦,౮౦,౦౦౦ సంవత్సరము లొక కల్పమగును (విశేషాకాలమానము చూడుడు)

కాలవిభజనము, కాల విధానము కాలము, ఐరోపా దేశమున కాలమానము చూడుడు.

కాలము — చంద్రుడు భూమిం జుట్టియు, భూమి సూర్యునిం జుట్టియు తిరుగుచుండుట సుప్రసిద్ధమే దీనినే ఆధారముగాం గైకొని మధ్య మధ్య హద్దులుగ నేర్పఱచి, సంవత్సరములుగను, అయనములుగను, మాసములుగను, పక్షములుగను, వారములుగను, తిథులుగను, నక్షత్రములుగను, యోగ, కరణములుగను భరత

దేశపు జ్యోతిషశాస్త్రము ఏర్పఱచి విధించి యున్నది. ఈవిధివిధానము లెంతవఱకు నైసర్గికముగ నిజమగు పునాదింగల్గినవియో లేక కేవల మనుష్యనిర్మాణములైన ఏర్పాటులో నివటింతుము

పాశ్చాత్య జ్యోతిషవేత్తలు వారిమతప్రవక్త యొక్క (యేసుక్రీస్తుప్రభువు) శకమును పాటించుచు క్రీస్తుపూర్వకాలపు వత్సరములుగను (B C) క్రీస్తు వెనుకకాలపు వత్సరములుగను (A D.) ఏర్పఱచుకొనిరి. ఇంక మాసములు వేర్వేఱు దేవతలపేళ్లను, చక్రవర్తులపేళ్లను, తత్కాలపు భూపతుల పేళ్లను వాడుచున్నారు వారి పన్నెండు మాసములు ఏమాసమునైనను సూర్యుని రాశులతోగాని భూచలనముతోగాని సంబంధించునది లేదు ఇంక వారము లేదను కొంతవఱకు మనమువలె వారముల పేర్లతో సంబంధము కల్గియున్నను అంగా ఆదివారము, (రవివారము) ను పాశ్చాత్యులు Sunday అనుచున్నారు ఇంక మన శనివారము ను వారు Saturday అనెదరు ఇట్లు ఇందుక సంబంధము స్పష్టపరచినను తిథులు (వారి తారీఖులు) ఒకనెల రెండు మూడు మొదలుగ సంఖ్యాప్రసిద్ధముగ నై కొన్ని నెలలకు ముప్పదియు, కొన్ని నెలలకు ముప్పదియొకటియు, ఒక నెలకు ఇరువదియెన్మిది గను, ఆ నెలకే ప్రతి నాల్గవ యేట ఇరువదితొమ్మిదిగను ఏర్పఱచుకొనిరి. ఇంక నీ సంఖ్యాగోధితములను దినము ప్రజల సౌఖ్యముకొఱకుగాను రాత్రి పన్నెండు గంటలకు ప్రారంభమై తిరుగ నర్ధరాత్రివఱకు యిరువదినాల్గు గంటలుగ నిర్ణయింపబడినది. ఆ గంటలైనను సూర్యోదయాదిగనో, చంద్రోదయాదిగనో లేక వేఱొకవిధమేరనో లెక్కింపఁబడక అందఱునిద్రించుచుండు నర్ధరాత్రమున దినము మారిన వ్యాపారములకు చిక్కు కల్గునుగాన నట్లు ప్రారంభము నేర్పఱచి నడపుచుందురు. ఇందువలన పాశ్చాత్య జ్యోతిష విధానము నిర్లక్ష్యముగ నీ విధులం దతిక్రమింపఁబడినదని తేలుచున్నది. కాన, వారికి ప్రజానుకూల విధానమునందు తప్ప శాస్త్రవిధియందు ఆచరణ లేదని మనమెఱింగి వారి విధానము నింతటితో వదలి భరతదేశపు పద్ధతిం బరిశీలింతము.

భరతదేశమున వేర్వేఱు భాగములందు వేర్వేఱుశకములు పాటింపఁబడుచున్నవి. ఏశకము మీరకైనను ప్రభవాదిసంవత్సరము లఱువది చెప్పఁబడినవి సంవత్సరమునందు ఉత్తరాయణమనియు, దక్షిణాయనమనియు రెండయనములు కలవు అనగా భూమధ్యరేఖ (Equator) కు సూర్యుఁడు ఉత్తరముగా నుండునటుల భూమి తిరుగుకాల ముత్తరాయణముగను, భూమధ్యరేఖకు సూర్యుఁడు దక్షిణదిశగా నుండునటుల భూమి తిరుగుకాలము దక్షిణాయనముగను చెప్పఁబడినది

చంద్రుని సంచారమును చాంద్రమానముచే నిశ్చయింపఁబడిన మాసములు చైత్ర వైశాఖాది మాసములు పన్నెండును చంద్రోదయముతో ప్రారంభమయి తిరుగ చంద్రోదయమువఱకు నొక మాసముగ గణింపఁబడుచుండును ఒక్కొక సంవత్సరమున పదమూడు చంద్రోదయములు, పదమూడమావాస్యలు సంభవించును. ఆ వత్సరము నధికమాసము వచ్చుచుండును చంద్రుఁడు నక్షత్రపూర్ణుఁడై మహావ్యాప్తియందుండు దినమున పౌర్ణమి చాంద్రమాన మాసమున ప్రధానదినమై యేనక్షత్రము సంభవించునో యా మాసమున కాపేరిడఁబడియున్నది, అనగా చిత్రానక్షత్రయుక్త పౌర్ణమిగల మాసమునకుఁ జైత్రమనియు, విశాఖానక్షత్రయుక్తపౌర్ణమిగల మాసమునకు వైశాఖమనియు, జ్యేష్ఠానక్షత్ర యుక్త పౌర్ణమిగల మాసమునకుం జ్యేష్ఠమనియు ఇట్లు అన్ని నెలలు నక్షత్రనామముల నందియున్నవి. ఈసందర్భమున నింకొక్కవిశేషము

విపరీతవలయము. ప్రతిసంవత్సరమునను ప్రథమ దినమును చైత్రశుద్ధ పాడ్యమి దినమున, ప్రథమ నక్షత్రమును అశ్వినీనక్షత్రము సంభవమగుచునే యున్నది. ఇందువలన నక్షత్రములతో సంవత్సరములకు నెలలకుంగల సంబంధము తేలుచున్నది. ఆకాశనక్షత్రములను, భూమిం జుట్టి చంద్రుండు తిరుగు మార్గము నిరువదియేడు భాగములుగ విభజించి మొదటిభాగమున కశ్వినీనక్షత్రమనియు, రెండవ భాగమునకు భరణీనక్షత్రమనియు, ఇట్లు ఇరువది యేడు భాగములు ఇరువదియేడు నక్షత్రములుగ పేర్కొనబడినవి. ఏయే భాగమున చంద్రుండుండునో నాడా నక్షత్రమని చెప్పంబడినది. శుద్ధ పాడ్యమి మొదలు పెరుగుచుండు చంద్ర కళ లభివృద్ధి నొందుచుండు పదునేనుదినములును శుక్ల పక్షము లేక శుద్ధపక్షమనియు, బహుళ పాడ్యమి మొదలు అమావాస్యవఱకు చంద్ర కళలు క్షీణించుచుండు పదునేనుదినములును కృష్ణపక్షము లేక బహుళపక్షమనియు, ప్రతి నెలను రెండుపక్షములుగ పాటించుచున్నారు. ఇంతవఱకు భరతదేశపు పద్ధతి సూర్య చంద్రుల గమనములతో సంబంధముకల శాస్త్రవిధిగాని మనుష్యకల్పిత విధానముకాదని తేలుచున్నది. (కాలవిభజనము చూడుడు, కాలవిధానము చూడుడు, కాలమానము చూడుడు, అన్యోన్యానుబంధ సంబంధము చూడుడు).

కాలముల మార్పులు (Seasons). సీజన్సు చూడుడు.

కాలవిజ్ఞానశాస్త్రము (మేఘమాలికా శాస్త్రము, రెట్టమతము) — రెట్టమతము మేఘమాలికా శాస్త్రమనియు వాడంబడెడిని. ఇది భూమిని సేద్యముచేయు రైతులకు లేక వ్యవసాయవృత్తి గలవారికైన శాస్త్రము. ఇందు వర్షములు, పంటపైరులు, కాలముయొక్క సుభిక్షదుర్భిక్షములు వివరింపంబడును. వీటి నెఱుంగుజ్ఞానము నిరువది విధములుగ విభజించి భాగములుగ నొసగిరి. ఇవి యిరువది పరీక్షలని చెప్పంబడినవి. ఇరువది విధముల పరీక్షల లక్షణము లిందు వివరింపబడును.

రెట్టండను విజ్ఞాని ఈశాస్త్రమునకుం గర్త. కాన, నీమతమునకు రెట్టమతమని పేరు వాడుక యయ్యెను. అతండీశాస్త్రమును తన విజ్ఞానముచే వ్రాసి యుండును. ఈరెట్టనికే నారాయణభట్టని నామమని కొందఱు తలంచుచున్నారు. మఱికొందఱు నారాయణభట్టారకుండు రెట్టనికి పూర్వుండనియు, కాలవిజ్ఞానియనియు దలంచుచున్నారు. ఏదియెట్లున్నను రెట్టండు దైవజ్ఞుండును, కాలవిజ్ఞానియు ననుటకు సందియము లేదు. మఱియు నీతండు నారాయణభట్టు వేఱుపురుషుండై యుండెనేని యాతనికి సైరియుండగాండు. ఈతండు తొల్లింటి గర్గాచార్య హరిభట్టు, ధన్వ, శ్రీపతి, వరాహమిహిరాచార్య మతములందలి కాలవిజ్ఞానమును చక్కగనెఱింగి మేఘమాలికాశాస్త్ర మర్యాదమేర కీశాస్త్రము రచించెనని కానంగు చున్నది.

రెట్టమతము నాపేరనే అయ్యలభాస్కర కవులు పద్యరూపమున నాంధ్రీకరించి తిమ్మరాజు తనూభవుండగు కొండ్రాజు వేంకటరాజు నృపతి కంకితము గావించిరి. దానిని రెట్టమతమని యిక్కాలమున వాడుచున్నారు. రెట్టమతమును కాల విజ్ఞాన శాస్త్రమనియు నందురు. శాస్త్రమున వింశతిపరీక్షలు చెప్పంబడినవి. ఈవింశతిపరీక్షలలో కొన్ని కాలవిజ్ఞానము నెఱుగంజేయునవియు, కొన్ని జ్యోతిషశాస్త్రమునందువలె గ్రహగతుల నుండి కాలవిజ్ఞానము దెల్పునవిగను, కొన్ని నక్షత్ర తిథ్యాదులందలి చిహ్నములనుండి వర్షాదులం దెల్పునవిగ నున్నవి.

౧ పుష్పఫలపరీక్ష, ౨ గోప్రజార్చనపరీక్ష, ౩. దూతలక్షణపరీక్ష, ౪. పక్షిశకునపరీక్ష, ౫. గర్భబుతులక్షణపరీక్ష, ౬. మేఘలక్షణ పరీక్ష, ౭ విద్యుల్లక్షణపరీక్ష, ౮ గర్జలక్షణ పరీక్ష ౯. ఇంద్రచాపలక్షణపరీక్ష, ౧౦. పరి వేషలక్షణపరీక్ష, ౧౧ ప్రతిసూర్యాతప వాయు లక్షణపరీక్ష, ౧౨ వాయుపరీక్ష లేక గ్రహ యుద్ధలక్షణ పరీక్ష, ౧౩. బీజావాపనపరీక్ష, ౧౪ అర్ఘలక్షణపరీక్ష, ౧౫. గ్రహణలక్షణపరీక్ష, ౧౬. ఆకస్మికలక్షణపరీక్ష, ౧౭. గ్రహచార లక్షణ పరీక్ష, ౧౮ గ్రహబల లక్షణపరీక్ష, ౧౯ సంవత్సరఫలపరీక్ష, ౨౦ సంవత్సరాది ప్రతిఫలపరీక్ష యనుబడు పరీక్షలు. వీనిగూర్చి వేత్త్వేఱు తాళపత్రములు గానవగును

కాలవిత్ గోత్రము -- గర్గఉప గణము చూడుడు

కాలవిధానములు — భూమికి రెండు విధములగు కదలికలు గలవు. ఒకటి తనకుతానే గిరగిర తిరుగుటయు, రెండవది అట్లుతిరుగుచు సూర్యునిచుట్టు (ప్రదక్షిణముగ) తిరిగివచ్చుటయు నై యున్నది. ఒకతూరి తనంతటతానే తిరుగుట కిరువదినాల్గుగంటలకాలము, లేక అరువదిఘడి యలకాలము పట్టునుగాన దీనికొక దినమాగును.

ఇట్లు తిరుగుతరి సూర్యుని కెదురుగ తిరుగు చుండు భూభాగమున పగలనియు, సూర్యునుండి వెనుక నున్నవిభాగమునందు భూభాగమున రాత్రియనియు దల పంబడుచుండును. ఇట్టుల పగలు రాత్రియుం గలసి అరువదిఘడియలు, లేక మున్నూటఅరువది విఘడియలు కాలమగును. వీటినే మున్నూటఅరువదిభాగము లని పేర్కొని యున్నారు. ఆంగ్లపండితులు వీనిని డిగ్రీ లందురు.

ఇట్లు తాఁ దిరుగుచో భూమి చంద్రునితో సంబంధమున సూర్యుని జుట్టు వచ్చు కాలమున పన్నెండింటో, లేక పదమూడింటో, లేక పదమూడింటో పర్యాయములుగ చంద్రునకు పూర్తిగ రాత్రు లందు ఎదురుగనుండుట సంభవించుతరి నాటికి లను పౌర్ణమలుగాను పౌర్ణమినాటి నక్షత్ర ములనుండియే మాసములకుం బేర్లు కల్గెను. రాత్రులందు చంద్రునికి విముఖమై పగలే చంద్రుని కెదురుగ తిరుగు దినములకు అమావాస్య లని యందురు. అమావాస్యకకుండి తిరుగ నమా వాస్యకడవఱ కొక మాసముగ నెంచుదురు. ఇట్టి మాసములు పన్నెండును సంభవించిన వత్సరము నకు నష్టమాససంవత్సర మనియు, పండ్రెండు సంభవించిన వత్సరమునకు సమమాససంవత్సర మనియు, పదమూడు సంభవించిన వత్సరమునకు అధికమాససంవత్సర మనియుం బేర్లు.

భూమి సూర్యునిం జుట్టివచ్చుతరి నడుచు సం వత్సరమున వంకరగ తిరుగవలయునుగాన వృత్తా కారమున సూర్యునకెదురుగ (అనగా వంకరలు లేని సమీపమున) కొంతకాలమును, ప్రక్కల కుం దిరిగి కొంతకాలమును తిరుగును. సూర్యున కెదురుగనుండుకాలమున కిరణములు వంకరలు లేక నెదురుగ భూమిపైఁ బడునుగాన నెక్కువ వేడిగనుండునది వేసవికాల మనఁ బర గెడిని.

ఇకఁ బ్రక్కలకుం దిరిగి తిన్నగ కిరణములు పడనికాలములు వర్షకాల మనియు, శీతకాల మనియు పేర్లం బరగుచుండును.

అందు సూర్యకిరణములు ప్రక్కవాటుగను దూరముగను భూమిపైఁ బడవలయుంగాన నంత వేడిగానుండవు. కొన్నిగాలులమూలమున నాకస మున శీతల మెక్కువయగుట మేఘము లుదక బిందువులై వర్షములుగ భూమిపైఁ బడగానే వర్షకాల మనం బరగెడిని.

ఇవి కాలములు మూడును గల్గు విధానము- (కాలము, కాలమానము, అన్యోన్యానుబంధ సంబంధము చూడుడు).

కాలవిభజనము (Time and its divisions)- సూర్యోదయ సూర్యాస్తమయములనుండి కాలమును విభజించి లెక్కించుపద్ధతి జగమంతటను వ్యాపించియున్నది. ఖగోళశాస్త్రమున అపరాహ్ణము మొదలు అపరాహ్ణము వఱకు (Noon to Noon) ఒక దినముగ పరిగణింపఁబడినది. Appearing on Meridian మొదలు తిరుగ మెరిడియన్ చేరుటకైన దినమును Sidereal time అనియెదరు. దీనియందు ౨౩ గంటల ౫౬ నిమిషములుండును. ఇంక సూర్యుఁడొక్కడే మార్గమున తిరుగుటలేదు గాన Noon to noon దినమునందు దేశకాలములనుబట్టి కాలము కుదురక ఇంచుక ముందుగనైనను వెనుకగనైనను నుండును. ఈ భేదమునకు Equation of time అనియెదరు. దీనిని English almanacks యందు ప్రకటించుచుందురు. సంవత్సరమున ద్విభేదముండని కాలము నాలుగుసారులు సంభవించుచుండును అనగా నత్తరి Equation of time సున్నయై యుండును. నిర్ధారణము. సూర్యుఁడొక ఈక్వినాక్సు నుండి తిరుగ నా ఈక్వినాక్సునకు చేరుటకొక సంవత్సరమగును. దీనిని Tropical year అనియెదరు. నక్షత్రములు సూర్యునివైపు పురోగమించు ఈక్వినాక్సులు తిరుగుచుండుటచే నక్షత్రకాలమునకును సూర్యుని గమనకాలమునకును భేదమేర్పడి యుండెడిని. దీనికి Precession of Equinoxes అనియెదరు.

సౌరమాన సంవత్సర (Solar year) మునకు ౩౬౫ దినముల, ౫ గంటల, ౪౮ నిమిషములపై చిలుకు కాలముండెడిని. తొల్లింటి కాలమున నైరోపా దేశములందు ప్రచారమునకు వచ్చిన Civil year నందు ౩౬౫ దినములు మాత్రము వాడఁబడుచుండి ఏటేట నొకపాతికదినము మించుచు తప్పుగుచు నాలుగు వందల సంవత్సరములలో మూడు నెలలధికమై వెర్నల్ ఈక్వినాక్సు జూను నెలయందు సంభవింప నయ్యెను. ఇంక కొన్నిది వందల సంవత్సరములలో క్రిస్టమసు పండుగ వేసవియందునను జూలై నెల చలికాలములోనిదగుటయు సంభవించిన ట్లగపడెను.

జూలియస్ సీజరుగారి కాలమున ఈతప్పు దిద్దుటకొక శాసనము చేయఁబడి యొక సంవత్సరమున ౩౬౫ దినముల, ౬ గంటలు విధింపబడియెను. ప్రతి నాల్గవ సంవత్సరమునకు ౩౬౬ దినములుండునట్లును, ఆసంవత్సరము ఫిబ్రేవరి నెల కిరువది తొమ్మిది దినములుండునట్లును, దానికి లీప్ ఇయర్ అని పేరుండునట్లును విధింపఁబడెను. అట్టి పంచాంగ పత్రమును Julian Calendar అనుచుండిరి.

కాని సంవత్సరమునకు ౩౬౫ దినముల ఆరు గంటలు పూర్తిగా లేనందున ఇదియును దప్పగనే కాలము గడచుచుండి క్రీ. శ. ౧౫౮౨ ఈక్వినాక్సు మార్చి ౨౧ తేదీని సంభవింపవలసియుండ ౧౧ వ తేదీకే సిద్ధమయ్యెను. దీనిని Pope Grigory గారు కన్పెట్టి తప్పును గిద్దింప ప్రయత్నించి క్రీ. శ. ౧౫౮౨ అక్టోబరు ౫ వ తేదీని ౧౫ వ తేదీగా పరిగణించి వారొక్క గణించి ఈక్వినాక్సును ౨౧ మార్చి నెలకుం దిరుగఁ దెచ్చిరి.

దీని గ్రెగోరియన్ కేలండరని పోపుగారి పేర వారును ప్రజలీవిధానము నుత్తరోత్తర విధానమునియు, తొల్లింటి జూలియన్ కేలండరును పూర్వపు విధానమనియు (Old style) వాడుచుండిరి. ఇట్టి తప్పినకనుకలుగకుండునట్లు గ్రెగోరియను పద్ధతి కూడ వరుసగ మూడేసి శకముల సంవత్సరములు లీపు గాక నాల్గవ శకాబ్ద సంవత్సరము (అనగా ౧౦౦, ౨౦౦, ౩౦౦ లీపు గాక ౪౦౦ వ సంవత్సరము) లీపగు నట్లేర్పరుపఁబడియెను. కాననే గత ౧౯౦౦ సంవత్సరము లీపుకాదని ప్రభుత్వములు ప్రకటించెను. ఇట్లయ్యు నింక నాల్గు వేల సంవత్సరముల కొకదినము తేడావచ్చునని

తలంపబడుచున్నది. (కాలవిధానము చూడుడు. కాలవిభజన చూడుడు. కాలము చూడుడు).

కాలాకంబల్వాలా— వీరు బైరాగులు. నల్లకంబళీలను కప్పుకొనుటంజేసి వీరి కీపేరు వచ్చెను హృషీకేశమునందు ఈబైరాగుల నేత యగునొక మహాత్ముగలడు ఆయనవారిద్వారము కడనున్న ఒక గొప్ప మఠమున వసించు చుండును. హిమాలయములపైనున్న యాత్రా మార్గములందు పెక్కుతావుల వీరికి మఠములుండు, శిష్యులును గలరు వీరు యాత్రస్థుల నాదరించి తమ మఠమునందు విడిదినొసగెదరు హృషీకేశ మఠమునందలి పెద్దమహాత్ముగారి వద్దనుండి అంగీకారపత్రమునుగైకొని పగిచచో వారిపోవు వనను నారి మఠములందాదరణము, సహాయము లభించుటయేగాక వీరు మార్గములం జూపుటకు కూడ నేతెంచెదరు

కాలాంజరపురము — చేది లేక అనూప (ఇప్పటి బుందేల్ఖండు) దేశములోనిది ఇచట ప్రసిద్ధమైన కాలాంజరపర్వతము కలదు (ఋషుల పంచజన్మములు చూడుడు, అనూప దేశము చూడుడు).

కాలాంజరము — ఇది ఒకపర్వతము. కాలాంజర క్షేత్రము సప్తోత్కలములలో నొకటిగం జెప్పబడినది. అసగా జలప్రక్రియమునకగు ఉద కము వీటినుండి యుద్భవించునట.

సంయుక్తరాష్ట్రములలోని బాందాజిల్లాయందు బదాశీ తహశ్శీలుకు జేరి, బాందాపురమునుండి దక్షిణముగా ముప్పదిమూడు మైళ్ల దూరమున బుందేల్ఖండ్ నందున్న తావు మహాభారతము, శివపురాణములందు వీటిప్రశంసలు కలవు. ఇచటి కోటితీర్థకుండస్నానఫలము సహస్ర గోదానతుల్య మని మహాభారతమున చెప్పబడినది. ఇది గొప్ప యాత్రాస్థలమై యున్నది. శ్రీరాముండును సీతాదేవియు నిట కొంతకాలము వసించిరట. సీతాదేవి కూర్చుండు శిలాస్థానమును నేటికిని జూపుచున్నారు.

ఇచటి కోటితీర్థమును కనోరుతీర్థ మనియెదరు. మృగధర దేవస్థానము, నీలకంఠేశ్వర దేవస్థానము, కొన్ని పవిత్రగుహాలు దర్శనీయములై యున్నవి. సప్తమహర్షు లొకతని శాపబద్ధులై మొదటిజన్మ మున నేడుగురు వ్యాధిపీడితు లైరట అది దశార్ణ్య మని చెప్పబడినది. రెండవజన్మమున నేడుమృగములు (లేళ్ళు) గ నీకాలాంజరమున జన్మించిరట. ఆతావుననే ఇప్పటి మృగధర దేవ స్థాన మున్నదట. పిదప మూడవజన్మమున సర ద్వీపమున నేడుచక్రవాకములుగ జన్మించియుండి రట నాల్గవజన్మమున మానససరోవరమునం దేడు హంసలై జన్మించిరట పిమ్మట నైదవ జన్మమున నేడ్గురు విప్రులై కురుక్షేత్రమున జన్మించి వేదపారంగతులై శాపవిముక్తిం గాంచి మహర్షులైరట. ఈజన్మము లన్నియు పితృర్చనల యందు పరమేశ్వరప్రీతి యగునట్టుల శ్లోకరూప మున పఠించుచున్నారు. ఇది మృగధర దేవ స్థానము. (కాలాంజరపురము, ఋషులపంచజన్మ ములు చూడుడు.)

కాలాజ్వరము లేక క్రాలాఅజార్ రోగము — ఈ రోగ మాదిని నల్లులవలన వ్యాపించునని తలంచిరికాని ఇటీవలి పరిశీలనలు Sand Fly అనంబడు దోమలకన్న చిన్నవియగు నొక జాతి ఈగలవలన వ్యాపించునని తెల్పినవి. ఈ ఈగల తల, ఉదరము లెఱ్ఱగను, మొండెము నల్లగను, ప్రక్కలు పసుపుపచ్చగను, కాళ్ల చివర భాగములు వెండివలె తెల్లగ మెఱయునవిగ నుండును. ఆడు ఈగలు మనుష్యులం గరచి రక్తపాన మొనర్చుటతో ఈ సూక్ష్మ జీవులను శరీరమునం బ్రవేశపెట్టును. ఇవి పల్లపుభూము

లందు, మన్యముకడలందుఁ గానవచ్చెడిని. వీటికి గ్రుడ్లను బెట్టుటకు వర్షకాలమును, విజృంభించుటకు వేసవికాలమును అనుకూలములు. పగటియందు ఇవి నీడగలతావులందు దాగియుండి రాత్రులందు విజృంభించి తిరుగుచు కరచుచుండును. ఇవి మిక్కిలి యెత్తుగా నెగురజాలకుండును. జ్వరముతగిలి రక్తముక్షీణించి ప్లీహము, కార్జము వృద్ధియై తగు జాగ్రతఁ గొనకున్న మృతికిం గారణమగునందురు. ఈ ఈఁగల నాంగ్లమున Sand flies అనెదరు వీటియం దనేకజాతు లున్నను ఒక్కజాతికి మాత్రమే ఈ సూక్ష్మజీవులు పట్టు దోషముండునట.

కాలానలుఁడు — ప్రతిసంతతి. చంద్రవంశపు క్షత్రియుఁడు. తండ్రిపేరు సభానరుఁడు. పుత్రునిపేరు సృంజయుఁడు.

కాలాయనిగోత్రము — ఆత్రేయగణము చూడుఁడు

కాలాయన గోత్రము — కుశికగణము చూడుఁడు. గర్గ ఉపగణము చూడుఁడు.

కాలాయ గోత్రము - వశిష్టగణము చూడుఁడు.

కాలాశి గోత్రము - గవిష్టరగణము చూడుఁడు

కాలాహజార — కాలాజ్వరము చూడుఁడు.

కాలికి వేస్తే మెడకు మెడకు వేస్తే కాలికి — ఆంధ్రలోకోక్తి

కాలి గోత్రము — కథ లేక కథ్య గణము చూడుఁడు.

కాలిజోళ్ల మడమలు — భరత దేశమున తొల్లింటికాలమున చేయఁబడుచుండిన పలుతెఱంగుల పాదరక్షలకు మడమలు పాదము క్రిందిభాగమున కనుకూలించునట్లు సమముగఁ జేయఁబడుచుండినవి. చెప్పులు పైజారులు మొదలగునవి అట్లె నేఁటికినియున్నవి ఇంక పాంకోళ్లు ఎచ్చుఉండినను లేకుండినను మడమపాదముల కొక్కఎత్తే ఉంచఁబడుచుండినవి. మడమకడ ఎత్తు ఎక్కువనిడు నాచారమే లేదు. తొల్లి ఐరోపా దేశములందితరులలో నెత్తుగనుండి మహోన్నతుని వలెను, గొప్పవానివలెను అగుపడుటకు కాలిజోడుయొక్క మడమలను చాలనెత్తుగ నుంచెడివారట. పురాతనపు విగ్రహములు పటములలో నివెత్తు విపరీతముగఁ గానవచ్చెడిని. ఇది గొప్పవారిపద్ధతి. సామాన్యులు మడమలులేని చెప్పిన్ షూస్ వంటివి తొడుగుచుండిరట. రానురాను ఇవి తగ్గి ఇప్పుడున్నరీతిని రెండును సమమయ్యెనట. ఇప్పటికాలపు జోడునందలి మడమల బాటయందలి లోపములవలనఁ గల్గిన దెబ్బలనాపుకొను పరికరము (Shock absorber) గా మాత్రమున్నది. ఐనను స్త్రీల (దొరసానుల) జోళ్లకు కాలిమడమలు ఇంకను కొంచెమెత్తుగా నుండుట గానవచ్చును. ఇది గమన సౌందర్యము నతిశయింపఁ జేయునని తలంతురు

కాలిడోఫోన్ (Kaleidophone)— జర్మను భాషాపదజన్యము ధ్వనియొక్క అలలు (Vibration) లేక తరంగముల విధాన పరిణామములం దెల్పు పరికరయంత్రము.

కాలితోచూపితే వేలితో చెయ్యవలయును — ఆంధ్రలోకోక్తి.

కాలిని జుట్టుకున్నపాము కరవక మానునా? — ఆంధ్రలోకోక్తి.

కాల్సియము — క్షారలవణములను నీటంగరగించి బలమగు విద్యుత్ప్రవాహమునందు నరపి భేదించుటచే బయల్పడిన ధాతువులలో నొకటి. దీని పరిశీలకుఁడు సర్, హంఫ్రీ డేవీ పండి

తుడు (హాంఫ్రీ డేవీ పరిశీలకుఁడు చూడుఁడు). కాల్సియము అగ్నిసంపర్కమున నెఱ్ఱగ కాలును. సున్నముగంధిది కలదనుచున్నారు.

కాలీకాలని మొరడు — ఆంధ్ర లోకోక్తి.

కాలీడోస్కోప్ (Kaleidoscope)— మూడు పొడుగాటి యద్దములమర్పఁబడిన ఒక గొట్టము. ఇందు అడుగునగల వైపైనను వివిధ దళముల ఆకారములం బ్రతిఫలించి ప్రదర్శించెడిని. ఇది చూచు వినోదార్థపరికరము. క్రీ. శ. ౧౭౮౧-౧౮౬౮ మధ్యను సర్, డేవిడ్ బ్రవిష్టరు అను నాతఁడు ఊహించి కూర్చెను. ఇవి తొలింట మూడు నెలలలో మూడు లక్షలు అమ్ముడుపోయెనట.

కాలీఫ్ హరూన్ అల్రషీద్ చక్రవర్తి — ఈయన క్రీ శ ౭౮౬ లగాయతు బాగ్దాదు నగరము రాజధానిగ రాజ్యపాలన మొనర్చిన (మహమ్మదువారి సంతతి) వాఁడు ఈయన రాయి అను గ్రామమున క్రీ శ. ౭౬౩ మార్చి నెలను జన్మించెనియు, తండ్రిపేరు మహమ్మద్ మహాదీ యనియు, ఈయన పదునెన్మిదవ యేట తండ్రిచే యుద్ధములందు పాల్గొన నంపఁబడినవాఁడనియు, ఇస్తాంబూల్ నగరపు బోస్పరస్ చేరి ౭౮౬ సంవత్సరమున నట చక్రవర్తినిగా నుండిన ఐరీన్ రాజ్ఞిపై దన్నువిధించినవాఁడనియు, ౭౮౬ సంవత్సరమున తన ఇరువదిమూడవ యేటనే అబ్బాసిడీ రాజవంశపు ఐదవ కాలీఫాగా తన జ్యేష్ఠసోదరునకుం బిదప సింహాసనమునకు వచ్చెననియు, గ్రీకులతో పలుయుద్ధములొనర్చి జయము నొందుచుండెననియు తెలియుచున్నది.

ఈయన పాలనము సౌఖ్యవంతము గాన పెక్కండ్రు నియమనిష్ఠమున కాకర్షించుచుండెడిది. విద్యలను, కళలను వ్యాపింపఁజేసినవాఁడని పేరుకలదు. ఖురాసాన్ సీమలందు తిరుగుబాటు కలుగ, దానినడంపనేగుచు మార్గమున టుస్ అను గ్రామపరిసరముల తన విడిదియందు ౮౦౯ మార్చినెలలో మృతినందెనని చెప్పఁబడినది. అరేబియన్ నైట్సు కథలం దీయనం గూర్చి వివరింపఁబడియుండుఁ గాన నయ్యెడిని

కాలు గాలిన పిల్లివలె తిరిగేవాఁడు — ఆంధ్రలోకోక్తి

కాలుజారితే తీసుకోవచ్చుగాని నోరుజారితే తీసుకోలేము — ఆంధ్ర లోకోక్తి

కాలుపట్టుకొని లాగితే చూరు పట్టుకొని వ్రేలాడేవాఁడు — ఆంధ్ర లోకోక్తి

కాలువలు- పంట కాల్వలు, ప్రయాణపు కాల్వలు — నీటికాల్వలు- పంట కాలువ లనియు, ప్రయాణముల కాల్వ లనియు ద్వివిధము. పంటల కుపచరించుకాలువలు

పొలములకు నీరివ్వవలసినవేగాన నీటిని పంపక మొందుచుట కర్తవ్యమగునటుల పెక్కుశాఖలుగఁ బ్రవహించునుగాని వెడల్పు, లోతులం బాటింపరు. తక్కిన ప్రయాణపుకాలువలయందు ప్రయాణస్థులం గొనిపోవు రహదారీపడవలును, సరకులం గొనిపోవు తొట్టెపడవలును నడచుటకుఁ దగిన రీతిని వాటిం ద్రవ్వవలసియుండును.

సర్వసాధారణముగ కాలువలు అడుగు వెడలుపు అందునడచు పడవలవెడలుపునకు రెట్టింపుపై మూడవవంతు (2⅓) ఉండునటులను, ప్రక్కలు నలువదియైదుడిగ్రీలకుం గల ఏటవాలు వెలుపలి

భాగముల కుండునట్లుననూ, అందు నడచు పడవ లందు పూర్తి బరువు వైచిన, నీటిలో ఎంత మున్గునో అంతయుంగాక



పైగా మున్ఫాతిక లోతధికముగ నుండునట్లును త్రవ్వట పద్ధతిగ నున్నది. త్రవ్వినమట్టిని కాలువ కిరుదెసలందు పడి లేక, పంద్రెండడుగుల దూరము నుండియు నిరుదెసలను గట్లుగవేసి, గట్టు కిరు దెసలను పనస, కొబ్బరి, మామిడి మొదలగు వృక్షములను నాటుదరు. తఱచుగ మధ్యనుండు ప్రధానమగుకాలువ (Main canal) ఎక్కువ వెడలుపుగలదిగను, తక్కినవి దానికి దగ్గిరవి గను త్రవ్వంబడుచుండును. ఐరోపాదేశములం దలి కాలువలు వాటివాటి అవసరములకుం దగిన వెడలుపు లోతులు గల్గియుండునట్లు త్రవ్వం బడినవి. జర్మనుదేశమందలి కాలువలు డెబ్బది యడుగుల వెడలుపుగలవిగ నుండును. కాలువల ప్రక్కల నున్న గట్టిదిగానితావులందు, ప్రక్క లందు రాయి పేర్చిగాని, కాంక్రీటు చేంగాని భద్రపఱ్చెదరు. కొన్నితావులందు గట్టిమట్టిం దెచ్చి పోసిమైన భద్రపఱ్చెదరు. లేకున్న పడవల నడకవిసురు వాటిం గోసివేయును. కాలువ మెరకనుండి పల్లమునకుం దిగు తావులందు లాకు లం గట్టుదురు.

లాకు లవసరములేక కాలువ యధికముగ పొడవగుతరి నవసరమని తోచినతావులందు అచ్చ టచ్చట Safety gates నిర్మించుటయుం గలదు. ఇవి వెల్లువకాలములందు గట్లకపాయము కలుగ కుండ కాపాడును. హాలండుదేశపుకాలువలు భూమట్టముపైననే యుండునట్లు గట్టులంబోసి నిర్మింపంబడెను. అందులోనికి ప్రక్కలనుండి నీరు పంపులగుండా పోయంబడుచు ఊరిన అధిక జలములు సముద్రమున కంపంబడుటకుం దోడు ప్రయాణపుకాలువలుగ పడవలరాకపోకల కుప యోగించునవిగ నున్నవి. వీటియందలి నీరు మంచిదికాదు. వీటిలో రెండువేలటన్నుల బరువు వేసికొను పెద్దవియగు Rhine barges కూడ సుకరముగ పోగలవు.

రష్యాదేశము నందలి గొప్పనదుల నుండి త్రవ్వంబడిన పెద్దకాలువలు గలవు. నాటనిరు పంటల కుపయోగించుటయేగాక, Black Sea నుండి బాల్టిక్కుసముద్రము, White Sea లం గలుపుచు పెద్దపెద్ద పడవలు పోతగినవిగ నున్నవి. చీనాదేశము దలి గ్రాండుకెనాలు చాల ముఖ్య మగు రాకపోకలసాధనముగ నుండెంగాని ఇటీవలి దేశపుస్థితులవలన మేటవేసిన దని వినుచున్నా రము. (కెనాలై జేషన్ పద్ధతి చూడుడు)

కాలూప్ శాఖ క్షత్రియులు — శిశోదియాశాఖ క్షత్రియులు చూడుడు

కాల్పూనల్ క్షత్రియులు - ప్రమార శాఖ క్షత్రియులు చూడుడు.

కాలే కడుపుకు కూడా వేడిగంజి కావలెను — ఆంధ్రలోకోక్తి.

కాలేయ గోత్రము – అత్రి పుత్రికా పుత్రుల గణము చూడుడు.

కాలోరిమీటర్ (Calorimeter)— కొంతపాటి బరువుగల ఏదేని యొక వస్తువును వేడిచేయుటకుగాను (ఒక్కొక డిగ్రీ వేడిచొప్పున) ఉపయోగించు నొక పరికరము

కాలోలొజీ (Kalology) — సౌంద ర్యము, రసజ్ఞత పీటింగూర్చిన కళ.

కాలోహవి గోత్రము- వశిష్ఠగణము చూడుడు.

కాల్ (Call) — (వాణిజ్య సంబంధపరి భాషాపదము). కాల్ అనిన పిలుపని యర్థము.

ఇట నడుగుటయని భావము చెల్లింపవలసిన వాటాలభాగపు Premium మొదలగునవి అడుగుట ఒక నిర్ణీతమగు ధరకు కొన్ని వాటాలు మొదలగునవి (ట్రొల్లింటి కంట్రాక్టు మేరకు) కొనుటకుగాని, అమ్ముటకుగాని తరుణమున హెచ్చరించుటకు Call to buy అనియు, Call to sell అనియు నందురు. ఒక ఓడ తాను దిగుగు మార్గమున నిలచుట్టి రేవులకు Calling ports అనెదరు. హుండీలవర్తకున కడ్వాన్సునిచ్చి కావలసిన తరుణమున ఫలాని విధపు సరుకుగాని, మరియొకటిగాని ఇచ్చునట్టుల నేర్పరచుకొనిన పత్రమునకు Call bond అనియు, అట్టి సంబంధ ద్రవ్యములకు Call money అనియు పేరులు. మున్ముందుగా కొనుటకుగాను చేసికొనిన ఏర్పాటునకు ఎక్కువగాగాని, రెట్టింపుగాగాని కొనుటకు ఏర్పడిన Call నకు Call more లేక More call అని పేరు.

కావాధి గోత్రము— శునశ్శేపగణము చూడుడు.

కావాల్య గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుడు

కావాక్షి గోత్రము — ఔతథ్య ఉపగణము చూడుడు

కావిధి గోత్రము — వశిష్ఠగణము చూడుడు.

కావిష్ఠిర గోత్రము — ఆత్రేయ గణము చూడుడు

కావేషావగోత్రము— కుశికగణము చూడుడు.

కావేరీభవానీ సంగమము (భవాని పురము)— దక్షిణదేశమున కోయంబత్తూరు జిల్లాలోని ఈరోడ్డు పురమునుండి ఏడు మైళ్ళ దూరమునగల భవాని యనిపేరుగల గ్రామము కడ అమృతలింగేశ్వర దేవాలయ ముఖమున భవానీనది కావేరీనదిలో సంగమించు పవిత్ర స్నానతీర్థముకలదు

కావ్యవంశనృపతులు — వీరికి గుప్తా స్పస్ లేక విటాస్ అని వాడుక పేరుకలదు. బహ్లీక (ఇప్పటి గాఝ్ని) రాజ్యమేలినవారు.

కావ్యగుణములు (దశవిధ గుణములు)— కావ్యములందుండదగిన గుణములు దశవిధములుగ నలంకారశాస్త్రమునం జెప్పబడినవి. ఇచట గుణములన యోగ్యతలని భావము. (గుణములకు వ్యతిరేకములగునవి దోషములని ఈసందర్భమున మనస్సునందుంచు కొనవలసియుండును) (దోషములు చూడుడు). ౧ శ్లేషము- శ్లేషలేలో దెంబుపుట, ౨. ప్రసాదము, ౩ మాధుర్యము, ౪ సుకుమారత, ౫. సమిత, ౬ అర్థవ్యక్తి, ౭ ఔదార్యము, ౮. కాంతి, ౯ ఓజము, ౧౦. సమాధి ఈపదియు కావ్య రచనలయందు కానగు యోగ్యతావిశేషములు.

కావ్యదోషములు (౬౬) —

పద లేక శబ్దగతదోషములు ౧౬- వీటిని వాక్యగతములనియు నందురు ౧ గ్రామ్యప్రయోగ దోషము, ౨ వైవర్ణ్యదోషము, ౩ తత్సమశబ్ద క్రమదోషము, ౪. అవసానస్ఫూర్త దోషము, ౫. అప్రయుక్తదోషము, ౬. విసంధిదోషము, ౭ సంస్కృతదోషము, ౮. కుసంధిదోషము, ౯. నకారలోపదోషము, ౧౦. హీనోక్తి దోషము, ౧౧. దీర్ఘకాకువు, ౧౨.హ్రస్వకాకువు, ౧౩. సమాసభంగము, ౧౪. ఛందోభంగము, ౧౫. యతిభంగము, ౧౬. ప్రాసభంగదోషము.

అర్థగతదోషములు ౫౦- ౧ న్యూనోపమ, ౨. అధికోపమదోషము, ౩. అప్రసిద్ధోపమ, ౪. అసదృశోపమ, ౫. మహాధికోపమ, ౬. నీచోపమ, ౭. వ్యర్థవాచక దోషము,

౮. పునరుక్తదోషము, ౯. వ్యర్థదోషము, ౧౦. అప్రయోజక (క్లిష్ట) దోషము, ౧౧. అలంకారవర్జితదోషము, ౧౨. భిన్నవచనదోషము, ౧౩. భిన్నలింగదోషము, ౧౪. భిన్నసంబాధదోషము, ౧౫ అనర్థకదోషము, ౧౬. అప్రతీకము, ౧౭. అన్యార్థదోషము, ౧౮ అవిమృష్టవిధేయాంశదోషము, ౧౯. నిర్హేతుకదోషము, ౨౦ హీనపదదోషము, ౨౧. సమాప్తపునరాత్తదోషము, ౨౨. అధికపదము, ౨౩ పతత్ప్రకర్షణదోషము, ౨౪. అసంగతదోషము, ౨౫. అప్రస్తుతార్థకదోషము, ౨౬. క్లిష్టగాఢార్థదోషము, ౨౭. శ్రుతికటుత్వ (పరుషవాక్య) దోషము, ౨౮. క్రమభంగదోషము ౨౯. అపక్రమము, ౩౦. ప్రక్రమభంగదోషము, ౩౧. నేయార్థము, ౩౨ సంధిగ్ధదోషము, ౩౩. సంశయదోషము, ౩౪ దేశవిరోధము, ౩౫. సమయవిరోధము, ౩౬. లోకవిరోధము, ౩౭ దిగ్విరోధము, ౩౮ కాలవిరోధము, ౩౯. మైత్రీవిరోధము, ౪౦ ఆగమవిరోధము, ౪౧. కలావిరోధము, ౪౨. వ్యాకరణదోషము, ౪౩. అసమర్థము, ౪౪ అపార్థము, ౪౫. విరసము, ౪౬. అతిమాత్ర, ౪౭ అశుభము. ౪౮ లజ్జాదోషము, ౪౯. జుగుప్స (రోత) దోషము, ౫౦. అశ్లీలదోషము.

కావ్యలక్షణ — (లక్షణ చూడుము). ఇది వృత్తి, రీతి, శయ్య, పాకము నని నాల్గు విధములు గలది.

కావ్యచతురార్థము (కావ్యార్థములు నాలుగు) — ౧. పదార్థము- గ్రంథకర్త అభిప్రాయమగు కథాసందర్భార్థము. ౨. పదార్థము- పర్యాయ పదములచే నర్థము వివరణమగుట. ౩. పదచ్ఛేద తాత్పర్యములు- పదములను వేఱ్వేఱుగ విభజించి కల్పుచు తాత్పర్యము వచించుట. ౪ విశేషార్థము- గ్రంథమందలి మాటల కర్థాంతరములుగఁ దనరు ధ్వనిశ్లేషల వివరించుట.

కావ్యము — కవికృతమగునది కావ్యము. పంచకావ్యములు (కాళిదాసమహాకవి రచించినవి మూడు) ౧ రఘువంశము, ౨. కుమారసంభవము, ౩. మేఘసందేశము, ౪. భారవికావ్యము, ౫ మాఘకావ్యము

కావ్య లక్షణము — కావ్య మన కవి కృతమని భావము కవులచే రచింపఁబడుటఁ గావ్యముం బేరం బరగునవి. ఇవి సంగీతకావ్యములనియు, సాహిత్య (పద్య) కావ్యములనియు, దృశ్యకావ్యము (నాటకాదిరూపకము) లనియు త్రివిధమని కొందఱనెదరు గద్యపద్యాత్మకమగు కావ్యమునకు చంపు అని పేరిడిరి. ఇవి భోజచంపు, రామాయణచంపు, భారతచంపు మొదలగు సంస్కృతకావ్యములు. సంగీతకావ్యము లన తాళబద్ధములై రాగసంయుతములై చారిత్రక విషయములుగాని, కవిమనోభావములంగాని తెల్పునవి ఇవి జయదేవకృతమగు గీతగోవిందకావ్యము మున్నగునవి. ఇందు పదకవిత్వము విస్తారముగ నుండెడిని దీనిఁగూర్చిన లక్షణము శార్ఙ్గదేవకృతమగు సంగీతరత్నాకరమను గ్రంథమున తురీయాధ్యాయమగు ప్రబంధాధ్యాయమున గలదు.

సాహిత్యకావ్యములు- ఇతిహాసములు, ప్రబంధములు అని ద్వివిధము. భారతము మున్నగునవి ఇతిహాసములుగను, రామాయణము మున్నగునవి ప్రబంధములుగను చెప్పఁబడినవి. మరియు ౨౭ వర్ణనలుండిన మహాప్రబంధమనియు, అందు కొన్ని తక్కువయుండినను ప్రబంధమనియుం గూడ పిదప నేర్పడినది. వీట్ల లక్షణములు వృత్తరత్నాకరమను ఛందోగ్రంథమున దెలుపఁబడినవి.

ఇంకను వామనసూత్రము, కావ్యాదర్శము, కావ్యప్రకాశిక, సాహిత్యకౌముది, సాహిత్యచంద్రోదయము, సాహిత్యరత్నాకరము, సాహిత్యదర్పణము, ప్రతాపరుద్రీయము మున్నగు గ్రంథములందు వివరింపబడియున్నది. ఆంధ్రమునను నరసభూపాలీయము మొదలగు కొన్ని గ్రంథముల నీవిషయములు రచింపబడినవి.

దృశ్యకావ్యములన నాటకములు. ఇవి పదివిధములు. ఇవి గద్యపద్యాత్మకములై యుండుటయేగాక సంగీతకావ్యమువలె నచ్చటచ్చట తాళబద్ధములును, రాగయుతములునగు పాటలుగూడ చేర్చుచున్నారు. ఇందు ముఖ్యముగునది ముఖాముఖలక్షణధర్మమును, ఉత్తర ప్రత్యుత్తర రూపగమనికయును. ఈ దశవిధరూపముల (దృశ్యకావ్యము) లక్షణము దశరూపకము గ్రంథమున వివరింపబడినది.

మరియు నిటీవల ప్రతి పద్యము తాళబద్ధమై రాగయుతముగ గానముచేయబడ నర్హమైనదేయనియు, వసుచరిత్ర రచించిన రామరాజభూషణుఁ డీసంగతిని తన మనంబున నిడికొనియే నాగ్రంథమును రచించెననియు ఒకరిద్దరు పరిశోధకులగు పండితులు బయలుదేరదీసిరి. ఐనను ఈ యంశమింకను కొంత పరిశీలించి యాంధ్రలోకమునకు వెల్లడింపవలసిన బాధ్యత పరిశోధకులయందు కలదనియే చెప్పవలయును.

కావ్యముంగూర్చి తెలియవలయుననిన పెక్కు సంగతులం దెలియవలయును ౧. అవి కావ్యలక్షణములు, ౨. కావ్యదోషములు, 3 కావ్యగుణములు, ౪. రసములు, ౫. లక్షణ, ౬. యతిప్రాసములు, ౭. నాయక నాయికల లక్షణములు, ౮. సమాసములు, ౯. కావ్యభేదములు, ౧౦. ఛందములు, వృత్తములు ననునవి ముఖ్యములు. కావ్యము గద్యరూపముగనైనను, పద్యరూపముగనైనను ఉండవలయును. గద్యము వచనము. ఇంక చరిత్రలు, నవలలు, కథలు మొదలగునవి వచనరూపమున నుండెడిని. ఇక పద్యకావ్యము ౨౦ ఛందస్సుల మేలుకుగాని వాటికి మించిగాని సర్వదు పద్యములరూపమున కథాసందర్భము నడచెడిని. ౧ ఉత్తమకావ్యము, ౨. మధ్యమకావ్యము, 3. అధమకావ్యముననికావ్యము త్రివిధము. ౧. అవివక్షిత వాచ్యము, ౨. వివక్షితాన్యపరవాచ్యము, 3. ధ్వని వాచ్యముననిమూడు తెఱగులుగ నుండును. దీనినుత్తమకావ్యమందురు. ౧. అవివక్షితవాచ్యము- అత్యంత తిరస్కృత మనియు, అర్థాంతరసమేతమనియు ద్వివిధము. ఈరెంటియందునను ఒక్కొక్కటి వాక్యగతమనియు, పదగతమనియు భేదములుంట నాల్గుభేదములుగ దనరెడిని. ౨. వివక్షితాన్యపరవాచ్యము- సంలక్ష్యక్రమవ్యాంగ్య మనియు, అలక్ష్యక్రమవ్యాంగ్య మనియు ద్వివిధము. అందు సంలక్ష్యక్రమ వ్యాంగ్యము ౧. శబ్దశక్తిమూలయనియు, ౨ అర్థశక్తిమూలయనియు, 3 ఉభయశక్తి మూలయనియు త్రివిధము.

౧. శబ్దశక్తిమూల-వస్తురూప (ఇది వాక్యగత పదగతములని ద్వివిధము), అలంకారరూప (ఇది వాక్యగత అలంకారగత యని ద్వివిధము) యనియు ద్వివిధము.

౨. రెండవదియగు అర్థశక్తిమూల ౧. స్వతః ప్రతిపన్నమనియు, ౨. కవిప్రౌఢవచనసిద్ధమనియు, 3 కవినిబద్ధోక్తిసిద్ధ మనియు త్రివిధము. ఇందొక్కొకటి వస్తుమూలము, అలంకారమూలము ననుభేదములచే దనరుచు ఆరువిధములుగనుండెడిని.

మఱియు నిందలి వస్తుమూలములు- ౧. వస్తుమూలవస్తు వనియు, ౨ వస్తుమూలాలంకార మనియు ఇరుతెఱంగులై అందొక్కొకటి పదగతములు, వాక్యగతములు, ప్రబంధగతములు నను త్రివిధభేదములచే దనరుచు, తుదనెన్మిది భేదములుగ నొప్పెడిని.

ఇటులనే ఇందలి అలంకారమూలములును- ౧. అలంకారమూలవస్తు వనియు, ౨. అలంకారమూలాలంకార మనియు ఇరుతెఱంగులై అం దొక్కొకటి పదగతములు, వాక్యగతములు, ప్రబంధగతములు నను త్రివిధభేదములచే దనరుచు పదునెన్మిది భేదములుగ నొప్పెడిని.

౩ మూడవదియగు ఉభయశక్తిమూల ఒకే విధము- ౨. ఇంక (వివక్షితాన్యపర వాచ్యమం దలి) రెండవదియగు అలక్ష్యక్రమవ్యంగ్యము ఆరు విధములు- అవి ౧. ప్రబంధగతము, ౨. వాక్యగతము, ౩. పదగతము, ౪. పదైకదేశగతము, ౫. రచనాగతము, ౬. వర్ణగతము నని. (ఇక్కడికి వివక్షితాన్యపరవాచ్యము ద్వివిధముగ చెప్పం బడినది)

ఇంక నుత్తమకావ్యమునందలి మూడవదియగు ధ్వనికావ్యము ద్వివిధము- ౧. సంసృష్టిధ్వనులు ౧౩౨ ఒక సముదాయముగను ౨ సంకరధ్వనులు ౩౯౭౮ ఒకసముదాయముగను దనరెడిని. ఇక్కడికి ఉత్తమకావ్యము సంపూర్ణము.

కావ్యభాగమున రెండవదియగు మధ్యమకావ్యము ఎన్మిదిభేదములుగలది అవి ౧. అగూఢము, ౨. అపరాంగము, ౩. వాక్యసిద్ధ్యంగము, ౪ అస్ఫుటము, ౫ సందిగ్ధము, ౬ తుల్యప్రాధాన్యము, ౭ కాక్వాక్షిప్తము, ౮. అసుందరము.

ఇంక మూడవదియగు అధమకావ్యము ౧. శబ్దచిత్రము, ౨ అర్థచిత్రము, ౩. ఉభయచిత్రమునని త్రివిధము. శబ్దచిత్రమున శబ్దాలంకారములును, అర్థచిత్రమున నర్థాలంకారములును, ఉభయచిత్రమున శబ్దార్థాలంకారములు రెండును అని గ్రహించునది. ఇక్కడికి ఉత్తమకావ్య, మధ్యమకావ్య, అధమ కావ్య లక్షణములు వివరింపం బడినవి.

కావ్యములు పలువిధములుగ నుండును. మహాప్రబంధములు, ప్రబంధములు, రూపక (నాటక) ములు, యక్షగానములు, చాటువులు, జంగముకథలు, పాటలు, ఏలపాటలు, పాంబల పాటలు, తందనపదములు మొదలగునవన్నియు కావ్యసముదాయములోనివే.

మహాప్రబంధములు- ఇందు ౨౬ చందములకు లోబడిగాని, మించిగాని ప్రస్తారమున వెలువడిన పద్యములు పదునెన్మిది యుండును. అవి ౧. నగరవర్ణన, ౨. సముద్రవర్ణన, ౩ పర్వత వర్ణన, ౪ ఋతువర్ణన, ౫. చంద్రోదయవర్ణన, ౬. సూర్యోదయవర్ణన, ౭. ఉద్యానవనక్రీడ, ౮. జలక్రీడావర్ణనలు, ౯. మద్యపానవర్ణన, ౧౦. రతివర్ణన, ౧౧. విప్రలంభ, ౧౨. వివాహవర్ణనలు, ౧౩. కుమారోదయ, ౧౪. మంత్ర, ౧౫. ద్యూత వర్ణన, ౧౬. ప్రయాణవర్ణన, ౧౭. యుద్ధవర్ణన, ౧౮ నాయకాభ్యుదయవర్ణనలు పదునెన్మిది యుండవలయును. ఛందములు, వృత్తములం గూర్చి వేఱుతావున గాంచనగును. మహాప్రబంధ వర్ణనలలో గొన్నితక్కువయయ్యెనేనియు ప్రబంధ మనంబడెడిని.

నాటకములు పదివిధములు- ౧. నాటకము, ౨. ప్రకరణము, ౩ భాణము, ౪. ప్రహసనము, ౫. డిమము, ౬. వ్యాయోగము, ౭. సమవాకారము, ౮. వీథి, ౯. అంకము, ౧౦. ఈహామృగము.

యక్షగానములు ఐదు తెఱంగులు- ౧. కథాసందర్భము, ౨. చక్రవాళము, ౩. తారావళి, ౪. బిరుదావళి, ౫. భోగావళి

చాటువులు క్షుద్ర ప్రబంధము లేక చాటుధారలు- ఇవి ౧౪ విధములు. వీటిం గూర్చి వేఱుతావునం గాంచనగును. ఇవి సంఖ్యాబద్ధ చాటువులు. అసంఖ్యాబద్ధచాటువులు (లేక సంఖ్యారహిత చాటువులు) రగడలు, కలికోత్కలిక, ద్విపద, దండకములు, పద్యముల మాలలు (ఉత్పలమాల, సీసమాలిక మొ॥), సింహావ

లోకనములు, బిరుదగద్యములు మొదలగునవి వీనికి చరణసంఖ్యానియమము లేదు.

కావ్యదోషములు ౫ ఇవి అర్థగతదోషములు, వాక్యగతదోషములు, పదగతదోషములు అని త్రివిధము. దోషములు మొత్తమున నేబదియారు కలవు. వాటింగూర్చి వేఱు తావున గాననగును

కావ్యగుణములు ౧౦ - ౧ శ్లేషము (శ్లేష), ౨ ప్రసాదము, ౩ మాధుర్యము, ౪. సుకుమారత, ౫ సమత, ౬ అర్థవ్యక్తి, ౭. ఔదార్యము, ౮. కాంతి, ౯ ఓజము, ౧౦. సమాధి యనునవి

రసములు ౯ (నవరసములు) - ౧ శృంగారరసము, ౨. వీరరసము, ౩. కరుణారసము, ౪. అద్భుతరసము, ౫ హాస్యరసము, ౬. భీభత్సరసము, ౭ భయానకరసము, ౮. రౌద్రరసము, ౯. శాంతరసము అని తొమ్మిది రసములు. ఇందు శృంగారరసము కడు విస్తారమైనది. ఇందెఱుంగదగిన సంగతులు పెక్కు కలవు ఇందు భావములు త్రివిధములు, అవస్థలు ౧౦, నాయకులు ౩౧౨ గురు మొదలగునవి పెక్కు గలవు.

భావములు - ౧. విభావములు, ౨. అనుభావములు, ౩ అవస్థలు అని త్రివిధము. ఇందు విభావములు రెండువిధములు.

౧. ఆలంబనము- ఇది ఒకేవిధము.

౨ ఉద్దీపనము నాల్గువిధములు ౧. ప్రాయము (వయస్సు), ౨. అలంకారము (సొమ్ములు మొదలగునవి ధరించి శృంగారించుకొనుట), ౩. చేష్టలు, ౪. తటస్థము (సమీపవాసము లేక సహవాసము).

౨. అనుభావము - ఇది సాత్త్వికభావము, సంచారీభావము, చేష్టాభావము అని త్రివిధము.

౧. సాత్త్వికభావములు ౮ - ౧. స్తంభనము, ౨. ప్రళయము, ౩. రోమాంచలము, ౪. స్వేదము, ౫. వైస్వర్ణ్యము, ౬. కంపము, ౭. అశ్రువు, ౮. వైవర్ణ్యము (నిశ్చేష్టత, మాఱ్పు, గగుర్పాటు, చెమట, స్వరము, స్వరము మాఱుట, వణకుట, కండ్లనీరు గ్రమ్ముట, వర్ణము మాఱుట).

౨. సంచారీభావములు ౩౩ - ౧. నిర్వేదము, ౨ శ్రమము, ౩. దైన్యము, ౪. జాడ్యము, ౫. గ్లాని, ౬ త్రాసము, ౭. శంక, ౮. ఆర్తి, ౯. రోషము, ౧౦. గర్వము, ౧౧. ఆవేగము, ౧౨. ధృతి, ౧౩. స్మృతి, ౧౪. చాపలము, ౧౫. ఉగ్రత, ౧౬. అవహిత్థ, ౧౭. త్రప, ౧౮. విషాదము, ౧౯. మదము, ౨౦. ఔత్సుక్యము, ౨౧. మతి, ౨౨. నిద్ర, ౨౩. మోహము, ౨౪. బోధము, ౨౫. మృతి, ౨౬. ముదము, ౨౭. అలస్యము, ౨౮. వితర్కము, ౨౯. సుషుప్తి, ౩౦. అసూయ, ౩౧. చింత, ౩౨. ఉన్మాదము, ౩౩. అపస్మృతి.

చేష్టానుభావము నాల్గువిధములు- ౧ చిత్తజ చేష్టలు, ౨. గాత్రజ చేష్టలు, ౩. వాగారంభ చేష్టలు, ౪ బుద్ధ్యారంభ చేష్టలు.

౧. చిత్తజ చేష్టానుభావములు ౭ - ౧. హావము, ౨. భావము, ౩. హేల, ౪. మాధుర్యము, ౫. ప్రాగల్భ్యము, ౬. వాసితము, ౭ ధైర్యము అని ఏడు తెఱంగులు.

౨ గాత్రజ చేష్టానుభావములు (౧౧)- ౧. లీల, ౨. విలాసము, ౩ విచ్ఛిత్తి, ౪. విభ్రమము, ౫. కిలికించితము, ౬. మొట్టాయితము, ౭. కుట్టమితము, ౮. చకితము, ౯. బిబ్బోకము, ౧౦. లలితము, ౧౧. విహృతము అని.

౩. వాగారంభ చేష్టానుభావములు (౧౨)- ౧. ఆలాపము, ౨. విలాపము, ౩. సల్లాపము, ౪. ప్రలాపము, ౫. అనులాపము, ౬. అపలాపము, ౭. సందేశము, ౮. అతిదేశము, ౯. నిర్దేశము,

౧౦. అపదేశము, ౧౧. ఉపదేశము, ౧౨. వ్యపదేశము.

౪. బుధ్యారంభ చేష్టానుభావములు (౩)- ౧. రీతి, ౨. వృత్తి, ౩. ప్రవృత్తి.

౩ అవస్థలు (౧౦ విధములు)-౧. చక్షుప్రీతి (కనులజూచుట), ౨. మనస్సంగమము (మనసు తగులుట), ౩. సంకల్పము (ప్రయత్న సంకల్పము), ౪. అరతి(అన్యానురాగము తగ్గిపోవుట), ౫. తాపము (వేడిగలుగుట), ౬. లజ్జాత్యాగము (సిగ్గువదలుట), ౭. జాగరము(నిద్రపట్టకుండుట), ౮. ఉన్మాదము (చికాకుతోచుట), ౯. మూర్ఛ (మైమరపు), ౧౦. ధన్యత.

నాయక, నాయికలు - నాయకులలో ౩ భేదములు. ౧. కథానాయకులు- ౧. ధీరోదాత్తుఁడు, ౨. ధీరోద్ధతుఁడు, ౩. ధీరశాంతుఁడు, ౪. ధీరలలితుఁడు నని.

౨. శృంగార నాయకులు (౪ విధములు)- ౧. దక్షిణుఁడు, ౨. అనుకూలుఁడు, ౩. ధృష్టుఁడు, ౪. శఠుఁడు అని.

౩. సాహాయనాయకులు (౪ విధములు)- ౧. విటుఁడు, ౨. చేటకుఁడు, ౩. పీఠమర్దకుఁడు, ౪. విదూషకుఁడు అని.

నాయికలు త్రివిధము- స్వీయ, పరకీయ, సామాన్య యని మొత్తమున నాయికలకు భేదములు ౩౧౨ గలవు. దీనిం గూర్చి వేఱు తావున గాననగును. ఇంక శృంగారరసభేదముల నెఱుంగదగును.

౧. శృంగారరసము- ౧. విప్రలంభశృంగారమనియు, ౨. సంయోగ శృంగారమనియు ద్వివిధము. ౧. విప్రలంభశృంగారము- ఇది శుద్ధ విప్రలంభము, మానము నని ద్వివిధము. శుద్ధ విప్రలంభము- అయోగము, విరహము, ప్రవాసము, శాపము నని నాల్గు తెఱంగులు. మాన విప్రలంభము- ఈర్ష్యాజన్యమానము, ప్రణయజన్యమానము నని ద్వివిధము. ఇటుల విప్రలంభ శృంగార మాఱు భేదములుగలది. ౨. సంయోగ శృంగారము- ఇది సంక్షిప్త సంయోగము, సంపన్నసంయోగము నని ద్వివిధము.

౨. వీరరసము- ఇది దానవీరము, దయావీరము, యుద్ధవీరము నని త్రివిధము.

౩ కరుణారసము- ఇందు భేదములులేవు.

౪. అద్భుతరసము- ఇందు భేదములులేవు.

౫. హాస్యరసము- ఇది ఆఱు తెఱంగులు- ౧. స్మితము, ౨. హసితము, ౩. విహసితము, ౪. ఉపహసితము, ౫. అపహసితము, ౬. అతిహసితము.

౬. భీభత్సరసము.

౭. భయానకరసము.

౮. రౌద్రరసము- ఇది మాత్సర్యరౌద్రము, విద్వేషరౌద్రము నని ద్వివిధము.

౯. శాంతరసము- ఇది ఆత్మానాత్మ వివేక శాంతము, ఇహాముత్రార్థ ఫలభోగ విరాగశాంతము, శమదమాది షట్కసంపద శాంతము, ముముక్షుత్వశాంతము నని నాల్గు తెఱగులు. (ఇవి నవరసములు).

౫. లక్షణ- ౧. వృత్తి, ౨. రీతి, ౩. శయ్య, ౪. పాకము నని నాల్గువిధములు.

౧. వృత్తి- ఇది ౧. శబ్దము, ౨ కావ్యము నని ద్వివిధము

౧. శబ్దము- ౧. వ్యంజన, ౨ లక్షణ, ౩. అభిధ యని మూడు తెఱంగులు. అందు వ్యంజన ౧. శబ్దశక్తిమూల, ౨. అర్థశక్తిమూల, ౩. ఉభయశక్తిమూలయనియు; లక్షణ- ౧. జహాతు, ౨. అజహాతు, ౩. జహాదజహాతు యనియు; అభిధ- ౧. యోగమూల, ౨ రూఢిమూల యని భేదములచే దనరెడిని. ఇటుల శబ్దము త్రివిధమై యష్ట భేదములం గల్గియున్నది.

౨ కావ్యము ౪ విధములు - ౧ కైశికి, ౨. ఆరభటి, ౩ సాత్వతి, ౪. భారతి యని.

౨. రీతులు త్రివిధములు-౧ వైదర్భి, ౨. గౌడి, ౩. పాంచాలి యని. ౩. శయ్య ఒకేవిధము-దీనికి భేదములు లేవు. ౪ పాకము ద్వివిధము- నారికేళపాకము, ద్రాక్షాపాకము నని. ఇంకను కదళీపాకమనియుం గొందఱు వచించియున్నారు.

౬. యతిప్రాసములు- ఇవి పద్యముల నిబంధనలు. పద్యములు వినుటకే సుచిరములై యుండుట కివి యేర్పడినను, పద్యముయొక్క గణ పరిశుద్ధతను నిలుపుట కివి సాధనము లగుచున్నవి. వేర్వేఱు వృత్తములకు వేర్వేఱు యతిస్థానములు విధింపంబడియున్నవి. యతిప్రాసములం గూర్చి వేర్వేఱు తావులం గాననగును.

౭. సమాసములు ౬ విధములు- శబ్దములను ఒకటితో నొకటి గలియుంపఁజేసి, బిగిబిగిగా గూర్చుటను సమసింపఁజేయుట యనియు, అట్లు సమసింపఁజేయబడిన పదసముదాయమునకు సమాసమనియు, తొల్లింటిపండితులు పేరిడియు, వాడియు నున్నారు. పద్యములందు సమాసములను రచించుటకు అనేక సమయములు కలవు. సమాసము లాఱువిధములు.

౧. అవ్యయీభావ సమాసము- ఇది ౧. అవ్యయపూర్వపదమనియు, ౨. అవ్యయోత్తరపదమనియు, ౩. నామోభయపదసమాసమనియు త్రివిధము.

౨. తత్పురుషసమాసము (ఎనిమిదివిధములు)- ప్రథమతత్పురుషసమాసము, ౨. ద్వితీయతత్పురుష, ౩. తృతీయతత్పురుష, ౪ చతుర్థీతత్పురుష, ౫. పంచమీతత్పురుష, ౬. షష్ఠీతత్పురుష, ౭. సప్తమీతత్పురుషసమాసము, ౮. నఞ్ తత్పురుషసమాసము.

౩. కర్మధారయసమాసము (నవవిధములు)- ౧. విశేషణపూర్వపదము, ౨. విశేష్యపూర్వపదము, ౩. విశేషణోభయపదము, ౪. ఉపమానపూర్వపదము, ౫. ఉపమానోత్తరపదము, ౬. అవధారణపూర్వపదము, ౭. సంభావనపూర్వపదకర్మధారయ సమాసము, ౮. లుప్తమధ్యమపదకర్మధారయము, ౯. భిన్నోక్తిరపదకర్మధారయసమాసము

౪. ద్విగుసమాసము- ౧ ఏకవిద్భావి, ౨. అనేకవిద్భావి యని ద్వివిధము.

౫. బహువ్రీహిసమాసము (పన్నెండు విధములు)- ౧. ద్వితీయాబహువ్రీహి, ౨ తృతీయాబహువ్రీహి, ౩. చతుర్థీబహువ్రీహి, ౪ పంచమీబహువ్రీహి, ౫ షష్ఠీబహువ్రీహి, ౬. సప్తమీబహువ్రీహి, ౭. వ్యధికరణబహువ్రీహి, ౮. సహపూర్వపదబహువ్రీహి, ౯. ఉపమానపూర్వపదబహువ్రీహి, ౧౦ దిగంతరాళబహువ్రీహి, ౧౧ వ్యతికరణలక్షణబహువ్రీహి, ౧౨. నఞ్ బహువ్రీహిసమాసములు.

౬. ద్వంద్వసమాసము- ఇది ద్విపదద్వంద్వమనియు, బహుపదద్వంద్వమనియు అందు ద్విపదద్వంద్వము- ఇతరేతరయోగ ద్విపదద్వంద్వమనియు, సమాహారద్విపదద్వంద్వమనియు నిరుదెఱంగులు. అట్లే బహుపదద్వంద్వమును ఇతరేతరయోగబహుపదద్వంద్వమనియు, సమాహారబహుపదద్వంద్వమనియు ద్వివిధభేదములై ద్వంద్వసమాసము నాల్గుభేదములం గల్గియున్నది.

౮. ఛందములు ౨౬, వృత్తములు- పద్యకావ్యములు ఛందోబద్ధములు. కాన పద్యకావ్యములను గూర్చి యెఱుంగుటకై ఛందములం గూర్చియు, వానియందు జనించు వృత్తములం గూర్చియు నెఱుంగు టత్యవసరము. ఛందమెన్నవ సంఖ్యదో ఆఛందమున జనించిన వృత్త (పద్య) పాదమునందన్ని యక్షరములుండును. ఛందము లిఱువదియాఱు. అవి ౧. ఉక్త, ౨. అత్యుక్త, ౩. మధ్య, ౪. ప్రతిష్ఠ, ౫. సుప్రతిష్ఠ,

౬. గాయత్రీ, ౭. ఉష్ణికు, ౮. అనుష్టుప్పు, ౯. బృహతి, ౧౦. పంక్తి, ౧౧. త్రిష్టుప్పు, ౧౨. జగతి, ౧౩. అతిజగతి, ౧౪. శక్వరి, ౧౫. అతిశక్వరి, ౧౬. అష్టి, ౧౭. అత్యష్టి, ౧౮. ధృతి, ౧౯ అతిధృతి, ౨౦ కృతి, ౨౧. ప్రకృతి, ౨౨. ఆకృతి, ౨౩. వికృతి, ౨౪. సుకృతి లేక సంకృతి, ౨౫. అతికృతి లేక అభికృతి, ౨౬. ఉత్కృతి.

ఈ ౨౬ ఛందములందు జనించిన వృత్తములు ౧౩,౪౨,౧౭,౭౨౬ కలవు. ఇవి అన్నియు వాడుకయందిప్పుడు లేవు

ఇంక నీయిరువదియారు ఛందములందు జనించి నవే కాక, ఉద్ధరమాలావృత్తము లనుపేర బరగుచు లాటీవృత్తమును, రమణకవృత్తమును, త్రిభంగివృత్తమును, లయహారీవృత్తమును, లయ విభాతీవృత్తమును, లయగ్రాహివృత్తమును, పది విధములగు దండకములును అచ్చటచ్చట గానవచ్చుచున్నవి. కాని దండకములు ౯౯౯ భేదము లనియు, అందిప్పుడు ౧౦ విధములు మాత్రము వాడుకయందున్నవనియు, ఈపైనాఱు విధము లగు వృత్తములు ౨౬ వ ఛందమునకు గూడ దాటినవనియు జెప్పఁబడినవి. ౨౬ ఛందములు, వృత్తములంగూర్చి వేఱొకతావున గాననగును.

కావ్యవిధానము — అలంకారశాస్త్రమున కావ్యము- ఉత్తమకావ్యమనియు, మధ్యమ కావ్యమనియు, అధమకావ్యమనియు త్రివిధములై తెలియబడును. కవి రచించినది కావ్యమని చెప్పఁబడినది.

౧. ఉత్తమకావ్యము- ౧. వివక్షితాన్యపర వాచ్యమనియు, ౨. అవివక్షితాన్యపరవాచ్యమని యుం ద్వివిధము.

౧. వివక్షితాన్యపరవాచ్యము- ఇది తిరుగ సంలక్ష్యక్రమవ్యంగ్య మనియు, అలక్ష్యక్రమ వ్యంగ్య మనియు ద్వివిధము.

౧. సంలక్ష్యక్రమవ్యంగ్యము త్రివిధము- ౧. శబ్దశక్తిమూల, ౨ అర్థశక్తిమూల, ౩. ఉభయ శక్తిమూల యని.

౧. శబ్దశక్తిమూల- వస్తురూప, అలంకార రూప యని ద్వివిధము

౧. వస్తురూప- వాక్యగత మనియు, పదగత మనియు నిరు తెఱంగులు.

౨ అలంకారరూప- వాక్యగత మనియు, అలంకారగత మనియు నిరు తెఱంగులు.

౨. అర్థశక్తిమూల త్రివిధము- ౧. స్వతఃప్రతిపన్నము, ౨. కవిప్రౌఢవచనసిద్ధము, ౩. కవి నిబద్ధోక్తిసిద్ధము అని యైయున్నవి.

౧. స్వతఃప్రతిపన్నము- ౧. వస్తుమూల మనియు, ౨. అలంకారమూలమనియు ద్వివిధము.

౧ వస్తుమూలము- తిరుగ వస్తుమూలవస్తు వనియు, వస్తుమూలాలంకారమనియు ద్వివిధము.

౧. వస్తుమూలవస్తువు- ౧. పదగతము, ౨. వాక్యగతము, ౩. ప్రబంధగతము నని మూడు తెఱంగులు.

౨. వస్తుమూలాలంకారము- ౧. పదగత మనియు, ౨. వాక్యగతమనియు, ౩. ప్రబంధ గతము నని మూడు తెఱంగులు.

౨. అలంకారమూలము- ౧. అలంకారమూల వస్తువనియు, ౨. అలంకారమూలాలంకార మని యుం ద్వివిధము.

౧. అలంకారమూలవస్తువు- ౧. పదగతము, ౨. వాక్యగతము, ౩. ప్రబంధగతము నని మూడు తెఱంగులు.

౨. అలంకారమూలాలంకారము- ౧. పదగతము, ౨. వాక్యగతము, ౩. ప్రబంధగతము నని మూడు తెఱంగులు.

౨. కవిప్రౌఢవచనసిద్ధము- ఇది ద్వివిధము. ౧. వస్తుమూల, ౨. అలంకారమూలము నని.

౧. వస్తుమూలము- ౧. వస్తుమూలవస్తువు, ౨. వస్తుమూలాలంకారము నని ద్వివిధము.

౧. వస్తుమూలవస్తువు- ౧. పదగతము, ౨. వాక్యగతము, ౩. ప్రబంధగతము నని త్రివిధము.

౨. వస్తుమూలాలంకారము- ౧. పదగతము, ౨. వాక్యగతము, ౩. ప్రబంధగతము నని మూఁడు తెఱఁగులు.

౨. అలంకారమూలము- ఇది ౧. అలంకారమూలవస్తువనియు, ౨. అలంకారమూలాలంకారమనియు ద్వివిధము

౧. అలంకారమూలవస్తువు- ఇది ౧. పదగతము, ౨. వాక్యగతము, ౩. ప్రబంధగతము నని త్రివిధము

౨. అలంకారమూలాలంకారము- ఇది ౧. పదగతము, ౨. వాక్యగతము, ౩. ప్రబంధగతము నని త్రివిధము.

౩. కవినిబద్ధోక్తిసిద్ధము- ఇది వస్తుమూలమనియు, అలంకారమూలము నని ద్వివిధము.

౧. వస్తుమూలము ఇది ౧. వస్తుమూలవస్తువనియు, ౨. వస్తుమూలాలంకారమనియు ద్వివిధము.

౧. వస్తుమూలవస్తువు- ౧. పదగతము, ౨. వాక్యగతము, ౩. ప్రబంధగతము నని త్రివిధము.

౨. వస్తుమూలాలంకారము- ౧. పదగతమనియు, ౨. వాక్యగతమనియు, ౩. ప్రబంధగతమనియు త్రివిధము

౨. అలంకారమూలము- ఇది ౧. అలంకారమూలవస్తువనియు, ౨. అలంకారమూలాలంకారమనియు రెండువిధములు.

౧. అలంకారమూలవస్తువు- ఇది ౧. పదగతము, ౨. వాక్యగతము, ౩. ప్రబంధగతము నని త్రివిధము.

౨. అలంకారమూలాలంకారము- ౧. పదగతము. ౨. వాక్యగతము, ౩. ప్రబంధగతము నని త్రివిధము.

౩. ఉభయశక్తిమూల- ఒకే విధము.

౨. అలక్ష్యక్రమవ్యంగ్యము- ఇది ఆఱు విధములు. ౧. ప్రబంధగతము, ౨ వాక్యగతము, ౩ పదగతము, ౪ పరైకదేశగతము, ౫. రచనాగతము, ౬. వర్ణగతము నని యైయున్నది.

౨ అవివక్షితాన్యపరవాచ్యము- ఇది ౧. అత్యంతతిరస్కృతమనియు, ౨. అర్థాంతరసమేతమనియు ద్వివిధము.

౧. అత్యంతతిరస్కృతము- ఇది ౧. వాక్యగతమనియు, ౨. పదగతమనియు ద్వివిధము.

౨ అర్థాంతరసమేతము- ఇదియు ౧. వాక్యగతమనియు, ౨. పదగతమనియు ద్వివిధము.

మఱియు నీయుత్తమకావ్యసందర్భమున సంసృష్టిధ్వనులును, సంకరధ్వనులును కలవని చెప్పఁబడినవి. సంసృష్టిధ్వనుల సంఖ్య ౧౩౨౬ గను, సంకరధ్వనుల సంఖ్య ౧౩౨౬ × ౩ = ౩౯౭౮ × నలంకారశాస్త్రవేత్తలు లెక్కించియున్నారు.

౨ మధ్యమకావ్యము- ఇది ఎన్మిదిభేదములు గలదిగఁ జెప్పఁబడినవి. అవి ౧. అగూఢము, ౨. అపరాంగము, ౩. వాచ్యసిద్ధ్యంగము, ౪. అస్ఫుటము, ౫. సందిగ్ధము, ౬. తుల్యప్రాధాన్యము, ౭ కాకాక్షిప్తము, ౮. అసుందరము నై యున్నవి.

౩ అధమకావ్యము- ఇది అలంకారరూపముగఁ దనరెడిని. అలంకారములు- శబ్దాలంకారములనియు, అర్థాలంకారములనియు, ఉభయమనియుఁ జెప్పఁబడినవి. అనగా శబ్దచిత్రము, అర్థచిత్రము, ఉభయచిత్రము నని భావము. అందు శబ్దచిత్రమన శబ్దాలంకారములనియు, అర్థచిత్రమన అర్థాలంకారములనియు, ఉభయచిత్రమన శబ్దాలంకారము, అర్థాలంకారము గూడ (ఉభయ సంయుతము) ననియు నెఱుంగునది.

కావ్యుఁడు (శుక్రుఁడు)—కవి పుత్రుఁడని భావము. శుక్రాచార్యుఁడు రాక్షసగురుఁడు.

పితామహుఁడు భృగుమహర్షి. సోదరులు ధాత, విధాత. పుత్రులు చండామార్కుఁడు, దాంత్రి, త్వష్ట్ర, భద్రకర్ముఁడు. కుమార్తెలు అరజ (యోగిని), దేవయాని (యయాతిమహారాజు భార్య).

కావోలిన్ — బంకమట్టి చూడుఁడు.

కాశకుశావలంబన న్యాయము— నిరాయుధుఁడై ఎదిరింపఁజాలక గడ్డిశల్యం జేతబట్టినట్టని యర్థము. వాదమున నిర్వహింపఁజాలక వేఱొక నిరర్థక వాదప్రయత్నము సల్పుటయని భావము.

ఓటమి సిద్ధమగుట, వేఱునిరర్థకమగు బలహీన వాదమునకుం బ్రయత్నించుట మొదలగు పనులను నిరసించుటయం దీన్యాయమును వాడుదురు.

కాశికిపోతే కర్రికుక్క గంగిగోవగునా? — ఆంధ్రలోకోక్తి.

కాశికిపోయి కుక్కబొచ్చు తెచ్చినట్లు — ఆంధ్రలోకోక్తి.

కాశీక గోత్రము — ఆయాస్యఉప గణము చూడుఁడు. ఔతథ్య ఉపగణము చూడుఁడు

కాశితకి గోత్రము — నిధ్రువగణము చూడుఁడు.

కాశీ దేశము — తొల్లింటి కాలమున నొకప్పుడు సంయుక్త రాష్ట్రములలోని బనారస్ పట్టణము రాజధానిగ దానిపరిసరములలో నొక చిన్న రాజ్యముగనుండెను. రాజధాని కాశీ (కాశీదేవి క్షేత్రముగు కాశీ లేక బనారస్ పట్టణమే). ప్రజలకు కాశీలని వాడుకయుండెను. వీరు చాల బలముగలవారని పేరందియుండిరట.

కాశీక్షేత్రత్రయము – ౧ వారణాశి (కాశీ)- దీనిని బనారస్ అనెదరు. ఉత్తరహిందూస్థానమున సంయుక్తరాష్ట్రములలో నున్ననగరము. ౨ గుప్తకాశీ-హిమవన్నగ దేశమున గడ్వాల్‌లో ఊఖీమఠముకడ నున్నది మందాకినీతీరము; హరిద్వారమునుండి ౧౨౪ మైళ్లు. హరిద్వారమునుండి బదరీకేదారమున కేగు మార్గము. 3. ఉత్తరకాశీ - హిమవన్నగమున బారాహాట్ అనఁబడు తావునకు సమీపము. గంగానదీతీరము. డేరాడూన్‌నుండి ౮౦ మైళ్లదూరము. గంగోత్తరకేగు మార్గము

కాశ్మీరదేశ చరిత్ర — కాశ్మీరదేశము భరతభూమి కుత్తరమున హిమవత్పర్వత పఙ్క్తుల మధ్యనున్న లోవ. ఆదికాలమున నీ లోవయంతయు జలమయమై సరస్సుగ నుండెడిది. ఇచటి హరముఖ పర్వతమున నక్కాలమున పరమేశ్వరుఁడును, వారి శక్తియగు సతీదేవియు లీలావతారులో యనునట్లు మాయాశరీరధారులుగ వసించుచు విహరించుచుండిరి దానినుండి కాశ్మీరదేశపులోయందున్న సరస్సునకు సతీసరస్సనియు నందిప్పుడు ఊలూరు లేక్ అనంబడు జలనిలయమును, ఆలవాలమనియు వాడుచుండిరి. ఆప్రాంతముల నాగజాతివారు వసించుచుండిరి. వారికిం గస్యపమహర్షి సంతతివాఁడగు నీలభూపతి ప్రభువై పాలించుచుండు వాఁడు. అత్రయుగముననే జనకంటకుం డనందగిన మహాదుర్మార్గుండగు జలోద్భవుండను రక్కసుండొకఁడు సపరివారముగ నా సతీ సరోవరప్రాంతములను, అవసరమగుతరి సరోవరమునందునను వసించుచు, భరతఖండ నివాసుల యొక్కయు, దేవతల యొక్కయు సత్కర్మానుష్ఠాన చర్యలకు ధ్వంసము గల్పించుచు బాధించుచుండు వాఁడు.

భూపాలుండగు నీలమహీపాలుండు తన ప్రజ లీజలోద్భవునిచే నంకుచుండు నిక్కట్టును, వాని యధర్మవర్తనలను గాంచి యోర్వజాలకయు, చేయునదిలేకయు గొప్ప తపంబొనర్చి, కశ్యప

మహర్షి మూలమున దేవతాప్రసన్నతం గల్గించుకొని దేవగణముల నటకు రప్పించి దానవులం బరిమార్ప యత్నించెనట. కాని దానవుండు పరివార సమేతుండుగ నీట నప్పును హరిపర్వత మనంబడుచున్న కొండయందొక కందరము నందు దాగి కుశలుండై యుండ, దేవతలు బిక్కమొగములు వైచియుండ, దేవకార్య నిర్వహణముం గటకే తెంచి సైన్యములకు ముందుగ నిలచియుండి శ్రీకృష్ణబలరాములు వితస్థ (ఇప్పటి జీలమునది) ప్రవహించు కనుమమార్గమున కనుమం దింపంజేసి నీరవ్వలకుం బార మార్గమేర్పర్చిరట. నీరవ్వలకుం బ్రవహించ నేల బయల్పడి రక్కసుండు విధిలేక బయటికే తెంచి యుద్ధసన్నద్ధుండైన కతన శ్రీకృష్ణుండు సంగరోన్ముఖుండై రక్కసునిం గూలంజేసి దనుమాడి శాంతిం గల్గించెనట. సతీసరోవర మిట్టుల భూప్రదేశమై కశ్యపర్షి దేశమని పేరిడంబడియు, కాలము గడచినకొలంది కాశ్మీరముగ పేరు మారియున్నదట. దేశప్రజలగు నాగులకు దేశికులై పురోహితులైయుండ నియమితులగు విప్రు లిప్పుడు కాశ్మీరపండితులనంబడుచున్నారు.

ఇక నిక్కాలమున కొండతీపూర్వకథనమును నమ్మకుండినను భూగోళశాస్త్ర పరిశోధకులు కాశ్మీరపరిసర పర్వతోపరిభాగ లబ్ధములగు ముత్యపుచిప్పలు, నత్తగుల్లచిప్పలు మొదలగు వాటిం జూచి, ఈ ప్రాంతమంతయు నొకప్పుడు జలనిలయమై యుండితీరవలయునని యంగీకరించుటను కాదనంజాలరు. ఇదియే శ్రీకృష్ణావతార కాలమున గల్గింపఁబడిన దేశము. కుంకుమపూవునకు జన్మప్రదేశము కాశ్మీరభూమి.

కలియుగమాదిగ క్రీ. శ. ౧౯౩౮ సంవత్సరము వఱకు కించుమించు ౫౦౩౯ సంవత్సరములైనవి. అందు క్రీ. శ. వెనుక గడచిన సంవత్సరములు ౧౯౩౮ ను, క్రీ. ముందు సంవత్సరములు ౨౫౦ గలపిన ౨౧౮౮ సంవత్సరములగును. ఈ కాలమును కలియుగారంభమునుండియు గడచిన ౫౦౩౯ నుండి తీసివైచినచో ౨౮౫౧ సంవత్సరములు మిగులును. ఈ కాలము తరువాత చరిత్ర మనకు తెలియరాకున్నది. కల్హణ పండితుని రాజతరంగిణి మొదలగు గ్రంథములవలన క్రీ. పూ. ౨౫౦ నాటివాఁడగు అశోక చక్రవర్తి కాలమునుండియు మనకుఁ గొద్దిగనో గొప్పగనో చరిత్ర దొరకుచున్నది. కాన దానినే వివరింపవలయును.

అశోకచక్రవర్తి పాలనముంగూర్చియు మన కంతగా తెలియదు కాని ఆ కాలమున నీ దేశము నొక ప్రధానస్థానమును నిర్మించి దానికి శ్రీనగరమని పేరిడెను. ఇట శ్రీ యనిన సూర్యుండనియు, శ్రీనగరము సూర్యుని పట్టణమనియు, ఆ మహారాజాభిప్రాయార్థముగ బౌద్ధగ్రంథములందు వివరింపఁబడినది. ఆ శ్రీనగరపు తావిప్పటి శ్రీనగరమునుండి నాల్గుమైళ్ల దూరమున రెండు దేవాలయములు తప్ప నేయానవాలు లేనిదై పాండ్రెంథా నని పిలువఁబడుచు, ఇస్లామాబాదు రస్తాయందు జీలమునది నంటియే యున్నది దీనిని స్పష్టముగ దెలియుట కశోకుని శ్రీనగరమని వాడుచుందుముగాక.

పిదప ప్రభుత్వమునకు వచ్చిన కాశ్మీర భూపతులు పేరందినవారు కారుకాని, క్రీ. శ. ౧౦౦ సంవత్సర ప్రాంతముల రాజ్యపాలన మొనర్చిన కనిష్కమహారాజు సుప్రసిద్ధుఁడు. ఈయన గాంధారదేశ మేలుచుండినవాఁడు, కుషాన్ తెగకుం జెందినవాఁడు. ఈయన కూర్చిన బౌద్ధభిక్షువుల మహాసభయందు త్రిపిటకములనంబడు బౌద్ధమతవేదగ్రంథము కూర్పంబడినది. ఇది సుప్రసిద్ధ గ్రంథము. ఈ కనిష్కమహారాజు క్రీ. శ. ౧౫౦ వఱకు రాజ్యపాలన మొనర్చినవాఁడు.

ఆయనకును బిదప హువిష్క మహారాజు కాశ్మీర సింహాసన మధిష్ఠించెను. ఈయన తన రాజధానిని హువిష్కపురమను పేరను వేఱుగ నిర్మించెను. అది బారాముల్లా (పొల్లింటి వరాహమూలపురము) పట్టణమునకు ఆగ్నేయ దిశగా రెండు మైళ్ళదూరమున నున్నది. ఇప్పుడు ఉష్కూరని పిలువంబడుచున్నది. తరువాత లలితాదిత్యుఁ డీహుష్కపురముననే బౌద్ధస్తూపమును మఠమును నిర్మించెనని తెలిసెడిని. ఈ కుషాను భూపతులగు ఇరువురి కాలముననే గ్రీకు దేశముతో రాకపోక సంబంధము లధికముగ నుండెను. గ్రీకుదేశపు గృహనిర్మాణవిధానము కొంత వఱకు కాశ్మీరదేశమం దవలంబింపఁబడెను. ఈ గ్రీకు శిల్పకళ కాశ్మీరదేశపు ఆనాఁటి దేవాలయములందు స్పష్టముగఁ గాననగుచున్నది.

కుషాను భూపతుల తరువాత కాశ్మీరసింహాసన మధిష్ఠించిన భూపతులలో క్రీ. వె. ౧౦౦ వఱకు సుప్రసిద్ధులు గానరారు. క్రీ. వె. ౫౦౦ ల కాలమున రాజ్యమునకు వచ్చిన శ్వేతహూణుఁడగు మిహిరకులుం డను నృపతి కడుక్రూరస్వభావుఁడనియు, క్రూరుండనియు తెలియుచున్నది. ఈతఁడు శివభక్తుఁడని బలమైన వాదుకకలవు. ఈతని పరిపాలన విధానములు తెలియవు. కల్హణపండితుఁడు తన రాజతరంగిణియం దీతనిని మానవవైరి యనియు, వయస్సు గడచినవారియందు గౌరవమును, స్త్రీలయందు మర్యాదయు, బాలుర యందు కనికరమును లేని క్రూరునిగ వివరించుచు ఈతం డొసంగిన భూదానములం బరిగ్రహించిన విప్రులను నిరసించియున్నాఁడు. ఈయన ఎంత కాలము పాలించెనో తెలియరాదు కాని, ఆఱవ శతాబ్దాంతకాలమున సింహాసన మధిష్ఠించిన ప్రవరసేనమహారాజు ఇప్పటి శ్రీనగరమునందలి తూర్పుభాగమున తన రాజధానిని తనపేరట ప్రవరపురమను పేరున నిర్మించుకొనెను. మరియు నీతఁడే జీలమ్‌నదిందాటుటకొరకు పడవల వంతెనను నిర్మించెనట. ఇతఁడను ఇప్పటి శ్రీనగరమునందలి డాల్గేటునుండి జీలము నదీతీరమున పట్టణము దనుక చీనారుబాగు డాల్లేకుల నడుమగా జీలము వెల్లువవలన నపాయము గలుగకుండునటుల నొక గట్టుఁ బోయింపనారంభించినటుల చెప్పఁబడినది. ప్రవరసేనుని మేనమామ జయేంద్రుఁ డీప్రవరపురమున జయేంద్ర మఠమను గొప్ప బౌద్ధ సన్యాసాశ్రమమును నిర్మించెను. ఇటుల నీకొత్త రాజధాని సకల వైభవోపేతముగు నున్నను అశోకుని శ్రీనగరమించుకంతయును దగ్గరగ నిలచి యుండెను. క్రీ. వె. ౬౩౧-౬౩౩ హ్యూయనత్సాంగను పేరుగల చీనా దేశస్థుఁడు కాశ్మీరదేశమునకే తెంచి ఈదేశమునందుండియే ఆ రెండు సంవత్సరముల కాలమున నాయనతిరిగిన ప్రయాణకాలముతప్పఁ దక్కినకాలమున ఈజయేంద్ర మఠముననే వసించెను. ఆయన బారాముల్లాపురముగూడా నడచివచ్చి యొకరాత్రి హువిష్కపురముననే (హుష్కారు) గడపెనని ఆయన వ్రాసిన యాత్రాచరిత్రయందు కలదు.

పిదప క్రీ. వె. ౭౧౦ ప్రాంతమునో లేక ఎనిమిదవ శతాబ్దారంభ కాలముననో లలితాదిత్య ముక్తాపీడుండగు మహాబలాఢ్యుండగు భూపతి సింహాసనమధిష్ఠించెను. ఆయన భరతదేశము కొన్ని యుద్ధములొనర్చెను. టిబెట్టు దేశమున యుద్ధమొనర్చెను. చీనాదేశమునకొక రాయబారి నంపెను. దీనిగూర్చి చీనాప్రభుత్వపు రికార్డులందు ఉదహరింపఁబడియున్నది. ఈ భూపతి హిందువుఁడు; సకల మతసహనము కలవాఁడు. కాశ్మీరదేశమున సుప్రసిద్ధమగు మార్తాండ దేవస్థానమున కట్టడములను విరివిగ కట్టించెను. కాశ్మీరరాజులు పెక్కండ్రవలె నీయనయు తానొక వేఱురాజధానిని నిర్మింపఁజేసికొని దానికి పరిహాసపురమని పేరిడెను. అందు గొప్ప

దేవాలయనిర్మాణముల నొనర్చెను. పరిహాసపురమిప్పటి పాదీపూరు తన రాజధానియగు పరిహాసపురమున నొక బౌద్ధమఠము గట్టించి అందొక గొప్ప బుద్ధవిగ్రహము చేయించి స్థాపింపఁజేసెను. మరియు హుష్కపురమున నొక బౌద్ధస్థూపమును, ఒక బౌద్ధమఠమును నిర్మించినవాఁడని మున్నె వివరింపఁబడి యున్నది. ఈరణశూరుఁడొక కలహమునందే ప్రాణములు విడిచెనందురు. లలితాదిత్యునకుంబిదప క్రీ. శ. ౮౫౦ వఱకు రాజ్యమేలిన భూపతులు చాల బలహీనులు. క్రీ. శ. ౮౫౦ లో అవంతివర్మ మహారాజు రాజ్యమునకు వచ్చెను. ఈయన పరిపాలనకాలమంతయు ప్రజల యభివృద్ధికిం దగిన పనులొనర్చుటయందే వినియోగించిన వాఁడు. పరరాజ్యములకై యుద్ధములొనర్చు తలం పీయనకు లేనేలేదు. పెక్కండ్రు కాశ్మీర భూపతులవలె తనరాజధానిగ నవంతిపురమును నిర్మించుకొనియెను. ఆయూరిప్పుడు శ్రీనగరము నుండి ఇస్లామాబాదు (తొల్లింటి యనంతనాగపురము) నకేఁగు మార్గమున సగముదూరమున నున్నది ఇది పిదపకాలమున కొంత మట్టిదిబ్బగ వేయఁబడి పోయియుండ, ఇటీవల ప్రభుత్వము వారిచే త్రవ్వింపఁబడి బయలుదేరదీయఁబడియున్న ఇందు రెండు గొప్ప దేవస్థానములు బయల్పడినవి

ఈయనకాలమున సూర్యుఁడను ఎంజినీయరుండువాఁడు. అవంతివర్మపాలనకాలమున జరిగిన పెద్దపనులు కొన్నికలవు. జీలమునదిలోని జలములను వేఱుమార్గమునకుం గాలువత్రవ్వి త్రిప్పి, వేఱుమార్గమున ఊలారు (తొల్లింటి ఆలవాలము) సరస్సునందుచేర్చి వేఱుమార్గమున నదిపైకివెడల కాలువం ద్రవ్వించి తొల్లింటి సింధునదికిం జేర్పించెను. ఇందువలన ఆపరిమితప్రదేశము బయల్పడ దానిగుండా నీటికాల్వలం ద్రవ్వించి పంటభూములుమార్చి గ్రామముల నిర్మించెను. అందొకటి సూర్యపురమని ఎంజినీయరుగారి పేరం బఱఁగుచు నేటికిని అట్లేయున్నది. కల్హణ పండితుఁడు ఈపాట దేశసమృద్ధమై తొల్లింట కరవార ప్రమాణధాన్యము ఇన్నూట దీనారముల విలువం గల్గియుండినది. మఠ్పదియాఱు దీనారము (టంకము లేక రూప్యము) లయ్యెనని వ్రాసెను.

అవంతివర్మకుం బిదప టిబెట్టుభూపాల సుతుఁడగు రించనుషా అను యౌవనుఁడు తండ్రిపై తిరుగఁబడి కలహించి కాశ్మీరముపై దాడివెడల నుద్యుక్తుఁడై విఫలమనోరథుఁడై లహారాదుర్గముపై రక్షక సామంతుఁడగు రామచంద్ర నరేంద్రుని నిహతుంజేసి, ఆయన భోగవనిత నెత్తుకొనిపోయెను. తానుమహమ్మదీయుఁడైన తనకు సహాయ్యము కలుగునని కాబోలు బుల్బుల్లా యను పేరుగల పకీరునకు శిష్యుఁడై సదరుద్దీనను పేరున మహమ్మదీయమతస్థుఁడై గురుఁడగు బుల్బులుషా మరణించుకతన నట బుల్బుల్లాంకారను పేరున నొకదరగానిర్మించి తానును క్రీ. శ. ౧౩౨౫ లో మృతుండాయెను. తోడనే యాతనికి భార్యగా నుండిన (తొల్లింటి రామచంద్రుని భోగవనిత) కాశ్మీరదేశ మేలుచుండిన కడపటి హిందూ నృపాలుని కడకుఁ జేరుకొనియెను. ఆనృపతియు ౧౩౪౩ లో మరణింప షామీర్జా యను సైన్యాధిపతి కాశ్మీరసింహాసన మాక్రమించి వెనుకటి నృపాలసోదరుని కిడనున్న వనితం గాంక్షించి బలాత్కరించెను. ఆమె బలాత్కార మరణమునందెనని చెప్పఁబడినది. షామీర్జా పారశీక దేశమునందలి హమదానుపురము నుండి మీరుసయ్యద్ ఆలి యను నామము గల షాహమాదానను పండితుని రావించి దేశమును మతముపాల్సేయ మొదలిడెను. ఆయనగోరీ ఇప్పటి శ్రీనగరమున మూడవవంతెన, నాల్గవ వంతెనల నడుమ గానవగుచున్నది. ఇట్లుండ సికిందరను మహాత్ముఁడు కాశ్మీరముఁజొచ్చి దేవ

స్థానములను భగ్నమొనర్ప మొదలిడెనట. ఈ దుర్దశయందు ప్రజలనేకులు దేశము వీడిరి. పారిపోయిన రైతులకు పొలములు, తోటలు నిలువను లయ్యెనట.

సికిందరునకుం బిదప రాజ్యాధిపతియైన సుల్తాన్ జేయునులబ్దీనుగారు కొంతవఱకు న్యాయమత సహనము కలవారగుట శాంతినెలకొల్ప ప్రయత్నించిరి. ఈయనకాలము క్రీ. వె. ౧౪౨౦ ౧౪౭౦ అనిచెప్పఁబడినది. ఇప్పుడు నాల్గవ వంతెనయని చెప్పఁబడుచున్న వంతెన ఈసుల్తాను గారి నిర్మాణమని యందురు. జామామసీదు నిర్మించెననియు, ౧౪౭౨ మహాక్షామమునఁ బ్రజలను రక్షించెననియు చెప్పఁబడినది. దేశమునఁ బంటకాల్వలఁ గొన్నిటిఁ ద్రవ్వించెనని చెప్పఁబడినది. ఈయన సింహాసనమెక్కుట క్రీ వె ౧౫౮౦ అని కొందఱనుచున్నారు. క్రీ వె ౧౫౮౬ లో కాశ్మీరము మొగలాయి సామ్రాజ్యమునకుఁ జేరిపోయెను. అక్బరుచక్రవర్తి పాలనము సుప్రసిద్ధమేగాన వేఱుగవ్రాయఁ బనిలేదు. ప్రజలందు తిరుగ శాంతిగల్గెను. హారిపర్వతముం జుట్టి యొకదుర్గము నిర్మింప నక్బరు మొదలిడెను. ఇది పారిపోయిన ప్రజలను తిరుగి కాశ్మీరమునకు రప్పింప నాయనతలంపని కొందఱనెదరు. ఆయన తన వేసవి నివాసముగ కాశ్మీరముఁ నేర్పఱ్చుకొనియెను. ధాల్లేకునం దిప్పుడు గల ఫ్లోటింగు గార్డెన్సు తోటలు అక్బరుచక్రవర్తి ఏర్పఱ్చినవే యని యందురు. నగటున ఔరంగజేబు కాలము వఱకు దేశమల్లకల్లోలములు లేక శాంతిననుభవించినదని చెప్పఁబడినది. మొగలాయి రాజ్యమస్తమింపఁగనే కాశ్మీరమునకుఁ గష్టములు తల సూప మొదలిడెనట. దేశము ముక్కముక్కలై అఫ్ఘనుల పాలఁబడియెనట. ఇది క్రీ వె ౧౭౫౦ ప్రాంతమని చెప్పఁబడినది. ఇట నాశకాబ్దాంతము వఱకుఁ గడచెనట.

క్రీ. వె. పందొమ్మిదవ శకాబ్దారంభమున సిక్కులు విజృంభించుచుండిరి. ఒత్తిడిచే నిరాశ జీవనములం గడపుచున్న కాశ్మీరదేశస్థులాగ సిక్కులను తమరాజ్యాధిపతులుగఁ జేయఁదలంపు కుదురుపసాగెను. అప్పటి సిక్కుప్రభువగు రంజితసింగు నృపాలుఁడును సిద్ధమయ్యెను. ప్రజలామోదించి యాతనిపాలన నిచ్ఛగించుచుండిరి. అఫ్ఘనులందరినిఁ బైచి యాతఁడు సింహాసనమధిష్ఠించెను. ఇది క్రీ వె. ౧౮౧౯ ప్రాంతము. క్రీ. వె. ౧౮౧౯ లో రంజితసింగు నృపాలుఁ డాఫ్ఘనుస్థానము కూడ జయించెఁగాని నిల్పుకొనలేక కాశ్మీరమున స్థిరపడి జీవించియుండదనుకనేలెను. ఆయన పరిపాలనంగూర్చి అంతగా తెలియకున్నను పన్నుబాధయు లధికముగనే యుండెనందురు. క్రీ వె. ౧౮౪౫ లో మొదటి సిక్కుయుద్ధమునకుంబిదప బ్రిటీషిండియా ప్రభుత్వము వారు సిక్కులను కాశ్మీరమున అధికారపదవినుండి తొలగించక వీలులేక పోయెను. బ్రిటీషుప్రభుత్వమునకు సిక్కులతోఁ బడచిన కలహములందు జమ్మురాజ్యపు ప్రభుఁడగు గులాబుసింగుగారు బ్రిటీషువారి పక్షమున పోరుచు సిక్కులందరినిమైచెను. బ్రిటీషువారును అట్లుగెలిచిన కాశ్మీరరాజ్యమును గులాబుసింగు భూపతికి క్రీ. వె. ౧౮౪౬ లో వశపఱచిరి. ఈభూపతి డోగ్రావంశ సంభవుఁడు. క్రీ. వె. ౧౮౫౭ లో బ్రిటీషువారికింగల్గిన చిక్కులందు అచలుఁడై వారిపక్షమున నిలచినవాఁడు. ఆయనకాలమున ఉద్యోగులు సరియగువారు కుదరమి పరిపాలన సత్పథమునఁ జరుగదాయెనట. కాని ౧౮౭౭ లో కాశ్మీరమునకుఁ గష్టకాలముకూడ తోడయ్యెను. పంటనష్టము, క్షామము, రోగములు కూడ దేశముం జేరగొనెనట. పిదప వభివృద్ధిం గాంచు పాడిపంటలందే గాక, చేతిపను లభివృద్ధి నందినవి. వర్తకమతిశయించినది. పరిపాలనము బాగున్నది. ఇండియా

ప్రభుత్వమునకిది బ్రిటీషురక్షిత సంస్థానరాజ్యమై యున్నది.

కాశ్మీరదేశపు సామెతలు — అంధునకు రాత్రి, పగలు ఒక్కటే. ఆకారము గొప్ప, హృదయము తోడేలు. ఎద్దునకుఁ గొమ్ములు భారమా? కనిచే కాలిపోయినోకన్న పట్టి కాళ్లతో నడచుట సుఖము. తిన్నప్పటి తీపి డప్పిచ్చేటప్పటికి చేదగును. నమ్మినస్తుఁ డను పేరు సంపాదించుకొనుట డబ్బు గడించుటకు మూలమగును. పల్లెటూరిపులితో పట్టణపు కుక్క సమానము. పాము ఎన్ని వంకరలుదిరిగినా తనపుట్టలోకే దారి. పెండ్లి లేనివాఁడు పెండ్లాము లేదని దుఃఖించుటా, పెండ్లాడినవాఁడు ఎందుకు పెండ్లాడితినని దుఃఖించుట. బాల్యము భాగ్యములు లేనిది. బాగుచేయనిచోట్లనే గాబు పుట్టి పెరిగి బలపడును. మోసగాఁడు తన్ను తానైనా మోసగించుకొనుట చూడలేఁడు. వస్త్రముతో పాటద బురద నేహ్యముకన్న సత్యము బలవంతము.

కాశ్మీరదేశము - సరిహద్దులందు కొంత మార్పు జరిగెను ఇతరపరిస్థితులందదేరీతి, అదేవిధముగ నిలచి నేఁటికిని అటులనేయున్న దేశములలో నొకటి కాశ్మీరము. దీని కనేకతావులు రాజధానులైనవి. ప్రవరసేనమహారాజు ప్రవరపురమును (ఇప్పటి శ్రీనగరము) నిర్మించి రాజధానిగఁ జేసికొనెను. పిదప నశోకచక్రవర్తిపాలనమున నతనిచే శ్రీనగరమను రాజధాని నిర్మింపఁ బడెను. కొంతకాలమునకా శ్రీనగరము కాలిపోయెను. ప్రజలందఱు ప్రవరపురమునకుం జేరుకొని అట కొంతస్థలముంబుచ్చుకొని యిండ్లం గట్టుకొనుచు, ఆక్రొత్తపేటకు తమ శ్రీనగరము పేరిడిరట. నానాఁటికది బలపడి ప్రవరపురమను పేరు మాసి అంతకును శ్రీనగరమనియే వాడుక యయ్యెను. నేఁటికిని అట్లే నిలచియున్నది. విక్రమాంకదేవచరిత్ర రచించిన బిల్హణుఁడు ప్రవరపురవాసియె. ప్రవరసేనుఁడు క్రీ. వె. ౪3౭ మొదలు ౪-౪ మధ్య రాజ్యముచేసెను.

మరియొకప్పుడు అవంతివర్మ అవంతిపురము నిర్మించుకొని రాజధానిగఁ జేసికొనెనట. వేరొకప్పుడు పురాధిష్ఠానము రాజధాని. (ఇప్పటి పాండ్రేథాన్) ఇది శ్రీనగరమున కాగ్నేయ దిశగా నాల్గు మైళ్లు. దీనిం గూర్చి రాజతరంగిణిని ౧-౧ [illegible] లో ప్రశంస గలదు. అశోకచక్రవర్తిచేఁ బంపఁబడిన బౌద్ధమతబోధకుఁ డగు 'మధ్యాంతికుఁడు' అరవాలుఁ డను కాశ్మీరనృపతిని బౌద్ధమతమునకుం జేర్చెనని "మహావంశ" ముందున్నది. ఇంకను వితస్తా (ఇప్పటి జీలము) నదిపైనున్న అనంతనాగపురము (ఇప్పటి ఇస్లామాబాదు) ను ఒకప్పుడు రాజధానిగౌరవము నందినదే. మహమ్మదీయులప్రాబల్యమున పేరు మార్చబడినది.

ఈ ఇస్లామాబాదున కీశాన్యమునగ నైదు మైళ్ల దూరమున ప్రసిద్ధమగు మార్తాండ (సూర్య) క్షేత్రము గలదు. ఈ కతిపయదూరముననే మార్తాండ తీర్థము, విమలకమల తీర్థములును ఈ దేశమున సుప్రసిద్ధములు.

ఇస్లామాబాదు నుండి అరువదిమైళ్లదూరమున హిమవన్నగమును జెందిన భైరవఘాటీకనుమలపై అమరనాథమను శివక్షేత్రముకలదు. మంచుచే గప్పఁబడియుండు దీనిశిఖరమునకు పశ్చిమభాగమున నొక గుహయందీదేవస్థాన మున్నది. దానినచటివారు భక్తిపారవశ్యమున నపరకైలాసమనెదరు. గుహకడనే జన్మించి, ఇటకేగుబాట ప్రక్కగనే ప్రవహించుచు క్రిందికిదిగి సింధునదిం జేరుకొను అమరగంగ యను చిన్ననది చాల పవిత్రమని తలంపఁబడుచున్నది. ఇది అమరనాథముకడ విభూతిమయమగు ప్రదేశముగుండా ప్రవహించుటచే చాల గౌరవింపఁబడుచుండును.

దేవస్థానపు గుహాముఖ మను గ్రామ ఇరువదియైదుకుగుల వెడల్పును, ఏబది యడుగుల ఎత్తును, గలిగి ముప్పది యడుగులు కొండలలోనికిఁ జొచ్చుకొనియుండి లోన మంచు లింగము గల్గియుండును. ఈ శివలింగము చంద్రునితో సంబంధముగలది. శుక్లపక్షమున దినదినాభివృద్ధినందుచు పౌర్ణమిదినమున ఎన్మిదడుగుల చుట్టుకొలతయు, మూడడుగుల ఎత్తు గల్గి స్ఫటికమువలె స్వచ్ఛమై తళతళ మెఱయుచు తేజోమయమైయుండి కృష్ణపక్షమున తగ్గిపోవుచు అమావాస్యనాఁటికిసలేయుండకఁ గరఁగిపోవును. శివలింగమునకిరుప్రక్కలను రెండు మంచు విగ్రహములు గానవచ్చుగాని అవి వృద్ధిక్షీణతల నందునవికావు. శ్రావణ మాసమున కాశ్మీర ప్రభుత్వపు టుద్యోగుల రక్షణక్రింద యాత్రస్థు లటకేగుచుందురు.

తొల్లింట వరాహమూలపురమిప్పుడు బారామూలా యనుపేర బరగుచున్నది. ఇచటి వరాహదేవస్థానము మహమ్మదీయుల కాలమున భగ్నపర్చబడినది. ఇచ్చటి వరాహపర్వతము నేఁటికిని ఆపేరనె బరగుచున్నది. పూర్వకల్పమున శంకరభగవత్పాదులు కాశ్మీరమునకేగి శ్రీనగరముకడనున్న సంధిమానపర్వతముపై శ్రేష్ఠరుద్రుండను శివలింగప్రతిష్ఠ యొనర్చి తపంబొనర్చుచులటనుండినకతననాపర్వతమునకుసంధిమాన పర్వతమను పేరుమాసి శంకరాచార్య పర్వతమని పేరయ్యెనట. అశోకచక్రవర్తి సుతుండగు జలోకుండను నామాంతరముగల కునాలుండది యాక్రమించి బౌద్ధచైత్యము నటనిర్మించి యాగిరికి గోపాద్రి యని పేరిడెనట. పిదప మహమ్మదీయులు కాశ్మీరమాక్రమించి, అట నొక మశీదు గట్టి యాగోపాద్రి యనుపేరుమాపి తక్తిసులేమానను నామకరణ మొనర్చిరట. నేఁటికినది అట్లే పిలువంబడుచున్నది.

కాశ్మీరమున ఆలవాలమను సరస్సు కలదు. అద్దానినిప్పుడు ఊలూర్ సరస్సనుచున్నారు. ఇది కాశ్మీరములోనికెల్ల పెద్ద సరస్సందురు. ఇందనేకజాతి గుంపలు, కాయలు విస్తారము లభించుగాన కొన్ని వేలమందికి జీవనము గల్గించుచున్నది. ఇంక నీదేశమందలి అచ్ఛోద సరోవర మిప్పుడు అబీహావ త్సవి వాడఁబడుచున్నది. ఇది మార్తాండ క్షేత్రమునుండి యారుమైళ్ల దూరము సిద్ధాశ్రమమనంబడిన మహాశ్వేతాశ్రైను నీతీరమున నుండెనట. కాదంబరియందు బాణభట్టుఁడును, విక్రమాంకదేవ చరిత్రమున బిల్హణుఁడును దీనిగూర్చి వివరించియున్నారు. బృహన్నారదీయ పురాణమున ప్రథమాధ్యాయమున దీనిప్రశంస కలదు. పర్వత శిఖరములందీదేశమున చూడతగినది హరముఖ శిఖరము. మఱియు శ్రీనగరసమీపముననే కస్యపాశ్రమము కలదు. ఈ దేశవాసులలో కాస్యులనువారి ఋషిసంతతివారే యనుచున్నారు. ఆదివిష్ణువు మత్స్యావతారమెత్తిన పవిత్రస్థలి కాశ్మీరదేశమున జూపుదురు. పీర్పాంజాల్ అని పిలువంబడు పర్వత పాదమున కోస్సరనాగము(తొల్లింటి క్రమసరము) కలదట. క్రమపాదమని పిలువంబడు విష్ణుపాదముకలదు; అది మత్స్యావతార స్థలమను ప్రతీతియుకలదు.

కాశ్మీర దేశపు సుప్రసిద్ధోద్యాన వనములు — కాశ్మీరమునందు సుప్రసిద్ధములగు నుద్యానవనములు నాల్గు గానవచ్చెడిని. అవి షాలీమార్ బాగ్, నిషాత్ బాగ్, అచిబాల్ బాగ్, బాష్మాషాహిబాగ్ అనంబడునవి.

౧. షాలీమార్ బాగ్ - రాజధానియగు శ్రీనగరము (తొల్లింటి ప్రవరపురము) నుండి తొమ్మిది మైళ్లదూరమున డాల్ సరస్సు (Dal Lake) నంటియే యున్నది. ఇచట పర్వతము నుండి సరస్సునందలి జలములదనుకఁ బ్రదేశమెట

 కాశ్మీరదేశపు ఉద్యానవనములు

వాలుగ నుండి సీకుచెట్లు యుకపులుగల పర్వతముచే నూడు వెనల చుట్టబడియుండును. ఈ ప్రదేశమున కీపేరు కాశ్మీరదేశమును క్రీ. వె ౭౯ మొదలు ౧౩౯ వఱకును పాలించువారును, ప్రముఖ పుణ్యాత్మురాలగు రాణవ ప్రవర సేనమహారాజే యిడెనట. పాలీమారనిన అనురాగ నిలయమని యర్థము. నాటనుండియు నాప్రదేశమా పేరుననే దనరుచుండెనట. పిదప క్రీ. వె ౧౬౧౯ లో జహాంగీరు చక్రవర్తియు ఆయన యనురాగపత్ని నూర్జహాను బేగమును ఇప్పుడున్న సుందరోద్యానవన నిర్మాణ మొనర్చినే మొనర్చి అట్లేపిలువ సాగిరని చెప్పబడెను.

ఇది ౬౦౦ గజముల పొడవును ౨౭౦ గజముల వెడల్పుగలది. చుట్టు ఆవరణము గలదు. ఇందు మూడు భాగములు కలవు. వెలుపలి భాగ మెల్లవాడుకకును, తరువాతి మధ్యభాగము చక్రవర్తిగారి స్వంతవాడుకకును, మూడవ లోపలిభాగము చక్రవర్తినిగారి యొక్కయు, వారి ఘోషాస్త్రీల యొక్కయు వాడుకకై ఏర్పఱుపబడియుండెను. జనానాభాగము కడుంగడు సౌందర్యవంతము. తోటలన్నిటియందు షాలీమారు మిగుల మనోహరమని యెల్లరనెదరు.

2. నిషాత్బాగు ఉద్యానవనము- ఈసుందర వనము డాల్ సరస్సు తూర్పుగట్టున నిప్పటి శ్రీనగరమునుండి ఏడుమైళ్లదూరమున సుప్రసిద్ధురాలగు ముంతాజ్మహల్ బేగముగారి తండ్రి అసఫ్ ఖానుగారిచే తమ స్వంత వాడుకకుంగాను నిర్మింపబడినది. దీని నిర్మాణము జహాంగీరు చక్రవర్తి పాలనకాలమున క్రీ. వె. ౧౬౩౦ ప్రాంతమని చెప్పుచున్నారు. దీనిపొడవు ౬౦౦ గజములును, వెడలుపు ౩౬౦ గజములును కలదు. ఉద్యానవనము కొండప్రక్కనుంట ఒకటికన్న నొకటి ఎత్తుగనుండు పన్నెండు సమతలప్రదేశములుగ నిర్మింపంబడియుండుట దీనిని టెర్రేస్గార్డెన్సు అనియు ననుట కలదు. చినారు వృక్షములు దట్టముగ నున్నవి. చాల నీడగనుండి ఎండవేళ కడుంగడు మనోహరమై నడుమ ప్రవహించుచుండు నీటికాలువలచే రమ్యమై యుండెడిని. ఇందు బహిఃప్రదేశ మాయనయొక్కయు, వెనుక ప్రదేశభాగము జనానాయొక్కయు వాడుకకేర్పఱుపబడినది. దీని యావరణగోడలు పదునెన్మిదడుగుల ఎత్తుగలవి. మూలలందు బురుజులు కలవు. ఇప్పుడిందు విద్యుద్దీపము లమర్చియున్నారు.

3. అచిబాల్బాగుతోట - అచీబాలను నది యొక నీటియూటపేరు అదియీతోటయందుండుట దీని కతకు నాపేరే వాడుచున్నారు. దానియుదకము లించుక పులుపుతోఁగల తీపరుచిగల్గి మిగుల శీతలములై అతిమనోహరములుగనుంటయేకాక పానమొనర్చిన బలహీనత, అలసట కాన్పింపక అవి శీఘ్రముగ నారోగ్యముంగల్గించెడిని. కాన రోగులు దీనినాసించి యరిగి పానమొనర్చుచు యారోగ్యముం బడయుచుందురు. కాశ్మీరదేశపు ఇస్లామాబాదు (పొల్లింటి యనంతనాగ్) పురమున కైదుమైళ్ల దూరమునందున్నది. ఇస్లామాబా దిక్కాలమున కాశ్మీరదేశమునందు రెండవ పట్టణమని ప్రాముఖ్యతనందియున్నది. జహాంగీరు చక్రవర్తి దీనిని నిర్మించెననియు, దీని నీటియూటయందలి జలముల నతిప్రీతితోఁ బానమొనర్చుచుండువాఁడనియుం జెప్పబడినది. ఇది పర్వత పాదమునందతిసుందరముగనున్న ఉద్యానవనము. అక్బరుచక్రవర్తినాఁడు రచింపబడిన "ఐయినీఅక్బరీ" యను గ్రంథమునం దీనీటియూట ప్రశంసింపంబడి యున్నది. ఇందుగల మూడు సమతలప్రదేశము (టెర్రేసు) లందడుప వేత్వేఱు జలపాతములు, జలనిలయములు (రిజర్వాయరులు) కలవు. అందు అచిబాల్ నీటియూట పెద్దది. ఇందొకచో ట్రౌటు చేపలం బెంచుటకొక చెఱువుకలదు.

౪. షాలిమార్‌బాగ్‌ - ఇదియును గూడ నొక జలబుద్బుదమే. దానినుండియే ఈయుద్యాన వనము పేరందెను. షాలిమాషాహి యనిన, జలబుద్బుద నాయకమణి యని యర్థము. ఈ యుద్యాన మీజలాశయము నాశ్రయించి యున్నది. దీనిని క్రీ. శ. ౧౬౩౨ లో షాజహాను నిర్మింపఁజేసెనట. ఇది శ్రీనగరము నుండి మూడు మైళ్ల దూరము. నీటిధారనీరు చాల మాధుర్యముగ నుండును. పంజాబునుండి విద్యార్థులిటకు వేసవి సెలవులం దరుదెంచుచుందురు.

కాశ్యపగణము — ఇది కాస్యప సంతతి. దీనిని కేవల కాశ్యప గణమనియు నందురు. కేవలకాస్యపగణము నందు - ౧. కాశ్యప, ౨. కస్యప యని రెండుగోత్రములు కలవు. వీటికి ప్రవరరూపము లైదుకలవు.

౧. కాశ్యప, అవత్సర, నైధ్రువ (త్రయార్షేయ ప్రవర) ౨. కాశ్యప, అవత్సర, నైధ్రువ, రేభ, రైభ (పంచార్షేయ ప్రవర) 3 కాశ్యప, అవత్సర, నైధ్రువ, రేభ, రైభ, శాండిల, శాండిల్య (సప్తార్షేయ ప్రవర). ౪. కాశ్యప, అవత్సర అశిత. ౫. కాశ్యప, అవత్సర, శాండిల్య.

కాశ్యప గోత్రము — కశ్యప గణము చూడుఁడు.

కాశ్యప బుద్ధుఁడు — గురుపాదగిరి చూడుఁడు.

కాశ్యపి — భూమియని భావము. కాశ్యపుఁడను విప్రునకు పరశురామునిచే యాగ కాలమున భూమియంతయు దానముచేయఁబడుట భూమికిం గాశ్యపియని పేరయ్యెనని చెప్పఁబడినది.

కాశ్యపీగంగ – గుజరాతులోని సబర్మతీ నదిగ పద్మపురాణము ఉత్తర ౫౨ నందుఁ జెప్పఁబడినది.

కాశ్యపుఁడు – సర్పవిష హరణవిద్యను చక్కఁగానేర్చిన ఒకవిప్రుఁడు. పరీక్షిత్తుమహారాజునకు శాపము కల్గుటవిని అతనిని తక్షకుఁడు కరవగనే తానావిషబాధ నివారించి ధనము సంపాదింపనెంచి, ఈతఁడేగుచుండెననియు, దారి యందు తక్షకుఁడీతనిం గలసికొని ఈతనివలన నీతనిపని యెఱింగి ఈతనికివలయు ధనమొసంగి వెనుకకుఁ బంపివేసెననియుఁ జెప్పఁబడినది

కాశ్యుఁడు — అత్రి సంతతి. చంద్రవంశము. పురూరవ, ఆయువు, క్షత్రవృద్ధుఁడు సంతతి. తండ్రి సుహోత్రుఁడు. సోదరులు కుశుఁడు, కృత్స్నముఁడు. కుమారుఁడు ధన్వంతరి ఈతఁడు కాశిరాజు ఈతని సంతతివారికిఁ గాస్యులని వాడుకపేరయ్యెను. మరియు వేఱొక కాశ్యుఁడు బృహద్విషుని సంతతియందు సేనజిత్తు కుమారుఁడు నీపేరుగలవాఁడే గలఁడు.

కాశ్యహాయన గోత్రము — నిధృవ గణము చూడుఁడు.

కాషన్ మనీ — Caution money (ధరావత్తు సొమ్ము). (వాణిజ్యసంబంధ పరిభాషా పదము). కంట్రాక్టరు తనకంట్రాక్టు చక్కఁగ నెరవేర్చుటకు బాధ్యతం గల్గియుండుటకుఁగాను చెల్లించిన ధరావత్తుసొమ్ము.

కాష్టరేఖి గోత్రము — కౌతస ఉపగణము చూడుఁడు. కామండ ఉపగణము చూడుఁడు.

కాష్గార్ దేశము – ఖారోష్ట్ర దేశము చూడుఁడు

కాష్టాయన గోత్రము — నిధృవ గణము చూడుఁడు.

కాస — దగ్గులకు సాధారణముగ కాస రోగమందురు. దగ్గులు అనేకవిధములు కలవు.

కాసఖ గోత్రము – కపి ఉపగణము చూడుఁడు.

కాసరనాడు (సీమ) — కాసలనాటి లేక కాసులనాటిసీమ యనియు నగును ఆంధ్ర దేశమునందలి పశ్చిమగోదావరీ మండలమునందలి నరసాపుర ప్రాంత సీమ కీ పేరు వాడుక యందుండెను ఆంధ్ర బ్రాహ్మణులలో నొక శాఖ వారగు కాసరనాటి వారను వారికి శాఖానామ మిచ్చినసీమ ఇదియే

కాసరి చెట్టు — (కామంచి చెట్టు). లా. Solanum nigrum, సం కాక, మాచీ అని పేర్లు. కాచిచెట్టనియు, కాసరచెట్టనియు గాజు పండ్ల చెట్టనియు కూడ వాడుచున్నారు ఇది తోటల పుట్టుమండ జచ్చుచుండెడి చెట్టు. ఇది నల్లని పండ్లు కాయునది, ఎఱ్ఱని పండ్లు కాయునది, పసుపుపచ్చ రంగు పండ్లు కాయునదిగను త్రివిధమై యున్నది. అన్నిటికి గుణము నొక్కటిగనుండును. దీని కాయలు, ఆకు భోజనపదార్థములుగ వాడు చున్నారు. వైద్యులన్నిటిని ఉపయోగించెదరు త్రిదోషహారమైనది ఇంద్రియ వేడిచేసి జఠరమునకు దీప్తి నొసగి, వీర్యవృద్ధి గల్గించి, విరేచనము జేయును. జ్వరములు, పాండురోగములు, మూల వ్యాధి, మేహము, వాపులు నడంచును. ఉబ్బులపై చక్కగ పనిచేయుననియు, పండ్లు చిన్నపిల్లల దగ్గులను శమింపజేయుననియు చెప్పం బడినది కాసరతీగె యని ఇదే పేరున వేఱు తీగెపాకు పాదు గలదుగాని దీని కేసంబంధమును కలదికాదు.

కాసరితీగె (పాదు) — ఇది తీగప్రాకి కాయలుగాయును దీనికాయలు కూరచేయుదురు, ఎండించి వరుగు చేయుదురు. గుల్మరోగముల నడంచి, జఠరదీప్తి, పైత్యము, దేహదార్ఢ్యముల గల్గించును. నేత్రరోగముల హరించును దీనిఆకు పసరు, సంపయు గర్భోత్పత్తి గల్గించునని చెప్పం బడినది విషదోషములను హరించును. వ్రణ ములు మానజేయును. ఉబ్బ జాడ్యము, వాత రోగములు, శ్లేష్మరోగములపైం జక్కగ పని చేయును. మంపను చూర్ణమొనర్చియు వాడు చున్నారు

కాసలి గోత్రము — నిధృవగణము చూడుడు.

కాసా — ఇది యొక కులముగ నున్నది. ఈ కులమువారు ఆంధ్రదేశమున వెలమవారి గృహములందు పరిచారకులుగ నుందురు.

కాసుకు గతిలేదు, నూటికి ఫరవా లేదు — ఆంధ్రలోకోక్తి

కాసు గొడ్డుకు రూక బందె — ఆంధ్రలోకోక్తి.

కాసోరు గోత్రము — ఔతథ్య ఉపగణము చూడుడు.

కాసె సర్వప్పకవి — ఆంధ్రకవులలో మధ్యకవులనగ పేర్కొనంబడినవాడు. ఈ కవిం గూర్చిన విషయములు తెలియరాకున్నవి. కాల మును సరిగా తెలియందగిన నిదర్శనములు లేవు. ఈతడు రచించినది సిద్ధేశ్వర చరిత్ర మనంబడు ద్విపదకావ్యము. ఇది చరిత్రాత్మకమైనది ప్రతా పరుద్ర చరిత్రమని చెప్పనొప్పును. కూచిమంచి జగ్గకవి తన సోమదేవరాజీయమునకు ఈగ్రంథము నుండియె ముఖ్యాంశముల నెత్తికొనెనట.

కాస్టిక్ సోడా (Caustic Soda)— తయారుచేయు విధము- ప్రస్తుతము కాస్టిక్ సోడా తయారుచేయుటకు వైద్యుత విధానమే (Electrolysis) అమలులో నున్నది. ఈ విధానము మొదట కనిపెట్టి ఆచరించుచున్న వారు కాస్ట్నర్ అండ్ కెల్నర్ కంపెనీవారు. వారి పద్ధతిప్రకారము Electrolysis అనగా వైద్యుత పరిణామముచెందు సెల్ అనబడు ఆస్తరణము మూడుభాగములుగా విభజింపబడి యుండును. ఈగదులను విభజించు రెండు అడ్డు

గోడలును అడుగునంటియుండవు. కాని అడుగున నున్న సరదలలోనికి చేర్పఁబడుట కవకాశము కలిగియుండును కొసలనున్న అఱలో లవణ ద్రావము (Common salt solution) పారుచుండును. నడుమనున్న యఱలో జలముండును విద్యుత్ప్రవాహము (Electric Current) విడిచిపెట్టినతోడనే లవణద్రావములో కలిసి పోయిన లవణము సోడియమ్‌గాను, క్లోరైనుగాను వేఱైపోవును విడువడిన క్లోరైను పైనున్న యఱలకు వానిపైనమర్పబడిన గాలి రంధ్రములగుండా వచ్చును కాని సోడియమ్ విద్యుత్ప్రవాహముతోడనే నడచుచు లత అడుగు భాగమునందున్న పాదరసముతో కలిసి సోడియమ్ అమాల్గమ్ అను నొక మిశ్రమపదార్థమగును. అపు డొక విద్యుచ్చక్రముచే యంత్రము తయు మెల్లగా చలించునట్లు చేయఁబడును. అచలనము మృదువైన డోలికా చలనమువలె నుండును. ఇందు వలన పాదరసము అయఱనుండి రెండవ యఱలోనికి చేరఁగొనును. అపుడు మధ్యగదిలో నున్న మంచినీటితో దీనికి సంపర్కము కలుగును. అప్పుడది వెంటనే Decompose అయి లోనున్న ఉదజనిని విడిచిపెట్టి కాస్టిక్‌సోడా అగును.

కాస్టు (కిమ్మతు, లేక వెల) Cost — (వాణిజ్యసంబంధ పరిభాషాపదము). కిమ్మతు వెల, క్రయధనము. అమ్మువారు, కొనువారు కూడ నంగీకరించిన మూల్యము.

కాస్టు అండ్ ఫ్రైటు (Cost and Freight) — వాణిజ్యసంబంధ పరిభాషాపదము. సరకుల క్రయము, మోతఛార్జీ కూడ కలిపి కొనువారు చెప్పినతావునకు చేర్చి యప్పగించు ధర యని యర్థము.

కాస్పియను సముద్రము (Caspian Sea) — శాస్త్రవేత్తలచే డిప్రస్సుడు సీ అనంబడుచున్నది (డెడ్సీ చూడుము). ౭౬౦ మైళ్ళ పొడవు రెండు వదల మైళ్ళ వెడల్పు ౧,౮౦,౦౦౦ చతురపుమైళ్ల వైశాల్యము. సముద్రపు నీటిమట్టముకన్న దీని నీటిమట్టము ౮౪ అడుగులు లోతనియు నందురు. ఇది డెడ్సీ వలె సాతత్వరగ నాడిపోయి నశింపదనియు, ఎండి పోతగుకొంటున్నది దీని యూనిరితుగుటయూం గూడ తగ్గిపోవుచున్నదనియు కొందఱు శాస్త్రజ్ఞు లభిప్రాయపడియున్నారు బ్లాక్సీ నీటిమట్టముతో సరిగా దీనియందొక యానవాలుంట తొల్లి యొకప్పుడీ రెండును కలిసియుండి పిదప వేఱై యుండనోపు నని కొందఱు తలంచుచున్నారు. ఈ కాస్పియన్సీ ఇస్లాంను సముద్రములలో గొప్పది యని పేరొందినది

కాస్మోథియిజమ్ (Cosmotheism)- దీనిని Pantheism అనియు నందురు.

జగత్తంతయు పరమేశ్వర పదార్థమేయనియు దేవునకు ప్రత్యేక స్థలము లేదనియుఁ దెల్పెడి మతము.

కాహలగోత్రము- సాహుల గణము చూడుఁడు.

కాహ్వాయనగోత్రము — పరాశర గణము చూడుఁడు.

కాళి కాష్టమి — మహాష్టమి చూడుము.

కాళింగులు - కాళింగులనఁగనే కళింగ దేశ సంబంధులని తెలియుచునే యున్నను, వీరిం గూర్చి తెలియఁదగిన గ్రంథములు లభింపమి ఎక్కువ పరిశీలనలు జరగవలసి యుండును. దేశమునందు సుప్రసిద్ధమగు విశ్వామిత్ర సృష్టిం గూర్చి ఎల్లరెఱింగియె యుందురు. కారణాంత

రముగ మహాతపస్సొనర్చుచుండెను. మహాప్రభావ సంపన్నుఁడగు నా విశ్వామిత్ర మహర్షి త్రిశంకు మహారాజునుగూర్చి సృష్టికి ప్రతిసృష్టి యొనర్చె నని చెప్పఁబడినది. ఆప్రతిసృష్టియగు ఈ కాళింగు లనబడుచున్న జాతివారు విప్రులుగ సృష్టింపఁ బడిరని వారియందొక బలమైన నమ్మకముగలదు.

వీరు కళింగ దేశమునకు, ఇటీవల ఆపరిసరము లను గాని వగుచున్నారు. బ్రహ్మసృష్టితో విశ్వామిత్రసృష్టి కలిసిపోయిన పిదప వీరు సేద్య మొనర్చు వృత్తిగలవారుగ నుండిరట. ఈ కాల మున వీరు ఆరు ముఖ్య తెగలుగ విభజనము నొందియుంట తెలియుచున్నది. అవి బూర గాము కాళింగులు, కింతలి కాళింగులు, మొహిరి కాళింగులు, పాయికారి కాళింగులు, గౌడకాళిం గులు, ఒడ్య కాళింగులు ననబడుచున్న తెగలు. ఇందింకను వేరి పేరుల నంతశ్శాఖలుగ వివిధము లగు తెగలింకను పిదప నేర్పడినవని తెలియు చున్నవి. కాని సమగ్రమగు భోగట్టాలభించుట దుర్లభముగ నున్నది.

ఇందు మొహిరి, గౌడ తెగలవారు మహేంద్ర గిరికి దక్షిణమునను, బూరగాం తెగలవారు ఉద్దానపు సముద్రతీర దేశము నందునను (ఉద్దా నము చూడుఁడు), ఒడియా కాళింగ తెగలవా రుత్కలులు విశేషముగఁగల ప్రాంతములను, పాయికారీ తెగలవారు గుంసూరు సురడా సీమ లందునను అధికిని కాపురములు కుదిరిరని చెప్పఁ బడినది. కింతలి కాళింగులు శ్రీకాకుళ ప్రాంత మున నున్న కింతలిగ్రామ పరిసరములందు నివసిం చువారుగ నున్నారు. బూరగాము గ్రామము ఉద్దాన వనసీమలందే యున్నది. వీరి వీరి కివి ప్రధాన నివాస సీమలుగనే యున్నవి. పరిసరము లగు నితర తావులకుఁ జెదరి కొందఱు కాపురించు చున్నను ప్రధాన నివాస స్థలములివియే.

వీ రాదిని శివభక్తులగు స్మార్తవ్రులుగ నుండి రట. విశిష్టాద్వైత వైష్ణవ మత స్థాపకుఁడగు శ్రీమద్రామానుజాచార్యుఁడొకతరి వీరి సీమల గూడా జరుట సంభవించి వీరికి యజ్ఞోపవీతమును వైష్ణవ సంస్కారములకొసంగ, వీరు విశిష్టాద్వైత మతస్థులుగనై పెక్కండ్రు తిరుమణి శ్రీచూర్ణ ధారులైరనియు, వైష్ణవ మతావలంబులు కాని వారు యజ్ఞోపవీతమును మాత్రము ధరించిరనియు జనుశ్రుత మగు వాడుక వీరియందు కలదు. ఒడియా కాళింగులందు తప్ప తక్కిన తెగలవారు యజ్ఞోపవీత ధారులుగనే యున్నారు. యజ్ఞోప వీతము లేనివారిని ధరించువారలతి చులకనగజూచి వారితో కలియకున్నారు

ఈసందర్భమున నొకసంగతి వివరించుట సముంజసము. శ్రీకాకుళ ప్రాంత సీమయందు పర్లాకిమిడి సంస్థానమున ముఖలింగమను క్షేత్రము కలదు. ఇది సుప్రసిద్ధ శివక్షేత్రము. ఈదేవ స్థానమున నర్చనలు సలుపు పూజారులు కాళిం గులే. వీరు కింతలి తెగకుం జెందిన వారట. వీ రాదేశపు బ్రాహ్మణజాతివారివలెనే యుందురు. ఆదేవస్థానమందలి అర్చనాదులను సమంత్రముగా నెఱపుచుండ నేర్చినవారు. వీరు విభూతి రుద్రా క్షలను ధరించువారు. ఇంక పాయకారీ తెగ వారు తమలోని యొక యంతశ్శాఖవారని వారనెదరు. ఇంకను తాము కాళింగులలో నగ్ర శాఖవార మందురు.

పిదప నుడువఁదగినది పైకారీ కాళింగశాఖ. వీరు శూరులు. ఆదికాలమున దేశప్రభువుల కడ బల్లెముం ధరించిన శూరులుగ కొల్వుండెడివారు. పైక అనిన బల్లెమున కర్థము. దాని నుండియె వీరి తెగకు పైకారీ యను పేరు గల్గెను. వీరికి స్వదేశ ప్రభువులు ఆదరణ నెఱపుచు భూముల నిచ్చి యుండిరి. పిదప ఈస్టిండియా కంపెనీ

ఛార్రికాలమున గల్గిన యుద్ధ సంహార కలహముల కాలమున నాకలహముల నడుమట యీ దధికతరమైన పరాక్రమముం జూపుచు చేసిన గొప్ప సహాయ్యమునకుం గుంపెనీవారు వీరిభూముల నీనాములుగ స్థిరపఱచిరి మఱియు నీ పైకాకి కళింగనాయకులే గుసూరు, సురడాలందరి తిరుగుబాటు కాలమున కంపెనీవారి పక్షమున నిలచి వారి కృతజ్ఞతకుం బాత్రులయిరి ఏను తాము సంస్థానముల పైకాకిలమని గర్వముగఁ జెల్పుచుందురు. ఇప్పటి గంజాం మండలోత్తర భాగమునను అంటి ముఖ్యముగ జమీందారీ లంగునను కాన నగుచున్నారు

తరువాత చెప్పఁదగిన తెగలు గౌడకాళింగులు, మొహరీ కాళింగులునై యున్నారు. వీరిర్వాలమున వర్తకులుగఁ గాన నగుచుందురు వీరు ముఖ్యముగ ధాన్యపువర్తకము జేయుచుందురు. కొంతవఱకు ధనవంతులు తెగగానున్నారు. వీరు జమీందారీ స్థానములందు ముస్తాజరీలు చేయుచుందురు. కొందఱు గొప్ప వారికి మోదీ (భోజన పదార్థముల నాదిచ్చు గుత్తేదారులు) లుగ నుందురు.

ఉత్కల సీమలందు కాపురములు కుదిరిన కాళింగులు ఉత్కలాచారములను, ఆంధ్రసీమలందు కాపురములు కుదిరిన కాళింగులు ఆంధ్రాచారముల నెక్కువగ నవలంబించి యుండుటఁ గాన నగును. టెక్కలి, శ్రీకాకుళముల సీమలందు గ్రామ మునసబులుగ నీకాళింగు లధికముగ నుంట నాప్రాంతముల గ్రామ మునసబులను "నాయుడు" అను బిరుద నామమున వాడుటంజేసి ఆప్రాంత వాసులకు కాళింగులందఱు నాయుడు లనిపించుకొను చుందురు. కింతలికాళింగులందు వైష్ణవ శాఖయు, స్మార్తశాఖయుం గూడ కలవు. అందు వైష్ణవసంస్కారముల నందియున్న వారు రెండవవారి కన్న నధికులుగఁ జెప్పఁకొను చుందురు. వీరు కింతలి బూరగాం కాళింగ శాఖల వారిండ్లయందు శుభాశుభకార్యములందు పౌరోహిత్యము నెఱపుదురట. ఓఢియా కాళింగులు, పైకాకికాళింగులు, మొహరీ కాళింగులందు భోజనప్రతిభోజనము సహపంక్తియు లేనే లేదట

ఎంతలనైన ఉత్తర సీమలందు కాళింగులు చైతన్య, వైష్ణవ ధర్మములను, దక్షిణప్రాంతముల రామానుజీయ విశిష్టాద్వైత ధర్మములను కొంతవఱకుఁ గ్రహియుందురు ఉత్తరపు వారియందు మేనత్త కూతుంగాని, మేనమామ కూతురింగాని వివాహ మాడరు మఱియు వారిని దోఁబుట్టువులవలెనె భావింతురు దక్షిణపు కాళింగులందీ నిషేధము లేదు

కాళింగులందు ఋషి గోత్రములు కలవు. వీరియందు శ్రాద్ధములు పట్టుదలగ నాచరింతురు. బీదలైనవారు దీవాలయందు మాత్ర జరిపింతురు. ఏటేట మృత తిథులందునను, మహాలయ పక్షమునను తప్పక నెఱపుదురు. గుసూరు ప్రాంతముల కాళింగులకును, కొందఱు మొహరీకాళింగులకును జందెములు లేవు వీరియందు కంచి కావేరియను పేరుగల ఒక మహాకావ్యము గలదు. అనంత కేసరి వంశస్థుఁడగు నొక యుత్కల మహారాజు గోదావరీనది వఱకుంగల దేశముం జయింప దండయాత్ర వెడలి శత్రువుల నోడించి రాజ్యాక్రమించి తిరిగి వచ్చుతరి (ఆయన కంచింగూడ జయించి యాక్రమించెనని చెప్పఁబడినది) పళాసయందు విడసెనట. అత్తరి నీకాళింగులు తమ బ్రాహ్మణ వేషముల నాయనం దర్శించి దీవించి తమ విద్యలం బ్రదర్శించిరట ఆభూపాలుండును సంతసించి వారికి బ్రాహ్మణ తరలా గ్రామము నగ్రహారముగ నొసంగినటుల చెప్పఁబడినది.

కాళింద లేక కుళింద దేశము —

హిమవన్నగముపై ఖండారుపుచ్ఛ పర్వతప్రాంత

మననున్న కొండలదేశముగ చెప్పబడినది. ఇందు యమునానది జన్మస్థానమగు యమునోత్తరి తీర్థము కలదు. కాళింద దేశమున జనించుటచేసి యమునానదికి కాళిందీనది యనియు పేరు కలదు. ఆనది జన్మించిన పర్వతమునకు కాళిందగిరి, కుళిందగిరి, యమునగిరి యని నామాంతరములుండెను. రామాయణమున కిష్కింధాకాండము ౪౦ యందు దీని ప్రశంస కలదు.

కాళింది — సూర్యుని (వివస్వతు) కుమార్తె. తల్లి సంజ్ఞాదేవి భర్త శ్రీకృష్ణుడు కాళింది లేక యమునానది ఈమె యంశమని చెప్పబడినది. (యమునానది చూడుడు).

కాళిందీ నది — యమునానది కీపేరు కలదు.

కాళిదాసత్రయము — మహాకవి కాళిదాసుచే రచింపబడిన కావ్యత్రయమును, నాటకత్రయమును, భాణత్రయమును గలసి కాళిదాసత్రయమందురు ౧ రఘువంశ మహాకావ్యము, ౨. కుమారసంభవ కావ్యము, 3. మేఘసందేశము (మేఘదూత). ౧ శాకుంతలనాటకము (అభిజ్ఞానశాకుంతల), ౨. విక్రమోర్వశీయము, 3 మాళవికాగ్నిమిత్రము ౧. పుష్పబాణ విలాసము, ౨. ఋతుసంహారము, 3. భామిని విలాసము.

కాళిదాస మహాకవి — ఉజ్జయిని నగరము చూడుడు

కాళిదాసు మహాకవి — సంస్కృత వాఙ్మయముతో పరిచయము గల వారికి కాళిదాసనుపేరు సుప్రసిద్ధమని యెల్లరెరింగినదే. కాళిదాసనిన మహాకవి కాళిదాసని వాడుచుండు వారు పెక్కండ్రు గలరు. ఇటీవలి వాఙ్మయ, పరిశోధనలవలన కాళిదాసొక్కడు కాడనియు మువ్వురీ పేర ప్రసిద్ధివహించిన సంస్కృత కవులుండి రనియు తెలియుచున్నది

ఇందొక కాళిదాసు- ఉజ్జయినీ పట్టణము రాజధానిగ అవంతిదేశమేలుచుండిన విక్రమార్క మహారాజాస్థానము నందుండిన నవరత్నములని పేరుగాంచిన తొమ్మండుగురు మహావిద్వాంసులలో నొకడు. ఈయన మహాకవి యను బిరుద మందినవాడు. ఈయన రచించినవి రఘువంశము, కుమారసంభవము, మేఘదూత లేక మేఘసందేశము, స్మృతిచంద్రిక, జ్యోతిర్విద్యాభరణ మను పేరుగల కాలజ్ఞానశాస్త్రము, మాళవికాగ్నిమిత్ర నాటకము, విక్రమోర్వశీయ నాటకము, అభిజ్ఞానశాకుంతల నాటకము ఋతుసంహారము, నళోదయము. ఇందు మాళవికాగ్నిమిత్ర మీయన కృతముకాదేమో నని కొందరు శంకించిరిగాని, పెక్కండ్రీయనదే నని స్థిరపరచిరి. మఱియు నీ కాళిదాసు ఉపమాలంకారమును కవిత్వమునం జక్కగ బొందుపఱచగల్గినవాడుగ పేరొందెను. కవిత్వనైపుణియు చక్కనిది

ఇంక నీమహాకవి కుమారసంభవము, మేఘదూత, రఘువంశములను కావ్యములు రచించుటం గూర్చి యొక విచిత్ర పండితులొ దనుశ్రుతముగ వాడుకయందున్నది కలదు. దాని నిట వివరించుట సమంజసముకాకపోదు. ఈమహాకవి భార్యయందత్యనురాగము కలవాడట. ఆమెయు సకలశాస్త్ర పారంగతురాలగు విదుషీమణి. కాళిదాసు సాహిత్యముగల్గియు, ప్రసంగములందు అపశబ్దప్రయోగము లొనర్చుచుండు శబ్ద సిద్ధిలేనివాడై యుండెనట ఆతని భార్య యపశబ్దముల నిరసించుచు నాతని దిరస్కరించు చుండెడిదట. తనభార్యయె తన్నుం దిరస్కరించు చుండుటకు నగుచు నాతండామెయందు బద్ధానురాగుండయ్యు నెట్టకేలకామెనెదబాసి ఎటకోనేగి

సరస్వతి నారాధించి, ఆమె ప్రసన్నతవడసి తిరుగ నింటికిం జేరెనని వాచస్పత్యమునందు చెప్పంబడినది.

ఏడివెళ్లినను తిరుగ నిలుసేకువటకు రాత్రి యాయెనట. కలుపుకడంబింబవ భార్యయే తెంచి "అస్తికశ్చిద్వాగ్విశేషః" అని ప్రశ్నింప నాతఁడు తన ప్రజ్ఞ జూపఁదలంచియేమొ ఆమె ప్రశ్న యందలి మొదటిపదమగు "అస్తి" అను పదముతో మొదలిడి "శ్లో॥ అస్త్యుత్తరస్యాందిశి దేవతాత్మా। హిమాలయోనామ నగాధిరాజః" అనియును, రెండవ పదమగు "కశ్చిత్" పదముతో మొదలిడి "కశ్చిత్కాంతా విరహగురుణాస్వాధికారాత్ప్రమత్తః। శాపేనాస్తంగమితమహిమా వర్షభోగ్యేణభర్తుః" అనియును, శేషించిన "వాగ్విశేషః" అను పదములందు "వాక్" అను పదమును ప్రధానముగగైకొని "శ్లో॥ వాగర్థావివసంపృక్తౌ వాగర్థప్రతిపత్తయే" అనియును, ఇటుల కుమారసంభవ, మేఘసందేశ, రఘువంశ కావ్యముల ప్రథమ శ్లోకములుగ రచించి యామెను మెప్పించి యామెంగూడి సుఖించుచు పిదప నామూఁడుకావ్యములను రచించి పరిపూర్తి చేసెనట. పిదప విక్రమార్క మహారాజుచే గౌరవింపఁబడి మహాకవి బిరుదమును గూడ వడసి యాస్థానకవియై యుండెనను నానుడికలదు

రెండవ కాళిదాసు. భోజమహారాజాస్థాన విద్వాంసుఁడై భోజప్రబంధమను గ్రంథమును, పెక్కులు సమయోచితములగు చాటువులను రచించి పేర్వడసినవాఁడు

మూఁడవ కాళిదాసు పేరు జగన్నాథమిశ్రుండనియు, అభినవకాళిదాసను బిరుదమందినవాఁడనియు, భామినీవిలాస మను గ్రంథమును రచించినవాఁడనియుం దెలియుచున్నది.

కాళీకుమాన్‌డివిజను — కూర్మాచల దేశము చూడుఁడు.

కాళీగండకీనది (గండకీనది) — ముక్తినాథము చూడుఁడు.

కాళీఘట్టము — ఇది కలకత్తాకాది నామముగనుండెను. ఇప్పుడు కాళీక్షేత్రమునకు మాత్రము వర్తించుచున్నది.

కాళీనది జన్మస్థానము — ఆగ్రా, అయోధ్య సంయుక్త రాష్ట్రములలోని కాళీ కుమాన్ డివిజనునందు ఆల్మోడానుండి కైలాసముకడకేగు మార్గమున కావాయూర్థారు కామూఁచుధ్య యార్థాగ్రామము కడ కలదు. ఇట భూమియందు నల్లగనేయుండును శిలలును నీలములంగాలి నంటుపుగల్గియుండెడివి. ఇట్టిరాళ్ళ నడుమనుండి జలము ఉద్భవించి చిన్న ప్రవాహముగ నేర్పడి కాళీనదియగును. జన్మస్థానమున కనతిదూరమునందే కుటియాంక్తీనది ఇందు సంగమించి ప్రవాహము వెడలుపగును. కాళీనది జన్మస్థానమున పిత్రర్పణలొనర్తురు. ఆల్మోడానుండి ౧౮౦ మైళ్లదూరము.

కాళీయుఁడు — యమునానది యందలి ఒకమడుఁగు లేక గుండమున వసించుచుండిన ఒక విషనాగము. ఇతఁడు వ్రజమండల ప్రాంతము దుర్మార్గుఁడై క్రూరుఁడై పెక్కండ్ర వేధించుచుండ శ్రీకృష్ణుండితని శిక్షించి వెడలనంపెనట. ఇతను భాగవతమున నిత్యావనకు గరుడుఁడురాకుండ సౌబరియనుఋషి శపించెననియు నదికారణముగ నీకాళీయుఁడిందు జేరెననియు గూడఁజెప్పంబడినది.

కాళేశ్వరము — గోదావరీ నదియందు పయోష్ణీనది సంగమమగు తావున నీ క్షేత్ర ముండును.

కాక్షీవ గోత్రము — ఆయాస్య ఉప గణము చూడుఁడు.

కాక్షీవత గోత్రము — ఇది ఆంగీరస సంతతిలోని గౌతమగణమందలి కాక్షీవత గణ

ముగ చెప్పబడిన గోత్రము. దీనికి ప్రవరరూపములు నాల్గుకలవు. ౧ ఆంగీరస ఔతథ్య, గౌతమ, ఔశిజ కాక్షీవత ౨ ఆంగీరస, ఔశిజ, కాక్షీవత. 3. ఆంగీరస ఔతథ్య, కాక్షీవత, గౌతమ, వామదేవ ౪ ఆంగీరస, ఆయాస్య, ఔశిజ, గౌతమ కాక్షీవత

క్యాయిక్తియో గోపురము (బర్మా)

ఇది బర్మాదేశమునందొక విచిత్రమగు తల పడు నైసర్గిక కృతక విగ్రహమగు దృశ్యము.

ఇట నొక్క గొప్ప గుండుపై నొకకొండయున్న పల్లమునం దుప్పొంగబడినట్లుగా, వేరొక గుండు శిలయు, దానిపై నిర్మింపబడిన యొకచిన్న గోపురమును కలవు. ఆ గోపురమున బుద్ధభగవానుని శిరోజములలో నొకటి యుంచబడిన దందురు. శాస్త్రవేత్తలు పరిశీలించి యీ రెండు కాలమున రెండు రాళ్లును కలసి ఒకేరాయిగ నుండినవిగను, పిదప బిగిసి గాలికి నాటలను గదలుచు నున్నపై యున్నవని యూహించు చున్నారు. ఇప్పుడు గాలికి ఊగులాడుచు ముందువెనుకల కదలాడుచుండును.

ఒకప్పుడొక గొప్ప గాలివానకది క్రిందపడ నున్న విధి నొక బౌద్ధభిక్షువొకడు గ్రహించి యొకటిగి భక్తులకడ ధనము సేకరించి, తనకడనుండిన బుద్ధభగవానుని శిరోజము నొసంగి దానిపై నాగోపురము నట భక్తులొసంగిన ధనముచే నిర్మింపజేసెనట. ఆ నిర్మాణ మాయన దగ్గరనుండి Laws of Gravitation చక్కపర్చబడి, రాతిని బడనీయక నిల్పియుంచుచున్నదని మొదరు. యాత్రికులగు బౌద్ధులిట భక్తితో బుద్ధభగవానుని శిరోజమందలి గౌరవ సూచకముగా నట క్షౌరములం జేయించుకొని తమ శిరోజముల నర్పించుచున్నారు.

క్రాంతేశ్వర క్షేత్రము —

ఆగ్రా అయోధ్య సంయుక్త రాష్ట్రములలోని అల్మోడా లేక కాశీకుమాన్ సీమ పరగణాపట్టు అస్సాయి లోని చంపావతి పరిసరములనున్న యొక సుప్రసిద్ధ శివక్షేత్రము. ఈప్రాంతమునందే హింగుళాదేవి దేవస్థానము వేరొకశిఖరమున కలదు. (హింగుళాదేవి చూడుడు. చంపావతి, కూర్మాచలము చూడుడు).

క్రాఫ్ ఫోర్డు —(Crawford)

- నవీన కల్పితనామము ఇంగ్ Cranmer అనుపేరు (Canterbury Arch Bishop, స్వామిపేరు. పురుష నామము. (క్రైస్తవ నామములు చూడుడు)

క్లాన్ నా గయల్ సంఘము —

ఐర్లాండుకుస్వరాజ్య మిప్పించు సందర్భమున క్రీ. శ. ౧౮౮౭ ప్రాంతమున అమెరికాలో నివసించు ఐర్లాండు దేశస్థులచేత షికాగోనగరమున స్థాపింపబడిన సంఘము. ఇది బ్రిటీషువారిని వెడలింపుటకై ఏర్పడినదగును

క్వార్టరు దే (Quarter day)

సంవత్సరమునందలి నాల్గుభాగములను గుర్తించు మధ్య దినములకు క్వార్టరు డే లని పేరు.

ఇంగ్లాండు, ఐర్లాండు దేశములందు మార్చి ౨౫ Lady Day అనియు, జూన్ ౨౪ Mid-Summer Day, సెప్టెంబరు ౨౯ Michaelmas Day, డిశంబరు ౨౫ Christmas Day క్వార్టరు డే లని చెప్పబడినవి. స్కాట్లాండు నందు ఫిబ్రవరి ౨ వ తేదీ, మే ౧౫ వ తేదీ, ఆగస్టు ౧ వ తేదీ, నవంబరు ౧౧ వ తేదీయును క్వార్టరు డేలని చెప్పబడును.

క్వాడ్రెంటు (ఉపకరణము)

- తురీయము, షడంశ, పరిశోధక సాధనములు చూడుడు.

మైక్రో బాహ్య పరిశీలకము చూడుడు.

క్వాడ్రిలియను

- న్యూమరికల్సు చూడుడు.

క్వాదియన్ మిర్జామెహిన్ది — పంజాబు దేశమున గురుదాస్పూరుజిల్లా బటాలా నుండి పదిమైళ్ల దూరమున నున్న క్వాదియన్ గ్రామ కాపురస్థుడగు మిర్జా ఘులామ్ అహమదు అను పేరుగల మహమ్మదీయమహాత్ముడు తానుమెహ్దీననియు, మహమ్మదీయ మతగ్రంథములందు క్రైస్తవ మత గ్రంథములందును రాగల డని చెప్పబడిన రెండవ మెసయ్యా ననియు దెల్పెను. వారి కనేకులనుయాయులగు శిష్యులు కలరట. వారినుండి అది యాత్రాస్థలముగ బరిగణింపబడు చున్నదట. ఏటేట క్రిస్మసు పండుగులందట గొప్ప సభలు జరుగుచు నుండు. వారందఱును మహమ్మదీయులు వారికి అహమెదీలని పేరు వాడుక గలదు. మెహిదిగారే అట నొక గొప్ప అతిథి భవన మేర్పఱచి నిరతాన్నప్రదాన మొనర్చు చున్నారట. ఈ అహమెదీయులు తెగవారి అట నొక హైస్కూలును, ఒక తర్వాతి పాఠశాలయు నడపుచున్నారు. కొన్ని పత్రికలు ప్రకటించు చున్నారట మిర్జా మెహిదిగారి శిష్యుండగు నొక వైద్యశిఖామణి యట ధర్మవైద్యశాలను ఏర్పఱ్చెనని తెలిసెడిది.

క్వారంటైన్ (Quarantine) — అంటు రోగము లంటియున్నవేమో యని పరీక్షింప కేర్పఱుపబడిన నివాసస్థానము. నలుబది దినముల యర్థమిచ్చు Quarante అను మాటనుండి ఏర్పడిన పదము ఇప్పుడు వేఱ్వేఱు శాసనముల మేరకు వేఱ్వేఱు పరిమితికాలము లేర్పడియున్నను (వేఱ్వేఱురోగములకు) పేరట్లే యున్నది.

కింగ్ ఓస్కార్సు కాలక్స్ — అర్థరాత్రి సూర్యుడు కన్పించుట చూడుడు, నార్తుకేపు అగ్రము చూడుడు, ఉత్తరధృవసముద్రము చూడుడు

కింగ్డమ్-రాజ్యము (Kingdom) — రాజ్యము. ఒకరాజు (భూపాలుని) చే పాలింపబడు భూభాగమని యర్థము. (సామ్రాజ్యము చూడుడు).

కిండర్గార్టెనిజం (Kindergartenism) — చిన్నబాలుర కిశోరబాల్యమున నాటలతో విద్యగఱపు విధానము. దీనిని Friedrich Froebel అనునాతడు క్రీ. శ. ౧౭౮౨-౧౮౫౨ మధ్యకాలమున కనిపెట్టెనని చెప్పబడినది.

కింపురుష దేశము (లేక కింపురుష వర్షము) — నేపాలదేశము చూడుడు దీని కీపేరు కలదు.

కిక్రాజి గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుడు.

కికీదివి (పాలపిట్ట) శాస్త్రము — కికీదివి యన పాలపిట్ట యనియు, పాలగుమ్మి యనియు గూడ నందురు. పాలపిట్ట శకునఫలములు కథలరూపమున వచించుచుందురు. ఇది బహుశుభప్రదమగుటచే ఎగురగుచేని మృష్టాన్న భోజనము ధనలాభము గల్గునని చెప్పబడినది. కికీదివి తూర్పున గనంబడిన చెరుపుగల్గునని, ఆగ్నేయమూల గనబడిన అతికష్టమనియు, దక్షిణదిశయందు గానంబడిన లాభ

మనియు, నైఋతిదిశయందు గానంబడిన హానికరమనియు, పశ్చిమదిశను గానంబడిన కీర్తిప్రదమనియు, వాయువ్యదిశయందు గానంబడిన సుభమనియు, ఉత్తరదిశను గానంబడిన మరణయోగమనియు, ఈశాన్యదిశను గానంబడిన కష్టములనియు చెప్పఁబడినవి.

పాలగుమ్మపిట్ట తనకుఁ గుడివైపున నుండిన శుభప్రదమనియు, కుడినుండి ఎడమవైపునకేగుట శుభప్రదమనియు, ఎడమవైపునుండి కుడివైపునకేగుట నశుభప్రదమనియు, ముందువైపునఁ గన్పడిన మేలనియు, వెనుకవైపున గన్పడుట నిష్ఫలమనియు నందురు.

కిక్కిసగడ్డి చెట్టు — లా. Phragmites karka, Arundo karka అనియు, ఆంగ్ల. Bur Grass అనియు, సం నడ, నల యని పేరులు. కొందఱు రణ్ఢ్రీ యనియు వాడిరి.

దీనిని రసము దీసియు, కషాయము గాచియు వైద్యు లుపయోగింతురు. కఫము, తాపము, పైత్యము, మూత్రదోషము, రక్తదోషము, విసర్పిణీపైఁ జక్కగ పనిచేయునందురు. (నళిద్వయము చూడుఁడు)

కిక్ ది బక్కెట్ (Kick the Bucket) — ఉరిదీసి చంపుట కీయుక్తిని వాడుచున్నారు. తొల్లింటి ఆంగ్లేయులందు ఉరిదీయబడు నేరస్థులకాళ్లక్రింద ఒక బక్కెటు నుంచి వారిమెడ కురి తగుల్చువారట. ప్రాణము పోవు కాలమున కాళ్లక్రింది బక్కెట్టును దన్ని త్రోసివైచువారట. తోడనే యురిత్రాడుబిగిసి ప్రాణము పోవుచుండెడిదట. ఆపద్ధతి పోయినను వాడుకయందీ యుక్తియె నిలచియున్నది.

కిత కితలు — అదివఱకు లేశమును తెలియక అటులసంభవించునని అనుమానమైనను లేక అకస్మాత్తుగా తన మిత్రులగువారు తనమేనియందలి మెత్తనిప్రదేశములను తాకినయెడల మేనున పరవశతయు, కులుకును, నవ్వును, ఆశ్చర్యానందములును, భరింపలేని వినోదమును గల్గును వీనినే కితకిత లందురు.

ఇవి అకస్మాత్తుగను, తన కదివఱకు తెలియకుండగను సంభవించినప్పుడే ఈ అవస్థలు సంభవించును ప్రయత్నముగ తాను సిద్ధపడియుండునపుడు కితకితలు గలుగనేరవు కితకితలుపెట్టువారు తన మిత్రులు కాకుండిరేని భయముగల్గి కితకిత లసలే గలుగవు.

ఇంకను తనకు తాను కితకితలుపెట్టుకొని గల్గించుకొనుట కసలే వీలుకాకుండును. ఏలనన తనకది తెలియకుండ జరుగదు.

కిత్తలినార చెట్టు — నారనిచ్చు చెట్లన్నిటిలో కిత్తలి మిగుల బలమైన నారనిచ్చును. కిత్తలినారత్రాడు ఒకయంగుళము దళసరికలదానిని తెంపుట దుస్సాధ్యము. నాల్గుటన్నుల బరువును మోయగలబలము ఒక్కొక్కవైపునను దగల్చి లాగించిన త్రెగుననియు, తక్కువమైన తెగదనియు లెక్కింపఁబడినది. ఆకులవంటిగిన దీని మట్టలందే నార లభించును. కడను మొద్దలుట కిత్తలి మొక్కలను భరతదేశమున తోటలకు కంచెలుగ నాటుచున్నారు. కాని ఫిలిప్పైనుదీవులందు నారదీయుటకు గాను కిత్తలిని బయళ్లయందు వ్యవసాయముగనే నాటి పెంచుచున్నారు. ఎందు లకుంబనికిరాని భూములందిది చక్కగా పెరుగును. కిత్తలి పెద్దకిత్తలి యనియు, చిన్నకిత్తలి యనియు రెండు భేదములు గలది. పెద్దకిత్తలిని గేదెకిత్తలియనియు, చిన్నకిత్తలిని సాదాకిత్తలియనియు వాడుచున్నారు. దీనిమట్టం జితుకగొట్టి కడిగి నారందీసి పైన్ వనుదారము చేయుదురు లేత మట్టల నార సన్నముగ నుంచి చక్కని పని నిచ్చుంగాన నారబట్టలు నేయు నుపయోగింతురు. ఇంచుక ముదిరిన మట్టల నార త్రైవను మొదలగు

స్నదారములంటీను నుపయోగించును. ముదిరిన మట్టల నార త్రాళ్ళ చేయుదురు.

కినెటోస్కోప్ (Kinetoscope) — సినీమాచిత్రములను తయారుచేయుట కుపయోగపడు కినెమెటోగ్రాఫ్ అనబడు యంత్రమునం దనుర్పంబను నద్దము. ఇది క్రీ. శ. ౧౮౯౩ లో థామస్ ఎడిసను అను వానిచే కనుగొనబడినది. చలనములును కోణములరేఖలనుగూడ దీనివలన ప్రదర్శింపవచ్చును

కినెమెటోగ్రాఫీ (Kinematography) — దీనినే Cinematography అనియెదరు. ఫ్రెంచిపదజన్యము చూడుడు

ఇది క్రీ. శ. ౧౮౯౫ లో ప్రారంభించబడినది. తెరపై బొమ్మలనీడలం జూపెడునది. ఈబొమ్మల నడుగ్చుకళకు Kinematography అనియెదరు. తొలుత Kinetoscope అని చేయబడి పిదప వృద్ధిపొందుచు బడి ఇటుల నయ్యెను

కిమజ్ఞానస్య దుష్కరః — ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి. అన్నిటికి అజ్ఞాని సిద్ధపడునని భావము. అజ్ఞానికి కష్టసాధ్యమైనది కలదా? (లేదని భావము)

కిమార్ద్రకవణిజో వహిత్రచింతయా ఇతిన్యాయము — అల్లము నమ్మువానికి ఓడవలతో సంబంధమేమి యని యర్థము. కేవల మసంబంధస్థితిం దెల్పుతరి దీని నుపయోగింతురు.

కిమోస్కోఫ్ (Kimoscope or Cimoscope) — సిమోస్కోప్ చూడుడు.

కిమ్మర్త్య దేశము — కైరమాలి చూడుడు.

కిమ్మూరుసీమ — దీనిని సరిగా నుచ్చరించుట కిమ్మూరుసీమ గానోపు. ఆదిని కిమ్మీరుండను రక్కసుండీదేశమును పాలించుటం జేసి కిమ్మీరసీమ యని పేరందెను. అత్తరి నిప్పటి కిమ్మూరునుం దాతని గర్గ ముండెనట. నానాటి కాతావునకుం గిమ్మూరనియు, ఆసీమకుం గిమ్మూరుసీమ యనియు పేరులు వాడుక యయ్యెను. తూర్పు గోదావరి మండలమున చామర్లకోట పరిసరములనున్న పెద్దాపుర ప్రాంతదేశమున కీపేరు కలదు. కిమ్మూరును అందే యున్నది (పెద్దాపురసంస్థానము చూడుడు.)

కియాటాంగు బుద్ధవిగ్రహము – ప్రపంచమునకు జూడదగిన గొప్పవింతలలో నొకటి. ఇది కృత్రకము. కియాటాంగు చీనాదేశములో నున్న ఒక గ్రామము. ఇట నూటయేబది అడుగుల పొడవుగల బుద్ధవిగ్రహ మొక చిన్న కొండప్రక్క భాగమునందు చెక్కబడినది. ఇది మెత్తని కడిరాతిప్రదేశము. జనుకూల మగునటుల నచ్చటచ్చట నుట్టిపొరలు గలవు. ఆప్రదేశములం దొక జాతిగడ్డి మొలచి తలవెంట్రుకలు, కనుబొమలు, కనురెప్పలు, మీసములు, గడ్డము మొదలగునవి యథాస్థానములందు పెరిగియున్నటుల గాన్పించుచున్నను. భక్తిపారవశ్యమున నాబౌద్ధుల కత్యంత మనిపించకపోవు. పాదములందు గలుగునటుల ఒక చిన్న సెలయేరు పారుచుండును. ఒక బౌద్ధభిక్షువు తన జన్మకాల మంతయు నటనే వసించుచు దీనిం జెక్కెనని చెప్పుచుండువారు. పాదములం గడుగుచు ప్రవహించు సెలయేటిజలములు పవిత్రోదకములుగ నెంచబడుచున్నవి.

ఇంక నట్టి విగ్రహము లీప్రాంతమున కొన్ని గలవు. అందొక ఏకశిలాతలమున గట్టిరాతిప్రక్కం జెక్కబడినదానిని గిల్టు చేసియున్నారు. కియాటాంగు గ్రామము యుంగ్‌హైసెనుపురము కడ నున్నదావు.

కియూషియూద్వీపము – జపాన్ దేశము చూడుడు.

కియోస్ద్వీపము (స్కియోస్) — ఏషియామైనరు చూడుడు.

కిరాత (త్రిపుర-టిప్పెరా) దేశము- త్రిపుర దేశము రాను రాను విస్తారముగా బెంగాళ దేశములోని టిప్పెరా జిల్లాగా తగ్గిపోయినది. ఇప్పటికిని పూర్వపు త్రిపుర రాజ్యమునకు సంబంధించిన రాజ్య విస్తృతి అని చెప్పదగిన ప్రాంతము బెంగాలులోని ఈ జిల్లాలో ఇమిడియున్నది. దీనికింకను కిరాత దేశమనియు, ప్రజలకు కిరాతులనియు పేరుండెను. దీని గూర్చి అలహాబాదు శాసనము ప్రశంసకలదు. ఈరాజ్యమున సిల్హట్ ఆసాములో కొంతభాగము చేరి యుండెనని చెప్పబడినది మరియు రాజమాల యను పేరుగల Chornicles of Tripura in Journal of Asiatic Society of Bengal 19 of 1850 P. 536 యందున్నది. ఇందు దీని చరిత్రయుం గూడ కలదు. గౌడదేశాధీశుని జయించి దేశమేలుచుండిన రత్నాభరణుడను పేరుగల ప్రభువునకు క్రీ. శ. ౧౨౭౯ సంవత్సరమున మాణిక్య యను బిరుద మొసగెనట. నేటికిని ఆ సంస్థానాధిపతులు దానిని వహించుచున్నారు. మరియొకప్పుడీ దేశము కామరూప దేశమునకు సామంతరాజ్యమై యుండెనట. క్రీ. శ. ఆరవ శతాబ్దమున కోమలాపురము రాజధానియై యుండెను (ఇప్పటి ఆసాములోని కోమిల్లా) హ్యూయన్ త్సాంగు దీనిని దర్శించి తన యాత్రా చరిత్రయందు కియామోచిక్-యా యని వ్రాసెను. వాయుపురాణము ౨-౩౭-౩౬౫ యందు కోమలపుర ప్రశంసకలదు. ఉదయపురమునందలి త్రిపురేశ్వరీ దేవస్థానము ౫౨ పీఠములలో నొకటి. ఈ దేశరక్షకురాలగు ప్రధానశక్తి.

కిరాతాదిగణము— ఆయుర్వేద వైద్య శాస్త్రమున నేలవేము, తిప్పతీగ, తుంగముస్తెలు, శొంఠి వీటికి కిరాతాదిగణమని పేరు.

కిరీటకోన (కిరీతకోన) — దహాసాదము నుండి నాల్గుమైళ్ల దూరమున మూర్షిదాబాదు మండలమున బంగాళములో నున్న దేవక్షేత్రము సతీదేవియొక్క కిరీటము పడినతావు (శక్తిపీఠము) అని తంత్రచూడామణి యందు ప్రశంసకలదు.

కిలాలి గోత్రము — ఆయాస్య ఉపగణము చూడుడు కౌతస్య ఉపగణము చూడుడు.

కిసిమిసిపండు (తీగ) చెట్టు — లా Vitis vinifera. ఆంగ్ల Raisins దీనిసంస్కృతపుపేరు గోస్తనాయున్నది ఇది ద్రాక్ష జాతిలోనిది. గింజలులేని ద్రాక్షగా చెప్పనొప్పు కై/స్తవుల క్రిస్టమసుపండుగ సంబంధిగా దీనిని కిసిమిసిపండని వాడవాడగిరి ద్రాక్షపండు గుణములనే గల్గియుండును. త్రిదోషములను హరించును ఆరోగ్యకరమైనది. ఉష్ణమువచ్చి యున్నతరి శరీరమునకు బలముగల్గింప నీగు నగును. అధికమైనచో విరేచనము చేయును. కొందఱు నేత్రములకు, దాతములకు బలము దగ్గించునందురు దీనికి విరుగుడు పుల్లనిఫలములు, పంచదార, శికంజబీను అనెదరు. (ద్రాక్షచెట్టు చూడుడు).

కిలోసైకిల్ -- ఎలక్ట్రిసిటీయందిది యొకకొలత. సెకెండునకు వేయి సైకిల్సు అని చెప్పబడినది దీనిని క్లుప్తపర్చిన రూపము Kc. అని. (ఎలక్ట్రిసిటీ చూడుడు.)

కిల్కిలా (కైక్కిలా) పురము లేక నగరము — తొల్లింటి వాకాటక దేశపు రాజధాని. (వాకాటక చూడుడు).

కిల్జినృప వంశము — వీరు బానిస రాజరాజులకు విదప వారేలుచుండిన రాజ్యము

చేసిన ముసల్మాను ప్రభువులు. క్రీ. శ. ౧౨౯౦ మొదలు ౧౩౨౦ వఱకు వీరి పాలనము.

వీరిలో అల్లాఉద్దీన్ కిల్జి ముఖ్యుఁడు (మహమ్మదు ఘూరీ చూడుఁడు).

కిష్కింధ — తొలుత వాలికిని, పిదప నాతని తమ్ముఁడగు సుగ్రీవునకును రాజధాని. తుంగభద్రానదీతీరము. దీని నిప్పుడు ఆనెగొంది యనుచున్నారు. నైజాము రాజ్యమునందు చేరియున్నది. బళ్లారిజిల్లా హొసుపేట తాలూకా జీర్ణ విజయనగరమునకు ఉత్తరమున తుంగభద్రానది కవ్వలనున్న జమీందారీస్థలము

కిష్కింధ పర్వతము — నైజాము రాజ్యమున ఆనెగొంది పరిసరములందు తుంగభద్రానదీతీరమందున్నది. ఆనెగొందిని కిష్కింధపురమనెదరు. ఇట పంపాసరోవరమును, అంజనాద్రి (ఆంజనేయుని జన్మస్థలము) మొదలగునవి కలవు. ఆనెగొంది జమీందారీస్థలము. (విజయనగరరాజ్యము చూడుఁడు). (ప్రస్తుతము విజయనగరము హంపియని వ్యవహరింపఁబడుచున్నది).

క్రికెట్టు ఆట (Cricket)-ఇది బాగుగ

వ్యాపించినయాట. ఇందిరుకక్షుల వారికి టీమ్సు (Teams) అని పేరు. టీమునందు పదునొకండుగు రాటగాండ్రుండుట యాచారముగ నున్నది. ఒక పెద్దసమతలమగు మైదానమున నాట ప్రారంభపు గుర్తు తావునుండి ఇరువదిరెండు గజములకు ఆట అంతము గుర్తించి యుంచుదురు. దీనికి వికెట్ (Wicket) అని పేరు.

ఆటుతరి చేతంబట్టి కొట్టు ఫలకమునకు బేట్ (Bat) అనెదరు. అది నాల్గున్నర అంగుళముల వెడలుపును, ఆద్యంతములు ముప్పదియొన్మిదంగుళముల పొడవుంగల్గి ప్రత్యేకముగ చేయఁబడిన యాకారము గలది. ఆటబంతులు ఐదున్నర

తొన్నులబరువుగ నొక్కఁబడినబెండు (Compressed Cork) పై తోలు మూయుంబడియుండును.

ఆరు బంతికొట్టులకు Over అని పేరు. దీని ధర్మములం బాలించుచు నరసి తీర్మానమిచ్చుచుండు అధికారిని Umpire అనియెదరు. ఈ ఆట నడపు పద్ధతులు పెక్కు కలవు. వాటిం జక్కఁగ నెఱుంగవలసి యుండును.

క్రిటీద్వీపము — కేండియా ద్వీపము చూడుఁడు.

క్రిప్టోగ్రాఫీ (Cryptography) — కేవలాక్షరములతో తనయభిప్రాయమును వ్రాయుటను వ్రాతయనెదరు. అది ఆభాష నెఱిఁగినవారికి చదివి యర్థమగును. కొన్ని యంకెలంగాని ఇతర గురుతులంగాని, కొన్ని చిహ్నములంగాని, గుప్తలుగగాని లేఖలు వ్రాయు విధానమునకు Cryptography యనియు, Cryptology అనియు పేర్లు. అట్లు వ్రాయఁబడినదానికి Cryptograph అని పేరు. మరియొక రూపము Cryptogram అనియుంగలదు. వ్రాయనెఱింగినవానిని Cryptographist అనియు నందురు.

క్రిమినోలొజి (Criminology) — నేరముల (Crimes)ను గూర్చినకళ(శాస్త్రము).

క్రిమిభూపతి — అత్రి సంతతి. చంద్రవంశ క్షత్రియుఁడు. ఉశీనరుని కుమారుఁడు. సోదరులు శిబి, నృగుఁడు, నవుఁడు, సువ్రతుఁడు. క్రిమి క్రిమిలాపురమును నిర్మించెనందురు.

క్రిమి రోగము — గర్భమున క్రిములను (పురుగులను) జనింపఁజేసెడి జబ్బు. గజ్జి, చిడుము, తామర, తీట, కుష్ఠు మొదలగు చర్మవ్యాధులన్నియు క్రిమిసంబంధములే.

క్రియలు — మూడువిధములు. మణులు, మంత్రములు, ఔషధములు.

క్రియాశ్వ గోత్రము- గర్గఉపగణము చూడుడు.

క్రియాప్రాణము — ఇది సంగీతలయ యొక్క దశప్రాణములలో నొకటి. క్రియాప్రాణము (క్రియలు) మార్గక్రియలు, దేశ్యక్రియలు అని ద్వివిధములుగ నుండును. (సంగీతలయ దశ ప్రాణములు చూడుడు).

(౧) మార్గక్రియ రెండువిధములు- నిశ్శబ్దము సశబ్దము అని. ౧. నిశ్శబ్దమార్గము నాల్గువిధములు (చతుష్కళలు)- ౧. ఆవాపము- వ్రేలికల యెత్తబడిన పతాకహస్తము యొక్క నాల్గువ్రేళ్ళను ముడుచుట. ౨ నిష్క్రామము- అట్లుముడిచిన వ్రేళ్ళను విప్పుట. ౩. విక్షేపము ఆహస్తమును వెలుపలి (కుడి) పార్శ్వమునకు విడిలించుట. ౪. ప్రవేశము- ఆహస్తమును అప్రదక్షిణముగా క్రిందగా ముందుకు రానిచ్చుట ౨. సశబ్దమార్గము నాల్గువిధములు (చతుష్కళలు)- ౧ ధ్రువము- శబ్దపూర్వకమైన చిటికె వేయుట. ౨ శమ్యము- కుడిహస్తమున ఎడమచేత చప్పుట. ౩. తాళము- ఎడమచేతిపైగా కుడిచేతి చప్పుట. ౪ సన్నిపాతము- రెండుచేతులు సమముగ చప్పటలు వేయుట.

(౨) దేశ్యక్రియలు ఎనిమిదివిధములు- ౧ ధ్రువకము- శబ్దముతోకూడిన కుడిహస్తముయొక్క ఘాత ౨. సర్పిణి- పతాకహస్తముచేత ఎడమప్రక్కకు (వంకకు) చేయు చాచుట. ౩. కృష్య- ఆచేతిని ఎడమనుండి కుడిపార్శ్వమునకు రానిచ్చుట. ౪. పద్మిని- అరచేతిని క్రిందుగా (అధోముఖముగ) చేయుచాచుట. ౫. విసర్జిత- ఆచేతిని వెలుపలకు విసరుట. ౬. విక్షిప్త- ఆచేతినాల్గువ్రేళ్ళు ముడిచి తనదిక్కు కుదియుట. ౭. పతాకము- పతాకహస్తముగా బట్టినచేతిని మీదికెత్తుట. ౮. పతిత- ఆయెత్తిన హస్తమును క్రిందికి దించుట.

క్రియాభేదాత్ఫలభేద ఇతి న్యాయము — చేసినపనింబట్టియే ఫలము కలుగును. అనగా భేదము ఫలభేదముం గల్గించు నని భావము.

క్రియాశైవము - ఇది చతుర్దశ, శైవ, భేద మతములలో నొకటి (చూడుడు) ఇందు మలత్రయము, త్రిపదార్థములు శివసమవాది శైవమునందువలెనె యుండెడిని. ఈమతమున గురునిచే అధ్వశోధనపూర్వకముగ సముదీక్ష నంది శివజ్ఞానమెఱిఁగి కర్మలను సాధించుటకు పంచశుద్ధి కల్గించుకొనుచు, ఆవాహనాది విధులచే శివారాధన మొనర్చుచుండుట వలన నిత్యముక్తి యలవడుననియు, అది యాత్మముక్తికి మార్గమనియు నందురు.

క్రియాహివికల్ప్యతేన వస్తు ఇతి న్యాయము — ఒక వస్తువుంగూర్చి వేర్వే అభిప్రాయములు వేర్వేఱుగఁ గల్గినయెడల అది వారి భావసంపత్తి ననుసరించి కల్గినదేగాని వస్తువునం దేభేదము ఉండదని భావము

క్రయోమీటర్ (Kryometer, Krio-meter — మిగుల తక్కువ పరిమాణము గల యుష్ణమును కూడ తెలుపునట్టి (Thermometer) థర్మామీటర్

క్రివిదేశము (పాంచాల దేశము, అరాటదేశము) — ఇందు పెక్కు దేశములకు వేర్వేఱు కాలములందు వేర్వేఱు పేరులం బరగియుంట నొక దేశమని వ్రాయుట యసమంజసము. ఐనను పెద్ద దేశమై ప్రసిద్ధమై యుండుటచేత దీనిని వేఱుగ వ్రాయవలసి వచ్చి వ్రాయఁబడినది. ఈదేశమునకు తొల్లింటి పేరు క్రివిదేశమని యుండెనట. ఇందైదు నదులు ప్రధానములై ప్రవహించుచు, అన్నియు సింధు నదియందు చేరుచున్నందున పాంచాలమని పేరు·

గల్గెను. ఇక్కాలమున పంజా బనంబరగుచున్నది. దీనికిని ఐనుజలములనియె అర్థము. ఆనహాలెవ్వి యన ౧. వితస్థానది (ఇప్పటి జీలమునది), ౨. శతధృ నది (ఇప్పటి సెట్లజ్ నది), 3 రావినది, ౪ విపాశా నది (ఇప్పటి బీయాస్నది), ౫. అశక్ని లేక చంద్ర భాగానది (ఇది చంద్రానది, భాగానది కలసిన ప్రవాహము. దీనినిప్పుడు చీనాబు నది యచు చున్నారు.) యని మహాభారతము కర్ణపర్వము ౪౪ యందునను, అగ్నిపురాణము ౧౦౯ యందు నను చెప్పఁబడినది. అశక్ని (చీనాబ్) వితస్థ నదులు కలసిన భూప్రదేశమునకు త్రినాబని వాడుకనామము కలదు. శతధృ, విపాశలు కలిసిన ప్రదేశప్రాంతమునకు ఘారాయని వాడుకనామము కలదు. ఋగ్వేదమున విపాశానది అర్జికియా నది యని పేర్కొనఁబడినది.

ఈదేశమున అంజనగిరి పర్వతము గలదు. దీనినిప్పుడు సులైమాన్ పర్వతమనిఅనుచున్నారు. ఈ పర్వతపఙ్క్తి పశ్చిమపాంచాలము పశ్చిమపు టెల్లగ కొంతవఱకు వ్యాపించియున్నవి. పాంచాలము ఉత్తరపాంచాలమనియు, దక్షిణపాంచాలమనియు, ముఖ్యభాగములు రెండుగ తోచెడిని. ఆదికాలమున ఉత్తరపాంచాలమున అహిచ్ఛత్రపురమును, దక్షిణపాంచాలమునకు కాంపిలానగరమును రాజధానులుగ నుండినవి. ఆదికాలముననే మరియొకప్పుడు పాంచాల దక్షిణభూమి గంగానది దక్షిణతీరమునుండి చర్మణ్వతీ నదివఱకు వ్యాపించి యుండెడిదని మహాభారతము ఆది పర్వము ౧౪౦ యందు చెప్పఁబడియున్నది. బుద్ధ భగవానుని కాలమున కనూజపట్టణము దక్షిణ పాంచాలరాజధాని యని చెప్పఁబడినది.

ఆదికాలమున పాంచాలము హిమాలయము మొదలు చంబల్నది వఱకు ఇంద్రప్రస్థము (ఇప్పటి ఢిల్లీ) యొక్క ఉత్తరపశ్చిమములకు వ్యాపించి యుండెననియు, పిదప నింకను వ్యాపించి గంగానది మధ్యహద్దుగా ఉత్తరదక్షిణ పాంచాలములనంబరగునటుల రెండుదేశము లాయెననియు చెప్పఁబడెను. హద్దులు సరిగా తెలియవు గాని కొంచెము హెచ్చుతగ్గులతో గ్రీకుదేశపు నృపతులు, శకనృపతులు, ఇండూసిథియనునృపతులు, ఇండోపార్థియన్ నృపతులు (వీరు పహ్లవులు), కుషాన్ నృపతులు, గుప్తవంశ నృపతులు, హూణులు కూడ నీదేశముం బాలించిరి. తొలుత నీదేశమును డెరయస్ హిస్టాస్పస్ అను గ్రీకురాజు జయించెను.

౧. మెనేండరు, ౨. అపోలోడోటస్, 3 జోయిలస్, ౪. డియోనీసియస్, ౫. స్ట్రేటస్, ౬. హిపోస్ట్రేటస్, ౭. డియోమిడీస్, ౮. నిసియస్, ౯. టెలిఫోస్, ౧౦. హెర్మాయిఅస్.

వీరు పదిమందియు నొకరితర్వాత నొకరుగ పాలించినవారు కారు. మరియు నొకేకాలమున పాలించినవారును కారు. వేర్వేఱు భాగముల నొకే కాలమునను, వేర్వేఱు కాలములను కూడ పాలించినవారు. మొత్తమున వీరి పాలనము క్రీ. పూ. రెండవశతాబ్ద మాదిగ క్రీ. వెనుక ౭౮ సంవత్సరములవఱకుం బాలించిరి. అనగా ౨౭౮ సంవత్సరముల కాలమని యెఱుంగునది. శక నరపతులు వీరిం జయించి వీరిపాలన మంతమొందించిరి. శక నరపతులకు ఇండోసిథియను నరపతులనియు వాడుకనామము గలదు. వీరు ఆర్గురు ౧. వొనొనోయిస్ (శకారంభకారకుఁడు), ౨. స్పాలిరిసీస్ (వొనొనోయిస్ కనిష్ఠసోదరుఁడు), 3. ఒకటవ అజాస్, ౪. అజిలీసస్, ౫. రెండవ అజాస్, ౬. మాయీస్ (ఈతనికి మొగ యనియుం బేరుకలదు).

శకారంభకారకుఁడు కనిష్కుఁడని ఓల్డెన్బర్గ పరిశోధకుఁడు అనెంగాని దానిని ఖండించి డా. భండార్కరు పండితుఁడు వొనొనోయిస్ లేక వొనోనిస్ కారకుఁడని నిరూపించెను. ఇండో

సిథియన్ లేక శకనరపతులు క్రీ. పూ. ౭౮ మొదలు ౧౧౬ వఱకు అనగా ౭౮ సంవత్సరములు పాలించి ఇండోపార్థియను నృపుడగు గొండోఫారిస్‌వలన నోడింపఁబడి పదభ్రష్టులైరి. వీరు రాజప్రతినిధులగు పరిపాలకోద్యోగుల ద్వారా పాలించిరిగాని స్వాతంత్రపరిపాలన నెరపినవారు కారు. వీరి రాజధాని నివాసము శాకద్వీపము నందలి సిస్థానునందే యుండెనట. ఇండోపార్థి యను నరపతులు పహ్లవులని చెప్పఁబడినది. వీ రార్గురు. ౧. గొండోఫారిస్, ౨. అబ్దాగసీస్ (గొండోఫారిసు సోదరపుత్రుఁడు), ౩. ఆర్థాగ్నీస్ ౪. ఆర్సాకీస్, ౫. పకోరస్, ౬. సబరిస్.

వీరు క్రీ. పూ. ౧౧౬ మొదలు ౧౫౭ వఱకు, అనగా నలుబదిరెండు వత్సరములు పాలించిరని లెక్కించిరి. వీరును స్వాతంత్రపరిపాలన నెరపిన వారు కారని తెలియుచున్నది. వీరి రాజధాని శాల్లుపురము. వీరిని (పహ్లవులను) కుజుల్క ద్ఫిసిస్ అనుపేరుగల కుషాను నృపతి యోడించి పదభ్రష్టులఁ జేసెను. (కిర్మానుకు తూర్పుగా నున్న దేశమునకు కుషాన్ దేశ మని పేరు దీనిని ఈ సందర్భమున మనసునం దుంచుకొనవలెను).

కుషాను నృపతుల పాలనము క్రీ. పూ. ౧౫౮ మొదలు క్రీ. శ. ౩౭౬ వఱకు నడచెను అనగా నూటడెబ్బది[illegible] వత్సరములుగ నెఱుగునది. పిదప కుషానులను, గుప్తవంశ నృపతులను, వారిని హూణులును ఓడించి పదభ్రష్టులం జేసి రాజ్యమాక్రమించిరని చెప్పఁబడినది.

ఉత్తర పాంచాలమునకు రోహిల్ఖండమని వాడుకనామ ముండెను. తొల్లిటికాలమున అహిచ్ఛత్రపురము రాజధాని. దానికి ఛత్రవతియని మహాభారతము ఆదిపర్వమునను, అహిక్షేత్రమని వనపర్వమునను వాడఁబడియున్నది. అది ఛత్రము, ఛత్రవతి యని కొన్ని శాసనములందు చెప్పఁబడినది. అది ఇప్పటి రోహిల్ఖండములోని బరేలీపురమునకు పశ్చిమముగా నిరువది మైళ్ల దూరమున ప్రస్తుతము రామ్నగర్ అనంబడు పురముకడ పోల్చిరి. తొల్లింటి పురముండిన తావుగ అలంపూరుకోట నప్రహాగ్గాజి యనంబడు భాగములును జూపుచున్నారు. జైనులగ్రంథములందు జాగలదేశమని పేర్కొనంబడి యున్నది.

దక్షిణ పాంచాలదేశమునకు కాంపిల్యనగరము లేక కంపిలానగరము రాజధానిగ నున్న చెప్పఁబడినది. ఇది పురాతనపుగంగ లేక వృద్ధగంగా తీరము. అట నొక దిబ్బను ద్రుపదమహారాజు యొక్క నివాసభవన ముండిన తావుగను, అట్టివిగనేయున్న యితరపాడుదిబ్బలను ఇతరభవ ములనియుఁ జూపుచున్నారు సంయుక్తరాష్ట్రముల లోని ఫరూఖాబాద జిల్లా పట్గాట్ పురమున కీశాన్యముగ ౨౮ మైళ్లదూరమున వృద్ధగంగాతీరమున నేఁటికిని కాంపిల్ అని పిలువఁబడుచున్న ఇత్తావు తొల్లింట కాంపిలానగరముండిన ప్రదేశమట. పాండవుల మామగారగు ద్రుపదమహారాజు రాజధానియనియు, ఆయన దక్షిణపాంచాల దేశాధీశుఁడనియు, ఇది ద్రౌపదీ స్వయంవరస్థానమనియు, ఆమెపేరు కృష్ణాదేవియనియు మహాభారతము ఆదిపర్వము ౧౩౮ యాయమునను, రామాయణము ఆదికాండము ౨౩ యంగునను ప్రశంసింపఁబడినది.

క్రిస్టలోగ్రాఫీ (Crystallography)- Crystals (స్వచ్ఛ పదార్థములు) అనగా స్ఫటికములు మొదలగునవి ఎటుల నేర్పడునో వాటి యందలి పదార్థము లెవ్వియో విమర్శించు కళ. దీనిని Crystallography అనియు నందురు. ఇంకను పిటిపలకలు, వాటి (Angles) మూలలు కొలతలు దెలుపు శాస్త్రభాగమునకు Crystallometry అని యందురు (Crystallogeny చూడుఁడు).

క్రిస్టలోజెనీ (Crystallogeny) — క్రొంచి పద జన్యము. Chystallography చూడుడు.

క్రిస్టలోమెట్రీ (Crystallometry)- Crystallogeny చూడుడు.

క్రిస్టమసు ద్వీపము - జావాద్వీపము నుండి నైఋతి దిశగా ౧౮౦ మైళ్ల దూరమున హిందూ మహాసముద్రమునం గల ద్వీపము.

సింగపూరు డిపెండెన్సీగా బ్రిటిషు సామ్రాజ్యము లోనిది. ౬౨ చతురపు మైళ్ల వైశాల్యము.

క్రిస్టలైజుడు ఫ్రూట్ పరిశ్రమ (Crystallised fruit) ఈపరిశ్రమపండ్లులభించు సకాలమున సిరప్ (Syrup) అనగా పాకమును ముందుగ నాయత్త పఱచుకొనవల యుండును. తొలుత తెల్లని ఇసుకపంచదారను వేడినీటియందు కరంగజేసి తిరిగి కాచవలయును. ఇదిగట్టిముగారు పాకము వచ్చునటుకం గామగారు ఇంగు మూడు పౌనుల శర్కరకు అరపౌను Formic acid కలిపికాచిన అచ్చుకట్టకనిలచును. ఇది పానకము. ఇదిచాల చిక్కగనుండును మంచిపండ్లనెంచి ఇంచుక నీటియందుగ డికించుట శ్రేయము ఆపండ్లను పైంజెప్పిన పానకమునందుకూడ నుడికించి యాదే రెండుదినములు నిలువయుంచవలెను. పిదప పానకము పలుచంబడియుండ దానిదీసిపైచి తిరుగ చిక్కబడు వఱకు మఱల కాచవలయును. ఇందే తిరుగ నాపండ్లనువైచి యువివేడెక్కు నటులం జేసి అటుల నాల్గుదినము లుంచవలయును తిరుగ నిట్లె రెంనర్చుచూడవలయును. బహుశః నాల్గు లేక యైదుసారులిట్లొనర్చు వఱ కాపానకము పలుచంగాక చిక్కగ నిలచియుండగల్గును. తొడనె యాపండ్లందీసి యెండనెండింప వలయును. పిదప పండ్లపైం బంచదార యంటుటజల్లి సీసాలయందు నిల్వయుంచి గాలితగులకుండ మూతమూసి భద్రపఱచిన నిల్వయుండును. లేక పెట్టెలందైనను కాగితముంజుట్టి భద్రపఱుపందగును.

క్రిస్టియన్ బ్రదర్సు (Christian Brothers) — ఐర్లండుదేశమున క్రీ. శ. ౧౮౦౨ సంవత్సరమున నేర్పడిన సంఘము. మొదట క్రైస్తవసంఘముగ నాదేశమున నేర్పడి నది రోమకపురినుండి ఈసంఘము Chartar నాదినదట వీరిపాఠశాలలు బ్రిటిషుసీమలందు చాల చోట్ల కలవందురు.

క్రిస్పియన్, క్రిస్పిన్, క్రిస్పస్ (Crispian, Crispin, Crispus) — లాటిన్ పేరు. ఇది జోళ్ళకుట్టు పనివారి రక్షకుం డగు ఋషి (Patron Saint) పేరు. ౨౫ అక్టోబరు ఈయన దినము. ఉంగరముల జుత్తు (కుటిలాలకుండు) గలవాండని యర్థము. పురుషనామము.(క్రైస్తవనామములుచూడుడు).

క్రిస్టియన్ సైన్సు బోధ-ఇది అమెరికా సంయుక్తరాష్ట్రములందు మేరీ బి ఎడ్డీ యను నామెవలన ప్రారంభింపబడినదట క్రైస్తవ మతబోధ రోగుల కొనర్చుచూడిన నది మనస్సుపై పనిచేసి రోగములం గుదుర్చునని వీరి నమ్మకము ఇంతకన్న దీనింగూర్చి సరిగాం దెలియరాకున్నది.

క్రిస్టొఫర్, క్రిస్టోఫ్-(Christopher Christoph) గ్రీకునామము క్రీస్తునుమోయు అనియర్థము. దీనినుండిగ్గిన ముద్దుపేర్లు Chrys, Chris, Kester, Kit, Kitty అనుమాటలు. పురుష నామము. (క్రైస్తవ నామములు చూడుడు).

క్లినికల్ ధర్మోమీటర్ (Clinical-Thermometer)- ఒకరోగియొక్క శరీరోష్ణము (Temperature) కనుగొను కటకరము.



దీనిం దఱుచుగ నాంగ్లవైద్యు లుపయోగించుచుందురు.

శీతోష్ణములం గొలుచు యంత్రము జూడుఁడు.

క్లినోమేటర్ (Clinometer) - మెరక నుండి పల్లమునకు దిగు ఏటవాలు ప్రదేశము (Slope) నందలి పరిస్థితులం గొలుచు పరికరము.

క్లిమెటోలొజీ (Climatology) — వేర్వేఱు దేశములందు లేక వేర్వేఱు భూప్రదేశములందు, వేర్వేఱు విధములైన శీతోష్ణ పరిస్థితులు గల్గియుండును అవి వేర్వేఱు కారణములచేఁ గల్గియుండెడివి. శీతోష్ణ స్థితులకు Climate అని పేరు.

ఈ శీతోష్ణస్థితులు కొంత కొంత కాలమునకు ఆకారణ పరిస్థితులు మారెనేని తాము మారెడిని. అట్లె సమశీతోష్ణ ప్రదేశములు, ఉష్ణప్రదేశములు లేక శీతల ప్రదేశములగుచు. కొన్నిటికి అడవులు నశించుటవలన వర్షము మూని పల్లపుభూములు మెట్టప్రదేశము లగును. ఈ మార్పులు, పరిస్థితులు మొదలగు Climatic కళకు Climatology అని పేరు

క్లియరెన్సు (Clearance) (వాణిజ్య సంబంధ పరిభాషా పదము) - ఓడను వస్తువైన వెనుక రేవునుండి పోవచ్చునని గాని, దిగిన సరకులపై చెల్లింపఁ బడదగిన Customs duty చెల్లింపఁబడినపిదప తీసుకుపోవచ్చునని గాని, Customs ఉద్యోగియొసంగు అనుమతిపత్రమునకు Clearance అని పేరు. ఇది రెండు విధములు- ఓడ రేవుకు చేరగనె దిగుమతిసరకులం దింపివేసినట్లు ఇచ్చునది Inward clearance అనియును, ఎగుమతి సరకుల నెక్కించుకొనిన పిదప బయలుదేరవచ్చునట్లు ఇచ్చునది Outward clearance అనియును పేరులు. ఇతరుల హుండి సొమ్ము చెల్లించివేయుటకు Clearing a bill of exchange అని యందురు. Clearing వ్యాపారముజేయు బాంకికి Clearing Bank అని పేరు. ఇట్టి క్లియరింగు బాంకివ్యాపారము లొనర్చు ప్రత్యేకస్థానముండెనేని దానికి Clearing house అని యనుటయుం గలదు. ఇట్లు రైల్వేద్వారా పంపఁబడు సరకుల Clearing వ్యాపారములను చక్కబఱచునట్టి Railway clearing house అనియును, Stock exchange clearing వ్యాపారములను చక్కబఱచునట్టి Stock exchange clearing house ను కూడ నుండెడిని

క్లియోపాత్రా — (ఈజిప్టుదేశపు రాణి) చరిత్రలలోఁ బ్రాముఖ్యత నాది ప్రపంచదృష్టినే తనువైపు మరల్చుకొనగలిగిన కొలదిమంది స్త్రీలలో ఐగుప్తు (ఈజిప్టు) దేశపు రాణి యగు క్లియోపాత్రా యగ్రగణ్య. ఈమె టోలెమీ (Ptolemy) వంశసంజనిత. టోలెమీ వంశస్థులకు సహజముగఁ గల కఠినత్వ మీమెయందును లేక పోలేదు.

క్లియోపాత్రా సింహాసన మెక్కిన కొలఁది కాలములోనే తన తమ్మునితోఁ గలహించుటతో రాజ్యమున తిరుగుబాటు ప్రారంభమయ్యెను. క్లియోపాత్రా యానాఁటికాలమున విఖ్యాతుఁడగు జూలియస్ సీజరుతో పరిచయము జేసుకొనుటకు పై సందర్భ మనుకూలించెను. స్వదేశమున తిరుగుబాట్లు తీవ్రముగ నుండుటచే క్లియోపాత్రా తన సైన్యములతో ప్రవాసమున నుండెను. ఆసమయముననే అలెగ్జాండ్రియాపురమం దున్న జూలియస్ సీజరును, సేవకుఁడగు ఏపొల్లొడొరస్ సహాయమున క్లియోపాత్రా చూడగల్గెను. వీరిద్దరి ఈ ప్రథమసమావేశము చాల ప్రాముఖ్యమైనది. క్లియోపాత్రా సుందరస్వరూపమును గాంచిన జూలియస్ సీజరు ఆమెను మోహించెను. ఆమె సాహాయ్యమున ఈజిప్టుదేశముపై నాధిపత్యమును

గూడ సంపాదింప సీజరు తలంచుచుండెను. రోము నగరమున నున్న భార్యనైనను తలంపక, రాజ్య కార్యములఁగూడ విస్మరించి సీజరు ఈజిప్టునందే క్లియోపాత్రాకడ సుఖముగఁ గాలము గడపుచుండెను. ఈదినములలో క్లియోపాత్రా కొక పుత్రుఁడు జనించెను. అతనికి కేసరియన్ (Caesarion) అని పేరిడిరి. తనపుత్రుని విఖ్యాతునిగఁ జేయవలయునను తలంపే నాటినుండి యామె నావరించెను. ఈతరువాత కొలదికాలమునకు సీజరు స్వదేశమునకు మఱలి పోయెను. ఇంతటినుండి వారిరువురకు నొకరిపై నొకరికిఁ గల ప్రేమ క్రమక్రమముగ తగ్గఁజొచ్చెను. కేసరియన్ను సీజరు పాలించు సామ్రాజ్యమునకు వారసునిగా ప్రపంచము గుర్తించునట్లుఁ జేయుటయే క్లియోపాత్రాకు జీవితాశయ మయ్యెను.

క్లియోపాత్రా తన పుత్రునితో సీజరు అనుమతిపై రోమునకుఁ బయనమయ్యెను. రోము పురమున కామె రాక ప్రజలకెంతమాత్ర మిష్టము లేకుండెను. రోముపురవాసులు సీజరుక్లియోపాత్రాలకైన పరిణయము న్యాయబద్ధమని సమ్మతింపరైరి. అందువలన క్లియోపాత్రా పుత్రుని యుచ్ఛస్థితి కెదురుచూచుచు నైలునదీతీరమున నొంటరిగఁ గాలము గడపుచుండెను. జూలియస్ సీజరున కంతకంతకు శత్రువు లెక్కువైరి. తుదకాతఁడు శత్రువర్గముచే సెనెటుభవనమున చంపఁబడియెను. ఇంతటితో క్లియోపాత్రా ఆశ లడుగంటినవి. భగ్నమనోరథయై యామె తనయునితోఁ గలసి తిరుగ ఈజిప్టునకుఁ బయనమై పోయెను.

మార్కు ఏంటొనీ అనునాతఁడు జూలియస్ సీజరునకు ప్రాణమిత్రుఁడు. సీజరు అనంతర మాతఁడు సీజరువైరివర్గము నోడించి రోము సామ్రాజ్యమున కధిపతి యయ్యెను. ఇతనితో చెలిమిజేసి తనకోర్కెను దీర్చుకొన క్లియోపాత్రా నిశ్చయించెను. కేసరియనునకు సింహాసన మిప్పించుటే యామె గాఢవాంఛ. ఈరాజకీయాధిక్యతకొఱకే తన ప్రేమ నామె వెచ్చించెను. మార్కు ఏంటొనీ టార్సిషునందు బసచేసె నని తెలిసి క్లియోపాత్రా మధ్యధరాసముద్రమును దాటి సపరివారముగ మహావైభవముగ నేగి యాతనిం గలిసికొని, రత్నఖచితములగు బంగరుపళ్ళెము లాతనికిఁ గానుకగా నొసఁగి రాజసమ్మానమును నడిపెను. ఈమహాభోగములలో సమ్మోహితుఁడైన మార్కు ఏంటొనీ క్లియోపాత్రాతోఁగూడి ఈజిప్టున కేగి యామెనుగూడి, యామెను పరిణయమై నిఖిలభోగము లనుభవించుచు విలాసముగఁ గాలము గడపుచుండెను. ఇంతటిలో ఏంటొనీ ఈజిప్టు వీడిపోవలసివచ్చిన యత్యవసరము లగు కార్యము లుండుటచే నాతఁడు రోమునకుఁ బయనమై పోయెను. ఏంటొనీకి క్లియోపాత్రాకుఁ గల సంబంధము తెలిసినతర్వాత ఏంటొని భార్య చనిపోయెను. తర్వాత ఏంటొనీ తిరిగి పరిణయమై యామెయం దొక పుత్రికను గనియెను. ఈవిషయము లన్నియు క్లియోపాత్రాకు దుఃఖభాజనము లగుచుండెను. తుదకన్నివిధముల నామె మోసగింపఁబడెను.

సిరియాదేశమును జయింపనెంచిన ఏంటొనీకి క్లియోపాత్రా స్నేహ మావశ్యకమగుటచే నామె నాతఁడు రోమునగరమునకు పిలువనంపెను. మఱల నామెను వివాహమాడ ఏంటొనీ వాగ్దానమొసఁగెను కొంతకాలము వారిద్వురును కలసి యున్నతరువాత క్లియోపాత్రా కొక పుత్రుఁడు కల్గెను

సిరియాపై ఏంటొనీ దండయాత్ర విఫలమయ్యెను. అతని కలుకుబడి యంత కంతకుఁ దగ్గఁజొచ్చెను. తనవాంఛను వీడక క్లియోపాత్రా అతని నంటియే యుండెను. ఆక్టియమ్ (Actium) అను తావున జరిగినయుద్ధములో

క్లియోపాత్రాసంటొనీల సైన్యాధులు పూర్తిగ నోడింపఁబడెను. వారిద్దరును ప్రాణముల దక్కించుకొని పారిపోవలసినవారైరి. పలాయితుఁడైన ఏంటొని ఆత్మహత్య చేసికొనెను. క్లియోపాత్రాను పట్టుకొనవచ్చిన శత్రువుల చేతఁబడి యవమానము నొందకయే యామె చనిపోయెను. అంతటితో గొప్పజీవితము ననుభవించిన ఈజిప్టుదేశపు రాణి యగు క్లియోపాత్రా చరిత్ర ముగిసెను. (క్లియోపాత్రా నీడిల్ చూడుఁడు.)

క్లియోపాత్రానీడిల్స్ (Cleopatra Needles) — క్లియోపాత్రా ఈజిప్టుదేశపు రాణిపై చరిత్రయందు ప్రసిద్ధిఁగాంచినది. ఇమె పేరింటివి క్లియోపాత్రా నిడిల్స్ అనఁబడు రాతి కంబములు రెండుకలవు. అందొకటి లండను నగరపు విక్టోరియా ఎంబేంక్ మెంటు నందునను, రెండవది అమెరికా న్యూయార్కు నగరపు సెంట్రల్పార్కు నందునను ఉంచఁబడినవి. ఈ స్తంభములు ఈమె స్థాపించినవిగాని, ఈమెగౌరవార్థము స్థాపింపఁబడినవిగాని కావని తెలియుచున్నది. (క్లియోపాత్రా చూడుఁడు).

క్వింటిలియను — న్యూమరికల్సు చూడుఁడు

కీకటదేశము — దీనిగూర్చి యేమియు తెలియరాకున్నది. కర్మనాశ యను పేరంబరగు నది ఈదేశమందలిది అని మాత్రము తెలియఁబడుచున్నది ఇప్పటి బీహారములోని షహాబాదు జిల్లాప్రాంతముగా నుండనోపు. దీనిగూర్చి స్పష్టముగాకున్నను బప్పనపండితుని భాగవతము నందు శ్లో॥ చరణాద్రింసమారభ్య-గృధ్రకూటాంతికం శివే। తావత్కీకట దేశస్స్యాత్-తదంతర్మగధో భవేత్। అని చెప్పఁబడినది. దీనిగూర్చి యింకను శక్తిసంగమమను తంత్రగ్రంథమున ప్రశంస కలదు. (కర్మనాశానది చూడుఁడు).

కీడెంచి మేలెంచుమన్నారు — ఆంధ్రలోకోక్తి.

కీప్ హౌస్ (Keep House) — (వాణిజ్యసంబంధ పరిభాషాపదము). ఒక యప్పుల పాలైన తన యింటికిం దిరుగుచుండు అప్పులవాండ్ల కగుపడకుండ ఇంట లేఁడనిపించుకొనుచుండువాని కీపేరు వాడుచున్నారు.

క్రీచీశాఖ క్షత్రియులు — చౌహాను శాఖ క్షత్రియులు చూడుఁడు.

క్రియా చిలుక — ఇది న్యూజీలాండు దేశములలోని చిలుక. ౧౭ అంగుళముల పొడవుండును. దానికూఁతంబట్టి పేరందినది.

కీరగ్రామ (ము) — పాంచాలదేశములోని సుప్రసిద్ధవైద్యనాథక్షేత్రము. కాంగ్రాకోట నుండి తూర్పుగా ౩౦ మైళ్ల దూరమగున్న తావు. ఇది ఆశాపురీదేవీక్షేత్రమునుండి ఈశాన్య దిశగా ౧౩ మైళ్ల దూరమునందున్నది. ఈవైద్యనాథప్రశంస శివపురాణప్రసిద్ధము.

క్రీరత్ కంబు—కీర్తిస్తంభము చూడుఁడు.

కీరిగోత్రము—నిధృవగణము చూడుఁడు.

కీర్తిరథుఁడు — ఇక్ష్వాకువంశ సూర్యవంశక్షత్రియుఁడు. తండ్రి ప్రతీంధకుఁడు పితామహుఁడు మనువు లేక మనుత్తు కుమారుఁడు దేవమీఢుఁడు.

కీర్తిరాతుఁడు—ఇక్ష్వాకువంశ సూర్యవంశక్షత్రియుఁడు. మిథిలాదేశాధిపతి. తండ్రి మహీంధ్రకుఁడు లేక మహాంధ్రకుఁడు. కుమారుఁడు మహారోముఁడు.

కీర్తిస్తంభములు — కీర్తిని స్తాపింపఁజేసి నిల్పునవిగాన కీర్తిస్తంభము లనఁబడుచున్నవి. హిందీభాషయందు వీటిని కీరత లబ్ లనుచున్నారు. "ఒనర్చిన ఘనకార్యములు, దానములు, శాసనములు" మొదలగువి వీటిపై లిఖించెదరు. కీర్తిస్తంభములు Towers గను, కేవల స్తంభరూపముననుగూడ గాన్పించుచున్నవి. ఢిల్లీ నగరమునందునను, అలహాబాదు నగరమునను ఇట్టి లోహపు స్తంభములును పలు తాపుల శాసనములను వహించిన ఇతర స్తంభములు కట్టడములును పెక్కులు గాన్పించుచున్నవి. ఈ కీర్తిస్తంభములందగ్రగణ్యమైనది చిత్తూరునందలి కుంభరాణా మహారాణా శాలివాహనశకము ౧౪౪౮ లో నిర్మించిన (Tower) కీర్తిస్తంభము ఆయన మాల్వాగుజరాతులను జయించిన సూచకముగ దీనిం గట్టించెను. భరతదేశమున ఢిల్లీలోని కుతుబ్ మినారునకుం బిదప గాదగిన ఎత్తైనదేగాని పనితనమునం దెక్కువమైనది. దీని ఎత్తు ౧౨౨ అడుగులు. పీఠముకడ 3౦ అడుగుల మందముంగల్గి తలవద్ద ఫలకమునకు పదునేను న్నర అడుగులుండును. నలువదిరెండడుగుల చాళపుదిన్నెపై నెత్తగు ప్రదేశమున తొమ్మిదంతస్థులుగ నిర్మింపంబడినది. దీని తొమ్మిదవ అంతస్థున రాచక్రీడనడుమను చుట్టు రాణావంశావళియుఁ జిత్రింపఁబడినది. Goath జాతివారు వీటిని కొంతదనుక విధ్వంసమొనర్చి పాడుచేసిరి. ను ఒక ఫలకమున ౧౭౨-౧౭౩ శ్లోకములని పోల్పందగిన రెండు శ్లోకములు కొంతభాగమును చెక్కక అక్షరములు తెలియుచున్నవి అందు "కుంభరాణా అరిమృగతతికి వ్యాఘ్రమువంటివాఁడనియు, శతృసుస్పార్థ్య దవానల దవానలుఁడనియు కలఁడు. పిదప కడను భూమిపై సూర్యకిరణప్రసారముండుదనుక, హిమవన్నగము క్రుంగక నిలచియుండుదనుక, సాగరము ఇంకక భూమిం జుట్టి యున్నంతదనుక కుంభరాణా మహీపతి నామము లోకమున చిరస్మరణీయమై యుండుగాక!" అనియున్నది.

కీలప్రతికీల న్యాయము — రెండు చక్రములను కల్పి పట్టిఉంచే ఇరుసున కిరుదెసల చక్రములు జారిపోకుండునటుల కీలలం బిగించియుంచుదురు. అట్టి కట్టుదిట్టమని భావము.

కీలు కెనాల్ (లేక కీలుకాలువ) — ఐరోపాయందున్న బాల్టిక్కు సముద్రతీరమందు జర్మనుదేశమునందున్న కీలునగరపు హార్బరువద్ద నుండి హాంబర్గు నగరముదనుక త్రవ్వంబడిన సముద్రపు నీటికాల్వ డ్రెడ్నాట యుద్ధనావలు సైతము నడచుటకును, లంగరువేసికొని నిల్వయుండుటకును తగినంతవిశాలముగ వెడల్పుపైనగి. క్రీ. శ. ౧౮౯౫ సంవత్సరము జూన్ ౨౦ తేదిని తెరువంబడినది. అఱువదిమైళ్ల పొడవును, నీటిపైభాగమున 33౮ అడుగుల వెడలుపుం గలదని తెలియుచున్నది. రెండుకొనలయందును లాకులు కట్టఁబడినవి. కాల్వపొడవునను విద్యుచ్ఛక్తి దీపములు వెలిగింపఁబడుచు, రాత్రింబవళ్లు ఓడలు నిర్భయముగా నడవ వీలిచ్చుచున్నది. ఇందు యుద్ధనావలు నిర్భయముగ నిల్వయుండనగునట.

కీలు పనులు — యంత్రసాధనముల మూలమున నెన్నోరకములు సాధ్యములగుచున్న

టులనే కీలుపనుల మూలమునగూడ నన్నిని తో స సాధ్యములగుచున్నవి. కర్తదాంగాగారుడ నదివఱకే వేగ్గలించి యుంచిన కీలువలన కొన్ని విధ్వంసకార్యములను, మరికొన్ని నిర్మాణ కార్యములను అద్భుతముగా నెరవేర్చుచుండును. “కీలు” అనునది “మీట” యను గ్రాంథికశబ్దార్థమును, ‘కిటుకు’ అను గ్రామ్యశబ్దార్థమును స్ఫురింపఁజేయును. మరియు కీలు శబ్దము “మర్మము” అను భావమును స్ఫురింపఁజేయు నడకయు కలదు.

ఈ కీలుపనుల మర్మము తెలిసినవాఁడగుటనే నవనందుల కాలమున నమాత్య రాక్షసుఁడు చంద్రగుప్తుని మారణోపాయములు పన్నుచు, కీలురథము సేయించి చంద్రగుప్తునకు పిలుచబంపుట యొకతూరియు, నింకొకతూరి చంద్రగుప్తుని పట్టాభిషేక సమయమున, నాతఁడు రాత్రిగి కోట ప్రవేశించు తరి సింహద్వారము దాటు కొన్న కాలమున నా పట్టపుటేనుఁగును, మావటీఁడును, నా మదకరీంద్రముపై నధివసించియున్న చంద్రగుప్తుఁడు నొక్క ముహూర్తమున మడియుటకు సాగించిన కీలు పనులు మన కుదాహరణములు

మనుష్యులు సేయు పనులలో నొక్కటిని గీలుబొమ్మలచేతఁ జేయించుట మన దేశమున నాటోకాలమునుండి వాడుకలో నున్నదన్న పలుకు సత్యమని చెప్పుటకీ క్రింది యుదాహరణము చాలునని దలంతుము.

మ॥ ఒక మాణిక్యపు బొమ్మ యొట్టివగ కీలో, జాళివాటలవ । క్లిప్త బాగాల్కపురంపు టాకు మడపు ల్వేఁడెచ్చి రాజన్న చా । యకు నందిచ్చు నతండు లేసగపుతో నశ్వేత సవ్యేత క । న్యక గొంగేల నొసంగ గైకొనియె సద్యూటంబు వాటిల్లగన్.

అని ౧౭ిం శతాబ్దము వాఁడగు చేమకూర వెంకటరాజు తన రచియించిన విజయవిలాసమున వ్రాసియున్నాఁడు.

కిలోమీటరు కొలత — ఇది మెట్రిక్ సిస్టమునందలి కొలతపరిమాణము. ఇది వెయ్యి మీటరులు అనగా ఇంగ్లీషుమైలునందు 0.6214. ఇది ఇంచుమించు అయిదు ఫర్లాంగులు లేక ౧౧౦౦ గజములు గానగును. ఒక చౌకపు కిలోమీటరు ౨౪౭ యకరముల ప్రదేశమని లెక్కింపబడినది. ఒక చౌకపు మైలునందు 3౨౦ మంది జనులు వసించుచుందురని లెక్కించుచో ఒక చౌకపు కిలోమీటరు ప్రదేశమున ౧౨౪ జనులుందురని తేలుచున్నది.

కీళ్ల జ్వరము (Dengue fever) — ఈ రోగము స్టెగోమియాజాతి దోమలవలన కల్గుచున్నది. (స్టెగోమియా దోమలు చూడుఁడు, దోమలు, అంటువ్యాధులు, సూక్ష్మజీవులు చూడుఁడు)

ఈ దోమల కాటువలన కీళ్లయందు నొప్పితో జ్వరము ప్రారంభమై ఈ వ్యాధి పొడసూపును. వేసవి కాలమునను, ఉష్ణ ప్రదేశములను ప్రబలుచుండును దీనికి కారణమగు సూక్ష్మజీవిం గూర్చి సరిగా నిరూపింపఁబడలేదు. దోమ రోగినికుట్టి రక్తపానము సల్పి తానాసూక్ష్మజీవులను లోన నుంచుకొనిన పిదప పదిదినములలో నితరులను గుట్టి రోగవ్యాపన మొనర్చును. దోమ కరచిన నైదు దినములలో రోగలక్షణము క్రొత్తవాని నావహించెడిని. కాని కొన్ని గ్రంథములందు పదునాల్గు దినములకని చెప్పఁబడినది. రోగులకు తమశరీరము పం దసహాయత మిక్కుటమై యుండును. మలేరియా సాధనములే దీనికిని సాధనములని ఆంగ్ల వైద్యులనెదరు (మలేరియా జ్వరము చూడుఁడు). ఈజాతి దోమలనుండియే.

యెల్లో జ్వరము కూడ వ్యాపించెడిని. యెల్లో జ్వరము ఆఫ్రికాదేశమున ప్రబలముగ నున్నదట. డెంగ్యూజ్వరము అప్పుడప్పుడు భరతదేశమునం దగుపడుచుండును.

క్రీక్ (Creek) — సముద్రపు పాయ సన్నముగ భూమిలోనికిం జొచ్చుకొనిపోయి యుండుదానికి Creek అని పేరు. దీనియందొక నది సంగమించునేని దానిని స్కాట్లాండు దేశమున Frith లేక Firth అనియెదరు. (Sea Portions చూడుడు).

క్రీటీ (లేక) క్రీటు లిపి— మధ్యధరా సముద్రము (మిడిటరేనియన్సీ) యందుగల క్రీటీ ద్వీపమునం దీలిపి వాడుక యందుండెను. ఇచటి ప్రజలు గొప్పనాగరికస్థితి నాదికాలమునం దంది యుండిరట. ఆద్వీపమందు పురాతన స్థలముల తావులం ద్రవ్వ రెండువాదల వఱకు శాసనములు కాల్చిన కుండపెంకులపై నున్న లిపిలో దొరకినవి అవియేమో ఇంతదనుక తెలియదు. ఇవి క్రీ పూ ౩౦౦౦ మొదలు ౧౩౦౦ నడుమ కాలమువిగ తలంచుచున్నారు.

క్రీటీ ద్వీపము — కేండియాద్వీపము చూడుడు.

క్రీడతాళము - తాళములు చూడుడు.

క్రీడా బ్రహ్మవాద మతము — ఇది వేదాంతవాది మతములలో నొకటి. ఈ మతమున జగమంతయు ఈశ్వరునిచే ఉపాదాన కారణముగ సృష్టింపబడినదే. అనగా జగమంతయు పరమేశ్వరుని స్వపదార్థమే. జగద్వస్తు సముదాయమంతయు నిత్యములు, సత్యములు నని వస్తుతః యెఱుంగునది. కాని పరమేశ్వరుని వికారరూపములగు బహునామ రూపములం ధరించిన పదార్థతతిగ చెప్పఁబడినది. పరమేశ్వర పదార్థమే ప్రాణులనియు, సాత్విక, రాజస, తామసంబులను గుణములు శరీరములతో పాటు ప్రాణులకు పరమేశ్వరునిచేఁ గూర్పఁబడినవనియు, బ్రహ్మమున్నట్లుతానే తన స్వపదార్థముతో వేఱ్వేఱు రూపములం జెంది తనలో తానాడుకొనుచున్న క్రీడావినోదమే జగద్వ్యవహారమనియు, సృష్టి యంతయు పరమేశ్వరుని (పరిణామ రూపము కాదనియు) వికారరూపమనియు చెప్పఁబడినవి. తక్కిన నిర్వచనములన్నియు నాదబ్రహ్మవాద భాస్కరీయ సిద్ధాంతములం బోలెనె చెప్పఁబడినవి. (చూడుడు). జగద్వస్తువులలో తానొక వస్తువే యనియు, బ్రహ్మము యొక్క సంబాధినేయనియు, క్రీడార్థమే సృష్టించబడితిననియు, తానొనర్చు కర్మ మాత్రము బ్రహ్మము యొక్క క్రీడయందలిదేయనియు, తాను అటుల నిత్యుఁడంగాని మిథ్యగాదనియు, అనుభవపూర్వక జ్ఞానముఁగనుట మోక్షమనియుం జెప్పఁబడినది.

ఈ క్రీడాబ్రహ్మవాదమతమును ఇప్పటి పంజాబునందు జీవించియుండిన గురునానక్ అను మహాత్ముఁడు బోధించి కొంత శిష్యసంఘమును స్థాపించి మతవ్యాపకము ప్రారంభించెను. వారి నిప్పుడు అకాలీలనియు, సిక్కులనియు వాడుచున్నారు. వారి ప్రధానస్థానము అమృతసర్ నగరము. అటనే వారి ప్రధానదేవస్థానము కలదు. ఇంకను పెక్కుతావులందుగురుద్వారము లనఁబడు పవిత్రస్థానములు కలవు. వారింగూర్చి ఈ సందర్భమున నించుక వివరించుట సమంజసము.

సిక్కు మతమున గురువులు పదిమంది

౧. నానకుగురుఁడు-రావీనదీతీరమున తాలాతునానగరమున జన్మించినవాఁడు. షడ్గుణైశ్వర్య తుఁడనియు, గగనసంచారియనియు, సంపూర్ణయాత్రాపరుఁడనియు, తానేగవలసిన తావును తనకడకు రప్పించుకొను శక్తిగలవాఁడనియు, క్రీ.శ.౧౪౬౯-౧౫౩౮ మధ్య జీవించినవాఁడనియుం జెప్పఁబడినది.

ఈయన తపస్థానము ఇప్పుడు అమృతసర్ నగరములోని అమృతసరస్సు (సరోవరము) ఉండినతావు. ఆయనకు ఓడక ఆయన మఠాధిపత్యము తన సుతు కొసంగక ప్రధానశిష్యుడగు లహానున కొసంగి యాతని కంగదగురుడని పేరొసంగెనట.

౨. అంగదగురుడు

3. అమరదాసుగురుడు.

౪. రామదాసు గురుడు- ఈతడమరదాసు గురుని పుత్రుడు. ఈతడు అమృతసరస్సను పవిత్రసరోవరము త్రవ్వించినవాడు మరియు నీతడే మట దర్బారుసాహెబు దేవస్థానము నిర్మాణ మారంభించెననియు, దానిజుట్టి అమృతసర్ పురము కట్టబడ ప్రారంభించెననియు, గ్రంథ సాహెబు అని పేరిడి పూర్వగురోక్తుల చేర్ప మొదలిడినవాడనియు జెప్పబడినది

౫. అర్జునగురుడు- ఈతడు రామదాసు గురుని పుత్రుడనియు, తండ్రిసంకల్పించిన కార్యములన్నియు బరిపూర్తి చేసినవాడనియు, తన శిష్యులకు యుద్ధతంత్రము బోధించి మతరక్షణ నియమించెననియు, గురుడై, సైన్యాధిపతియై మతస్థులను నడిపెననియు జెప్పబడినది.

౬. హరగోవిందగురుడు.

౭. హరిరాయి గురుడు.

౮. హర్కిసన్ గురుడు.

౯. తేగ్బహదూర్ గురుడు.

౧౦. గోవిందసింగు గురుడు- ఈతడు, తేగ్బహదూర్ గురుని కుమారుడు. ఈ దేశికుని మహాఘనునిగ జెప్పుచుందురు. తనశిష్యులగు శిక్కులలో ప్రతివానినామములకు సింగ్ (సింగము) అను బిరుదము తప్పక వాడునటుల శాసించెను. కృపాణమును చిన్న చూరకత్తిని ప్రతివాడును నిత్యము ధరించునట్లు చేసెను. శిఖ (జుత్తుపెంచుట), గడ్డముల క్షౌర మొనర్పరాదని శాసించి పాగను ధరింప విధించి రూపములంగుదర్చెను. మత రక్షణవిధిను బోధించి ఖడ్గముం బూనుచుట మత ధర్మములుగా జొన్పెను. అన్నికులముల సమత్వము నిర్ణయించి జాతిమాన్ప సాధుబలమభివృద్ధిగొందించెను స్వమతమున కన్యుల వలన బాధకల్గినతరి మతరక్షణకై యొనర్చు సంగరము ధర్మసంగ్రామముగ బోధించెను తన శిష్యబృందమును వీరవరులం జేసెను. మతగ్రంథమును బూర్తిచేసి తన కుంబిదప మఠాధిపత్యమునకు వేరొకగురుని నియమింపక ఎవ్వరికే సద్గురుము గల్గినను గ్రంథమునందే యుండునుగాన దాని జూచుకొనుడని సెలవిచ్చి మతగ్రంథమునే గురువుగ నియమించెను.

పిదప నీమతమునందు గురువులు లేరు. తక్కినవారందఱును శిష్యులే గాన శిక్కులనబడిరి. ఇంక పరమేశ్వరుని కాలములేని అకాలియనుట నీమతస్థుల కకాలీలనియును పేరుకలదు. వీరి మతగ్రంథమును గ్రంథసాహెబనియు, దానినుంచు దేవాలయమును దర్బారుసాహెబనియు ననుచున్నారు వీరు పరమేశ్వరుని ప్రధాననామము హరి యనెదరు. వీరికి గురుశిష్యధర్మము ప్రధానమట పరమేశ్వరుడను హరి క్రీడావినోదియై సర్వత్ర వ్యాప్తిగలవాడందురు. పునః పునర్జన్మములందు వీరికి నమ్మకముకలదు. విగ్రహారాధన వీరియందు లేదు. గ్రంథపఠనము గాన వాద్యములతో నడపుచుందురు. ఇదియె అర్చనా విధానము. హరిని జేరుట ముక్తియని కొందఱందురు.

క్రీవ గోత్రము — గర్గఉపగణము చూడుడు.

క్రీస గోత్రము — జమదగ్నివత్స, ఉపగణము చూడుడు.

క్రీస్తుప్రభువు జన్మకాలము — ఈయన B. C. ౬ వ సంవత్సరమున (అనగా ౬ సంవత్సరములు ముందు) జన్మించెనని ఐరోపా దేశపు పరిశీలకులు అనుచున్నారు. ఇంకను వారి జన్మదినము డిశెంబరు ౨౫ కాదనుటకుం గూడ సిద్ధులైయుంటం గానవచ్చును. క్రీ. శ. ౬ వ శతాబ్దమున Abbot Dionysius Exigwes అను బోధకుండు ఈ శకమును నిర్ణయించినవాండని చెప్పంబడినది. ఆయన రోమానగరము ౭౫౪ వ సంవత్సరము జన్మవత్సరముగ నిర్ణయించియుండెను. హేరోద్ భూపతి రోమకశకము ౭౫౦ లో మృతినందియుండె నాయన మృతికింబూర్వమె క్రీస్తుప్రభువు జన్మించియుండుటలు బైబిలునందేయున్న కారణమున అబ్బాటుగారి నిర్ణయము సరికాదని తేలుచున్నది. ఇటీవలివారు క్రీస్తుప్రభుని జన్మము B. C. 5 లేక 6 లోనో, ఆరెంటి మధ్యకాలమునో యైయుండునని తలంచుచున్నారు. కొందఱు క్రీ. పూ. ౭ వ సంవత్సరమునియు నందురు. ఏది ఎట్లున్నను ఇప్పుడు సవరించుట దుస్సాధ్యము. ఇంక నెలస్థితియు నిల్చియున్నది. బైబిలునందు శీతకాలపు రాత్రులనియు, మేకల గొఱ్ఱెల కాపరులారుబైట నుండ వీలుండని కాలమనియు, వాని అరుబయట వసించుట ప్రారంభము Vernal Equinox (అనగా మార్చినెల ౨౧ తేదీ) నుండి జరుగునది యనియు తేలుచుండుట, అమహాత్ముని జన్మము Spring లేక Summer నందని తలంచుచున్నారు. (ఈస్టరు పండుగం జూడుండు).

క్రీస్తుప్రభుని పండ్రెండుగురు శిష్యులు — ౧. Matthew, ౨ Bartholomew. 3. James- ఈయనను క్రీస్తుప్రభువు Son of Thunder అని పిలచుచుండువాండని చెప్పంబడినది. (పెద్దజేమ్సు). ౪ John- ఈయన క్రీస్తుప్రభుని ప్రియశిష్యుండు. (John the Baptist కాండు. ఈయన వేఱు) ఈయన తండ్రిపేరు Zebedee, తల్లిపేరు Salome, వీరు Galile దేశపు చేపలవాండ్రు. ౫. Philip (ఫిలిప్పు) ౬. Thomas (థామాసు). ౭.Peter- ఈతండు రోమనుండని పేరు పడిన ౮ చిన్నజేమ్సు (Little James). ౯ Simon (సైమన్). ౧౦ Andrew (ఆండ్రేను). ౧౧ Judas (జూడాస్) ౧౨. Thaddeus (థాడియస్).

క్రీస్తుప్రభువు జన్మించిన పిదప మొదటి శతాబ్దకాలమున బైబిలునందు వివరింపంబడినమేరకు చరిత్రాత్మకములగు సంగతులు, వాటి కాలము — ఇవి బైబిలునందు వివరింపంబడిన చరిత్రాత్మక విషయముల తరువాయిగ నెఱుంగవలయును. క్రీస్తుప్రభువు జన్మము A. D. ప్రారంభమునకు పూర్వము నాల్గుసంవత్సరముల నాండని చెప్పంబడినది. ఈలెక్క నిట్లొనర్చుటకుంగల కారణము గుహ్యము. Nativity of Jesus Christ four years before A. D. అనియు మాత్రము చెప్పంబడినది. క్రీస్తుప్రభువు తన ఎన్మిదవయేట యెరూసలేమునకేగి దేవాలయములోనికి ప్రథమమున చనెను.

పాంటియస్‌పిలాత్ లేక పిలాటస్ జూడియా పరిపాలకుండుగ రోమునుండి పంపంబడుట- క్రీ శ. ౨౬. జాన్ ది బాప్టిస్టు స్నానములిచ్చుటను ప్రారంభించుట అనగా నాచార్యత్వము-

వహించుట- క్రీ వె. ౨౬. క్రీస్తుప్రభువు జాన్‌ది బాప్టిస్టుకడ యోర్దాను (జోర్డన్) నదియందు జ్ఞానస్నానమునందుట- క్రీ. వె. ౨౯. క్రీస్తుప్రభువు శిలువవేయబడి మృతులనుండి లేచుట- ఇది ఆయన 33వ సంవత్సరము. క్రీ. వె. ౩౫. సౌలు క్రైస్తవ దీక్షనందుట. క్రీ. వె. ౩౬. Gentiles Conversion- క్రీ వె. ౩౮. హేరోదుభూపతి అపోస్తలుడగు జేమ్సును శిరచ్ఛేదము నొనర్చుట, పీటరు దేవదూతవలన విడుదల చేయబడి రక్షింపబడుట క్రీ. వె. ౪౪. పౌలు ఖైదీగా రోమకపురి కంపబడుట- క్రీ వె. ౬౨. యూదా యుద్ధప్రారంభము- క్రీ వె. ౬౬. పౌలు రోమకపురిని నీరో యాజ్ఞమేరకు చంపబడుట- క్రీ వె ౬౮. రోమనుడగు టైటాస్ సేనాని జరూసలెం ముట్టడించుట క్రీ వె ౬౯ రోమనుడగు టైటాస్ సేనాని జరూసలెం పట్టుకొనుట, మహోత్పాతము, ౧౧,౦౦,౦౦౦ మానియూదులు నాశనమగుట, అత్యద్భుతములు జననాశము- క్రీ. వె. ౭౦ జహోవాదేవళము పునాదులతో పెకిలివేయబడుట- క్రీ. వె. ౭౧. డొమిటియన్ పట్మోస్ ద్వీపమునకు జానును ప్రవాసముంపుట- క్రీ. వె. ౯౬. జాను పట్మోసున తన దివ్యబోధ గ్రంథమును వ్రాయుట క్రీ. వె. ౯౭. యోహాను (జాను లేక జోహాను) ప్రవాసమునుండి విడుదల నంది తినగోస్పెలు వ్రాయుట- క్రీ వె. ౯౮. కడకు మిగిలి బ్రతికిన యోహాను (John) అపోస్తలుడు (తన నూరవ సంవత్సరము వయసున) చనిపోవుట- క్రీ. వె. ౧౦౦.

క్రీస్తుప్రభువు జీవితము —

ఈయనను యేసుక్రీస్తనుటయుంగూడ కలదు. పాలస్తినాదేశపు బెత్లెహేముపురమున నొక సత్రమునందలి పశువులశాలయందు జన్మించెనట. తండ్రి పేరు యోసేపనియు, తల్లిపేరు మేరీదేవియనియుం జెప్పంబడినది. ఆమె అవివాహితయు పరిశుద్ధాత్మవలన నామెకుం గర్భముకలైననియుం జెప్పంబడినది. జోసెఫు వడ్రపుబని చేయుచుండెనట. క్రీస్తుప్రభువు పాపరహితుడని చెప్పంబడియున్నది. వారు యూదులు.

పిదప దలిదండ్రులును నాజరేతునుం గాపురముపోవ క్రీస్తుప్రభువటనే సోదరులతో పెంపంబడెనట. కొందఱు సోదరులనుట వలన వారు వేఱొకభార్యయందు జోసెపునకుం గల్గిన పుత్రులనిరి కాని వానింగూర్చి యేమియుం దెలియరాకున్నది క్రీస్తుప్రభువు పండ్రెండు సంవత్సరముల వయస్సున తలిదండ్రులతో జరుసలెము దేవాలయమునకరగి యట దేవాలయపు బాడితులతో వాదించ తలిదండ్రులవిగాంచి యాశ్చర్యపడిరని చెప్పంబడినది. పిదప ముప్పదిమేండ్లవరకు గ్రీస్తుప్రభువు వడ్రపుపనియు గొఱ్ఱెలకాపరివృత్తి మును వృత్తులుగగల్గి గడపెనని యెంచుకు ముప్పదియేండ్లప్పుడు జాన్‌ది బాప్టిస్టు మహాత్ముండీయనకు జోర్డనునదియందు బాప్టిస్మము నొసంగి యాశీర్వాద మిచ్చెనట. పిదప నలువదిదినములు క్రీస్తుప్రభువుగారు అడవులందు విశ్రమించుచు సైతానువలన ప్రోత్సహింపంబడుచు ననేకవేదనల నొందుచుండిరట. పిదప వానిని నిరసించి తనమతబోధకై న్యూకొన పండ్రెండుగురు శిష్యులగా యనేక జేసుకొనిరని చెప్పంబడినది వారితో నాలుగువరేండ్లందు దేశాటనము బోధలొనర్చుచు గడపెను. అత్తరి ననేక మాహాత్మ్యములు చూపెననియు, పెక్కుండ్రు రోగములం గుదర్చెననియుం జెప్పంబడినది. ఆయన బోధలందు మానవులందు యెహోవా దేవుడను తండ్రికిఁగల ప్రేమాతిశయమును నీతులును లోకవర్తనధర్మములును కలవు. ఆజగద్గురుండు తాను దేవునిసుతుండనియు, దేవునకుం దైవచింతన గల వారికిని మధ్యవర్తిననియు తెలుపుచుండెనట.

వారి శిష్యులలో నొకఁడగు ద్రోహి ఆచార్యుని యీయఁగా రోమనుభటులచే పట్టుకొనంబడి పోంటియస్ పిలాతను న్యాయాధికారిచే విమర్శింపఁబడి మృత్యుశిక్ష వేయంబడి, శిలువ (Cross) పై ఇద్దరు చోరులనడుమ కాలుసేతులకు మేకులు గొట్టంబడి శుక్రవారమున మృతినొందెనట. నాఁటిదిగ నాదినమును Good Friday అని పవిత్రమైన దినముగ నాయనమతస్థు లాచరించుచున్నారట. ఆమహనీయుని శరీరముం దింపి ఒక సమాధియందుంచిరట వారిపేరు అరిమతయా కాపురస్థుండగు యోసేపుగారని చెప్పఁబడియున్నది. వారిని సిలువవైచినచోటునకు కాల్వెరీయని పేరట.

పిదప 3 వ దినమునను వారిశరీరము పైకిలేచిపోయి నలుబదిదినములవఱకప్పుడు కొందఱు భక్తులకుఁ గన్పడుచు మాటలాడుచుండి కొందఱు చూచుచుండఁగా నాకాశమున కెగసిపోవ మేఘములడ్డమాయెనని చెప్పఁబడినది. ఇది బైబిలునందలి కథనము. పిదపఁగొందఱు క్రైస్తవమతాభిమానులు వారిచర్యలను లోకకారణయుక్తముగ సమర్థింపఁ దొడఁగిరట గాని క్రైస్తవచర్చి వాటినెల్లను ఊహామాత్రములుగనెంచి నిరాకరించెనట.

కుంకుడు చెట్టు — లా. Sapindas emarginatus, Sapindas trifoliatus అనియు, ఆంగ్ల. Soapnut tree అనియు, సం. అరిష్టక, ఫేనిలం అనియు, కొందఱు కృష్ణబీజ మనియు వాడిరి. కుంకుడు పెద్దకుంకు డనియు, చిన్నకుంకు డనియు ద్వివిధము. పెద్దకుంకుడు ఉత్తరహిందూస్థానమునను, అందు ముఖ్యముగ పాంచాలదేశమునందును కల్గియుండును. చిన్నకుంకుడు ఆంధ్రదేశమునం దెల్లెడలను కలదు. పెద్దకుంకుడుకాయలు (లోనిపిక్కలుసహా) చిన్నకుంకుడుకన్న చాల పెద్దవిగ నుండును. ముఖ్యముగ కుంకుడుచెట్టు కాయలకై వాడుదురు. కాయలలోనిగుంజు అభ్యంగనమున తల, శరీరము రుద్దుకొనుటకు (మురికి వదల్చుటకు) ఉపయోగింపఁబడును. మఱియు లోనికిచ్చిన ఉబ్బసపు దగ్గు, శ్లేష్మముల నాపును. మూర్ఛరోగికి తెల్వి దెప్పించును. పైన పట్టించిన పాము, తేలు, జెఱ్ఱి కాటువలనగల్గిన విషము విరిగిపోవును. ఆకునుబదంచి తలకుఁ గట్టిన శిరోవాతము, దారుణమగు తలనొప్పి యడఁగును. కాయల పులుసు పశువుల దొమ్మరోగము నివారించును సాధారణముగ దీనిని గృహస్థులయింటిపెరళ్లలో పెరుగనియ్యరు ఇది అట్లు నిషేధము.

కుంకుమపూవు చెట్టు — లా. Crocus lativus. ఆంగ్లమున కొందఱు Saffron అందురుకాని అది సరియగు అనువాదనామము కానేరదు. సం. కుంకుమం, అగ్నిశిఖ అని పేర్లు కొన్నిచోట్ల పీతకః అని గూడ వాడియున్నారు ఈచెట్టుకు కాశ్మీరదేశమును, హిమవన్నగోపరిశీతలప్రదేశములును జన్మస్థానములు. అచ్చోటులందు దీనిని కుంకుం చెట్టనియెదరు. ఈచెట్టుపూవునుండియే దీనివాడుక. ఇతర తావుల నీచెట్టు పెరుగుటలేదు.

కుంకుమపూవునందు కస్తూరి వంటి పెక్కు గుణములు కలవు. తాంబూలముతో కల్పిన అంతరమలినశరీరమున కలితమగు ప్రోత్సాహ శక్తిం గల్గించి, రుచికరమై పరిమళము గల్గించును. యోనికిచ్చిన వేడిచేసి విరేచనము కలిగించును. వీర్యవృద్ధి బలము గల్గించి, బుద్ధికి బలమొసంగి నిద్రం గల్గించును. రక్తమును శుభ్రపఱచి శరీరమునందలి చెమట మొదలగు మలముల వెడలజేయును. సముద్రరోగము నాపును. త్రిదోషకారకమై, విషములను, విషదోషములను, రసపట్లను, గుండెదడలు, ఈడ్పు, గూడెనొప్పి నివారించును. స్తనములందలి పట్లు, పోటులు, శోభిమచ్చలు, చర్మరోగములు, వాతములు, పురాణజ్వరములు, రక్తపైత్యము నివారించును. అపస్మారము, విచారపుపిచ్చి, దోషజ్వరములు, నేత్రరోగములు, నాశికారోగములు, కర్ణరోగములు, శిరస్సునందలి రోగముల నాపును

ఏయౌషధముతో దీనిని యోనికిత్తురో ఆ యౌషధమును శరీరమునం దంతటను చక్కగ వ్యాపింపజేయును. పైని నీళ్ళతోనూరి పట్టించిన గడ్డలం గరగించుటయో, లేక పక్వపఱచుటయో జరగించుటయేగాక, స్ఫోటకరోగమునందు కుండల (పొక్కుల) కేవిరోధము లేకుండ నారగజేసి చక్కగం బక్వపఱచును.

ప్రసవించిన స్త్రీలకు వేడినీళ్ళతోనూరి లోని కిచ్చిన జ్వరమురాకుండ నాపి, మైలరక్తమును నీటిని చక్కగ వెడలించి శరీరమునకు బలమొసంగుచుండును. నీట నూరి కండ్లచుట్టు పట్టు వేసిన, కండ్ల ఎఱుపులు, మంట, పోటు మొదలగు నేత్రరోగముల నివారించును. అధికముగం దినిన కాకజేసి, రక్తమును పలచనగ గరగించి, నీరసముం దెచ్చి బుద్ధిం జెఱుపుటయేగాక, తల నొప్పి గల్గించి ఆకలి మందగింపజేసి మెదడునకు పిండోత్పత్తిస్థానమునకు వికృతిం గలుగంజేయునని చెప్పంబడినది.

కుంకుమపూవునకు విరుగుడు- నల్లముగ్గు, సముద్రపుమురుగు, కొబ్బరికాయనీళ్లు, శికాజీబీజ అని చెప్పంబడినదిగాని, ఇది శరీరతత్త్వముల నరసి అనుగుణ్యమైనదానినే యీయవలసి యుండును.

కుంచములో కదుళ్లు పోసినట్లు — ఆంధ్రలోకోక్తి.

కుంచెడు గింజల కూలికిపోతే తూమెడు గింజలు దూడ తినేసినట్లు — ఆంధ్రలోకోక్తి.

కుంజరస్నానన్యాయము — ఏనుగు ఎంతసేపు ఎంతపరిశుభ్రముగ జలకములాడినను, పైకివచ్చి తొండముతో బుగ్గినెత్తి తన మేనిపైం జల్లుకొనును.

కుంజరుండు — ఒక వానరుండు. ఋష్యమూక పర్వతశాఖ యగు అంజనాద్రిపై (కిష్కింధ నంటియే యున్నది) నివసించువాండు. ఈతని కుమార్తె అంజనాదేవి. వాయుదేవుని వలన ఆంజనేయుంగనినది. కుంజరుండాంజనేయునకు మాతామహుండు. (అంజనగిరి చూడుండు).

కుంటికాలికి జారిపడుట యె ముఖ్యమగు నెపము (సాకు) — ఆంధ్రలోకోక్తి.

కుండధారోపాస్తి న్యాయము — కుండదారుండను పేరుగల ఒక యక్షుని ఒక భక్తుండు సేవించుచుండువాండట. ఒకనాండు సంప్రీతుండై ఏమికావలయునని యడుగ నాభక్తుండొక వరముం గోరెనట. దానినీయ నా యక్షునకు బలముచాలక తాను మరియొక దేవత నుపాసించి దానింబడసి తన భక్తునకిచ్చెనట. ఇట్టి ఆశ్రితవత్సలత్వముం దెలుప ని న్యాయము వాడుదురు.

కుండల — వింధ్యవంతుని కుమార్తె ఈకుండలకు ఎల్లయెడల సంచరించు శక్తి కలదనియు, కుండలభర్త శంభుఁ డను రాక్షసు నిచే జంపఁబడినవాఁడనియుఁగూడ చెప్పఁబడినది.

కుండలవమ్మకు గుఱ్ఱాన్ని తోలి నట్లు — ఆంధ్రలోకోక్తి.

కుండలరేఖ — పురుష సాముద్రికము చూడుఁడు, స్త్రీసాముద్రికము చూడుఁడు.

కుండినర్షి (లేక కౌండిన్య) గోత్రము— (శిష్టకరణములు చూడుఁడు). వీరికిం బ్రధానర్షి వశిష్ఠుఁడనియు, ప్రవరయాపము వాశిష్ఠ,మైత్రావరణ, కౌండిన్య యను త్ర్యార్షేయ మనియుం జెప్పఁబడినది. శిష్టకరణములలో అమరాంవారు, గజగంటరావువారు, మంత్రివారు, మురహరిరావువారు అను నింటిపేర్లవా రీగోత్రజులై యున్నారు.

కుండినగణము — ఇది వశిష్ఠసంతతి యందలి యొక గణము ఇందు ౩౩ గోత్రములు కలవు.

బోధాయన సూత్రోక్తగోత్రములు (౨౧)- ౧. అత్రిత, ౨. అచిరవం, ౩. అవగ్రాను, ౪. అశ్వద్ధ, ౫. అశ్మరథ్య, ౬. కాపుటి, ౭. కుండిన, ౮ కాక్రోశ్య, ౯. గుగ్గులి, ౧౦. తిమి, ౧౧. నైకగ్ని, ౧౨ పేటక, ౧౩. పైప్పలాది, ౧౪. బాహు, ౧౫. మాధ్యం దిన, ౧౬. లోహాయన, ౧౭. శామంగలి, ౧౮. స్వాతి, ౧౯. సౌగి, ౨౦. సౌపత్తి, ౨౧. హిరణ్యాక్షాయణ

కాతీయ సూత్రోక్త గోత్రములు (౯)- ౧. ఐశ్వ్యాక్షిస, ౨. ఔపస్వస్థ, ౩. త్రయధృంగ, ౪. మిత్రావరుణ, ౫. మాద్గల, ౬. లులాయ, ౭. లోహి, ౮. స్వలోశ్య, ౯. స్వసులి.

ఇతర గ్రంథోక్త గోత్రములు (౩)- ౧. కౌండిన్య, ౨. గోపన, ౩ పాలోహ.

ఈకుండినగణమునందలి ౩౩ గోత్రములకు, ప్రవరయాపములు (౪)· ౧. వశిష్ఠ. ౨. వశిష్ఠ, మైత్రావరుణ, కౌండిన్య. ౩ వశిష్ఠ, ఇంద్రప్రమద, ఆభరద్వసు. ౪.వశిష్ఠ,ఆభరద్వసు,ఇంద్రప్రమద.

కుండిన గోత్రము లేక కౌండిన్య గోత్రము — కుండిన గణము చూడుఁడు.

కుండిన పురము — తొల్లింటి విదర్భ దేశమునకు రాజధాని (విదర్భ చూడుఁడు)

కుండేబ గోత్రము — ఔతథ్య ఉప గణము చూడుఁడు.

కుండోదరాయణ గోత్రము — ఉపమన్యు గణము చూడుఁడు.

కుంతలదేశము — తూర్పున తూర్పు కనుమలు, గోదావరినది, దక్షిణమున తుంగభద్రా నది, పశ్చిమమున అరేబియా సముద్రము, ఉత్తరమున నర్మదానది, ఎల్లలుగ చెప్పఁబడినవి. కాని, ఇవి చాళుక్యుల పాలనమున అభివృద్ధిఁ గాంచిన నాఁటి ఎల్లలుగాని, అసలు ఎల్లలు కావు. రాజధానులును వేఱ్వేఱుకాలముల వేఱ్వేఱుగ నుండెను. దీనికి మల్లఖేటమనుపురము రాజధానియై యుండ అహమల్లుఁడను తూర్పు చాళుక్య నృపతి క్రీ. శ. ౧౧ వ శతాబ్దమున కల్యాణపురమును నిర్మించి రాజధానిగఁ జేసు కొనెను. మల్లఖేటమునకు మాన్యఖేటమనియుం బేరుండెనట యని డాక్టరు భాండార్కరు పండితుఁడు వ్రాసెను. క్రీ. శ. ఏడవ శతాబ్ద ప్రారంభ కాలమున చాళుక్య రాజులు రెండు భాగములైరి. పశ్చిమ చాళుక్యులు దక్కన్ (దక్షిణాపథము) యొక్క పశ్చిమభాగమును, తూర్పుచాళుక్యులు గోదావరి కృష్ణానదుల మధ్య

పల్లవు భూముల ప్రదేశమును ఆక్రమించి యేలు చుండెను. కల్యాణపురము బొంబాయి రాజధాని షోలాపూరు ప్రాంతమునం గలదు.

సోమేశ్వర భూపతి రెండవ సుతుడగు త్రిభువన మల్లుని యాస్థాన కవియు, పండితుండును అగు విజ్ఞానేశ్వరుడు, మితాక్షర యను ధర్మ శాస్త్ర కర్త త్రిభువన మల్లునకు రెండవ విక్రమాదిత్యుండని పేరుండెను. ఇతని పాలన క్రీ. శ. ౧౦౭౬ నుండి ౧౧౨౭ వఱకని లెక్కింపఁబడినది. ఇతఁడు చాళుక్యరాజులలో మిక్కిలి బలాఢ్యుండని South Indian Paloegraphy P. 56 యందు డాక్టరు బర్నెల్ పండితుండు వ్రాసి యున్నాఁడు. ఈ రెండవ విక్రమాదిత్యుని యాస్థానమునని బిల్హణుండను నొక పండితుండుండు వాఁడనియు, అతఁడు బహుశః క్రీ. శ. ౧౦౮౫ ఆ ప్రాంతమున విక్రమాంకదేవ చరిత్ర వ్రాసియుండునని యు, దానికి ఉపోద్ఘాతము వ్రాయుచు Dr. Buhler వ్రాసెను.

వాసవ పురాణమునందు కల్యాణపురమున ప్రభుత్వ మొనర్చిన నృపతులలో కడపటివాఁడగు బిజ్జల నృపతి జైన మతస్థుండనియు, బసవాచార పద్ధతిని వీరశైవ మతశాఖను ప్రారంభించిన బసవేశ్వరుని మంత్రిగ గల్గియుండియు బసవాచార మార్గశైవులగు జంగములను, లింగాయతులను కడుంగడు బత్తిడిగల్గించ దానిం భరింపజాలక జగద్దేవుండను లింగాయత ధీరుఁడొకఁడు తనవారి కష్టముల విముక్తి నొసంగునని బిజ్జల భూపతిని యాయన నగరునందే వధించెననియు చెప్పఁబడి యున్నది.

పిదప నంతఃకలహములు గల్గి కల్యాణపురము పడిపోయెను. ఒడెనయు, అట బసవేశ్వరుఁడైక్యమొందిన సంగమేశ్వరదేవస్థానము కలదు. అది నేటికిని లింగాయతవిధానమున నర్చింపఁ బడుచున్నది. ఒకప్పుడు నాశికయు రాజధానిగ నుండెనట. ఒకప్పుడు దక్షిణ మహారాష్ట్ర దేశము చేరియుండెనట. ఇప్పటి మైసూరు రాజ్యములోని ఉత్తరసీమలు దొకప్పుడు చేరి యుండెనట. క్రీ. శ. ౧౦ వ శతాబ్దమున విదర్భయు నందు చేరియుండెనని రాజశేఖరుని కర్పూరమంజరి యందు చెప్పఁబడి యున్నది. మార్కండేయ పురాణము ౫౭ యందు కుంతల దేశము దక్షిణాత్య కుంతల యనియు, మధ్యదేశ కుంతలయనియు రెండుగ జెప్పఁబడినది మైసూరు రాజ్యములోని శివమొగ (ఇప్పటి షీమొగా) మండలమున సురభి (ఇప్పటి సొరాబ్) కడనున్న కుబత్తూరు తొల్లింటి కుంతలపురమని యచటి వారనెదరు. కుబత్తూరు చంద్రహాసుని రాజధాని యని వాడుక గలదు.

కుంతిభోజుఁడు - భోజుఁడు చూడుఁడు.

కుంతీభోజదేశము — (భోజదేశము, భోజపాలనము, కుంతీదేశము) - ఇది మాళవదేశమునకో లేక దేశభాగమునకో ఇతర దేశభాగములం గల్పిరో ఒకప్పుడు పై నాల్గు పేరులం బరగెనని తెలియుచున్నది.

హర్ష చరిత్రమందు రంతిదేవుని రాజధాని రంతిపురమని గలదు. దానికిం గుంతిభోజపురమని పేరనియు తెలిసెడిని. ఇంకను భోజదేశమనియు, కుంతీదేశమనియు గూడ పేర్లుండెనట. పాండవుల తల్లియగు కుంతీదేవి ఈ దేశపు రాజగు కుంతిభోజుని దత్తత కుమార్తెయౌ. దీనిం గూర్చి మహాభారతము ఆదిపర్వము ౧౧౧-౧౧౨ లందు కలదు. అశ్వా లేక అశ్వరథానది ఈ దేశముగుండా ప్రవహించును. ఈ నదీ తీరమున రాజధాని యుండెను.

ఈ దేశమునకు భోజపాలన మనియు వాడుక యుండెను. అదియే యిప్పటి పేరగు భోజ

పాలుగా మారినదని తలంపఁబడుచున్నది. భోజ మహారాజు గొప్ప పేరందిన వాఁడు. ఆయన యాస్థానమున కాళిదాసాది గొప్ప కవిపుంగవు లుండెడివారు. ఆయననాఁడు మాళవదేశమని పేరు వాడుక యందుండెను ధారా నగరము రాజధానిగ నుండెను ఆనాటి చెఱువుకట్టలు నేఁటికిని గలవు. వాటికి Bhoja's Dam అని నేఁటికిని పేరు కలదు.

భాగవతపురాణము ౧-౧౦ యందు మధురాపురము భోజుల రాజధాని యని చెప్పఁబడినది. రుక్మినృపాలుఁడు భోజ కటకమును నిర్మించుట శ్రీకృష్ణునిచే నోడింపఁబడిన పిదపనని అందరభిప్రాయ పడుచున్నారు. భోజకటకమున భోజేశ్వర మహాదేవుని శివలింగము కలదు. అది భోజవంశపు రాజులలో నొకరు ప్రతిష్ఠించినదిగ తలంపఁబడుచున్నది.

బ్రహ్మాండ పురాణమున నిది వింధ్యాద్రి దేశముగ జెప్పఁబడినది మహాభారతముభీష్మపర్వ ౯ యందునను, విరాటపర్వ ౧ అధ్యాయమునను ఇది కుంతీ దేశమనియు వాడఁబడినది. హర్షచరిత్రయందు రాజధాని వైరణ్యనగరమని పేర్కొనబడినది. భాసకవి తన అవిమారక నాటకమున దీనిని రంగముగ నొనర్చెను. భోజరాజీయమను గ్రంథమున భోజమహారాజు పూర్వజన్మ వృత్తాంతము వివరింపఁబడినది. అందు ఈదేశమునకు మాళవమనియు, రాజధాని ధారా నగరమనియు చెప్పఁబడినది.

కుంతీదేవి - తండ్రి దేవమీఢుఁడు, తల్లి మారిష, సోదరుఁడు వసుదేవుఁడు మొదలగువారు. శ్రీకృష్ణ బలరాములకీమె మేనత్త. ఈమెను పెంచిన దత్తత తండ్రి కుంతిభోజుఁడు. ఈమెకు పృథ యను నామాంతరము కలదు.

కుంతీదేవి బాల్యమున దూర్వాస మహర్షి కుపచారములొనర్చి మెప్పించి యాతని నుండి ఒక దివ్యమంత్ర ముపదేశ మందెను. దాని మహిమ దెలియఁగోరి యామె సూర్యుని వేఁడ నాతని ప్రసాదమున నీమెకు కర్ణుఁడు పుత్రుఁడై జనింప నాతని నొకపెట్టెయందుంచి గంగయందు వదిలివేసెను, సూతకులజుఁ డొకనికి దొరికిన కతన నాతఁడు వానిఁ బెంచెను.

ఈమె పాండురాజును బరిణయమై యాతనికి సంతానముగలుగ వీలుండమి యామంత్రమహిమ వలననే యమాంశమున యుధిష్ఠిరుని, వాయ్వంశమున భీమసేనుని, ఇంద్రాంశమున నర్జునుని, అశ్వినిదేవతల యంశమున నకుల సహదేవులను పాండురాజు తనయులుగఁ గనెను

కుంతీదేశము — కుంతీభోజ దేశము చూడుఁడు

కుంతీపురము (లేక గ్వాలియరు) — గ్వాలియరు సంస్థానపు రాజధానియగు గ్వాలియరునకు తొల్లిటిపేరు కుంతీపురము. (భోజపురము, కుంతీభోజపురము చూడుఁడు).

కుంతీ భూపాలుఁడు — యాదవ సంతతి యందీపేరు పెక్కండ్రకు గలదు. హేహయుని పౌత్రుఁడొకఁడు (ధర్మనేత్రుని పుత్రుఁడు) కుంతి. విదర్భుని పౌత్రుఁ డొకఁడు (పృథుని సుతుఁడు) కుంతియను పేరుగలవాఁడు శశిబిందు వంశస్థుఁడు. మఱియు నీతని సంతతియందే కరంభియనువానికి కుంతి యనియు, నామాంతరము కలదు. ఇంకను సాత్వతుని కుమారుఁ డొకఁడు మహాభోజుని వంశస్థుఁడు కుంతీభోజుఁ డను వాఁడు. ఈతని పెంపుడుపుత్రిక పాండవుల తల్లి యగు కుంతీదేవి.

కుంథనాథుఁడు — జైనతీర్థకరులలో నొకఁడు. (తీర్థకరులు చూడుఁడు). వీరి చిహ్నము మేక. కురువంశక్షత్రియుఁడు. తండ్రిపేరు శూరసేనరాజు. తల్లి శ్రీకాంతాదేవి. జన్మస్థానము

హస్తినాపురము. పొడవు 3౹౹ ధనస్సులు. వర్ణము సువర్ణచ్ఛాయ. ఆయువు తొంబదిరెండు వేలు. గణధరసంఖ్య 3౹౹. నిర్వాణస్థలము సుమేరుశిఖరము. అంతరాళము ఒక పల్లులో వేయి కోట్లు సంవత్సరములు లోటు.

కుందగామ — విశాలీపురము మగధ రాజ్యము చూడుడు.

కుందచతుర్థి - మాఘ శుద్ధ చతుర్థి. మల్లె మొగ్గలతో గౌరీదేవిం బూజించు వ్రతదినము. ఆడపిల్లలు తలలను మల్లెమొగ్గలతో జడలు వైచుకొనెదరు. ఇంకను దీనినే తిలచతుర్థి యనియు, వరదచతుర్థి యనియునందురు. (పండుగలు, పర్వతిథులు, వ్రతదినములు చూడుడు).

కుందుర్తి వెంకటాచల కవి — ఆంధ్రకవులలో నాధునికునిగ పరిగణింపఁబడినవాఁడు. ఆర్వేలనియోగిబ్రాహ్మణుఁడు ఆపస్తంబ సూత్రము, శాండిల్యసగోత్రము, తండ్రి రామరాజు, తాత గోవిందరాజు

ఈతని తాత విజయనగరపు వీరవెంకటపతి రాయ యాస్థానవిద్వాంసుడు. ఈ కుందుర్తి వెంకటాచలకవిదక్షిణమధురకుం జేరి, అచటి ప్రభువగు విజయరంగచొక్కభూపతి యాస్థానమునం బ్రవేశించి, మిత్రవిందాపరిణయము రచించెనని తెలియుచున్నది. ఇంకను ఇతఁడు భారత, భాగవత, రామాయణకథలు మూడును వచనకావ్యములుగ రచించెనటగాని యవి గానరాకున్నవి. ఈతఁడేవియో నాటకములు రచించెనందురు. అవియుం గానరాకున్నవి.

కుందేలు (చెవులపిల్లి) — మనదేశపు కుందేలునకు చెవులపిల్లి యని వాడుకనామము

కలదుగాని ఇది పిల్లిజాతికిం జెందినదికాదు. సాధారణముగ బయళ్లయందుఁ గాన్పించు జాతి అడవికుందేలుజాతి. ఇది అధమపు జాతిగ నెంచబడుచున్నది. ఇందు త్తమజాతిని సీమ కుందేలు అనెదరు. ఇవి మాదగమనపు జంతువులుగ మనదేశమున నెన్నబడుంగాని పాశ్చాత్య దేశములందు మంచి పరుగిడు జంతువులుగను, బాగుగ నీదగలవి గను, చెప్పఁబడుచున్నవి. అతాత్తుగ మరలి దాగుకొను శక్తి వీటి కెక్కుపగ గలదు.

గడ్డిగాదలం దిని జీవించునుగాని అధికమైన పంటలను నాశనమొనర్చును. త్వరితకాలములో నివి యసంఖ్యాకములుగ వృద్ధినందునట. ఆస్ట్రేలియాయం దివి యసంఖ్యాకములై పైరుల నాశనమొనర్చునని వీటిం బరిమార్చుచూనురట ఆంగ్లోరాదేశమున నొక శ్రేష్ఠజాతి కుందేళ్లు కలవట. వాటి బొచ్చు ఎక్కువ విలువగలదని తెలియుచున్నది. బెల్జియందేశపు కుందేళ్లు చించిలియా జాతికుందేళ్లు, సిల్వరుగ్రేజాతికుందేళ్లు, పెంపుడు జాతు లని చెప్పఁబడినవి. ఇంక కొన్నిజాతుల కుందేళ్లు ఆగ్లదేశమునను కలవట

కుంపటిలో తామరమొలచునా ? ఆంధ్రలోకోక్తి.

కుంభకము (ప్రాణాయామము) — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన అష్టాంగయోగములలో ప్రధానమగునది ప్రాణాయామము. ఆ ప్రాణాయామము పూరక, కుంభక, రేచకాత్మకము. (ప్రాణాయామము చూడుఁడు).

కుంభకమనగా- పూరక క్రియనొనర్చి లోనికింబీల్చిన వాయువును లోననిరోధించుట- పీల్చుట ముగించినతోడనే ముక్కురంధ్రములను బిగించి 'యం' అను బీజము నరువదినాల్గుసారు లుచ్చరించునంత కాలమువఱకు లోపలివాయువును వెలుపలకు రానీయక నిరోధించుట కుంభకమని చెప్పఁబడినది (ప్రాణాయామము చూడుఁడు).

ప్రథమ ప్రాణాయామమనియు, ద్వితీయ ప్రాణాయామమనియు, తృతీయ ప్రాణాయామమనియు ప్రాణాయామాభ్యాసము త్రివిధములుగ జెప్పఁబడినది. అందు ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రాణాయామములందు పీల్చిన వాయువును బయటికి రానీయక లోపలనే నిరోధించి కుంభించుటఁ జెప్పఁబడినది.

కుంభకయోగ మష్టవిధములని యోగశాస్త్రమునఁ జెప్పఁబడినది. ౧. సహితము. ౨. సూర్యభేద కుంభకము. 3 ఉజ్జాయి కుంభకము. ౪. శీతలము. ౫. భస్త్రికకుంభకము. ౬. భ్రామరీకుంభకము. ౭. మూర్ఛా కుంభకము ౮. కేవల కుంభకము. వీటింగూర్చి వేఱ్ఱేఱు తావులందు గానవగును. (అజప చూడుఁడు).

కుంభకయోగము (అతయోగము)— అభ్యాస యోగములు చూడుఁడు.

కుంభకర్ణుఁడు- అసురుఁడు, తండ్రి విశ్రవస్సు, తల్లి కైకసి, రావణుని తమ్ముఁడు గొప్ప తపమాచరించి ప్రమాదమున నిద్రవరము వేడి సదా నిద్రించుచుండు వాఁడు. సోదరుఁడు విభీషణుఁడు, కుమారుఁడు నికుంభుఁడు, కుంభుఁడు. శ్రీరామునిచే లంకాయుద్ధమున నిహతుఁడైన వాడు. భార్య బలిచక్రవర్తి మనుమరాలగు వజ్రజ్వాల.

కుంభకోణము - కుంభకోణమనిన నీటిజారీ కొమ్ముముఖమని యర్థమట. దక్షిణ దేశమున తంజావూరు మండలములోని పట్టణము. చెన్నపట్టణమునకు నైరుతి దిశగా నూటయేంబది మైళ్ల దూరము. ఒక తరి చోళరాజ్యమునకు రాజధానిగా నుండెనందురు.

ఇటనున్న ఆంగ్ల కళాశాల (కాలేజి) దక్షిణ దేశమున సుప్రసిద్ధము. ఇందు గణితశాస్త్ర విశారదత్వము అధికమని పేరందినది. కుంభకోణమును ఆంగ్లులు Oxford of Southern India అనియెదరు. కుంభకోణము వేదశాస్త్రముల విజ్ఞానమునకు పండితుల సంఖ్యకు పేరందిన విద్యాస్థానము గడుసుతనమునకు, దూరాలోచనలకు, ఆరిందా తనమునకు పేరందిన ఊరు. ఎవ్వరేని గుసగుసలాడుచుండిన దానిని వెక్కిరింతగా కుంభకోణం చేయుచున్నారని యనుట దక్షిణదేశమున సాధారణము.

కావేరీనదీతీరమునగల ఈపట్టణమునసుప్రసిద్ధ చిత్రపు పనులుచే పేరందిన దేవస్థానము లిరువదినాల్గు కలవు. అందు రామస్వామి దేవాలయము, శార్ఙ్గపాణి దేవాలయము, కుంభేశ్వర దేవస్థానము ముఖ్యములు. అందునను రామస్వామి దేవాలయము నందలి చిత్రపు పనులు ఎక్కువ పేరందినవి. కుంభేశ్వరుని దేవస్థానమున లోనికేగు మార్గము 330 అడుగుల పొడవుగల్గి లోన బజారుంగల్గి రమ్యమై యుండును. ఈ దేవస్థానమునకుం జెందిన రథములనేకము తీయరాకుండుటఁ గానవచ్చుచుండును. ఈపట్టణమున ధర్మశాలలు, అన్నసత్రములు పెక్కులుగలవు.

స్మార్తవుల జగద్దేశికుండగు శంకరభగవత్పాదులచే స్థాపింపఁబడిన షణ్మఠములలో నొకటి కుంభకోణపట్టణమున కలదు. ఆమఠాధిపతియగు యతి ఈప్రాంత వాసులగు స్మార్తవులకు గురుండగునందురు. మఠమున సదా నిరతాన్న ప్రదానము జరుగుచుండు ననియు, మఠమునకు గొప్ప భూస్థితి నుండి గొప్ప రాబడి కలదనియు వినుము.

కుంభకోణము ఇత్తడిపనులకు పేరందినతావు. కొన్ని వీధులందు కేవలము ఇత్తడిపనులు చేయువారే నివసించుచుండుట నావీధులందు జనుటయన ధ్వని మధ్యమునఁ జనుటయే యగును. కుంభకోణము చుట్టుపట్లప్రదేశము కడుదూరము వఱకు వరిపొలములు, అరఁటితోటలు, కొబ్బరి

తోటలు, పోకతోటలు సర్వత్రా వ్యాపించి యుంట, మెట్టపంటల ప్రదేశము నెట్టికో గానరాకుండెడి కావేరీ జలము లవ్యాహతముగ ప్రవహించుచుండుట, దేశమంతటను సస్యసమృద్ధియు, ధనసమృద్ధియుఁ గన్పట్టెడిని అరవలకు కాఫీ త్రాగుటయం దధిక ప్రీతి. కాన కాఫీహోటళ్లిట నపరిమితము. కుంభకోణమున కాఫీ రుచికర మని చక్కఁగఁ జేయనేర్తురని అరవల యందొక వాడుక గలదు.

కుంభకోణ పురమున పేర వెనవాటిలో పేరొందినది మహామఖ మనఁబడు సరస్సు ఇది పట్టణమునందే కలదు. ఇది ఇరువది యెకరముల చెరువు. చుట్టు వింత వింత వాకిరలుగల సోపానములు, రమ్యములగు చిన్న దేవళములచే జుట్టఁబడి చూడ ముచ్చటగ నుండియు, జలము లపరిశుభ్రతలేక యుండును ఇందేటేట మాఘ మాసమున స్నానయాత్ర జరుగును పన్నెండింపు సంవత్సరముల కొక తూరి బృహస్పతి, సింహ రాశి గతుండగు నదమున పౌర్ణమిని ఇట గొప్ప స్నానయాత్రజరుగును. అద్దాని కనేకలక్షల జను లేతెతురు. మధ్యాహ్నమున ఇ త జనమాసరసు నందు దిగువారకొనున్న నీరుపైకిలేచును. అద్దానిని గంగానదీ జలములకుం జేరనవని యాగు ఈసాగరమునేగాక ఆద్వాదశవర్షసంభవితమగు యాత్రకుంగూడ మహామఖమనియె పేరు వాడుదురు. మహామఖము (సరస్సు) జుట్టి సోపానముల నంటిన సుందర దేవళములు పదునారు కలవు

నగటున కుంభకోణవాసులు చాల గడసరు లనియు వారితో వ్యవహారముల మిగుల జాగ్రత్తగొని జరుపుట సమంజస మనియు లోకమున ప్రతీతికలదు. ఇది యెంతవఱకు నిజమో తెలియరాదు.

కుంభము (శూర్పము) — ఆయుర్వేద మానము చూడుఁడు.

కుంభరాశి (అధిపతి శని) — ఇయ్యది ధనిష్టానక్షత్రమందలి 3-౪ పాదములును శతభిష నక్షత్ర మంతయును, పూర్వాభాద్రా నక్షత్రము నందలి ౧-౨-3 పాదములును కలిసియైన ౯ పాదములరాశి. ప్రమాణము ఘడియలు ౪-3౦ లేక ఒకగంట నలుబదియెన్మిది నిమిషముల కాలము. కుంభము- క్రూరరాశి, స్థిరస్వభావ రాశి, శూద్ర వర్ణ రాశి, పురుషస్వభావ రాశి, బభ్రువర్ణము, పాదజల రాశి, పశ్చిమదిగ్రాశి, శీర్షోదయ రాశి. పగలు బలమధికము పిక్కలందు బలమని చెప్పఁబడినది. కుంభరాశి శనికి స్వక్షేత్రమును, మూల స్థానమును ఐయున్నది. ఉచ్చనీచ లెవ్వరికింగాదు. మిత్రక్షేత్రము శుక్రునకు, శత్రుక్షేత్రము రవికి, సమక్షేత్రము చంద్ర, కుజ, బుధ, గురులకు కుంభ లగ్నమునకు రవి సప్తమస్థానాధి పతి. చంద్రుఁడు షష్టాధి పతి కుజుఁడు తృతీయ దశమ స్థానములకును, బుధుఁడు పంచమ అష్టమ స్థానములకును, గురుఁడు ద్వితీయ ఏకాదశ స్థానములకును, శుక్రుఁడు చతుర్థ నవమ స్థానములకును, శని లగ్న ద్వాదశ స్థానములకును అధిపతులుగ నుందురు.

కుంభసంభవులు (కలశభవులు) — అగస్త్య, వశిష్ఠ మహర్షులు, ద్రోణాచార్యులు, కుంభసంభవు లనంబడుదురు. (కలశభవులు చూడుఁడు).

కుంభస్థాపము — ద్రోణస్థాపము చూడుఁడు.

కుంభిల — ఇంద్రజిత్తు యాగ మొనర్చిన తావు. (లంకారాజ్యము చూడుఁడు). విజయనగర పట్టణ సమీపమునఁగల కుమిల యను గ్రామము

నకు కుంభిల యనుట గలదు. కాని కృతకముగ గాన్పట్టెడిని.

కుంభిలాపురము- దీని నిప్పుడు కుమిలి యనుచున్నారు విశాఖపట్టణ మండలమున విజయనగరము నుండి ఆరుమైళ్ళ దూరమున నున్న గ్రామము. ఇట పూర్వము స్థలదుర్గము (సైన్యముల తావు) ను తొల్లింట కళింగ నృపులు గల్గియుండిరి. (కుంభిల చూడుడు).

కుంభీధాన్య న్యాయము — కుంభీ ధాన్యుం డన శ్రోత్రియుం డని రూఢ్యర్థము. దానిని మాని, కడవయందు ధాన్యముపోసికొను వాఁడని యర్థము చెప్పి యపార్థము కల్పించ తగ దని భావము.

కుకుభపర్వతము — ఉత్కలదేశము లోనిది. దీని ప్రశంస దేవీభాగవతము ౮-౧౧ యందుఁగాననగును

కుకురుఁడు — అత్రి చంద్ర యాదవ క్షత్రియుఁడు. తండ్రి అంధకుఁడు. కుమారుఁడు వృష్ణి. సోదరులు భజమానుఁడు, కంబలబర్హిషుఁడు, శుచి.

కుకురుదేశము, దశారదేశము— రాజపుత్రస్థానములోని యొకభాగముగ సోల్చఁ బడినది. రాజధాని బాల్మెర్.

బృహత్సంహిత ౧౪ ౪ యందునను, పద్మ పురాణము సర్గ 3 యందునను దీని ప్రశంసలు కలవు. Dr. Bhandarkar's Early History of Deccan P. 14 యందునను, Bombay Gazette Vol. I Part 1. P. 36 యందునను తూర్పు రాజపుత్రస్థానమున చెప్పఁబడిన దేశము. కుకురులు యాదవు లనియు, వారొక తెగవారనియు తెలియుచున్నది.

కుక్క — కుక్క సర్వసాధారణముగ యెఱిఁగియుండు జంతువుగఁ దలంపఁబడుచున్నది. గ్రామసింహమని కుక్కకు వెక్కిరింతపేరు కలదు.



పలనన కుక్కను చాల నీచపు జంతువుగ బరిగణించుచున్నారు కొన్ని కుక్కలు సర్వాసహ్యకరములగు వస్తువులం దినుటయు, దుర్గంధపూరితములగు ఎముకలం గొరుకుటయు దీనికిం గారణములై యుండనోపు. తురుష్క దేశపు ఇస్తాంబూల్నగరమున వీధులం బారనైచిన సమస్తహేయపదార్థములం దినుచు, తమ కలహ ధ్వనులచే వీధులం బ్రతిధ్వనింపఁజేయుచుండు కతనను, మహమ్మదీయుల మతగ్రంథమగు ఖురాను నం దిది నీచపుజంతువుగ జెప్పఁబడియుండుకతమునను, మహమ్మదీయమతస్థులు కుక్కం గారవింపరు. కాని కుక్కలందు మంచిజాతివియుం గొన్ని కలవు. అవి కొన్ని సుగుణములును, కొన్ని ఉపయోగకరమగు గుణములనుకూడ గల్గి, విశ్వాసము లక్షణముగగల్గియున్నవి. కొన్ని వేటకుపయోగించెడివి. కొన్ని కావలిగాండ్రు నుపయోగించును.

కుక్కలు తొల్లింటికాలపు తోడేళ్లనుండియు, పెద్దనక్కలనుండియు జనించినవే యని పాశ్చాత్య పరిశీలకులు నుడువుచున్నారు. కొన్నిజాతుల కుక్కలు తోడేళ్ల పోలికలను, కొన్ని జాతుల కుక్కలు తోడేళ్ల యొక్కయు, పెద్దనక్కల యొక్కయు గుణములం గల్గియుంటయు, ఇక్కాలమునం దున్న యన్నిజాతులకునకములు వాటి సంతతియే నని వారు వాదించుచున్నారు. ఏది ఎట్లైనను ఇక్కాలమున రెండువందల వఱకు కుక్కలజాతులు గలవని లెక్కింపఁబడినది. మన దేశమున సర్వసాధారణముగ వీధులందు ఆకుల లోని యుచ్ఛిష్టభక్షణ మొనర్చు యూరకుక్కలందు యధమపుజాతిగాక పరిగణింపఁబడదగిన కుక్కలజాతు లారుతెగలుగ విభజింపఁదగియుం

డును. పాశ్చాత్యపరిశీలకు లల్లే విభజించిరి. ఇవిగాక ఇంకను కొన్ని మేలుజాతులుకూడ నచ్చుటచ్చుట గానవగుచున్నవి

ఈ తెగలు- ౧ తోడేళ్ళఁబోలిన జాతి, ౨. గ్రేహౌండుజాతి (Grey Hound), 3 స్పానియల్జాతి (Spaniel), ౪. హౌండుజాతి (Hounds), ౫. మేస్టిఫ్‌జాతి (Mastiff), ౬. టెర్రియరు జాతి (Terriers) అనునవి.

౧. **Wolf-like Dogs**- జాతి ఇందు ముఖ్యమగునవి ౧౨ భేదజాతులు కలవు.

౧. **Alaska Wolf Dog**- ఇది చాల పెద్దదిగ నుండు కుక్క. బలమైనది.

౨. **Eskimo Dog**- లాప్లాండు దేశస్థుల స్లెడ్జి బండ్లను లాగుచుండునవి. తోడేలు లక్షణములు కలవి.

3. **Norwaygian Sledge Dog**- దీనిని నార్వే దేశమున ఎస్కిమో సీమలందలి మంచు ప్రదేశములందు స్లెడ్జిబండ్లను లాగుట కుపయోగించుచున్నది. తోడేలు పోలికగల కుక్కలు.

౪. **Siberian Sledge Dog**- ఇది సైబీరియాదేశమున స్లెడ్జిబండ్లను లాగుట కుపయోగించుచున్నారు. తోడేలు పోలిక.

౫. **Pomeranians**-ఈజాతి Big Pomeranians అనియు, Top Pomeranians అనియు రెండుగ నున్నవి. ఇందు పెద్దజాతిని తొల్లింటికాలమున జర్మను దేశమున తోడేలు వేట కుపయోగించుచుండిరట. చిన్నజాతియు, పెద్దజాతియు తోడేలు పోలికం గల్గియుండును.

౬. **Poms**- ఇవి చిన్న కుక్కలు. ఇండ్ల కావలిగాయునవి.

౭. **Schipperkes**-ఇది తోడేలుపోలికతో అందమైన కుక్కజాతి కడు నుల్లాసముగ నుండునది.

౮. **Chow-Chow**- ఇది చీనా దేశమునందున్న కుక్కజాతి. వీటికి త్వరితముగ కోపము వచ్చును. చాల జాగ్రతయు, తెలివియుంగలదు.

౯. **Wolf Dog of Florida**- తోడేలు పోలికగల కుక్క.

౧౦ **Alsatian Wolf Dog**-దీనిని **Wolf Honed** అనియు నందురు. తోడేలు పోలికలు గల కుక్క

౧౧. **Coyotes Dog**- అమెరికా దేశముల ఉందు ముఖ్యముగ **Prairies** యందు కావలి గాయు కుక్క.

౧౨. **Tiney Pet of Boundoir**- ఇది చిన్నజాతికుక్క. ఇండ్ల కావలిగాచునది.

౨. గ్రేహౌండు **(Grey Hound)** జాతి- ఇందు భేదజాతులులేవు. ఇది వేటకు బనికివచ్చు కుక్కజాతి. అతిత్వరితముగ బర్వెత్తుటయందు పేర్వడసిన కుక్కజాతి. దాని కేజంతువునైనను చూపిన పరుగిడి దానింబట్టుటయందు పేరందినది. ఒకవేళ వేటజంతువును తానే చూచినను తోడనే యుఱికిపర్వడి దానిందఱుముకొనిపోయి పట్టుటయీజాతికుక్క లక్షణమని చెప్పఁబడినది. ఇది తప్ప ఇతర తెలివితేట లీకుక్కకులేవు అఫ్ఘనుస్థానపు గ్రేహౌండు కుక్కలకును ఇవియే లక్షణములు. కాని శరీరమున పొడవగు వెండ్రుకలం గల్గియుండవలెను. దానిని **Afgan Grey Hound** అనియెదరు.

3. స్పానియెల్ **(Spaniel)** జాతికుక్కలు- ఈజాతికుక్కలందు పది భేదజాతులు కలవు. వీనికి సర్వసామాన్యముగా తన యజమానితో వేటకువెళ్లుట, షికార్లు దిరుగుట, అతఁడు తుపాకితో కొట్టి నేలంబడ జేసిన పక్షులు మొదలగు వానింబట్టి తెచ్చి అతనియెదుట నుంచుట, ఉత్తరము, చీట్లు, చేతికఱ్ఱ మొదలగు వస్తువులు తెచ్చి

యందిచ్చుట, లాంతరు నోటంగఱచుకొని రాత్రి దారిచూపుట, నీటంబడి ఈదుకొనుచుంబోయి తేలుచుండు వస్తువులం దెచ్చియిచ్చుట మొదలగు తెలివితేటలు గలవు. సగటున స్పానియల్జాతి కుక్కలు తెలివిగలవి. బుద్ధిగలజాతి. అదిచేయు పనులను మిగుల ఉత్సాహముతో చేయుంగాని విధిలేక చేయునట్లు చేయునదికాదు.

౧. Clumber Spaniel.

౨. Sussex Spaniel.

3 Norfolk Spaniel

౪. Cocker Spaniel- ఇది చాల చిన్న జాతి.

౫. King Charles Spaniel- దీనిని Prince Charles Spaniel అనియు ననుట కలదు.

౬. Blenheim Spaniel.

౭. Setter Spaniel.

౮. Retriever Spaniel.

౯. Newfoundland Dog- ఇదియు స్పానియల్జాతికిం జేరినదియే. ఇది చాల సుప్రసిద్ధమగు కుక్క. చాల యోగ్యమగుజాతిగ చెప్పబడిన జాతి. నీటియందు పడినవారిని రక్షించు గుణము గల జాతి. దీనికి సాటియగుజాతి మఱియొకటి లేదందురు. న్యూఫౌండ్లాండుదేశపు జాతి.

౧౦. Irish Water Spaniel- ఇది నీటియందు చాల బాగుగ ఈదుచు నెక్కువ పనిచేయగలదు. ఐర్లాండుదేశపు కుక్క.

౪. వేటాడు (Hound) జాతి కుక్కలు- ఇవి సుప్రసిద్ధమగు వేటకుక్కలు. వీనియందు ౧3 భేదజాతులు కలవని తెలుచున్నది.

౧. Rodesian Lion Hound- ఆఫ్రికా ఖండమునందలి రోడీషియా దేశపుకుక్క. చాల బలసాహసములుగల పెద్దజాతికుక్క. ఎక్కువ ధైర్యముతో సింహముల నెదిరించి వేటాడునది. ఇతర తెలివితేటలు చాల తక్కువగా నుండును.

౨. Russian Barzoi- గుండెలు కడు ఎక్కువ వలయుడు వేటకుక్క. చేతులు (ముందు కాళ్లు) తొడతావున ముప్పదియంగుళములుండియు నడుము సన్నముగ నుండును. మంచి బలముగు తోడేలో నక్కయో యనిపించును. వేటకుక్క. ఈజిప్టుదేశమున తొల్లి ఫరోలనాటి కట్టడములపై వీనిబొమ్మలు కలవు

3. Blood Hound- తొల్లింటి కాలమున మనుష్యులను వేటాడి చీల్చివేయుచుండెడి జాతి వేటకుక్కగా నుండెను. ఇప్పుడు మనుష్యులం జాపు గుణముపోయినది. సూదియైన ముక్కుగల వేటకుక్క.

౪ Boar Hound- అడవిపందులను వేటాడు వేటకుక్క

౫. Fox Hound- వాసనంబట్టి నక్కలను వేటాడునవి. ఇంకకొన్ని తెలివిగల కుక్కలు వేటజంతువుల అడుగులజాడలంబట్టి చని నక్కలు మొదలగువాటిం బట్టుకొనును.

౬. Harriers- చెవులపిల్లులను, సీమకుందేళ్ళను వేటాడుజాతి. వాసనచే పసిబట్టుచునేగును.

౭. Beagles- ఇదియు Harriers లక్షణములనే కల్గియున్నది.

౮. Otter Hound- సూదియగు మూతియును శరీరమున దట్టమగుబొచ్చునుగలజాతి వేటకుక్క.

౯. Dachs Hound - పెద్దజాతి నీటియందు వేటాడు కుక్క. ఇందు పెద్దజాతి, చిన్నజాతి యని రెండు భేదజాతులు కలవు. ఇవి జర్మనుదేశపు కుక్కలు. వాసనంజూచి పసిబట్టుశక్తి ఈ జాతి కుక్కల కధికము.

౧౦. Pointer- ఇది ఇంగ్లాండుదేశపు జాతి కుక్క. ముక్కు సూదిగనుండును. వాసనలవలన పసిబట్టగలశక్తి దీనికధికము.

౧౧. Dalmatin- పెద్దజాతి. శరీరమున చర్మము చాల వదులుగ నుండుంగాన వ్రేలాడు చున్నట్లుండును. మేన ఎఱ్ఱమచ్చలుగల్గి మొత్తమున శరీరము భారమైయుండునట్లుగాను వేటకుక్క.

౧౨ Dalmatian Plum Pudding — ఈజాతికుక్క లిప్పుడు గానరాకున్నవి. జాతి యంతె మొుదిగనదని తలంపఁబడుచున్నది.

౧3. Basaet Hound.

౫ Mastiff జాతికుక్కలు- ఇందు పదునొండు భేదజాతులు కలవు.

౧. Mastiff Proper- చాల పెద్దజాతి కుక్క. తెలివిగలది.

౨. Great Dane - చాల పెద్దజాతికుక్క. ఎక్కువచురుకుగలది

3. German Boar Hound - చాల పెద్దజాతికుక్క. వేటకుగూడ పనికివచ్చునది ఇది వేఱొకజాతి కాదనుచున్నారు.

౪. English bred Mastift- గ్రహించు శక్తి అధికముగల కుక్క.

౫. Cuban bred Mastifi.

౬. Wolf Fighting Tibetan Dog-ఇది చాల గొప్పబుద్ధి తెలివితేటలు, బలముగల జాతి కుక్క. టిబెట్టుదేశమున గ్రామకావలిగా నీ కుక్కలం బెంచెదరు. దుష్టజంతువులం దరిజేర నీయక గ్రామములం గాచుజాతి.

౭. Pug dog- ఇది చిన్నజాతికుక్క. చాల పుష్టిగా బలియును. చపలచిత్తముగల కుక్క. తన్ను రక్షించు లక్షణమును గలది

౮. Collie- అందమైనకుక్క. కష్టపడుట కిష్టము గలది. విశ్వాసము అధికము.

౯ Australian Dingo-ఇది ఆస్ట్రేలియా ఖండమున గొఱ్ఱెలమందలఁ గావలిగాయుట కుప యోగింపఁబడుచున్న జాతికుక్క. అచట పురాతనపు జాతియని తలంపఁబడుచున్నజాతి. వేటచేయ గలదు. భయపడక ఆపదయందునిలచు ధైర్యము గలజాతి. చాల విలువగల కుక్కలీజాతియందు కలవు. ఇట్లయ్యు చాల నపాయకరమగు జాతిగ దలంపఁబడుచున్న జాతియైయున్నది

౧౦. St. Barnard- చాల తెలివి తేటలు గల గొప్పజాతికుక్క. ఆపదం జెందినవారిని రక్షించు తెలివిలక్షణములు గలది. ఆల్ప్సు పర్వతములపై శాలినడకమార్గముల మంచుచేఁ గప్పఁబడిన మనుష్యుల నెందఱినో కాళ్ళతో మంచునుద్రవ్వివైచి బయలు దేరదీసిన ప్రఖ్యాతిగలజాతి. దీనిని Giant Mastiff అనియు నందురు.

౧౧. Bull Dog- ఇది నశించుచున్నజాతి. తొల్లిటికాలమున ఎద్దులు మొదలగు జంతువులను వేటాడుచుండనీవేరుగల్గెనట. మిగులనహంకారమును ముక్కోపముగలజాతి. తెల్వితేటలు తక్కువ. అపాయకరమగుజాతి. కావలిగాయను పయోగించుదు.

౬ టెర్రియర్ (Terrier) జాతి కుక్కలు. ఇవి ౧౦ జాతుల అంతర్భేద జాతులుగలవి.

౧. Fox Terrier జాతి- ఇది ఇంగ్లాండు దేశపుజాతి, ఇంగ్లాండుదేశము జాతియని రెండుభేద జాతులం గల్గియున్నది. అందొకొక్కటి Rough haired జాతియనియు Smooth haired జాతి యనియు తిరుగ రెండేసి భేదజాతులయి మొత్తమున నాల్గుభేద జాతులుగ నున్నది. ఇందు Irish rough haired జాతిని wire haired dog అనుటయుఁగలదు Scotch smooth haired జాతిని High land Terrier అనియునందురు.

౨. Skye terrier-ఇందు మెత్తనిబొచ్చును గరుకుగల బొచ్చునుగల రెండుజాతులు కలవు. మెత్తనిబొచ్చుగల జాతికుక్కల చెవులు వ్రేలాడు చుండును. గరుకుబొచ్చుగల జాతికుక్కల చెవులు పైకిలేచి సూదిగొనదేఁరియుండును.

3. **Yorkshire Terrier**- శరీరమంతటను దీనికి నాల్గు లేక ఐదంగుళముల పొడవుగల వెంట్రుకలు దట్టముగ నుండును.

౪. **Griffons**- ఇందు నల్లసిరంగుగల జాతియు Tan రంగుగల జాతియు, రెండుజాతులు కలవు.

౫. **Kerry Blue Terrier.**

౬. **Airedale**- బలమైనజాతి.

౭. **Maltese.**

౮. **Mexican lap dog.**

౯. **Poodle Terrier**- ఇది ఫ్రెంచిదేశపు కుక్క. తెలివితేటలుగలజాతి

౧౦. **Toy Terrier**- అనేక భేదజాతులిందుగలవు. అన్నియుం జిన్నజాతికుక్కలే.

ఇంకనూ Duch Tail less dog అనియు, Sheep dog అనియు, Dachshund జాతికుక్కలనియు, Dandie dinmount అనియు నెన్నియో జాతికుక్కలన్నియు వేత్వేఱుదేశములందున్నవి Dandie dinmount జాతి కుక్కల చర్మము వసులుగ వ్రేలాడుచున్నటులుండును. పొట్టిజాతి- Pikingese అనంబడు కుక్క చీనాదేశమున Pekin నగరమునను ఆప్రాంతములందునను కలదు. ఇది స్పానియల్జాతియని కొందఱిరి కాని, స్పానియల్జాతి లక్షణములెవ్వియు దానియందు గానరావు.

మరియు Scottish deer hound అనంబడు మృతక వెంట్రుకలుగల మోటకుక్కజాతి యొకటియు, Italian Whippet అనంబడు రోముదేశపు (ఇటలీ) కుక్కజాతియు, Slughi అనంబడు పారసీకదేశపు కుక్కయు, గ్రేహౌండు తెగకుం జెందినవిగ పోల్చుచున్నారు. కాని స్పష్టమనుట కింకను పరిశీలకులకు ధైర్యముచాలకున్నది. భరతదేశమునను కొన్నిజాతుల కుక్కలున్నవి. కాని సరియైనపేర్లు తెలియరావు.

కుక్క కాటుకు చెప్పుదెబ్బ — ఆంధ్రలోకోక్తి.

కుక్కగులాబి చెట్టు — దీనిపేరిటుల నుండుటకు కారణము ఆంగ్లమున దీనికి Dog Rose అని ఊరుటయుని తోచెడిని. దీనికి తెల్గింటిపేరు తెలియరాకున్నది ఇది కుక్కలతో గాని గులాబీతోగాని ఏసంబాధము కలదికాదు. దీని వేరురసము, చెక్క రసము, లేక సమూలకషాయము వెఱ్ఱికుక్కకాటు విషము (Hydrophobia) నివారించు నందురు.

కుక్కగొడుగు — పుట్టగొడ్గులు చూడుడు.

కుక్కచిలుకకూర చెట్టు — దీనిం గూర్చి అంతగా తెలియదు. ఇది కారముగ వెగటుగ నుండుననియు, వ్రణములు, గురదలు నివారించుననియు నందురు

కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదంజనినట్లు — ఆంధ్రలోకోక్తి.

కుక్కతోక వంకకుదరదు — ఆంధ్రలోకోక్తి.

కుక్కతోకాడించుట - కుక్కకు సంతోషమో లేక కృతజ్ఞతయో గల్గినతరి తోకాడించును. ఇందుకుం గారణము దాని యుద్దేశ్యములను అది మనస్సునను దాచుకొనలేకుగనుకనే. అట్లే కుక్కకు దురద గల్గినతరి వెనుకకాలి గోరుతో గోకుకొనుట పరిపాటు. మనము కుక్కశరీరమం దెచ్చటనైనను గోకితిమేని అది దాని వెనుకకాలితో గోకుకొను చున్నట్లు అభించుకొను చుండును.

కుక్క దొరికితే బెడ్డ దొరకదు, బెడ్డ దొరికితే కుక్క కు దరదు, రెండు దొరకితే దివాణం వారి కుక్కవుతుంది - (ఇక కొట్టడపుమనస్సు తీర లేదని భావము). ఆంధ్రలోకోక్తి

కుక్కను అందలంలో కూర్చుండ బెట్టితే కుచ్చులు తెగగొరికినదట – ఆంధ్రలోకోక్తి.

కుక్కను పెంచితే గంపైడె కూటి కుండలకు చేటైనట్లు - ఆంధ్రలోకోక్తి.

కుక్కను సింహాసన మెక్కిస్తే చెప్పులంజూచి క్రిందికి ఉరికినట్లు - ఆంధ్రలోకోక్తి

కుక్క నోట్లో కర్ర పెడితే లొళ్లు మంటుంది ఆంధ్రలోకోక్తి

కుక్క నోటిలోవన్నీ గొగ్గి పళ్లె (నోటిపండ్లు) ఫలములు కావు. ఆంధ్రలోకోక్తి.

కుక్క పిల్లుల జాతివైరము — ఈవైరము తెలుచుగ నేటికిని యొకపిల్లిం జూచె నేని కుక్క వెంటదరుముటవలన నెఱుంగు చున్నాము. ఈవైరమునకు కారణ మక్కర లేదు. తొల్లింట నవి కలహించియు నుండ నక్కరయును లేదు. ఇది పిల్లుల పూర్వులకు కుక్కల పూర్వులకు తొల్లింటికాలములనేఘో ఘోరవైరము లుండి యుండవలయు ననియు, ఆవిరోధభావము రెండుజాతులందు నైసర్గికముగ బరిణమించి స్వభావముగనయ్యెనని యుం గొందఱు తలంతురు. ఇంకగొందఱు కుక్కకు వేటస్వభావము లక్షణమనియు, అట్లే తనకుం బలహీనముగ గన్పడు పిల్లిపై నుంకించి దరుముకొనిపోవుచుండు టకుంజాలిన కారణమనియు తలంతురు. కాని, కొంటిని కల్పి యొకే గృహమున పెంచితిమేని కుక్కలు పిల్లులు మైత్రిం గలసి మెలసిమెలంగుట జూడగలము.

కుక్క పొగాకు చెట్టు — దీని తొల్లింటిపేరు తెలియదు. ఆంగ్లమున Wild tobacco అని కొంద అనెదరుగాని ఆపేరు సరి కాదని తోచెడిని.

దీనిరసము లేక సమూలకషాయము- కఫము, చలిజ్వరములు వీటిపై చక్కగ పనిజేసి యాపు ననియు, ఇంచుక కాకయు, విరేచనబద్ధము కల్గించు ననియు నందురు. మఱియు ఈ చెట్టును నూరి కట్టిన వ్రణములలోని క్రిములు మృతినంది శుభ్ర పడునందురు.

కుక్క వేషంవేస్తే మొఱగక తీరదు — ఆంధ్రలోకోక్తి.

కుక్షి పరిమాణము — ఆయుర్వేద మానము చూడుడు.

కుక్కుటధ్వానన్యాయము — కోడి కూత రాను రాను అధికమగుచు హ్రస్వము

దీర్ఘమై, దీర్ఘము ప్లుతమై పరిణమించెడిని. ఇట్లే పరాహ్ణచ్ఛాయా న్యాయము (మధ్యాహ్నమునకుం బిదపకాలము పరాహ్ణ మనిపేరు). అపరాహ్ణమందలి నీడ క్రమముగ పెద్దది యగు నని భావము.

కుక్కుటపాదగిరి-బీహారములోగయకు తూర్పుగా ౧౬ మైళ్ల దూరమునం గల వజీర్గంజి యనంబడు పురమునకు ఈశాన్యముగా మూడు మైళ్ల దూరమున గల కుర్కీహార్ అనంబడు గ్రామముకడ నున్నది. దీనికి కోడికాలుపాదము వలె మూడు శిఖరములుంట నీపేరయ్యెనట. కుర్కీహార్న కొక మైలుదూరమునందు గల నీశిఖరములపై మహాకాశ్యపుండను బుద్ధశిష్యుని మాహాత్మ్యములను కొన్ని జాపెనందురు.

ఈయన బుద్ధభగవానునిశిష్యుఁడు. ఇటనేనిర్వాణపథ మందెను.

కుక్కుటాసనము — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన ఆసనములలో నొకటి.

పద్మాసనమున కూర్చొని తొడలకును, పిక్కలకును మధ్యనుండి చేతులు క్రిందికిదూర్చి నేల కానించి వాటి ఆధారముపై నట్లే శరీరమును పైకి లేవనెత్తుట కుక్కుటాసన మనఁబడును.

దీని యభ్యాసమున జఠరాగ్ని బలపడి, నిద్రాలస్యములు తగ్గి నాడులు శుభ్రతచెందునని చెప్పఁబడినది.

కుక్కు ద్వీపములు (Cook Islands) - వీనిని హెర్వేఆర్చిపిలెగో అనియు ననెదరు. పగడపుచట్టువలన నేర్పడినవి.

న్యూజిలండులోని ఆక్లాండునకు ఈశాన్యదిక్కుగా ౧౬౮౦ మైళ్ల దూరము. ఇందు రోరోటాంగా యను పేరుగలది పెద్దద్వీపము.

కుక్కుద్వీపములు ౨౮౦ చతురపు మైళ్ల వైశాల్యము కలవి. క్రీ. శ. ౧౯౦౧ లో న్యూజీలండు వశమైనవి.

కుగ్గిరశాఖ క్షత్రియులు — క్షత్రియకులము చూడుఁడు.

కుచంచలి కూర — దీనిఁగూర్చి యంతగా తెలియదు. ఇదియు చంచలి కూర సంబంధమేనని కొందఱును, కాదని కొందఱును అనుచుందురు. దీని యాకులు పొడవుగ నుండు ననియు, గురుత్వముగ నుండి గ్రాహిణి, నీరసమును గల్గించి నేత్రరోగములను బలపర్చు అపథ్య పదార్థ మనియుఁ దెలియుచున్నది.

కుచేలుఁడు — శ్రీకృష్ణుని బాల్యస్నేహితుఁడు. ఎక్కువ సంతానముగల విప్రుఁడు. ఈతఁడు బ్రహ్మవేత్తయు, జితేంద్రియుఁడయ్యు దారిద్ర్యభరమున తనపిల్ల లనుభవించు లేమికి నోర్వజాలక అటుకులంగొని శ్రీకృష్ణుం దర్శించ నాతఁడు కనుంగడు యాదరణము నెఱపి మహదైశ్వర్యవంతునిగ నొనర్చెనని చెప్పఁబడినది. కుచేల శ్రీకృష్ణులు సాందీపుని యొద్ద సహాధ్యాయులని కూడ చెప్పఁబడినది.

కుటికా నది — దీని నిప్పుడు కోశిల యనుచున్నారు. రామగంగానది యొక్క తూర్పుశాఖానది, రోహిల్ఖండము, అయోధ్య పరగణాలగుండా ప్రవహించు నది. రామాయణము అయోధ్యకాండము ౭౧ యందు దీని ప్రశంస కలదు.

కుటిల గోత్రము – భరద్వాజ ఉపగణము చూడుఁడు.

కుటిలానది — కుటికానది చూడుఁడు.

కుటీచక సన్యాసాశ్రమము — ఆశ్రమ చతుష్టయము చూడుఁడు.

కుట్టుపని (Sewing) — ఆంగ్లులు కుట్టుయంత్రమును మొట్టమొదట క్రీ. శ. ౧౭౯౦ సంవత్సరమున Thomas Saint అనునాతఁడు కనిపెట్టెనని యందురు గాని, ఇప్పుడు వాడుకయందున్న యంత్రపుపోలికయే దానికి లేదని పెక్కండ్రనెదరు తరువాత Mr. Elias Howe అనునాతఁడొక యంత్రముం జేసెనట. అది Chain Stitch యంత్రమట. పిదప క్రీ. శ. ౧౮33 సంవత్సరమున Mr. Walter Hunt అనునాతఁడు Lock Stitch యంత్రమును రచించెనట. అట్లు నానాఁటి కభివృద్ధులం జెంది ఇప్పుడు వాడుకయందున్న రకముల కుట్టుయంత్రములు బయలువెడలినవి.

కుట్టుపనివాండ్రు కుట్టుయంత్రములను రెండు ముఖ్యభేదములు కలవిగ వివరింతురు. అవి యిండ్లయందు చులకనగ వాడుకొనుచుండునవి

Shuttle యంత్రములందు, కుట్టుటమె వ్యాపారముగా గైకొనిన పనివాండ్రును, తోలుపనిజేయు జోళ్ళు మొదలగు కుట్టుపనివాండ్రును ఉపయోగింపు చుండు బరువగు పెద్ద పనిముట్లు Spool fed Threading యంత్రములై యున్నవి. ఇటీవల నీకుట్టుయంత్రములను విద్యుచ్ఛక్తి వలన పని చేయింపఁదగినట్లు చేయుచున్నారని తెలియు చున్నది ఇంకను తోలుపనులు చేసి Gloves చేయుట మొదలగు వేర్వేఱు పనులకు వేర్వేఱు యంత్రములు చేయఁబడుచుండుట జూచు చున్నాము.

ఆంగ్లవిధానమున కుట్టుపనియందు ముఖ్యము లగు భేదములు గొన్ని

౧. Back stitch- ఇది 'లాకుస్టిచ్' గాని యంత్రోత్పాదమే ననియెదరు ఇది బలమగు కుట్టు అనియు, ఎక్కువ ఉపయోగమనియు నను చున్నారు. ఎక్కువ ఒత్తిడియు, భారము వహిం చుటయే గల్గు తావులు దీకుట్టు చాల బలముగ నిలచును. కాని అందమైనదియు, త్వరితముగ పని నడచునదియుఁగూడ కాఁగా, భారవాహక మగు గట్టి కుట్టుగాన అట్టి పనుల కుపయోగింపఁ బడును.

౨. Blanket stitch- ఇది అందమగు కుట్టుపని. చీలిపోయి పోగులూడిపోవు అంచు లను మడచి కుట్టి భద్రపఱచుట కెక్కువ ఉప యోగింపఁబడుచున్నది. గుండీల కాజాకన్నములు ఈకుట్టుపనితో భద్రకఱచబడును.

3. Cross stitch- ఇది సర్వసాధారణ ముగ వాడఁబడుచున్న కుట్టుపని. చులకన పని- అతివేగిరము పోగులు విస్తారముగ నూడిపోవు గుడ్డలకప్పు తక్కిన సామాన్యపుబట్ట యంచులను మడచి కుట్టి భద్రపర్చుట కీకుట్టుకుట్టుచుందురు.

౪. Felling stitch- ఇది అంచులు భద్ర పఱచుట కుపయోగించుచున్నారు. అతివేగిరము పోగులు విస్తారముగ నూడిపోవు గుడ్డలకు దీనిని కుట్టుచుందురు అందుచునది పోగులు జారి పోకుండ కుట్టు అని పేరందినది.

౫. Running stitch- ఇది అందమైన కుట్టుపని కొందరగా కావలసిన కుట్టుపనులకిది యనుకూలించును కాని ఎంతమాత్రము దిట్ట ముగు, బలముగు కలపనికాదు. ఒకతావున కుట్టు జారియూడినచో అంతటను అట్లేజారుటలే ప్రత్యక్షము యూడిపోయి కుట్టు విడిపోవుట సహజము. Basting stitch పనియు, ఈ Running stitch పని సాబాధమైనదే.

౬. Chain stitch-

౭. Feather stitch-

౮. Herring bone stitch-

ఇవి మూడును అలంకారపు కుట్టుపనులు అలంక రించుటకై ఉపయోగించుచున్నారు

౯. Tatting stitch- ఇది ఆంగ్లేంటికాలపు పని విక్టోరియా మహారాజ్ఞి పాలనా ప్రారంభ కాలమున అలంకారార్థముగ చేయుచున్న పని యట ఇది ఇక్కాలమున ఆంగ్లేయనూదే మాత్రే గాయునదట. ఇంక ఆంగ్లవిధానమునియు, ఫ్రెంచివిధానమునియు రెండుభేదము లుండెడివట. ఇది పిదప Crochet పనియందు లీనమైపోయిన వని యనుచున్నారు

మఱియు నీయాంగ్లవిధానపు కుట్టుపని గూ ర్కింద వివరింపఁబడిన విధముల పనులు ప్రాచారం బడినవి. అవి అంతర్భేదపు కుట్టుపనులని ఎఱుఁగునది.

1. Aiglet work- Aiglet is a metal tag of a lace.
2. Basque work- Working a small circular tail piece to short jacket worn by ladies.

3. Baste work- To hold together lightly with large stitches, preliminary to permanent sewing.

4. Bodkin work - Rounding the holes of eyelets or button holes with a bodkin

5. Braid work - Trimming with a plaited cord This cord is generally made of Mohair, or Silk, or Gold thread or silver hread.

6. Cobble work - to draw together with a needle (drawn carelessly).

7. Crimp work - to gather or crease in a regular pattern.

8. Eyelet work - making small round threading-eye edged either with metal or with a button hold stitch.

9. Facing work - Either linings or trimmings in the fronts of uniforms and coats etc.

10. Fancy work - Needle work composed of ornamental stitches etc.

11 Fly fronted work - having a flap over the buttons so that they may not appear to all.

12. Gathering work - Pleating regularly (drawing in) over an area by means of a running stitch

13. Goose work - working a heavy pressing iron with a sharp nose (specially used for this work by Tailors).

14. Gore work – This is otherwise called gusset work, to insert into a garment, a wedge shaped piece in order to enlarge the whole or a portion of a garment.

15. Hair cloth work - Hair cloth is an uncreasable canvas made from a mixture of cotton and horse hair used for giving body to coats.

16 Italian cloth work - Italian cloth is a hard wearing form of sateen cloth used for linings of coats.

17. Kilting work - to pleat liberally like a kilt.

18 Patch pocket work - to stitch pocket on to the out side of a garment instead of being jetted into it.

19. Placket work- This is also called plaquet work to slit down the side of a skirt closed by press fasteners or hooks.

20. Reverse work- or Lapel work- to fold forward a portion of garment so that the lining or inside portion is visible

21. Soye work - Soye is a hole into which a sleeve head is sewn.

22. Seam work - Sewing the two edges of a cloth together

23. Stay tape work - to fasten round the inside edge of a Coat or round a pocket-mouth- a narrow linen or heavy tape to keep it from stretching.

24. Smocking work– This is an ornamental gleating work.

25 Tacking Work– Holding in place by pinning or basting work, preliminary to stitching.

26 Tuck work - is a pleat held in place by stitching.

కుట్టుయంత్రము (Sewing Machine) —బట్టలు మొదలగు వాటిని కుట్టుట ఆది



కాలము నుండి ఎల్లదేశము లందు సర్వము చేతిపనిగనే యుండెడిది. ఈ పనిని యంత్రముచే చేయించు ప్రయత్నము మొదట ౧౭౯౦ లో ఇంగ్లాండు దేశమున థామస్ సెయింటు అను

నాయన యొకర్చి యొకయంత్రముం జేసి Patent చేసికొనెను.

పిదప ఫ్రాన్సుదేశమున ౧౮౩౦ సంవత్సరమున Barthelemy Thimonnier అను నాయన మరియొక యంత్రముం జేసెను. ఇది కొంత యభివృద్ధి నంది నడిగనే యుండెను.

శ్రీ శ. ౧౮౪౧ లో Newton Archbold అను నాయన ముఖ్యముగు కొంత యభివృద్ధితో వేఱొక కుట్టు యంత్రమును రచించి బయలు బెట్టెను. ౧౮౪౬ లో Elias Howe అను నాయన లాక్ స్టిచ్ పద్ధతిగ వేఱొక యంత్రమును రచించి పేటెంటు గైకొనెను. కాని వేఱొక అమెరికాదేశపు పరివారు Hunt అను పేరుగలవాడు ఈపద్ధతినే తలపోయుచు చేయుచూని యుండెనట.

Howe గారి యంత్రమునకుం బిదప A B Wilson అను పేరుగల వేఱొక బుద్ధిశాలి Four-motion feed పద్ధతిని మఱియొక రకపు కుట్టుయంత్రమునురచించి వాడుకలోనికిం దెచ్చెను. నేటికిని ఆపద్ధతి మార్గముల ననుసరించుచు కుట్టుయంత్రములు చేయుబడుట గానవచ్చు.

రాను గాను అనేక అభివృద్ధులనంది చేయుంబడుచున్న ఇక్కాలపు యంత్రములు అనేకములుగ గానవచ్చుచున్నవి. ఇక్కాలపు కుట్టుయంత్రములు Buttonholing, Embroidery-work, Hemming Darning మొదలగు కష్టపు విస పనులంగూడ చేయుచుండుట గానవచ్చును. ఇంకొక్క సంగతి జ్ఞాపకముంచుకొనదగినది కలదు. తక్కిన అన్నిపనులకు కుట్టం బడు బట్టలు, తోళ్లు మొదలగునవి కుట్టు యంత్రము గూడా నవ్వలకు నడచుచుండ తివాచీలు కుట్టు యంత్రములు వాటిపైననె సంచరించెడిని.

దీనిని అమెరికా దేశపు యంత్రకారుఁడగు Mr. Elias Howe అను నాయన శ్రీ. శ. ౧౮౪౧ వత్సరమున అమెరికా దేశమున Cambridge Mass అను చోట రచించి కనిపెట్టెనట. తరువాత చాల నభివృద్ధి పఱ్చఁబడినవి.

కుఠారచ్ఛేద్యస్యాం గుర్వాన్నఖచ్ఛేద్యం నపందికేతి న్యాయము - గొడ్డలితో ఛేదింపదగిన దానిని తాను గోళ్లతో ఛేదింపఁ గలనని బుద్ధిమంతుఁ డనుకొనరాదని భావము.

కుడ్యం వినాచిత్ర కర్మేవ ఇతి న్యాయము — గోడ యుండిన దాని పై చిత్రములు వ్రాయవచ్చును. గోడయే లేకుండిన దేనిపై చిత్రించుట? అనూహకుని భావము.

కుద్యాక్షిగోత్రము — అగస్త్య ఉపగణము చూడుఁడు.

కుడిచేతివాటము - దీనికి పండితులు అభిప్రాయ భేదములం గల్గి యున్నారు. మానవ శరీరమున బలహీనమగు మనస్సు ఎడమ వైపున నుండునని, బలముగల కుడివైపు తనకు ధైర్యమైన స్థానముగాన దాని నేపఱనైన నుపయోగించుట తరతరములుగమానవస్వభావలక్షణమైయుంట, నాలక్షణమే పసిబాల యందునను గల్గి యున్నదనియు కొంద అనుచున్నారు.

ఇంకఁ గొందఱు, పసిబాల తను పెద్దలనుండి గూడ లక్షణముల నేర్చునంతటిదిగ తనను పెంచు పెద్దవారి శరీరములచే నాకర్షింపఁబడి లోబడి యున్న దనియు, పెంచు తల్లి, తండ్రి మొదలగు వారు కుడిచేతి వాటముంగల్గి యుండుటగాన, పసిబాలయు, దానినే ప్రదర్శించిన ప్రదర్శించుముగాని వాటము జన్మతః కలుగదనియు, ఇంకను కొందఱు ఎడమచేతి వాటముగల వారిని మన ముప్పుడప్పుడు చూచుచునే యున్నారమనియు, ఈ సంపర్కపు అలవాటు మునిరి పెద్దమైన పిదప వాటమూ ననియు నందురు.

ఇంకను రెండువైపుల సమానముగల వాటముగల వారుండుట (Ambidextrous people) అరుదు. కుడి యెడమల భేదము లేకుండగనే వాటము గలవాఁడు సవ్యసాచియని వాడుకయందున్నది.

కుడుక్క- తాళము — తాళములు చూడుఁడు.

కుడుములు వండడంచేత గాని ఆడుదీ కూనిరాగం తీయలేని మగవాడూ ఉండరట — ఆంధ్రలోకోక్తి.

· **కుడువబోతూ రుచులడిగినట్లు**- ఆంధ్రలోకోక్తి.

కుతకుకోలుక దేశము — కులింద చూడుఁడు.

కుతుబ్మీనారు స్తంభము — ఇది ఢిల్లీనగరపు పరిసరముల కుతుబ్ మశీదుకడనున్నది ఎత్తు ౨౩౮ అడుగులు. ఐదు అంతస్తులం



గల్గినది. ఇట రాజ్యమేలిన బానిసరాజు(Slave kings) లలో మొదటివాఁడగు కుతుబుద్దీను ఐబెక్కుగారు దీనిని నిర్మాణము జేసెనని లోగడతలంపబడుచుండెను. ఈ యభిప్రాయమునే ఐరోపాదేశస్థులు కొందఱామోదించిరట.

ఇటీవలి పరిశోధన లీతలంపు సరికాదనియు దెల్పుచున్నవి. ఇది యాదిని ఇట నింద్రప్రస్థ రాజ్యమేలిన చౌహాన్ (చతుర్హస్త) నృపతి పృథ్వీరాజు యజ్ఞశాల ప్రదేశమనియు, దీనినంటియె నిర్మాణంబడియున్న కుతుబ్మశీదు మహమ్మదీయమత ఆచారము మేరకు పాడుదేవాలయముల పదార్థములచే నిర్మింపంబడెననియు బలముగు వాడుక యీప్రాంతమందు వ్యాపించియున్నది.

శార్స్టీఫెను పరిశీలకుఁడు రచించిన ఢిల్లీ చరిత్రయందు కుతుబుద్దీన్ భూపతి మొదటియంతస్థును కట్టించెననియు, తక్కినదానిని సుల్తాన్ షాంషుద్దీన్ అల్తముష్‌గారు నిర్మాణఁజేసిరనియు అభిప్రాయపడియున్నారు. విన్సెంటు స్మిత్తు పరిశీలకుఁడును ఈయభిప్రాయమునే ఆమోదించెను. సర్ సయ్యాదు అహమద్ పరిశీలకుఁడు అంతయు అల్తమూష్ సుల్తానుగారే నిర్మాణఁజేసియుందురని అభిప్రాయపడియెను. ఇంకఁ గొందఱు పరిశీలకులు ఇటీవల అమీర్ సేనాని ప్రభువగు కుతుబుద్దీన్‌గారిపేర ప్రారంభించి మొదటి అంతస్థు కట్టించిరనియు, తరువాతి మూఁడంతస్థులు ఇంచుకలోపముగ సుల్తాన్ షాంషుద్దీన్ అల్తముష్‌గారవలంబించికట్టించిరనియు, తక్కిన నాల్గవఅంతస్థు కడభాగమును ఐదవ అంతస్థును ఫిరోజు తుగ్లఖ్ భూపతిగారు కట్టించిరనియు, బయల్పఱచిరి. ఎవ్వరునిర్మించినను దీనింగాంచిన గొప్ప గొప్ప పరిశీలకులు దీనిఁగట్టిన పనివాండ్రు హిందువులగుట హిందూకట్టడముల లక్షణములింకు లేకపోలేదని యనుచున్నరు.

ఇంతదనుక పరిశీలనలనుండి తేలిన ఫలితముగ నిది బాగ్దాద్ నగరప్రాంతములనున్న ఉష్ పుర నివాసియగు క్వాజా కుతుబుద్దీన్ భక్త్యార్ కాకీ మహాత్ముఁడు గొప్పభక్తుండై పెక్కండ్రు శిష్యుల నాకర్షించుచుండెననియు, వారియందు అఘనులకు భక్తి మెండనియు, వారి శిష్యులలో నొకరగు సుల్తాన్ షాంషుద్దీన్ అల్తముష్‌గారు కట్టించి ఆమహాత్ముని పేరంబరగునటుల నేర్పఱచెననియు, ఆమహాత్మునిపేరే దీనికివాడుకయయ్యెననియు నై యున్నది. మరియు నీ స్తంభము కుతుబ్షాహిబులాత్ పోలిక నున్నదందురు.

ఒకతరి సుల్తాన్ షాంషుద్దీన్ అల్తముష్‌గారి పాలనకాలమున మహాత్ముండగు కుతుబుద్దీన్ భక్తియార్కాకీగారికి షేకుల్ ఇస్లాం గౌరవ

పదవి నీయ ప్రార్థించిరటగాని సర్వార్థత్యాగియగు కుతుబుద్దీన్ మహాత్ముండక్కర లేదనుచుండ్రైకొన లేదని పెక్కండ్రకు బలమగునమ్మకము కలదు.

కుతుబ్మీనారుపై కుతుబుద్దీననియు, సుల్తాన్ మయాజుద్దీననియు రెండుపేర్లు గానంబడుచున్నవి. వీటిని అల్తమష్ గారే చెక్కించియుండిరందురు. ఇవి కుతుబుద్దీను యొక్కయు, ఒకప్పుడు తనకు యజమానుండుగా నున్న వారి పేరైయుండిన సుల్తాన్ మయాజుద్దీన్ గారి యొక్కయు పేర్లని తలంచుచున్నారు

Vincent A. Smith C I. E, M A. Oxon & Dublin పండితుండు తన Oxford History of India Page 223 యందు కుతుబ్మీనారు ఇరువదిపదు హిందూ దేవళముల సామగ్రితో నిర్మింపబడినటుల చెప్పబడుటం గూర్చి వివరించెను ఇక్కాలమున నిది ఢిల్లీ యందు చూడందగిన చిత్రములలో నొకటిగ నున్నది.

కుతుబుద్దీన్ ఐబెక్ క్రీ. వె ౧౨౦౬-౧౨౧౦ యును, ఫిరోజుతుగ్లక్ ౧౩౫౧ ౧౩౮౮ యును, పరిపాలనకాలములుగాను కుతుబ్మీనారు స్తంభము క్రీ. వె. ౧౨౦౬ మొదలు ౧౩౮౮ వఱకుగాని, ఆమధ్య కాలములందు గాని నిర్మింపబడినట్లు తేలుచున్నది.

కుతుబ్ వంశ నృపులు — తొల్లింటి బహామనీ రాజ్యము క్రీ. వె. ౧౫౧౮ లో నైదు చిన్న రాజ్యములుగ చీలుటతో నేర్పడిన రాజ్యములలో నొకటియగు గోలకొండ రాజ్యమునేలిన మసల్మాను నృపులు. వీరు మొగలాయీశాఖ వారగు ఇప్పటి హైదరాబాదు నృపుల పూర్వులకోడి రాజ్యమును గోల్పోయిరి.

కుత్స గోత్రము — హారిత ఉపగణము చూడుండు.

కునింద దేశము — కులింద దేశము చూడుండు.

కుపథ దేశము — భరత దేశమునకు వాయువ్యదిశనుండు కొండదేశములలో నొకటి. హ్యూయనత్సాంగు దీనిందర్శించి తన దినచర్యయందు కియెపాన్ అని వ్రాసెను ఇది కబంధ దేశమని కొందఱు పొరబడిరి కాని కబంధ కానేరదు. మత్స్యపురాణము ౧౧౩-౪౪ యందు కుపథ దేశ ప్రశంస కలదు

కుపిత గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుండు.

కుప్పందగులబెట్టి వేలాలు ఏరుకు తినేవాండు — ఆంధ్రలోకోక్తి.

కుప్పింటచెట్టు — లా. Acalypha indica ఇంగ్ల. Indian Acalypha. సం. పేరు సరియైనది తెలియకుగాని పెక్కండ్రు మార్జాలచెట్టు పేరగు హరితమంజరియని వాడిరి దీనికి కుప్పిచెట్టనియు, పుప్పింటిచెట్టనియు నానుక పేరులు కలవు అరవమున కుప్పామేని యనెదరు. దీని యాకు మార్కండ యాకుం బోలియు పొడవుగను, అంతకన్న నెక్కువ మృదువుగ నుండును.

దీని వేరు కషాయము, ఆకుల కషాయము విరేచనములు, వమనము గల్గించును గాన, వైద్యులు కొంచపు మోతాదును జాగ్రతగా వాడెదరు. ఆకులు, సున్నము లేక ఉప్పుతో నూరి పైనవేసి కట్టిన గజ్జి, చిడుము, తామర, తీట, పల్లికలు మానునందురు. మరియు తేలు, జెఱ్ఱి, పుడికొన, కందిరీగలు, తేనటీగలు కుట్టిన బాధ నిలుచును. మరియు మేహవాతపునొప్పులు నివారణమగును. పురుగులు పట్టిన పుండ్లు మానును. సమూలచూర్ణము లోనికిచ్చిన ఉబ్బసము, వగరుపు, క్షయ, క్రిమిరోగము నివారణ

మగును. మరియు ఖర్జూరచెట్టునకుం గల గుణములు గలవని కొందఱనెదరు.

కుఫీ వ్రాత — ఇది అరబ్బీదేశపు భాషకుం జెందినది. బహు పురాతనమైన దంపరు. మెసపొటేమియాదేశమునందలి కుఫా యను స్థలమీ వ్రాతకు ప్రధానస్థానముగా నుంట చేసంది నది. ఖురాను పాతప్రతులు కొన్ని ఈ కుఫీ వ్రాతలోనున్నవి బయల్పడినవి.

అరబ్బీ ప్రాగ్దేశములందు నెష్కి వ్రాతవిధానమును, అరబ్బీపశ్చిమదేశములందు మగ్రేబ్ కర్సివ్ వ్రాతయు, ఆదిని వాడుకయందుండె ననియు, మగ్రేబ్ కర్సివ్ కుఫీయొక్క పరిణామమే ననియుం దెలియుచున్నది.

కుబేరుఁడు—యక్షులకు ప్రభువు. అలకాపురి రాజధాని. ఉత్తరదిశాధిపతి. శివభక్తుఁడు. అసమానమగు ధనాధినాథుఁడు. తండ్రి విశ్రవస్సు, తల్లి ఇలబిల గాన నితనికి ఐలబిలుఁడనియుం బేరు కలదు. భార్య పేరు చిత్రరేఖాదేవి. కుమారులు నలకూబరుఁడు, మణిగ్రీవుఁడు.

అష్టదిక్పాలకులలో నొకఁడు వాహనము గుఱ్ఱము, ఆయుధము ఖడ్గము. నరవాహనుఁడు, కుబేరుఁడు గుహ్యకులకుంగూడ ప్రభువు. మరియు రాజాధిరాజని బిరుదముగలవాఁడు.

కుబేరుని తండ్రి పేరు విశ్రవణుఁడు గాన కుబేరునకు వైశ్రవణుఁడనియు వాడుక నామము కలదు.

కుబ్జానది - నర్మదా నదిలో సంగమించు చిన్ననది. దీని ప్రశంస పద్మపురాణము భూమి ఖండము ౬౩ యందు కలదు.

కుబ్లైఖాన్ — ఈయన చీనాదేశమేలిన మొదటి మంగోలు చక్రవర్తి. జంఘిస్‌ఖానుని మనుమడు. జన్మము ౧౨౧౬ అనియు, రాజ్యమునకు అధిపతి యగుట ౧౨౬౦ అనియు, మృతి ౧౨౯౪ అనియు చెప్పంబడినది. ఇతఁడు ౧౨౬౦లో చీనా ఉత్తర భాగములను, ౧౨౭౯ చీనా దక్షిణభాగములను స్వాధీనపఱచుకొనిన వాఁడనియు, ౧౩౬౮ వఱకు రాజ్యమును పాలించిన యూఎన్ రాజ వంశమునకు మూలపురుషుఁడనియు, పీకింగ్ నగరమున్న తావుననే ఈయన రాజధాని యుండె ననియు, బౌద్ధమతము తన రాజ్యమున ప్రధాన మతముగ ప్రకటించిన వాఁడితఁడేయనియు, మార్కోపోలో ఈయన కడనే కొలువుండె ననియు జెప్పఁబడినది. ఈతఁడు జపానుపై దాడి వెడల యత్నించెనట గాని సాగరమున మున్నకుండె నందురు

కుభా నది (కాబూల్ నది — ఇప్పటి ఆఫ్ఘనిస్థానమునందున్న నది. హిందూకుష్ పర్వతములందు హెల్మాండు నది జన్మస్థాన ప్రాంతమునందే జన్మించి రాజధానియగు కాబూల్పట్టణము గుండా ప్రవహించుచు భరతదేశము జొచ్చి అటాక్ పట్టణము కడ సింధునదిలో సంగమించును. దీని పొడవు ౨౭౦ మైళ్లని చెప్పంబడినది. దీని ఇప్పటి పేరు పట్టణము నుండియే గ్రహింపఁబడెనో లేక నదినుండియే తత్తీరము నందున్న పురికి గ్రహింపఁబడెనో తెలియరాకున్నది. (కాబూల్ నగరము చూడుఁడు).

ఇప్పుడు దీనిని కాబూల్ నది అనుచున్నారు.



ఆఫ్ఘనిస్థానములోని కాబూల్పురము నుండి ౩౭ మైళ్ల దూరమున కోహి బాబా పర్వత పాదమున సిరిమస్మా యను పేరుగల జలబుగ్గ మున నుండి జనించి ఇతర నదులను గల్పుకొని చని కాబూలు (దీనిపేరే వహించిన పురము) గుండా నడచి భరతదేశమున పాంచాలము జొచ్చి సింధు నదిలో సంగమించును. కుభానది ప్రశంస ఋగ్వేదము ౧౦-౭౫ యందు కలదు.

కుభానది లోయకు నంగ్నిహార్ లేక నిగ్రహార (నవనదుల భూమి) అని యందురు. ఆ

నదులు ౧. సుర్ఖ్ఆద్, ౨ గండమాక్, 3. కుర్రుస్నా, ౪. ఛిత్రియల్, ౫ హిసారక్, ౬. కోట్, ౭ మోముందరా, ౮ కోహ్కోటి, ౯. కాబూల్ ఇందు కడపటిదే ప్రధానమై అన్నిటికీ గతి.

కుమారతంత్ర బాల్యవైద్యము — ఇది లంకారాజ్యమేలిన రావణభూపతి రచించెనని యనుచున్నారు. కానసే ఈ వైద్యగ్రంథము రావణకుమారతంత్రమను పేరంబరగుచున్నది. ఆమహా రాజీగ్రంథమును రచించెనియు, తన స్వకుటుంబమందలి బాలబాలికల కీవైద్యవిధానము వాడుకయందుండెననియు వాడుకకలదు. (ఆయుర్వేదవైద్యము చూడుడు, సిద్ధవైద్యము చూడుడు). ఇందు నందనా, సునందా, పూతనా, ముఖమండికా, కటపూతనా, శకునికా, శుష్కరేవతీ, ఆర్యకా, భూసూతికా, నిర్ఋతాపిలిపిచ్ఛికా కామకా, గ్రహబాధల చికిత్సలు పంద్రెండును, శిశురోగోత్పత్తి కారణములును, స్తన్యపానశిశువులకుం గల్గెడి గ్రహదోషలక్షణములును, కొన్ని యౌషధములును, ఔషధ ప్రమాణములును, కొన్ని కషాయములు మొదలగు ఉపశాంతులును వివరింపంబడియున్నవి.

కుమారధూర్జటి (వేంకటగార్యకవి) — ఆంధ్రకవులలో మధ్యకవులనుగ పరిగణింపఁబడినవాఁడు. పాకనాటి నియోగి బ్రాహ్మణుఁడు. కాళియామాత్య పుత్రుఁడు సుప్రసిద్ధుండగు ధూర్జటికవికి పౌత్రుఁడు. ఆపస్తంబసూత్ర భరద్వాజసగోత్రుఁడు శ్రీకాళహస్తి కాపురము. కుమారధూర్జటి యను పేరు బిరుదమో లేక చిన్ననాటిముద్దుపేరోగాని ప్రసిద్ధికెక్కియున్నది. రచించినది కృష్ణరాయవిజయము. దీనిని శ్రీరామాంకితమొనర్చెను. ఆకువీటి ప్రభుఁడగు చినవెంకటాద్రి నృపాలుఁడు ప్రోత్సహించి యీ గ్రంథరచనం జేయించెనట.

కుమార రాజ్యము — కైరమాలి చూడుఁడు.

కుమార వనము — కూర్మాచల (కుమాన్) దేశపర్వములందుండు వనము దీని గూర్చిన ప్రశంస విక్రమోర్వశీయనాటకము ౪ వ అంకమున కలదు. (కూర్మాచలదేశము చూడుడు).

కుమారశిష్ట గోత్రము — ఆర్య వైశ్యుల గోత్రము (౧౦౨) లలో నొకటి (వైశ్య గోత్రములు చూడుఁడు). కుమారశిష్టసగోత్రము పకాక్షేయ గోత్రము (౨3) దీనిని కొమరశిష్ట, కొమిరిశిష్ట, కొమిరి శేష్ట, కొమర శేష్ట యనియు నందురు. సంస్కృతగోత్రము ఉగ్రసేనస, ఉగ్రసేనగణము, ఆపస్తంబసూత్రము, యజుశ్శాఖ. సమానగోత్రము శౌర్వసేన, భృంగీసుఁడు దేవత, భార్య పూజాంబ, వృద్ధాచలము తపస్థానము, అపూపసరస్సు తటాకము, జపము లక్ష, దీపములు ౬౦, క్షేత్రసఖ్య ౬౦, అన్నదానము, గోంగూరాకు వర్జనీయము.

కుమారషష్ఠి — ఆషాఢశుద్ధ షష్ఠి. కుమారస్వామిపూజ యొనర్తురు పర్వతిథి. (పండుగలు, పర్వతిథులు, వ్రతదినములు చూడుఁడు)

కుమారీనది — బీహారు సంబడివిజనులో రాజగిరికి సమీపముగా శుక్తిమతీ పర్వతపఙ్క్తిలో జనించునదికి కుమారీనది యని పేరు. దీనినిప్పుడు కవోర్హానది యనుచున్నారు. దీనింగూర్చిన ప్రశంస విష్ణుపురాణము ౨-3 యందు కలదు. ఇదిజనించు పర్వతమునకు ఋక్షపర్వతమని పేరట. మఱియు యమునానదినుండి (ఢోల్పూరునకు ౧౨ మైళ్లలో) జనించి సింధునదిలో కలియు నదికిని కుమారనది యనియు, యమునాకుమా-

యనియు, సుకుమారీనది యనియు పేర్లుకలవు. దీనింగూర్చిన ప్రశంస మత్స్యపురాణము ౧౧౩ యందు కలదు. ఇప్పటి కన్యాకుమారీ అగ్ర పరిసరముల నొక చిన్న మెట్టయు, దానినుండి యుద్భవించి, అటనే ఇప్పటి కన్యాకుమారీ దేవ స్థానము కట్టంబడి సముద్రముం జేరుకొనుచున్న జలప్రవాహమునకు కుమారీనది యని పేరుండె ననియు, అక్కాలమున నాపర్వతసీమ పాండ్య భూవిభుల పాలనకులోబడి యుండెననియు, నాపరిసరములనే యెక్కడో రాజ్యపాలనా ప్రధానస్థానముండెననియు, ఇవి యన్నియుగల భూభాగము సముద్రాక్రాంతమై శిలాతలమగు కన్యాకుమారి దేవస్థానము అగ్రముగ నేర్పడి నిలచెననియు సుప్రసిద్ధ విద్యాధికుండగు నొక పరిశీలకుండు వ్రాసియున్నాడు. (తమిళసంగములు చూడుడు).

కుముదగంధ గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుడు

కుముద పర్వతము — రైవతకపర్వతము చూడుడు.

కుముదవతి — వింధ్యపర్వతమున నుత్పత్తియగు ఒకనది.

కుముదాక్షుడు, కుముదుడు - విష్ణుఅనుచరులలో నొకడు. మఱియు కుముగుడును నొక వానరము కలదు. ఇంకను ఒకరాక్షసుడును కుముదుడను పేరుగలవాడు కలడు.

కుమ్మర మొల్ల — ఆంధ్రకవులలో మధ్యకవులందు చేర్చబడిన ఈమె ఆతుకూరి కేసన్నశెట్టి కుమారిత. ఈమె కులాలవంశజాత యని పరంపరగ వాడుకవల్ల తెలియుచున్నదిగాని నిదర్శనములు లేవుగాన అట్లుచెప్పబడినది. నివాసము నెల్లూరివద్ద పడుగుపాడనియందురు. ఆంధ్ర కావ్యముల రచించిన స్త్రీలలో నీమెయె మొదటిది. తరువాతనివాసస్థానము నెల్లూరుమండలము లోని గోపవరమని వాడుకకలదు. రచించినది ఆంధ్రరామాయణము దీనిని మొల్లరామాయణ మని యనుచున్నారు

కుమ్మరిఆవములో కుండలేగాని బిందెలు దొరకవు — ఆంధ్రలోకోక్తి.

కుమ్మర(కుండల)ఆవములో గచ్చకాయ దాచినట్లు – (అనగా వేలి కుండలం బగులచేయునని భావము). ఆంధ్రలోకోక్తి.

కుమ్మరికష్టమంతా ఒక్క దెబ్బకు లోకువ — ఆంధ్రలోకోక్తి.

కుమ్మరిపురుగు వాటము- (కుమ్మరి పురుగు బురదలోఉన్ననుదానికి మన్నుఅంటదు). ఆంధ్రలోకోక్తి

కుమ్మరివీథిలో కుండలనమ్మనేగినట్లు — ఆంధ్రలోకోక్తి. దీనినే "Carrying coal to Newcastle" అను నాంగ్ల సామెతగా భావింపదగును.

కురటకుల గోత్రము – ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్య గోత్రములు చూడుడు).

కురటకుల గోత్రము ఏకార్షేయ గోత్రము ర, దీనిని కోరటుకుల, గోరంటకుల, కరటకుల యనియు నందురు. తొల్లింటి సంస్కృత గోత్రము-హారివల్క్య,హారివల్క్యపగణము, మతంగర్షి, ఆపస్తంబసూత్రము, యజుశ్శాఖ, ప్రమాణ గ్రంథ మాద్య ప్రవరఖండ. సమాన గోత్రము మతంగ, కుమారేశుడు దేవత, భార్య ధరణీసతి. రత్నాచలము తపస్థానము. ధరణీసరము తటాకము. జపము లక్ష, ద్వీపములు ౫౧. క్షేత్రసంఖ్య ౫౦. గజదానము. గుమ్మడికాయ వర్జనీయము.

కురాన్ — ఇది మహమ్మదీయ ఇస్లాం మత ప్రధాన మత గ్రంథము. దీనిని భక్తితో

ఖురాన్ షరీఫనియు, అల్కితాబ్ (The book) అనియునందురు అరబ్బీ భాషయందు 'కుర్,ఆన్' అను పదములకు చదువవలసిన దని యర్థము. ఇది మహమ్మదునకు జిగ్గసుని జీవిత కాలమున జెబ్రెల్ పరిముఖముగ నామహాత్మునకు కిరువది మూడు వత్సరముల కాలమున నుపదేశింపఁబడెను వెల్లడింపఁబడిన దానిని మహాకర్తులకు మత ధర్మ రహస్యముల కీమత పరిభాషయందు హదీత్తులని గాని అట్టివిగాక కురాన్ కేవలము దేవుని ఉక్తులు, మాటలునని చెప్పఁబడినది.

ఇట్టి కురానునందు ఇస్లామ్ (శరణ్య) మతము ప్రతిపాదింపఁబడినది ఇది భక్తి మతము. దీని సిద్ధాంతమున కిమాన్ అని పేరు మఱియు దీనిని విధానము "దీన్" అను పరిభాషా పదముచేఁ బరగెడిని. పరమేశ్వరునకు త్రిసహస్ర నామము లున్నను కురానునందు తొంబది తొమ్మిది తెలుపఁబడినవి. ఒకనాను మీకను లోకమున కనుగ్రహింపఁబడనే లేదు. వీటియందల్లా యను నామమతిశయ పవిత్రతలం గల్గినది మహామాన్వితము రమదాన్మాసము ముప్పది దినములు. పగ లుపవసించుచు కురాను భాగమును పఠించు చునటుల నిమహా గ్రంథము ముప్పది భాగములుగ నొనర్పఁబడినది అట్టి భాగమునకు జుజా అనియు, పారా అనియు పరిభాషా నామములు కలవు. ఇంక కురాను షరీపు స్వతస్సిద్ధముగనే ౧౧౪ అధ్యాయములుగ నున్నది. వాటికి సురాలనియెదరు అవి తెలుపు సంగతులం బట్టి ప్రతి సురాయును దాని దాని ప్రత్యేక నామ సహితముగ వాడఁబడుచుండును. సురా తుల్బకీ యాధ్యాయ మనియు, సురాతుల్ఫతీహా యని పేరులుంట నిందుకు సాదృశ్యములు. ఇందు మొదటి సురా అను దినపు సలాత్ (నమాజు) ప్రార్థనలందు పఠింపఁబడు చుండెడిని.

మహమ్మదు గురుఁడే తన కప్పు డప్పు డుపదేశింపఁబడు కురాన్ భాగములను వేఱ్వేఱు తాళపత్రముల వ్రాయించుచునే యుండెనట. తర్వాతి ఖలీఫా అబూబకరు గారు వాటినన్నిటిం జేర్పించి కూర్పించి యేకగ్రంథముగఁ జేయించిరట. దీనిం గంఠశః వల్లెవేసిన వారిని హాఫిజ్ అను బిరుదమున గౌరవించెదరట.

కురాసాం దేశము — ఖురాసాన్ దేశము చూడుఁడు

కురింజచెట్టు — లా. Asclepias vomitoria, Asclepias asthmatica అనియు ఆంగ్ల Vomiting Swallow wort అనియు, సం మూవని యని కొంద అనెదరుగాని సరియగు పేరు తెలియరాకున్నది

దీనివేరు చేఁదు, వెగటు గల్గియుండు ననియు, శ్లేష్మమును వెడలించు ననియు, పసిపిల్లలకు కఫము తట్టినతరి వమనము చేయించి కఫము వెడలింప నీకషాయమును తక్కువగను దేలికగను ఇచ్చిన వమనమై కఫము పడిపోవుననియు నందురు.

కురుజాంగలారణ్యము — నవారణ్యములు చూడుఁడు.

కురుజాంగల దేశము — మహాభారతము ఆది ౨౦౧ యందునను, వామనపురాణము ౩౨ అధ్యాయమునను, కురుదేశమంతయు కురుజాంగలదేశమేనని చెప్పఁబడినది. మహాభారతము ఆది ౧౨౭ యందు హస్తినాపురము కురుజాంగలములోనిదే నని చెప్పఁబడినది. కామ్యకవనము కురుజాంగలములోని దందురు. ఇప్పటి సర్హిండ్ ప్రాంతదేశమని పోల్చియున్నారు. బౌద్ధ ప్రాబల్యకాలమున దీనికి బౌద్ధులు శ్రీకాంత లేక శ్రీకంఠదేశ మని పేరిడిరట. ఇది కురుక్షేత్రదేశములలోనిది. కొంతకాలము విలాసపురము, మఱికొంతకాలము స్థానేశ్వరమును రాజధానులుగ

నుండినటుల తెలియుచున్నది. రెండవశైలాదిత్యుఁడను పేరుగల పార్శ్వదేవుఁడను భూపతి ప్రభుత్వకార్యాలయములను కనూజకు మార్చె నని చెప్పఁబడినది. (జాంగలదేశము చూడుఁడు).

కురుజిత్తు — మిథిలదేశాధీశుఁడు తండ్రి అంజకుఁడు.

కురుదేశము — వేదకాలమునందును, మహాభారత కాలమునందును, నేఁడును నీకురు దేశము మహాప్రసిద్ధినే పొందియున్నది.

ఈ కురుదేశమునే, మనువును, కాళిదాసును గూడ బ్రహ్మావర్తమని వర్ణించిరి.

ఉత్తరమున :—హిమాలయమును,

తూర్పున :—పాంచాల దేశములోని అహిచ్ఛత్రమును, మాకుది కాంపిల్యయను భాగములును,

దక్షిణమున:— మత్స్యదేశము, నాఁడు మరుస్థలమని పిలువఁబడు రాజపుత్రస్థానపు ఎడారియును,

పశ్చిమమున :— నేఁటి "కాందహారు, పశ్చిమోత్తర పరగణాలలోను, పంజాబులోను" గలిసిన గాంధార దేశమును గలవు. గాంధారదేశమునకుఁ బశ్చిమోత్తర భాగములలో—"బాహ్లీక మద్ర, కాశ్మీర దేశములును, నైఋతి దిక్కున కేకయ, సింధు సౌవీర"దేశములును—నేఁటి "రాజపుత్రస్థాన గుజరాతీ" దేశములలో మరుస్థలమును ఎడారియును, 'మత్స్య త్రిగర్త దశార్ణ' దేశములును, 'శూరసేన, అవంతి, సౌరాష్ట్ర' దేశములును, నేఁటి 'మాల్వా, మధ్యరాష్ట్ర' భాగములలో "నిషధ, హైహయ, విదర్భ, చేది, దక్షిణ కోసల"దేశములును, పాంచాలమునకు దూర్పున 'గాశీ,కోసల ' దేశములును—'బేహారు బంగాళా రాష్ట్రముల' లోనివగు విదేహ, మగధ, అంగ, వంగపౌండ్రదేశములును—'అసాం చీనా బర్మా' భాగములలోనివగు ప్రాగ్జ్యోతిష రాజ్యమును కలవు. మరియు, "ఉత్కలాంధ్ర మహారాష్ట్ర దేశములలోనున్న కళింగాంధ్ర మణిపుర, కోస్న మల్ల" దేశభాగములును, "ద్రవిడ కర్ణాటక, మళయాళ, మహారాష్ట్ర" భాగములలో "చోళ, పాండ్య, కేరళ, కొంకణ, సాళ్వ" దేశములును యుండేవలవు.

భరతఖండము నేకచ్ఛత్రాధిపత్యముతో నెవరు పరిపాలింప వలయునని మహాభారత యుద్ధానంతరమునగూడ మూడు కురుక్షేత్ర సంగ్రామములు జరిగినవి.

౧ పానిపట్టు, (క్రీ. శ. ౧౧౯౨), ౨. ఢిల్లీ, (౧౩౯౮), 3 స్థానేశ్వరము,(౧౭౬౧) (థానేశ్వర్ అని కూడ వాడుచుందురు)

౧. పానిపట్టునొద్ద పృథ్వీరాజు, మహమ్మదు ఘోరీలకును, ౨ ఢిల్లీమొద్ద బేబరు, ఇబ్రహీం లోడీలకును, 3. స్థానేశ్వరముకడ మహారాష్ట్రులు అహమదుశ్శాలీలకును జరిగిన ఘోరసంగ్రామములే యిటీవలి ముఖ్యములగు కురుక్షేత్ర యుద్ధములు. మహాభారతయుద్ధమున నాకురుక్షేత్రమునకేమి యుంటుదగిలిఁదోకాని యుండి యుండి ఒక్కొక్కమారు మహారక్తపాత మొనగూడిన మహాసంగ్రామములే జరిగినవి

కురుడుస్థానము — ఆసియాఖండమున ఏష్యాటిక్ టర్కీ యందున్న చిన్న దేశము. తొల్లింటిపేరు అస్సీరియా దేశము. ఇది ఆర్మీనియాకును టైగ్రిసు నదికిని నడుమ నుండె నని చెప్పఁబడినది ఈశాన్యదిక్కున కొండలును, నైఋతిదిక్కున సమతలమును కలవు. టైగ్రిసు నదీజలము లవ్వారిగ పొలములకుం బ్రవహించును. ప్రజలు కురుడులగుట కురుడుస్థానమని అస్సీరియా రాజ్య మంతరించినపిదప పేరుకల్గెను. ఇప్పుడొక విధముగు మహమ్మదీయులుగ నున్నారు. తొల్లింటి అస్సీరియారాజ్యముండిననాటి రాజధాని నినివే

పురము పాషై టైగ్రిసు నదీతీరమున నున్నది. ముప్పదిమైళ్లు. ఆపట్టణపు టానవాళ్లు కలవు ప్రాసాద భవనములు, దేవళములు, పురాతన శాసనములు త్రవ్వి బయలుదేర దీసియున్నారు అందు Arrow headed letters శాసనములు కలవు. అవి గ్రహింపంబడి నినివేచరిత్ర బయలుపడుచున్నది.

కురుధాముఁడు— అత్రిసంతతి చంద్రవంశపు క్షత్రియుఁడు తండ్రిపేరు దిష్మంతమహారాజు కుమారుఁడు అత్రితుఁడు.

కురునాధ్యగోత్రము — అగస్త్యపగణము చూడుఁడు

కురుబజాతివారు — వీరు అడవి జాతులవారిలో గొఱ్ఱెలమందలం గాచు నొక జాతిగ నున్నవారు ఆంధ్రదేశమున మదనపల్లి ప్రాంతములఁ గానఁగుదురు. వీరియందు అత్తి (ప్రత్తి) కురుబ లనియు, ఉన్నికురుబ లని రెండు తెగలుగ నున్నారు వీరికి జంగములు గురువులు వీరి వివాహములకు జంగములు చేయింతురు వీరి కులోత్పత్తింగూర్చిన గ్రంథములు గానరాకున్నను వీరియం దనుశ్రుతముగ వాడుకనంది యున్న కథన మిట్లున్నది.

కాపుకులస్థుండగు మాసిరెడ్డికిని, భార్యయగు నీలమ్మకును జంగమవేషధారియగు నీశ్వరుని వర ప్రసాదమున ఉండాలపద్మన్న యను సుతుండు గల్గెనట. ఈతం డానె కేడవసుతుం డని చెప్పుదురు. ఈబాలుని కొక మాటయందు గొఱ్ఱెల మంద నొకటి పరమేశ్వరుండు గల్గించెనట. ఈతనికి ఒక కాపుబాలికయు, ఒకరాక్షసునిచే చెరపెట్టంబడి తప్పింపంబడిన యొక విప్రవనితయు నిర్వురు భార్య లుండిరనియు, కాపుబాలసంతతి వారు అత్తి (ప్రత్తి) కురుబలును, విప్రవనితసంతతి వారు ఉన్ని కురుబలును. ఇట్లిరు సంఘముల మూలపురుషుఁడు ఉండాల పద్మన్న యనియు చెప్పుదురు. వీరికి వీరప్పదేవర, గాడ యను కుల దేవతలుం గలరు. వారలం గొలిచి వివాహము లందు వీరు తాంబూలము లర్పింతురు

కురువసుఁడు- అత్రిసంతతి, చంద్రవంశ క్షత్రియుడు, యదుసంతతి. తండ్రి మధువు (రెండవ వాఁడు).

కురువశువు - అత్రి, చంద్ర, యాదవ క్షత్రియుఁడు. తండ్రి దేవక్షేత్రుఁడు, కుమారుఁడు అనూగధుఁడు.

కురువింజిచెట్టు — లా. Chretia buxifolia. దీనిని కురువిందయని కొన్ని తావుల వాడుచున్నారు గాని తొల్లింటి పేరు తెలియరాకున్నది దీని వేరు తీసి, కారము రుచులం గల్గియుండు నందురు.

దీని వేరు మూలికల వలన శరీరమునం జేరిన విషమును హరించుననియు, వ్రణములుగాని, సుఖవ్యాధులుగాని గల్గియుండు శరీర తత్వము గల వారికి లోనికిచ్చిన శరీర తత్వమును మార్చి వారికి వేరు కషాయము గుణమిచ్చు ననియు, పూవులు-వాతము, రక్తపైత్యములపై చక్కఁగ పనిచేయుననియు నందురు.

కురువు (కురుమహారాజు)– అత్రి, చంద్ర పూరువుసంతతి. తండ్రి సంవరణుఁడు, తల్లి తపతీదేవి (సూర్యపుత్రిక), సుతులు ఒకటవ పరీక్షిత్తు, సుధనుస్సు, నిషధుఁడు, జహ్నువు. ఈతఁడు కడు ప్రసిద్ధినందిన మహారాజు. ఈతఁడేలినది శమంతపంచక మనంబడు దేశము; ఈతని నుండియె కురుక్షేత్రమను పేరంబరగ సాగెను.

మఱియు దానిని కురుదేశమనియుననుచుండిరి. ఈతని సంతతి క్షత్రియులగు కౌరవులకు ఈతని నుండియె పేరు వచ్చెను.

కురువేరు చెట్టు- లా. Lavendula carnasa సం. తోయజి, తోయద, (ఇవి తెల్లకురువేరుకు ప్రసిద్ధములు) హ్రీవేరు హ్రీవేలకం (ఇవి నల్లకురువేరుకు ప్రసిద్ధములు) ఇంక అంబునామకమ్, కచామోదమ్, కుతలః, కుంతలోశీరమ్, కేశనామకమ్, పింగమ్, బాలకమ్, వారంకేశ్యమ్, వర్హిష్టమ్, వారిదమ్, వారినామకమ్, వాలమ్ అను పేరులు గూడ కురువేరుకు సామాన్యముగ వాడియున్నారు

కురువేరు చూర్ణము లేక గషాయము చేదు రుచిం గల్గి ఇంచుక చలువచేసి, వీర్యపుష్టి జేసి తాపమడంచును. కఫదోషము, జ్వరదోషము, తాపజ్వరము, చర్మరోగములు, పైత్యవికారము, ప్రమేహము, భ్రమ, కురదలు, రక్తపైత్యము, రక్తస్రావములనడంచుననియు, ఆకు రసము గొంతుకలో కురుపును నివారించుననియు చెప్పబడినది. కురువేరు విసనకఱ్ఱలు జేతురు. దాని గాలి సుగంధయుతమై దనరెడిని.

కురుక్షేత్ర గోత్రము (కౌరుక్షేత్ర గోత్రము) — భారద్వాజను ఉపగణము చూడుడు.

కురుక్షేత్రము— కురుక్షేత్రము డెబ్బది లేక ఎనుబది మైళ్ల వఱకు వ్యాపించిన ప్రదేశము. అందు స్థానేశ్వరము ప్రధానస్థానము. ఇందు శోనిపాట్, పానిపాట్, అమీన్, కర్ణాల్ చేరియున్న ప్రదేశము. మహాభారతము వనపర్వము ౮౩ అధ్యా సరస్వతీనది ఉత్తరపు టెల్లగను, దృషద్వతీనది దక్షిణపుటెల్లగను గల మధ్యప్రదేశమని చెప్పబడినది. కురుపాండవ (మహాభారత) యుద్ధమీ ప్రదేశమందటను పదునెన్మిది దినములు వఱకు జరిగినది. ద్వైపాయన హ్రదము స్థానేశ్వరమునకడం గలదు. వ్యాసస్థలి (ఇప్పటి బస్థలి) స్థానేశ్వరమున నైఋతిదిశగా పదునేడు మైళ్ల దూరము. అభిమన్యుడు మరణించిన పద్మవ్యూహము తావు. స్థానేశ్వరమునకు దక్షిణమున నైదుమైళ్లదూరమున అమీన్ అనుచోటగలదు. ఇంకను అదియె అదితిసూర్యునిగన్న తావు. స్థానేశ్వరమునకు పశ్చిమముగ నెన్మిది మైళ్ల దూరమున గల భోర్ అనంబడు తావున భూరిశ్రవుడు వధింపబడిన తావు. స్థానేశ్వరమునుండి నైఋతి దిక్కున పదునొకండు మైళ్ల దూరమున నార్థ యను పేరంబరగు తావు. భీష్ముడు భౌతికశరీరము వీడిన తావు. స్థానేశ్వరమునకు పశ్చిమమున కొంత దూరమున ఔజఘాట్‌కు దక్షిణమున అస్తిపుర మనంబడు తావు యుద్ధమున నిహతులైన వీరుల శరీరములను ప్రోగుచేసి దహనమొనర్చిన స్మశానము. దీని ప్రశంస పద్మపురాణము సృష్టి ఖం. ౧౩ అధ్యాయమున గలదు. ఇప్పుడు శోన్పాట్ అనంబడుచున్నది తొల్లింటి శోణప్రస్థము. పానిపాట్ అనంబడుచున్నది తొల్లింటి పాణిప్రస్థము. స్థానేశ్వర సరస్సుకండలి చక్రతీర్థము శ్రీకృష్ణుండు తాను యుద్ధరంగమున ఆయుధము బట్టనని మొదట వాగ్దానమిచ్చియు కోపమున భీష్మునిం జంప తన చక్రమును దీసిన తావు. కురుక్షేత్రమునకు స్థానుతీర్థమనియును పేరు కలదు. స్థానేశ్వర శివలింగమందు దేవస్థానము. స్థానేశ్వర గ్రామమున కుత్తరముగ నరమైలు దూరమునం గలదు. స్థానేశ్వరసరస్సున స్నానమును, స్థానేశ్వరశివలింగ దర్శనార్చనలును సర్వకాలములందును జరుగుచుండెడివి. అందు గ్రహణకాలములందెక్కువగ నడచెడివి. కురుమహారాజు దున్ని క్రతువొనర్చుటం జేసి కురుక్షేత్రమని పేరందినది. ఈ కురుక్షేత్రపు పూర్వపు టెల్లలంగూర్చి పురాణములందలి శ్లోకముల నిటువివరించుట సముచితము.

౧. శ్లో॥ దక్షిణేన సరస్వత్యా । దృషద్వత్యుత్తరేణ చ । యేవసంతి కురుక్షేత్రే । తేవసంతి త్రివిష్టపే॥ మహాభారతము-వనపర్వము.

౨ శ్లో॥ దీర్ఘక్షేత్రే కురుక్షేత్రే । దీర్ఘ సత్రాంతయాగతః । నద్యాస్త్రి ద్విషద్వత్యాః । పుణ్యాయసుచిరోధస॥ వామనపురాణము.

3 శ్లో॥ తరంతుకారంతుకయోః యదంతరం । రామహ్రదానాంచ భచక్రుకాశ్యచా । యేతత్కురుక్షేత్ర సమంతపంచకం । పితామహోశ్యోత్తరవేదిరుచ్యతే। మహాభారతము

ఇంకను ఈకురుక్షేత్రముగూర్చి(స్థానేశ్వరము చూడుడు. అభిమన్యుఖేరా చూడుడు. పృధుథాక చూడుడు).

కురుక్షేత్ర వనములు ఏడు — ౧. కామ్యకవనము, ౨. అదితివనము, 3. వ్యాస వనము, ౪. ఫలకీ (అస్థిఖండము) వనము, ౫. సూర్యవనము, ౬. మధువనము, ౭ సీతా వనము

కురుక్షేత్ర సమంత పంచకము (బ్రహ్మ ఉత్తరవేది) — దీనింగూర్చి ఇట్లు చెప్పబడినది. శ్లో॥ తరంతుకారంతుకయో ర్యదంతరమ్ రామహ్రదా నాంచ- భచక్రు కాశ్యచ। ఏతత్కురుక్షేత్ర- సమంత పంచకమ్। పితామహస్యోత్తరవేది- రుచ్యతే।

కురూపిని ఎందుకు జన్మించితివనినను రూపులను వెక్కిరించ జన్మించితి ననెనట — ఆంధ్రలోకోక్తి.

కుర్కుహార పర్వతము —కుక్కుట పాదగిరి చూడుడు.

కుర్దయోశాఖ క్షత్రియులు — క్షత్రియులు చూడుడు.

కుర్దు జాతులు — కుర్దుస్థాన్ దేశపు ప్రజలు. ఆర్మీనియా, మెసపొటేమియాల మధ్య సీమలు వీరి నివాస భూములు. బెర్బరు శాఖలకుం జెందినవారట. వీరియందు చాల తెగలు కలవందురు.

కుర్రం లోవ మార్గము — కైబరు కనుమ చూడుడు.

కులకి గోత్రము — భరద్వాజ ఉప గణము చూడుడు.

కులగౌరవముగల ఇంటి కోతి యైనను శ్రేష్టమే — ఆంధ్రలోకోక్తి.

కులపర్వతములు — (సప్తకులపర్వతములు). వీటికి సప్తకుల పర్వతములనియు వాడుక గలదు. ఇవి ఏడు సుప్రసిద్ధపర్వతములు.

౧. హిమవతము- ఇది లోకప్రసిద్ధమైన పర్వతపంక్తి భరతదేశమున కుత్తరపు టెల్లయైనిన చాలును. కులగిరులలో నగ్రగణ్యము. లోకము లోనెల్ల నెత్తైన గౌరీశంకర శిఖరముం గల్గినది.

౨. నిషధపర్వతము- నిషధదేశము నార్యావ ప్రాంతదేశముగాన నాపర్వతపంక్తియు నారాజ్యము నంటియె యుండవలసియుండును. నిషధరాజ్య మేలిన నలమహారాజు చక్రవర్తిగం జెప్పంబడిన వాడు. కాన నిషధ గొప్పరాజ్యముగ నొకప్పు డుండియుండును ఇప్పటి హిందూకుష్పర్వతము లవియేయని కొల్చుచున్నారు.

3. వింధ్యము-ఇదియు సుప్రసిద్ధపర్వతములే. వింధ్య పర్వతపంక్తి నాంటికి నేటికొక్క తీరుననే యున్నది వేఱుగ వ్రాయనక్కరలేదు.

౪. మాల్యవంత పర్వతము- దీనింగూర్చి సరిగాం తెలియరాకున్నది. శ్రీకృష్ణరాయ సార్వభౌముని రాజధానిగనుండిన ఇప్పటి జీర్ణవిజయనగరమున నొక మాల్యవంత పర్వతముకలదు. ఇది చాలచిన్నది. కాన ఇదియాయని సంశయము వాడమకపోదు. దీనిపై నొకచిన్న శ్రీరామాలయము కలదు. అది బైరాగుల స్వాధీనమైయున్నది. శ్రీరాముండిట నెకొల్లంట సీతావియోగియైనివసియుండె నట; నాల్గునెలలుండెనని చెప్పంబడినది. దీనికి స్ఫటికశైలమనియు, ప్రశ్నవనగిరియనియు నా

మాంతరములని హేమకోశమునందు చెప్పఁబడినది. కాని భవభూతి ఉత్తరరామ చరిత్ర ప్రథమాంకమున ప్రస్రవణగిరి వేఱుగను మాల్యవంతము వేఱుగను వివరించియున్నాఁడు.

ఇంకను పశ్చిమాద్రియొక్క దక్షిణభాగమునకు అనగా కోయంబత్తూరు (పర్వత) ఖండన స్థానము (Gap) మొదలు కన్యాకుమారి అగ్రమునకుగల పర్వతపఙ్క్తి మలయ పర్వతమని పేరు దీనికి, మాల్యవంతమున కైన సంబాధముండునేమో పరిశీలనలు జరుగవలసియుండును.

౫. పారియాత్రము- శ్రీమద్రామాయణమున కిష్కింధాకాండమున ఇది పశ్చిమసముద్రతీరమని చెప్పఁబడినది. డాక్టరు సర్ భాండార్కరు పండితుఁడు పరిశీలించి వింధ్యపర్వత పశ్చిమభాగమున చంబల్నదీ ముఖద్వారమునుండి కాంబే సంయుక్తాగ్ర గుహమువఱకు వ్యాపించిన పర్వతపఙ్క్తిగ వివరించెను ఇవి ఆరావళీ (నేఁటి ఆదర్శావళి) పర్వతములు, రాజపుత్రస్థానములోని పర్వతములును చేరియుండును. వాటి కొకప్పుడు పారియాత్రమని వాచక నామముండెనట

౬. గంధమాదన పర్వతము- టిబెట్టుదేశమున కైలాస శిఖరప్రాంత పఙ్క్తికి గంధమాదనమని పేరు. ఇది ఘడవాలు రాజ్యము (నేఁటి అరుణోదదేశము) నంటి యున్నది. రామేశ్వరము కడ నున్న గంధమాదనము దీనిముక్కయె యని చెప్పఁబడినది.

౭. హేమకూటము - ఇది టిబెట్టుదేశము నందలి కైలాస శిఖర ప్రాంతమునుండి పశ్చిమదిశగా నీపర్వతపఙ్క్తి వ్యాపించిన దందురు. గంగోత్తరి, యమునోత్తరి, అలకానంద జన్మస్థానము దీని యందలివని చెప్పఁబడినది. హేమకూట పర్వత పఙ్క్తికి ఖండారుపుచ్ఛ మనియు పేరుకలదు. వీటికి నీలకూటముం జేర్చి అష్టకుల పర్వతములని కొందఱనియున్నారు. నీలకూటములం గూర్చి అభిప్రాయ భేదములు కలవు. కామరూప దేశమున కామాఖ్య దేవస్థానమున్నది. నీలకూటము దక్షిణదేశమున ఉదకమండలమున్న పర్వతము. నీలగిరి శ్రీజగన్నాథమున దేవాలయమున్న చిన్న మెరక తావు నీల పర్వతము

కులము నెటిగి చుట్టరిక ము స్థలము నెటిగి నివాసము కుదుర్చు కొనదగును — ఆంధ్రలోకోక్తి.

కులాలచక్రన్యాయము — కుమ్మరి చక్రముపై వ్రాలిన పురుగా చక్రముపైనుండియే దానితోఁ గూడ తిరుగుచుండును.

కులుతదేశము — కులింద చూడుఁడు.

కులుతభూమి — కులింద చూడుఁడు.

కుల్మాష గోత్రము — అగస్త్యఉపగణము చూడుఁడు.

కుల్యాప్రణయన్న న్యాయము — వ్యవసాయమునకుం ద్రవ్విన నీటికాలువ అనేక ఇతరపనుల కుపయోగించునని భావము.

కుల్లినాన్ వజ్రము — ఇది చాల పెద్ద వజ్రము. ౩౦౨౫ ౩/౪ రతుల బరువుండెనట. క్రీ. శ. ౧౯౦౫ లో ట్రాన్సువాలు దేశమున దొరకెనట. దీనిని ఏడవ ఎడ్వర్డు చక్రవర్తి గారికిఁ గానుకపెట్ట వారు దానిని రెండుగ ఖండించి అందొకదానికి ఆఫ్రికా వెలుతురని యర్థమిచ్చు Star of Africa అనియు, రెండవ దానిని తనకిరీటమునందే నాయకమణిగ నుండ జేసి పేరిడిరట.

కువలయాశ్వమహారాజు – ఈతఁడు సుధన్వదేశవాసియగు దుందుడను రక్కసుని వధించినవాఁడు. ఈతఁడు శ్రీరాముని పూర్వులలో నొకఁడగు నికుంభనృపతికి ముత్తాత

యందుఁ జెప్పఁబడినది. (అంబరీషపురరాజ్యము చూడుఁడు).

కువలయాశ్వుఁడు— ఇక్ష్వాకుసంతతి. సూర్యవంశ క్షత్రియుఁడు. తండ్రి బృహదశ్వుఁడు. ఇతఁడు దుంధుఁడను రాక్షసునిఁ జంపి దుంధుమారుఁడని పేరందినవాఁడు మఱియుం గాశ్యుని సంతతి యందు వత్సుని సుతుఁడొక కువలయాశ్వుఁడు కలఁడు. ఇతని సుతుఁడు అలర్కుఁడు. ఇతఁడు పాతాళకేతుఁడు (తాళకేతుఁడనియన్న) అను రాక్షసుని చంపినవాఁడు. ఇతనికి ఋతుధ్వజుఁడని నామాంతరము కలదు. ఇతనికి శత్రుజిత్తను కుమారుఁడు కలఁడని పేరొకచోఁ గాననయ్యెడిని. ఇతనికి గాలవర్షి కువలయాశ్వమను గుఱ్ఱము నిచ్చెను. అది సమతల్పక దేశములందను, పర్వతాగ్రములను, నీటిమీఁద నొకేవిధమున సంచరింప గలదగాన కువలయాశ్వమనిపేరు. దానినెక్కి యెల్లతావులం దిరుగుచు మదాలస యను యప్సరను గాంధర్వ వివాహమయ్యెను.

కుశనాభుఁడు — అత్రి సంతతి. చంద్రవంశము. తండ్రి కుశికుఁడు. సోదరులు కుశాంబుఁడు, అమూర్తరజుఁడు, వసువు అనువారలు. కుమారుఁడు గాధిరాజు. మనుమఁడు విశ్వామిత్ర మహర్షి.

ఇతని పుత్రులు నూర్వురు. వారందఱు వాయుశాపముచే కుబ్జలు కాగా వారినందఱిని (చూళియను ఋషికిని, సోమదయను అప్సరకును పుత్రుఁడై జనించిన) బ్రహ్మదత్తున కొసంగి పరిణయ మొనర్ప నాతఁడు తనబోటనే కుబ్జత్వముం బోగొట్టి, వారివలన సంతానముం బడసెను. వారే కన్యాకుబ్జులు. ఆ దేశభాగమునకుఁ గన్యాకుబ్జ దేశమని పేరయ్యెను. గాధిరాజు, విశ్వామిత్ర మహారాజు యేలిన దేశమిదియే. (కన్యాకుబ్జదేశము చూడుఁడు).

కుశప్రస్థము (నానిప్రస్థము)- సామంతపంచకము చూడుఁడు.

కుశమిశ్ర గోత్రము — విష్ణువృద్ధ ఉపగణము చూడుఁడు.

కుశలహస్తము — హస్తాభినయము చూడుఁడు. భరతశాస్త్రము చూడుఁడు.

కుశస్థలి — ఆనర్త దేశమున ఇక్ష్వాకు సోదర పుత్రుఁడగు ఆనర్తభూపతిచే నిర్మింపఁబడిన (రాజధాని) ఆనర్త పురమునకు కుశస్థలి యని పేరు దాని తావునను శ్రీకృష్ణుండు పిదప ద్వారకను నిర్మించెను. హరివంశము ౧౧౩ చూడుఁడు. (ఆనర్తదేశము చూడుఁడు). కొందఱు కుశావర్తమనియు ననుచుండిరట.

మఱియు ఉజ్జయనికిం గూడ నీపేరు కలదు. (కన్యాకుబ్జపురము, ఆనర్తదేశము చూడుఁడు).

కుశాగారపురము, పాటలీపుత్రము — మగధదేశము చూడుఁడు.

కుశాగ్రుఁడు – అత్రి, చంద్ర, పూరువు, కురు, బార్హద్రథసంతతి క్షత్రియుఁడు, తండ్రి బృహద్రథుఁడు, సోదరుఁడు జరాసంధుఁడు.

కుశాపురము — కుశాభవపురము అయోధ్య రాష్ట్రమున కుంతీనదీతీరము నందిప్పుడు సుల్తాన్పూరను పేరం బరగుచున్నది.

కుశావతి — తొల్లింటి ఆనర్త. ఇప్పటి గుజరాతులోని ద్వారకపురమునకు కుశావతి యని పేరు. (ఆనర్తదేశము చూడుఁడు).

శివపురాణము ౬ పటలము, ౭౦ అధ్యాయమున దీనిప్రశంస కలదు.

కుశావర్తము — బొంబాయి రాజధాని నాశికజిల్లాయందలి త్ర్యంబకమున నొక పవిత్ర సరస్సునకుం గుశావర్తమని పేరు.

మరియు హరిద్వారమునందు గంగాతీరమున పితృతర్పణములు సలుపు ఘట్టమునకును గుశావర్త మందురు ఇది ఇందూరుసంస్థానమువారిచే నిర్మింపఁబడినది.

కుశావార్‌పురము (దేశము) — శ్రీరాముని సుతుండగు కుశభూపతి కీయఁబడి, అయనచే నీపురము నిర్మింపంబడెనట. ఇట్లే లవభూపాలున కొసంగఁబడిన దేశమున లవపురము (ఇప్పటి లోహవార్) నిర్మింపఁబడెనట. కుశావార్పురమున ఆదిని పండ్రెండు దుర్గములు నిర్మింపఁబడెనటగాని, ఇక్కాలమున నేడుమాత్రము గాననగుచున్నవి. అన్నియు పాడువే. ఇప్పుడు పంజాబునందలి ఫిరోజపూర్ ప్రాంతము విపాశానదీ తీరము (ఇప్పటి బియాసునది) మహమ్మదీయాక్రాంతమై, మశీదులు గోరీలతో పరిసరములు నిండియుంట తొల్లింటి చుట్టుకొలతలు తెలియ రాకున్నవి. హూనత్స్యాంగు దీనిం దర్శించెగాని పై సంగతులు తనయాత్రాచరిత్రమున వ్రాయలేదు. (లోహావార్ చూడుఁడు. లాహోరునగరము పంజాబుదేశము చూడుఁడు)

కుశిక గణము - ఇది విశ్వామిత్ర సంతతియందలి యొక గణము. ఇందు ౭౫ గోత్రములు కలవు.

బోధాయన సూత్రోక్త గోత్రములు (౪౩)- ౧. ఆభిన్న, ౨ అనూతికి ౩. అఘమృష్య, ౪. ఉత్సరి, ౫. ఉద్దరి, ౬. ఔదరి, ౭. ఔపదహాని, ౮. కామంతక, ౯. కాలాయన, ౧౦. కుశిక, ౧౧. కౌశిక, ౧౨ చింతిత, ౧౩. చిత్రంతవి, ౧౪. చైత్రేయ, ౧౫. జాబాలి, ౧౬. తారకాయని, ౧౭. తాలవత, ౧౮. పర్ణజంఘు, ౧౯. బద్ధకఫ, ౨౦. బాభ్రవ్య ౨౧. భాష్టకి. ౨౨. భావని, ౨౩. బృహదగ్ని, ౨౪. మయూర. ౨౫. మాశి, ౨౬. మాంతవ, ౨౭. యమదూత, ౨౮. యాజ్ఞవల్క్య, ౨౯. రాఘుహి, ౩౦ రాలవి, ౩౧. లామకాయన, ౩౨. లోకాగార, ౩౩. హిరక్య, ౩౪. హిలకాయన, ౩౫. వితంసు, ౩౬. శాంకాయన, ౩౭. శ్యామేయ, ౩౮. శాలజ్ఞాయన, ౩౯. శ్వేత్యంతాయన, ౪౦. శ్వేవల, ౪౧ సౌగతీయ, ౪౨ సౌమత్య, ౪౩. సౌశ్రుతి.

అపస్తంభ సూత్రోక్త గోత్రములు (౧౦)— ౧. ఉలూతబభ్రు, ౨ ఔలోకి, ౩. కావేపాప, ౪. చారకి, ౫. తతు, ౬. దేవరాత, ౭. మను, ౮. వాలఖిల్య, ౯. విశాల, ౧౦. శాల.

హిరణ్యకేశి సూత్రోక్త గోత్రములు (౪)— ౧. ఆర్భ్యోకి, ౨. యజ్ఞవాన్. ౩. శాలావతి, ౪. సాంశివ్య.

మాత్స్య సూత్రోక్త గోత్రములు (౧౪)— ౧. అశ్వతాపన, ౨. ఔలోహ్య, ౩. కారీషి, ౪. గవల, ౫. పాడలి, ౬. పార్ష్ణి, ౭. ప్రాక్శోదరి, ౮. వలశంకు, ౯. వైకృతి, ౧౦ శ్యామాయన, ౧౧ సంకృత, ౧౨. సంకృత్య, ౧౩. సైంధవాయన, ౧౪. తురయు.

ఇతర గ్రంథోక్త గోత్రములు (౪)- ౧. అశ్వలాయన, ౨ శోమపేయు, ౩. సౌరథి, ౪. క్షీరి.

ఈ కుశిక గణము నందలి ౭౫ గోత్రములకుఁ బ్రవర (౧). ప్రవర- విశ్వామిత్ర, దైవరాత, ఔద్ధాలక. (త్ర్యార్షేయ ప్రవర).

కుశిక గోత్రము— అఘమర్షణగణము చూడుఁడు.

కుశిక గోత్రము లేక కౌశిక గోత్రము — కుశికగణము చూడుఁడు.

కుశికుఁడు — అత్రిసంతతి. చంద్రవంశ క్షత్రియుఁడు. తండ్రి బలాకాశ్వుఁడు. పుత్రులు కుశాంబుఁడు, కుశనాభుఁడు, అధూర్తరజుఁడు, వసువు అనువారలు.

కుశీద గోత్రము — కపిశపగణము చూడుడు

కుశీలవుఁడు — తండ్రి మైత్రేయుఁడు.

కుశుఁడు — శ్రీరాముని సుతుఁడు. కుశుఁడు క్షత్రవృద్ధుని రెండవసుతుఁడు కుశుఁ డను పేరుగలవాఁడే. క్షత్రవృద్ధుని పెద్దకొడుకు సుహోత్రుని రెండవ సుతునకును ఈపేరే. యదువంశక్షత్రియుఁడగు విదర్భుని కుమారుఁ డీపేరిటివాఁడే.

కుశ్వాహా రాజపుత్రులు — వీరు క్షత్రియులు. సూర్యవంశస్థులలో నగ్రశాఖవారు శ్రీరాముని యగ్రసుతుఁడైనట్టి కుశుని సంతతి వారు ఉదయపూర్ సంస్థానాధీశులగు మహా రాణా ఆఫ్ మేవార్ ఈకుశ్వాహా రాజపుత్ర క్షత్రియులందఱిలో నగ్రగణ్యుఁడనఁబడుచున్నాడు వీరికిక్షత్రియులందఱుఅనగాసూర్యవంశక్షత్రియులు వయస్సుఁబాటింపక వందనమొనర్చు నాచారము కలదు. సుప్రసిద్ధమగు చిత్తూరుముట్టడి, పద్మిని దేవిస్మృతి మొదలగు శౌర్యపుచర్య లీసంస్థానా ధీశుని కుటుంబపుచర్యలే.

కుషానువంశనృపతులు — కిర్మానుకు తూర్పుగానున్నసీమ కుషానుదేశము. కుషాను నృపతియగు కుజుల్కాడ్ఫిసెస్ అను నృపతి మొట్ట మొదట పహ్లావులలో కడపటివాఁడగు సంబోస్ అను భూపతినోడించి ఇప్పటి పంజాబుదేశ భాగ ములగు క్రిపి అరాటదేశముల భాగముల నేలెనని చెప్పఁబడినది క్రీ శ ౧౫౮-3౧౬ కాశ్మీరదేశ మేలిన కనిష్క-మహారాజు ఈకుషానుభూపతియె. (శకద్వీపదేశము చూడుఁడు, క్రివి లేక అరాట దేశము చూడుఁడు).

కుష్ఠు రోగము — సవాయిరోగము ముదిరి కుష్ఠురోగముగా పరిణమించునని పెక్కం డ్రు తలంచుచుండిరి గాని, ఇటీవలి పరిశీలనల నుండి కుష్ఠురోగకారణమగు సూక్ష్మజీవి (bacellus) యే వేఱని యు, ఇది ప్రత్యేకమగు స్వతంత్ర రోగమనియుఁ బయల్పడినది ఇది అంటువ్యాధి. దీని సూక్ష్మజీవి దళమైన కవచముఁగల్గి కణిక వలె నుండును. వీటికిఁ గుష్ఠు సూక్ష్మజీవులు లేక సూక్ష్మాణువులు అనిపేరు. ఆంగ్లమున Leprosy Basillus అనియెదరు.

కుష్ఠురోగము భరతదేశమున చిరకాలము నుండి కలదు. పురాణములందు శ్రీకృష్ణుని సుతుం డగు సాంబుఁడనువాఁడు ఘోరపాతక మొనర్చి ఈ వ్యాధికి పాల్పడి సూర్యునింగూర్చి ఎండయందు తపమాచరించి నివృత్తిగాంచెనని చెప్పంబడినది.

ఈ మహావ్యాధి ఉష్ణప్రదేశముల నధికముగ వ్యాపించునని ఆంగ్లవైద్యులనుచున్నారు. మరియు నిరువది సంవత్సరముల లోపువయస్సుగల బాలు రును, ముప్పది సంవత్సరములకుఁ బైఁబడినవారు ను యీవ్యాధికి సులభముగ పాల్పడిరని చెప్పు చున్నారు. ఎక్కువను విటమినులు లోపించిన యాహారములం దినుచుండువారును, అజీర్తి రోగము, సవాయిజబ్బు, శీతపైత్య జ్వరములచే లొంగిపోయిన శరీరములు కలవారును ఈ ఘోర వ్యాధి కతిసులభముగ సోకినతోడనే పాల్పడుదు రని పరిశీలకులనుచున్నారు

ఇది వంశానుగతముగ సంభవించు వ్యాధియ గునా? కాదా? యను సంగతి నిర్ధారణ చేయఁ బడలేదని కొందఱు వైద్యులును, ఇది వంశపరంప రగ నంటు వ్యాధికానేరదనియు, రోగియొక్క సంతానమును, జన్మించినపిదప సాధ్యమగునంత త్వరగ, వేఱుపఱచి పరిశుభ్రపఱచుచు (Segregate) పెంచిన నాపసిపాప కారోగమంకురింపఁ జాలదని కొందఱును, అనుచున్నారు

ఆయుర్వేద వైద్యవిధానమున బొల్లిఁగూడ కుష్ఠుజాతులలోఁజేర్చి, శ్వేతకుష్ఠు అని పేరిడియు .

న్నారు. తక్కినజాతి కుష్ఠరోగమును రక్తకుష్ఠ నియు, పెద్దరోగమనియు ననిరి. ఆంగ్లవైద్యవిధానమున, రక్తకుష్ఠునే కుష్ఠరోగముగ నెంచి దానికాంగ్లమున Leprosy అని పేరువాడిరి. ఇయ్యది రెండు ముఖ్యభేదజాతులుగను, ఒకమిశ్రజాతిగను కలసి మూడుజాతుల రోగముగ ఆంగ్లవైద్యవిధానమున నేర్పఱచిరి. అందు మొదటిది చర్మగత కుష్ఠు. ఇది Infectious జాతికిం జెందిన యంటు వ్యాధి. (అంటువ్యాధులు చూడుఁడు). దీని పని యంతయు శరీరపు చర్మమునందలి tissues నందే జరగుచుండునట. రెండవది శరీరమునందలి నాడులకంటి వాటిమూలస్థానములందు స్థిరపడి శరీరమున వ్యాపించురోగము. దీని నాంగ్లవైద్యులు, Noninfectious type గాఁ జెప్పియున్నారు పైరెంటి సంకరముగ నుత్పన్నమైనవ్యాధి మూఁడవజాతిది. దీనిని Mixed type అని వివరించిరి.

రోగము తగిలినదాదిగ- బయల్పడుటకైన మధ్యకాల మాంగ్లవైద్యవిధానమున Incubation period అనంబడును. ఇది మూఁడు మొదలారు వత్సరములవఱకని చెప్పంబడినది. రోగము బయల్పడగనే శరీరమునం దచ్చటచ్చట అందు ముఖ్యముగ ముఖమందు చెవులయందునుగుంపులుగ నేర్పడి పళ్ళికలవలె నుబ్బినట్టి మలినచిహ్నములుగ రోగపుమచ్చలు పొడచూపి క్రమముగ చర్మము లేగి పుండగుటయు, చర్మగత వ్యాధియందు సంభవించును. ఇంక నరములనంటిన వ్యాధియందు చర్మము రంగుచెడుటయు, అట్టి తావులందు చైతన్యముతగ్గి మొద్దుబారుటయు లక్షణములు. క్రమముగ శరీరభాగములు గాని కండరములు గాని రాలిపోవుట ప్రారంభమగుచుండును.

కుష్ఠరోగము అన్యులశరీరములాగు వ్యాపించుటకైన కారణములు, విధానము, ఇదమిత్థమని స్పష్టముగఁ దెలియరాకున్నను, గొప్పపరిశీలనలలోన ఘనవైద్య లీక్రిందిసంగతులను వివరించియున్నారు. ఈ బేసిలస్ పరిమాణమునందు, ఆకారమునందు, మాలిన్యముంగల్గించు ప్రతీకార కార్యము (reaction) నందు ఉబ్బసపు జాడ్యపు సూక్ష్మజీవి (Tubercle) వలె నుండునని మనమునకుంచుకొంటిమేని, రోగిశరీరమునుండి, వేఱు శరీరముకుం జేరి యటవృద్ధినందుటకు కొన్ని యనుకూల పరిస్థితు లవసియుండవలయునని తెలియక పోదు. లోనికిం జేరుట నాశికేంద్రియముగుండానైనం గావచ్చును, నోటిగుండానైనంగావచ్చును. కురుపులు, గోకుడుపుండ్లు మొదలగు నైసర్గికములుగాని మార్గములగుండానైనం గావచ్చును. ఒక్కసంగతి నిజమని చెప్పవచ్చును. రోగి శరీర స్పర్శ సాబాధములుండిన వ్యాధియంటుట కేమియు భ్యాంతరము లుండజాలవు ఒకటి రెండు సూక్ష్మజీవులు(Bacelli) మాత్రము క్రొత్తశరీరమునందుమని, యభివృద్ధినంది రోగమునుద్భవింప జేయుం జాలవనియు, రోగి దేహమునందలి సూక్ష్మజీవులలో ప్రతిసూక్ష్మజీవియు రోగముం గల్గించు శక్తియందు, తగ్గిపోయియుండదనియుఁ బరిశీలనల వలన తేలియేయున్నది. సూక్ష్మజీవులు రోగి కురుపులలోని ద్రవములందుండుంగాన పైనివ్రాలిన ఈఁగలు రోగులంగరచిన నల్లులు రోగవ్యాప్తికిం గారణములు గావచ్చును. మరియు నాహారపదార్థములతో, జీర్ణకోశమునకుం జేరి, బలపడినచో రోగముంగల్గించి వ్యాపింపం జేయువచ్చును. భరతదేశమునం దీరోగమంటినవారైనులక్షులకు పైగా గలరట.

ఈ రోగ మనివార్యమని (Incurable) తలంపంబడుచుండినది. ఇటీవలి పరిశీలనలు, రోగ

ప్రారంభదశయందు కుదర్చి బాగుచేయగునని స్పష్టపఱచినవి. చికిత్స మొదలి ప్రథమకార్యము, రోగమంటుటకైన మూలకారణములను, ఇతర రోగములను దూరముగఁ దొలగించుట యని చెప్పబడినది. ఇంక నాంగ్లవైద్యవిధానమున జరుగు చికిత్స Chaulnoor oil అనబడు తైలము ప్రధానద్రవ్యముగా నాకుత్తేపఱచిన యౌషధములను లోనికి పిచికారి (injection) మూలమునను పైకి లేపనముగను ఇచ్చుచుంటమే వని యందురు.

ఇంక నిట్టి ఘోరవ్యాధులన దశ్యము రోగ మును వశమునందుంచుకొనుట ముఖ్యముగాన దీనిని మితిమీరనీక యుంచుటయు, సంపూర్ణముగ నిర్మూలించుటయు నత్యవసరములని తలపబడు చున్నది. కుదర్పగల వ్యాధులను వశమునందుంచుకొని నైపుణ్యముతో జయప్రదముగ చికిత్స సాగించుటకు ఆంగ్లవైద్యవిధానమునకు దొడ్డ శక్తి కలదట. బలాత్కారపు పంక్తి (Compulsory Segregation) ఇప్పటివర కవసరమని చెప్పనొప్పినను, ప్రారంభదశయందలి నిర్బాధక ముగ నీవ్యాధి వ్యాపింప వీలుగలదు. ఇంకను రోగుల సిరిసంపదలు, ఔన్నత్యాధికారములు, వారి సందడిలో స్వేచ్ఛగ తిరుగనిచ్చుటయు, అనగా జనసమూహములలోనికి వారిని ఆటంక పఱుప వీలియ్యకుండుటయు, రోగవ్యాప్తికి కారణము లగుచుండెనని ఇట్టిసందర్భములందు ప్రజాభిప్రాయమును జాగ్రత్తతో యుద్బోధించి మరల్చుట కర్తవ్యమని ఆంగ్లవైద్యులు తలంచు చున్నారు. (సూక్ష్మజీవులు, అంటువ్యాధులు చూడుము.)

కుస్థానరాజ్యము — తూర్పు చీనా టర్కీస్థానమునందు దిప్పుడు ఖోతాన్ అనబడుచున్న రాజ్యము చీనావారు Yu (Jade) tion అను చున్నారు. దీని నింకను కుస్తానన్ యందురు. దీనిని ఫాహియాను దర్శించెను. ఖోతాన్ పూర్వపురాజధాని కోస్తాను నకు పశ్చిమముగా నున్నది. (స్థానదేశము చూడుము).

కుసుంబపూవుచెట్ల వ్యవసాయము — వీటి జన్మస్థానము భరతదేశ మని కొందఱును, ఆఫ్రికాఖండ మని కొందఱును, ఉభయదేశములు నని కొందఱును అభిప్రాయ భేదములు గల్గియున్నారు. భరతదేశమున చాలా తక్కువగను, ఐరోపా దక్షిణదేశములందు ఒక మోస్తరుగను, చీనాదేశము దక్షిణ ఆసియా దేశములందు విరివిగను నిది పైరుచేయబడు చున్నది

ఇందు మూడు రకముల జాతులు గలవు. బొంబై రాజధానియందు ఒకజాతి నూనెకును, వేఱొకజాతి రంగులకును పైరుచేయబడుచున్నది. రంగులజాతి పూవులు నారింజపండు వర్ణపురెఱుపుగ నుండి ఆకులు ముళ్లులేనివి. బొంబై రాజధానిలోని అహమ్మదునగరు, పూనా, సతారా, ధార్వాడ, బెల్గాం, బిజాపూరు జిల్లాల యందు ౨,౦౦,౦౦౦ ఎకరము లేటేటపాటు పైరుచేయుచున్నారని తెలియుచున్నది. ఇంకను కర్ణాటక, దక్కన్ భాగమున నీవ్యవసాయము కలదు. ఆకులు ముండ్లు గల్గియుండు ఇతరవ్యవసాయముల పొలములం జుట్టు నిచెట్లను రెండు మూడు వరుసలుగ నాటిన పశువులు మేయ వెఱచెడిని.

కుసుంబ లైసు నేలలకుం బాగును. ఆకులు కాడలు పండబారినపైని వేళ్ళతో పెల్లగించి మూడు నాలుగు దినము లెండినపైని గింజల రాలగొట్టుదురు. గింజలంగా పాతికవంతు నూనె వచ్చును. అది భోజనోపయోగమైనది. నువ్వుల

నూనెవంటిది. పిండి (పుచ్చు) పశువులకాహారమై యున్నది.

కుసుంబా చెట్టు - లా. Carthamus tinctorius. ఆంగ్ల. Bastard saffron tree. సం. కుసుంభః, గ్రామ్యకుంకుమం, పాతక, వహ్నిశిఖ. కుసుంబాచెట్టు పూవులతో బట్టలకు రంగు (ఛాయ) వైచెదరు. దానికిం గుసుంబా రంగని పేరు. కానసే దీనిని కొన్ని తావులందు కుసుమ వృక్షమని వాడుటయుం గలదు.

దీని విత్తులనుండి తీసిన తైలము పైకి మర్దనా చేసిన మేహవాతనొప్పులు, వాతనొప్పులేగాక పక్షవాతమును నివారణమగును. దుష్టవ్రణములు మానును. విత్తులను నీటితోనూరిన గడ్డలు హరించును. యెండించిన పూవుల చూర్ణము కామిలరోగము నివారించును. దీనియాకులు కూర చేయుదురట గాని, అది వేడిచేసి అమపైత్యముల నుద్రేకించును.

కుసుంభుడు- అత్రి, చంద్ర, పూరువు, కురుసంతతి క్షత్రియుడు. ఉపరిచరవసువు కుమారుడు, సోదరులు బృహద్రథుడు, మత్స్యుడు, ప్రత్యగ్రుడు, చేదిషుడు.

కుసుమపురము — పాటలీపుత్రము చూడుడు.

కుసుమరోగము— ఇది స్త్రీలకుగల్గు రోగము, (అసృగ్దరము చూడుడు).

కుసుమాంజనము — ఆయుర్వేద వైద్యశాస్త్రమున ఇత్తడింగాల్చి కొట్టుటచే రాలిన పొడికి కుసుమాంజనమని పేరు.

కుస్తీ (ఆంగ్ల విధానము) — కుస్తీ భరత దేశమునకుం గ్రొత్తవిద్య కాదు. ఈ వ్యాసమున పాశ్చాత్యవిధానము వివరింపం బడును. కుస్తీకి ఫలితము కుస్తీ పట్టుటకు డీకొనువారిర్వురిలో నొకరి నొకరు నేర్పుగం బట్టుకొని నేర్పున దాటిపోనీక స్వాధీనమునం దుంచుకొనుట, అనగా లొంగునటులం జేయుట యని భావము.

దానికాంగ్లమున Catch as the catch can అని పేరిడి యున్నారు. అట్టి పట్టు సిద్ధించుటకు వలసిన ఇతర పరిస్థితులు బొమ్మయందు జూపంబడినవి. కుస్తీ పందెములు పదునారడుగుల చతురపు దళమును చాపంబఱచి జరుపుదురు. రోమను విధానమున నేలంబడుట పట్టువదలుట వంటిదేయని చెప్పంబడినది.

కుహక చకితో లోకః సత్యేఽపి అపాయమపేక్షతే — కపటుని యందు (కృత్రిమ) పొందరగల జనుడు (అనగా ఆతురత గల వాడు) సత్యము అయినను అపాయముగం దలచు వాడగును.

కుహవ గోత్రము – శండిల గణము చూడుడు.

కుహూదేశము - ఇప్పుడు కాబూల్ (అఫ్ఘను స్థానమున) నది యనంబడు నదికి తొల్లింట కుహూయనియు, కుభాయనియుం బేర్లు. ఆప్రాంత దేశమును దీనికి కుహూదేశమని పేరు. అచటి ప్రజలకుం గుహూలని పేరుండెను. పురాణకాలము నందిది యుండెనని తోచెడిని. మత్స్యపురాణము ౧౨౦ అధ్యాయ రంశ్లోకమునను,

౧౧౩ అధ్యా ౨౦ శ్లోకమునను సింధునది కుహూదేశమున నుండునని చెప్పబడినది.

క్రుహూదేవి — భర్త ధాత (భృగు మహర్షి పుత్రుడు. తల్లి ఖ్యాతి). సవతి పేరు యతి. సవతి కుమారుడు మృకండర్షి.

క్రుహూనాడి — అష్టాంగ యోగములు చూడుడు.

కుళింద (కు లుత, కు నింద) దేశము- (కులుతభూమి, కులుతకోలుత దేశము) బృహత్సంహిత ౧౪ యందు విపాశ (ఇప్పటి బీయాస్‌నది) పై గోవయందు కులుత దేశమని యున్నది. అనగా కాంగ్రాజిల్లాలోని కులుభాగమని అర్థము. మరియు గునిందయనియు నందేకలదు. మహా భారతము సభాపర్వము ౨౭ అధ్యాయమున పై భాగమున గంగాశతద్రునదుల మధ్య భూమి కుళిందదేశమని చెప్పబడినది ఇందు కులు అనబడు Himalayan tharai ప్రదేశము కలదు. కుళిందలు హిమాలయ దక్షిణభాగ ముల నైఋతు పర్వతచరియప్రదేశముల నేపాళము వరకు నివసించువారని Journal of Royal Asiatic Society of Bengal 1908; P.326 యందు కలదు. కొందఱు పరిశోధకులు ఒకప్పుడు గడవాలు సస్థానభాగము మహారాష్ట్రభాగ మిందుండెనని తలంచుచున్నారు. ఇప్పుడు కులు ఉన్న ప్రదేశము కులుత భూమియని వాడుక యుండె నని ప్రతీతి కలదు. రాజధాని నగరకోట.

చంద్రానది, భాగానది కలియుతావున దిగువ ౩౨ మైళ్లదూరమున చంద్రభాగ ఎడమతట్టున కొండయను గ్రామముకడ నొక పర్వతముపై త్రిలోకనాథ దేవస్థానము కలదు. ఇది అవలోకి తేశ్వర విగ్రహమని బౌద్ధులందురు. అత్తావునకు కుతుకోలుకయని పేరనియు, (ఇది కులు శబ్ద సంబంధ మేమో) జలంధరపురమునుండి ౧౧౭ మైళ్ల కీదేశము ఈశాన్యదిశగా నుండునని కన్నిం గ్హామ్ పండితుడు వ్రాసెను.

కుక్షి మహారాజు— సూర్యవంశ క్షత్రి యుడు. తండ్రి ఇక్ష్వాకుమహారాజు. సోదరులు నిమి, దండుడు, వికాలుడు. కుమారుడు వికుక్షి మహారాజు. రాజధాని అయోధ్య.

కుక్షు గోత్రము — భరద్వాజ ఉప గణము చూడుడు.

క్రుము నది — కాబూలు నదియందు సంగమించు (జలాలాబాద్‌వద్ద) కునార్ నదిగను, కుర్రుమనదిగను అనుమానించుచున్నారు. దీని ప్రశంస ఋగ్వేదమున ౧౦-౭౫ నదీస్తుతియందు కలదు

క్లుప్తపఱ్చబడిన ఆంగ్లరూపములు- భరతదేశమున సర్వసాధారణముగ వాడుక నంది యున్న ఆంగ్లపదములలో క్లుప్తపర్చబడిన రూప ములు గల వాని నట్టి వాడుటయుం గలదు. కాన వాటిని దెలియుట సముంజసము.

Abbr. - Abbreviated క్లుప్త పఱుపబడిన రూపము

Abp.—Archbishop.

Acr.- Acre ఎకరము.

A.C Ante Christum or Before Christ క్రీస్తునకుపు -ని యర్థము.

A. D—Anna Domini or in the year of Our Lord- క్రీస్తువెనుక నని యర్థము.

A. D. C- Aide de Camp- దీని ఎయిడి కాంపు అనియు వాడుదురు. శరీర రక్ష కోద్యోగి యని భావము.

Ad. fin—Adfiaem- To the end- కడవఱకు

Ad. lib - Ad libitum. At discretion యుక్తమైన తోచినరీతి నని భావము.

Ad. inf.—Ad infinitum కడవఱకు నట్లనని భావము.

Aet.—Aelatis Aged- వయస్సు మీరిన యని యర్థము.

A.F A—Associate Faculty of Actuaries.

A. H—Anno Herira- (హిజ్రా) పారిపోయిన సంవత్సర మని, మహమ్మదు వారు మక్కా నుండి మదీనాకు పలాయనమైన వత్సర మని భావము.

A. I A-Associate Institute of Actuaries.

A. M- Anno mundi - years of the world. సృష్ట్యాది వత్సరసంఖ్యకు దీనిని వాడుచున్నారు.

A. M- Ante Meridiem - ఆ దినమున మధ్యాహ్నమునకుం బూర్వమని భావము. అనగా రాత్రి పండ్రెండు గంటలకు రోజు ప్రారంభముగాన అది మొదలు పగలు 12 గంటలవఱకు ఆంగ్లమాసమున A.M.అనియు, అదిమొదలు తిరుగ రాత్రి 12 గంటల వఱకు P. M. అనియు వాడుచున్నారు. (P. M. చూడుడు).

A. M. I. C. E. - Associate Member of Institute of Civil Engineers.

A. M. I. E. E- Associate Member of Institute of Electrical Engineers.

Amen - తథాస్తు- అట్లగుగాక (దీవన).

Anon- Anonymous- అనామధేయముగ.

Ans- Answer- ప్రత్యుత్తరము.

A. O. D- Ancient Order of Druids.

A. O. F- Ancient Order of Foresters.

App - Appendix- అనుబంధము - తరువాత చేర్పంబడినది.

A.R.A-Associate of Royal Academy.

A. R. A. M - Associate of the Royal Academy of Music.

A.R C.O- Associate of Royal College of Organists.

A. R. I. B. A- Associate of Royal Institute of British Architects.

A. R. S. A- Associate of Royal Scottish Academy.

A. U C- Auno urbis conditoe- From the foundation of the city of Rome- రోమకపురి ప్రారంభకాలమునుండి.

Bart or Bt - Baronet.

B. C. - Before Christ- క్రీస్తు మునుపు (A. D చూడుడు).

Bot- Botany లేక Botanical.

C లేక c. - Cent అనియు, Centimes అనియు, Centigrade అనియు (థర్మామీటరు) మూడర్థములు.

C - Roman numeral for one hundred.

C. A. - Chartered accountant- శాసన నియుక్తుండైన అంకశాస్త్ర, గణితశాస్త్ర పండితుడు. శాసన నియమితుండైన లెక్కగాడు.

C. B. - Companian of Bath (order of).

C. E. - Civil Engineer- సివిల్ ఎంజనీయర్

C. I. - Imperial order of the Crown of India

C. I. E. - Companion of the order of Indian Empire.

C. M. G. - Companian of the order of St. Michael & St. George.

&. - And- మరిన్ని అని యర్థము.

Co. - Company- సంఘమువారని యర్థము.

Con. or Contra -Contrary యొక్క క్లుప్త రూపము-in opposition.

Cr. - Credit జమవ్రాయుటకును, Creditor అప్పునిచ్చినవాడనియు రెండర్థములు.

C. S. - Custos sigitli - Custodian of the Seal

C. S. I - Companian of the order of Star of India.

Cycl - Cyclopaedia- విజ్ఞాన సర్వస్వము.

D. C. L—Doctor of Civil Laws.

D. D—Doctor of Divinity (Divinitatis Doctor)

D. G—Dei gratia- By the grace of God అని యర్థము.

Do.— Ditto- the Same అని యర్థము

D. Ph - Doctor of Philosophy.

Dr.—దీనికి డాక్టరు (వైద్యుఁడు, పండితుఁడు) అనియు Debtor అప్పుతీసికొనిన వాఁడనియు నర్థము.

D. Sc - Doctor of Science

D. V. - Deo Volente - If God willing అని యర్థము.

E. &. O. E - Errors and Omissions Excepted.

Ed - Editor, Edition.

E. G - Exempli Gratia- for example.

Encyc - Encyclopaedia.

Esq - Esquire.

Etc. - Etcaetera మొదలగునవి, and so forth.

Fahr- Fahrenheit (Thermometer).

F. D - Fidei defensor - Defender of the Faith.

F. F- Fellow of the Faculty of Actuaries.

F. G. S - Fellow of the Geological Society.

F. H. S - Fellow of the Historical Society.

F. R. C. O - Fellow of Royal College of Organists.

F. R. S-Fellow of the Royal Society.

F. S. A - Fellow of the Society of Antiquaries of Arts.

G. C. B - Knight Grand Cross of the Bath.

G. C. M G- Knight Grand Cross of St. Michael and St George.

G. C V. O- Knight Grand Cross of the Royal Victorian Order.

Gent- Gentleman.

Geog- Geography.

Geom- Geometry.

G. M T- Greenwich mean time.

G. P. O- General Post Office.

Gr- దీనిని Greek అనియు, Grains అనియు, Gross అనియు మూడర్థములుగ నుపయోగింతురు.

G. R- Georgius Rex-King George అని యర్థము.

H. M- His Majesty యనియు, Her Majesty యనియు కూడ వాడుచున్నారు.

H. M. S-His లేక Her Majesty's service అని యర్థము.

H. R H- His Royal Highness.

Ib, Ibid- Ibidem- In the same place అని యర్థము.

i. e- Id est- that is అని యర్థము.

Incog- Incognito- unknown ప్రచ్ఛన్నముగ.

Inst- Instant, present month ఈ నెల.

I. O. U- I owe you నేను మీకు బాకీ యున్నానని యర్థము.

J. P- Justice of Peace.

K. B- Knight of the Bath.

K. C- King's Counsel.

K. C. B- Knight Commander of the Bath.

K. C. M. G- Knight Commander of St. Michael and St. George.

K. C. S. I- Knight Commander of the Star of India.

K. G- Knight of the Garter.

Kil- Kilometre పరిమాణము.

Kilo- Kilogramme.

K. P- Knight of St. Patric.

Kt. లేక Knt- Knight.

L- Roman numeral 50.

Lat- Latitude లేటిన్ భావకు కూడ వాడుచున్నారు.

Lb- Pound weight పౌను (40 తులములు) బరువు.

L. C. J- Lord Chief Justice.

Lib- Leber- a book పుస్తకమని యర్థము.

L. L. D- Doctor of Laws.

Lon- Longitude.

Long- Longitude.

Loq- Loquitor మాట్లాడుచుంట కర్థము.

Ltd- Limited (limited liability).

M- Roman numeral for 1000.

M. D- Doctor of medicine.

M. E- Mining Engineer.

Mem- Memorandum.

M. Inst. C. E- Member of Institute of Civil Engineers.

M. M. O. - Madame.

Mngr - Monsignor.

M. O. - Money order.

M. P. - Member of Parliament.

M. R. C. S.-Member of Royal College of Surgeons.

M. R. C. V. S - Member of the Royal College of Veterinary Surgeons.

Mrs. - Mistress.

Ms. లేక Mss. - Manuscript వ్రాతప్రతి పుస్తకము

Mus. Dr. - Doctor of Music.

Nem. Con - Nemine Contradicente No one Contradicting-ఎవ్వరూ ఎదురు చెప్పలేదని భావము.

Net - Nett - Netto - Free from all deductions. నికరమనిభావము.

No. - Numero. Number. సంఖ్య.

Non. seq - Nonsequitur. It does not follow అని యర్థము.

N. P. - Notary Public.

Ob. - Obit-died మృతిచెందెననుట కర్థము.

O. B. E. - బిరుదము Order of British Empire.

O. H M. S. - On His Majesty's Service.

O. M. - Order of merit.

O. P. Opposite to Prompt side (stage term)

Oxn - Oxon-ఆక్స్ఫర్డు యూనివర్శిటీ సంబంధము.

Oz. - Ounce. ఔన్సు (కొల) పరిమాణము.

P. C- Percent by the hundred. దీనికి % అని గురుతుకూడ కలదు.

P. C- Privy Councellor.

Per. Pro- Per procuration for and on behalf of అని యర్థమగును.

Pinx లేక Pxt- Pinxit. He Painted it అని యర్థము.

Pl- Plural బహువచనమని భావము.

P. M.- Post Meridian. After noon అని యర్థము (A. M. చూడుము).

P. M. G.- Post Master General.

P. O.- పోస్టుఆఫీసు అనియు, పోస్టల్ ఆర్డరనియు రెండువాడుకలు కలవు (సామాన్య భావము).

P. O. O.-Post Office Order.

Pop- Population.

P. P.- Pages.

P. P. C.- Pour Prendre Conge శలవు పుచ్చుకొనుట.

Prof- Professor.

Protem- Protempore, Sub protemporee for the time being తాత్కాలికపు.

Prox- Proximo next, రాగల నెల యని యర్థము

P. S.- Post Scriptum, Post Script.

P. T. O.- Please turn over పుటం త్రిప్పి చదువుడని భావము.

Q. E. D.- Quod erat demonstrandeem which was to be demonstrated

Q. E. F.- Quod erat, Faciendum which was to be done

Quant suff- Quanlum sufficit, a sufficient quantity కావలసినంత అనియర్థము.

Q. V.- Quod Vide which see.

R. A. M.- Royal Academy of music.

Rev- Reverend.

Rip- Requiescat in pase, may he rest in peace.

R. S. V. P.- Respondezs il vous plait Please send answer జవాబునకు నిరీక్షింతుమని యర్థము.

S. P. Qr లేక S. P. Q. R.- Senate and People of Rome అని యర్థము.

Sq- Sqare చౌకము.

S. S.- Steam ship-

Syn- Synonymous

T. M. O.- టెలిగ్రాఫ్మనియార్డరు.

T. O.- Turn over తిరుగవైచి చూడుము.

Vit- Ultimo కడచి.

Ultimo- గతనెల యని యర్థము.

Univ- యూనివర్సిటీ విశ్వవిద్యాపీఠము.

Vs లేక Versus.- ఎదిరి, ఎదుటికకు, వైరి అని యర్థము. మరియు Reman numeral for five

V. C.- Victoria cross

V. G.- Verbi grate- for example అని యర్థము.

Visc- Viscount (వైకౌంటు) అని యర్థము.

Viz- Namely అని యర్థము.

V. R.- Victoria Regina.

V. S.- Veternary Surgeon.

Wis- Wisconsin.

W. S.- Writer of the Segnet.

X. - Roman numeral for 10.

X or Xt - Christ- క్రీస్తు ప్రభువు.

Xmas- Christmas- క్రిస్టమసు పండగ.

Xn- Xtian Christian- క్రైస్తవుడు.

Yds. Yards- గజములు.

Yrs- Years- సంవత్సరములు.

&- And మరియు నని యర్థము.

& etc. - And etcetra and so fourth- అని యర్థము. మొదలగునవియని భావము.

కూచిమంచి జగ్గకవి (లేక జగ్గరాజు) — ఆంధ్రకవులలో నాథునిగా పరిగణింపఁబడినవాఁడు. సుప్రసిద్ధుఁడగు అభినవ వాగనుశాసన కవిసార్వభౌమ కూచిమంచి తిమ్మకవికి సోదరుఁడు. (కూచిమంచి తిమ్మకవి చూడుఁడు.)

ఈతఁడు రచించినవి జానకీపరిణయము, రాధాకృష్ణ చరిత్ర, సుభద్రాపరిణయము, చంద్రరేఖా విలాపము, ఇంకఁగొన్ని చాటుప్రబంధములు, శతకములు గూడ కలవు. ఈకవివరేణ్యుఁడు చంద్రరేఖావిలాపము రచించి తిట్టుకవులలో చేరిన వాఁడు. ఇటీవలనే వీరిసంబంధమగు వేఁటూర్కొ శతకము బయల్పడినది.

కూచిమంచి తిమ్మకవి — ఈమహాకవి ఆంధ్రకవులలో నాథునికులందు పేర్కొనం బడినవాఁడు. కవిసార్వభౌమబిరుదమును, అభినవ వాగనుశాసనబిరుదమును కలవాఁడు. క్రీ. శ. ౧౬౯౦-౧౭౫౭ ల మధ్యకాలమువాఁడు. ఆర్వేల నియోగిబ్రాహ్మణుఁడు, కౌండిన్య సగోత్రము, తండ్రి పేరు గంగన్న, తాత పేరు తిమ్మరాజు, ముత్తాత బయ్యనామాత్యుఁడు, తిమ్మకవి పేరు తిమ్మరాజు, గోదావరిజిల్లా పిఠాపురప్రాంతమునందున్న కందరాడ నివాసము. ఈతఁడు కందరాడ కరణమని యనుచున్నారు. శివభక్తుఁడు. దొమ్మేరి లింగనారాధ్యులవారి శిష్యుఁడు. భార్య పేరు బుచ్చమాంబ, తల్లిపేరు లచ్చమాంబ. సింగన్న, జగ్గరాజు, సూరన్న కనిష్ఠసోదరులు. జగ్గరాజు, సింగరాజు, నరసరాజు పితృవ్యులు, వీరమ్మ పాపమ్మగార్లు మేనత్తలు.

ఈమహనీయుఁడనేక గ్రంథముల రచించిన వాఁడు. గొప్ప కవి. పిఠాపురము కుక్కుటేశ్వరస్వామియందు భక్తి గలవాఁడై చాల గ్రంథము లాదేవునిపై కృతి సమర్పించి కుక్కుటేశ్వరశతకముం జెప్పెను.

ఈ కవి సార్వభౌముని గ్రంథములలో రుక్మిణీ పరిణయము, రసికజన మనోభిరామము, సారంగధర చరిత్ర, రాజశేఖర విలాసము లనునవి ప్రబంధములు. అచ్చతెలుఁగు రామాయణము, నీలాసుందరీపరిణయము ననునవి అచ్చ తెలుఁగు ప్రబంధములు. లక్షణసారసంగ్రహము లక్షణగ్రంథము, సాగరసంగమమాహాత్మ్యము, సింహశైల (సింహాచల) మాహాత్మ్యము, సర్పపుర మాహాత్మ్యము ననంబరగునవి, క్షేత్రమాహాత్మ్యములు. అనేకశతకములు దండకములు రచించిన వాఁడు. చనిపోవుముందు రచించిన కడపటి కావ్యము శివలీలావిలాసము. ఈయనను శతాధిక గ్రంథకర్త యనెదరు.

కూబీజమ్ (Cubism) — పారిస్‌నగరమున కాపురముండిన స్పానిషుచిత్రకారుడగు పికాసో (Picasso) అను నాయన ఈ సిద్ధాంతమునకుం గర్త.

ఒక పదార్థము యొక్క నిజస్థితి దానికిం గల సంబంధములచుండియు, అంతరములుగ విచారించుటవలన తెలియుననియు, దానియొక్క Cubic capacity అనగా ప్రకృతియందు ఆవస్తువు ఆక్రమించుకొనియున్న ప్రదేశమునను సరించియుం దెలియునని యు, ఆకారము రంగు భేదింపఁదగినవి కావనియు, బాహ్యాకారము భ్రమాకారమేగాని నిజాకారము కాదనియు సిద్ధాంతము.

కూజితదోషము — జ్యోతిశ్శాస్త్రమున ముహూర్తభాగమునందుపనయన ముహూర్తముంగూర్చి చెప్పంబడినదోషములలో నొకటి. లగ్నాది కేంద్రములందు కుజుఁడుండిన కూజితదోషమనియు, నిది వటువు తల్లికిం గీడనియుం జెప్పంబడినది.

కూటకర్షాపణన్యాయము — కృత్యర్థమునకు స్వకృత్యర్థము అనుకూలించిన నాయర్థము అంగీకరింపఁదగినదనియు, అనుకూలింపని యర్థము నిరాకరింపఁబడవలెననియు భావము. అనగా నాయర్థము పాటింపఁబడఁజనదు.

కూటపాకము — ఆయుర్వేద వైద్య శాస్త్రమున సన్నిపాత జ్వరమునకుఁ గూటపాకమని పేరు.

కూటపాలకము— ఆయుర్వేద వైద్య శాస్త్రమున పిత్తజ్వరమునకుఁ గూటపాలక మని పేరు

కూటికి వేదవైతే కులానికి వేదలా? — ఆంధ్రలోకోక్తి

కూడు గుడ్డలు డబ్బు అడగక పోతే అందఱినీ పోషిస్తా నన్నాడట— ఆంధ్రలోకోక్తి.

కూడుటయే చేత గాకపోయినచో గుణకారము ప్రారంభించిన లాభ మేమిటి? — ఆంధ్రలోకోక్తి

కూత ఆర్భాట మెక్కువ కువ్వలో గింజలు తక్కువ — ఆంధ్రలోకోక్తి.

కూతురుబుడమ— లా. Cryonia scabra. సం ఏలావాలుకమ్, ప్రసర. కొందఱు లోహిత అనియు వాడియున్నారు. దీనికి నూగు దోసచెట్టనియు, ముసిముసిచెట్టనియు నామక నామములు కలవు

దీని సమూలరసము చలువజేసి విరేచనమొడలించి వీర్యపుష్టిగల్గించుననియు, అరుచి, కార్శ్యము, అగ్నిమాంద్యము, క్రిములు, జ్వరములు, పాము విషదోషవ్రణములు, ప్రమేహరోగము, పైత్యము, భ్రమ, దాహము, కఱద, మూత్రరోగములు (బహుమూత్రముసహా) రక్తపైత్య, రక్తవమన ములు, శ్లేష్మకాసలు, హృద్రోగము, క్షయరోగము, నివారించుననియు, దీనిపచ్చియాకుచండు విరేచనమొనర్చు గుణముగలదనియుం జెప్పఁబడినది.

కూత్బర్ట్ (Cuthbert) — ట్యూటానిక్కు నామము. ఇది Northumbrian Saint అగు నొకస్వామిపేరు. ఈయన సమాధి Durham నందుగలదు. Well-known splendour అని యర్థము. పురుషనామము. క్రైస్తవ నామములు చూడుఁడు.

కూనను పెంచితే గండై కరవ వచ్చి నట్లు — ఆంధ్రలోకోక్తి.

కూనూరు — దక్షిణదేశమున ఉదకమండలమునకు ౧౧ మైళ్ళదూరమున కొండపై కొంత దిగువగనున్న సమశీతోష్ణ ప్రదేశము (ఉదకమండలము చూడుఁడు). సముద్రపు నీటిమట్టముపై నారువేల అడుగుల ఎత్తుననున్నది. ఈ ప్రదేశమందలిశీతోష్ణస్థితిని ఆంగ్లులు Mild and Genial అనెదరు. ఉదకమండలమంత శీతలప్రదేశముకాదు. ఏవరేజి టెంపరేచరు ౬౧. ౦ డిగ్రీలుండును. డెబ్బది డిగ్రీలకన్న నెప్పుడు అధికముగాకను, అరువదియైదు (ఫారిన్హైటుథర్మామీటరు) డిగ్రీల కన్న తగ్గకను ఉండునని చెప్పఁబడినది అక్టోబరు నెలనడుమను, నాక్రీస్టుమాసాను వర్షములు ప్రారంభమై రెండుమాసములు వర్షించును. వేడిదేశముల కలవాటుపడిన దేహతత్వములు కలవారికిదావు చాల అనుకూలమైనది.

కూనూరుకుఁ గతిపయదూరమున వెల్లింగ్టను అనంబడు ప్రదేశము సైన్యములుండు తావు. చెన్నపట్టణపు పటాలములకిది ప్రధానస్థానమైయున్నది. ఆరోగ్యప్రదేశము.

కూపఖానక న్యాయము— నుయ్యి త్రవ్వుచున్నవారు నూతిలో పనిచేయుతరి తమ కాలికంటుకొనిన బురదను పైకివచ్చి ఆనీటితోనే కడుగు కొందురు.

కూపయంత్రఘటికా న్యాయము— నూతిలోని నీటిం బయటికిం దోడుటకు పాత్రలను దండ (లేక పేరు) వలెంగట్టి తోడుచుందురు. దానికి కూపయంత్ర ఘటిక యనిపేరు (Water wheel). అందు అడుగుకుండలు నీటినింపుకొను చుండుతరి పైకుండలు ఆనీటియందలి నీటిని పైకి వెలుపుచు కాళీ లగుచుండును. ఒకేకాలమున ఆపనియు నీపనియుం గూడ నడచు చుండుగాన కష్ట సుఖములు, ఆపద సంపదలు, కల్మి లేములు వరుసగ గల్గుచుండు మానవ సంసార జీవితముం గూర్చి దెల్పుటయం దీ న్యాయమును వాడు చుందురు

కూపస్థమండూక న్యాయము — నూతిలోనికప్పకు నూయే సముద్రమను లోకోక్తి వంటిది. పెద్దకార్యములన నేమోఎఱుంగని అల్ప జ్ఞుల యజ్ఞాన స్థితిం దెల్పుటయం దీన్యాయమును వాడుదురు.

కూరోశివో (క్యూరో శైవో)- Kuro Sivo - జపాను దేశస్థులు North Equatoreal Current ను, Kuro Sivo అనియెదరు. జపాను భాషయందు నల్లని నీరని యర్థము ఆ ప్రాంతములందు గలYellow Sea ఉదకములు బురదగలిసి పచ్చగనుండ దాని నుండి వేఱుగ నగుపడుచు వేడిగల్గి యుంట జపాను దేశముల శీతల బాధను కొంతవఱకు తగ్గించి ఉత్తరముగ బర్విడుచు ఉత్తర ధృవముం జేరు తరి తడి తగ్గి యంతరించి పోవును.

(సముద్ర ప్రవాహములు చూడుఁడు).

కూర్గుదేశము — కొడగు దేశము చూడుఁడు.

కూర్చుండి తింటూంటే కొండ లైనా ఆగవు-(అనగా పని పాటలు చేయ కుండా నని భావము). ఆంధ్రలోకోక్తి.

కూర్చుండి పరుండవలెను, ముందుకూర్చుని పిదప పరుండవలెను - అనగా తన పనిం జేసికొని ముగించి పరుండ వలెనని ఒక భావము ప్రక్కపై మునుకూర్చుని పరుండ గలరుగాని కూర్చోకుండా ఒకే సారి పరుండ జాలరని వేఱొక భావము. ఆంధ్ర లోకోక్తి

కూర్తాం - ఇది దక్షిణ దేశమున తిరునల్వేలి జిల్లాయందలి సమశీతోష్ణప్రదేశము. కొండలనడుమనుండివీచు పిదోగాలి తఱచుగ వర్షము జల్లులు జల్లులుగ పడజేయుచుంట చల్లగనుండు తావు. ఆరోగ్య ప్రదేశమని చెప్పఁబడినది. వేసవికాలమున నిటకు పెక్కండ్రేగి వసించు చుందురు.

ఇట కొండలపైనుండి చిత్రానది జలపాతముగ పడుచుండును. దీనిని సుప్రసిద్ధముగ Kurthalam Falls అని వాడెదరు. ఇట కుర్తాల నాథుండను శివలింగము కలదు. పర్వతమునుండి జారిపడు చిత్రానది శాఖలు పెక్కులుంట నవి యన్నియు కాల్వలుగ గ్రామ మంతట నక్కడక్కడ కాల్వలుగ ప్రవహించు చుంట వింతగ నుండును. కొండపైకెక్కిన నట ధన్వంతరి వన మని చెప్పఁబడు నొక వనము కలదు. అందు సకల విధములు వృక్షసముదాయమును లెక్కలేని వనౌషధులును ఎండకాలమున గూడ పడు చుండు వానజల్లులకు నపరిమితముగ పెరిగి వృద్ధి నంది ఫలించు చుండును. చిత్రానదియు లెక్క

లేని పాయలుగ నీయరణ్యము నందన్ని దిక్కులను ప్రవహించుచు కడకు పర్వతమునుండి జారి జలపాతమై బడినదిగా నొకే జలప్రవాహమై చిత్రానది యనంబడుచు నేగి తామ్రపర్ణీ నదియందు సంగమించును

కొండపై నున్న ఈధన్వాతిరి వనమధ్యమున చంపకాదేవి యాలయము కలదు. ఇంకు కోతులే యర్చించుచుండెనని ప్రతీతి ఈయరణ్యము కడను ఒక గొప్ప గుహాయందు చిత్రానది జన్మస్థానమున్నది. ఈగుహాయందు పై భాగమున యసంఖ్యాకములగు తేనెపట్టులు తేనెమక్కలు క్రిందికెల్లప్పుడు పడుచు నదీజలములం గలయుచుండుట నీజలములం దనేక మహాగుణములు గల్గి యారోగ్యస్థితి గూర్చునని గొప్ప గొప్ప వైద్యులను చున్నారు. ఈ వనములయు ప్రభుత్వమువారి ఫారెస్టు రిజర్వుగా నున్నది.

కూర్మహస్తము — హస్తాభినయనము చూడుడు. భరతశాస్త్రము చూడుడు

కూర్మద్వాదశి — పుష్యశుద్ధ ద్వాదశి దీని కింకొక పేరు ద్వాదశి యనియు నందురు. (పండుగలు చూడుము). శ్రేష్ట బహుళ ద్వాదశి.

కూర్మపురాణము (కౌర్మము) — లింగపురాణము, కూర్మపురాణము లందిది పదునాల్గవదిగను, తక్కిన కోట్ల పదునేనవదిగను చెప్పబడిన పురాణము ఇందిరాధీశుండు ఇంద్రద్యుమ్నునకుం జెప్పినది సర్గవర్ణాశ్రమ ధర్మ శివ మహాత్మ్యములు కలవు. గ్రంథసంఖ్య మత్స్యపురాణమున ౧౮౦౦౦ గను, తక్కిన వాటియందు ౧౭౦౦౦ గను చెప్పబడినది.

కూర్మాంగ న్యాయము — తాబేలు యొక్క అవయవములు దాని చిప్పయం దిమిడి పోవును. అవసరము లేనితరి కనిపించనే కనిపించవు. అవసరము వచ్చుతరి బయటికివచ్చి పని చేయును. అనగా ఉన్నట్లగుపడును. ఇది యర్థము. లేనివి కల్గుచుంటయు, ఉన్నవి లేకపోవుటయు అసంభవవాదమని భావము ఇవి వాదమునకై ఉపయోగించెడి న్యాయము. ఇంతయె గాక అవసరమగు సమయమున బయటపెట్టుటకు దాచిన (మరుగుపర్చి యుంచిన) వాటిగూర్చి తెలుపుటకీన్యాయము వాడుదురు.

కూర్మాచలదేశము- ఇప్పుడు కుమాఁవ్ డివిజను లేక కాళీకుమాఁవ్ అనంబడుచున్నది. సంయుక్త రాష్ట్రములలోని ఆల్మోడాకుం జేరినది. హిమవన్నగము పై నున్న దేశము. దీనికి చంపావతీపురము రాజధానియై యుండెను అట నొక పర్వతముపై క్రాంతేశ్వర శివలింగము హింగుళాదేవి దేవస్థానమును గలవట. ఒకచిన్న పల్లమున రాతితాబేలు కలదు. అది కూర్మావతారస్థలము గదు. దానినుండియె యాపర్వత పంక్తికి కూర్మాచలమని పేరయ్యెనట. కూర్మాచలమును మాట నానాటికిఁ గుమాఁవయ్యెనట ఇంకను ఈదేశమున ప్రాముఖ్య మగునది కాళీగంగ గాన కాళీకుమాఁవ్ అను పేరు గల్గెట బాణాసురుని కుమార్తె చంపావతి ఇట స్థిరవాసమున్నాటి నామె పేరే ఈ తావునకుం గల్గెనట. చంపావతి పుణ్యక్షేత్రము. దీనిని దేవతా నివాసభూమి యనెదరు. ఇచట కొంతదూరమునంగల లోహావతి రాక్షస నివాస భూమియందురు. అట రాక్షసులనాటి శిలాదుర్గమును రాక్షసులచే పూజింపం బడుచుండిన భగవతి ఆలయమును కలవు. అత్తావునకు తొల్లింట శోణితపురమని పేరట. ఇప్పుడు సూయి అనుచున్నారు. ఈదేశ మొకప్పుడు అరుణోద దేశమునకుం జేరియుండిన దందురు.

కూర్మాచల దేశముంగూర్చిన ప్రశంస స్కాందపురాణ మహేశ్వర ఖండమున గలదు.

ఈదేశమున త్రిశూలీ పర్వతపు పశ్చిమపు కడను పూర్ణాదేవి (అన్నపూర్ణాదేవి) దేవస్థానము ప్రసిద్ధము. ఇప్పు డాపర్వతమును పూర్ణగిరి యనియు, దేవిని పూర్ణగిరిమాయి యనియు ననుచున్నారు. దూనగిరి తొల్లింటి ద్రోణాచల పర్వతమని పోల్పఁబడినది. లోఘ్మానా అరణ్యమును గర్గర్షి ఆశ్రమ స్థలముగ పోల్చియున్నారు. అటజనించిన గాగస్ నదికి తొల్లింట గర్గనది యని యందురు. ఇది ధవళీనదిలో సంగమించును. మఱియు నీదేశమున పంచ ప్రయాగలు గలవు. (పంచ ప్రయాగలు చూడుఁడు). ఉమావస ముండిన తావును ఉషా మఠము (ఉఖిమట్) ను ఈదేశములోనివే. ఈదేశపు బ్రాహ్మణులు జోషీలనంబడుదురు. వీరియందు సెలాఖాలా జోషీలనియు, జిశెహజ్జోషీలనియు రెండుభేదములు కలవు. ఆభేదము జ్యేష్ఠ కనిష్ఠ శాఖలనియు, గ్రామనామములే యనియు చెప్పఁబడినది. ఈదేశమేలిన రాజులం గూర్చి Journal of Asiatic Society of Bengal 1844; P. 887 నందు చూడవలయును.

కూర్మాసనము (లేక గోముఖాసనము) — యోగశాస్త్రమున చెప్పఁబడిన ఆసనములలో నొకటి. గుద ద్వారమునకు ఇరు దెసల రెండుకాళ్ల మడిమను అదిమి పట్టి గుదద్వారము మూసి కూర్చుని రెండు తొడలపైని రెండు చేతులానుట. దీనియభ్యాసమున ఇంద్రియములు బహిర్గతములు గాక శరీరబల మతిశయించి అపానవాయువు క్షీణించునని చెప్పఁబడినది. దీనికి గోముఖాసన మనియుం బేరుకలదు.

కూలికివచ్చి పాలికి మాట్లాడినట్లు — (పాలికి = భాగమునకు) ఆంధ్రలోకోక్తి.

కూష్మాండ నవమి — కార్తీకశుద్ధ నవమి. దీనిని అక్షయనవమియనియు నందురు. (అక్షయనవమి చూడుఁడు) కూష్మాండకుఁడను రక్కసుని విష్ణుదేవుండు ఈ దినమున సంహరించిన యానవాలుగ విష్ణుదేవు నారాధించి పూజింతురు ఇంకను కొందఱు గుమ్మడికాయల నీదినమున దానములొనర్చువారునుం గూడ కలరు. (పండుగలు చూడుఁడు).

కూనేగాడిదవచ్చి మేనేగాడిదను (బుద్ధి) చెరిపినదట — (అనగా దుస్సహవాసమని భావము). ఆంధ్రలోకోక్తి.

క్యూ అక్షరమునకుం జెందిన క్రైస్తవ పురుష నామములు —

Quayle- వెల్షుపదము.

Quentin, Quentus, Quintin, Quinton- స్కాచిపదములు ఐదవసంతానమనియర్థము.

Quintyre- నవీన కల్పితపదము.

క్యూ అక్షరమునకుంజెందిన క్రైస్తవ స్త్రీల నామములు —

Queenie- నవీన కల్పితపదము Quene అను పదమునుండి కల్గిన శబ్దము.

క్యూజెక్కు (Cuseic) — డ్యూటీ ఆఫ్ వాటర్ చూడుఁడు.

క్యూనీఫారము వ్రాఁత — 'క్యూనీఫారము' అనగా లాటిన్ భాషయందు 'బాణాగ్ర రూపము' అని యర్థము. ఇది ఆసియాదేశపు పడమటి భాగమునందును, ఆఫ్రికా ఖండమునందును ప్రచారమొంది యుండెను నిలువుగ, అడ్డుగ, ఏటవాలుగ వ్రాయఁబడుచు, అనేక పరిమాణములలో నుండెడిది. రానురాను మంటిమీదను, కఱ్ఱమీదను, రాలమీదను, లోహములమీదను గూడఁ జెక్కఁబడుచుండెడిది. ఈ

గురుతులు పురాతనపు భారతీయములని కొందఱు పరిశోధకు లభిప్రాయపడుచున్నారు. సుప్రసిద్ధుఁడు 'రాలిన్‌సన్' పండితుఁడు ఇట్టి గురుతులకు పెక్కింటి కర్థములను దెల్పియున్నాఁడు. క్రీ. పూ. ౩౦౦౦ నాఁడీ లేఖనము పరిపూర్ణత నొంది యుండెనని చెప్పుదురు. ఇది 'క్రప్పాడోషియా' సీమకు వ్యాపించి క్రీ. పూ. ౨౩౦౦ నాఁడు పాల స్తీనా దేశమున దలచూపి 'తానక్' సీమలందు కూడగన్పట్టినదట. క్రీ.పూ. ౧౫౦౦ మొ ౧౩౦౦ వఱకు భూపతుల రహస్య లేఖల కుపయోగపఱుప బడుచుండెడిదట. క్రీ.పూ ౯౦౦ నాఁడు ఫార్మోని యా రాజ్యమున బ్రచారమొందినట్లు గన్పట్టు చున్నది ఇంచుమించిది క్రీస్తు పుట్టుక వఱకును అచ్చటచ్చట నున్నటుల దోచెడిని అస్సీరియా దేశమున వ్యాపించియున్న యీ గురుతులను బేబిలోనియా దేశీయులు కొంత సరళపఱచి లిఖించిరని చెప్పఁబడినది. సరళపఱచిన గురుతులు ౧౧౭ వరకును గన్పట్టుచున్నవి పారశీక దేశపు 'క్యూనీఫారము' క్రీ.పూ. ౫౭౦ మొ| ౩౭౦ వఱకును ౩౬ పలుకు గురుతులును,౪Ideograms ను ఈభాషను సరళపఱచెనని చెప్పఁబడినది.

క్యూనిఫారమ్ లిపి (Cuneiform) — దీని నాంగ్ల దేశస్థులు Arrow headed letters అనియెదరు. ఈలిపితో చెక్కఁబడిన శాసనములు పారశీక దేశము,అస్సీరియా, ఆర్మీనియా, మిడియా, బాబిలోనియా, మెసపొటేమియా దేశములందు గానఁగుచుంట ఆప్రాంతభూమిని వాడుకయం దుండెనని తెలియుచున్నది.

బాణములం బోలియుంట నీపేరందినదట. అరబ్బులు వీటిని మేకులతోఁబోల్చి మిస్మారీ లిపి యనెదరు. దానింబట్టియె ఆంధ్రవిజ్ఞానసర్వస్వము రచించిన కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారు దీనికిం గీలలిపి యని పేరిడిరి. బాణాగ్రరూపమునందు నీయక్షరములు రెండుబాణములు కలిసినతెఱం దప్ప, తక్కిన తెఱఁగుల కుడివైపునకుగాని, క్రిందికిగాని మొనలుదేరియుండును.

బాబిలోనియాలోని సుమెరులు దీనిని తొలుత వాడుచుంట, వారే దీనికిం గర్తలని తలంపఁబడు చున్నది. (బాబిలోనియా చూడుఁడు). అది నొకప్పుడిది హీరొగ్లైఫిక్స్ నుండి జనించి యుండునని కొందఱు తలంచుచున్నారు. బాబిలోనియా రాజ్యకాలమున నిది యభివృద్ధినందె ననెదరు. పరిశీలకు లీలిపి క్రీ. ము. ౪౫౦౦-౧౦౦౦ నడుమకాలమున వాడుకయందుండె ననుచుందురు. బాబిలోనియనులనుండి అసీరి యనులు గైకొనుటయందు దీనియందు కొన్ని మార్పులును కల్గించిరందురు. వారు క్రీ. ము. ౧౫౦౦-౬౦౭ వఱకు వాడుచుండిరని శాసన ములనుండి తెలిసినది. వారినుండి ఛాల్డియనులు, పారశీకులు, సుసియనులు గైకొనుటతో వేర్వేఱు మార్పుఁ పాలైనదట. దీనినుండి పారశీకమునం దొకప్పుడు వాడుకయందుండిన ఏదోలిపి పుట్టెనట గాని అది యిప్పుడు వాడుకయందే లేక నశించి నది. ఇప్పుడు పారశీకమునందున్న లిపి దీని సంబంధమేకాదు.

క్యూనిఫారమ్ లిపి అక్షరాత్మకము. దీనికి గుణితము కూడ కలదని తేలినది. సుప్రసిద్ధ పరిశీలకుండనఁదగిన గోల్డుస్టక్కరు పండితుఁడు పాణిన్యాచార్యుఁడు తన అష్టాధ్యాయియందు యవనలిపి యని వాడిన దీక్యూనిఫారమ్ వ్రాత యని పోల్చియున్నారు.

క్యూబాదేశ ప్రభుత్వము — వెస్టు ఇండీసు ద్వీపములలో నొకటి. ప్రజాప్రభుత్వము. నలుబదియొకవేల చతురపుమైళ్ళ వైశాల్యముని యు, ముప్పదిమైమలక్షల జనసంఖ్యయునియుం జెప్పఁబడినది.

క్యూబాద్వీపము— (Island of Cuba) ఇది పశ్చిమ గోళార్ధమున, పసిఫిక్కు మహాసముద్రమునందు వెస్టిండీస్ అనుపేరుగల ద్వీపములందు పెద్ద ఆంటిలీద్వీపములని చెప్పఁబడు ద్వీపసమూములలోనొకద్వీపము. ఇదిచాలపెద్దది. ౩౬,౦౦౦ చతురపుమైళ్ళ వైశాల్యముకలది. ఇది అమెరికా సంయుక్తరాష్ట్రములవారిది, తొల్లింట స్పానియావారిదై యుండెను. హావనాపురము ప్రధాన స్థానము, ఇది పెద్దవర్తకస్థలము. ఇందు పొగాకు చుట్టలు విస్తారము చేయఁబడుచున్నవి. పొగాకు పంట ఈ ద్వీపమునందధికముగా పైరుచేయఁబడుచున్నది. (వెస్టిండీసు ద్వీపములు చూడుఁడు) (పెద్ద ఆంటిలీ ద్వీపములు చూడుఁడు).

క్యూలెక్సుజాతి దోమ — ఇది అనేక విషయములలో స్టెగోమియా జాతిని పోలియుండును. దీనిగ్రుడ్లు నొకదానితో నొకటికలసి పడవవంటి ఆకారముకలవై యుండును. గ్రుడ్లు కొంచె మెఱుపుధాతువు కలసిన నలుపురంగువలె యుండును. పురుగులు నీటిమట్టమునుండి క్రిందికి వ్రేలాడుచు గాలిపీల్చుట కేర్పడిన రంధ్రములద్వారా నీటిపైనుండు గాలినిపీల్చును. (అంటువ్యాధులు చూడుఁడు మలేరియా చూడుఁడు).

క్రూరగ్రహములు — (పాపగ్రహములు) జ్యోతిషశాస్త్రమున రవి, కుజ, రాహు, శని, కేతువులు క్రూరగ్రహములనియు పాపగ్రహములనియు చెప్పఁబడినవి. ఇవి కానివి శుభగ్రహములు. (శుభగ్రహములు చూడుఁడు).

కృక్ష గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

కృణి గోత్రము — విష్ణువృద్ధ ఉపగణము చూడుఁడు.

కృతక రత్నములు— రత్నములు భూమియందు తమంతటతామే నైసర్గిక పరిస్థితులందు ఉత్పత్తియగునవి (Real gem is made by nature). కృతకరత్నములు మానవులచే నా పదార్థ సమ్మేళనమువలన కల్పింపఁబడినవి. (Re-constructed gem is made by men with the same material). వీటిని సాధారణ రత్నములతో (Artificial or imitation gems generally made of glass) పోల్చి పొరబడరాదు.

కృతకరత్నములను Synthetic stones అని యందురు. రసాయనశాస్త్రవేత్తలు రత్నములందలి పదార్థములనే రంగులవారబడి సమర్చి తమ కనుకూలమగు పరిమాణములుగ కల్పి రచింతురు. ఇవియు అన్నిలక్షణములను, అన్ని పరిశీలనలను, అన్నిపరీక్షలందునను ఆరత్నమునే పోలియుండును.

క్రీ. వె. ౧౯౦౨వ సంవత్సరమున కృతకరత్నము (ఒక కెంపు Ruby) తొలుత చేయఁబడెంగాని దానింగూర్చుటకగు వ్యయము నిజమగు కెంపు విలువకన్న అనేకరెట్లెక్కువయగుట నిష్ప్రయోజనకార్యముగ నెన్నబడియెను. ఈనడుమ రత్నములధర లోకమందంతటను పెరుగుటయును, మధ్యకాలమున చేయఁబడిన పరిశీలనలవలన కృతకరత్నములం జేయువ్యయము కొంతతగ్గుటం గనిపెట్టఁబడుటయు సంభవించి ఇప్పుడు ప్రోత్సహింపఁబడి చేయఁబడుచున్నవి. కాని వాట్లను Imitation రత్నములకు శ్రేష్ఠములుగ మాత్రమెన్నుచున్నారు.

కృతకుడు— అత్రి, చంద్ర, యదుసంతతి క్షత్రియుఁడు, తండ్రివసుదేవుఁడు.

కృతకృత్యుడు— తండ్రి త్రికకుత్తు, ఇతడు విరక్తుడై చనినవాడని చెప్పఁబడినది.

కృతద్యుతి— భర్త చిత్రకేతుఁడు.

కృతశ్రవణుఁడు — (ఋషి) పరశురాముని యనుచరుఁడు.

కృతభాగగోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

కృతమాలానది — దీనినిప్పుడు వైగై యనియు, అరవమున వైగైయనియు ననుచున్నారు. పాండ్యదేశమున, దక్షిణ మధురాపట్టణముగుండా అంతర్వాహినియై యుండు నది దీని యుదకములు సముద్రమునకుం జేరక దారిలో నింకిపోవును. మలయపర్వతమున జన్మించును దీనింగూర్చిన ప్రశంసలు మార్కండేయ పురాణము ౫౭. వాయుపురాణము ౨-3 యందు గానవచ్చుచున్నవి.

కృతవర్మ — అత్రి, యదు, సంతతి క్షత్రియుఁడు, తండ్రి హృదికుడు సోదరుడు, దేవమీఢుడు శతధనువు, పితామహుఁడు భోజుఁడు భారతయుద్ధానంతరము అశ్వత్థామ పాండవశిబిరముఁజొచ్చి ఉపపాండవులను మొదలుగాగలవారిని నరకి చంపివేయుటయందు అశ్వత్థామతోఁగూడ నుండిన వాఁడట భారతయుద్ధానంతరము యాదవులకును సాత్యకులకును సంభవించిన నిరోధకలహము (Civil War) నందు మృతుఁడాయెనని తెలియుచున్నది. ఈయన భారతసంగరమున మరణింపక మిగిలినవాఁడు (అక్రూరుడు చూడుఁడు. హార్దిక్యుఁడు చూడుఁడు)

కృతవీర్యుఁడు — అత్రి, చంద్ర, యదు (తాళజంఘ) హైహయవంశ క్షత్రియుడు, చేది దేశాధినాథుడు, తండ్రి ధనికుడు లేక రెండవ మాహిష్మంతుడు. కుమారుడు కార్తవీర్యార్జునుడు లేక అర్జునుడు.

కృతవైహారి గోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

కృతాగ్ని — చంద్ర యదువంశ క్షత్రియుడు. తండ్రి మహిష్మంతుఁడు. సోదరుడు కృతవీర్యుఁడు. పితామహుఁడు ఉశనస్సు కృతాగ్ని కార్తవీర్యార్జునుని పినతండ్రి.

కృతాయువు — మిథిలభూపతి. తండ్రి అరిష్టనేమి.

కృతాశ్వుఁడు — మరీచి సూర్యవంశ క్షత్రియుడు. ఇక్ష్వాకు సంతతి. బర్హిణాశ్వుని మొదటికుమారుడు. కృతాశ్వుని కుమారునిపేరు రెండవ యువనాశ్వుడు ఇతనికి కృతాశ్వుడనియు హూపాశ్వుడనియుఁ బేర్లు వాడబడి యున్నవి. (హూపాశ్వుడు చూడుఁడు).

కృతి — ఈ పేరుగలవారు పెక్కండ్రు కలరు. అందఱు క్షత్రియులే. మిథిలదేశాధీశుడగు బహుళాశ్వుని సుతునిపేరు కృతి యాదవులలో విభువు సుతునిపేరు కృతి కురుసంతతిలోని చ్యవనుని సుతునిపేరు కృతి. పూరువుసంతతిలోని సన్నతిమంతుని కుమారుడు కృతి. ఈతఁడు హిరణ్యనాభునివలన యోగమార్గ ముపదేశమంది ప్రాగ్దేశమున సామసంహిత పఠించెనని చెప్పఁబడినది

కృతిమంతుఁడు — పూరువు సంతతి చంద్రవంశక్షత్రియుడు యవీనరుని పుత్రుడు. ధృతిమంతుడను నామాంతరముగలవాడు.

కృతుఁడు — ఈపేరుగలవారిద్దరుకలరు యాదవులందు వసుదేవుని కుమారులలో నొకడు (బలరామ శ్రీకృష్ణుల యనుజుడు) కృతిమంతుడను పేరుగలవాడు. మరియు గంభీరుడనువాని సుతుడును కృతిమంతుడే. ఈతని సంతతివారు ఈతని నుండి బ్రాహ్మణులైరి.

కృతౌజస్సు — యదువంశ క్షత్రియుడు. కృతవీర్యుని కనిష్ఠసోదరుడు.

కృత్తికనక్షత్రము — ఆకసమున మం గలికత్తి బోలియుండు ఆరునక్షత్రముల సముదాయము. జ్యోతిషశాస్త్రగ్రంథములందు దీనికి కృత్తికా, అనలః, జ్వలనః, పావకః, బహుళా, వహ్నిసాక్షికః, మతిగ్రారకః, హుతభక్, అనుమాటలు పర్యాయపదములుగ వాడంబడియున్నవి.

అగ్ని అధి దేవతయనియు, రాక్షసగణముకుం జెందినయధోముఖ నక్షత్రమనియు, పుంస్వభావమనియు, మేక, నెమలి, అత్తిచెట్టు దీనిసంబంధములనియు, కృత్తిక ప్రవేశించినపిదప ముప్పదిగడియలపై త్యాజ్యమును, ఏబదినాల్గు ఘటికలపై నమృతము ననియు, సాధారణస్వభావ నక్షత్రమనియుం జెప్పంబడినది.

కృత్రిమాకృత్రిమయోః కృత్రిమే కార్యసంప్రత్యయః ఇతి న్యాయము — అకృత్రిమను అర్థమునగా వాడుకనునదిగాని నైఘంటికముగగాని ఒప్పిన సాధారణమైన యర్థము. కృత్రిమమన సాంప్రదాయార్థము (Technical meaning) సాంప్రదాయార్థములు విద్యాసాంప్రదాయమనియు, ధర్మసాంప్రదాయమనియు, శాస్త్రసాంప్రదాయమనియుం ద్రివిధము. ఇందు సాధారణార్థము సంశయగ్రస్తమగుతరి సాంప్రదాయార్థమే చెప్పవలెనని యీ న్యాయముయొక్క భావము.

కృత్వాచింత న్యాయము - ముందు చేసి తర్వాత దానింగూర్చి యోచించుట యని యర్థము. ముందు యోచించి పిదప చేయుట బుద్ధిమతుల లక్షణమైయుండ, యోచింపనిది చేసివైచి పిదప యోచించుట బుద్ధిహీనుల లక్షణమని చెప్పుట యందీన్యాయమును వాడుచుందురు. ఇట్టిదే ముండితశిరోనక్షత్రాన్వేషణ న్యాయము, క్షౌరము పూర్తియైన పిదప అర్హనక్షత్రమగునా కాదాయని యోచించుకొన్నట్లని భావము.

కృత్స్నగోత్రము — జమదగ్ని వత్స ఉపగణము చూడుడు.

కృత్స్నమదుండు — చంద్రవంశము. ఈతనికి గృత్స్నమదుండనియుం బేరుకలదు. తండ్రి సుహోత్రుండు. కుమారుండు శునకుండు, పౌత్రుండు శౌనకర్షి.

కృధుండు — యదువంశ క్షత్రియుండు, విదర్భుని రెండవకుమారుండు.

కృపాచార్యుండు — కృపుండు చూడుడు

కృపి — సత్యధృతి కుమార్తె, ద్రోణాచార్యుని భార్య, కుమారుడు అశ్వత్థామ, సోదరుడు కృపాచార్యుడు.

కృపుండు (కృపాచార్యుండు) — తండ్రి సత్యధృతి, సోదరి కృపి, (ఈమె ద్రోణాచార్యుని భార్య) మేనల్లుడు అశ్వత్థామ.

కృపాచార్యులు కొంతకాలము (ద్రోణాచార్యునకుం బూర్వము) కౌరవులకు అస్త్రవిద్యాగురువుగ నుండినవాడు. గౌతముని వంశస్థుండగుట నీతనికి గౌతముండనియు నామాంతర ముండెనట. ఈతండు ఏకాదశరుద్రాంశజన్ముండని చెప్పంబడినది.

కృశుండు — ఒకఋషి. ఈతండు శమీకుని మెడను పరీక్షిత్తుమహారాజు చచ్చినపామును జుట్టినవాండని (శమీకునిపుత్రుండగు) శృంగికిం దెల్పినవాండు. శృంగి పరీక్షిత్తు నెలరోజులలో పాము కఱచి మరణించునట్లు శపించినవాండు.

కృష్ణకవి — ఆంధ్రకవులలో నాధునికులందు పరిగణింపబడినవాండు. శ్రీవైష్ణవ బ్రాహ్మణుండని తలంచుచున్నారు. మైత్రేయస గోత్రుండు, తండ్రిపేరు నరసింహాచార్యుండు, రచించినది శకుంతలాపరిణయ మను ప్రబంధము.

కృష్ణగిరిపఙ్క్తి — నల్లగానుండుటచే నీపర్వతపఙ్క్తి కీపేరు గల్గెనని వాయుపురాణము 36 యందు కలదు

దీని నిప్పుడు కారకోరమ్ పర్వతపఙ్క్తి(Karakorum Mountains)అని వాడుచున్నారు.

కృష్ణగోత్రము — ఉపమన్యుగణము చూడుడు.

కృష్ణచంద్రగోత్రము — ఆత్రేయ గణము చూడుడు.

కృష్ణజిల్లా — చెన్నపురిరాజధానియందు చేరిన ఆంధ్రదేశములోనిది. ప్రధానస్థానము మచిలీపట్టణము. దీనిని మచిలీబందరనియు, బందరనియు అనుచున్నారు. పోల్లింటి కలంకారీ అద్దపుగుడ్డలకు పేరందినది. వెనుక నొకప్పుడు రేవుపట్టణమై యుండెను ఇప్పుడు రేవు మెరకేసి పోయినది.

బెజవాడ-రెయిల్వే కూడలిస్థానము, వర్తక స్థలము. కృష్ణానది కడ్డముగా నిట నానకట్టు గలదు. ఇట ఇంద్రకీలాపర్వతముపై నున్న కనకదుర్గ దేవస్థానము సుప్రసిద్ధక్షేత్రము. నూజవీడు గొప్ప జమీందారీస్థానము జగ్గయ్యపేట వర్తకముగల తావు. వుయ్యూరు జమీందారీ స్థానము. చల్లపల్లి, ముక్త్యాల జమీందారీస్థానములు. గుడివాడ వేఱొక పట్టణము. (జల్లిసీమ చూడుము.)

కృష్ణతామర (మెట్టతామర) — లా Canna indica ఆంగ్ల Cannas లేక, Indian Shot సంస్కృతపుపేరు తెలియకున్నను గాని సర్వజయా యనిరి.

ఇందనేక రకముల రంగులపూవులంబూచు భేదములు పెక్కు గలవు. అరటిఆకులంబోలిన చిన్న ఆకులతో నుండును. పూవులతోటలందు అలంకారముగ పెంచుట కలదు. దీనికుంప మిరియాలపొడిం జేర్చి నూరి బియ్యపుకడుగుతో కషాయము కాచి పసుపులకుం బోసిన, పసువులు విషవృక్షములందినినదోషము కల్గిన కడుపుబ్బు నిమ్మళించునందురు.

కృష్ణదాసకవి — ఆంధ్రకవులలో నాథునికులందు పరిగణింపఁబడినవాఁడు. తండ్రి వెంకటదాసు, రచించినది రాధాకృష్ణ విలాసము. ఇందలికథ గీతగోవిందము (జయదేవకవి) లోనిది.

కృష్ణదాసకవిరాజుగారు - ఈయన చైతన్యచరితామృతమును రచించినవాఁడు. కట్వా నుండి ౮ మైళ్ల దూరమున నున్న జహామత్పూరు నివాసి. (కాటకద్వీపము చూడుఁడు.)

కృష్ణభట్టు(మహానుభావుఁడు)— ఈమహాత్ముఁడు మహానుభావుఁడనికూడ బిలువంబడుచుండువాఁడుగాన ఈతనిమతమునకు మహానుభావమతమని పేరుగల్గెను. ఈయనకు భేతాళుండొక మంత్రకిరీట మొసంగెననియు, దాని ధరించిన సాక్షాచ్ఛ్రీకృష్ణునివలె మహాతేజోవంతుఁడై యెల్లరకు గుపడువాఁడనియు యొకవాడుక గలదు. ఇది నిజమైనను యనృతమైనను ఇతఁడు గొప్ప విద్వాంసుఁడు, బుద్ధిశాలి కానోపు శాలివాహన శకము ౧౧౨౦గి ప్రాంతములవాఁడని యందురు. ఈయన కృష్ణచరితామృతము, లీలామృతము నను మతగ్రంథములను రచించెనట. వీరి మతమునకు పది మఠములు గలవందురు. ఈమతములోని సన్యాసులను మహాంతులనియు, వారినివాసములను మఠములనియు నందురు సంసారులు క్షౌరము ... ...నుకొనరు. అహింసావ్రతులై యుందురు. శ్రీకృష్ణుని దత్తాత్రేయుని అర్చింతురు. మణ్ముళము ద్రాధారులై జపముజేయుదురట.

కృష్ణమిశ్రుఁడు — ప్రబోధచంద్రోదయనాటకకర్త. (యజాభుక్తి దేశముచూడుఁడు).

కృష్ణయ్యకవి-ఆంధ్రకవులలో నాథునికులందు పరిగణింపఁబడినవాఁడు. ఈకవిం గూర్చి సరిగా తెలియరాకున్నది

బ్రాహ్మణుఁడు, స్మార్తవుఁడని తలంపఁబడుచున్నాఁడు. భరద్వాజస గోత్రము, తండ్రిపేరు చంచయ్య, కాపురము నెల్లూరుప్రాంతముల పినాకినీనదీతీరమందలి కమలాపుర మని చెప్పఁబడినది. రచించినది పార్వతీపరమేశ్వర పరిణయ మను ప్రబంధము.

కృష్ణశీర్షక గోత్రము — కవిష్ఠర గణము చూడుఁడు.

కృష్ణునివంశావళి—వీరిది అత్రిసంతతి, చంద్రవంశము, పురూరవచక్రవర్తి, నహుషమహారాజు, యదుమహారాజు, సత్యవ్రతభూపాలుఁడు సంతతి క్షత్రియులు.

సత్యవ్రత భూపాలుఁడు (సాత్వతుఁడు).

- మహాభోజుఁడు. (వీరిసంతతి వారు భోజులనంబడిరి).
- అంధకుఁడు.
  - భజమానుఁడు.
    - భోజుఁడు.
      - హృదికుఁడు.
        - కృతవర్మ
        - శతధనువు.
        - దేవమీఢుఁడు.
          - శూరుఁడు.
            - వసుదేవుఁడు. (భార్య దేవకీదేవి).
              - త్రివృష్ఠుఁడు. (భార్య ధృతి)
              - కృతకుఁడు.
              - బలరాముఁడు.
                - కుమార్తె శశిరేఖ.
              - గరుఁడు.
              - విపులుఁడు.
              - సారణుఁడు.
              - కృతముఖ్యుఁడు.
              - సుధన్వానుఁడు.
              - శ్రీకృష్ణుఁడు.
                - ప్రద్యుమ్నుఁడు.
                  - అనిరుద్ధుఁడు.
                - చారుదేష్ణుఁడు.
                - సుచారుఁడు.
                - భద్రచారుఁడు.
                - తామ్రుఁడు.
                - చక్రుఁడు.
                - సాంబుఁడు.
                - మిత్రవంతుఁడు.
                - సుసేథుఁడు.
                - మిత్రబాహువు.
              - వసువు.
              - హంసుఁడు. (కౌశికుఁడు)
              - శూరుఁడు.
              - కుమార్తె సుభద్ర (అర్జునుని భార్య).
  - కంబలబర్హిషుఁడు.
  - శుచి.
  - కుకురుఁడు.
    - వృష్ణి లేక దుందుభి
      - దవిద్యోతుఁడు లేక అభిజిత్తు.
        - ఆహుకుఁడు.
          - దేవకుఁడు.
            - దేవకీదేవి. (వసుదేవుని భార్య)
          - ఉగ్రసేనుఁడు.
            - కంసుఁడు.
            - తుష్టిమంతుఁడు.
- దేవావృధుఁడు.
  - బభ్రువు.
- వృష్ణి. వృష్ణి సంతతి అక్రూరుఁడు, సత్రాజిత్తు (సత్యభామ తండ్రి), సాత్యకి మొదలగువారు. (సత్రాజిత్తు వంశావళి చూడుఁడు).
- దివ్యుఁడు.
- భజి.
- భజమానుఁడు.

కృష్ణాంగారక చతుర్దశి — కృష్ణపక్షమున చతుర్దశిని మంగళవారము సంభవించునేని దానిని కృష్ణాంగారక చతుర్దశి యనెదరు

కృష్ణాగరుచెట్టు – లా. Aquilaria aquallocha ఆంగ్ల. Eagle wood అనియు, Aloe wood tree ఈచెట్టుయొక్క సారము గట్టిపడి అగరగును అగరు సుగంధద్రవ్యము గాన విలువఁగల్గి యున్నది. అగరుతైలమును అమ్ముచుపోవు సుగంధద్రవ్యమే. అగరును సంస్కృతమున అగరు, విశ్వధూపకమ్, శీర్షమ్ అని యందురు. ఇది ఇరుగుడుచేవ చెట్టుజాతిది

అగరు-కర్ణరోగములు, క్రిమి, కుష్ఠురోగము, చెమట, దుర్గంధము (శరీరమునగల్గు దుర్వాసన), నేత్రరోగములు, బొల్లి, మేహము, వ్రణములు, వాతము, విషము, శ్లేష్మ రోగము, శోషలు కిట్ల పడుచున్నని చెప్పఁబడినది. ఆరోగ్య మొసంగు వాసన గలది.

కృష్ణాగరు సంస్థానము- ఇండియా యందలి రాజపుటానా ఏజన్సీలోని బ్రిటీషు రక్షిత సంస్థానము లిరువదింటిలో నొకటి (రాజపుటానా ఏజన్సీ చూడుఁడు) కృష్ణాగరుపురము రాజధాని.

కృష్ణాజని గోత్రము — పరాశర గణము చూడుఁడు

కృష్ణాత్రేయగోత్రము - అత్రేయ గణము చూడుఁడు.

కృష్ణాదేవి - ద్రాక్షదేవి చూడుఁడు.

కృష్ణానది (కృష్ణవేణీనది)— కృష్ణానది పడమటి కనుమలందు (Western Ghats) మహాబలేశ్వర మను పురపరిసరములం దుద్భవ్యమగును. జన్మస్థానమున దేవస్థానము శివలింగము కలదు. దేవాలయమున శివలింగము కడనే జన్మించును. ఇది యాత్రాస్థలము. దీనిం గూర్చిన ప్రశంస రామాయణము కిష్కింధకాండ ర అగ్నిపురాణము ౧౧౮ యందునను కలదు

ఇందు వేణీనది సంగమమైన కడనుండియు కృష్ణవేణి యను పేరం బరగుచున్నది. కృష్ణకర్ణామృతము రచించిన బిల్వమంగళ కవి కృష్ణానది పడమటి తీరమున నుండినవాఁడు.

కృష్ణవేణీ నదిం గూర్చిన ప్రశంస పద్మ పురాణము స్వర్గఖండము 3 అధ్యా ౨౮ శ్లో॥ కలదు.

కృష్ణావతార హస్తము — హస్తాభినయము చూడుఁడు. భరతశాస్త్రము చూడుఁడు.

కృష్ణాష్టమి — (శ్రీకృష్ణజయంతి) దీనిని గోకులాష్టమియనియు నందురు శ్రావణ బహుళ అష్టమి స్మార్తులు శ్రీకృష్ణుని జన్మదినముగ నా దేవుం బూజింతురు. రామానుజీయ శ్రీవైష్ణవులు శ్రావణబహుళ అష్టమి, నవమి, దశమి తిథులలో నెప్పుడైనను రోహిణీ నక్షత్రము సంభవించిన రేక యుండఁజూచి, శ్రీకృష్ణజయంతి జరిపి పూజింతురు ఒకవేళ యట్లు సంభవించనిచో సౌరమాససింహ (అవణి) మాసమున ఎన్మిదవ, తొమ్మిదవ, పది తిథులలో నెప్పుడైనను రాత్రియందు రోహిణీనక్షత్రము సంభవింపఁజూచి శ్రీకృష్ణజయంతిం జరుపుదురు. వారికి రోహిణీనక్షత్రము రాత్రియందుంట ప్రధానము.

ఇంక మాధ్వులగు వైష్ణవులకు రాత్రి నియమము లేదు. అష్టమి, రోహిణి కలియుటయే ప్రధానము. స్మార్తులకు తిథియే చాలును.

ఈ తిథిని (అష్టమి) రోహిణీనక్షత్ర మర్ధరాత్రమునం దుంటయు, తులానాథుండగు శుక్రుఁడు ఉదయించుటయు సంభవించునేని దశఫలవ్రత మాచరించు పర్వదినసగుగును.

కృమ్య (క్రియ)-పతాకహస్తముచేత ఎడమ ప్రక్కకు (వంకకు) చేయి చాచిన (సర్పిణి చూడుఁడు), ఆ చేతిని ఎడమనుంచి కుడిపార్శ్వమునకు రానిమ్చుటకు పేరు.

ఇది సంగీతశాస్త్రమున క్రియాప్రాణములోని దేశ్యక్రియ లెన్మిది విధములలో నొకటి. (క్రియా (ప్రాణము చూడుఁడు).

క్రూప్ (క్రుప్పు) కర్మాగారము-ఆంధ్రదేశమునకుఁగాని, భరతదేశమునకుంగాని, ఏసంబంధము లేనిదయ్యు నీ కర్మాగారము ఐరోపామహాసంగ్రామమున బ్రిటిషు ఇండియాకును, వైరమున బద్ధకంకణులైన జర్మనులకు కుడిభుజమై, పరికరమై, చేదోడై సంగరమునెరపు సాధనసంపత్తిగ దనరుటయేగాక పిదపను ప్రపంచమాదలి గొప్ప పరికరములలో పేరందిన నీ కర్మాగారముం గూర్చి ఆంధ్రవిజ్ఞానమున వివరించుట సమంజసము కాకపోదు.

క్రూపు అను పేరుగల జర్మను కుటుంబము ఉక్కు, ఇనుము, తుపాకులు, రైల్వే సామానులు, ఎంజనులు, ఫొటోగ్రాపు కెమేరాలు, మోటారుయంత్రములు, మొదలగువాటి నిర్మాణ కర్మాగార సందర్భములంగు పేరొందికుటుంబము.

ఆదిని Friedrich Krupp అనువాయన క్రీ వె ౧౭౮౭-౧౮౨౬ కాలమునాటివాఁడు. ఈతఁడు జర్మనుదేశమందలి Essen పుర వాస్తవ్యుఁడు ఆ పుర మదివరకే ఇనుప, ఉక్కు పనులకు తావుగ నుండ నందొకచో నీ ఫ్రెడరిక్కు-క్రూపుగారు పనివాఁడుగనుండి ఇనుమునుండి ఉక్కుండీయు విధానములు, ఉక్కుయొక్క నిజతత్వమును పరిశీలించుచుండువాఁడు. కొంతకాలమున కాతఁడు ఉక్కును (Cast steel) తాను చేయుట వృత్తిగ గైకొనదలంచి కొల్వుమాను కొని Friedrich Nicolai అను భాగస్వామిం గూర్చుకొని ప్రత్యేకముగ నాయూరనేవేఱొకచో కర్మాగార రహస్యస్థలమున గుప్తముగ ఉక్కుం జేయ నారంభించెగాని అదిలాభముం గూర్పమి ఆ వ్యవహారము మానివేసియు నా ఫ్రెడరిక్కు-క్రూపుగారు భార్య పిల్లలుంగలసి తామే యావృత్తి చేయుచు బ్రతుకుచుండిరి. ఇది క్రీ. వె. ౧౮౧౧ వ సంవత్సరము. ఆయన ౧౮౨౬ లో మరణించ నాయన యాలుబిడ్డలాపనినే సాగించసాగిరి. రానురాను క్రీ. వె ౧౮౪౮ నాఁటికి వారికి మంచిదినములు పొడసూపెను.

సుతునిపేరు Alfred Krupp గారు. ఆయన నాఁడు ఒకపాటి స్థితి చేకూరెను. చిన్నకర్మాగారము నేర్పడియెను. ఆయన ౧౮౮౭ జూలై ౧౪ తేదీని మృతినంద, ఆయనకొమరుండు Friedrich Alfre(d) Krupp గారావృత్తినే యవలంబించి యాకర్మాగారమునే నడపుచు అభివృద్ధి నందుచు ధనము నిల్వజేయు చుండెను. ఈయన ౧౮౯౩-౧౮౯౮ ఆదేశపు శాసన నిర్మాణసభయగు Riech Stag నందు సభ్యుఁడుగ నుండెనట. అతఁడు ౧౯౦౨ నవంబరు ౨౨ మృతి నందెను. ఈయనకు సుతులు లేరు, Bertha యను పేరుగల కుమార్తె మాత్రముండెను. ఆమె ౧౯౦౬ లో Gustav Von Bohlenund Halbach అను ప్రభుత్వోద్యోగిని పెండ్లియాడెను. నాతఁడదివరకు German Diplomatic Service నందుండ దానిని వదలివేసి క్రూప్ అదృష్టనామమును తానును ధరించి అంతటినుండి Krupp Von Bohlenund Halbach అను పేరం బఱగుచు భార్యను సంతోషపర్చుచుండువాఁడట. ఈయన క్రీ. వె. ౧౮౭౦ లో జన్మించెనట.

క్రీ. వె. ౧౮౪౭ లో ౧౨౦ మందిపనివాండ్రు మాత్రముండిన కర్మాగార మిప్పటికి చాల బలపడియెను. టంకశాల యందు ఉక్కు, రాగి

పాల్లుకూర్చి మొదట చూపిన దీకర్మాగారమే. జర్మను టంకశాలకు రోలర్సుం జేసియిచ్చిన దీకర్మాగారమే. ఇనుపదారి బాటలకాదేశమున పరికులను, ఆజనులను ఇచ్చిన దీకర్మాగారమే. యూరోపు మహాసంగ్రామ కాలమున యుద్ధపరికరములు, యుద్ధాయుధములు మొదలగున వన్నింటిని గొడవ లేకుండ నిచ్చిన దీకర్మాగారమే. ఒక్క జర్మనీకే గాక యూరోపు ఇతర దేశములకు ఆయుధ వితరణజేసి యిచ్చిన దీకర్మాగారమే. ఇప్పుడు గొప్పగొప్ప ఓడలనుయుద్ధనావలంగూడ గట్టుటకు వీలుగ సముద్రతీరమున నొక శాఖా సంస్థను నిల్పినదట.

కె అక్షరమునకుంజెందిన క్రైస్తవ పురుష నామములు - Karl, Karol- ట్యూటానిక్కు పేరు. (Charles కు ప్రతి రూపము). మనుష్యుడని యర్థము.

Kay- లాటిను నామము, Rejoicing అని యర్థము.

Kean, Keanny- ఐరిషునామము. Vast అని యర్థము.

Keith- నవీన స్కాచిపదము.

Kenelm- ఆంగ్లో సాక్సను పదము, Protector of his kindred అని యర్థము.

Kenneth- కెల్టిక్కు పదము, స్కాచిదేశ ప్రచారమున గలదు. Leader అని యర్థము.

Kester- Christopher చూడుడు.

Kitto- గ్రీక్కు పదము, క్రీస్తును ప్రేమాయువాడని యర్థము.

Konard- ట్యూటానిక్కు పదము, Bold speaker అని యర్థము. (Conard చూడుడు).

Kivas- నవీన కల్పిత పదము.

Kormak- కెల్టిక్కు పదము, Son of a chariot warrior అని యర్థము.

Kosmos- గ్రీక్కు పదము, Order అని యర్థము.

Kynaston- నవీన పదము, (ఉచ్చారణ kinn-aston అని).

కె అక్షరమునకుంజెందిన క్రైస్తవ స్త్రీల నామములు — Katherine, Katharine, Katarina, Katrine- గ్రీక్కుపదములు, పరిశుద్ధతయని యర్థము. దీనినుండి కల్గిన ముద్దుపేరులు. Kate, Katica, Kati, Katie, Katy, Katra, Katla, Katty, Kitty అనునవి. ఇవి Katherine అను పదము వంటివియె.

Kathleen- ఐరిషుపదము, పరిశుద్ధత యని యర్థము ఇదియును Katherine, Catherine పదములవంటిదె.

Konstantia- లాటిన్పదము, అచంచలమని యర్థము.

కెంటకీ మహాకందరము (గుహ) (Mammoth cave of Kentucky) — ఈ గొప్పగుహ కెంటకీ సీమయందు అమెరికా

సంయుక్త రాష్ట్రములలో నున్నది. గుహయొక్క మధ్యభాగము మూడువందల అడుగుల వెడల్పును, నూట యిరువదియైదు అడుగుల ఎత్తును గలదిగ నున్నది. ఎత్తగు తావున రెండు ఎకరముల వైశాల్యము కలదందురు. ప్రధాన కందరమునుండి మార్గములు శాఖలవలె ఇతర గుహాలకుం జనును. మార్గముల మొత్తము ౧౪౦ మైళ్లుండునందురు. ఇట వింతగొల్పు చిత్రములు- ౨౪౦ అడుగుల ఎత్తునుండిపడు జలపాతము, దీనిచుట్టును Draperies of stalactite చూడఁదగినవి. అన్నిరంగుల స్ఫటికము లీగుహయందు గాననయ్యెడిని నీరు చేరుకొనుచు అనేక సరస్సులుగ నేర్పడు River hall ను, ఒక్క మార్గముగూడా నడచుచుండు Echo river యొక్క దీర్ఘములగు ప్రతిధ్వనులు చూడ వింత గొల్పకపోవు. గుహయందు గుడ్డిపక్షులు, గుడ్డి చేపలు కలవందురు.

కెంట్లెడ్జి (Kentledge) - వాణిజ్య సంబంధ పరిభాషాపదము. ఓడయందవసరమున్నను లేకున్నను విధిగ నుండితీరవలసిన ఇనుపదుక్కలు మొదలగు బరువు సామానులు.

కెందూలీ (జయదేవుని జన్మస్థానము) — బంగాళా రాజ్యమున వీరభూమి (బీర్భూమ్) జిల్లాలో అజయా నదీతీరము నందున్న చైతన్య మతస్థుల యాత్రాస్థలము. ఇది సుప్రసిద్ధ భక్తిగీతమగు గీతగోవిందమును రచించిన జయదేవ కవి జన్మస్థానము. ఇతఁడు చైతన్య మతస్థుఁడు. గొప్పభక్తుఁడు.

కెంపు (Ruby-రత్నము)- ఇదియు నవ రత్నములలో నొకటి. ఇది Corundum (కురువిందము) జాతి Mineral సంబంధము. కొందఱు Beryl సంబంధము కలదనియెదరు. కురువిందమును రసాయన శాస్త్రజ్ఞులు Oxide of aluminium అనెదరు. కెంపు ఎర్రని రంగు గలది. రంగు దట్టమైయుండిన శ్రేష్ఠము. గులాబీ రంగు కెంపులును కొన్ని కలవు. Carmine రంగు కెంపులును కలవు. గువ్వపిట్టల రక్తముం బోలిన రంగుల కెంపు లధిక మూల్యముల కమ్ముడు పోవును. (రత్నము, రత్నములు చూడుఁడు).

కెజియిన్ లేక పెరుగు పరిశ్రమ-

కెజియిన్ (పెరుగు) అనునది పాడిజంతువు లన్నిటి పాలనుండియు సంగ్రహింపఁబడు పదార్థము అది పాలనుండి మీఁగడ తొలగించి తయారు చేయఁబడును. అనఁగా మీఁగడ తీసివేయగా మిగిలెడి పాలే పెరుగగును. ఆవు పాలలో నది ౨ మొదలు ౪.౫% వఱకు నుండును. సగటున 3.౨% ఉండునని చెప్పవచ్చును. అది పాలలో కలియదు. మీఁదను తేలియుండును. పాలలో నది యుండుటవలన నసాధారణమగు గుణము లభించు చున్నది. ముఖ్యముగా పట్టిజిడ్డువలననే మీఁగడ సులభముగా వేఱుచేయఁబడుచున్నది. పాలను కాగబెట్టుట వలనగాని, మరగించుటవలనగాని Casein గుణముమారదు. అది మనము సామాన్యముగా చేయునట్లు తోడు పెట్టుటవలననే జలమిశ్రితములైన లోహ ద్రావకములుగాని (Mineral Acids), జంతు ద్రావకములు (Organic Acids), గాని తయారగు చున్నవి. తోడుకొని గడ్డకట్టిన పెరుగు నీటిలో గాని నీరుకలిపిన ద్రావకములలో కరుగ (Dissolve) నేరదు. పెరుగు తయారు చేయుటకు రెండు సాధారణ విధానములు కలవు.

Milk Sugar అనఁగా పాలలోని శర్కర పులియబెట్టుటచే వేఱు చేయఁబడి అందువలన కలిగిన Lactric Acid మొదలగునవి పెరుగై తోడుకొని గడ్డ కట్టునట్లు చేయును. సాధార

ణముగా మనము పెట్టు తోడువలనఁగూడ నీఫలితమే లభించుచున్నది. ఇందులో మొదటి పద్ధతివలన పరిశుభ్రమైన Casein లభించును రెండవదానివలన మామూలు పెరుగే లభించును. దీని Paracasein అందురు. అందుచే నివి రెండును అవలంబింపఁ దగినవియే. పరిశుభ్రమయిన పెరుగు Casein లభింపవలెనన్న పాలు 140° F డిగ్రీల కధికముగా కూడదు 68° F డిగ్రీల వేడిమికి తక్కువగాకుండగ కాచవలయును. ఇంతకన్న నధికము వేడిమి యున్నయెడల పాలు తోడుకొనక విరిగిపోవును

తోడుబెట్టు పాలు ఒక Enamel పాత్రలోఁ బోసి కలియఁబెట్టుచూడు నేర్పాటు చేయవలయును. తోడు వేయుటకుఁ దగిన వేడిమి వచ్చువరకు కాచవలయును మొదట మార్పేమియుఁ గనిపించదు కాని క్రమక్రమముగా పాలు తోడు కొననారంభించును. 95° F డిగ్రీల వేడిమి గల పాలను పెరుగుచేయుటకు పదివేల భాగములకొక భాగము తోడు చాలును. రెండు భాగములు చేర్చిన యెడల సగము కాలములోనే తోడుకొనును లేదా ఆకాలములోనే అంతకు రెట్టింపు పాలు తోడుకొనునట్లు చేయును.

పాలనుండి వేఱు చేయఁబడిన Casein నకు Curd లేక పెరుగు అని పేరు.

కెథటోమీటరు (Cathetometer)- ఎత్తులలో గల చిన్న చిన్నవగు స్వల్ప భేదములం బరిశీలించు కొలత పరికరము

ఇది సూక్ష్మదర్శినితో సహా వాడుటకుఁ దగినది

కెనాలైజేషన్ పద్ధతి - దీని నాంగ్లమున ఇట్లు వల్కుదురు Canalisation of *Shallow Rivers* అనుట సమంజసము. వర్షము విస్తారముగ పడువందగిన ప్రదేశమందలి ఒక మెరకనదిలో పడవలు నడవని అనదిం ద్రవ్వి లోతుచేయుట అంత స్థిరముగ నిలువక మేట వేయుచుండుట నిజీవలి Engineering ఈ పద్ధతి నవలంబించినది. నదియందు పడవలు పోవఁగినంత లోతున నీరు నిలచునటుల మెరకనుండి పల్లముకరగు తావులందు ఒక్కొక Weir ను నదికడ్డముగ నిర్మించుచో దాని ప్రక్కగనే ఒక లాకును నిర్మించెదరు. అనఁగా లాకు ఎగువ మెరకనీటినుండి దిగువ పల్లమునందలి నీటికి పడవ లాదింపుటగాని, పల్లమునుండి మెరక కెక్కించుటకుగాని వీలు కలుగఁజేయుచు లాకు ప్రక్కనుండుచు నది కడ్డముగ నిర్మింపఁబడిన Weir ఇటుల నది విభజింపఁబడిన అన్ని భాగములందు ఒకే లోతున నీరు నిలచునట్లొనర్చును. దీని నింకను 'వీరు' నందలి చిన్నతలుపులతో సరిచేసికొనుచుందురు. ఇందువలన నానదియందు దిగువనుండి ఎగువకును, ఎగువనుండి దిగువకును సరకులతో పడవలు సుకరముగ లాకులగుండా దిగుచు, ఎక్కుచు పోవగును. దీనిని కెనాలైజేషన్ అనియెదరు

ఇటులనే ఇంగ్లాండు దేశపు థేమ్సునదియు, ఫ్రాన్సు దేశపు సీనునదియు కెనాలైజేషను సంస్కారముల నొందినవియె

కెన్నరీ ద్వీపములు (Canary Islands) — ఇది ఒక ఆర్కిపెలగో అని చెప్పఁబడినది. అట్లాంటిక్కు మహాసముద్రమున ఆఫ్రికా తీరమునుండి అరువదిమైళ్ల దూరమున గలవు. ఈ ద్వీపములందు ప్రధానమైనది Grand Canary ద్వీపము. తక్కినవి Teneriffe ద్వీపము, Fuerte లేక Ferro ద్వీపము, ఇంకను కొన్ని చిన్నవి కలవు. ఇవి స్పానియా వారివి. వారు వీటిని పరిపాలనకై యొక పరగణాగా పరిగణించుచున్నారు. వీటి అన్నిటి వైశాల్యము ౨౮౦౭ చతురపుమైళ్లు, జనాభా

౪,౭౩,౪౯౭ అని క్రీ. శ. ౧౯౩౦ సంవత్సరమున లెక్కింపఁబడినది. వీరందఱు స్పానియర్డ్సు తెగవారే. ఈద్వీపములందు Santa Cruz అనునది ప్రధానపురము. Teneriffe ద్వీపమున ఆపేరుగలపురము కలదు. ఇంకను Los Palmas అనుపురము వర్తకస్థలము. ఆరోగ్యమునకై పెక్కండ్రిట కేగుచుందురు. ద్వీపములందు Canary wine చేయుదురు. (ఆఫ్రికాఖండమునకుం జెందిన పంట్రెండుద్వీపములు చూడుఁడు).

కెన్యాదేశము — బ్రిటీషుకోలనీగా ఆఫ్రికాఖండము పూర్వుగా హిందూమహాసముద్రతీరమున ౬౦౦ మైళ్లదనుక వ్యాపించియున్న దేశము, పర్వతమయము. అందు కెన్యాశిఖరమునుండి పేరందిన దేశము ౨,౨౪,౯౬౦ చతురపుమైళ్ల ప్రదేశము టాంగినాయికా, సూడాన్, అబ్సీనియా, సోమలీలాండు దీనిసరిహద్దులనున్నవి. నైరోబీపురము ప్రధానస్థానము. మొంబాసా, కిల్లిందిపురములు వర్తకముగల రేవులు. విక్టోరియాసరస్సుతీరమున కిసుముపురము రేవుస్థలము. కాఫీ, ప్రత్తి, రబ్బరు, జొన్నలు, పంటలు. గొఱ్ఱెలకు, నిప్పుకోళ్లకు ఫారములు కలవు జనాభా ౩౦,౭౬,౩౪౩. అందు ౧౬,౮౦౦ ఐరోపాదేశస్థులు, కొందఱు భారతీయులును కలరు.

కెప్లరుపండితునిసిద్ధాంతములు- ఆకాశగోళముల గమనవిధానములందు ఈయన సిద్ధాంతములు మూడును ప్రధానధర్మరహస్యములని ఎస్ట్రోనొమీ శాస్త్రవేత్త లెఱుంగనిది కాదు. ఈమహనీయుని సిద్ధాంతములన్నియు ఈయన పరిశీలనలపై నాధారపడుటకుండోడు, ఈయన గురువగు టైకోబ్రాహీపండితుని పరిశీలనవ్రాఁతలపై ముఖ్యముగ నాధారపడియుంట నీసందర్భమున నీయనపేరుకు ముందాయనపేరును నుడువవలసియుండదగినది. (టైకోబ్రాహీ పరిశీలకుఁడు చూడుఁడు, కెప్లర్సు త్రిలాస్ ఆఫ్ ప్లానెటరీ మోషన్సు చూడుఁడు).

కెప్లరు ధనికుఁడుకాఁడు. శరీరపటిమయు అధికముగ కలవాఁడుకాఁడు. గొప్పమేధావి చక్కని భాషాజ్ఞానము గల్గిన లేఖరి. ఊహాపోహాలుగల్గి వాటిని వ్రాఁతయందు వివరింపఁగల్గిన బుద్ధిశాలి. గణితశాస్త్రవిశారదుఁడు. అతివేగిరము గ్రహింపఁగల శక్తిఁగల్గినవాఁడు. ఈయన జననము క్రీ. శ. ౧౫౭౧ డిశెంబరు ౨౭ యనియు, మృతి ౧౬౩౦ యనియుఁ జెప్పంబడినది. ట్యూబింజన్ పురపు కళాశాలయందు పట్టపరీక్షయందు కృతార్థుండైనవాఁడు కోపర్నికస్ పండితుని సిద్ధాంతము నంగీకరించి భూమధ్యసిద్ధాంతము నిరశించినవాఁడు. (కోపర్నికస్ పండితసిద్ధాంతము చూడుఁడు, భూమధ్యసిద్ధాంతము చూడుఁడు) ఈతని పేరు జాన్ కెప్లరని కొందఱనెదరు ఈతఁడు గ్రాజువిద్యాశాలలో కొంతకాలము ఎస్ట్రోనొమీ శాస్త్రోపాధ్యాయుఁడుగ పనిచేసెనవాఁ డని యందురు.

టైకోబ్రాహీపరిశీలకుఁడు బొహీమియాదేశపు రాజధానియగు ప్రేగునగరమున జ్యోతిషాలయమున పరిశీలనలొనర్చుచుండుతరి క్రీ. శ. ౧౫౯౯ లో ఆయనకడ కేగి యాయనశిష్యుం డాయెననియు, ఆయన క్రీ. శ. ౧౬౦౧ లో మృతినందుతరి ఆయనపరిశీలనకాగితములన్నియు ముఖ్యశిష్యుండగు జాన్ కెప్లరుగారి వశమొనర్చుచు సద్వినియోగ మొనర్చు మని దీవించె ననియుఁ జెప్పంబడినది. పిదప కెప్లరుగారే ఆజ్యోతిషాలయమున ప్రధానవిద్వాంసుం డాయె నని యందురు.

కెప్లరు పరిశీలకుఁడు-మానవనేత్రపు నిర్మాణముంగూర్చి, యొకగ్రంథము వ్రాసెనందురు. సము

గ్రహపు పోటుపాటులంగూర్చి నొక గ్రంథము వ్రాసెనందురు. ఇతక నన్ని తోగ్రంథము లీయనవి ద్రవ్యహీనుఁడగుట ముద్రింపఁబడక యంతరించిన వనుచున్నారు. ఈపరిశీలకుఁడొనర్చిన ముఖ్య కార్యములఆకాశగోళములు సూర్యునింజుట్టి తిరుగుతరి నవి చక్రమువలె వృత్తాకార (గుండ్రముగ) గమనమా లేక అండాకార (కోడిగ్రుడ్డువలె ఇాచుక గోలగ) గమనమా యనునది నివారించుటయై యున్నది. ఆదికాలమున గ్రీకు దేశస్థులలో నగ్రగణ్యుఁడగు అరిస్టోటల్ పండితుఁడే పొరబడి ఇవి చక్రగమనమున తిరుగుచుండునని యభిప్రాయపడియెను. ఐరోపా దేశమువారందరూ దానినే నమ్మియుండిరి. కెప్లరు పండితుఁడు తానుపరిశీలనలొనర్చి గణించి తనగురుఁడగు టైకోబ్రాహి పండితుని కాగితములతో సరిచూచుచు గోళముల గమన మండ రూపముగాని, చక్రరూపముకాదని ఋజువుచేసి చూపుచు క్రీ. శ. ౧౬౦౯ వ సంవత్సరములో ఒక గ్రంథమువ్రాసి ప్రకటించెను.

కెప్లరు పండితుఁడు ఖగోళ చలన విధానము మూఁడుభాగములుగ విభజించెను వాటిని కెప్లర్సు త్రి లాస్ ఆఫ్ ప్లానిటరీ మోషన్సు అనుచున్నారు. అక్కాలమున కొందఱు అసూయాగ్రస్త చిత్తులు వాటిని నిరశించినను రానురాను అవియె సరియైనవిగ తలంపఁబడి వాడుకనందినవి. అందు కడపటిదగు మూఁడవ లా (సూత్రము) సుబోధకమగుపటుల ఆయుకాలను కెప్లరు పండితుని గుణకమును పరిశీలించవలసి యుండెడిని.

భూమి- సూర్యునుండి దూరము ౧ ౦౦౦౦, చుట్టివచ్చుకాలము ౧ ౦౦౧౦, కుజుఁడు- సూర్యునుండి దూరము ౧ ౫౨౩౭, చుట్టివచ్చు కాలము ౧.౮౮౦౮, బుధుఁడు- సూర్యునుండి దూరము ౦.౩౮౭౧, చుట్టివచ్చు కాలము ౦.౨౪౦౮౪, గురుఁడు- సూర్యునుండి దూరము ౫.౨౦౨౮, చుట్టివచ్చు కాలము ౧౧.౮౬౨౦; శుక్రుఁడు- సూర్యునుండి దూరము ౦.౭౨౩౩, చుట్టివచ్చు కాలము ౦.౬౧౫౧౯; శని- సూర్యునుండి దూరము ౯.౫౩౮౮, చుట్టివచ్చు కాలము ౨౯.౪౫౭౨; వీటిలో దూరము to the power of three, కాలము to the power of two యును ఒకటెయై సరిపోవును.

కెప్లర్సు త్రి లాస్ ఆఫ్ ప్లానెటరీ మోషన్సు — (Kepler's three laws of Planetary Motions) వీట్లను, సర్వసాధారణముగ, ఎస్ట్రానోమీ శాస్త్రమునందు Kepler's three laws అని వాడుచుందురు. ఈ విధానములు మూఁడుగలసి Planets సూర్యునిం జుట్టి తిరుగుటకు వలయు పద్ధతులను సూచించెడిని.

ఆదికాలపు ఎస్ట్రానోమీ వేత్తలగు Tycho-Braho పండితులు ప్రతి Planet నూ తిరుగు మార్గము గుండ్రముగా సూర్యునిచుట్టూ ఉండుననియు, దాని centre (ధమ్యకేంద్రస్థానము) సూర్యునకుం గడుసమీపముననే ఏదోయొకతావుగ నుండుననియు, ఏర్పఱిచియుండిరట. దానిని ఖండించి ఈ కెప్లరుపండితుఁడు తనవిధానము సరియైనదని యొప్పించెను. ఈయన Danish Astronomer అనియు ఈయన Mars గోళముంగూర్చి De Motibus Stellae Martis అను గ్రంథమును రచించి అందీసంగతి విమర్శించి వివరించెననియుం జెప్పంబడినది. మరియు నందే ఈయన పరిశీలనలు తొమ్మిదేండ్లకాల మొనర్చెనని తెలిపెను.

1. Every planet moves in an ellipse with the sun in one of the foci.

2. The straight line drawn from the centre of the sun to the centre of the planet (the planet's "Radius Vector)'•

sweeps out equal areas in equal times.

The squares of the periodic times of the several planets, are proportional to the cubes of their mean distances from the sun.

ఇందు మొదటిది, రెండవది, భూమింగూర్చియు, మూడవది భూమింగూర్చియు తక్కిన Planets గూర్చియు సరిపోవుచున్నవనియూ చెప్పంబడినది.

ఈ కెప్లరు పండితుడు- వృత్తాకారమార్గముల క్రింద వివరింపబడిన విధానము (law) ను వివరించియున్నాడు. ఇదియు Third law for circular orbits అని వాడంబడుచున్నది

3. To compare the Sun's attractions on different Planets assuming that the orbits are circular, and that the squares of the periodic times are proportional to the cubes of the radii

కెమికల్లీ ఫారమ్డు రాక్సు — (Chemically formed rocks) సముద్రపు నీటి ఉప్పుపట్టలా దీరాళ్ళు గానవచ్చుచుండును. ఇంగు సముద్రలవణము Sulphate of Lime or Gypsum చేరియుండు భాగములని పరిశీలకులు తెల్పుచున్నారు. జర్మనీదేశమందలి Slassfurt కడ నిట్టి రాళ్లు విస్తారముగ గొప్ప విలువంగలవి కలవు. దక్షిణదేశమునందు రామేశ్వర ద్వీపమున నివి తఱుచు గానంబడుచున్నవి. అవి చిత్రవిచిత్రాకారములంగల్గియుండుట గానవచ్చెడిని.

ఈరాళ్ళయందు ౧. Silica ఖండములు అధికముగా గల్గినవి. ౨. మెత్తని బురద అణువులధికముగా గల్గినవి. 3. Carbon compounds అధికముగా గల్గినవి. ౪. Lime compounds అధికముగా గల్గినవి. ౫. Silica in solid flinty masses విస్తారముగ గల్గినవి యని వైను తెగలుగ బాహ్యాకారములంబట్టి విభజింపవీలుగల్గియున్నను రసాయనవేత్త లిట్లు విభజించిరి. 1. Detritie లేక bult from inorganic rock debris. 2. Organic లేక bult from remains of plants or animals. 3. Chemical లేక Chemically formed rocks. ఇవి సీమసుద్దయందు తావుల నడుగు భాగములందు చెకుముకిరాళ్ళవలె నేర్పడునవి. ఇవి Silica యొక్క Impure form అనియు దాని Quartz కొంత స్వచ్ఛత గలదిగ నుండునవియుం జెప్పంబడినది. ఇవి సీమసుద్దలోని మార్గములగుండా జారిన నీటినుండి యేర్పడునవి.

కెమిస్ట్రీ (Chemistry) — రసాయనశాస్త్రము. శాస్త్రములు చూడుడు నైసర్గిక పదార్థ రసాయనశాస్త్రము. ఇది alchemy లోని భాగముగా నెన్నంబడుచున్నది ఏపదార్థమోతెంత ఎందెందు గలసియుండునో వాటిని విమర్శించి వివరించు కళ. దీనిని రసాయనశాస్త్రమని సాధారణముగ నెెదరు ౨ ాయాు (రసవాద) శాస్త్రము చూడుడు.

కెమోరిజమ్ (Camorrism) — భయపెట్టుట లేక వెరపించియు బలాత్కరించియు పరిపాలనము నడపుటనుగూర్చిన కళ. ఇటలీ దేశపు మాటనుండి జనించినది.

కెయిన్ (Cain) — క్రైస్తవమతమును, మహమ్మదీయ మతమునను చెప్పంబడిన ఆదిదంపతులగు ఆదమ్ ఈవులకు తొలిచూలి కుమారుడు. ఈతని తమ్ముడు ఆబెల్ ఇతనిం జంపి దేశాటన మొనర్చి కడకు రామేశ్వరమున నితని బాతి గోరిచేసి, తానుంజచ్చి ఆ ప్రక్కనే గోరిచేయంబడెను. (ఆబెల్ కాబెల్ చూడుడు).

ఆబెల్ కుమారుని పేరు ఎనోచ్. అతనిపేరున నొక పట్టణము నిర్మించెనట. అదియే మొదటి పట్టణమని చెప్పంబడినది. మరియు నాతడును

తన సంతతిలోనివాఁడేయగు లమేచ్ అనువానిచే ప్రమాదమున జంపఁబడి మృతిఁజెందెనని యూదమత గ్రంథమునఁ జెప్పఁబడినది.

కైయిసన్ ఫౌండేషన్ (Caisson foundation) — పునాది చూడుఁడు.

కైసియమ్ లోహము (Caesium) — ఇది తెల్లగ వెండివలెనుండు నొకలోహము. దీని నాగ్లరసాయన వేత్తలు Alkaline metal అనియెదరు. దీని కెమికల్ సింబల్ Cs అనియు, Atomic weight 132.8 అనియు, Atomic number 55 అనియు, Specific gravity 1.87 అనియు, Melting point సెంటిగ్రేడు థర్మామీటరు 26 27 డిగ్రీల మధ్యననియు చెప్పఁబడినది. క్రీ.శ. ౧౮౬౦ సంవత్సరపు Spectrum analysis చే కనుగొనఁబడి "Soft at ordinary temperatures" అనఁబడు మెత్తని అపూర్వమగు నొక లోహము Rubidium తో కలసి దొరకును.

కైరడాక్ కేరక్టేకస్ — (Caradoc Caractacus) ఇక్కడి నాయకుడు రోమనుల కాలమున బ్రిటను దేశపు నొకరాజు పేరనియెదరు. Beloved అని దీనికి పురుషనామము. (క్రైస్తవ నామములు చూడుఁడు)

కైరవానికా ప్రత్తి వ్యవసాయము — శాగండి ఫలించేని ఈజాతి ప్రత్తి చాల లాభకరమైనది. ఇందు రెండు భేదజాతులు కలవు. అందొకజాతి ప్రత్తి పట్టునుబోలియు రెండవజాతి ప్రత్తి ఉన్నినిబోలియుండుట వానియందు కలుపుదగియుండి ఎక్కువధర కమ్ముడుపోవును. చెట్లు పన్నెండడుగులు పెరిగి నారింజ చెట్టంత యగును. యకరమునకు ౯౦౦ చెట్లు నాటవచ్చును. ఈ చెట్లు ముప్పదివత్సరములు జీవించి కాచుచుండును.

తొలుత గోతియందు గంపెడు ఆకులు పేడ మొదలగు ఎరువులుపోసి వేఱుతావులపోసి యుంచిన నారు నతిజాగ్రతగా గోతులలో నాటి, నీరిడుచు చెమ్మ తప్పకుండ నధికము వేళ్ళకు తగులకుండు పరిస్థితులలో మొక్కలం బెంచి, ప్రతియేట పాతకొమ్మలం గత్తిరించి వైచుచు నీ వ్యవసాయము నెరపవలయును. మొక్క స్థిరపడినపిదప శ్రమతగ్గి ఫలితము కల్గుచుండుట మొదలిడును. నాటిన యారునెలలకే చెట్లు నాల్గయిదడుగులు ఎత్తు పెరిగి కాయనారంభించును. (ప్రత్తి వ్యవసాయము చూడుఁడు). కైరవానికా ప్రత్తిచెట్టు లేయేట ౩౦౦ మొదలు ౫౦౦ వఱకుఁ గాయలుగాచును. దీని నంటురోగమునకు స్టెయినిల్ బోరరస్ అనంబడు పురుగుల వ్యాధి పట్టుచుండును. అవి కొమ్మలందు రంధ్రములం జేయుచు బెట్టుజాంపెడిని. వాటిని నఱికి దూరముగా పారవేయుచుండవలయును.

కైరౌలీ సంస్థానము — ఇండియా దేశమందలి రాజపుటానా ఏజన్సీలోని బ్రిటీషు రక్షిత సంస్థానములిరువదింటిలో నొకటి (రాజపుటానా ఏజన్సీ చూడుఁడు). కెరౌలీపురము రాజధాని.

కైర్గ్యూలియన్ ద్వీపము (Karguelion Island) — ఇది దక్షిణధృవప్రదేశములనుండెడి అంటార్కిటిక్ సంబంధమగు ద్వీపమనియు, ఆఫ్రికా, ఆస్ట్రేలియాల నడుమకు తిన్నగా దక్షిణమున నుండు ననియుం జెప్పఁబడినది.

కైల్టు జాతివారు — స్కాట్లాండు దేశపు హైలాండర్సు యీ జాతివారనియు, ఐరిషు తెగవారు, వెల్షు తెగవారు, బ్రిటను తెగవారు, కెల్టు జాతివారని తెలియుచున్నది. కొందఱు కోర్నిషు తెగవారు కూడ కెల్టులే నందురు.

కెల్ప్ (Kelp) – స్కాట్లాండు దేశమున సముద్రపు మొక్కలను (Sea weed) గోతులందుకాల్చి పచ్చి Sea weed తో కప్పివేడి నిలచునటులచేసి కాల్చిన బూడిద గడ్డలు. ఇది సోడా, ఉప్పు, పొటాషు, సాల్టు, ఐయోడైన్, అద్దములు చేయుటయందుపయోగించును. దీనిని ఫ్రెంచిదేశమున నార్మాండీసీమ యందునను కూడ చేయుదురట.

క్రెడిట్ (లేక పరపతి) — (వాణిజ్య సంబంధ పరిభాషాపదము). Credit- పరపతి యని యర్థము. ఒక చిఠాయందు జమ వ్రాయఁబడుటకు Credited అనియు నందురు. ఆస్తి వలన గల పరపతి యని యెఱుఁగునది ఒక బ్యాంకివారుగాని, ఒక ధనవంతునుగు వర్తక సంఘముగాని, ఒక ధనవంతుఁడగు వర్తకుఁడుగాని, తాను ఒక వర్తకున కింతసొమ్ము వఱకు నప్పియఁదగువాఁడని క్రెడిట్ నోట్ (Credit Note) ఇచ్చెదరు, లేక తనుహామీతో Credit Letter యిచ్చెదరు.

క్లెమెంట్ (Clement) — లాటిను నామము. రోము దేశమును పదునేడుగురు పోపుగురుస్వాములీనామము కలవారు. పురుషనామము. (క్రైస్తవనామములు చూడుఁడు).

క్లెయిర్ (Clair)— లాటినునామము. ప్రసిద్ధిగల యని యర్థము. పురుషనామము. (క్రైస్తవనామములు చూడుఁడు).

క్వైయిటిజమ్ (Quietism) — క్రైస్తవ మతమునందలి వైరాగ్యయుతమగు సిద్ధాంతము.

క్రేండియా ద్వీపము (క్రీటీద్వీపము)— ఐరోపా ఖండమునకుఁజెంది టర్కీ దేశముకడ మధ్యధరాసముద్రమున నున్న యొకపాటి పెద్ద ద్వీపము. దీని పురాతనపుపేరు క్రీటీద్వీపము. ఆర్కిపిలెగో దక్షిణదిశయందున్నది ఫలవంతము సారవంతమునగు భూమింగల్గిన సౌందర్యవంతమైన ద్వీపము. టర్కీవారిక్రింద నుండినది. ప్రజల తిరుగుబాటు ప్రభుత్వపు టొత్తుడులమధ్య చిరకాలము దుస్థితియందుండి ఇటీవల ప్రత్యేక స్వపరిపాలన ప్రభుత్వమునందినది. ఉత్తరతీరమున నున్న కేండియాపురము ముఖ్యపట్టణము. దీనికిం జెందిన ద్వీపములు- సమోత్రాకీ ద్వీపము (తొల్లింటి సమోత్రేషియా ద్వీపము), థాసో ద్వీపము, ఇంబ్రోద్వీపము, లెమ్నో ద్వీపమును ఆర్కిపిలెగోలోనివి దీనికిం జెంది యున్నవి. (టర్కీదేశము, ఐరోపాఖండము చూడుఁడు)

కేంద్రములు — జ్యోతిషశాస్త్రమునందు లగ్నస్థానమునుండి నాలుగు, ఏడు, పది, మొదటి లగ్నస్థానముసహా ఈ నాలుగు స్థానములును కేంద్రస్థానములనఁబడును. ఇందు క్రూరగ్రహములకు బలమధికమని జ్యోతిషశాస్త్రమునందు చెప్పఁబడినది.

కేకటుఁడు -— సంకటుని కుమారుఁడు. ఈతనికి దుర్గాభిమాన దేవతలు పుట్టిరని చెప్పఁబడినది.

కేకయదేశము — ఇది విపాశ (బీయాస్ నది) శతద్రు (సట్లేజునది) నదుల మధ్యప్రదేశముగ చెప్పబడిన దేశము. శ్రీరాముని తండ్రియగు దశరథ మహారాజు భార్యలలో నొకతెయగు కైకేయి కేకయరాజు పుత్రికయె. రాజధాని గిరివ్రజపురము, దానికి కొంతకాలమునకు గిరిజారను వాడుకనామము గల్గెనని కన్నింగ్హామ్ పండితుడు వ్రాసెను. మఱియు ఆర్కియాలాజికల్ సర్వే రిపోర్టునందు పార్గిటార్ పండితుడును దీనిని వివరించెను. ఇప్పుడు జలాలుపూరుకడ పాంచాలము నున్నది. రామాయణము అయోధ్య కాండము ౬౮ యందు దీని ప్రశంస కలదు. (కేకయుడు చూడుడు.)

కేకయుడు – అత్రి సంతతి చంద్రవంశ క్షత్రియుడు. తండ్రి శిబిచక్రవర్తి. ఇతనినుండి ఏర్పడిన దేశమునకు కేకయదేశమని పేరయ్యెను. దానికి గిరివ్రజపురము రాజధాని. సోదరులు వృషదర్భుడు, సువీరుడు, మద్రుడు (కేకయదేశము చూడుడు).

కేజూరి క్షత్రియులు — ప్రమారశాఖ క్షత్రియులు చూడుడు.

కేఢలేటి గోత్రము — జమదగ్ని వత్స ఉపగణము చూడుడు.

కేటబోలిజం (Kataholism) — పదార్థములను విభజించి చిన్నచిన్న జీవపదార్థ కణముల హీనదశములుగ సమగ్ర విధానము. దీని వలన శరీరమందలి జీవాణువులు అర్థస్థితికి మారుచున్నట ఈవిధానమే యని చెప్పబడినది.

కేటరాక్టు (Cataract) — నది జలములు మెరకనుండి పల్లమునకు దిగజాఱు

కేటెకిజమ్ (Catechism) — ప్రశ్నోత్తర రూపమున బోధించు పద్ధతి.

కేట్సుపా (Cat's-Paw) — ఇంకొకరి వ్యయమున తనకార్యము జరుపుకొనుటకును తనపు ప్రయత్నమున కిది వాడబడుచున్నది. ఒకప్పుడొక కోతి ఎవ్వరు లేకుండుతరి నొక వంటగదిం జొచ్చి అట పొయిపై వేగుచున్న ఒక గింజను అట నిద్రించుచున్న యొక పిల్లి కాలితో నీవలకుం దీయ యత్నించెనట. తన చేయి కాలకుండ నీవలకీడ్చి తాను దానిం దినం దలంచెనటుల చెప్పబడిన యీ కట్టుకథ కొంత యసందర్భముగ గానవచ్చుచున్నను వ్యయ మన్యులకుం దగులుటతో తన కుపయోగించు కొన దలంచు గడసరులను గూర్చి using Cat's Paw అను ఉక్తిని వాడుచున్నారు.

కేడూసియస్ ధ్వజము (Caduciaus) ఇది తొల్లింటి కాలమున గ్రీకులు యుద్ధకాలములో దండయాత్రలందు వాడుచుండిన ధ్వజము. తలపై నొక గరుడ్మంతుడును క్రిందనిరుప్రక్కల చుట్టుకొనిన రెండు నాగములునుగల్గి యుండినది. గ్రీకులం దిది దేవతల వార్తాహరులకు పరిచారకుల ధ్వజమనియు గాక బలమునకు చిహ్నమని ఎంచబడినది. దేవదూతయగు హెర్మిస్ దీనిని ధరించు చుండు నందురు.

కేడ్మియన్ విక్టరీ (Cadmean Victory) ఇది గ్రీకు దేశపు సామెత. ఆయుద్ధము గెల్చిన వారికిని, ఓడినవారికిని గూడ సమానముగ గొప్ప నష్టములు వాటిల్లి నిరర్థకముగ జయాపజయములుగ తోచెనట. నిరర్థక జయమునకీ యుక్తిని వాడుదురు.

కేయిసర్ (Caesar) — లాటిన్ నామము. ఒక గొప్ప రోమనుచక్రవర్తిపేరు. Hairy అని యర్థము పురుషనామము. ఇది సంస్కృతభాషయందలి కేసరిపదసంబంధపదమని

పోల్పఁబడినది (క్రైస్తవ నామములు చూడుఁడు.)

ఈపదవర్ణక్రమము (Spelling) ను వేర్వేరు భాషలందు వేర్వేరువిధములుగ జేయుచున్నారు.

కేతకీవనము — చితాభూమి యనంబడు వైద్యనాథక్షేత్రముండిన ప్రాంతారణ్యమునకుఁ దొల్లింట కేతకీవనమని పేరుండెను. ఈ ప్రాంతము నిప్పుడు దియోఘుర్ అనుచున్నారు. (వైద్యనాథధామము చూడుఁడు)

కేతనకవి (మూలఘటికకేతన) ఆంధ్రకవులందు పూర్వకవులలో పరిగణింపఁబడినవాఁడు తిక్కనసోమయాజి కాలమునాఁటివాఁడు. (తిక్కనసోమయాజి పెదతండ్రియు కేతనయే. అతఁడు వేరు.) ఇంటిపేరు మూలఘటికవారట. తండ్రిపేరు బ్రహ్మయ్యయట, శివభక్తుఁడట. రచించినవి ఆంధ్రభాషాభూషణము (లక్షణగ్రంథము). దశకుమార చరిత్రము, విజ్ఞానేశ్వరీయమను యాజ్ఞవల్క్య ధర్మశాస్త్రము దెనిగించెను. దశకుమార చరిత్రము తిక్కన సోమయాజి కంకిత మొనర్చెను. ఇతని నభినవదండి యని పండితులు పొగడుచుండిరట.

కేతనమంత్రి — ఈ కేతన దశకుమార చరిత్రమునురచించిన కేతనకవి కాఁడనియు, భాస్కరుని కేతన యనియు, కొట్టరువు కేతన యనియు, శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారును, శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారును అభిప్రాయపడిరి. ఇదియే నిజమైనచో కేతన తిక్కన సోమయాజికిఁ బెదతండ్రి కావలెననియు, అట్లైన నతని కాలము క్రీ. శ. ౧౨౩౦-౯౦ ప్రాంతమై యుండుననియు రావు బహదూర్ కందుకూరి వీరేశలింగం పంతులువా రభిప్రాయపడిరి. ఇతఁడు రచించినవి తెలుగున కాదంబరి యనంబడు గ్రంథమును, కువలయాశ్వ చరిత్రము నని తెలియుచున్నది.

ఈ కేతనమంత్రిని రావు బహదూర్ కందుకూరి వీరేశలింగంపంతులుగారు పూర్వకవులలో పరిగణించిరి.

కేతలప్రదేశము — కేరళదేశము చూడుఁడు.

కేతుమంతుఁడు — పల్వురు లోకపాలురలో నొకఁడు. ధన్వంతరికుమారుఁడు వేఱొక కేతుమంతుఁడు కలఁడు. ఇతని సుతుఁడు కేతురథుఁడు.

ఇంకను కళింగదేశాధీశులలో నొక కేతురథుఁడు కలఁడు. మఱియు సూర్యవంశక్షత్రియులలో అంబరీషుని కుమారుఁడు విరూపుఁడు, శంభుఁడు అనువారల సోదరుఁ డొక కేతుమంతుఁడు కలఁడు.

కేతుమాలవర్షదేశము — చక్షు (ఆక్సస్) నది వలన తడుపఁబడిన తుర్కిస్థానభాగప్రదేశమునకు కేతుమాలవర్షమని పేరుండెను. దీనిప్రశంస విష్ణుపురాణము ౨ అధ్యాయమునందును, మార్కండేయపురాణము ౫౯ యందును కలదు. ఆదేశప్రజలకు కిప్చాకు లనియు వారి నివాసదేశము కు దేశికిప్చాకనియు నామముండెనట ఇప్పటి ఉర్గెండియని నామముగల ఖర్మెక్మ (దీనికి ఖైవాఖనాతని నామము పేరు కలదు), గోఖారాఖనాన్, కోకాండుఖనాత్ (వీనికి ఫర్గానా యనియు పేరుకలదు) ఈమూఁడు పరగణాలు కలసినదేశముగ నిల్పఁబడినది.

ఈప్రాంతముపై క్రీ. శ. ౧౨౨౧ సంవత్సరమున జంఘీస్ఖాన్ దండయాత్రకాలమున పరిపాలన పక్కనెలాగనై యుండెనట. పరిశీయాతనహాక్కు అనుచుండెనట.

కేతురథుఁడు - తండ్రి కేతుమంతుఁడు. పితామహుఁడు ధన్వంతరి. సూర్యవంశక్షత్రియుఁడు.

ఈతని సంతతియందే భగీరథ మహారాజు జన్మించినవాడు

కేదారనవమి— నందానవమిచూడుడు.

కేదారనాథము— (బదరికాద్వారము) అరుణోద దేశము చూడుడు

కేదారములు — హిమవన్నగమున గార్వాల్ సంస్థానమునందున్న కేదారనాథ మనం బడు బదరీకేదారక్షేత్రమునందియున్న కేదారములలో ముఖ్యములైదు. ౧. బదరీకేదారము లేక మహాకేదారము, దీనినే కేదార్ నాథ (మధ్యమ మహా) మనియెదరు ౨ మధ్యమేశ్వరము (మదమాహేశ్వరము) 3 తుంగనాథ కేదారము ౪. రుద్రనాథకేదారము. ౫. కల్పేశ్వర కేదారము ఇంకను బృహత్కేదారము శాఖ (తల కేదారము) కేదారము బిల్వకేదారము మొదలగు నవియుంగలవు కేదారక్షేత్రము లిరువదియైదని యందురు గాని అన్నియుం గానరావు.

కేదారారణ్యము— అరణ్యములు చూడుడు

కేనన్ — గంజి చూడుడు.

కేన్సిలింగ్ (వదలుకొనుట లేక రద్దుపఱచుకొనుట) Cancelling—(వాణిజ్యసంబంధ పరిభాషాపదము) శాల్లింగ్ ఏర్పాటులను మానుకొనుట.

కేపిటలిజమ్ (Capitalism) — ధనమును అభివృద్ధిపఱచుటకు ఆధనమునే ఉపయోగించి పెంచు విధానము (Economic system). యంత్రశాలలు మొదలగునవి తన ధనముచే నిర్మించి ఇతరుల పని సహాయమున (Labour) వానిచే పనిచేయించి నడపి ధనము నభివృద్ధిపఱచుట Capitalisam కళసంబంధమే యగును.

కేపిటల్ (Capital) — (మూలధనము లేక పెట్టుబడి ధనము). వాణిజ్యసంబంధ పరిభాషాపదము. మూలధనమని యర్థము. పెట్టుబడిసొమ్ము - ఇది ద్వివిధము. Fixed capital అనియు (ఇది భూములుగొనుట ఇండ్లు కర్మాగారములు (Factories, work shops) ముద్రాక్షరశాలలు మొదలగువాటి నిర్మాణమునకుగాను ఇచ్చినది), Circulating capital అనియు (ఇది వర్తక వ్యాపారమునందు కర్మాగారములు (Work shops) ముద్రాక్షరశాలలు మొదలగు వాటిని నడపుచుండుటకుగాను ఇచ్చినది) ఇరు తెఱంగులు అప్పుతీసికొని ద్రవ్యము (వడ్డీ కాకుండా) Principal ను కూడ Capital అనుటయుం గలదు. డబ్బును పెట్టుబడి పెట్టుటకు Capitalisation అనియెదరు.

కేపు అగ్రము – అగ్రము చూడుడు.

కేప్పు కాలనీ — దక్షిణ ఆఫ్రికాయందున్న కాలనీ. దీనికి గుడ్ హోపు అగ్రము నుండి పేరందినది. బ్రిటిషువారిక్రింద స్వపరిపాలన నందిన కాలనీగా నున్నది. ఇందొక హైకమీషనరు అధికారిగ నుండును. పార్లమెంటు కలదు. అద్దాని సభ్యులు ప్రజలచే నెన్నుకొనబడువారు ౨,౩౦,౦౦౦ చతురపు మైళ్ల వైశాల్యముగలది. క్రీ. శ. ౧౪౮౬ లో పోర్చుగీసువారు కనుగొనిరి. ౧౬౫౨ లో డచ్చివారి సెటల్మెంటు, ౧౮౦౬ లో బ్రిటిషువారి వశమైనది

ధాన్యము, పండ్లు, ద్రాక్షలు పైరగుచున్నవి ఊన్ని గొఱ్ఱెలమందలనుండి లభించును. బంగారము, రత్నములు గనులందు దొరకుచున్నవి. వ్యవసాయదేశము గాన పెద్ద పట్టణములు లేవు. ఇది బ్రిటిషువారి కాలనీ. కేపుటౌను ప్రధాన నగరము. కింబర్లీ, పోర్టు ఎలిజబెత్తు

పురము రేవుస్థలములు. కేప్‌టౌన్ సమీపమున గల టేబిల్ మౌంటెన్ శిలామయమగు పీఠభూమి వింతగొల్పు పర్వతము. పడమట గ్రిక్వాలాండునందలి కింబర్లీ పురముకడ రత్నములగనులు కలవు. ఇది ఆరు భాగములు కలది. ౧ కాలనీ ప్రోపర్, ౨. పశ్చిమగ్రిక్వాలాండు, ఇది వజ్రపుగనులున్నవి 3. తూర్పు గ్రిక్వాలాండు, ౪ టెంబూలాండు, ౫. ట్రాన్స్కీ, ౬. పెండోలాండుకాలనీ (దక్షిణఆఫ్రికాచూడుడు).

కేపు వెర్డో ద్వీపము — ఆఫ్రికాఖండమునకుచెందిన పశ్చిమద్వీపములు చూడుడు.

కేప్నోమాన్సీ (Capnomancy) గ్రీకు భాషాపదజన్యము. పొగయొక్క స్థితిచలనములం బట్టి భవిష్యత్తు దెలియునట్టి కళ. (విధానశాస్త్రము) తొల్లింటికాలమున బలులర్పించి అగ్ని తిన్నగ చలనముబాధలేక పైకేగిన శుభమనియు, దేవాలయములోనిండి పైకిజనకున్న నశుభమనియు, ఇటునటు గాలిచే త్రోయబడిన ఆపదలు, వ్యాకులములనియు మొదలగు ఫలములను గుర్తించెడివారు దానిగూర్చిన శాస్త్రము.

కేప్రితేజఃకందరము (Blue Grotto Capri) — ఇటలీదేశపు నేపిల్సునగరమునుండి సముద్రమువైపు దృష్టి ప్రసరింపజేసి పరిశీలించిన మూడుద్వీపము లగపడును. పశ్చిమముగా ప్రోసిడా ద్వీపము, ఇశ్చియా ద్వీపమును, దక్షిణముగా కేప్రిద్వీపమును గాన్పించెడిని. కేప్రి రెండు పర్వతములు కలసిన దైయున్నది మరియు నిది ఐరోపాలోని నైసర్గికపు వింతలలో నొకటిగ నెన్నంబడుచున్నది. ఇంకు కొండయొక్క క్రిందిభాగము సముద్రపుటలలచే తొలువంబడి గుల్లగ జేయంబడి ఇరువెసలందు మార్గములుగల గుహాకోలి సముద్రపునీటిచే నాక్రమింపబడియున్నది. దీనిని Blue grotto (ఊదా కాంతుల గుహ) యనుచున్నారు. చిన్ననావలలో నెక్కి లోనికరుగగనే అంతయు ఊదారంగుల తేజస్సుమయమైయుండుట యగపడుచుండును. గాఢమగు నీలిమురంగు మొదలు పలుచని ఆకాశపు రంగువఱకు వేత్వేఱుతావుల సమరి ఉదకముచే గాక అందున్న మనుష్యులు, పడవలు మొదలగు సర్వమును ఊదారంగు తేజస్సుగలవిగనే గాన్పించెడిని. ఈ వన్నెలందు వెండిధావళ్యమును స్ఫురించుచుండెడిని ఇందింకను యతిశయమేమన ఈరంగు పూదిసటుల నిలచియుండక క్రిందినీటితో పాటుగ కదలుచున్నట్లగుపడు చుండును ఈ రంగులు మధ్యధరాసముద్రపు టడుగుభాగము నుండి గల యొక ద్వారముగుండ నతిశయించి ఇట్లగు వెలుగుచూపునదియు, అవి క్రిందినుండి పైకివెడలుచు ప్రతిఫలించుచున్నవని కొందఱుచటి శాస్త్రవేత్తలనుచున్నారు.

కేప్ ఆఫ్ లిబర్టీ (Cap of Liberty)— ఫ్రెంచిదేశపు రివల్యూషన్ ౧౭౮౯ క్రీ. శ. విప్లవమున విప్లవకారులు ఎఱ్ఱటోపీలం ధరించుచుండిరి విప్లవముజయమై ప్రజాప్రభుత్వమేర్పడి శాంతినెలకొనినపిదప నెఱ్ఱటోపీకాదేశమున Cap of liberty అని పేరయ్యెను.

కేబిలు వార్తలు — వార్తలంపు టెలిగ్రాఫు తీగలను సముద్రము గుండా అడుగా నీటిగుండా నడపి అవ్వలి దరినున్న తావునకుం జేర్చి వాటిపై నడపిన టెలిగ్రాఫు వార్తలకు కేబిళ్ళని పేరు (తంత్రీవార్తా యంత్ర విధానము చూడుడు)

కేబేజిచెట్టు - ఆంగ్ల. Cabbage ఇది శీతల దేశములయొక్క చెట్టు. శీతల దేశవాసులగు నాంగ్లేయులచే భరతభూమికిం దేబడి ఇట నాటుకొని స్థిరపడినది. ఈదేశమున చక్కగ పైరగుట ప్రారంభమైనను నేటికిని శీతలము గల

భూములపై చక్కగ వృద్ధియగుచుండును. ఉష్ణ మధికముగనుండు తావులందు శీతకాలమున పైరు చేయఁబడు చుండెడిని. ఇది ముఖ్యముగ భోజన పదార్థముగ నుపయోగించు చున్నది. ఇది పైరగుటకు రమారమి మూడునెలల కాలముపట్టును. దీని విత్తనములు పాలంబోలి యుండును తెల్లని ఆకులు ఒకటి నొకటి చుట్టుకుని ఉండవలెనే భోజనయోగ్యముగ నయ్యెడిని

కేబేజి మద్యపానమునఁగల్గిన వేడినిహరించును. మెదడులోని వేడిని నివారించి నిద్ర దెచ్చుచు గురుత్వముగ నుండి సనుధాతువు గల్పించి దేహ పుష్టి నిచ్చును. బుద్ధిమాంద్యము దగ్గించును. ఉడికించి చితుకని కురుపులు, గడ్డలకుం గట్టిన వానిని పక్వపఱచి చితుకఁ జేయును. శీతల శరీర తత్వములు కలవారి కెక్కువ మేలు చేయు నందురు కేబేజీ కూరకు నెయ్యి విరుగుడు.

క్రేయిన్ (Cain) — హిబ్రూనామము, తొలిసృష్టి, ఆదాము ఈవుల తొలికాన్పు కుమారుని పేరు. Possession అనియర్థము. పురుష నామము (క్రైస్తవ నామములు చూడుఁడు.)

క్రేరట్ లేక క్రేరట్టు (Carat) (వాణిజ్య సంబంధ పరిభాషాపదము) - వన్నెయని యర్థము. ఇన్నవ వన్నె బంగారమను నపుడు బంగారము నిరువదినాల్గు భాగములుజేసిన నది ఎన్ని Carats అనెదరో అన్నివంతులు అసలు బంగార మున్న దనియు, తక్కినవి కలుపుకు లోహములనియు నెఱుఁగునది. ఇట్లు ౨౪ వన్నె బంగారము కలుపులేని అసలు బంగారమని (మేలిమి బంగారము) యర్థము. ఇంక రత్నములం దూచుట యందిన్ని కారట్లు తూనికయన కారటు ఒకటికి $3\frac{1}{6}$ Troy Grains (గురిగింజ-చిన్న గురివెంద గింజలు) ప్రమాణమని యెఱుఁగునది.

క్రేరళ (కొంకణము) — సప్తకొంకణములలో నొకటి చూడుఁడు. కొంకణము చూడుఁడు.

క్రేరళ కళా మండలము — ఇది నాటక కళాసంస్థ కేరళ దేశమున షోరనూరు పురము (బ్రిటిషు మలబారు జిల్లా) ప్రక్కంబడి ప్రవహించు భారతప్పుఝానదీ తీరమున ౧౯౩౦ సంవత్సరమున వల్లత్తోలు నారాయణ మేనన్ కవితిలకునిచే స్థాపింపఁబడినది. దీని పోషణకై యా కవితిలకుఁడు కొంత ధనము గూర్చెనట (వల్లత్తోలు నారాయణ మేనన్ మహాకవి చూడుఁడు) ఇది రెండు భవనములుగ నున్నది. ఒక దాని యందు కథాకాళి నాటక ప్రదర్శనముల కొఱకు రంగమును, సర్వసాధారణ నాటక ప్రదర్శనముల కొఱకు రంగమును కలవు. రెండవది అందలివారి నివాస గృహముగ నున్నది. కళలను నేర్పు పాఠశాల ఆప్రక్కనే నిర్మింపఁ బడుచున్నది. ఈ నాటక ప్రదర్శనములు ఐరోపా, అమెరికా దేశస్థుల నాకర్షించుచు వారి నుతుల నందుచున్నవి. ఉదయశంకర్, శుభాకన్నంబూద్రి ప్రదర్శన కళావిదు లిచటివారే యందురు. మహాకవియు నిందే వసించుచు నేటికిని బధిరుఁడుగనే యున్నాఁడు.

క్రేరళ దేశము (క్రేరళ పుత్రము, క్రేతల పుత్రము) — ఇది సప్తకొంకణములలో నొకటి. (కొంకణదేశము చూడుఁడు). చంద్రగిరినదికి దక్షిణమునగల సముద్రతీర మళయాళభూమికిఁ గేరళపుత్ర మనియు, కేతలపుత్ర మనియు వాడుకపేరు లున్నవని డా. భాండార్కరుపండితుండు తన Early History of Deccan 3-౧౦ యందు దెల్పియున్నాఁడు. అశోకుని గిరినార్ శిలాశాసనమున కేరళచేరనామములు గాన్పించుచున్నవి. కొల్లంశకము (సప్తర్షి శకమే) క్రీ. శ. ౮౨౫ లో ప్రారంభమైనది.

రాజధాని అనంతపద్మనాభక్షేత్ర మగు తిరు వసంతశయనము. దీని నిప్పు డాంగ్లమున ట్రివేం డ్రమ్ (Trivandrum) అనెదరు. దీని కింకను కనకపురమనియు, మూషిక పురమనియు పేరులు కలవు. దీనిప్రశంస పద్మపురాణము ఆది సర్గ 3 యందు కలదు. ఇప్పటి తిరువాన్కూరుమహా రాజును దైవముగు అనంతపద్మనాభదాస యను పేరును బిరుదముగ వహించుచున్నారు. ఈక్షేత్ర మును చైతన్యస్వామియు, నిత్యానందస్వామియు దర్శించినటుల చైతన్యభాగవతమునందు కలదు. (చేరదేశము చూడుఁడు)

కేరళపుత్రదేశము — కేరళదేశము, చేరదేశము చూడుఁడు.

కేరళమహారాజు — అత్రిసంతతి. చంద్ర వంశ క్షత్రియుఁడు. కేరళదేశము నేలిన రాజులలో మొదటి వాఁడు. కేరళదేశమితని పేరంబఱగు చున్నది కేరళవంశమునకు మూలపురుషుఁడు (కేరళదేశము చూడుఁడు.)

కేర్సినోలోజీ (Carcinology) - ఎండ్ర కీతలు మొదలగు బహుపాద జంతువులంగూర్చిన కళ. వాటిభేదలక్షణ గుణముల నెఱింగించెడి శాస్త్రము.

కేరీ (Carry)- వాణిజ్యసంబంధ పరిభాషా పదము. తీసికొని పోవుటయని యర్థము. రెయిల్వే కంపెనీలు, స్టీమరు కంపెనీలు మొదలు Carrying agencies అన్నియు నిట్టివర్తకము చేయునవియె యగును. చిఠాలెక్కలు వ్రాయు తరి నొక పుటకొననుండి తర్వాతిపుట ప్రారం భమున కంకెలందీసికొని పోయి వ్రాయుటకు Carried over అనియు నందురు. (ఇంక తర్వాతిపుటపైన యంకెలన్వ్రాసి Brought forward అని వ్రాయుచుందురు). తగవు పరిష్కారమున నెద్దియేని యాటంకము గల్గినచో దానిని మఱియొక రోజునకు నిలపియుంచుటకు Carrying over అనియెదరు

కేరేయ గోత్రము — అత్రి పుత్రికా పుత్రుల గణము చూడుఁడు.

కేలండరు (Calendar) — లాటిన్భా షాపదమగు కేలండేరియమ్- అనగా లెక్కపుస్తక మనుమాటనుండి కల్గినపదము. సంవత్సరమందలి నెలలు, నెలలందలి పర్వములు, వారములు, దిన ములు మొదలగునవి దెల్పునది కేలండరనం బడును. ఇట్టివి రోమను కేలండరు, చీనా కేలండరు, జూయిష్ కేలండరు, హిబ్రూ కేలండరు, మహా మ్మదీయ కేలండరు మొదలగు కేలండరులుకలవు. ఇవియన్నియు హిందువుల పంచాంగములం బోలి నవియే.

౧౯౩౦ లో రష్యాదేశము ఒక కేలండరును ప్రకటించెను. అందు ఐనుదినము లొకవారము గను, ఆరువారము లొకమాసముగను 3౬౦ పని రోజులును ఐదు శెలవురోజులును కలిసి 3౬౫ దినములుసంవత్సరముగను చెప్పఁబడినవి. (ఐరోపా కాలమానమును చూడుఁడు)

కేలాకిలయవనులు — వీరు వాకాట దేశమేలినవారు. మైసూరురాజ్యము పశ్చిమ సము ద్రముల మధ్యదేశము కొంకణ మళయాళభాగ ములు, రాజ్యస్థాపకుఁడైన మొదటిప్రభువు విం ధ్యాశక్తి. రాజధాని కిల్కిలానగరము. (వాకాట దేశము చూడుఁడు).

కేలిఫోర్నియా మహావృక్షములు- (California big trees) అమెరికా సం యుక్తరాష్ట్రములకుం జెందిన కాలిఫోర్నియా దేశమునందు Kalaveras సీమయందు అనగా స్టోక్టను పురమునుండి తూర్పుగా డెబ్బదియైదు

మైళ్ళ దూరమున కెలవెరాస్ అనంబడు వనమునందు మహావృక్షము లించుమించు నూరుకలవు. ఇవి రాక్షసవృక్షము (Giant trees) లని పేరొందియున్నవి. ఇందన్నిటికన్న పెద్దవృక్షమునకు Father of the forest అనిపేరు. ఆచెట్టిప్పుడు పడిపోయియున్నది దానిపొడవు ౪౩౫ అడుగులు, ప్రమాణు చుట్టుకొలత ౧౧౦ అడుగులు, కొక్క ౧౮ అంగుళముల దళసరి.

ఈతోటయందలి కొన్నిపెద్ద వృక్షములకు పేర్లుకలవు.

పేర్లు	ఎత్తు అడుగులు	ప్రమాను. చుట్టుకొలత
Keystone	౩౨౫	..
Mother of the forest	౩౨౧	౯౦
Hercules	౩౨౦	౯౫
Hermit	౩౧౮	౬౦
Pride of the forest	౨౭౬	౬౦
Three graces	౨౯౬	౯౨
Husband and wife	౨౫౨	౬౦
Burnt tree (పడిపోయియున్నది)	౩౩౦	౯౭

ఇంకను Empere state, Old maid, Siames twin, Mother and sons, Two guardians మొదలగునవి కలవు అడవి ౩౨౦౦ ఎకరముల ౭౦౦ వెడల్పు కలది.

చూట్ట కట్ల నిట్టిచెట్లు కాకున్నను ఈజాతిచెట్లు కొన్ని కలవు. ఇందలి మహావృక్షములు గవర్నమెంటు రిజర్వు ఫారెస్టుగ నుంచి రక్షింపబడి యున్నవి. ఈజాతి వృక్షములు సముద్రపు నీటి మట్టమునకు పై నాల్గువేల అడుగులకు తక్కువ Altitude ప్రదేశములందు బ్రతుకవని పరిశీలనల వలన తేలుచున్నది. మఱియు ఏడువేల అడుగుల ఎత్తు కూడ పెరుగవని తెలియుచున్నది. చెట్టు యొక్క పైబెరడు ఎఱుపు పసుపు కలసిన రంగుగా నుండెడిని. నూరు లేక డెబ్బదియైదు అడుగులకుం దిగువగ కొమ్మలుండనే యుండవు లోనికేగు మార్గమున కిరుదెసలనుండు చెట్లకు Sentinels అని పేరిడియున్నారు. వనమునందు Grizzly Giant అను వృక్షము వెయ్యి సంవత్సరములు జీవించెనని చెప్పంబడినది Wawona అను చెట్టు వేళ్ల గూడా ఒకటన్నెలు మార్గము నరకి దానిగుండ బాటసార్లకి నడపియున్నారు. దాని గుండా బండ్లు పోవుచుండును. ఈమహావృక్ష సముదాయము మాత్రము కాలిఫోర్నియా యందు Sirra Nevado slope నందెగాని ఇతర తావుల గానరాకున్నవి.

కేలిఫ్ హరూన్ అల్రషీద్ — మహమ్మదీయ మతసాంబాధమున ఐదవ కేలిఫు గా బాగ్దాదు పురమున రాజ్యమేలినవాడు. అబ్బాసీ వంశపువాడు. క్రీ. శ. ౭౬౩ మార్చి ౨౦ న జన్మించి, ౭౮౬లో రాజ్యమునకువచ్చి, ౮౦౯లో మార్చినెలయందు మృతినందెను చాలా సుప్రసిద్ధ పరిపాలన చేసినవాడు. భార్యపేరు జోబది. అరేబియన్ నైట్సు కథలందు ఈయన ప్రశంసలు కలవు.

కేల్వినిజం (Calvinism) - ప్రాటెస్టాంటు క్రైస్తవమతమున నొకగురూచార్యుడుగా నెంచబడిన జాను కాల్విన్ (John Calvin) యొక్క మతము. ఈతడు క్రీ. శ. ౧౫౦౯-౧౫౬౪ జీవించినవాడు. మానవప్రవర్తనము నిరాశకరము దుర్మార్గగమనము కలదియనియు, దేవుడే కొందఱిని రక్షించుట కెన్నుకొనుననియు, తక్కిన ప్రాణులు నశింపవలసినదే గాన మానవ ప్రయత్నము లెవ్వియు నాతని రక్షణకు నిరర్థకములేననియు నీతని మతము. దీనిని క్రైస్తవమత ధర్మమున Doctrine of Predestination and

Election అనియెదరు. దీనికి వ్యతిరేకమగు నది ఆర్మీనియన్ సిద్ధాంతము. (చూడుడు).

క్యాలిస్థెనిస్ట్రీ (Calisthenistry) — శరీరముసందలి కండరములకు, అవయవములకు కసరతు (వ్యాయామము) గల్గించి శరీరముచక్కఁ బఱచి పెంచుటనుగూర్చి తెల్పుకళ.

క్యాలీఫాత్ (ఖలీఫాత్) — దీనికి కిలాఫత్ అనియు ననుటగలదు. మహమ్మదీయ మతమున మహమ్మదు జగద్గురుని తర్వాతవారిని కలీఫ్ లేక ఖలీఫా యనియెదరు. వీరు మహమ్మదీయ మతాధిపతులు.

మహమ్మదువారికిం బిదప అబూబకరను వారిని వారిశిష్యులు మొదటి కలీఫాగా నెన్నుకొనిరట. వీరు మహమ్మదువారి ప్రియశిష్యులును ప్రియభార్యయగు అయెషాబేగంగారి తండ్రిగారు. వారికింబిదప ఓమార్ కాలీఫాయును పిదప ఉత్మానాకలీఫాయును ఈపదవి నధిష్ఠించిరి. వీరికింబిదప క్రీ. శ. ౬౫౬లో కొందఱు అలీ యనువారి నెన్నుకొనిరట. వారాదినమునుండి షియాలనంబడిరి. తక్కినవారు సున్నీలనంబడిరి. పిదప బాగ్దాదుపురమునందు కొందఱు కాలీఫాలు పరిపాలనసల్పిరి. క్రీ. శ. ౧౨౫౮ లో మొగ్లాయిలు బాగ్దాదుం బట్టుకొని కలిఫాత్ పదవిని అటనుండి ఈజిప్టునకు మార్చిరి. క్రీ శ. ౧౫౧౭ లో టర్కీ ఈజిప్టును జయించుటతో కలీఫాత్ టర్కీపాలై ఇస్థంబూల్ (లేక కాన్స్టాంటినోపిల్) నందు స్థిరపడి ఉత్మాన్ కలీఫా పదవి నధిష్ఠించెను. క్రీ. శ. ౧౯౨౪ లో టర్కీలోని నేషనల్ ఎసెంబ్లీ అంగోరాయందు కలీఫాతుపదవి నిరాకరించి విసర్జించెను.

క్యాలోరిమిట్రీ (Calorimetry) — ఒక పదార్థమును కొంతబరువుగలదానిని వేడిచేయుతరి ఎక్కిన లేక తగ్గిన వేడినికొలుచు పరిజ్ఞాన శాస్త్రము. ఎంతబరువుగల ఏజాతి పదార్థమునకు వేడిచేయుటకు ఎన్నిడిగ్రీలవేడి ఎక్కించనగునో తెలుపు కళ.

కేవల కాశ్యపగణము — దీనిని కాశ్యపగణమని యందురు. కాశ్యపగణముచూడుడు.

కేవల కుంభకము — పైసప్తకుంభకముల నభ్యాసము కల్గినపిదప దీని నాచరింప వలెనని చెప్పఁబడినది. యోగులు ప్రాణాయామము యొక్క ముఖ్యోద్దేశ మీకేవలకుంభక సిద్ధికొఱకే నని నుడువుచున్నారు. కేవలకుంభకము సిద్ధించె నేని పిదప ప్రాణాయామాభ్యాసముతో పని యుండదందురు.

ఇందుపూరకముగాని రేచకముగాని ప్రత్యేకముగ నాచరింపనక్కరలేదనియు లోపలివాయువును వెలికిపోనీయక నిరోధించి, ఉన్నదానినున్నట్లె నిలపియుంచుట కేవలకుంభక మనంబడునని చెప్పఁబడినది. ఇది అనుభవైక వేద్యమేకాని వ్రాయదరముగానిది. (కుంభకము చూడుఁడు). (అజప చూడుఁడు).

పూరకమువలన శరీరములోనికిం జేరిన వాయువుచే శరీరపు లోపలిభాగమున అన్నితావులను శోధింపఁజేయుట కుంభకమని పైనచెప్పఁబడినది. ఈకుంభక క్రియకు విష్ణుదేవుఁ డధిపతి యనియు, సత్వగుణలక్షణమనియు, ఇదియె యోగసిద్ధికి చిహ్నమనియు, చెప్పఁబడినది.

నాభియందు వాయువును నిలపి పైకిగాని క్రిందికిగాని వెడలనీక నిరోధించుటవలన, విషము సైతము బాధింపనేరదనియు క్రమశః నీటియందు పద్మాసనమున గూర్చుని మునుఁగక యుండనగుననియుఁ జెప్పఁబడినది. (అష్టాంగయోగములు చూడుఁడు).

కేవల భరద్వాజఉపగణము— ఇది ఆంగీరస సంతతి. భరద్వాజగణమునందలి యొక ఉపగణము దీనిని భరద్వాజ ఉపగణమని యందురు. (భరద్వాజఉపగణము చూడుఁడు).

కేవల భృగు (గోత్రము) గణము- ఇది భృగుసంతతిలోనిది ఇందు ఒకే గోత్రము కలదు. దీనిని అష్ట్రిషేణగణమునందు కొందఱు చేర్చుచున్నారు. మఱికొందఱు దీనిని ప్రత్యేకగణముగ నెన్నుచున్నారు. (ఆర్ష్టిషేణగణము చూడుఁడు).

కేవలాగస్త్య ఉపగణము— అగస్త్య ఉపగణము చూడుఁడు.

కేవలాంగిరస గణము — ఇది ఆంగీరస సంతతియందలి ఒక గణము ఇందు ౧౩౦ గోత్రములు కలవు. అవి హారిత, కణ్వ, రథితర లేక నైరూప, ముద్గల, విష్ణువృద్ధ యను మై ఉపగణములుగ విభజింపఁబడియున్నవి. (గోత్రములు చూడుఁడు).

కేవలాంగిరస గోత్రము — ఇది ఆంగీరసగోత్రునియు స. బ. ను. ఆంగీరసాంతతి యొక్క కేవలాంగిరసగణమున హరిత ఉపగణము లోనిది (హరిత ఉపగణము చూడుఁడు)

కేశరవయు గోత్రము— భరద్వాజ ఉపగణము చూడుఁడు

కేశవ చంద్రసేనుఁడు— ఈ మహాత్ముఁడు బ్రహ్మసమాజ స్థాపకుఁడు. గొప్ప భక్తుఁడు ఈయన బ్రహ్మానంద కేశవ చంద్ర సేనుఁడని యందురు. ఈయన వలన రామమోహన రాయల బ్రహ్మసమాజమత మనేక మార్పుల నొంది నవీనమగు క్రొత్తరూపము వహించినది. దానికి భారతవర్ష బ్రహ్మసమాజమని పేరు దేవేంద్ర నాథుని శిష్యవర్గములో చేరినవాఁడట. గొప్ప యుపన్యాసకుఁడనియు, గొప్పగొప్పవారికీమతము నందావేశము కల్గించిన వాఁడనియు నందురు. వంగదేశీయుఁడు ఈయన కుమార్తెను కుచిబీహారు మహారాజుగారు పరిణయమాడిరి. (బ్రహ్మసమాజమతము చూడుఁడు).

కేశవతీ (విష్ణుమతీ) నది— నేపాళ దేశములోనిది. భాగమతీనదియందు సంగమించును ఆ దేశపు చతుర్దశ తీర్థములలో కేశవతీనదియందు కామతీర్థము, నిర్మలతీర్థము, అకర లేక అకారతీర్థము, యుగతీర్థము నను నవి కలవు. స్వయంభు పురాణము ౮ అధ్యాయమున విమలావతీనదితో సంగమమున మనోరథ తీర్థమును, భద్రానదితో సంగమమున నిర్మల తీర్థము, స్వర్ణవతీనదీ సంగమమున నిధానతీర్థము, పాపనాశనీనదీసంగమమున జ్ఞానతీర్థమును, కనక వతీనదీతీరమున చింతామణితీర్థమును చెప్పఁబడినవి.

కేశవ వ్యూహము — రామానుజీయ



వైష్ణవ చైతన్యవైష్ణవ మతధర్మములందు తదేకాత్మ భావ మహావిష్ణువు అంగ ద్వితీయ చతుర్వ్యూహము లలో నొకటిగ చెప్పఁబడినది. దీనివాసుదేవవ్యూహము లైదింటిలోని యొక ఉపవ్యూహ మనియు, వైభవ విలాసమూర్తి యనియు, వరపద్మ, శంఖ, చక్ర, గదలు ఆయుధము లనియు, చెప్పఁబడినది (విష్ణుదేవాలయములందలి విగ్రహములు చూడుఁడు).

కేశి — తండ్రి వసుదేవుఁడు. తల్లి భద్రాదేవి. యదువంశ క్షత్రియుఁడు. మరియు కేశి

యను దానవుఁడొకఁడు దేవసేనను నెత్తుకపోవు చుండ ఇంద్రుఁడు విడిపించెనని చెప్పఁబడిన ఒక దానవుఁడు కేశి. ఇంకను హయరూపధరుఁడై వచ్చి శ్రీకృష్ణునితో పోరాడి నిహతుఁడైన ఒక అసురుఁడు కేశియని పేరుగలవాఁడే.

కేశిధ్వజుఁడు — ఇతనికి ఖాండిక్యుఁడని నామాంతరము కలదు. నిమిసంతతి, సూర్యవంశ క్షత్రియుఁడు.

కేశిని — దమయంతి పరిచారికలలో నొకతె)

కేశిభ గోత్రము — శాండిలగణము చూడుఁడు.

కేష్ (రొక్కము, మూల్యము, ధనము, డబ్బు, ద్రవ్యము)—(వాణిజ్యసంబంధ పరిభాషా పదము). Cash- రూప్యములు, నోట్లు (ఆంగ్ల సీమ యందు Bank of England Notes మాత్ర) అని పద్ధతుల మేరకు అర్థమయ్యెడిని కాని వర్తక వ్యాపారసందర్భమున హుండీలు మొదలగు (అవసరమగునేని తోడనె నగదుగా మార్చగల వాట్లను) హామీగా కుదువలుగల రొక్కమిచ్చిన పత్రములు, ఇన్సు, భూములు గోడౌన్సు వీని విలువలంగూడ నగదుగనే పరిగణించెదరు

కేసరి — ఋష్యమూకపర్వతము కడనున్న అంజనాద్రిపై వసించు నొక వానరము. భార్య అంజన. కుమారుఁడు ఆంజనేయుఁడు. అంజనాద్రి నైజాము రాజ్యమునకుఁ జేరి ఆనెగొంది యనంబడు పురము కడ పంపాసరోవర పరిసరముల నున్నది. కేసరి ప్రభాసతీర్థము కడ ప్రజలను బాధించుచుండిన ఒక కుంజరమును వధించుటంజేసి కుంజరసూదనుఁడనియు, కేసరి (సింహము) అనియు బిరుద నామము వహించినది. (అంజనాద్రి చూడుఁడు).

కేసరివంశ నృపతులు — ఉత్కళ దేశమును క్రీ. శ. ౪౭౩-౧౧౩౨ ఏలిన నృపులు. యయాతికేసరి (క్రీ. శ. ౪౭౩-౫౨౬) భువనేశ్వర దేవళము ప్రారంభించినవాఁడు. తర్వాతివారు పని సాగింప లలితేంద్రకేసరి (౬౨౩-౬౭౭) పాలనమున పని పూర్తియాయెనట. రాజ్యపు పేరు కళింగరాజ్యమని యుండెనని కొందఱనెదరు. భువనేశ్వరము రాజధాని. ఉత్కళ దేశమును కేసరినృపులు జాజిపురము, కటకము, భువనేశ్వరము రాజధానులుగ ౬౫౯ సంవత్సరములు ఏలినవారు. నృపకేసరి (క్రీ. శ. ౯౪౧-౯౫౩) పాలనమున కటకముకోట కట్టఁబడినట్లుల శాసనము దొరకినది

కేసరిహిందు పతకము — ఇండియా సామ్రాజ్యసేవ యొనర్చినవారికిచ్చుటకు క్రీ. శ. ౧౯౦౦ సంవత్సరమున ఏర్పఱ్పఁబడిన బహుమానపు బిళ్ల. దీనియందు బంగారపుది మొదటితరగతిగను, వెండిది రెండవ తరగతిగను చెప్పఁబడినది.

కేసరియ క్షేత్రము (కెసారియా) — ఇప్పుడు కెసారియా యను పేరంబరఁగుచు మధ్య రాష్ట్రములందున్నది. ఇట బుద్ధభగవానుఁడు తన పూర్వజన్మపు చక్రవర్తిరాజ్యమున నుండు పారమ్యమును దర్శనమిచ్చెనట. ఆ పవిత్ర ప్రదేశమున ఆయన భిక్షాపాత్రమునుంచి దానిపై కొకస్థూపము నిర్మింపఁబడెననియు, నిర్మించిరనియు, దానిని ఫాహియాన్ దర్శించెననియు, ఆర్కియాలోజికల్ సర్వేరిపోర్టు ౧౭ సంపుటము, ౧౬ పుటయందు కలదు. ఇప్పుడా స్థూపపుపాదును రాజాబేనాకడిమో యనుచున్నారు. దీని సంబంధమేమో అర్థమగుటలేదు. సందర్భము గానరాదు.

కేస్ నీడ్ లేక కేసాఫ్‌నీడ్ (వాణిజ్యసంబంధ పరిభాషా పదము). Case of need- హుండీలపై నొక్కొకతఱి "In case of need

apply to" ఒక అసామి పేరు "to take the bill up" అని ఇండార్సు చేయుదురు. ఇది ఆహామీదిసొమ్మునకు Security అని యెరుంగునది.

క్రేటర్ (Crater) — అగ్ని పర్వతము నందలి భూమిలోనికిం జొచ్చుకుని యుండు రంధ్రము. ఇందుండియే లోపలియగ్నికార్యములగు పొగ, నీరు, ఆవిరి, లావా, సిండర్సు, రాళ్లు మొదలగునవి బయటికివచ్చుచుండును. (Mountains చూడుండు)

క్రేనియోగ్నొమీ (Craniognomy)- వేర్వేఱు జాతుల మనుష్యుల యొక్కయు, వేర్వేఱు మృగ, పక్షి, కీటక జాతుల యొక్క పుఱ్ఱెల (Skulls) విధాన లక్షణములంగూర్చిన కళ.

క్రేన్మర్ (Cranmer) — నవీన కల్పిత నామము, ఇది Canterbury Arch Bishop స్వామిపేరు పురుషనామము. క్రైస్తవ నామములు చూడుండు.

క్రేషర్ని గోత్రము— గర్గఉపగణము చూడుండు.

క్లేశపంచకము (పంచ క్లేశములు) — శాద్ధధర్మమున ౧. కామము, ౨ క్రోధము, 3 అవివేకము, ౪. అహంకారము, ౫. గర్వము క్లేశపంచక మనంబడును.

క్లేశలబ్ధమధికాదరదం — కష్టపడి పొందిన దానియందు మిక్కిలి ఆదరము కలిగి యుండును కష్టార్జిత మగునేని విలువందెలిసి సంచరించుట గలదని భావము

క్వేకరిజమ్ (Quakerism) —జార్జి ఫాక్స అనునతండు క్రీ. శ. ౧౬౫౦ లో మత సంబంధమగు సంఘమును స్థాపించెను. ఆసంఘ సభ్యులకు క్వేకరులను పేరుండెడిది. వీరి సిద్ధాంతములు ప్రకృత కాలమున ప్రపంచము నందనేక ప్రాంతముల వ్యాపించెను.

క్వేకరులు (Quakers)-వీరిని Society of friends అనియెదరు. క్రైస్తవ మతసంస్థ. అమెరికా సంయుక్త రాష్ట్రములు, ఇంగ్లాండు, ఐర్లాండు దేశములందు వ్యాపించి యున్నది. క్రీ. వె పదునేడవ శతాబ్ద మధ్యమున George Fox అనువారి నాయకత్వము క్రింద ప్రారంభమైనది. క్రైస్తవచర్చి సంస్కరణము వీరిముఖ్యోద్దేశమట. సొసైటీ ఆఫ్ ఫ్రండ్సు (క్రైస్తవ సంఘము చూడుండు).

క్వేక్ (Quack)— వైద్య మెఱుంగుదునని క్రియాభ్యాస మొనర్చువాండు. శాస్త్రమెఱుంగని వాండని భావము.

క్వియింటాల్ Quintal — (సాంఖ్య పరిభాషాపదము). ఇది ఒక తూనికె (బరువు). వేర్వేఱు దేశములందు వేర్వేఱు విధముల నుండెడిని. ఇంగ్లాండునందు, అమెరికా యునైటెడ్ స్టేట్సునందునను ౧౦౦పౌనుల (Avoirdupois) బరువునకు ఈపేరు వర్తించును. ఫ్రాన్సుదేశమున ౧౦౦ Kilos (ఇది రమారమిగా రెండువందల ఇరువది పౌనులు సరిగ తూగెడిని) బరువును Quintal అనుచున్నారు. ఇట్లు వేర్వేఱు దేశములందు వేర్వేఱుగ నుండెడిని.

కైకతరాజ్యము—మగధరాజ్యము చూడుడు.

కైకసి — తండ్రి సుమాలి యను రాక్షసుడు. తల్లి కేతుమతి యను గంధర్వస్త్రీ. భర్త విశ్రవసుడు. (అసురులలో కైకసి చూడుడు).

కైకసి గోత్రము — విధృవగణము చూడుడు.

కైకేయి—కేకయరాజపుత్రి యనిభావము. సూర్యవంశ క్షత్రియుడగు దశరథ మహారాజు మూడవభార్య. ఈమె సుతుడు భరతుడు, మఱియు మత్స్యదేశాధీశుడగు విరట్రాజు భార్యకు కైకేయి యని వాడుకపేరు కలదు. ఈమె అసలుపేరు సుధేష్ణ. ఈమెయె నూర్వురు కీచకుల సోదరి.

కైజాలి గోత్రము—విధృవగణము చూడుడు.

కైతవాయనగోత్రము — వాధ్య్రశ్వ లేక మిత్ర యుపగణము చూడుడు.

కైదారిక న్యాయము—వ్యవసాయపు పొలములకు నీరుపెట్టుకొనువారు ఒకపొలము నిండినతర్వాత వేఱొకపొలమునకు కాలువమూడి నీరుపెట్టుదు రన్ని పొలములు వరుసగ నొకటి తర్వాత నొకటికి తడుపుకొందురు.

కైనొమెటోగ్రాఫీ-(Kinematography) ఛాయాపటచిత్రముల (Photo) ఛాయలను ఒక తెరపై నాని యగుపడునట్లు చేయుటయు, అవి కదలుచున్నట్లు పటముల పరంపరం త్రిప్పి నడపుచు జూపుటయు నొనర్చుకళ. దీనిని సాధారణముగ యంత్రసాహాయ్యమున జూపుచుందురు.

కైపమాయనకవి — ఆంధ్రకవులలో నాధునికులంద పరిగణింపబడినవాడు. వెలనాటి బ్రాహ్మణుడు. తండ్రి పేరుమహాదేవశాస్త్రి, తల్లి పేరు కామాక్షమ్మ. రచించినది ఉషాకల్యాణమనుబడు ప్రబంధము శబ్దాలంకారములందీకవికి ప్రజ్ఞకలదు

కైముతిక న్యాయము — కిమ్ముత-చెప్పేదేమి యనియర్థము? పెద్దవాటికి దిక్కులేక పోతే చిన్నవాటికి చెప్పేదేమి ? యని వాడుకరీసీన్యాయము వర్తించెడిని

కైరజిగోత్రము — విధృవ గణము చూడుడు

కైరజిగోత్రము — ఆత్రేయగణము చూడుడు.

కైరదేశము — కైరమాలి చూడుడు.

కైరమాలి దేశము (కైరదేశము, కిమ్మిర్యదేశము, కుమార రాజ్యము) — ఈ శబ్దమున మాలియన పర్వత మర్థముగాగ కైర దేశమని యెఱుగునది. మఱియు "కిమ్మిర్య" దేశమనియుం బేరుండెనట. కుమార రాజ్యమని పెక్కండ్రు పరిశీలించి యనుచున్నారు కైమూర్పర్వతపఙ్క్తి యీదేశములోనిదే. "కిమృత్య" "కైమూర" పదములు కైరమాలి పదముతో సంబాధము గలవిగ పరిశోధకులు తలంచుచున్నారు శోణభద్ర, టోన్సు నదుల నడుమ కైమూర్పర్వతము, వింధ్య పర్వతములకుం జెందిన శాఖయై జబ్బల్పూరువద్ద కటంగికడ ప్రారంభమై రీవా సంస్థానముం జొచ్చి బీహారములోని షహాబాదు మండలముగుండా నడచును. మహాభారతము సభాపర్వము 30 అధ్యాయమున కుమారరాజ్యము చేదిదేశమునకు సమీపమని చెప్పబడినది.

కైరా— కేతకము చూడుడు.

కైరాత గోత్రము— శండిలగణము చూడుడు.

కైరాతి గోత్రము — కౌశధ్యఉపగణము చూడుడు.

కైరోగ్రాఫ్, కైరోలోజి(Chirology or Cheirology) — జర్మనుభాషయందు Kheir = చేయి (హస్తము), Logos = సంభాషణ గాన, చేతి సంజ్ఞలచే సంభాషించుటయని యర్థము. చేతితో సంజ్ఞలం జేయు మూలమున మనోభావముల నెఱింగించుకళ.

కైరో నగరము — ఈజిప్టు దేశపు రాజధాని. తొల్లింటినామము అల్కహిరా. ఆ పేరు మారి నేఁటికి కైరోయైనది. భక్తికొలది దీనిని ఉమ్ముదున్యా (జగన్మాత) యనియు నను చుందురు. నైలునది కుడివైపున అనగాతూర్పు తీరమున నైలునదికిని, ఇస్మేలియా కాలువకు నడుమనుండిన పట్టణము బహు పురాతనదేశమగు ఈజిప్టునకు ప్రధానగరమై వైభవోపేతమైనది. ఇందు చూడదగినతావు లనేకములు కలవు. స్ఫినిక్సునగరమునకుఁ గతిపయదూరమున్నది. అదియును కుఫూ, కాఫ్రా, మెంకారా అను ఫరోల (భూపతుల) సమాధులుగల పిరామిడ్సును తప్పక జూడఁదగినవి. నగరమున గోహరు నిర్మితమగు ఎల్ అజారుమసీదుఁ దిరుగ పెద్దదిగ నిర్మించి అందు యూనివర్సిటీ నిర్మించి యున్నారు. సల్లాయుద్దీను రాజనగరు అమ్రుమసీదు ప్రభువుల గోరీలుగల కట్టడములు మొదలగున వనేకములు చూడఁదగినవి కలవు. ఈజిప్టు దేశపు పురాతనవస్తువు లుంచఁబడిన మ్యూజియమ్ తప్పక జూడఁదగినది కలదు.

కైలవర్ధని గోత్రము— జమదగ్నివత్స ఉపగణము చూడుము

కైలాకిలులు లేక కిలాకిల వంశ యవనభూపతులు—వీరు యవనులనియు, వాకాటదేశమేలిన వారనియు, ఇది కొంకణ ఆంధ్రదేశములు కల్పిన భాగమనియు, రాజధాని కిల్కిలా నగరమనియు, వీరి మూలపురుషుఁడు వింధ్యాశక్తి యనియుఁ జెప్పఁబడినది. (వాకాట దేశము చూడుఁడు).

కైలావత్ర దేశము— కారుపథదేశము చూడుఁడు.

కైలాస శిఖరము - హిమవన్నగముపై టిబెట్టు దేశమున పశ్చిమ భాగమందున్నది ఆల్మోడా నుండి ౨౨౦ మైళ్లదూరము నను, తకలా కోటనుండి ముప్పదియైదు మైళ్లదూరము

నను గల పవిత్ర శిఖరముమీఁద కడుగంభీరవంతమై యుండును. పరిసరములన్నియు మంచు ప్రదేశములగుట సూర్యరస్మియు, వెన్నెలయు వాటిపైఁబడి ప్రతిఫలించుచు నొక మహాతేజస్సువలె నేర్పడి పున్నమనాఁటి వెన్నెలకన్న మిన్నయై ఒక్కొకతరి దివ్యతేజోమయమగుట నామధ్యమున కైలాసశిఖర దర్శన మచ్చెరువు గొల్పెడిని.

కైలాసపర్వతముం జుట్టియుండు పటవాలు ఎత్తుఁగ్రధికముగ గల్గియుంటయు, తెల్లని హిమమయమైయుంటయు నెక్కుటకు వీలులేకుండును. కాన యాత్రస్థులు దర్శించుటయు, పరిక్రమ మొనర్చుటయు నొనర్చుదురు పర్వతము చుట్టును కొంత యెత్తున నొక త్రాటింజుట్టి బిగించిన నేర్పడునరకు లేక సరదవలె నొక యానవాలు గానవగుచుండును కైలాస శిఖరమున్న పర్వత పాదమున దర్చిన్ అను పేరుగల గ్రామము కలదు. ఇది టిబెట్టు దేశములోనిదయ్యు భూటానీయుల వశమైయున్నది. ఇట యాత్రస్థులను రక్షించు నధికారి దోషకనుపేరు ఉద్యోగమున నొక భూటాన్ సామంతరాజు యుద్యోగాధికారిగ వసించుచుండును. కైలాసశిఖర దర్శనమును

గల్గించు తావునకు తొల్లింట దర్శనమని పేరుండి యుండనోపు. ఇప్పుడు దర్శ ననంబడుచున్నది.

ఈదర్శనక్షేత్ర మొకపాటి కొద్దిపాటి వర్తక స్థలము. ఇటనొక మండీ (అంగడుల సముదాయము) బజారు కలదు. ఇందు టిబెట్టు, లడక్కు, చీనా, భూటాన్, నేపాళము దేశపువర్తకులు కలరు, అన్ని దేశముల సరకులు దొరకును ఇటనుండి తీర్థపురి, చక్రతీర్థము, తోలామఠమునను యాత్రాస్థలముల కరుగు మార్గములును, పరిక్రమ మొనర్చు బాటయును కలవు తూలామఠము, బౌద్ధమఠము, చక్రతీర్థము, స్నానతీర్థము ఇటను తీర్థపురి యందును శివలింగములు కలవు. కైలాసమునకు పరిక్రమ మొనర్చుచో దర్శనము నుండి బయలుదేరి తిరుగ దర్శనమునకుం జేరుటకు ముప్పదిమూడు మైళ్లు దూరమగును. తలుచుగ యాత్రస్థులు మధ్యాహ్నము దర్శనమునుండి బయలుదేరి నాల్గవనాటి ముదయము పదిగంటలకుం దిరుగ దర్శనమునకుం జేరుచుందురు

మొదటి దినమున మధ్యాహ్నము ఎండ మరలగనే దర్శనమునుండి బయలుదేరి నాలుగుకాలమున కైలాసమైళ్ల దూరమునందున్న నందిగుహకుం జేరవగును ఇట్టి [illegible] శివలింగము నారాత్రియే [illegible] కురు ఈగుహ చీనావారి స్వాధీనమందున్నది [illegible] ముఖద్వార మచుం[illegible]దాతముతో రచింపబడినది ఇట రాత్రినిగురించి మరునాడుదయముననే బయలుదేరి మరియొక మైళ్లుదూరమరిగి యట నెత్తగు ప్రదేశమున విడసి భోజనమొనర్చుకొని మధ్యాహ్నము తిరుగ బయలుదేరి రాత్రికి అటనుండి ఏడు మైళ్లదూరమునందున్న డిమపుగుహకేగి యట నిద్రింతురు. డిమపుగుహ(దర్శనమునుండి పదునేడు మైళ్లు) యందు బుద్ధభగవానుని విగ్రములుకలవు. ఈబౌద్ధదేవస్థానముటిబెట్టుదేశస్థుల స్వాధీనమందు న్నది. అటరాత్రి నివసించి మూడవనాడుదయమున నే బయలుదేరుదురు. దారియెక్కుడై కష్టతరముగ నుండిగాలిపల్చనగుట ఊపిరిసరిగాయాడకుండును. మాటలు సరిగా వినిపింపవు. మూడుమైళ్లు దూరము నడుచునప్పటికి మధ్యాహ్నమై ధాల్మలయను గుహకుం జేరుదురు. ఇది కైలాసశిఖరము క్రింద నున్నతావు. ఇట చీనా, టిబెట్టు యాత్రస్థులు కాన్కలొసంగి పూజించు పవిత్రస్థలి బౌద్ధదేవస్థానము గుహాంతర్గుహ [illegible] కలదు. అద్దానిని వ్యాఘ్రగుప్తగుహ [illegible] ఇదిమనిమచే గప్పబడి యుండు ఇనుప గజముతో బగులదీసి ప్రవేశించు పుణ్య తర్పణములును. భూస్థలి సమ్మార్జనమును గావించి తిరుగ బయలుదేరి ఇంక రెండు మైళ్ల దూరమందున్న ఒక ఎత్తగు తావున విడసి మధ్యాహ్న భోజనము నొనర్చుకుని తిరుగ బయలుదేరి యట కై[illegible] దూరమునందున్న లాలూలాక్ గుహకుం జేరుదురు. ఇక్కడికి దర్శనము నుండి ఇరువదియేడు మైళ్లదూరము.

లాలూలాంగ్గుహాంతర్గుహ దనేక దేవతా విగ్రహములు కలవు లడకు దేశస్థుల దేవస్థానము. ఇట రాత్రి నివసించి నాల్గవదినమ ముదయముననే బయలుదేరి మూడుమైళ్లలో సంగ్దాంగ్గుహాయును (లడకీలది) పిదప నరసింహ[illegible]లో ఒకపాటి పేరొందిన గుహను గడచి పిదప [illegible] మైళ్ల మార్గమున తిరుగ దర్శనమునకుం జేరుదురు. ఈపరిక్రమము ముప్పదిమూడు మైళ్లగును

కైలాసశిఖరము దూరమునుండిచూడ మూడవనగును దగ్గరకుంబోయినకొలంది హిమమేఘ వాతమై శిఖరిపాదస్థలమునకుం బోవునప్పటికిం గానరాకుండును. ఆశిఖరమునకుం గొప్పమార్గముసుం గల బార్ఖా మైదానముయొక్క ఉత్తరభాగమున నత్యున్నతమై శివాలయమువలె కైలాసశిఖరము కాన్పించును. మానససరోవర ప్రాంతములనుండి

శిఖరము మొదటఁగాన్పించినను కైలాస పాదమునను న్న నాల్గు బౌద్ధచరములలో నొకటియగు దిండిఫు మఠమునుండి శిఖర సంపూర్ణ దర్శనమగును

కైవలాయన గోత్రము — గర్గ ఉపగణము చూడుడు.

కైవాల్య గోత్రము (కైవల్య) — గర్గఉపగణము చూడుడు.

కైతికివత్తి — లక్షణ చూడుడు

కైౖమతి గోత్రము—పరాశరగణము చూడుడు.

క్రైస్తవ అరియన్ మతశాఖ — క్రీస్తుప్రభువు తండ్రియగు దేవునకు సమానము కాడను సిద్ధాంతము క్రీ.శ. నాల్గవశతాబ్దమున అలెగ్జాండ్రాపురవాసి యగు అరియన్ అను బోధకునివలన తొలుత బోధింపబడినది. తరువాత కాలములందిదియే తిరుగ తలయెత్తి Unitarianism అనంబడినది.

క్రైస్తవఏంగిలస్ సర్వీస్ (ప్రార్థనలు)- క్రైస్తవమతమున రోమనుక్యాథలిక్కు దేవాలయములందు వర్జిన్ మేరీ దేవిగారి Annunciation గౌరవచిహ్నముగ నుదయకాలములందు మధ్యాహ్నకాలమునందు ఆరుగంటల వేళలందునను, అపరాహ్ణ కాలములందునను, దినమునందు మూడేసి ప్రార్థనలు చేయుటను Angelus Service అనియెదరు.

క్రైస్తవ నామములు— క్రైస్తవుల నామములంగూర్చి వాటి విధివిధానములు నెఱుంగ పెక్కండ్రకగమ్యగోచరముగ నుండుంగాన వాని యుత్పత్తులును, అర్థములును వివరింతుముగాక. ఇవి తొలుదొల్త హీబ్రూభాషా పదములుగ నారంభమై, పిదప పెక్కుభాషలలోని పదములంగలుపుకొనసాగెను. రానురాను క్రైస్తవ మతము పలుదేశముల వ్యాపించినకొలఁది ఆయా దేశ పదములలో కొన్ని క్రైస్తవమత నామములుగ సిద్ధమగుచుండెను. ఈ కాలమునంగల క్రైస్తవమత నామములలో కెల్టిక్కుపదములు, శాక్జను పదములు, ఆంగ్లోశాక్జను పదములు, ట్యూటానిక్కుపదములు, గ్రీకుపదములు, లాటిన్పదములును గానవచ్చెడివి. ఇంకను మధ్యకాలమునందు జేర్పఁబడిన రమ్యనుపదములు, స్పానిషుపదములు, జర్మనుపదములు, ఇటాలియన్పదములు, ఆంగ్లికనులు, ఫ్రెంచిపదములు స్కాచి, ఐరిషు, వెల్షుపదములులేగాక అమెరికన్ పదములును, రెడ్డిండియను పదములును, పర్షియన్ పదములు, అరబ్బీపదములు, సంస్కృతపదములు గానవచ్చెడిని

ఇంకను కొన్ని నవీన కల్పితపదములుగలవు. షేక్స్పియరు మొదలగు కవుల నాటకములందు వాడఁబడిన విచిత్రపదములు కొన్ని వాడఁబడుచున్నవి మఱికొన్ని పదముల ఉత్పత్తి అర్థములు గానరానివి ప్రచారమునందున్నవి.

ఈ క్రైస్తవనామ పదముల కర్థముల నాలోచింతముగాక! హీబ్రూపదములు ముఖ్యముగ దైవభక్తిని వివరించు నర్థములం దెల్పెడిని. ట్యూటానిక్కు పదములు- ప్రభుచిహ్నములగు మహోన్నత్య నిరభిమానత్వములం దెల్పెడిని. గ్రీక్కు పదములు మానవ ధర్మ లక్షణములగు విశాల హృదయ, ధైర్య, సాహస శౌర్యగుణగణముల వివరించెడిని. లాటిన్పదములు- దైవచిహ్నములను, జన్మసంఖ్యలను, తీర్థయాత్రాది శుభములం దెల్పెడిని. మరియు స్త్రీలపేరులందు స్త్రీ సహజధర్మములగు సౌభాగ్యతాది శుభములును, సౌందర్యములును, శౌర్య, ధైర్య, బలాదులను గృహపరిపాలన లక్షణములును, మాతృ

కాది రత్నములపేర్లు, శరీరకాంతులు మొదలగు నవి వివరింపఁబడెడిని.

ముఖ్యముగ నన్నిపేరులందునను తెలుచు పవిత్రులగు ఋషి, యోగినీ నామములు గలవు. కొందఱు భూపాలుర పేరులును, రాణులపేర్లును గానవచ్చెడిని. కొన్ని పువ్వులపేర్లు సౌందర్య లక్షణములుగను, సింహాదిమృగములపేర్లుబలనిరూపణమునను వివరింపఁబడినవి. ఆయాపేరుల కర్త్రములగు ముద్దుపేరులు పెక్కునామములకుగలవు.

ఇంకను నవీనకల్పితాంగ్ల, ఫ్రెంచి, జర్మను నామములు కలవు. వాటింగూర్చి యేమియుం దెలియరాదు. మఱికొన్ని నామములు పరంపరగ వాడఁబడుచున్నను వాటికుత్పత్తిగాని, యర్థముగాని తెలియదు. ఏటికేరూపము నందైనను అక్షర వర్ణక్రమము (Spelling) కడుముఖ్యము. దాని నిదివరకున్నది యున్నటులనే వాడఁబడ చుండదగును.

క్రైస్తవ మత పర్వదినములు, పండుగలు —

New Year's Day- సంవత్సరాది; మనఉగాది పండుగంబోలిన దినము. ఇది జనవరి నెల ఒకటవ తేదీని జరపుచుందురు

Epiphany- గ్రీకుభాషయందు **Epiphaneia** అన దర్శనమని యర్థము. యేసుక్రీస్తుప్రభువు పసిబాలుఁడై యుండుతరి ముప్వురు ధీశాలు రాజులునిదర్శించి కాన్కలు సమర్పించిరట. దాని జ్ఞాపకార్థమీదినమును పర్వముగానెంచి యాచరింతురు. ఇది జనవరి ప్రారంభమున ఆరవతేదీ ఆప్రాంతమున నుండెడిని.

Conversion Son of St. Paul - బుధవారము. జనవరినెల ఇరువదియైదవ దిన ప్రాంతము.

Charles King Martyr Day - సోమవారము. ఇది జనవరినెలకడ నుండును.

Purification of B. V. M.- గురువారము. ఇది ఫిబ్రవరి ఆదియందు రెండవతేది ప్రాంతమున నుండును

Septuagesima Sunday- ఇది ఫిబ్రవరి పండ్రెండవ దినప్రాంతము.

Shrove Sunday- దీనిని **Quinquagesima Sunday** అనియు నందురు ఫిబ్రవరి కడను ఇరువదియారవ దినప్రాంతము.

Ash Wednesday - ప్రభువు ఆదంప్రవక్తతో **'From dust thou art and unto dust thou shalt return'** అనిరనట. అజ్ఞాపకార్థమీదినము పర్వదినముగనడపుచున్నారు. ఇది మార్చినెల ప్రారంభమున తటస్థించుచుండును.

Quadragesima Day-ఇది ఆదివారములందు జరపుదురు. ఈస్టరుపండుగకు నలువదిరోజులు ముందు మార్చినెల మొదటివారమున తటస్థించుచుండును. ఇంకను భక్తులు కొందఱు ఈస్టరుపండుగకు ఏబది దినములు ముందుగా **Quinquagesima Sunday** పర్వము కూడ నడపుదురు.

All Fool's day - ఇది కేవలము పండుగ. వినోదములదినము. ఏప్రెల్ ప్రారంభమున సంభవించును.

Palm Sunday-ప్రభువైన యేసుక్రీస్తు జరూసలేమునగరము ప్రవేశించునపుడు ఆకుల కొమ్మలం జేతబూని ఆయనను గౌరవించుచు జనులాయనను వెంబడించిరట. ఆ జ్ఞాపకము నకుంగాను ఈపండుగ జరపుచున్నారు.

Maunday Thursday - ఇది ఏప్రెల్ మధ్యభాగమున సంభవించును.

Good Friday - తొలుత God's Friday అనియుండియు రానురాను ఇటుల మారెను. ఇది పవిత్రదినము. ఏప్రెల్ నెల మధ్యభాగమున సంభవించుచుండును. శుక్రవారము.

Easter Day-ఒక క్రీస్తు ప్రభువు యూదుల నందఱిని ఏకదినమున వధింప తన మంత్రి వలన ప్రోత్సహింపబడి యాజ్ఞ నిచ్చెనట. యూద స్త్రీయైన యాయన రాణిఆయాజ్ఞను రద్దుపఱచెనట. దాని జ్ఞాపకార్థము ఈస్టరురాణి పేరనీ పండుగ జరుపుదురు. ఇది ఏప్రెల్ మాసమున మధ్యభాగమున సంభవించును.

Rogation Sunday — Ascension day కు ముందుగ వచ్చు ఆదివారము. మేనెల ఇరువది యొకటవ దినప్రాంతమున సంభవించును.

Ascension day- క్రీస్తు ప్రభువు ప్రపంచము వదలి పైలోకమున కరిగిన నాటి యానవాలుగ నీ దినము మేనెల ఇరువదియైదవ ప్రాంతమున జరుపుదురు.

Whit Sunday- ఇది పండుగ. ఆదివారమున జూన్ మొదటి వారమున నడపెదరు. దీని నింకను Pente Cost అనియు నందురు. ఏబదియవ దినమని దీనికర్థమట.

Trinity Sunday- జూన్ నెల ౧౦, ౧౧ తేదీల ప్రాంతమున నాదివారమున నీ పర్వము నాచరింతురు.

Corpus Christi day- ఇది జూన్ మధ్యభాగమున సంభవించుచుండును.

Mid Summer day- దీనిని St. John the Baptist day అనియు నందురు. జూన్ మాసపు ఉత్తరపక్షమున సంభవించుచుండును

Translation of St. Martin day- ఇది జూలై ప్రారంభవారమున మంగళవారము నందు సంభవించును.

Lammas day- యూదుల దేశమున పంటలు తేలగనే అప్పుడేమార్చిన గోధుమలందంచి, పిండిచేసియు రొట్టెచేసి దేవాలయమున విరచి భుజింతురట. ఇది ఆగష్టు ప్రారంభముననో అప్రాంతముననో వచ్చుచుండు నాచారపు పండుగ.

Assumption day- ఇది ఆగష్టు నెలమధ్యమందు వచ్చును.

Nativity of B. V. M. day- ఇది సెప్టెంబరు మొదటివారమున సంభవించును.

Holy Cross day-ఇది సెప్టెంబరు మధ్యభాగమున గురువారమున సంభవించును.

Day of Atonement- అక్టోబరు పదియవ తేది ప్రాంతముల మంగళవారమున సంభవించును.

All Saints day- సంవత్సరమున ప్రత్యేక దినము లేమ కేర్పడని పవిత్రపురుషుల దినము. నవంబరు ప్రారంభమున జరుపుదురు.

All Souls' day- ఇదియు పైకాలముననే ఆతోడనే జరుపుదురు.

First Sunday in advent- డిశంబరు ప్రారంభమున సంభవించెడు ఆదివారము పవిత్ర దినము.

Christmas day -ఇది డిశంబరు ౨౪ లేక ౨౫ తేదీలం బడుచుండును. క్రీస్తుప్రభువు భూమియందు జన్మించినదినము. ఇది చాల పవిత్ర దినము.

Holy Innocent's day - డిశంబరు ౨౮ అప్రాంతమున సంభవించెడిని.

Childermas day - దీనిని St. Silvester day అనియునందురు. డిశంబరు నెల కడను సంభవించును.

ఇంకను అనేకకొందిపండుగుల నాచరించుటయుంగలదు.

Boxing day- బీదలకు ధర్మముచేయు నదివఱకు పెట్టెలంగట్టియుండి వాటి నీదివమున తెచ్చి వచ్చినదానిని బీదలకిడు దినము.

Candlemas - క్రైస్తవులు వెలిగించి క్రొవ్వొత్తులను Mass నకుం గొంపోయెడి దినము.

Ember days - ఆంగ్లోశాక్సను మాటయగు ఎమ్బెరీ యన వేడి, రొయ్యి యని యర్థము. ఇది వారము దినములు ఆచరింతురట. కొందఱు ఉపవాసములుందురట.

Holy week - క్రీస్తుప్రభువు శిలువ వేయబడిన వారమని యర్థము. ఇవి పవిత్రదినములు.

Lent - లాటిన్భాషయందు Lenten అన Spring కాలమని యర్థము.

Lady day - క్రీస్తుప్రభువు జన్మించకముందు మేరీమాతకు దేవదూత (Angel) దర్శన మిచ్చిన దినమునకు జ్ఞాపకదినము. పిదప ప్రభువు జన్మించెనట.

Passover day- నాశనకరుం డగు దేవదూత (Destroying Angel) రాగా ఇస్రాయేలీయులు తమద్వార స్తంభములకు రక్తమును పూసినకతన వారియిండ్లకు రాక, ఇండ్లపై నుండి ఆనాశనకరుఁ డేగిపోయి ఆపదగడిచిన యానవాలుగ నీపర్వము నాచరించుచుందురు. ఈదినమున పులియనిరొట్టెలను తినెదరట.

ఇవియనుగాక పవిత్రపురుషులగు కొందఱు క్రైస్తవమతభక్తులగు జాపిసత్తముల పేర్లం ఉరగు దినములు కొన్ని గలవు. వాటిని కూడ కొంద ఱాచరించుచుండుటయుం గలదు.

St. Lucian day-

ఆదివారము జనవరి 8 ప్రాంతము.

St. Hilary day-	,, 13	,,
St. Prisca day-	,, 18	,,
St. Agnes day-	,, 21	,,
St. Vincent day-	,, 22	,,
St. Blaise day-	ఫిబ్రవరి 3	ప్రాంతము.
St. Agatha day-	,, 1	,,
St. Mathias day-	,, 24	,,
St. David day-	మార్చి 1	ప్రాంతము.
St. Chad day-	,, 2	,,
St Perpetud day-	,, 7	,,
St. Gregory day-	,, 12	,,
St. Patrick day-	,, 17	,,
St. Benedict day-	,, 21	,,
St. Ambrose day-	ఏప్రెల్ 4 తేదీ	ప్రాంతము
St Alphege day-	,, 19	,,
St Dominle day- ఇది Passover పండుగ సంధు మొదటి దినము.	,, 21	,,
St. George day- దీనిని Low Sunday అని యు నందురు.	,, 23	,,
St. Mark's day-	,, 25	,,
St. Philip day- / St. James day-	మేనెల 1	,,
St. Dunstan day-	,, 19	,,
St. Boniface day-	జూన్ 5	,,
St. Barnabas day-	,, 11	,,
St. Alban day-	,, 17	,,
St. Peter's day-	,, 29	,,
St. Swithun day-	జూలై 15	,,

సైంట్ స్విథిన్ మహాత్ముఁడు తన శరీరమును ఆంగ్లదేశమున వించెస్టరు కేథిడ్రలునందు పాతవలదని చెప్పి మరణించెనట. ఐనను అట పాతుటకు పెద్దలు తీర్మానించు నాదినమున గొప్పగాలి వర్షముకల్గి ఆపాతుట ఆగిపోయెనట. పిదప ముప్పదితొమ్మిది దినములిట్లు గాలివాన గలుగుట ఆగిపోవుటసంభవించుచుంట, పెద్దలందరాలోచించి అట్లుజరుపుమనిరట. తోడనే వర్షమాగిపోయెనట. పిదప నామహాత్ముని కోర్కమేరకు దేవాలయము వెలుపల పెరటి స్థలమందు పూడ్చిపెట్టిరట. కాన నాంటినుండి St. Swithen day న

వర్షించిన, తర్వాత 30 దినములు వర్షించునందురు.

St. Margaret day-	జూలై	20	సాధవించును.
St. Mary Magdalen day	,,	22	,,
St. James day	,,	25	,,
St. Anne day	,,	27	,,
St. Lawrence day	ఆగష్టు	10	,,
St. Bartholomew day	,,	24	,,
St. Augustine day	,,	28	,,
St. Giles	సెప్టెంబరు	1	,,
St. Eumerchus day	,,	7	,,
St. Lambert day	,,	17	,,
St. Mathew day	,,	21	,,
St. Cyprian day	,,	26	,,
St. Michael day దీనిని Michaelmas day అనియు నందురు.	,,	29	,,
St. Jerome day	,,	30	,,
St. Remigius day	అక్టోబరు	1	,,
St. Faith day	,,	6	,,
St. Denys day	,,	9	,,
St. Etheldreda day	,,	17	,,
St. Luke the Evangelist day.	,,	18	,,
St. Crispin day	,,	25	,,
St Simon day / St. Jude day	,,	28	,,
St. Leonard day	నవంబరునెల	6	ప్రాంతము.
St. Martin day	,,	11	,,
St. Britius day	,,	13	,,
St. Cecilia day	,,	22	,,
St. Clement day	,,	23	,,
St. Catherine day	,,	25	,,
St. Andrew's day	,,	30	,,
St. Nicholas day	,,	6	,,
St. Lucy day	,,	13	,,
St. Thomas day	,,	21	,,
St. Stephen day	,,	26	,,
St. John day, this is St. John the Evangelist.	,,	27	,,

క్రైస్తవ మతము — ఇది తొలుత యూదుల మతమునుండి బయలుదేరి యేసుక్రీస్తు ప్రభునిచే సంస్కరింపఁబడిన రీతిని వేఱుగనై తరువాత వారి వారి అభిప్రాయములకు లోనై చిన్న చిన్న మార్పులం జెందియున్న మతము. కష్టములు అక్కరలేక సౌఖ్యముగనే మతవిధులు నెరపుచుండ వీలగుచుండుటయు గొప్ప గొప్ప ప్రభుత్వములబలము దీనికిం గల్గియుండుటయుపలు దేశములందు వ్యాపించి యున్నది. ఒక్క టర్కీ దేశము తప్ప తక్కిన యిరోపా ఖండమంతయు ఏదో విధమున క్రైస్తవ మత వ్యాపకము గాంచిన ఖండమనియే చెప్పవలసి యున్నది.

క్రైస్తవ మతగ్రంథమున కాంగ్లమున బైబిలు అని పేరు. అరబ్బీ, పారశీక దేశ భాషలందు ఇది కొన్ని మతశాఖల వారియందు పాతనిబంధన క్రొత్తనిబంధన యను రెండు పుస్తకములుగను మోర్మన్ క్రైస్తవులందు మూడు పుస్తకములుగను, ఇంకఁగొన్ని తెగల క్రైస్తవులందు నాల్గు, ఐదు పుస్తకములుగను కూడ నున్నది. పాత నిబంధన లోని సంగతులు క్రైస్తవులు, యూదులు, మహమ్మదీయులు కూడ నంగీకరించుచున్నారు. ఈ మతముల వారలకందఱికి సృష్టిక్రమము మొదలగునవియు ఆదికాలములవారి చరిత్రలు నిందు చెప్పఁబడినవి.

క్రైస్తవ మత ధర్మమున తొలుత దేవుఁడు భూమ్యాకాశములు సృజించె ననియు, భూమి శూన్యముగా నుండి అగాధ జలములపై చీకటి క్రమ్మి యుండెననియు, దేవునియాత్మ జలములపై నల్లాడు చుండెననియు వెలుగును దేవుఁడు కల్గించి వెల్గును చీకటిని వేఱుపరచె ననియు, వెలుగునకు పగలనియు, చీకటికి రాత్రియనియు దేవుఁడు పేరిడె ననియు, అస్తమయము ఉదయము కాగా మొదటి రోజాయెననియు చెప్పఁబడినది. ఈ ఉదయాస్తమయములు దేనికో చెప్పఁబడ లేదు.

ఇట్లే రెండవ దినమున దేవుఁడు ఆకాశమును, మూఁడవ దినమున భూమికి భూమియని పేరిడి, సమస్త వృక్షజాతులను గడ్డిమొక్కలం గల్గించెను. నాల్గవ దినమున ఆకసమున వెలుఁగు నీయ నొక పెద్ద జ్యోతిని రాత్రి చీఁకటియందు ఇంచుక వెలుఁగీయ నొక చిన్న జ్యోతిని కల్గించెను. నక్షత్రములు కల్గించెను. ఐదవ దినమున నీటియందు జలచర జంతువులను, ఆరవ దినమున పశువులను, అడవి జంతువులను, కీటకాదులను సృజించెను. ఏడవ దినమున దేవుని స్వరూపముననే మనుష్యులను సృజించి వారిని వృద్ధిగ సంతానముం గని లోకమును ప్రజలచే నింపుడని దీవించెను. ఏడవ దినమున దేవుఁడు విశ్రాంతిఁ గొనియెను ఇది సబ్బాతనంబడుచున్నది. అనగా సోమవారము మొదటి దినము, మంగళవారము రెండవ దినము, బుధవారము మూఁడవ దినము, గురువారము నాల్గవ దినము, శుక్రవారము ఐదవ దినము, శనివారము ఆరవ దినము, ఆదివారము ఏడవ విశ్రాంతిదినమునని యెఱుఁగునది. ఇది సృష్టి విధానము.

సర్వ సాధారణముగ క్రైస్తవ మతమున దేవునకు తండ్రి యనియు, యేసుక్రీస్తు కుమారుఁడనియు, పరిశుద్ధాత్మను Holy Ghost అనియు ననెదరు ఈమూడును త్రిత్వమని (Trinity) చెప్పఁబడినది.

దేవునకు యూదులమతమున జహ్వా యని పేరుండెను. దానినే ఆంగ్లోచ్చారణలో జహోవా యనియు, జోవ్ అనియు వాడుటయుంగలదు. దేవుఁడు పరిశుద్ధుఁడు. సృష్టికిఁబూర్వము శబ్దముండెననియు, అందు జహోవా యుండెననియుం జెప్పఁబడినది. అతఁడు జగమునకు కర్తగాని, ఆసృష్టి భౌతికసృష్టి కాదు. జహోవా సృష్టిని తన స్వపదార్థముతో చేసియుండలేదు గాన జగత్స్వరూపుఁడు కాఁడు. కొందఱు జగద్వ్యాపియందురు. కాని ఊర్ధ్వలోకము సత్యలోకము లేక దేవలోకమునందుండువాఁడని చెప్పఁబడియున్నది. దేవుఁడు సీనాయిపర్వతోపరిభాగమున ఇశ్రాయేలీయులాచరించుటకుగాను మోషే (Moses) ప్రవక్త పరిముఖమున పదియాజ్ఞలనొసంగెను. వాటిని Ten Commandments అనియెదరు. అవి,

Duty to God :—

1. Not to worship any other than the one true God.
2. Not to worship images.
3. Nat to use God's name lightly
4. To keep holy the Sabbath day.

Duty to Man :—

5. Honour thy father and thy mother
6 Thou shalt not kill.
7. Thou shalt not commit adultery.
8. Thou shalt not steal.
9 Thou shalt not bear false witness.
10. Thou shalt not covet.

వీటిని క్రైస్తవులు కూడ గౌరవించుటంజేసి ఈ మతధర్మము లింతక తెలియనగుచున్నవి సృష్టియందు దేవుఁడు మనుష్యులను తన ఆకృతిగానే చేసెనని చెప్పుబడుటవల్లను దేవుఁడు సాకారిగాని నిర్గుణబ్రహ్మము కాఁడని స్పష్టమగుచున్నది. దేవునకు అర్చనయు, మానసికార్చనయె గాని, కాయికఅర్చన కాదని తేలుచున్నది

జహోవాతో నరులకు సాన్నిధ్యవాసమె ముక్తిగాని ఐక్యముక్తి లేకుంటంజేసి ప్రాణులు పరమేశ్వర పదార్థము కాదని తేలుచున్నది. దైవారాధనము శరణ్యమును, క్షమనర్థించుటయు ముఖ్యభాగము. ప్రతిమానవుఁడు పాపములు చేసినవాఁడే యనియు, అవి క్షమింపఁబడుటకు ప్రార్థన యనియు చెప్పఁబడినది. ఆక్షమ యేసుక్రీస్తు ప్రభుని మూలముననే గల్గవలయునని విధికలదు.

వలనన యేసుప్రభువు పాపుల పాపపరిహారమైన ర్థ్యుటకుగాను తాను శిలువవేయంబడెనని చెప్పఁబడినది

యేసుక్రీస్తుప్రభువు- ఈయనను దేవుని కుమారుఁడందురు.

యూదాదేశమున బెత్లెహేము పురమున జోసెఫను నామకునకు మేరీయను నామ ప్రధానము చేయఁబడిన నారీమణికి వివాహము గానిశరీరసంగమముగాని లేకయే దేవుని పరిశుద్ధాత్మయామెపై ప్రవేశించుటవలన గర్భమై యేసుక్రీస్తు జన్మించెనటగాన క్రీస్తుప్రభువుని మనుష్యకుమారుఁడని యు ననుచుండిరి ఈయన జీవితకాలమున ప్రజలీయనను రబ్బీ (బోధకుఁడా) యని పిలచుచుండుటయుఁగలదు ఈయన బోధించిన ధర్మములే క్రైస్తవమత ప్రధానధర్మములుగ నున్నవి.

యేసుప్రభువు దేవుని యవతారముగాని మతకల్పకుఁడుగాని కాదని క్రైస్తవులు చెప్పెదరు. ఆయన ఇతర ప్రవక్తలవలె కాక దేవుని కుమారుఁడనియు చెప్పఁబడి నది. నాలుగింటను చెప్పఁబడి నట్టి భార్య చెప్పఁబడలేదు క్రైస్తవులు స్వర్గలమునకు ... మనార్హులు. మనుజులకు రెండు పుట్టుకలు గలవు. ... ఒకపుట్టుకయు, తానుపాపమును విడిచి, క్రీస్తుప్రభుని నమ్మి బలివాక్యముగాని నామము పవిత్రుఁడైన కాఁజాలఁడని మోక్షమునకు ... (Baptizm) నునట్టి క్రైస్తవదీక్షను పొందినవాఁడగుటతో ద్వితీయ జన్మము గల్గుననియు, గాన వారు ద్విజులనునియు ననుచున్నారు. మరియు నంతదనుక జ్ఞానస్నానా ర్హత యెవ్వరికిం గల్గదందురు.

క్రైస్తవులలో రోమన్కాతలిక్కు తెగవారి యందీ జ్ఞానస్నానదీక్ష చాల ప్రధానమట వారు దీనిని ఎక్కువ విధులతో నడపుదురట. క్రీస్తుప్రభుని జన్మము శిలువ వేయబడుటయు, దేవుని యందలి భక్తివిధాన మతమునకు వీలుకలుగ జేసి దుర్భర రోగములనుండి మనుష్యులను రక్షించి యుద్ధరించుటకు సైయుండ పునర్జన్మము సంగీకరించని ఈమతమున జాతుజాలమున, గతింగూర్చి ఏమియుఁ జెప్పఁబడలేదు కాని యీమతమున పిశాచము ... కలదని చెప్పఁబడినది. సైతాను (evil spirit) క్రీస్తుప్రభుని ఒకప్పుడు వేధించె ననియు ఆయన దానికి లొంగక వేదనపాలయ్యు ధైర్యముతో నిలచియుండెననియు చెప్పఁబడినది

యేసుక్రీస్తుప్రభువే “God is a spirit and they that worship Him must worship Him in spirit and in truth” అని నుడివి యుండెనని చెప్పఁబడినది ఈమతమున నమ్మిక ప్రధానమనియు, నమ్మికద్వారా ముక్తిగలుగనని ... Guiding spirit కు Holy Spirit అనెదరు. క్రైస్తవ మతబోధవలన సత్క్రతత్వము ... క్రైస్తవబోధకులనెదరు.

క్రీస్తు శకము ఇపుడు సర్వత్రా వాడుక యందున్నది ... నాగ్లమున A. D. (Ano Domino) అనియెదరు “క్రీస్తుప్రభువు జనించి ... అనగా దేవునిగుడి ... లెక్కకు తీసుకువెళ్ళిన కాలమునుండి Calendar ప్రారంభాగ ... చెప్పుచున్నారు. వీరి యాత్రాస్థలములు జెరూసలేం నగరము (శిలువ వేయబడిన తావు), బెత్లెహేమ్ (జన్మస్థానము) జార్డను నదితీరమందలి ... (యేసుక్రీస్తు ప్రభువు John the Baptist వలన జ్ఞానస్నానమందిన

పవిత్రప్రదేశము) మొదలగునవికొన్నికలవు. తక్కినవి Christian Saints యొక్క స్థానములుగ నున్నవి.

అదృష్టవశమున గొప్పరాజ్యము లీమతము నవలంబించి బలాఢ్యములై యుండుకతన నీ మత బోధకులు అధికారవంతముగ నటించుచుండుట భరతదేశమున నెల్లరెఱిగినదే. వీరికి స్వాభిమానముమెండు. ఐరోపాదేశస్థులు స్వతంత్రప్రియులు గాన స్వాభిమానము మతధర్మములందు స్వతంత్రరూపమునంది స్వాభిప్రాయ పట్టుదలతో ననేక సంఘములుగఁ జీలి క్రైస్తవమతము ఇక్కాలము ౨౭౫ వేఱ్ఱేఱు శాఖా సంఘములుగ నున్నదని వినుము.

ఈ క్రైస్తవమత ప్రభేదసంఘములను ఆంగ్లమున Churches అనియెదరు. అందు ముఖ్యములు గ్రీకుచర్చి, రోమన్కాతలిక్చర్చి, ప్రొటస్టాంటుచెర్చి, లూథర్చర్చి, అమెరికన్బాప్టిస్టుచర్చి, వెస్లియన్చర్చి, మోర్మన్చర్చి, మొరేవియన్చర్చి, ప్రెంటివిరాని యన్చర్చి, కాల్వనిష్టుచర్చి, ప్రిస్బిటేరియన్చర్చి, యూనిటేరియన్చర్చి, లండన్మిషన్చర్చి, స్కాట్స్చర్చి, ఇంగ్లీష్ ఎపిస్కోపల్చర్చి, క్వాకర్చర్చి, స్వీడన్బర్గ్చర్చి మొదలగునవి కొన్ని కలవు. తక్కినవి స్వల్పసంఖ్యాకులుగల సంఘములుగ నున్నవి వీటియందు అభిప్రాయభేదములచే గల్గిన కొన్ని భేదములు, విధులు, విధానములు గానవగుచుండును. వీరికి ప్రార్థనమందిరములు వేఱ్ఱేఱుగ గలవు.

క్రైస్తవమత శిలువభేదములు — క్రైస్తవమతప్రభువగు యేసుక్రీస్తు ప్రజల పాపములను నివారింపఁ దాను శిలువ వేయంబడి మృతినొందినసంగతి బైబిలునందువివరింపఁబడినది. పిదప క్రైస్తవమతమభివృద్ధిఁజెంది వ్యాపించినకాలది,



వేఱ్ఱేఱు సంఘములుగ చీలుట సంభవించెను. వారియందు కల్గిన భేదములగు మతాభిప్రాయము లీ చీలికకుఁ గారణమయ్యెను.

అటుల వేఱైనసంఘములు తమతమ ప్రధాన మతచిహ్నమగు శిలువయందు భేదములు కల్పించి వాడుకొనుచున్నవి. అవి ఇరువది రకంబులు ఎన్నవి.

౧. గ్రీకుశిలువ, ౨. టాన్ (Tan) శిలువ, 3. లాటిన్ (Latin) శిలువ ౪. పాత్రియార్చి శిలువ, ౫. పాపల్ (పోపుగారి) శిలువ, ౬. కెల్టిక్ శిలువ, ౭. ఏండ్రూస్ శిలువ, ౮ బోటోనీ శిలువ, ౯. క్లెచీ (Clechee) శిలువ, ౧౦. క్రాస్ క్రోస్లెట్, ౧౧. ప్లియూరీ శిలువ. ౧౨. ప్లియూరిటీ శిలువ, ౧౩ సార్బీ శిలువ, ౧౪. మాల్టీస్ శిలువ, ౧౫. పేటోనెకీ శిలువ, ౧౬. పోటెంట శిలువ, ౧౭. పోమ్మీ శిలువ, ౧౮. రిసెర్లీ శిలువ, ౧౯. గ్రింగోలేస్ శిలువ, ౨౦. పట్టే శిలువ.

క్రైస్తవమత సప్తగుణములు — గుణమన దోషముకానిది గుణమని యర్థము ఇవి యోగ్యతలని చెప్పఁబడినవి.

౧. నమ్మకము, ౨. ఆశ, 3. వితరణము, ౪. జాగ్రత, ౫. ధర్మపథము (న్యాయము), ౬. మనస్థైర్యము. ౭. మితభోగము ఇవి సప్తగుణములని చెప్పఁబడినది. (క్రైస్తవమతసప్తదోషములు చూడుఁడు.)

క్రైస్తవమతసప్తదోషములు — ౧. గర్వము ౨. కోపము, 3. అన్యాయత, ౪. దంభము, ౫. కుత్సింభరత్వము, ౬. అసమాధానము, ౭. సోమరితనముకల్గియుండుట క్రైస్తవులకు ఘోరాపరాధము లని చెప్పఁబడినవి. ఇవి సప్తదోషములట. (క్రైస్తవమతసప్తగుణములు చూడుఁడు.)

క్రైస్తవమతసప్తసత్కార్యములు- ౧. జబ్బుపడినవారి కుపచారము లొనర్చుట, ౨. ఆకలిగొనినవారి కాహారమిడుట, 3. దాహాతురులకు దాహపానీయ మిచ్చుట, ౪. వస్త్రహీనులకు బట్టల నిచ్చుట, ౫. ఇండ్లులేనివారికి వసతు లమర్చుట, ౬. రక్షకులులేనివారి నరయుచుండుట, ౭. మృతులకు సమాధిచేర్చుట.

క్రైస్తవమున సప్త యోధాభిమానులు — Seven champions of Christendom.

౧. ఇంగ్లాండు దేశమున St. George

౨. ఫ్రెంచి దేశమున St. Denis.

3. ఇటలీ దేశమున St. Anthony.

౪. స్పానియా దేశమున St James.

౫. స్కాట్లాండు దేశమున St. Andrew.

౬. ఐర్లాండు దేశమున St. Patrick.

౭. వేల్సు దేశమున St. David.

వీరు Patron Saints అని చెప్పబడినది.

క్రెసెంట్ (Crescent) — లాటిన్ నామము, వృద్ధినందుచున్నయని యర్థము పురుష నామము (క్రైస్తవ నామములు చూడుడు).

క్లైమెట్ — శీతోష్ణ, వర్ష వాతావరణ పరిస్థితులు చూడుడు శీతోష్ణస్థితి చూడుడు.

కొంకణ దేశము (కొంగణ దేశము, పరశురామ క్షేత్రము) — కొంకణ దేశమునకు గొంగణ దేశమనియు, పరశురామ క్షేత్రమనియు పేరుగలదు Journal of Asiatic Society of Bengal 1838 P. 187లో నున్నది పడమటి కనుమకు పశ్చిమసముద్రమునకు (Arabian Sea) నడుమనుండు సీమ నాటి భూభాగ మని Bombay Gazeteer Vol I. Part 2 P 283 యందు కలదు ఈ దేశము సూరతునుండి గోవావఱకు పై పెల్లగను, దక్షిణముగ నుత్తర కన్నడదేశము వఱకు సముద్రతీరము నాటిమె వ్యాపించిన దేశముగ చెప్పియున్నారు. దాని ఉత్తరపు టెల్ల గుజరాతుగను, తూర్పుటెల్ల దక్షిణపథముగను, (Deccan), దక్షిణపు టెల్ల ఉత్తర కన్నడసీమ, పశ్చిమపు టెల్ల అరేబియా సముద్రమును అని తెలుపున్నది. ఇది యిటులనే పరశురామ క్షేత్రము సప్తకొంకణములని చెప్పియున్నారు. అవి కేరళము, తులుంగము, గోరాష్ట్రము, కరహాటము, వరాలాటము, ఖర్జరము, కొంకణమునని. అందు కేరళమనిన మలబారుదేశము గోరాష్ట్రమన ఇప్పటి గోకర్ణ ప్రాంత సీమ. కరహాటము కరాడపుర ప్రాంతము. వరాలాటము వస్యపుర ప్రాంత సీమ. వస్యపురము నిప్పటి బేసీన్ గా చెప్పియున్నారు. ఇంక నీవిషయమున నీక్రింది సంగతులు గమనింపవలసి యుండును. (సప్త కొంకణములు చూడుడు)

స్కాందపురాణమున సహ్యాద్రి ఖండము ౨-౮ యందు కొంత వివరణ కలదు. బొంబై రాజధాని రత్నగిరిజిల్లా సంగమేశ్వర పురమునగల సంగమేశ్వర శివలింగము పరశురామ ప్రతిష్ఠితముగ చెప్పబడినది. ఇది కృష్ణానది యందు వేణీనది సంగమమందు తావున నున్నది. అందు చెప్పబడిన

వాలుకేశ్వర శివలింగము బొంబాయి నగరమందు మలబార్ హిల్ అనుచోట వాలుకేశ్వరమను పేట యందు గలదు. మఱియు బాణవల్లి యనియందే చెప్పఁబడిన సరస్సు ఇప్పుడు వంబల్లియను పేరం బరఁగుచు గోవాకు దక్షిణముగా కతిపయ దూరముననున్నది. పరశురామ క్షేత్రములోనిదని చెప్పఁబడిన శూర్పారక క్షేత్రమును భాండార్కరు పండితుఁడు ఉత్తర కొంకణముగఁ జెప్పియున్నాఁడు. (అపరాంత దేశము చూడుఁడు). కొందఱు దీనికి ఉత్తరమున ఉత్తర వైతరణీయ నదియును, తూర్పున సహ్యాద్రి పర్వతమును, దక్షిణమున సుబ్రహ్మణ్య క్షేత్రము, పశ్చిమమున పశ్చిమ సముద్రమునని చెప్పిరి. మహాభారతము శాంతిపర్వము ౪౯ యందు ఈక్షేత్రమున చతురాంగణ పర్వతమున పరశురాముఁడు వసించువాఁడని చెప్పఁబడినది.

ఉత్తర కొంకణమున శ్రీస్థానక పురము లేక శైలాహార పురమను పేరుగల పురము చెప్పఁబడినది అది ఇప్పుడు ఠానాపురమని పిలువఁబడుచున్నది. కొంకణదేశమున కంత కొకప్పుడు అనగంధిపురము రాజధానియై యుండెననియు, దానికింబిదప బేసిన్ పురమును, వేఱొకప్పుడు ఠానాపురమును, మఱియొకప్పుడు రేవావంతి లేక రేవతీక్షేత్రము (ఇప్పటి చౌల్ పురము) ను, రాజధానులుగ నుండెనని చెప్పఁబడినవి. ఒకప్పుడు శిల్కాల నగరము లేక కిల్గిల రాజధానిగ నుండెనట. దీని తావిప్పుడు గానరాకున్నది. తొల్లింట యొకప్పుడు శ్రీశైలము నుండి బంగాళాఖాతము వఱకు వ్యాపించి యుండిన వాకాట దేశమున శైలాకిలయవను లనంబడువారు కొంతకాల మేలిరనియు, వారికి వింధ్యాశక్తి మూలపురుషుఁడనియు, విష్ణుపురాణ ౪-౨౪ యందు గానవగుచుంట, దీనికానంబంధ మేదియేని గలదాయని సంశయము తోఁచెడిని. దీని నింకను బాగుగా పరిశీలించ వలసి యున్నది.

కొంకణపురము — అనగంధిపురము, కొంకణదేశము చూడుఁడు.

కొంకణసప్తకము — (సప్తకొంకణములు) పశ్చిమసముద్రతీరము నాదలివి:- ౧. కేరళము (మళయాళ గోళ మంతయును), ౨ తుళు (తులుంగ లేక, తులువ) దక్షిణకన్నడ మని ఇప్పుడు పిలువఁబడు దేశప్రాంతము, స్కాంద పురాణసహ్యాద్రిఖండమున దీనికిఁ గళ్యాణపురము మొదలు చంద్రగిరినదివఱకుం గల పశ్చిమ పర్వతములకును సముద్రమునకు మధ్య గల ప్రదేశ మని చెప్పఁబడినది 3. గోరాష్ట్రము, గోకర్ణ ద్వీపము లేక, ద్వీపకల్పమునకు దానికిఁ దొల్లి గోరాష్ట్రమని పేరు. ౪. కొంకణ దేశము (కొంకణు లుండు దేశము), ౫. కర్ణాటక దేశము, (కారాష్ట్ర దేశము) కర్హాడపురము రాజధానియై యుండెను. స్కాందపురాణసహ్యాద్రిఖండమున కోయినా లేక, కోయన ఉత్తరపుటెల్లగను, వేదవతి దక్షిణపుటెల్లగను చెప్పఁబడినది. ఇప్పటి సతారా (సత్రా) మండలమును, ఆప్రాంత భూములునై యుండవలెను. ౬. వరాలాట దేశము, లాటదేశము దక్షిణఘూర్జర దేశప్రాంతము, ఖాందేశభూమి. ౭. బర్బర దేశము.

కొంకిపిసిని (తీగె) — ఇది డొంకగ తీగ ప్రాకునది. ముండ్లుండును. దీనిని కొంకిచెట్టనియు, కొంకిరిపీతిరి చెట్టనియుగూడ ననెదరు. దీనియాకు రసము కాకచేసి ఉబ్బు, గుల్మము, పాండురోగము, శ్లేష్మవాతములపై మంచిపని చేయునందురు.

కొంకిపురుగువ్యాధి (Hook worm)- ఇది సూక్ష్మజీవుల (Worms) జాతికిం జెందిన

పురుగులనుండి కల్గు అంటువ్యాధి. దీనిని క్రీ. శ. ౧౭వ శతాబ్దమున కనిపెట్టిరి. అరంగుళము పొడవు, దారమువంటి శరీరముం గల్గి గ్రుడ్లనుండి జనించును. ఈపురుగు ఆహారముతోకూడ ఆకులు, పండ్లు మొదలగువానిపైం జేరుకొని, ఉడకని భోజనపదార్థములతో లోని కేగును. శరీరము వెలుపలనే యిదియొక సంవత్సరము జీవించగల దనియు, లోని కేగిఉదరకోశమున (Duodenum) అంటుకొని క్రిందిభాగమున నివాసము గుదుర్చుకొని యిరువది సంవత్సరములు జీవించుననియుం జెప్పుదురు. కొండఱు పరీక్షకులు ..... కొని లోనికి బోవలదందురు. ..... కొంత తీకను నోటకిని, ... కోశమునకును కూడ చేయునంగురు. అరువదవ ..... ము బహుల్పుడుకొన. ..... మొదలగు నుంభక్షకజాతుల మూలమున నివి వ్యాపించి, అంటురోగ మగునని పోల్చం బడినది. (అంటువ్యాధులు చూడుడు, సూక్ష్మజాతువులు చూడుడు)

కొంగమదేశము — కొంకణదేశము చూడుడు.

కొంగుదేశము—కోయంబత్తూరు సేలం మండల ప్రాంతదేశమున కొకప్పుడు కొంగుదేశ మని పేరుండెను. గంగవంశపురాజులపాలనమున ఈకొంగుదేశపు రాజులను స్వతంత్రులుగ నుపయోగించుకొనువారట. కొంగుశబ్ద మేమో తెలియకున్నది.

కొండకు వెంట్రుకకు ముడి వేసే వాడు — అంగా వస్తే (లాభిస్తే) కొండయె వచ్చును. పోతే తల వెంట్రుక యె తెగిపోవును.

కొండగోగు చెట్టు — లా. Carleria ciliata, Hibiscus cannabinus. అనియు, సం. కిరాత, కర్ణి కారద్రుమ, పీతభద్రకా యని కొండఱువాడిరి. దీని కషాయము, వేరు రసము లేక ఆకులరసము శోధనచేయుననియు, కుష్ఠురోగము నివారించి యాపునవియు, రక్త దోషములు, వ్రణములు, వాపులు, శ్లేష్మరోగ ముల నివారించుననియుం జెప్పుదురు.

కొండచెముడు చెట్టు — అడుకు చెట్టు చూడుడు.

కొండంతమగడుపోతే పిడికెడు బొచ్చునకా ఏడ్పుట? — ఆంధ్రలోకో క్తి.

కొండంత దూదిం గాల్చుటకు కొండంత నిప్పు కావలెనా? — ఆంధ్రలోకో క్తి.

కొండ తలక్రింద నుంచుకుని రాళ్లకు వెదకి తాపత్రయపడినట్లు - ఆంధ్రలోకో క్తి.

కొండనాల్కకు మందువేస్తే ఉన్న నాల్క ఊడినట్లు — ఆంధ్రలోకో క్తి.

కొండంజూచి కుక్కలు మొరిగి నట్లు — ఆంధ్రలోకో క్తి.

కొండంద్రవ్వి వెచి ఎలుకం బట్టు కొన్నట్లు — ఆంధ్రలోకో క్తి.

కొండపల్లి దుర్గము — ఆంధ్ర దేశమున కృష్ణా జిల్లాయందు బెజవాడకు పదిమైళ్ల దూరమున కొండపల్లి గ్రామముకడ కొం



డపై నున్న గుర్గము. క్రీ. శ. ౧౩౬౦ సంవత్సర ప్రాంతమున కొండవీటి రెడ్డి యగు అనవేమా రెడ్డిచే నిర్మింపబడినట్లు చెప్పబడినది. గొల్ల కొండ డను వాడు దుర్గపు తావును రెడ్డిగారికి చూపుటంజేసి వానిపేర కొండపల్లి యని పేరిడం

బడి నటుల ప్రతీతి కలదు. రెడ్ల ప్రభుత్వాంతమున నీదుర్గము ఉత్కళ భూపతుల వశమై వారి నుండి క్రీ. శ. ౧౪౭౧ లో గుల్బర్గా ప్రభువగు రెండవ మహమ్మదుషా వశమై ౧౫౧౫ లో కృష్ణదేవరాయ (విజయనగరము) సార్వభౌముని వశమై యాతని వలన ఉత్కళ భూపతుల కీయఁబడి మధ్య మధ్య కొన్ని మార్పుల నందియు ౧౫౭౯ సంవత్సరమున గోలకొండ రాజ్యమునకు చేరెను. పిదప క్రీ. శ. ౧౭౬౬ లో బ్రిటీషువారి హస్తగతమై కొంత సైన్య మట నుంపఁబడి ౧౮[illegible] సైన్యములు తీసివేయఁబడినవి.

కొండ క్రింద కొండపల్లి గ్రామము కలదు. అందు కొండపల్లి బొమ్మలని పేరొందిన బొమ్మలు చేయుదురు.

కొండప్రత్తి వ్యవసాయము — ఇది స్వచ్ఛ ప్రత్తి బోలిన యొక ప్రశస్తమైన జాతి. భారతదేశమునందనాదిగ నుండి పెరస్య యందొకటి రెండు చెట్లుగ నాటఁబడి పెంచఁబడు చుండినవి తెల్లని ప్రత్తి నిచ్చెడివి. కపిడి (హైడి) ప్రత్తి బోలి యుండుం గాని దాని రంగు కొంత తెల్లగ నుండునది. భారతదేశపు సుప్రసిద్ధ జాతి సన్నపు నూలునకు పనికివచ్చునది. (ప్రత్తి వ్యవసాయము చూడుము). ఇది మించు ఇరువది వత్సరము లిచ్చెట్లు బ్రతుకుచు కాయుచుండును.

దీనిం బెంచు విధానము స్వచ్ఛ ప్రత్తిం బోలియె యుండును.

కొండముడుగు పురుషోత్తమకవి- ఆంధ్రకవులలో నాధునికులందు కలిగిన వాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. భారద్వాజస గోత్రము. తండ్రిపేరు గిరియప్ప. ఈతనికి గయ్యలూరు మొదలగు గ్రామముల భూస్వాస్త్యముండినది. రచించినది పానంద గణేశ్వరము.

కొండలు ప్రమింగేవానికి గోపుర మొక యుద్ధమా? — ఆంధ్రలోకోక్తి.

కొండవీటిసీమ — ఆంధ్రదేశమందలి గుంటూరుమండలమున గల కొండవీటి దుర్గము సుప్రసిద్ధము. ఈ ప్రాంత దేశభాగమునకుం గొండవీటిసీమ యనిపేరు. మెరక ప్రదేశమగుట నూతులు (బావులు) చాల లోతుగనుండి నీటిచేదు కొను త్రాడు చాల పెద్దదిగానుండుట దేశప్రసిద్ధముగాన, ఎక్కువ పొడవుగానున్న ధోరణి ప్రసంగమునకు 'గొండవీటిసీమచాంతాడు' (చేదత్రాడు) అని సామెతగా పలుకుదురు. లేనిపోని వన్నియు అదేపనిగ వ్రాయఁబడి ప్రాముఖ్యతలేని వ్రాతలకు 'కొండవీటిదండకవిలె' యనెదరు. తెల్లి కొండవీటి సీమ యందేవో పరిస్థితులు కొండవీటి దండకవిలె యని వ్రాయుచుండిరట. కొండవీటి గొల్లపాటయు నట్టిదే. వెట్టిధోరణి నదేపనిగపాడిన పాటకు కొండవీటి గొల్లపాటయని యనుచుందురు. కొండవీటిసీమ రెడ్లప్రభుత్వముచే పేరొందిన దేశము. (కొండవీడు చూడుము).

కొండవీటిసీమ చాంతాడు — కొండవీటి సీమ చూడుము.

కొండవీడు — ఈపేరు విననంతనే చేదతాడు జ్ఞప్తికివచ్చుటయేగాని, దాని నిజమగు ప్రసిద్ధి మఱుగుపడినది. దాని నిజప్రసిద్ధి కొండవీటి దుర్గమని, హెచ్చరించుచున్నాము. మహాబలాఢ్యమైయుండిన నిపర్వతదుర్గము, దాని చుట్టునుండిన యగాధమగు కందకము ను, ఉన్నత ప్రదేశములందు యుద్ధసమయానుకూలములగునట్లుల నిర్మింపఁబడిన బురుజులును, కోటలోనివారు బురుజులపై కెక్కి శత్రుసైన్యములరాకం బ్రతీక్షించు కట్టడపుపనులును వీక్షించ, లొల్లింట క్రీ. శ. పదునాలవ శతాబ్దారంభకాలమున ఓరుగల్లు సామ్రాజ్య మస్తమింగుటయు, ఆరాజ్యమున

కి కొండవీటియందు సామంత ప్రభువై యుండిన పోలయ వేమారెడ్డి స్వతంత్రుఁడై తన ప్రభుత్వ మును స్థాపించుకొని యీకోట కట్టి యిది తన రాజధానిగ నీప్రాంతపు పాకనాటిసీమనంతటిం బాలించుటయు జ్ఞప్తికివచ్చి రెడ్ల ప్రభుత్వ కాలపు విశేషములు తలంపునకువచ్చును.

ఆయనయు నాయన తరువాతివారును నూరు సంవత్సరములు దీనిఁ బాలించిరట. క్రీ.శ ౧౪౫౪ సంవత్సరమున నుత్కళ భూపతియగు కటక పురాధీశ్వరుఁడు యీకోటఁబట్టుకొనెను. అరువది వత్సరముల వఱకు నది ఉత్కలుల వశమై యుండె నట. క్రీ.శ. ౧౫౧౫ ప్రాంతముల శ్రీకృష్ణరాయ సార్వభౌముని వశమాయెనట. అత్తరి సంభ వించిన సంగరమున ఉత్కళప్రభువును దుర్గాధి పతిగ వీరభద్ర గజపతి చరిత్రమున పేర్కొనం బడినవాఁడు. అతఁడు రెండునెలల వఱకు దుర్గ మును స్వాధీనముకానివ్వక నిలపినవాఁడని చెప్ప బడినది.

పిదప కొంతకాలమునకు విజయనగర సామ్రా జ్యముక్రింద సామంతులుగనున్న రెడ్ల క్రింది కి కోటచేరెనట కాని విజయనగరసామ్రాజ్య మస్త మించుటతో కొండవీటిరెడ్ల వైరులా గఢమును భగ్నపఱచిపాడుచేసిరట. దీనిపాడిప్పుడు గుంటూ రుమండలమున కొండలమయమగు మెరకప్రదేశ మైయున్నది.

ఇందు తుప్పడొంకలు బలసి, ఘోరవనశ్యమై యున్నను అనేకులుపోయి చూచుచుందురట. కొండవీటిదుర్గమును చూడనేగుతఱి తొలుత ఉత్తరదక్షిణములకు వ్యాపించియున్న పర్వత శిఖరముల నడుమ శిథిలములైన కోటగోడ లగుప డును మెట్లనెక్కుచు కోటవైపుజన నొకవిశాల సమతలప్రదేశము నందు పెక్కు కాలిసడక బాటలు గన్పట్టును. మెట్లకిరుదెసలందు నడవి వలె చెట్లు బలిసియుండును కొంతవఱకు దుర్గ సింహద్వారముకడకుం జేరనగును. ఇది రాతిపై చేయఁబడిన మంచిచిత్రములుగలది. ఇటనె పైని వివరించిన మైదానముకలదు. అందు రాకొమరు లాటలాడువారని ప్రతీతికలదు అటనుండి క్రిందికి తూర్పు దిశగా నీక్షించిన నాపల్లపు ప్రదేశమున నొక మట్టికోటయుండిన యానవాళ్ళు గన్పట్టెడిని. అట పుట్టకోటయను కట్టణముండెడిదని చెప్పుదురు. ఈప్రాంతములందుగల సమప్రదేశములు కొన్ని గలవన్నియుంగలసి కొండవీడు పురముండెనట. ఇందు చక్కని బాటలును వీధికొక దేవాలయ మును ఉండెడివట. ఇంకఁగొంచము దూరమేగిన తోడనె వేఱొక సింహద్వారము కొంత దూర మున గాన్పించును. అది చాలా ఎత్తుగు తావున నుంట ఆకాశమునంటున్నట్లు తోచెడిని. ఆప్రాంత మునను రహదారీ బంగళాకలదట తొల్లి గృహ రాజ మేడయనంబడిన సుందరభవనముండెడిదట.

ఇచటకి సమీపముననే దుర్గాధీశుని కొల్వు కూటపు పాడుగన్పట్టును. ఇంచుక దూరమున నేతికొట్టును, ధాన్యపుకొట్లు, ధనాగారములు ఉండిన యానవాళ్లు కన్పించును. నేతికొట్టుకడ జలనిలయము కలదు. మరియు నీప్రాంతములు నూతులు, చెరువులునుకలవు. ఇవి తొల్లింటి కాల మువారికి దాహోదకముల నిచ్చు జల నిలయ ములట. ఇప్పుడు వెదురు డొంకలు బలసిన యొక పెద్దపల్లమును తొల్లింటి పెద్దచెరువని చూపుదురు. దానియుదకము లగత్తను నిండు చుండెడివట

క్రిందికోటయందొక దేవాలయము చూడఁదగి నది. చక్కని పనితనముగల చిత్రము లిత్తడి రేకుపైఁదాపి అపరంజిపూత పూయుచుండిరట గాని, అపరంజిపూతపోయి యిత్తడిరేకులు నిలచి యున్నవి. ఇచటి ధ్వజస్తంభ మేకశిలానిర్మితము.

దేవాలయద్వారమున నొక సీసపద్యము చెక్కఁబడి అఱిగిపోయి స్పష్టముగ గానరాకున్నది. అది అచ్యుతదేవరాయల కాలమున వారిక్రింద సామంతపాలకుఁడుగనో ప్రభువుగనో యీమార్గాధిపతిగనుండిన రామయామాత్యభాస్కరుం గూర్చి చెప్పఁబడిన పద్యమని యిప్పటివారనెదరు. ఇంక నట నాల్గు శిలాశాసనములు కలవని స్పష్టము గాకున్నను రెడ్డిప్రభుత్వమున నీదేవాలయము నిర్మింపఁబడినటుల తెలిసెడిని.

క్రొచ్చిన్చీనా దేశము (స్వదేశ సంస్థానము) — చీన ము చూడుఁడు.

క్రొచ్చి(న్)రాజ్యము — ఇది తొల్లింటి మళయాళ దేశములోని భాగము. బ్రిటీషు మలబారునకు, తిరువాన్కూరు రాజ్యమునకు నడుమనున్నది, రాజధాని ఎర్నాకుల మనునది. ఇది కొచ్చిన్పురమునకు సమీపమున నున్నది. ఉత్తరమున త్రిచూరు పేరోకపురము వర్తకస్థానము. కొచ్చినురాజ్యపు ప్రజలందు మళయాళీలేగాక యూదులు (జహూవుమతస్థులు) సిరియన్ క్రిస్టియనులు విశేషముగాగలరు వీరు చిరకాలము నుండి వసించుచున్నారు, వర్తకులు.

క్రొటికా (శాఖ) క్షత్రియులు — శిక్షోడియా క్షత్రియులు చూడుఁడు.

క్రొటికెలపూడి వేంకటకృష్ణకవి- ఆంధ్రకవులలో నాధునికులందు పరిగణింపఁబడిన వాఁడు. వెలనాటి బ్రాహ్మణుఁడు. ఆపస్తంబ సూత్రము. హరితసగోత్రము తండ్రి వెంకట రామయ్య. తాత శివరామయ్య. బొబ్బిలిసంస్థానమున రాయడప్ప రంగారావు నృపాలుని యాస్థానకవి. రచించిన శ్వేతాచల మాహాత్మ్యము కూర్మమాహాత్మ్యము. వీనిని తన ప్రభువునకుం గృతియిచ్చెను. మఱియు నీతఁడు మేఘసందేశమును పద్యకావ్యముగ రచించెననియు, దిలీపచరిత్రమును ప్రబంధమురచించి శ్రీరాముల కుంగృతి సమర్పించెననియు, నీవేంకటకృష్ణకవి గొప్ప జ్యోతిషవేత్త యనియుం గూడ తెలియుచున్నది.

క్రొటేషన్మార్కులు (Quotation marks)— ఇవి యాంగ్లభాషా సాంగత్యమున ఆంధ్రభాషలోనికి తెచ్చుకొనిన గురుతు. దీని నాంగ్లమున నింకను Inverted commas అనియు ననుటకలదు. వేఱొకరు చెప్పిన మాటలను తాను వ్రాయుతఱి దానికి ప్రారంభమున " అను గురుతును, కడను " అను గురుతును ఇడుదురు. ఇందువలన నీగురుతులు నడుమ వ్రాయబడినమాటలన్యుల ఉక్తియని స్పష్టపడును.

క్రొట్టకుండా ఏడుస్తున్నా వేమి పిల్లవాడా అంటే అందుకొరకేనన్నాడట- ఆంధ్రలోకోక్తి.

క్రొడగు దేశము (Coorg) (క్రోడదేశము — పశ్చిమసముద్రతీరమున మళయాళ ప్రాంతముననున్న చిన్నదేశము ఈ పర్వతములకు కొరగిరి, కోలగిరి యను పేరులును, ఈదేశమునకుఁ "గ్రోడదేశము" అను పేరును వాడుకయందుండెనట విష్ణుపురాణము ౫౭ అధ్యాయమునను ప్రశంసకలదు. స్కాందపురాణ కావేరీ మాహాత్మ్యమున ౧౧ అధ్యా. దీనికిం గ్రోడదేశమనియున్నది. బహుశః క్రోడ, కొడగుగ మారియుండునని తోచెడిని

కొడిశచెట్టు— కొడిశచెట్టు కొడిశచెట్టనియు, కొడిశపాల చెట్టనియు రెండు భేదములుగ నుండును. కొడిశపాల చెట్టును, పాలకొడిశ చెట్టనుటయుం గలదు. మఱియుం గొందఱు పెద్ద అంకుడు చెట్టని వాడుదురు. కొడిశచెట్టు వాసములుగ చెక్కి యిండ్ల కప్పులకు వైచెదరు.

కొడిశచెట్టు- లా. Holarrhena, antidysenterica అనియు, Chites antidysenterica. ఇంగ్ల. Kurchi Conessi అనియు Tellicherry bark tree అనియు నంకురు సం. పాండురద్రుమః, శక్రవృక్షమను పేరు కొడిశకు, పాలకొడిశకుఁ గూడ సాముదాయకముగ వర్తించును. కొడిశకట్టె నాసములు చాల బలముగ నుండు కలప దీని పుష్పములందు త్రిదోషములు హరించు గుణము కలదనియు, ఆకులందు వాతమునుహరించియు, కాళజేసియు, విరేచనము గల్గించు గుణము గలదనియు, కాయయందు అగ్నిదీప్తినిచ్చియు, ఇంచుక మలబద్ధము గల్గియు, గ్రహణి, గుల్మము, క్రిమి, మూలవ్యాధి, వాతములు, శూలలు, శ్లేష్మముల నడంచు ననియుఁ జెప్పఁబడినది.

కొడిశపాల చెట్టు - దీనిని పాలకొడిశ చెట్టనియు నంగురు లా Nerium Antidysentricum. సం ఇంద్రవృక్షః, కుటజః, పాలింగః అని పేర్లు కొడిశపాలు- గాయములను మాన్పును, కొడిశవిత్తులు చేదు, వగరు గల్గి యుండును. వీటియందు చెక్క కషాయమునందు గల గుణములే గలవు. మఱియు నీ పాలకొడిశ గింజలను వెచ్చజేసి గూడజేసి కషాయము గాచి కలరా జాడ్యమునందుగల్గు కడుపు నొప్పుల కిత్తురు. చెక్కకషాయము త్రిదోషహరమై అగ్నిదీప్తినిచ్చి బలముం గల్గించెడిని. మఱియు అతిసారము, రక్తాతిసారము, ఆమశూల, గ్రహణి, పురాణ రక్తగ్రహణి, కఫము, జ్వరము, వాతనొప్పులు, మహావాతనొప్పులు, శూలలు, రక్తముపడు మూలవ్యాధులను చక్కగ పనిచేసి నివారించును. ఈకషాయము చెక్కకషాయము కన్న పట్ట (Bark) కషాయము బలముగ పని చేయును. అందు పచ్చి పట్ట ఇంకను బలమైనది. ఆకునందు దంతముల పుచ్చు, నొప్పులు నివారించు గుణము కలదని చెప్పఁబడినది.

కొడుకు బాగుండవలెను, కోడలు ముండమొయ్యవలెను - ఆంధ్రలోకోక్తి.

కొత్త అమావాస్య — ఫాల్గుణ బహుళ అమావాస్య కీపేరు కలదు. బార్హస్పత్యమాన సంవత్సరమున పౌర్ణమితో సంవత్సరాంతమగుంగాన నీయమావాస్య నూతనసంవత్సరమున గల్గు మొదటిదగు కొత్తఅమావాస్యయే యగును.

కొత్తలంక మృత్యుంజయ కవి — ఆంధ్రకవులలో నాధునికులందు పరిగణింపఁబడినవాఁడు. ఆదిశైవు లనంబడు (శివార్చక లేక, శివల) బ్రాహ్మణుఁడు. నివాసస్థలము గోదావరి జిల్లాలోని కొమరగిరి, బోధాయన సూత్రము, భరద్వాజసగోత్రము, తండ్రిపేరు విశ్వనాథము, పందొమ్మిదవ శతాబ్దాంతకాలమున నుండినవాఁడు రచించినవి- ౧. బృహన్నారదీయ పురాణము, ౨ ధర్మాత్మజాపరిణయ మను ద్వ్యర్థి కావ్యము, 3 నిరోష్ఠ్యనలచరిత్ర మనంబడు చిత్రకావ్యము

ఇందు ధర్మాత్మజా పరిణయమునకుం గర్తృత్వము అల్లూరి అప్పలరాజుగారికిని, నలచరిత్రమునకుం గర్తృత్వము ధనంజయగోత్ర రుద్రరాజు తిరుమలరాజుగారికిని, ద్రవ్యార్థియై ఆరోపించె నని తలంపఁబడుచున్నది.

కొత్త వింత, పాత రోత — ఆంధ్రలోకోక్తి.

కొత్తిమిరి (ధనియపు) చెట్టు — లా. Coriandrum Sativum అనియు, ఆంగ్ల. Coriander tree అనియు, సం. కుస్తుంబరీ, ధన్యా, ధన్యాక. కుస్తుంబరి యనుమాట కొత్తిమిరిగా మారెను. కొత్తిమీరి యని వాడు

చుందురు. ఇది ధనియాలచెట్టు. సువాసనకై భోజన పదార్థములందు చేర్చుదురు. త్రిదోషహారమైనది. ఆకలిని వృద్ధిచేసి, మలమూత్రనిరోధము సడలించును. నిద్ర దెచ్చును. వాతదోషమును శిరమున కెక్కనియ్యదు. నొప్పులుపడుచున్న స్త్రీలకు వాసనచూపించుచున్న త్వరలో ప్రసవమగునట్లు చేయును. (ప్రసవమునకు పిదప దీనినటనుండనీయరాదు.) శైత్యశరీరతత్వము గలవారికి పరాకుఁ గల్గించును. జీర్ణము జేయును. మేహశాంతి పైత్యశాంతి గల్గించును. నోటిపూతను నివారించును.

కొత్తిమిరిచెట్టుఆకులు వెచ్చజేసి నేత్రములపై గట్టిన నేత్రరోగములు నివారించుననియు, కడుపులోనిమంట, గడ్డలు, జ్వరములు, భ్రమ (ఉన్మాదము), వ్రణములు, వాతములు, విదాహము, విషదోషము, రక్తపైత్యము, శ్రమ, బడలికలు, శ్లేష్మము నివారించుననియు ఆరోగ్యకరమనియుఁ జెప్పఁబడినది.

కొన్నవాఁడు తిన్నవాఁడు — ఆంధ్రలోకోక్తి

కొనేదివంకాయ కొసరేదిగుమ్మడికాయ — ఆంధ్రలోకోక్తి.

కొబ్బరిచెట్టు — లా Cocos nucifera. ఆంగ్ల Cocoanut palm or tree సం. నారికేరవృ, నారికేలః, నారికేరి, నీలతరు, విశ్వామిత్ర కలాయం, విశ్వామిత్ర ప్రియః ఆంధ్ర దేశమునందీచెట్టు నెఱుఁగని వారుండరు. ఇందు ఇంచుక భేదముఁగల్గిన

జాతులనేకములు కలవు. కాని అన్నియు సమానములే. ఉష్ణదేశములందు చక్కగ పెరిగి కాచును. దీని ఉపయోగములకు మేరయే లేదు. భోజన పదార్థము. అరవమున తెంగాయి (దక్షిణ [దేశపు] కాయ) యని పేరు. కొబ్బరిచెట్టుయొక్క ఉపయోగాతిశయమునుండి ఉష్ణదేశములందు పలుచోట్ల విరివిగ నీచెట్టుపెంపఁబడుచున్నది. ముఖ్యముగ ఇసుకభూములందిది విస్తారముగ పెరిగి ఫలించెడిని. సముద్రతీరపు టిసుకభూము లీచెట్టునకు శ్రేష్ఠములు. దినకు ఒక్కసంగతి ఈచెట్టునకు ముఖ్యముగ నెఱుంగునది. ఈచెట్టు వేరునకు భూమియందలి నీటిచెమ్మ తగులునంతటి మెరకగ నీరుండు తావులందీచెట్టు పెరిగి ఫలించుఁగాని, వేళ్లకు నీటిచెమ్మయుండని మెరకప్రదేశములం దీవృక్షము పెరిగి ఫలించదు. అనగా నీచెట్టుపాతిన తావున ఆరు లేక ఏడు అడుగుల లోతున నీరు పడునట్లుచూచి కొబ్బరితోటల నాటవలసి యుండును. లేకున్న నీతోట నిష్ఫలప్రదమయ్యెడిని. ఇట్టిపరిస్థితులందు కొబ్బరిచెట్లు సముద్రతీరముననే గాక బహుదూరముగనుండు దేశములసహా నీరు మెరకగ లభించు ప్రదేశములందుసహా అనుకూలమయ్యెడిని. కొబ్బరిచెట్లవేళ్ల కుఁదగులునీరు తీయనినీరే కావలయునను నియమములేదు. చౌకలుగనుండు నీరైనను, కడకు కొంచెము ఉప్పగనుండు నీరైనను అనుకూలముగాను. కొబ్బరితోటకుఁ దఱుచు నీరు పారించుచుండినను ఉపయోగించుం గాని సొమ్ము పెట్టుబడి ఎక్కువయగుటాట నట్టిపద్ధతి నిరర్థకమయ్యెడిని.

కొబ్బరిచెట్టుయొక్క మునురు పండునుండి మొక్కమొలచును. అందు వయస్సుమీరిన చెట్ల పండ్లు శ్రేష్ఠమందురు. మఱియు నట్టిముసలిచెట్టుయొక్క పండ్లు బాగుగపండి తమంతట రాలి నేలఁబడినవి మొక్కలుచేసిన చక్కగ మొలచి పెరిగెడిని. పదిరోజులు పండును నీట నానవైచి తడియారకుండ నేలంబాతిన రెండు నెలలకు మొలకలెత్తోసి ఆరునెలలకు మొక్క చక్కగ మూరాతువైచి కాన్పించును. కొబ్బరి

చెట్టు కదిసంవత్సరముల వయస్సునందు గాచెడిని. ఇందు చెన్నంగి కొబ్బరి, గంగాబొండము మొదలగు కొన్నిజాతుల కొబ్బరులు కొంత ముందుగ గాచుంగాని, పెద్దకొబ్బరిచెట్టు బ్రతికినంత కాలము బ్రతుకవు. కాపును త్వరితముగనె మానివేయును. గంగాబొండము (గంగాఫలము) కాయయందు నీరెక్కువయుండి మిగుల రుచికరమై యుండును. చెన్నంగి కాయయందు ఎక్కువ విలువగల పదార్థములుండును గాన కాయలెక్కువ ధరగల్గి యుండును కాయలోని కొబ్బరి ఎక్కువ దళసరిగ నుండి ఎక్కువ నూనెగల్గియుండు పెద్దకాయలకు మంచిధర వచ్చునుగాన, అట్టిజాతికొబ్బరి చెట్లు శ్రేష్ఠముగ నెంచబడుచుండును. మూడు సంవత్సరముల ప్రాయముననే కాయలుగాచు చిన్నజాతి కొబ్బరి మొక్కలికలవు. అది అలంకార మాత్రము గాని వస్త్రకోపయోగ మెంతమాత్రమును కాదు. మఱియు పొడుము కాయలకుపయోగించు చిన్నజాతి కాయల కొబ్బరి మొక్కటియుఁగలదు. అదియు నట్టిదియె. ఇంకను పదునారు లేక పదునెన్మిది అంగుళములపొడవును మఱియు నంత చుట్టుకొలతయుఁగల్గు పెద్దకాయల జాతి కొబ్బరి సింగపూర్, మలాకా, పినాంగ్ ప్రాంతదేశములందు కలదు.

సింహళదేశమున ఆగ్నేయదిశ యందలి సముద్ర ప్రాంత దేశమాతయు నౌకకొబ్బరి తోటగ గాన్పించెడిని. ఆదేశస్థులు కొబ్బరిచెట్లు శాఖరలు గల్గియుండుననియు, మఱియును మనుష్యుల కంఠధ్వని వినంబడని (అనఁగా వినబడుచుండని) తావులందు కొబ్బరిచెట్టు అభివృద్ధినొంది ఫలింపదనియు నందురు. ఇందుల నిజమెంతయో మేమెఱుఁగజాలము గాని కొద్దిగనో గొప్పగనో వాశరులులేక తిన్నగ పెరిగియుండు కొబ్బరిచెట్లు కానరావు. మఱియును గ్రామముల సమీపముననే గాని నిర్మానుష్య ప్రదేశములగు అరణ్యములు, ఇసుకబయళ్లు, ఎడారులు మొదలగుచోట్ల నీటివసతు లెంతగఁగల్గియున్నను కొబ్బరిచెట్లు గానరాకున్నవి. కొబ్బరిచెట్టంతయు నారమయమగు శరీరముగలది. ఇవి భూమినుండి జలముం బీల్చి దీనిమట్టలకు, కాయలకు నందించుచుండును. కొబ్బరిచెట్టు సంవత్సరమునకు పండ్రెండు వఱకు గెలలను వైచి కాచును. గెలకు ఏబది కాయల వఱకు మంచి పరిస్థితులందు నిలచును. కొబ్బరి కాయలోని కొబ్బరి భోజన పదార్థముగను, మఱియు భోజన పదార్థములకు రుచింగల్గించు నదిగను వాడుదురు. కొబ్బరినూనె అనేక కార్యముల కుపయోగించుం గాన విలువగల్గి యుండును.

కొబ్బరిపీచు త్రాళ్లు పరుపులు మొదలగువాట్ల కుపయోగించును. ఆకుల ఈనెలును, ఆకులును చాపలు మొదలగునవిగ జేయుదురు. మట్టలను వంటచెరకుగ నుపయోగింతురు. కొబ్బరికాయలోనికొబ్బరి ఎండుకొబ్బరికన్న పచ్చికొబ్బరి శ్రేష్ఠ మందురు. వాతదోషమును హరించి, వీర్యవృద్ధిని జేసి, శోషను ఎండదెబ్బవలన గల్గిన శ్రమను నివారించి శరీరమునకు బలమొసంగి శరీరమున కవశ్యమగు నైసర్గికపు వేడినిగల్గించును ద్వంద్వరోగముల నివారించును. నరములకు బలమొసంగి, మలమూత్రముల వెడలించి మూలవ్యాధిని శమింపజేయును. పసపుగుడ్డతో నుడికించి కట్టిన ఒరిబీజపుకొప్పి మాన్పును. అధికముగఁ దినిన మూత్రమున సుద్దగల్గించును. దగ్గు, పైత్యము, శ్లేష్మముల నుద్రేకించును. దీనికి విరుగుడు బియ్యము, బియ్యపుకడుగు, నిమ్మకాయ, కర్బూజాపండునీరు, పంచదారయునని చెప్పఁబడినవి. కొబ్బరి కాల్చి చేసినమసి అజీర్తిని నివారించునందురు. ఇవి యన్నియుఁ జక్కగముదిరిన పచ్చికొబ్బరిగుణములు.

ఇంక లేతకొబ్బరికాయలోని నీళ్ళు విరేచనములు గావించును. లేతకొబ్బరి వాతపైత్యము నడంచి, మేహశాంతి గల్గించి వీర్యపుష్టి కేయును. ఇంచుక పైత్యప్రకోపము గల్గించును. మొత్తమున కొబ్బరికాయనీళ్ళు ఆరోగ్యమున నున్న వారికి చాల ననుకూలముగ నుండును ఉపవాసమున్న వారికి, ప్రసంగమొనర్చువారికి ఎండవడ తగిలినవారికి, దేహాయాసము నందినవారికి, అలసినవారికి, జ్వరరోగులకు అనుకూలమైయుండును. లేతకాయ నీరు వాతపైత్యమడంచి శాంతిని గట్టుననియు, క్రిములనడంచి వెడలించుననియు కొంచెము ముదిరినకాయలోని నీరు క్రిములనడంచి బలమొసంగి, వీర్యవృద్ధిగల్గించి ఇంచుక కఫము నుద్రేకించుననియు, మిక్కిలి ముదిరిన ఎండుకాయలోని నీరు చలవయేగాక జలుబుజేసి, శ్లేష్మము నుద్రేకించి దగ్గుతెచ్చుననియు, చెప్పఁబడినది. ఇంకను కొబ్బరికాయలోని నీరు గాలిబట్టకుండఁ ద్రావవలెననియు, గాలిబట్టిన రుచిచెడుటయేగాక దుర్గుణములఁ గల్గించునది యగుననియుం జెప్పఁబడినది. బెల్లము, పిప్పళ్ళ చూర్ణమున తేనెగల్పి లోనికిచ్చిన కొబ్బరికాయ నీళ్ళవలనగల్గెడి దుర్గుణము లడంగెడిని. మరియు అగ్నిమాంద్యము, అతిసారము, అజీర్తి, ఉబ్బు, కడుపుబ్బు, గ్రహణి, జ్వరము, పాండురోగము, వాతదోషము, శ్వాస కాస రోగములు కలవారు కొబ్బరినీళ్ళం ద్రావరాదు. వారిరోగ మతిశయించును. కొబ్బరినీళ్ళ నెవ్వరు నెట్టితరుణమునను అధికముగునట్లు త్రావరాదు. మితముగనె ఉండవలయును.

కొబ్బరికురిడీ లేక ఎండుకొబ్బరి మలమును వెడలించి పొత్తికడుపును శుభ్రపఱచును. ధాతుపుష్టి నుద్రేకించును శరీరప్రకృతియందు మార్పు గల్గించును. పైత్యముకేయును. మరియు మొలకమొత్తిన కొబ్బరికాయలో నేర్పడు మొగ్గ రుచిగ నుండి చలవజేసి రక్తపైత్యము మేహములనడంచి ఇంచుక శ్లేష్మమును ఇంచుకపైత్యమును ఉద్రేకించును. దీనికి తేనెయు శర్కరయు విరుగుడులని చెప్పఁబడినది. పచ్చిలేతకొబ్బరి డొక్కరసము లోనికిచ్చిన అజీర్తి వికారములనడంచును. కొబ్బరి చిప్పలనుండి తీసిన తైలము, పూసినతామర, తీట, పల్లికలు, దద్రు, గజ్జి, చిడుము, దంతరోగములు నివారణమగుననియు, పేలు, ఈపుచుండ్రు నివారించుననియుం జెప్పఁబడినది.

కొబ్బరికాయం జితుకదంచి పిండి తీసినపాలు వీర్యపుష్టినిచ్చి, చలవజేసి బలమొసంగి, బడలికనడలించి, ఎక్కిళ్ళు, కఫశూలలు, కాస, శ్వాసరోగము, దంతరోగముల నడంచి ఇంచుక పైత్యము, వేడి, విదాహముఁ గల్గించును. మరియు పైత్యజ్వరమునందలి వాంతులనేగాక, కలరాజాడ్యమునందలి వాంతులనుగూడ నివారించును. తలవెంట్రుకలను కుదుళ్ళయందు గట్టిపరచి, వెంట్రుకలకు బలముగల్గించి పెరుగజేయును కొబ్బరిమాను పలువిధములగు ఉపయోగములం గల్గినది. కొబ్బరికాయయందు ముదిరినతరి గల్గియుండిన గుణములన్నింటిం గల్గియుండును. చర్మరోగముల నాపును. తలవెంట్రుకలను బలపర్చును. పుండ్లను మెత్తపర్చి మాన్పును. కొబ్బరిచెట్టునుండి కొన్నిదేశములందు కల్లుదీయుదురు.

క్రాయిలీసిరియా — ఆసియాఖండమున సిరియాదేశములోని సారవంతమైన ప్రదేశము. లెబనాన్పర్వతపఙ్క్తులు రెండువరుసలుగ దీనిం జుట్టి ఉత్తరదక్షిణములకు వ్యాపించియున్నవి. (సిరియాదేశము చూడుఁడు.)

క్రాయిలవన్ప్రభుత్వము — అనేక రాజకీయకక్షలనుండి నాయకులను రావించి, ప్రభుత్వమునడపుట కేకమనస్కులం జేసి నడపుటకీపేరు కలదు. క్రీ. శ. ౧౮౧౫ లో ఐరోపా

మహాసంగ్రామ కాలమున నింగ్లాండునం దిట్టి ప్రభుత్వ మేర్పడవలసివచ్చెను. ౧౯౧౬-౧౯౨౨ ల నడుమ నిట్టిప్రభుత్వమే లాయడ్జార్జిగారి ప్రధాన మంత్రిత్వమునందు సాగెను.

కౌరవజాతి — వేణుచక్రవర్తి కుడికాలు నుండి విరూపిగ సృష్టింపబడిన నిషాదునకు (వికృతాకారునకు) జన్మించిన సంతతివారగు కౌరవలు, చెంచువారు, యానాదులు, బోయలు అని పిలువంబడు వారుకలరు. ఇందునకు గ్రంథనిదర్శనములు గానరాకున్నను, అడవిజాతులవారగు వీరియందు బలముగు వాడుకగలదు.

వేణుచక్రవర్తి యాంధ్రుడనియు, ఈయనకు సంతానము గల్గమి యీయనమృతికిం బిదప వస్త్రగహములు ఈయనకుడికాలునుండి నిషాదు నుద్భవింపజేసిరనియు వీర నెదరు.

కౌరవితో కాపుఁ గోకికాని నట్లు — ఆంధ్రలోకోక్తి.

కొరవిదయ్యము(Will o' the wisp)— కొరవిదయ్యములు అనాదిగ ఎల్లదేశములవారిచేగను వేఱ్ఱేఱుకాలములందు వీటిని వేఱ్ఱేఱు విధములుగఁ దలంచుచుండిరి

చనిపోయినపిదప కళేబరములు భూమియందు మెరకగ పాతబడెనేని భూమియందా కళేబరము కొంతకాలమునకు భూమియందలి చెమ్మసహాయమున కుళ్ల నరంభించును. పైనుండు భూమి పొరగూడా దుర్వాసనలు పైకి రాజాలకుండినను, కుళ్లునుండి ఏర్పడిన గాలులు భూమిగుండా క్రమముగా పైకి తప్పుకొని రాఁగల్గెడిని కుళ్లునుండి జనించి, ఆకుళ్లు ముక్కుతరి బయలువెడలినగాలి భాస్వరముతో మిళితమైన (Charged by Phosphorus) హైడ్రోజన్ అని చెప్పఁబడును. (Phosphorated Hydrogen). ఈ గాలి భూమిగుండా నడచి పైకెగసిపోవుచుండును.

భూమిందాటి బయటపడగానే మహావాయు మండలితో సంబంధము కల్గును. తోడనే అందున్న ప్రాణవాయువు(Oxygen)తోకూడికగలుగుటచే మండ నారంభించును. మండ నారంభించు వఱకు భూమినుండి రమారమి రెండడుగులు పైకి లేవగల్గియుండును. ఈమంట లతిసూక్ష్మము లగుట పగలు కనిపించజాలవు. రాత్రులందు ఊదారంగు గల్గి దీపములవలె అతిసన్నగ నుండి గన్పించును మఱియుఁ గాలికి గొట్టుకొనిపోవును. అట్లయ్యు కొంతసేపు నిలచి కాలగల్గును. ఇవి బాటసమీపమున గల్గుతరి నడచువారినడక గాలికి సైతము మునకుం ద్రోయంబడుచుఁ జనును. లేనున్న వెనుకఁ దేలుచు వెనకనంటురీతిని నడచును. ఒకవేళ నీటిగూడా నీగాలి పైకిదేలుచో చిన్నచిన్న బుడగలవలె పైకితేలి పిదప గాలిసంబంధము గల్గి మండ నారంభించును దానిని కొరవిదయ్య మందురు.

కొరియాదేశము — ఆసియాఖండమున చీనాభూమికంటిన యొక ద్వీపకల్పము. ఇప్పుడు జపానువారికిం జెందియున్నది. ౮౫,౦౦౦ చతురపుమైళ్ల వైశాల్యమని అంచనావేయఁబడిన దేశము. ౧౩౦ లక్షల జను లుందురని తలంపఁబడుచున్నది. చక్కని వ్యవసాయదేశము. గోధుమలు, వరిధాన్యము, బార్లీధాన్యము, బటానీలు, పొగాకు విస్తారము పైరుచేయంబడుచున్నవి. చీనాదేశమున మత్తుపదార్థముగ వాడంబడుచున్న జిన్సెంగను పేరుగల చెట్లవేళ్లు నిమిత్తము జిన్సెంగు చెట్లు పెంచంబడుచున్నవి. బంగారము, రాగి గనులందు త్రవ్వి ఎత్తంబడుచున్నవి. జపాన్దేశముతో వర్తకము కలదు.

కొరియాదేశపుప్రజలు చీనాజాతులవారనియు, వారిభాషయు చీనాభాషసంబంధమే ననియుం చెప్పఁబడినది. వారు బౌద్ధమతస్థులు.

క్రీ. శ. ౧౮౯౫ వఱకు ప్రభుప్రభుత్వ త్రిమేరకు పరిపాలననడచుచుండెను. అత్తరిదేశముచీనారాజ్యమునకు లోబడియుండినది. జపానువారికనుమ్మరి పాలన నంగీకరింపరైరి. చీనాజపానుయుద్ధమున కిదియొక కారణముగ నుండెను క్రీ శ. ౧౮౯౬ లో జరగిన షిమోనోసేకిసంధి చీనాప్రభుత్వపుటధికారమును దొలగించి లియిటెన్హోర్నార్కీ నుద యింపజేసెను ౧౮౯౭ లో భూపతికిచక్రవర్తి యని బిరుదమును దేశపాలనయందు కాన్స్టిట్యూషను విధానప్రణాళికయు నేర్పడియెను. శాసననిర్మాణమును ప్రజాప్రతినిధుల వశమొ క్చిరి ఇప్పుడు జపానువారి రక్షణయం దున్నది సియోల్పురము రాజధాని. ఇందు రెండులక్షల జనులు కలరు చెముల్పోపురము (హాన్నదీతీరము), పూజానుపురము, యూఎన్సానుపురము విదేశవర్తకమునడచు గొప్ప రేవుపట్టణములు. చిన్న స్టీమరులు హాన్నదియందు పోగలవు. దేశమున రెయిల్వే వేయబడి అన్నిపట్టణములం గల్పుచున్నది.

కొరుర (యుద్ధరంగము) — ఇత్తావున ఉజ్జయినిపురాధి నాథుండగు విక్రమాదిత్యుడు శకద్వీపనరపతి నోడించెననియు, ఆజయమున పెక్కుదేశభాగముల జనులకు మంచిరక్షణము కల్గంగాన వారు రాజభక్తితో విక్రమార్కశక మారంభించిరనియు చెప్పబడినది.

కొరోనా (Corona of the sun) — ఇది ఒకవిధమగు పరివేషము. సూర్యునకు మాత్రమే సంపూర్ణగ్రహణ కాలములందొక్కొక తరి గల్గుచుండెడిని. తిరుగుడలలో భూమికి చంద్రుడు సమీపమునకుండి సూర్యునకు దూరముగనుండి అత్తరి Conjunction సంభవించినని దూరముగనున్న సూర్యబింబము, సమీపమున నున్న చంద్రబింబముకన్న దళాంశ తగ్గియుండు నని లెక్కింపబడినది. అట్టితరి గల్గిన సూర్యగ్రహణము సంపూర్ణమగునేని, సంపూర్ణగ్రస్తమగుటతో సూర్యునికి ఒకపరివేషము ఏర్పడి కాన్పించును దీనికి ఎస్ట్రానామీ శాస్త్రమున Corona యని పేరు. సంపూర్ణ గ్రహణకాలము ఏడుమినిట్లకన్న నధికముండదు గాన, కొరోనా యును అంతేకాలమగుపించెడిని. (గ్రహణములు చూడుడు, కంజాక్షను చూడుడు, ఎస్ట్రానామీ చూడుడు). దీనిని ఎస్ట్రానామీ శాస్త్రవిదులు "A narrow belt of bright crimson with prominences raising from the sun and the most beautiful halo of pale light, which is sun's Corona" అని వివరించియున్నారు ఇది సూర్యునివల్లనుచ్చులు (Sun spots) తో సంబంధము కలది యని చెప్పంబడినది (సూర్యగోళము, సూర్యరస్మి చూడుడు).

కొర్నాటి చీరెలు — దక్షిణ దేశము నుండి ఆంధ్రదేశమునకు అమ్మకమునకు వచ్చుచున్న చీరెలలో నొకతెగ చీరెలు. అరవ స్త్రీలయందెక్కువగా వాడుకగల్గియున్నను, ఆంధ్రదేశపు స్త్రీలును వీటిని కొంతవఱకు వాడుచున్నారు. ఇవి ఇంచుక దళసరిగనుండి ఎక్కువగా మన్నుటకు పేరందినవి. అనుదినము తడపుచున్నను చెడవు. ఇందు అరువదివఱకు భేదములు కలవందురు. రంగులు భేదములచే లెక్కింపజాలని విధములుగనైనవి. తంజావూరుజిల్లా మాయవరము పట్టణమునకు రైలుస్టేషనునుండి పోవుతరి మార్గమునందున్న కొర్నాడనంబడిన గ్రామము నుండి పేరందినవి. దక్షిణదేశపు ఇతరపట్టణములం దీచీరెలు నేయంబడుచున్నను ఈపేర ప్రసిద్ధియైనది.

కొర్నాలీ పంజాబు క్షేత్రము — ఇది పంజాబుదేశమున రావల్పిండిజల్లా గుజార్ఖాన్

తహశ్శీలులోని గుజ్ఝ్రాను పురమునుండి ఆరు మైళ్ల దూరమునన్న కొర్నాలీ గ్రామమున నొకప్పుడు బాబా మోహనదాసను సిక్కు-మతభక్తుడు వసించినతావు అట నాయనపేరిట నొక దేవస్థానమేర్పడి సిక్కు-మత గ్రంథమగు "గ్రంథసాహేబు" నంగూర్చి సంకీర్తన మొనర్చు చున్నారు ఇక్కాలమున సిక్కుమతస్థుల యాత్రా స్థలమై యున్నది.

కొఱ్ఱ (గింజల) చెట్టు — లా Setaria italica అనియు, Painicum italicum. ఆంగ్ల. Italian millet స. పీత తండులః, కొందఱు కంగుధాన్య యనిరి కొఱ్ఱలు ఎఱ్ఱకొఱ్ఱ, తెల్లకొఱ్ఱ యని ద్వివిధము వీటిని కొన్నితావులందు జడకొఱ్ఱ యనియు, బొచ్చు కొఱ్ఱ యనియుం గూడ నందురు. ఇందెఱ్ఱకొఱ్ఱ శ్రేష్ఠమందురు ఇంకను గంటికొఱ్ఱ యను వేఱొక భేదము గూడ కలదందురు. కొఱ్ఱలను (గింజలను) పైపొట్టుతీసి బియ్యముగజేసి అన్నముగను, క్షీరాన్నముగను, జావగను చేయుదురు. దేహమునకు నైసర్గికపుకాంతిను బలపఱచియు, విఱిగిన అవయవములను అతుకుకొనజేసియు, నడుమునకు బలమొసంగియు, ఇంచుక పైత్యమునుగాని, వాతమునుగాని ఉద్రేకించును. గురుత్వముగ నుండు గాన కొంచెముగ తినుచూడవలయును కాని ఇది యాకలినుద్రేకించి, రక్తవృద్ధిం జేసి, కఫరోగమును, జ్వరమును నివారించును వాతశరీరులకు వాతనొప్పులు కలవారికి అనర్హమైనది. నెయ్యి, పంచదార, మజ్జిగ దీనికి విరుగుడులని చెప్పబడినది

కొలంబస్ (Columbus) — క్రిస్టఫర్ కొలంబసు అనువాడు నావికుడు. వెస్టుఇండీసు ద్వీపములు మొదలగునవి స్పానియాదేశపుభూపతి పేర కనిపెట్టి వెలయించినవాడు. సుప్రసిద్ధుడు. బ్రిటీషువారి చరిత్రగ్రంథములందు ఇతడిటలీ దేశస్థుడనియు, జనోవాయందు క్రీ. శ. ౧౪౪౧ జన్మించినవాడనియుం జెప్పబడినది. కాని ఇటీవల కోర్సికా ద్వీపమునందలి కాల్విపట్టణమున నొక పాడుయింటి గుమ్మమున గల శిలాఫలకమున " Here was born in 1441, Christopher Columbus immortalized by his discovery of the New World at a time when Calvi was under the domination of the Genoese. He died on 20 May 1550."

వ్రాయుంబడియుంట బయల్పడినది. మఱియు నాతనిసంతతివారమని చెప్పుకొనువా రాకాల్వి పురమున గలరని తెలియుచున్నది.

కొలంబసును గూర్చి చరిత్రవలన - ౧౪౯౨ ఆగస్టు 3 తేదీని పాలోస్ రేవునుండి బయలుదేరి కెనరీస్ దీవులకుంజేరి, సెప్టెంబరు ఆరవ తేదీని అటనుండి తిరుగ బయలువెడలి రెండవ వారములలో బహామన ద్వీపములంబట్టుకుని అట కొంత సైన్యము నుంచి తిరుగ స్పెయినుకుం జేరెనట. పిదప వాటికి డొమింగో యని పేరిడంబడెనట.

ఆసంవత్సరమె తిరుగ స్పెయినునుండి చాల నావల సైన్యముంగొని బయలుదేరెనట. ఆయన వెస్టుఇండీసు ద్వీపములం గనుంగొనెనట గాని, తిరుగ స్పెయినుకు మరలెనట. తిరుగ ౧౫౦౨ లో బయలుదేరి సెంట్రల్ అమెరికా గనుంగొని తిరుగ మరలెను. వెల్లాడోలిడ్ పురమున మృతినందెనట

కొలంబియాదేశపు ప్రభుత్వము— దక్షిణఅమెరికా ఖండమునందలి ప్రజాప్రభుత్వ దేశము. నాల్గులక్షల ఎనుబదిరెండువేల చతురపు మైళ్లు వైశాల్యమనియు, ఎనుబదిలక్షలు జన సంఖ్య యనియుం జెప్పబడినది.

క్రొలంబియా ప్రజాప్రభుత్వ రాష్ట్రము — ఇది దక్షిణఅమెరికాయందు వాయవ్యదిశగా నున్నది. దీని తొల్లింటిపేరు న్యూగ్రనడా యనియుండెను. పిదప క్రిష్టఫర్ కొలంబసుగారిపేర కొలంబియా యని పేరిడంబడి వాడుకయందున్నది. దీనికి వాయవ్యదిశగానున్న పనామా భూసంధిలోని యొక భాగమును ఈ దేశమునందు చేరియున్నది. ఇందు ౪,౦౦,౦౦౦ చతురపుమైళ్ల వైశాల్యము కలదు. దీనిని యునైటెడ్‌స్టేట్సు ఆఫ్ కొలంబియా యని వాడుచున్నారు. దీని గుండ మూడువరుసల ఆండీస్ పర్వతపజ్క్తులు నడచును ఇవి పశ్చిమభాగము తూర్పుభాగమున Clanos కలవు. చింకోనా తోటలు విస్తారముగ గలవు. తోళ్లు పదును చేయబడుచున్నవి. పొగాకు ప్రత్తి పైరుచేయంబడుచున్నవి బొగోటాపట్టణము ప్రధానప్రభుత్వస్థానము. ౯,౦౦౦ అడుగుల ఎత్తుప్రదేశమున గలదు. పసిఫిక్కు మహాసముద్రతీరమున పనామా పట్టణము, కరిబియా సముద్రతీరమునగల ఏస్పిన్వాల్ పురము రేవుస్థలములు. ఇనుపబాటలు కలవు. (పనామాకెనాల్ చూడుడు, దక్షిణ అమెరికా చూడుడు).

క్రొలతపరిమాణము (ప్రమాణములు)- వస్తువునకైనను పొడవు, వెడలుపు, దళసరి (లేక మందము) నని మూడు కొలతల పరిమాణములు చెప్పబడి యున్నవి. ఇందు ఒక్కొకతరి పొడవో లేక వెడలుపో ఏదో ఒకటి ఎత్తు అనంబడును. ఇట్టి కొలత పరిమాణములు గల వస్తువు లేక పదార్థమును ఆంగ్లులు Article of the Material world అనిరి.

గణితశాస్త్రజ్ఞులు గీతకు పొడవేగాని వెడలుపు లేదనిరి. దళసరి అసలే లేదని భావము. బిందు చుక్క (Point) కు పొడవు, వెడలుపు, దళసరి కూడ లేక ఉనికిమాత్రము (గురుతుగా) కలదని నిర్ణయించి యున్నారు.

Einstein (ఐన్‌స్టైయిన్) అను పండితుండును Minkowski (మింకోవిస్కీ) యను పండితుండును కాల గమనమును గూడ పై పరిమాణమునకుం జేర్చి కాలమునకు పరిమాణము గలదని సిద్ధాంతపఱచి యున్నారు

క్రొలనుపాక క్షేత్రము – ఇది ఆంధ్రభూమియందు తొల్లింటి కాకతీయ రాజ్యములోనిది. ఇప్పుడు నిజాము రాజ్యమున నైజాం రెయిల్వే ఆలేరు స్టేషను నుండి నాల్గు మైళ్ల దూరమున గల క్షేత్రము. ఇటుల గల కొలనుపాక గ్రామమునుం జుట్టి యైదు క్రోసుల దూరమువఱకు శివలింగములు గానంబడు చుండుట నిది యొకప్పుడు గొప్ప శివక్షేత్రమై యుండనోపు. కాని యప్పటి పేరెయ్యదియో యాత్రికులు మరచిపోయి యుండవలెను. అచటి వారిది సుప్రసిద్ధ శివభక్తుండగు రేణుకారాధ్యుల జన్మస్థలముని మాత్రము నుడువు చున్నారు. కొలనుపాక నామము నవీనమై జైను దేవస్థాన సంబంధము గల్గి యుండునని తోచెడిని. జైనుల మతాధికార కాలమున నిది సంభవించి యుండునని తోచెడిని. పూర్వపు సోమనాథుని (శివలింగము) శివదేవస్థాన మిప్పటికిం గలదు గాని ధనవంతమైనది కాదు. ఈ క్షేత్రమున నూట ఎనిమిది శైవభేద మతముల వారికి మఠము లుండెనందురు. అవి యన్నియు నిపుడు నామమాత్రావశిష్టములై యుండటయే గాక శివక్షేత్రము జైనక్షేత్రపు నీడయం దున్నట్లున్నది. అచటి వారు పశ్చిమ చాళుక్యులలోని యొక శాఖవారికి కొంత కాలము రాజధానియై యుండిన తరి శివదేవస్థానమును, గ్రామమును ఉచ్ఛదశ ననుభవించె

నంనురు గాని యానవాళ్లు సరిగా దొరకుట లేదు

ఈప్రాంతమున ఆంధ్రజైనులు కలరు ఋషభనాథ తీర్థకరుల జైనదేవాలయ మిక్కాలమున నిట సుప్రసిద్ధమై, ధనవంతమై యున్నది. ఇది క్రీ పె. రెండవ శతాబ్ద కాలమునకు ముందే యిట ప్రతిష్ఠింపఁబడినదని జైనులాదొక వాడుక గలదు. జైన దేవస్థానము కొలిపాక ఊరి బయట నున్నది.

జినప్రభాసూరి యను జైనుపండితుఁడు రచించిన తీర్థకల్ప మను గ్రంథమునం దీక్షేత్రముం గూర్చి యిట్టుల చెప్పఁబడినది. ఈయన విక్రమ శకము ౧౪ శతాబ్దమునాఁటి వాఁడట. శ్వేతాంబర జైనాచార్యుఁడట

ఆదిని భరతుఁ డయోధ్యయందు ఋషభనాథ తీర్థకరుని అర్ధపద్మాసనస్థుగు మరకత విగ్రహమును ప్రతిష్ఠించి పూజించు చుండిరట. దానినటనుండి విద్యాధరులు గొంపోయి తమ లోకమునం బ్రతిష్టించి పూజించుచుండిరట ఆ విద్యాధరుల నుండి దేవేంద్రుఁడు గై కొని తన పురియందు ప్రతిష్ఠించి పూజింప సాగెనట. అట నుండి లంకారాజ్యాధిపతి యగు రావణ భూపతి లాగికొని తన లంకలో ప్రతిష్ఠించి తన రాణి యగు మండోదరితో సహా నా ఋషభ తీర్థకరులం బూజించు చుండెనట కాని రావణ మరణానంతరము మండోదరి యావిగ్రహమును దీసికొంచి సముద్రమునం బడవేయించెనట.

పై కథనము యొక్క నిజానిజము లెట్లున్నను వినువారలకు వింత గొల్పకపోదు. జినప్రభాసూరి నుడివినట్టులఁ దర్వాతి చరిత్రమును యోచితము గాక. విక్రమ శకము ౬౮౦ ప్రాంతముల కల్యాణ నగరమున రాజ్యమేలుచుండిన కాలచూర్యుల (కలచూరిస్) తెగకుం జెందిన వాఁడగు శంకరవర్మ మహీపాలుని పాలన కాలమున నాతని రాజ్యమున మహామారి (వ్యాధి) పొడసూప నాయన ఖిన్నుండై యుండు తరి (ఈయన బుద్ధరాజు కుమారుఁడట) పద్మావతీదేవి యను జైన దేవత కలలో నగుపడి ఋషభనాథ తీర్థకరుని మరకత విగ్రహమొకటి సింహళ లంకాపుర ప్రాంత సముద్రము నందున్నదనియు దానిందీయించి నీరాజ్యమునం బ్రతిష్ఠించి పూజించిన నీవ్యాధి వదలుననియుఁ జెప్పెనట. ఆభూపతియు తగు ప్రయత్నమున నావిగ్రహమును దెప్పించి తాను దనరాజ్యము కడదనుక నెను రేగి తిరిగి వచ్చుచో వెనుకకుం జూడనను నియమమున నేతెంచు చుండ నీకొలనుపాక కడ నాతం డేమరి యేలనో వెనుకకుం జూడ నావిగ్రహమట నేలకాని బిగుసుకపోయి కదలదయ్యెనట.

అట శంకరవర్మ దేవాలయము నిర్మించెనట. అది చిరకాలమునకు శిథిలమై పాడుపడి యుండెనట. విగ్రహము ఇక్కాలమున మరకత తత్వము గోల్పోయి మైలతుత్తము బోలిన నీలివర్ణపు శిలయై మంచి పనితనము గల్గి యున్నది. జినప్రభాసూరి రచిత తీర్థకల్పము వ్రాతప్రతి పూనా గ్రంథనిలయమునననుద్రితస్థితియం దున్నదందురు.

తరువాత నింకను జరిగినట్టుల చెప్పంబడిన కథనమును ఇక్కాలమున కొలనుపాక వాస్తవ్యులకు ఆంధ్ర జైనులందు వాడుకగ నున్న సంగతుల నిట వివరించుట సమంజసము. జైనమత గ్రంథములలోను ఇతర పత్రములలోను కొట్టుపాక, కుల్పాక, కొలిపాక యను పేరులతో ప్రశంసలుంట ఉత్తర హిందూస్థానపు జైనులు పరిశీలించి వెదకి యాంధ్ర దేశము నందున్న కొలనుపాకగ పోల్చి, యిచట మరకత విగ్రహ రూపమున నున్న యీ ఋషభనాథ తీర్థకరుల పాముదేవాలయపు తావున నిటీవల నొక గొప్ప

దేవస్థానమును నిర్మించిరి. చుట్టును గొప్పప్రాకారము, ముఖద్వారమున రెండు బురుజులం గోలు కట్టడములు, నడుమం బ్రధానద్వారము, దానిపై నొక మేడ, లోనను బైటను యాత్రస్థుల విడిదికి వసతి గృహములు, వెలుపల నొకపూందోంట రెండు దిగుడు బావులు నిర్మించి యున్నారు. లోన నొక పూందోంట యందు కొన్ని (దొరకిన) శిలాశాసనములు శిథిల జైన విగ్రహములు స్థాపింపబడినవి గాని, యవిపరిశీలింపబడి ఏచరిత్రమున నింతవరకు సరిగ తెలుపఁజేయఁ బడలేదట. ఇంకను విక్రమశకము పదునాలవ శతాబ్దకాలపు గ్రంథకర్త యగు నేమిచంద్ర మహాకవి (ఈతఁడు సంస్కృత మాగధ భాషాకవియట) కొలనుపాక వృషభ తీర్థకరులం గూర్చి వ్రాసి యున్నాఁడని యచటి జైనులనుచున్నారు.

కొలనుపాక జైనదేవస్థాన మిప్పుడు శ్వేతాంబర జైన క్షేత్రమని శాసనముల నుండి తేలుచున్నది. విగ్రహములును దిగంబరములుకావు. దీనిం గూర్చి వ్రాసినవారును శ్వేతాంబర జైనులే జినప్రభాసూరియె "సముద్రమునఁ జిరకాల ముంపుట, మరకతశిలము మైలతుత్థముం బోలిన రాయిగ మారెనని వ్రాసెనట. విగ్రహము ఆరడుగుల ఎత్తుకలది, కూర్చున్నట్లున్నది, పనితనమందమైనది, నాగార్జునకొండ, అమరావతి, రామిరెడ్డిపల్లి, బౌద్ధ శిల్పములకుం దీసిపోదని యచటి వారనెదరు."

ఒక శిలాశాసనమున "ప్రలంబకేశర ముద్రా మరకత మాణిక్యనిర్మితా వృషభమూర్తిః పుండరీకగణధర ప్రతిష్ఠితా మహిమధామా భూత్." అని యున్న సంగతిని వివరించుచు ముగింతుము గాక. మఱియు దీని యాది నామము బింబావతీ పురమని యుండెనని ఒక వాడుక గలదు. కొలనుపాక వీరనారాయణ ముకుంద యను మకుటముతో నొక శతకము గాన వచ్చుచున్నది. ఒకప్పుడు కళ్యాణపుర చాళుక్యులక్రింద నిది యొక ప్రధాన కార్యస్థానమై యుండినటుల నిచ్చటి వీరనారాయణ దేవాలయమునం దొక శాసనము కలదట. ఈక్షేత్రమున చాళుక్యుల యొక్కయుఁ గాకతీయుల యొక్కయు శాసనములు పెక్కులు కలవు గాని సరిగా స్పష్టపడకున్నవి. అందు చాళుక్య ధర్మములు, బిరుదములు చిత్రింపఁబడి యుండుటఁ గాననగు చుండును. ఇచట దేవాలయములను మఠములని వాడుచున్నారు. అవి శైవులందు ప్రతి తెగవారి కొక్కటి గలదందురు. (రేణుకాచార్యుఁడు చూడుఁడు.)

కొలాబాజిల్లా — అలీబాగుపురము ప్రధానస్థానము (బొంబై రాజధాని చూడుఁడు).

కొలాల్పురము — కొలాల్పురమను నది కన్నడభాషాపదము. దానిం దిద్దితెచ్చి కోలాహల పురముగ నొకప్పుడు సవరించిరట గాని వాడుకయందు కోలారుమైపోయినదట మైసూరు రాజ్యమున ఒక జిల్లాపురము.

కొలియనులు (కోలియను నృపతులు)- కపిలవస్తు నగరముకడనున్న కోలిపురము రాజధానిగ నాప్రాంతసీమనేలిన నృపతులు, సుప్రబుద్ధుండను నామాంతరముగల అంజనరాజు కోలియుఁడే. కోలియనురాజ్యము కపిలవస్తురాజ్యమునుండిన కాలముననే యుండినట్లు తేలుచున్నది.

కొల్సాక్ ప్రదేశము (Coal Sack)- ఇది ఎస్ట్రానొమీ శాస్త్రమున Milky Way యందుగల వెల్తిప్రదేశము, వెలుఁగుమధ్య నల్లగ నగుపడుట నీపేరిడఁబడినది. ఇంకను ఈకొల్సాక్ యందే Cygnus అనంబడు కాన్స్టలేషను కడనున్న పగులు (Opening) వలె నున్న వేరొక నల్లని నిర్నక్షత్ర ప్రదేశమును, ఆశాస్త్ర

గ్రంథములందు కొందఱు Northern Coal Sack అని వాడియున్నారు.

క్రొల్లాగపురము (విశాలీ పురము లోనిది) — ఇది విశాలీపుర పరిసరము. తిరుహూత్ డివిజనులోని ముజాఫర్పూరు మండలమున నున్నది. తొల్లింట నీయూర నాయ లేక నటకుల క్షత్రియులు వసించువారట. జైన తీర్థకరులలో ౨౪ వ తీర్థకరుడగు మహావీరస్వామి యచటి నాయకుల క్షత్రియ కులమునను జన్మించినవాడట

క్రొల్లాపురము — దీనికి రుద్రగయ యనియుంబేరని పద్మపురాణము ఉత్తరఖండము ౬౨ అధ్యాయమున కలదు

క్రొల్హాపూర్ స్టేటు — బొంబై రాజధాని ప్రభుత్వపు టధికారమునకు లోబడిన స్వదేశ సంస్థానము మహారాష్ట్ర దేశములోనిది. ప్రభువునకు ఛత్రపతి యనియు, మహారాజనియు బిరుదములు కలవు. ఈయన శివాజీ చక్రవర్తి సంతతివాడుగారు. రాజధాని క్రొల్హాపూర్, ఇది తొల్లిటి కరవీర పురము. ఇట సుప్రసిద్ధమగు మహాలక్ష్మి దేవస్థానము, శక్తిపీఠము కలవు.

క్రొల్లేటరల్ సెక్యూరిటీ Collateral Security-(వాణిజ్యసంబంధ పరిభాషాపదము). Security (హామీ) కిం దోడు ఇంకకొంతవేఱు Security ఈయబడనేని, అది.

క్రొల్లేరు సరస్సు — ఇది గోదావరీ, కృష్ణా నదుల మధ్య ప్రదేశ భూమియందు సముద్ర తీరమునకుం గతిపయ దూరమున గల

పల్లపు ప్రదేశము వర్షకాలమున నూరుచతురపు మైళ్లు నీరునిలచి యుండియు వేసవియందు కడుంగడు తగ్గిపోయిండు-డి దోమల కునికిపట్టుగ నుండును. ఆప్రాంతములందు క్రొల్లేటి దోమలనిన వాడుకపదమే.

ఆదిని ఈ నూరుమైళ్లు చతురముగల ప్రదేశమంతయు గ్రామముల మయమై యుండె

ననియు, ప్రజలు ధనవంతులుగ నుండి గొప్పగొప్ప దుర్మార్గముల నొనర్చువారనియు, దైవవంచనగ నీసీమ క్రిందికిం గ్రుంకుట క్రొల్లేరాయె ననియు, అచటి వారనెదరు ఇంకం గొందఱు అచటిగ్రామములలో ఒకటి క్రొల్లేరను పేరుగలది యుండెనందురు. ఇదిప్పుడు నీటికొళ్లు వసించుచుండ క్రమ క్రమముగ వ్యవసాయములచే నాక్రమింపంబడు చున్నది. వేసవియందు నీరెండిపోవ వెనుక గ్రామములుండిన యానవాళ్లగుపడు చుండును.

క్రొళంబు చెట్టు — ఆంగ్ల Calumba (root) tree దీనింగూర్చి దక్షిణదేశము వారికి తప్ప మనకంతగా తెలియదు. చేదురుచి గలది. దీనివేరు చూర్ణముచేసియు, కషాయము గాచియు వాడుదురట. లోనికిచ్చిన జీర్ణశక్తి వృద్ధిపఱచి నరముల వికృతి, నీరసము, నీళ్ల విరేచనములు, కలరా విరేచనములు నివారించి యాపి కుళ్లుచుండు పదార్థములను కుళ్లకుండ నాపుశక్తి దీనికిం గలదందురు.

క్రొత్తగా అప్పుకుప్రయత్నంచేస్తే ప్రాతఅప్పు బయటపడ్డట్టు — ఆంధ్ర లోకోక్తి

క్రొత్తనీటికి చేప ఎదురెక్కినట్లు- ఆంధ్రలోకోక్తి.

కో - ఆపరేషన్ (Co-operation)__ (వాణిజ్యసంబంధపరిభాషాపదము). ఈవ్యాపార సంబంధమును కో-ఆపరేటివ్ మువ్ మెంటు (Co-operative movement) అనుచున్నారు. అన్యోన్య సాహాయ్యమని యర్థము. దీనింగూర్చి శాసనములు కలవు. ప్రభుత్వోద్యోగులు కలరు. ప్రభుత్వము కొంత సాహాయ్యమొనరించును.

కోకర్ పండితుఁడు-"According to Cocker". Cocker పండితుడు. అంకగణితము (Arithmetic) రచించిన మొదటివాఁడు గాన లెక్క తప్పనిదియనిభావము. Arithmetically correct అనునట్లు సినలగు మాటయనియు తా చెప్పినది నిశ్చయమనియు అర్థమిచ్చు ఉ క్తి.

కోక క్షేత్రము — బంగాళములోని పూర్ణియా మండలములోని పశ్చిమభాగముం గల్పకొనిన కౌశికి లేక కుశినదికి పశ్చిమభాగ ప్రదేశమునకు కోకక్షేత్రమని పేరు. ఇందు తాంబ్ర (తంబార్), అరుణ, కునకౌశిక (సూర్యకౌశిక) నదులుకలసిన త్రివేణియు, దానికి క్రిందుగనున్న నాథ్పూర్ అనుగ్రామముకడ వరాహక్షేత్రమును చేరియుండును. ఈ వరాహక్షేత్రమునకు కోక ముఖమనియుం బేరుకలదు. వీటి ప్రశంసలు వరాహపురాణము ౧౪౦ అధ్యా. శ్లో. ౭౨-౫౩ యందునను నృసింహపురాణము ౬౫ యందు నను కలవు.

కోకిల గోత్రము — కండిల గణము చూడుఁడు.

కోకిల ప్రియము — తాళములు చూడుడు.

కోకిలానది — దీనిని కోయిల్ అని వాడుచున్నారు. ఛోటా నాగపూరునందు జనించి బీహారములోని షహాబాద్ మండలములో ప్రవహించును.

కోత్రలాసనము — యోగశాస్త్రమునం జెప్పబడిన ఆసనములలో నొకటి. పద్మాసన మున మఠమువైచుకొని కూర్చుని, (పద్మాసన ము చూడుఁడు) మోచేతుల నేలనానించి బొటన వ్రేళ్ళు బట్టుకుని యుండుట కోకిలాసనము. కడుపుపలచనై జఠరాగ్ని బలపడునని చెప్ప బడినది.

కోకో (Cocoa) —ఈసుప్రసిద్ధ పానీయ పదార్థము కాయలలోని గింజల చూర్ణమై యున్నది. కాయయందై దేసి అరలుండి అరయందు పంద్రెండు గింజలుండెడివి. వీనిచూర్ణమే కోకో. శరీరమునకు త్రాణం గల్గించునని చెప్పఁబడినది.

కోకో చెట్టు (Cocoa) — ఇక్కాల మున కోకో పానీయముగానున్నదని యెల్ల రెఱింగి నదే. ఇది "Warm wet" భూములందు చక్కగ పెరిగి కాచు చెట్లజాతి గోల్డుకోస్టు దేశమునందు ప్రపంచమునందంతటను కావలసిన కోకో లో సగమునకన్న నెక్కువఫలించుచున్నది. తొలుత కోకో కాయలు పండబారినపిదప రాల గొట్టి గింజలందీసి గుండచేసి డబ్బాలలో నెగు మతి చేయుదురు. కోకో కాయలను Pods అని యెదరు. ట్రినిడాడ్పురము కోకో వ్యాపారము నకుం బేరందినది. పెసరుబుట్టలందిగింజల నొక్కొక్కటిగ నాటి నీరుపోయుచు మొలపించి కొంచె మెదిగిన పిదప నేలనాటి తోఁటలం బెంచుదురు. గింజల నెండించి చూర్ణముచేయుతరి సవితఁడుప రాదట.

కోకోలజీ (Cocology), **కోకో గ్రాఫీ** (Caocography) — Wrong use of words or Bad choice of words or bad Pronunciation, or all is called

Cocology. అపశబ్దప్రయోగములు, అర్థము అస్పష్టముగా నగు శబ్దముల ప్రయోగములు, ఉచ్చారణదోషములు (ఇవి అన్నియుం గాని, కొన్నియుం గాని) కోకోలోజీ యనంబడెడిని.

కోక్ (Coke) — రాక్షసబొగ్గు కాలగా మిగులునది. వంటచెరుకుకాల్చగా బొగ్గు యెట్లు మిగులునో రాక్షసబొగ్గుకు కోకు అట్టిది. దీనితో సున్నపురాళ్లు కాల్చుట మొదలగు కొన్నిపనుల కుపయోగించును. దీనిం గాల్చిన పొగ అంతగా రాదు.

క్రోఖాన్క్రాత్తు — మధ్యతురుష్క స్థానము చూడుడు.

క్రోచిహస్తి గోత్రము — జమదగ్ని వత్సఉపగణము చూడుడు.

క్రోచ్ బండి — గుఱ్ఱపుబండికి కోచ్ అనిదగు. తొలుత ఐరోపాలోని హంగేరీదేశమున Cotze అను పురమున చేయఁబడి, కోట్జీ అనం బడుచు రానురాను మార్పుగలిగి కోచినై నిలచి యున్నది.

కోజాగరపౌర్ణమి — ఆశ్వీజ శుద్ధ పౌర్ణమిదినము. (జూజాలపౌర్ణమి చూడుము.)

కోజికి లేక కోజికినిహొంగి — జపాన్ దేశమునందలి షింటోమతగ్రంథము. కోజికి యనిన పురాతనసాంప్రదాయగ్రంథ మని యర్థము. జపాన్ దేశభాషాగ్రంథము. దీనిని మికాడో (చక్రవర్తి) గెమ్మియో ప్రభుఁడు క్రీ. శ. ౭౧౨ లో చెప్పించి కూర్పించి గ్రంథముగ వ్రాయించె ననియు, క్రీ. శ. ౧౭౧౬ లో ప్రథమతః ముద్రింపఁబడినదనియు చెప్పఁబడినది. జపాన్ దేశమున నీమతము బౌద్ధమతానుసారిణియై వ్యాపించియున్నది. వీరిదేవస్థానములను కలవు.

కోజికి మతగ్రంథమునకు అనుబంధగ్రంథమగు నిహొంగి యను పేరుగల గ్రంథమొకటి కలదు. దీనిని Chronicles of Nihon అని ప్రాత్యాత్యులనియెదరు. దీనికర్త సిహొంకా మహాత్ముఁ డనియెదరు. రెండును కలసి కోజికి నిహొంగి యనం బరగుచు షింటోమతసిద్ధాంత ములును, మతచరిత్రను వివరించుచున్నవి. నిహొంగి క్రీ. శ. ౭౨౦ నాఁటిదని శాస్త్రజ్ఞు లనుచున్నారు

కోటగిరి — దక్షిణదేశమునందు ఉదక మండలము కూనూరులకువలె నాపతిరికొండల పైననే ఉదకమండలమునకు ౨౧ మైళ్లదూరము నను, కూనూరునుండి ౧౩ మైళ్లదూరమునను ఉన్న సమశీతోష్ణప్రదేశము సముద్రపునీటి మట్టముపై ౬,౫౦౦ అడుగుల ఎత్తుగ నుండుటం జేసి ఉదకమండలమునకన్న తక్కువ చలిగా నుం డియు, కూనూరుకన్న నించుకఅధికము చల్లగా నుండు ప్రదేశము. వేసవికాలపు వేడిమి(ఫారెన్హీటు థర్మామీటరు) ౬౫ డిగ్రీలునుండి కూనూరుం బోలిన వర్షపుపరిస్థితిం గల్గియుండుటచే ఉదక మండలము కూనూరులంబోలి గడబిడలసందడు లం గల్గియుండక విశ్రాంతికరముగ నుండు ప్రదేశము

కోట, దుర్గము — కోటలు, దుర్గములు, భద్రపర్చబడిన స్థానములు. ఇవి పరరాజులనుండి భద్రపడి వారికిఁ గగ్గనుముకాలు దుర్గము లనం బడెను. ఇవి మూడు తెఱంగులుగ నుండును. ప్రభు వులు సురక్షితముగ నివసించుటకైన నివాసభవ



నములు గలవి దుర్గము లనం బడును. కాపు దలకైనసైన్య ములు ౦ డు టకు నిర్మింపఁబడినవి కోటలనంబడును. ప్రభువు

నివసించు భవనములును, సైన్యములు కావలికై యుండు సైన్యస్థానమును అనఁగా రెంటిం గల్గి యుండు కోటలు కొన్ని గలవు. పురముం జుట్టి రక్షణకై సైన్యస్థానములుగఁ గూడ నుండు కోటలును గలవు. అన్నిటికి బురుజులును, యుద్ధమొనర్ప ఫిరంగులు నమర్పఁబడి యుండినకంతలం గల్గియుండునట్లు నిర్మించి, బలమగు ద్వారముల నెత్తి, కోటఁజుట్టి లోతైనకందకములం ద్రవ్వి నీరు నింపుదురు. కోటగోడలపై గూడ ఫిరంగులు తుపాకులతో యుద్ధమొనర్ప కంతలుండును. రాతితోగాని, ఇటుకతోగాని కోటలం గట్టుదురు. కొన్నితావులందు మట్టికోటలుం గలవు.

కోటమరాజు నాగయ్యకవి — ఆంధ్ర కవులలో నాధునికులందు పరిగణింపఁబడినవాఁడు. ఆర్వేల నియోగిబ్రాహ్మణుఁడు, కాశ్యపస గోత్రుఁడు, తండ్రిపేరు భాస్కరమూర్తి, తల్లిపేరు శాయమ్మ, కృష్ణాగుంటూరు మండలప్రాంతము నివాసము.

ఈతఁడధ్యాత్మరామాయణమును పద్యకావ్యముగ రచించెను ఈసందర్భమున కాశాద పెద్దన సామయాజికూడ దీనినే రచించెనని మనసునందుంచుకొనవలయునుచున్న.

కోటరాయ రఘునాధ తొండెమాన్ భూపాలుఁడు — దక్షిణదేశమున పుదుక్కోట సంస్థానమును శ్రీ శ. ౧౭౭౦ సంవత్సరప్రాంతమున పాలించిన మహీపతి తొండెమాన్ చక్రవర్తి వంశజుఁడు ఈవిద్యాచక్రవర్తి ఈ కవిసార్వభౌముని యాస్థానమున ఆంధ్రభాషార్ణవ మను నిఘంటువును రచించి పేర్వడసి నుదుపాటి వేంకనకవి విద్వాంసుఁడైయుండువాఁడు.

రాయరఘునాధ తొండెమాన్ రాజ విరచిత ప్రబంధములు రెండు గానఁబడుచున్నవి. అవి పార్వతీపరిణయము, కవిజనసంజీవనము నను పద్యకావ్యములు, మహాకవుల కావ్యగుణములు వీనియందు గన్పట్టెడిని. అద్భుతములగు నూతనభావనాకల్పనలు పుదుక్కోట సంస్థానాధిపతికిని తంజావూరు, మధుర రాజకవులకే చెల్లునని ప్రతీతి బలమగునది వ్యాపించియున్నది. ఈతని పార్వతీపరిణయమున కొన్ని వ్యాకరణదోషము లున్నను, భావములు నిరుపమానవైభవమైన దగుట నీకవిసార్వభౌమునకు సుప్రసిద్ధము హాస్యరసచాతుర్య మీమహాకవికి సహజమై యుండును. వ్యాజోక్తులు నీరికవిత్వమున స్వతంత్రముగా వెలసియున్నట్లున్నను

కోట, వర్ణాట, కాకతి, పరిచ్ఛేద, క్షత్రియసంజ్ఞలు — ఆంధ్రక్షత్రియులలో వసిష్ఠ, ధనంజయ, కాశ్యప, కౌండిన్యస యను నాలుగు గోత్రములు కలవు ధనంజయగోత్రజులు కోట యను సంజ్ఞను, కౌండిన్యస గోత్రజులు వర్ణాట సంజ్ఞను, కాశ్యపస గోత్రజులు కాకతి సంజ్ఞను, వసిష్ఠగోత్రజులు పరిచ్ఛేద సంజ్ఞను కలిగియున్నారు ప్రసిద్ధులగు ఓరుగల్లు సామ్రాజ్యాధీశులు కాకతీయులు రహితాపురము (ఇప్పటి రఘుదేవపురము), కోరుకొండ జమీందారులైన మందపాటివారును, తోకిచెర్ల గోపాలపురము జమీందారులగు ఉప్పలపాటివారును వాసనతతి వారే. పిఠాపురం, విజయనగరం సంస్థానాధీశులైన వత్సవాయి, పూసపాటి కుటుంబములవారు పరిచ్ఛేదులు. మొగల్తుర్తి సంస్థానాధిపతులగు కలిదిండివారు వర్ణాటులు. తొయ్యేరు ఎస్టేటు దారులగు సల్లపరాజువారు కోటవంశస్థులు.

కోట శివరామయ్య కవి — ఆంధ్ర కవులలో మధ్యకవులందు పరిగణింపఁబడినవాఁడు. శూద్రకులజుఁడు. కౌశికసగోత్రుఁడు. తండ్రిపేరు బాపనయ్య. నివాసము శ్రీకాళహస్తిక్షేత్రము. శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యము రచించిన

ధూర్జటికవి శిష్యుఁడు. క్రీ. శ. ౧౫౨౫-౧౫౫౦ మధ్యకాలముగాఁ దోఁచెడిని రచించినదిసానందో పాఖ్యానము

కోటా సంస్థానము — ఇండియాదేశ మందలి రాజపుటానా ఏజన్సీలోని బ్రిటీషురక్షిత సంస్థానము లిరువదింటిలో నొక రాజపుత్ర సంస్థానము. (రాజపుటానాఏజన్సీ చూడుఁడు). కోటాపురము రాజధాని.

కోటికాస్యుఁడు — క్షత్రియుఁడు. పాండవులు వనవాస మొనర్చుతరి నాశ్రమమున నొంటరిగనుండ ద్రౌపదీదేవిని సైంధవుఁడు వలచి, ఆమె యెవ్వరో కనుగొనిరమ్మని పంపగా వచ్చిన వాఁడు

కోటికిం బడగనెత్తుట — ఆదికాలమునుండియు నొకనికడ కోటి టంకములు (ఇప్పటి రూపాయలు) చేరగనే ఆ ధనమునకు రక్షణగల్గి ఐశ్వర్యము నిలచియుండుటకుగాను ఒక నాగాభరణయుక్త శివలింగమును నిలపి పూజించుచుంట యాచారమైయున్నది. అటుల నెన్ని కోట్ల సంపన్నులన్ని నాగాభరణయుక్త శివలింగముల నర్చించుచుందురు ఇట పడగయనిన నాగాభరణమని యర్థము. కోటి రూప్యములాగడించుట కీ యుక్తిని వాడుచున్నారు.

కోటిక్రోదృశ్య మానోపబృంహణ న్యాయము — కనుపడకున్న వస్తువు నెంత పెద్దయని చెప్పినను చెప్పనగుంగాని కన్పించిన పిదప దానిపరిమితి ఏర్పడునని భావము

కోటితీర్థములు — గోకర్ణక్షేత్రమున ప్రసిద్ధమైన కోటితీర్థమను సరస్సుకలదు. కురుక్షేత్రముననొక కోటితీర్థముకలదు.అదివామనపురాణము ౩౬ యందు ప్రశంసింపఁబడినది. వ్రజమండలమందలి మధురయందొక కోటితీర్థము కలదు. ఉజ్జయినియందు మహాకాళీ దేవస్థానావరణముననొక కోటితీర్థముకలదు. అదిస్కాంద పురాణము అవంతిఖండము ౨౨ యందు వివరింపబడినది. ఇంకను పద్మపురాణము ఆది సర్గ ౬ యందునగూడ ప్రశంసింపబడినది. రామేశ్వరమున దేవాలయముననొక కోటితీర్థపు బావికలదు. ఇంకను ధనుష్కోటితీర్థము సేతువుకడనున్నది. వీటిప్రశంస స్కాందపురాణము బ్రహ్మఖండము సేతుమాహాత్మ్యము ౨౮ నందుఁ గాననగును. మత్స్యపురాణమున ౧౯౦ యందు నర్మదానది యందొక కోటితీర్థము చెప్పఁబడినది. కాలాంజరమున కోటలో నొక రోదతీర్థమను కోటితీర్థము కలదు.

కోటిఫలీ క్షేత్రము — ఆంధ్రదేశమున గోదావరీమండలమున రామచంద్రపురము తహశ్శీలునకుఁ జెందినగ్రామము. ఇట గోదావరీ నదీస్నానము, కోటిరెట్లప్రదమని చెప్పఁబడుట నీ పేరందినది. కోటిపల్లి యల్లియని సర్వసాధారణముగ వాడుకనందియున్నది. దీనికి నెదురుగ గోదావరి కవ్వలితీరమున ముక్తీశ్వరమను గ్రామమును ఇట్టిదేకలదు.

కోటివిద్యలూ కూటికొరకే — ద్రవ్యార్జనమునకేయని భావము.

కోటి వెంకనార్యుఁడు (లేక వెంకటకవి) ఆంధ్రకవులలో నాధునికుఁడుగ పరిగణింపఁబడిన వాఁడు. రచించినది "ఆంధ్రభాషార్ణవ" మను పేరుగల అచ్చతెనుఁగు నిఘంటు పద్యములుగా రచించెను. ఇది విజయరఘునాథుని పుత్రుండగు రఘునాథున కంకిత మొనర్చెను. ఈకృతిపతి రామనాథ సేతుపతినృపులకు సమీపజ్ఞాతి యట.

కోటీశ్వర కవి — ఆంధ్రకవులలో నాధునికులందు పరిగణింపఁబడిన వాఁడు నియోగి

బ్రాహ్మణుడు. తండ్రిపేరు చక్రరాజు. తల్లిపేరు మంగమాంబ. రచించినది భోజకన్యాపరిణయ మను ప్రబంధము.

కోటీశ్వరదేశము — కచ్ఛదేశము చూడుడు.

కోటుగుండీలు (Buttons of coats)- కోటులు భారతభూమి కాంగ్లదేశాచారముగ నేతెంచినవి. మగవారి కోటులకుం గుడివైపునను, ఆడువారి కోటులకెడమ వైపునను గుండీలతకబడి తక్కినవైపుల వాటిదూర్చు కన్నములుగల్గి యుండును. కొంతకాల మాడియాడు కోటులకసలే గుండీలులేక వాడుచుండిరట. పనిచేయు వాటముగల కుడిచేతిని వదలి ఏవాటములేని ఎడమచేతితో ఎడమపై కోటుయంచును కుడివైపు అంచుపైకి కొంచెమెక్కించి అవసరముగు తరి శరీరమున కదిమి పట్టుచుండిరట. పిదప గుండీలు ఏర్పాటు కుదిరినపిదప నాయులవాటు మేరకే ఎడమవైపు రంధ్రములును, కుడివైపు గుండీలను కుట్టి యుంట వేయుటయుంగల్గెనట. నేటికిని అట్లే యున్నది. ఇది పురుషుల కోటులకుంబద్ధతి

ఇక స్త్రీలకు ఎడమచేత పిల్లనెత్తుకొనుట యలవాటుగాన కుడిచేత నీకోటుఅంచులం బట్టుట జరుగుచుండెడిదట. అట్లు వారికి నీగుండీలఏర్పాటు కల్గెను. వీలగునంత వఱకు పురుషుల పద్ధతుల నుండి తమపద్ధతులను వేఱుగ గల్గుటయందు స్వాతంత్ర్యాభిలాషా ప్రపూర్ణులగు ఆంగ్ల వనితల కీకుడి ఎడమ భేదము లనుకూలించెను. నేటికి ననేక మార్పులు కోటుల యాకారములందు గల్గినను గుండీలనుంచు విధానము మారక నిలచి యున్నది.

కోటులకు చేతుల కడను గుండీ లుండుట — ఇంగ్లాండు దేశమున తొల్లింట నొకప్పుడు కోటులకు గుండీలనుంచ ప్రారంభమైన దినములలో ముందువైపునకేగాక, వెనుకను చేతులకును గూడ గుండీలం గుట్టి కన్నములం దూర్చి బిగించుటయు నొక యాదముగను, ఒయ్యారముగను తలంచెడి వారట. అనేక మార్పులు కోటులందుజరగి, పెక్కురూపములు ఏర్పాటైనను చలిదేశమునందు కొడగదగిన పొడవుతోడను, కూర్చుండినచో వెనుకభాగమున చీలి ఇబ్బంది నీయని రీతిని వెనుక నడుము నకుం దిగువభాగమున చీలికం గల్గిన మోస్తరు కోటులకు నేటికిని వెనుకను, చేతుల కడను గూడ నిరర్థకముగ నైనను గుండీల నంటగుట్టు చున్నారు. ఇప్పు డీగుండీలు కేవల లాంఛన మాత్రమేగాని కన్నమున దూర్చి బిగించుటలేదు.

కోటోపాక్సీ (అగ్నిపర్వత శిఖరము) — ఇది ప్రపంచమున నెక్కువ భయంకర ప్రమాదకరమునగు నగ్నిశిఖరము. దక్షిణ అమెరికా ఈక్వడోర్ రాష్ట్రమున ఏండీస్ పర్వత పఙ్క్తులలో తూర్పు పర్వత పఙ్క్తియం దున్నది. మంట లొకప్పుడు అర్ధమైలు దూరము ఎత్తు పైకి లేచును.

కోతము — కుష్ఠు రోగములలో నొక భేదము. ఇది తామర పల్లి కలవలె లేచునది.

కోడలు కుమారుణ్ణి కనెదనంటే వలదనే అత్తగారుండదు — ఆంధ్ర లోకోక్తి.

కోడలు గృహప్రవేశము అత్త గంగాప్రవేశము — ఆంధ్రలోకోక్తి.

కోడి(కొది) కొడియనిన ఆముదపుదీపమున వెల్గు వత్తియొక్క కాలిపోయినభాగము. ఇంకను ఆంధ్రులలో శ్రీవైష్ణవులనంబడు తెగవారిలో నుండు అంతశ్శాఖా భేదములకుం గోడి (బహువచనము కోడులు) యనిపేరు. (శ్రీవైష్ణవులు చూడుఁడు) ఇచట కోడియనిన శాఖాభేదములలో నొక భేదశాఖయని యర్థమగును.

కోడె గ్రుడ్డు పగులగొట్టుటకు గుండ్రాయికావలెనా? - ఆంధ్రలోకోక్తి

కోడిచెర్ల శ్రీనివాసకవి — ఆంధ్రకవులలో నాధునికునిగ పరిగణింపఁబడినవాఁడు. కాపురము రాజమహేంద్రవరము ఆత్రేయస గోత్రుఁడు కొండయమంత్రి పుత్రుఁడు. కాలము సరిగా తెలియదు. రచించినది శేషధర్మరత్నాకరమను పద్యకావ్యము. దీనిని శేషధర్మమని సర్వసాధారణముగ వాడుచున్నారు

కోడిజుట్టు చెట్టు — ఇదియు తోటకూరజాతిలోనిదే కాని భోజనోపయోగము కాని కలన వేఱుజాతిగ నెంచబడుచున్నది. దీనికాంగ్లమున Turk's cap అనియు, కొన్ని దేశభాగముల దీనిని చించలమనియు వాడుచున్నారు. ఇది ఎఱ్ఱతోటకూర స్తంభముంబోలియుండి కోడి తలపైనుండు నెత్తిని దానింబోలి వెన్ను వేయుటం జేసి యీ పేరు గల్గియున్నది దీని నలంకారముగ పూదోటలందు నాటుదురు. ఏటేట మొలచి చచ్చు చెట్టయియున్నది. గింజలును తోటకూర విత్తనములం బోలియేయుండును.

దీని విత్తులు లేక వేరు లేక సమూలము చూర్ణముగను, కషాయముగను జేసి వైద్యులుపయోగింతురు. లోనికిచ్చిన జఠరాగ్నిని, వీర్యమును ఉద్రేకించుననియు, ఉబ్బురోగము, గ్రంధివాతము, దగ్గు నివారించుననియు, దీని ఆకు నూరి వెచ్చజేసి కట్టిన శోథించి పుఱ్ఱలిచి వ్రణములను మాన్పుననియు, దీనిని లోనికిం దినిన గ్రహణిం బుట్టించి క్రిమిదోషములం గల్గించుననియు, గాన తినఁదగినది కాదనియు, అట్టి దోషమునకు విరుగుడు చంద్రచెక్క చూర్ణము, విరిగిచెక్క చూర్ణము, పులుసు అనియుం జెప్పంబడినది.

కోతిపిల్ల మీద మీద పందిపిల్ల బలాదూర్—ఆంధ్రలోకోక్తి.

కోదూరు వేంకటాచల కవి — ఆంధ్ర కవులలో నాధునికునిగ పరిగణింపఁబడిన వాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు, ఆపస్తంభసూత్ర కాస్యపస గోత్రుఁడు, తండ్రి పేరు శంకరయ్య, తాత పేరు ఎల్లంరాజు.

స్కాంద పురాణములోని శివరహస్యఖండమును పద్యకావ్యముగ పురాణశైలిని రచించి ముసుని, ముళువాగళు ప్రభున కంకితమొనర్చెను. మైసూరు రాజ్యము నందలి కోలారు ప్రాంతమున నీ ముళువాగళు (ములబాగుళము) నేలిన ప్రభుడాంధ్రుఁడు, కర్ణాటకులతో సంబంధములు చేసిన వాఁడు.

కోతికి అద్దముజూపినట్లు - ఆంధ్ర లోకోక్తి.

కోతికి కొబ్బరికాయ ఇస్తే ఏమి చేయగలదు? — ఆంధ్రలోకోక్తి.

కోతికిజల్తారు కుళాయి — ఆంధ్ర లోకోక్తి.

కోతిచేతికి పాము దొరకినట్లు — ఆంధ్రలోకోక్తి.

కోతిపుండు బ్రహ్మరాక్షసి— అడవి యందొక కోతికి పుండగుటచే ప్రతికోతియు

దానింబరామర్పించు నుద్యమమున నొక్కొకసారి గోళీ పదోఆకుం దెచ్చి దాని పైకి నిడుచుండును. ఈగోకడముల నుండి చిన్నకుకుపైనను పెద్ద బావిపై మానుల దుస్తరముగ బరిణమించును. అజ్ఞానులు ఆపేక్షతో చేసినపనులు బాధగా పరిణమించినతరి దానిం దెలుపుట కీయుక్తి వాడు చుందురు.

కోదండములు — కార్ముకములు చూడుడు.

• **కోనసీమ** — గోదావరి యనంబడు గౌతమీనది ధవళేశ్వరమువద్ద నాలుగుపాయలుగనై సముద్రమునం జేరెడిని. ఆనాల్గుపాయలకును సముద్రముదనుక ద్వీపములవలె నేర్పడిన ప్రదేశములకు సర్వసాధారణముగం గోనసీమయనెదరు. కోనయనిన నిట తోటలనియర్థము. ఆంధ్రదేశమునందలి కోనసీమ గోదావరీమండలములోని ఎక్కువభాగమును నగరము తాలూకాయంతయుంగల్పి కోనసీమ యనంబడుచున్నది.

ఈ ప్రదేశము గోదావరి తెచ్చిన బొండుమట్టియు, ఇసుకయుంగలిసిన గరపమట్టియుగుకతన వరి వ్యవసాయమునకుం బనికిరాక తోటలుపెరుగుటకు చాల శ్రేష్ఠమైనదిగా నెన్నంబడినది. కొబ్బరి, పోక, అనంటి, పనస, నిమ్మ, దాడిమ, వెలగ, మామిడిచెట్లు ఈసీమయందు చక్కగ పెరుగును. కోనసీమవాసులు, మండువేసవిని గొడుగక్కరలేక నెండవేళ నెంతదూరమైనను నడచిపోవునంతటి నీడ తమదేశపు తోటలవల్ల గల్గునని గర్వముగననెదరు. అనగా తోటలంత విస్తారముగ గలవనిభావము. కొబ్బరిచెట్లు గలయందు రెండువందలవఱకు కాయలుగాచునంతటి శ్రేష్ఠముగు భూమియుట గలదు. జనవరినెలయందు పనసపండ్లును ఆశ్వయుజమాసమున మామిడికాయలును తమ సీమయందు దొరకునని యచ్చటివారనెదరు. పనసలిట గొప్పజాతులు కలవట.

కోనాదిత్య క్షేత్రము — (కోనార్క సూర్యక్షేత్రము చూడుడు). ఇది ఇప్పుడు పాడుపడి, సూర్యవిగ్రహము జగన్నాథములో దేవాలయావరణమున నొకతావున నుంచంబడియున్నది. కోనార్కమును పద్మా లేక పద్మినీ క్షేత్రమనియు ననుచుండిరి.

కోనార్కము — ఉత్కళ దేశమున జగన్నాథమునుండి వాయవ్యదిశగా నిరువదినాల్గు మైళ్ల దూరమున నొకప్పుడు సూర్యక్షేత్రమై యుండినతావు. దేవాలయపుపాడును ఆంగ్లులు Black Pagoda అనెదరు. (కోన = కడనున్న, అర్క = సూర్యక్షేత్రము). ఇట చాల గొప్ప దేవళము పాడగుట యద్భుతముగ దోచెడిని. తొల్లి యిట చంద్రభాగ యను నది యుండినదని చెప్పుదురు. శ్రీకృష్ణుని సుతుండగు సాంబునకు శాపమువలన కుష్ఠరోగముగల్గ నట సూర్యప్రతిష్ఠమొనర్చి తపంబొనర్చి విశుద్ధింగల్గించుకొనెనని కల్పించిరి. ఆతావు పంజాబునందలి ముల్తానుకడనుండ నిచటికి సిద్ధపఱచిరి. దేవాలయము చక్కని పనితనముకలది. సూర్యవిగ్రహమిప్పుడు జగన్నాథమున దేవాలయావరణమున నుంచబడియున్నది. రాతిధ్వజస్తంభము దేవాలయమున కెదుట గాననగును. దీనిని ఈయుత్కలదేశ మేలిన గంగవంశపురాజులలో నేడవ నరపాలుండగు లాంగులీయ నరసింహనృపతి కట్టించెననియు, అతనిమంత్రి శిల్పశాస్త్రోనిర్మాణమును పరిశీలించుచుండెననియు నిదర్శనములు గానవచ్చెడిని. దేవాలయపుపని క్రీ. శ. ౧౨౭౮ సంవత్సరమున పూర్తియాయెనట. లాంగులీయ నరసింహుడు క్రీ. శ. ౧౨౩౮ సంవత్సరమున సింహాసనమునకు వచ్చి ౧౨౬౪ వఱకుం బాలించినవాడు. దీనికి

పద్మక్షేత్రమని పేరుండెనట. ఏపురాణమునను గానరాదు. ఐనను ఉత్కళులు శ్లో॥ వర్షాణాం భారతశ్శ్రేష్ఠో । దేశానాముత్కళస్మృతః । యస్మా ద్దాన్తేసదాస్వాంతి । కృష్ణార్కపార్వతీహరాః॥ అని గర్వముగ శ్లోకముఁజదువుదురు. ఇందు కృష్ణక్షేత్రము జగన్నాధమనియు, అర్కక్షేత్రము కోనార్కమనియు, పార్వతీక్షేత్రము వైతరణీ నదీ తీరమందలి జాజపురములోని విరజాశక్తిపీఠమనియు, హరక్షేత్రము భువనేశ్వరమనియు వారి భావము. ఇందలి సూర్యవిగ్రహము నిప్పుడు జగన్నాధములోని జగన్నాధాలయాంగణమున నొకచో నుంచియున్నారు. కోనార్కమునందలి యొక శిలాస్తంభము జగన్నాధాలయ ముఖద్వారమున నెదుట నిలిపియున్నారు.

కోనిస్కోప్ (Koniscope) — ఆకాశము, వాయువు మొదలగువాని యొక్క శీతోష్ణములను వాయువునందలి అణువుల సముదాయములను తెలుపునట్టిది.

కోనీ ద్వీపము (Coney Island) — అమెరికా సంయుక్త రాష్ట్రముల లోని న్యూయార్కు నగరమునకు చెందిన విశ్రాంతి నివాసము.

కోపయాజ్ఞ గోత్రము — జమదగ్ని వత్స ఉపగణము చూడుము

కోపర్నికస్‌పండిత సిద్ధాంతము — ఈ మహనీయుని పేరు ఎస్ట్రానోమీ శాస్త్రవిగులయందును, కాన్స్టలేషను గ్రంథములందును సుప్రసిద్ధము. క్రీ. శ. ౧౪౭౩-౧౫౪౩ కాలమునాటివాడు పోలాండుదేశస్థుడు విస్చులానదీతీరమున థార్న్పురము జన్మస్థలము. తండ్రి ధనికుడగు వర్తకుడని చెప్పబడెను. ౧౪౭౩ ఫిబ్రవరి ౧౯ జన్మతేదీగా చెప్పబడినది. క్రాకో నగరమున సర్వకళాశాలయందు, పట్టపరీక్షయందు మునను, ఇటలీదేశమునందలి రోమకపురి బోలోనా పురములందు అత్యుత్తమ పరీక్షలందునను కృతార్థుడైనవాడు. ఈయన చదివిన కళలలోనెల్ల ఎస్ట్రానోమీకళయు, గణితశాస్త్రమును ముఖ్యములు. బోలోనాకళాశాలయందు గణితశాస్త్రమును, క్రాకో కళాశాలయందు ఎస్ట్రానోమీ కళయు చదివెనందురు. అచట నీయనకు నేర్పినది జియో సెంట్రిక్ (భూమధ్యసిద్ధాంత) విధానమే నైయుండెను (భూమధ్యసిద్ధాంతము చూడుడు)

గొప్ప విద్వాంసుడగుటయు, క్రైస్తవ మతాభిమానియగు భక్తుడగుటయు, నట యుపాధ్యాయపదవియందు కొంచెముకాలముండెగాని దానిని వదలి బాల్టిక్ సముద్ర తీరమునందు ఫ్రావన్బర్గుపురపు కేథిడ్రలునందు కెనన్ యుద్యోగిగ ప్రవేశించెను.

డెన్మార్క్ భూపతికి కోపర్నికస్పండితుని గణితశాస్త్ర నిపుణతయందు, జ్యోతిష (నక్షత్ర) కళాప్రవీణతయందు బహుసమ్మానముండి ఈయనను గౌరవించుచుండువాడు. ఒకతరి నాణెములు ముద్రించుటకై గణికునితో యోచించి ఈయన యభిప్రాయము గైకొనియెనట. ఈయన పేరు ప్రతిష్ఠలు పెక్కండ్రు శిష్యుల నీతనికడ కాకర్షించుచుండెనట. క్రీ. శ ౧౫౧౪ ప్రాంతముల నైరోపాదేశముల కేలండరు సవరింపబడుటయందీయన యభిప్రాయము గైకొనబడినది

ఈ విద్వాంసుని జన్మకార్యముగ బరిశీలించి గుడించి చెప్పినది. టోలమీపండితుని భూమధ్య సిద్ధాంతము సరిగాదని లోకమునకు వెల్లడించి అంతకుపూర్వపువారగు అరిస్టోటల్ మొదలగు పండితవర్యుల సిద్ధాంతముగు హెలియో (సూర్య) సెంట్రిక్ సిస్టమను స్థిరపర్చి యొక గొప్ప జ్యోతిష్యగ్రంథమును రచించుటయై యున్నది.

దానికి ప్రతిస్పర్థులు పెక్కండ్రుంట నాల్గువత్సరములవఱకు కచ్చుపడలేదు. ఎట్టకేలకు ముద్రితమై వచ్చువఱకీతఁడు పక్షవాతరోగియై మంచముపైనుండి దానిఁగాంచి యానందించి ప్రాణములు విడచెనట. లోకమునందీతని సిద్ధాంతమును వ్యాపింపఁజేసినవాఁడు, జాన్ కెప్లరు పండితుఁడు. (కెప్లరుపండితసిద్ధాంతము, ఎస్ట్రోనోమీ, కాస్టైలేమను, భూమధ్యసిద్ధాంతము చూడుఁడు.)

కోప్టులు (Copts) — క్రైస్తవులును మహమ్మదీయులునుగ నున్నారు. ఈజిప్టుదేశపు ఆదిమనివాసులు. ఫెల్లాహీన్ (సేద్యవృత్తిగల వారు) అనఁబడుచున్నారు. వీరిలో క్రైస్తవుల మతాధిపతి అలెగ్జాండ్రియాయందున్నాఁడు.

కోబాల్టు (Cobalt) — ఇది ఒక లోహము. దీనికి Symbol Co. యనియు, Atomic weight 58.94 అనియు, Atomic number 27 అనియు, Specific gravity 8.50 అనియు, Melting point సెంటిగ్రేడు థర్మామీటరు 1500 డిగ్రీల వేడికనియు చెప్పఁబడినది. ఎఱ్ఱని ఊదాధాతువుం గల్గియుండు లోహము. గట్టిలోహము, నీటికిం జెడదు.

ఉత్తర ఒంటారియో దేశమున కోబాల్టు మండలముననిది దొరకుచుంట నీపేరు వాడుక యయ్యెను. ఇది నికెలుతో కలసి దొరకునదనియు, వెండిగనులంగు దొరకునదనియుం దెలియుచున్నది

కోబ్లరీ (Cobblery) — మరమ్మతు చేయు (Mend) కళ. కాలిజోళ్ళను మరమ్మతు చేయు గోడారిపని వానిని Cobbler అని యందురు.

కోబ్డెనిజమ్ (Cobdenisam) — Richard Cobden అను నాతఁడు ఇంగ్లాండు నందు క్రీ. శ. ౧౮౦౪ సం॥ జన్మించిన ఘనుఁడు. ఈతఁడు Free Trade అనఁగా విదేశములనుండిదిగుమతి చేయఁబడు వస్తువులపై పన్నులు విధింపఁబడరాదను సిద్ధాంతమును నమ్మి బోధించుచుండువాఁడు. ఈతని మతమునకు Cobdenism అనియెదరు. ఈరాజకీయ మతావలంబకులు కలరు గాని లేకపోలేదు.

కోమటులు — ఆర్య వైశ్యులు చూడుఁడు.

కోమకాయన గోత్రము - సాహుల గణము చూడుఁడు.

కోమోరుద్వీపములు — ఆఫ్రికా ఖండమునకుం జెందిన పండ్రెండు ద్వీపములు చూడుఁడు.

కోయజాతివారు — ఇది అడవిజాతులలో నొకజాతి. పాండవ ద్వితీయుఁడగు భీమసేనుని సంతతి వారమని వారనెదరు. వీరిం గూర్చిన గ్రంథములు గానరాకున్నను, వారి పూర్వచరిత్ర వారియాదిటుల వాడుక నందియున్నది. వీరియందు ప్రభువులకు టొరలని పేరు. ఇది ధొరయను పదమునుండి కల్గెనట. వీరికి పెద్దపులుల కధినాథుఁడగు కొర్రరాజు, బలులవలన సంతుష్టిం జెంది పంటలం బండునట్లనుగ్రహించు మామిలమ్మ యను దేవతయు, భూదేవమ్మయను దేవతయు కులదేవతలుగ జెప్పుదురు. ఆదిని వేణు చక్రవర్తి కుమారుఁడగు నిషాదుని సంతతివారు అరణ్యముల వసించుచుండ వారియందొక టొర (అధినాథున)కు ఆవనదేవతా వరప్రసాదముగ నొకసుందరాంగి యగు పుత్రిక కల్గెననియు, అక్కాలమున పాండవులు తల్లియగు గొంతియాలమ్మ (కుంతీదేవి) తో అరణ్యమున నివసించుచు అచటి యడవిజాతుల వారికేయాపదలు రాకుండ రక్షించుచుండిరట. నిషాదసంతతి క్షత్రియులగు ప్రజలను రక్షకుండగు భీమటొర (భీమసేనుఁడు) యందు గౌరవాభిమానములతో ప్రవర్తించుచుండిరట.

ఇట్లుండినతరి నధిపతియగు టొరకుమార్తెచే భూదేవమ్మ మేకబలి నర్పించు నదనున నామె వీరనాట్య మొనర్చుచుండ భీమటొర గాంచుచుండెనట. నెమలిపింఛము, గారకొమ్ములు, పచ్చికకుళ్లాయిం ధరించి, నారచీరం, బిగియగట్టి గండ్రగొడ్డలిం జేబూని, వీరనాట్యమాడు యౌవనదేవతా ప్రసాద జన్మరాలగు యౌవనవతింగాంచి భీమటొర నోహించె, నామెయు నాతని రూపలావణ్య బలముల కచ్చెరువంది యనురాగవతి యయ్యెనట. కులమువా రీబంధుత్వమున కందఱు తృప్తియులై గాన యంగీకరించి వారలకుం బరిణయ మొనర్చిరట. కులాచారము మేరకు ఆమెంగూర్చుండ నియమించి భీమటొరను వెనుక వంగొను నట్లొనర్చి కులాంగన లానపకాయ తుంబలతో యువకము లాతనిశిరముపై వాప నవి యాబాలమేని పైంబడ వివాహము పూర్తియాయెనట వారి సంతతివారె కోయజాతివారని చెప్పంబడినది.

కోయంబత్తూరు జిల్లా- దక్షిణ దేశములోనిది. చెన్నరాజధానిం జేరి యున్నది. కోయంబత్తూరు ప్రధాన స్థానము. ఇట వ్యవసాయక కళాశాల కలదు. ఈరోడ్డు పట్టణము యునుపదారి కూడలిస్థానము. భవానినది కావేరిలో సంగమించు తావున భవానీకూడల్ అను పట్టణమున్ను, అచటగల అమృతలింగ క్షేత్రమును సుప్రసిద్ధములు. కరూరు పట్టణము ఒకప్పుడీ ప్రాంత దేశమునకు రాజధానిగ నుండిన తావు

కోయిలదేశము- కోయిలుండను రాక్షసుని దేశము. వీనికి కోలుండనియుం బేరుండెనట. ఈ రక్కసుండు బలరామునిచే నిహతుండైనవాండు. రాజధాని కోయిలుపురము. ఇప్పటి సంయుక్త రాష్ట్రములలోని కోయిల పురము తొల్లింటి కోయిల పురముగ పోల్చబడినది.

కోయిల్నది — కోకిలా నది చూడుడు.

కోరమ్ (Quorum) — రాజకీయ సంబంధమునగాని, పరిపాలన సంబంధమునగాని, వర్తకసంబంధమునగాని, ఇతర వ్యాపార సంబంధమునగాని, తమ అభిప్రాయము నిచ్చు సభలందు అధమమను ఇంతమంది చేరియుండనిచో వారి యభిప్రాయము మితర సభ్యులను లేక భాగస్థులను నిర్బంధించి బాధింప నేరకుండ నొక నియమము ఆదినాసంఘపు ఏర్పాటు కాలమున నిబంధన పత్రమున నేర్పాటుచేసికొని వ్రాసికొని యుండుట పద్ధతియై యున్నది ఆ యధమపు సంఖ్య సభ్యులు కూడనిది అభిప్రాయము చెల్లదు.

ఆ అధమపు సంఖ్యకే కోరమ్ అని వ్యవహార నామము

కోరింత్ కెనాల్ (Corinth Canal)- గ్రీకుదేశపు తీరమున అథెన్సు గల్ఫు (Gulf of Athens) నుండి గల్ఫాఫ్ కోరింతు (పురము) దనుక త్రవ్వంబడిన సముద్రపు టోడలు నడుమం దగిన కాలువ.

నాల్గుమైళ్ళ పొడవు, డెబ్బది రెండడుగుల వెడలుపు, ఇరువది మూరడుగుల లోతు గలది.

కోరింత చెట్టు (డొంక) - సం ఆధాకీ, కొందఱు ఆఘాటి కాయునియు, ఖదిరవల్లీయు, దార్వీయనియుం గూడ నాడిరి దీనిని కంచెలకు (ముళ్లకంచెలుగాను) ఉపయోగింతురు. దీని వేరు, ఆకు, రసరూపమునను, కషాయరూపమునను వైద్యులుపయోగింతురు. విష దోషములను శమింపజేసి, కఫరోగము, క్రిమిరోగము, కుష్ఠరోగము, పాండురోగము, పైత్యము, శ్వేత కుష్ఠు (బొల్లి) లపై చక్కగ పని చేయునని చెప్పంబడినది. మఱియు దీని కాడల రసము (లేక పాల) పిల్లల కోరింత దగ్గును కుదుర్చునందురు.

కోరింత దగ్గు (Hooping Cough)- ఇది అంటువ్యాధి. ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు మాత్రమె సంభవించునట. ప్రాణాపాయకరమగు వ్యాధి. దీనిం గల్గించు సూక్ష్మజీవి కణికవలె నుండును. రోగితో సమీపమునం దుండుటయు, రోగి గుడ్డలు, దాహపాత్రలు, ఆట వస్తువులు సంపర్కము గల్గిన నితరుల బాలురం దీయంటువ్యాధి వ్యాపించును. నీటిమూలము నను, ఆహార పదార్థముల మూలమునను ఈ వ్యాధి వ్యాపించునది కాదని కన్గొనం బడినది. ఒకసారి యీవ్యాధి తగిలి కుదిరిన తిరిగి నీవ్యాధి అంటదు.

కుక్కలు, పిల్లులు మొదలగు పెంపుడు జంతువుల కీ సూక్ష్మజీవు లంటురోగము వ్యాపింపం జేయునని కన్గొనం బడినది. (అంటువ్యాధులు చూడుము). దీనికి టీకాలు వేయు యత్నములు జరిగెనుగాని యేమంత ప్రయోజనము గలుగలేదు

కోరింతు పురము — గ్రీసుదేశము లోని పట్టణము (గ్రీసుదేశము చూడుము).

కోరియోగ్రాఫి (Choreography)— జంగంకథలు, తందనాపదములు మొదలగు వీధి గానములు (Ballad) మొదలగువానిని రచించు కళ. నాట్యముచేయుచు పాడుటకు వీలగు పాటలు రచించుటనుగురించినది. ఇది రష్యాయందును భరతదేశమున హిందీయందును అభివృద్ధి నందినది. దక్షిణహిందూస్థానమున ఆంధ్రమున సుప్రసిద్ధము. ఇంకను ప్రాశ్చాత్యులముల ముల పాశ్చాత్యనాట్యకళ (Dance) వివరించు విద్య, లేక కళావిధానము.

కోరిలేషన్ (Corelation)- ఇది డైరక్టు కోరిలెషన్ అనియు, రివర్సుకోరిలేషన్ అనియు ద్వివిధము (చూడుడు) (స్టాటిస్టిక్సు చూడుడు).

కోరుంకోలపురము — ఏకశిలానగరము (తెలింగానాదేశము చూడుము).

కోరోగ్రాఫి (Choragraphy) —వివిధ ప్రదేశములు వివరించుట పటములు (Maps) గ్రాయు కళ.

కోర్కెలేని పెట్టు తాడులేనికట్టు- ఆంధ్రలోకోక్తి

కోర్టిస్ (Courtice) — నవీన కల్పిత నామము. ఇంగ్ల Cranmer అను పేరు Canterbury Arch Bishop స్వామిపేరు. పురుష నామము. (క్రైస్తవ నామములు చూడుము).

కోర్టుమార్షల్ (Court Martial)— పటాలములందు తత్సంబంధనేరము లొనర్చిన సైనికులను విచారించి శిక్షించు సైనిక న్యాయస్థానము.

కోర్మోజెనీ (Cormogeny)— జర్మను పదజన్యము. వేర్వేరుజాతులప్రజలు,జాతీయతలు, వీటి ఉత్పత్తి ఏర్పాట్లు వివరించి తెలుపు చారిత్రాత్మక పరిశీలన కళ.

కోర్సికా ద్వీపము — ఐరోపాఖండము నకుంజెందిన ఫ్రాంచిదేశపు ప్రభుత్వము వారిదైన యొకద్వీపము. మధ్యధరాసముద్రమున సార్డినియా ద్వీపమున కుత్తరముననున్నది (ఫ్రాన్సు దేశము, ఐరోపాఖండము చూడుము).

ఇది చాలచిన్నద్వీపము. ఎత్తుగానాపురాళ్ల కొండలమయమైనది ఎత్తైనశిఖరముననెక్కి ద్వీపముచుట్టునుండు సముద్రము చూడనగునందురు. ఇందు కలపనిచ్చు గొప్పఅడవులుకలవు. కొండలనడుమలు ప్రత్యేక ప్రపంచములవలె నుండును. వ్యవసాయము చాలతక్కువ. వాదలు వేల కొలదిచిన్నచిన్నకొండసెలయేరులుకలవు. సముద్ర

తీరములు చాలపల్లపు ప్రదేశములు, చాలఅనారోగ్యవంతములు, జ్వరములకు పుట్టినిల్లనిపించును. వేసవికాలమున సందలి ప్రజలు ముఖ్యముగతూర్పు తీరమునందు వసించువారు జూలై ఆగష్టు నెలలు తమనివాసగృహములకు తాళములువైచి మధ్య భాగమున 3000 అడుగుల ఎత్తు ప్రదేశముల కేగి వసించుచుందురు. ఆవేసవియందు నటనిద్రించుట యన మృతికి తలుపు తెరచుటయెనందురు.

కాని ఆప్రదేశములు చూడ సౌందర్యవంతములు అచ్చటచ్చటనున్న కొద్దిపాటి పొలములు, ద్రాక్షతోటలు, చెట్లుచేనులు, తంపరలు రమ్యముగ నుండును ఇటీవల ఫ్రెంచిప్రభుత్వమువారు అనారోగ్యమును జ్వరములను నిరోధించుటకు యూకలిప్టసుతోటలను విరివిగనాటించి పెంచుచున్నారు

తూర్పుతీరమున తంపరలు మొదలగుసరస్సులు ఉప్పునీటివి విస్తారముకలవు. అందు ముఖ్యమగునది దియానా సరస్సు చాలాపెద్దది సముద్రముతట్టు చిన్నమార్గముకలదు. దానియందు ౪౬౦ గజముల చుట్టుకొలతగల చిన్నద్వీపమును అందు చెట్లు తుప్పలనుగల్గి Oyster shells తో కల్పింపబడిన భూమికలది. ద్వీప మధ్యమునందుగల కొండలగుండా తూర్పునకు పడమరకు సముద్రతీరములకుం జేర్చు సన్నపు లోయలుకలవు. అట నిరుదెసలం గల కొండలు మూడు లేక నాల్గు వేల అడుగుల ఎత్తుగనుండును.

ద్వీపమున- ఫ్రాన్సు వైపునుండివచ్చు Mistral ప్రచండశీతవాయువును, ఆఫ్రికాలోని సహారా ఎడారినుండి వీచు Sirocco ప్రచండ ఉష్ణవాయువును అప్పుడప్పుడు వీచుచు చాల నసౌఖ్యముం గల్గించుచుండును.

ఈద్వీపపు పూర్వచరిత్ర కనికరము గల్గించునదిగాని శ్రావ్యమగునదికాదు. ప్రజలు మహావీరులు. తమస్వేచ్ఛకై ప్రాణములనైన విడువ సంసిద్ధులై యుండినవారు. అట్టివారు పడిన కడగండ్ల తెలుపు చరిత్ర రుచికరముగానుండదు. వీరెవ్వరిని బాధించిగాని అన్యుల ఆస్తులకాసించిగాని ఎరుగరు. అట్టివారు కార్తేజి, గ్రీసు, రోము, పైసా, జినోవా వారల దండయాత్ర ముట్టడి పరిపాలన బాధలకులోనైరి. తొలుత క్రీ పూ రెండుమూడు వందల సంవత్సరములకుం బూర్వమె కొంతకాలము కార్తేజనియనుల క్రింద నుండి అప్పుడు రోమనులక్రిందికి వచ్చెను. రోమనులనాంటి వారిప్రధాన సెటల్మెంటు దయానా సరస్సుకడనున్న అవేరియాపురము. నూరు సంవత్సరముల కష్టములు ఉభయులకు కొంతవఱకు సఖ్యములవడం జేసెను. ఒకరోమను సేనాని బట్టుకుని నిర్బంధించి బలాత్కరించి యొకసంధిపత్రమున కొడంబఱచి స్వదేశమునకనిపిరి అనేకసార్లు తిరగబడిరి. సముద్రతీరము లందు మాత్రమె రోమనులు తమయధికారము నిల్పుకొనగల్గిరి.

రోమనుల యధికారము బడద్రోచిన Goths, Vandals అనువారు తరువాత నీ ద్వీపముపై దండయాత్రసల్పిరి పిదప మూరులు (మహమ్మదీయులు) క్రీ. వె. ౭౩౦ లో దాడి వెడలిరి. క్రీ. వె. ౧౦౦౦ లో కొందఱు ఐరోపా సామంతప్రభువులు (Lords) కూడి నడుమనొక గిరిపై దుర్గము నిర్మించి యది రాజధానిగం జేసిరి. ఆకాపునకు దానినుండియె కోర్టి (Corte) అని పేరు కల్గెను. వారిపరిపాలన క్రూరమై యొత్తిడింగలదిగా నుండినందున తిరుగబాటు లధికమై వారి బలము సన్నగిలిపోయెను.

మూరులనుండి పైజాదేశస్థులు లాగుకొనిరని నిదర్శనములుకలవు. పదునొకొండవ శతాబ్దాంతముననిది జరిగియుండనోపు. క్రీ. వె. పదునాల్గవ శతాబ్ద మధ్యకాలమున నీద్వీపము Genoese

హస్తగతమాయెను. వారు క్రీ. శ. ౧౭౬౮లో ఫ్రెంచివారికి దీనిని విక్రయించి మూల్యముం గొనిరి. కాని వేఱుకారణముల ౧౭౯౩ మొదలు ౧౭౯౬ వఱకు మూడేండ్లు బ్రిటిషువారి హస్తంగతమై వారినుండి తిరుగ ఫ్రెంచివారికిం జేరిపోయి నేటికి నట్లెయున్నది. చరిత్రయందును తిరుగుబాటొనర్చిన వారినాయకులకథలతో నిండియుండుట గానఁగును.

అజాక్సియోపురము పశ్చిమతీరమున ప్రధానకార్యస్థానములున్న తావు. ఇచటనుండినట్లు చెప్పఁబడిన దర్గనిప్పుడు గానరాదు. ఇప్పటి అజాక్సియోపురము క్రీ. శ. ౧౫ వ శతాబ్దమున జనోయీస్ వారివలన నిర్మింపఁబడినది. బహుశః పూర్వపు అజక్సియోయుండిన తావునకిది దక్షిణముగా మైలుదూరమునందు కట్టఁబడినట్లు తెలుపఁబడుచున్నది. ఇండ్లు చాల పొడవైనవి. వీథిబాటల కిరుదెసలను నారింజచెట్లు, నిమ్మచెట్లు, తాటిచెట్లు నాటఁబడినవి కలవు. ఇండ్లన్నియు రంగులుపూయఁబడి కెరటములు లేని సముద్రపునీట నుదయకాలమున నద్దమునందువలె ప్రతిబింబించుచుండును. ఈ యిరోపాసల్లకల్లోలముఁ జేసివిడచిన నెపోలియన్ బోనపార్టుయొక్క స్వస్థలము, జన్మస్థానము. ఈపురమున నాయన పేరంబరఁగు వీధులు, దేవాలయములు, మ్యూజియములు, విధులందాయన విగ్రహములు మొదలగునవి కలవు. వారినివాసభవనము వేఱొకతోటయందలి విశ్రాంతిగృహము చూడందగినవి. మాడంతస్తుల భవనము. ఈయింట ఆయన క్రీ. శ. ౧౭౬౯ ఆగష్టు ౧౫ ని జన్మించెను. ఈగృహమున్న పురభాగమునకు Letitia అనిపేరు. ఇంటికి La-Maison Napoleon అనుచున్నారు. తల్లిగారిపేరు Madame Letitia. వేఱొకతోటయందలి విశ్రాంతిగృహమునకు Villa Milelli అనిపేరు. ఇందు వేసవియం దాకుటుంబము నివసించుచుండెడిదట.

బానిఫేసియో, కాల్వి, సాన్‌ఫ్లొరెంటు, బస్తియా, అజాక్సియో యనంబడునైదు కాలనీలును జనోయీసుల నాఁటివని చెప్పఁబడినది. కాల్విపురమున క్రిష్టఫర్ కొలంబసునావికుఁడు జనించినగృహముకల దని యూహింపఁదగినది. తియోడోర్ పురము, అవేరియా, పియానా, యనంబడునవి ఇతరపురములు. కోర్సికాసార్డినియాల నడుమ జలసంధికి బానిఫేసియో జలసంధియని పేరు.

కోర్స్ ఆఫ్ ఎక్సుఛేంజి – (వాణిజ్య సంబంధ పరిభాషాపదము). Course of Exchange - ఒకదేశమునందు వాడుకయందున్న నాణెములయం దింత సొమ్ము వేఱొకదేశపు నాణెములయందింత యగునని (Equivalent money) చెప్పినలెక్క.

కోర్ట్నే (Courtenay) — నవీనకల్పిత నామము. ఇందు Cranmer అను పేరు Canterbury Arch Bishop స్వామి పేరు. పురుష నామము (క్రైస్తవ నామములు చూడుఁడు).

కోలగిరి—కొడగు(Coorg)నకు కోలగిరి యనునది తొల్లింటిపేరు. మహాభారతము సభాపర్వము ౩౦ యందు ప్రశంసింపఁబడినది. ఇది కోల్వగిరి యని అగ్నిపురాణము ౧౦౯ యందు చెప్పఁబడినది.

కోలన్ (Colon) — ఇది యాంగ్లభాషా సాంగత్యమునుండి యాంధ్రభాషలోనికి తెచ్చుకొనిన యొక గురుతు. ఇది ఫుల్‌స్టాపువంటిదే. వేర్వేఱు ఊహాలను వివరించు రెండు ప్రత్యేక ప్రత్యేక వాక్యములకేదేని సంబంధమించుక గలదేని వాటిరెంటికి నడుమ నీకోలన్ ఇడుదురు.

క్రోలపర్వతపురము — ఇక్కాలమున కులియాపహాడ్పూర్ అనబడుచు బంగాళరాజ్యమున నదియా (నవద్వీప) మండలమున నున్నది. గంగానది ముఖద్వారమున తొల్లియుంట సముద్రగారి (సముద్రగతి) యనంబడుచు నుండెను. తర్వాత గంగానది ప్రవాహగతిమారి వేఱు తావున సముద్రముం జేరుచున్నది.

క్రోలపాలకూరచెట్టు — సం. అర్క పుష్పికా, పయస్యః, పోటగలా, క్షీరవృక్షః. కూర గురుత్వముగనుండి, చలవజేసి, వీర్యపుష్టి నొసంగి, వాతశ్లేష్మములను వృద్ధినొందించును. స్త్రీల గొడ్డుతనము (వంధ్యాదోషము) నివారించును. దేహపుష్టినిచ్చి, శరీరమును ముడతలు పడనీయకను, తలవెండ్రుకలు నెరయకుండగను ఆపును. స్త్రీలకు ప్రసవించినపిదప పాలుపడం జేయును. పైత్యము, మేహము, నేత్రరోగములు వ్రణములు శమింపంజేయును

క్రోలఆడితే క్రోత్రిఆడుతుంది — ఇట కోల అనగా, కోతికి విద్యనేర్పిన చేతికఱ్ఱ. (ఆంధ్రలోకోక్తి)

క్రోలాచల (పర్వత) ము — గయలోని బ్రహ్మయోనిపర్వతము. కొందఱు పరిశోధకులు పొరబడి కోలాచలము, కోలాహల పర్వతము నొకటియె నని వ్రాసిరి. కాని అది సరికాదు. రెండును వేఱ్వేఱు పర్వతములు. దీని ప్రశంస వాయుపురాణము ౧-౮గ యందు కలదు.

క్రోలాహలపర్వతము — మకుళ పర్వతము చూడుడు.

క్రోలాహలుఁడు — తండ్రి హిమవంతుఁడు, తల్లి మేనక, సోదరుఁడు (జ్యేష్ఠ) మైనాకుఁడు, భార్య శుక్తిమతి, కుమార్తె గిరికాదేవి, (ఈమె వసుమహారాజు భార్య).

శుక్తిమతీనది కోలాహల పర్వతము ప్రక్కం బడి ప్రవహించు చుండును.

విద్వజ్జన కోలాహలుఁడను పేర నింకొక వ్యక్తి యుండినటుల పుక్కిటి పురాణముల వలన దెలియు చున్నది.

క్రోల్హాత్రివారు — చోటా నాగపూరు ప్రోవిన్సు నందున్న కొండజాతి ప్రజలు. (చోటా నాగపూరు ప్రోవిన్సు చూడుఁడు).

క్రోవర్డేల్ (Coverdale)- నవీన కల్పిత నామము. ఇంకు Cranmer అను పేరు. Canterbury Arch Bishop స్వామి పేరు. పురుష నామము. క్రైస్తవ నామములు చూడుఁడు.

క్రోవలె గోపరాజు కవి — ఆంధ్ర కవులలో నాధునికులంనుపరిగణింపఁబడినవాఁడు. ఆరువేలనియోగి బ్రాహ్మణుడు, హారితసగోత్రుఁడు, తండ్రిపేరు కసవరాజు, తల్లిపేరు కామాంబ, తాతపేరు గోపరాజు. కసవరాజు వేముగల్లు పురాధీశ్వరుఁడగు మల్లరాజాస్థానమున మంత్రిగ నుండెనట. ఈతఁడు రచించినది "ద్వాత్రింశత్సాలభంజిక" పద్యకావ్యము. ఇది ముప్పది రెండు కథలు విక్రమార్క సింహాసన సంబంధమైనవి.

క్రోవాపరిశ్రమ — హిందీభాష యందు కోవా యనంబడు దానిని వంగభాష యందు ఖోయా యనెదరు. అగ్నిపై పాలం గాచుచు దానయందలి జలపదార్థము నావిరిగ నెగిరిపోవం జేసిన నాయగ్ని తప్తమైన క్షీరములు చిక్కఁబడి గట్టిపడిన రూపమే కోవా యనంబడును. దీని నినుప బాణలియం దడేపనిగ కలియఁబెట్టుచు చేయుదురు. ఈ స్థితియందు క్షీరములు చెడిపోవక చాలకాలము నిల్వయుండును.

మఱియు కోవా, పెరుగు ఇతారములు చేయు నుపయోగించును. తాజాపాలం గాచి చేసిన కోవా మిగుల రుచ్యమై చిరకాలము నిల్వయుండఁజాలును. వర్తకపు లాభమునకుఁగాను మైదాపిండి, ఆరోరూటు పిండి మొదలగునవి దీనికిం గల్పుదురు గాని దాని రుచిం దగ్గిపోవఁజేయును. చిరకాలము నిల్వయు నుండక చెడిపోవును.

కోవాయందు క్షీరములందుండు ద్రవ్యము లన్నియు నుండుఁగాని వాటి వాటి భాగముల పరిమితియందు మార్పు గల్గును. పాలయందలి యోగ్యతలంబట్టి కోవాయందలి రుచులుండఁదగిని.

కోవిలదుంపచెట్టు — శింగాడాదుంప (శింగాణాదుంప). దీనిదుంప వైద్యోపయోగమైనది. సం త్రికోణ, జలకంద, శృంగాట, త్రికోణఫల, శింగాడాదుంపయని వాడుకయుం గలదు. కొన్నితావుల పరికెగడ్డయందురు. మలబద్ధముగల్గించి వాత, పైత్య, శ్లేష్మములను ప్రేరేపించుననియు త్రిదోషకరమైనదనియుం జెప్పఁబడినది. అపథ్యమై దోషయుక్తమైనది

క్రోశన గోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు

క్రోశములు(నంచి లేక తిత్తి)ఐదు- వాసుదేవమననమునందు ౧. అన్నమయకోశము (స్థూలశరీర సంబంధము), ౨. ప్రాణమయకోశము, 3. మనోమయకోశము, ౪. విజ్ఞానమయకోశము (ఈ మూడును సూక్ష్మశరీర సంబంధములు), ౫. ఆనందమయకోశము (కారణశరీరసంబంధము). వాసుదేవమననము వేదాంతశాస్త్రగ్రంథము.

క్రోశానది — కమస్వతి చూడుఁడు.

క్రోశిలానది — తొల్లింటి కుటికానది చూడుఁడు.

క్రోష్ఠు (చంగల కోష్టు లేక చంగల్వ కోష్టు) — లా. **Aplotaxis Auriculata** అరియు, **Sausseerea Lippa.** ఆంగ్ల **Costus**. సం. కుష్టం, కుష్టః, పాకులం, వారిభద్రకం, వారిభవ్యకం. ఇది వేరు. దీనిచూర్ణమును కషాయమును ఆయుర్వేద వైద్యులు ఉపయోగింతురు లోనికిచ్చిన వేడిచేసి త్రిదోషములను శమింపజేయుననియు, దోషజ్వరము (**Typhus fever**) నడంచుననియు, కుష్టురోగము, దురదలు, మూలవ్యాధి, విషదోషము, విసర్పి, సర్వజ్వరముల నడంచి నివారించుననియు, దేహమునకు బలము, పుష్టి, వీర్యమునకు బలముం గల్గించుననియుఁ జెప్పబడినది

క్రోష్ట గోత్రము — ఔతథ్య ఉపగణము చూడుఁడు.

క్రోసారికాదేశ ప్రభుత్వము — మధ్య అమెరికాఖండ ప్రజా ప్రభుత్వము. ఇరువది మూడువేల చతురపు మైళ్ళ వైశాల్యమనియు, ఐదు లక్షల జనసంఖ్య యనియుం జెప్పఁబడినది.

క్రోస్టారీకా ప్రజాపరిపాలన దేశము (Costa Rick Republic) — ఇది మధ్య అమెరికా యందున్న ప్రజాస్వపరిపాలన దేశము. ౨౩,౦౦౦ చతురపు మైళ్ళ వైశాల్యము కలది. ఇందు ఇంచుమించు ౨,౫౦,౦౦౦ జనులు వసించుచున్నారు. కోస్టారీకాపురము ప్రభుత్వ స్థానముండిన తావు. (మధ్యఅమెరికా చూడుఁడు).

క్రోహలగోత్రము — శాండిలగణము చూడుఁడు. సాహులగణము చూడుఁడు.

క్రోశ్వరనాగము — తొల్లింటి క్రమసరస్సు మత్స్యావతార స్థలము. కాశ్మీరదేశము చూడుఁడు.

క్రోస్టలాండు ప్రోవిన్సు-ఆస్ట్రియా దేశము చూడుఁడు.

కోహినూర్ వజ్రము — ఇది గోదావరి నదియందు దొరకినదనియు నందురు. మఱికొందఱిదియె శ్రీకృష్ణుం భ్రమియింపంజేసిన శమంతకమణి యనియుంగూడ గోదావరీ నదీతీరవాసు లనుటయుం గలదు. కాని దీని పూర్వచరిత్రం గూర్చిన నిదర్శనము లేనియుం గానరావు. ఎట్లైనను కొన్ని వేల సంవత్సరములకు ముందది గానోపు. ఎట్లట్లో మాళవదేశమునకుం జేరి ఆయధిపతియుండి క్రీ. శ. ౧౩౦౪ లో మొగల్ సామ్రాజ్యాధిపతుల వశమయ్యెను. ౧౭౩౯ లో పారశీకుండును, పరాక్రమవంతుండు నగు నాదర్షా హస్తగతమై అతనిచే కోహినూరని నామముం బడసెనట. కోహినూరనిన తేజోమయ పర్వతమని అర్థనభావ యందర్థము. (కోహి=పర్వతము, నూర్=వెలుతురు).

నిదర్శనములు లేకున్నను ఈరత్నము నాదర్షా హస్తగతమగుట కొకగాథ కర్ణాకర్ణికగా దేశమునందు వ్యాపించినది కలదు. అద్దానినట వివరించుట సమంజసము. కోహినూరు వజ్రము మహమ్మద్ షా వశమునం దుండెడిదట. ఆయన దీనిని వీడక తన తలపాగాయం దెప్పుడుంచుకొను చుండువాడట. వీరియుభయుల కొకతరి నొకగొప్ప విందు జరుగుచుండ నామహానీద సమయమున నవరత్న ఖచితమై గొప్ప మాత్రికమణి విరాజితమైన నాదర్షా మహమ్మదీయ మతాచారమైన పద్ధతి మేరకు నాదర్షా తనస్నేహమును సైత్రిం బ్రకటింప నిండుసభయందు తనకిరీటమును మహమ్మదు శిరమునందిడి యాతని పాగను తనతలపై నుంచుకొనెనట. మహమ్మదు తెలిసియో తెలియకయో చేయునదిలేక యూరకుండ నయ్యెనట.

ఇట్లు కొంతకాలమునకు కోహినూరురత్నము రంజితుసింగు (సిక్కుల చక్రవర్తి) హస్తగతమై ఆయన తరువాతి ప్రభువునకుం జేరి క్రీ. శ. ౧౮౪౯ం లో సిక్కు సామ్రాజ్య పతనముతో ఈస్టిండియా కంపెనీవారి సైనికులగుండా కంపెనీవారి వశమాయెను. కంపెనీవారి యుద్యోగియగు డల్హౌసీ ప్రభువు విక్టోరియా మహారాజ్ఞీ గారికి సమర్పించెను. అప్పటికే యది సానంబట్టంబడియుండి ౧౮౬ రతుల తూనికంగల్గియుండ నదియధికమగు బరువుగ నుంటయు ఎక్కువ నేర్పరులగు ఆంగ్లపనివాండ్రచే సానంబట్టబడక యుంటయుం దలంచి గాజోలు నద్దానిని విక్టోరియా మహారాజ్ఞి ౧౦౬ రతులకుం దగ్గియుండునటుల తిరిగి సానంబట్టించి తమసామ్రాజ్యపుం గిరీటమున మకుట స్థానమున బిగింపించి ధరించుచుండెను. నేటికిని బ్రిటీషు సామ్రాజ్యపు కిరీటమునందె యుండియున్నది. దీనిచరిత్రయుం దింతవనుకం గోహినూరెవ్వరి చేతను అమ్మంబడలేదు; కొనంబడలేదు.

క్రోహిహాశాఖ క్షత్రియులు — ప్రమారశాఖ క్షత్రియులు చూడుడు.

కోక్ష గోత్రము — ఉపమన్యుగణము చూడుడు.

క్రొయేటియా హంగేరీదేశము చూడుడు.

క్రోకెట్ ఆట (Croquet) — ఈయాట నొక గడ్డిమైదానముపై ముప్పదియైదు గజముల పొడవును, ఇరువదియెన్మిది గజముల వెడల్పును గల రంగప్రదేశమున ఆడుదురు. ఈ రంగప్రదేశమునకు మూలలందు కెంపుడాలువై చెదరు ఎఱుపు, నలుపు, ఊదారంగు, పసుపుపచ్చ నాల్గురంగుల నాల్గు బంతులను పొడుగాటి చేతికఱ్ఱలం బోలిన యాటపరికరములతో నాడుదురు. ఈ యాట కఱ్ఱలకు Mallet లని పేరు. బంతుల అడ్డు కొలత ౩¾ అంగుళములుగ జెప్పంబడినది. ఒక కొన నుండి రెండవకొనకును, అటనుండి తిరుగ మొదటి

కొనకును బంతులంగొట్టుచు నడపు మార్గముల కిరుదెసలను భూమిపై పండ్రెండంగుళముల పొడవుగ దిగగొట్టు కొయ్యలకు Hoops అనియు, కడలందు గురుతులుగ దిగగొట్టు కొయ్యలకు Pegs అనియు గురుతులు. పెగ్సు భూమిపై అడుగున్నర యుండునటుల దిగగొట్టఁబడిన కొయ్యలు. ఇందు నిరుకక్షులుగ ఆటకాండ్రు ఆడుదురు. ఎఱుపు, పసుపురంగుల బంతుల నొకకక్షవారును, ఊదా నలుపురంగుల నొక కక్షవారును గైకొని యాడుదురు. ఈ యాటకు నిబంధనలు, విధులు విస్తారముగగలవు. వాటిం జక్కగ గమనించవలసియుండును.

క్రోడ దేశము — కోడగు దేశము చూడుఁడు.

క్రోధన (క్రోధిన) గోత్రము — ఉపమన్యుగణము చూడుఁడు.

క్రోధము — (Indignation) ఒకప్పుడు మరుగుపడియుండియు భరింపరాని దయ్యేనేని ఒకప్పుడు మనస్సును కలవరపరచును. శరీరమునందొకవిధముగా ప్రవహించుచున్న రక్తమకాత్తుగానాగి ఎక్కువయైనిలచి అతిత్వరితముగ మేనబర్వెడ నారంభించును అట్టితరి నాడియు త్వరితగతిం గొట్టుకొనసాగును. రక్తము ఎక్కువవేడికలదగును శరీరమున సామర్థ్యము కొంత ప్రకోపించుటం జేసి శరీరమును కొంత వేడి యెక్కును. ఇట్టితరిని వర్ణించి జెప్పుచో "My blood boils" అందురు. కాని రక్తము నిజముగా Boiling point వేడికి రానేరదు.

క్రోధవశ—దక్షప్రజాపతి కుమార్తెలలో నొకతె. కశ్యపుని భార్య

క్రోనోగ్రాఫీ (Chronography) — కాలమును అప్పటికి జరిగిన సంగతులను వ్రాయుట కొల్లింటివారెఱిగినపనియె. దానిని History అనుటయుంగలదు. అట్లు వ్రాయు నాతని చరిత్రకుండని (Chronographist) అనియెదరు వ్రాయగలుగు నేర్పును లేక వ్రాయు విద్యకు Chronography అనిపేరు వ్రాయఁబడిన చరిత్ర గ్రంథమును Chronograph అనియెదరు.

క్రోనోఫర (Chronopher) — కాలమును నిష్కర్షగ కొలుచు పరికరము. ఇది Electricity బలమువలన Time signals ను తెల్పెడిపరికరము. (Chronometer చూడుఁడు).

క్రోనోమీటర (Chronometer) — కాలమును నిష్కర్షగ కొలచుపరికరము. ఇది గుఱ్ఱపుపందెములు, మోటారుపందెములు, నాడి కొట్టుకొనుట మొదలగు పనులయందెంత స్వల్ప కాలపరిమితినైనను స్పష్టముగా దెలుపును.

క్రోనోలాజీ (Chronology)—ఆయా కాలములందు జరిగిన సంగతులకు కాలములం గుదర్చుకళ. కాలములంబట్టి వరుసగ జరిగిన సంగతులను గుదిర్చి వివరించునేర్పు. కాలము (సంవత్సర, నెల, తేది, గంటలు మొ) క్రమముగ వరుసగ నుండునటుల జరిగిన పనులను వరుసగ నమర్చుకళ. ఇట్లమర్చబడిన వరుసకు Chronological order అనియెదరు. ఈ విద్యకు Chronology అనిపేరు.

క్రోన్స్టాట్ కెనాల్ (Kronstadt Canal) — రష్యాదేశములోని ఓడలు నడచుటకుం ద్రవ్వఁబడిన ఓడలకాలువ. పదునారు మైళ్లు పొడవు. నూటయేబది అడుగుల వెడలుపు. ఇరువది అడుగులలోతు గలది. ఇది లినిన్గ్రేడు పురమునకు నోడలు పోవునటుల త్రవ్వంబడినది. యిందు మొదటిపదిమైళ్లునివానదిం ద్రవ్వి లోతుగ జేసి ఇందు కల్పియున్నారు. తక్కిన భాగము త్రవ్వంబడినది.

క్రోనోస్కోపు (Chronoscope) — కాలమును నిష్కర్షగ కొలుచు పరికరము. ఇది ఎంత స్వల్పాతిస్వల్పకాలభాగమునైనను నిష్కర్షగ దెల్పెడి పరికరము. (Chronometer చూడుము).

క్రోమియమ్ లోహపుపూత పరిశ్రమ (Chromium) — విద్యుచ్ఛక్తి సహాయమున జేయబడు మరియే యితర లోహపు పూతయును, క్రోమియం పూతయంత ప్రతీతిని గాంచి యుండలేదు. కొన్ని సంవత్సరములకు పూర్వము ఈ Chromium లోహమునకు వర్తక ప్రాముఖ్యతయే లేదు. అమెరికా ఖండమునందలి Sargeant అను నొక మహానుభావుడు ఈలోహపు టుపయోగమును చూపించి Electro-plating చేయువారి కన్ను విప్పెను. అతి స్వల్పకాలములో నిపుడు దాని గిరాకీ యపరిమితమై పోయినది. ప్రతి వస్తుశాపు (కర్మాగారము) లోను నిపుడు Chromium Solution ఉపయోగింపబడుచున్నది. దీని సాహాయ్యమున Electro-plating లో క్రొత్తక్రొత్త పద్ధతులు కనిపెట్టబడు చున్నవి.

Chromium లోహము నుపయోగించు వివిధ రీతులు - ఈలోహమున కింత ప్రాముఖ్యత కలుగుటకు ప్రకృతి సిద్ధములైన దీనిమూడుగుణములు కారణములు.

౧. ఒక్క Hydrochloric Acid వలనగాని, మరి యెట్టి పరిస్థితుల యందును ఈలోహము త్రుప్పు పట్టదు.

౨. అంగారార్థము మెఱుగు పెట్టుటకు అందలి యవ్యాతియనుగు లేటు

3. ఇదివఱకు కనిపెట్టబడిన లోహములలో దేనికిం లేని గట్టిదనము.

ఇండ్లయందు సాధారణముగా నలంకరించుటకు వాడుక చేయబడు నద్దపు చట్రములు మొదలగు ప్రతి వస్తువుయును ఈకాలములో Chromium Plating చేయబడు చున్నది.

స్వయంచలనముగల ప్రతి యంత్రముయొక్క భాగములును, ఉపభాగములును తప్పనిసరిగా క్రోమియం పూత పూయబడుచున్నవి. దాను వలన నరుగుదలమాట యటుండగా గీటు మాయుటయైనను కలుగబోదు. అనగా మెఱుగొంతమాత్రము పోదన్నమాట.

ఈ లోహములో కేవలము మెఱుగు మాత్రమేగాక మన్నికయుగూడ గలదు. స్వయంచలన యంత్రములయందలి Bumper బారులకును, Radiator లకును, Lamp లకును ఈ కారణము చేతనే తఱుచుగా Chromium పూత పూయబడుచుండును. ఇంజనీయరింగునకు సంబంధించిన సున్నితములైన యంత్రముల భాగములగు Ganges మొదలగువానికి ఏమాత్రమయిన నరుగుదల లేకుండ కాపాడుటకై క్రోమియంపూత పూయబడును. అందువలన వాని నిర్దిష్టప్రమాణములయందు నూలివాసియైనను అరుగుదల కలుగనేరదు.

రబ్బరు తయారుచేయు పరికరములకు Chromium పూతపూసినయెడల Vulcanization విధానమునందు ప్రయోగింపబడు రసాయనికవస్తువుల సంయోగమువలన నెంత మాత్రము ప్రమాదము గలుగదు. చిన్నచిన్న సీసాలను అసంఖ్యాకములుగా తయారుచేయు ఉక్కు అచ్చుదిమ్మలకు Chromium పూత పూసినయెడల వానికి మరి చలనముండదు. Chromium పూత వెండిపూతవలెగాక ధృవముగా నుండిపోవును.

క్రోమియమ్‌పూతకు ద్రావకము చేయువిధము - Chromium Plating Solutions తయారు చేయుటకు పలువిధములగు మార్గములు గలవు.

గాని సార్జెంటుగారి స్వంతయోగ మీక్రింద వివరింపబడినది:-

Chromic Acid	40 oz	250 grms
Sulphuric Acid	0·4 oz	2·5 grms
Distilled water	1 gallon	1 litre

ఇందులో Chromic acid నకును Sulphuric acid నకును గల పాళ్ళు ముఖ్యముగా గమనింపదగినవి. పాళ్ళు భేదించిన యెడల ద్రావకము బలహీనమయిపోయి ఫలితము తృప్తికరముగా నుండదు. దీనికి కారణము నిరూపింపజాలముగాని అనుభవమువలన తెలిసిన రహస్యమిది. Solution ను అప్పుడప్పుడు Test చేసిచూడగా Sulphuric acid అధికముగా నుండినట్లు కనుగొనబడుచున్నది. అప్పుడు Lead Chromate వేసి కలియబెట్టినయెడల Lead Chromate + Suphuric acid = Lead Sulphate + Chromic acid అగును. Lead sulphate ద్రావకములో కరుగనుగావున క్రిందికి దిగిపోవును. ఏవస్తువు నెంతమట్టున కుపయోగింపవలెనో తెలిసిన రసాయనిక శాస్త్రజ్ఞానము కలవానిచేతనే యీపని చేయింపవలయును.

సర్వసాధారణముగా పై Solution నే ప్రస్తుత ముపయోగింపబడుచున్నను కొంతమంది పరిశ్రామికులు గాలను 1 కి 50 మొ॥ 60 అవున్సుల క్రోమిక్ ఆసిడ్ గల ద్రావకము నుపయోగించుటయే యుక్తమని చెప్పుచున్నారు. ఇందువలన మరికొంత వ్యయ మగుటప్ప మరియేవిధియు ప్రయోజనము లేదని మరికొందఱభిప్రాయపడుచున్నారు.

అందుచే Plating చేయువారు తమ యనుకూల ప్రతికూలములను కొంచెము కొంచెము రెండు రకముల Solution తోడను, Experiment చేసి చూచుకొన వలసినదేగాని, ఉపదేశముల వలన లాభము లేదు.

Solution మెంటెయిను చేయు మార్గము- Solution పరిశుభ్రమైన ద్రావక స్థితి (Liquid state) లో నుండునట్లు ప్రమత్తులయి చూచుచుండవలయును. ఎందుకనగా ద్రావకములో గరగని వస్తువు లందులో జేర్పబడు చున్నవి. అంతే గాక Chromic acid న్కు, Sulphuric acid న్కు కలుపు పాళ్లలో కొంచె ంచ్చు తగ్గులు కూడ నంగీకరింపబడు చున్నవి.

తక్కిన వస్తువు లన్నిటికన్న Chromic acid ఇందు ప్రధానమయినది. దీని ధర్మమును బట్టియే Solution పని చేయుచున్నది.

ఈక్రింద వివరింపబడిన పట్టీనిబట్టి యేపనికి నేసమయము నందు ఎంత Chromic acid ఉపయోగింప బడవలెనో వ్యక్తమగును.

Beaume	Sp. G	Grs. per litre	Oz. per Imp. Gal
10	1.07	100	16
11	1.08	114	18.2
14	1.10	143	22.9
16	1.12	171	27.4
18	1.14	200	32
20	1.16	229	36.6
21	1.17	243	38.9
22	1.18	257	41.1
23	1.19	272	43.4
24	1.20	288	46.1
25	1.21	301	48
26	1.22	316	50.6
27	1.23	330	52.8
28	1.24	345	55.2
29	1.25	360	57.9

ద్రావకము Chromium deposition కొఱకుపయోగింపబడు నపు డ Temperature లో కొంత యొఱిచైపోక తప్పదు.

ఈనష్టము భర్తీచేయుట కడప దడప కొంచెము కొంచెము జలము చేర్చు చుండ వచ్చును.

కావలసిన తొట్టెలరకములు- స్వల్పద్రావక ముతో చేయు పరిశోధనవిధానములకు గాజు తొట్టెలుగాని, రాతితొట్టెలుగాని చాలును వ్యాపారార్థమై భారీగా తయారుచేయవలసివచ్చి నపుడు లోహనిర్మితమయిన పెద్దబాణలి కావలసి యుండును. మృదువయిన యినుపబాణలి మేలు. మృదువైన యినుపరేకులను కాచి గట్టి (Weld) చేసి యీబాణలి తయారుచేయవలెగాని రివెట్ చేయుటగాని, బోల్టుచేయుటగాని పనికిరాదు. పెనములోనికి వేడిపేటినిగాని, ఆవిరినిగాని పంపు టకు అతుకబడు పైపులు మొదలగునవి కూడ కాచి సాగగొట్టి యతుకవలసినదేగాని రివెట్ చేయరాదు పెనములో పోసినవెనుకనే ద్రావక ముడికింపవలసివచ్చునుగాన ఉక్కుచట్రముమీద గాని, ఇటుకల పొయ్యిమీదగాని పెనమునర్పం బడియుండవలయును. టెంపరేచర్ నిలుచునట్లు చేయుటకు సరియైనయమరికకూడ నుండవలయును.

టెంపరేచర్- Solution యొక్క Temperature చూచుకొనుట కూడ చాల ప్రధాన మయినది. Solution చల్లారిపోయిన యెడల అడుగున ముద్దగట్టుకొనిపోవును. తరువాత దానిని సరియైన స్థితిలోనికి దెచ్చుటకు చాల వ్యయ ప్రయాసములు కావలసియుండును ఇది కేవలము Electro-plating నకు మాత్రమేగాక కార్యాం తరములకు గూడ కావలసివచ్చును ఉష్ణద్రావక మున పలుచనయినట్టియు, సున్నితమైనట్టియు పూతపట్టును.

Deposit అనగా అడుగునకు దిగు వస్తువు లలోమూడురకములుగలవు ఇవిపరిస్థితులనుసరించి మారుచుండును. ప్రవహింపజాలినంత సాంద్రత కలిగిన ద్రావకమువలన తెల్లని తేటగల పూత (Deposit) కలుగును. ఈపూత మిక్కిలి పలుచగా నుండును. దీనికి వర్తకప్రాముఖ్యతలేదు. ద్రావకమునందలి సాంద్రత యధికముచేసినయెడల పూత కాంతివంతముగను, గట్టిగను, జిగ జిగ లాడుచును మెఱుగుబెట్టవలసిన తరవాయిలేకుండ సిద్ధమైయుండును ఇంతకు సాంద్రతమరికొంచెము అధికముచేసినయెడల, అనగా ద్రావకము మఱింత చిక్కగా తయారుచేయబడినయెడల మోటయిన పూతయుంటును. తరువాత దానిని మెఱుగుబెట్టి తేటుతెచ్చుకొనవలయును.

పనిలో చాకచక్యము- Plating పని ప్రత్యేకమయినవిధానములుకలిగియుప్రమత్తతతో నాచరింపబడ వలసినదని యిదివఱకే చెప్పి యుంటిమి. అది మనముపయోగించు ౧. కరెంటు Density బట్టియు, ౨. Throwing power ను బట్టియు, 3. అందువలన వచ్చు Gas యొక్క పరిమాణమును బట్టియు నుండును.

క్రొమియమ్ లోహముపై ఇతర లోహముల పూత సాధారణముగాపట్టదు. అల్యూమినియమ్ లోహమునకున్న కారణమే దీనికిని గలదు.

క్రోమోగ్రాఫీ (Chromography)

నకళ్లు చేయుటకు ఒకయంత్రము కలదు దానిచే భూపటములు, రేఖలు మొదలగు చిత్రములు అదే కొలతలకుగాని, ఎక్కువ కొలతలకుగాని, తగ్గించి గాని నకళ్లు గీయునగును దానికి Chromography instrument అని పేరు. దాని పనిచేయునేర్పు లేక విద్యకు (కళకు) Chromography అని పేరు.

క్రోమో లిథో గ్రాఫి (Chromo-lithography)

— పలుచని రాతి పలకలపై చిత్రింపబడిన వాటి మూలమున గాని, అల్యూమినియమ్ రేకులపై చిత్రింపబడిన వాటి మూలమున గాని భూపటములు

(Maps) రంగుల బొమ్మలు, రంగుల చిత్రములను ముద్రింతురు. అట్లు ముద్రింపఁబడిన దానికి Chromolithograph అని పేరు. ఆవిద్య (కళ) కు Chromolithography అని పేరు.

క్రోమ్ టానింగ్ (Chrome Tanning)— తోలు పరిశ్రమ చూడుఁడు.

క్రొవ్వొత్తి (Candle) **కాలుట** — క్రొవ్వొత్తులు, పేరాఫిన్ లేక స్టియరైను అను పదార్థముల (Paraffin or Stearine) తో క్రొవ్వుం గలిపి చేయుదురు. వీటిని మైనపు వత్తులనియు నందురు.

క్రొవ్వొత్తి యందు నడుమ గుండా నుండు వత్తినిముట్టించుమేని గాలినుండి కొంచెము ఆక్సిజెనును లాగుకొని వెలిగి కొంచెము వేడిం గల్గించును. ఆవేడికిం గ్రిందనుండి పేరాఫిన్ కొంచము కరఁగి చిన్న నీటిచెలమవలె నేర్పడి ఆకరగిన ద్రావకమునే ఒత్తిద్వారా పైకి పీల్చుకొను నట్లొనర్చును. అపైకి పీల్చఁబడిన స్టియరైను ద్రావకము వేడివలనదగ్ధముగ నగుచు నావిరిగను గాస్ (Gas) గను మారి కాలి ఆక్సిజెనును లాగికొనుచు దీపముగ వెలుఁగుచుండును. దీనిని క్రొవ్వొత్తి వెలుఁగు చున్నదని తలంతుము. స్టియరైన కాలుచున్న కొలదియు అనుగునకు దిగుచున్న కొలదియు వత్తికాలి పైనుండి రొయ్య (Ashes) గ నగుచు దీపము క్రిందికి దిగుచుండును. ఇట్లు క్రొవ్వొత్తి యంతయుం గాలి పోవును.

క్రోష్టుకి గోత్రము — గర్గ ఉపగణము చూడుడు.

క్రోష్టు గోత్రము — నిధృవగణము చూడుఁడు.

క్రోష్టువు — చంద్రవంశ క్షత్రియుఁడు. తండ్రి యదుమహారాజు. సోదరులు సహస్రజిత్తు, నలుఁడు, రిపుఁడు. పుత్రుఁడు, వృజనివంతుఁడు.

క్లోరిక్ ఆసిడ్ (Chloric acid) — $HClO_3$) గురుతుగ ఆంగ్లరసాయన వేత్తలు దీనిని Oxy-acid of Chlorine అనియెదరు. క్రీ. శ. ౧౭౮౬ లో Mr. Berthellet అను నాయనచే కనిపెట్టఁబడెనట. ఇది Powerful oxidising agent అని చెప్పఁబడినది.

క్లోరిన్ వాయువు— హైడ్రోక్లోరిక్ ఆసిడ్ (Hydro-Chloric acid) ను విద్యుచ్ఛక్తిచేత, భేదించుటంజేసి బయల్పడిన ఒకవాయువు. పరిశీలకుఁడు, సర్ హంఫ్రీ డేవీప-డితుఁడు. (హంఫ్రీ డేవీపరిశీలకుఁడు చూడుఁడు.) దీనిని సోడియము ధాతువుతో సమ్మేళనమొనర్ప లవణము (ఉప్పు) ఏర్పడును. (సోడియము చూడుఁడు.)

క్లోరీమీటర్ (Clorimeter) — రంగుయొక్క దట్టముందెల్పు పరికరము.

క్లోరైన్ (Chlorine) - గాలిరూపమున నుండు Element పదార్థము. క్రీ. శ. ౧౭౭౪ సం॥ కనిపెట్టఁబడినది. Symbol is Cl. అనియు atomic weight ౩౫.౪౬ అనియు atomic number ౧౭ అనియు చెప్పఁబడినది. ఇది Sodium, Potassium, Manganese లతో కలసి దొరకునది. Sodium chloride అనంబడునది దేశవాళి ఉప్పు (సముద్రలవణము). పొటాషియమ్ క్లోరైడ్ ఉప్పుగనులలో సైంధవలవణముతో కలసి దొరకును.

క్లోరోఫారమ్ (Chloroform) — దీనిని Trichloromethane అనియు నందురు. దీనికి $CHCl_3$ గురుతుగ చెప్పఁబడినది. క్రీ. శ. ౧౮౩౧లో Mr. Liebig అను వానిచే

గనిపెట్టఁబడినది. పిమ్మట దీనిని Sir James Simpson అను వారు చాల విధముల వాడుక లోనికి దెచ్చిరి.

క్రోష్ట్రః క్వచనీరాజనా ఇతిన్యాయము — నక్క ఎక్కడ మంగళహారతి ఎక్కడ? అని యర్థము. అన్వయతలేదని భావము. నక్క యెక్కడ నాకలోక మెక్కడ యనెడి తెలుఁగుసామెత కిదియె యర్థము. ఈ సందర్భమున ఏనుఁగలు, గుఱ్ఱములు ఆయుధములు యుద్ధపరికరములుగ పూజింపఁబడును. కాని లొట్టిపిట్టల కాయర్హత లేదని దానినారాధింపరనియొప్పుగునది. అనర్హతం దెల్పుచు హేళనగా నీన్యాయమును వాడుచుందురు.

కౌండస్యగోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు

కౌండాయన గోత్రము — గర్గ ఉపగణము చూడుఁడు.

కౌండాయన గోత్రము - భరద్వాజ ఉపగణము చూడుఁడు

కౌండిన్య గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు

కౌకసాది గోత్రము -- పరాశర గణము చూడుఁడు.

కౌకాక్షి గోత్రము -- భరద్వాజ ఉపగణము చూడుఁడు.

క్రాకుల్య గోత్రము — కధ లేక కధ్య గణము చూడుఁడు

కౌక్రోల్య గోత్రము — కుండిన గణము చూడుఁడు.

క్రౌచహుండి గోత్రము - జమదగ్ని వత్స ఉపగణము చూడుఁడు.

క్రౌజలి గోత్రము - గర్గ ఉపగణము చూడుఁడు.

కౌటకద్వీపము (కటద్వీపము) — దీని నిప్పుడు కట్వా యనుచున్నారు బంగాళమున ... నున్నది. ఇటఁజైతన్య దేవుఁడు Density బట్టియు, ... అయను సన్యాసికడ ఆశ్రమస్వీకారము నంది దండిసన్యాసి యయ్యెను. ఇదిచైతన్య వైష్ణవుల యాత్రాస్థలమై యున్నది కట్వాయొక్క తొల్లింటిపేరు కౌతకనగరమని యుండెనట రానురాను మార్పులు కల్గెనట.

కట్వానుండి ౪ మైళ్ళ దూరమున నుత్తరముగానున్న జహామత్పూరు నివాసియగు కృష్ణదాసకవి రాజుగారు చైతన్య చరితామృతమును రచించెను (కటద్వీపము చూడుఁడు). మూర్షడాబాదు నవాబుగ నుండిన మూర్షిద్కులీఖానుఁడు తనపేరిట (నీకౌతకనగర క్షేత్రమునకు) మూర్షిద్గంజని క్రొత్తనామమునిడి ఫర్మానా అనుగ్రహించెనటంగాని అది వాడుకనందలేదట. చైతన్యదేవుని తలవెండ్రుకలు లోకదేవస్థానమున భద్రపర్చఁబడి యున్నవి. మఱియు నాయన యాకార మొకతాపునదాదూరను గ్రామమునభద్రపర్చఁబడి యున్నది. అది కట్వానుండి ౧౪ మైళ్ళ దూరము.

క్రౌటక నగరము — కౌటకద్వీపము చూడుడు.

క్రౌటలి గోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుడు.

క్రౌటిల్య గోత్రము — కౌతథ్య ఉపగణము చూడుడు.

క్రౌటిల్య గోత్రము — వీతహవ్య లేక యాస్కగణము చూడుడు.

కౌటిల్యుని అర్థశాస్త్రము — ఈ పేరు వినగనే అర్థమన ద్రవ్యమనియు దానిం గూర్చిన శాస్త్రము అర్థశాస్త్రమనియు తోపక పోదు. ఇట్లయ్యు అర్థమన కేవలము రూపాయ లనుటతో ద్రవ్యము కాదనియు, అర్థమనిన ప్రయోజనమనియు ద్రవ్య (వస్తువుల) ప్రయోజన మనియుం గూడ నర్థమగును.

మన యాంధ్రవాఙ్మయమున అర్థశాస్త్రము దాని ప్రాముఖ్యతకుం దగినంతగా ప్రచారము నుండి తొలగియుంట పరిశీలించువారి నిదికొంత చికాకుపఱుపకపోదు. కొన్ని యక్షరములు కలసి యొక శబ్దమగును. ఆ శబ్దము దేనిం దెల్పునో అది దాని యర్థమగును. ఇటుల శబ్దార్థములు లేక పదార్థములు గ్రహించుచున్నాము ఇంక పదార్థమనిన వస్తువుయని సామాన్యముగ నందఱికి స్ఫురింపకపోదు వస్తువుకు సంస్కృత భాషయందు ద్రవ్యమనియు ఆంగ్లమున Material అనియు, వాడుకపదములు. ఈసాంప్రదాయార్థము (వాడుక) ల వలన సంస్కృతమున ద్రవ్యమనినను తెలుఁగు వాడుకమేరకు వస్తువ యనినను ఆంగ్లమున Material అనినను ఒకే యర్థము. పదార్థమని యర్థము. ఇట్టి పదార్థములు లోకమున పెక్కులు గలవు. మనుష్యులకు వలయు వస్తుసముదాయ మంతయు పదార్థవితతియే. భోజనపదార్థములు, వాడుకపదార్థములు అనియు, లోహపదార్థములనియు, వ్యవసాయముచేసి పండించినవియనియు, రసాయన పదార్థములనియు, పదార్థవితతి లెక్కలేని విధముల నుండెడిని. ఇందు వాటి యుపయోగముల ననుసరించి ముఖ్యజాతులుగ విభజించి యీ శాస్త్రభాగములుగ వివరించియున్నారు.

ఇటీవల నొక విద్వాంసుఁడు దేశమందలి వస్తుసముదాయముల వర్తకవ్యాపారోపయోగము ప్రధానముగ గైకొని అర్థశాస్త్రమను నొకగ్రంథమును సులభశైలిని ప్రకటించెను. కాని కొల్లింట కౌటిల్యుని అర్థశాస్త్రము సామాన్యముగ దేశమందు కల వస్తుప్రయోజనము ప్రధానముగ సర్వవిషయములను వ్రాసియున్నాఁడు. ఇది రాజ్యమందలి ప్రజలకు పలుతెఱంగుల నుపయోగింపదగిన వాటి విషయమై మాత్రమేగాక ప్రభుత్వధర్మముగ నున్న సమస్త వస్తుప్రయోజన ఉపయోగములు అన్నియు ప్రధానముగ గైకొని అనేక ప్రభుత్వధర్మములను వివరించుచున్నది.

కౌటిల్యుని అర్థశాస్త్రము ధర్మ, అర్థ, కామ, మోక్షములను చతుర్విధ పురుషార్థములలో రెండవదియగు అర్థమును గూర్చిన శాస్త్రము. ఇది క్రీస్తునకుపు నాల్గవశతాబ్దకాలమున మగధ రాజ్యమేలిన చంద్రగుప్త మహారాజను పేరుగల మౌర్యవంశపు చక్రవర్తి కాలమునాఁటివాఁడగు కౌటిల్యుఁడు లేక చాణక్యుఁడు అను సుప్రసిద్ధ వాడుకనామములుకల విష్ణుగుప్తుండనువానిచే వ్రాయఁబడిన శాస్త్రము.

కౌటిల్యుని అర్థశాస్త్రము రాజ్యమందలి ప్రజలు ఐహికముగ సమస్త వస్తువులంగల్గి వాటి ఉపయోగవిశేషములచే మిగుల వభివృద్ధిగాంచి సుఖమున మనుటయే ప్రయోజనముగా మనసు నందిడుకొని వాటి ధర్మవిధులను పద్ధతులను వివ

రముగ దెల్పు శాస్త్రము ఇదియంతయు రాజ్య పరిపాలనతో సంబంధములం దెల్పుచున్నది. ప్రజానురాగము, ప్రజాభివృద్ధి లేని పరిపాలనము నడచుచుండినను నిరర్థకమేనని నమ్మినకౌటిల్యుడు అట్లు కాకుండుట కర్థమార్గముల నీగ్రంథమున జూపెను.

ఈ మహాగ్రంథమునుగూర్చి హేమచంద్రుడును, కామందకుడును ప్రశంసించియున్నారు. కామందకుడు తన నీతిసారమను గ్రంథము నీ కౌటిల్యుని అర్థశాస్త్రము ననుసరించియే వ్రాసెనని ప్రతీతి కలదు. చాణక్యచంద్రగుప్తుల సంబంధకథనమే ముద్రారాక్షస మనంబడు నాటకము.

కొందఱు విమర్శకులీగ్రంథ మొక్క కౌటిల్యునిచే వ్రాయఁబడుట యసంభవమేమోయనియు పరకరగ కొందఱు పండితులు కొంతకాలమువఱకు వ్రాయుచునేయుండుట సంభవించియుండ నోపుననియు తలంచిరిగాని విజ్ఞులగు పరిశీలనలు చేసినవారు ఆ మహాగ్రంథమందలి భాషాశైలి మొదలగువాటిం బరిశీలించి యొక్కనిచే వ్రాయఁబడిన గ్రంథముగ నభిప్రాయపడుచున్నారు.

ఇంక నిందు వివరింపఁబడిన సంగతుల నీగ్రంథమున వివరించుట మాకు పనిగాదు; అట్టుల వివరించుటకు వలనుపడనంతటి గ్రంథ విస్తారము కలదు. కాని యిది రాజ్యపరిపాలనార్థమై ప్రభుత్వమును, ప్రజలను గూడ నెట్లు నియమించిన నా పరిపాలకు లంగా ప్రభుత్వమునకు, ప్రజలకుగూడ సమస్త శ్రేయస్సులకు మూలమగునని దెల్పుచు విరచితముగాక! ఇక్కాలమున కిరువదినాల్గు శతాబ్దములకు పూర్వకాలమున నిట్టి యుద్గ్రంథము రచింపఁగల సామర్థ్యము భరతదేశస్థులకుండుట యెంతయు స్మరణీయము. ఇతరదేశములకన్న మున్నుగ నింత రాజ్యపరిపాలన విజ్ఞానమంజిగిన దేశముయొక్క ప్రస్తుత స్థితింబలంచిన విచారము కల్గకపోదు.

క్రౌతప గోత్రము- హారిత ఉపగణము చూడుడు.

క్రౌంతలకపురము— కుంతలక పురమున కీపేరుండెను దీని ప్రశంస జైమినిభారతము ౫౩ అధ్యాయమున గలదు. దీనినిప్పుడు కుబత్తూరను చున్నారు. మైసూరురాజ్యమునందున్నది (చంద్రహాసుని రాజధాని) దీని ప్రశంస జైమినీ భారతము ౫౩ యందు కలదు. (కుంతలపురము కుబత్తూరు చూడుడు).

క్రౌత్స గోత్రము — హారిత ఉపగణము చూడుడు.

క్రౌనాభి గోత్రము—లాంగాక్షిగణము చూడుడు.

క్రౌపిశాయన గోత్రము—వాధ్రస్య లేక మిత్రయువగణము చూడుడు.

క్రౌభేయ గోత్రము — అత్రిపుత్రికా పుత్రుల గణము చూడుడు.

క్రౌభోజి గోత్రము— వసిష్ఠగణము చూడుడు.

క్రౌమండ ఉపగణము — ఇది అంగీరస సంతతియందలి గౌతమగణములోని యొక ఉపగణము. ఇందు ఎనిమిదిగోత్రములు కలవు. ౧. క్రౌష్టకేభి, ౨. క్రౌమండ, ౩. మామందకేవణ, ౪. మాసురాక్ష, ౫ మాసుకేషి, ౬. రాజాయన, ౭. వాయున, ౮. వాసిరి.

ఈ (క్రౌమండ ఉపగణ) గోత్రములకు ప్రవర రూపములు- ౧. అంగీరస, ఔతథ్య, కాక్షీవత, గౌతమ, క్రౌమండ. ౨. అంగీరస, ఔసిజ, కాక్షీవత. ౩. అంగీరస, ఆయాస్య, ఔసిజ, గౌతమ, కాక్షీవత. ౪. అంగీరస, ఔతథ్య, గౌతమ, ఔసిజ, కాక్షీవత.

కౌమండ గోత్రము — కౌశిక్య ఉపగణము చూడుఁడు, కౌమండ ఉపగణము చూడుఁడు.

కౌమార గోత్రము — ఉపమన్యు గణము చూడుఁడు, హారిత ఉపగణము చూడుఁడు.

కౌమారవత్స గోత్రము —కౌశిక్య ఉపగణము చూడుఁడు. ఆయాస్య ఉపగణము చూడుఁడు

కౌముది గోత్రము — పరాశర గణము చూడుఁడు.

కౌముదీ పౌర్ణమి — ఆశ్వీజ శుద్ధ పౌర్ణమి కౌముదీ జాగరవ్రతదినము. దీని నింకను ఆగ్రాయణ (జూదముల) పౌర్ణమియనియు నందురు (ఆగ్రాయణపౌర్ణమి చూడుఁడు జూదముల పౌర్ణమిచూడుఁడు). అనతిక్రాంతమగునేని దాన ఫలవ్రత మొసఁగుగు (పండుగులు చూడుఁడు).

కౌరకృత్ గోత్రము — ఉపమన్యు గణము చూడుఁడు.

కౌరజాయన గోత్రము— పరాశర గణము చూడుఁడు.

కౌరవులు — వీరు నూర్గురని మహాభారతమునందు చెప్పఁబడినది. ఎక్కువ పరిశీలనలపై వీరిపేర్లు బయల్పడినవి. వీరి తండ్రిపేరు ధృతరాష్ట్రమహారాజు. తల్లిపేరు గాంధారీదేవి వీరందరు భారతయుద్ధమున మడసినవారే.

కౌరవుల నామములు- ౧. దుర్యోధనుఁడు (దుర్యోధనునకు సుయోధనుఁడనియుఁ బేరు కలదు), ౨. యుయుత్సువుఁడు, ౩. దుశ్శాసనుఁడు, ౪. దుస్సహుఁడు, ౫. దుశ్శలుఁడు, ౬. జలసంధుఁడు, ౭. సముఁడు, ౮. విందుఁడు, ౯.అనువిందుఁడు, ౧౦. దుర్ధర్షుఁడు, ౧౧. సుబాహుఁడు, ౧౨. దుష్ప్రధర్షణుఁడు, ౧౩. దుర్మర్షణుఁడు, ౧౪. దుర్ముఖుఁడు, ౧౫ దుష్కర్ణుఁడు, ౧౬. కర్ణుఁడు, ౧౭ వికర్ణుఁడు (వివింశతి), ౧౮. శలుఁడు, ౧౯. సత్వుఁడు, ౨౦ సులోచనుఁడు, ౨౧. చిత్రుఁడు, ౨౨ ఉపచిత్రుఁడు, ౨౩ చిత్రాక్షుఁడు, ౨౪. చారుచిత్రుఁడు, ౨౫ శరాసనుఁడు, ౨౬. దుర్మదుఁడు (లేక దుర్మర్షణుఁడు), ౨౭. దుర్విగాహుఁడు, ౨౮. వివిత్సుఁడు, ౨౯. వికటాననుఁడు, ౩౦. ఊర్ణనాభుఁడు, ౩౧. సునాభుఁడు, ౩౨. నందుఁడు, ౩౩ ఉపనందుఁడు, ౩౪. చిత్రబాణుఁడు, ౩౫ చిత్రవర్మ (లేక చిత్రసేనుఁడు), ౩౬. సువర్మ, ౩౭. దుర్విమోచనుఁడు, ౩౮. అయో (వా) బాహుఁడు, ౩౯. మహాబాహుఁడు, ౪౦. చిత్రాంగుఁడు (లేక చిత్రాంగదుఁడు), ౪౧ చిత్రకుండలుఁడు, ౪౨ భీమవేగుఁడు, ౪౩. భీమబలుఁడు, ౪౪ బలాకి, ౪౫. బలవర్ధనుఁడు, ౪౬ ఉగ్రాయుధుఁడు, ౪౭. భీమకర్మ, ౪౮. కనకాయుఁడు, ౪౯. దృఢాయుధుఁడు, ౫౦. దృఢవర్మ (శృశవర్మ), ౫౧. దృఢక్షత్రుఁడు. ౫౨ సోమకీర్తి, ౫౩. అనూదరుఁడు, ౫౪. దృఢసంధుఁడు, ౫౫. జరాసంధుఁడు, ౫౬. సత్యసంధుఁడు, ౫౭. సదస్సు, ౫౮. సువాక్కు, ౫౯.ఉగ్రశ్రవుఁడు, ౬౦.ఉగ్రసేనుఁడు, ౬౧. సేనాని, ౬౨. దుష్పరాజయుఁడు, ౬౩. అపరాజితుఁడు, ౬౪. కుండశాయి, ౬౫ విశాలాక్షుఁడు, ౬౬. దురాధరుఁడు, ౬౭. దృఢహస్తుఁడు, ౬౮. సుహస్తుఁడు, ౬౯. వాతవేగుఁడు, ౭౦ సువర్చస్సు, ౭౧. ఆదిత్యుఁడు, ౭౨. కేతుబాహుఁడు, ౭౩. నాగదత్తుఁడు, ౭౪ అగ్రయాయి, ౭౫. కవచుఁడు, ౭౬. నిషంగుఁడు, ౭౭. కుండుఁడు, ౭౮. కుండధారుఁడు, ౭౯. ధనుర్ధరుఁడు, ౮౦. ఉగ్రుఁడు, ౮౧. భీమరథుఁడు, ౮౨. వీరబాహుఁడు, ౮౩ అలోలుపుఁడు, ౮౪. అభయుఁడు, ౮౫. రౌద్రకర్ముఁడు, ౮౬.

దృఢరథుఁడు, ౮౭. అనాధృష్యుఁడు, ౮౮. కుండభేది, ౮౯. విరావి, ౯౦. దీర్ఘలోచనుఁడు, ౯౧. క్రమథుఁడు, ౯౨. క్రమాథి, ౯౩. దీర్ఘరోముఁడు, ౯౪. దీర్ఘబాహుఁడు, ౯౫. మహాబాహుఁడు, ౯౬. వ్యూఢోరువు, ౯౭. కనకధ్వజుఁడు, ౯౮. కుండాసి, ౯౯. విరజుఁడు, ౧౦౦. దుశ్శలుఁడు.

కౌరవులు (అత్రి, చంద్ర, పూరువు) కురువంశ క్షత్రియులు. మద్రదేశాధీశుఁడగు శల్యుఁడు మేనమామ.

కౌరవ్య గోత్రము-ఉపమన్యు గణము చూడుఁడు.

కౌరిహ్య గోత్రము-నిధృవ గణము చూడుఁడు.

కౌర్ణమణి గోత్రము - రాణాయన ఉపగణము చూడుఁడు.

కౌలకి గోత్రము- ఉపమన్యు గణము చూడుఁడు.

కౌలాక్షి గోత్రము -గర్గఉపగణము చూడుఁడు.

కౌలాంత్రయ గోత్రము — గర్గఉప గణము చూడుఁడు.

కౌలి గోత్రము — వశిష్ఠ గణము చూడుఁడు.

కౌవలి గోత్రము— శండిలగణము చూడుఁడు.

కౌవెల్ సిద్ధాంతము (Cowell Theory)—ఇది ఎస్ట్రానొమీ శాస్త్ర సంబంధమున కాలముం గూర్చిన సిద్ధాంతము. దీనిని తొలుత Cowell Nevill, Fatheringham అను పేర్లు గల ఎస్ట్రానొమీ శాస్త్రవిదులు బేబిలోనియన్ రికార్డులను, అస్సీరియన్ రికార్డులను, చీనాదేశపు రికార్డులను, గ్రీకురికార్డులను, ఈజిప్టుదేశపు రికార్డులను పరిశీలించుచు గుణించుచుండిరి. కాని భేదములుండు నట్లగుపడి చిక్కులు సంభవించి నిశ్చితాభిప్రాయములు గలుగ వీలు కాలేదని చెప్పఁబడినది.

పిదప కౌవెల్ పండితుఁడు ఈ సిద్ధాంతముం గూర్చి బయలుదేర దీసెననియు నూరు సంవత్సరములలో సెకెండు కాలమునందలి రెండువందలవ భాగము దినమునం దభివృద్ధి నందుచున్నదనియు, ఇటుల ఇన్నూరు సంవత్సరములు కొక సెకెండు కాలమును, ఒక కోటి డెబ్బది రెండు లక్షల ఎనుబది వేల సంవత్సరములు గడచు వఱ కొక దిన మధిక మగుచుండు ననియు, తెల్పెను. ఈలెక్క అన్ని రికార్డులకును క్రొత్త విధానపు సిద్ధాంతములకుం గూడ సరిపోవునని సిద్ధాంత పఱచెను. (ఎస్ట్రానొమీ కాలము చూడుఁడు).

కౌశాంబి నగరము — పురూరవ సంతతి యందుండు పదియవ నృపాలుఁడగు కుశాంబ మహారాజుచే నాయన పేరున నిర్మింపఁబడి, పాండవ మధ్యముఁడగు అభిమన్యుని సంతతి యం దెన్మిదవ వాఁడగు చక్రనరపతి పాలనమున అదివఱకుండిన రాజధాని హస్తినాపురము గంగానది వెల్లువచే నాశనము చేయఁబడుట, ఈ రాజధాని నిచటికి మార్పంబడి యభివృద్ధి నందిన పురము. శ్రీమద్రామాయణమునం దీకావు ప్రశంస గాన్పించెడిని. ఉదయనవత్సభూపతి నాఁడీ పురి గొప్ప వైభవ మనుభవించి యుండును. క్రీ. పూ. అయిదు వందల సంవత్సరములకుం బిదప నుండిన కాళిదాసు కవిచే మేఘ సందేశమునను, రత్నావళి నాటకమునను, సోమదేవుని బృహత్కథ యందునను వర్ణింపఁబడినవాఁడు. వత్సరాజు పాలనము నుండి దీనికి వత్స పట్టణ మనియుం బేరు కల్గినదట.

వత్సరాజు బుద్ధభగవానుని శిష్యుఁడై ఆయన జీవితకాలముననే రక్తచందనపుకఱ్ఱతో చేయించి తన ప్రాసాదమున నుంచుకొనెనందురు. అదియె ప్రపంచమున బుద్ధభగవానుని మొదటి విగ్రహ మందురు. హూయాన్‌త్సాంగు దానిఁ దర్శించెను. ఇప్పుడది కోశాం అని పిలుబడుచు సంయుక్త రాష్ట్రముల లోని అలహాబాదు కోట నుండి ముప్పది యొక్క మైళ్ల దూరమునందున్న గ్రామముగ నున్నది.

కౌశాంబేయ గోత్రము—వీతహవ్య లేక యాస్కగణము చూడుఁడు.

కౌశికర్షిగోత్రము—(శిష్టకరణములు చూడుఁడు). వీరికి ప్రధానర్షి అంగిరస. ప్రవర యాకము, వైశ్వామిత్ర, దైవరాత, ఔదలత్రయార్షేయప్రవర చెప్పఁబడినది. మఱియు, చిత్ర, గాలవ, కాల, బవ, మను, తంతు, కుశిక, గోత్రములవారికి ప్రవరయు చెప్పంబడినది. శిష్టకరణములలో ౧. ఎల్లుమహాంతివారు, ౨. కాసిమహాంతివారు, 3. కొర్లాంవారు, ౪. తోణంగివారు, ౫. దుర్గమహాంతివారు, ౬. బలరామ మహాంతివారు, ౭. రాజుమహాంతివారు, ౮. సాలెపాలుండాంవారు, అను వీరిపేర్లవారీ గోత్రజులైయున్నారు.

కౌశిక గోత్రము — అశ్మరథ్యగణము చూడుడు. ఇంద్రకౌశిక గణముచూడుడు.

కౌశికీ అరుణానదుల సంగమము — దీనిప్రశంస పద్మపురాణము సర్గ ౧౯ యందు కలదు.

కౌశికీ కచ్ఛదేశము — ఇప్పటి బంగాళముగోని పూర్ణియామండలము. ఆప్రాంతముల కాకచ్ఛడీ పేరు గల్గియుండెను.

కౌశికీదేవి- గౌరీదేవియొక్క కాయకోశము నుండి జనించినశక్తి. ఈశక్తి శుంభనిశుంభులను, చండుఁడు ముండుఁడు అను రాక్షసులను పరిమార్చెననియుం జెప్పఁబడినది. మఱియు నీశక్తిని చాముండి యనియునందురు. మరియు గాధిరాజు కుమార్తె కౌశికి, భర్త రుచికుఁడు, కుమారుఁడు జమదగ్ని, విశ్వామిత్రుని సహోదరి. ఈమెకు సత్యవతియని నామాంతరము కలదు.

కౌశికీ నది — దీనినిప్పుడు కుశీయనుచున్నారు. దీనిప్రశంస రామాయణము ఆదికాండ 3౪ యందునను, వరాహపురాణము ౧౪౦ యందునను కలదు. తొల్లింటి పూర్వకాలములందు ఈనది ఆగ్నేయదిక్కునకుఁ బ్రవహించుచు నిప్పుడు తేజపూరను పురముండిన తావు ప్రక్కగనడచి తూర్పునకు మరలి పోవుచు బ్రహ్మపుత్రానది యందు సంగమించెడిని. అక్కాలమున గంగానదితో కౌశికీనదికి సంబంధము లేకుండెను.

తర్వాత కాలానుగతముగ తనగతిని మార్చుకొని కౌశికీనదీ ప్రవాహము గంగానదియందు చేరనాయెను. అట్లుచేరిన కౌశికీగంగానదుల జలప్రవాహము పద్మానదిగాఁ దనరుచున్నది. కౌశికీనది వదలి మరలి వదలివేసిన తొల్లింటి ప్రదేశము అనగా పాంగ్లి (పురి) మొదలు నవద్వీపము (నద్యా) దనుక రామరాము మెరకయై భూమిం గలసిపోయెను. ఇటులనే Martin's Eastern India III P.15 యందునను వివరింపబడియున్నది. మఱియు నందీ మార్పు క్రీ. పూ. మూడు ఏడు శతాబ్దకాలములందు క్రమక్రమముగ రానురాను జరిగియుండునని అభిప్రాయపడియున్నారు. ఇప్పుడా సంగమములు స్నానతీర్థములై యున్నవి.

కౌశికీ గంగానదుల సంగమము భాగల్పూరు మండలమున పాతరఘట్టా కుత్తరమున కహల్గాన్ కానఁబోగ నవ్వాలి తీరమునందున్నది.

ఇఁకను కురుక్షేత్రమున వేఱొక కౌశికీనది కానవచ్చుచున్నది. దీని ప్రశంస వామనపురాణము 3౮ యందుకలదు. ఈకురుక్షేత్ర కౌశికి త్రిమధ్వలీనదియందు స్థానేశ్వరమునకు దక్షిణముగా పదునేను మైళ్ళ దూరమున రక్షీనదియనంబడు నదిపై నున్న బాలు అనుపేరుగల గ్రామము కడ సంగమించుచున్నది. ఈ సంగమముంగూర్చిన ప్రశంస పద్మపురాణము స్వర్గఖండము ౧౭ యందు గానవచ్చుచున్నది.

మహాకౌశికి సప్తకౌశికలు కలిసిన నదిగనున్నది. ఇవి ౧ దీనిని మిలాన్చి యనుచున్నారు. దీని అసలుపేరు తెలియదు. ౨. సూర్యకౌశికి (దీనిని శోణకోశి యనుచున్నారు) మఱికొందఱు కోటికూకోశియనియు నందురు. 3. తాంబకోశి-దీని అసలుపేరు తెలియదు. ౪. లిఖుకోశి-దీని అసలుపేరు తెలియదు. ౫. సగ్ధకోశి-దీనిని సధ్కోశి యని యందురు ౬. అరుణకోశి. ౭ తామ్రకోశి-దీనిని తామోర్ అనుచున్నారు. ఈ ఏడు నదులును కౌశికలే. అరుణకౌశికింగూర్చిన ప్రశంస పద్మపురాణము స్వర్గ ౧౯ యందును తామ్రకౌశికింగూర్చిన ప్రశంస మహాభారత వనపర్వము ౮౪ యందునను గలదు. ఈనదు లొకటితో నొకటి కలియుచు అన్నియు గలిసి పోవుచోటన మహాకౌశికి యనంబడును. అది బాగాళములోని పూర్ణియా మండలమున వరాహక్షేత్రము (కోక ముఖమున) కెగువ కలియు తామ్రకౌశిక, అరుణకౌశిక, సూర్యకౌశిక సంగమము త్రివేణి యనంబడుచున్నది

కౌశికీనది జన్మస్థానము — నీలకంఠక్షేత్రము చూడుఁడు

కౌశికీ సంగమములు — భాగల్పూరు మండలమున పాతర్ఘట్టా కుత్తరముగా కహల్గాఁ పురమున కెగువగ సవ్వలితీరమున కౌశికీనది (కుశి) గంగానదిలో సంగమించుచోటు కలదు (అంగదేశము చూడుఁడు).

కురుక్షేత్ర స్థానేశ్వరమునుండి దక్షిణముగా ౧౭ మైళ్ళ దూరమున రక్షీనదిపైనున్న బాలు గ్రామమునకుగల త్రిమధ్వలీనది కౌశికితో సంగమించుచోటు కలదు. దీని ప్రశంస పద్మపురాణము స్వర్గ. అధ్యా ౧౭ యందు కలదు. ఇవి ఆర్కియాలాజికల్ సర్వేరిపోర్టు ౧౪ సంపుటము ౮౮ పుటయందు చర్చింపబడి వివరింపబడినవి.

కౌశికుఁడు — ఈ పేరు కలవారు పెక్కురు కలరు. విశ్వామిత్రునకుఁ గౌశికుఁడను నామాంతరము కలదు. యదుసంతతియందు వసుదేవుని పుత్త్రులలో వత్సబాలకుఁడు లేక వత్సమాతుఁడనువాఁడు దత్తతతీసికొనిన కుమారుని పేరు కౌశికుఁడు. ఈ బాలుఁడు తొల్లింట వసుదేవుని సురూపిణియు, హాసుఁడను పేరుగల వారిని యు చెలిసెపిరి. మిథిలాపురవాసియగు ధర్మవ్యాధునివలన సకల ధర్మముల నెఱిఁగిన యొక విప్రునకు కౌశికుఁడనిపేరు.

కౌశికుఁడను నొక ముని యోగాభ్యాసమున శరీరము విడచియుండ నా శరీరము క్షీణించి అస్థులు నిలచియుండ, దానిపై చిత్రరథుఁడను గంధర్వుఁడు తన విమానమున నేగుచు అస్థుల స్థలమునకు పైగా నేఁగుటచే నేఁగలేకపోయెననియు, అచటి ఋషుల సలహామేర కతఁడా యస్థులం గొని సరస్వతీనదియందు నిక్షేపణ మొనర్చి స్నాతుఁడై తిరుగ యథాపూర్వగమనుఁడై యేగెననియుం జెప్పఁబడినది.

మఱియు ప్రతిష్ఠానపురవాసినియగు నొక మహాపతివ్రతగూర్చి వివరించుచు నామె భర్త పేరు కౌశికుఁడని చెప్పఁబడినది.

ఇంకను జరాసంధుని (మగధదేశాధీశుఁడు) మిత్రుఁడగు కౌశికుఁడొకఁడు గానవచ్చుచున్నాఁడు. ఇతనికి హంసుఁడనియుం బేరుకలదు.

కౌశికేయ గోత్రము—నిధ్రువగణము చూడుఁడు.

కౌశిగోత్రము — శాండిల గణము చూడుఁడు.

కౌశిదక లేక కాశీదకగోత్రము- నిధ్రువగణము చూడుఁడు

కౌసల్య గోత్రము — అగస్తి ఉపగణము చూడుఁడు.

కౌసల్య (కౌసల్యాదేవి) — ఈపేరు గల వారు ముగ్గురు గలరు.

దశరథ మహారాజు జ్యేష్ఠ పత్ని కౌసల్య. ఈమె సుతుఁడు శ్రీరామచంద్రుఁడు. శ్రీకృష్ణుని తండ్రియగు వసుదేవుని భార్యలలో నొకతె కౌసల్య. ఈమెకు భద్ర యనియు వేఱొక పేరు కలదు. మఱియు యయాతి పుత్రుఁడగు పూరుని భార్య పేరు కౌసల్య.

కౌసల్యాయన గోత్రము- ఔతథ్య ఉపగణము చూడుఁడు.

కౌక్షివ గోత్రము — ఔతథ్య ఉపగణము చూడుఁడు.

క్రౌంచగోత్రము - జమదగ్ని వత్స ఉపగణము చూడుఁడు.

క్రౌంచపర్వతము— మానస సరోవరమున కుత్తరపు వైపున గల కైలాస పర్వత భాగము. దీనికే క్రౌంచ పర్వతమని పేరు. ఇందే క్రౌంచ రంధ్రమున్నదని చెప్పఁబడినది

క్రౌంచ రంధ్రమును నీతికనుమ మార్గమని (Nite pass) కొందఱనుచున్నారు. వేఱు గుహామార్గము కాదని కొందఱనుచున్నారు. దీని ప్రశంస రామాయణము కిష్కింధా కాండము ౪౪ యందు కలదు.

నీతిమార్గము భరత దేశమునుండి టిబెట్టునకు మార్గమని తెలిసికొనవలెను. ఇది రంధ్రము కాదు. కొండ మడతలగుండా నడచుదారి యని తెలియంగ వలయును.

క్రౌంచపురము (వనవాసపురము)- వైజయంతీదేశము, వైజయంతీపురము చూడుఁడు.

క్రౌంచ రంధ్రము — దీనికి హంసద్వారమని పేరుకలదని మహాకవి కాళిదాసు మేఘసందేశము ౧-౫౭ యందు చెప్పియున్నాఁడు.

క్రౌంచాక్షిగోత్రము — జమదగ్ని వత్స ఉపగణము చూడుఁడు.

క్రౌంచుఁడు — తండ్రి మైనాకుఁడు. పితామహుఁడు హిమవంతుఁడు. క్రౌంచపర్వతమును భేదించినకతన కుమారస్వామికి క్రౌంచదారణుఁడు అని పేరుకలిగెను.

క్రౌత్రకౌశికానది— దీనిని పయోష్ణి యనియు, పూర్ణానది యనియు వాడుచున్నారు. బేరారులోని యొక నది. క్రౌతానదియు, కౌశికానదియు కలిసి క్రౌత కౌశికగానైన నది యొకటి కలదు. విదర్భదేశ నృపతి పుత్రులగు వారు క్రాతుఁడు, కౌశికుఁడు ఇద్దరి పేరఁబడిన నగరాలు కలసి క్రౌతకౌశికమయ్యెను. దీని ప్రశంస మహాభారతము సభాపర్వము ౧౩ యందు కలదు.

క్రౌంకాయనగోత్రము— జమదగ్ని బీధా ఉపగణము చూడుఁడు.

క్రౌయనగోత్రము — జమదగ్నిబీధా ఉపగణము చూడుఁడు.

కౌర్యము — మనుజుని తాపములను వ్యాపించును. క్రూరత్వమునం దక్షమానముండదు. క్రూరత్వము దుర్గుణములలో నొకటి. క్రౌర్యమొకతావున నిల్వమై అపకారమొనర్పుటకర్హమగు యదనునకై వేచియుండుటే నది. క్రోధమనబడును దాని బయట పడనీయక లోఁదాచి నెఱపు ప్రవర్తనకుఁ గుటిలతయనియు కృతఘ్నవృత్తియనియు, కుచోద్యమనియుఁ బేరులు కలవు. అసూయతా సహిత క్రౌర్య మీర్ష్య యనఁబడుచున్నదిగాని యది సరిగాదు. ఒకప్పుడు తన కొనర్చిన యపకృతికై పగదీర్చుకొనుటకై అదనుకొఱకు వేచియుండుట ఈర్ష్యయగుట సమంజసము.

ఖింఖమిత్రేయ గోత్రము —

నిధృవగణము చూడుడు.

ఖంజనాసనము — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన ఆసనములలో నొకటి. గుద స్థానమున కెడమభాగమున కుడి మడమను, కుడి భాగమున నెడమమడమను దట్టించి, కూర్చుని రెండుచేతులను ఇరుప్రక్కలనాని, చేతులయినికపై శరీరము నెత్తియుంచుట ఖంజనాసనము. దీని యభ్యాసమున అపానవాయు పూర్ధ్వగతియై తగ్గి పోవునని చెప్పఁబడినది.

ఖండగిరిగుహాలు — ఉత్కళదేశమున భువనేశ్వరమునుండి నాల్గుమైళ్ళ దూరమునంగల ఒక పాటికొండలయందు చేయఁబడిన గుహాలు. ఈకొండలు తొల్లింటి చతుష్పీఠపర్వతము (అస్సియా రేంజి) యొక్క శాఖయైయున్నది. తొల్లింట దీనికి ఉదయగిరియని పేరుండెనట. అందొకచోట రెండు శిఖరములనడుమ నొకకొంతతగ్గుదలయుండ దానిపైనుండి యవ్వలికేగు బాటయేర్పడ రాను రాను దానినొకను త్రవ్వి నరకి మార్గముంజక్క జేయ, అటుల ఖండింపబడిన దక్షిణమువైపు కొండభాగమునకు ఖండగిరియనియు, తక్కిన ఉత్తరమువైపు భాగమున కుదయగిరియనియు, ఖండగిరివంటి వెనుకకు పశ్చిమమువైపు సాగియుండిన పర్వతభాగమునకు నీలగిరియనియు, ఇటుల నొకే పర్వతపఙ్క్తి మూడుపేరులం బరగుచున్నది.

ఇందుచూడఁదగిన ముఖ్యములగుగుహాలు ఉదయగిరియందే కలవు. హ్యూయనత్సాంగు తనయాత్రా చరిత్రమున వివరించిన పుష్పగిరి సంఘారామమిటనే యుండెనని, పెక్కండ్రు అభిప్రాయపడి యున్నారు. తొల్లింటనివి బౌద్ధులకొఱకై నిర్మింపబడినవియై క్రీ. ము. ౧౦౦ సంవత్సరమునుండి క్రీ. వె. ౧౦౦ సంవత్సర కాలములమధ్య కాలపు పనితనముగ పోల్పఁబడినవి.

ఇచటి గుహాల కుడ్యభాగులు గంఫలని వాడుచున్నారు. ఒకేరాతినుండి తొలువఁబడి గదుల వలెను, సావిడులవలెను, వసారాలవలెను, అరుగులవలెను, తొలువఁబడినవి. పెద్దపెద్ద గండశిలలందు, స్తంభములు, గోడలు పైకప్పులు, ద్వారబంధములు, కిటికీలు ఉంచబడుచు, పరస్థలములు తొలిచి తీసివేయఁబడినవి ఇటులనే ఇందు మేడలును వాటిపై కెక్కుటకు సోపానములుంగూడ తొలువఁబడి వింతగొల్పుచుండును. ఉదయగిరియందు ౧౯ గుహాలును, ఖండగిరియందు ౧౫ గుహాలును, నీలగిరియందు 3 గుహాలును గలవు ఇటుల నీగుహాలన్నియు ౩౭ కలవు ఇందు పెక్కులు చాలచిన్నవియుం గలవు.

ఉదయగిరికొండ ఎక్కుట ప్రారంభింపగనె గుహాలు ప్రారంభమై ఎదురుగ నొకగుహాయు, దానికిం గుడివైపున పెద్దచావిడివంటి గుహాయుం గలవు. ఇది యక్కాలమున సభలాజరపు తావని యందురు కొంచెము విడవ కుడివైపునకు నడచుచు కొండనెక్కుటతో రాణీగుంఫ తగులును. ఇగియె ఇచటి గుహాలలో నెక్కువ పనితనము కలది. ఇందు పెద్దనాకలియు, దానికి మూడు వైపుల చెక్కంబడిన గదులును కలవు. ఎదురుగనున్న వైపున మేడగ చెక్కబడిన భాగమున్నది. ఇది ఆగ్నేయముఖముగనుండి ఎదుటవైపు కడు దూరము భూప్రదేశమును, భువనేశ్వరమందలి యాలయములును గానవచ్చెడిని. ఇందు పెక్కు చిత్రదృశ్యములు చిత్రింపఁబడినవి ఒకచో నొక బౌద్ధ భిక్షువు నూరేగించుట, కూడనడచు జనములు, అరగులపైనుండియు గవాక్షములలో నుండియు చూచువారును చిత్రములందుఁ గానవచ్చెడిని.

మరియొకచో ఛత్రములంధరించి నడచువారును, గుఱ్ఱపుస్వారి యొనర్చువారు, ఏనుఁగలపై

ఎక్కి యేగువారు, అడవిమృగములపై నేగువారును, ఇంకొకచో ఫలపుష్పాదులం బళ్లెరమున నిడి దేవాలయముల కేగువారు, వేఱొకచో రాళ్ల మధ్యనుండి వెడలింపబడిన యేనుఁగలు పర్వువుండ వేటకాండ్రడ్డగించుటయు, మొదలగు చిత్రములు చక్కగ భావబోధకములగునటులఁ జిత్రింపబడియుండుట గాననగును.

వేఱొక తావున నొక జైనపురాణగాథ చిత్రింపబడి యుచ్చెరువు గొలుపుచుండును. నడుమ నడుమ గొంత యూహించుట కవసరమున్నను చిత్రము వింతయై భావస్ఫుటమనియె నుడువదగి యున్నది. తొల్లి ఇక్ష్వాకువంశస్థుఁడగు అశ్వసేన మహారాజునకు రాజ్ఞియగు వామాదేవి గర్భమున బాలుండై యొకసుతుండు జన్మించుటయు, విద్యలభ్యసించుటయు, ఒకతరి నడవికేగి వేటాడుటయు, అరణ్యమున కొందఱుదుష్టులచే నపహరింపఁబడినపడుచు భీతిచేయుచుండఁగా దుష్టులం దరిమివైచి యామెంజూచి యచ్చెరువంది యామెకుం ధైర్యము బోధించుచో తానామె యందుగల వలపుం దెలుప నామెయు ముదమంది యాతని సంగీకరించుటయు, నాటిర్వురి సంభాషణమున నదివఱకే మట్టములగుట యెఱింగి ముదమందుటయు, వారిపరిణయము నడచుటయు, వారు రతీమన్మథులవలె బద్ధానురాగులై సకలభోగములనుభవించుటయు, కొంతకాలమున కాతఁడు విరక్తుండై యామెయనుమతిపై నడవికేగి తపమొనర్చి, దర్శనజ్ఞాన గమనవిశుద్ధి మహిమాసంపన్నుండై శిష్యులకు జైనధర్మజ్ఞానములు బోధించుచు, పరశునాథ తీర్థకరుఁడనంబరగి (23వ తీర్థకరుఁడు) కడకు నిర్వాణపద మందుటయుఁ జిత్రింపఁబడినది. పిదపవ్యాఘ్రగుహ యనియొకటి కలదు. అది నోరువిప్పి యావులించుచున్న పులితలకాయవలెను, అందు నోటిలోపల నొకగుహయుం జెక్కబడినది. గణేశ (లేక ఏనుఁగు) గుహ యనివేఱొక్కటిగలదు. అందు రెండేనుఁగులును ఒకగణేశవిగ్రహమును కలవు. మఱియొకచో సూర్యవంశకురుగదర్శనగుహ యనియొకగుహ కలదు. గణేశగుహయందు కొన్ని శాసనములు కలవు గాని, యవి తెలియరావు ఒకశాసనములోని కొన్ని తెలిసిన భాగములనుండి యాగుహ క్రీ. పూ. ౧౬౩ మొదలు ౧౬౦ వఱకు నిర్మింపబడినదిగఁ దోఁచుచున్నది. ఖరవాలుండను నృపతి యొకగుహం జయించినటుల నొకశాసనమునుండి పోల్చుచున్నారు.

ఖండగిరియందునను మేడలున్న గుహలున్నవి గాని యవి రూపుమాయుచు శిథిలావస్థయందున్నవి. ఖండగిరిపైననె ఇప్పుడొక జైనదేవళమును అందు జినదేవుఁడును ఇరువదినలుగురు తీర్థకరుల విగ్రహములను దిగంబర జైనులు పూజించుచున్నారు. ఈదేవళము నవీనముగఁ గట్టఁబడెను. మఱియు జైనుల ధర్మశాలయు దేవస్థానపు కార్యాలయమును కొండదిగువను గలవు.

ఖండజాతి తాళములు — సంగీతశాస్త్రమున సప్తతాళములందుగల యైదుజాతులలో నొకటి [జాతి(లయ) ప్రాణముచూడుఁడు].

ఖండిత గోత్రము — గర్గ ఉపగణము చూడుఁడు.

ఖండేశజిల్లా — ధూలియా ముఖ్యపట్టణము. (బొంబై రాజధాని చూడుఁడు).

ఖండోబాక్షేత్రము — M. & S. M. రెయిల్వే పూనా బెంగుళూరు లైనుపైనున్న జెజూరీ స్టేషను (పూనానుండి 32 మైళ్లు) జెజూరీ గ్రామమునందున్న ఈ సుప్రసిద్ధ క్షేత్రము ఖండోబాదేవుని భక్తికి ప్రధానస్థానము శివుని యవతారమందురు. పశ్చిమ ఇండియాయందు భక్తి విశేషముగా కలదు. ఇతఁడు భూపతిగ

నుండెనట. అశ్వాహుధుఁడై భార్యను వెనుక నిడుకొని కుక్క నొకటి తోడరా నీమహానీయుని విగ్రహము చిత్రపటమున చిత్రించియున్నారు. దేవేంద్రియమ్మవలె నీమాహాత్ముడప్పుడప్పు డచ్చ టచ్చట వారు తెల్పుచుందుట కలదు.

ఖగద గోత్రము — నిధ్రువ గణము చూడుఁడు

ఖగముఖుఁడు — ఈతఁడు సహస్ర పథుల స్వాధ్యాయుఁడనియు, అతనిని డుండుభము గ నగునని శపించిన వాఁడనియుం జెప్పఁబడినది.

ఖగేవస గోత్రము — అగస్తి ఉప గణము చూడుఁడు.

ఖగోళ గ్రహ గమనస్థల విభాగము — ఆకాశమున గ్రహగోళములు తిరుగు మార్గప్రదేశమునంతను ఐరోపా శాస్త్రజ్ఞులు పదెండుగ విభజించియున్నారు. భరత దేశపు సిద్ధాంతుల ద్వాదశరాశి విధానమున కిది సరిపోవుచున్నది.

౧ Aquarius- దీనికి నీళ్లు మోయువాని చిహ్నము (జనవరి మాసము) Winter seasonలోనిది. కుంభరాశికి పోలిక కలది. ♒ గుర్తు

౨. Pisces- దీనికి చేపలు చిహ్నము. Winter season లోనిది. మీన రాశికి పోలిక కల్గినది. (ఫిబ్రవరి మాసము) ♓ గుర్తు

3. Aries-దీనికి మేక పోతు చిహ్నము Spring season లోనిది. మేష రాశికి పోలిక కల్గినది. (మార్చి మాసము). ♈ గుర్తు

౪. Taurus- దీనికి ఎద్దు చిహ్నము. Spring season లోనిది. వృషభ రాశికి పోలిక కల్గినది. (ఏప్రెల్ మాసము). ♉ గుర్తు

౫. Gemini- దీనికి కవల పిల్లలు (Twins) చిహ్నము. Spring season లోనిది మిథునరాశితో పోలికకల్గినది (మే నెల). ♊ గుర్తు

౬. Cancer- దీనికి ఎండ్రకాయ (Crab) చిహ్నము. Summer season (వేసవి) లోనిది. కర్కాటక రాశికి పోలిక గల్గినది. (జూలై నెల). ♋ గుర్తు

౭. Lio- దీనికి సింహము చిహ్నము. Summer season (వేసవి) లోనిది సింహరాశితో పోలిక గల్గినది (జూన్ నెల). ♌ గుర్తు

౮. Virgo- దీనికి పడుచు (కన్య) చిహ్నము. Summer season (వేసవి) లోనిది. కన్యా రాశితో పోలికగల్గినది. ♍ గుర్తు

౯. Libra- దీనికి తక్కెడ లేక త్రాసు చిహ్నము. Autumn season లోనిది తులారాశితో పోలికగల్గినది. ♎ గుర్తు

౧౦ Scorpion- దీనికి తేలు చిహ్నము. Autumn season లోనిది వృశ్చికరాశికి పోలికగల్గినది. (అక్టోబరు నెల). ♏ గుర్తు

౧౧. Sagittarius- దీనికి ధనుర్విద్యాభ్యాసి చిహ్నము. Autumn season లోనిది. ధనస్సు రాశికి పోలికగల్గినది (నవ-బరు నెల). I గుర్తు

౧౨. Capricornus- దీనికి మొసలి చిహ్నము. Winter season లోనిది. మకరరాశికి పోలిక గల్గినది. (డిసెంబరు నెల) ♑ గుర్తు

ఖగోళ గ్రహ చిహ్నములు

(ఎస్ట్రోనమీశాస్త్రమునందలివి)—

సూర్యగ్రహము (Sun). ☉

పౌర్ణమినాటి చంద్రగ్రహము. (Full Moon). ○

అమావాస్యనాటి చంద్రగ్రహము. (New Moon). ●

శుక్ల పక్ష ప్రథమభాగపు చంద్రగ్రహము. (First quarter of the Moon) ☾

కృష్ణపక్ష క్షీణచంద్రగ్రహము. (Last quarter of the Moon). ☽

(Mercury) బుధగ్రహము. ☿

(Venus). శుక్రుఁడు ♀

భూమి. లేక Earth. ⊕ ♁

(Mars) అంగారకుఁడు ♂

(Jupiter). బృహస్పతి ♃

శనిగ్రహము. (Saturn). ♄

Uranus. ♅

Neptune. ♆

గ్రహము. (Planet) ○

ధూమకేతువు. (తోకచుక్క) లేక, (Comet)— ☄ ✱

ఉల్కలు- (Asteroids) అవి కనిపెట్టఁబడిన వరుస క్రమముగ 1, 2, 3, 4, మొ॥ కలిపి వ్రాయుదురు ✱1 ✱2 ✱3 ✱4.

స్థిరనక్షత్రము (Fixed Star). ✱

Conjunction. ☌

Opposition ☍

Ascending Node. ☊

Descending Node. ☋

Degree డిగ్రీ కీత (degree of arc) °

Minute (S) ′

Seconds (S) ″

ఖగోళ శాస్త్రము (ఎస్ట్రానొమీ) (Astronomy)— ఖగోళ శాస్త్రము. శాస్త్రములు చూడుడు.

ఖటంగ ప్రపాతము (జలపాతము)— సరస్వతీ నదీతీర వాసులు దక్షిణ దేశమునకు కొందఱేతెంచి పశ్చిమ సముద్రతీరమున కొంకణ దేశమున నివాసము ఏర్పఱచుకొనిరి. వారు సారస్వతులనబడుదురు. ఇంకను కొంకణ దేశవాసులగుట కొంకణులనియు పిలువబడుచున్నారు. కొత్తదేశమున సరస్వతీ నది యని యొక చిన్న నదికి పేరిడిరి. ఆనది పడమటి కనుమలనుండి జారి పశ్చిమ సముద్రమున సంగమించును. మధ్యదూరమున ఇప్పటి మాగభూరు పురపరిసరముల నొక జలపాతమై యానది సముద్రమును చేరెడిని. ఆ జలపాతమునకు ఖటంగ జలపాతమని పేరు. అపరిమితమగు ధ్వనినొసర్చుచు జలధారలు పడుచుండును.

ఖట్మాండూ (ఖస్తమండపపురము)- ఖస్తమండపపురము చూడుడు.

ఖట్వాంగుడు — ఇక్ష్వాకుసంతతి సూర్యవంశ క్షత్రియుడు. విశ్వసహుని కుమారుడు. కుమారుని పేరు దీర్ఘబాహువు. దేవాసురయుద్ధమున దేవతాపక్షమునబడి సహాయ మొనర్చినాడని చెప్పబడినది.

ఖట్వాహస్తము — హస్తాభినయము చూడుడు, భరతశాస్త్రము చూడుడు.

ఖడ్గ (కత్తి) రేఖ — పురుష సాముద్రికము చూడుడు, స్త్రీ సాముద్రికము చూడుడు.

ఖడ్గవంశ నృపతులు — బాగాళము లోని కొన్ని ప్రాంతదేశమగు తొల్లింటి సమతట దేశమును కొంతకాలము పాలించిరని చెప్పబడినది.

ఖనాత్తు — ఒక ఖాను పరిపాలించు దేశము.

ఖత్తు — అక్షరము వైఖరికి ఖత్తు అని పేరు. ఇది మహారాష్ట్ర భాషాపదము ఆంధ్రము లోనికిగూడ నితరభాషలలో వలెనే తేబడి వాడుకనందినది. విడివిడిగ వ్రాయు అక్షరములకు విడిఖత్తనియు, కల్పి పరిగెత్తునట్లు వ్రాయు అక్షరములకు గొలుసుఖత్తనియు వేర్వేఱు విధముల ఖత్తులుండెడివి. ఇంతియేగాక వేర్వేఱు సీమలందు వేర్వేఱు విధముల ఖత్తులుండుటయు గలదు. నైజామురాజ్యమునందలి కొన్ని సీమలందలి ఆంధ్రాక్షరముల వ్రాతకును, ఆంధ్రదేశమునందలి విశాఖపట్టణము, గోదావరి, కృష్ణామండలముల ఆంధ్రాక్షరముల వ్రాతకును గలభేదము మిూఖత్తే యని యెఱుంగవలయును. గుండ్రని ఖత్తు వ్రాత చదువ సౌఖ్యమనిపించును. ఒద్దఖత్తు కొంత కష్టమనిపించును. అచ్చులు ప్రబలుటతో నీఖత్తుప్రశంస కొంత తగ్గినది. (దాక్షిణాత్య లిపులు చూడుము.)

ఖనిజములు (నూను)— ఖనిజములు భూమినుండి త్రవ్వి ఎత్తబడినవి. ఖనిజములు లేదు Animal matter గాని Vegetable matter గాని ఉండవని చెప్పబడినది. వజ్రములు, పచ్చలు, కెంపులు మొదలగు రత్నములు ఖనిజములలోనివే. లోహములు ఖనిజములలోనివే. భూమియందు ఖనిజములు వేయి వఱకున్నవని శాస్త్రజ్ఞులనెదరు. పరిశీలకులు నూరు జాతులకు పేర్లిడియున్నారు. మఱియు నింక ఏబది నిజమున నపురూపములే. అందునను పిదప ఏబదియందు ముప్పది లభించిన లభించుచుండును గాని తక్కిన ఇరువది సాధించుట అరుదుగనే యున్నది. ఖనిజములలో పెక్కులు ఎన్నోది పదార్థముల కూటమి యనియు, కొన్నిటి యందు

కొన్ని తక్కువగ నుండునని యు, కొన్నిటియందు ఎన్నడికిం దక్కువ కూడ నుండునని యు, కొన్ని ఒకే పదార్థముగ కలవనియు తేలుచున్నవి. ఖనిజముల రంగులు వాటియందలి పదార్థముల నుండి కల్గునని చెప్పఁబడినది.

Actinolite — ఇది Asbestos జాతులలో నొకటి.

Agate — A banded form of Chalcedony.

Alum - దీనిని Kalinite of alum అనియు నందురు. పటిక.

Amazon Stone- Microcline జాతి ఆకు పచ్చరంగు రాయి.

Amber—

Amethyst—

Analcite—A silicate of Alluminium and Sodium.

Antimony -

Apatite — దీని Phosphate of lime అని యందురు.

Apphyllite - A silicate of Allumimum.

Argonite - Carbonate of Calcium.

Arsenic -

Atacamite - Chloride of copper.

Azurite- (Chessylite అనియు నందురు). ఇది Carbonate of copper.

Beryl-

Bismuth-

Black lead- దీని Graphite అనియు నందురు.

Blue asbestos- దీని Crocidolite అనియు నందురు.

Baryles- a sulphate of barium.

Cairngorm- ఇది కనుపుపచ్చ రంగుగల Quartz జాతి శిల.

Calcite- దీని Rock milk అనియునందురు. (రాతిపాలు).

Carbuncle- a form of garnet.

Cat's eye- Chrysoberyl అనియునందురు. (మరకతము).

Chalcanthite- a sulphate of copper (మైలతుత్తపు రకములలో నొకటి).

Chalcedoney - ఇది Quartz రాతి జాతులలో నొకటి.

Chalybite - ఇది Carbonate of iron.

Chessylite - దీని Azurite అనియు నందురు. ఇది Carbonate of Copper.

Chondrodite - ఇది New Jersey ore అని వాడుక నామమునిడినది

Chrysoberyl - దీని Cat's eye అనెదరు. (మరకతము)

Chrysocolla - ఇది Silicate of Copper రకములలో నొకటి

Chrysoprase - దీని Pale apple green Chalcedony అని యందురు

Cinnabar- - ఇది Sulphide of mercury (హింగులీకము).

Copper pyrites- కనిగో ద్రవ్యఁబను సాధారణపు రాగి ఛట్టు (ore)

Crocidolite — దీని blue asbislos అని యందరు.

Crystal Quartz.

Cuprite- ఇది Oxide of Copper.

Cuprouranite-

Curussite - ఇది White lead ore.

Diamond - (వజ్రము) రత్నము.

Emerald - (పచ్చ) రత్నము.

Epidote-ఇదిA silicate of Alluminium, Iron, and Calcium అని పోల్చఁబడినది.

Epsomite - ఇది Epsom salts అనంబడు చున్నది.

Erythete-

Fluorite- దీని Fluorspar అనియునందురు. ఇది Fluoride of Calcium అని పోల్చం బడినది.

Fluorspar-

Gacinth- దీని Hyacinth అనియునందురు. ఇది Zircon యొక్క ఎఱ్ఱజాతి రూపమని చెప్పంబడినది.

Galena- దీని Sulphide of lead అనియు నందురు.

Garnet-

Graphite-దీని Black lead అనియునందురు

Greenockite - దీని Sulphide of Cadmium అనెదరు

Gypsum-

Haematite- ఇది Iron ore (ఇనుపరాళ్లలో నొకజాతి)

Hornstone - Hornstone Quartz జాతి రాళ్లలో నొకటి

Hyacinth- దీని Jocinth అనియునందురు. Zircon యొక్క ఎఱ్ఱరంగుగలరూపాంతరము.

Idocrase - దీని Vesuvianite అనియు రు.

Iron Pyrite-

Jade-

Jasper- ఇది Quartz జాతిరాయి. దీనిరంగు ఇందున్న Iron-oxide వలన గల్గినదని చెప్పంబడినది.

Kalinite- దీని Alum అనెదరు. (పటిక లలో నొక తెగ పటిక)

Kyanite- ఇది Silicate of alluminium అని పోల్చంబడినది

Labradorite- దీని felspar అని యందురు.

Lapislazule-

Lemonite- దీని Brown రంగు ఇనుప రాయి యని పోల్చియున్నారు.

Linarite- ఇది Sulphate of lead and copper అనంబడును

Malachite- దీని Copper carbonate యొక్క ఒక రూపము నెదరు.

Meerschaum- నీటినురగ యని యర్థము. నీటియొక్క తేలును Seafroth అనియర్థము.

Metalic Copper ఇది రాగిగనులందు రాగి ore తో కలసి దొరకినది, రాగిజాతి.

Metalic Gold- ఇది బంగారు గనులందు దాని తో కలసి దొరకును, బంగారుజాతి.

Metalic Platinum- ప్లాటినమ్ గనులందు దానితో కలసి దొరకిని అదేజాతిది.

Metalic Silver- ఇది వెండిగనులందు దాని తో కలసి దొరకిని అదేజాతి

Mica- అభ్రకపు రేకు (అభ్రకము చూడుము) కాకిబంగారమని యు నందురు

Microcline- ఇది potash felspar అని పోల్చంబడినది.

Mispickel- దీని Arsenical iron pyrites అని పోల్చియున్నారు.

Moonstone- (చంద్రకాంతమణి) ఇది orthoclase జాతి సంబంధపు మణి.

Muscovite దీని Potassium Mica అని యు నందురు.

Native copper- దీని Metalic copper అనియు నందురు (చూడుము).

Native Gold- దీని Metalic Gold అని యు నందురు (చూడుము).

Native platinum- దీని Metalic platinum అనియు నందురు (చూడుము).

Native silver- దీనిని Metalic silver అనియు నందురు (వెండి).

Natrolite- దీనిని Needle stone అనియు నందురు.

Needle stone- దీనిని Natrolite అనియు నందురు

Oligoclase- దీనిని Sun stone అనియు నందురు. (సూర్యకాంతమణి)

Olivine- ఇది సానబట్టబడిన Peridot అను పేరంబరగెడిని.

Onyx- ఇది Chalcedony రూపములలో నొకటి యుండురు.

Opal- ఇది స్వచ్ఛతలేనిది Silica యొక్క పరిణామము. ఇందు నీరు (Water) కలదు.

Orpiment ఇది Sulphide of arsenic అని చెప్పబడినది.

Orthoclase- దీనిని Potash felspar అని పోల్చియున్నారు.

Piradot- దీనిని సానబట్టబడుతరి Olivine stone అనియెదరు

Prehnite- ఇది silicate of alluminium and calcium.

Pyromorphite- Lead ore.

Quartz- ఇది శానాపురాయి, ఇందనేక రకము లు గలవు.

Rodochrosite- ఇది Carbonate of manganese అనంబడును.

Rose Quartz- ఇది Quartz రాతి జాతుల లో మంచిజాతిరాయి.

Ruby- (కెంపు) నవరత్నములలో నొకరత్నము.

Sapphire- (నీలము) రత్నములలో నొకటి.

Serpentine- (నాగమణి యనియు నందురు).

Sodalite-

Spinel- దీనిని double oxide of alluminium and magnesium అందురు.

Stannite- ఇది Tin pyrites.

Stibnite- ఇది sulphide of antimony అని పోల్చిరి.

Stilbite- ఇది silicate of alluminium and sodium అని పోల్చిరి.

Strontianite- Chief ingredient in red fire అని చెప్పబడినది.

Sulphide of Mercury - దీనిని Cinnabar అని యందురు.

Sulphur - గంధకము.

Sun stone - దీనిని Oligoclase అనియు నందురు. సూర్యకాంత మణి

Talc -

Tin pyrite -

Topaz - (పుష్యరాగము).

Tourmaline -

Turquoise -

Vesuvianite - దీనిని Idocrase అనియు నందురు

Wavellite - ఇది Phosphate of alluminium అని చెప్పబడినది.

Wulifenite - దీనిని Molybdate of lead అని యందురు.

Zercon - A crystal found in granite గ్రనైటు రాతియందుగాని, రాళ్లలోగాని దొరకునది స్వచ్ఛమైనరాయి.

Zink - Blende.

Zincite - దీనిని Zinc ore అని కొందఱును, Zinc జాతులలో నొక జాతి Zinc అని కొందఱును అభిప్రాయభేదముగల్గియున్నారు.

ఇటుల ని ఖనిజములు నూరు మాత్రము పేరు లిడబడినవి.

ఖనిత్రుఁడు — ప్రాంశు ప్రజాని, కుమారుఁడు తృపుఁడు, పౌత్రుఁడు వివింశుఁడు.

ఖనిత్రుని నాశనమునకై అతని సోదరుఁడు, ఖనిత్రుని వైశ్యవాళి వృద్ధుల కోర్వలేక మారణహోమము చేసెననియు. అందు కృత్తియను నొక శక్తి జనించెననియు, అది సకల గుణ గణ సహితుఁడై అగణ్య పుణ్యచరిత్రుఁడును, ధర్మనిరతుఁడునగు ఖనిత్రుని డాయఁబోల్లక తన్ను పంపిన ఖనిత్రుని సోదరునిం బరిమార్చె ననియు జెప్పఁబడినది.

ఇతను ఖనిత్రుని సంతతియందే వివింశుఁడను వాని కుమారుఁడగుచు, ఖనిత్రుఁడనిపేరు. ఈతఁడు పుత్రార్థియై గోమతీ నదీతీరమున ఇంద్రుని గూర్చి తప మొనర్చి బలాశ్వుఁడు లేక కరంధముఁడను సుతుని బడసెను

ఖరాయము — అష్టవిధాయములు చూడుఁడు.

ఖరింక గోత్రము — ఔతథ్య ఉపగణము చూడుఁడు.

ఖరుండ గోత్రము—కణ్వోపగణము చూడుఁడు

ఖర్జూరపు చెట్టు — లా Phoenix dactyifera. ఆంగ్ల. Date tree సం ఖర్జూరమ్, ఖర్జు, స్వాదుమస్తకా, కాండము నిశ్రేణీ యని కూడ వాడిరి. ఈతచెట్టును బోలియుండు వృక్షము

ఖర్జూరపుపండు, ఖర్జూరపుకాయలు దేశప్రసిద్ధములు ఇవి ఇసుకఎడారులలో నచ్చటచ్చట నీరుగల తావులందుండునవి. అఫ్ఘనిస్థానము, అరేబియా, మొరాకో, పాలస్తీనాదేశములందును, ఆఫ్రికాఖండమందును విస్తారముకలవు ఈనడుమ హైదరాబాదు రాజ్యమున నచ్చటచ్చట పైరుచేయఁబడుచున్నది. నాటిన యేఁడు సంవత్సరములకుఁ గాచును. ఎండను ఇసుకను లక్ష్యముచేయని యీ వృక్షమునకు పాదుదలనీరు గల్గిన చక్కఁగ ఫలించును. ఆంధ్రదేశమున నచ్చటచ్చట పైరగునది ఖర్జూరపు పూవురసము లోనికిచ్చిన ఋతురక్తస్రావము, నీళ్ళవిరేచనములు, మేహపైత్యము, రక్తపైత్యము, రక్తవిరేచనములు, రక్తాతిసారము నివారణమగును. పుక్కిలించిపట్టిన నోటిపూత, నోటిలోనిపుండ్లు మానును. మేహశాంతి, చలవ జేసి, వమనములు, పైత్యవికారము, పైత్యజ్వరము, నివారించును. ఖర్జూరపుచెట్టునుండి కల్లు గీయుదురు. అది వాతము, గురుత్వము జేయునందురు.

ఖర్జూరపుకాయలు- పండకమునుపు చక్కఁగ ముదిరినకాయల నెండబెట్టి నిల్వయుంచుకొనిన నవి పండుకంటె పథ్యములగునవి. వేడి, మేహశాంతి, బలము, ధాతుపుష్టియుం గల్గించును. పక్షవాతపు బాధలం దగ్గించును. గుండెలకు బలముజేయును పుంసత్వము నుద్రేకించును. నడుమునొప్పి, కీళ్ల నొప్పుల నివారించును. ఉబ్బసము, అతిసారము, జ్వరము, తాపము, దాహము, పాండురోగము, మూత్రఘాతము, మూలవ్యాధి, రక్తపైత్యము, వాతదోషములపై చక్కఁగ పనిజేసియడఁచును.

ఖర్జూరపు పండునకును పైగుణములె ఇంచుమించు గల్గియుండునుగాని, కాయలకన్న నపథ్యమని చెప్పఁబడినది మొత్తమున ఖర్జూరము ఎక్కువగా తినుచుండిన వాతతత్వము గలవారికి మేలును, ఉష్ణతత్వము గలవారికి కీడునుచేయును. లోన కంతులుంగల్గించును. రక్తమునార్చి, జిహ్వకు అరుచింగల్గించి, శ్లేష్మము నుద్రేకించి వికారము గల్గించును. దంతములకు, నేత్రములకు బలహీనత నష్టముంగల్గించును. ఖర్జూరమునకు బాదం

పప్పు, గసగసాల చముఱు, దానిమ్మకాయలలోని గింజలనీరు, తేనె, సికింజబీను విరుగుడులని చెప్పఁబడినది. ఇంకను కొందఱు అనుభవవేత్తలు నువ్వులనూనె, నెయ్యి, వేపవిత్తులు, ఎండుమిరపకాయలు, ఉష్ణోదకము గూడ విరుగుడులే యందురు. ఖర్జూరపుచెట్టు నీడనుండిన త్రిదోషహారమని చెప్పఁబడినది. పచ్చిఖర్జూరపుకాయలు గురుత్వముగ నుండుటదక్క దోషముచేయునని యందురు.

ఖర్జూరపురము — ఇది బుందేలు ఖండమునందు చందేలు రాజవంశస్థులగు ప్రభువులకు రాజధానియై యుండెను.

ఖరోష్ఠీలిపి — ఇది భరతదేశపు లిపులలో నొకటి. (లిపులు, భరతదేశపులిపులు, దేవనాగరలిపి చూడుఁడు) అశోక చక్రవర్తి తన ధర్మశాసనములను భరతదేశపు వాయవ్యదిశను (పశ్చిమోత్తరమున) ఖరోష్ఠీలిపితోనున్ను తక్కిన తావులందు బ్రాహ్మీలిపితోనున్ను వేయించి యుండెను. (ఇరాన్పాలీలిపి చూడుఁడు).

ఇప్పటి అఫ్ఘనిస్థానము, తురుష్కస్థానప్రాంతముల నీ ఖరోష్ఠీలిపియందు శాసనములుంట నీ ప్రదేశములం దొకకాలమున భారతీయరాజ్యము లుండినట్లు స్ఫురింపకపోదు. ఈ లిపి బ్రాహ్మీలిపివలె ఎక్కువ వ్యాప్తినందినది కాదు.

ఖరోష్ఠీలిపియందు ఆరు అచ్చులు ముప్పది యారు హల్లులు కలవనియు, ఇప్పటి పశ్చిమోత్తర సరిహద్దుపరగణాసీమలందు, తత్ప్రాంతసీమలందునను గానవగు అశోకశాసనములందునను, యవన, శక, కుశ, వంశస్థుల శాసనములందునను ఈ లిపికి ముప్పదితొమ్మిది వర్ణము లుండినట్లును, మరియు నీ ఖరోష్ఠీ ద్వివిధ లిపులందు హల్లులతో అచ్చులంగూర్చి వ్రాయు విధానములు కలవనియు, కాని యవి రెంటియందు వేఱ్వేఱుగ నున్నవనియుం దెలియుచున్నది.

లలితవిస్తరమను గ్రంథమున బుద్ధభగవానుఁడెఱిఁగినట్లుగ చెప్పఁబడిన గాంధారలిపి ఖరోష్ఠీలిపియొక్క విభేదమేనని సుప్రసిద్ధ పరిశీలకులగు శ్రీలక్ష్మణరావుగారు అభిప్రాయపడియున్నారు. విశ్వకోశ నిఘంటు కారకుఁడు ఈ ఖరోష్ఠీలిపి నుండియే అపసవ్యలిపులన్నియు (కుడివైపు నుండి ఎడమవైపునకు వ్రాయు ఉరుదు మొదలగు భాషలంబోలినవి) జనించినవని వ్రాసెంగాని దీనింగూర్చి కొందఱభిప్రాయ భేదములంగల్గి యున్నారు.

ఖరోష్ఠీలిపియందు కాశ్మీరాది దేశభూముల నేలిన హువిష్క, కనిష్క, జుష్కనులగు మహారాజులు తమ శాసనములను హిమాలయప్రాంతముల నచ్చటచ్చట వేయించిరి.

ఖల్వాటకః — దగ్గురోగమునకు ఆయుర్వేద వైద్యశాస్త్రమున పేరు.

ఖల్యాయన లేక ఖల్వాయన గోత్రము — పరాశరగణము చూడుఁడు.

ఖల్వాటబిల్వీయ న్యాయము — బట్టబుర్ర (బట్టతల) పై బిల్వఫలము పడినట్లని యర్థము. అనఁగా తలవెండ్రుకలు లేకుండుట వలన మాడేమపాడు తలపై బడుట మరిబాధకరమని భావము. ఒకలోపము గల్గియున్న వారికి ఆలోపముండినతావుననే ఘాత సంభవించుట కీన్యాయము వర్తించును. కాని యాఘాత తనకు తానే సంభవించుట ముఖ్యము.

ఖల్వాయని గోత్రము — పరాశరగణము చూడుఁడు.

ఖలాయని గోత్రము — అగస్త్య ఉపగణము చూడుఁడు.

ఖలి గోత్రము — వీతహవ్య లేక యాస్క-గణము చూడుడు.

ఖలీఫాత్ — కలీఫాత్ చూడుడు.

ఖల్లీ — హస్తపాదావమర్దన రోగము.

ఖలే కపోత న్యాయము— పావుర ములు కళ్లములో వాలుటయనియర్థము. అలం కార శాస్త్రమున నీ న్యాయము అనేక కారణ ముల కార్యమేకకాలమున జరుగుటం గూర్చి వాడఁబడినది.

ఖస్తమండప పురము (ఖట్మాండు)— ఇది నేపాళదేశపు రాజధానిపురము. తొల్లింటి పేరు రాను రాను మారి ఇప్పుడు ఖట్మాండూ యని పిలువం బడుచున్నది. (నేపాళదేశము చూడుడు. హిమాలయ పర్వత వర్గములు చూడుడు). ఇది మహారాజ నివాసము. ఇట తులజాభవానీ దేవస్థానమును, మచ్ఛీంద్రనాథ యోగి దేవస్థానమును సుప్రసిద్ధములు. మచ్ఛీంద్ర నాథయోగి బౌద్ధుడు, నేపాళమున వర్షములులేక క్షామములు కలుగ ప్రార్థితుఁడై వర్షములం గురి యజేసి క్షామమును బాపిన వాఁడని చెప్పుదురు. దేశరక్షకుఁడుగ చెప్పఁబడు చున్నవాఁడు. తులజా భవాని ప్రభు కుటుంబ రక్షకురాలైన దేవి. ఈసమీపముననే దేశప్రసిద్ధమగు పశుపతినాథ క్షేత్రము కలదు.

ఖాణ్డాయన గోత్రము— హారిత ఉపగణము చూడుడు.

ఖాఙ్కలాయన గోత్రము— భర ద్వాజ ఉపగణము చూడుడు.

ఖాండవ ప్రస్తము (ఇంద్రప్రస్తము)- పాండవ సభామ చూడుడు.

ఖాండవ వనము — మీరతు నగరము నకు సమీపమున నున్న ముజఫర్ నగర్ ఉం డిన తావున ఖాండవ వనముండు చున్నారు. ఖాం డవవనము నెల్లో పోకుగఢ్ నను లోనిదని చెప్పఁ బడినది. బులాండ్ షహరు మొదలు సహారా న్పూరు వరకు ఖాండవ వనము వ్యాపించి యుం డెడి తావుగా పోల్చి యున్నారు. అశ్వరథ నదిపై నుండినట్టుల మహాభారతము వనపర్వము ౧౬౦ యధ్యాయముగాన నయ్యెడిని. పద్మపురా ణము ఉత్తర ఖండ యందు ఖాండవ వనము యమునాతీర మనియు, ఇంద్రప్రస్తము దానిలోని దనియు, ఖాండవ ప్రస్తమని గూడ పేరుండె ననియు తెలియు చున్నది.

ఖాండవ వనమున అగ్ని యొక్క ఆకలి యర్జు నుఁడు తీర్ప దహింప నిచ్చెనట. ఖాండవ వనము వనౌషధులకు పేరొందిన వనమని మహా భారతము ఆది. ౨౨౫ కలదు. ఇంద్రప్రస్తము ఢిల్లీలోని ఇంద్రపాటర్ అనం బరగుచున్న తావు. శ్వేతకియొనర్చిన మహాక్రతువున పండ్రెండు వత్స రము లోకేధారగ యాజ్యాహుతుల వలన ననారోగ్యము కల్గుట, వనౌషధులంగల్గిన నీఖాం డవ ప్రస్తవము పైబడ నగ్నికనుమతి నిచ్చిరట.

ఖాండిక్యుఁడు-నిమిసంతతి క్షత్రియుఁడు. కొంతకాలము మిథిల భూపతిగ నుండిన వాఁడు. తండ్రి మితధ్వజుఁడు. పితామహుఁడు ధర్మధ్వ

జుఁడు, పినతండ్రి కృతధ్వజుఁడు, పినతండ్రి కుమారుఁడు కేశిధ్వజుఁడు, ఖాండిక్య జనకుఁడు, కేశిధ్వజునితో వైరమున తన రాజ్యాధిపత్యమును గోల్పోయెననియు, అటవియందు వసించుచు తపం బొనరించుచుండువాఁడనియుం జెప్పఁబడినది.

ఒకతరి కేశిధ్వజుఁడొక యాగ మొనర్ప యాగ పశువు పులిచే చంపఁబడెనట. దానికి ఖిన్నుడై యడవింబట్టి తపం బొనరించుచున్న ఖాండిక్యుని కడకేగి దీనత మన్నన వేడి తన యాగపరిసమాప్తి విధాన మెఱింగింపవలయునని ప్రార్థింప నాతండు నివ్వి దానికిం బదులు బ్రహ్మజ్ఞాన ముపదేశించి ఐహిక కాంక్షల వీడి బ్రతుకుమని యంపెనట.

ఖాత (శాస్త్రము) గణితము — ఖాతమనిన త్రవ్వఁబడినదని యర్థము. చెరువులు మొదలగువాటిం ద్రవ్వుటకైన లెక్కవిధానమని భావము. ఈ విధానము లీలావతి గణితమను గ్రంథమున చక్కగ వివరింపఁబడినది. ఇది భరత దేశమున నాదికాలమునందు వాడుకయందుండిన లెక్కవిధానము. ఈ శాస్త్రము త్రవ్వడపు కూలుల లెక్కించుటకు, క్షేత్రఫలజ్ఞానమునకు ఉపయోగించునని చెప్పఁబడినది.

ఇది విషమఖాతమనియు, మధ్యోన్నతవిషమ ఖాతమనియు, సమఖాతమనియు, సమమితిఖాత మనియు, వృత్తఖాతమనియు నైదు భాగములుగ నైదు తెఱఁగులై యున్నది

౧. విషమఖాతము- శ్లో॥ ఖాతేఽథ తిగ్మకర తుల్యచతుర్భుజేచ ।కింస్యాత్ఫలం నవమితః కిలయత్ర వేధః । వృత్తేతథా వదశవిత్స్తృతిపంచవేధే । సూచీఫలంవదతయోశ్చపృథక్పృథఙ్మే॥

౨. మధ్యోన్నత విషమఖాతము- శ్లో॥ భుజవక్రతయాదైర్ఘ్యం । దశేశార్కకరైర్మితమ్ - త్రిషు స్థానేషు షట్పంచ । సప్తహస్తాచవిస్తృతిః॥ శ్లో॥ యస్యఖాతస్యవేధోఽపి । ద్విచతుస్త్రికరస్సఖే తత్రఖాతేకియంతః । స్యుర్ఘనహస్తాః ప్రచక్ష్వమే॥

3. సమఖాతము- జాతంయథోక్తకరణేన - ఖాతఫలం ఘనహస్తాః॥

౪. సమమితిఖాతము- శ్లో॥ ఖాతాంతరేకరణ సూత్రం సార్ధవృత్తం । ముఖజతలజ - తద్యుతిజ క్షేత్రఫలైక్యంహృతంషడ్భిః॥ శ్లో॥ క్షేత్రఫలం సమమేతద్వేధగుణం ఘనఫలం స్పష్టం సమఖాతఫలత్ర్యాంశః - సూచీఖాతేఫలంభవతి॥ ఉదాహరణమ్- శ్లో॥ ముఖేదశ ద్వాదశ హస్తతుల్యమ్ । విస్తారదైర్ఘ్యంతు తలేతదర్ధమ్ । యస్యాస్సఖేసప్తకరశ్చవేధః । కాఖాతసంఖ్యావద తత్రవాహ్యాం।

౫. వృత్తఖాతము- (నూతులంద్రవ్వులెక్క).

ఖ్యాతి — దక్షప్రజాపతి కుమార్తెలలో నొకరిత. భృగువుయొక్క భార్య. కుమాళ్లు ధాత, విధాత యనువారలు. లక్ష్మీదేవి ఈమె కుమార్తె. మఱియు ఉల్ముకుని కుమారునిపేరు ఖ్యాతి యనియుం గలదు. ఈతని సోదరుఁ డంగుఁడు.

ఖ్యాతివాదములు — వాదషట్కము చూడుఁడు

ఖాదంతీముఖ గోత్రము - శాండిల గణము చూడుఁడు

ఖాదర్మాయన గోత్రము — శౌనక లేక గృత్సమదగణము చూడుఁడు.

ఖారమాయనగోత్రము — శాండిల గణము చూడుఁడు

ఖారీ — నాల్గుద్రోణములు ఎత్తు ప్రమాణము. ద్రోణమున ౨౪ తులముల శేరు తూనికతో 3౨ శేర్లని యెఱుగునది.

ఖారోష్ట్ర దేశము (కాష్గర్) — తురుష్కస్థాన దేశమున చిన్న బోఖేడియా యనం

బడుచున్న దేశమున కాదిని ఈపేరు వాడుకయం దుండెననియు, పూర్వపు అక్షరలిపి యగు ఖారోష్ట్రి. ఈదేశమునుండియే భరతదేశమునకు వ్యాపించెననియు, Dr. Stein పండితుండు తన Sand-buried Ruins అను గ్రంథమున ౪౦౪ పుటయందు తెల్పియున్నాండు.

ఖారోష్ట్రదేశమును జంగిస్థానుండు జయించె ననియు, అతనిసుతు లాతనిరాజ్యమును పంచు కొనుటయందు ఇది జగతై యను సుతుని వాటాకు వచ్చెననియు, అతనినుండి తైమూరు లేం తామర్లేన్ జయించి యాక్రమించెననియు, క్రీ వ ౧౭౧౮ లో చీనావారి హస్తగత మయ్యెననియు, Wright's Marco Polo అను గ్రంథమున వివరింపంబడినది. ఖారోష్ట్ర లిపి సుప్రసిద్ధము గాన వేఱుగ వివరింపంబడ లేదు.

ఖాలిధం – ఆయుర్వేద వైద్యశాస్త్రమున కపాలరోగమునకుం బేరు.

ఖాసదేశము (ఖాసుల దేశము)—కాశ్మీర దేశమునకు దక్షిణమునను, ఆగ్నేయమునను వ్యాపించి ఖస్తవాడు మొదలు పశ్చిమముగా వితస్తానదివరకు గల దేశము ఇందు రాజపురిలో హారసంస్థానములు చేరియుండును. ఇప్పుడు ఖాఖా లనంబడువార లీఖాసదేశపు ఆదినివాసు లనియు, వారికి దొల్లింటిపేరు ఖాసులనియు Dr. Stein's రాజతరంగిణీ Vol. II యందుం జెప్పంబడినది. మార్కండేయపురాణము ౫౭ యందు దీని ప్రశంసగలదు.

ఖీవా ఖనాత్తు — మధ్యతురుష్కస్థానము చూడుండు.

ఖింజ్గ — ఆయుర్వేద వైద్యశాస్త్రమున వాతరక్తరోగమునకుం బేరు.

ఖురాసాన దేశము — శ్లో॥ హింగు పీఠం సమారభ్య । మక్కేశాంతం మహేశ్వరి । ఖురాస్థానాభిధో దేశో । మ్లేచ్ఛమార్గపరాయణః॥ అని చెప్పంబడియుంట హింగళాదేవి పీఠము మొదలు (బాలోచ దేశము చూడుండు) అరేబియా దేశముదనుకం దొల్లియొకప్పుడు ఖురాసాన్ దేశమైయుండనోపు. ఇట హింగళాదేవి యన సంయుక్త రాష్ట్రములకుం జెందిన కుమాన్ (కూర్మాచల) డివిషనులోని హింగుళా దేవ స్థానముకాదని యెఱుంగునది. (సులైమాన్ పర్వతపు హింగళాదేవి యని భావము). దీనినిప్పుడు Central Asia లోని భాగమని పోల్చు చున్నారు. వామపుపంటకు, గుఱ్ఱములకుం బేరందినది. పారశీకదేశమునకు లోబడిన దేశమని తేలుచున్నది. ఖురాస్థానమన డెక్కల ప్రదేశమని యర్థము. బహుశః గుఱ్ఱపుడెక్కలు గానోపు. తరువాత స్థానము అనుపదము వారి దేశభాషలో సాన్ అని మారియుండును.

ఖిరౌల్నాజిల్లా — ప్రధానస్థానము ఖాల్నాపురము. (బంగాళాదేశము చూడుఁడు).

ఖేచరనాథ మఠము — హిమవన్నగముపై టిబెట్టుదేశపు వాగ్దున కర్ణాళీ నదీ తీరమునందు తకలాకోటకు ఆగ్నేయ దిశగా పది మైళ్ల దూరము నందున్న గొప్ప మఠము. తొల్లింట హిందూ ఆస్తికులదిగా నుండి, పిదప బౌద్ధుల నాడు బౌద్ధాక్రాంతమై నేఁటికినీ అట్లే యున్నది. ఇట గ్రామములేవు. మఠమును, అందలివారును గ్రామము వలెనే యుండెడిని. గొప్ప దేవాలయమున ఖేచరేశ్వర శివలింగమును, ఖేచరీదేవియు విశిష్టమై యుండి బౌద్ధులచే పూజింపంబడు చుందురు. రాగి, ఇత్తడి, గచ్చుమున్ను, కుండ విగ్రహములు బుద్ధభగవానునివియు, శ్రీరామ, సీతాలక్ష్మణ భరత శత్రుఘ్నులవియు, రావణాది అసురలవియు విగ్రహము లింద కలవు. వీరందఱు బౌద్ధులైరనియు, బుద్ధుని శిష్యులనియు నచటి వారందురు. ఈమఠమున హిందువులు, బౌద్ధులు కూడ పూజించు చుందురు.

మార్గము తకలా కోటనుండి కర్ణాళీ నదీ తీరముననే గోలాఘాట్, జూడీకోట్ గ్రామముల గుండా నడచును. ఖేచరనాథము ౨౨ర భువనములలో నొకటిగఁ జెప్పఁబడినది. ఇటనుండి చంద్రనాథము, ముక్తినాథము, దామోదర కుండము నను క్షేత్రములు దర్శింప నగును.

ఖేచరీముద్ర — యోగాభ్యాస విధానమున చెప్పఁబడిన వింశతిముద్రలలో నొకటి. నాల్కక్రింది పలుచనిపొరను నేర్పరియైన గురుని సాహాయ్యమున వారమున కొకసారి తలవెంట్రుకంత కత్తితో ఛేదించి, తిరిగి కలియకుండ సైంధవ లవణము నటరాచుచు, నాల్కకిరుదెసలా వెన్నరాసి సాగదీయుచు మూడుసంవత్సరముల వరకు శ్రమచేసి ప్రయత్నించిన, నాల్క పొడవుగసాగి ఆయత్తమగుననియు, అప్పుడానాల్కను కొండనాల్కవద్ద జిహ్వారంధ్రములోనికి లోని కెక్కించి భ్రూమధ్యమందు దృష్టినిల్పియుంచుట ఖేచరీముద్ర యనంబడును.

ఈయభ్యాసమువలన క్షుత్పిపాసలు నశించుననియు, శరీరబలము స్థిరపడుననియు, మాంద్యము దూరమై దేవతాశరీరతుల్యమై సమాధి అవస్థ సిద్ధించుచు అమృతపాన అవస్థగల్గుననియు చెప్పఁబడినది.

ఖేతకము — ఇప్పుడు కెయిరా యనుచున్నారు. గుజరాతునందలి అహమ్మదాబాదు పురమునకు దక్షిణముగా ౨౦ మైళ్ళ దూరమున వేత్రవతీ నదీతీరమునగల జైనక్షేత్రము. వేత్రవతీ నదిని ఇప్పుడు వ్రాట్రాక్ అనెదరు. పద్మపురాణము ఉత్తర, ౧౧౧ యందున ప్రశంసించబడినది. దశకుమారచరిత్ర, ౬. అధ్యా. దీనివివరణము కలదు.

ఖేమవతీ నగరము — క్షేమవతీ నగరము చూడుఁడు.

ఖేరిజిల్లా — ఖేరీనగరము ప్రధానస్థానము. (అయోధ్య ప్రోవిన్సుచూడుఁడు).

ఖైబరు పేస్—కనుమమార్గము భరత దేశపు వాయువ్యదిశను (పశ్చిమోత్తరము) భరత దేశమునుండి ఆఫ్ఘను (అఫగ) దేశములోని కేగు మూడు కొండమార్గములలో ముఖ్యమగుమార్గము. తక్కిన రెండుమార్గములలో నొకటి కుర్రం నది లోయగుండా ఆఫ్ఘనుస్థానములోని కరగేడిని. రెండవది డేరాఇస్మాయిలుఖాను పురమునుండి పశ్చిమముగా గోమాల్ కనుమగుండా గజనీపురమునకు జేరి యటనుండి కాబూల్నగరము కనుగు వేఱు బాటగుండా రాజధానికి జేరుకొనును

నార్తువెస్టు ప్రోవిన్సు ప్రధానపురమగు, పెషావరు (ప్రాచీనకాలపు పురుషపురము లేక పుష్కలావతి) నుండి ఖైబరు కనుమమార్గముగుండా ఆఫ్ఘనుస్థానములోని కేగవచ్చును పెషావరుపురము గొప్ప సైన్యస్థానముగనున్నది ఇటనుండి ఖైబరు రస్తాగుండా నరకేగ, ఖైబరుమార్గము తగులును ఈరస్తా పదునొకొండుమైళ్ళు పొడవు

ఈరస్తాకొనను ఖైబరుమార్గము ప్రారంభమగును. పెషావరునుండి ఖైబరుమార్గముగుండా ఇనుపబాట వేయబడినది. ఖైబరుమార్గపు ప్రారంభమున జమ్రూదను దుర్గమును, ఒకపాటి గ్రామమును కలవు ఆదుర్గమున బ్రిటీషుసైన్యము లుంపబడినవి. జమ్రూదు దుర్గముకడ నొక రైల్వేస్టేషను కలదు ఖైబరుమార్గము ప్రవేశించినపిదప నేడు మైళ్ళలో చెగై యనబడు కుగ్రామము కలదు. అట నొక రైల్వేస్టేషనును, పిదప నాలుగుమైళ్ళలో షహగై యనబడు కుగ్రామముకడ వేరొక రైల్వే స్టేషనును కలవు ఇట కతిసమీపమునసే, ఆలీమసీదను కోటయు అనెడొక కుగ్రామమును, ఒక మహమ్మదీయ భక్తునిగోరియును కలవు. రైల్లుగాని మోటార్లుగాని లేని పూర్వకాలమునం దీయాలీమసీదు దుర్గము ఈమార్గమున నడచు పాంథులకు విశ్రామ స్థలముగ ఒకరాత్రి రక్షణ స్థలముగా నుండెను. ఇట్టితావున నొకమహాత్ముని గోరీ యుండుట సమంజసమునితలంచి యాయూర నుండిన, యొక ముసలిభక్తుని బరిమార్చి, వానిగోరీ కట్టిరని, యాప్రాంతముల నొక కింవదంతి వ్యాపించియున్నది. ఇంక నిజమున్నను లేకున్నను ఆలీమసీదునందలిగోరిమహమ్మదీయయాత్రాస్థానముగనైనది.

అటనుండి యెనమైళ్ళలో జితారాయను రైలుస్టేషనును ఇంక నైదుమైళ్ళలో లాండికోటలనుస్టేషనును కలదు అదిభరతదేశపు బ్రిటీషు సైన్యస్థానముగనున్నది. అటనుండి కతిపయదూరమున అనగా (ఐగున్నరమైళ్ళుయును) లాండికానా యనబడు సైన్యస్థానము దనుక నినుపబాట కలదు. లాండీకోటాలు, లాండికానా సైన్యస్థానముల దరినుండియే సమును హద్దగు డ్యూరాండు లైనుకలదు. (డ్యూరాండులైనుచూడుడు). అవ్వల ఆఫ్ఘనుస్థానమువారి సైన్యస్థానమున్నది దాని నుండి రాజధానిగాగు కాబూల్నగరమునకు నొంచిబాటయు మోటారు సర్వీసు సదుపాయము సర్పడియున్నది ఇటుల ఖైబరుమార్గముంతయు, డ్యూరాండులైను దనుక భరతదేశమునకుం జెందియున్నదని ఎఱుంగునది ఈప్రదేశమంతయు కొండలమయము.

ఖైబరు మార్గమున కిరుదెసలను ఎక్కుటకు శక్యముగాని వాటములతో పర్వతములును, వాటిప్రక్కలం దపరిమితముగ చిన్న పెద్ద గుండు రాళ్ళును పరిమితికి మీరియున్నవి. వాటి నెవ్వరేని పైనుండి క్రిందికిం దొరలించిన దొరలుచు నపాయకరములై ఖైబరుమార్గమున నరుగువారిం జితుకజేసి బరిమార్చెడిని. ఇంక నీపరిసరదేశము గోసి సీమలను ట్రైబల్కంట్రీ యనియెదరు. ఆసీమలందు వసించెడిప్రజ లాఫ్రిడీలనునామముచే

బరగువారైనను వేర్వేఱు భేదములగు తెగల వారై, ఒక్కవారి నాయకునకుం దక్క వేఱొక పాలన నంగీకరింప నిష్టములేనివారు. సదా ఆయుధధారులు. వారి ఇండ్లయందెక్కువ యాయుధము లవసరముల కుపయోగింప నిల్వ యుంచుకొను శూరులు. తిండికి లేకున్నను లాతి లేదుగాని పౌరుషమునను, శూరత్వమునను వెనుకబడరుగాన కైబరుమార్గగమన మపాయకరమని పేరుకల్గుట యబ్బురము కాదు.

ఈపర్వతసీమలాం దింపక ఫలవంతమగు ప్రదేశము కలదని దాని గాచు పల్లెటూరికాపువద్ద సైతము తుపాకి సిద్ధముగానుంట సర్వసాధారణమే. దురంతములున్నా, సర్వసాధారణమే. ఇట్టి తావులందు రక్షణ నెలకొల్పుట యనసుకరము గాదు. అధికారబలము చాలదు. సైన్యబలమే యుండవలయును. కావుననే అర్హా స్థానములసైన్యములనుంచి లాండికోటాలునుండి అలీమశీదువఱకును, జమ్రూదుదుర్గమునుండి అలీమశీదుదనుకను సైనికులపెట్రోలులు తిరుగుచునే యుండును అలీమశీదు ఇప్పుడు ఔట్పోస్టుగ నున్నది. ఈబాట యాత్రయు మోటార్లుపోవును. మోటారులలో ప్రయాణము కనువినోదకరమై యుండును.

ఖైరా జిల్లా — బొంబై రాజధాని చూడుడు. నడియాదుపురము ప్రధానస్థానము.

ఖైరాలు శాఖ క్షత్రియులు — ప్రమార శాఖ క్షత్రియులు చూడుడు.

ఖైర్పూరు స్టేటు—బొంబాయి రాజధాని ప్రభుత్వమునకు లోబడిన స్వదేశ సంస్థానము. సింధుదేశమున ఈశాన్య దిశగానున్నది. ఖైర్పూరు రాజధాని. ప్రభువు ప్రజలు మహమ్మదీయులు

ఖోయా— కోవా పరిశ్రమ చూడుడు.

గంగకవి — లింగకవి, గంగకవి చూడుడు.

గంగరావిచెట్టు — లా Morus indica అనియు, H[illegible]iscus populneus. సం. పూషకః, బ్రహ్మవృక్షః బ్రాహ్మణః. ఇది కొంత రావియాకువలె కొనలంగల్గిన యాకులం గల్గియుంట నీపేరందెూగాని రావితో సంబంధము కలదిగాదు. దీని శరీరమంతయు గుంపులుబారి యున్నట్లున్నను దీనికలప టేకుకలపవలె చెక్కడపు పనులకుం బనికివచ్చునందురు. ఉప్పుచవిటి నేలలం దనుకూలముగ పెరిగి వృద్ధినందును.

దీని చెక్కరసము లేక కషాయము వేడిచేసి మేహములు, వ్రణములు, విషదోషముల

నివారించుననియు, దీనికాయ పాలయుండు కపాల మాదలు, తామర, తీట, దద్దు మొదలగుచర్మ రోగముల నివారించు శక్తి గలదనియు, చెక్క కషాయముతో వ్రణములం గడిగిన నవి శుభ్రమై మాన్పుననియు, తేలిక కషాయము లోనికిచ్చిన శరీర ప్రకృతిని మార్పుజేయించుననియుం జెప్పం బడినది

గంగలు — గంగలు ౮ (అష్ట గంగలు) ౧. గంగానది, ౨ యమునానది, ౩. కృష్ణా లేక కృష్ణవేణీనది, ౪. గోదావరీనది, ౫. సరస్వతీనది, ౬. నర్మదా (రేవానది), ౭. సింధునది, ౮ కావేరీనది.

మతాంతరమున అష్టగంగలు- ౧ భాగీరథీ, ౨ అలకానంద, ౩ మందాకినీగంగ, ౪ ధవళీగంగ, ౫. కాళీగంగ, ౬. నందాకినీగంగ, ౭ పిండారీగంగ, ౮. జాహ్నవీగంగ. మరికొందఱు కాళీగంగకుబదులు శౌనకగంగయనియు, పిండారీగంగకు బదులు సరస్వతీనది యనియు నందురు.

సప్తగంగలు- గంగ, గౌతమి, కావేరి, తామ్రపర్ణి, సింధు, సరయు, నర్మద ఇంకను హ్లాదినీ, హ్రాదినీ, పావనియను ప్రవాహములు తూర్పునకును, శీతా, చక్షూ, సింధుప్రవాహములు పశ్చిమమునకును, భాగీరథీయనంబడుశాఖ దక్షిణమునకును ఒకేగంగా జలసమూహమునుండి ప్రవహించెననియు, ఇవి సప్తగంగలనియు కొందఱనెదరు.

పంచగంగలు- కావేరీ, తుంగభద్రా, కృష్ణవేణీ, గౌతమీ, భాగీరథీనదులకు పంచగంగలని పేరు.

గంగలో మున్గితే కాకి హంస యగునా? — ఆంధ్రలోకోక్తి.

గంగవంశ నృపతులు — వీరు కళింగోత్కళములు కలిసిన కళింగదేశమేలిరి. వీరు పెక్కండ్రుగలరు. అందు కళింగరాజ్యమేలిన వారు గాంగేయుడను వానిని మూలపురుషునిగ గల్గియుంట నీ పేరందిరి. ఇందు ౧ వ కామార్ణవుడు బాలాదిత్యుడను భూపతిం జయించి కళింగరాజ్య మాక్రమించెను. పిదప నీ గంగవంశ నృపతులు పదొమ్మండుగురు కళింగరాజ్యమేలిరి. చోడగంగదేవుడనంబడు అనంతవర్మ శాసనములు సుప్రసిద్ధములు. మొత్తమున గంగవంశపురాజులు కళింగమును ౩౮౦ సంవత్సరముల కాలము పాలించినట్లు తోచెడిని (కళింగ, గంగవంశపురాజులు చూడుడు, కళింగదేశము చూడుడు).

గంగవంశనృపతులు కొంగుదేశమును, చేరదేశమును క్రీ. శ మూడవ శతాబ్దము మొదలు తొమ్మిదవశతాబ్దమువఱకు పాలించిరట. (చేరదేశము, కొంగుదేశము చూడుడు).

గంగవంశపు కళింగ భూపతులు— ౧. మొదటి కామార్ణవుడు బాలాదిత్యుని జయించి కళింగరాజైనవాడు, పాలన సం॥ ౩౬, ౨. దానార్ణవుడు పాలన సం॥ ౪౦, ౩. రెండవ కామార్ణవుడు ఇతడు నగరము రాజధానిగ ౫౦ సం రాజ్యమేలెను. ౪ గుణార్ణవుడు పాలన సం ౫, ౫. రెండవ వజ్రహస్తుడు పాలన సం ౧౫, ౬ మూడవ కామార్ణవుడు పాలన సం ౧౯, ౭. రెండవ గుణార్ణవుడు పాలన సం॥ ౨౭, ౮. జితాంకుశుడు పాలన సం॥ ౧౫, ౯. కళింగాంకుశుడు పాలన సం॥ ౧౨, ౧౦. మొదటి గుండమరాజు పాలన సం॥ ౩, ౧౧ నాల్గవ కామార్ణవుడు పాలన సం॥ ౩౫, ౧౨. వినయాదిత్యుడు పాలన సం॥ ౩, ౧౩. వజ్రహస్త అనియాంకభీముడు పాలన సం॥ ౩౫, ౧౪. ఐదవ కామార్ణవుడు పాలన ఆరునెలలు. ౧౫. రెండవ గుండమరాజు పాలన సం॥ ౩, ౧౬. మధుకామార్ణవుడు పాలన సం॥ ౧౯, ౧౭. మూడవ వజ్రహస్తుడు పాలన సం॥ ౩౩, ౧౮. రాజరాజు (రాజకళింగ గంగదేవు) పాలన సం॥ ౮, ౧౯. అనంతవర్మ (చోడగంగదేవు). ఇతని శాసనములు పెక్కులుగలవు.

గంగవంశపు కళింగభూపతుల వంశవృక్షము —చంద్రుఁడు వంశము.

గాంగేయుఁడు మూలపురుషుఁడు.

కోలాహలుఁడు గంగవాడిలో కోలాహలపురము రాజధానిగ రాజ్యమేలినవాఁడు.

విరోచనుఁడు.

ఎనుబదియొక్క భూపతులు వంశపారంపర్యముగానని.

వీరసింహుఁడు.

౧ వ కామార్ణవుఁడు మొదటిభూపతి ఇతఁడు బాలాదిత్యుని జయించి కళింగరాజ్యై ౩౬ ఏండ్లు రాజ్యమేలినవాఁడు.

దానార్ణవుఁడు రెండవభూపతి. ౪౧ సం॥ పాలించినవాఁడు.

గుణార్ణవుఁడు.

మారసింహుఁడు.

వజ్రహస్తుఁడు.

౨ వ కామార్ణవుఁడు మూడవభూపతి ఇతఁడు నగరము రాజధానిగ ఏబది సంవత్సరములు రాజ్యమేలినవాఁడు.

గుణార్ణవుఁడు నాల్గవభూపతి ౫ సం॥ పాలన.

రెండవ వజ్రహస్తుఁడు ౧౫ సం॥ పరిపాలించినవాఁడు ఐదవభూపతి

మూడవ కామార్ణవుఁడు ౧౯ సం॥ పరిపాలించినవాఁడు, ఆరవప్రభువు.

రెండవ గుణార్ణవుఁడు ౨౭ సం॥ పరిపాలించినవాఁడు ఏడవప్రభువు.

మొదటి గుండమరాజు ౩ సం॥ పరిపాలించినవాఁడు ౧౦వ ప్రభువు.

పేరు తెలియదు

కళింగాఙ్కుశనృపతి ౧౨ సం॥ లు పరిపాలించినవాఁడు ౯వ ప్రభువు

జితాఙ్కుశుఁడు ౧౫ సం॥ పరిపాలించినవాఁడు ౮ వ ప్రభువు.

నాల్గవ కామార్ణవుఁడు ౩౫ సం॥ పరిపాలించినవాఁడు ౧౧వ ప్రభువు

వినయాదిత్య నృపాలుఁడు ౩ సం॥ పాలించినవాఁడు ౧౨వ ప్రభువు

వజ్రహస్త అనియఙ్కభీముఁడు ౩౫ సం॥ పరిపాలించినవాఁడు, ౧౩ వ ప్రభువు.

జ్యేష్ఠభార్యవలన | కనిష్ఠభార్యవలన

౫వ కామార్ణవుఁడు ఆరునెలలు పరిపాలించినవాఁడు ౧౪వ ప్రభువు.

౨వ గుండమరాజు ౩ సం॥ పాలించినవాఁడు, ౧౭వ ప్రభువు.

మధుకామార్ణవుఁడు ౧౯ సం॥ పరిపాలించిన ౧౬ వ ప్రభువు.

౩ వ వజ్రహస్తుఁడు ౩౩ సం॥ పరిపాలించినవాఁడు; ౧౭వ ప్రభువు.

రాజరాజు ౮ సం॥ పరిపాలించిన ప్రభువు; ౧౮ వ ప్రభువు.

అనంతవర్మ లేక చోడగంగదేవుఁడు ఇతని శాసనములనేకములు కలవు. ఇతఁడు ౧౯ వ ప్రభువు.

గంగా గండకీనదుల సంగమము- (శోన్పూర్) బీహారుదేశములోని శరన్ మండలమున శోన్పూరను పట్టణముకడ నున్నది. (ఈస్టిండియన్ రెయిల్వేస్టేషను) ఇట కార్తీక పౌర్ణమికి గొప్ప స్నానయాత్రయు, సంతయుం జరుగును. శోన్పూరుసంత గుఱ్ఱములబేరమునకు పేర్వడసినది. గజేంద్రమోక్ష స్థలమీప్రాంతముననే కొంతదూరమున గలదు.

గంగాద్వారము (హరిద్వారము) - (గంగానదిచూడుడు). హరిద్వారమునకు గల్లింటి పేరు ఇటనున్న దేవీక్షేత్రమునకు మాయాక్షేత్ర మని పేరుండెను. (హరిద్వారము, క కాశము చూడుడు).

గంగానది (భాగీరథీగంగ)— ఋగ్వేదము ౧౦-౭౫ యందునను, ఐతరేయ బ్రాహ్మణము ౮ ౧౪-౪ యందునను గంగానది ప్రశంసలు కలవు. బృహద్ధర్మపురాణమున ఖండ ౨౨ గంగానది గమనము కొంత వివరింపబడినది. ఆరుగోదదేశము (ఇప్పటి గఢవాల్సంస్థానము) లోని గంగోత్తరియనంబడు తావున గంగాభగీరథీదేవస్థానము కలదు. ఇటనుండి ఎగువకు తిపయ దూరమున పటంగిరి యనంబడు తావు పాండవ నివాసక్షేత్రముగలదు. ఇది పాండవు కడపటి నివాసముగం జెప్పంబడినది. ఇట భీమార్జున నకులసహదేవులును, ద్రౌపదియు పాంచ భౌతికశరీరములను వీడ యుధిష్ఠిరుడు స్వర్గారోహణమను పేరుగల పర్వతశిఖరము నెక్కి తిరిగి రాలేదని చెప్పంబడినది.

ఇట పర్వతపఙ్క్తికి రుద్రహిమాలయమని పేరు. అందైదు శిఖరములు కలవు. తూర్పుశిఖరము నకు రుద్రహిమాలయ శిఖరమని పేరు. వాతది బ్రహ్మశిఖరము, పిదప విష్ణుపురిశిఖరము, పిదప ఉద్గరికాంతశిఖరము, పిదప స్వర్గారోహణశిఖరమును కలవు. ఈ యైదు శిఖరములంగల్గి రుద్రహిమాలయ పర్వతపఙ్క్తి ధనురాకారముగ వంగి నడుమ పల్లమేర్పరచియుంట నది మంచుచే నిండంబడి గ్లేసియరుగ (Glacer)నై మెల్లగ కరంగుచు నీరగుచు జారి ఇవతలవైపున వాగుగ గట్టువాలె నేర్పడి నిలచి, గోవు ఆకారముననున్న గోముఖ పర్వతముయొక్క ముఖమువలెనున్న తావున గోవు ముఖమునందలి నోటియందలి రంధ్రాకార మార్గముగుండా జారి ఇవ్వలకు జలపాతరూపమునంబడి చిన్న ప్రవాహమై నడచును. ఇదియే భాగీరథీగంగయొక్క ప్రారంభస్థితి. ఈ హిమనిలయము (Glacier) నకు బిందురూప సరస్సు అనిపేరు. ఇందే బంగారు, పసుపుపచ్చనిరంగు ఊదారంగు పూవులుండెడిని. వీటిని తామర జాతి నీటియందు నొకజాతి పూవులని పోల్చిరి. మరియు నిచటి రుద్రహిమాలయ పర్వతశాఖగ నేర్పడి యున్న వేఱొక చిన్న పర్వతమునకుం గాడపాద పర్వతమని పేరు. దానికడనే గంగోత్తరి దేవాలయమున్నది.

గాడపాదముం గొంతవరకుచుట్టినడచి రుద్వాలికగనే కేదారగంగయనంబడు వేఱు జలప్రవాహము భాగీరథిని స్పృశించినట్లు కడు సమీపమున కేతెంచి తాకుచున్నట్లు నడచును. ఆనదు మనే భగీరథమహారాజు (భగీరథమహర్షి) గంగకై తపంబానర్చిన యాశ్రమపుతావుం జూపుదురు. అందు గౌరీకుండమను ఒకచిన్న పవిత్ర సరస్సు కలదు. అద్దాని నా మహారాజు తనకుం గంగానది ప్రసాదింపంబడకపూర్వము తనయాశ్రమమున తన స్నానపానాదులకు నిర్మింపంజేసెనట. ఆ మహర్షి యొక గండశిలపైం గూర్చుని తపమాచరించువాడనియు, అందుగల గంగాదేవి దేవాలయమును, తా ప్రతిష్ఠించి యట తపంబానర్చుచుండెననియు నచటివారు చూపుచుం దెల్పుచున్నారు.

ఈ ప్రాంతములు నీ నదికి భాగీరథియనియే పేరు వాడుచున్నారు. ఇటనుండి చిన్నచిన్న మంచుకరఁగిన ప్రవాహములు ఇందు చేరుచునే యుండుటయు ప్రవాహము బలపడుచు పాయలుగ చీలుచు తిరుగ గలియుచుండుటయు నీ పర్వత ప్రదేశగమనము పొడవునను జరుగుచునే యుండెడిని. భగీరథాశ్రమము గడచిన కొంతదూరము ప్రవహించి కొంత బలపడగనే యమునోత్తరి నుండి యమునానది యటకే తెంచి రెండునుకలపు పోవునటుల ప్రక్కప్రక్కలం జేరుకొనుచు తిరుగ దూరం మరుగుచు నడచుచు తుదకు విడిపోయి దూరమగును.

అనేక పాయలగుచు తిరుగ గలియుచు పరిశీలించుట కపరిమితమైన చిక్కుగా నుండు నీ భాగీరథీనదికి వ్యాస్ఘాటను పేరుగల తొల్లింటి వ్యాసాశ్రమపు పవిత్ర క్షేత్రము దనుక నాపేరుండి అట నుండి గంగానది యనంబరగుచుండును. కొందఱు భాగీరథీగంగ యని వాడుచుందురు కాని రాను రాను గంగానది యను పేరే వాడుకయందు వినవచ్చుచుండును. ఇది ఇట్లుండ నీ పర్వత సీమలందే మందాకినీనది బదరీ కేదార క్షేత్రము ప్రక్కంబడి రుద్రప్రయాగ కడ నలకానందానదిం జేరుకొని సంగమించును. పిండారీ గంగ కర్ణ ప్రయాగ కడ నలకానందం జేరుకొని సంగమించును. నందప్రయాగ కడ నందాకినీ గంగ యలకానంద యందే సంగమించును. ధవళీ గంగ విష్ణుప్రయాగ కడ నలకానందలో సంగమించును. ఆయలకానందానది దేవప్రయాగవద్ద భాగీరథీ గంగలో సంగమించెడిని. ఇటుల నధికమై బలపడిన గంగానది అనేక పాయలుగ జీలుచు తిరుగ నన్నియుం గలసికొనుచు నెట్టకేలకు హారిద్వారము కడకుం జేరి నడచును. హారిద్వారము కడ విష్ణుపాదము ప్రక్కంబడి ముందుకుం జనుతరి హిమవత్పర్వత సీమలనేగాక కడపటివగు మైనాక (ఇప్పటి శివాలిక్) పర్వత సీమలం గూడ వదలి సమతల ప్రదేశములం జేరికొని నెమ్మదిగ నడచు శీతల వాహినియై ఇరుదెసలనుండు భూములను ఫలవంతములుగనొనర్చుచు, ముందుకు నడువనారంభించును. ఇటనుండి గంగానది ప్రవాహపు గమనిక చాల శాంతముగ నుండును. హారిద్వారము కడ గంగానది తీర్థమునకుఁ దొల్లింట గంగా ద్వారమనియు, అటనుండు పురమునకు మాయాపురమనియు, దీని కెగువనే కంకాళమనియు పేరులు వాడఁబడుచుండునవి. కంకాళమను పేరట్లె యున్నది. ఇందే తొల్లింట దక్ష ప్రజాపతి యాశ్రమపు తావుగలదు. అందు దక్ష యజ్ఞగుండమును, అటనాయన ప్రతిష్ఠించిన దక్షేశ్వర శివలింగమును, కతిపయ దూరమున నొక తావున వీరభద్రస్వామి త్రిశూలమును చూపుచున్నారు. కాని మాయాపురము విడచివేయంబడి విష్ణుపాదమునుండి కంకాళము వఱకు హారిద్వారమను పేరున క్రొత్తగ పట్టణము నిర్మింపం బడినది.

హారిద్వారము గడచి ముందుకునడచు గంగానది బిజనార్, బూదాన్పురముల నంటి నడచుచు ముందునకుంజని ఫరూకాబాదు పురము ప్రక్కంబడి బ్రహ్మావర్తము (ఇప్పటి బితూరు) కడకుం జేరి, వాల్మీకాశ్రమము ప్రక్కంబడి ముందుకుం జనును. పిదప కాన్పూరు పట్టణమునంటి నడచి అలహాబాద్ తొల్లింటి ప్రయాగ కడకుం జేరుకొను నరికి పశ్చిమ దిశనుండి యమునానదియు, అంతర్వాహినియై సరస్వతీనది శాఖయు అటకే తెంచ వాటిం గల్పుకొనును. ఇట నీ సంగమమునకుఁ త్రివేణి యని పేరు. మఱియు నిది మాధవ ప్రయాగ యనియుం జెప్పఁబడినది.

ఇటనుండి ముందునకుం జనుచు భాగీరథీగంగ వింధ్యవాసినీ దేవస్థానమున కిరి ప్రక్కంబడి నడచి మీర్జాపూరు పట్టణము, చునారు దుర్గముల నంటి జని రామనగరము బనారసునగరముల మధ్యం జేరుచో అశీనదిం గలుపుకొని బ్రహ్మనాళమునం బ్రవేశించి కాశీపట్టణపు సుప్రసిద్ధ స్నానఘట్టముల నంటి యుత్తర వాహినియై వారణాశీ క్షేత్రపు ఉత్తరపు కడను వరుణానదిని తనయందు చేర్చుకొని ముందునకుం జనును. పిదప కొంచెము దూరముననే కర్మనాశ నదియు నిందు చేరకొనును. పిమ్మట బక్సారుపురము (తొల్లిటి వ్యాఘ్రపురము) న కనతి దూరము నుండి నడచుచు తొల్లిటి వామనావతార స్థలమగు సిద్ధాశ్రమము, విశ్వామిత్రాశ్రమముల ప్రక్కంబడి జనుచు కొంతదూరమేగి ఆరాపట్టణ సమీప ప్రదేశమున గోగ్రానదిం దనయందు కల్పుకొనును. ఈగోగ్రానది యందిదివరకే కాద్రి యాలానదియు, రప్తీనదియుం గలసియున్నవి. ఈసంగమము దరిసీయున్న చప్రాపట్టణము నంటి నడచుచు అతి దూరముననే ఆరాపట్టణము సమీపించునంతట, గండకీనది, యు శోణభద్రయు నటకేతెంచం దానియందు చేర్చుకొని ముందునకుం జనుచు పాట్నా నగరము (తొల్లిటి పాటలీపుత్రము) దరి జేరును.

పాట్నా గడచిన పిదప కొంత దవ్వేగి భాగల్పూరు పురము, మాంఘీరు (తొల్లిటి మోదగిరి) ల ప్రక్కంబడి చని కోశీనది గల్పుకొని పూర్వవాహినిగ కొంత దవ్వేగి, పిదప దక్షిణ వాహినియై ప్రీమ్నార్, కలకత్తాల ప్రక్కంబడి పోగి సముద్రగామి యగు హుగ్లీ శాఖానదిని వీడి ముందుకుం జనుచు నచిర కాలముననే ఉత్తరమున సిక్కిం నుండివచ్చు మహానదిం గల్పుకొని ఆగ్నేయ దిగ్వాహినియై రాంపూరు, బోలియా పట్టణము ప్రక్కంబడి యవ్వలికేగి పేటోశ శాఖానదిని దక్షిణ దిశకేగ వదలి, తూర్పునకుం జనుచు ఉత్తరమునుండి వచ్చు బ్రహ్మపుత్రానదిని తనయందు కల్పుకొని ఆగ్నేయ దిగ్వాహినియై పద్మానది (ఇప్పటి పుడ్డా) యనం బరగుచు నేగి సముద్రమున సంగమించును.

ఈ గంగానది సముద్రగామి యగుట నేడు పాయలుగ జీలును. మధ్యమార్గమున త్రిబేని, (త్రివేణి) యను గ్రామముకలదు ఇది బంగాళము లోని బంశబాటిపుర సమీపమున నున్నది. ఇట గంగ పెక్కు పాయలుగ జీలుచు పలు ద్వీపములు జట్టి నడచును. అందు త్రిబేని గ్రామము కడనే మూడు పాయలుగ జీలునవ్వాటిని గంగా, యమునా, సరస్వతులు మూడు చీలిపోవుట యందురు. అలహాబాదుకడ కలయుటచు యుక్తవేణి యనియు, ఇటం ద్రివేని గ్రామము కడ ముక్తవేణి యనియు నరుచున్నారు. సముద్రగామి యగుటకుం బూర్వము ద్వీపములు నేర్పడిన బురద గుంరణ్య ప్రదేశమునకు సుందర వన మని పేరు.

సముద్రమునం గలియు తావున గల సగర ద్వీపము లేక సాగరద్వీపమునందు కపిలాశ్రమ మూడిన తావుం జూపు చున్నారు. ఇది గొప్ప స్నాన తీర్థమై యున్నది

గంగాయనగోత్రము – కౌసిక లేక, గ్రత్సమదగణము చూడుడు.

గంగాసింధూరము (చంద్రము) - ఆంగ్ల. Vermilion అనియు, Red oxide of lead. సం. నాగరక్త, నాగరేణు, నాగసంభవం, నాగసింధూరం, రక్తవాలుకం.

ఇది ఇంగ్లీకమూర్ణ సంబంధము. Cinnabar. ఇంకను పాదరసగంధకములకు Chemical treatment కల్గించుటవలన నిది యగును. ఇది

రంగులందు చేయునది. లక్క జేయుటయందు అచ్చు సిరాలందు చేయునది. గంగసింధూరము వేడిచేసి విషదోషము, దుష్టవ్రణములు, కుష్టు రోగము, సర్పి, ఉబ్బుజాడ్యములు, దుర్మాంసము పెరిగిన కురుపులు, వ్రణములు నివారించు నని చెప్పఁబడినది.

గంగాసింధూరము నను నూనెతో విఘ్నేశ్వర, ఆంజనేయదేవస్థానములందు దేవవిగ్రహముల శరీర మంతయుం బూయుచుందురు. కొన్ని శక్తివిగ్రహములకును గూడ గంగాసింధూరము రంగు నై చెదరు.

గంగారిదేశకాళింగము — కళింగ దేశము చూడుఁడు

గంగాసాగర సంగమస్థలము — ఇది బంగాళాదేశపు సుందరవనమున నున్నది. తొల్లింటి కపిలముని యాశ్రమస్థానము. ఒకప్పటి కాలువం బోలిన నదీశాఖపై కపిలముని దేవస్థానము కలదట. అటకుం గొంపదూరమున ఆనదీశాఖ సముద్రమునం గలియు తావున స్నానము లాచరించెదరు. తరువాతికాలమున పలుమార్పులం జెందినను అదిని గంగానది ఇటనే సాగర సంగమమందుట నిది పవిత్రస్థలిగా నెన్నంబడు చున్నది. గంగాసాగర మేలా మకరసంక్రాంతి పండుగలలో జరుగును. పెక్కండ్రు బంగాళీ దేశస్థు లరుదెంచుదురు.

గంగోత్పత్తి సప్తమి — చైత్రశుద్ధ సప్తమి గంగోత్పత్తిదినం బనను, గంగానదీతీరప్రాంతములను గంగోత్పత్తియుత్సవము లాచరించి, గంగాపూజ లొనర్తురు. (పండుగలు చూడుఁడు.)

గంజాముజిల్లా — ఆంధ్రదేశములో నిది, చెన్నపురిరాజధానియం దున్నది. ఇందు కొంతభాగ ముత్కలరాజ్యమునకు ఇటీవలనే కలుపబడినది. బరంపురము పెద్ద పట్టణము, జిల్లాన్యాయస్థానముండు తావు ఛత్రపురము జిల్లాకలక్టరు, పోలీసుసిబ్బంది యుండు తావు. శ్రీకాకుళము (తొల్లింటి గుల్షనాబాదు) శిక్కాకోల్నే కాజాగా శిక్కాకోలు అనంబడి కడకు శ్రీకాకుళమై ఆంగ్లమున చికాకోలుగ నున్నది; క్షీణించుచున్నది. నరసన్నపేట, టెక్కలి, సోంపేట, రసూల్కొండ, అస్కా, గోపాలపురం, కళింగపట్నము ఇతరపట్టణములు. పర్లాకిమిడి పెద్ద జమీందారీస్థలము పట్టణము, కళింగపట్టణము, గోపాలపురము రేవులు. జిల్లాయందు గల జమీందారీలు సుప్రసిద్ధములు. పశ్చిమభాగము మన్యప్రదేశము, ఉద్యానవనం బను సముద్రతీరభాగమున కొబ్బరితోటలు, అరఁటి తోటలు, కూరగాయలపంట లధికము. ఇది ఉద్యానమని తొల్లింటి పేరు. ముఖలింగ క్షేత్ర మీజిల్లాలోనిది.

గంజాయి చెట్టు — లా Cannabis sativa. ఆంగ్ల. Ganja. సం. విజయా దీని ఆకు, గింజలు, వెన్ను కలసినవానిని గంజాయి యనుచున్నారు. దీనిని కుండగొట్టములలో వేసి కాల్చి పొగఁ బీల్చుటయు, భంగు చేసి త్రాగుటయు, మత్తుగల్గించి శరీరమును బుద్ధిని పాడు చేయుంగాన దీని నిరోధమునం గుంచుటకు ప్రభుత్వములు పూని, మితముగమాత్ర మమ్మించుచు వ్యాప్తిగాకుండ జేయుచుందురు.

గంజాయియందు మత్తు, ఉత్సాహము, మనోవికాసము, వాచాలత్వము, వీర్యపుష్టి, కామవికారములం గల్గించుశక్తి గలదనియు, అధికమైన పైత్యోద్రేకము, మతిభ్రమ, అతిఆకలి, గుండెలు శరీరము ఎండిపోవుట, ఏపనియుం జేయ నసమర్థతయుం గల్గించి, నిరర్థకునిగ నొనర్చు ననియుం జెప్పఁబడును. ఇది యభ్యాసముగువారికి నల్లమందు,

కాఫీ, చుట్టలవలెనే మాదకలేని నిర్బంధము గల్గించును. ఆకలిని లేకుండజేయును.

ఇటులయ్యు గంజాయియందు కొన్ని సుగుణములు గూడ కలవు. ఆకికలవలెనే గంజాయివిత్తులను కోడిపెట్ట (ఆడుది) బాతులకు మితముగ పెట్టుచుండిన నెక్కువ గ్రుడ్లనీని, సంతతి నతి శీఘ్రముగ నభివృద్ధిం బొందించుకొనజేయనగును. అటులనే కొన్ని పక్షులకుం బెనిపించుచుండిన వాటిరంగు మారును. గంజాయి పచ్చిఆకు చితుకగొట్టి వెచ్చజేసి కాప్లము వేసి కట్టిన Photophobea (కన్నెమొగాని గొప్పులు, చక్రములు, లతలు రూపములు ఊరకనే కన్పించుట యను నేత్రరోగము) నివారణ మగుననియు, మూలస్థానమున కట్టిన మూలశంకబాధ తగ్గుననియు, ఆకురసము చెవిలో పోసిన చెవిపోటు, చెవిలో కురుపులు, వాపులు నిర్మూలించుననియు, లోనికి మితముగనిచ్చిన నీళ్ళవిరేచనములు కట్టుననియు, తలకుపూసిన చుండ్రుపోయి పేలు, ఈళ్ళు, పురుగులు చచ్చుననియు, ఆకుల చూర్ణము గాయము సంభవించిన తోడనే పైన జల్లి కట్టిన నవి మాన్పబడుననియు చెప్పబడినవి.

గంజాయిగల్గిన దోషములకు విరుగుడు- అప్పుడుకాచిన ఆవునెయ్యియు, పచ్చిజామియాకుల రసము నని చెప్పబడినది. గంజాయినరిగిన శుష్కవేదాంతులగు మహాత్ములు గంజాయిని జ్ఞానవస్తువనియు, జ్ఞానపదార్థమనియు పేరిడియున్నారు

గంజీఫా — దశావతారి చూడుడు

గంటుబారంగిచెట్టు — ఇం. Clerodendron Serratum. సం. బ్రాహ్మణయష్టిః, బ్రాహ్మణీ, బ్రాహ్మీకా, భార్గవాగ్రణీ, భార్గీ.

దీనిని బారంగియనియు వాడుదురు. సర్వాంగ తిక్తమైనది. ఇది పంచతిక్తములలో నొకటి. దీని సమూలకషాయము కాకజేసి, చెమటబట్టించి జ్వరములపై చక్కగం బనిజేయును. త్రిదోషహరమైనది. దుష్టద్రవములు కూడిన దానిని భేదించి వెడలించును. కాస, పీనస, యోని దోషము, శుక్లదోషము, క్షయల నడంచును. జ్వరములను హరించును.

దీని వేరుగంధము, లేక వేరురసము, లేక వేరుకషాయము దగ్గు, కఫముల ఉద్రేకముల నడంచి జ్వరము నివారించును. ఆకులను వెన్నలోగాని, నూనెలోగాని కాచిన తైలము తలనొప్పి, నేత్రరోగములు శమించునందురు. గంటుబారంగి విత్తులు చల్లలో నుడికించి లోనికిచ్చిన విరేచనము జేసి ఉబ్బుజాడ్యము నివారించునందురు

గండకీ గంగానదుల సంగమము- గంగాగండకీ నదుల సంగమము చూడుడు.

గండకీనది — హిమవన్నగమున మధ్య టిబెట్టునకు ఎల్లగ నేపాళదేశపు సరిహద్దున ధవళగిరియను శిఖరముగలదు. శిఖరమునకుం దిగువ భాగమున కొండచరియలలో నొకపాటి పెద్దదియగు జలనిలయము (గ్లేసియర్) ఏర్పడియున్నది దానికి దామోదరకుండమని పేరు. దానిసమీపము నసే, దామోదర నారాయణస్వామి దేవస్థానమున్నది ఇటనుండియె గండకీనది (దామోదర కుండమునందు) జనించును. ఈక్షేత్రమున కింకను సాలగ్రామ క్షేత్రమనియు పేరుకలదు. నదికిని సాలగ్రామియనియు, భక్తితో ననుచుందురు.

ఆది నిట భరతుని (జడభరతుని) ఆశ్రమము పులహాశ్రమమును ఉండెనని యాత్రికులు జూపుచున్నారు. సాలగ్రామినదికి శ్వేతగండకి యనిపేరు. ఈదామోదర కుండమునందే అటనట కతిపయదూరములందు ౧. బారిగాడ్ (దీని

సంస్కృత నామము తెలియకున్నది). ౨. నారాయణీనది, 3. మర్శియాంగడీనది, ౪. దరంఢీ (దీని సంస్కృతనామము తెలియదు), ౫. గండ నారాయణి (తపముసర్పు నారాయణవిష్ణుదేవుని గండస్థలములనుండి జారిన చమటనుండి ఏర్పడినదట) నది,ఇంకను దీనింగొందఱుగండీనదియనియు వాడియున్నారు, ౬. త్రిశూలీనది యనంబడు ప్రవాహము లొకటొకటితో కలసిపోవుచు, అన్నియుం గలసిన ప్రవాహము గండకీనది యనంబరగెడిని. అందు సాలగ్రామినది దక్షిణతీరమున దామోదర దేవస్థానమునుండి మూడు మకాములలో ముక్తినాథమనంబడు క్షేత్రము, అందు ముక్తినాథ నారాయణవిష్ణు దేవస్థానమును సుప్రసిద్ధములు. ఇటకు సమీపముననే టిబెట్టు నేపాలరాజ్యముల సరిహద్దుకలదు. (ముక్తినాథ క్షేత్రము చూడుడు). నది కొంత ఇంకను గడచి రిడి యనంబడు గ్రామమునకడనున్న హృషీకేశ నారాయణక్షేత్రము (ఇప్పటి రిఖేశ్వర్) గుండా నడచి యవ్వలకు దిగును. ఈహృషీకేశమునుండియె శయనైకాదశి, ఉద్దానైకాదశి, చాతుర్మాస్యలు నేర్పడియెనట. (రిఖేశ్వరము చూడుడు)

పిదప త్రిశూలీగండకి నారాయణ (దీనిని రప్తీయనియు నందురు) సంగమముననున్న నారాయణక్షేత్రమునందాటి, కొంతనడచి, పర్వత సీమలంగడచి, త్రివేణి కడనుండి భరతదేశపు సమతల ప్రదేశములం బ్రవహించుచు, శోన్పూరు ప్రాంతముల గంగానదియందు సంగమించెడిని. ఈప్రాంతములందే గజేంద్రమోక్షణ స్థలము గలదు. వరాహపురాణము ౧౪౪ గండకీప్రశంస కలదు. (౧. సాలగ్రామక్షేత్రము, ౨. సాలగ్రామములు, 3. సప్తగండకీనదులు, ౪. ముక్తినాథ క్షేత్రము, ౫. రిఖేశ్వరము, ౬. నారాయణ క్షేత్రము, చూడుడు).

గండఫెరోజా — లా Galbanum ఆంగ్ల. Ganda Biroza. హిందీ బిరీజా, ఫారశీ బీజద్. ఇది బిరిజాచెట్ల జిగురనియు, ఆకుపచ్చ, పసుపుపచ్చరంగుల మిశ్రమధాతువుంగల్గి యుండుననియు తెలిసెడిని. కొబ్బరినూనె గ్లిసరైనులతో కల్పిపైనపట్టించిన, కంతులు, గడ్డలు, అడ్డగర్రలు, ప్రాతదెబ్బ నొప్పులు, కవుకుదెబ్బలు, వాపులు అడగుట, మెత్తబడుట, పగులుట, సంభవించుననియు, లోనికిచ్చిన స్త్రీల ఋతురక్తమును వెడలించుట, సుఖప్రసవము గావించుట, శ్లేష్మమును వెడలించుట, శరీరమునుండి మలమూత్రములను వెడలించుట, సెగజాడ్యబాధల నివారించుటలు గల్గించుననియు చెప్పుదురు.

గండమాల— ఆంగ్ల Scrofula. మెడ తల నరముల కావులను, మెడకొంకులను, మెడయును గుదస్థానమునను గ్రంధులుగను కురుపులుగను బయలుదేరి కక్కమై చీము రసికారుపుండ్లు లేక పుండ్లు వృత్తములు (Circles) వరుసలు (Lines) ఇవి వ్రణములనిపించుకొనియెడిని. గుదస్థానమున వేసెడి గండమాల కాసనగండమాలమనియు నందురు.

గండి — (Canon or canyan of a river) నది యొక్క పర్వతమధ్యమునుండి ఇరు ప్రక్కలు చాల ఎత్తుగ నుండునటుల మార్గముం జేసకొని ఇవ్వలనుండి యవ్వలకరిగినటరిని లేకయును నౌకమార్గము ఏర్పడునటుల లోవయుండి పక్కలు చాల ఎత్తుగనుండినటరిని దానిని కేనన్ లేక కేన్యన్ అనెదరు. దీనికి భరతదేశమున నాంధ్రులు గండి యనెదరు.

ప్రపంచమున నిట్టికేననులలో గొప్పవి కొలరడో నదికి దాని యుపనదులకుం గలవు. అందు పెద్దదియగు గ్రాండుకేనన్ వాల్గువేలు మొదలు మవేల వరకు అడుగుల ఎత్తుగల ప్రక్కలం గల్గి

యున్నది. దీనిపొడవు రెండువందలమైళ్ళనియు ఒక్కొక్కతావున అనుగుణచీకటులం గ్రమ్మియుండు నంతటి లోతుగానుననియు దానిగుండా పడవలలో నేగుతరి ఒక్కొక్కతావున చీకటిగనుండు పగలే నక్షత్రము లగుపడుచుండుననియు నందురు.

గండీషు గోత్రము — విశ్వవగణము చూడుడు.

గండోన్స్టేటు — ఆఫ్రికా ఖండమునందలి సౌడాన్ లేక నీగ్రీటియా (నీగ్రోలాండు, నీగ్రో జాతులదేశము) లోని ఒక స్టేటు. (ఆఫ్రికాఖండము సౌడాన్ లేక నిగ్రిటియా దేశము చూడుడు).

గండ్రగొడ్డళ్లు (Battle axes) — (టంగీలు) ఇవి పురాతనాయుధములని వేఱుగ జెప్పనక్కరలేదు. భరతదేశమునందే గాక ఐరోపాదేశము లందును నివి వాడుక యందుండె నని తెలియుచున్నది. లండనునగరపు టవరునందుంచబడుట ఆంగ్లదేశముగూడ వీటిం ధరించెనని తెలిసెడి. ఇంతవరకు నిరువదియారు ముఖ్యాకార భేదములను లెక్కించియున్నారు. భరతదేశమున మన్యప్రాంతముల నివి నింకను గలవు.

గంతకుదగిన బొంత — (ఇది అర్థము కుదరని నామొత ఒకరికొకరు తగినవారే యని భావము. కాని గంత అనినను బొంత అనినను ఒకటియె అర్థము) ఆంధ్రలోకోక్తి

గంధం అమావాస్య — దీనికి సరియగు పేరు గంధముకొలిచి తీసివేయు తృతీయకు ముందువచ్చు అమావాస్య యని యుండుట సమంజసము. ఆంధ్రదేశమందలి ప్రాగ్భాగమున సింహాచలక్షేత్రముగలదు. అది యొకపాటి కొండపై నున్న నృసింహస్వామి దేవళము. విశాఖపట్టణము నుండి పది మైళ్లదూరమునందున్నది. ఇది తొల్లి శివస్థలమనియు, శ్రీమద్రామానుజదేశికులనాడిది విష్ణుస్థలముగ మార్చబడినదనియు నొకవాడుక కలదు గాని, శాసనములు మొదలగు నిదర్శనములు గానవచ్చుటలేదు. వైష్ణవ లీసింహగిరిపై నున్న దేవస్థానమాదినుండియు విష్ణుస్థలమేననియు, ఉగ్రశాంతి కనుదినము చందనానులేపన మీదేవతా విగ్రహమునకు దినమును జరుగుచుండు ననియు నందురు. కాని ఇది శ్రీచందనము కాదనియు నొకప్రతీతికూడ కలదు. ఈపూంత లనుదినము దళసరియగుచుండుట, ఏటేట వైశాఖ శుద్ధ తృతీయ దినమున నొలిచివేసి తీసివేసివేయు చుందురు. అత్తరి గొప్పయాత్రజరిగి బహుజను లేతెంచుచుందురు. ఆప్రాంత సీమలవారికిట నధిక భక్తి సహజముగాన తరచుగ రెండుదినములకు ముందుగ నమావాస్య ప్రాంతముల బండ్లపై బయలుదేరి ఈయాత్రసల్పుదురు. కాన అటుల నీయమావాస్యకు గంధం అమావాస్య అని వాడుక. సింహాచల క్షేత్ర ప్రాంత సీమలందు వ్యాపించియున్నది. ఇక్కాలమున ధనవంతమగు దేవస్థానముగ నున్నది. (పండుగలు, పర్వతిథులు, వ్రతదినములు చూడుడు).

గంధమాదన పర్వతము — గంగోత్తరి వద్దనున్న రుద్రహిమాలయ శాఖయందొక శాఖ. కాళికాపురాణము ౮౨ యందు కైలాసశిఖరమునకు దక్షిణమున నున్నదనియును, వరాహ పురాణము ౮౧ యందునను, మహాభారత వనపర్వము ౧౪౫-౧౫౭, శాంతిపర్వ ౩౩౫ యందునను బదరికాశ్రమము, కదళీవనము ఇందు కలదనియును, మార్కండేయ పురాణమున ౫౭ యందు అరుణోదదేశము (గఢ్వాల్ సంస్థానము) న నీపర్వతముపై అలకానంద ప్రవహించు తావనియును, దానిపేరు గంధమాదనమనియును, మఱియు నిది మందాకిని తీరముగ విక్రమోర్వశీయ నాటకమునను చెప్పబడినది.

ఆంజనేయుఁడు దీనిశిఖరమొకటి రామేశ్వరముకు దెచ్చెననియు, అదియట గంధమాధనమను పేరం బరగుచున్నదనియుం దెలిసెడిని. (కులపర్వతములు చూడుఁడు. అరుణోదదేశము చూడుఁడు). గంధమాదనపర్వతము హిమవత్పర్వత మందలి రుద్ర హిమాలయమందలిమొక శాఖ. మఱియుసుగ్రీవుని సేనయందొక వానరుఁడు గంధమాదన నామము గలవాఁడే. ఈతఁడు కుబేరాంశ సంజాతుఁడట. ఇంకను యదువంశ క్షత్రియులలో శ్వఫల్కుని సుతులలో నొకఁడు గంధమాదనుఁడు. ఈతని సోదరులక్రూరుఁడు,క్షత్రోపేక్షుఁడు అనువారలు.

గంధమాంసి చెట్టు — ఇది జటామాంసి జాతిలోనిది. సం. భూతకేశీ, పిశాచికా, చిన్నజటామాంసి యనియు కొన్ని తావుల వాడెదరు

దీనిపేరును గంధమాంసియని వాడుచున్నారు. దీని చూర్ణము లేక కషాయము చర్మరోగములు, ప్రమేహము, వాతదోషము, విషవేగములపై చక్కగ పనిజేసి వేడిచేయునని చెప్పఁబడినది.

గంధములు ౮ — (అష్ట గంధములు) సుగంధద్రవ్యములు-౧. కర్పూరము, ౨ కస్తూరి, 3. పునుగు, ౪. జవ్వాది, ౫. అగరు, ౬. పన్నీరు, ౭. అత్తరు, ౮ శ్రీగంధము

శివగంధములు ౮.-౧. చందనము, ౨.అగరు, 3. కర్పూరము, ౪. తమాల, ౫. దళ, ౬. కుంకుమపువ్వు, ౭. ఉశీరము, ౮. కోష్టము.

ఈ ఎన్మిదింటికి శివగంధములని పేరు.

గంధర్వ కుమారుఁడు-ఆంధ్ర భాషా సాంప్రదాయార్థపదము—తండ్రియందు హేళనాస్పదమగు గుణముండియు, కుమారుని యందు కూడ నదేరకపు హేళనాస్పద లక్షణములు సూచించునేని అతండ్రిపోల్కియని హేళన చేయుటకుగాను గంధర్వ కుమారుఁడని యనెదరు.

గంధర్వ నగర న్యాయము—ఆకసమున మేఘము లొకప్పుడు చిత్ర విచిత్ర రూపములుగను, చెట్లుగను, మేడలుగను, గోపురములుగను గన్పట్టును. దానిని గంధర్వ నగరమందురు. అందు నిజమేదియు లేకున్నను ఆపేరం బరగు చుండును.

గంధర్వులు — వీరును దేవతలలోనొక తెగవారు. గానవిద్య యందువీరు ప్రసిద్ధులు. వేదము బ్రాహ్మణులకు విధాయకమైనటుల గానవిద్య వీరికి విధింపఁబడినదట. గంధర్వులు కశ్యపునకు ప్రాధయను భార్యయందు కల్గిన సంతానము.

అంగారపర్ణుఁడు- చిత్రరథుఁడు చూడుఁడు.

ఇందీవరాక్షుఁడు- నలనాభుఁడను గంధర్వ భూపతి పుత్రుఁడు. వరూధినికి సోదరుఁడు. ఈతఁడు కపటోపాయమున నొక ఋషివద్ద ఆయుర్విద్య నేర్చి పిదప నాతనిం బరిహసించుటం జేసి యసురుఁడగునట్లు శపింపం బడెననియు, ఆ శాపము వరూధిని సుతుండగు స్వరోచివలన తీరెననియుఁ జెప్పఁబడినది.

కేతుమతి- గంధర్వస్త్రీ. సుమాలి యను రాక్షసుని భార్య

గ్రామణి- ఈతని కుమార్తె దేవవతి లేక దేవమణి. సుకేశుఁడను రాక్షసుని భార్య

ఘంటాకర్ణుఁడు- ఇతఁడు కుబేర కింకరుఁడు. ఈతఁడు పిశాచనాయకుఁడనియు, యక్షుఁడనియు వేఱొకచో జెప్పఁబడినది. శ్రీకృష్ణుం డొకతరి బదరికాశ్రమమునందు యోగసమాధియందుండ నప్పు డీతఁ డాయనకడ నుపదేశమంది నియతిమై మెలగి తనపిశాచత్వమునుండి విముక్తి నందెనని చెప్పఁబడినది. ఇంకను వేఱొక ఘంటాకర్ణుఁడు శివభక్తుఁడు, వేఱొక ఘంటాకర్ణుఁడు విష్ణుభక్తుఁడును గలరు.

చిత్రరథుడు- కోలుత సంగారపర్ణుడను నామమున వెలంగుచు సోమశ్రవ తీర్థమున అర్జుననితో గలహించి యాతనివలన యాగ్నేయాస్త్రమునకు గురియై దగ్ధశరీరుడై తిరుగ చిత్రరథుండను గంధర్వుడైనవాడు. ఈతని యుపదేశమున పాండవులు ధౌమ్యుని పురోహితునిగా నెన్నుకొనిరని చెప్పబడినది. భార్య పేరు కుంభీనస

మరియొక చిత్రరథుడను గంధర్వుడు తన విమానమున అంతరాళగమన మొనర్చుచు యోగాభ్యాసియై తన శరీరమును విడిచిన యొక ముని పవిత్రాస్థులను వాలఖిల్యుల సలహా మేరకు గొంపోయి సరస్వతీనదీజలముల నిక్షేపణ మొనర్చి స్నాతుడై ఊర్ధ్వగమనము గల్గినవాడుగ చెప్పబడినది ఆ మునిపేరు కౌశికుడట. (కౌశికుడు చూడుడు).

చిత్రసేనుడు- ఈత డర్జునునకు స్నేహితుడగు గంధర్వుడు. పాండవులు ద్వైతవనమున నద్యస్కంధమను క్రతువు నొనర్చుచుండ కౌరవులు ఘోషయాత్ర పేరిట ఆవనాంతమునకు గూడ పట్టుబడిరి దీని గంధర్వునిచేతనే

చిత్రాంగదుడు

చిత్రాయుధుడు-

జీమూతవాహనుడు ఈతడు ఖేచరుడని యుగూడ చెప్పబడినది. ఈతడు తన దేహము నొక గరుత్మంతున కాహారముగ నొసంగి యొక నాగకుమారుని రక్షించి విడచినవాడని చెప్పబడినది

దేవమతి లేక దేవమణి గంధర్వస్త్రీ. గ్రామణి యను గంధర్వుని కుమార్తె. సుకేశుడను రాక్షసుని భార్య.

నర్మద- గంధర్వస్త్రీ. కుమార్తె పేరు సుందరి. అల్లుడు మాల్యవంతుడు.

నలనాభుడు-ఇతడు గంధర్వప్రభువు. కుమారుడు ఇందీవరాక్షుడు, కుమార్తె వరూథిని.

నలకూబరుడు- ఈతడు యక్షుడు. తండ్రి పేరు కుబేరుడు. సోదరుడు మణిగ్రీవుడు. ఈతనికిని, రంభయను యప్సరకు నన్యోన్యానురాగము కలదని చెప్పబడినది.

ప్రమద్వర- గంధర్వస్త్రీ. తండ్రి విశ్వావసుడను గంధర్వప్రభువు. తల్లి మేనక. ఈమెను పెంచినవాడు స్థూలకేశుడను ఋషిసత్తముడు. భర్త రురుడు.

పుష్పదంతుడు- మహాశివభక్తుడగు గంధర్వుడు. ఈతడు మహిమ్నస్తోత్రమును రచించెను. ఇంకను విష్ణుభక్తుడో లేక విష్ణుపరిచరుడో యొక పుష్పదంతుడున్నట్లు తెలిసెడిని. ఈతండును గంధర్వుడే.

మణిగ్రీవుడు - ఈతడు యక్షుడు. కుబేరుని రెండవ కుమారుడు. సోదరుడు నలకూబరుడు.

మణిమ[illegible] కుబేరుని అనుచరుడగు ఖేచరుడు. పార్ష్ణిసేనుడను మునియొక్క ఆశ్రమమున పాండవులుండుతరి భీమసేనునితో పోరి యాతనిచే మడిసినవాడు.

మందపాలుడు- ఈతడొక ఋషి యనియు, విద్యాధరుడనియు జెప్పబడినది.

మందారుడు- విద్యాధరుడు.

మనోరమ గంధర్వస్త్రీ ఇందీవరాక్షుడను గంధర్వరాజపుత్రిక. తల్లి మరదశ్వపుత్రిక యని చెప్పబడినది. ఈ మనోరమ వరూథినీసుతుండగు స్వరోచికి అస్త్రవిద్య నుపదేశించి యాతని (మేనత్త కుమారుని) పరిణయమయ్యెను. ఇంకను మేరువు కుమార్తె పేరు మనోరమ. ఈమెకు మేనకయనియు నామాంతరము హిమవంతుని భార్య.

మాణిభద్రుఁడు- ఈతని యక్షుఁడనియుఁగూఁశ చెప్పఁబడినది. లోహిత్యానదీతీర దేవారణ్యమున గుహ్యకపరివేష్టితుఁడై మాణిభద్రుఁడుండువాఁడని చెప్పఁబడినది.

మాణిభద్రుఁడు- ఈతఁడు యక్షుఁడనియుఁ జెప్పఁబడినది. కుబేరుని సైన్యాధిపతి కుబేరునికిని, రావణునకును యుద్ధముజరుగుతరి రావణ గదాహతుఁడై మెడవంకరయై పార్శ్వమౌళియని వాడుకనందినట్లు చెప్పఁబడినది.

మాతలి- దేవేంద్రుని సారథి

రేవతుఁడు- ఈతనిని గుహ్యకుఁడనియు నందురు.

వరాహకర్ణుఁడు- ఈతఁడు యక్షుఁడనియుఁ జెప్పుదురు.

వసూధిని-గంధర్వస్త్రీ నలనాభునికుమార్తె సోదరుఁ డిందీవరాక్షుఁడు కుమారుఁడుస్వరోచి.

వసుధ- గంధర్వస్త్రీ. మాలియను రాక్షసుని భార్య

విభావసి- ఈమె మురాడుఁడను విద్యాధరుని కుమార్తె స్వరోచిభార్య. ఈమె మృగ పక్షి జాతుల భాష నెఱుగు విద్యను స్వరోచికుపదేశించి యాతనిఁ బరిణయమైనదని చెప్పఁబడినది.

విశ్వావసుఁడు- ఈతఁడొక గంధర్వరాజు. ఈతని కుమార్తె ప్రమద్వరయనియు, తల్లి మేనక యనియు, ప్రమద్వరను స్థూలకేశుఁడను ఋషి పత్తముఁడు పెంచెననియు, భర్త రురుఁడనియుఁ జెప్పఁబడినది.

శంఖచూడుఁడు- ఈతఁడొక గుహ్యకుఁడనియు, కుబేరభటుఁడనియు, బృందావనమునందుండు గోపికల నొకతరి నత్తరముగాగొంపోయి శ్రీ కృష్ణునిచే నిహతుఁడైనవాఁడనియుఁ జెప్పఁబడినది.

శైలూషుఁడు- గంధర్వప్రభువు. ఈతని కుమార్తె లంకారాజ్యమేలిన విభీషణుని భార్యయగు సరమాదేవి.

స్వరోచి- తల్లి వసూధిని. మాతామహుఁడు నలనాభుఁడు. మేనమామ ఇందీవరాక్షుఁడు. భార్యలు మనోరమ, విభావసి.

సుకేతుఁడు ఈతఁడు యక్షుఁడు. కుమార్తె తాటక. (సుందుఁడను యక్షపత్ని).

సుదర్శనుఁడు- ఈతఁడు విద్యాధరుఁడని చెప్పఁబడినది. ఈతఁడాంగిరసుఁ బరిహసించి శపింపఁబడి సర్పమైన వాఁడు. మరియు శ్రీకృష్ణుని పాదతాడనమున నా శాపవిముక్తి కల్గెనని చెప్పఁబడినది.

సుందుఁడు- ఈతఁడొక యక్షుఁడు. భార్య తాటక.

స్థూలకర్ణుఁడు- ఈతఁడొక యక్షుఁడనియు, వీనివలన శిఖండి పురుషరూపము నందుటయు, శిఖండి జీవితకాలమున నీతఁడు స్త్రీయైయుండు నటుల కుబేరశాపము కల్గెననియు జెప్పఁబడినది.

హాహా- ఒక గంధర్వప్రభువు.

హూహూ- ఒక గంధర్వుఁడు. దేవలర్షి శాపమున మకరియై పుట్టి అగస్త్యశాపవశమున గజరూపమునజె దియుండియున్న ఇంద్రద్యుమ్నుఁడను గంధర్వుని పట్టుకొనెను. ఆ గజముదీనత మొఱలిడ విష్ణుదేవుఁడు చక్రమున నీమొసలిం జంపి గజమును రక్షించెను. (గజేంద్రమోక్షము చూడుఁడు). అది యాతనికి శాపవిముక్తికారణమాయెను.

గంధవతి — దాశరాజు సుతయు, పరాశరునివలన వ్యాసుఁ గనిన తల్లియు నగు సత్యవతికి గంధవతి యనియు, మత్స్యగంధి యనియు, యోజనగంధి యనియు నానేక నామములు

కలవు. ఇంకను వాయువు (దిక్పాలురలో నొకఁడు) యొక్క రాజధానిపురము పేరు గంధవతి.

గంధసిలకుల గోత్రము — ఆర్య వైశ్యుల (౧౦౨) గోత్రములలో నొకటి. (వైశ్య గోత్రములు చూడుఁడు)

గ్రంధిసిలగోత్రము ఏకార్షేయ (౧) గోత్రము పొల్లింటి సంస్కృతగోత్రము తమస, ఆయాస్య గణము, ఆపస్తంబ సూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథములు ధర్మసింధు, నిర్ణయసింధు, ఆశ్వలాయనసూత్రము, విజయేశ్వరుఁడు దేవత, భార్య విజయాంబ, తపస్థానము సహ్యాద్రి శృంగము, తటాకము విజయాభోధి, జపసంఖ్య కోటి, దీపములు ౬౧, క్షేత్రసంఖ్య ౫౧, ఘృతము దానము, దేవకాంచనము వర్జనీయము (గ్రంధసిల చూడుఁడు.)

గంధాష్టకములు -- సర్వసాధారణముగ గంధాష్టక మన- ౧ చందనము ౨. అగరు, 3. కర్పూరము, ౪. కుంకుమపువ్వు, ౫. గోరోజనము, ౬ జటామాంసి, ౭. శిలారసము, ౮ అనుములు అని చెప్పఁబడినవి. మాంసాకుల సుగంధముచేయు గంధాష్టకము- ౧. జాపత్రి, ౨ లవంగములు, 3. దాల్చిని చెక్క, ౪. ఏలకులు, ౫ నాగకేసరాలు, ౬. మిరియాలు, ౭ కస్తూరి, ౮ ఆకుపత్రి యని చెప్పఁబడినవి దేవతాప్రీత్యష్ట గంధములు - ౧. చందనము, ౨ కర్పూరము, 3. నాగకేసరాలు, ౪ కురువేరు, ౫. తుంగముస్తలు, ౬ దేవదారు, ౭. గోరోజనం, ౮. కుంకుమపువ్వనియు చెప్పఁబడినది. గణపతిప్రీత్యష్ట గంధములు- ౧. చందనము, ౨. అగరు, 3. కర్పూరము, ౪. ఆకుపత్రి, ౫. కురువేరు, ౬. రక్త చందనము, ౭. చెంగల్వకోష్టు, ౮. కుంకుమపూవు అని చెప్పఁబడినది.

గంభీరానది — మాళవ దేశమున శిప్రా (అవంతి) నది యందు సంగమించు వేఱొక నది.

గగనరోమంథన్యాయము - గాలిని (నమలి) నెమరునకు తెచ్చుకొనుట. నెమరునకుఁ దెచ్చుకొనుట యన దొలుత తిన్న దానిని తిరిగి నోటిలోనికిం దెచ్చుకొని నమలుట యని యర్థము. నిరర్థక కార్యమని భావము. నిష్ఫలితముగా కార్యమును చేయుటం గూర్చి యీ న్యాయమును వాడుదురు.

గగనారవిందము- ఆకాశపు తామర పువ్వని యర్థము. నిజముగా నుండునది కాదని భావము.

గజకచ్ఛప కలహము (పోరు) — సుప్రతీకుఁడు, విభావసుఁడు చూడుఁడు.

గజకర్ణుఁడు— ఈతఁడొక యక్షుఁడు.

గజ జంపె తాళము— తాళములు చూడుఁడు.

గజలాళము— దీనిని గజలీల యనియు నందురు. (తాళములు చూడుఁడు.)

గజపతి వంశ నృపతులు — వీరు కటకము చౌదువార్ రాజధానులుగ ఉత్కళ రాజ్యము, కళింగరాజ్యము మొదలగునవి ఏలిన వారు వీరు ముగ్గురనియు, అందు కపిలేశ్వర గజపతి మొదటి వాఁడనియు, ప్రతాపరుద్ర గజపతి మూఁడవ వాఁడనియు, ప్రతాపరుద్ర దేవుని కుమార్తెను శ్రీకృష్ణదేవరాయ సార్వభౌముండు పరిణయ మాయెననియుం జెప్పఁబడినది.

గజపతులు (బిరుదము)— హయపతులు చూడుఁడు.

గజభుక్తకపిత్థన్యాయము — ఏనుఁగు మ్రింగిన వెలగపండు లోని గుజ్జు మాయ

మైపోవును. కాయ పైకి కాయ వలెనె యుండుం గాని ఏమియుం దెలియదు. లోని గుంజు మాత్రము హరించి పోవును.

గజలక్షణము— దీనిం గూర్చి మృగ చర్మీయమను గజలక్షణములను వివరించు గ్రంథ మొకటియు, పాలకాప్య ముని రచించిన హస్త్యాయుర్వేద మను ఏనుఁగులరోగనిదానము వైద్యవిధానముఁ గల గ్రంథ



మొకటియు మాత్రము గానఁగుచున్నవి. అశ్వ లక్షణ ధర్మము లేనుఁగులకు వర్తించునని కొంద ఱనెదరు. నొబత్తు వాయిద్యము వ్రాయింపఁ బడు చుండు తావుల నేనుఁగులకు సుడి సుద్దములం జూడ నక్కఱలేదనియు చెప్పఁబడినది.

ఏనుఁగులు- ౧. భద్రము, ౨. మంద్రజాతి, 3. మృగజాతి యని మూఁడుజాతులుగ నుండును. మఱియు భద్రజాతి ఉత్తమమనియు, అందు గభీర వేది లక్షణములం గల్గియుండిన ఉత్తమోత్తమ మనియుం జెప్పఁబడినది. గభీరవేదికి గంభీరవేది యనియు ననుట కలదు.

గజాంగములు— అంగములు చూడుఁడు.

గజాయుము— అష్ట విధాయుములు చూడుఁడు.

గజినీ వంశము— క్రీ. పె. ౧దియవ శతాబ్ద కాలమున సింధునదికి పశ్చిమముగానున్న పాంచాల దేశ భాగములం దధికారము చేసిన ముసల్మాన్ రాజవంశము. గజినీ ఆఫఘన్ స్థానము లోనిది. సబక్తజిన్ దండయాత్ర సుప్రసి ద్ధము. ఇతని కుమారుఁడు మహమ్మద్ పదు నేను పర్యాయములు భరతదేశమున వేర్వేఱు భాగముల దండయాత్ర సల్పి కొల్లలం గొనిన వాఁడు.

గజేంద్రమోక్ష స్థలము - ఇప్పటి శోన్పూరుకడ గంగానద యందు గండకీనదియు (దేవికానది) సరయూనది కలియు తావున త్రివేణి యనియు నందురు. ఇది గజేంద్రమోక్ష స్థల మని చెప్పఁబడినది. హరిహరనాథ క్షేత్రము. (దేవా లేక దేవికా నది చూడుఁడు).

గటపరచా (Guttapercha) — ఇది రబ్బరుం బోలిన కృతక పదార్థము. మలయ ద్వీపములందలి ఈ పేరుగల ఒకజాతి చెట్ల రస మును వండి చేయుదురు. ఈజాతిచెట్లు జావా ద్వీపమునందుకూడ పెంచంబడు చున్నవి. రబ్బరు చెట్లనుండి పాలు దీయునట్లె తొక్కనుండి దీని రసము తీయుదురు. ఇది రబ్బరువలె సాగునది కాదు. రబ్బరువలె దీనిని వల్కనైజు చేయ వీలు పడదు. ఎలక్ట్రికు తీగెలను ఇన్స్యులేట్ చేయ దీని నుపయోగింతురు. గాఫ ఆట బంతులకు పైకప్పు వేయుదురు. ఇంక రబ్బరువలెనె పలు కార్యములం దుపయోగించు పదార్థము.

గడ్డము గల తాఁబేళ్లు— చీనా దేశమున హాంకాంగు పురమునందున్న ఒకపవిత్ర సరోవరమునందు కలవు. అది చీనా వారికి పవిత్రజలనిలయమనియు, అందలి తాఁబేళ్లు చీనా వారిచే గౌరవింపంబడుచు, ఆహారము లీయం బడుచు జీవించునవిగఁ జెప్పఁబడినవి

వాటికి గడ్డములు, వెండ్రుకలు గలవట. అవి సముద్రపునీటి రంగున నొకఅడుగు మొదలు మూఁడడుగుల పొడవుదనుకఁ బెరిగి యుండునట. ఎక్కువ పొడవైన గడ్డపు వెండ్రుకలం గల కూర్మములు అధిక గౌరవమునకుం బాత్రములట. ముసలవి వైనకొలఁది యవియు నెరసెడిని.

గడియారము (Clock) — తొలుత సూర్యగడియారములు (Sun dials), పిదప

ఇసుకగడియారములు, తర్వాత నీటిగడియారములు ఉండినవి. తరువాత బరువులు, చక్రములు, కొంతకాలము గడియారములై యుండెను. క్రీ. శ. ౧౭ వ శతాబ్దమున Mr. Buckman అనువారు యాంత్రపు గడియారముం జేసిరట కాని తొమ్మిదవ శతాబ్దముననే వెరోనా కాపురస్థుడగు Arch Deacon గా నుండిన Pacificus అనునాయన కనిపెట్టి రచించెనని కొందఱు వ్రాసియున్నారు. మొదటి గడియారము అను పాతవాతావున నిర్మింపబడినదట. తర్వాత Grand father clock చేయఁబడెనట. ఇప్పుడు పలువిధముల గడియారములు కలవు మొట్టమొదటగ కనిపెట్టఁబడిన గడియారము క్రీ పూ. ౧౮౦౦ సంవత్సరమున నని యుందురు

గణ కూటము (గణపొంతనము) — జ్యోతిషశాస్త్రమున వధూవరుల ఎన్నికలంగూర్చి వివరింపఁబడిన ద్వాదశకూటములలో నొకటి వధూవరుల నక్షత్రములయొక్క దేవ, రాక్షస, మానవగణముల నెఱింగి (ఆయా నక్షత్రములందే వాటిగణము చూడుఁడు). వధూవరుల గణములు అనుకూలమో, అననుకూలమో యెఱుగుటకు గణకూటము, లేక గణపొంతన మనియెదరు (ద్వాదశకూటములు చూడుఁడు)

గణగారి గోత్రము — హారిత ఉపగణము చూడుఁడు.

గణపత్రి గోత్రము — ఆత్రేయ గణము చూడుఁడు

గణపత్రినవరాత్రములు – భాద్రపద శుద్ధ చతుర్థి మొదలు తొమ్మిది దినములకీపేరు వాడుకయందున్నది. వీటియందు మహాగణాధిపతి యగు విఘ్నేశ్వరుని పూజింతురు.

గణపత్రిన్యాయము — గణపతిని శైవ, వైష్ణవ, శాక్తేయ, గాణాపత్యాది వైదికమతస్థులందరు పూజింతురు. మఱియు నానామతస్థులు గణపతిని తమతమ మతములకుం జెందిన వానిగనే చెప్పుదురు

గణపతులు (అష్టగణపతులు) — ౧. లక్ష్మీగణపతి, ౨. చిక్షిప్రగణపతి, 3. సిద్ధి గణపతి, ౪. చింతామణిగణపతి, ౫. శక్తిగణపతి, ౬. ఉచ్చిష్ట గణపతి, ౭ ఏకాక్షర గణపతి, ౮. కుమారగణపతి.

గణపవరపు వేంకటకవి — ఆంధ్రకవులలో నాధునికులంగు పరిగణింపఁబడినవాఁడు. నందవరీక నియోగిబ్రాహ్మణుఁడు, ఆశ్వలాయన సూత్రము, వసిష్టసగోత్రము, తండ్రిపేరు అప్పయ్య. గుంటూరుమండలములోని కామేపల్లి సీమలోని గణపవరము కాపురమని తెలియుచున్నది. ఇది పలనాటిసీమలోని భాగము. రచించినది ప్రబంధరాజవేంకటేశ్వరవిలాసము ఇది ఏకాశ్వాసమైనను ఐదాశ్వాసములంతయున్నది.

గణముఖకుల గోత్రము — ఆర్యవైశ్యుల (౧౦౨) గోత్రములలో నొకటి. (వైశ్య గోత్రములు చూడుఁడు). గణముఖకులగోత్రము- (గణముఖకుల లేక గణముఖుల) ఏకాగ్నేయ గోత్రము (౨౦), సంస్కృతగోత్రము కాశ్యపస, కస్యపగణము, ఆపస్తంబసూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథమాశ్వలాయనసూత్రము, నిర్ణయసింధు, ధనేశుఁడు దేవత, ధర్మాంబ భార్య, బ్రహ్మాద్రి తపస్థానము, ధర్మాబ్ధి తటాకము, జపము దశలక్ష, దీపములు ౧౭, క్షేత్రసాఖ్య ౩౮, స్వర్ణ దానము, వాడగన్నేరు వృక్షనీడము.

గణాచారము — ఇది శైవాగమము లందు చెప్పఁబడిన పంచాచారములలో నొకటి.

ఇవి ౬౪ విధములగు శైవమతశీలములు (వ్రతములు లేక దీక్షలు).

గణి గోత్రము — ఔతథ్య ఉపగణము చూడుడు, శరద్వంత ఉపగణము చూడుడు.

గణితము — నాల్గువిధములు (అంకెలను గణితశాస్త్రమునందు) ౧. సంకలితము- అంకెలను కలుపుట, కూడుట, గుణకము. ౨. ఉత్కలితము- అంకెలను ఒకదానినుండి వేరొకదానిని తీసివేయుట ఒకదానినుండి వేరొకదానిని తగ్గించుట. 3. గుణకహారము- ఒకదానిని వేరొకసంఖ్యచే గుణించుట లేక హెచ్చువేయుట. ౪. భాగహారము- ఒకదానిని వేరొకసంఖ్యచే భాగించుట (విభాగించుట) లేక హరించుట, హరణము.

గతిలేని అమ్మకు గంజే పానకము— ఆంధ్రలోకోక్తి.

గదబజాతి — వీరింగూర్చి దెలుపు గ్రంథములు లేవు. వీరు అడవిజాతివారలలో నొకరు. వారి కులకథనము వారియందు జ్ఞాపకపరంపరచే పోషింపబడుచు నిట్లున్నది. ఒకనాడొక వనదేవత వీరిగూడెమునకువచ్చి తానారాత్రి యుండుటకొకమంచెను (మంచము) ఇమ్మని వెల్లరం బ్రార్థించెనట. వారు దాక్షిణ్యముమాలి యాదరిక్తగ్రీవముగ బిచ్చగాండ్రకు మంచమీయతగదని నిరాకరించి నేలబండుమనిరట. ఆవనదేవత యలిగి మీకులమువారింక మంచెలపైఁ బండరాదని శపించి వెడలిపోయెనట గాన వీరు నేలనే బండి నిదురించుట పద్ధతియైనది. వీరు యింకను నారచీరలను మాత్రమే ధరింతురు. అదియు నిట్లే వనవాసమునకరుగుచో వల్కలధారిణియగు సీతాదేవిం బరిహసించి శపింపబడిరని చెప్పుకొందురు. వారు పట్టువస్త్రములను ముట్టనైనముట్టరు.

గదలము — ఆయుర్వేద వైద్యశాస్త్రమున సర్పవిషమునకు గదలమని పేరు.

గదాగ్రణి — క్షయరోగమునకుఁ గదాగ్రణి యని పేరు. ఇచట గదశబ్దమునకు రోగమర్థము.

గదారేఖ — పురుష సాముద్రికము చూడుడు, స్త్రీ సాముద్రికము చూడుడు.

గదుగలగంధము — ఆయుర్వేద వైద్యశాస్త్రమున కూనిరోగమునకుఁ బేరు

గదుఁడు — అత్రిచంద్ర యాదవక్షత్రియుఁడు, తండ్రి వసుదేవుఁడు, తల్లి రోహిణి, సోదరులు శ్రీకృష్ణబలరాములు. (వసుదేవుఁడు చూడుడు)

గనుపు (Knot in wood) — కఱ్ఱదూలములం జెక్కునపుడుగాని, కోయునపుడుగాని అందు గనుపు లగుపడుచుండుట నెల్లరెఱిగినదే. ఇవి కొమ్మలుండు తావులకడ చెట్లు అధికబరువును మోయవలసియుండుగాన నట నెక్కువ బలముగలదిగ నుండుట కిట్లు గూడు లేర్పడును. గనుపులు చాల గట్టివిగ నుండి ఏర్పడిన వృత్తాకారముల సముదాయములు.

ఒక్కొకతఱి చెట్టునందు కొమ్మ అంకురించిన తావులందు వేఱుకారణములచే నాకొమ్మ యటం బెరుగక యంతరింప నాయేర్పడిన వృత్తాకారసముదాయము బలపడక, ఆకారముమాత్రము గలదిగ నిలచియుండును. దీనిని కఱ్ఱయందలి సుడియనెదరు. కనుపులనియు నందురు.

గబిధుమతీ (కుదారోకోట) పురము — ఇటావాపురమున కీశాన్యదిశగా ౨౪ మైళ్ళ దూరమున నున్న తావు. ఫరూకాబాదు జిల్లాలోని సంకిసాపురమునుండి 3౽ మైళ్లు దూరము. రెండవశిలాదిత్యుఁ డను

శ్రీహర్షుని పాలనకాలమున హరిదత్తుఁ డనువాఁ డిట పాలకుఁడుగ నుండెనని (కనూజరాజ్యము) ఎపిగ్రాఫికా ఇండికా ౧ వ సంపుటము ౧౮౦ నుండి తెలుచున్నది

గభీరవేది (భద్రజాతి) గజము – గజలక్షణము చూడుఁడు

గయ — బీహారు (తొల్లింటి విహార) దేశమున గయమండలమున ప్రధాననగరము. గయాక్షేత్రము గయాశీర్ష మని యందురు ఉత్కల దేశమున వైతరణీ తీరమునఁ గల జాజిపూర్ (తొల్లింటి యజ్ఞపురము) నాభిగయ యనియు, ఇంక వేఱొకచోట పాదగయ కలదనియు చెప్పఁబడినది. ఇవిగాక నర్మదానదీతీరమునఁ జబ్బల్పూరు మండలమున బేడాఘాటనంబడు తావున మార్బ్లి ప్రాకృనకడ ఇంద్రగయ యని యొకటి కలదు.

గయాక్షేత్రము ఫల్గుణీనదీతీరము ఇది పితృప్రీతికరమగు పవిత్రక్షేత్రము ఇట ధర్మపృష్ఠమనబడు పవిత్రశిలాతలమును, అక్షయవటమను మఱ్ఱిచెట్టును, అటనే కతిపయదూరమున గల విష్ణుపాదములకుఁ దేవాలయమును కలవు. మరియు గయయందు మంగళగౌరి శక్తిపీఠము, అష్టాదశ శక్తిపీఠములలో నొకటి. గయపట్టణప్రాంతముల ప్రేతపర్వత మనియు రామశిల లేక, రణశిల యనియు, ఇంక నిట్టివే సప్తపవిత్రస్థానములు కలవు అవి సప్తగయలని మార్కండేయపురాణమున చెప్పఁబడినవి

శ్లో॥ గయాయాం ధర్మపృష్ఠేచ సదస బ్రహ్మణస్పతే గయాశీర్షే వటేచైవ పితౄణాం దత్త మక్షయమ్ । అని చెప్పఁబడియుంట నీగయాక్షేత్రమున పితృర్పణయు, పిండప్రదానమును హిందువులకు చాల ముఖ్యముగ నెంచఁబడుచున్నవి. ఈ యర్పణలకుఁ గయావ్రాత మని వాడుక నాముము. గయాక్షేత్రమునకు పితృర్పణలు సలుప నేకేట రెండులక్షలవఱకు యాత్రికు లేతెంతురట అమావాస్యదినములు పితృర్పణకు చాల ప్రీతికరమగు దినములు. ముఖ్యముగ పితృపక్షమనంబడు భాద్రపద బహుళపక్షమున యాత్రికు లధికసంఖ్యాకులుగ గయ కేగుదురు. పిండములవేయుచుండు విష్ణుపాదదేవస్థానమున పగలంతయు తిలలు, దర్భలు, పిండములతో నిండియుండుచు, రాత్రులందు కడిగి శుభ్రపఱచి శుభ్ర దర్శనమునకు వదలుచుందురు.

గయయందు గల పండాలకు గయావల్ అని పేరు. వీరు గంగాపుత్రుల తెగవారు అందఱచే గయావళీ లనంబడుచుందురు. వీరందఱు ద్వైత సిద్ధాంతమును మతముగాఁగల వైష్ణవులు. మధ్వగురువునకు శిష్యులు చాల ధనవంతులని పేరుబడినవారు

గయయందు వేర్వేఱుజాతుల శిలలతోఁ చేయఁబడిన ప్రశస్తమగు శిల్పములు చేయుదురు. ఇది భారతదేశమంతటను ప్రశస్తములుగ పేరొందినవి. ఇంకను చలికాలమున కప్పుకొను కంబళ్ళు (రగ్గు) లు నేయఁబడుచున్నవి. (గయాక్షేత్రము చూడుఁడు)

గయమహారాజు — షోడశమహారాజులలో నొకఁడు. (మహారాజులు చూడుఁడు.)

గయాక్షేత్రము — దీనిని శీర్షగయ యనెదరు దీనింగూర్చిన వివరములు వాయుపురాణము ౨-౧౦౫ యందుఁ బేర్కొనఁబడినవి.

గయాక్షేత్రము ఫల్గుణీతీరముననే, ఉత్తరమున రామశిలపర్వతము మొదలు దక్షిణమున బ్రహ్మయోనిపర్వతముదనుక వ్యాపించియున్నది. గయాపట్టణము నవీనభాగ ముత్తరమున సాహెబ్ గంజియను పేరం బరఁగును. ఇందు విశాలమగు బాటలు మొదలగునవి సౌఖ్యనివాసమిచ్చెడిని. దక్షిణభాగ మంతయు యాత్రాస్థల

ములతోను, గయావళీల గృహములు, యాత్రస్థుల బసలచే దనరుచుండును. ఇందే విష్ణుపాద దేవాలయము కలదు. దీనిని ఇందూరుసంస్థానాధిపతి మల్హారిరావు హోల్కారు కోడలగు అహల్యాబాయి తొల్లింటి దేవాలయపుతావున క్రీ. శ. ౧౭౬౬-౧౭౯౫గి తిరుగ పెద్దదిగ గట్టించెను.

ఏబదిరెండు పీఠములలో నొక్కటియగు మంగళగౌరి దేవస్థానము బ్రహ్మయోనిపర్వతచరియపై భాసనాథమను పేరుగలతావున గలదు. దీని ప్రశంస దేవీభాగవతము ౭-౩౦,౩౮ యందు కలదు.

విష్ణుపాదమునుండి ఆరుమైళ్ళదూరమునందున్న ధర్మారణ్యమును, మతంగవాపియు, నైఋతిదిశగా నొకమైలుదూరమునంగల బ్రహ్మసారమును, దక్షిణముగ నొకమైలు దూరమున (మారన్పూర్ వద్ద) నున్న గొడాలోల మనంబడు తావును, ఉత్తరముగ నొకమైలుదూరమం దున్న ఉత్తర మానసమనంబడు సరస్సును, దేవఘాట్ వద్దనున్న దక్షిణమానసమును, ఈక్షేత్రమున యాత్రికులకు ప్రధానములని చెప్పఁబడినవి. వీటిప్రశంస అగ్నిపురాణము ౧౧౫ యందునను, మహాభారతము వనపర్వము ౮౪ యందునను గలదు.

బ్రహ్మయోనిపర్వతచరియను గయాశీర్ష మందురు. ఇదియె తొల్లింటికాలమున గయపట్టణ ముండిన తావని కొంద అనెదరు. ఇదిరెండైన మైలు విశాలముకల తావు. ఇచట బుద్ధభగవానుఁడు ఆదిత్యపర్యాయసూత్రమును బోధించెనట. (గయ చూడుఁడు.)

విష్ణుపాదదేవాలయముకడ సూర్యకుండము కలదు. అక్షయవటముకడనున్న ఒక శిలాశాసనము క్రీ.శ. ౧౦ వ శతాబ్దమునది. దీనిని బ్రహ్మగయ యందురు. కోల్హాపూర్ సంస్థానపు కొల్హాపూరుకడ రుద్రగయయును, బీరారు పరగణాలోని లీవాక్ అను తావున విష్ణుగయయు, జబ్బల్పూరుకడ నర్మదానదిపై ఇంద్రగయయు, ఉత్కలదేశమున కటకంజిల్లాలోని జాజిపూర్ (వైతరణీ నదీతీరమున) నందు నాభిగయయును కలవు.

గయుఁడు - లోకప్రసిద్ధుఁడగు గయాసురునిం గూర్చి యుందఱెఱిగిందే. ఈతనిశిరస్సు గల తావు గయపట్టణము. ఫల్గుణీనదీతీరము. ఇట బ్రహ్మయోని పర్వతము, వటావృక్షము, ధర్మపృష్టము, విష్ణుపాదము మొదలగు పితృర్చన స్థలములు కలవు (గయ చూడుఁడు) మఱియు గయాసురునినాభి ఉత్కలదేశమున కటకముజిల్లాలోని వైతరణీ నదీతీరమున జాజిపురమున విరజాక్షేత్రమున గలదు. దీనిని నాభిగయ యనెదరు. ఇటగదాధర విష్ణుదేవుఁడు గలఁడు.

ఇాకను ఆమూర్తరజుని కుమారుఁడుగయుఁడ నేకయజ్ఞములొనర్చి రాజర్షి యనిపించుకొనినవాఁడు. ఈతని యజ్ఞవాటమె గయాక్షేత్రము. మఱియు ప్రియవ్రతుని వంశస్థుఁడగు నక్తుని కుమారుఁడు గయమహారాజు. ఈతఁడు చక్రవర్తియనియు, షోడశమహారాజులలోని వాఁడనియుచెప్పఁబడినది. ఈతండే నూఱశ్వమేధ యాగము లొనర్చినవాఁడట అసంఖ్యాక గోదానములొనర్చెనట. ఇంకను ఉల్ముకుని సుతుఁడొక గయుఁడుకలఁడు. ఈతని సోదరుఁ డంగుఁడు.

గరళము — పాముయొక్క విషమును గరళమందురు. ఆంగ్లమున Snake poison అనియు, సంస్కృతమున గరలం, సర్పవిషం అనియుంబేరులు. విషముగల పాములలో త్రాచుపాము లేక నాగుపాము అనంబడునది గాఢవిషముం గల్గియుండుటకు ప్రసిద్ధమైనది. ఇంకను కట్లపాములు, పొడపాములు మొదలగు పెక్కుజాతుల పాములున్నను వాటివిషము అంతగాఢమైనదికాదు. విషసర్పములందు గోనాగమనఁబడు

జాతి అన్నిటికన్నను మహాఘోరమైన విషముం గలదిగ చెప్పఁబడినను, ఇక్కాలమున నాజాతి చాలభాగము నశించిపోయి అరుదుగ నెచ్చటనోగాని కానవచ్చుటలేదు. గోనాగము యొక్క విషపువేడికి అడివిడవిన మార్గమున పచ్చగడ్డికూడ మాడిపోవునని చెప్పఁబడినది. ఇవి ఎక్కువ ఉష్ణముగల సింహళము మహారణ్యముల నెచ్చటనో యుండును.

త్రాచుపాము నోటను దవడలకడ దాతము లుండుతావున విటుకలు రెండుతిత్తులుండు. ఈ విషముండుచు పాముకు ముఖము రెండుకోర లుండి అవిపై నుండి క్రిందికివచ్చి వెనుకవైపు ఇంచుకవంగి సూదులై యుండును. పాముగరచుట యన కోరలుత నీసూదుల గ్రుచ్చి యాగాయములకు తననోటనుండు విషపుతిత్తుల నదిమి కొంచెము విషమునా క్రొత్తగాయముల కందించుట. రక్తము తగిలినతోడనే దానినోట లోనికతివేగముగ బోవడి వ్యాపించుశక్తి సర్పవిషము నందెక్కువగ కలదు గాన విషము లోనికేగగను అది ప్రాణము బోగొట్టును. పామునోట విషముండు తిత్తులను మానవశరీరమందలి Saliva glands తో పోల్చి వాటిని Poison glands అనెదరు.

విషములేని పాములు కొండచిలువ (Boa) Anaconda (ఇది అమెరికా దేశమునందు Boa జాతికిచెందిన నీటిపాము) Python (ఇది యొక పెద్దదగు పాము) మొదలగు కొన్నిజాతుల పాములున్నను వానికి విషములేక అవిపీల్చివేసి కాని, మ్రింగివేసికాని ప్రాణుల బాధించెడిని.

పామువిషము మిక్కిలి కాకఁజేయును శరీర మందన్ని యవయవములకు నతివేడి గల్గించును ముఖ్యముగ నేత్రములకు వేడిగల్గించి ఎఱ్ఱబడ జేయును. ఆయుర్వేద వైద్యులు వాతము మించి ఇక రోగిజీవించుట దుర్లభమని తోచిన యెడనున నీగరళము లోనికిత్తురు. కాని యితర కాలములందు ప్రత్యేకముగ లోనికీయరు ఇరికడసారి ప్రయోగముగ నొంతురు. గరళము ఇతరఔషధములందు చిన్నపాలు చేర్పఁబడి మిక్కిలి వేడిగల్గించును.

గ్రహణి, కడుపులో పుండ్లు లేక గాయము, రక్తగ్రహణి గలవారికి గరళసంబంధమే తగుల రాదనియు, గరళమిశ్రమము ఔషధములంగూడ నీయరాదనియు, ఇచ్చిన ప్రాణహాని గల్గించుననియు జెప్పఁబడినది. మఱియును గాయములకు, పుండ్లకు, రక్తముచిమ్ము ఏపాటి చిన్న దెబ్బలు, సరకులకైనను గరళముయొక్క స్పర్శమైనను తగదు తగిలినతోడనే సర్పదష్టమువలె పనింజేసి చంపునని చెప్పఁబడినది.

గరిక (గడ్డి) చెట్టు — లా. **Cvnodon dactylon, Panicum dactylon, Agrostis linearis,** ఆంగ్ల. **Huriallee grass, Couch grass, Creeping panic grass,** సం. దూర్వా, భార్గవీ(తెల్లగరిక), కొందఱు దూర్వక యనిగూ నిది గరిక తెల్లగరికయనియు, నల్లగరికయనియు రెండుభేదములు కలదు అందు తెల్లది శ్రేష్ఠమందురు. గరికగడ్డి జాతులలో నొక జాతి గడ్డిచెట్టు.

గరికరసము లేక కషాయము దలవజేసి కఫము, క్రిమిరోగము, గంధకదోషము, తాపము, పైత్యము, రక్తదోషము, విదాహము, విసర్పి పోటిసడంచుననియు, గరికవేళ్ళ రసము పుంస్త్వపు శక్తి నడంచి నపుంసకత్వము గల్గించుగాన లోనికీయరాదనియుం జెప్పఁబడినది. తెల్లగరిక నూరి నలుగిడిన పిల్లలశరీరము తెల్లఁబడి ఛాయగల్గ నందురు.

గరిక పశువుల కాహారము. దీనికణుపులు భూమికి మోపినతావున వేళ్లుతన్ని పెరుగు మొండి జాతి. ఇది ఎండిపోయి చచ్చినట్లగుపడినను లోన

నెక్కడనో యొక్కతావున వచ్చియుండిన నటవేళ్లు తన్ని పెరిగి వృద్ధిపొందెడిని. గరికెచిగుళ్లు (దూర్వములు) గణనాథునకు పూజింతురు.

గరిమాసిద్ధి — సిద్ధిసిద్ధులు చూడుఁడు.

గరుడ తాళము — తాళములు చూడుఁడు.

గరుడ పురాణము — (గారుడము) లింగ, కూర్మపురాణములందు దేవీభాగవతమున పదునారవదిగను, తక్కినవాటియందు పదునేడవదిగను చెప్పఁబడినపురాణము. గరుడోద్భవ బ్రహ్మాండ విషయములు, చావుగూర్చినప్రాణి స్థితి మొదలగు విషయములందెల్పు పురాణము. మత్స్యపురాణమున పదునెన్మిదివేలుగను, తక్కిన పురాణములందు ౧౯,౦౦౦ గను గ్రంథ సంఖ్య వివరింపబడినది.

గరుడవర్ధనపుచెట్టు — నందివర్ధనపు చెట్టు చూడుఁడు

గరుడాసనము — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన ఆసనములలో నొకటి. ఇది రెండువిధములు కుడికాలిమీఁద నానినిలువఁబడి, ఎడమకాలిని కుడికాలి వెనుకనుండి కొంచముత్రిప్పి ఎడమకాలివ్రేళ్ళచు, కుడిపాదముపై నానించి, రెండు చేతులను మెలికవైచి త్రిప్పి, అరచేతులం గోడించియు, ఆవ్రేళ్ళతో ముక్కుమూసుకొని నిలువంబడుట గరుడాసన మనంబడును. ఇది సవ్యమార్గము. ఇంక నెడమకాలునాని నిలువఁబడి కుడికాలిం ద్రిప్పి వ్రేళ్ళను ఎడమపాదముపై నానించి చేతులను పైవలెనే యుంచుట అపసవ్యమార్గము.

ఇంకను ప్రకారాంతరమున రెండుకాళ్ళవ్రేళ్ళు మోకాళ్ళు నేలనానించి రెండుమడిమెలపైని పిరుదులనానించి కూర్చుని అరచేతులు వెల్లకిలనుండు రీతిని మోచేతులను మోకాళ్ళపై నానించి చేతులుసాచి కూర్చుండుటయుం జెప్పఁబడినది దీని యభ్యాసమున చిత్తైకాగ్రత గల్గుటయు ప్రాణవాయువు సుషుమ్నగతమగుటయుం జెప్పఁబడినది.

గరుడ హస్తము — హస్తాభినయము చూడుఁడు. భరతశాస్త్రము చూడుఁడు.

గరుడుఁడు — ఈతనికి గరుత్మంతుఁడు తార్క్ష్యుఁడు మొదలగునామములు పెక్కుగలవు. తండ్రి కశ్యపప్రజాపతి. తల్లి వినత. సోదరుఁడు అనూరుఁడు.

గరుత్మంతుఁడు విష్ణుభక్తుఁడు. విష్ణుదేవుం గూర్చి గొప్పతపం బాచరించి ప్రసన్నతవడసినవాఁడు. విష్ణుదేవుని వాహనము. నాగకులమునకు వైరి.

గళాగలి గోత్రము — సంకృతి ఉపగణము చూడుఁడు.

గవర కులమువారలు — వీరాంధ్రులు. విశాఖపట్టణ మండలపు అనకాపల్లి పురసీమ, మూలస్థానముగ నాదిని కాపురము కుదిరి ఆదేశ పరిసరములకేగాక బర్మా దేశమునకుం గూడ కొందఱుగ యున్నవారలు. వీరెచ్చట నున్నను అనకాపల్లి సీమయే వీరిప్రధానస్థానము. ముఖ్యవృత్తి సేద్యముగా నవలంబించువారు. వీరియందు ధనికులెక్కువమంది కలరని బలమగు ప్రతీతికలదు. మితవ్యయమునకుం బేరందినవారు. పలురకముల సేద్యముల నొనర్ప నేర్పరులని పేరందిరి.

పల్లపు భూములను మెరకచేయుటకుఁగాని మెరకభూములను పల్లపుపొలములుగ మార్చుటకుగాని వీరుసమర్థులని గర్వముగఁ జెప్పుకొందురు. వీరియందైకమత్యము, స్వకులాభిమానము బలమైనది. ఆంధ్రదేశపు కులములలో సేద్యమునందగ్రస్థానమందినవారనిన నతిశయోక్తి కానే

రదు. వీరి స్త్రీలకు స్వాతంత్ర్యమధికము. వారు వర్తకపుపనులు, తాము పండించిన పంటదినుసుల సమ్మకట మొదలగుకార్యములందు నిపుణులు. వీరియందు మాతృమనుములు కలవు. అన్యులు వీరి స్త్రీలను గౌరవముగ సంబోధించుటయందు అమ్మయ్య యనుట యాచారముగ గలదు.

వీరందఱు శాక్తేయ మతస్థులు. వీరిలో కొందఱు అన్యులవలె తిరుమణి శ్రీచూర్ణములం ధరించుచున్నను వీరు గౌరీశక్తి నారాధించు సంఘముగాన గౌరీని పేరందిరి. ఆశబ్దమే వీరి కులనామముగ మారి గవరలని పేర్వడియుండిరి.

గవరకోమటులు - ఆర్య వైశ్యులు చూడుడు.

గవల గోత్రము — కుశికగణము చూడుడు

గవాక్షుఁడు — సుగ్రీవుని సేనయందలి యొక వానరుఁడు. ఈతని సేనంబరగు ఒకకోటిగము ఈతఁ డొసర్చెనదని రామేశ్వరమున గల చిన్న బావి జూపుదురు

గవిష్ఠిర గణము— ఇది అత్రి సంతతి యందలి యొక గణము. ఇందు ఇరువదియారు గోత్రములు కలవు.

కాత్యాయన సూత్రోక్త గోత్రములు (౧౦) ౧. అవరోధకృత్. ౨ ఔర్ణనాభి, ౩ గవిష్ఠిర, ౪ నాలందన ౫ శైజవాహన, ౬. మౌంజకాశి, ౭. లాక్షి, ౮ వ్యాణి ౯ శైలేయ, ౧౦. సృపి

మాత్స్య సూత్రోక్త గోత్రములు (౧౬). ౧. కటకి, ౨ క్షణ్మకర్షక ౩ కాకర్షి, ౪ కాలాశి, ౫. క్లక్షి, ౬ పార్ష్ణి, ౭. పూర్వాతిథి, ౮. బరధృతి, ౯ బ్రహ్మపుష్టి, ౧౦. మైత్రేణ్య, ౧౧. లలందలి, ౧౨. వ్యాఘ్రపుష్టి, ౧౩ శ్యామపుష్య, ౧౪. శిరీమక, ౧౫. సౌపుష్టి, ౧౬. హిరణ్య.

ఈగవిష్ఠిర గణమందలి గోత్రములు ౨౬ కి ప్రవర రూపములు (౨)-౧. ఆత్రేయ, అర్చనానస, గావిష్ఠిర, ౨. ఆత్రేయ, గావిష్ఠిర, పూర్వాతిథి.

గవిష్ఠిర గోత్రము—గవిష్ఠిర గణము చూడుడు. ముద్గల గణముచూడుడు.

గవేరణి గోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుడు, హారిత ఉపగణము చూడుడు.

గసగసాల చెట్టు (నల్లమందుచెట్టు)— లా Papaver somniferum. ఆంగ్ల. Poppy tree. సం ఖస్ఖసవృక్ష, సుబీజః, సూక్ష్మబీజ వృక్షః నల్లమందునకు సంస్కృతమున అఫేనమ్ అందురు. నల్లమందీచెట్లనుండి చేయు విషపదార్థము (నల్లమందు చూడుడు). ఈచెట్టుకాయల లోని గింజలకు గసగసాలందురు. కాకలనడంచి గ్రహణినాపి ఆఁకలి మత్తుఁగల్గించి వీర్యప్రకోపముఁజేసి మాంద్యముఁగల్గించునని యు, బోదకాలు రోగమును శాంతింపఁజేయునని యు, పొడిదగ్గు, క్షయరోగముల నివారించునని యు, మెదడుకు, మలమునందు తిత్తులు, మూత్రమునందు తిత్తులకు బలముఁగల్గించునని యు, కొంచెము వేయించి తినిన ధాతుపుష్టిగల్గించునని యు, అల్లే వాసన చూచుచుండిన నిద్రఁగల్గించునని యు, అధికమైనచో నించుక కడుపుబిగియఁజేసి వాతముం బ్రకోపింపఁజేసి, ఇంద్రియనష్టము గల్గించునని యు, మలబద్ధము గల్గించునని యు, దీనికి విరుగుడులు తేనె, పంచదార, రూమిమస్తకీ యనియుఁ జెప్పఁబడినది. నల్లమందుచెట్టుకాయల పెచ్చులకు పోస్తకాయలని పేరు. ఇందు కొంచెము మత్తుం గల్గించుగుణము కలదనియు, దీనికషాయము లోనికిచ్చిన విరేచనములంగట్టునని యు, నిద్రఁగల్గించు

వనియు, వేడికషాయములో గుడ్డముంచి పైన కాచిన కవుకుదెబ్బలు, గాయములు మానునట్లు వనియుం జెప్పుదరు. నల్లమందు పొగాకుతోఁగాని తమలపాకులతోఁ గాని సిద్ధపఱచి కాల్చుటకు (మద్దతి) తయారుచేయుదురు. ఇది కాల్చి పొగ పీల్చిన మత్తుగల్గించును. ఇది గరభ్యాసముగ దలంపఁబడుచున్నది.

గహెహార్ (శాఖ) క్షత్రియులు — శిశోదియా (శాఖ) క్షత్రియులు చూడుఁడు

గళగ్రహము — దీనికిఁ గళరోగ మనియు నందురు. కంఠవ్రణమని కొందఱు వాడుదురట. శ్లేష్మ సంబంధ రోగమని తలంపఁబడుచున్నది. ఆహారాదులను లోనికిఁ జననీయకుండునట్టుల గళమున నగు విషపుజాతి వ్రణము. స్వరమును నీరసింపఁజేయునది అపాయకరమగు జబ్బు.

గళస్థపాదుకాన్యాయము— గళముపై కాలిజోడని యర్థము శత్రువు ఇరుకునంబడినతరి కొన్నివిధుల (షరతులను) విధించి యవితప్పినచో దుస్సాధ్యములగు కఠినోద్ధతులను విధించి బలాత్కరించు స్థితియందు ఈన్యాయము వర్తించును.

గచ్చ (పొద) చెట్టు — లా. Caesalpinia bondue అనియు, Guilandina donducella. ఆంగ్ల. Molucca Bean లేక Nut tree. సం. కుబేరాక్షీ. గచ్చచెట్టు ముండ్లపొద గాన తోటలయొక్క పరిరక్షకంచెలయందు వేయుదురు. గచ్చచెట్టుకాయలుపైనికూడ ముండ్లుండును. లోనిపిక్కలనే గచ్చకాయలని తెలుచు వాడుచుందురు. గచ్చపిక్కలు గచ్చచెట్టుకాయల లోని గింజలుగనున్నవి. అవి ఆడపిల్లలు ఆటలఁదుపయోగింతురు. గచ్చాకు ముదిరినదానికన్న లేతది శ్రేష్ఠమని చెప్పఁబడినది. దీని కషాయము లేక రసము వేడిచేసి ఋతురక్తమును చక్కగ వెడలించును. శరీరములోల మలములను వెడలించును. ఆముదమునఁనించుక వెచ్చచేసి పైనికట్టిన ఒఱిబీజపుబాధ (అండవాతము) నిమ్మళించును. కషాయము లేక రసమునందు అండవాతము, ఋతుదోషము, క్రిమి, జ్వరదోషము, వాతములు, శూలలు, శ్లేష్మరోగము నివారణమగునని చెప్పఁబడినది.

గచ్చవేరురసము- అగ్నిమాంద్యము, కుష్టురోగము, వాతశూలలు నివారించి దేహమునందు నిల్వయగు దుష్టజలముల వెడలించి దేహమును గట్టిపరచునని చెప్పఁబడినది. గచ్చకాయలలోని పిక్కలం జినకగొట్టి లోనిపలుకులు చేకుగనుండి అన్నభేదియందలి విషదోషము, పాషాణదోషము, ఇత్తడి,రాగి మొదలగు లోహముల విషదోషము, కడుపులోనిబల్లలు, క్రిమిరోగము, ఈడుపుదగ్గు, ఉబ్బసపుదగ్గు, గుండెలలోనినొప్పి, శూలనొప్పి, మన్యపుజ్వరము, విషమజ్వరము, చలిజ్వరము, నీరసము నివారించునని చెప్పఁబడినది. కాని పలుకులందు వమనముచేయు గుణము బలముగ గలదు గాన, వైద్యులతిజాగ్రతగా నుపయోగింతురు. గచ్చపప్పుచూర్ణము నీట నరుగఁదీసి (యోగంధపుముద్దను) తేలుకుట్టినచోట వేసి కాచిన బాధతగ్గును. పైనరాసికాచిన గవదబిళ్లలు, అడ్డగ్రంథులవ్యాధి, ఒఱిబీజము (లేక అండవాతపుబాధ) నివారించును. గచ్చపప్పు నూనెయందు పక్షవాతము, ఈడుపుదగ్గులం గూడ నివారించుశక్తి (పైకిమర్దనా) గలదందురు. పప్పు కాల్చినమసి దంతరోగముల నివారించును.

గజ్జి, దానిపురుగు — ఇది సూక్ష్మజీవుల (Worms) నుండి సంభవించు అంటు రోగము. తఱుచుగ బాల్యమునందు యౌవనప్రాదుర్భావమునను సంపర్కదోషమునుండి అపరి

శుభ్రతగలవారికిం గల్గుచుండు కుసుపులవ్యాధి గ్రుడ్లనుండి జనించు జాతిపురుగు లీకురుపులకుం గారణము. వీటియందు స్త్రీపురుషభేదముకలదు. ముందు నాలుగు, వెనుక నాలుగు ముండ్లగుత్తుల వలె కాళ్లుండును. (అంటు వ్యాధులు చూడుడు. సూక్ష్మజీవులు చూడుడు)

గద్దరికాప్రవాహ న్యాయము — మేకలమంద ఒక మేక మునుపడిన అన్ని మేకలును వెంటాడించుచు వెంబడించునని భావము. అర్థములేక ఒకనిని తానునుసరించుట కీన్యాయము వాడుదురు.

గద్వాల్ రాజ్యము — అరుణోదదేశము చూడుడు.

గద్యము లేక వచనకావ్యము — గద్యకావ్యములు సాధారణముగ ద్వివిధముగ నుండును. ౧. గద్య- ఇదినాల్గుభేదములు కలది. ౧. సాధారణగద్యము, ౨ చిన్నపరూపగద్యము, ౩. చూర్ణికాగద్యము, ౪. విరుసుగద్యము అని

ఇంక వచనకావ్యము లేదు తెలుగులు- ౧. సంభాషము (ఉత్తరప్రత్యుత్తరరూపము), ౨. ఉక్తులు (ఒకరు చెప్పినదానిని తాజెప్పుట), ౩. వ్యాసములు, ౪. చరిత్రలు, ౫. ఆఖ్యాయికలు. ౬. కథలు, ౭. నవలలు (Novels). ఇటుల వచనకావ్యభేదములు పెక్కొండుగ నున్నవి.

గద్వాలసోమభూపతి — ఈతండు క్రీ. శ. ౧౭౦౦ సంవత్సరప్రాంతమున ఇప్పటి నైజాము రాజ్యములోని గద్వాల సంస్థానమును పాలించిన ప్రభువు భద్రాపరిణయము రచించి పేరొందిన కాణాదము పెద్దనసోమయాజి యీతని యాస్థానకవి యని తెలియుచున్నది ఈ సోమభూపతి రచించినది రతిశాస్త్రము మూడాశ్వాసముల ప్రబంధము ఇది హరిహరప్రణీత సంస్కృత గ్రంథమును తెలుగున అనువదించినట్లగపడు చున్నది. ఈసోమభూపతి యాస్థానకవియగు కాణాదము పెద్దన్నసోమయాజి పురసంస్థానాధిపతియగు సామనృపాలునకుమత్స్యపురాణమును, శేషశైలేశలీలయు కృతినిచ్చినవాడు.

గన్నేరు చెట్టు — మనదేశము నందిది సర్వసాధారణమైన వృక్షమే. పూదోటలందెల్లడల గానగుచుండును. ఇది తెలుపు, ఎరుపు, పసుపురంగుల పూవులంబూయు మూడుప్రధాన జాతులుగ నెంచనగును. అందు తెలుపుజాతియు, ఎరుపు జాతియు ఒంటిరెక్క పూవులం బూయు నదియు, ముద్దపూవులం (అనేకపరుసలు) బూయునదిగను, మఱి రెండు భేదములుగ నుండును. ఒంటిరెక్కజాతి పూవుయొక్క కాడ గొట్టములో నొకసన్నని స్తంభమును దానికడ నొక శివలింగాకారమును గానగును. ఈఒంటి రెక్క ముద్దపూవుజాతులలో ఎరుపు, తెలుపు రంగులలోక తీరున నుండక పెక్కుమాత్రల భేదముల పరిమితిగల రంగులతో గానగు చుండును కాని యారంగుల తారతమ్యము గన్నేరునందలి జాతిభేదము గానేరదు అది భూసార, జలసమృద్ధుల పైనను, వేసిన ఎరువు సత్తువలపైనను వృద్ధిజేసిన పనిగను నిస్సారమొనర్చి క్షీణింపజేసిన పనిగను ఇటీవల స్పష్టమైనది. ఇంకమిగిలిన పసుపు పచ్చరంగు పూవులం బూయుజాతియు దింతదనుక నాలుగు ముఖ్యములగు జాతిభేదములు గానగుచున్నవి. అవి అడవిజాతి చెట్టువలెదోచు పచ్చగన్నేరుచు, . స్వర్ణనామముతోడను వేఱొకజాతి పచ్చపూవుల జాతియు, బంగారుగంట యనంబడు ఎక్కువ దళసరి మంచి బంగారుంబోలిన వన్నెయు పూవు గొట్టమునందలి కాడపై శివలింగాకారముండు టయుంగలజాతి యొకటియునై యున్నవి. ఇవి

మాత్రము స్పష్టమగు భేదముగలవని చెప్పక తప్పదివి. ఇంకు అడవిజాతివలె గాననగు పచ్చ గన్నేరు నందు పచ్చపూవుపై నొకపాటి ఎఱ్ఱ మచ్చ లచ్చటచ్చటఁ గాననగు పూవులంబూచు వేఱొక అంతర్భేదజాతియు నట్టిరూపముననే తెల్లపూవులంబూచు వేఱొక అంతర్భేదజాతి యొకటియు రెండుభేదములు కలవు. ఇంక నొకటి రెండడుగుల ఎత్తులోపుననే చిన్నడొంకవలె పెరిగి సదా యెఱ్ఱనిరంగు పైకిని తెల్లనిరంగు అడుగునకూ బూవులంబూచు బిళ్లగన్నేరనఁబడు వేఱొక ప్రత్యేకజాతి గన్నేరునామమునం గనరెడిని. ఈబిళ్లగన్నేరు పూవ్వులను సహ్యామగు పరిమళ మిసుమంతయుం గానరాకున్నను ఐదేసి రెక్కలంగల్గిన పూవుల నీశాలము విరివిగ బూచుంగాన పూదోటలందు మార్గమున కిరు ప్రక్కలవేసి నాటుచుందురు. దీనివిత్తనములందు పైత్యముంగల్గించు గుణముకలదు తీపిరుచిగల్గి యుంట చీమలు వీటిం గొంపోయి విస్తారముగ జేర్చుకొనుచుండును.

తెల్ల, ఎఱ్ఱ రంగు పూవులంబూచు గన్నేరు జాతి- లా. Nerium odorum. ఆంగ్ల. Sweet scented oleander. సం. కరవీరః, కరవీరకః, అశ్వఘ్నః, హయఘ్నః, చండాతః, అనియు, చండాలః అను పదము ఎఱ్ఱగన్నేరునకును సంస్కృతపదములు. దీని వేరునందు విషముకలదు పూవులందునను బలహీనమగు విషము కలదు. గాన లోనికియ్యరాదు. ఇచ్చిన నరముల బలహీనతయు, గుండెకొట్టుకొనుటను నిలిపివేయుటయు, నాడి కనపడకుండుటయు ప్రారంభమగును. దీనికి విరుగుడు కరక్కాయల రసము లేక కషాయము, కుంకుడుకాయల పులుసు నని చెప్పఁబడినది. గన్నేరువేరు, గన్నేరుచెక్క, గన్నేరుఆకులరసము పైనివ్రాయుటవలన కంతులు, గడ్డలు, తామర, తీట నివారణమగుననియు, వాపులుతగ్గుననియు, వేరురసము కండ్లలోవేయుటవలన కండ్లనీరు కారుట నివారణమగుననియు, మఱియుఁ గఠిన మగు కుష్టు, గజ్జి, చిడుము, చీరపేరు, చర్మరోగములు, జంతువిషదోషములు, ద్రమ్, దురదలు, పురుగులు, పొక్కులు, పుండ్లు నివారణమగుననియుఁ జెప్పఁబడినది. గన్నేరుపూవులు నూరి తలకుంబట్టించిన తలదురద, చుండ్రు, వెండ్రుకల బలహీనత, పేలు నివారణమగునందురు. గన్నేరుపాలు లోనికిచ్చిన గాఢవిరేచనములు గావించి అపాయమొనర్చును. దీనికి విరుగుడులు కలకండచూర్ణము కల్పిన పెరుగు, జిల్లేడువేరు పైపొట్టుకల్పిన గేదెపాలు, కరక్కాయరసము లేక కషాయము నని చెప్పఁబడినది

పచ్చగన్నేరు- లా. Thevatia neıifolıa ఆంగ్ల The exile అనియు, Yellow oleander అనియు నందురు. ఇది అడవిచెట్టువలె గానఁబడుచుండునది ఇందు పసుపుపచ్చని పూవులు, తెల్లపూవులు, పచ్చరంగుపూవులపై నెఱ్ఱమచ్చలు గల పూవులు బూచు మూడుభేదములుండును. పాలు విస్తారముకారును. కాయలు పెద్దవి కాయల లోని పిక్కలు పెద్దవిగను గట్టివిగనుండును లోని పల్కులు ప్రాణఘాతమొనర్పగల విషతుల్యములు. అవి లోనికిఁదినరాదు. దీనికి విరుగుడు ఆవుపేడరసము నీటంగల్పి వడకట్టి లోనికిచ్చుటయని చెప్పఁబడినది. చెక్కయందు గొప్ప విరేచనములొనర్చు గుణముకలదు. అపాయకరమైనది.

గన్మెటల్ (లోహము) Gun metal.— రాగి తొంబదిపాళ్లును, తగరము పదిపాళ్లును, కొంచెముగా నితరభాగములును కలిపిచేసిన లోహము. తుపాకుల భాగములను వీటితో చేయఁబడుచుంటచే నీపేరయ్యెను. ఇనుము, ఉక్కు ఉపయోగింపవీలుకానిభాగములు వీటితో

చేయుచున్నారు. దీని పురాతనపు బ్రాంజ లోహముకుం సరిపోవుటుం జేసి శాస్త్రవేత్తలు బ్రాంజువిల్లోయి అనెదరు

గమ్మారేస్ (కిరణములు) — ఆర్టిఫిషియల్ రేడియమ్ చూడుడు

గర్గ ఉపగణము (ఆంగీరస, భరద్వాజ, గర్గ) — ఇది ఆంగీరససంతతి. భరద్వాజ గణ మందలి గర్గఉపగణము (౯౦ గోత్రములు).

బోధాయనసూత్రోక్త గోత్రములు (౨౪)- ౧. కారిరాత్రి, ౨. కైవాల్య, 3 కైవల్య, ౪ క్రోష్టకి, ౫ గర్గ, ౬ గాంధారాయణ, ౭ తుల్య, ౮. దాయూవత, ౯. పౌలి, ౧౦ బాహులకి, ౧౧ భ్రష్టక, ౧౨. భ్రాజతాక్షి, ౧3. భ్రాష్టవిః ౧౪. రాజి, ౧౫. వాట, ౧౬ వైలహని, ౧౭. శాఖాయని, ౧౮ సభిన, ౧౯ సాంగ్రహవాక్, ౨౦. సాత్యాయని, ౨౧ సాంఖరాయణ, ౨౨. స్రాహత, ౨3. సౌనూముని, ౨౪ స్త్రోత్రాయని.

ఆశ్వాయనసూత్రోక్త గోత్రములు (౧౮)- ౧ పాంద్రాని, ౨ ఔపమర్కటి, 3. కాలకృత్, ౪. కాలాయన, క్రియాశ్వ, ౬. క్రీవ, ౭ క్రైమ్ని, ౮. కౌలాక్రుమ, ౯ గార్గ్య, ౧౦ చేమ్యంగ, ౧౧. పైంగలాయన, ౧౨. పైంగలాయన, ౧3 భాల్లవి, ౧౪. మాతులేయ, ౧౫ యూవక్రి, ౧౬. శ్యామాయన, ౧౭ శాంకాక్యయన, ౧౮. సాపవార

మాత్స్యసూత్రోక్త గోత్రములు (౪౨) - ౧. అస్మి, ౨ అస్మ, 3. కాన్వాయన, ౪. కారి, ౫. కాలవిత్, ౬. కైవలాయన, ౭ కౌజలి, ౮ కోండాయన, ౯. కాలాక్షి, ౧౦. గాధి, ౧౧. ధిరాయన, ౧౨. దామి, ౧3. నైద్రాక్షి, ౧౪. ప్రశ్వన్న, ౧౫ పైశ్వకాయన, ౧౬ బలాకి, ౧౭. భారమత, ౧౮. భాల్లకృత్, ౧౯. భాంగి, ౨౦. భాష్ట్రకృత్, ౨౧. మధురావహ, ౨౨. మాధుర, ౨3. మార్కటి, ౨౪. రాత, ౨౫. లావద్య. ౨౬. లోమకృత్, ౨౭. వటు, ౨౮. వాత్సతరాయణ, ౨౯ వాసాయన, 3౦. విను, 3౧. విశ్వకాయన, 3౨. శక్తి, 33. శాకలాయని, 3౪. శారాయణ, 3౫ శ్యాను, 3౬ శ్యామాయణ, 3౭. స్కంద, 3౮. స్వశ్వ, 3౯. సాక్షాస్యయన, ౪౦. సాభార, ౪౧. సాహరి, ౪౨. కానాయన

ఇతర గ్రంథోక్త గోత్రములు (౬)- ౧. కపి, ౨ ఖాడిగ, 3. గర్గ ౪. తిత్తిరి, ౫. భూమి, ౬. స్పందిత.

ఈ (గర్గ ఉపగణ) గోత్రములకుఁ ప్రవర రూపములు- ౧. ఆంగీరస, బార్హస్పత్య, భరద్వాజ. ౨. ఆంగీరస, బార్హస్పత్య, భరద్వాజ, సైన్య, గర్గ (లేక గార్గ్య) 3 ఆంగీరస, సైన్య, గర్గ (లేక గార్గ్య). ౪ ఆంగీరస, గర్గ (లేక గార్గ్య), సైన్య ౫. భరద్వాజ, గర్గ (లేక గార్గ్య), సైన్య ౬ ఆంగీరస, తైత్తిరి, కాపిభువ.

గర్గర్షి ఆశ్రమములు — సంయుక్త రాష్ట్రము లోని రాయిబరేలిజిల్లాలోని అశ్ని అనుపురమున కెవ రుగగంగకవ్వలితీరమునగలదు. దాని నిప్పుడు గాగాసాక్ అనుచున్నారు ఇంకను కుమాన్ (కూర్మాచల) దేశపు టడవులలో లోద్మానా (లోధ్రవనము) యనంబడు తావున వేరొక గర్గాశ్రమము కలదు. ఈపరిసర అరణ్యము లందే గర్గానది (ఇప్పటిపేరు గూగాస్) జనించి ప్రవహించుచు కడకు ధవళీనదిలో సంగమించును.

గర్గ గోత్రము — గర్గ ఉపగణము చూడుడు.

గర్గశత దండన న్యాయము — గర్గు లందఱికి సాముదాయకమున నూరు (రూప్య

ములు) దండన (జరిమానా లేక అపరాధము) విధింపబడినదని యర్థము. ఇది ఒక్కనికిగాదు. సాముదాయికముగా అందఱికి విధింపఁబడిన యపరాధము. ఒకగర్గుఁడు కాఁడు అనేకమంది గర్గులు. దండన గర్గులందఱు కలిసి నూరుచెల్లింపవలెనని భావము.

గర్గుఁడు — అత్రి, చంద, పూరువుసంతతి క్షత్రియుడు, బ్రాహ్మణుడైనవాడు. ఇతని సంతతి వారు బ్రాహ్మణులు, తండ్రి భుమన్యువు లేక వితథమన్యుఁడు, సోదరులు మహావీర్యుడు,నరుడు, బృహత్క్షత్రుడు, కుమారుడు గార్గ్యుడు, ఋషి. మరియు, యాదవుల పురోహితుఁడొకడు గర్గుడు కలడు. ఈతడు వసుదేవునిపంపున బలరామకృష్ణుల జాతకర్మనామకరణాదులు నందుని యింటికేగి నెరపించినవాడు.

గర్గపురము (ఘాజీపూర్)– ఈపుర మేలిన భూపతికి యోధపతి, విగ్రహపతి, యుద్ధనాథుఁడు రణస్వామి అను బిరుదములుండెనట. గంగానదీతీరము, బనారసునుండి ఏబదిమైళ్ళు దూరము హ్యూయనత్సాంగుదీనిని గర్జనపురమని వ్రాసెను.

గర్జిత లక్షణపరీక్ష — కాలవిజ్ఞాన శాస్త్రమున వివరింపఁబడిన పరీక్షలలో నొకటి. (కాలవిజ్ఞాన శాస్త్రము చూడుఁడు). అనగా ఉఱుముల పరీక్ష. ౧. ఫెళఫెళమని రాళ్లువారలి పైఁబడునట్లు గొప్పధ్వనియొనర్చుచు భూమియద రునట్లుల ఉరిమిన వర్షముగురియుననియు, ౨. వర్షారంభమునగల్గిన గర్జితము వర్షముంగల్గించి, వర్షాంతమునంగల్గిన గర్జితము వర్షము నాపివేయుటకు గుర్తులనియు, 3. కందెనములేని ఎడ్లబండి నడచునపుడు నరచు ధ్వనివలెను, గాడిద ఓండ్రపెట్టుతరి గల్గు ధ్వనివలెను, మంటమండుతరి గల్గుధ్వని వలెను, పాత్రలం దోముతరి గల్గు ధ్వనివలెను, శబ్దముతో నుఱిమిన ననావృష్టియనియు, రెట్టఁడు వచించియున్నాఁడు

గర్డర్లు –వీనిని సర్వసాధారణముగ ఇనుముతో చేయుదురు (రీనోఫోర్సుడుకాంక్రీటుమూడుడు). ఇనుపదూలములు రోల్డుగర్డర్సు అనియు, ప్లేటు గర్డర్సు అనియు, ట్రస్డ్ (Trussed) గర్డర్సు అనియు నాల్గువిధములు. కాల్చి సాగించిన ఏకాండీదూలములకు రోల్డుగర్డర్సు అనియు, దళసరి ఇనుపరేకు బద్దలతో చేయుబడువానికి ప్లేటు గర్డర్సు అనియు, N మొదలగు ననేక ఆకారములుగ దళసరి యినుపరేకు బద్దలతో నిర్మింపంబడిన దూలములకు ట్రస్డు గర్డర్లు అనియు త్రివిధముగఁ జేయఁబడును. ట్రస్డు గర్డర్లలో వారన్ గర్డర్లు లెటీసు అనబడు ననేకవిధములగు దూలములును గలవు.

గర్తవర్తి గోధావమాంస విభజన న్యాయము — దాని కన్నములోనే తన్ను చేయుము మాంసము పంచుకొనుట కాలోచనయని యర్థము తనకు లభింపకుండనే దానిం గూర్చి పంచుకొనుట అసాధ్యము. యోచించుట నిరర్థకమని భావము.

గర్తస్థమృతసర్ప న్యాయము — గోతిలో చచ్చియున్న పామని యర్థము. దూరమునుండి చూచుటకు భయంకరమైయున్నను మృతసర్పమేనని భావము.

గర్ధభ గోత్రము — కణ్వశపగణము చూడుఁడు.

గర్ధభీముఖగోత్రము — శండిల గణము చూడుఁడు.

గర్భరుత్త లక్షణపరీక్ష — కాలవిజ్ఞాన శాస్త్రమునఁ జెప్పఁబడిన పరీక్షలలో నొకటి. (కాలవిజ్ఞాన శాస్త్రము చూడుఁడు). గర్భరుత్త

వసగా మూలానక్షత్రము మొదలు మృగశిర పర్యంతము అనగా ౧. మూల, ౨. పూర్వాషాఢ, ౩. ఉత్తరాషాఢ, ౪. శ్రవణము, ౫. ధనిష్ఠ, ౬. శతభిషము, ౭. పూర్వాభాద్ర, ౮. ఉత్తరాభాద్ర, ౯. రేవతి, ౧౦ అశ్వని, ౧౧ భరణి, ౧౨. కృత్తిక, ౧౩ రోహిణి, ౧౪. మృగశిర అను పదునాల్గునక్షత్రములు గర్భస్థనక్షత్రములు వీటిలో ప్రతి గర్భస్థస్య యొక్క లగ్నమందు క్రూరగ్రహము (రవికుజాదు) లున్నను, నీచోపు మన్నను, ఉదయమగుచున్నను, అందు ముఖ్యముగ కుజాదులున్నను, ఆ గ్రహము లు చంద్రునిని గూడియున్నను, ఆ (లగ్న) దినమున నుత్పాత మనిచేసి మొదటి గర్భస్థానవది రెండవభాగమున నా గ్రహము లక్ష్మీయుండినను లేక మూడవభాగమందక్షేయుండినను లేక మూడు భాగములందు గూడ నక్షత్రయుండినను నాగర్భము చెడిపోవునని చెప్పబడెను ఈ పద్ధతి నున్న గర్భస్థ నక్షత్రములకు నిటులనే వర్తించెడిని

ఇవి ధనుస్సునందు నవ మకరమునందును సంచరించుతరి- మబ్బులు, మెఱుపులు, ఉఱుములు, ఇంద్రధనస్సు గల్గిన నాగర్భస్థస్య చెడలేంచిహ్నముగ నెఱుంగదగినది మరియు నటులనే కుంభరాశి, మీనరాశి వీటియందు రవి సంచరించుతరి ఉత్తరదిశను గాలి, మబ్బులు, మెఱుపులు గల్గుటయు గర్భస్థుప్ర చెడలేదని యెఱుంగునది

మేషము, వృషభము వీటియందు సూర్యుండుండినతరి- మబ్బులు, మెఱుపులు, ఉఱుములు, పరివేషము, ఇంద్రధనస్సు, వర్షము గల్గుట గర్భస్థుప్రయొక్క పనులనియు, మిథునము, కర్కాటకము వీటియందు రవియుండుతరి వర్షించుటయు, పునర్వసు నక్షత్రమున వర్షముగల్గుటయు గర్భస్థ కార్యములై సస్యసమృద్ధికరము లని చెప్పబడినది.

రవి మూలా నక్షత్రమున ప్రవేశించినది మొదలు ౭-౯౭ దినములందు సూర్యపరిధికల్గుటయు, ౧౩-౧౩౭ దినములందు ఇంద్రధనస్సు కల్గుటయు, ౧౮-౧౦౮ దినముల మెఱుపులు గల్గుటయు, ౪౭ దినమున వర్షము, ౧౪౭ దినమున మేఘాడంబరము గల్గుటయు, గర్భస్థ చిహ్నములు.

కాలవిజ్ఞాన మనంబను రెట్టమత శాస్త్ర ధర్మమున కొందఱి మతమున- ౧. తీక్ష్ణముగు ఎండలు, ౨ భూమి పగులుట, ౩. సూర్యునిచుట్టు పరివేషముగల్గుట, ౪ ఉఱుము, ౫. మెఱుపులు, ౬. మంచు, ౭. గాలివీచుట, ౮. ఉమ్మాయింపు, (ఉమ్మగిలుట), ౯. తుంపరగా చినుకులురాలుట, ౧౦ చలిగానుండుట యనునవి దశ వర్ష ధాతువులని చెప్పబడినవి మఱి కొందఱి మతమున- ౧. తీక్ష్ణముగు ఎండలు, ౨ గాలివీచుట, ౩. సూర్యునిచుట్టి పరివేషము గల్గుట, ౪. మబ్బులోని యుఱుములు, ౫ మబ్బులోని మెఱుపులు అను నీ యైదే వర్ష ధాతువులని చెప్పబడినవి గొప్ప వర్షముగురియుట కారుధాతువులును, సామాన్య వర్షమునకు నాల్గు ధాతువులును, స్వల్ప వర్షమునకు మూడుధాతువులును ప్రకోపించ వలయునని చెప్పబడినది. వర్షములు గురియుటకు గ్రహబలానుకూలత ముఖ్యమనియు, అదిలేకుండిన దశ ధాతువు లేకీభవించి ప్రకోపించినను పూర్ణ ఫల ముండదనియు చెప్పబడినది.

౧ సింహము, కన్య ఈ రాసుల చంద్రుడుండుతరి వర్షయోగమనియు, సస్యములు చక్కగా బాడుననియు,

౨. తుల, వృశ్చిక రాసులందు రవియుండు తరి స్వల్పవర్షమనియు, పంటలు తక్కువయనియు మిట్టపొలము లెండిపోవు ననియు,

౩. వృశ్చికము, ధనస్సు ఈ రాసులందు రవి యుండుతరి దశ ధాతువులు ప్రకోపించి తీర్చిన కర్ణాటక దేశమున వర్ష, సస్య సమృద్ధి గల్గు ననియు, పది ధాతువులు గల్గి గర్భమునుధరించిన మూలానక్షత్ర ప్రవేశము మొదలు ౧౯౫ వ దినమునకుగాని వర్షించదనియు చెప్పబడినది.

౪. మార్గశీర్ష మాసమున వర్షించుటయు, పుష్య మాసమున గాలి, మోడయుం గల్గిన ముందు సంవత్సరమున మంచి వానలు కురియుననియు,

౫. మార్గశీర్ష శుద్ధ పాడ్యమిని చంద్రరేఖ యాకసమున గానవైనను, మార్గశీర్ష శుద్ధ పౌర్ణమి యందు మబ్బులు, ఉఱుములు, మెఱపులు గల్గుటయు, మఱియు నాడివసమున సూర్యుడు చంద్రుడు గూడ ప్రకాశమానముగ గానవగుటయు, ముందు సంవత్సరమున సమృద్ధిగ వర్షములు గురియుననియు,

౬. మార్గశీర్ష బహుళ పాడ్యమి నాడు మింటఁ దెల్లని రేఖలు దీర్చి గానవగుట, బహుళ పంచమి లోపునను, తప్పిన యమావాస్య యాదైనను వర్షించుననియు,

౭ స్వాతి యందు చంద్రుడున్నచో ముందు రాగల యాశ్లేష కార్తియందు చక్కగ వర్షించు ననియు,

౮. పుష్య శుద్ధ సప్తమినాడు మేఘాడంబరము, ఉఱుములు, మంచు, గాలి ఇవి వ్యాపించిన ముందుగాన కధికముగ వర్షములు గల్గుట చిహ్నముగ నెఱుగవలయుననియు,

౯. పుష్య మాసమున, రోహిణి నక్షత్రమందు పరివేషము చంద్రునకుఁగల్గి మంచు పడినచో ముందు రాగల యాషాఢమున మిక్కిలిగ వర్షించుననియు,

౧౦. పుష్య శుద్ధ పౌర్ణమి మొదలు లేదు రోజులు దశ ధాతువులు చక్కగ నొప్పియున్నచో రాగలసంవత్సరమున వర్ష సమృద్ధిగల్గి చక్కగ పంటలు పండుననియు చెప్పబడినది.

౧౧. పుష్య శుద్ధ పౌర్ణమి నాటి సాయం కాలమునగాని, అర్ధరాత్రమునగాని అధికముగ మంచు పడినచో కర్ణాటక దేశమున సస్య సమృద్ధి గల్గుటకు సూచన యనియు నందురు.

గర్భస్రావము — ఆంగ్ల Abortion, Miscarriage అనియు నందురు. దీనికి గర్భ విచ్ఛిత్తియనియు, కడుపు పోవుటయనియు పేరు. స్త్రీలు గర్భిణులయియుండ కొన్ని కారణముల వలన సహసా గర్భముచెడి పోవుట.

గర్భాయనగోత్రము — శౌనక లేక గృత్సమదగణము చూడుడు.

గర్భాశయము — స్త్రీల పిండకోశము నకు గర్భాశయమను పేరు.

గర్భాసనము (లేక ఉత్తానకూర్మాసనము) యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యాసనములలో నొకటి. పద్మాసనముగ మరము వైచినట్లు కూర్చుని చేతులను మరపులోనికి క్రిందికిదూర్చి ఆచేతులను పైకెత్తి మెడమీద లాకివేసి పట్టుకొని యుండుట గర్భాసనమనంబడును. దీనిని ఉత్తాన కూర్మాసనమనియు నందరు దీనియభ్యాసము వలన నిద్రాలస్యములు క్షీణించుటయె గాక ఇంద్రియశాంతి గల్గునని చెప్పఁబడినది.

గల్లలక్ష్మిక— లక్ష్మికమూడి చూడుడు.

గల్ఫ (Gulf)— సముద్రాగ్ర గడము (సముద్రభాగము) Sea Portions చూడుడు. Gulf stream వేడియైన్ సముద్రజలప్రవాహము. దీనిగూర్చి సముద్ర (జల) ప్రవాహములు చూడుడు. Gulf stream జలములు వేడిగను తేలికగను ఉండును

గల్ఫ్‌స్ట్రీమ్ (Gulf Stream) — గల్ఫ్ స్ట్రీమన భూమిపై నదులు ప్రవహించునట్లు

సముద్రమునఉదకములమధ్యనుండిఅతివేగముగ ప్రవహించుచుండు జలప్రవాహము. నీటిమధ్య నుండి నీటిప్రవాహమన నాశ్చర్యముం గొల్పుం గాని సముద్రమునందు పొగమోడలీ ప్రదేశముల నెంతజాగ్రతంగాని నోడునడుప్పుదప్రవాహ వేగమున కీడ్వబడి దూరముగ గొంపోబడి పిదపకష్టమగ కొకదరికిం (అసముద్రప్రవాహము లేని తావు) జేరి ఆలస్యముగ తమతమ గమన స్థానములకడ కేగుటసుప్రసిద్ధమే. నావికులీసముద్ర నదీజలములు వెచ్చగనుండునందురు. ఇట్టి ప్రవాహములు (Gulf streams) ప్రపంచమునందలి మహాసముద్రములందు పెక్కు గలవట.

ఎటిలాంటిక్ సముద్రమున ప్రధానమగు ప్రవాహమును సౌత్ ఈక్వెటోరియల్ కరెంటు (South Equatorial Current) అని చెప్పుదురు. దీనినుండి పెక్కుశాఖలు బయలువెడలునట. అందొకటి మెక్సికో సంయుక్తసాగరము (Gulf of Mexico) లోనికేగి అటస్థాభించుచో భూభాగముకడుగుడ్డగొనుచువేడియెక్కునట, మరియు నావేగవు ప్రవాహము ఫ్లోరిడాజలసంధి (Straits Florida) మార్గమునడచి ఉత్తరముగకు దిగి న్యూఫౌండ్లాండు కడకుంజరెడినట ఈప్రవాహము 300 మైళ్ళ వెడలుపును 3000 అడుగుల లోతును గల దందురు అటసమీపించునితనమెరిక కుగుచు వడి తగ్గుదు తక్కిన జలముల గలసిపోవునట అందింకను వేడిమి నుండు జలములు పలుదిక్కులకు చిన్న పన్నని ప్రవాహములుగ బోవునట. వీటికి స్ట్రీమ్డ్రిఫ్ట్సు (Stream drifts) అనిపేరు. ఇందొకటి ఇంగ్లాండుతీరములందుగూడ జట్టునడచును. (గల్ఫుమూడుడు).

గల్జేరు చెట్టు— లా. Trian thema monogynia, Boerhavia cleffuse. ఆంగ్ల. Spreading Hog weed, సం. కఠిల్లః, పునర్నవ, పునర్భూః, గల్జేరు సామాన్యమునకును కఠిల్లకా, పునర్భవః ఎఱ్ఱగల్జేరునకును పేర్లు. కొందఱు విషాదికుని యనియు నని. గల్జేరు నందు ఆకుల రూప భేదములచేతను, పూవుల రంగుభేదములచేతను పెక్కుజాతులేర్పడి యున్నవి. గాని అన్నియు ఒకేజాతి కొన్ని దేశములందు దీని యాకుల నుడికించి భోజన పదార్థముగ వాడుకరని తెలిసెనిని. వైద్యగుణము గలదు. వైద్యులు తెల్లరంగు పూవులంబూము తెల్లగల్జేరు శ్రేష్ఠమునందురు ఇందు కొలటి ఆకులు గల జాతిలో పసుపుపచ్చ పూవులం బూచు జాతి యొకటి కలదు. దీని జాతులకు గంగపాయిల, సన్నపాయిల, అంబటిమాను మొదలగు కొన్ని పేర్లు వాడుచున్నారుగాని అవి ఇంకను వాయుటకు సర్వత్రా ఒక పద్ధతిమేరకు లేకుండను వ్రాయవలవి గాకున్నవి.

గలిజేరు వేర్లు, ఆకులరసము, సమూల కషాయము లోనికిచ్చిన వేడిచేసి విషమును హరించి, విరేచనముజేసి విషదోషము వెడలించును. అతిమూత్ర వ్యాధి, ఉదరరోగములు, శాడ్జములో పుండగు రోగము, కాస, గుల్మము, తెల్లదబ్బ (Lungs)లో పుండగు రోగము, పాండువు, మూలవ్యాధి, ఆకలిమందగించుట, వాతదోషము, శ్వాస, క్షయ రోగముల నివారించును.

గల్జేరు వేరు ముదిరినది పాలలో నుడికించి ఎండించి చూర్ణముజేసిన చూర్ణము ఉదర రోగములు, ఉబ్బసము, అరుచిదోషము, అష్ఠశూలలు, ఉబ్బు, ఋతురక్తనిరోధము, కఫదోషము, పాండురోగము, మూలవ్యాధి, శ్వాసల నివారించుటయేగాక కుష్ఠురోగము గూడ తగ్గిపోవుననియు, అపునేతిలో దీని ముదురు వేరును కలికము దీసికండ్లకిడినకంటిలోని పువ్వులును, తేనెలో

కలికముఁజేసి కండ్లకిడిన దురదలును నివారణ మగునని చెప్పఁబడినది. మఱియు గలిజేరు నధికముగదినిన గొంతునొప్పి గల్గించుననియు దానికి గాచు (కవిర) విరుగుడనియుఁ జెప్పఁబడినది.

గవ్యపంచకము (లేక పంచగవ్యములు) ౧. గోమూత్రము, ౨. గోమయము. ౩ గోక్షీరములు (ఆవుపాలు), ౪. గోఘృతము (ఆవునెయ్యి) ౫. గోదధి (ఆవుపెరుగు).

వీటి సర్వభాగములుగ (క్షీరములు, పాలలో సగమునెయ్యి, నేతిలో సగము పెరుగు, పెరుగులో నారవ భాగము గోమూత్రము, అందునాల్గవ భాగము గోమయము) కల్పినదానిని పంచ గవ్యమందురు. దీనిని ప్రాయశ్చిత్తాదులందు ఉపయోగింతురు

గవ్యాయన గోత్రము — నిధ్రువగణము చూడుఁడు.

గ్రంథరచన, ముద్రణము, ప్రకటనము, పుస్తకవిక్రయము — గ్రంథమును రచించుటయె గ్రంథరచన దానికి ప్రకటనముతో నేసంబంధమును లేదు.

ఒక లేఖ వ్రాసి పంపుటయందు గ్రంథరచన కలదు. అదియెవ్వరికి నిర్దేశింపఁబడినదో వారికే ఆ లేఖ బహిరంగపఱ్చబడినది కాని అన్యులకుఁగాదు గాన, ప్రకటనక్రిందికి రాదు. వార్తాపత్రికలందు ప్రకటింపఁబడిన బహిరంగ లేఖలు, ఎడ్వరుటైజుమెంట్లు వీరువారనిగాక ఎల్లరకు నిర్దేశింపఁబడినవిగాన ప్రకటనక్రిందికి వచ్చెడిని. పుస్తకవిక్రయము వ్యాపారమేగాని ప్రకటన ఉద్దేశింపఁబడినది కాదు. ముద్రణము వ్యాపారము మాత్రమే యగును.

గ్రంథాక్షరలిపి— ఇది దాక్షిణాత్యాక్షర లిపులలోనొకటి. (వీటివంశవృక్షము చూడుఁడు). ఇది అరవలిపిలో అక్షరములు తక్కువ గాన, సంస్కృతపదములు వ్రాయవలసివచ్చినతరి దీనిని వాడుచుందురు. ఇప్పటి గ్రంథాక్షరి మధ్యకాలపు గ్రంథాక్షరినుండియు, అది పురాతన గ్రంథాక్షరినుండియు, అది చేరలిపినుండియు కల్గినమార్పులు. గ్రంథాక్షరములు త్రివిధము పురాతన లిపి క్రీ. పూ. ౧౦౦౦ సంవత్సరములనాఁటిదనియు, మధ్యకాలపులిపి క్రీ. శ. ౧౩౦౦ వత్సరములనాఁటిదనియు నాధునికలిపిఇక్కాలపుదనియుఁ జెప్పఁబడినది కడపటిదియగు నాధునికము బద్ధఖత్తనియు, గుండుఖత్తనియు ద్వివిధముగ నున్నది బద్ధఖత్తు ఓపి హిందువులు తమ గ్రంథములందు ప్రయోగించునది (సంస్కృతపదము లరవలిపియందు వ్రాయుటకైనది). గుండుఖత్తు జైనులు తమ మతగ్రంథములను వ్రాయు గ్రంథాక్షరి.

గ్రంథితగరపు చెట్టు — లా. Valerina Wallichi ఆంగ్ల. Indian Valerian సం. కాలశౌర్యః, శితపుష్పః అని కొందఱనెదరు. తెల్లని పూవులుంబూచుననియు, దీనివేరునకు గ్రంథితగరమని పేరనియుం జెప్పఁబడినది. దీని చూర్ణకషాయములు కఫవాతముల నివారించి, మూత్రమును చక్కగ వెడలఁజేసి, ఉన్మాదము, అతిసారము, జ్వరములు, తాపము, రక్తపైత్త్యముల నివారించుననియు, దీనియాకుం జితుకగొట్టి యాముదమున వెచ్చ జేసి పైన వేసికట్టిన పిల్లలకు దంతములు వచ్చుతరి శరీరమున లేచెడి పొక్కులు మానుననియుం జెప్పఁబడినది.

గ్రంథితగరము — తగరము చూడుఁడు.

గ్రంథిభేద నాసనము — యోగ శాస్త్రమునం జెప్పఁబడిన ఆసనములలో నొకటి. మతము వైచుకుని పద్మాసనమున కూర్చుండి (పద్మాసనము చూడుఁడు) రెండుమోకాళ్లను పిలగునంత దగ్గరకుం జేర్చి చేతులుఁలోకవైచి కుడి

అరచేతితో నడుమునొ చేతిని, ఎడమ అరచేతితో కుడిమోచేతిని పట్టుకుని కూర్చుండుట గ్రంథి భేదాసనము.

గ్రంథులు— ఆంగ్ల. Wens. ఈశబ్దము నుండియె తెనుఁగులోనికి కంతి యను శబ్దము కల్గెను. గడ్డలు, కురుపుల ప్రారంభావస్థ ఇది ఆయుర్వేదార్థము. మఱియు యోగశాస్త్రమున ౧. బ్రహ్మగ్రంథి- ఇది లింగస్థానము, అగ్నిమండలము, సృష్ట్యవంత యనియు, ౨ విష్ణుగ్రంథి- ఇది హృదయస్థానము, సూర్యమండలము స్థితి యవస్థయనియు, 3 రుద్రగ్రంథి- ఇది భ్రూమధ్యస్థానము, చంద్రమండలము, లయావస్థ యనియుం జెప్పఁబడినది

గ్రత్స్నమదగణము — దీనిని శౌనక గణ మని వ్రాసియున్నారు ఇది భృగుసంతతిలోని యొక గణము (శౌనకగణము చూడుఁడు.)

గ్రహకూట లక్షణ పరీక్ష— కాల విజ్ఞాన శాస్త్ర పరీక్షలలో నొకటి (చూడుఁడు)

గంగానది మొదలు హిమవత్పర్వతము వఱకు బుధ క్షేత్రమనియు, వింధ్య పర్వతము మొదలు గోదావరి నది వఱకు శుక్ర క్షేత్రమనియు, గోదావరి మొదలు దక్షిణభూమి కంగారక క్షేత్ర మనియు రెట్టమతమున పరిభాష వ్రాసియున్నారు.

ఒకే రాశియందు శని కుజులు కలసి యుండిన క్షామము కలహము గల్గునియు, ఒకే రాశి యందు మూడు గ్రహము లుండిన నరసంహారము, నాల్గు గ్రహములుండిన విప్లవము, ఐదు గ్రహము లుండిన దేశమందలి ప్రజలకు ముప్పు వాటిల్లు ననియు చెప్పఁబడినది

ఒక రాశియం దైదు గ్రహములు కూడి అం దొక గ్రహము రాహువగు నేని ప్రజానాశనము గల్గునని చెప్పఁబడినది.

ఒక రాశియందు బుధుఁడు, బృహస్పతి కూడి యుండిన వర్ష యోగ మనియు, శని, బృహస్పతి యొకరాశియందు గూడిన జలనిలయములకు గీడు కల్గుననియు, గురు, శుక్ర, చంద్రు లొక రాశి యందు కూడిన సంపూర్ణ వృష్టి కల్గుననియు, కుజ, శను లొక రాశియందుండగ చంద్రుఁడందు చేరినను లేక కుజుఁడు వక్రించినను లేక ఏరివెనుక రాశియందు శుక్రుఁ డుండినను వర్ష యోగము కల్గుననియు, శుక్రుఁ డుదయించిన ఏడురోజులలో వర్షించిన మీఁద చక్కని వర్షములు కురియుననియుం జెప్పఁబడినది.

అమావాస్య నాఁడు శుక్రుఁ డుదయించిన పంటలు చక్కఁగ బండి సుభిక్షము వ్యాపించి యుండుననియుఁ జెప్పఁబడినది.

శ్రావణ, కార్తీక, మార్గశీర్ష మాసములందు శుక్రుఁడు తూర్పునవృషభ రాశియందుదయించిన అనావృష్టికర మనియు చెప్పఁబడినది.

ఒకరాశియందు కుజుఁడు, శని, వక్రగతియం గూడిన యుద్ధము, పశునాశనము ఫలితములని చెప్పఁ బడినవి, మఱియు కుజ, రవి, శని, రాహువు లొక రాశియందు గూడియుండిన ప్రజలకు సంచలనము, కలహములు గల్గునని చెప్పఁ బడినది ఒకేను రాశియందు గురు, శుక్రులు కూడినను కలహములే ఫలితమని చెప్పఁ బడినది

గ్రహణములవలన సూచింపఁబడు భూకంపములు (Earthquakes denoted by Eclipses) గ్రహణములవలనేమి యో గ్రహణము లేయే కారణముల వలన ఘటిల్లు చున్నవో పాశ్చాత్యులు వివరించి యున్నారు. కాని గ్రహణములకును భూకంపములకును గల సంబంధము గాని, భూకంపము కొన్ని కొన్ని గ్రహణముల వలన సూచింపఁబడు చున్నవని గాని

పాశ్చాత్యులలో శాస్త్ర పండితులు వివరించి యుండలేదు.

సూర్య, చంద్ర గ్రహణములతో భూలోకమున కెంతో సంబంధము కలదు. కొన్ని కొన్ని స్థానములయందు వచ్చు గ్రహణముల వలన భూకంపములువచ్చునని మన వారీవరకే గ్రహించి యుండిరనుట కీక్రింది పద్యమొక్కటి చాలునని తలంతుము,

గీ॥ "చైత్రమున జ్యేష్ఠ ఫాల్గుణ శ్రావణముల
సర్వసోమోపరాగంబులైన రుజలు।
భూభ్రమణ మద్భుతం బులుకు బుట్టు॥"

అని గ్రహణ లక్షణమున అయ్యలరాజు, అయ్యలకవి, భాస్కర కవులు చెప్పియున్నారు (గ్రహకూట లక్షణ పరీక్ష చూడుడు. గ్రహణములు చూడుడు అయ్యలరాజు, అయ్యల భాస్కర కవులు చూడుడు).

గ్రహణములు (Eclipses) — ఇది ఎస్ట్రానొమీశాస్త్రసంబంధమున తెలియదగిన విజ్ఞానము. ఛాల్డియనులు ఆదికాలమున ఎస్ట్రానొమీ శాస్త్రమును ఎక్కువగా పరిశీలించిన వారు. వారు గ్రహణములంగూర్చిన పధకములు కుదుర్చుకొనియుండిరి. వాటికి Chaldian Saros అనిపేరు (చూడుడు).

తొలుత ఎస్ట్రానొమీశాస్త్రవిదులు (ఎస్ట్రానొమీ చూడుడు) క్రీ. శ. ౧౬ వ శతాబ్ద మధ్యకాలమువరకు భూమి నడుమగ నుండు ననియు దానింజుట్టి ఆకాశగోళము లన్నియుం దిరుగుచుండుననియు తలంచుచుండిరి. అట్లే యగునేని ఆ విధానమునకు Geo centric system అని పేరుండవలసియుండెడిని.

పిదప వది సరికాదనియు, సూర్యునింజుట్టి భూమి తిరుగుచున్నదనియు, చంద్రుడు భూమికి ఉపగోళమనియు Copernicus పండితుడు ఋజువుపర్చుటంజేసి నాడాదిగ నీ క్రొత్తవిధాన మాయనపేరనే కోపర్నికస్ సిస్టమని వాడుక నందెను. కాని యాయన యా విధానమునకు Helio centric system అని పేరిడి యుండెను నేటికిని హీలియో సెంట్రిక్కు సిస్టమే గౌరవింపంబడుచు ఈ శాస్త్రమున వాడంబడుచు సుప్రసిద్ధమై యున్నది.

ఈ మహనీయుడు పోపు పదవి నందిన వాడని కొన్ని తావులందు కలదు ఈయన Polish German ఎస్ట్రానోమర్ అనియు, పోలాండుదేశములోని Thorn అనంబడుగ్రామమున క్రీ శ. ౧౪౭౩ ఫిబ్రవరి ౧౯ తేదీని జనించి, ౧౫౪౩ మే ౨౪ తేదీని మృతినందిన వాడనియుం దెలియుచున్నది. ఈ మహనీయుని పూర్తియగునామము Nicolaus Copernicus అనియు, 'Father of Modern Astronomy' అను బిరుదమందినవాడనియు, ఈయన వ్రాసిన గ్రంథము చాల సంవత్సరములకుం బిదప ౧౫౪౩ లో నాయన మృతినందనున్న యదనున ముద్రితమై ప్రకటింపంబడెననియుం జెప్పంబడినది.

ఈయన విధానముమేరకు ఎస్ట్రానొమీశాస్త్రమున సూర్యునింజుట్టి ఇతరగోళములు తిరుగుచుండుమార్గములకు Orbits అనిపేరు. ఇంక భూమి సూర్యునింజుట్టి తిరుగుచుండు మార్గమునకు ప్రత్యేకముగ Ecliptic అని ఎస్ట్రానొమీ శాస్త్రవిదులు పేరిడియున్నారు

చంద్రుడు భూమింజుట్టి తిరుగు ఆకాశ మార్గము ఎక్లిప్టిక్ వంటిదికాక ౫ డిగ్రీల ౯ మినిట్ల కోణము కల్గించునది (Angle) గ నుండుట దీనిగుండా భూమింజుట్టి వచ్చుటకు కొంచెము తక్కువగా ఒక నెల పట్టును. భూమి మార్గ మగు Ecliptic ను చంద్రుడు భూమింజుట్టి తిరుగు మార్గమును కలియునట్టి తావులకు

Nodes అనిపేరు. ఇవి భరతదేశపు జ్యోతిషము నందలి రాహుకేతు స్థానములుగ పోల్పదగి నవిగ నున్నవి

ఇంకొక సంగతి ఈ సందర్భమున వివరింపబడదగినది కలదు. భూమినుండి యగు పడు రీతిని సూర్యుని Diameter 31' (మినిట్లు) 32'' (సెకొండ్లు) కును, 32'-36'' కును నడుమ నడుమ నుంటయు, చంద్రుని Diameter 28'-48'' కును, 33'-32'' కును నడుమనుంట యీ వీటి దామాషాల (Mean values) యందెట్టి భేదముండదు. చంద్రుఁడు సూర్యునికన్న చాల తక్కువ శరీరముగల్గియుండియు భూమికి సమీపమునందుంట భూమిపై వారలకు సూర్యుని కన్న పెద్దకోణము (Large Angle) ప్రదర్శించు చుండును

గ్రహణములు- ఎస్ట్రానొమీ శాస్త్రమున చంద్రగ్రహణములకు Deprivations అన దరు. అనగా సూర్యచంద్రులకు నడుమగా భూమి అడ్డమువచ్చి సూర్యుని వెలుతురును చంద్రునిపైఁబడనీయక తప్పించినది అని ఆ పేరు గల్గెను. గ్రహణములు సూర్యచంద్రులకే యని యొప్పుగనది. నక్షత్రగ్రహణములు నీ ఎస్ట్రానొమీ శాస్త్రమున గ్రహణములుగ పాటింపఁబడక Occultations అని పేరిడఁబడినవి (గుప్తగ్రహణములు చూడుఁడు) సూర్యగ్రహణములు సంపూర్ణగ్రహణములనియు, పక్షగ్రహణములనియు, కంకణగ్రహణములనియు త్రివిధములుగను, చంద్రగ్రహణములు సంపూర్ణ గ్రహణములనియు, పక్షగ్రహణము లనియు ద్వివిధములుగను చెప్పఁబడినవి.

నోడ్సునందుబడు తావులు ఒకేచోట నెప్పుడు సంభవించుచుండవు (శీఘ్ర సమార్గముల) సంధి స్థానములు కావు భూచంద్రపథము లిటు నటు మారుచుండునవి కాన నవి సంధించు తావులు మార్పు నందుచుండెడివి. నవి దినము నకు 3' పై చిలుకుగ వెనుకకు నడచుచు సూర్య గమనమున కెదురుగఁ జనుచు పదునెన్మిది వత్సరములపైని పది లేక పదునొకండు దినములకు పూర్వపుస్థానమునకుం జేరుకొనుచుండును. ఈ మధ్యకాలమునందు సంభవించిన సూర్యచంద్ర గ్రహణములవరుసయే పిదప తిరుగ ప్రారంభమై తిరుగఁదిరుగ సంభవించుచుండెడివి. (ఛాల్డియన్ సారోస్ చూడుఁడు).

ఒక నెలయందొక గ్రహణము సంభవింప నా నెలయందు తిరుగ నాగ్రహణము సంభవింప వీలేయుండదని వేఱుగ వ్రాయనక్కరలేదు. ఒక సంవత్సరమున నైదుసూర్యగ్రహణములు, రెండు చంద్రగ్రహణములుగాగాని, నాల్గు సూర్యగ్రహణములు, మూడు చంద్రగ్రహణములుగాగాని మొత్తమేడుగ్రహణములకన్న నధికముగ గలుగ జాలవని ఎస్ట్రానొమీశాస్త్రవేత్తలగు గణికులు లెక్కించియున్నారు. గ్రహణముల ఆద్యంత కాలములనుండి భూమిపై Longitude రేఖ లంబకిశీలించుచుందురు.

గ్రహణములు Nodes కడనే సంభవించును. అనగా సూర్యుఁడమావాస్య Conjunction యందునను చంద్రుఁడు పౌర్ణమి Opposition యందునను కేవలముగనో, స్వల్పభేదమునకో ఎక్లిప్టిక్కు మార్గమును సంధించినతరినే గ్రహణములు సంభవించును. లేకున్నం గలుగనేరవు.

సూర్యచంద్రగ్రహణములందలి ముఖ్య భేదములు- సూర్యగ్రహణమున సూర్యబింబము స్వప్రకాశము గలదిగాన, దాని ప్రకాశము భూమిపై వారల కగపడకుండునటుల మఱుగుపఱ్చబడుటయు, చంద్రగ్రహణమున చంద్రబింబము సూర్యునుండి వెలుతురునందుచు, భూమిపై ప్రతి-

ఫలించుచు వెన్నెలను రాత్రులందు కాయునది కాన సూర్యుండవ్వలుండుటం జేసి భూమి వలన గల్గిన యవ్వలినీడ చంద్రునిపైం బడ నాతావున సూర్యుని వెలుతురుం గానంబడకపోవుటయు నై యుండెనని కానదే సూర్యగ్రహణము ఎదురుగ నుండిన భూగోళార్ధభాగమునందు వేర్వేరుతావుల వేర్వేరుగ గన్పట్టుచు, కొన్నితావుల లేకపోవుటయు సంభవించుచుండును. చంద్రగ్రహణము నందట్లుకాక ఎదురుగనుండిన భూగోళార్ధభాగమునందంతట నొక్కరీతి నగుపడుచుండును.

సూర్యగ్రహణము సూర్యుండుండిన తావు, అడ్డముగవచ్చిన చంద్రుండుండిన తావు, పరిమితులు చూడంబడుతావులకుం గల పరిస్థితులు వీటినుండి సంపూర్ణగ్రహణముగ గాని, భాగగ్రహణముగ గాని, కంకణగ్రహణముగ గాని, గ్రహణమే లేకపోవుటగాని అగుపడుచుండెడిని. ఈభేదదృశ్యములు గుర్తించుట మూలముననె యూగుచున్నారు

సూర్యగ్రహణములు- అమావాస్యలందొక్కకడను సూర్యబింబమును, పిదప చంద్రబింబమును, పిదప భూమియు నొకేవరుసను (నొద్దుకడ) సంభవించుటచే కల్గునని చెప్పబడినది. దానినే ఎస్ట్రోనామీ శాస్త్రమున Conjunction అని యెదరు. ఇత్తరి సూర్యరశ్మి భూమిపైం బడకుండ చంద్రుండడ్డముండును అటుల గ్రహణము గ్గ్రి పూర్తిగ చీకటిమైయుండెడి కాల మేమనుటిట్ల కన్న నధికముగ నుండజాల దని లెక్కించియున్నారు. నొద్దునలందు సంధించుతరి నమావాస్య Conjunctions లందే కల్గుంగాని, లేకున్న కలుగనే కలుగవు.



* చంద్రునినీడ యాంటి భూగోళాగ్రప్రదేశము నకుమాత్రమే సూర్యగ్రహణ మగుపడును గాని ఆభూగోళార్ధమున తక్కిన ప్రదేశములం దగుపడదు.

చంద్రగ్రహణము- సూర్యుండు భూమి పిదప చంద్రుండుగ నొకేవరుసను (In a line) పౌర్ణమలందు నొద్దుకడ సంభవించుతరి చంద్రగ్రహణము కల్గెడిని. మఱియు నాస్ట్రిత్రి Opposition అని ఎస్ట్రోనామీశాస్త్రమున పేరిడియున్నారు. అట్టికాని చంద్రుండు ఎదురుగ నుండుటయు, ఎదురుగ నడచుచుండుటయు నాపేరిడి యున్నారు.

సూర్యచంద్రుల నడుమ నడ్డముగా నున్న భూమియొక్క నీడ పౌర్ణమినాంటి రాత్రియందు చంద్రునిదెసను వ్యాపించియుండునుగాన, అనీడ కవ్వలవ్వలగా చంద్రనిమార్గ ముండుతరి గ్రహణమే గలుగక తప్పిపోవుటయు, దానిం దగులు తరి పుష్యగ్రహణము సంభవించుటయు, దాని గూండా దూరి నడచుతరి సంపూర్ణగ్రహణము

...

సంభవించుటయు గలుగును. ఈనీడ కోణాకారమున (Conical shape) నుండును. దీని పొడవు భూమి నుండి చంద్రునికడకుండు దూరమునకు మూడు రెట్లధిక మగుననియు, చంద్రుడు దానిగుండా దాటు తావున వెడలుపు, చంద్రుని వ్యాసమునకు మూడు రెట్లుండుననియు లెక్కించియున్నారు. కావుననే చంద్రునకు కంకణ గ్రహణములు కలుగనేరవనియు చెప్పబడినది.



గ్రహణసందర్భమున పూర్ణచంద్రుని శరీరమును పండ్రెండు భాగములుగ విభజింపబడినట్టుల భావించి వాటికి Digits అని ఖగోళశాస్త్రమున పేర్కొనియున్నారు. ఈ శాస్త్రవేత్తలు అట్టి భాగము లెన్ని గ్రహణమునకు లోనగునో అన్ని Digits గ్రహణమని వ్యవహరించుదురు.

కంకణగ్రహణము (Annular eclipse)— ఒక్కొక్కతరి సూర్యగ్రహణము స్పష్టమగును. అనగా సూర్యబింబమునకు, భూమికిని నడుమ చంద్రబింబము అడ్డముగ వచ్చియు, సూర్యుని కాంతిని కొంతవరకు ప్రసరింపజేయబడక నడ్డి మయ్యు చంద్రుని నీడ భూమికి చేరుటకు నీడకొన భూమికి కొంచెమెత్తున ముగియును. దీనిని కంకణ గ్రహణమనియు ననుట కలదు. ఏలన సూర్యబింబము కప్పబడిన చంద్రబింబము సూర్యుని మధ్యగ నున్నతరి నడుమ నల్లని మచ్చగను, చుట్టును వెలుగుచు కంకణము పోలిన Ring ను ఆకృతిగనున్న భూభాగముపై గన్పట్టునుగాన, ఆ ప్రదేశపు జ్యోతిషవేత్తలా పేరిడిరి. ఎస్ట్రోనొమి శాస్త్రమునందు దీనిని Annular eclipse అని యందురు. ఇవి చాల అరుదుగ గల్గుచు నుండును. క్రీ. శ. 1836 లో స్కాట్లాండుదేశపు ఎడింబరో నగరమునకు నొక్క టిట్టిది యుగుపడి ఏడు నిమిషములు ఎన్మిది సెకండ్లవరకు ముండెను



కంకణగ్రహణదృశ్యము Annular eclipse. (సూర్యుడు మధ్యమున చంద్రబింబము.)

గ్రహణి — ఆంగ్ల. Dysentery. (అతిసారరోగము చూడుము. అమాతిసారము చూడుము.)

గ్రహబలలక్షణ పరీక్ష — (కాలవిజ్ఞానశాస్త్రపరీక్షలలో నొకటి.) గ్రహబలములం బట్టి దేశములకు ఫలములు గల్గుటయందు ముఖ్యముగ పరిశీలన నందదగిన గ్రహములు గురుశనులనియు, తక్కిన గ్రహములవలన గల్గు ఫలములు స్వల్పములుగాన నంతగా పాటింప నక్కరలేదనియు, రెట్టదైవజ్ఞుడు నిర్ణయించెను (కాలవిజ్ఞానశాస్త్రము చూడుము.)

గురుడు- ౧. మేషరాశియందుండు బలమున సమవృష్టి, సుభిక్షము, ధనధాన్యములు, పాడిపంటలు కల్గియుండును. ౨. వృషభరాశి దుర్భిక్షము, పైరులకు నష్టము, శిశువులకుం గీడు, దేశమున వ్యాధులు కల్గియుండును. 3. మిధునమున- గురుడుండ యుద్ధము. ౪. కర్కాటకరాశియందున్న స్వల్పవృష్టియు, శిసుపీడనము గల్గియు, చెరకు వరిపంటలు బాగుండును. ౫. సింహరాశియందుండుతరి- కలహములు, ప్రజాపీడ, స్వల్పవృష్టి, ౬. కన్యారాశియందుండుతరి- సమస్తధాన్యసమృద్ధి, పాడిసమృద్ధి, ౭. తులారాశియందుండ- తొలివానలు, చక్కని పంటలు, ధాన్యసమృద్ధి, సంతోషసుఖజీవనము దేశమున గల్గియుండును. ౮. వృశ్చికరాశియందుండుతరి- అతివృష్టియుండి పంటలు తక్కువయగును. ౯. ధనస్సునందుండిన, వరిపైరు లధికమగును. ప్రత్తి పెసరపంటలు సమముగను, నువ్వులపంట అల్పముగ నుండును. వెనుకటివర్షములు గురియును. ౧౦. మకరరాశియందుండిన- సమవృష్టి, పంటల సమత్వము గల్గియుండు. ౧౧. కుంభరాశియందుండిన- వర్షాధిక్యత, జలసమృద్ధి, పంటల వృద్ధి గలిగియుండును. ౧౨. మీనరాశియందుండుతరి- వరిపంట బాగుండుట, అల్పవృష్టి గల్గును.

గురూదయము, ద్వాదశవిధ వత్సరములు, వాటి ఫలపరీక్ష- ౧. గురుడు చిత్త లేక, స్వాతి నక్షత్రములం దుదయించిన నద్దానిని చైత్రాబ్దమని ఈశాస్త్రమున వాడుదురు. ఇందు అల్పవృష్టి, అల్పసస్యములు, దుర్లక్షణములు గల్గియుండును. ౨. వైశాఖాబ్దము గురుడు విశాఖ, అనూరాధ నక్షత్రముల నుదయించిన నద్దానిని వైశాఖాబ్దమని యందురు. ఇది సుభిక్షకాలము. 3. జ్యేష్ఠాబ్దము- జ్యేష్ఠమూలానక్షత్రములందు గురూదయమైన దానికిం జ్యేష్ఠాబ్దమని పేరు దీనియందు పైరులు పొల్లుగ నష్టము గల్గించును. ౪. ఆషాఢాబ్దము- పూర్వాషాఢ, ఉత్తరాషాఢ నక్షత్రముల గురూదయము సంభవించినది ఆషాఢాబ్దము ఇందు ప్రజాపీడ, అనావృష్టి, పంటలోపముగల్గి యుండును. ౫. శ్రావణాబ్దము- శ్రవణ, ధనిష్ఠ, శతభిష నక్షత్రముల గురూదయము గలుగ నది శ్రావణాబ్ద మనంబడును. ఇం సస్యసమృద్ధి గల్గియు ప్రజాపీడ గల్గియుండు. ౬. భాద్రపదాబ్దము- పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతులందు గురూదయ మయ్యేని యది భాద్రపదాబ్ద మనంబడును. ఇందు అన్నియు సమృద్ధముగ గల్గిన సుభిక్షసంవత్సరము. ౭ ఆశ్వీజాబ్దము- గురుడు అశ్వని భరణీ నక్షత్రములం దుదయించుట సంభవించ నద్దాని నాశ్వీజాబ్దమని యందురు ఇందు వర్షసమృద్ధి, సస్యసమృద్ధి, సుభిక్షము గల్గియుండియు, ప్రజాపీడ గల్గియుండును. ౮. కార్తీకాబ్దము- కృత్తికరోహిణులందు గురూదయము గల్గిన నద్దానిని కార్తీకాబ్ద మని యందురు. ఇది అస్త్రభీతి, ఈతిబాధలు, కీడు, అల్పవృష్టి, అంతః కలహములు గల్గియుండును ౯. మార్గశిరాబ్దము-మృగ

శిర, ఆర్ద్రనక్షత్రముల గురూదయము గల్గినది. ఇందు సమవృష్టి, చక్కనిపంటలు, క్షేమము గల్గియుండును ౧౦. పౌషాబ్దము- పునర్వసు, పుష్యమి, ఆశ్లేషలందు గురూదయము కల్గిన నందు సమకాలముగ నడచును, సుఖముగ నుందురు ౧౧ మాఘాబ్దము మఖ, పుబ్బలందు గురూదయమైన మాఘాబ్ద మనబడును. ఇది సమకాలము, సుభిక్షకాలము. ౧౨ ఫాల్గుణాబ్దము- ఇది ప్రజలకు ఉత్పత్తి, ఆపదలుగల్గిన కష్ట కాలము

ఇంకను బృహస్పతి ఏకనక్షత్రమున సంవత్సర ముండిన మధ్యమమనియు, రెండునక్షత్రముల సం సంవత్సరముండిన మేలనియు, మూడునక్షత్రము లం దొక సంవత్సరముండిన నది అధమకాల మనియు, అందు ప్రథమనక్షత్రమున పాపగ్రహ సంయుతుండైన అగ్నిభయము, రెండవనక్షత్ర మునైన ప్రచండవాయుభయము, మూడవనక్షత్రమున పాపగ్రహముగా గూడియుండిన క్షామ పీడాభయమును, వరుసగ మూడునక్షత్రములందు పాపగ్రహయుక్తుండే యున్నచో అనేక విపత్తులకును దేశప్రజలు పాల్పడుదురని చెప్పబడినది

మరియు గురుడు ఒక రాశియందు పదినెల లుండుట సంభవించిన నది విశ్వవత్సరమనబడును అందు వర్షము, పంట తగుమాత్రముగ నుండునని చెప్పబడినది పదినొకండు నెలలుండుటసంభవించిన నది గురువత్సరమనబడును. అందు సుభిక్షముగను సంతోషముగను ప్రజలు మనుదురని చెప్పబడినది. పన్నెండు నెల లొకరాశియందుండుట సంభవించ నది యగ్నివత్సరమనబడును. అందు మధ్యమఫలము గల్గును. అట్లై గురుడు పదమూడు నెల లొకరాశియందుండుట సంభవించునేని దానిని దైవవత్సరమనియు, బలివత్సరమనియు నందురు. అది సుభిక్ష కాలమని చెప్పబడినది. పదునాల్గుమాసము లొకరాశియందుండుట సంభవించిన నది ప్రాజాపత్య వత్సరమనంబడును అందు ప్రజలు సుభిక్షమున సుఖాతురని చెప్పబడినది.

శనిగ్రహముయొక్క స్థితి- ౧ మేషరాశియందు శనియుండుతరి సుభిక్షము, క్షేమము, సౌజన్యత గల్గియుండును. ౨. వృషభరాశియందు జొన్నలపంట తక్కువ పండును. చోరాగ్ని బాధలు వెలనాటిసీమయందు గల్గియుండును. కష్టదినములు. 3 మిథునరాశియందు శనియుండ- దుర్భిక్షము, కష్టదినములు. ౪. కర్కాటకమున శనియుండ- ధాన్యము చక్కగ ఫలింపటయు, ఉత్పత్తియు, కష్టములు గల్గియుండును ౫. సింహరాశియందుండ- దేశమున సర్వత్రా నష్టము, కష్టముగ నుండును ౬. కన్యారాశియందుండ- అల్పవృష్టి, స్వల్పముగ పండుట, పశునాశనము గల్గియుండును ౭. తులారాశియందుండ- సువృష్టి, సుభిక్షము, యుద్ధములు గల్గును ౮ వృశ్చికరాశియందు శనియుండ- సమవృష్టి, ఉపద్రవము గల్గును ౯ ధనస్సునందుండుతరి- క్షామడాంబరము, యుద్ధము, జన పశు సస్యనాశనము గల్గుచుండును ౧౦. మకరమునందు శనియుండ- సస్యసమృద్ధి, హింసపాలన కల్గును ౧౧ కుంభమున శనియుండ- అతివృష్టి, అల్పసస్యములుగల్గియుండును. ౧౨. మీనరాశియందు శనియుండ అనావృష్టి, పంట నష్టము, కలహములు గల్గియుండును

౧. అశ్వినీనక్షత్రమున శనియుండుతరి- వర్షములు బాగుగ కురిసి సన్నధాన్యములుఫలించును. ౨. భరణియందుండుతరి- రవికుజులు శనికి సప్తమమందుండిరేని స్వల్పవృష్టి, స్వల్పసస్యము గల్గియుండును. 3. కృత్తికయందుండుతరి- క్షామభయము, సస్యానుకూలవర్షములు కల్గును. రోగ

పీడ వ్యాపించును. ౪. రోహిణియందు శని యుండుతరి- ఖండవృష్టి, అచ్చటచ్చట సస్యములు బాగుండుట, అచ్చటచ్చట పంటనష్టము, రోగపీడ గల్గును. ౫. మృగశిరయందుండుతరి- కలహప్రదముగ నుండును. ౬. ఆర్ద్రయందుండుతరి- కాలము ద్వంద్వముగఁ గడచును. ౭. పునర్వసునందుండుతరి- సస్యములు, వృష్టి బాగుండును. ౮. పుష్యమియందుండుతరి- స్వల్ప వృష్టియు, స్వల్పసస్యము, భీతి కల్గియుండును. ౯. ఆశ్లేషయందు శనియుండుతరి- సస్యానుకూల వర్షములు, సస్యసమృద్ధి, సుభిక్షము, సౌఖ్యములు గల్గియుండును. ౧౦ మఖానక్షత్రమున శనియుండుతరి స్వల్పవృష్టి స్వల్ప సస్యఫలము, వ్యాధులు, వృక్షనాశనము గల్గియుండును. ౧౧. పుబ్బయందుండుతరి - అల్పవృష్టి, పాడిపంటలు బాగుండుట, దుర్భిక్షము కల్గును కొంద అనావృష్టి యుందరు. ౧౨ ఉత్తర యందుండ- సస్యానుకూలవృష్టి, సస్యసమృద్ధి, ధరల ఎచ్చు కల్గియుండును. ౧౩. హస్తయందుండ వర్షసమృద్ధి, సస్యానుకూలత, సుభిక్షము గల్గియుండును. ౧౪. చిత్రా నక్షత్రమునందుండ అధికవృష్టి, చక్కని పంటలు, సుభిక్షము ౧౫. స్వాతియందుండ మితవృష్టి, పూర్ణసస్యము, సుభిక్షము. ౧౬ విశాఖయందుండ- కడపటి వానలు, మితసస్యము గల్గును. ౧౭. అనురాధ యందుండ మితవర్షము, సస్యానుకూలము, సుభిక్షము. ౧౮. జ్యేష్ఠయందు శనియుండ అల్పవృష్టి, మితముగు పంట, రోగములు. ౧౯. మూలా నక్షత్రమున శనియుండ- వర్షసమృద్ధి, సస్యానుకూలత, రోగములు, అపరధాన్యముల పంట నష్టముగల్గును. ౨౦. పూర్వాషాఢ యందుండ అతివృష్టి, అధికసస్యము, అచ్చటచ్చట రోగపీడ, కలహములు గల్గియుండును. ౨౧. ఉత్తరాషాఢ యందుండ సస్యలోపము, అన్యసస్య నాశనము, జలసమృద్ధి. ౨౨. శ్రవణనక్షత్రము నందుండ ఖండవృష్టి, ఖండసస్య సమృద్ధి, తిరగబాటుబాధ, కొన్నిచోట్ల నధికసస్యము గల్గియుండును. ౨౩ ధనిష్ఠ నక్షత్రమున శనియుండుతరి నధికవృష్టి, అధికమగుపంట, ధాన్యసమృద్ధి, మార్గగమన పీడ గల్గియుండును. ౨౪ శతభిషమున శనియుండ కడపటివానలు, అచ్చటచ్చట పంటలసమృద్ధి, అచ్చటచ్చట అల్పసస్యము కల్గియుండును. ౨౫. పూర్వాభాద్ర యందుండ పాడిపంట లభివృద్ధి గాంచును, సుభిక్షము గల్గియుండును. ౨౬. ఉత్తరాభాద్ర- వర్షము, సస్యము బాగుండును. ౨౭ రేవతీనక్షత్రమున శనియుండుతరి స్వల్ప సస్యము, క్షామము గల్గియుండుననియు చెప్పఁబడినది

గ్రహములు — నవగ్రహములు చూడుఁడు.

గ్రహమ్సు లాండు (Graham's Land)- ఇది దక్షిణధ్రువ ప్రదేశములందు గల అంటార్కిటికా సంబంధమగు ద్వీపముల గుంపుగ పోల్పఁబడిన భూప్రదేశము (అంటార్కిటికా చూడుఁడు).

గ్రహ లయ — సంగీతశాస్త్రమున దశప్రాణములలో నొకటి లయ లేక తాళమునందు గ్రహముంగూర్చి సంగీతదశప్రాణములందు వివరింపఁబడినది. (చూడుఁడు). అందు గ్రహము లయ నాల్గు భేదములు. ౧. అతీతము- గీతము నడచిన పిదప తాళము నడచుట. ౨. అనాగతము- తాళమునడచిన పిదప గీతమునడచుట ౩. సమము- తాళము, గీతము సమముగనే నడచుట. ౪. విషమము- పై మూడు విధములును గూడ గాకుండ నడచుట.

గ్రహాలక్షణ పరీక్ష — కాలవిజ్ఞాన శాస్త్రమునం జెప్పఁబడిన పరీక్షలలో నొకటి (కాలవిజ్ఞాన శాస్త్రము చూడుఁడు).

ఒక్క నెలలో రెండు గ్రహణములు (అనగా పౌర్ణమి చంద్రగ్రహణమును, అమావాస్య సూర్యగ్రహణమును) గల్గిన కలహములు గల్గుననియు, చైత్రము, జ్యేష్ఠము, శ్రావణము, ఫాల్గుణము సీనాల్గు మాసములందు గ్రహణములు గల్గిన భూకంపము, వ్యాధులు, వింతలు కల్గుననియు చెప్పుటయేగాక అశ్విని, పునర్వసు, హస్త, చిత్త, ఉత్తరాషాఢ, ఉత్తర, ఉత్తరాభాద్ర లను నేడు నక్షత్రములందు వాయువ్య దిశనుండి గ్రహణము గల్గుట పెద్దలకు, పిన్నలకునుగూడ రోగప్రదమనియు, దుర్భిక్షము, కలహము, అల్పవృష్టి మూడుపక్షములలో గల్గుననియు, ఆర్ద్ర, ఆశ్రేష, పుబ్బ, స్వాతి, పూర్వాషాఢ, శతభిషం, రేవతి యను నేడు నక్షత్రములందు నైరుతిదిశనుండి గ్రహణము గల్గిన శిశువులకుం బాధ, ఎండతో గూడిన చిరుకులు. కలహములు, పైరులెండుట గల్గుననియు, రోహిణి, మృగశిర, అనూరాధ, మూల, శ్రవణము, ధనిష్ట, అభిజిత్తు అను నేడు నక్షత్రములందు ఈశాన్యదిశనుండి గ్రహణము గల్గినచో సుభిక్షము, సౌఖ్యము కల్గుననియు, భరణి, కృత్తిక, పుష్యమి, మఖ, విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాఢ అను నీయేడు నక్షత్రముల యందు ఆగ్నేయ దిశనుండి గ్రహణముగల్గిన శిశుపీడయు, దుర్భిక్షము, శిలావర్షము, ఎండలు, ప్రభుత్వపు టొత్తిడి, అతివృష్టి దోషము, ఒకప్పుడనావృష్టి యుంగూడ గల్గును. మూడు పక్షములలో నీఫలము గల్గుననియు కేటవిజ్ఞాని దెల్పియున్నాఁడు.

గ్రహోరాట్ క్షత్రియవంశము — శికోదియా క్షత్రియులు చూడుఁడు.

గ్వాటెమలాదేశవు ప్రభుత్వము (Guatemala) — మధ్యఅమెరికా ఖండమునకుం జెందిన ప్రజాప్రభుత్వదేశము. నలుబదిఎన్మిది వేల రెండువందలతొంబది చతురపుమైళ్ల వైశాల్యమనియు, ఇరువదియైదులక్షల జనసంఖ్య యనియు చెప్పఁబడినది.

గ్వాటెమాలా దేశము (Guatemala Republic)-ఇది మధ్యఅమెరికాయందున్న ప్రజాస్వపరిపాలనదేశము ౪౮,౨౯౦ చతురపు మైళ్ల వైశాల్యముగలది. ఇందిమించు ౧..,౦౦,౦౦౦ ప్రజలకు నివాసము. న్యూగువాటెమాలాపురము (౮౨,౦౦౦)ప్రధానపురము, ఓల్డుగువాటెమాలా పురము భూకంపముచేపాడై తిరుగ కట్టఁబడి తిరుగ భూకంపముచే పాడుచేయబడి వదలివేయంబడినది. (మధ్యఅమెరికా చూడుఁడు).

గాంగ దేశము — రాఢాదేశము చూడుఁడు.

గాంగాయన గోత్రము — శాండిల గణము చూడుఁడు.

గాంగిపురరాజ్యము — రాఢాదేశము చూడుఁడు.

గాంగిలోగాక్షి గోత్రము – సాంకృతి ఉపగణము చూడుఁడు.

గాంగేయ గోత్రము — జమదగ్ని వత్స ఉపగణము చూడుఁడు.

గాంగోదకి గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

గాండీవము — పాండవమధ్యముండగు నర్జునుని ధనస్సునకు పేరు (అర్జునుని ధనస్సు, ధనుర్విద్య చూడుఁడు).

గాంధారదేశము — అఫ్ఘను స్థానమునకిప్పుడు చెందియున్న కాందాహార్ తొల్లింట గాంధార పురమై యుండి యుండుననియు, దాని నుండి గాంధార దేశమనియో లేక గాంధార దేశమునుండి దానికిం గాంధార పురమనియో పేరు గల్గి యుండునని యూదఱు తలంచుచున్నారు గాని నిదర్శనములు గాన రాకున్నవి. సింధునది మొదలు కునార్ (తొల్లింట కుభానది లేక ఇక్కాలపు కాబూలునది) వఱకు నదీ తీరముల గాంధార దేశముండెనని పోల్పఁబడినది, అనగా పాంచాలోత్తర భాగమున ఇప్పటి రావల్పిండి, పెషావరు జిల్లాలని అందఱు తలంచుచున్నారు.

"**Memorandum of Ancient Monuments of Eusofzai**" అను దాని యందు పెషావరు రావల్పిండి మండలములు మాత్రము గాక స్వాత్ సంస్థానరాజ్యము, హాంతీమర్దన్ అనంబడు యూసుఫ్ జాయిలోవ దేశము కూడ గాంధారములోనివేనని చెప్పఁబడినది. యూసుఫ్ జాయి దేశమున సింధు, పాంచగోరాల నడుమభూమి యీలోవ దుర్గాణీఘాట్, సంఘావో, నుత్తు, బౌద్ధమతపు ఆనవాళ్లు గానికిన ప్రదేశమని ఎఱుంగునది (ఈ ఆనవాళ్ళు బౌద్ధ కట్టడములు క్రీ. వె. ౧వ శతాబ్దమున కాశ్మీర మేలిన కనిష్క మహారాజు కాలపు పనులుగ పోల్పఁబడినవి). మఱియు నీ యూసుఫ్ జాయిలోవ దేశమునకు తూర్పున సింధునదియు, దక్షిణమున కుభా (ఇప్పటి కాబూలు) నదియు, పశ్చిమమున బెజవారును, సుభవస్తు (ఇప్పటి స్వాత్ నది), ఉత్తరమున చిత్రాల్, యాసిన్ సంస్థానములును ఎల్లలుగ నుండుగ వలయును.

రామాయణమున నిది గాంధర్వ దేశమని ధ్వని యిమ్మనటుల చెప్పఁబడినది. మహాభారతమున గాంధర్వముగ చెప్పఁబడినది. ఇది గాంధారమే నని పెక్కండ్ర యభిప్రాయము. గాంధారము చంద్రగుప్త అశోకులు వలన రాజ్యమునకుం జెందియుండెను అదివఱకు రాజ్యమేలుచుండిన మహారుల్లను "అగాతొక్లీసు" అను సైనికుఁడుత రిమివై వెసట. అశోకచక్రవర్తి క్రీ.పూ. ౨౫౦ నాఁడు మధ్యాంతికుని గాంధారమునకు బౌద్ధమత వ్యాప్తికిం బాపెనని మహావంశ మను బౌద్ధగ్రంథమున గలదు

ఇది ఆదిని రాజధానిగనుండు గాంధారపురమునకుఁ బిదప చెప్పఁదగిన పట్టణము, నగరహారము. ఇదియు కొంతకాలము గాంధార దేశమునకు రాజధానియై యుండినదేసట ప్రస్తుతము జలాలాబాద్ అనంబడు మ అఫ్ఘను స్థానమునసున్న పట్టణముకు పశ్చిమమున రెండుమైళ్లు దూరమున నున్న నగరక్ అను పల్లెగ్రామమును ఆపరిసరములనున్న యానవాళ్లను తొల్లింటి నగర

హారపురమని పోల్చిరి. ఫాహియాన్ (క్రీ. శ. ౩౯౯-౪౧౩) దీని దర్శించి తన యాత్రా చరిత్రలో "నాకీ" యని వ్రాసెను. బేబరు చక్రవర్తి తన అనుదిన చరిత్రయందు బంగ్రామ్ అని నగరహారమునకు పేరిడి యున్నాడు. అచటి కొండలోవను సంగ్రామ్ అనుచు నేటికిని వాడుక గలరు. బేబరు అందు ౧. సర్ఖ్రాబ్, ౨. గండమాల్, ౩ కుర్రమ్సర్రా, ౪ భిప్రిసున్, ౫ హినామక్, ౬ కోటి, ౭. మోమాంగ్రా, ౮. కోహ్కాటి, ౯ కాబూల్ అను తొమ్మిది నగలు ప్రవహించు చుండు లోయ యని వ్రాసి కొనెను. కుభానదియందు తక్కిన నగలు చేరు చున్నవి. కుభానదికి దక్షిణ తీరమునందుండిన ఈ నగరహారపురికి కొంతకాలము ఉద యన పురమని పేరుండెనట. సుఖాత్ లేక సుఖ వాద్ నది కుభానదియందు సంగమమగు తావున గలదని చెప్పబడినది.

నగరహార నగరముల కుభానది కుత్తరముగ మేనోస్ పర్వతములు కలవు. వానిని కొండలముగ మారొక్కహ యందున్నారు. వాని నలెగ్జాండరు చక్రవర్తి యొక్క చరిత్రకారులు మేనోస్ అని వ్రాసిరి. ఇది యొక్కప్పుడు మేరుత్వము వహించి యుండెనా యని సందేహము గల్గెడిని. ఈ నగరముల నే కుభానది దక్షిణతీరమున క్రీ. శ. ౧౦౦ సంవత్సరముల తర్వాత కనులంబడి పోల్చ బడిన నగరము బౌద్ధస్థూపములు కలవు. బీహారు దశపురమునకు బీహారుమట్టమున కాగ్నేయ దిశగా పది మైళ్ల దూరమున గుర్రా అనంబడు గ్రామము బైట బైలుబడిన యొక శిలా శాసనమున నగర హారపుర ముత్తర పథమని చెప్పబడినది.

శ్రీరాముండు గాంధార దేశమును తన సోద రుండగు భరతుని పుత్రుడగు పుష్కలుని కొసంగి నటుల శ్రీమద్రామాయణము ఉత్తర ౧౦౧-౧౧౪ యందు కలదు. భరతుడే ఉత్పలావతి యను పురమును నిర్మాణంజేసి నని యు, దానిని పుష్కలుడు తనపేరిట పుష్కలావతి యని పిలచుచు, తన రాజధానిగ జేసి యేలెననియు చెప్పం బడినది. ఇప్పుడు కేరీ యని పిలువంబడుచున్న తావును, తొల్లింటి పుష్కరావతి లేక పుష్కలా వతి యుండిన తావుగ పోల్చియున్నారు.

కొంత కాలము పురుష పురము మఱి యొకప్పుడు తక్షశిలానగరము లేక తక్షకశిలానగర మును రాజధానులుగనుండెనట. పురుషపురమును ఇప్పటి పెషావర్ అని పెక్కండ్రు పరిశీల కులనుచున్నారు. తక్షశిలా నగరమును మహా అలెగ్జాండరు చరిత్రకారులు తాక్సిలా యని వ్రాసిరి. అత్తావు దిబ్బల మయమై యుండ ఇటీవలం ద్రవ్వ బడుచు పురము బయలుదేర దీయంబడుచు నున్నది. దానిని Taxila అను చున్నారు. అక్బరు చక్రవర్తి చరిత్రకారుడు వ్రాసిన "ఐనె అక్బరీ" అను గ్రంథమున కాశ్మీరము, అటాకుల మధ్య గల పుష్కలై జిల్లా గాంధారము లోని దని వ్రాయంబడి యున్నది.

ఒకప్పుడు ఉదభాండపురము గాంధారపు రాజ ధాని యని తెలియుచున్నది. షా లేక షాహియ నృపతులు దీనిని రాజధానిగ నీరాజ్య మేలిరని డా. స్టెయిను పండితుడు తన రాజతరంగిణి II ౩౩౭ లో నుడివియున్నాడు. ఉదభాండ పుర మిప్పుడు ఫిండ్ అని కొందఱును, ఉండని కొం దఱిచే రను పిలువంబడుచు సింధునది దక్షిణతీరము పెషావరు డివిషను నందొక గ్రామమై యున్నది.

బుద్ధభగవానుడు తొల్లింటి జన్మమున తన శరీరమును ఆకలింగొని తన పిల్లలనే తినవేయు చుండిన ఒక యాడుపులి కాహారముగ నొసంగె ననియు, అప్పటి యాతని పేరు బ్రహ్మప్రభర్షి యనియు, అత్తావు పుష్కలావతీపుర పరిసరారణ్య

ప్రదేశమనియు దివ్యావధానమాల యనంబడు బౌద్ధ మత గ్రంథమున చెప్పఁబడినది.

గాంధారాయణ గోత్రము — అగస్తి ఉపగణము చూడుఁడు. గర్గ ఉపగణము చూడుఁడు

గాంధారీ (దేవి) — గాంధార దేశరాజ పుత్రిక యనిభావము. తండ్రి గాంధార దేశాధీశుఁడగు సుబలుండు. భర్త ధృతరాష్ట్రుఁడు. సంతతి దుర్యోధనాదులు నూర్గురు కౌరవులకీమె తల్లి. మహాపతివ్రత యని పేరొందినది భర్త అంధుఁడు కాన, తానును ఎల్లరం జూడనొల్లక నేత్రము మూసికొనియుంచిన సాధ్వి ఈమె మతియును దేవతాంశ సంభూతురాలని చెప్పఁబడినది

గాంధారీనాడి—అష్టాంగయోగములు చూడుఁడు.

గాంధారుఁడు మహారాజు — అత్రి సంతతి చంద్రవంశ క్షత్రియుఁడు ఈతనినుండియె గాంధార దేశమునకు పేరుకలిగెను ఈతని సంతతి వారికి తురగారోహణ నిపుణులని ప్రతీతి కలదు కుమారుఁడు ఘర్మ్యుఁడు

గాంభోజి (పచ్చజిగురు) — లా. Stalagmitis Gambogioides అనియు, Garcinia Pictoria. ఆంగ్ల. Gamboge. అరవమున మక్కియనుదురు ఇది పసుపు పచ్చరంగుగనుండు జిగురు. కాంబోడియాదేశమును ఆప్రాంతసీమలను ఉండు ఒకదినుసు చెట్ల బంక ఈచెట్లు Garcinia అనియు, అవి Guttiferae తెగయనియు ఆంగ్లశాస్త్రవేత్తలందురు. కాంబోడియానుండి దీనినానుముత్పన్నమైనటుల దోచుచున్నను, ఈచెట్లు ఇప్పుడు సయాం, కొచ్చిన్ చైనా, సింహళము, మళయాళము దేశములందు కూడ విరివిగ గానవగుచున్నవి. దీనికొమ్మలకుఁ గంట్లుండి అందునుండి కారునట్టి పసుపుపచ్చరంగు పాలంబోలిన ద్రవమును వెదురుబొంగుల పాత్రలందుపట్టి ఎండింతురు. ఇది రంగులందు కలుపుదురట. ఆయుర్వేదవైద్యులు లోనికిచ్చిన గాఢ విరేచనములంజేసి, ఉదరరోగము నివారించి, క్రిమిని వెడలించి నాడాపాముదు వెడలఁజేయునని చెప్పుదురు.

గాజరగడ్డ — ముల్లంగి చూడుఁడు.

గాజులబలిజకులము — వీరు ఆంధ్రులలో నొక జాతివారుగ నున్నారు. వీరిజాతి యుత్పత్తిం గూర్చిన గ్రంథపరికరములు లభింపకున్నవి.

వీరియందు వాడుకనంది అనుశ్రుతముగ చెప్పుకొనంబడుచున్న కథన మిట్లున్నది. ఆదిని పరమేశ్వరుని వినోదార్థము ఆదిశక్తిచే ప్రార్థితుఁడై గాజులును, పసుపును, పరమేశ్వరుండు కల్పించి, శక్తియగు పార్వతికొసంగెననియు, యామె వాటిం ధరింప నాతఁడు కొందరకరము మ్యోవనియు, అత్తరి గాజులబలిజలమూలపురుషుని సృష్టించి, వీటిని లోకమున వ్యాపింపఁజేయ నియమించెననియు, నాతని సంతతివారు గాజులబలిజ లనియు చెప్పుదురు

గాజుల బేరము భోజనమునకు సరి — ఆంధ్రలోకోక్తి.

గాడిదగడప చెట్టు — లా. Aristolochia bracteata సం. బస్త్రాంత్రి అనియు, కొందఱు త్రివృత్పత్రా యనియు, విషగంధికా యనియుం గూడ వాడియున్నారు. గాడిదగడపాకు నూరి లోనికిచ్చిన సర్పవిషము హరించును గాని ఎక్కువగాకుండ జాగ్రతగ నీయవలయును. ఆకును ఆముదములో వేయించి నారింజకాయంత ముద్ద లోనికిచ్చిన గుల్మములు, పసుపుల

వాతములు, కడుపునొప్పి నివారణమై విరేచనము జేసి సౌఖ్య మిచ్చును. ఇది చూలుతో నున్న ఆడపశువులకు, ఆడగుఱ్ఱములకు గర్భస్రావము గల్గించుగాన నీయరాదు. ఎండిన గాడిద గడపాకు తేలికకషాయము లోని కిచ్చిన క్రిమివ్యాధులు, చర్మవ్యాధులు నివారణమగును.

పచ్చిఆకు రసము పుకుగులుపట్టిన గాయములలో పోసిన శుభ్రపడి మాన్పబట్టును. ఆకుపసరులో మాల్కంగిణివిత్తులు, సముద్రపాలవిత్తులు కల్పినూరి ఒంటికి పూసినను, వెన్నకు పట్టువేసినను పురాణ జ్వరములు, ఆహిక జ్వరములు. వెన్నకుపట్టిన ఊష్ణములు నివారణ మగును. నొప్పులుపడుచున్న స్త్రీలకు ఆకులరసము ముప్పది చుక్కలుగాని, గాడిదగడపవేరు చూర్ణము పొంగబడి గోధుమగింజలు ఎత్తుగాని, పూవులు కాయలతోనున్న సమూలవృక్షకషాయము పగు తులముల ఎత్తుగాని లోపలికిచ్చిన త్వరితముగ సుఖప్రసవ మగునని చెప్పబడినది.

గాడిదగడప ఆకు పచ్చిది ఆముదముప వెచ్చ జేసి పసిపిల్లల పొట్టపై కట్టిన విరేచనమై క్రిములు పడిపోవుననియు. తామర తీటు మొదలగు చర్మ వ్యాధులు మానుననియు, గాడిదగడప చెట్టు యొక్క గుణములు- చేదు వెగటుగ నుండి శాక జేసి విరేచనము గల్గించి వాతములనడంచి సర్వ విషదోషములను పరిహరించి, చర్మరోగముల మాన్పు. కడుపునొప్పులు స్త్రీల గర్భపునొప్పి (ముట్టులోగల్గు నొప్పి) నివారించుననియుం జెప్పంబడినది.

గాడిదకు గంధపువాసన ఎట్లు తెలియుట? — ఆంధ్రలోకోక్తి.

గాడిదపుండుకు బూడిదేమందు— ఆంధ్రలోకోక్తి.

గాదర్షి గోత్రము — ఆర్ష్టిషేణ గణము చూడుడు.

గాదిక్రింది యెలుక గాదిక్రిందనే బ్రతుకుతుంది — ఆంధ్రలోకోక్తి.

గాధి గోత్రము — కపిఉపగణము చూడుడు, గర్గఉపగణము చూడుడు.

గాధిన గోత్రము — కౌద్ధకగణము చూడుడు

గాధిపతి గోత్రము — ఆత్రేయ గణము చూడుడు.

గాధిపురము — తొల్లింటి కన్యాకుబ్జపురమున (ఇప్పటి కనూజపురము) కీ పేరుండెను. గాధిమహారాజు విశ్వామిత్రునితండ్రి. ఈపురమునకింకను మహోదయ మనియు, కన్యాకుబ్జ మనియుం గూడ పేర్లుండెను.

గాధిమహారాజు (గాధరాజు)— అత్రిసంతతి. చంద్రవంశక్షత్రియుడు కుమారుడు విశ్వామిత్రమహర్షి. భార్యపేరు మేనకాదేవియట. జమదగ్నిమహర్షి యీయనబావమరిది (పరశురాముని తండ్రి) గాధిరాజు కన్యాకుబ్జదేశమేలిన ప్రభువు. వాల్మీకిరామాయణమున గాధిరాజు కుశనాభుని కుమారుడుగ జెప్పంబడియున్నది.

గానాభినయ నృత్య (నాట్య) కళాంగములు — అంగములు చూడుడు.

గాయత్రీముద్రలు — వీటిని చతుర్వింశతిముద్రలనియునందురు. ఇవి ఇరువదినాల్గు. గాయత్రీదేవి వీటియందు సుప్రతిష్ఠితమని చెప్పంబడినది. ౧. సుముఖముద్ర, ౨. సంపుటముద్ర, ౩. వితతముద్ర, ౪. విస్తృతముద్ర, ౫. ద్విముఖముద్ర, ౬. త్రిముఖముద్ర, ౭. చతుర్ముఖముద్ర, ౮. పంచముఖ ముద్ర, ౯. అధోముఖమగు

మణ్ముఖముద్ర, ౧౦. వ్యాపికాముద్ర, ౧౧. అంజలీ ముద్ర, ౧౨. శకటముద్ర, ౧౩. యమపాశ ముద్ర, ౧౪. గ్రథితముద్ర, ౧౫. మణ్ముఖముద్ర, ౧౬. ఉన్ముఖముద్ర, ౧౭. ప్రలాబముష్టికముద్ర, ౧౮. మత్స్య ముద్ర, ౧౯. కూర్మ ముద్ర, ౨౦. వరాహముద్ర, ౨౧. సింహాక్రాంతముద్ర, ౨౨. మహాక్రాంతముద్ర, ౨౩ ముద్గరముద్ర, ౨౪. పల్లవముద్ర. ఇవి చతుర్వింశతి గాయత్రీ ముద్రలు. గాయత్రీజపమునకు పూర్వమునందు, పరమునందు కూడ నడపుదురు.

గాయని గోత్రము — వశిష్ఠగణము చూడుడు.

గాయపు (ఆకు) చెట్టు (బీజపత్రపు చెట్టు) — లా. Kalanchoe laciniata, **Cotyledon laciniata.** సం. పత్రబీజమ్ ఉరుమభావయను జక్మేహయాత్. దీని యాకు నందే బీజములుంట, అటనే మొక్క లేర్పడుట, పత్రజీవిచెట్టనియు ననుటకలదు. ఆకుల రసము చలవజేసి త్రిదోషముల హరించుననియు, దేహ పుష్టి నిచ్చుననియు, గాయములను మాన్పట్ల జేయుననియు, తేలువిషమును హరించుననియు, వాపులు తీయుననియు, ఇరుకు (ఇలుకు) నొప్పులు శమింపజేయుననియు చెప్పబడినది. మఱియు మూలవ్యాధి నడంచునందురు.

గాయపు సంధి — ఆంగ్ల. Tetanus. కాలియందుగాని, చేతియందుగాని, బొటనవ్రేలు లేక బొటనవ్రేలు సంధియందు గాయము తగిలిన తరి వచ్చెడి సంధిజబ్బు.

గారకి గోత్రము — ముద్గల గణము చూడుడు.

గార చెట్టు — లా. Balanites Aegyptiaca. సం. హింగుపత్రీ, తాపస తరుః, తాపసద్రుమః, తాపసప్రియః, ఇంగుదః. (గారకాయ లేకపండు=ఇంగుదీ) దీని వేరుమొక్క గాని, చెక్కయొక్క గాని రసములేక కషాయము వాతజ్వరముల నివారించుననియు, పండు వేడిచేసి కఫవాతమును, క్రిమిరోగమును నివారించుననియు, గారవిత్తుల చూర్ణము బలమును, వీర్యపుష్టి నొసంగుననియు, గారవిత్తుల నూనె సమధాతువగ గల్గించి దేహమందు శీఘ్రముగ వ్యాపించి పైత్య శాంతి, దేహపుష్టి నొసంగి, ఇంచుక శ్లేష్మ ప్రకోపము గల్గించుననియు, విరేచనము గావించు ననియుఁ జెప్పబడినది

గారడి విద్య — భరతదేశపు గారడివిద్య ఒకతంత్రమునందు చెప్పబడినది. అది ఇంద్ర జాలము, మహేంద్రజాలము, టక్కు, టమారు, గజకర్ణవిద్య, గోకర్ణవిద్య, కనుకట్టు యను భేదములు కలదిగ జెప్పబడినది. ఆంగ్లమున గారడివిద్యకు Magic అనియెదరు. పాశ్చాత్య గారడియగు Magic విద్య ౧. White or Beneficient magic అనియు, ౨. Black or Baleful magic అనియు, ద్వివిధముగ చెప్పబడినది.

గారుడ (పక్షి) శాస్త్రము — గరుత్మంతుడు (గరుడపక్షి) ప్రయాణకాలమున ఎడమవైపునుండి కుడివైపు నకుం బోయిన ప్రయాణ మున కష్టములు గల్గు ననియు, కుడివైపు నుండి

ఎడమవైపునకుఁబోయిన ధనలాభముగల్గుననియు, ప్రదక్షిణముగా చుట్టివచ్చిన శుభప్రదమనియు చెప్పబడినది. కాని మతాంతరాభిప్రాయములు కొందఱికి రెండును శుభప్రదములగుననియు కొందఱికి గరుడపక్షి కన్పించుటయే శుభప్రద మనియుంగూడ గాననగుచున్నవి. పెక్కండ్రనుభ

వజ్ఞలు గరుత్మంతుఁడు ఎగరగ నేగుటయు గుడి నుండి యెడమవైపున కరుగుటయుఁగూడ సకల శ్రేయోదాయకమని చెప్పుచుందురు.

గరుత్మంతుఁడు తన యాహారమును నోటఁ గఱచుకొని కృష్ణాయని పైకి వినఁబడునట్లఱచుచు గన్పించుట సకల శ్రేయోదాయకమనియు, ఏ దిక్కున నెవకుం గన్పించునో ఆ దిశయందు లాభప్రాప్తియనియు, నల్ల పాల (గుమ్మ) పిట్టయు, శునకము, నక్క ఇవి తమకిరుపార్శ్వముల నేగెంచుట కార్యసిద్ధియనియు, ఉదయమున నిద్దుర మేల్కాంచగనే గరుడపక్షియే ప్రథమమున గానంబడుట జయప్రదమనియు చెప్పఁబడినది. జలనిలయముల చెంగట గారుడశకునము శుభప్రదమైనను ఒక్కొకతఱి జలాభావమును గూడ గలుగునని అనుభవవేత్తలు వచించియున్నారు.

గాలవర్షి ఆశ్రమము — చిత్రకూట పర్వతముపై గాలవాశ్రమముకలదు. బృహచ్ఛివపురాణము [illegible] దీనిగూర్చిన ప్రశంస కలదు.

మఱియు రాజపుత్రస్థానములోని జయపూర్ నకు మూఁడుమైళ్ల దూరమున నొక గాలవాశ్రమము నుండినట్లు జూపుచున్నారు.

గాలవ గోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

గాలవుఁడు — ఋషి. కువలయాశ్వునకు దశదిశగమన శక్తిగల అశ్వమును (కువలయాశ్వమును) ఇచ్చిన ఋషి. (కువలయాశ్వుఁడు చూడుఁడు.)

ఇంకను శుక్లయజుర్వేదాధ్యాపకుఁడగు కువలయాశ్వుఁడను ఋషి యొకఁడు కలఁడు. ఈతఁడు విశ్వామిత్రశిష్యుఁడట. ఈతఁడు అయోధ్యాధినాధుఁడగు ఇక్ష్వాకుమహారాజుకడ రెండు వందలును, భోజపురాధినాధుఁడగు శిబియొద్ద రెండు వందలును, కాశీభూపతియగు దివోదాసు కడ రెండువందలును మొత్తము ఆఱువందల గుఱ్ఱములను సంపాదించి గురుకట్నము మర్పించెనని చెప్పఁబడినది.

గాలికిపుట్టి ధూళికి పెరిగినట్లు — ఆంధ్రలోకోక్తి.

గాలిజల్లులు — వేపపువ్వు అనఁబడు చర్మరోగమునకుఁ గాలిజల్లినదని యందురు. ఇది పెక్కండ్రు ఏదో దేవతవలనకల్గిన రోగమని తలంతురు. ఆంగ్లవైద్యులు అంటురోగమందురు, గాలిలో నెగురఁగల పురుగులవలన గల్గునందురు. ఇది మూఁడు, ఐదు, లేక ఏడుదినములవఱకుండు రోగము, చిన్న పొక్కులుగ శరీరమంతయు వ్యాపించునది.

గాలిచెక్క — ఫిరంగిచెక్క చూడుఁడు.

గాలితీగ — దీనిని గాలిమొక్కలనుటయుఁ గలదు. పసుపుపచ్చగనుండు నొకవిధమగు తీగ. దీనికి నాకులుండవు. దానికి నేలకు సంబంధమే లేదు. ఇది సాధారణముగ మామిడి చెట్లు మొదలగు పెద్ద ఫలవృక్షములపై నుండి ఉత్పన్నమై చెట్లరసము పీల్చివైచుచు, చెట్లను నిరసింపఁజేసి పాడుచేయును.

ఇది యాగాసర్ కాలములోని కొక్కొకతఱి వతరించును. అట్టితఱి నాగడ్డిగూడ నల్లే పాడు చేయును గాన నీగాలితీగల నటగన్ననట త్రెంచి పారవైచుచుందురు. ఈతీగలింకను పచ్చియారక యున్న తఱిగ, ఏపాటిమొక్క సుగిలినను గాలి చేతనో, చెట్లచే నాకర్షింపఁబడియో, తిరుగ చెట్లపైకి నాటుకొనియో, వ్యాపించ నారంభించును. ఇది చెట్ల కపాయకరమయిన తీగ.

గాలితుపాకి (Air gun) — దీనిని క్రీ. శ. [illegible] సంవత్సరమున మారిన్

అనునాయన (పరాసుదేశస్థుఁడు) దీనిని మొదట వాడె ననియు, కనిపెట్టె ననియు తెలియు చున్నది.

గాలి పరుపులు (Air beds) — దూది పరుపులు మనమెఱుఁగుదుము. గాలి పరుపులు మఱియొక తరగతివి. దూదిచే నింపబడి కుట్టబడిన పరుపులు దూదిపరుపులు, గాలిచే నింపఁబడి ఆగాలి పైకిపోకుండ నేర్పున నేర్పఱచిన పరుపులు గాలిపరుపులు. ఇట్టిపరుపులు వాడుకలో నుంచినవారు పాశ్చాత్యులే యనియు, మనవారికి గాలిపరుపు లెఱుఁగరనియు పెక్కండ్ర యభిప్రాయమై యున్నది కాని పింగళి సూరనామాత్యుఁడు రచించిన కళాపూర్ణోదయమున ద్వితీయాశ్వాసమున

సీ. నునుగాడ్పు దూదినించిన యట్టి చల్లని
పానుపుపై లీలఁ బవ్వళించి,

అని రచించెను. దీనిని బట్టి చూచిన నాఁటికే గాలిపరుపులు మన దేశమున నెంతో వాడుకలోనికి వచ్చియుండె ననక వీలులేదు.

ఇంతతో నీగాలి పరుపు లాగలేదు. "నునుగాడ్పుదిండి పానుపున బండడుమేటి, బన్నుదేవుని తండ్రి తమ్మికంటి" అని పైడిపాటి లక్ష్మణకవి తన ఆంధ్రనామ సంగ్రహమున వ్రాసియుండెను.

"విష్ణుమూర్తికి శేషుఁడు పాన్పు" అనఁగా గాలిమేపరియగు శేషుని పాన్పునబన్నుండువాఁడు విష్ణుమూర్తియని యర్థము తేలు చున్నది నవనాగరికు లిప్పుడు విష్ణుమూర్తి పరుండు పరుపు గాలిపరుపేగాని శేషుఁడు (పాము) కాదనియు,

"నునుగాడ్పు దిండిపానుపు", "నునుగాడ్పు దూది నించినయట్టి చల్లని పాన్పు" అని యనుట లెల్ల ఆలంకారికములేకాని యింకేమియు కావనియు నభిప్రాయము పొందియున్నారు. ఎవరెట్లభిప్రాయము పొందియున్నను, గాలి పరుపులు కలవనియు, అవి భరతదేశమున ప్రాచీనుండియు, వాడుకలో నుండెననియు ననుసంగతులు మాత్ర మసంగతములు కావు.

గాలి బిళ్లలు — ఆంగ్ల Mumps. చెవులకు మెడకు సంధులందు చాకలందు గజ్జలందు మొదలగుతావుల సంధులందగు లేచు బిళ్ళలు లేక గడ్డలు. ఇవి వాపు పోటు ఒకప్పుడు జ్వరములనుగూడా గల్గియుండునవి.

గాలిలో దీపంబెట్టి దేవుడా నీ మాహాత్మ్యంచూపుమన్నట్లు — ఆంధ్ర లోకోక్తి.

గాలి యొక్క ఒత్తిడి—ఎయిర్ ప్రెషర్ చూడుఁడు.

గాలివీచు పర్పాటులు — ప్రపంచమున గాలివీచు పర్పాటులు చూడుఁడు

గాలి హోరు — గాలి విసరుతరి హోహూయను ధ్వనికిం గారణము. గాలి విసరుట యన బర్విడుటయని భావము అట్టితరి నే శబ్దము నిజముగ దానిగమనమువలన గలుగనేరదు. కాని దానికారణములవలన భూమిపై నుపరిభాగముననే గాలి పర్విడుతరి గాలి యలలు అడ్డములుగానున్న గండశిలలకు పర్వతములకు వృక్షములకు, పెద్దపెద్ద భవనములకుందాకి తిరుగబడియు దెబ్బతో చక్కరుమరలియు కొట్టుకొనుతరి సలలరాపిడులు (Vibrations) సంభవింప హోరుధ్వని గలుగును. అడ్డములవలన గాలియలలకు గల్గురాపిడి ఒక్కొక్కటి ఒక్కొకధ్వని గల్గించును. గాలి ఎడతెగక ఒకేరీతిని కొంతసేపు పరుగిడునదిగాన నాటంకములకడ నలలకుం గల్గుచుండు ధ్వనుల పరంపరలన్నియు కలసి వేర్వేఱుగ వినుపింపవు అన్నిధ్వనులు కలసి

...ంకే హోరుమనిధ్వనిగా మనకుం దెలియును. గాలి హోరుమని విసరుచున్నదని కొందఱనుకొందురు ఇంకను మఱికొందఱు గాలివలన కదపబడిన చెట్ల యాకులు కదలిక యీధ్వని గల్గించుచున్నదని తలంతురు. చెట్లయాకుల కదలికవలనగల్గు గలగల మను చప్పుడైనను, గాలియొక్క రాపిడుల వలన (Vibrations) అలలు చేయు ధ్వనుల పరంపరయొగాని హోరుగాను జరుగుపని ఇదియె.

గాలీవానావస్తే కథయే మానె నన్నట్లు — ఆంధ్రలోకోక్తి

గాఢుపులు — గాడ్పులుచూడుడు.

గాట్ల అమావాస్య — జ్యేష్ఠబహుళ అమావాస్యకీపేరు వాడుచుందురు. దీనిని ద్వివిధములుగఁ జెప్పుచున్నారు. జ్యేష్ఠబహుళ అమావాస్య ప్రాంతముల విశూచిజాడ్యము లచ్చటచ్చటగల్గి యుండుట విశూచిరోగమునకు గాట్లనివాడుచుండుట యుండుటచేత దానినుండి యీపేరు గల్గెనని కొందరనెదరు. ఇంకఁ గొందఱు అత్తరుణమున ఎండలధికముగనుండి గాడ్పులు (వేడిగాలులు) వీచుగాన గాడ్పులమావాస్యయే గాట్లమావాస్యయైన దందురు.

గాడ్పులు — (గాఢుపులు) వడ వేడి గాలి కీపేరులుగలవు. కొంతదూరమున గాలి వేడెక్కి ప్రసరించుచు ప్రజలను వడదాకఁజేసిన వేడిగాడుపులందురు. వీనికి వేర్వేరుదేశముల వేర్వేరు నామములు కలవు. ఆఫ్రికాయందలి సహారా ఎడారినుండి వేడియైనగాలి వీచుచున్నతరి దానిని ఇటలీదేశమున సిరోక్కో (Sirocco) యనుచున్నారు స్విట్జర్లాండు దేశమున వీచుతరి దానిని ఫోహాన్ (Fohan) అనియెదరు. స్పానియాదేశమున వీచుతరి సోలేన్ (Solane) అనియెదరు. ఈజిప్టు దేశమున నీవేడిగాలితోసహా ఇసుకయు కొంచెము రాలుచుండును. దీనిని ఈజిప్టుదేశస్థులు ఖామ్సిన్ అనియెదరు. అనగా ఏబదియనియర్థము. ఇది ఏబదిదినములు వీచునట. సిరియాదేశము అరబ్బీదేశములందు వీచెడి ఇట్టి గాలికి సైమూన్ అనిపేరు. ఇటులనే శీతవాయువులును కొన్నిచోట్ల వీచును. ఫ్రాన్సుదేశపు దక్షిణభాగమున ఆల్ప్సు పర్వతపు శీతగాలికి మిస్ట్రాల్ (Mistral) అనియెదరు.

గాత్రము (గాత్రపుపాట) - గాత్రమనిన కంఠధ్వనియని యెఱుగునది. ఇది సంగీత సందర్భమున యంత్రగాత్రములని వాడెదరు యంత్రమనిన తీగెలసంగీతము, వీణ, ఫిడేలు మొదలగునవి. గాత్రమనిన గళముతోఁ బాడు గానమనిభావము. సంగీతము పాడుటకు గాత్రము సరియగు ధ్వనినొల్కునటుల నుంచు కళయని భావము. ఇది సంగీతములోని భాగము కాదు. సంగీతమునకు వలయు ధ్వనులను చక్కఁగపల్కునట్లు శరీరమును శరీరభాగములను అమర్చుకొను విధానముం దెల్పు విద్యగా నెఱుంగునది.

గానమున కనుపించు గాత్రస్వరమునందుట మానవ శరీరధర్మమునందు స్వభావమేయైనను కొన్ని ఇతర యాటంకములు కారణములుగ నవను కూలములగు గాత్రస్వరూపము లేర్పడును. గాత్రము సరిగా ఒదగకుండిన నచటి పరికరములు సరిగా పనిచేయుచుండలేదని యెఱుగునది.

శరీరమునందలి సమభారస్థితి దీనికి ముఖ్యమని చెప్పఁబడినది. బద్ధకముగను సోమరితనముగను శరీరస్థితి యుండునపుడు గాత్రము సరిగా ఒదగి పలుకదని యెఱుగునది ఎంత ఒనుగుట కలవాటు పడిన గాత్రమైనను మెడను ముందునకు వంచి గడ్డము గుండెలకుఁ దగులునటుల నుంచినస్థితి యందు గాత్రము ఒదిగి పలుకకుండును.

భుజములను చక్కఁగ విప్పి వెనుకకు విరచి యుంచుట గాత్రము ఒనుగుట కత్యవసరము.

గళమును చక్కగ నిలువంబడ జేయునటుల గడ్డమును పై కెత్తుటయు ఒడ్డగుటకు సాధనములే. పండ్లను బిగించి పట్టుటయు, నోరు కేవలము మూసియుంచుటవలెనే నిరోధములని అనుభవజ్ఞులు తెల్పుచున్నారు.

త్రిప్పుకొనుటయు, శిరఃకంపము మొదలగునవి వర్జించుట శ్రేయము. గానవిద్యాప్రదర్శనమున ఉపన్యాసమునందువలెనే అభినయాదులు వీలగునంతవఱకు వర్జించుచుండుటయే సమాజసమని ఎఱుగునది. (ఉపన్యాసము జూడుడు). పాశ్చాత్యగానవిశారదులు గాత్రమును ఒదిగించుటయందు అచ్చునుండిగాని వ్రాతనుండిగాని చదువ గల్గిన చైతన్యము ఉండుననియు, లేకుండిన ఊరు నట్లభ్యాసమొనర్చుట శ్రేయమనియు, చైతన్యము తగ్గుటయన ఒదిగించుటయందు తనస్వాతంత్ర్యము తగ్గుటగా నెఱుంగవలయుననియు నందురు. కాని పాశ్చాత్యగాయకులందు గాత్రము నొదిగించి పాడుచుండుతెరి వ్రాతను చదువలేని బలహీనత పెక్కండ్రకుం గలదని తెలియుచున్నది. అచ్చు అక్షరములనుమాత్రమే చదువగల్గునురట గాత్రము ఒదుగుటంగూర్చి Mr. Watson Lyle పండితుడు "Singing made Easy" అను గ్రంథమును వ్రాసియున్నాడు. (సంగీతము చూడుడు).

గార్గాయని గోత్రము — పరాశర గణము చూడుడు.

గార్గ్య గోత్రము — గర్గఉపగణము చూడుడు.

గార్గ్యాయణ గోత్రము— అగస్త్య ఉపగణము చూడుడు.

గార్గ్యుడు — అత్రి, చంద్ర, పూరువు సంతతి. తండ్రి గర్గుడు, బ్రాహ్మణుడు. ఈతడు భౌమ్యకులుని శిష్యుడు, ఋగ్వేదాధ్యాపకుడు, శనిపుత్రుడనియుం జెప్పఁబడియున్నది.

గార్ధభాయణ గోత్రము- లౌగాక్షి గణము చూడుడు.

గార్ప్యాయన గోత్రము — జమదగ్ని వత్సఉపగణము చూడుడు.

గార్హపత్యాగ్ని — అగ్నిత్రయము చూడుడు. ఇది తండ్రివలన గల్గిన యగ్ని

గార్హస్థ్యాశ్రమము – ఆశ్రమచతుష్టయము చూడుడు

గార్త్స్నమద గోత్రము— శౌనక లేక గ్రత్స్నమదగణము చూడుడు.

గార్నిష్మెంటు (Garnishment) — (వాణిజ్యసాబాధ పరిభాషాపదము). ఒకనికి అప్పులెక్కువయై అతని సరకులను లేక ఆస్తులను ఋణములుతీర్పక ఎగవేయ తలంచుచున్నట్లు న్యాయస్థానము వారికి తోచుతరి నాయాస్తుల నతని స్వాధీనమునుండి తప్పించుచు వారపస్సుకొన (జప్తు చేసి) వాటిని ఋణముతీర్చుటకై వినియోగింప నుత్తరువిచ్చునారు అట్టిపనికి Garnishment అని పేరు. అట్టి ఉత్తరువునకు Garnished Order అనియెదరు. ఎవరిపై నట్టి యుత్తర విచ్చెదరో ఆతనిని Garnishee అనియెదరు.

గాల్వనైజుడ్ ఐరన్ (Galvanized Iron) — ఇది సర్వసాధారణముగ నీటిగొట్టములకు వాడఁబడుచున్న మాట. నిజమున గాల్వనైజు (Electricity) పనుల కనుకూలింపఁబడఁ జేయఁబడినవికావు. ఇనుపగొట్టములకు తుత్తినాగము (Zinc) పూఁతపూయఁబడినవి. పేరు వాడుక యగుట పొరపాటు, కుదూహ్యము.

గాల్వనోగ్రాఫీ (Galvanography) - ముద్రించుటకు (అచ్చు కొట్టుట) రేకులపై

Galvanic Electricity మూలమున రచించు చిత్రములకు గాల్వనోగ్రాఫు అనిపేరు ఆ కళకు Galvanography అనిపేరు.

గాల్వనోమీటర్ (Galvanometer) - ఎలక్ట్రిక్కు కరెంట్లును చిన్నచిన్న వాటినిగొలుచు పరికరము.

గాల్వనోప్లాస్టీ (Galvanoplasty) Galvanic Electricity ని చిన్నచిన్న వస్తువులపై నితరలోహపు పూతలంబూయు నుపయోగించుట Galvanize అనబడు విద్య నేక కళ

గాల్వనిజమ్ (Galvanism) — Electricity produced by chemical action ఇదియు Electricity యొక్క యొకభాగము లోహములను విద్యుచ్ఛక్తి మూలముగ కొన్ని వస్తువులపై మలామా చేయుటకు Galvanizing అనియెదరు అట్టి విద్యుచ్ఛక్తిని Galvanic Electricity అనియెదరు

గ్యాస్ ఎంజిన్ (Gas Engine) — ఇది ఇంటర్నల్ కంబస్చన్ ఎంజిను. దీనికి Gas fuel గా వాడఁబడుచున్నది. మొదట Coal gas fuel గా వాడు ఈజాతి Power engine ను Etienna Lenoir అను మహాశయుఁడు క్రీ. శ. ౧౮౬౦ లో కుదిర్చెనట. తర్వాత దానిని Nicholas A Otto అను నాతఁడును, Eugon Langen అనునాతఁడు నయు పెక్కు మార్పులు గల్గించిరి. ౧౮౭౬ లో Otto అను నాతఁడు Compression పద్ధతినికూడ చేర్చి యొకటి ఎంజినును జయప్రదముగ పనిచేయించెను. తర్వాత ౧౮౮౬లో క్లార్కు అను పేరుగల యాతనికంటె Low cycle engine కనిపెట్టెను. ఇక్కాలమున పెద్దపెద్ద Gas engines యొక్క దానిపద్ధతులే వాడఁబడుచున్నవట. కొన్ని Gas engines అయిదు వేల గుఱ్ఱముల బలము (Horse power) కలవి కలవని వినుము.

గ్యారంటీఫండు (Guarantee Fund) (వాణిజ్యసంబంధ పరిభాషాపదము)—నష్టములు గల్గుతరి వాటినుండి సంస్థను రక్షించుటకు నిల్వ యుంచిన మూలధనము (Reserve). ఇందువలన Guarantee యన హామీ యని యర్థము కాఁగలదు. ఇట్టివే Guarantee భీమాలును కలవు. ఇట్లు హామీగల వాటాలకు Guaranteed-stock అనియెదరు.

గ్రాండ్ ఫాదర్ క్లాక్కులు (Grand-father Clocks) — పదు నేడవ శతాబ్దాంత కాలమున హాలండు దేశమునుండి గడియార యంత్రములఁగొని ఇంగ్లాండునకుం దెచ్చుకొని వాట్లకు పలువిధముల కేసులం (Case) జేసి యందమర్చి గడియారములుగ విక్రయించు వారట. ఆకాలమున చేయఁబడిన పలు తెఱంగుల గడియారములలో పొడవుం క్రిందికి వ్రేలాడు పెండ్యులమ్ (Pendulum) బిళ్లలు గల గడియారములు కొన్ని యుండినవట. వాటికి గ్రాండ్ ఫాదర్ క్లాక్సు అని పేరమ్మెనట. దీని గూర్చి యొక ముచ్చట కలదు.

ఒకయూర నొక వృద్ధుండగు కఱ్ఱ పనివాని కొక మనుమఁడుండెనట, నాతనికిదే వృత్తియట. ఒకనాఁడా బాలుండు పొడవుగ నొక విశేషాకారముగ గడియారపు డొక్కుం జేసి, అందొక గడియార యంత్రము నమర్చిబిగించి యీ గడియారము తనతాత (Grand father) సులువుగ జూతగల్గుటకు వీలుగల పొడవు గలదిగాన గ్రాండ్ ఫాదర్ క్లాకు (తాతగడియారము) అని దానిపై పేరుఁజెక్కెనట. గడియారముం గొన వచ్చినవారిదృష్టినది యాకర్షించివింతగఁదోప దాని

కావేరిద కారణమడిగిరట. ఊహాపోహ లెక్కువగ గల్గిన యాబాలుడు "అయ్యా' అందలి యంత్రము చాలగట్టిది. పై కేసును అందుకు తగురీతిని గట్టి పనితనముగ రచింపబడినది. ఈ గడియారము తరతరములుగ నుండి పనిచేయునదిగాన తాతలనాటి గడియారమయ్యు మనుమల కాలమునఁ గూడ పనిజేయుంగాన గ్రాండ్ ఫాదర్ క్లాక్కు (తాతలనాఁటి గడియారం) మని పేరొందినది" యనెనట. నానాఁటికా గడియారములు మంచి వ్యాపకముం గాంచి నేఁటికి నాపేరం బరఁగుచున్నవట.

గ్రాంథికభాష — ఆంధ్రదేశపు భాషయగు నాంధ్రభాషాగ్రంథములలో వాడఁబడిన భాషయని యర్థము అనఁగా పురాణములు, ప్రబంధములు మొదలగు పద్యకావ్యములందు వాడఁబడిన భాషయని భావము. ఇది సాహిత్యకరమై, సమాసయుతమై, వ్యాకరణయుక్తమై, అలంకారలక్షణవిరాజితమై, గద్య పద్యాత్మకములుగను, కథాదివచనరూపములుగను, నాటకాదులుగను యున్నది. ఇటీవల కొందఱు ఆంగ్ల విద్యాధికులగు పరిశీలకులు మార్చి ప్రస్తుతము దేశమున ప్రచారమందుండు రీతిని వ్యావహారిక భాషను అందరికి తెలిసి స్వేచ్ఛగ వాడుకొనగల్గునటుల మార్చవలయునని ఒక యుద్యమును బయలుదేరదీసిరిగాని పరిశుద్ధతం జెరిపి, భాషను పలచబఱున ట్లొనర్పరాదని పండితు లెదిర్చిరి (గ్రామ్యభాష చూడుఁడు)

గ్రాఫ్ (Graph) — Gelatine తో నేదేని నకలుతీయు నొకసాధనము. ఈవిధాన విద్యకు గ్రాఫ్ అని పేరు.

గ్రాఫైటు లోహము — బ్లాకులెడ్ విద్యకు చూడుఁడు.

గ్రాఫోమీటర్ (Graphometer)— మూలలు కొలచుటకైన పరికరము. దీనిని Survey చేయువారు వాడుదురు.

గ్రాఫోలొజీ (Graphology) — వ్రాసినమాటలధోరణి. వ్రాత, కళ. ఒకని దస్తూరీ చూచి అతని చిత్తవృత్తులం గనిపెట్టుట. కళ.

గ్రామ్యభాష — ఆంధ్రదేశపు భాషయగు ఆంధ్రము వ్యాకరణాదినియమములకు లోనైయుండక వాడఁబడినరీతిని గల్గినభాష. "అనియమాత్ గ్రామ్యంహి" అను వ్యాకరణ సూత్రమువలన నియమము లేకుండుటవలన గ్రామ్యమగునని భావము. ఈభాష దేశమున సర్వసాధారణజనుల వాడుకయందు ప్రచారమందియున్నదనియు, దీనిని గ్రాంథికభాషకు మారుగ వాడవలయుననెడి యుద్యమములు, కొందఱాంగ్లవిద్యావిశారదు లగు పరిశీలకులు బయలుదీసిరిగాని, పండితులెవరుగాని అష్టపడగులు మన్నారు (గ్రాంథికభాష చూడుఁడు).

గ్రామ్యాయణగోత్రము — భృగుసంతతి. (ఆర్షి షేణగణము చూడుఁడు.)

గ్రావిటేషనల్ ఎస్ట్రోనొమీ — ఎస్ట్రోనొమీ చూడుఁడు.

గ్రావిమీటర్ (Gravimeter) — ద్రవపదార్థముల యొక్క Specific gravity కనుగొను పరికరము.

గ్రావ్ణిరేఖేవ ఇతిన్యాయము — గ్రావ్ణియన శిల లేక, రాయి కర్థము. అందుపై రేఖ యన శిలాక్షరమని భావము. శాశ్వతమని చెడని దని తెలుపుట కీన్యాయము వాడుదురు.

గ్వాలియరు చింతచెట్టు ఆకు — గ్వాలియరు సంస్థాన నగర మగు గ్వాలియరు

(లష్కరు) నగరము సంగీతమునకు పేరందినదని సంగీతవిద్వాంసులెల్ల రెఱింగినదే. అందున మహా సంగీతకళానిధి యని పేరందియుండిన తాన్సేను సింగు లేక, తాన్సింగను సంగీతవిద్యాదేశికుని సమాధి సుప్రసిద్ధయాత్రాస్థలముగ గానవిద్యా విశారదులు దర్శించి పోవుచుందురు. దాని ప్రక్కనే ఒక చింతచెట్టు సుప్రసిద్ధము. దాని యాకులం దినిన గానమునకు గాత్రము చక్కగ నొదిగి, సుఖకరమగు పాట యలవడునని ఆదేశమున బలమగు వాడుక గలదుగాన దానిం దినుచుందురు.

గ్వాలియరు సంస్థానరాజ్యము — సెంట్రలిండియా ఏజన్సీసంస్థానములలో బ్రిటీషు రక్షితసంస్థానము. దీనిని సింధియాస్ డొమినియన్స నియు ననుచున్నారు. ఇది పెద్ద రాజ్యము. తొల్లింటి మాళవదేశభాగము కడు ఫలవంతమైనది. గ్వాలియరుపురము రాజధాని. ఇట హిందూస్థానీదేశపు సంగీతకళాభవనము సుప్రసిద్ధము. గ్వాలియరుదుర్గము కడు బలమైనదని పేరందినది. ప్రభువు మహారాష్ట్రుండు. గ్వాలియరుపురమును లష్కరనియు నందురు. తొల్లింట నిట బ్రిటీషు సైన్యము లుంచఁబడుట నీపేరు గల్గెనట. మొరారను పేరుగల ఆనాటి సైన్యస్థాన మిటీవల బ్రిటీషుప్రభుత్వమువారు గ్వాలియరు సింధియా మహారాజునకిచ్చివైచిరి. సుప్రసిద్ధమగు ఉజ్జయినీ పురము, భీల్సాబౌద్ధవిహారములు ఈరాజ్యము లోనివి. (సెంట్రలిండియాఏజన్సీ సంస్థానములు, సాంచిస్తూపము, మాళవ దేశముచూడుఁడు).

గ్లాడియాటోరిజమ్ (Gladiatorism) — స్వబలప్రయోగమున నాదటి రంజాప గల మను సమ్మకము లేక, లోకమును మెప్పింపఁగోర్కె.

గిన్నీ — గిన్నీ అరఁటికాయు అరటులలోనొక జాతి. (అరఁటి చూడుఁడు.)

గోల్డెనుగిన్నీ అను నొకజాతి ద్రాక్షపండ్లు కలవు. ఇవి ఫ్రెంచిదేశమున పెరుగునవి. సుప్రసిద్ధములు.

గిన్నీ నాణెము- (The Gunea Coin) ఇది ఆంగ్లసీమయందు ఎలిజబెత్ రాజ్ఞి ప్రభుత్వ కాలమున క్రీ. శ. ౧౬౬౩ సంవత్సరమున Mill & Screw పద్ధతిని టంకశాలయందు చేసిరట. కాని మఱికొన్ని వత్సరములలో మానుకొనిరట. అదిమొదలు సుత్తులతో బాది చేసిన నాణెములు అంతరించినవి. పిదప మఱికొంత కాలమునకు తిరిగి ముద్రణపుపద్ధతిని ఫ్రెంచివాఁడగు బ్లాండూ పరిశీలనక్రింద నుండెను. ఈ నాణెములు ఆఫ్రికాలోని గినియాదేశపు గనుల నుండి తేబడినబంగారముతో చేయఁబడుట గిన్నీ అని పేరిడఁబడి, అయిదు గిన్నీలు, రెండు గిన్నీలు, ఒకగిన్నీ, అరగిన్నీ నాణెములుగ ముద్రింపఁబడినవి ఆబంగారముం దెచ్చెడి వర్తకసంఘమునకు "Company of Royal Adventurers of England Trading into Africa" అని పేరుండెను

ఈసందర్భమున నాటంకశాలయం దొకవిందు జరిగినదనియు, నాణెములప్రదర్శనము జరుపఁబడినదనియు, అందు జర్మనీ మొదలగు కొన్ని దేశముల నాణెములుకూడ ప్రదర్శింపఁబడెననియు, మఱియు నీఫ్రెంచియుద్యోగిచే నాంగ్ల భూపతికై చేయఁబడిన బంగారు, వెండినాణెములు మెప్పువడసెననియు చెప్పఁబడినది. అది మార్చి ౧౫ యని వ్రాయఁబడినది.

గిన్నీగడ్డి వ్యవసాయము — ఇది విలువగల మేతలలో నొకటిగ చెప్పఁబడినది. బాగుగ పైరుచేసి జాగ్రతగకాపాడిన చాల సంవత్సరములు జీవించును. చక్కగ పైరగు గడ్డి

జాతి. తొలుత గినియాదేశమునుండి వచ్చినదగుట నీపేరందినది. భరతదేశ పరిస్థితులకు యల వాటుబడి యనుకూలించుచున్నది. జొన్న, సజ్జ, మొదలగు జాతులుకంటె వేరు భూమిలోనికి లోతుగ నాటుకొను జాతి గాన భూమిమెత్తగా నున్నవలసియుండును. మరియు నిది యవుకునేలల లో బాగాపెరిగి వర్ధిల్లునదిగాన నీరు యధికముగా కావలసియుండును. ఈ గిన్నిగడ్డికి వేళ్ళలోనీరు నిలచిన కుళ్ళిపోవునను భయములేదు. బూసరగ గడ్డికి బనికివచ్చు భూములేగాక ఇతరభూములు కూడ దీనికి బనికివచ్చును. కేవలము ఇసుక మాత్రము బనికిరాదు. భరతదేశమునమే జూన్ నెలలయందు దీనిని పైరుచేయుచుందురు విత్తులు తోట్లలో నారుబోసి అరంగుళము పెరిగిన పిమ్మట పొలములకునీరుగట్టి యూడ్చెదరు. ముందె దుక్కివేసి పిదపమన్ని నీరుగట్టిగాని వానపడుచుండు సమయమునగాని రెండేసియడుగుల దూరమున నాటుదురు. అతిత్వరగ పెరిగి దుబ్బుగట్టి గడ్డి బలి యును. భూమికారంగుళములు వదలి గడ్డికోయు చుండవచ్చును. మొక్కలు ఎండజూపినప్పుడెల్ల నీరుగట్టుచుండవలయును గాని రెండవసంవత్సరము నుండి అవసరమువెంబడిని నీరుగట్టవచ్చునుగాని తఱుచుగా గట్టనక్కరలేదు. అప్పుడప్పుడు భూమి మొండి గట్టిబారిపోకుండ గొప్పుత్రవ్విగాని మధ్య మధ్య దున్నిగాని భూమిని గుల్లగాచేయుచుం డుట యవసరము. వేళ్లు పదునెనిమిది యంగుళ ములకంటె నెక్కువగ వ్యాపించి గడ్డిదుబ్బు మెక్కువ బలిసినమొదల వాట్లనువిడదీసి చిన్న చిన్న దుబ్బులను వేఱుగనాటియు పెంచవచ్చును. చేను బలహీనముగాకుండ గత్తమువైచుచు గొప్పుత్రవ్వుచుండుటయు నీరుగట్టుచుండుటయు గమ నించుచుండవలయును. నీరధికమయిన గడ్డిపెరగ దని (యధికముగనని) యెఱుంగునది. ఎకరమునకు నాట నొక్కొక్కకోతకు నాటఎకరమైదుటనుల పచ్చిగడ్డికోయవచ్చును పశువులకు నిది చాల రుచియైన యాహారము. భరతదేశమున కనుకూ లించినపంట.

గిప్సీ జాతి వారు (Gypsees) — వీరిప్పుడైరోపా దేశముల గానంబడుచున్నారు. తొల్లింట ఆశియా ఖండమువారని ఒకప్రతీతి కలదు. వీరు దొంగలని అపవాదుక కలదు. వీరిలోకొందఱు సంగీతము పాడువారు, నృత్య మొనర్చువారుగ నుందురు. కొందఱు ఇనుప పని చేయుదురు. కొందఱు గుఱ్ఱముల వ్యాపార మొనర్తురు ఇంకను అనేకవృత్తులు కలవు తఱుచుగ వీరు ప్రత్యేక తావులందు వసించుచుందురు (హంగేరీదేశము చూడుఁడు).

గిబ్బన్సు (Gibbons) — ఫేజెస్ ఆఫ్ ది మూన్ చూడుఁడు.

గిరికర్ణిక — గుజరాతులోని సబర్మతీనది చూడుఁడు. దీనిం గూర్చిన ప్రశంస పద్మపురాణము ఉత్తర. గీత యందు గలదు

గిరినగరము — ఇప్పటి జూనగడ్ సంస్థాన పురమగు జూనగడ్ నుండి కతిపయ దూరమునగల తొల్లింటి రైవతపర్వత మిప్పుడు గిరినార్ (గిరినగరము) అనుపేర బరగుచున్నది. ఇది జైనుల యాత్రాస్థలము. నేమినాథ్, పరసు నాథ్ అను తీర్థకరుల దేవస్థానములు గిరిపై నున్నవి. నేమినాథ్‌స్వామి శ్రీకృష్ణునిజ్ఞాతి. ఉగ్రసేనుని కుమార్తెయగు రాజమతీదేవి సుతుఁడు. ఆయన జైనస్వామియై, తీర్థకరుఁడై దత్తాత్రేయుండనువృపునకు దేశికుఁడై యాయనకు జైనదీక్షనిచ్చి యిటనే వృద్ధుఁడై నిర్వాణపథ మందెను. ఈదేవస్థానములు దిగంబర జైనులవి. గిరినగర పర్వతమునంటియె ఫలాశినీ యనంబడు చున్న స్వర్ణరేఖానది ప్రవహించుచుండును.

తొల్లింట జూనగర్పురమునకే గిరినగరమని పేరు. పిదప పేరుమార్చఁబడి ఇక్పుడీపర్వతనముకే వర్తించుచున్నది.

ఈ రైవతక పర్వతముపై గురుదత్త పాదమని యొక పాదముయొక్క ఆనవాలు చెక్కఁబడి యుండుట గానఁగును అది శ్రీకృష్ణుని పాద మూనిన తావని యనెదరు

తొల్లింటి కాలమున నిట దత్తాత్రేయు ఆశ్రమ ముండెనందురు. బృహత్సంహిత ౧౪-౧౧ యందు గిరినగరమును గూర్చిన ప్రశంస కలదు. గిరినార్ రుద్ర దమనుని శిలా శాసనము లందు ఆయన పూర్వుల పేర్లు మొదలగునవి పెక్కులు గలవు. అందైదుగురు యోన (యవన) నృప తులపేర్లు గానవచ్చెడిని. సందర్భము మాత్రము తెలియకున్నది అవి ౧ అంతియోక్ లేక అంతియోకస్, థియోస్ ఆఫ్ సిరియా, ౨. తుర మాయా లేక టోలమి, ఫిలడల్ఫస్ ఆఫ్ ఈజిప్టు, 3. అంటికినీ లేక అంటిగొనస్, గోనాటస్ ఆఫ్ మేసిడన్, ౪. మక లేక మగస్ ఆఫ్ సైరిని, ౫. అలికసుందర లేక అలగ్జాండర్ (రెండవవాఁడని భావము) ఆఫ్ ఎపిరస్ అనునవి.

గిరినగరమునకు వస్త్రాపాద క్షేత్రమని పేరు కలదు. స్కాంద పురాణ ప్రభాసఖండ వస్త్రాపాత మాహాత్మ్యము ౧-౧౧ యందు ప్రశంస కలదు

గిరి నది — హిమాలయ పర్వతపఙ్క్తుల లోని చూర్ అను పేరుగల పఙ్క్తియందుత్పన్నమై రాజగాట్ అనఁబడు తావున యమునానదియందు సంగమించునది. పురాణప్రసిద్ధమైన నది కాళి దాసు తన విక్రమోర్వశీయమను నాటకమున దీనిగూర్చి నుడివియున్నాఁడు ఇది కను పుష్క లావతీ పట్టణము ప్రక్కనుండి ప్రవహించుచు ఇప్పుడు లండై యను వాడుకనామము బడసి యున్ననదికిని తొల్లింటిపేరు గిరియనియే నని తెలియుచున్నది.

గిరినార్పర్వతము — గిరిపంచకము చూడుఁడు.

గిరిపంచకము — జైనయాత్రాస్థాన ములు. ౧. శత్రుంజయశిఖరము పాలిటానా సంస్థానములోనిది. కథ్యవార్ సూరత్ కు నైఋ త్యదిశగా ౭౦ మైళ్లు. భావనగర్ నుండి 3౪ మైళ్లు. ఆదినాథతీర్థకరక్షేత్రము.

౨ సుమేరుశిఖరము- సమేక్ శిఖర మని జైనులు వాడెదరు. ఇరువదిమూడవ తీర్థకరుఁ డగు పరేశనాథక్షేత్రము (పరేశనాథభక్తులు శ్వేతాంబర జైనులు, ౨౪ వ తీర్థకరుఁడగు మహా వీరనాథ తీర్థకరుని భక్తులు దిగంబరులు). సుమేరు శిఖరమున నిరువదిసల్గురిలో పందొమ్మండుగురు తీర్థకరులు నిర్వాణమందిరి. బీహారు రాజ్యము లోని హజారీబాగ్ జిల్లా E. I R. ఇస్రీ స్టేషను సమీపము.

3 అర్బుదశిఖరము- అబుశిఖరము, ఆరావళి, తొల్లింటి ఆదర్శావళి పర్వతపఙ్క్తి. ఇది నేమినాథ ఋషభతీర్థకరుల క్షేత్రము. మరియు నిచట వశిష్ఠా శ్రమము తొల్లింట నుండిన తావనియు జెప్పి అంబాభవాని దేవాలయము జూపుదురు. రాజ పుత్రస్థానములోని సిరోహి సంస్థానములోనిది.

౪. గిరినార్ పర్వతము లేక తొల్లింటిగిరి నగర శిఖరము- నేమినాథ పరశునాథక్షేత్రములు కలవు. తొల్లింట నిది దత్తాత్రేయాశ్రమము. దీనిని వస్త్రపాదక్షేత్రమందురు. ఫలాసిని లేక స్వర్ణరేఖానదీతీరము. నేమినాథతీర్థకరుఁడు అరిష్ట నేమియని పేరుగలవాఁడు. ఉగ్రసేనుని కుమార్తె యగు రాజమతీదేవి పుత్రుఁడు. శ్రీకృష్ణుని జ్ఞాతి. ఇచట నిర్వాణమందెను. ఈ గిరికి రైవతక పర్వతమనియుం బేరుండెనట. ఇచట కృష్ణుని

పాదమూనవాలు కలదు. దానిని జైనులు గురుదత్తపాదమనియెదరు. ఇదిజూనగడ్ సంస్థానము లోనిది.

౪. చంద్రగిరి శిఖరమని కొందఱును, అష్టపాదశిఖరమని కొందఱును చెప్పుచున్నారు. చంద్రగిరిశిఖరము మైసూరు రాజ్యములోని హాసన జిల్లాయందు శ్రావణబెలగొలము అనంబడు తావు. ఇదిగోతమేశ్వరక్షేత్రము. మయూర చంద్రగుప్తుని నిర్యాణస్థలము. ఇంక అష్టపాద శిఖరము హిమవన్నగముపైనున్న టిబెట్టు సరిహద్దున కైలాసశిఖరప్రాంతము.

గిరిమాలపంచకము — ఆయుర్వేద వైద్యశాస్త్రమున రేల, గ్రంథిపత్ర, తుంగ ముస్తలు, చేదపొట్ల, కరక్కాయలకు గిరిమాల పంచకమని పేరు

గిరిముత్పాట్యమూషికోధృతా — ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి కొండం ద్రవ్వితే ఎలుక బయలుదేరినదని యర్థము.

గిరియేల్ — మగధరాజ్యము చూడుండు, కైకుతదేశము చూడుండు.

గిరివ్రజపురము (రాజగిరి) — ఒకప్పుడు మగధరాజ్యముకు రాజధాని. (మగధ రాజ్యము చూడుండు).

గిరొస్సప్ప జలపాతము — మైసూరు రాజ్యమునందు శివమొగ్గజిల్లా శివమొగ్గనుండి గిరొస్సప్పగ్రామము ఏబదిమైళ్లుండును. మంచి బాట కలదు. మోటారు బస్సులు తిరుగుచుండును. శివమొగ్గ మైసూరు రెయిల్వేస్టేషనంటియే యున్నది. ఇది శరావతీ నదియొక్క జలపాతము. మైసూరు రాజ్యమునకును, బొంబై రాజధానికిని సరిహద్దుగ నున్నది. మార్గము మైసూరరణ్యములగుండా నడచుటవింతగొల్పెడిని. పిదప శరావతీనదిందాటు రేవుగలకు. పిదప నింక రెండుమైళ్ల అరణ్యపుబాటం గడచిన జలపాతమున కెదుట నేర్పడియున్న ఉన్నతస్థలముల నుండి గాంచనయ్యెడిని.

జలపాతము భూమిందాకు తావున లోతైగుండమేర్పడి యున్నది. అందునుండి జలములు పైకెగురుట, చిన్నచిన్న సీటిధారలు, ఆవిరి పైకెగురు దృశ్యము లచ్చెరువు గొల్పెడిని. ఈ శరావతీనది మొగువనుజలపాతముదనుక నతిత్వరితగతిం దొరలుచు పేరు సార్థకముగావించుకొనుచుండును. గోతియందు అట తాండవమాడి యల్లకల్లోలమొనర్చి దానినుండి తిరుగ నదీప్రవాహరూపమున బయలువెడలిన తరినుండియు నతి సాధువై శాంతముగ నడచి తన ఉభయవిధగమనపాండిత్యముం బ్రదర్శించును. జలపాతము ఎన్మిదివందల అడుగులనియు, ధ్వని చుట్టు కొన్ని మైళ్లదూరమువఱకు వినిపించుచుండు ననియుం దెలియుచున్నది.

ఈ జలపాతము నాలుగుగ పడుచుండును. వాటికి రాజాయనియు, రోరరనియు, రోకెట్టనియు, రాణియనియు పేర్లిడియున్నారు. రాజా ౮౩౦ అడుగుల ఎత్తు. జలస్తంభమో యనునట్లొకేధారగ పడు పెద్ద జలపాతము. రోర్జలపాతము ఎత్తు కొంతతక్కువై యుండి దీనిపతనము క్రిందిపల్లమున మధ్యమునకమరి ధ్వనిలో మూడుపాళ్లిదియే గల్గించుచున్నదనిపించును. రాకెట్టు జలపాతము నడుమ నడుమ రాళ్లకుం దాకుచు నెగురుచు పూలగుత్తులవలె భ్రమించుచు బాణసంచా కాల్చుచున్నట్లుండును. రాణిజలపాతము సన్నమై విన్నాణములతో దిగునట్లు అందముల రాసియై కన్పట్టును.

వేసవియం దీజలపాతము నీరడుగంటి నీరసస్థితినుంట చూడందగియుండదు. వర్షా కాలమున

నీ తావున గొప్ప మంచు దట్టమైయుంట నసలు చూడ నీలేయుండదు. కాన జనవరి ఫిబ్రవరి మాసములే అర్హ్యకాలము ఇందలి ఇంద్రధనస్సుల రంగు లతి రమ్యములు.

గిలిగిచ్చచెట్టు — లా. Crololava Verrucosa, Crotolaria sericea. సంస్కృతపుపేరు తెలియదు. కొందఱు ఘంటారవ, బృహత్పుష్పి, శణపుష్పిక యనెదరు గాని యివి పెద్ద జనుము పేరులయియున్నవి. దీనింగొందఱు గిలిగింతచెట్టని యనుచున్నారు. దీనికాయలు పండి యెండినవిగుల్లగనుండియు, లోనిగింజలు (కాయం గదిపిన) గిలగిల ధ్వనిజేయుంగాన నీపేరు గల్గియుండెనోపు. పూవులు తెల్లగను, ఎఱ్ఱగను, పచ్చగను చిక్కనుపూవులవలె పుష్పించు మూడుభేదములం గల్గియున్నవి. దీనివేరు, ఆకు రసము, లేక కషాయము లోనికిచ్చిన ప్లీహము వాపు (Enlargement of spleen) తగ్గుననియు, గుల్మము (కడుపులోనిబల్లి) తగ్గుననియు, జ్వరవేదన తగ్గుననియు, ఆకునుగాని సమూలముగ గాని నూరి పైనిపట్టువేయుటవలన సమస్త చర్మరోగములేగాక కుష్ఠువ్యాధియు శమించుననియు నందురు.

గిలి గోత్రము — భారద్వాజ ఉపగణము చూడుఁడు.

గివ్ ఆన్ (Give on) — (వాణిజ్య సంబంధ పరిభాషాపదము). కాంటాంగో (Contango) ను చెల్లించుటకు గివ్ ఆన్ అనియెదరు. (కాంటాంగో చూడుఁడు).

గిల్బర్టు ద్వీపములు — పసిఫిక్కు మహాసముద్రమునందలి ద్వీపములు. బ్రిటీషు సామ్రాజ్యములోనివి. వీటియందు పదునెన్మిది జననివాసములు, కొబ్బరిచెట్లు చక్కగా నిటం బెరుగుచున్నవి. మొత్తము ౧౬౬ చతురపుమైళ్లు.

గిల్డ్ సోషలిజమ్ (Guild Socialism)- ఒక్కొక చేతిపనివాండ్రందఱు ఒక్కొక చోట కూడి సంఘీభవించి కలసిపనిచేయుచు వీడకుందుట.

గ్రిగోరియన్ కాలమానము కేలండరు — ఐరోపా కాలమానము చూడుఁడు. కాలవిభజనము చూడుఁడు.

గ్రిధ్రకూట పర్వతము — మగధ దేశమున గిరివ్రజపుర ప్రాంతముల ఇంద్రగుహ యున్న పర్వతమున కీపేరుండెనని కన్నింగ్హామ్ పరిశీలకుఁ డభిప్రాయపడి యున్నాఁడు.

గ్లిఫోగ్రఫీ (Glyphography) — ఒక రాగిరేకుపై Engrane చేయబడినదానికి Graphite పులివి. రాగిపూత Electropte చేసి దానితో ముద్రించు కళ. ఇది క్రీ. శ. ౧౮౪౨ వ సంవత్సరమున కనిపెట్టఁబడినది.

గ్రీకు దేశమునందలి అథీనియములు — గ్రీసుదేశమునందు ప్రధానదేవత యగు అథీనాదేవి విద్యలకును గళలకు నధినాథు రాలని తలంపంబడుచుండి ఆమె దేవాలయముల కాదిని అథీనియమ్ అని పేరు వాడుకగానుండెను. రానురాను విద్యల దేవాలయములకుం గూడ నామెనట పూజించుటంజేసి పాఠశాలలకుంగూడ అథీనియములని వాడుకలేర్పడియెను. ప్రధాన నగరమగుఅథెన్సుపురమునకుం గూడ నాపేరగుట కిదియే కారణము. అథెన్సునిర్మాత Theseus గారు. ఈనగరము Attica మైదానమునం దున్నది. (అట్టికా మైదానము, గ్రీసుదేశము చూడుఁడు).

గ్రీకు నృపతులు - డెరయస్‌హిస్టాస్పస్ పాంచాలదేశ భాగమును జయించిన పిదప ౧. మేనండేరు (మిళిందుఁడు). ౨. అపోలోడో డీస్, 3. జోయిలస్, ౪. డియోనిసియస్, ౫. స్ట్రేటర్, ౬. హిపోస్ట్రేటర్, ౭. డియోమిడీస్, ౮. సినియస్, ౯. టెలిఫోస్, ౧౦. హెర్మాయిస్ అను పదిమంది, వేర్వేఱుభాగములు, కొందఱొక కాలమును, కొందఱు వేర్వేఱు కాలములను పాలించిరి. వీరికాలము క్రీ. పూ. రెండవ శతాబ్దమాదిగ క్రీ. వె. డెబ్బదియెన్మిది సంవత్సరములదనుక ౨౭౮ సంవత్సరములకాలము పాలించిరి. వీరిని శకనృపతులు (ఇండోసిథియను నరపతులు ఓడించి రాజ్యమాక్రమించిరి).

గ్రీకుభాష అక్షరములు — 1. Alpha, 2. Beta, 3. Gamma, 4. Delta, 5. Epsilon, 6. Jeta, 7. Eta, 8. Theta, 9. Iota, 10. Kappa, 11. Lambada, 12. Mu, 13. Nu, 14. Xi, 15. Omicron, 16. Pi. 17. Rho, 18. Sigma, 19. Tau, 20. Upsilon, 21. Phi, 22. Chi, 23. Psi, 24. Omega. ఇవి అక్షరములకు ఆంగ్లోచ్చారణలు.

గ్రీనిచ్ నక్షత్రశాల — గ్రీనిచ్‌పురము లండనునగరపు బరోగా థేమ్సునది దక్షిణము వైపున నున్నది. ఇటుంగల నక్షత్రశాలలో లోకమునం దలి గొప్ప నక్షత్రశాలలలో నొకటి. లండను సిటీ నుండి ఆరుమైళ్ల దూరము.

గ్రీనిచ్ మీన్ టైము — మధ్యాహ్నము పండ్రెండు గంటలు మొదలు తిరుగ మరునాటి మధ్యాహ్నము పండ్రెండు గంటల కొక రోజగుననియు, నిది శాస్త్రతః (భేదములులేక) పాటింపందగిన నైసర్గిక మగు దినమనియు నెల్లరకుం దోపకపోదు కాని భూమి సూర్యుంజుట్టివచ్చు కాలములందించుక భేదము కలదని కనిపెట్టంబడినది. ఉత్తరాయణపు చలి యందు భూమి సూర్యునికించుక సమీపముగ నరుగుతరి దినమునందెక్కువకాలమును ఉత్తరాయణపు వేసవియందు భూమి సూర్యునుండి కించుక దూరమగుతరి దినపరిమాణమించుక తగ్గియును ఉండుననని కనిపెట్టంబడినది. దీని వ్యవహారికాలము గ్రీనిచ్ మీన్ (Greenich mean time) గా నిర్ణయింపంబడినది. అది సున్న మొదలు పదునారు మినిట్ల వరకుండెడిని. ఇది యంత్రప్రాముఖ్యమని దోపకుండినను Nautical Observations నందు ముఖ్యముగాను, Almanacs నందు వివరింపంబడుచుండుట గాన నగును.

గ్రీన్లాండు ద్వీపము — ఇది ఉత్తర అమెరికా ఖండమునకు ఈశాన్య దిశగా నెకట నున్న యొక పెద్ద ద్వీపము. దీనిని డేనిష్ అమెరికా యనియు కొంద ఱనెదరు. సముద్రపు నాచు, పాచుడు ద్వీపము చుట్టు తీరము లందు పుట్టి యల్లుకొని స్టీమరులనుండి చూచువారల కాకుపచ్చగ గన్పించుచుంట నీపేరెవ్వరో యిడి

యుండెనని తలంపఁబడు చున్నది. ఇది చాల పెద్ద ద్వీపమని పెక్కండ్రు తలంచు చుండిరి. కాని కాలభేదమును పాటింపని మంచు ఘనీభవించి యనేక చిన్న చిన్న ద్వీపసమూహములు బంధించి ఒకే ద్వీపమువలె నిట్లున్నదని కొందఱు పరిశీలకు లనుచున్నారు. శిలామయ ప్రదేశము. మంచుమయము. స్వల్పముగాతొల్లింటి డెన్మార్కు దేశ వాసులై యుండిన వారిందు కాపురము కుండి అచ్చటచ్చట వసించు చుండు గానసగును.

ఆస్ట్రేలియా తరువాత ప్రపంచమునం జెప్ప దగిన పెద్ద ద్వీపమిదియె క్రీస్తు వెనుక పదియవ శతాబ్దమున ఐస్లాండు ద్వీపవాసులు ఇటకుం గాపురమే ఏంచి అభివృద్ధినందుచు మూడు వందల సంవత్సరములు మునిపట గాని క్రీ. వె ౧౪౦౦ సంవత్సరమున నందఱు నాశన మైరట వారి నివాస గృహములు పాడై యచ్చటచ్చట యూన వాళ్లు కలవు. ఆదిమ నివాసులు ఎస్కిమో (Esquimaux) జాతివారు చేపలను ఇతర జలచరములను వేటాడుచు జీవించువారు కొందఱు కలరు

నార్వే దేశస్థుఁడగు Dr Nausen గారు క్రీ. వె, ౧౮౮౩ లో దీనిం దిరిగి పరిశీలించిరి. ద్వీపముయొక్క పశ్చిమతీరమున Uppernavik అను సెటిల్మెంటు ప్రపంచమున ఉత్తర దిశయందున్న యొక్కజననివాస స్థానమని చెప్పఁబడినది.

ఉత్తర అమెరికాకుఁ జెందిన చాల భాగము ఉత్తర ధృవ (Arctic) భాగమునందు అట్లాంటిక్కు మహాసముద్ర మందున్న పెద్ద ద్వీపము. ౮,౭3,౦౦౦ చతురపు మైళ్ల వైశాల్యముకలది. ఇందు ఎస్కిమో జాతి ప్రజలకు నివాసముగ నున్నది డెన్మార్కు దేశము క్రింద కొంతగను నార్వే దేశము క్రింద కొంతగను ఉన్నది.

గ్రీసుదేశము (గ్రీకుల దేశము) — ఐరోపాఖండము నందున్న ఒకచిన్నదేశము. దీని కుత్తరమున టర్కీ (తురుష్క) దేశము, తూర్పున ఈగియన్ (ఆర్కిపిలెగో సముద్రము), తక్కిన వైపుల మధ్యధరా సముద్రమును ఎల్లలు. గ్రీక్కులనిన భరతదేశమునకుం గ్రొత్తకాదు. సుప్రసిద్ధుండగు అలగ్జాండరు ది గ్రేటు గ్రీసుదేశస్థుఁడే. మేసిడోనియాయని చెప్పఁబడిన దీదేశమే. ఇది పూర్వౌన్నత్యముం గోల్పోయి ఇప్పుడొక చిన్న దేశమై యున్నది ఇప్పుడు మూడుభాగములుగ నున్నవి ౧ హెల్లాస్ దీనిని Continental Greece , ౨. మోరియా దీనిని Peninsular Greece అనెదరు, 3. ద్వీపములు ఇవి గ్రీసు పరిపాలనకు నైక్యమై యున్నవే. అందులోనివే మైయున్నవి.

తొల్లింటి గ్రీసుయొక్క దక్షిణభాగ మిప్పుడు గ్రీసనంబడుచున్నది. తక్కినవన్నియు బాల్కను స్టేట్సు. టర్కీ మొదలగునవన్నియు వేఱైపోయినవి ఇది ఇటీవల కొంతకాలము టర్కీక్రిందనుండి విడుగ స్వతంత్ర దేశమైనది. సాలే, ఎపిరసులోని భాగమును క్రీ వె. ౧౮౮౧ లో టర్కీనుండి దీనికిఁగలపిరి

ద్వీపకల్పమగు మోరియా ద్రాక్షతీగఆకు అని యర్థము. దానిఆకారముగనుండ నాపేరుగల్గెనట. దాని కదివరకు పెలోపొనిసస్సని పేరుండెనట. అనగా పెలోప్సు ద్వీపకల్పమని గ్రీకుభాషార్థము. గ్రీకుదేశమునకుం జెందిన ముఖ్యములగు ద్వీపములు- ౧. నెగ్రోపోంటు ద్వీపము- దీనికిం దొల్లింట ఇయూబోయియా యని పేరుండెను. ౨. సైక్లాడీసు ద్వీపము- ఇది యీగియన్సము ద్రమునందున్నది. 3. ఇయోనియను ద్వీపములు ఇవి యన్నియుంగలసి ఏలండుగ్రీస్ అనంబడు చున్నవి.

ఇందు డిలోసుద్వీపము, ఆంద్రోసుద్వీపము, నాక్సోసుద్వీపమును పెద్దద్వీపములు. తక్కినవి చిన్నవియై వీటిఁజుట్టియుంట చే Cyclades అని పేరయ్యెనట. గ్రీసు,నానావిధములుగనున్న పర్వత మయదేశము.మధ్యనున్న లోయలు చాల సుందర వంతములు. సముద్రతీరములు ఓడలు రాఁదగిన లోతుగలవి. తీరమున సమీపమునుండియు చిన్న ద్వీపములుకలవి. సముద్రములందు స్పాంజి విశేష ముగగలవు. దేశవైశాల్యము ౨౫,౦౦౦ చతురపు మైళ్లుండునని అంచనావేయఁబడినది.

ఉత్తరపువైపు సరిహద్దుల నెన్మిదివేల అడుగుల ఎత్తుగల్గిన పర్వతపఙ్క్తికలను అదియొక్కలోయ గుండాతప్ప దాటిరాశక్యముకాదు. ఆలోయకు Pass of Thermopylae అనిపేరు. అది ఏబదియడుగుల వెడలుపుకలది. మరియు నుత్తర దిశయందే పర్నాసస్పర్వతములు, హెలికాన్ పర్వతములు తొల్లింటికాలపు గ్రీకుల దైవముల నివాసములుగ నెంచఁబడుచుండినవి. వర్షాకాలము నందుదప్పఁ దక్కినకాలములందు ఆకాశము స్వచ్ఛమై యుండుటయు, సమశీతలమై ఆరోగ్య వంతముగ నుండుటయు, గ్రీకు పేరందినదేశము. గోధుమలు, ధాన్యములు, ద్రాక్షలు, ఓలివ్ తోటలు, కర్రెంట్సు (గింజలేని చిన్ననల్లద్రాక్ష) విస్తారము సేద్యమగుచున్నది. తేనె విస్తారము దొరకుచున్నది గోగ్రాసప్రదేశము లధికముగాఁ గలవు. పట్టునేతపని కొంతవఱకుంగలదు. అట్టి కాలోనిహెమటస్సుపర్వతమున, తేనెపట్లు విస్తారము లభించుచున్నవి. మైనమును అధికముగనే లభించెడిని. అరణ్యములును విస్తారముగనే కలవు. గ్రీకులు వాణిజ్యమందు, ఓడలునడపుటయందు చాల నిపుణతగలవారు. ఎక్కువమంది విద్యాధికులు, గ్రీకుచర్చి క్రైస్తవమతస్థులు, క్రీ. పూ. ౨౦౦ సంవత్సరముల నాఁటినుండి గ్రీకులువిగ్రహ చిత్రమునను, గృహనిర్మాణ విద్యయందునను కడుఁగడు నిపుణులని వారినాఁటిపనులనుండి మన మెఱుఁగుచున్నాము. ఆకాలముననే నాగరికతం గల్గిన విద్యావంతులైయుండిరి. బలాఢ్యులైయుండిన పారశీకుల నెదిర్చి తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యములకై పోరాడినశూరులు. క్రీ. పూ. ౧౪౬ లో గ్రీసుదేశము రోమనులచే నాక్రమింపఁబడియెను. క్రీ. శ. ౧౫౦౦ ప్రాంతమున టర్కీవారిచే నాక్రమింపంబడియెను. ౧౮౨౧ లో తిరుగబడి ౧౮౨౯ వఱకు కలహాలములలో నుండిరి. అప్పుడు టర్కీ గ్రీసును వదలివేయవలసివచ్చెను. ౧౮౩౨ బవేరియా రాకొమరుండగు ఓతోయనువారిని రాజుగ నెన్నుకొని భూపతిఁజేసికొనిరి కాని ౧౮౬౨ లో ఆతనిని వెడలనంపివైచిరి. ౧౮౬౩ లో డేనిషు రాకొమరుఁడగు ౧ వ జార్జిని భూపతిఁజేసికొనిరి. పిదప నాయనతోటిని కుదరక వెడలఁజేసి ప్రజా ప్రభుత్వమునుఏర్పఱుచుకొనియున్నారు. దేశమున గ్రీకులేగాక ఆల్బేనియనులు, రోమను సంతతి వారుఁగూడగలరు. ఆల్బేనియనులు సైనికులుగ నున్నారు. కర్రెంట్సు ఇందుమించు ప్రపంచము నందన్ని దేశములవారును కొనుచుండు అపూర్వపు జాతిపండ్లు ఇచటి ఆలివునూనెయు సుప్రసిద్ధ పదార్థమే.

ఆతెన్సుపట్టణము- దేశమున ముఖ్యపట్టణము. ఇది ఈగినాసంయుక్తాగ్రగుడతీరము.వీరిపూర్వుల దేవతయగు అథీనాదేవి పేరిడఁబడినపురము. ఈ దేవతనే రోమనులు మినర్వాదేవియని పూజించు చుండువారు. ఆతెన్సుపురముపాడై పూర్వపు పట్టణమును అభివృద్ధిలక్షణములతో నిప్పటి పట్టణమును గాననగుచున్నవి. పురాతననగరమున గొప్పభవనములు పాడైనవి కాననయ్యెడిని. అక్కాలమున నందు సోక్రటీసు, ప్లాటో, అరిస్టోటిల్ మొదలగు తత్వవేత్తలు

పెక్కండ్రీనగరముననే యుండినవారు. డెమస్తనీసు మొదలగు మహావక్తలిట నుండినవారు. ఫిడియాస్ మొదలగు సుప్రసిద్ధవిగ్రహచిత్రకారులిట నుండినవారు. పైరేయస్పురము ఆతెన్సు యొక్క రేవుపట్టణము ఇది ఏడుమైళ్ళ దూరము. ఇప్పు డినుపబాట కలదు. లరిస్సాపురము థెస్సలేయందు ప్రధానపురము. కోరింతుపురము చాల గొప్పదశ ననుభవించినపురముగాని ఇప్పుడు తగ్గియున్నది. కోరింతుసంయుక్తాగ్రగుడతీరమున నున్న పెట్రాప్పట్టణము కర్రెంట్సువర్తకము ఎక్కువతి విస్తారముగాగల రేవు. నాప్లియాపట్టణ మొకప్పుడు గ్రీసుకు రాజధానిగనుండిన పురము. ఆర్గోస్పురము గ్రీసుదేశమున కడు పురాతన పట్టణము. స్పార్టాపురము తొల్లింట సుప్రసిద్ధపురమై యుండెడిది. దానికి లెసిలోమానను వాడకపే రుండెను. ఆకాలపు ఆదినృపతులలో లైకర్గస్ అను భూపతి సుప్రసిద్ధుండనియు, ధర్మశాస్త్రము నొసంగినవాఁడనియు, జెప్పఁబడినది. నవారినోపురము మధ్యధరాసముద్రతీరపు రేవుపట్టణము. ఇటనే ఆంగ్ల పరాసు రష్యను సంయుక్తనావికాదళము టర్కీనావికాసైన్యముల నాశనమొనర్చి క్రీ. శ. ౧౮౨౭ లో గ్రీసుదేశమునకు పునఃస్వాతంత్ర్య మిప్పించినవని చెప్పఁబడినది. సైరాపట్టణము కొంత వర్తకముఁగల రేవుపట్టణము.

ఇయోనియన్ద్వీపములు గ్రీసుదేశమునకుం జెందినవి. (చూడుఁడు) సెలోనికాసంయుక్తాగ్రగుడమునకు పశ్చిమముగానున్న ఆలింఫసు పర్వతములు తొల్లింటి గ్రీకుల దేవనివాసస్థానముగా తలంపంబడినవి. (ఆలింఫసుపర్వతము చూడుఁడు; పార్థినాన్ దేవళము చూడుఁడు.)

గుంటకలగర చెట్టు- లా. Eclipta prostrata, Eclipta erecta, Verbesina calendulacea. సం. భృంగః, భృంగరజః, భృంగరా, భృంగరాజః, కేశరంగః, కేశరంజనః, కేశరాజః, కుంతలవర్ధనః అని పేర్లుకలవు. ఇది నూనెయందు మరిగించి చేసినతైలము, సమస్తశిరస్సునందలి దోషములనడంచి తలనొప్పి నివారించి, శిరస్సునకుఁ జలవజేసి, తలవెంట్రుకలం బెంచి, కుదుళ్ళను గట్టిపరచును పసరు చెవిలోని కురుపుల మాన్పఁజేయును. ఆకునందు రక్తము శుద్ధిజేయు గుణమును, నొప్పిమాన్పి నీరును పీల్చు గుణమును, దీని సమూల వృక్షమును నూరి నూనెంగల్పి పైకివ్రాయుచుండిన బోదకాలు రోగము నివృత్తియగుననియు చెప్పంబడినది.

గుంటకలగర సమూలకషాయము వేడిచేసి శరీరములోని మలమును వెడలించుననియు, ఉన్మాదము, పాండురోగము, దద్రు, దగ్గుజ్వరము, ఉబ్బుల నివారించుననియు, కండ్లకు చలవజేసి, తలవెంట్రుకలను కుదుళ్ళయందు గట్టిపఱచి నలుపెక్కించుననియు చెప్పఁబడినది. వేరును ఉప్పుతోనూరి లోనికిచ్చిన మూత్రపు మంట తగ్గును. సమూలరసముతీసి కాళ్లు, చేతులు దానియందొకగంట కాలము (రెండున్నర ఘడియలు) యుంచిన శరీరమందలి పాదరస దోషము నివృత్తియగునని చెప్పఁబడినది. గుంటకలగర చిగుళ్లు, మిరియములు అనుదినము ఉదయమున లోనికిచ్చుటవలన అస్థిగత జ్వరములు మొదలగు సమస్త జ్వరములు నివృత్తియగుననియు, ఆకు-

రసము నోటిసపుష్టు నివారించుననియు, గుంట కలగరవేరు విరేచనము, వమనము గల్గించుంగాన జాగ్రతగ వాడవలయుననియు చెప్పఁబడినది.

గుంటూరుజిల్లా — ఆంధ్రదేశములోనిది. చెన్నపురిరాజధానికిం జేరియున్నది. గుంటూరు ప్రధానస్థానము, గొప్ప వర్తకస్థలము. వినుకొండ, నర్సారావుపేట, తెనాలి వర్తకస్థానములు. మాచర్ల పురాతనదేవాలయములుగల తావు. అమరావతి తొల్లింట నీప్రాంతదేశమునకు రాజధాని. మంగళగిరి సుప్రసిద్ధక్షేత్రము. వడ్లపూడి నారింజతోటలకు పేరందినది. చీరాల, వేటపాలెము వర్తకస్థానములు. బాపట్ల, వంగవోలు యితరపట్టణములు. వంగవోలు పసువులకు సుప్రసిద్ధము కరవధిగ్రామము పెద్దపసువులకు పేరందినది. కోటప్పకొండ శివక్షేత్రము. వెంకటగిరి పెద్ద జమీందారీస్థానము. పలనాటిసీమ ఈజిల్లాలోనిది. (పలనాటిసీమ చూడుఁడు.)

గుండగకుల గోత్రము — ఆర్యవైశ్యుల (౧౦౨) గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములు చూడుఁడు).

గుండగకులగోత్రము- (గుండకుల లేక, గుండకకుల గోత్రము). తొల్లింటి సంస్కృతగోత్రము శార్ఙవష, శార్ఙవగణము, ఆపస్తంబసూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథమాద్యప్రవరఖండ, కుబ్జేశుఁడు దేవత, కుముదాంబ భార్య, ఋష్యమూకము తపస్థానము, కూష్మాండసరస్సు తటాకము, జపము లక్ష, దీపములు ౨౦, క్షేత్రసంఖ్య ౨౦, గుమ్మడికాయ దానము, గురుగుకూర, నిమ్మపండ్లు వర్జనీయము. (ఏకాశైయ ౭౮ గోత్రమిది).

గుండ్లు తేలి బెండ్లు మునిఁగినట్లు చెప్పేవాఁడు — (అనృతవాది లేక మాయకబుర్లు చెప్పి వాదించేవానిఁగూర్చి చెప్పే సామెత) ఆంధ్రలోకోక్తి.

గుంభీక్షా — దశావతార్ చూడుఁడు.

గుగ్గిలము — గుగ్గిలము, గుగ్గిలపు చెట్టుయొక్క జిగురు. ఇవి అడవిచెట్లులు. గొప్ప మ్రానులగును. దూలములకు, వాసములకు గుగ్గిలముకఱ్ఱ చాల గట్టిగ నుండును. గుగ్గిలపు కఱ్ఱ బల్లలు, పెట్టెలు, భోషాణములు, బెంచీలు మొదలగు పనుల కుపయోగించును. ఇది చాల పొడవు, వలముగ పెరిగెడి చెట్టుగాన గుగ్గిలపు కలపకు మంచి విలువకలదు గుగ్గిలపుచెట్టు బంకకు గుగ్గిలమని పేరు.

బైబిలునందు Book of Genesis లో గుగ్గిలపుకఱ్ఱఁగూర్చి ప్రశంస కలదు భరతదేశమున గుగ్గిలమునకు దేవధూపః, గుగ్గులు అని పేర్లు సంస్కృతమున నుండుటబట్టి ఇది ఎంతసనాతనకాలముల నెఱుఁగబడినదో తెలియఁగలదు. ఈ చెట్లు మనదేశమున నడవులంగు గానవగును. ఆఫ్రికాఖండపు అడవులందుకూడ కలవని తెలియగలదు.

గుగ్గిలమున కాంగ్లమున Bdellium అనియందురు. కాల్చిన ఒకవిధమగు పరిమళముగల్గి ఇంచుక పైత్యము నుద్రేకించునది. శివాచారులు శివాలువేయు దాసురాండ్రు గుగ్గిలపుపొగ వేసికొని పైత్యోద్రేకముం గల్గించుకొందురు. గ్రామదేవతలకు గుగ్గిలపుధూపము (పొగ) చాల ప్రీతిగనెంచుదురు. మశూచకము వేపపువ్వు మొదలగు రోగములు సంభవించినతఱి దానివ్యాపకము నాపుటకు గుగ్గిలపుపొగను రోగికి వైచెదరు. ఇందువలన నంటురోగములు వ్యాపింపకుండ నిరోధించి యాపు శక్తి గుగ్గిలమునందు కలదని యెఱుంగునది.

గుగ్గిలమునందు ఎఱ్ఱజాతి, తెల్లజాతి, పచ్చ జాతి మూఁడుభేదములు కలవుగాని అన్నిటిగుణ లక్షణము లొకటియేయైయుంట పాటింపఁబడు టయే లేదు. గుగ్గిలమును లోనికిచ్చిన మల మూత్రముల వెడలించుచు చెమురక్తమును శుభ్ర పఱచుననియు, దీనిపొగ పీల్చిన మూలవ్యాధి నయమగుననియు, తేలుకుట్టినచోట దీని నరగ దీసి పట్టించిన బాధ నివారణమగుననియు, దెబ్బ తగిలినచోట పట్టువేచిన వాపులు హరించు ననియు, అచటి దుష్టరక్తమును బాగుచేయు ననియు, స్త్రీలకు ఋతురక్తదోషము వాపి చక్కఁగ వెడలఁజేయు ననియు, నొప్పులు బడు చుండుతఱి శీఘ్రప్రసవము గావించుననియు, ముఖ్యముగ స్త్రీపురుషుల కీళ్ళనొప్పులపై పట్టు వైచిన వాటిబాధ నిర్మూలించుననియు జెప్పఁ బడినది. గుగ్గిలమునకు జాపత్రి విరుగుడు.

గుగ్గులిగోత్రము— కుండిన గణము చూడుఁడు.

గుజరాతు జిల్లా — గజరాత్పురము ప్రధాన స్థానము. (పంజాబుదేశము చూడుఁడు).

గుజరాతు స్టేట్సు (సంస్థానములు)— ఇవి బరోడా యందున్న బ్రిటీషు ఇండియా పొలిటికల్ ఏజంటుగారి పరిశీలనయందున్నవి. ఇందు రాజపిప్పల, కాంబే, ధరమ్పూరు సంస్థానములు ముఖ్యములు. తక్కినవి చిన్నవి. కొన్ని పరిపాల నాధికారములలో కొన్నిటిని మాత్రమే గల్గియున్న విగ నున్నవి.

గుజరాతు పట్టణము — ఇది పైకి స్ఫురించునటుల గూర్జర దేశసంబంధపురముకాదు. పాంచాల దేశములోనిది. లాహోరు నగరము నకు ఉత్తరమున డెబ్బదియొక మైళ్లదూరమునను వజీరాబాదు నుండి తొమ్మిది మైళ్ల దూరమునను చీనాబు నది పశ్చిమ తీరమున నున్న పట్టణము. ఇందు పదునెనిమిది హిందూ దేవాలయములు, ఇరువది మశీదులు, ౧౧ శిక్కు ధర్మశాలలు కల పట్టణము. జిల్లాయందు ప్రధానస్థలము, వర్తక స్థలము. కాశ్మీరమునుండి పండ్లవర్తక మీ పట్టణముగుండా నడచును. బట్టల వర్తకమధికము. పుష్మీనా యనంబడు నూలుబట్టయు, ఇత్తడి సామానులు, కత్తులు, గుఱ్ఱపు జీనులు మొద లగునవి ఇట చేయఁబడు చుండును. కుండలు, కఱ్ఱసామానులు కొంతవఱకిట పేరుగాంచినవి.

ఇచట చూడదగిన వింత షాదౌలా యనం బడిన మహమ్మదీయ మహాత్ముని గోరీ. ఈయన ఔరంగజేబు పరిపాలనయందిచటికిఁ జేరి నివాసము కుదిరెనట. సంతానార్థులగు స్త్రీలా మహాత్ముని దర్శించి సంతానము బడయుచుండిరట. నేటికి నాయన గోరీ నట్టే దర్శించు చుందురు. మ్రొక్కుకున్న రీతిని మ్రొక్కు చెల్లింపని వార లకు తర్వాత గల్గెడి సంతానము మెడపొడుగు, చిన్నబుఱ్ఱ, పెద్దచెవులు, చుంచుపోల్కి స్ఫురించు ముఖలక్షణములుం గల్గి పిచ్చివారుగ జన్మింతురట.

ఆశ్చర్యకరముగ నట్టివారనేకులు నా తావున గాననగుదురు. వీరి పోషణకై పట్టణవాసులు భయభక్తులతో చందాలనొసంగి ధర్మమొనర్తురు. లేకున్న తమకును అట్టి సంతానము గల్గునని వెఱపుఁజెందెదరు. వారిని ‘ షాదౌలాకాచుహా ’ అని పిలచెదరు. అచటి మశీదు షాదౌలా మహాత్ముఁడె కట్టించెనట. దాసశీలుఁడట. అడవి మృగము లామహాత్మునికి స్వాధీనమై చనువున నాయనకడ మెలంగెడివట.

అచటనే ఆయన సంతతి వారగు పీరు వసించు నివాసము కలదు. ఆయన కడ దీని సంబంధ మగు కొన్ని కాగితములు, బొమ్మలు కలవు.

షాదౌలాకాచుహా లకు లోకజ్ఞానము, జాగ్ర తవ్యక్తి, బుద్ధికుశలత చాల తక్కువగా నుండును.

ఇది పంజాబు నందంతటను ప్రసిద్ధిగ కేరందిన దేవస్థానము.

గుజరాల్వాలా జిల్లా — గుజరాల్వాలాపురము ప్రధానస్థానము. (పంజాబుదేశము చూడుడు).

గుడజిహ్వికాన్యాయము- నాల్కపై బెల్లము వ్రాసికొనుటమూలమున అరుచి పదార్థము మ్రింగగల్గుటయని భావము.

గుడశ్లేష్మన్యాయము — బెల్లము కఫమును వృద్ధిపఱచును. కఫరోగికి బెల్లమిచ్చి వృద్ధియైనకఫమ వెడలజేయుదురని చెప్పఁబడినది. కాని ఇది ఎంతనిజమో లేక దీనికి వేరుపయోగము కలదో తెలియదు. ఈ న్యాయము వాడుకయందు తఱుచు గానంబడదు.

గుడారు వెంకటదాసుకవి – ఆంధ్ర కవులలో నాధునికులందు పరిగణింపఁబడినవాఁడు. బలిజకులస్థుఁడు. పైడిపాలగోత్రము. తండ్రి పేరు గురవేంద్రుఁడు. తల్లి రంగమాంబ. రచించినది "ప్రబంధరాజశిరోభూషణ శ్రీకృష్ణబలరామ చరిత్ర'' యను ప్రబంధము. దీనిని సాధారణముగ బలరామచరిత్ర యనుచున్నారు. చాల ప్రౌఢ కావ్యము.

గుడిపాటి కోదండపతికవి – ఆంధ్ర కవులలో నాధునికులందుపరిగణింపఁబడినవాఁడు. నందవరీక నియోగిబ్రాహ్మణుఁడని చెప్పఁబడినది. (నందవరీక బ్రాహ్మణులు చూడుఁడు). ఆశ్వలాయనసూత్రము, భారద్వాజసగోత్రము. తండ్రి పేరు రంగయ్య. తల్లిపేరు వీరమాంబ. తాత పేరు వేంకటమంత్రి. రచించినది శృంగార రస మంజరి యనుపేరున రసమంజరిని మూడు గుచ్ఛములుగ పద్యకావ్య మొనర్చెను. ఈ రసమంజరి భానుమిశ్ర విరచితమని యెఱుంగునది.

గుడ్ బై (Good bye) — "శలవు" గైకొనుచు వెడలిపోవుతరి సమానులనుకొను ఉక్తి. God be with you అను మాటలసంక్షిప్తరూపము. Good old times- ఆంధ్రమున "గతకాలము మేలు వచ్చుకాలముకంటెన్" అను సూక్తికి సమానోక్తి ప్రశాంతములగు నైకమత్యపు దినములని భావము. (Golden age చూడుఁడు).

గుణకారము — గుణించుట లేక హెచ్చించుట. చతుర్విధ గణితములలో నొకటి. (గణితములు చూడుఁడు).

గుణదోష న్యాయము — గుణము దోషము, ఒకేపుట్టుక గలవి. అన్యోన్యవైరము లక్షణముగాగల్గి ఒకటితోనొకటి యెప్పుడు కలియఁదగినవిగాక వేఱైయుండునవి. ఎప్పటికిని కలియనివని భావము.

గుణమతీ (విహారము) — బీహార దేశమున గయజిల్లా జహానాబాద్ డివిజనులో దర్వాత్ అను తావునగల కున్వాకొండపై నున్నది. ఇటగల భైరవవిగ్రహము పన్రెండు చేతులు గలదానిని బౌద్ధుల అవలోకితేశ్వర విగ్రహముగ బోల్చెదరు. దీనిని హ్యూయానత్సాంగు దర్శించెనట.

గుణములు- గుణములు (త్రిగుణములు) 3 :- ౧. సత్వగుణము- ఉత్తమము, మాయాసంబంధము, దైవసంబంధము, పరమేశ్వర సంబంధముగల చిత్తవృత్తిచే ప్రశాంతము గల్గుట. ౨. రజోగుణము- మధ్యమము, అవిద్యా సంబంధము, మానవసంబంధము, ఐహికఐశ్వర్య ఆధిక్యత అధికారములచే రాజసము (రాయసము) గల్గియుండుట. 3. తామసగుణము- లేక తమోగుణము (చీకటియందుండు గుణమని యర్థము). అధమము, ఆవరణశక్తిసంబంధము, అసురలక్షణమన చెప్పఁబడినది. దురహంభావము, ముక్కోపము,

ఈర్ష్య, మూర్ఖత మున్నగు వాటి ప్రేరేపణ నుండి మనస్సు తప్పించుకొనలేక పరవశమగుట, వికారముం బొందిన యవస్థ.

చతుర్వింశతి గుణములు- ౧. రూపము, ౨. రసము, ౩ గంధము, ౪ స్పర్శము, ౫ సంఖ్య, ౬. పరిమాణము, ౭. పృథక్త్వము (వేఱుగానుండుట), ౮. సంయోగము, ౯. విభాగము, ౧౦ పరత్వము, ౧౧. అపరత్వము, ౧౨. గురుత్వము (బరువుగానుండుట), ౧౩. ద్రవత్వము, ౧౪. స్నేహము (కలియగల్గియుండుట), ౧౫ శబ్దము, ౧౬. బుద్ధి, ౧౭. సుఖము, ౧౮. దుఃఖము, ౧౯ ఇచ్ఛ, ౨౦ ద్వేషము (విరోధము కలియకయుండుట), ౨౧. ప్రయత్నము, ౨౨ ధర్మము ౨౩ అధర్మము, ౨౪ సంస్కారము-వీటికి చతుర్వింశతి గుణములని పేరు.

గుణశైవము — ఇది చతుర్దశ శైవభేద మతములలో నొకటిగఁ జెప్పఁబడినది. (మాహుఁడు). ఈ మతమున త్రిపదార్థములు, మలత్రయము శివసమవాది శైవమునందువలెనే యుండెను ఈమతమున పతియగు శివుని అష్టమంగళగుణములను పశువు తన అష్టగుణముల చేత వలవడఁజేసికొనవలయునినియు, దానివలన ముక్తిగల్గుననియు, ఇదియే మోక్షమార్గమనియు నందురు.

గుడ్సు అండు ఛాటిల్సు— (వాణిజ్య సంబంధ పరిభాషాపదము). Goods and Chattels- చరాస్తులు, డిక్రీలు, అప్పులిచ్చిన పత్రములు, బాంకినోట్లు, గవర్నమెంటు నోట్లు, పత్రములు, డిక్రీలు మొదలగు చరరూపకములగు విలువఆస్తుల కీపేరు వాడెదరు.

గుణాస్సర్వత్ర పూజ్యన్తే — ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి. ఎట్టివానియైనను గుణములుండుకతన పూజ్యుఁడగునని భావము.

గుణుపూడి జంగాలు, తణుకు దాసరులు — ఇది యొక సామెతగా పరిణమించినది. అధికాలోచనలను నెరపుచు క్రియాచరణమునకు నిలువజాలనివారింగూర్చి హేళనగ "గుణుపూడి జంగాలు, తణుకుదాసర్లు" నని యనుచుందురు. గుణుపూడి కృష్ణామండలమున గుడివాడనుండియు, పశ్చిమగోదావరీమండలమున నిడదవోలునుండి ఇనుపదారి సంబంధముగల్గి భీమవర మనంబడుచున్న తాలూకా గ్రామముకడ నున్న గ్రామము. ఇట జంగముకుటుంబములు కొన్నిగలవు. సోమసుందర శివలింగ మిటకలదు. వీరనుదినము గంటలు చేతంబూని గ్రామములకరగుచు భిక్షమునుగైకొను వృత్తిగలవారు. సాయంకాల మందరు గుణుపూడికిం జేరుకొని వారికిం దోచిన సర్వవిషయములంగూర్చి గొప్పగొప్ప యోచనలం జేయుచుందురేగాని క్రియాచరణమించుకంతయైనను లేనివారుగ నుండిరట. ఇంక తణుకు, నిడదవోలు ఇనుపదారుల సంధినుండియె యేగఁదగినది. తాలూకాగ్రామము. ఇటఁగొందఱు దాసరికులజులిట్టివారేయుండిరట. కాన నీసామెత కిటుల నుత్పత్తిగలిగి వ్యాపించెనందురు.

గుడ్విల్ (Good will)- వాణిజ్యసంబంధ పరిభాషాపదము. అదివఱకే పేరుప్రతిష్ఠలను, పరపతిని సంపాదించిన ఒక సంస్థయొక్క స్వకీయ (Real) ము, లోకీయము (Inherent) నగు విలువ (ధనసంబంధముగాక, వ్యాపారనమ్మకమని యర్థము.)

గుడ్డిఎద్దు జొన్నచేలోపడినట్లు- ఆంధ్రలోకోక్తి.

గుడ్డికన్ను కంటె మెల్ల కన్ను మేలు — ఆంధ్రలోకోక్తి.

గుడ్డికన్ను తెరచినా మూసినా ఒకటే — ఆంధ్రలోకోక్తి.

గుడ్డిగుర్రానికి పండ్లు తోమి నట్లు — ఆంధ్రలోకోక్తి.

గుడ్డివానికి కుందనపు చాయ ఏమితెలుసును ? — ఆంధ్రలోకోక్తి.

గుదకీలః (లేక) గుదాంకురః — ఈరెండుపేర్లు ఆయుర్వేద వైద్యశాస్త్రమున మూలశంఖ రోగమునకుం బేరులు.

గుదకుందః — కేవలము పసిబాలురకు ముడ్డిక్రిందను చుట్టుపట్లను ఎఱ్ఱగబరిసెడి ఒరుపున కాయుర్వేదవైద్యశాస్త్రమున గుదకుందమని పేరు.

గుప్తగ్రహణములు — అశ్కలైషను చూడుడు, గ్రహణములు చూడుడు.

గుప్తవంశనృపతులు — వీరు పాలించినది ముఖ్యముగ మగధదేశము. వీరియందు సముద్రగుప్త మహారాజు చక్రవర్తియై అనేక రాజ్యముల నేలినవాఁడు. ఈతఁడు రాజధానిని పాటలీపుత్రమునుండి అయోధ్యకు మార్చెను. సముద్రగుప్తునకు దత్తాదేవి యను పేరుగల భార్యవలన రెండవచంద్రగుప్తుఁడుకల్గెను. ఈతఁడు విక్రమాదిత్యుఁడని పేరిడికొనియెను (అది క్రీ.వె. 3౭౪). అనూపదేశ (చేదిదేశ) మంతకో కొంతకో గాని దాహాలదేశమని పేరుండెనట. అద్దానిని కాలంజరపురము రాజధానిగ గుప్తులేలిరట. క్రివి లేక అరాటదేశమును (పాంచాల భాగములను) క్రీ. వె. 3౭౬ లో కుషాను రాజులంజయించి రాజ్యమాక్రమించిరట. చంద్రగుప్తుని తండ్రి సముద్రగుప్తునిపాలన క్రీ. వె 3౩౬-3౭౪ అని తేలుచున్నది. వీరు పెక్కండ్రు గలరు. కడపటి గుప్తవంశపు ప్రభువు కుమారగుప్తుఁడనియు, క్రీ. వె. ౪3౦ మొదలు ౪౪౦ వరకు పాలించి శత్రువులెవరో కాన పోరి, యోడి రాజ్యమప్పగించి తాను తక్కినకాలమును బౌద్ధభిక్షుకుఁడుగ శ్రవస్తియందుఁ గడపెనని చెప్పఁబడినది. (క్రివి లేక అరాటదేశము, మగధదేశము, మహారాష్ట్రదేశము, కుంతలదేశము చూడుఁడు).

గుప్తాసనము — యోగశాస్త్రమున చెప్పఁబడిన యాసనములలో నొకటి. ఇది సిద్ధాసనమునకు సంబంధించిన అవాంతరభేదాసనము. ఎడమకాలిమడమ లింగస్థానముపైనుంచి దానిపైని కుడికాలి మడమనుంచి తక్కినవన్నియు సిద్ధాసనమువలెనే. (సిద్ధాసనము చూడుఁడు).

గుమ్మడిచెట్టు — లా Gmelina arborea, Gmelina parviflora సం. కాశ్వరీ, కాశ్మరీ, సర్వతోభద్రా, సర్వతోభద్రికా. కొందఱు గంభారీ యనియువాడిరి. దీనియాకులం జతుకగొట్టి నీటనైచిన నవి గట్టిపడుసందరు. అవి నిక్కాకలను, సెగరోగమును,దారుణమేహమును నివారించునందురు. గుమ్మడికఱ్ఱ చెక్కడపుపని కుపయోగించు కలపగ వాడఁబడుచున్నది. గుమ్మడివేరు, ఆకులరసము చూర్ణము కషాయము నందు చలవజేసి గ్రసదోషములనడంచి గాయములను మాన్పుగుణము కలదనియు, మూత్రనిరోధము సడల్చుననియు, జ్వరతాపము, రక్తపైత్యము, క్షయరోగములపై చక్కగ పనిచేయుననియుం జెప్పఁబడినది.

గుమ్మడి పాదు — గుమ్మడిపాదు కాచెడి కాయలు గుమ్మడికాయలు భోజన పదార్థము. ఇందు ప్రధాన భేదములు తీయగుమ్మడియు బూడిద గుమ్మడియునై యున్నవి. బూడిద గుమ్మడికాయను పుల్లగుమ్మడి కాయయని కొన్ని తావులందు వాడుచున్నారు గాని, అందు పులుపు గాని, పాదునందు పుల్లలు విరుగుటగాని గానరాదు. ఈ రెండును భోజన పదార్థములుగ వాడు

చుందురు. కాని బూడిదగుమ్మడి పాదుపెట్టి మొలపించరాదని యొక ప్రవాదము గలదు. కాన దానిగింజల నొక పెంటపైఁ బారవైచి వాటంతనవి మొలచినపై నా మొక్కలం దెచ్చి పాదునందు పాతుచుందురు. మఱియు బూడిద గుమ్మడికాయ లధికముగఁ గాచినచో నాకుటుంబమునకుఁ గీడు వాటిల్లుననియు, తీయగుమ్మడి అధికముగగాచిన తరి మేలుకల్గుననియు నొక నమ్మకము వ్యాపించి యున్నది. బూడిదగుమ్మడి కాయలు ముదిరిన కొలఁది దాని యాకుపచ్చరశీరముపై తెల్లని బూడిదవంటి రజనునీటి అభివృద్ధి నందుంగాన దాని కీపేరు గల్గెను.

ఇంక తీయగుమ్మడి యందనేక భేదములు గానవచ్చెడిని. అందు కొజ్జాగుమ్మడి, సూర్య గుమ్మడి, కోలగుమ్మడి (కాయ కోలగనుండును), అక్షయపాత్ర గుమ్మడి (కాయ చాత్తాద శ్రీవైష్ణవుల [సాతానుల] రాగి యక్షయపాత్రం బోలి యుండు కాయ), మచ్చల గుమ్మడికాయ మొదలగునవియై యున్నవి. ఇందు సూర్యగుమ్మడి కాయ యక్షయపాత్రం బోలి చిన్నదిగ నుండి రుచి మిక్కుటముగ గలది. గింజలుచిన్నవిగనే యుండును. కొజ్జాగుమ్మడి కాయయు చిన్నదియె. గుమ్మడికాయజాతి యంతయు ఒకేజాతియని ఏర్పడెడిని. గుమ్మడికాయలు భూసారము, కాలమానస్థితి, వర్షములుపై నాధారపడి పెద్దకాయలనో, చిన్నకాయలనో గాచును వీనిని పైకెగ బ్రాకనిచ్చిన చక్కగ పెరిగికాచును.

గుమ్మడిజాతి కాయలు ముదరకమునుపు విష తుల్యమగు అపథ్యకారిగను, పండినతరి దోష రహితముగను చెప్పబడినవి. వైద్యులు తీయ గుమ్మడిపండును లేహ్యమొనర్తురు. తీయగుమ్మడి పండ్లయందెఱ్ఱని రంగుగలదానిని శ్రేష్ఠముగ నెంతురు. మఱియు సూర్యగుమ్మడి కాయల నెఱ్ఱ గుమ్మడికాయలని వాడుటయుం గలదు. మద్యము లందు గుమ్మడి కాయలను ఉడికించి యాహారముగ నుపయోగింతురు. గుమ్మడి కాయలలోని గింజలలోని పలుకులు రుచికరములు గాన పలు కార్యముల కుపయోగించు చుందురు.

తీయగుమ్మడి కాయ- లా. Cucurbita pepo maxima, Benincasa cerifera ఆంగ్ల. Pumpkin, Squash Gourd. సం. కూష్మాండమ్, కూశ్మాండమ్. అజీవమునకల్యాణ పూసిని

గుమ్మడిపండు రుచికరమగు శాకమై దేహ పుష్టి, బలము, మేహశాంతి గల్గించి ధాతువునకు బలమొసంగి మలమూత్రముల వెడలించును. కడుపుబ్బరము, తాపము, దాహము, పైత్యోద్రేకము, మూలశంకల నడంచి వాతమును రేపి, యధికమగుతరి నుష్టరక్తము గల్గించుననియు, లేతకాయ వాతప్రకోపము గల్గించి, అగ్నిమాంద్యమును రక్తపైత్యములను బుట్టించుననియు మిగుల యపథ్యమై సర్వుల దేహులకు, రోగులకు తినరాదనియుఁ జెప్పఁబడినది. దీనికి శొంఠి, కానుగ వేరు లేక కానుగవిత్తుల రసములను పొంగించి చేసిన కషాయము విరుగుడులని చెప్పుదురు. గుమ్మడి పువ్వులను కొందఱు భోజనపదార్థముగ నుపయోగింతురనియు, లేతయాకులు, కాడలం గూడ నట్లె యుపయోగింతురనియు దెలిసెడిని. ఇవికొంత పథ్యమందురు.

బూడిద (పుల్ల) గుమ్మడికాయ- లా. Beninkasa cerifera, ఆంగ్ల. Ash coloured melon gourd. సం. కుష్మాండః, కుష్మాండకః, కుష్మాండీ, కర్కారుః, కర్కోటికా, పుష్పఫలః, పుష్పఫలీ.

దీని కాయరసము (నీరు) తలకు రాసిన శిరస్సు నందలి వేడి, వేసవిగాఢుపుల వడబాధయు

నివారించును. పట్టుబట్టల నిందునానించిన దాని మరకలు, మాలిన్యమును వదలించి శుభ్రపర్చును. ముదురు కాయలోని గుంజు చలువజేసి మంచి రక్తమును శరీరమున గల్గించును. మేహకారకము నడంచును. పొత్తికడుపును శుభ్రపఱచును. మూత్రకోశము నందలి జబ్బుల నివారించి మూత్రము వెడలించును. క్రిమి ప్రమేహము, తుయలనడంచి శరీరమున జీర్ణించిన (పాద) రస దోషము హరించును. ఇంచుక అగ్నిమాంద్యము గల్గించును. లేతకాయ వాతప్రకోపము గల్గించును. అపథ్యమై యుండును. దీనికి విరుగుడులు పుదీనా, జీలకఱ్ఱ, లవంగాలు అని చెప్పఁబడినవి గింజలు అజీర్తింగల్గించును. బూడిద గుమ్మడి కాయతోచేసిన వడియములు వేడి, పైత్యము జేయును. దీనికి విరుగుడు ఉప్పుగల్పిన తరవాణి నీళ్లు.

గుమ్మడి రేగుచెట్టు (కట్పలవృక్షము) కాయఫలచెక్కచెట్టు — సం. కట్పలమ్, భద్రా, సోమవల్కలమ్, సోమవల్కలః, సోమ వృక్షః. దీని చెక్కను కాయఫలచెక్కయనియు గూడ వాడుచున్నారు చెక్క చూర్ణము లేక రసము లేక కషాయము ఆమశూల, ఉబ్బు రోగము, కఫవాతము, గ్రహణి, గుల్మరోగము, పాండువు, మేహము, విషమజ్వరములు ఈరోగ ములపైఁ జక్కగ పనిజేసి నివారించునని చెప్పఁ బడినది.

గుయానాదేశము (Guiana) — ఇది దక్షిణ అమెరికా యందున్న దేశము. ఉత్తరమున అట్లాంటిక్కు మహాసముద్రము, దక్షిణ మున బ్రెజిల్ దేశము, వాయవ్యదిశను వెనిజులా దేశమును ఎల్లలు. ఇది ౧,౮౦,౦౦౦ చతురపుమైళ్ళ వైశాల్యము గలది. దక్షిణ అమెరికాయందు ఐరోపా ప్రభుత్వములకుం జెందిన దేశమిదియొకటియె. ఇది మూఁడుభాగ ములుగనై యొకభాగము బ్రిటీషువారికిని, ఒక భాగము ఫ్రెంచివారికిని,ఒకభాగము డచ్చివారి (హాలండు) కిని చెందియున్నవి. బ్రిటీషువారి సీమ గుయానా దేశమంతటిలో సగముండునని చెప్పఁ బడినది.

సముద్రతీరములు పల్లముగను, వేడిగను ఉండును. వర్షములు చాలనధికము. చెఱకు, కాయధాన్యములు, వరియములు అధికముగ పైరు చేయఁబడుచున్నవి. సముద్రతీరముల పల్లము లందు ఐరోపాదేశస్థుల సంతతివారును, నీగ్రో జాతులును, లోనకొండల, అడవుల ప్రదేశము లందు ఇండియన్ జాతులును, నివసించు ప్రజలు గనున్నారు. కారిబులను ఇండియన్ జాతి ప్రజలు చాల క్రూరులని పేర్వడిసిరట. వారు వసించుదేశ తీరసముద్రమునకు కరీబియన్ సముద్రమని పేరయ్యెను.

జార్జిటౌన్ బ్రిటీషు గుయానాకు ప్రభుత్వ స్థానము. ఇది డెమరారానదీ ముఖద్వారము కడ నున్న రేవు. బ్రిటీషుగుయానాయందు ఎస్సెక్వెబో యనియు, డెమరారాయనియు, బెర్బిస్ అనియు మూఁడు మండలములున్నవి కెయన్నిపురము ఫ్రెంచిగుయానాకు ప్రధాన స్థానము. ఇదియొక ద్వీపమునందున్న రేవుపట్టణము. ఇటనుండి మిరప కాయలు విస్తారమెగుమతి చేయఁబడుచున్నవి. వీటిని Cayanne pepper అనుచుందురు. చాలతడిగనుండు ప్రదేశము. ఇప్పుడు వారి Penal settlement కూడ నై యున్నది.

పారామరి ఇబోపట్టణము డచ్చివారి గుయానాకు ప్రభుత్వస్థానము. ఇది సురినామ్ నదీతీరము. ఈదేశమునకు సురినామ్ దేశమనియు వాడుక పేరుకలదు.

గురజకాయ చెట్టు — దీనికాయ పచ్చిది. జఠరాదీప్తినిచ్చి అరుచిదోషము నివారించి స్త్రీల గొంతునొప్పిని (ఋతువునందుగల్గు గంటు నొప్పి) నివారించుననియు, ఉబ్బు, కఫవాతము, గ్రహణి, పాండురోగము, మేహరోగములపై చక్కగ పనిజేసి యాపుననియు, ఇంచుక విరేచన బద్ధము గల్గించి వాతపైత్యము గల్గించుననియుఁ జెప్పఁబడినది. గురజఆకులు వేడిచేసి యగ్నిదీప్తి నిచ్చి పైగుణములనే గల్గియుండెడిని.

గురుక్కళ్ — ఆదిశైవ మతము చూడుఁడు.

గురుగుకాయ చెట్టు — దీనికూర అగ్నిమాంద్యము నివారించి అరుచిదోషము హరించి, దిక్కాకి మలమూత్ర నిరోధము, శూలలు, నివారించి, ఇంచుక శ్లేష్మమును, వాత పైత్యమును ప్రకోపింపజేయునందురు. దీనింగూర్చి అంతగా (తెలియదు. మనుబాలచూడుఁడు).

గురుగుచెట్టు భూరుండి చెట్లు (తేలుమణిచెట్టు)- లా Heliotropium indicum, ఆంగ్ల. Heliotrope, సం. భూరుండీ, భూరుహా, హస్తిశుండ, జవేచ్ఛయా, నాగదంతీ, నాగశుండీ, శుండీ, ధూసరపత్రికా.

హస్తిశుండి యనియు, భూరుండి యనియు, తేలుమణి చెట్టనియు వాడుకలు గలవు. వంగ చెట్టు ఆకులంబోలి యాకులును, ఏనుఁగు తొండ మువంబోలి యు మక వంకరంగల్గిన కాయలును (రమారమి జానెడంత పొడవు), కాయ కొనను పువ్వును గల్గి అడుగున్నర పొడవుగ చెట్టు పెరుగు నని, పదునుగల స్థలములలో వృద్ధి నందుననియు తెలిసెడిని.

ఆకు ఆముదమున వెచ్చజేసి పైన కట్టినను దీని యాకు రసము లేక కషాయము విడిపోయిన గాయములనుసైతము మాన్పుననియు, ముఖము పైఁబుట్టెడు బొటిమల నడంచుననియు, కనుఱెప్పల పుండ్లను మాన్పుననియు, తేలు విషము, పిచ్చి కుక్క కాటు విషము, కాటు గాయములను హరించి మాన్పుననియు, ఉబ్బు, దగ్గు, ఇగుళ్ళ నొప్పి, మధు మేహము, వాతము, విదాహ దోషము, శీతజ్వరములపై కషాయము చక్కగ పని యొనర్చుననియుం జెప్పఁబడినది.

గురుఁడు— బృహస్పతి దేవతాచార్యుం డగుట గురుండను నామము సుప్రసిద్ధంబయ్యెను. మఱియు పూరు వంశమున సంకృతి కుమారుం డగు రుచిరథునకు గురువని వాడుక పేరు గలదు. శివ కుమారుఁడగు కుమారస్వామికి గురుస్వామి యని పేరు కలదు. ఈయన ప్రణవమున కర్థము వివరించుటంజేసి యట్టిపేరు వాడుక యయ్యెనట. అరవదేశమున ప్రచారము నందున్న పేరు.

గురుదత్త పాదము — గిరి నగరము చూడుఁడు. శ్రీకృష్ణునిపాదము ఆనవాలు.

గురుదాస్పూరు జిల్లా —గురుదాస్పు రము ప్రధానస్థానము. (పంజాబుదేశము చూడుఁడు).

గురుపాదగిరి—బీహారములోని గయా మండలమున గయనుండి కొంతదూరమున గురు పాదగిరియను బౌద్ధక్షేత్రముకలదు. ఇట శాక్య సింహునికన్న ముందుగనేగిన కాశ్యపబుద్ధుఁడు నిర్వాణపథమందెను.

ఈతావున మైత్రేయుం డను రాగలబుద్ధుఁడు బౌద్ధమత దివ్యబోధ సల్పునని దివ్యావధాన మాల యను బౌద్ధగ్రంథమున జెప్పంబడినది.

గురురాజకవి— ఆంధ్రకవులలో నాధు నికులందు పరిగణింపఁబడినవాఁడు. ఈయన రచిం చినది శేషధర్మమను నాంధ్రపద్యకావ్యము. దీనిని.

బళ్ళారిమండలమునందలి జోహారాపురాధీశుఁడగు సంజీవిరెడ్డిగారికిం గృతియిచ్చెను. ఇంకను చిత్ర శ్లేషకావ్యమగు పద్మావతీ పరిణయ నాటకము, రుక్మిణీపరిణయమను ప్రబంధము, అలంకారమణి మాలిక, రాఘవేంద్రాష్టకము, చాటుధారాసహస్రము, అనిరుద్ధ చరిత్రమను ఆంధ్రనాటకము, భర్తృహరి శతకత్రయము రచించెనని చెప్పఁబడినది.

గురువారము (Thursday) — దీనిని లక్ష్మీవారమనియు, బేస్తవారమనియుం గూడ నందురు. వారమునందైదవదినము. కొందఱు బృహస్పతివారమనియు నందురు. మార్గశిరమాసమున గురువారములందు మహాలక్ష్మీ పూజ లొనర్తురు. హిందువు లీదినములందు వెలగ పండ్లను తినరు.

యూరోపుదేశములవారు గురువారమును Day of strength and power అనియెదరు. కారాని కష్టకార్యము లీదినమున ప్రారంభించిన సిద్ధించునని ప్రతీతి కలదు. స్కాండినేవియా వారి దేవతలలో బలాఢ్యుండును, జయశీలుండును అగు Thor పేరంబరగు వానియు ఆయన కాయుధము సుత్తి అది మనుష్యుఁడెత్తజాలని బరువుకలది. ఆయనకు Iron gloves కలవు. ఈయన కొకపటకా కలదు. అది నడుమునకుం బిగించుకొనినతరి నీయన శరీరబల మినుమడించునని చెప్పంబడినది.

ఇట్టి ఓడెన్ దేవుని యాయుధమగు సుత్తి నొకతరి Thrym అను రాక్షసుఁడపహరించి దాచియుంచెనట. దానిని Freya యను దేవతా వనిత తన్ను వరించినంగాని యీయ ననెనట. తోడనే Thor ఆమె వేషమున నారాక్షసుని కడకేగి యా సుత్తిం దెచ్చుకొనెను. దానితోనే వానిం జితుకఁగొట్టి పరలోకంబున కనిపెనట. ప్రజలు కృతజ్ఞులై నాల్గవవారమును బుధవారమునకు Thor పేరున Thor's day యనిపేరిడ నది కాలవశమున మార్పుంజెంది Thursday యని వాడంబడుచున్నదని చెప్పఁబడినది. బైబిలు నందు గురువారమున సూర్యచంద్రులను నక్షత్రములను సృజించి దివారాత్రములను స్థాపించెనని చెప్పఁబడినది

గురువును మించిన శిష్యుఁడు — ఆంధ్రలోకోక్తి.

గురుస్వామి (కుమారస్వామి) — గురుఁడు చూడుఁడు, ఓంకారము చూడుఁడు.

గురూదయాబ్దములు — ఇవి జ్యోతిష శాస్త్రసంబంధములు పంచాంగము లందు గురుగ్రహము ఉదయించు సందర్భమున వివరింపంబడుచుండునవి. ఇవి ౧ చైత్రాబ్దము, ౨. వైశాఖాబ్దము, ౩ జ్యేష్ఠాబ్దము, ౪ ఆషాఢాబ్దము, ౫. శ్రావణాబ్దము, ౬. భాద్రపదాబ్దము, ౭. ఆశ్వయుజాబ్దము, ౮. కార్తికాబ్దము, ౯ మార్గశిరాబ్దము, ౧౦. పుష్యాబ్దము, ౧౧ మాఘాబ్దము, ౧౨ ఫాల్గునాబ్దము నని మాసనామములుగఁ దనరుచు పండ్రెండు తెఱంగులు.

గుర్గాం జిల్లా — గుర్గాంనగరము ప్రధానస్థానము. (పంజాబుదేశము చూడుఁడు).

గుఱ్ఱపునుడులు- అశ్వశాస్త్రము చూడుఁడు.



గుఱ్ఱపుపిల్లకు గుగ్గెళ్లు తినడము నేర్పవలెనా? — (గుగ్గిళ్లు = ఉడికించిన ఉలవలు). ఆంధ్రలోకోక్తి.

గుఱ్ఱమంత కుక్కను పెంచి రెడ్డి తానే మొరిగినట్లు — ఆంధ్రలోకోక్తి.

గుఱ్ఱము గుడ్డిదైనా దాణాకు తక్కువయుండదు — అనగా గుడ్డిగుఱ్ఱమైనను దాణాతినుటయందు తక్కువది కాదని భావము. ఆంధ్రలోకోక్తి

గుఱ్ఱము తోకవుంటే తానేవిసరుకుంటుందికాని ఇతరుల కుపయోగమేమి? — ఆంధ్రలోకోక్తి

గులాబీచెట్లు జాతులు - ప్రాశ్చాత్య వృక్షశాస్త్రజ్ఞులు గులాబీ చెట్లను అవి పూచు

పూవుల రంగుల నుండియు పూవుల వాసనల నుండియు పదునాల్గు భేదజాతులుగ విభజించి యున్నారు. ఇందొక్కొక్క భేదజాతి కనేక అంతర్భేదములు చెప్పబడినవి. ఇవి కనుస్వల్ప భేదములుగ, నేత్రగోచరములుగను, ఘ్రాణేంద్రియ గ్రాహ్యములుగను ఉన్నవి.

౧. Hybrid Tea Roses - పూవులందు చక్క తేనీటి వాసన గలవి. ఇవి నూట ఇరువది భేదజాతులుగ లెక్కించి యున్నారు.

౨. Single Roses - వీటికి ఐరిష్సింగిల్సు అనియుం పేరుకలదు. నిజమున నివి ఐర్లాండు దేశపు జాతులు గావు. ఇవియు Hybrid Tea Roses జాతివే ననియు, Single Flowers కలవనియు పరిశోధనలనుండి తేలుచున్నది. పూవులు సుందరముగ నుండును, విస్తారము పూచుం గాని త్వరితముగ రెక్కలు రాలిపోవును. ఇందేడు భేదజాతులులెక్కింపంబడినవి. (ఇది ఒంటిరెక్క గులాబీజాతి).

3 బోర్బోన్గులాబీ జాతి- చీనాదేశపు గులాబీలకు వీటికి భేదమేమియుం గానరాదు. రెంటియందు ఈజాతిలో కొన్నిసదా పూచుచుండునవియు, కొన్ని నడేట నొకసారి మాత్రము పూచునవియు కలవు. తుప్పలుగనగు జాతియు, డొంకవలె తీగప్రాకుజాతియు, చిన్నచెట్లుగనుండి పూచుజాతియు నైదు అంతర్భేద జాతులుగ నున్నవి.

౪ Hybrid Perpetual Roses — ఇది చాల గట్టికఱ్ఱంగల్గి బలముగనుండుజాతి. దీనిని దేశవాళీగులాబీయని యనెదరు. పరిస్థితులు బాగుండిన పదియడుగులవఱకుం బెరుగును. ఒక్కొక్కతరి పూచుచుండును. పూచినతరి గుంపులుగుంపులుగ చాల పూవులు పూచును. చిగురుకనిపించుట పూచుటకు యదనుగనెఱుంగదగినది. పూవులు పెద్దవిగను అత్తరుచేయుటకనుకూలమగు పరిమళముగలవిగను ఉండును. వీటిని టీరోజాసు చెట్లతోకల్పి పాతిన బాగుగ పెరగవని కనిపెట్టంబడినది. ఇందు ముప్పది జాతులు అంతర్భేదములు గలవని లెక్కించి యున్నారు.

౫. Tea scented Roses— ఇవి కేవలము తేయాకువాసనం గల్గియుండు గులాబీ జాతులు.రంగులందు చాలతేలికయైన భేదములుగ నుండునవి. వీటికి ఎరువులబలము, భూమిబలము ఎక్కువ కావలసియుండును. ఇందు ఇరువదియొక్క భేదజాతులను లెక్కించి యున్నారు.

౬. బంగాళీజాతి గులాబీలు- ఇవి చీనాజాతులను బోర్బోను జాతులం బోలినవియె. పూవులు చిన్నవికాని ఇంచుమించు సదాపూయుచుండునవి. వీనియందు ముండ్లధికముగాన చల్లనిప్రదేశములందు కంచెలందు నాటుచుందురు.

౭. డమాస్కు గులాబీ- దీనిని ఫ్రెంచిరోజని యెదరు. డమాస్కసుజాతి.

౮. **Moss Roses**- వీటిని కొందఱు కేబేజ రోజెస్ అనుచున్నారు. మళ్ళలోపెరుగు గట్టిజాతి.

పూవులు మనోహరములుగ నుండును. ఇందు తెలుపునందు రెండుజాతులు, తెలుపు ముద్దజాతి ఒకటియు గులాబీరంగు రెండుజాతులును మొత్తమైదుజాతులు లెక్కించియున్నారు.

౯. ఆస్ట్రియా జాతి గులాబీ- దీనిని Brier Rose and Hybrid Rose అనిరెదరు. పాశ్చాత్యవృక్షశాస్త్రవేత్తలు Rosa Factida అని పేరిడిరి. ముఖ్యముగ పసుపుపచ్చరంగుజాతులిందుకలవు. ఫ్రెంచిదేశస్థులు వీటిని మూడు పాదల సంవత్సరములుగ నెక్కి పరిశీలించుచు అంట్లుగట్టుచు మార్పులంగల్గించి Pernetianas గులాబీజాతిన్ని చేసిరట. Rosa Factida జాతియందు ఆరు అంతర్భేదజాతులను లెక్కించి యున్నారు.

౧౦. Pernetianas Rose-దీనింగూర్చి ఏమియుం దెలియదు.

౧౧. Climbing Roses- ఇవి ప్రాకునట్టి గులాబీజాతి. వీటిని Rambling Roses అనియు నందురు. ఇవి తొల్లింట జపాన్ దేశపు అడవి గులాబీజాతిగనుండి ప్రాశ్చాత్యులచే మార్పు గల్గింపఁబడినదందురు. అడవి గులాబీగానుండుటరి Rosa Wichuraiana అని పేరంగరగునదని చెప్పఁబడినది. ఇది ప్రాశ్చాత్యులిడిన పేరు. జపాను దేశములందు డొంకలయందే కంచెలయందు గాన నగుచుండును. పూతయు బాగుగనె పూయుచుండును. ఇందు 1. Hardy Climbing Rose అనియు, 2. Climbing Hybrid Tea Rose అనియు ద్వివిధములుగనున్నది. మొదటిజాతియందు తొమ్మిది అంతర్భేదజాతులును, రెండవ దానియందు పది అంతర్భేదజాతులును కలవు. ఇంకను ఎన్మిది ఇట్టి అంతర్భేద జాతులును కలవట.

౧౨ Polyantha Rose - నిజముగ నిది సదాపూచుచుండు జాతియని చెప్పఁబడినది. తీగచుగ పొట్టిపొదలవలె నుండును. పమునెన్మిదంగుళములకన్న పెరుగవు గుత్తులుగ పూచును. ఇందు ఇరువదిరెండు జాతులను లెక్కించి యున్నారు.

౧3. Cabbage Rose దీనిని Provence Rose అనియు నందురు. దీని నాదినుండియు నెఱుఁగుదురట గట్టిరేకులును పరిమళముగల పూవులుంగలజాతి. ఏటేట నొకసారిపూచును. ఇందు రెండు అంతర్భేదజాతులు గలవు.

౧౪. Noisette Roses- ఇవి చిన్న పూవులు. సుందరముగఁబూచును. ఇందు ముఖ్యభేదజాతులు- ౧ ప్రాకి పైకెగబాకు జాతులును, ౨. కస్తూరి పరిమళముగల పూవుల జాతులును, 3. తేయాకు పరిమళముగల పూవులంబూచు జాతులును మైయున్నవి. కొందఱు వృక్షశాస్త్రవేత్తలు, పైకెగబాకు జాతులు చీనాదేశపు జాతులని యనుచున్నారు. చాల నాజూకైన జాతి.

ఇంక వీటియందుగల అంతర్భేదజాతుల నామములు అనేకులనేకవిధములుగ తమయిచ్చవచ్చినట్లు నుడివియున్నారు. కాన వాటిని వివరించుట దుస్తరము. ఇటీవల వృక్షశాస్త్రజ్ఞులు మొత్తము గులాబీజాతుల అంతర్భేదములు ౧,౨౦౦ కలవనుచున్నారు.

గులివింద(గురిగింజ) చెట్టు పాదు

గులివింద గింజలలో ముఖ్యముగుజాతి భేదములు రెండుకలవు. చెట్టునుండికాచు గులివిందయు, తీగనుండికాచు గులివిందయునై యున్నవి. చెట్టునుండికాచు గులివిందను బాడిగులివింద యనియు, పెద్దగులివింద యనియు నందురు. ఇందు ఎఱ్ఱనిరంగు, తెల్లనిరంగు, నల్లనిరంగు గింజలంగాచు

మూడుభేదముల జాతులు కలవందురుగాని, ఒక్క ఎఱుపు తప్ప తక్కినవి గానవచ్చుటలేదు. ఇంక తీగెగురివింద అడవులందు ఇతరవృక్షముల పై కెక్కి ప్రాకి కాచులతలు. ఇందు ఎఱుపు, తెలుపు, నలుపురంగుల గింజలగాచు మూడు భేదములజాతులు గానవచ్చుచున్నవి. ఇందు తెల్లజాతి శ్రేష్ఠమని చెప్పఁబడినది. దీనిని చిన్నగురివింద గింజలనియు, గురిగింజలనియుం గూడ వాడుదురు. ఈచిన్న గురిగింజలనే బంగారపు పని చేయు దుకాణములందు తూనికల ప్రమాణముగను, నీటనుంగదీసి దీనిగంధపు బంకచే బంగారు రేకుల నంటించి టంకముచే నతికించ గాల్చుటకును ఉపయోగించుచున్నారు. ఈపనుల కెఱ్ఱజాతిగింజలనే వాడుదురు. తీగెగురివింద ఆకురసము తేనెయుంగల్పి పైనపూసిన వాపులు తగ్గును. తీగెగురిగింజల గంధము పైనిపట్టువేసిన కండ్లనొప్పులు మానునందురు. మఱియుఁ జిన్నగురివింద గింజలలోన విషపదార్థము కలదు. దానికి విరుగుడు ఆవుపాలు, తేనె, చిత్రమూలరసమునని చెప్పఁబడినది. తెల్లజాతితీగె గురివిందవేరు, ఆకుల రసము కాకసి కిమి, ప్రమేహము, పైత్యము, మేహము, రక్తవాతము, విషదోషముల నడంచు నని చెప్పఁబడినది.

తీగెగురివెందకు లాటిన్ భాషయందు Abrus precatorius అనియు, ఆంగ్లమున Jequirity Indian Liquorice అనియు, సంస్కృతమున చూడామణి అని గురివెందకును, చూడా అనిన తెల్లగురివెందకును, గుంజా, గుంజాకినీ, గుంజకా, చూడాలమ్, శిఖాండికా, శిఖండినీ, శిఖండీ అను ఏడుపేరులు అన్ని గురివెందజాతులకును వర్తించు సంస్కృతపునామములైయున్నవి.

ఇంక బండిగురివెంద పెద్దమ్రానగును. ఇందు నకు సామాన్యమున లాటిన్భాషా పదము Adenanthera pavonia అనియందురు. దీని చెక్క కషాయము బిగదీసి బలముగల్గించుననియు నీళ్లవిరేచనములు రక్తగ్రహణి కట్టుననియు, దీని విత్తుల గంధము పైనిరాసిన వేసవిలో శరీరమున పేలడపు పొక్కులడంగిపోవుననియు, అండములపై రాసిన వాటివాపుకొప్పి తీయుననియు, గింజల చూర్ణము లోనికిచ్చిన వమనము గల్గించుననియు చెప్పఁబడినది. దీనిపూవులందు మన్మథోద్రేకముఁ గల్గించుగుణము గలదందురు.

గులేబకావలీస్థలము — ఉపప్లవ్య దేశము చూడుఁడు.

గుల్మ — వాతపిత్తశ్లేష్మములు చెడుట వలన లేక కుష్ఠసితిం జెందుటవలన లోఁజనించెడి ద్రవకూటము, మష్పదార్థకూటము, కడుపులోని బల్లలు ఈ సంబాధములే. గుల్మోదరరోగము, జలోదరరోగములు ఈ సంబాధములే.

గుల్షబుచెట్టు (వేరునంపెంగ) — ఇది తురుష్కసీమలనుండి మహమ్మదీయ భూపతుల కాలమున భరతదేశమునకు రప్పింపఁబడినదిగ తెలియుచున్నది. ఉల్లిపాయవలెనుండు సంపనుండి పైకి వెంగల్వమొక్కవలె లేచి సన్నపు పొడుగాటి ఆకులనడుమగ నొక స్తంభముంబోలి కాడకొన నిమిడియున్న పూవులంగల్గి తెల్లని వంకరదిరిగిన పూవుల నలుదెసలకుం బూచుచు పరిమళము వెదజల్లి మనోహరముం గల్గించు చిన్న పూలచెట్టు. పూఁదోఁటలందు పెంచుదురు. ఒంటిరెక్క పూవులును ముద్ద పూవులుం బూచు రెండు భేదములుగలది. ఈ పూవులనుండి తీసిన అత్తరు లేక గుల్షబుతైలము పైకి మర్దనచేయుటవలన అన్ని నొప్పులు మానుననియు, ఏ అవయవమునకు మర్దనచేయుదురో ఆయవయవము బలపడుననియు, శరీరపు

బలమును ఉత్సాహమును అధికమగునట్లొనర్చు శక్తి ఈపూవులందు కలదనియు తెలియుచున్నది.

గువ్వలచెన్నడు — సుప్రసిద్ధుండగు పంచమకులజుఁడుఁమహాదాతయని పేరందినవాఁడు. తొలుత కట్టెలమోపు లమ్ముకొనుచు జీవించుచుండెనట. రామరాజభూషణుండను సుప్రసిద్ధ కవినాటివాఁడని చెప్పఁబడుటయు, ఆ రామరాజ భూషణుఁడు శ్రీకృష్ణరాయ సార్వభౌముని యాస్థానవిద్వాంసుండగుటయు నెఱింగిన గువ్వల చెన్నఁడును శ్రీకృష్ణరాయ సార్వభౌముని కాలమువాఁడని తేలుచున్నది.

గువ్వలచెన్నఁడు కట్టెలమోపులను విజయ నగరము వీథులందమ్ముకొనుచు జీవించుచుండు వాఁడట. రామరాజభూషణుని (భట్టుమూర్తి లేక శారదామూర్తి) యింట కట్టెమోపులు ఆయన యింట లేనితరి వైచుచుండ నాయన యేతెంచి "నీకేమికావలయు? నిచ్చెదన"నెనట. చెన్నడుఁ "దేవరా ! నాకుఁ గవిత్వమిప్పింపుఁ" డనియెనట. రామరాజచ్చెరువంది మెచ్చిగువ్వల చెన్నా ! యను మకుటముతో కొన్ని పద్దెముల రచించి వానికిచ్చెనట. అవి నూరు పద్యములు కలవందురు.

వాటినెవ్వారేని జదివిన నాగువ్వలచెన్నడుప్పొంగుచు తనకడనున్న డబ్బులు వారికింబంచియిచ్చుచుండువాఁడని ప్రతీతి కలదు. ఆంధ్రవాఙ్మయమున గువ్వలచెన్నుని పద్యములు అందరెఱిఁగినవే. మచ్చునకు రెండు పద్యములే క్రింద వివరింతుము గాక !

కం॥ సారాసారము లెఱుఁగని
బేరజమునకు బుద్ధిసెప్పు ♦ పెద్దలపోమా ?
నీరెంత పోసి పెంచిన
గూరౌనా నేలవేము ♦ గువ్వలచెన్నా ॥

కం॥ పలుమాటలేల మాకలు
తులతూగున తనదువృత్తి ♦ దొరగిన భువిలో
కలిమి తన కెంతగల్గిన
కులవృత్తికి సాటిగావు ♦ గువ్వలచెన్నా ॥

గుహమాత — గంగానదికీపేరు కలదు.

గుహలేత్ క్షత్రియులు - శిశోదియా క్షత్రియులు చూడుఁడు.

గుహుండు — శృంగిబేరపురమున అధినాథుఁడగు నొక కిరాతనరపాలుఁడు. ఈతఁడు శ్రీరామ భక్తుఁడట. కుమారస్వామికిని గుహుఁడని పేరుకలదు. మరియు గంగకు గుహమాత యని పేరు కలదు. ఈగుహు డొకఁడు గానబడు చున్నాఁడు.

గుహ్యకులు — కుబేరుని నవనిధులను కావలిగాచు రక్షకులు గుహ్యకులని చెప్పఁబడినది. (లోకవాడుకయందు కుచ్చితుని గుహ్యక శబ్దముచే హేళనగా పల్కుట వాడుకయందు గలదు). మణిభద్రుఁడు గుహ్యకుఁడట. వీరు హిమాలయముపై "ఉండేశ లేక హుండేశ" దేశమునఁ దొల్లింటి నివాసులగు ఘూర్కాలను వీరి సంతతివారుగ పోల్చియున్నారు.

గుళ్లో దేవునకు నైవేద్యము లేక పోయినా పూజారికి పులిహోర తప్పనట్లు — (ఇది విష్ణాలయములంగూర్చిన సామెతగా తోచెడిని. శ్రీవైష్ణవులందు పులిహోర ఎక్కువగా వాడుచుందురు.)

గ్రుండైజమ్(Grundyism)-లోకులు ఎట్లుతలంతురో అను వెఱపు విశేషమైపవనికి సాహసములేకుండు పిరికితనము.

గ్రుడ్డివాండ్ల ఆంగ్లాక్షరములు (Blind Alphabet) — ఈఅక్షరములు పైకి ఉబ్బెత్తుగ (Embossed) ముద్రింపంబడి యుండును. వాటిని దడువుకొనుచు గ్రుడ్డివారు పోల్చి చదువుదురట. దీనికి Braille సిస్టం అనియుం బేరు కలదు. వీరికి National Institute ఒకటి కలదని తెలిసెడిని.



గ్రుడ్డు (అండము) పిల్లను వెక్కిరించినట్లు — ఆంధ్రలోకోక్తి.

గ్రుడ్డు లేక, అండము (Egg) — పిట్టలు గ్రుడ్లుపెట్టి పొదిగి పిల్లలం జేయుట ఎల్లరెఱింగినదియే. గ్రుడ్డు ను ఆంగ్లపరిశీలకులగు శరీరశాస్త్రవేత్తలు Reproductive cell formed in the body of female animal అనుచున్నారు. మఱియు When fertilised by union with the spermatozoon of the male produces a new individual అని వ్రాసిరి.

ఈ "పొదుగుట" పని తక్కిన స్త్రీశరీరములందు కడుపులోనే జరగి ప్రసవమగుటతో పిల్లయే పుట్టుచుండును.

గృత్స్నమదుఁడు — కృత్స్నమదుఁడు చూడుఁడు.

గృష్టిక్షీరము — ఆయుర్వేదవైద్యశాస్త్రమున అప్పుడే ప్రసవించిన స్త్రీయొక్క చనుపాలకు గృష్టిక్షీరమని పేరు.

గృహాల గోత్రము - శాండిలగణము చూడుఁడు.

గృహస్తః స్త్రీయముద్వహేత్ — ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి. ఇది సంబంధములేని మాట. స్త్రీపరిణయమైనవాఁడే గృహస్తనిపించుకొనును. అట్టి గృహస్తు స్త్రీని ఉద్వాహము (పెండ్లి) యాడుట అనవసరము.

వెట్టి కుదిరినంగాని పెండ్లికాదు, పెండ్లియాడినంగాని వెట్టి కుదరదనునట్లున్నది.

గృహీత్వార్థం గతాశ్చోరాః కస్తాన్ వేత్తి మర్త్యతీత్రిన్యాయము — దీనావస్థయగు సనసహాయస్థితిని ఎకసక్కియము లాడు న్యాయము.

దొంగలు దోచుకొని పారిపోయిరి. వారిం బట్టి ఆ స్తిం దిరుగ తెచ్చుట కెవ్వరుకర్తలు ? ఎవ్వరు లేరని భావము.

గూర్ఖాలు — వీరి తొల్లింటి పేరు ఘూరకులనియు, ఆదిని ఆంధ్రదేశస్థులుగ నుండి మిథిలదేశమునకేగి యటనుండి హిమవన్నగపఙ్తులం గొన్నిటిం దాటి నేపాళదేశమున కాపురము లేర్పఱచుకొనినవా రనియుం దెలియుచున్నది. ఇప్పటి నేపాళదేశపు పరిపాలకులు గూర్ఖాతెగవారే. మహాశూరులనియు, యుద్ధనైపుణ్యము న తెల్విన్ తేటలు గలవారనియు పేరొందినవారు. వీరి ప్రధానావయవముకు కుక్రీయని పేరు. బ్రిటీషు సైన్యమున గూర్ఖాపటాలములు కొన్ని కలవు. మనదేశమున ఇనుపదారులపై కావలివాండ్రుగ కొందఱు గాన్పించుచున్నారు. కాని నివాసము నేపాళదేశమే. (గుహ్యాకులు చూడుఁడు)

గూళికంటి వేంకటరమణ కవి — ఆంధ్రకవులలో నాధునికులందు పరిగణింపఁబడినవాఁడు, నియోగి బ్రాహ్మణుఁడు, తండ్రిపేరు వేంకమామాత్యుఁడు, తల్లిపేరు రంగమాంబ.

ఈతఁడు కనకరంజితశిఖామణిపరిణయ మను ప్రబంధము రచించి శ్రీవెంకటేశ్వరస్వామికిం గృతి సమర్పించెను. ఇంకను హరివంశముం గూడ రచించినట్లు తెలిసెడిని.

గెజట్ (Gazette) - (వాణిజ్యసంబంధపరిభాషాపదము). వార్తలం దెలుపు పత్రము. తెలుపవలసినవాట్లను బహిరంగపర్చి తెలుపు పత్రమని యర్థము. ఇక్కాలమున నిది ప్రభుత్వాధికారప్రకటితమై యుండుటను స్ఫురింపఁజేసెని.

తొల్లింటికాలమున క్రీ. శ. ౧౫౩౬ సంవత్సరమున ఇటలీదేశమునందు వెనిస్ నగరమున మొదటివార్తాపత్రిక ఒకకాగితముగ ప్రకటింపఁబడసాగెను. దానిని వీధులందు అప్పటి ఆదేశపు చిన్ననాణెముగు గెజ్జెట్టా (Gazetta) కమ్మఁబడుచుండెనట. దానంజేసి ఆ నాణెముపేరే పత్రికకు గూడ వాడఁబోడంగిరట.

గెనుసుగడ్డతీగ — కందమూలము తీగ చూడుఁడు.

గెయిషా వనితలు — వీరు జపాన్ దేశపు స్త్రీలు. చమత్కారముగ మాటలాడుట, సంగీతము పాడుట, నాట్య మొనర్చుట వృత్తిగా గలవారు. ఈవిద్యల నాబాల్యత; నేర్చి యారి

తేరి యుండువారుగాన, విందులు, బహూకార సభలు, శుభకార్యముల సభలు, రిసెప్షనులు మీటియందు అతిథుల కామోదకరముగ కాలముం గడుప నీరిని కుడచ్చి నియమింతురు. ఈయాచారము జపానుదేశమున సర్వత్రాకలదు.

గెయిసర్సు (Geysers) — వీటినాంగ్లమున Burns అనియు నందురు. అగ్నిపర్వతముల సంబంధ కార్యముగ వేడినీళ్ళు భూమిపైకి ఎగురుట లేక చిమ్ముటలను Geysers అనిపేరు. (Mountains చూడుడు). ఇవి సాధారణముగ అగ్నిపర్వత సంబంధముననే ఉండును. లేకున్న ఒక్కొకప్పుడు భూమియందు లోతునగల్గి యుండిన వేడివలన గల్గుచుండునవి గను ఉండెడిని.

గెలీషియా — ఆష్ట్రియా దేశము చూడుడు.

గేదంగి (పూవుల) చెట్టు - లా. Pandanus odoratissimus దీని పూవులు పరిమళము గలవిగాన పూదోటలందు నాటి పెంచుదురు. దీనిగూర్చి ధాతువృద్ధికరముగ జెప్పఁబడినది.

గేరురాళ్ళు - నైసర్గికద్వయము చూడుడు.

గేలాక్సీ (Galaxy or Milky-way)- ఇది చిన్నచిన్న నక్షత్రములగుంపు లేక సముదాయము. నక్షత్రములు కన్పించనంతటి చిన్నవి చేరియుండుటచే వాటివల్ల గల్గినవెల్గు ప్రతిఫలించుచు తెల్లనిమార్గముగ రాత్రులందు చీకటిలో నాకసమునం గన్పించుటం జేసి దీనికి ఈపేరేగాక Milky-way యని ఆంగ్లమున వాడుటకలదు.

ఇదియు Constellation లలో చేరినదేనని ఎస్ట్రోనొమీ శాస్త్రమున చెప్పఁబడినది. (ఎస్ట్రోనొమీ చూడుడు). మఱియుఁ దీనిని ఫిక్స్‌డ్ స్టార్సు సముదాయములలో నొకటిగ చెప్పి యున్నారు. (ఫిక్స్‌డ్ స్టార్సు చూడుఁడు). కడు చిన్ననక్షత్రములగుట దుర్భిణిగూడా చూడవలసియుండును. సుప్రసిద్ధుఁడును ౩౮౮ నక్షత్రములం గనిపెట్టిన పరిశీలకుండగు Dr. Herschel పండితుఁడు దీనియొక్క ఒకభాగమున ౨,౫౦,౦౦౦ నక్షత్రములుండునని చెప్పియున్నాఁడు. మఱియు దీనిని Via Lactia అనియు నందురు.

గేలికేనిజమ్ (Gallicanism) — Pope యొక్క పొలిటికల్ Power తగ్గించివేసి Bishops అధికారమును బలపర్చవలయుననియు అదిక్షేమకరమనియు నమ్ముట

గేస్ (Gas) — దీనిని రసాయనశాస్త్రజ్ఞులు ఆక్సిజెన్, హైడ్రోజెన్, నైట్రోజెన్ మొదలగు Gases లను వాయువునుండి వేఱుగఁ జెప్పియున్నారు. కొన్ని ఘనపదార్థములు కొన్ని ద్రవపదార్థములు వేడితో సాంగత్యము కల్గుక తన Gases గా పరిణమించుటయు, Gases నకు శీతల సాంగత్యమువలన ఘనపదార్థములుగను ద్రవపదార్థములుగ పరిణమించుటయుం గూడ కలదు. Gases నకు Electrical discharge తో గాని roys తో గాని సాంగత్యము సంభవించినప్పుడు అనగా Radio-active Sub-

stances తో సంబంధము కల్గుకతన దానికి Ionised స్థితికల్గి Conductor అగును. Gases యొక్క లక్షణస్థితులిట్టివి.

Gases ను గూర్చి Sir J. J. Thomson మొదలగు శాస్త్రజ్ఞులు గొప్పగొప్ప పరిశీలనల నొనర్చిరట. Coal gas ఆంగ్ల సీమలందు అనేక పనుల కుపయోగింపఁబడుచున్నది. ఒక సుప్రసిద్ధ పరిశీలకుఁడు "Gas is an elastic fluid which gives light and heat but may become a deadly enemy" అని నుడివి యున్నాఁడు. గాలింబోలియుండు పదార్థము.

ఈసందర్భమున Solid, Liquid, Gas లం గూర్చి Sir Oliver Lodge పరిశీలకుఁడు వచించిన యొక మహావాక్యమునిట వివరించుట సమంజసము.-"A solid has Volume and shape A Liquid has Volume but no shape; a gas has neither Volume nor shape"

Gasలు Natural gasలనియు Artificial gas అనియుం గూడ గలవు. మొదటివి భూమి నుండి పుట్టును. భూమి నుండి ఇట్లుత్పన్నమైన Gas ఒకప్పుడు మండుచు ఎల్లప్పుడుంటయుం గలదు. Artifical gas యంత్రముల సహాయమువలన చేయఁబడునది నీటియావిరిని Gas అని తలంపరాదు. నిజమున Gas కంటికగుపడునదికాదు. ఆవిరియందు తెల్లగ నగుపడునదంతయు అణుప్రాయములగు నీటి తుంపురులు.

గేసోమీటర్ (Gasometer) —Gas

నిల్వఁజేయు నొక పరికరము.

గేల్వానోలోజీ (Galvanalogy) —

Chemicals వలన కల్గించబడిన Electricity లేక Galvanic Electricity ని గూర్చిన కళ.

గేష్వాయన గోత్రము — వాధ్ర్యస్య

లేక మిత్రయువగణము చూడుఁడు.

గేస్ట్రోనొమీ (Gastronomy) —

వంటలం గూర్చిన శాస్త్రము, పాకశాస్త్రము. దీనిని భోజన కళ యనియు నందురు. భుజించుటం గూర్చి తెల్పునది.

గేస్ట్రోలోజీ (Gastrology)— పొత్తి

కడుపు (Stomach) దానికి శరీరమందలి ఇతర భాగములతోఁ గల సంబంధములు, అది చేయు పనులు, అచటి రోగములు మొదలగునవి దెల్పు కళ.

గేహ్ల గోత్రము— జమదగ్నివత్స ఉప

గణము చూడుఁడు.

'గ్లేసియర్సు (Glaciers) — సోలార్

రీజనున్ను అనంబడు ధృవప్రదేశములందునను, ఎత్తగు పర్వతోపరిభాగములందునను,విస్తారముగ మంచుపొరలు కొంత నిలువగల ప్రదేశమునందుబడి నిలువయుండుటం జేరి పైపొరల భారమునకు పొరల కొత్తిడికల్గించ కొంత పల్లముగానుండిన మార్గమున జారనారంభించి అతియాలస్యముగా (కనిపెట్టుటకు వీలుగానంత ఆలస్యముగా) పల్లమునకు మంచుప్రవాహము దిగజారుచుండును. దీనికి Glacier అనియు, Glacier river అనియుం బేరు. ఇది సంవత్సరముల కాలముగ నెమ్మదిగదిగి Snow line చేరువఁకుం గరుఁగ నారంభించి ఒక సెలయేరగును. దీనితోఁ గూడ నిది గొనివచ్చు రాళ్లు మొదలగునవి మార్గమున నిలచి స్తంభించి Moraines అనిపించుకొనును. Polar regions నందు గొప్ప గ్లేసియర్సు నుండి విరిగి తేలుచు గొప్పగొప్ప మంచుముక్కలు (పర్వతములవలె) ఓడలం జెతుకగొట్టగల్గునవి వచ్చును. వాట్లకు Icebergs అనిపేరు.

గ్లేసియోలోజీ (Glaciology) — Glaciers, Icebergs వీటింగూర్చిన కళ.

గ్రేట్ ప్లేగాఫ్ లండన్ — ఇది లండనునగరమున క్రీ. శ. ౧౬౬౫ లో బ్యూబోనిక్ ప్లేగువ్యాధి సంభవించి గొప్ప జననాశన మొనర్చుటవైయున్నది.

గ్రేట్ పవర్సు (Great Powers)— ప్రపంచమందలి దేశములలో బలవత్తరమగు దేశములని యర్థము. క్రీ. శ. ౧౮౧౫ సంవత్సరమునకు గ్రేటుబ్రిటను, రష్యా, పరాసుదేశము, ఆస్ట్రియా దేశమును ఐరోపాయందు గ్రేటు పవర్సుగా చెప్పఁబడినవి. జర్మనుదేశము, ఇటలీదేశము కలసి తర్వాత చేర్పంబడి ఆరు గ్రేటు పవరులని చెప్పఁబడినవి. ఇటులనే బెర్లిను కాంగ్రెసుసభయందు అంగీకరింపఁబడినది. పిదప నాశతాబ్దాంతమున అమెరికా సంయుక్తరాష్ట్రములును, జపాన్ రాజ్యమును కూడ చేరి ఎన్మిది గ్రేటుపవర్సుగా నంగీకరింపఁబడెను. ఐరోపా మహాసంగ్రామమున కొన్ని దేశములు బలహీనమై ౧౯౧౯ పీస్ కాన్ఫరెన్సునందు బ్రిటన్, అమెరికా సంయుక్తరాష్ట్రములు, పరాసుదేశము, ఇటలీదేశము నాల్గు నిలచినటుల చెప్పఁబడినవి. తరువాత జరిగిన World Conference నందు జపాన్ కూడ లెక్కింపఁబడి పిదప జర్మనుదేశము, సోవియట్ రష్యాదేశము కూడ చేర్పఁబడి ఇప్పటికి ఏడు గ్రేటుపవర్సుగా చెప్పఁబడుచున్నవి.

గ్రేట్నాగ్రీన్ (Gretna Green) — ఇంగ్లాండు, స్కాట్లాండుదేశముల నడుమ హద్దుగ ప్రవహించు నదియగు సార్కు నదీతీరమున నున్న గ్రామము. పెద్దవారికిందెలియకుండ పారిపోయి వచ్చిన దొంగదంపతులకు పరిణయస్థలముగ తొల్లింటపేరంది నేటికి సామెతగనైయున్నది. ఇది క్రీ. శ. ౧౭౭౦ మొదలు ౧౮౫౬ వఱకు ఇట్టి వివాహము లెన్నియో నడచెనట.

గ్రేటు బారియర్రీఫ్ — ప్రపంచమున గొప్ప పగడపుచట్టు చూడుఁడు.

గ్రేమేర — Grey mare will prove the better horse. గొప్పవారికన్న సర్వసాధారణుల వలనని ఎక్కువ యుపయోగము గల్గునని తోచినయెడల దానిందెలుపుటకీ యుక్తి వాడబడుచుండును. ఫ్లాండర్సులో సర్వసామాన్యములుగఁ దలంపఁబడు Grey mares (గుఱ్ఱములు) తరిబియ్యతునంది ఇంగ్లాండుదేశపు సుకుమారపుబండి గుఱ్ఱములకన్న నెక్కువగా శ్రమకోర్చి పనిచేయును. కాన నీయుక్తి వాడుక నందెను.

గ్రేవింగు—వాణిజ్యసంబంధ పరిభాషా పదము. ఓడయొక్క అడుగుతట్టున బాగుచేయుటకీపేరు వాడుచున్నారు.

గ్రేసియా సామంత ప్రభువులు - ప్రమాంశాఖ క్షత్రియులు చూడుఁడు.

గ్రేసడేస్— (గడువు కాలము) వాణిజ్య సంబంధ పరిభాషాపదము. సార్వసాధారణముగ మూడుదినములు గ్రేస్ డేస్ అని చెప్పఁబడినను, వేర్వేరువిధులకు గ్రేస్ డేస్ వేర్వేరువిధములుగ నుండెడిని.

గైరిక ద్వయము — (ఎరుపు, పసుపు రెండురంగులవి). లా. Bole Armenic సం. గవేధుక. వీనికిగేరురాళ్ళని వాడుకనామముకలదు. ఇవి ఎరుపు, పసుపు రెండురంగుల రాళ్ళనియు, ఆవుపాలతో లోనికిచ్చిన కండ్లకుఁ జలవచేయు ననియు, విషమజ్వరములు, పాముద్విషము, శ్వాస కాసల నివారించుననియుఁ జెప్పఁబడినది. ఇవి మన్నుగ కొందఱెంచుచున్నారు. వీట్లకు విరుగుడు గాడిద లద్దె రసమనిచెప్పుదురు.

గైరిక్షీత గోత్రము — పీతహవ్య లేక యాస్కగణము చూడుఁడు.

గైక్వార్డు డొమినియన్సు—బరోడా సంస్థానరాజ్యము చూడుఁడు.

గోంగమదేశము— కొంకణదేశము చూడుఁడు.

గోండా — పతంజలి జన్మస్థానము. (గొనార్ద చూడుఁడు).

గోండా జిల్లా — గోండా నగరము ప్రధాన స్థానము. (అయోధ్య ప్రోవిన్సు చూడుఁడు).

గోండాల్ స్టేటు—బొంబై రాజధాని ప్రభుత్వపు టధికారమునకులోబడిన చిన్న స్వదేశసంస్థానము. కచ్ఛి ద్వీపకల్పమునందున్నది. గోండాల్పురము రాజధాని.

గోండోలా నావ — ఇది చిన్న పడవలు. ఇటలీ దేశమునందలి వెనిస్‌నగరమున, జలమార్గములగు వీధులందు తిరుగుచుండును.

గోంకెమగోరుతీగ - లా. Prederia oeftida. సం. చారువత్రికా, ప్రసారిణీ, సుప్రసారా. దీని సమూలరసము లేక కషాయము ఉబ్బు, కాస, జ్వరము, విషదోషము, విసర్పి, శ్వాసల నడంచి పుంస్త్వమునుపెంచి వీర్యవృద్ధిం గల్గించునని చెప్పఁబడినది.

గోంతెమ్మ కోరికలు — మాయజూదమునందు దాయాదులగు ధార్తరాష్ట్రులకు లోఁబడి పాండవు లరణ్యవాసమునకుఁ బోయినపుడు వారి జనయిత్రియగు కుంతీదేవి తన పుత్రుల భావిభాగ్యమును గూర్చి యనేకములగు మనోరథములనుకోరుచు మనస్సులోనే సమాధానమును, సంతృప్తిఁ జెందుచుండెను. ఆ కోరికలలో కొన్ని నెరవేరునట్టివి, కొన్ని యెన్నటికిని నెరవేరనట్టివి. అప్పటినుండియు ననేకములగు అందరాని కోర్కులు కోరుచు డెందమునందే ఆనందించు మందభాగ్యుల వాంఛితములకు గోంతెమ్మకోర్కులను పేరుకలిగెను.

గోంకేటి సూరన్నకవి — ఆంధ్రకవులలో నాధునికులందు పరిగణింపఁబడినవాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. భారద్వాజసగోత్రము. తండ్రి కాశిరాజు. తాతపేరు కామరాజు. రచించినది కృష్ణాభ్యుదయమను ప్రబంధము. దీనిని బొల్లాప్రగడ కామమంత్రికిం గృతియిచ్చెను.

గొడగలవాండ్రు — వీరు ఆదిని మేదరకులమువారు. ఆదిని పరమేశ్వరారాధనకు వలయు పరికరములగు చాటలకు మైలసోకి

యపవిత్రతంగల్గించిన దోషమునకు వీరు మేదరి కులమునుండి తగ్గిపోయిరని చెప్పుకొనుచుండుట వీరికథనముగ నున్నది. అది వీరియందసుశ్రుతముగ జ్ఞాపకముండుటచే పోషింపఁబడుచున్న కథనము.

గొడుగు — భరతదేశమున ఛత్ర మనాది పరిచితమే భరతఖండమంతయు నేలిన భరత మహారాజు మొదలగు చక్రవర్తులను ఏకచ్ఛత్రాధిపత్యముగ భరతఖండమంతయు నేలిన భూపతులుగ నేఁటికిని ప్రశంసించుటనే యున్నది. ఛత్రము ప్రభుత్వచిహ్నముగ నావిర్భవము చెప్పినది. మహారాష్ట్రసామ్రాజ్య స్థాపక శివాజీమహారాజునకుఁ ఛత్రపతియని బిరుదముండెను. నేఁటికిని ఆ బిరుదము నక్లి వారి సంతతివారగు కొల్హాపుర సంస్థానాధీశులు వాడుకొనుచునే యున్నారు

గొడుగులు సర్వసాధారణముగ బీదలు తాటి యాకులతో చేసి వాడుదురు. ఇవి వర్షాకాల మున నుపయోగించెదరు మధ్యపు ప్రాంత వాసులు అష్టాకులు, మోదుగాకులు మొదలగు వాట్లతో చేసిన ఛత్రముల నుపయోగించుదురు. వాట్లకుగొడుగులనిపేరు. పాశ్చాత్యవిధానమున రచింపఁబడిన గుడ్డగొడుగు లిక్కాలమున నెక్కువ ప్రచారమందియున్నవి బర్మాదేశ మున యాదికాలపు గాలికినే వెదురుకఱ్ఱల గొడుగుల నేఁటికిని చేసి వాడుచునేయున్నారు. జపానుదేశమునందునను పూర్వవిధానపు ఛత్రములే వాడఁబడుచున్నవి.

ఆంగ్లేయులకు తొల్లింట గొడుగులు స్త్రీలే వాడుచుండుటయు పురుషులు వాడకుండుటయు యాచారమై యుండెనట. పారశీకదేశము, రష్యాదేశము మొదలగు దేశములందు వాణిజ్య మొనర్చుచు సంచారమొనర్చియుండిన Jonas Hanway మహాశయుఁడు క్రీ. శ. ౧౭౫౦ సంవత్సరమున తానును లండను నగరమున గొడుగు నుపయోగించ మొదలిడెనట. అయ్యది దురాచారమని కొందఱును, దైవమున కపరాధ మని కొందఱును, ఇది వాడిన వర్షములుకురవక నిలచిపోవునని కొందఱును తలంచి యాతని నిర సించి యాతని వంచించిరట. పిదప రానురాను ఆబాధ వదలి పరిపాటయ్యెను.

గొడౌన్ Godown (**గొడాము**) - వాణిజ్యసంబంధ పరిభాషాపదము. దీనిని Storage warehouse అనియెదరు. సరకులను నిల్వయుంచుకొను గృహము.

గొట్టిగడ్డ చెట్టు-నమ్మచెట్టు చూడుడు.

గొడ్డుగోతఁబడితే తలో బెడ్డ వేస్తారు — ఆంధ్రలోకోక్తి.

గొడ్డువాడు గొడ్డు కేడ్చితే గొడారి తోలుకేడ్చినాడట — ఆంధ్ర లోకోక్తి.

గొడ్రాలికేమి తెలుసునురా బిడ్డ ముద్దు అనినట్లు — ఆంధ్రలోకోక్తి

గోనార్ధ — అయోధ్యరాష్ట్రములోని ఇప్పుడు గోండా యనఁబడుచున్న తావు తొల్లింటి గోనార్ధపురమే. ఇది వ్యాకరణ మహాభాష్య కర్తయగు పతంజలి జన్మస్థానము. పతంజలికి గోనార్ధీయుండనియుం బేరుండెను. ఆ మహా నీయుఁడు క్రీ. పూ. రెండవశతాబ్దమున నుండిన వాఁడనియు, మగధరాజ్య మేలిన పుష్పమిత్ర మహీపాలునకు సమకాలికుఁడనియు, క్రీ. పూ. ౧౮౦-౧౫౦ సంవత్సరముల మధ్యకాలమున నీ వ్యాకరణభాష్యము రచించియుండుననియు లెక్కించియున్నారు.

మరియు ఉజ్జయని, విదిశా (ఇప్పటి-భీల్సా) పురములమధ్య నొక గోనార్ధమనుపురముండెను. దీనింగూర్చి వత్సుగాతమను నామాంతరముగల

సుత్తనిపాతమున ప్రశంసింపఁబడినది. ఇంకను కాశ్మీరభూపతి గోనార్ధుండను పేరుగలవాఁడు పాంచాలమును జయించి యేలుటంజేసి పాంచాలమునకు గోనార్ధదేశమనియు నొకప్పుడు వాడుక యయ్యెను. గోనార్ధముంగూర్చిన ప్రశంస మత్స్యపురాణము ౧౧3 అధ్యాయమున గలదు.

గొప్పభవనములు, అందుకూర్చుండుటకు తావు— ప్రపంచమందలి ఈ క్రింద వివరింపఁబడిన గొప్ప భవనములందు ఎందఱు జనులుకూర్చుండుటకు తావుగలదో దానివివరము.

St. Peter's Chathedral, Rome. Italy.	58,000
Colisium, Rome, Italy	87,000
Cathedral, Milan, Italy	40,000
Theatre of Pompey, Rome, Italy.	40,000
Theatre of Marcellno, France	20,000
St. Paul's Cathedral, Rome, Italy.	38,000
St. Paul's Cathedral, London, England	31,000
St. Petronia Cathedral, Bologna	26,000
Antwerp Cathedral, Holland	25,000
Florence Cathedral, Italy	23,500
St. John's Lateran, Rome, Italy.	23,000
St. Sophia Mosque, Constantinople.	23,000
Notre Dame, Paris, France	21,500
Plasa Cathedral, Italy	13,000
St. Stephen's Cathedral, Vienna.	12,400
St. Dominic's Cathedral, Bologna.	12,000
St. Peter's Cathedral, Bologna	11,400
Vienna Cathedral, Austria	11,000
Morman Temple, Salt Lake City, U. S. A.	8,000
St. Mark's Cathedral, Venice, Italy.	7,500
Madison Square Gardens Hall New York, U. S. A.	8,443
Spurgeons Tabernacle, London	6,000
Bolshi Theatre, St. Petersburg	5,000
University Hall, Ann, Arber	3,500
Music Hall, Cincinnuti	4,824
Alexander Cathedral, St. Petersburg	2,332
San Carios, Naples, Italy	3,600
Music Hall, Boston, England	2,585
Academy of Music Hall, Paris France.	2,002
Imperial St. Petersburg, Russia.	2,100
La Scala, Milan	4,000
Covent Garden, London	2,684
Ambigue, Comique, Paris	1,900
Opera House, Berlin	1,636
Porte St Martin, Paris	1,800
Theatre Lyrique, Paris	1,700
Odeon, Paris	1,650
Academy of Music, New York, U. S. A.	2,433
Academy of Music, Philadelphia, U. S A.	2,805
Cairo Felice, Genoa, Switzerland	2,500
Opera House, Munich, Bavaria	2,307
Tremynt Temple, Boston, U. S. A.	1,942
Beethoven Hall, Boston	1,500
Museum, Boston	1,275
Cooper Union Hall, New York, U. S. A.	2,500
Exeter Hall, London	3,500
Metropolian Opera House, New York	3,500
Plymouth Church, Brooklyn, U. S. A.	3,000
St. James Method Church, Montreal, Canada	3,000

గొబ్బిచెట్టు (నీరుగొబ్బి చెట్టు) – లా. Asteracantha longifolia సం ఇక్షుగంధా, ఇక్షుగంధికా, కోకిలాక్షః, కోకిలాక్షకః, కోకిలాక్షః. గొబ్బి యనియును, నీరుగొబ్బి యనియు ఈచెట్టు ద్వివిధము. ముల్లుగోరింత లేక ముని గోరింతను గొబ్బిజాతిలోనిదేనని కొందఱు పొరపాటుగ దలంచుచున్నారు గాని అది సరికాదు. కొన్ని సామాన్య రూప సామ్యములున్నను గుణభేదమెక్కువగ గలదు. గొబ్బిచెట్టు గింజలు నీట నానించి వడియగట్టిన జిగట గుజ్జుగాని, పంచదార పానకమున గొబ్బిగింజల చూర్ణముగ గల్పిగాని లోనికిచ్చిన త్వరలో మహాశాంతి బలముగల్గించి ఇంద్రియమును గట్టిపడజేసి పుంస్త్వమును జేసి రక్తములోని దుర్గుణముల నడంచి మూత్రము గుండా వీర్యముపడు(Spermmatoria)రోగము నివారించునని చెప్పఁబడినది.

ఇంక నీరుగొబ్బివేరు కషాయమునందు మూత్ర రోగముల నివారించు శక్తియు, మేహము, ఉబ్బు, ఉదరరోగముల నణంచుశక్తియు గలదని చెప్పఁబడినది. దీనివేరు కషాయమునందు మూత్రము వెడలించి, ఉబ్బురోగము హరించుటయును, సమూలకషాయము సాగు ఉబ్బురోగము నడంచుటయును చెప్పఁబడినది. ఈచెట్టు సమూలముం జిరుకగొట్టి ఆముదమున వెచ్చజేసి పైనికట్టిన సమస్త కీళ్ళనొప్పులు నివారించును. దీనియాకు కూరగవండుకొని కొందఱు తిందురని తెలిసెడిని. పాండు క్షయరోగుల కది యనుకూలమట.

గొర్రె ఏడ్చినని తోడేలుకు కనికరమా?—ఆంధ్రలోకోక్తి.

గొర్రెకొవ్వినదంతా గొల్లవానికే లాభము—ఆంధ్రలోకోక్తి.

గొఱ్ఱెలు — గొఱ్ఱెలు మనదేశమున నెఱిగినవియె. అది సాధువైన జంతువు. కఱ్ఱ చేతలేనివానిని గొఱ్ఱెకరచునని సామెతగ దెల్పుదురు. అనగా సాధువైన జంతువుసహితము నిరాయుధులను బాధించునని యతిశయోక్తిగ దెల్పుట. ఒక్కజాతి గొఱ్ఱెకు తప్ప తక్కినగొఱ్ఱెలకు తోకయుండదు. మగగొఱ్ఱెలు, ప్రోత్సాహపరచిన పోట్లాడుకొనును. ఇతరుల మాటలను విని యకారణముగ గలహమునకుం దిగినవారిని "గొఱ్ఱెపోతువలె పోట్లాటకుం దిగె" నని పరిహసింతురు. గొఱ్ఱెల పోట్లాటయం దొకప్పుడొక గొఱ్ఱె తనవైరిమీఁదికి నాలుగడుగుల ఎత్తున కెగిరెనని చెప్పఁబడినది. గొఱ్ఱెలయందొకగుణము కలదు. ఒక గొఱ్ఱెలమంద నడచుతఱి అందొక గొఱ్ఱె ఏకారణముననో యొకవైపునకుం దిరిగిన తక్కిన గొఱ్ఱెలన్నియు కారణమరయకనె దానిం దప్పక వెంబడించును. ఈ యైకమత్యము గొఱ్ఱెలందసమానముగు విధిగ దనరెడిని.

పాశ్చాత్యులు గొఱ్ఱెలను నాల్గుతెగలుగ విభజించి, ఏబదిరెండు భేదజాతులుగనవి లెక్కించియున్నారు. ఈలెక్క తెలిసినంతవరకని ఎఱుంగునది. గొఱ్ఱెలజాతు లింకను ఇతరదేశములందు కలవనియు భేదజాతుల పరిశీలన ఇంకను జరగవలయుననియు తలంపఁబడుచున్నది. ఇంతవరకు పాశ్చాత్యులు విభజన మేరకు గొఱ్ఱెలు ౧. అడవిజాతి లేక కొండజాతి గొఱ్ఱెలు. ౨. పొడవు బొచ్చుగల జాతి గొఱ్ఱెలు (Long wools) 3 పొట్టిబొచ్చుగల జాతి గొఱ్ఱెలు (Short wools) ౪. ఇతరజాతుల విదేశపు గొఱ్ఱెలు (Foreign Sheep) అని నాల్గుతెగలుగ విభజింపఁబడినవి.

౧. అడవిజాతి లేక కొండజాతి గొఱ్ఱెలు-(Mountain Breed Sheep). 1. Black faced Mountain Sheep or Heath Sheep. 2. Scotch black face. 3. Lonk Sheep. 4. Rough Fell Sheep. 5. Swale

dale Sheep. 6. Derbyshire Sheep. 7. Cheviot Welsh Mountain Sheep. 8. Dartmoor Sheep. 9. Exmoor Horned or Porlock Sheep. 10. Gritstone Sheep. 11 Herdwick Sheep. 12. Limestone Sheep. 13. Old Norfolk Horned Sheep. 14 Radnor Sheep. 15. Penistone Sheep. 16. Big horns

ఇందు Big horns అను జాతి గొర్రెను ఉత్తర అమెరికాలో Rocky Mountain Sheep అనెదరు. ఇది చాల పెద్దజాతిగొర్రె. చురుకైనజాతి. మగజంతువులు గుండెలుకడ నలువది యంగుళములుండును. కొమ్ములును నలువది యంగుళముల పొడవునకు పెరుగును. బొచ్చు అధికము. బొచ్చు అడుగున మేలైన మెత్తని బొచ్చుండును. ఈజాతి గొర్రెలందు తెల్లరంగు కలవి Kamchatka దేశమునను, నల్లరంగువి Cassia దేశమునను, పసుపురంగుగలవి Alaska దేశమునను, Brownish grey రంగు గలవి Siberia దేశమునను గానవచ్చు చున్నవి. ఇవియన్నియు కొండజాతి లేక అడవి జాతి గొర్రెలని చెప్పబడినవి.

౨. పొడుగుబొచ్చుగల జాతి గొర్రెలు (Long wools) ౧౧ జాతులు. 1. Leicester గొర్రెలు, 2. Border Leicester జాతి గొర్రెలు, Lincon గొర్రెలు, 4. Kent or Romney Marsh sheep, 5 Cots wooled sheep, 6. Wensleydale sheep, 7. South Devon sheep, 8. Devon long wool sheep, 9. Roscommon sheep, 10. Half breed Border Leicester cheviot type sheep, 11. Long and heavy tailed sheep తోకగల జాతి గొర్రె. దీని తోకయే చాలపౌనుల బరువుండెడిని.

3. పొట్టిబొచ్చుగల జాతి గొర్రెలు (Short wools) ౧౧ జాతులు. 1. South down sheep, 2. Shropshire sheep, 3 Saffolk sheep, 4. Hampshire down sheep, 5. Oxford down sheep, 6. Dorset down sheep 7. Dorset horned sheep, 8. Ryeland sheep, 9. Kerry hill sheep, 10. Clumforest sheep, 11. Western or Wiltshire horned sheep.

ఇందు పొడుగుబొచ్చు, పొట్టిబొచ్చు తెగలందలి ఇరువదిరెండు జాతులను ఆంగ్లదేశమువారు వృద్ధిపఱచి తామే ఈ పేరులిడిరనియు ఇవి తమ దేశమునందలి ప్రత్యేకజాతుల గొర్రెలనియు చెప్పెదరు

౪. ఇతరజాతుల విదేశపుగొర్రెలు (Foreign breed sheep) ౧౪ జాతులు.

౧. Hairy long legged- ఇది గినియా దేశపు గొర్రె. ఎత్తైన కాళ్ళుగలది.

౨. Hausa sheep- వంకరలు తిరిగిన కొమ్ములుగల జాతి.

3 Zulu sheep- తెలుపు నలుపువచ్చలు గల బొచ్చుశరీరము గలది.

౪. భరతదేశపు గొర్రె - మన దేశమున సాధారణజాతి.

౫. నేపాలదేశపు గొర్రె- దీని కొమ్ములు రెండును కలసి పుట్టిపెరుచుకొనిపోయి ఒకే కొమ్మువలె నయి వెనుకకు వంగియుండుజాతి.

౬. Wallachian Sheep- ఇది ఆంగ్లదేశమునగల జాతి. దీనికొమ్ములు పెనుచుకుని చుట్టుకొని స్ప్రింగుకువలె నుండెడిని.

౭. Abyssinian Sheep-గుబ్బమునకువలె మెడపై జూలువెంట్రుకలుగలజాతి గొర్రెలు.

౮. Bharal Sheep- టిబెట్టుదేశమున గల జాతి. మేకలపోల్కిగ నుండును.

౯. Udad Sheep- దీనిని farbary Sheep అనియు ననుటకలదు. ఇది తొల్లి ఆఫ్రికా ఖండపు అడవిజాతిసంతతి గొర్రె.

౧౦. **Argil Sheep**- ఇది ఆసియాఖండపు మధ్యభాగపు సీమలందునను, ఈశాన్యదిశ సీమలందునను గానవచ్చుచున్నజాతి. పెద్దగాడిదలంతేసి యుండెడిని. క్రీ. శ. ౧౭౭౩ నుండి ఐరోపా దేశస్థులు దీనిని మార్కో-పోలో గొఱ్ఱె యని పిలుతురట.

౧౧. **Asiatic Urgil Sheep**- దీనిని Shapo జాతియనియు ననుటకలదు. చాల పిఱికిజాతిగొఱ్ఱె. భయపడుచుండును.

౧౨. **Old Red Sheep**- దీనిని Gmelin Sheep అని కూడ ననుచున్నారు.

౧౩. **Moufion**- ఇది కోర్సికా, సార్డినియా ద్వీపములందుఁ గల గొఱ్ఱెజాతి. కొమ్ములు ముప్పదియొన్మిదంగుళముల పొడవున నుండును. ఇది ఇంగ్లీషు అడవిజాతిగొఱ్ఱెల సంతతి.

౧౪ **Asiatic Big-horned Sheep**-ఇది అమెరికాలోఁ గలజాతికి పూర్వపుజాతి. దీని నుండియె అమెరికాజాతి పుట్టినది. కొమ్ములు పెద్దవి. గొఱ్ఱె అమెరికాజాతివలె వృద్ధిపొంది పెద్దశరీరముకాలేదు

గొలకోర (గడ్డ) చెట్టు

— దీనిం గూర్చి యంతగా దెలియదు. గొలకోరగడ్డ (దుంప) రుచిగానుండునవియు, పైత్యశాంతి గల్గించి బలమిచ్చి జఠరశక్తినిచేసి స్మృతిగల్గించు నదియనియు ఇందుక కఫవాతము, క్రిమిరోగము, మూత్రబద్ధము గల్గించుననియు ప్రసిద్ధవైద్యులు నుడువుచున్నారు.

గొలిమిడి (ఇక్షుగన్ధచెట్టు)

— లాటిన్భాషయందుగొలిమిడిచెట్టునకు **Adenema Hyssopefolia** అనియు, ఇక్షుగంధమునకు **hygrophilia spinosa** యనియు భేదనామముల నాంగ్లపండితు లారోపించినను రెండు చెట్లు లొక్కటియెనని తలంపఁబడినవి. దీనికి సంస్కృతమునగల పేర్లేవియుఁ గానరాకున్నవి. కొందఱు గొబ్బిచెట్టుపేర్లగు ఇక్షుగన్ధా, కోకిలాక్షః, వజ్రకంటకః అని చెప్పుచున్నారు.

దీని సమూలరసము గాని సమూలకషాయము గాని అతిమూత్రరోగము, కఫరోగము, ప్లీహ, రాళ్లుపడు మూత్రరోగము, వాతముల నివారించునందురు. దీనికూరయు భోజనపదార్థముగ నుపయోగించుట కలదనియు దానికి నివే గుణములనియు నందురు

గొలుగుచెట్టు

—(వరగోగు లేక వరగోగు) లా. **Salvadora persica** సం. కరభవల్లభః, గుడఫల. దీనిఆకురసము లేక కషాయము కఫ, గుల్మ, మూలశంక, వాతాదిరోగములపై చక్కఁగఁ బనిచేయునని చెప్పఁబడినది. దీని పసరును చిన్నపిల్లలకు పట్టుదురు. దీనిని వరగోగు, వరగోకి, వరగోగు చెట్టని వాడుకనామములు కలవు.

గోకర్ణ నృపాలుఁడు — ఈతఁడు క్రీ. వె. ౧౩౩౦ సంవత్సరముల కాలమునాఁటి వాఁడు. సూర్యవంశపుక్షత్రియుఁడు. చోళవంశీయుఁడు. ఇప్పటి నైజాము రాజ్యమున వనపర్తి కిం (సంస్థానపురాజధాని) గతిపయదూరమున పాడైయున్న వర్ధమానపురము రాజధానిగ నా ప్రాంతదేశమేలినవాఁడట. తండ్రి భీమరాజు. మనుమని పేరు ఉదయాదిత్యభూపతి. ఆతనిపుత్రిక పద్మావతీదేవి. ఈమెను యుద్ధమొనర్చి రుద్రదేవుఁడు గైకొనెనని చెప్పఁబడినది. ఉదయాదిత్యుఁడు కర్ణాటకభాష నొక యలంకారగ్రంథము రచించెనందురు. శాసనములం దుదయాదిత్యుని జోడోదయుఁడని యనిరని తెలిసెడిని. భీమచ్ఛందమగు కవిజనాశ్రయము రచించినది గోకర్ణ నృపాలుఁడేననియు, భీమకవి నృసింహపురాణము రచించెననియు పరిశీలకులనుచున్నారు. గోకర్ణుని గురువు వాగీంద్రచూడామణి యనంబడు జైనమత సమయాచార్యుండట. ఆతని కోర్కెమేరకు కవిజనాశ్రయమును రచించి జైనుఁడగు రేచభూపతి యను వైశ్యునకంకితమిచ్చెనట. రేచభూపతి జగదేకమల్లుని సైన్యాధిపతి యని తెలుచున్నది. గోకర్ణునకు శ్రావకాభరణాఙ్కుఁడని బిరుదము గల్గెనట. గోకర్ణుఁ డనేకాగ్రహారములనిచ్చి శాసనములు వేయించిన మహనీయుఁడు.

గోకర్ణక్షేత్రము — బొంబై రాజధాని కార్వార్ (ఉత్తరకొంకణము) జిల్లాలోని యొక సుప్రసిద్ధ శివక్షేత్రము. **M. & S.M. Railway** పైనున్న హుబ్లీనగరమునుండి మంచిబాటపై మోటారుసర్వీసు కలదు. అంకోలాపట్టణమున కవ్వల వెస్టర్న ఘాట్సు పర్వతపఙ్క్తి కవ్వల పశ్చిమ సముద్రతీరమునందున్న క్షేత్రము. ఇచటి మహాబల శివలింగము విఘ్నేశ్వరప్రతిష్ఠితమనియు, సింహళద్వీపప్రభువగు రావణభూపతిచే కైలాసాచలము నుండి తీసికొనిరాబడిదనియు చెప్పఁబడినది. ఇట గల శతశృంగి పర్వతముపై ఋష్యాశ్రమములు కొన్ని చూపుదురు. తామ్రగౌరి యనంబడు చిన్న కొండజక్కెర ఎండిపోయియున్నది. సకలవైభవోపేతమగుక్షేత్రము. (గోరాష్ట్రదేశముచూడుడు). ఇంకను గంగను తెచ్చుటకు భగీరథుఁడు గోకర్ణమున తపంబొనర్చెనని రామాయణ బాలకాండ ౪౨ యందు చెప్పఁబడుటచే హిమవన్నగమున గంగోత్తరికవ్వలి భగీరథుని తపస్థలమున కీపేరుండెనో లేక భగీరథుఁడు ఇప్పటి గోకర్ణమున తపంబొనర్చెనో యని సంశయము కల్గెడిని. మఱియు వరాహపురాణము ౧౭౦ యందు సరస్వతీ నదీ సంగమమున గోకర్ణము చెప్పఁబడుటచే నది గోకర్ణతీర్థమై యుండనోపునని తోఁచెడిని.

గోఁగు (గోంగూర) చెట్టు — లా. **Cannabis sativa** సం. పీలుశాకము, కొందఱు శ్వేతసహస్రాశీ యనిరి. మరికొందఱు గోఁగుచెట్టును విరేచనఫలవృక్ష మనిరి ఇది ప్రసిద్ధ భోజనపదార్థము. ఆంధ్రదేశమందలి కృష్ణాగుంటూరుమండలములందు గోంగూర పచ్చడి (గోఁగు ఆకుల పచ్చడి) సుప్రసిద్ధమే గోఁగుచెట్లు ఎఱుపు, తెలుపురంగులకాడలభేదముచే ద్వివిధము ఇంకను పొడుగు (ఎత్తుగ) పెరుగుజాతియు, పొట్టిజాతియు రెండు కలవు. ఇందు పొడుగుజాతికి జనపకూర చెట్టని పేరు. ఇది నారకై పెంచబడుచుండును. ఎఱ్ఱజాతిగోంగూరను పుల్లగోంగూర అనుటయుం గలదు. దీనియందు గుణబల మధికమని తలంపఁబడుచున్నది. దుర్గుణములైనను అధికమే. (జనపకూరచెట్టు చూడుఁడు.)

కార్జమునకు బలముం గల్గించుటయు, శరీరమున రక్తమును శుభ్రపఱచుటయు, రేచీఁకటి (రాత్రులందు కండ్లుకనిపించని నేత్రరోగము) నడచుటయు, ఇంచుక పైత్యముగాని, మలబద్ధముగాని, విరేచనముగాని ఆయాశరీరతత్త్వప్రకృతుల మేరకుగల్గించుటయు, జ్వరదోషమును రేపుటయు గోంగూర సామాన్యగుణములు. నిల్వయుండిన పాతది నిర్దుష్టమై యుండును. (కొండగోఁగు చూడుఁడు.)

గోగు నార వ్యవసాయము — ఇచట గోగు అనిన ఆంధ్రదేశమున భోజనపదార్థముగ వాడఁబడుచున్న గోగుకూర (గోంగూర) చెట్లను నివియు నొక్కటియే యని పొరబడరాదు. ఇది కేవలము నారకై పెంచఁబడు పైరుగ యున్నది ఇంకను దీనివలెనే నారకై

పెంచబడు జనపచెట్లు కేవలము మరొకజాతివయి యున్నవి

నారకు పనికివచ్చు గోగులందు రెండు భేద జాతులు గలవు. రెండును ఏటేట విత్తవలసినవియే. గుండ్రని కాయలుగల జాతి- ఈచెట్లు ఐదు మొదలు, పదియడుగుల ఎత్తువఱకు పెరుగును దీనిని నీటిగోగు యనియు ననెదరు. మూఁడడుగులనీరు నిలచినను యీచెట్లు చెడవు. దీని నారకు ధర అధికముగ యుండును. ఇందింకను ఆకుపచ్చరంగుగల మొక్కలు, ఎఱ్ఱని రంగుగల మొక్కలని రెండువిధము లుండును అందు ఆకుపచ్చగ నున్న గోగునారకు ధర యధికముగ యుండును. ఈనీటిగోగు శ్రేష్ఠమైన జాతియని చెప్పఁబడుచున్నది. రెండవదియగు కోలకాయలుగల గోగు మెట్టగోగు అనఁబడును. ఇది నీరునిలవని భూములయందు చక్కగ పైరగును. గోగులన్నియు ప్రతిరకము నేలలోను పెరుగును. నీటిగోగు డమ్ము మొలచు నేలలో లాభకరమై యుండును సున్నపునేలలు, కంకర నేలలు గోగుజాతికి పనికిరావు. ఉప్పు అధికముగ నుండు నేలలందుసహితము గోగులు పైరు చేయనగునని కనిపెట్టఁబడినది. విత్తనములుచల్లు కాలమున భూమియం దించుక చెమ్మయు, అంతకు పూర్వము భూమిని మెత్తగ దున్నుటకు వీలిచ్చుటయు గల్గినంజాలును. మెరకభూములలో కంది, సెనగ మొదలగునవి పండించినపిదప మెట్టగోగు చక్కగపైరగుచున్నది. కలుపుచచ్చుటకు నడుమ నడుమ కొంత విరామముతో పొలముం దున్నుట శ్రేయమని కనిపెట్టఁబడినది. ఒండ్రునిలచు పల్లపు తావుల కెరువక్కఱలేదనియందురు. యకరమునకు ఆముదాలపిండి ఆరుమణుగులు, ఎముకలపొడి మూఁడు మణుగులు, సూరేకారము ముప్పది శేరులు పశువులపెంటతోఁ గలిపి యెరువు వేయవలయునని చెప్పబడ్డదిగాని, బరడ్వాన్ వ్యవసాయ పరీక్షలలో యితర ఎరువులకన్న ఎకరమునకు నూటయేబది మణుగులపేడ ఎరువువేయుటయే శ్రేయమని కనిపెట్టఁబడినది

గోగువిత్తనములు ఎకరమునకు మూఁడు మొదలు నాలుగున్నర శేర్లు వఱకు వేయవలసి యుండును. ఈ జల్లుట సమముగ నుండుటకు తూర్పునుంచి పడమటకు సగమువిత్తనములును, ఉత్తరమునుంచి దక్షిణమునకు సగమును జల్లుచున్నారు. బంగాళాదేశమున నీటిగోగునారకొఱకు యధికముగ వ్యవసాయముచేయుట ప్రారంభమైన దాదిగ గోగునారజాతియందు బరాక్ జాతి,అమూనియా జాతి,బొంబై జాతి,కాక్యాజాతి,దేశవాళీజాతి బారాహాట్ జాతి యను వేర్వేఱు జాతులను విడదీసియున్నారు. ఈజాతులు పల్లపుప్రదేశములకు, మెరకప్రదేశములకుగూడ బనికివచ్చునట. కేవలము మెట్టవిత్తనములందు తరమయని, పాట్నల్లాయనియు, పాక్ బిలాజీయనియు, ఏవో వేర్వేఱుజాతుల నేరి పేరిడియున్నారు.

భూములయొక్క స్థితినిబట్టి మారినను, మూఁడు సార్లు కలుపుతీసిన చాలునని తెలిసెడిని. గోగు నార నాలుగు నెలలపంట. తీయుట యాలస్యమైన నార బిరుసెక్కి ధర తగ్గిపోవును. లేతపరువున తొందరపడి పెరికివైచిన నారయందు బలముండదు. ఆచెట్లను వారముదినములు వడలనిచ్చి నీటియందు నానవేయుదురు. నీరు అదివరకే చెడిపోయిన మురికిగుంటగా నున్నచో నార నల్లబడి నిగనిగఁ గోల్పోయి మంచిధర రాకుండును. ప్రవాహపుజలముల నార నానవేయరాదు. తగిన పదును వచ్చినంతనే పుల్లలం దీసివైచి నారం జక్కగ యుతికి గడగి దాచుకొందురు. యకరమునకు ముప్పది మొదలు ముప్పదియైదువఱకువ్యయమగునని అంచనా వేయఁబడినది.

గోగ్రా (ఘుర్ఘరా) నది—ఘుర్ఘరానది చూడుఁడు. దీనినే సరస్వతీనది యందురు.

గోచారము—నవగ్రహములు ద్వాదశస్థానములయందు నుండునపు డిచ్చెడి గోచార ఫలములను తెలియజేయు చక్రము.

గ్రహములు.	౧.	౨.	౩.	౪.	౫.	౬.	౭.	౮.	౯.	౧౦.	౧౧.	౧౨.
రవిః	స్థానచలనం	భయం	సంపత్తు	మానభంగం	భయం	శత్రుక్షయం	దేహపీడ	రోగం	భయం	లాభం	ఆరోగ్యం	వ్యయం
చంద్రః	సౌజన్యం	వ్యయం	లాభః	రోగం	కార్యనాశనం	ధనం	లాభం	వ్యయమ్	వ్యాకులం	లాభం	సుఖం	దుఃఖం
కుజః	భేదం	వ్యయం	లాభం	శత్రుపీడ	రిపుభయం	ధనలాభం	కలహం	భయం	వ్యయం	చలనం	లాభం	రోగం
బుధః	బంధం	లాభం	వ్యయం	శత్రుభయం	దరిద్రం	భూమణా	వ్యసనం	సంతోషం	దుఃఖం	శుభం	సుఖం	వ్యయం
గురుః	గమనం	ధనలాభః	ఆపత్తు	నాశనం	సంపత్తు	క్లేశం	ఆరోగ్యం	హాని	ధనాగమనం	హాని	సంతోషం	పీడా
శుక్రః	ఆరోగ్యం	భాగ్యం	సౌఖ్యం	సుఖం	పుత్రలాభం	మానహాని	క్లేశం	భయం	ధనలాభం	హాని	సౌఖ్యం	లాభం
శనిః	అఫలం	హాని	సంపత్తు	కుక్షిరోగం	బుభుక్ష	లక్ష్మి	రాజదండం	దుఃఖం	రోగం	జాడ్యం	లాభం	క్లేశం
రాహుః	భయం	కలహం	సౌఖ్యం	మానహాని	ధనవ్యయం	సుఖం	భయం	మృత్యువు	సంతాపం	కలహం	లాభం	హాని
కేతుః	భయం	విరోధం	సుఖం	మానహాని	ధనక్షయం	సుఖం	భీతి	హాని	కలహం	విరోధం	ధనాగమః	హాని

గోచికి పెద్దా కొల్లాయిగుడ్డకు చిన్నా — (కొల్లాయి=అంగవస్త్రము) ఆంధ్ర లోకోక్తి.

గోటమీటితే పోయ్యేదానికి గొడ్డలియేల?— ఆంధ్రలోకోక్తి.

గోడబాగుంటె చిత్తరువులెన్నైనా ఎక్కింపనగును- ఆంధ్రలోకోక్తి.

గోడలకుఁ గూడ చెవులుంటవి అనగా రహస్యముపట్ల జాగ్రత్తయని అదలించుట భావము. ఆంధ్రలోకోక్తి.

గోడలు (Walls) — సంస్కృతపు కుడ్య శబ్దమునుండి కల్గిన గోడయనుపద మీ గోడలఁగూర్చి భరతదేశమున సనాదిగనే అభి విజ్ఞానముండినదని తెలుపుచున్నది. కోటగోడలు, వేఱ్వేఱుమాదముల ఇంటిగోడలు, ప్రహారిగోడలు, మొదలగు వివిధములగు గోడలు తొల్లింటి కాలముననే నిర్మింపఁబడినవి.

గోడలకాంగ్ల భాషయందు Walls అనిపేరు ఇవి రాతిసున్నములతోఁగాని, ఇటుక సున్నముల తోఁగాని, సిమెంటును కాంక్రీటుతోఁగాని నిర్మింపబడును. ఇవి తిన్నని నిలువు గోడలుగగాని (Straight walls) ఒకప్రక్క తిన్నగనిలచియుండి రెండవవైపు ఇంచుక ఏటవాలు ఆకృతిఁగలవిగ గాని (Battered walls), కూడ నుండెడిని. ఇట్టివి ఎక్కువగ కోటగోడలందునను, మురికిమట్టి జారి పడిపోకుండ రక్షణగ నిర్మింపఁబడు తావులందును గానవచ్చును.

ఒక్కొక్కతఱి గోడలకుదన్నుగ వెలుపలి భాగమున దిమ్మలఁగట్టి భద్రతం గుదర్చుటయు గలదు. ఆనకట్టలకు మాఱుగ చిన్నచిన్న నదులందు జలప్రవాహమున కడ్డముగ రాతి సున్నములతో బలముగ, సధికముగ నెత్తులేని గోడలంగట్టి నీటి మట్టమునందెత్తు గల్గించి మరల్చి కాల్వలగుండా పొలముల కంపుటయుం గలదు. హార్బరులందు (Harbour) Dock walls లేక Quay walls మొదలగు Retaining walls వేఱ్వేఱు పనులం జేయు తగినదిగ నుండవలసి యుండును. ఏలనన ఈగోడ లోపలివైపున స్టీమరుల బరువునుమోయు నీటిని, రెండవవైపున సరకులు, మనుష్యులను, క్రేన్సు మొదలగు బరువులను మోయు Platform నకును మాధ్యస్థత వహించి నిలువవలసి యుండెడిని.

నీటినిగాని, మట్టిబరువులనుగాని పడిపోనీయక నిలపుటకై నిర్మింపఁబడిన గోడలకు Retaining walls అనిపేరు. (హార్బరు ఇంజనీరింగు చూడుఁడు).

గోధా (శాఖ) క్షత్రియులు — శిశోదియా (శాఖ) క్షత్రియులు చూడుఁడు.

గోతమేశ్వర (జైన) విగ్రహము- శ్రావణ బెళగోళము చూడుఁడు.

ఇది మైసూరు రాజ్యమున మైసూరురైల్వే పైని ఫ్రెంచిరాక్సు అనంబడు స్టేషనునుండి ఐదు మైళ్ళదూరమున శ్రావణబెళగోళముకడ కొండల మధ్యనున్నది. గొప్పవిగ్రహము.

గోతిక్ ఆర్కిటెక్చర్ (Gothic architecture) — ఈగృహనిర్మాణ విధానము నిజమున Goths అనంబడు ప్రజల సంబంధముకలది కాదు. పాతకాలముననే ఫ్రాన్సు, ఇంగ్లాండుదేశములందు దేవాలయములకు వాడిరి. కాని అజ్ఞులు దానికిఁగోతులపేరిడిరేమో. నేటికి నాపేరుననే దనరుచున్నది.

గోదాయని గోత్రము – కథ లేక కథ్యగణము చూడుఁడు.

గోదాయన గోత్రము — వీతహవ్య లేక యాస్కగణము చూడుడు. హారిత ఉప గణము చూడుడు.

గోదావరీనది (గౌతమీనది) — దీనికై తపంబొనర్చి పరమేశ్వరానుగ్రహంబు బడసి గంగంగొని, నదిగ భూమియందు తన త్రియంబకాశ్రమము నుండి బంగాళాఖాతము వరకు గోదావరినదిం ప్రవహింపం జేసిన గౌతమ మహర్షి పేర నీనది గౌతమి యనంబడుచున్నది. దక్షిణఇండియా యందిది పెద్దనది. పొడవు తొమ్మిదివందల మైళ్ళుండునందురు. మనుష్యుల కుపయోగించుచు పొలములం దడపుటయందిది గంగానదిం బోలియుండును.

బొంబై నగరముకు ఈశాన్యదిశగ డెబ్బదిమైళ్ల దూరమున పడమటి కనుమలందు త్రియంబక క్షేత్రమున (తొల్లింట గౌతమాశ్రమము) నొక రాతియందు మూడుధారలుగ జనించుట త్ర్యంబక మని పేరంది గౌతమీనది యాయెను. ఇట గౌతమప్రతిష్ఠిత శివలింగముంజూపుదురు. ఇచటికి అరేబియన్‌సీ ఏబదిమైళ్ళ తిన్నని దారిని యుండిన నుండునట. కొండదిగినై ఋతిదిశగ ప్రవహించుచు తోడన వేఱొక ప్రవాహముం గల్పుకొని ఇంచుక పెద్దదిగనై నాశికపట్టణము గుండా పంచవటి ప్రక్కగ నడచి కుడి ఎడమల లెక్కలేని ప్రవాహములం గల్పుకొనుచు బలపడి పైఠణ పట్టణముదనుక సరిహద్దుగ నుండి నిజామురాష్ట్రమునంజొచ్చి సరస్వతీక్షేత్రమగు వాసరీ ప్రక్కం బడి వరద, మంజీర, పైంగంగ మొదలగు ప్రవాహముల నెన్నిటినో గల్పుకొని బలపడి ఒక మైలుమొదలు వేఱ్వేఱు తావులందు రెండున్నర మైళ్ళవఱకు వెడల్పుకలదియై భద్రాచలము ప్రక్కంబడి నడచి తూర్పుకనుమల దరిజేరి పాపికొండలనంబడిన కనుమలనడుమ వెడలుపుతగ్గి ఎక్కువ లోతుగలదియై ఎక్కువ వడితో ప్రవహించును. ఇచట పర్వత పైభాగములు రెండు వందల గజములు దూరముండునటుల మూసిన తావులుం గలవు. వాటిక్రింద కొండవాలె నున్న పర్వతమునుండి ఏడుమైళ్ళు గోరిజగుండా నడచును. ఆగోరిజకు రాజమహేంద్రవరము నలువది మైళ్ళ దూరముండెడిని.

పిదప గోదావరి లంకలం జుట్టికొని పెక్కుపాయలై తిరుగ కలసికొని పోలవరము ప్రక్కగను వీరభద్రస్వామి దేవళముగల పట్టణము ద్వీపముంజుట్టి నడచి, రాజమహేంద్రవరము ప్రక్కంబడి ధవళేశ్వరము, విఘ్నేశ్వరము (తొల్లింటి విజయేశ్వరము)ల నడుమనుండి పెక్కుపాయలుగజీరి నడుమ కోనసీమం బోలిన ద్వీపములు గడచి సముద్రముం జేరును

గోదావరీ (గౌతమీ) నది వైనతేయశాఖ —ఇది గోదావరీనది ధవళేశ్వరపు ఆనకట్టకడ నైనశాఖలలో వశిష్ఠశాఖనుండి చీలి వేఱుగ సముద్రగామి యగు శాఖానది. దీని ప్రశంస బ్రహ్మపురాణము ౧౦౦ అధ్యాయమున గలదు ఈవైనతేయశాఖకు సుపర్ణయనియుం బేరుకలదు.

గోదిహోల్ హాగ్ (Go the whole hog)— "కడవరకు నల్లేపనిచేసి పూర్తి రొనర్పుము ''అనుట కీయుక్తిని వాడుచున్నారు.

తొల్లింటి ఆంగ్లసీమలందు పందిమాంసము విక్రయించుటకు పందిని భాగములుగ కోయుచు కొనవచ్చినవారి కోరికొరిక భాగము చొప్పున విక్రయించుచుండిరట. దానింబట్టి ఈయుక్తి ఏర్పాటుగనైనట. '80'కిబహువచనరూపముకొఱకు త్రాగుబోతులు మొదలగు అవినీతిపరుల కీపేరున

వాడుచున్నారు. ఒకప్పుడిద్దరు సుప్రసిద్ధ మద్యపానాగ్రేసరులు ఒక సారాయి దుకాణమునకేగి ఇద్దరు కలసి త్రావి అంతలో ఒకడు "Now we'll go" అనరెండవవాడు "we will have another and then go" అని ప్రత్యుత్తరమిచ్చి వారించెనట. అట్లె ఇద్దరు త్రాగుచు ఒకడు పోదమనుటయు రెండవవాడు మరిమూరు త్రావి పోవుదమనుచుండుటలతో దుకాణము మూయబడువఱకుండెనపి దుకాణము మూసినపిదప వెడలిపోయిరట దానినుండి యిట్టివానికీపేరు వాడుకయయ్యెను

గోదోహనన్యాయము — క్రతుప్రనాచరించువారు కొన్నిక్రతువులందు పాలకొట్టితో జలములంగాని తేవలసియుండును. అన్నిక్రతువులందట్టి విధియుండదు. ఏదైన నదుకాగ జేయంబడి అది విధియైయుండినకతన నట్టిదానిని వివరించుటయందీన్యాయము వాడుదురు

గోధనగిరి — గోంధ పర్వతమునకీపేరుండెను. దీనిప్రశంస బాణభట్టుని హర్షచరిత్రయందు కలదు.

గోధుమలు చెట్టు — లా. Triticum sativum, Triticum vulgare. ఆంగ్ల. Wheat plant. సం. గోధూమః ఇవియు వరివలెనె భోజన ప్రధాన పదార్థమగుట, దానివలెనే పొలములందు పండు గడ్డిజాతిలోనిది. ఇందు నను తెల్లగోధుమ, ఎఱ్ఱగోధుమ, తోకగోధుమ, అడవిగోధుమ మొదలగు జాతులును, పెద్ద గోధుమ గింజల బాదుజాతియు చిన్నగింజలం బాదుజాతియుం కూడ గలవుగాని దీనిపంటయగు గోధుమలన్నియు సమానముగనె చూడబడుచున్నవి. మరియు ధాన్యమునకువలెనె గోధుమ గడ్డియు పశువులకాహారముగ నిడబడుచుండును. గోధుమలు వరిబియ్యముకంటె ఎక్కువ బలకరములు. విరేచనమును వెడలించు గుణము వీటియందు కలదు. ఉత్తరదేశములందిది ముఖ్యభోజన పదార్థమగుట దీనినందఱికెఱిగియె యున్నారు.

గోధుమవ్యవసాయము — గోధుమలు భరతదేశమందధిక భాగమున ముఖ్యాహార పదార్థముగ గనబడుచున్నది. పదును తనయందు నిలుపుకొనగల బలహీనములుగాని సర్వభూములు దీనికనుకూలములు. మందమశాకత్తులు చేసిన మధ్యరకపు బలహీనపు భూములు సహితము ఉదక స్వాస్త్యముగల్గిన గోధుమపంటకనుకూలించును. బరోడా సంస్థానమునందు, బొంబాయి రాజధానియందు ఉదక స్వాస్త్యముతో గరపభూములందీపంట పండింపబడుచున్నది. గోధుమలతో నితరపంటవేయు పద్ధతి కలదుగాని, అదియంత లాభకారికాదని తెలుచున్నది. ఇది పరిస్థితులననుసరించియు, కాలముననుసరించియు, మూడున్నర లేక నాలుగున్నర నెలలలో పండుపంటగ యున్నది. ఎనబది పౌనుల విత్తులు ఎకరమునకు పట్టును. భూముల ననుసరించి పదిహేనుదినముల కొకతడిగాని వారము దినములకొక తడిగాని నీరిడుచుందురు. పరిశీలనల వలన నొకటిన్నర పౌనులు సూరేకారపు పొడి నొకటిన్నర పౌనుల ఎముకలపొడిగాని లేక ఐగామణుగుల ఆముదపుపుచ్చు, గోధుమ పొలముల కవసరమనియు, యీమూటిలో భూమికేది యవసరమో యెఱిగి వేయవలయుననియు, బలమైనయొండుభూములకు మెరువువేయనక్కరలేదనియు, చెప్పబడినది. పల్లపు పంటకు ఎకరమునకు రెండువేల పౌనుల గోధుమలను ఒకటన్ను గడ్డియు పండుననియు పల్లపు వ్యవసాయమునకు వేయి పౌనుల గోధుమలు ఫలించుననియు పరిశీలనల నుండి తెలుచున్నది. గోధుమలందనేక రకములు

గలవు. అందు ఢిల్లీ ప్రాంతముల పైరుచేయుబడు గుండనన్నఫేద్ గోధుమలును, అయోధ్య ప్రాంత సీమల డౌడి గోధుమలను, డెరాయిస్మాలీఖాన్ ప్రాంతముల నున్న సఫేను గోధుమలును మధ్యరాష్ట్రములలోని తెల్లగోధుమలును చాల శ్రేష్ఠములని చెప్పబడుచున్నవి. ఇంకను మంచి రకములు పెక్కుగగలవు. గోధుమపంటకు రస్టు అనుపేరుగల వ్యాధి గొప్పనష్టముం గల్గించును. చేను పంటకువచ్చు నదనున ఎండలులేక మబ్బులుగా నుంటయు, అకాలపు వర్షములు పడుటయు నీవ్యాధికి కారణములని తలంపబడుచున్నవి. కాని ఈవ్యాధి కాప్లీయనుజాతి గోధుమలకు తాకదని చెప్పుదురు. వేఱొకవ్యాధి స్మట్ యనునది గూడ గలదనియు, విత్తులు పొలములో జల్లుటకు ముందు నూరుతులముల నీళ్ళలో అరతులము మైలుతుత్తము కరగించి అందులో విత్తులనుదడిపి ఎండించి నాటిన నీరోగము పట్టదనియు పరిశీలకు లనుచున్నారు.

గోధూళికాలము— సాయంకాలమున పశువులు మేతనుండి ఇండ్లకరుదెంచుచుండు కాలము. (అభిజిత్తు చూడుడు).

గోనాగ సర్పములు — ఈ మహా

నాగమును ఉత్తరహిందూస్థానమున హామద్ర్యడ్ అనియు, ఆంగ్లభాష యందు Naia Bungarus అనియు పేరులు కలవు వాడుకగా లేకున్నను ఈజాతి పాములకు నాగరాజమనియు, మహానాగములనియు పలుతావు లందునుడివియున్నారు. ప్రపంచమందలి విషసర్పములలో నగ్రగణ్యమనియు, కఱచి విషముం బ్రయోగించునేని పది లేక పదునేను నిమిషములలో మృతికలుగుననియుం జెప్పంబడినది. దీనిపొడవు పదియడుగులనుండి పదునేనడుగుల ఆరంగుళముల దనుక నుండునందురు. అధికబలము, శరీర త్రాణ, బలవత్తరమగు విషముంగలది. బొంబై నగరపు నేచురల్ హిస్టరీ సొసైటీవారి ప్రదర్శనమున నీ జాతి పాము చర్మమొకటి పదునేనడుగుల ఐదంగుళములది కలదు.

గోనాగము కాటునుండి త్రాచుపాముకఱచిన విషముకన్న పదిరెట్లు అధికబలముగల విషమును కాటునకుం జేర్చునని పరిశీలకులు కనిపెట్టిరి. ఇట్టి ఘోరవిషమును పరిహరింపగల శక్తి బర్మాదేశపు టడవులలో నుండు నొక వృక్షముయొక్క బెరడునందుకలదని తెలిసెడిని. డాక్టరు నికోల్సను బర్మాదేశపు హామద్ర్యడ్ (గోనాగ) సర్పమొక పాములంబట్టువానిం గఱచెననియు, అయ్యది పదియడుగుల పొడవుగల బలమైన గోనాగమనియు, ఆ పాములవాఁడా కాటును సరకుగొననట్లే ఏదో చెట్టుపై బెరడును నోటవైచుకొని నమిలి మ్రింగుచు దాని నాకాటు తావున రుద్ది, తోడనే తన ప్రయత్నమును వీడక నా పామునుంబట్టు ప్రయత్నము సాగించుచుండెననియు వ్రాసియున్నారు. గోనాగసర్పపు కాటు నుండి కల్గు మృతిని ఒక గొప్ప వైద్యపుంగవుఁడు పరిశీలించి ఇట్లు తెల్పెను.

"There is first a feeling of intoxication, then a creeping paralysis sets in commencing at the legs, mounts to the body, finally to the head. Breathing becomes increasingly difficult and finally impossible. A convulsion usually heralds the cessation of respiration, but the heart may on beating for a minute or two longer".

ఈ గోనాగసర్పవిషముంగూర్చి పరిశీలనలొనర్చిన వేఱొకయాంగ్లవైద్యశాస్త్రవేత్తభరతదేశపు సాధారణపు త్రాచుపాముల Venom నుండి చేసిన Anti-serum తో ఇంజక్షను ఇచ్చినచో

కాచుపాముల విషదోషమును హరింపజేసి జీవింపగల్గునగుంగాని గోనాగ దష్టమునందు కొంత కాలము ఇంచుక జీవనమును పొడిగించుంగాని చావు తప్పదని వ్రాసియున్నాడు. గోనాగవిషములకు ఏంటిసీరమ్ ట్రీటుమెంటు పనికిరాదట.

ఈ మహానాగములు హిమాలయ పర్వతారణ్యములందు, అస్సాముదేశమునందు, దక్షిణ ఇండియా దేశమున కొలందిగను, చీనాదేశపు దక్షిణభాగములందు, బర్మాదేశము వేత్సేఖు సీమలందు, అరణ్యములందు, మలయా, ఫిలిప్పైను ద్వీపములందు కానవచ్చుచుండును. దీనికి గోప మధికము. సాహసమెక్కువ అకారణముగ బాధించునది. పాము నాలుగడుగుల ఎత్తువరకుం గూడ పడగ నెత్తగల బలముగలది చెట్లనెక్క గలది నీటంబడి ఈదగలది. ఇతరజాతి పాములం గూడ తినివేయును.

జనవరి ఫిబ్రవరి నెలలలో జోడుకట్టునని యు, మే, జూను మాసములందు దాదునాగము లీని గ్రుడ్లు పెట్టునని యు పరిశీలకు లనుచున్నారు. (గోనాగక్షేత్రము చూడుడు).

గోనాగ క్షేత్రము — పంజాబు దేశమున లూడియానా మండలమున లూడియానా నుండి ౧౭ మైళ్ల దూరమున చప్పార్ అను గ్రామమునందు గల సుబ్రహ్మణ్యక్షేత్రము. నార్త్ వెస్ట్రన్ రెయిల్వే యందు చప్పార్ స్టేషను కలదు.

ఇట దేవాలయములోనుండి చల్లని గాలి వచ్చుచుండును. అద్దానిని గోనాగముయొక్క ఊపిరిగాలి యనెదరు. ఇట నొక గొప్ప యాత్ర జరుగును. లక్షమందిజను లేతెంతురట. (గోనాగ సర్పము చూడుడు).

గోనియోమేటర (Goniometer)— మూలలను(Angles) కొలచుటకైన పరికరము.

గోపక పురము (గోవా) — గోపకవన రాష్ట్రము చూడుడు.

గోపకవనము — పశ్చిమ సముద్ర తీరమున గల పోర్చుగీసు గోవాపరిసరారణ్యము నకు పేరు. గోవా అను పేరు లేక గావో అను పేరు దీనినుండియే కల్గెనని తలంపబడు చున్నది.

గోపకవనరాష్ట్రము లేక గోవవన రాష్ట్రము — ఇదియు పరశురామక్షేత్ర మనంబడిన సప్తకొంకణముల హద్దులలో నొకప్పుడు పేరంబరగిన రాజ్యము. దక్షిణకొంకణమున ఇప్పటి పోర్చుగీసు గోవా పరిసర దేశముగ పోల్చుచున్నారు గోవాపురమును గోపకపురము లేక గోపకవనపురము నని వాడుచుండిరట అది మారి నానాంటికి గోవా లేక గావో యైనదట. ఇక్కాలమున గొప్ప రేవుపట్టణముగ నున్నది. దీనిందొల్లి కాదంబనృపతులు పాలించిరి. గోవా పట్టణమునకెదురుగ సముద్రమునందొక ద్వీపము కలదు. దానికిందొల్లింటిపేరు దీపవతి యనియో లేక ద్వీపవతి యనియో నుండెనట ఇప్పుడు దివార్ అని వాడుటకలదు. పోర్చుగీసుభాషను ద్వీపమునకు నార్వెమ్ అనియు, అందున్న పట్టణమునకు పాంజిమ్ అనియు పేరులుకలవు. అందుపోర్చుగీసు ప్రభుత్వకార్యాలయములున్నవి. మఱియు నాద్వీపముయొక్క ఉత్తరపుకొనను సప్తమహర్షి ప్రతిష్ఠితమని చెప్పంబడుచున్న సప్త కోటీశ్వరమహాదేవ దేవస్థానము కలదు.

గోపన గోత్రము — కుండినగణము చూడుడు.

గోపరాష్ట్రము లేక గోపరాష్ట్ర దేశము — బొంబైరాజధాని నాశికజిల్లా యందు ఇగాత్పురి పట్టణప్రాంతదేశమని పోల్చు

చున్నారు. మహాభారతము భీష్మపర్వము ౯ అధ్యాయమున దీనిప్రశంస కలదు.

గోపవన గోత్రము – ఆత్రేయగణము చూడుఁడు.

గోపవన్య గోత్రము — ఆత్రేయ గణము చూడుఁడు.

గోపాచలము (గోపాద్రి) — రోహితాస్ పర్వతమునకు గ్వాలియరు కోటయున్న కొండకు కాశ్మీరములోని శ్రీనగరముకడనున్న తఖ్తి సులేమాన్ కొండకు నిమధ భూమి (నార్వాత్ సెంట్రలిండియా) లోని గోశృంగ పర్వతమునకు ఈపేరు వర్తించెడిని. గోశృంగ పర్వతప్రశంస మహాభారతము సభాపర్వము ౩౧ యందు కలదు. రోహితాస్ పర్వతమునకు గోపాద్రి యని పేరు. కాశ్మీరములోని శ్రీనగర పరిసరములనున్న తఖ్తిసులైమాన్ పర్వతమునకు గోపాద్రి యనిపేరు. శంకరాచార్య పర్వతము చూడుఁడు. గ్వాలియర్ కోటయున్న పర్వతమునకుం గోపాద్రియనిపేరు. ఇప్పుడు తఖ్తిసులేమానని బడుచున్నది.(సాదిమానపర్వతము చూడుడు). దీనిప్రశంస దేవీపురాణము ౭౫ యందు కలదు.

గోపాయన గోత్రము—వశిష్టగణము చూడుఁడు.

గోపాయన గోత్రము — వాధ్ర్యస్వ లేక మిత్ర యువగణము చూడుఁడు.

గోపాల కుండము (గోల్కొండ)- తొల్లింటి కాలకుండపురము చూడుఁడు.

ఇది విద్యారణ్య స్వామి (మాధవాచార్య) జన్మస్థానము. ఒకప్పుడు నైజాం రాజ్యపు రాజధానియై యుండెను. ఇట నొక వజ్రముల గని యుండె నందురు. హైదరాబాదున కారు మైళ్ల దూరము.

గోపాలకృష్ణ గోకలే — దేశ సేవా పరాయణుఁడగు నీమహనీయుఁడు క్రీ. శ. ౧౮౬౬ సంవత్సరమున బొంబై రాజధానిరత్నగిరి మండలమున చిప్లను తాలూకాకుం జేరిన యొక చిన్న పల్లెగ్రామమున బీదలగు మహారాష్ట్ర కుటుంబమున జన్మించెను

ఈయన తండ్రి ఈయన పదుమూడవ యేటనే మరణింప, జ్యేష్ఠ సోదరుండగు గోవిందరావీతనిని పెంచి విద్య గరపెను. గోకలేగారు క్రీ. శ. ౧౮౮౪ లో పట్టపరీక్షలోఁ గృతార్థులైరి. అత్తరుణముననే ఆకాలపు పూనాలోని పెద్దలచే స్థాపింపఁబడిన దక్కనువిద్యాసంఘమున యావజ్జీవ సభ్యుఁడై దాని కనుబంధముగ స్థాపింపఁబడిన పూనాఫెర్గుసన్ సర్వకళాశాలయం దుపాధ్యాయ పదవింబడసి తన యభిమాన విద్యలగు అర్థశాస్త్రము, చరిత్రలు బోధించుచు పదునెన్మిది సంవత్సరములు గడపెను. దాని పద్ధతుల మేరకు నెలకు డెబ్బదియైదు రూప్యముల సంబళముఁ గైకొనుచు నిరువది సంవత్సరములు ఆ యుద్యోగము నందుండి నెలకు ముప్పది రూప్యములు ఉపకార వేతనము గైకొనియెను. ఈ మహనీయుఁడు శలవులక్రింద కాలము వ్యర్థము చేయనందున పదునెన్మిది సంవత్సరముల నాటికి అనగా ౧౯౦౨ నాటికి రెండు సంవత్సరములు శలవు తీసికొన సావకాశమున్న కాలము కలసి వచ్చుటచే నిరువది వత్సరము లైనట్లు భావింపఁబడి ఉపకార వేతన మొసంగిరి. నాఁడాదిగ దేవసేవా పరాయణుఁడాయెను.

కాలేజి యందున్న కాలముననే ౧౮౮౭ సంవత్సరము నుండి పూనా సర్వజనసభా కార్యదర్శియై వారి త్రిమాస పత్రికకు సంపాదకుఁడై నడపు చుండెను. 'సుధాకర' యను పత్రికను

నడపుచు నాల్గు సంవత్సరములు సంపాదకుఁడై యుండెను.

పిదప ౧౮౯౦బై రాజధాని సంఘమునకు కార్యదర్శియై నాల్గు సంవత్సరములు సేవ యొనర్చెను. ౧౮౯౭ సంవత్సరమున వెల్బీకమీషన్ ఎదుట సాక్ష్యమీయ నింగ్లాండున కేగి గావించిన ప్రబోధము దేశమంతయువ్యాపించి ప్రఖ్యాతి నించెను.

షోలాపూర్ నాశిక మండలముల ప్రతినిధిగా బొంబై శాసన నిర్మాణ సభకు ౧౮౯౯ సంవత్సరమున సభ్యుఁడాయెను. పిదప ౧౯౦౨ సంవత్సరమున వైస్రాయిగారి చట్టనిర్మాణ సభా సభ్యుఁడై ౧౩ సంవత్సరములు మహోపకార కార్యము లొనర్చెను

ఈయనకు క్రీ. శ. ౧౯౦౪ సంవత్సరమున సి. ఐ. ఇ. బిరుద మీయఁబడినది. ౧౯౦౫ సంవత్సరమున సర్వెంట్సాఫిండియా సొసైటీని స్థాపించి తానందు ప్రథమ సభ్యుఁడై యావజ్జీవ సేవ యొనర్చెను. ఈమహామహుఁడు భారత దేశోద్ధరణమున కింగ్లాండున కేగి యనేకపర్యాయములుచేసిన సేవవలనఁగల్గిన మహోపకారములు, అసంఖ్యాకములు ఈమహాత్ముఁ డెప్పుడును తన బోధల వలన దేశమును కడగండ్ల పాల్జేసిన దేశోద్ధారకుఁడు గాఁడు, ప్రజా నాయకుఁడనని తా నెప్పుఁ డనుకొనలేదు.

౧౯౦౫ సంవత్సరమున కాశీలో జరిగిన దేశీయ మహాజనసభ కగ్రాసనాధిపతి యాయెను. రాయల్కమీషన్ సభ్యుఁడాయెను. నిరతము దేశ సేవయందే గడపి దేశ సేవాసంఘ కార్యాలయమున క్రీ. శ. ౧౯౧౫ ఫిబ్రేవరి ౧౯ తేదీని పగలు పదిగంటలకు ప్రాణములు విడచెను. ఈయన కిర్వురు కుమార్తెలుండిరి. కుమాళ్లు లేరు. భార్యకొంతకాలము క్రిందటనే గతించియుండెను. (సర్వెంట్సాఫిండియా సొసైటీ చూడుడు).

గోపాలనృపతి — మగధదేశమేలిన పాలవంశ నృపతి. (మగధరాజ్యము చూడుఁడు.) ఈతనిసుతుఁడు ధర్మపాలనృపతి.

గోపాలి గోత్రము — పరాశరగణము చూడుఁడు.

గోపాలుని సింగయకవి — ఆంధ్ర కవులలో నాధునికులందు పరిగణింపబడినవాఁడు. నియోగి బ్రాహ్మణుఁడు, మౌద్గల్యసగోత్రము, కర్నూలు ప్రాంతనివాసి యని తోఁచెడిని. తండ్రి పేరు వీరరాజు, తాతపేరు భాస్కరుఁడు.

భారవికృతమగు కిరాతార్జునీయమును పద్య కావ్యముగ రచించి, అహోబలనృసింహస్వామి కిం గృతిసమర్పించెను.

గోపి గోత్రము — పరాశరగణము చూడుఁడు.

గోపీనాథము వేంకటకవి — ఆంధ్ర కవులలో నాధునికులందు పరిగణింపఁబడినవాఁడు. వెలనాటి బ్రాహ్మణుఁడు, కావలిపురముకడనున్న లక్ష్మీపుర గ్రామము నివాసము, వెంకటగిరి సంస్థానమున నాస్థానకవిగా నుండినవాఁడు, పెక్కు గ్రంథముల రచించినవాఁడు, భాస్కరరామాయణాదులను మూలానుసారముగను, వాల్మీకి రామాయణ మంతయు పద్యములుగ రచించిన వాఁడు, బ్రహ్మకైవర్తపురాణములోని శ్రీకృష్ణ జన్మఖండమును, శిశుపాలవధ, భగవద్గీతాశాస్త్రము మొదలగు పద్యకావ్యము లెన్నిటినో రచించినవాఁడు, ఈయనకు వెంకటగిరి వారగ్రహార మిచ్చిరట.

గోపీచందనము - సుద్దమట్టి చూడుఁడు.

గోపుచ్ఛయతి — ఇది సంగీతశాస్త్రపు యతిగాని కవిత్వసంబంధముకాదు. (యతిప్రాణము చూడుఁడు).

గోపుచ్ఛాగ్రము — శాఖాగ్రములు చూడుడు.

గోపోదంతి గోత్రము — ఉప మన్యుగణము చూడుడు.

గోబలీవర్ధన్యాయము — ఆవులు ఎంబోతు న్యాయము.

గోబాలమఖాలీపుత్రస్వామి — బౌద్ధభిక్షువు. అంబలత్తికావన (ఇప్పటి ఖాగ్మతీ గ్రామ) నివాసి. ఇది నాలంద విశ్వవిద్యాలయ ముండినతావు. ఈయనయే అజీవక బౌద్ధమత శాఖానిర్మాత. (మగధదేశము చూడుడు).

గోబీఎడారి — చీనారాజ్యములోని మంచూరియా దేశమునందున్న గొప్పఎడారి. దీనిని షామోఎడారి యనియు నందురు. ఎడారియందు హాన్హాయ్ అనంబడు పెద్దదియగు పల్లపు ప్రదేశము కలదు. అద్దానియం దొకప్పుడు నీరుండి ఎండి పోయెనట. హాన్హాలనిన ఎండిపోయిన సముద్రమని యర్థము. (మంగోలియా దేశము చూడుడు). సముద్రపు నీటిమట్టముపై ౪,౦౦౦ అడుగుల ఎత్తుప్రదేశమునందున్న ఎడారి. 3,00,000 చతురపుమైళ్ల వైశాల్యముండునందురు. ఇందు కప్పఁబడిపోయిన పట్టణముల ఆనవాళ్లుంట నిది యొకప్పుడు జననివాసభూమిగా నుండెనోపునని అనుమానించుచున్నారు. దీనిసంగతి సరిగాఁ దెలియరాదు.

గోభానుఁడు — అత్రి సంతతి, చంద్ర వంశపు క్షత్రియుఁడు, తండ్రి పేరు వహ్ని, కుమారుఁడు కరంధముఁడు.

గోభిల గోత్రము — శాండిల గణము చూడుడు.

గోమంతగిరి — పడమటి కనుమ (Western Ghats) లేక సహ్యాద్రి యందొక శిఖర

మునకు గోమంతగిరి యని పేరు. ఇట శ్రీకృష్ణ బల రాములు జరాసంధుం జంపి రని హరివంశము ౪౨ యందు చెప్పఁబడినది. ఇట గోరక్షశిరముకలదు. అది గోమంత పర్వతములోనిది. ఇది గోమంత దేశములోని దని (గోవా దేశము లేక కొంకణదేశము) పద్మపురాణము ఆది ౬ యందు చెప్పఁబడినది. బొంబై రాజధాని ఉత్తర కన్నడ జిల్లా.

ఇంకను గుజరాతులోని రైవతక పర్వతమునకును గోమంతమని పేరు కలదని మహాభారతము సభాపర్వము ౧౪ అధ్యా. చెప్పఁబడినది.

గోమతి—అయోధ్య రాష్ట్రములోని లక్నో నగరము ప్రక్కగ ప్రవహించు గోమతీ (ఇప్పటి పేరు గుంతీ) నదింగూర్చి రామాయణ అయోధ్య కాండము ౪౯ అధ్యాయమున ప్రశంస కలదు.

మఱియు గోదావరి (గౌతమీ) నది జన్మించు తావున నినదికి గోమతీ నది యనిపేరు. శివ పురాణము ౧-౫౪ యందు చెప్పఁబడినది. గుజరాతునందు ద్వారక పట్టణము కడ ప్రవహించు నది కీపేరు గలదని స్కాందపురాణ అవంతీ ఖండమున ౬౦ యందు గలదు. మాళ్వ దేశమున చంబల్ నదియొక్క ఒక శాఖానదిపేరు కల దని మేఘసందేశము ౧-౪౭ యందు కలదు. ఇంకను అఫ్ఘను స్థానమున గోమాల్ నదికిని, పంజాబు నందలి కాంగ్రా జిల్లాలోని ఒక నదికిని తొల్లింటి పేరులని తెలియుచున్నది.

గోమతీ ద్వారక—ద్వారకలు చూడుడు.

గోమయపాయస న్యాయము—ఆవుపేడయు, ఆవుపాలును ఆవునుండియె వచ్చుంగాన రెండును సమమేనని వాదించు అసందర్భపు వాదనంబోలిన వాదన కీన్యాయము వర్తించెడిని.

గోమాయన గోత్రము — నిధృవ గణము చూడుఁడు.

గోమాల్పాస్ మార్గము — ఖైబరు పేస్ చూడుఁడు

గోమహిషీ న్యాయము— ఆవునకు, గేదకు స్నేహపు కలయిక యుండదు. అట్లని విరోధభావమును ఉండదు.

గోముఖ పర్వతము — రుద్ర హిమాలయమునకుం జెందిన గంగోత్రికడ నున్న పర్వతభాగము. (గంగానది చూడుఁడు).

గోముఖ వ్యాఘ్రము — తన క్షేమమునే కోరెడి మిత్రునివలెనే నటించుచు కుటిలాలోచనల వలన ఘాతకానర్పజూచు దుష్టుని కీపేరుసామెతగావాడుచుందురు. గోవుముఖముతో నున్న పులియని యర్థము.

గోముఖుఁడు—శాకల్యుని శిష్యుఁడు.

గోమూత్రగోత్రము — శాండిల గణము చూడుఁడు

గోమేధికము — గోమేధికము నవరత్నములలో నొకటి. ఆంగ్ల. Agate అనిపేరు. సం గోమేదః, గోమేదకం అని పేరులు. గోమేధికమునందు జాతిభేదములు పెక్కులు కలవు. కాని వాటికిఁ బేర్లులేవు. ఇది వజ్రమంత స్వచ్ఛముగ లేకున్నను కొంతవఱకు స్వచ్ఛతం గల్గియుండుండి ఆంగ్ల విద్వాంసులు గోమేధికమును Quartz జాతికిం జేర్చిరి. ఈమణి ఆభరణములందు బిగించుదురు ఇాకను గొప్పవారి ఇండ్లయందు గోమేధికముతో చేయఁబడిన కల్వములు, చిన్నగిన్నెలు, చిన్నపాత్రలు మొదలగునవి చేయించి వాడుదురు. బంగారమును తీగలుగ సాగదీయు నొకపనిముట్టునందు మధ్యభాగపు ప్రధానావయవముగ నీగోమేధిక రత్నమమర్పఁబడి యుంట నాపనిముట్టునకే అగేట్ అని పేరయ్యెను. అగేటనునదము ఆంగ్లభాషకు అమెరికాదేశపు పదమై చేరినదిగ జెప్పఁబడినది. ప్రాశ్చాత్యులకు జూన్ మాసపు జన్మకాలమణిగను, ఆరోగ్యమును, దీర్ఘాయువును సూచించు రత్నముగను గోమేధికము దనరారుచున్నది. లాటిన్ భాష యందు గోమేధికమునకు Achates అనిపేరు. సిసిలీ ద్వీపమున నీపేరుగల నదియొద్ద నీరత్నము తొలుత వారికి గనబడినకతమున పాశ్చాత్యులీ నామమిడిరట అనాదిసిద్ధమైన గోమేధికనామము దాని స్వచ్ఛతనుండి గల్గియున్నది.

గోమేధికము Chalcedoney అనియు దీనియందు అనేక రకముల Silicas కలవనియు ఆంగ్లపండితులనెదరు. ఆయుర్వేద వైద్యులు. గోమేధికమును శాస్త్రయుక్తముగ భస్మముఁజేసి ఉపయోగింతురు. లోనికిచ్చిన కామిలరోగము, జ్వరములు, దగ్గులు, పాండురోగము, పైత్యము, ఒగరుపు, క్షయరోగము, వాతరోగములు నివారణమగునని చెప్పఁబడినది.

గోయ ల్వాల్ క్షత్రియులు — చౌహానులు చూడుఁడు.

గోరంటచెట్టు (గోరింత, గోరింట) —లా Lawsonia alba. ఆంగ్ల. Henna plant.

గోరింత ఆకు నూరి ఆడపిల్లలు అల్లతదియు, ఉండ్రాళ్లతదియుల పూర్వదినముల సాయంకాలము చేతి, కాలివ్రేళ్లయందు పెట్టుకొందురు. పూదోటలందు బాటల ప్రక్కను కంచెలుగ వేయుదురు. ఈజిప్టు దేశమున గోరింతలందు శ్రేష్ఠమైన జాతి యొకటికలదు. అద్దాని పూవులు మిగుల సువాసన గలవి. వాటి నాదేశమున నమ్మువారు స్వర్గీయ పరిమళమని యరచుచు నమ్మెదరు. దీని చెక్క కషాయము పైనరాసిన కాలిన పుండ్లు, నోటి పుండ్లు, చిడుము, గజ్జి మొదలగు చర్మరోగములు

మానును. ఆకునూరి పైనవేసికట్టిన పైపుండ్లు మానును, తలనొప్పి నిమ్మళించును, పుప్పిగోళ్లు మానును, గోళ్లు ఒలముగ పెరుగును, తల వెంట్రుకలు దృఢపడును, గ్రంథులు, గాయములు మాన్పట్టును, వాపులు తీయును.

ములుగోరింటచెట్లు దీని పేరున బరగుచున్నను దీని జాతివి కావు. వాటి ప్రత్యేక స్థానము లందు వాటి నెఱుంగ వలయును.

గోరంటుకులగోత్రము — కురటకుల చూడుఁడు.

గోరంతవుంటే కొండంతచేసినట్లు ఆంధ్రలోకోక్తి.

గోరఖ్పూరుజిల్లా — గోరక్షకపుర మందు గోరఖ్పూరునగరము ప్రధానస్థానము. (ఆగ్రా ప్రోవిన్సు చూడుఁడు).

గోరథ గోత్రము — ఉపమన్యు గణము చూడుఁడు.

గోరక్షాసనము— యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన ఆసనములలో నొకటి. తొల్లి గోరక్షనాథయోగి యభ్యసించి యోగసిద్ధింబడసినకతన నా మహనీయునిపేరం బరగనాయెను. గోరక్షనాథుఁడను పేరంబరగుచు నా మహాయోగి ఉత్తరహిందూస్థానమున నేఁటికిని పూజింపఁబడు చుండుట గాననయ్యెడిని.

గుదస్థానమునకు పైభాగమును, అండము లకు క్రిందిభాగమును సీవనిస్థానమందురు. ఆసీవని స్థానమున కిరుదెసల రెండుకాళ్ల మడిమ లుంచి మడిమలు ముందునకు, వ్రేళ్లు వెనకకుండునటుల పాదములం దిరుగవైచి, పాదములం జోడించి రెండు చేతులను వెనుకవైపున ద్రిప్పి జాలంధర బంధమును ముక్కుకొనచూపులను నిలిపియుండు టకు గోరక్షాసనమనిపేరు. దీని యభ్యాసమున సకలరోగనాశనమై స్వప్నములు నిలచిపోయి ఆరోగ్యము స్థిరపడునని చెప్పఁబడినది.

గోరాత్రి త్రయోదశి — భాద్రపద శుద్ధ త్రయోదశి. ఘూర్జరదేశమున గోరాత్రివ్రత మొనర్చు వ్రతదినము. (పండుగలు చూడుఁడు).

గోరాష్ట్ర కొంకణము — సప్త కొంకణములలో నొకటి; చూడుఁడు. (కొంకణ దేశము చూడుఁడు).

గోరాష్ట్రదేశము—తొల్లి గోకర్ణమొక ద్వీపమై యుండెననియు, అది గోరాష్ట్ర దేశమనియు నచటివా రనెదరు. స్నాన సంకల్ప మున అట్లే చెప్పుచున్నారు. ఇది సప్తకొంకణము లలో నొకటి. పరశురామక్షేత్రము గోకర్ణము ప్రధానస్థానమైయుండెను. ఇది ప్రసిద్ధ శివ క్షేత్రము. సింహళద్వీపమేలిన రావణభూపతి కైలాసమునుండి తెచ్చిన శివలింగమిట ప్రతిష్ఠింపఁ బడినదని స్థలపురాణమునఁ జెప్పఁబడినది. బొంబై రాజధాని కర్వార్ (ఉత్తర కన్నడ) జిల్లా కుంతా తాలూకాలోనున్నది

ఈపురముగుండా తామ్రగౌరియను పేరుగల చిన్ననది ప్రవహించుచు నిట పశ్చిమసముద్రముం జేరుంగాని, ఇక్కాలమున నీరరికట్టంబడి పొలము లకుం గొంపోబడుట నదియందు సముద్రపునీరు కొంతకలసినగాని, నదిగాలేదు. ఇటఁగల శతశృంగి పర్వతముపై పెక్కు ఋష్యాశ్రమపు తావులు, గుహలు కలవు. పాదమున శ్రీరాముఁడు తొల్లింట వసించిన గుహయు, రామతీర్థమను జల ధారయుఁ గలవు. ఇచట మహాబలేశ్వర శివ లింగము సుప్రసిద్ధము. దీని ప్రశంసలు మహా భారతము ఆది ౨౧౭ యందునను, శివపురాణము 3-౧౫ యందునను కలవు.

గోరీ వంశము — మహమ్మను గజనీకించిదప క్రీ. శ. ౧౧౭౫ మొదలు ౧౨౦౬

పర్యంతము ఢిల్లీ, అజ్మీరు, కనూజ, బీహారము, బాగాళముల మహమ్మదీయ రాజ్యముల స్థాపించినవాఁడని చెప్పఁబడినవాఁడు మహమ్మద్ గోరీ. ఈతఁడు చంపఁబడి బలాత్కార మరణము పాలాయెను. ఈతనికింబిదప నీతని బానిస కుతుబుద్దీన్ క్రీ. శ. ౧౨౦౬ లో సింహాసన మెక్కెనట.

గోరుచిక్కుడు చెట్టు — లా Dolichos faboeformis. దీని కాయలు భోజనపదార్థము. వీట్లను చేతి గోరులతోఁ చిక్కుముక్కలుగఁ జీరి వాడుదురు గాన గోరుచిక్కుడు అని పేరుకల్గెను. పైత్యము, అజీర్తి, కడుపుబ్బులను రేపును. గుల్మంకు దీనికి విరుగుడందురు.

గోరుచుట్టుపై రోకటిపోటు — ఆంధ్రలోకోక్తి.

గోరోచనము — దీని కాంగ్లమున Biliary calculus of Cow or Ox అనెదరు. గోరోచనము వార్థక్యమున కడవలకుం బ్రతికి నైసర్గికపుమృతినందిన పసుగవ్యమున నుండు పైత్యపుతిత్తియం దుండునది దీనికి సంస్కృతపు పేరులు గోపిత్తా, గోపిత్తజా, గోమతీ, గోరుచీ, గౌతమీ, గౌరీ, గ్రహాంశహా, గోరోచనా. పైత్యము, కాకిజేసి, విషదోషము హరించుననియు, వీర్యవృద్ధిం గల్గించుననియు, అజీర్ణము, వాతము నివారించుననియు, పిల్లల జలుబులు, జ్వరములు, దగ్గులు మాన్పుననియు, నీళ్లనరగదీసి పైపూసిన పాము, తేలు విషముల విరుచుననియు, వెన్నతోఁగాచి పైమర్దనచేసిన పట్లుతప్పిన కీళ్ళకొననలజాగి తిరిగ బలమొసంగు ననియుం జెప్పఁబడినది.

గోలకొండ దుర్గము (తొల్లింటి పాలకొండ) — ఆదిని గోపాలుండను నొక యోగి ఇప్పటి గోల్కొండ దుర్గముండిన గుట్టయందొక గుహలో వసించుచు యోగసాధన క్రియలు నెరపుకొనుచుంట నాగుట్టకు (కొండకు) గోపాలుని కొండయని వాడుకకల్గెను. అది రానురాను గోపాలకొండగ వాడుకయందే క్లుప్త రూపమునంది మరికొంతకాలమున కికను "పా" యక్షరము కూడ లోపింప వాడుకయందు గోలకొండయాయెనని అచ్చట నొకప్రతీతికలదు.

దీనికిం దార్కాణముగ నాకొండయందేగల యొక గుహను అందువసించు కొందఱు హిందువులజూపుచు నాఁటినుండి నేఁటికిని ఆ గుహ హిందువుల వశమందే యున్నదనియెదరు. ఆ తావుయొక్క ప్రాముఖ్యతం గుర్తించియేమొ వరంగలు పట్టణమున రాజ్యమేలుచుండిన యప్పటి త్రిలింగ భూపతి తన సైన్యము నొకటి యుటనుంచ నొక మట్టికోటం గట్టెననియు, నది రాజకీయ కారణములచేరకు గుల్బర్గ బహిమనీ సుల్తాను మహమ్మదుషాకు క్రీ శ. ౧౩౬౪ లో వశపఱ్పంబడెననియుఁ జెప్పంబడినది.

ఈ బహామనీరాజ్యము క్రీ. శ. ౧౩౪౭ మొదలు ౧౫౨౫ వఱకు నుండినది (అనగా ౧౭౮ సంవత్సరములు) గాన గోలకొండ మట్టికోట బహామనీ ప్రభుత్వమునకు దాని ప్రారంభ దశయందే సమర్పితమైనదిగ మనసునందుంచు కొనఁదగును. ఈ బహామనీరాజ్యము రెండవ అల్లాయుద్దీన్ బహామనీసుల్తాను పాలనమున ౧౪౩౭ నుండి బలపడి గొప్ప యుచ్చదశ ననుభవించెంగాని పిదప నచిరకాలముననే భిన్నమై యైదు వేర్వేఱు మహమ్మదీయ రాజ్యములుగ చీలిపోయెను. అందు గోల్కొండ కుతుబ్షాహీ రాజ్యమొకటి.

అక్కాలమున గోల్కొండయందు రాజప్రతినిధిగ నుండిన క్వాలికుతుబ్షాహి ౧౫౧౨ లో స్వతంత్రతగా తానే గోల్కొండసుల్తాన్ (నవాబు)

ని ప్రకటించుకొనెను. తోడనే తన రాజధానిగ గోల్కొండ మట్టికోటను రాతితో కట్టి బలపఱచెను. అతఁడు ముప్పది సంవత్సరములు (౧౫౧౮ సెప్టెంబరు దనుక) అజేయుఁడై రంజకముగ రాజ్యమేలుచు నాదినమున మశీదునందు ప్రార్థించుచుండుతఱి నాతని జ్యేష్ఠపుత్రుఁడు జంషెడ్కూలీ కుతుబ్షాహి తన సేవకుండగు మీర్మహమ్మద్హమేదాని యనువానిచే (కొంబది సంవత్సరముల వృద్ధుండగు) తుండ్రింజంపించి మశీదునుండియే గోరిలోని కనిపెను.

పిదప జంషెడాలీ ప్రభువయ్యెంగాని (రెండవ సుతుఁడగు) ఈతని తమ్ముఁ డిబ్రహీం గర్భవిరోధిగ నుండెను. క్రీ. శ. ౧౫౫౦ లో నీతని యకస్మాన్మృతికిఁబిదప నెలలబాలుండగు నీతని సుతుని సింహాసనముపై నుంచిరి. అతని పేరు సుబాన్కూలి కుతుబ్షాహి. ఇబ్రహీం కోటంజొరంబడి యాక్రమించి తాను సింహాసనమెక్కెను. (ఇది ౧౫౫౦) ఈ ఇబ్రహీముకూలి కుతుబ్షాహి ముప్పది వత్సరములు రాజ్యమేలి ౧౫౮౦ లో మృతినొందెను. ఈతని శాసన మొకటి గోల్కొండ దుర్గపు మక్కీదర్వాజాపై నున్నది.

ఈతనికింబిదప నీతని మూఁడవ కుమారుఁడు మహమ్మదాలీ కుతుబ్షాహి రాజ్యమునకు వచ్చి గోల్కొండ కైదుమైళ్ళదూరమున మూశీ నదీతీరమందున్న భాగ్యనగరమున నొకదుర్గముం గట్టి కొన్నిభవనములను నిర్మించి తన రాజధానిగ జేసికొనెంగాని గోల్కొండను వదలక పటంగుఱించు చుండెను. గోల్కొండ జలవాయువులోష్ణమున నిరుకై అనారోగ్యవంతములుగు దానికొలకొట్టు చేయుచలసివచ్చెనని చెప్పంబడినది. ఈతండే (హైదరాబాదునందలి) చార్మినార్ కట్టించెనట. జామామశీదును ఈతండే కట్టించెనని శాసనమున్నది.

ఈతని కోర్కెమేరకతని యనంతరము మేనల్లుఁడగుసుల్తాన్మహమ్మదు రాజ్యమునకువచ్చెను. అతనికింబిదప నాతని సుతుం డబ్దుల్లాకూలీ కుతుబ్షాహి సింహాసనమెక్కెను. ఇది ఢిల్లీయందు మొగలాయి చక్రవర్తి యౌరంగజేబు పరిపాలన కాలము.

ఈయబ్దుల్లాకడ ప్రధానమంత్రిగ నుండిన మీర్జుమ్లా తన సుతుని కొక రాజ్యముం గూర్చు నుద్దేశముతో ఔరంగజేబు చక్రవర్తికి లోనై యాయనకడనుండి యొకలేఖం గొనివచ్చి యబ్దుల్లానవాబున కందిచ్చెను. దానింగాంచి యిది కుట్రగానెంచిన యబ్దుల్లా మీర్జుమ్లాను జైలునందు నిర్బంధించెను. ఆవార్త యౌరంగజేబున కెఱుకయై గొప్ప సైన్యముతో తన సుతుండగు మహమ్మదుమజీమ్ (రాకొమరుని) సైన్యాధిపతిగ నొనర్చి యబ్దుల్లాపైకి పంపెను. అప్పటికి అబ్దుల్లా నవాబు గోల్కొండదుర్గమునాదుండ మొగలై సైన్యములు భాగ్యనగరము (పిమ్మట హైదరాబాదు) నాక్రమించుకొనియెను. తోడనే చక్రవర్తియగు ఔరంగజేబునకు యబ్దుల్లా తనకుమార్తె నిచ్చి కరిణయమొనర్చ రాజీయయ్యెను. భాగ్యనగరమున చక్రవర్తియొక్క ప్రతినిధి యుండుట కంగీకరింపుతో తిరిగి అబ్దుల్లావశ మొనర్పంబడియెను. మరియు నాతండు ౧౬౭౨ లో మృతినంద నాతనిమేనల్లుం డగు అబూల్హాసన్ గోల్కొండ నవాబాయెను. అక్కాలముననే భాగ్యనగరమును హైదరాబాదు నామధారిగ మార్పునందెను.

ఈ అబుల్హుస్సేనునవాబునకే తానీషా యని వాడుకనామ ముండెను. తానీషా యనిన కులాసా పురుషుండని యర్థమట. పిదప నీపేరే ఆంధ్రు

లందు కానీషాగా మారిపోయెను. గోపన్న రామదాసుగారు భద్రాచలం దేవస్థానపు కట్టడములను సర్కారు బొక్కసమునుండి కట్టించిన కథకాలపునవాబ్ తానీషాయే. సర్వదా ఒమార్ ఖయ్యామ్ కవివరుని కవిత్వముతోను, కంచెనీల ఉమ్రీపాటలతోనుమత్తుడైయుండి, కాలము గడపుచుండిన భూపతి. మొగలై చక్రవర్తి ప్రధానసేనానియగు ఖానిజహాన్ నీతిని బట్టి చెఱనుంచి, రాజ్యము మొగలాయిరాజ్యమునకు గల్పివైచెను.

ఔరంగజేబునకు పిదప మొగలై సామ్రాజ్యము నస్తమించనయ్యెను. అక్కాలమున హైదరాబాదు (భాగ్యనగరము) నందు మొగలై రాజప్రతినిధిగానుండిన అసఫ్జా హైదరాబాదు మొదటి నిజాముల్ముల్కుగ ౧౭౨౪ సందు ప్రకటించుకొని స్వతంత్రుడాయెను. వారిసంతతివారే ఇప్పటి నిజాములు.

గోల్కొండదుర్గ మిక్కాలమున పాడుపడుచున్నను దానిని వివరించి ముగింతుము గాక. దుర్గము నిర్మింపబడినకొండ భూమినుండి ఐదు వందల అడుగుల ఎత్తుకలది. పెక్కుతావులందు కొండపాదమున గూడ కోటగోడలు కలవు. కొండ నెత్తిపైనను, కోటబురుజలపైని ఖాజాహాను యుద్ధకాలమునందుండిన ఫిరంగు లట్లే యున్నవి. కోటయందు ఎనుబదియేడు బురుజులును, ఎనిమిది ద్వారములును నిర్మింపబడినవి. అందు నాల్గు ద్వారము లిప్పుడు కప్పివేయబడి తక్కిన మెక్కా, జమాలీ, బంజ్రా, ఫతే దర్వాజాలుమాత్రము వాడబడుచున్నవి. లోనికరుగగనే నవామహాల్ (తొమ్మిది ప్రాసాదము) లను కట్టడముకల దది పాడుపడుచున్నది. లోన నింకను జామామసీదు, శిలాఖానా(Armoury), అంబార్ఖానా (Store house of Valuables) మొదలగు భవనములున్నవి. అందు కడపటిది అబ్దుల్లాకుతుబ్షాహి నవాబు ౧౬౫౬ లో నిర్మించెనని శాసనము కలదు.

రాజభవనము (నివాసభవనము) న్యాయసభామందిరము పాడుపడుచున్నవి కాంచనగును.

గోలకొండ వేరులు — నైజాము రాజ్యమునకు తొల్లింటి రాజధానిపురము. ఇచట వజ్రపుగను లుండెనని ప్రతీతి కలదు.

అట్టి అబద్ధములాడుచుండిన, గోలకొండ డప్పీలు కొట్టుచున్నాడందురు. గోలకొండ చిక్కుడుకాయలను పేరుగల ఒకదినుసుశాకము కలదు. రామానుజీయ వైష్ణవబ్రాహ్మణశాఖలలో నొకతెగవారిని (బ్రహ్మపురవైష్ణవు లనియు, గోల్కొండవ్యాపారు లనియెదరు. ఆబన పిరా దేశపు వర్తకులు గానోపు

గోలాగోకర్ణ నాథము — ఇది గొప్పశివక్షేత్రము అయోధ్యరాష్ట్రమున కాహిల్కాండు కుమాంరెయిల్వేపైనున్న పురాతన స్థలము. ఒకసరస్సుఒడ్డున గొప్పదేవళమున నాల్గడుగుల లోతుగల కుండలములోగల గోకర్ణనాథ శివలింగము రావణ ప్రతిష్ఠితమని చెప్పబడినది. చెఱువుచుట్టు దేవాలయములు, మఠములు, సత్రములు కలవు ఇట నివసించువా రందఱు గోసాయిలే.

ఫాల్గుణమం దొకటి, చైత్రమునం దొకటియు గొప్ప ఉత్సవములు జరగును. ఒక్కొకటి పదునేను దినములు జరగును. ఈపవిత్రస్థలి పదునెన్మిది మైళ్లు చతురపుప్రదేశమట. తూర్పున పదునెన్మిది మైళ్లదూరమునన్న దియోకాలిగ్రామమును, దక్షిణమున అంతేదూరమునగల ఖాల్మియార్ ఖార్కార్ గ్రామమును, పశ్చిమమున నదేదూర

మందున్న మతిగ్రామమును, ఉత్తరమునం దంతే దూరమున మహాపూర్ గ్రామమును ఈపవిత్రస్థలికి ద్వారములని చెప్పఁబడినది.

గోశేయ గోత్రము — ఆత్రేయ గణము చూడుఁడు.

గోర్జి (Gorge of a river) — నది మెత్తని ప్రదేశములం బ్రవహించుతరి చాల లోతునకుంగోసివేసిన గండి. దీని కమెరికాదేశము నందు Canon (కేనన్) అనియెదరు. (కానన్ చూడుఁడు). ఇది ఇంగ్లీషుశబ్దము. గోర్జి అనునది పల్లెలలో వాడుకొనుచుండు కృతకశబ్దము.

గోర్డియన్ నాట్ (Gordian Knot)_ దుష్సాధ్యమగునది లేక గొప్పచిక్కు యని భావము. Phrygia నరపతి యగు Gordius అనునాతఁడొక యవస్థాకాలమున నొక గొప్ప ముడివైచి యందు కొనలు రెండును బయటికిగు పడకుండునట్లుచుర్చి దానిని తమ జాతిదైవముకడ నుంచెనట. ఆముడి నెవ్వఁడు విడఁదీయునో ఆతనికి జయమును, ఆసియాదేశమును వశమగు నని యాదైవము తెలిపెనట దానికి అలెగ్జాండరు దానిని తన ఖడ్గముతోఁగోసి ఛేదించి విడదీసెనట.

గోల్కొండ భట్టర్లు — గోల్కొండ వ్యాపారులు చూడుఁడు.

గోల్కొండ వ్యాపారులు — ఆంధ్ర దేశపు బ్రాహ్మణశాఖలలో నొకటిగ నున్నవి. వీరందఱు రామానుజీయవైష్ణవమతస్థులు. వీరిని తెలగాణ్యపు నియోగులనియు, బ్రహ్మపురి (ఉత్కలదేశమునం దున్న బరంపురము) వైష్ణవు లనియుకూడ ననుట కలదు. వీరంద ఱొకపేరం బరగుచు నొకేరీతి నగుపడుచున్నను వీరియం దైక మత్య మధికముగఁ గన్పట్టుచున్నను వీరియందు భేదములు లేకపోలేదు.

వీరియందు గాదివారిలో నొకశాఖయు, కాభూరి వారు, కొండుపర్తివారు, గుండాలవారు, గుండు మళ్ళవారిలో నొకశాఖయు, న్యాయపతివారు, పరాఙ్కుశంవారు, బచ్చువారు, మంగువారిలో నొకశాఖయు రాపోలువారు పూర్వవైష్ణవు లనం బడుదురు వీరు శ్రీవేంకటేశాధీశాధిభట్టరు వారి సంతతివారనియు, తిరుమలనివాసులగు వైష్ణవ సాంప్రదాయస్థులనియు చెప్పుచున్నారు. (వేంకటేశాధీశాధిభట్టరు చూడుఁడు) వీరికిం భట్టరు లని వాడుక యుండెనందురు.

భట్టరులు కొందఱు గోల్కొండసీమ కరగి యట నివాసులుగ నుండుటచేత గోల్కొండ భట్టరు లనంబడిరట. తక్కినవారిం దిరుమలభట్టరు లని వాడుచుండిరట. ఆతిరుమలభట్టరులే దక్షిణ దేశపుసీమల కరగి ఇప్పుడు ద్రావిడవైష్ణవు లనం బరగువారి పూర్వులుగ నుండిరనియు, గోల్కొండ భట్టరు నానాఁటికి వ్యాపారవృత్తిం గైకొనుట గోల్కొండవ్యాపారులనంబరగి క్రమముగ నుత్తర సర్కారులకును, నెల్లూరిసీమకుం జేరిరనియు, మఱియుబరంపురపు సీమయందు వీరధికసంఖ్యాకులుగ నుండుట వీరిటీవల బ్రహ్మపురవైష్ణవులను నామమును గైకొనిరనియు నందురు.

ఈపూర్వవైష్ణవ గోల్కొండవ్యాపారులందు కౌండిన్య, భరద్వాజ, భార్గవ, శ్రీవత్స, హారిత, ఆత్రేయ యనంబడు నాఱుగోత్రములు గాన వచ్చుచున్నవి. వీరు మతకర్మలందు తమపేరున కుం బిదప నాచార్యశబ్దము విధిగా వాడుచున్నారు.

పిమ్మట కొన్ని తెలగాణ్యపు కుటుంబములు వైష్ణవమతస్వీకరణ మొనర్చి సంస్కారముల నంది వీరియందు చేరి గోల్కొండవ్యాపారులనం బరగుచున్నారనియు, వారు గాదివారి నుండి గుండుమళ్ళవారినుండియు, మంగువారినుండియు

పణ్యాలవారును, ఇంకను తఱువాత ఔసరాల వారు, గంధంరాజువారు, దాశిరాజువారు, దురుశేటివారు, శంబరాజువారు, దేవరాజువారు, ద్రోణంరాజువారు మొదలగు కొన్ని నియోగి కుటుంబములును, వైష్ణవమతస్వీకరణ మొనర్చి వీరియందు చేరిరట (తెలగాణ్యులు చూడుడు).

గోల్డు జాతివారు — ఆమూరు నది, సైబీరియా, మంచూరియాల నడుమగానడచి ఎల్లయగుచు ఒకాటస్కు-సముద్రమున సంగమించుట కుత్తరవాహినిగ తిరిగి నికోలయేవ్స్కి యను పురముకడ సంగమించును. ఈప్రాంత సీమలం దైనవేల వింతప్రజలు గోల్డ్సనంబడు వారు కలరు. ఈప్రాంతసీమలు చీనావారిక్రింద క్రీ. శ. ౧౮౬౦ వఱకు నుండెను. అప్పటి యుద్ధమున రష్యావారికి వశమాయెను చీనావారు వీరిని యూపీటట్సీ (చేపల చర్మపుజాతి) యని వాడుచుండిరి. చేపలచర్మములం దీసి బాగుచేసి వస్త్రములుగ ధరించుచు కాలిజోళ్ళు, మేజోళ్ళు, సంచులు, పెట్టెలు మొదలగునవి వీరుచేసికొనుట నాపేరునకు బాల్పడిరట. ఆకారమున మంచూరియా ప్రజలవలె నుందురు. గొప్ప వేటకాండ్రు. ఆప్రాంతముల ఫర్ మృగములు మెండు. వారి యిండ్లను మంచూరియాదేశపు పోలికయే.

దేశ మతిశీతలప్రదేశమగుట వీరు కష్టజీవులు. వేసవియందు చేపలంబట్టి జీవింతురు. ఫర్ జంతువుల వేటాడునగు శీతకాలము దీర్ఘమైనది. నీరు ఘనీభవించియుండ నెందుచేపలే వీరికాహారమగును. వీరికుక్కలే వీరి స్లెడ్జిబండ్లను ఈడ్చుకొని మంచుపై బర్విడును.

గ్రామమునం దొక మతాధికారియగు గురువుండును. ఆయనకు షామానని యందురు. ఆయన వైద్యుఁడు, మంత్రవేత్త, పిశాచహర్త, దయ్యములం బట్టి తెప్పించి, శిక్షించియు పారద్రోలియు రోగుల కారోగ్య మిప్పించువాఁడు. వీరియందు పునర్జన్మములు కలవు. ప్రాణులకు నివాసభూమియగు బూనీయను లోకము కలదు. దానింగూర్చి షామానుగారికి చక్కని జ్ఞానము కలనుగాన నాయన జ్ఞాని యనంబడును. అందొక పవిత్రవృక్షము చాల పెద్దది యుండును. దాని కొమ్మలలో శరీరముంబాసిన ప్రాణులు పక్షుల యాకారమున వసించుచుండెడిని. కారణాంతరములచే ప్రాణులకు పునఃపునర్జన్మములు కల్గుచుండును. ప్రాణి జన్మించినపిదప నొకవత్సర కాలము పరిశుద్ధావస్థయం దుండును. పిల్లపుట్టినతోడనే ప్రాణి పక్షిరూపమును వీడి జన్మస్థానమునకు (బూనీనుండి) నేతెంచి, పిల్లశరీరమందు ప్రవేశించునట. బూనీయే వీరికి స్వర్గానుభవ స్థలము.

గోల్డు డెలివరీ - వాణిజ్య సంబంధమున స్టాకుఎక్స్ఛేంజి పరిభాషాపదము. సెక్యూరిటీ అర్పావిధానముననే అర్పమగు స్థితియందు ఉండుటం దెల్పుటకీ పదమును వాడుచున్నారు.

గోల్డు బాండ్సు (Gold bonds) — బంగారు నాణెములలో వడ్డీచెల్లించుట, ఋణము తీర్చుట మొదలగు విధులుగల పత్రముల కీపేరు వర్తించును. అట్టి ఋణపత్రములు గోల్డుబాండ్సు అనంబడును. మఱియు బంగారు నాణెములకు గోల్డనియు వాడుచున్నారు.

గోల్డెన్ గేటు (Golden gate) — పసిఫిక్కు మహాసముద్రము నుండి సాన్‌ఫ్రాన్సిస్కోబే లోనికింగల్గు కాలువ. ఐదుమైళ్ళపొడవు. చక్కని ప్రదేశమగుటచేత నీపేరిడియున్నారు.

గోల్డెన్ హారన్ (Golden Horn) — టర్కీదేశముకడ యైరోపాయందు బోస్పరస్ జలసంధి విజృంభించినతావు. ఇస్తంబూల్ (కాన్‌స్టాంటి

కాన్‌స్టాంటినోపిల్) నగరము. పేరా, గలాటాల వంటియున్న సముద్రపుకాలువ. సౌందర్య విశేషమున నిట్టి పేరందినదట.

గోల్డెన్ ఏజి (Golden Age) — Bright epoch అనియు, Good old days అనియు నర్థము. తొల్లింటి ధర్మకాలమనిభావము. దానికింబిదప Silver age అనియు, దానికిం బిదప Brass age అనియు, దానికింబిదప (ఇప్పటి) కాలమునకు Iron age అనియు నాలుగు భాగములుగ దీనింబల్కుచుందురు.

గోల్ఫు ఆట (Golf) — గోల్ఫు ఆట ప్రధానముగ నొకటియేయైనను దీనిం ద్రివిధములుగ నాడుచున్నారని తెలియుచున్నది. ఇది యొక పెద్దమైదానపు ప్రదేశమున నాడఁబడును. సర్వసాధారణముగ గోల్ఫు అనంబడు ఆట కుపయోగింపఁబడు ప్రదేశము సమతలమై యుండవలయును. ఒక్కొకతరి పచ్చగడ్డిపట్టి దాని బాగుగ నంటక త్తిరించియుంచుదురు. గడ్డి ఎత్తుగ పెరుగునేని బంతులు దొరలుట కాటంకముగ నుండును. ఆట బయలునందర్హమగు ప్రదేశమున లేక ప్రదేశములందు నాల్గంగుళముల యడ్డకొలత గల గుంటలు చేయఁబడియుండును. ఈగుంటలు స్థలవిశాలముం బట్టియుండును. ఐనను సర్వసాధారణముగ పదునెన్మిదిగుంటలుండుట యాచారమై యున్నది. ఒకప్పుడెక్కువ గూడ నుండుటకలదు. ప్రతిగుంటకడను యానవాలుగ నొక చిన్న ఎఱ్ఱ జండాగుర్తు దెల్పుచుండును. ఈ యాటయం దుపయోగింపబడు చిన్న యాటబంతుల నా గోతులం బడద్రోయుటయే ఆటవిధానము. శక్తి కొలఁది వీలగునన్ని తక్కువద్రోపులతో నాబంతిం దొరలజేయుచు గుంటంబడద్రోయుటయె జయము. బంతింద్రోయుటతో నాటవారంభించుతావున 'టీ' గుర్తువేయఁబడును. మఱియు నట్టావునను 'టీ' యని వాడుచున్నారు. అట్టి 'టీ' ప్రదేశము నుండి గుంట ఇంతదూరమున నుండవలయునను నియతిలేదు. ఎంతదూరమునకైన నుండవచ్చును. వేర్వేఱు గుంటలు వేర్వేఱు దూరతలముల నిర్మింపఁబడి యుండునని యెఱుఁగునది.

ఆటబంతులను టీ ప్రదేశమునుండి గుంటలకడకుం ద్రోసికొనిపోవుటకు చేతికఱ్ఱలంబోలిన వేర్వేఱు ఆకృతులంగల్గిన కఱ్ఱలుపయోగింపఁబడును. వీట్లకు Clubs అని గుఱుతుగలదు. వీట్లయందు Driver Club అనియు, Niblick Club అనియు, Mastic Club అనియు, Cleek Club అనియు, Putter Club అనియు పెక్కురకముల పేర్లుగల Club కఱ్ఱలుపయోగింపంబడెడిని బంతులు రబ్బరు ఉండలపై Caoutchouc cover వేసి తెల్లరంగు వేయుదురు. ఒక్కొకఆటగాని కొకబంతి యుండును. లేక ఇరువ్వరు కలసిగాని ఒక్కొకబంతి నాడుట యుండగలదు. ఒక్కరొకబంతి వొప్పున నాడెడి యాటకు సింగిల్సు (Singles) అనియు, ఇర్వురొకబంతి నాడుయాటకు ఫోరు సమ్సు (Four Somes) అనియు నందురు. దీనినింకను Guartetle అనియు ననుటయుండగలదు. ఇది సర్వసాధారణమగు బహిరంగపుటాట.

గోల్ఫుఆటం గొంతసులభపర్చి స్వంతఆట ప్రదేశములందు (Lawn) ఆడుకొనుఆటకు Clock Golf అనిపేరు. ఇందు Putter అనంబడు కఱ్ఱలతో నొదకైనను యాడుచుందురు. ఒకగుంటకుం గొంతదూరమున తలపై బంతులను వహించు సంఖ్యాగుర్తులను నేలగుచ్చి దానిపై నొక్కొక యాటకాఁడును తనబంతినిడుచు వీలగునన్ని తక్కువద్రోపుదెబ్బలతో ఆబంతిం గుంటం జేర్చ ప్రయత్నించెదిని. ఇంకను ఒక్కొకతరి ఈ గుంటనుండి వేర్వేఱుదూరముల నీగుర్తులనిడి

యాడుచుందురు. ఒకమైదానమున నొకతావున నొకగుంటచేసి దానికి వేర్వేరు దూరముల వేర్వేరు సంఖ్యాస్థానములను ఆట ప్రారంభించు తావులుగనిల్పి, ఆయాతావులనుండి యాటనాడుటకు మొదలిడి Putter కర్రతో బంతిదొర్లించుచు గమ్యస్థానమగు గుంటచేర్చుయాటకు పుట్టింగు గోల్ఫు (Putting Golf) అని యనుటయు గలదు. కాని ఈభేదముతో ఇది Clock Golf ఆటయగుట నేటుగ వివరించుచు వ్రాయుట సమంజసము.

గోవత్సద్వాదశి — కార్తీక బహుళ ద్వాదశి (పండుగలు చూడుడు).

గోవర్ధన మతము — శుద్ధాద్వైత మతము.

గోవర్ధనపురము — బొంబాయి రాజధాని నాశికమండలమున నాశిక పట్టణమునకు సమీపగ్రామము. దీనిప్రశంస మార్కండేయ పురాణము 57 యందు కలదు.

గోవ రాష్ట్రము — గోపరాష్ట్రము చూడుడు.

గోవింద ద్వాదశి — ఫాల్గుణ శుద్ధ ద్వాదశి ఆదివారము పుష్యమీ నక్షత్రము, శోభననామయోగము సంభవించి అష్టమ కుంభ రాశియందు రవి, ధనస్సునందు గురుడు, మకర రాశియందు శనియును డిసెంబరు నాటికి యీపేరు బరగెడిని.

గోవింద భగవత్పాదాచార్యుడు - వీరు జీవన్ముక్తికై చిరాయుష్మంతులు సాధనముగ పాదరసమందలి దోషములను శుద్ధిజేసి క్రమముగ లోనికివాడుచుంటవలన సిద్ధులై చిరజీవులగు మార్గములను గొప్ప పరిశీలన లొనర్చినవారు. ఈయన రసార్ణవమను గ్రంథమును రచించెనట. ఇందు రసయోగసిద్ధి వివరింపబడినది. భౌతికశరీరము శాశ్వతమని ఇందు చెప్పబడినది. దృష్టిచేతను, స్పర్శనముచేతను, సేవనముచేతను రసయోగియై సిద్ధుడై జీవన్ముక్తుడగునని యిందు గలదు. ఈపరిశీలనలందీతని ప్రధానశిష్యుడగు రసేశ్వరయోగి ఈయనకు సహాయపడుచుండెనని యందురు. (రసేశ్వరుడు చూడుడు). ఈతడు శంకరాచార్యుని గురువనియు (శుకుని శిష్యుడగు) గౌడపాదాచార్య యతికి శిష్యుడనియు తెలియుచున్నది. గౌడపాదయతి సుభగోదయమను మంత్రశాస్త్రగ్రంథము రచించినవాడు.

గోవిందవ్యూహము — రామానుజీయవైష్ణవ చైతన్య వైష్ణవ మతధర్మములను తదేకాత్మరూప మహావిష్ణువు అంగ ద్వితీయ చతుర్వ్యూహములలో నొకటియనియు, సంకర్షణ వ్యూహము యొక్క టిలో నొక ఉపవ్యూహమనియు, వైభవ విలాసమూర్తియనియు, వరుసగ చక్ర, గదా,

పద్మ, శంఖము లాయుధములనియు చెప్పబడినది. (విష్ణుదేవాలయములందలి విగ్రహములు చూడుడు).

గోవిశాన దేశము — రాజధాని విరాట లేక వైరాట పట్టణమనియు (వైరాట్) ఇది సంయుక్తరాష్ట్రములోని కుమాన్ డివిజనులో నున్నదనియు కొందఱనుచున్నారు. ఇప్పటి ధీకూలిగ్రామముగ బోల్చుచున్నారట. పడమటి రోహిల్ఖండమునందు బిగ్నోరు సమీపమున

ముండోరనుకొవ్రను గోవిశానపురమని పోల్చి యున్నారు. ఇప్పటి కాశీపూర్ ఈదేశములోనిదే. మహాభారతము భీష్మపర్వము ౧౯ నందు దీని ప్రశంస కలదు.

గోవుతోక పట్టుకుపోనా — ఒక దీనుండగు అంధుని ద్రోహమొనర్చి ఒక గోవు తోక నొకదుష్టుడు అంధునిచేతికిచ్చి అదివదలక నడచిపోతే ఊరిలోనికి పోగలవని దారిచెప్పెనట. నాడాదిగ దుష్టులుచెప్పు మాయమాటలను గోవుతోక పట్టుకుపోవుట యని వాడుచుందురు.

గోవులు లేని ఊరిలో గొడ్డు గేదె శ్రీమహాలక్ష్మి యగును —

గోవ్యాధి గోత్రము — అగస్త్య ఉపగణము చూడుడు.

గోశ్వపిగిలి గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుడు.

గోశ్వపి గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుడు.

గోషాయన గోత్రము — నిధృవ గణము చూడుడు.

గోస్సలమఠము — హిమవన్నగముపై టిబెట్టుదేశమున మానసరోవర రఖస్థల్ (రాక్షస తలము లేక రావణహ్రదము) సరస్సులనడుమగ నున్న బౌద్ధమఠము. ఇది కైలాసగిరి యాత్రస్థులకు మకాము స్థలము. మఠమే గ్రామమువలె నున్నది. అందు బజారు అంగడులు కలవు. బౌద్ధ భిక్షువులు (లామా) అంగడులయందు కూర్చుని క్రయవిక్రయము లొనర్చుచుందురు. గారీ ఉదయారు గుహానుండి ౯ మైళ్లును, తకలాకోట నుండి ౨౭ మైళ్లును దూరముండును. (గారీ ఉదయార్ గుహ చూడుడు, కైలాసశిఖరము చూడుడు).

గోళ్ల వెనవడు తెల్లనిమచ్చలు - ఇవి వ్రేలిగోళ్ళపైనప్పుడప్పు డగుపడు చిన్నచుక్కలు. వీట్లను బాలురు ఆకాశమున నెగురుచుండు కొంగలకుం జూపిన గల్గెడివనెదరు. వీటి నదృష్టలాభ సూచకమని తలంతురు.

మనవ్య శరీరమంతయు చిన్నచిన్న గూడులు, అందు రంధ్రములు లేక గుంటలమయమై యున్నది. గోళ్ళక్రిందనూ అట్టిగూళ్ళుకలవు. వీటినిండా రక్తముండుటంజేసి గోళ్ళుగుండా ఎఱ్ఱని రంగగుపడుచుండును. ఏకారణమువలననైనను గోరుపై లోతుకు నాటగలిగిన ఒకపాటిదెబ్బ తగిలెనేని, దానివలన గోరుక్రిందనుండు గూళ్లు ఒకటి రెండు మూడు చితికి చెడిపోవును. అందు రక్తముండనేరదు గాన అవితెల్లబడి రక్త స్రావము లేక అట్లనే మొగ్గుబారియుండియు గోరుగుండా పైకి తెల్లగాగన్పట్టును. దానిని తెల్లమచ్చ (చుక్క) యనుకొందురు.

రానురాను కొంతకాలమునకు అడుగునుండి క్రొత్తగూళ్ళు పుట్టి చెడిపోయినగూటి నాక్రమించి కలిపివేయును. తిరుగ నెత్తురక్త మాక్రమించుకతన తెల్లమచ్చ కనుపడక మాసిపోయి అంతయు ఎరుపుగనె గాన్పించుటతో నా తెల్ల మచ్చలు పోయినవనుకొందురు.

గ్నోస్టిసిజమ్ (Gnosticism) — తొల్లికాలమున అనగా క్రీ. పూ. ఒకటి మొదలు ఆరవశతాబ్దమువఱకు పాశ్చాత్య సీమలందు ఒక తెగ మనుష్యులకు ఏవోకొన్ని దివ్యదృష్టి దివ్యజ్ఞానశక్తులు మనోసామర్థ్యములు కల్గియుండు ననియు తదితరులకు అట్టిశక్తులుండవనియు ఒక వాడుక నమ్మకములు ఉండెడివి. ఇప్పుడట్టివి కానరావు.

గోశీలకుల గోత్రము — పునగశీల చూడుడు.

గోహిల్ శాఖ క్షత్రియులు — క్షత్రియకులము చూడుడు.

గోళార్ధము భూగోళార్ధము —

Hemisphere గోళార్ధము భూమి గోళముగా బంతివలె నుండుటచేత ఆకాశసారి గప్పు దనది గోళార్ధము లేక అర్ధగోళము



భూమియందు ఆసియా, ఐరోపా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా ఖండము లుండు సగముగోళమునకు పూర్వగోళార్ధమనియు (Eastern Hemisphere), అమెరికాఖండము లుండు అవ్వలిభాగమునకు పశ్చిమగోళార్ధమనియు (Western Hemisphere) వాడుక గలదు.

గోక్రీడన ప్రతిపత్తు — కార్తీక శుద్ధ పాడ్యమి ఈదినము గోవులనలంకరించియు మేపియు, పోషించుటకును గొంగోయి వారితో నాడుకొందురు ఇది పండుగదినము. (పండుగలు, పర్వదినములు, వ్రతదినములు చూడుడు).

గోత్రములు — ఆర్యులకు కులగోత్రములు ప్రధానములు. పిల్లను విసర్జించుటయును మతధర్మములు గోత్రోప్తపుటయగును. అందు గోత్రములు సప్తమహర్షుల సంబంధము. భృగు, అంగీరస, కస్యప, అత్రి, వసిష్ఠ, అగస్త్య, విశ్వామిత్రులు సప్తమహర్షులనబడుదురు. వీరి సంతతి వారగు ఋషులు గణర్షులనియు, ఉపగణర్షుల నియు, గోత్రర్షులనియు, పేరులంబరగుచున్నారు. ఇందు భృగు అంగీరసులందు గోత్రములధికముగ గలవు. ఈరెండుసంతతులందు వేర్వేఱుగణముల వారన్యోన్యము వివాహసంబంధములు చేసుకొన వచ్చుననియు, తక్కిన ఋషుల సంతతులందు ఒకేఋషి సంతతిగోత్రములవారన్యోన్యము వివాహము లొనర్చుకొనరాదనియుం జెప్పబడినది. అటులనే భృగు, అంగీరస మహర్షుల సంతతులందు ఒకఋషి సంతతిలో ఏకగణమందలి గోత్రముల వారన్యోన్య వివాహసంబంధములు చేసుకొన రాదని నిషేధింపబడినది. కాన వివాహసంబంధములం దీపరిశీలనను జాగ్రతగ జేయవలసి యుండును

గోత్రములందు కొన్ని బోధాయన సూత్రోక్తములుగను, కొన్ని కాత్యాయన సూత్రోక్తములుగను, కొన్ని మాత్స్య సూత్రోక్తములుగను, ఇంకం గొన్ని గోత్రము లితరగ్రంథముల నుండియు, లభించెడిని కొన్ని విరివిగను కొన్ని స్వల్పసంఖ్యాకములుగను లభించెడిని. మరియు భారతము శాంతిపర్వమునందు కొన్నిగోత్రములు గానవచ్చెడిని గోత్రజులలో నెక్కువ ప్రాముఖ్యత నందిన మొదటి మువ్వురు పురుషులు సర్వసాధారణముగ ప్రవరర్షులగుదురు ప్రవరలిట్టుల తొలుతదొలుత త్రయార్షేయములుగ నేర్పడియుం గాని, రానురాను ద్వ్యాముష్యాయణాది ధర్మములంబడసి ఎక్కువ ఋషులంబడయుచు ప్రవరలు పంచార్షేయములు మొదలు దశార్షేయములుగ గూడ నయ్యెను. మరియుం గొన్నిగోత్రము లేకార్షేయప్రవరలనే గల్గియుండుటయుం గలదు. ప్రతిమహర్షి సంతతి యందును, గణర్షుల సంతతియందు కేవల గోత్రములు కలవు. కేవల గోత్రము, ఆ ఋషిసత్తముని స్వంత సంతతియుట. ఆగోత్ర మాసంతతి ఇతరగోత్రములందగ్రత వహించుననని చెప్పబడినది. ఇంకను కొందఱు ధర్మశాస్త్రకర్తలు కేవల గోత్రముల వారికిం గన్యలనీయనగునుంగాని వారికన్యల నన్య గోత్రజులు (ఆఋషి సంతతిలోనివారలు) పరిణయ

మగుట శ్రేయముగాదని సూచించియున్నారు. ఇంక దొరకిన గోత్రములసంఖ్య ౨,౧౮౫.

గోద్వేషి గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

గోప్రజార్చన పరీక్ష—కాల విజ్ఞాన శాస్త్రమునందు వివరింపఁబడిన పరీక్షలలో నొకటి (కాలవిజ్ఞాన శాస్త్రము చూడుఁడు).

తన పశువులభివృద్ధినంది తనకు పాడి పంటలు సమృద్ధిగనుండి సుభిక్షముగ కాలము గడువ గోరు సేద్యవృత్తిపరుఁడు ప్రతిసంవత్సరము ఆషాఢ బహుళ నవమిని ప్రథమ యామమున గోవులను (పశువులను) పూజింప వలయునని ఋషులు నుడివి యున్నారు.

౧. గోపూజా దినమున - పూజా నంతరము (ద్వితీయయామము) న పాలిచ్చుచున్న గోవైనను పెద్ద మూపురముగల యెద్దైనను మందనుండి వెడలినచో నా సంవత్సరము చక్కఁగ వర్షించి సమృద్ధిగ పండి ధర లనుకూలించి ధనవంతుఁ డగు ననియు,

౨. గోపూజా దినమున - పూజా నంతరము నలుపు. ఎరుపు కల్గిన పాలీయనిది, లేక గొడ్డావు మందనుండి బయలు వెడలినచో స్వల్ప వృష్టి యనియు, పాడి తగ్గుననియు, కలహములు గల్గు ననియు,

3 గోపూజా దినమున - పూజ కాలమున ఎఱ్ఱనిది, కుంటిది లేక గ్రుడ్డిది, బక్కచిక్కినది, చక్కఁగా త్వరితముగ నడువలేనిది, కాలీడ్చుచు నడుచునది యగు ఎద్దుగాని, ఆవుగాని మందనుండి ఈవలకు వచ్చినచో నా సంవత్సరము వర్షలోప మనియు, పశువులకును, మనుష్యులకును పీడా కరమనియు, ప్రభుత్వ రక్షణమునకు లోపమనియు రెట్టవిజ్ఞాని కాలవిజ్ఞానమున సూచించెను.

గోబ్లిన్ — పాశ్చాత్యదేశముల వారి యందు దుష్టపిశాచములు గోబ్లిన్ అను జాతివి కలవని వారి గ్రంథములందు వ్రాయఁబడినవి. కాని కొందఱు నమ్మకుందురు.

గౌడదేశము—వంగదేశము చూడుఁడు.

గౌడపాదపర్వతము — రుద్ర హిమాలయశాఖ. (గంగానది చూడుఁడు).

గౌడపాదాచార్యులు — తండ్రి విష్ణుదేవుఁడు, తల్లి గుణవతి. బ్రాహ్మణుఁడు. సుఖ దేవర్షి యాశ్రమసమీపమున, భూపాలగ్రామము జన్మస్థలము. తల్లి దండ్రులిడిన పేరు, సుఖదత్తుఁడు. ఈకాలుఁ డైదువత్సరములనుండి సకలశాస్త్రములం జదివి, గౌడ దేశమునకరిగి, జిష్ణుదేవుం డను తపస్వి గుహాముఖంబున తపంబొనర్చు ఆమునిసత్తమునిచే మంత్రోపదేశ మందెను. ఆమంత్రమును తపస్సిద్ధిగల్గింప గౌడపాదుఁడని పేరు ప్రసిద్ధమయ్యెనట. ఈయన శ్రీ చక్రమున కులదేవతారాధన మొనర్చుచుండువాఁడు. (శ్రీ చక్రము చూడుఁడు). సుభగోదయమను శాక్తేయ గ్రంథరచయిత, మాండూక్యోపనిషత్తునకు కారికలను రచించినవాఁడు. శంకరభగవత్పాదుల దేశి

కుండగు గోవిందభగవత్పాదులకు గురువు. గంగోత్తరికి పశ్చిమదిశగానున్న పర్వతముపై తపమాచరించుచు సిద్ధిం జెందినకతన నాగిరికి గౌడపాదపర్వతమను పేరు వాడంబడుచున్నది.

గౌడపురము (ఇప్పటిగౌర్)– తొల్లింటి వంగదేశపు రాజధాని. ఇప్పుడు గౌరనంబడుచున్నది. (వంగదేశము చూడుడు).

గౌడ బ్రాహ్మణులు — పంచగౌడ శాఖలలో నొకశాఖవారు (బ్రాహ్మణులు చూడుడు) వీరు ఇప్పుడు బంగాళమనంబడు దేశములోనుండిన గౌడదేశమున నివసించువారగుటనుండి ఈపేరొందిరి. (గౌడదేశము, బంగాళాదేశము చూడుడు). వేర్వేఱు కాలములందు చీలి వేఱైన గౌడబ్రాహ్మణులలోని అంతశ్శాఖలలో ముఖ్యమగునని ఈకాలమున వారు గన్పఱిచిరి. వీరు మత్స్యభుక్కులు.

౧. అగ్రదానిశాఖ- తొలుత వీరికి దానము (ప్రథమతః) చేయనర్హులుగాన ఇది బిరుదనామముగ గల్గినదని చెప్పుదురు. వీరు అపరకర్మలందును ప్రేతకార్యములందును దానములం బట్టుట యాచారముగ నేటికింగలదు

౨. ఆచార్యబ్రాహ్మణులు (లేక ఆచార్జ). వీరు అపరకర్మలందు భోక్తలుగనుండుట యాచారమైయున్నది తొల్లిదశరథ మహారాజస్తమించిన తరి పుత్రుండగు భరతభూపాలుండే తెంచువరకు ఆచార్యబ్రాహ్మణ సంఘము మాకళేబరముంగని పెట్టుకొనియుండి కాచుచుండిరట. దానికి గృతజ్ఞుడై భరతుండా మహారాజు వస్తుచయముం దయ ఏకాదశాహంబున వారికొసంగ తొలుత నైకొన సంశయించియు, వశిష్ఠప్రేరితులై పరిగ్రహించిరట. పిదపం గొంతకాలమునకు శ్రీరాముం డరుదెంచి యీసమాచారమంతయువిని ప్రసన్నుండై యంతటినుండి అపరకర్మలం దేకాదశాహమున ఆచార్యబ్రాహ్మణులు పూజనీయులనియు ఒక్కనినైనను పూజింపకుండ కర్మసిద్ధిగలుగనేరదనియు విధించెనట. నేటికిని యీయాచారము కోసలదేశమందు విధిగా పాటింపంబడుచున్నది.

అత్రి ఆచార్యబ్రాహ్మణుం డొకండు కుశలం గోమూత్రమునందడిపి పుణ్యాహవచనోదకముల ముంచుచు నిల్లంతయు శ్రీరామనామ పఠనమున జల్లుచు అశౌచముం బాపి శుభ స్వీకరణమొనరించెను.

3. ఆదిగౌడశాఖ- శుక్లయజుర్వేదులు. వీరియందు స్మార్త అద్వైతము, స్మార్తశాక్తేయము నను రెండుమతములు వ్యాపించియున్నవి.

౪. కీర్తన్య గౌడశాఖ- యజుర్వేదులు. వీరింగూర్చి ఇంతకన్న తెలియరాకున్నది.

౫. శ్రీగౌడ శాఖ- సామవేదులు. భారద్వాజ సంతతి వారమని చెప్పుకొనుచున్నారు. మాళవదేశము, కాశీప్రాంత దేశములందు గానసగుచున్నారు

౬. శుక్లవాలగౌడశాఖ- శుక్లయజుర్వేదులు. వీరు జోషీలనియు, ఒఝులనియు ఇరుతెగలుగ నున్నారు

ఇట జోషీశాఖంగూర్చి ఇంచుక వ్రాయ ముచ్చటయగును. ఢిల్లీయందు రాజ్యమేలుచుండిన రాజవంశమందలి యొకబాలుండేలకో యాపదల నంది తనసోదరికడ అలహాబాదు ప్రాంతమునం గల యొకచిన్న సంస్థానమున వసించ నయ్యెనట. అట నాతనికి సరిపడక గుంది బదరీనారాయణమునకేగ సమకట్టి పోవుచుండెనట. మార్గమున చంపావతీ పురప్రాంతమున నొకచెట్టుక్రిందంబండి నిద్రించుకతన నాతని మేనిపైగల కొన్ని రాజచిహ్నముల నొకచాబె బ్రాహ్మణుండగు జ్యోతిష సాముద్రిక శాస్త్రపండితుండు కనిపెట్టి యాతనికడ గాచుకొనియుండి నిద్రలేచిన తరిని 'మహా

ప్రభూ! నీకు రాజయోగము కలుగనున్న'దని చెప్పెనట. నాబాలుం 'డటులగల్గిన నీకుమంత్రిత్వ మొసంగువాఁడ' ననియెనట. మఱియు నా బ్రాహ్మణుం డాక్షత్రియబాలుని తనగృహముకుం గొంపోయి పోషించుచుండ నాదేశమేలుకత్యూరి భూపాలుం డాబాలుంజూచి రూపమున కచ్చెరువంది పిలుచుకొనిపోయి తన కోటయందుంచి యాదరించుచు యాతని గుణ గణముల కానంద మొందుచుండ యారాజసుతయు నీబాలుని వలచెనట. రాజును వల్లెయని పరిణయమొనర్చి వానికి చంపావతీ పరగణా నరణమొసంగెనట. ఆక్షత్రియుఁడు భూపాలుండై చౌబే బ్రాహ్మణ జ్యోతిషుని రావించి యాదరించి ప్రధానత్వ మిచ్చెనట.

ఆజ్యోతిషునకిరువురు పుత్రులుండిరి. పెద్దవాఁడు చంపావతీ పర్వతమున కొక వైపున ఝుఝహోరను గ్రామముననను, రెండవయాతఁడు రెండవ వైపున సేలాఖోలా (చల్లనియని యర్థము) యను గ్రామముననను కాపురములు కుదిరిరి. ఇతను ఝుఝహోరన జ్యేష్ఠ (సంతతి) యని యర్థమట. వీరును ప్రసిద్ధిగాంచి తమతండ్రివలెనె జోషీలనంబడిరి. పిదప వీరిసంతతి వారందఱు జోషీలను పేరం బరగనైరట. పెద్దసంతతివారు నేఁటికిని ఝుఝహోరు జోషీలనియు, చిన్నసంతతివారు సెలాఖోలా జోషీలనియు నేఁటికిని పేరంది యున్నారు. వీరు చౌబే బ్రాహ్మణ శాఖలోనివారు.

గాడలి గోత్రము — వశిష్ఠ గణము చూడుఁడు.

గాది (రీతి)— లక్షణ చూడుఁడు.

గౌణ చాంద్రమాన మాసము— మాసములు చూడుఁడు.

గౌణముఖ్య యోర్ముఖ్యే కార్య సంప్రత్యయః ఇతిన్యాయము— ముఖ్యార్థమన శబ్దమునందు గల ప్రధానార్థము, గౌణార్థమన ముఖ్యార్థ సంబంధమగు విశేషార్థము. ఇందు ముఖ్యార్థమే కార్య సంప్రత్యయమునందు వర్తించునది.

ఎద్దువలె పని చేయునను తఱి, ఎద్దు శబ్దపు ముఖ్యార్థమే కార్య సంప్రత్యయము. కాని ఎద్దువంటి వాఁడను తఱి తెలివితేటలులేక కష్టించి పనిచేయునని యర్థమిచ్చుచు గౌణార్థముగ నెఱుంగునది.

గౌణిపథగోత్రము—ఆత్రేయ గణము చూడుఁడు.

గౌతమ గణము— ఇది అంగీరస సంతతిలోనియొకగణము. ఇందుఆయాస్య, శరద్వంత, కౌమండ, దీర్ఘతమస, ఔశనస, కారేణుపాలి, రాహూగణ, సోమరాజక, వామదేవ, బృహదుక్థ, ఔతథ్య, ఔసిజ, కాక్షీవత, రాఘువ యని పదునాలుగు ఉపగణములు చెప్పఁబడినవి.

గౌతమ గోత్రము— ఔతథ్య ఉపగణము చూడుఁడు

గౌతమ మహర్షి—గౌతము లనేకులు కలరు. అందు అహల్య భర్తయు, శతానందునకు తండ్రియు, కృపాచార్యుని పితామహుఁడునగు గౌతముఁడు మహర్షులందు పరిగణింపఁబడిన వాఁడు. వేఱొక గౌతమునకు నక్షపాద గౌతముఁడని పేరు. ఈతఁడు నైయాయిక శాస్త్ర (తర్కము) సూత్రకర్త.

మహర్షి గౌతముఁడు దేవేంద్రుని, అహల్యను శపించిన వాఁడు. మహాక్షామ కాలమున సత్రయాగ మొనర్చి అన్నమిడి పెక్కండ్రను బ్రతికించినవాఁడు. తపంబొనర్చి శివ జటాజూటమందున్న గంగను భూమిగతంజేసి గౌతమీ (గోదావరి) నదిందెచ్చిన వాఁడు. గొప్ప తపస్సంప

న్నాఁడు. నివాసాశ్రమ స్థలము బొంబై రాజధాని నాశిక కడ నున్న త్రియంబక క్షేత్రము. ఇట సీతఁడు ప్రతిష్ఠించిన శివలింగము కలదు. ఇంకను సీతఁడు ప్రతిష్ఠించిన శివలింగము లితర తావులం గూడఁ గలవని తెలియు చున్నది. కుమారుఁడు శతానందుఁడు. గౌతముఁడు, శతానందుఁడు, జనక మహారాజు గురువులు (పురోహితులు). ఇంకను కణాదునకును బుద్ధభగవానునకును గూడ గౌతమ నామము గలదు.

గౌతమర్షిగోత్రము— (శిష్టకరణములు చూడుఁడు). ఈగోత్రము వారికిం బ్రధానర్షులు ఆంగీరసుఁడు, గౌతముఁడు అనియు, ప్రవర, ఆంగీరస, ఆయాస్య, గౌతమ, త్రయార్షేయ మనియుం జెప్పఁబడినది. ౧ శిరకవలసవారు, ౨. పాత్రుని మహాంతివారు, ౩ మామిడిపల్లివారు, ౪. రొట్టవలసవారు, ౫. వృద్ధగోలువారు అను ఇంటిపేర్లు గల శిష్టకరణము లీ గోత్రమువారై యున్నారు.

గౌతమాశ్రమములు—౧. అహల్యాస్థానము- బీహారములోని తిరుహూత్ నందు జనక్పురమునకు నైఋతి దిక్కున ౨౪ మైళ్ల దూరమున (జర్బైల్పరగణాలోని) అహ్యారి యనంబడు గ్రామముకడ నున్న గౌతమాశ్రమము రామాయణమున వివరింపఁబడిన తావిదియె.

౨ గౌతమాశ్రమము - సంయుక్తరాష్ట్రములలోని చక్రపాపురము పశ్చిమముగా నారుమైళ్ల దూరమున రేవెల్గంజికి సమీపమున గోద్నా (గోదాన) యనంబడు తావుకడనున్నది. తొల్లింట గంగానది గోద్నా గ్రామము ప్రక్కనుండియె ప్రవహించు చుండెనట గాని ఇప్పుడు దూరమైనది. ఇది న్యాయదర్శనమను గ్రంథము రచించిన గౌతమర్షి ఆశ్రమ మని పరిశోధనల వలన తేల్పఁబడినది.

3. వాక్సార (బక్సార్) సమీపమున అహిరోలి యనంబడు తావున గల గౌతమాశ్రమము. దీనిం గూర్చిన ప్రశంస బృహన్నారదీయ పురాణము ౯ వ అధ్యాయమున గలదు.

౪. బొంబై రాజధానిలోని నాశిక మండలమున త్రియంబక మనంబడు తావున గౌతమాశ్రమమున్నది. ఇట గౌతమేశ్వర శివలింగముకలదు. గౌతమీ (గోదావరి) నది ఇందే జనించు చున్న తావు దీనింగూర్చిన ప్రశంసలు శివపురాణము ౧-౪౮ యందునను, స్కాందపురాణ గౌతమీ లేక గోదావరి ఖండము యందునను గలవు.

ఇంకను హరద్వారముకడ నొక గౌతమాశ్రమము కలదని తెలియుచున్నది.

గౌతమీ నది — గోదావరీనది కీపేరు కలదు. గౌతమమహర్షి నుండి ఈపేరు కల్గినది.

గౌతముఁడు — ఋగ్వేదములో పెక్కుసూక్తములను, సామవేదములో గొన్ని సామములును నీతనివై యున్నవి. గౌతమకులజులగు "నోధా" మొదలగువారు కూడ ఋగ్వేదములో పెక్కుసూక్తములకుఁ గర్తలై యున్నారు. సూక్తరూపకమగు ధర్మసూత్రములకును, శ్లోకరూపకమగు ధర్మశాస్త్రమునకును న్యాయధర్మమునకును ఈతఁడె కర్తయై యున్నాఁడు.

గౌథవి గోత్రము — వశిష్ఠగణము చూడుఁడు.

గౌరగి గోత్రము — ఆత్రేయగణము చూడుఁడు.

గౌరన మంత్రి కవి— ఆంధ్రకవులలో మధ్యకవులందు పేర్కొనంబడిన వాఁడు. శైవుఁడగు నియోగి బ్రాహ్మణుఁడు. గౌతమస గోత్రుఁడు. తండ్రిపేరు అయ్యలరాజు అనంబడిన ఎల్లయ్య. తల్లి పోచమ్మ. పెద్దతండ్రి పోతరాజు. మాధవభూపాలుని మంత్రియని చెప్పఁబడినది.

రచించినవి అచ్చతెనుఁగు హారిశ్చంద్రో పాఖ్యానము, ద్విపద నవనాథ చరిత్రమును ద్విపద కావ్యము.

గార్గ్రీవీ గోత్రము— ఆత్రేయగణము చూడుఁడు.

గౌరప్య గోత్రము — వశిష్ఠగణము చూడుఁడు.

గౌరముఖుఁడు — ఋషి. శమీకర్షి శిష్యుఁడు.

గౌరవీత గోత్రము — ముద్గల గణము చూడుఁడు.

గౌరాంగుఁడు — చైతన్యాచార్యుఁడు లేక, చైతన్య మహాప్రభువు. ఈమహాత్ముఁడు

చైతన్య మతకర్త, గొప్ప విష్ణుభక్తుఁడు. ఈయనబోధ చైతన్యవిధానవిష్ణు భక్తిగాన ఈమహనీయుని ఎల్లరు చైతన్యమహాప్రభుడని యనుచుండిరి. మతాచార్యుండుగాన చైతన్యాచార్యుఁడనియు వాడుచుండిరి.

తండ్రిపేరు జగన్నాథమిశ్రుఁడు, తల్లిపేరు శచీదేవి, జ్యేష్ఠసోదరుఁడు విశ్వరూపుఁడు, ఆయనకు విశ్వంభరుఁడనియుఁ పేరు కలదు. ఎనమండుగురు తోబుట్టువు లుండిరటగాని వారెవ్వరు జీవించి కొంతకాల ముండినవారుకారట. గౌరాంగుఁడు బాల్యమున నల్లరిచేయుచుండు బాలుఁడని ప్రతీతి కలదు. విశ్వరూపుండును గొప్ప విద్వాంసుండై విరాగియై సన్యాసము స్వీకరించెను. గౌరాంగుఁడు క్రీ. శ. ౧౪౮౫ లో జన్మించినట్లు చెప్పుచున్నారు.

నవద్వీపమున గంగాతీరమునందు తప మాచరించుచుండిన జగన్నాథమిశ్రునకు ఆడుపిల్లల మృతులును, విశ్వరూపునివిరాగము, సన్యాస స్వీకరణమును, గొప్ప మనోవేదనఁ గల్గించెనట.

షడ్దర్శనములు చదివిన వాసుదేవసార్వభౌముండను గొప్ప విద్వాంసుం డొకఁ డక్కాలమున నవద్వీపమునందు సుప్రసిద్ధ చతుష్పథి (అనఁగా శాస్త్రపాఠశాల) ని నడపుచుండువాఁడట. గౌరాంగుఁ డాపాఠశాలయందు జేరి విద్యాభ్యాస మొనర్చినకొలఁది అల్లరిమాని శాంతస్వభావము కలవాఁడై విద్వాంసుఁ డగుచుండినతరి జగన్నాథమిశ్రుఁడు మృతినందెను. దుఃఖితయగు శచీదేవియు గౌరాంగుఁడును విరాగియగునేమో యని వెఱగందుచు పుత్రుని వివాహమాడు మని బోధించుచుండెనట. అతఁడును వల్లభాచార్య పుత్రికయగు లక్ష్మీదేవిం బరిణయమై విద్యాభ్యాసము ముగించి తాబాలురకుఁ బాఠములం జెప్పుచు న్యాయశాస్త్రమున దిట్టరియై గొప్ప గొప్ప పండితుల కజేయుండై యుండెనని చెప్పఁబడినది. అక్కాలమున శ్రీవాసుండను భక్తుఁడు గౌరాంగునితో శ్రీకృష్ణునిపై భక్తిలేనిపాండిత్యము సమర్థతయు నిరర్థకము లనియెనట. దానికిం గౌరాంగదేవుఁడు పరమేశ్వరుఁడు నాకు భక్తి నొసంగనిండని ప్రత్యుత్తరమిచ్చెనట. మరియొకతరి వేఱొకపండితుఁ డొక న్యాయశాస్త్రటీకను వ్రాసి గౌరాంగపండితునికిం జూపెనట. అదివఱకే తానును రచించిన గౌరాంగస్వామి 'నే నొకటి వ్రాసితి' ననిన నాపండితుఁడు ఖిన్నుండై 'మీగ్రంథముండ నాగ్రంథముం జూచువా రెవ్వ రుందు'రన నామహాత్ముఁడు దయార్ద్రహృదయుఁడై తనగ్రంథముం జింపి పారవైచి 'ఇఁక మీగ్రంథము ఆదరణ

నొంకునని నెనట. ఆపండితుఁ డచ్చెరువంది వందన మొనర్చి 'గౌరాంగదేవా' ఇంతస్వార్థత్యాగి వగు నీవు దేశికుఁడవై యుండదగిన వాఁడ' వని నుతించెనట.

పిమ్మట గౌరాంగుఁడు గ్రామమున లేనితరి యాతని యనుంగుపత్నియగు లక్ష్మీదేవి మృతి నంద, తిరుగ విష్ణుప్రియయనుకన్యం బరిణయంబై కాలముఁ బుచ్చుచుండిరట. ఆమహానీయుఁడు గయయందు వసించుచున్న ఈశ్వరపురి యను యోగికి శిష్యుండై యోగాభ్యాస మొనర్చి విరాగము కలుగ ప్రారంభించెనట పిదప నిత్యా నందులను భక్తాగ్రేసరుం జేయసకుఁ గురుండై వైష్ణవమతధర్మమును, విష్ణుభక్తిని బోధించెనట. తోడనే విష్ణుభక్తియు వృద్ధినందుచుండెను. నీవప్పుడప్పుడు భక్తిచే మైమరచియుండుటయు, అట్టితరి విష్ణుదేవుఁడు నిరికడనేయుంట వారికి దోచుచుండుట వీరిని జనులు చైతన్యదేవుం డని యనుచుండిరట. వీరికి శిష్యు లసంఖ్యాకు లుగ నేర్పడి విష్ణుభక్తికి చైతన్యవిధాన మేర్ప డియెనట. చైతన్యమతమును వీరిఱువదినాల్గవ సంవత్సరమున నే శ్రీజగన్నాథమునఁ బోధించిరనియు, పిదప నుత్కల సీమలందు బోధించి రనియు, ముప్పదియవయేట నీలాంజరక్షేత్రమున యుండి బోధించుచుండిరనియు, వీరు కొంతకొంతకాలము శాంతిపూర్, బనారస్, వ్రజమండలము, రామే శ్వరము వఱకుఁ గల దక్షిణసీమలు దర్శించి విష్ణుభక్తి బోధించిరనియు చెప్పుదురు. (చైతన్య మతము చూడుఁడు)

గౌరాత్రేయ గోత్రము — ఆత్రేయ గణము చూడుఁడు.

గౌరాంభి గోత్రము — భృగుసంతతి. ఆర్ష్టిషేణగణము చూడుఁడు.

గౌరి గోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

గౌరిత్రయ గోత్రము — వశిష్ఠ గణము చూడుఁడు.

గౌరిపురము – వంగదేశపు రాజధానిగ నుండెను. (వంగదేశము చూడుఁడు).

గౌరివాయనగోత్రము — నిధ్రువ గణము చూడుఁడు.

గౌరీ ఉదయూర్ గుహ - హిమవన్నగ సీమలందు ఉదయూరనిన గుహ కర్థము. టిబెట్టు దేశమున భరతదేశమునుండి తకలాకోటమీఁదుగ మాన సరోవరమున కరుగుమార్గమున తకలా కోటనుండి ౧౭ మైళ్లదూరముననూ, ఆల్మోడా నుండి ౨౦౮ మైళ్లదూరముననును కల గుహ. ఇది గౌరీదేవి జలకమాడుట, విఘ్నేశ్వరునిం జేయుట మొదలగు కథలకు రంగస్థలము. గుహయందు వేడినీళ్ల జలధార కలదు. అది గౌరీదేవి తొల్లింట జలకమాడిన జలనిలయ సంబంధ మగుటచే స్నానము సౌఖ్యముగ నుండెడిని. ఇట బసలకు మూడు గుహలు వేఱుగ గలవు.

గౌరీ కళ్యాణము పాడుట — ఇది మంగళ పాటవంటి యర్థమేగల ఆంధ్రభాషా సాంప్రదాయార్థ పదము. ఒకపనిని పాడుచేసి నని చెప్పుట కీయుక్తిని హేళనగా వాడుచుందురు.

గౌరీ తపోవ్రతము — మార్గశిర బహుళ అమావాస్య. వ్రతదినము.

గౌరీ నది — దీనిం దొల్లింటి గ్రీకులు గౌరయోస్ అనివ్రాసిరి. ఇప్పటిపేరు పాంజ్కోరా. ఇది పంచగౌరీయని యుండిన పేరుయొక్క వికార రూపము. ఈ నదిపై పంచగౌడమనుపుర మును కలదు. ఈనది శుభవస్తు (స్వాత్) నదితో కలసి లాండో[illegible]యనుపేరున నడచుచు కుభా

(కాబూల్) నదియందు చేరుకొనును. మహాభారతము సభాపర్వము 32 యందు పంచకార్పాతము పంచగౌరీనదీతీర దేశమనియు, పంచకార్పాతదేశమనియు, దానిని సహదేవుడు జయించెననియుం జెప్పఁబడినది. కాన నక్షాలమున నీప్రాంతదేశమునకు పంచకార్పాతమనియు పేరుండెనని తెలిసెడిని. (పంచకార్పాతదేశము చూడుఁడు). గౌరీనదులు ఇప్పటికాశ్మీరరాజ్యములోని గిల్గెట్‌కడ జనించి ఖానాక్ స్వాత్‌ల నడుమగ ప్రవహించ మొదలిడును. (పంచగౌరీదేశము చూడుఁడు).

గౌరి లేక గౌరీదేవి — పార్వతీదేవికి గౌరీదేవియని నామాంతరము. తెల్లనిదియని భావము. పెంపుడుతండ్రి హిమవంతుఁడు. భర్త పరమేశ్వరుండగు శివుండు. వరుణుని భార్యయొక తె గౌరీదేవి కలదు.

గౌరీపౌర్ణమి — ఆశ్వీజశుద్ధ పౌర్ణమి యందు సేద్యమొనర్చువారు తమ పొలములందలి సస్యముల రక్షణకుఁ గౌరీశంకరులను పూజింతురు. వెన్నుతోనున్న వరికుబ్బును గౌరీదేవిగను, నందివాహనారూఢునిగ శంకరవిగ్రహమును ఊరేగించి పూజించుట ఆంధ్రదేశపు రైతులందాచారమైయున్నది. తెలుచుగ నీదేవతలకు గౌరమ్మ యనియు, నందెన్నయనియు వాడుటయుం గలదు.

గౌరీలతాలింగమండలము— ఇది ఆగమోక్తమగు రంగవల్లి (ముగ్గు లేక పట్టు). చిన్మయదీక్షాదులందు దీనినిడుచుందురు. వీరాగమమునందు చెప్పఁబడినది. దీనింగూర్చి ఇట్లుఁ జెప్పఁబడినది. శ్లో॥ క్షేత్రేవింశపదీకృతే నృప వరై రంభోరుహంమధ్యమే ౹ కుర్యాద్దిక్షు వార్ధిసాగరపదైః పట్టంచకంఠంగళమ్ ౹ కంఠపట్టికమూలలింగమధత ఊర్ధ్వేశికాభిత్రపదైః ౹ వల్లీస్యాత్పరమేవమండలమిదం గౌరీలతాలింగకమ్॥ వింశపదీకృతే క్షేత్రే యనిన ఇరువది గడులు పొడవును, ఇరువదిగడులు వెడలుపును గల్గిన నాల్గువందలగడుల చతురశ్రప్రదేశమని భావము· ఈనాల్గువందల గడుల మధ్యప్రదేశమున పదునారు గడులందు అష్టదళపద్మము లిఖించవలెను. పిదప నాల్గుదెసలనుండియు మొదలిడి (వార్ధిసాగరపదైః యనిన చతుస్సముద్రార్థములచేత) మధ్యనున్న ఎన్మిదిగడులచే నాల్గుదెసలను నాల్గు అధఃపట్టికలు లిఖించవలయును. (లింగము చూడుఁడు). తరువాత నారుగడులచే (మధ్యగదులనియె భావము) నాల్గు అధఃకంఠములును, తరువాత మధ్యగదులు నాల్గును, వాటితరువాత వరుసయందు నాల్గుగడులంగల్పి ఎన్మిదేసిగడులచే నాల్గుదెసలందు నాల్గుకంఠములను రచించవలెను. ఇట్లు అధఃకంఠమారుగడులును, కంఠమెన్మిది గడులును కలసి పదునాల్గు గడులగును. వార్ధిసాగరశబ్దములు రెండును సముద్రార్థపదములే గాన, సప్తసముద్రములుగ నర్థము చెప్పి ఏడు ఏడూ కలసి పదునాలుగని ఇచటియభిప్రాయము. పిదప వార్ధిపదమునకు సాగరపదమునకు రెంటికిం గూడ నొక్కొకదానికి నాల్గు ఏడు సాఖ్యలు అర్థములుకలవని పైనిచెప్పఁబడియున్నది.ఆరెంటిం గల్పి పదునొకండర్థముచెప్పి రెండుపదకొండ్లు ఇరువదిరెండు గడులలో నాల్గులింగములందు ఊర్ధ్వకంఠము లారుగడులతోడను, ఊర్ధ్వపట్టికలెన్మిదేసి గడులచేతను, ఆద్యప్రదారికలు రెండు వరుసలుగ ఎన్మిదేసిగడులచేతను (ముత్తియిరువది రెండు గడులు) రక్షించిన నాల్గు దెసలనుండి నాల్గు లింగములు (అష్ట దళ పద్మమున్న పదునారుగడుల క్రిందుగ) ఏర్పడును. ఇంక రంగవల్లియొక్క నాల్గుమూలలను (ఆరేసి గడుల పొడవు, ఆరేసిగడుల వెడలుపుంగల్గిన) ముప్పది

యారేసి గదులచౌకములు నాలుమిగిలెడిని. వాటియందు చుట్టునుండిన యొకగదివరుస మార్గమును వదలి లోనున్న (నాల్గు నాలుగులు) పదునారుగదుల చౌకములందు లతలు లిఖించవలయునని చెప్పఁబడినది తరువాత నడుమను (పదునారుగదుల చౌకమునందు) లిఖించబడియున్న అష్టదళపద్మమునకు నాల్గుమూలలందు నాల్గేసిగదుల చౌకములు మిగిలెడిని. వాటియందు పటమునందు చూపఁబడిన విధమున నడుమ నష్టదళపద్మములు లిఖించునటులఁ జెప్పఁబడియున్నది ఈగౌరీలతాలింగమందు వేత్వేలు తావులందు వేత్వేఱురంగులు చెప్పఁబడినవి. వాటి



శ్లోకములును వివరించుటకన్న ఒకపటమున వివరించుట సమంజసము. ఇంతయెగాక గౌరీలతాలింగ మండలమునకుం దూర్పున స్వస్తికశంఖములును ఆగ్నేయదిశయం దష్టదళ పద్మమును, దక్షిణదిశయందు అబ్జుకశఛత్రములును, నైఋతిదిశయందు పంచకోణమును, పశ్చిమదిశయందు నాగబంధము, పద్మత్రయము (మూడు అష్టదళపద్మములు) ను, వాయవ్యదిశయందు షట్కోణమును, మఱియు నటనే వేఱొక యష్టదళపద్మము, శొమ్మిదిగముల చౌకపుమండల ప్రదేశమును, ఉత్తరదిశయందు చామరశూలములును, ఈశాన్యదిశయందు అష్ట కోణమును ఉండవలయునని చెప్పఁబడియున్నది. ఈసంబంధమగు హోమగుండములు వేఱు తావున వివరింపఁబడినది.

గౌరీశంకర శిఖరము (ఎవరెస్టు శిఖరము)-హిమవన్నగముల నెత్తైనశిఖరము. ఇది ప్రపంచమందన్ని శిఖరములకన్న ఎక్కువఎత్తు గల్గియుంట ప్రథమశిఖరముగ నెన్నఁబడుచున్నది. ఆంగ్లులు దీనిని ఎవరెస్టు అనుచున్నారు. దీని ఎత్తు సముద్రపు మట్టముపై ౨౯,౦౦౨ అడుగులని లెక్కించబడినది. దీనికి గౌరీశిఖరమనియుం బేరు కలదు. వరాహపురాణము ౨౧౫ నాదిది ప్రశంసింపఁబడినది.

గౌళి (బల్లి) శాస్త్రము — ఇది శివప్రోక్తమని చెప్పఁ బడినది. ఇది గౌళి పతనమనియు (బల్లిపాటు), గౌళి వాక్కనియు (బల్లి పలుకు) రెండు భాగములు కలది.

౧. గౌళి పతనము (బల్లిపాటు) పురుషులకు- ౧. తలయందు బల్లిపడిన, కొంచెము కలహము గల్గి కార్యజయము కల్గును, ౨. జుట్టు-కొంచెము కలహముగల్గి కార్యజయము కల్గును, ౩. కుడి చెంప-మిత్రులను గౌరవించుట, ౪. ఎడమచెంప-చింతిత కార్యసిద్ధి, ౫. జుట్టుముడి-వ్యాధి, ౬. నడి నెత్తి- మరణతుల్యమగు ఆపద, ౭. ముఖము-ప్రయత్నమూలకమగు ధనలాభము, ౮. కనుబొమలు-ధనవ్యయము, ౯. భ్రూమధ్యము-ధనలాభము, ౧౦. కుడికన్ను-కష్టములు. ౧౧. ఎడమ కన్ను-శుభము, ౧౨. లలాటము-బంధుసన్దర్శనము, ౧౩. నాసికము (ముక్కు)- సౌఖ్యము, ౧౪. నాసికాగ్రము-కష్టములు, ౧౫. కుడిచెవి-దుఃఖము, ౧౬. ఎడమచెవి-లాభము, ౧౭. నడిమిచెంప మృష్టాన్నభోజనము, ౧౮. అధరోష్టము-ధనలాభము, ౧౯. ఉత్తరోష్టము- కలహము, ౨౦. రెండుపెదవులు-మృత్యువు, ౨౧. గడ్డము-బలవంతులతో వైరము, ౨౨. కంఠము-స్నేహదర్శనము, ౨౩. మెడవెనుక భాగము-శత్రుభయము, ౨౪. ఎడమ మూపురము-జయము ౨౫. కుడిమూపురము-రాజభయము, ౨౬. హస్తము-ద్రవ్యనష్టము, ౨౭. చేతి మణికట్టు-భూషణలాభము, ౨౮. మోఁజేయి-ధనహాని, ౨౯. వ్రేళ్లు-స్నేహ దర్శనము, ౩౦. గోళ్లు-ధన వ్యయము, ౩౧ గోళ్లుకొనలు , ౩౨ అరచేయి-సౌఖ్యము, ౩౩. పిడికిలి-బాధనము, ౩౪. పిరుదు-వార్తాశ్రవణము, ౩౫. ప్రక్క-బంధుదర్శనము, ౩౬. కడుపు-ధనలాభము, ౩౭. రొమ్ము-సౌఖ్యము, ౩౮. నాభి-స్త్రీ సుఖము, ౩౯. కుడి భుజము-సకలము, ౪౦. ఎడమభుజము-గౌరవము, ౪౧ మూఁకేయి-భార్యతో కలహము, ౪౨. మొల-వస్త్రలాభము, ౪౩. మోచేయి - సుఖ దుఃఖ మిశ్రమ ఫలము, ౪౪ గుహ్యము- మరణము, ౪౫. తొడలు-వస్త్రాభరణ నష్టము, ౪౬. నోరు- రోగము, ౪౭. మోఁగాళ్లు- బంధనము, ౪౮. కాలిపిక్కలు-ప్రయాణము, ౪౯. పాదములు- కష్టములు, ౫౦. పాదముల వెనుకభాగము- సుఖము, ౫౧. కాలివ్రేళ్లు- పుత్రపీడనము, ౫౨. కాలి గోళ్లు- పశుహాని, ధనహాని, ౫౩. అరికాలు,

యందు బల్లిపడిన- శత్రునాశనము ఫలముగ జెప్పఁబడినది.

గౌళిపతనఫలములు స్త్రీలకు- ౧. శిరస్సు- సంపద, ౨. నడినెత్తి- మరణతుల్యమగు నాపద, ౩. కొప్పు- వ్యాధి, ౪. కొనవెంట్రుకలు- మానహాని, ౫. గొంతుక- కలహము, ౬. నొసలు- ధననాశము, ౭. ఎడమచెంప- భర్తకుఁగీడు, ౮. కుడిచెంప- బంధుదర్శనము, ౯. ఎడమచెవి- ఆయువు, ౧౦. కుడిచెవి-ధనలాభము, ౧౧. కండ్లు- భర్తప్రియము, ౧౨. ముక్కు- రోగము, ౧౩. ఉత్తరోష్ఠము- కలహము, ౧౪ అధరోష్ఠము- ధనము, ౧౫. రెండుపెదవులు కలసి- కష్టము, ౧౬. గడ్డము-కలహము, ౧౭. మొగము- మృష్టాన్నభోజనము, ౧౮. కంఠము- ఆభరణములు, ౧౯. బాహుమూలములు- సౌఖ్యము, ౨౦. మెడ వెనుకతట్టు - బంధుదర్శనము, ౨౧. భుజములు- శుభసౌఖ్యములు, ౨౨. వీపు- మృతవార్తాశ్రవణము, ౨౩. కుడి హస్తములు- ద్రవ్యలాభము, ౨౪ ఎడమహస్తము- మనస్తాపము, ౨౫ అరచేయి- సుఖము, ౨౬. ముంజేయి- లాభము, ౨౭. మోఁజేయి- చింత, ౨౮. వ్రేళ్లు- భూషణప్రాప్తి, ౨౯. హృదయము - దుఃఖము, ౩౦ కడుపు - పుత్రీపుత్ర వివాహ కార్యములు, ౩౧. నాభి- కీర్తి, ౩౨. గుహ్యము - కష్టము, ౩౩. నడుము-వస్త్రలాభము, ౩౪. ముఖము- వ్యాధి, ౩౫. పిక్కలు- బంధుదర్శనము లేక ప్రయాణము, ౩౬. మోకాళ్లు- నిర్బంధము, ౩౭. చీలమండ- కష్టము, ౩౮. ఎడమకాలు- ప్రయాణము, ౩౯. కుడికాలు-శత్రునాశనము, ౪౦. కాలివ్రేళ్లు- సంతానలాభము, ౪౧. కాలిగోళ్లు-ధనలాభము, ధాన్యలాభము (బల్లిపడిన) దని చెప్పఁబడినది.

గౌళిపతన దిక్కుల ఫలము (స్త్రీపురుషు లిద్దరకు)- ౧. తూర్పు- చింతితకార్యజయము ఆలస్యము, ౨. ఆగ్నేయదిక్కు- అగ్నిభయము, ౩. దక్షిణము- మృత్యుసంకటము, ౪. నైఋతి దిక్కు- కలహము, ౫. పశ్చిమమున-ధనలాభము, ౬. వాయవ్యదిశ- వ్యాధి, ౭. ఉత్తరము- గౌరవముప్రాప్తి, ౮. ఈశాన్యము- కార్యసిద్ధి (చింతితము).

పైనుండి బల్లి పాన్పుపైఁబడిన తొలుత లాభమును, పిదప కష్టమును గల్గుననియు, తాగూర్చుండు ఆసనమునఁబడిన శుభ, అశుభ మిశ్ర ఫలమును, త్రోవనేగుతరి చెట్టుపైనుండి బల్లి పడుట జూచినయెడల శత్రువులకు జయమనియు చెప్పఁబడినది. అన్నము తినుచుండగా విస్తరియందు బల్లిపడిన బంధుమిత్రసన్మానము గలుగుననియు (ఆవిస్తరిని తోడనే వదలివేయవలయుననియు), వంటచేయునిప్పున బల్లిపడుటచూచిన కళత్రకష్టము కల్గుననియు, దేవాలయములోని కేగుచుండుతరి బల్లిపడిన ఒక సభాధ్యక్షుండగునంతటి పదవి యబ్బుననియు, తానెక్కు శకటమున తాఁజూచుచుండగ బల్లిపడిన ప్రయాణమును, కార్యజయమును గల్గుననియు చెప్పఁబడినది.

బల్లిపడి దీప మారిపోయెనేని ఆయిల్లు పాడుపడుననియు, దీపమున బల్లి పడి మరణించిన త్వరలో నాయింటినుండి పీనుగ వెడలుననియు, తన శరీరముపైగాక తాకట్టుకొని లేక కప్పుకొనియుండు బట్ట కడను బల్లి పడునేని మానహాని కల్గుననియు తాబట్టిన యాయుధముపై బల్లి పడుట కలహము గల్గుననియు, బల్లిపాటు ఫలములు చెప్పఁబడినవి.

బల్లిపాటు దోషపరిహారమున సచేలస్నానము దీపారాధనము చేసి దానిం దర్శించుటయుం జెప్పఁబడినవి.

బల్లి పలుకు ఫలము-దినమునందు సూర్యోదయాదిగ పగలు నాల్గును, రాత్రి నాల్గును ఎన్మిది జాములు కలవు. అందొక్క జామున ఎన్మిది దిక్కులందు బల్కిన బల్లి పల్కులకు ఫలములు వివరింపఁబడినవి. ఒక్కొక జామునకు గడియలు నేడున్నర యనియు, గంటలు మూడనియు, ఎఱుంగవలయును.

౧. తూర్పు-౧వ జాము భయము, ౨వ జాము చింత, ౩. హాని, ౪. క్షయము, ౫. లాభము, ౬. ధనము, ౭. సంపద, ౮. శుభము. ఈఫలములు ఎన్మిది జాములకుఁ గ్రమముగా గల్గునని ఎఱుంగునది.

౨ ఆగ్నేయము-౧. రోదనము, ౨. రణము, ౩. భుక్తి, ౪. జూదము, ౫. వస్త్రము, ౬. ధనము, ౭. శుభము, ౮. జయము.

౩. దక్షిణదిక్కు-౧. బంధు దర్శనము, ౨. లాభము, ౩. క్రోధము, ౪. కష్టము, ౫. మరణము, ౬. చింత, ౭. మృష్టాన్న భోజనము, ౮. శుభము.

౪. నైఋతిదిశ-౧. మరణము, ౨. సంతోషము, ౩. శుభము, ౪, శత్రుభయము, ౫. అశుభము, ౬. హాని, ౭. ధనము, ౮. సంపద.

౫. పశ్చిమదిశయందు-౧. ధనము, ౨. చుట్టములు, ౩. లాభము, ౪. మరణము, ౫. శుభము ౬. కీడు, ౭. ధనము, ౮. సంపద.

౬. వాయవ్యదిశ-౧. మేలు, ౨. లాభము, ౩. ధనము, ౪. సంపద, ౫. వాహనము, ౬. శుభము, ౭. స్థిరము, ౮. జయము.

౭. ఉత్తరదిశ-౧. మరణము, ౨. లాభము, ౩. శుభము, ౪. భక్తి, ౫. సంతోష వార్తాశ్రవణము, ౬. సుఖము, ౭. భయము, ౮. జయము.

౮. ఈశాన్యదిశ-౧. గండము, ౨. అగ్నిభయము, ౩. సుఖము, ౪. జయము, ౫. వివాహము, ౬. లాభము, ౭. స్త్రీలకు కీడు, ౮. నిష్ఫలము.

ఇటుల నీ అరువదినాల్గు ఫలములు బల్లి ఏ దిక్కు బల్కునో ఎఱింగి అప్పు డున్నవ జామో లెక్కించుకొని దాని ఫలము నెఱుంగునది.

ఇంకను ప్రయాణ కాలమున బల్లి ఎడమ వైపున బల్కిన సంపద, జయము ననియు ప్రయాణ ప్రవేశ కాలమున బల్లి దక్షిణముగ బల్కిన కార్యసిద్ధి యనియు, శుభకార్యములందు దక్షిణముగ బల్కిన శ్రేయస్కరమనియు, కుడి వైపునుండి పల్కిన ఆలస్య మనియు, ఎదురుగ బల్కుట కార్యనాశ కరమనియు, వెనుకను బల్కిన శుభమనియుం జెప్పఁబడినది. మఱియు ప్రయాణములందు గాక తక్కిన కాలమున బల్లి ఎడమవైపున బల్కుట శ్రేయముకాదని కొందఱనిరి.

బల్లులు రెండు మూడు కలిసి పల్కిన పల్కులకు తోరణగౌళి వాక్క నియెదరు. దీనికి ఫలము, స్నేహితులు, బంధువులు, ప్రియరాండ్రు వచ్చుటయు, చింతిత కార్యసిద్ధియు, సంతోషము నని చెప్పఁబడినది.

గౌష్టాయన గోత్రము — జమదగ్ని వత్స ఉపగణము చూడుఁడు.

గౌర్వాయన గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

గౌర్వన్న గోత్రము— ఆత్రేయగణము చూడుఁడు.

గౌల్సు (Gauls) జాతి — తొల్లింట రోమనుల ప్రాబల్య కాలమున ఫ్రాన్సుదేశమునకు Gallia అని పేరుండెనట. రోమనుప్రభుత్వము వారు ప్రజలను గౌల్సుఅని వాడుచుండిరట.

గార్జిగ గోత్రము — వీతహవ్య లేక యాస్కగణము చూడుడు.

గ్రౌండు రెంటు (Ground rent) — వాణిజ్యసంబంధ పరిభాషాపదము ఒకరికి హక్కు గల జాగాయందు ఇండ్లు మొదలగునవి నిర్మించి వారికి ఏటేటగాని, నెలనెలకుగాని చెల్లించుచుండు కట్టుబడి మూల్యము. అట్టిజాగాను Lease hold land అనియెదరు.

గ్రౌండేజి (Groundage) — వాణిజ్య సంబంధ పరిభాషా పదము. ఓడ రేవున నిలుచు తరి అది ఆక్రమించియుండు జాగాకగు సొమ్ము (Charge). ఇట్లు వార్ఫేజి మొదలగు ఛార్జీలు వసూలు చేయుటయుగలదు.

ఘజనీ (ప్రాల్లిటి గాంధారదేశపు గజనీ పురము) — ఇప్పుడు అఫ్ఘనిస్థానములోని పురముగనున్నది కాబూల్ నగరమునకు నైఋతి దిశగ ఎనుబది మైళ్ళదూరము. పదివేలమంది జనులు వసించుచున్నారని అంచనా వేయఁబడినది. గజనీ మహమ్మదు వీరుఁడు యీఘజనీపుర వాసియె.

ఇప్పటి ఘజని పట్టణము నవీనమైనది. ఆ కాలపు ఘజనీపురపు పాడు ఇప్పటి పట్టణమున కీశాన్యదిశగ మూఁడుమైళ్ళ దూరమున గాననగుచున్నది.

ఘటకర్పరుఁడు (కాత్యాయనుఁడు)— ఉజ్జయిని నగరము చూడుఁడు.

ఘటప్రదీప న్యాయము – కుండలోఁ బెట్టిన దీపమని యర్థము. ఆవెలుతురు కుండలో ననేకాని పైకివ్యాపించదని భావము.

నిర్బంధముకులోనై బయటఁబడని మహాత్ముని గూర్చి యీన్యాయము వర్తించును.

ఘట్టప్రభువు కవి — ఆంధ్రకవులలో నాధునికులందు పరిగణింపఁబడిన వాఁడు యాజ్ఞవల్క్య బ్రాహ్మణుఁడు (ప్రథమ శాఖ). తండ్రిపేరు ఎల్లామాత్యుఁడు. రచించినవి యాజ్ఞవల్క్య చరిత్రము, కుచేలో పాఖ్యానము, సురాభాండేశ్వరము. నెల్లూరు మండల వాసియని చెప్పఁబడినది. కవిత్వమునందు లోకోక్తులు న్యాయములు గూర్చుటయందు నిపుణుఁడు.

ఘంటకుల గోత్రము — ఘంటా స్థూలకల చూడుఁడు.

ఘంటలు (Bells) —



భరత దేశమునకు గంటలుపోత పోయువిధాన మనాదిగ తెలిసిన విద్యయే కాని క్రొత్తది కాదు. ప్రతిహిందూ దేవాలయమునను నాదమునకై ఘంటలు వ్రేలాడదీయంబడి యుండును. క్రైస్తవ దేవస్థానములందు సహా నీఘంటానాదము సుప్రసిద్ధమే. ఘంటలోంకార నాదము చక్కగ వల్లునటుల తగుపాళ్ళతో లోహములు గరగించి పోత పోయుదురు. ఇందు ప్రధానభాగము కంచు లోహము. దీనినాంగ్లమున బెల్మెటల్ అనియెదరు ఇది అర్హనాదముల వల్లునటుల పాళ్ళంగల్పి కంచుగరగించుట, పోతపోయుట, పిదప నాదము కనువగురీతిని దానినరగదీసి నాదము

గుమర్చుట మొదలగు పనులన్నియు నొకకళగ నేర్పడియున్నది.

భరతదేశమునకు ప్రక్కనేయున్న బర్మాదేశస్థులీకళను చక్కగ గ్రహించి గొప్పగొప్ప ఘంటలను పోతఁబోసి తమదేశమున దేవాలయములందు ప్రతిష్ఠించి యున్నారు. ఐరోపాఖండమున రష్యాదేశమందలి నుజినీనోవగరాడ్ సీమ ఘంటలనుచేయ పేరందినది. సుప్రసిద్ధమగు నుజినీనోవగరాడ్ సంతయుం దీఘంటల ప్రదర్శనము, బేరము సుప్రసిద్ధములు. చీనాదేశమును ఈవిద్యయందారి తేరినట్లు అనాదిగనే పేరందినది. జపాన్ దేశమునం దీకళయుం దారితేనవారు కానవగుచునే యున్నారు. ఇంకఁగొన్ని యితరదేశములందీవిద్య నేర్చిగిన వారున్నను, పెద్దపెద్ద పరిమాణముల ఘంటలు పోతఁబోయంబడమి సుప్రసిద్ధములు కాకున్నవి. ప్రపంచమందలి పెద్దపెద్ద పరిమాణములు గల్గిన ఘంటలంగూర్చి ఇటనించుక వివరించుట సమంజసము.

౧. మింగూన్ ఘంట- బర్మాదేశమున మాండలే నగరమున కెగువను తొమ్మిదిమైళ్ళ దూరమున నైరావతీనదీ పశ్చిమ తీరమున మింగూన్పురము నందలి బుద్ధదేవాలయము నందున్నది. దీనిఎత్తు ౩౧ అడుగులు, అడ్డుకొలత ౧౬ అడుగులు. ఘంటబరువు ౮౦ టన్నులు. దీనిం బరువగు కఱ్ఱలతో మోదుచు మ్రోగింతురు. కర్జన్ప్రభువు రాజప్రతినిధిగ నుండిన కాలమునం దీఘంట భూమియందు పడియుండ నెత్తించి ఇట వ్రేలాడదీయం జేసెను.

౨. ట్సార్ బెల్- ఇదిరష్యాదేశపు మాస్కో నగరమున క్రిమ్లిన్ దేవాలయావరణమున, ఇవాన్వెల్కిటవరు అనంబడు తావుననున్నది. ఘంట యెత్తు ౧౯ అడుగులు, చుట్టుకొలత మొదటను ౬౦ అడుగులు, ఘంట బరువు ౨౦౦ టన్నులు. ఇది పగిలిపోయినది. ఆపగిలిపోయినముక్కయె పది టన్నులు బరువుకలది. ఇది ఎప్పుడును మ్రోగియుండలేదు.

క్రీ. వె. ౧౭౩౫ లో ఉత్తరువు లొసంగఁబడి పోతపోయంబడినది. క్రీ. వె. ౧౭౩౭ లో దీనిం బోయు కర్మాగారమునందగ్ని ప్రమాదముకల్గి ఘంట అడుగుభాగమున పగిలి పదిటన్నుల బరువుగలముక్క ఊడిపోవ నాఘంట నటనేవదలివైచిరి. పిదప నూరు సంవత్సరములనాడు తీసి ఇప్పుడున్నతావున రాతిగోడంగట్టి దానిపైఁ బోయినభాగము నానించి నిలపి పోయిన భాగమందే ద్వారముంగుదర్చి, తలపై బాతిని శిలువను నిలపి లోన నొకదేవాలయముగ నుపయోగించు చూడిరి.

ఘంట వెలుపలిభాగమున జారు ఇవాంద్రభుని యొక్కయు, వారిధర్మపత్ని విగ్రహములు, ఏనా ఇవానాగారి విగ్రహము, క్రీస్తుప్రభువు, సెంటుపీటరు, సెంటుపాల్, సెంటుజాన్, ఋషుల విగ్రహములు Bas Relief పనితనమున చిత్రింపంబడియున్నవి గానఁగుచుండును. ఈ జారు ఇవాంద్రభునియాజ్ఞ మేఱకే చేయఁబడిన, ఇంతే పరిమితిగల వేఱొకగంటయుంగూడ కలదందురు. అది ఇంతకన్న చాలాచిన్నదియై ౧౨ టన్నుల బరువు కలదియని చెప్పంబడినది.

తరువాతం జెప్పఁదగినది చీనాదేశపు పీకిఙ నగరమున కుత్తరముగా రెండుమైళ్ళదూరమున నొకదేవాలయమున కఱ్ఱదూలమునకు వ్రేలాడదీయంబడియున్న ఘంట. ఇది వ్రేలాడదీయంబడి మ్రోగుచున్న పెద్దదియని చెప్పిరిగాని, దీనికన్న పెద్దదియగు మింగూన్ఘంట, ఎత్తింపంబడిన పిదప నదియే నాగౌరవమునకు పాత్రమాయెను. ఇది ౧౬౦౬ లో పోతపోయంబడినది. ఎత్తు ౧౪ అడుగులు, చుట్టుకొలత ౩౪ అడుగులు, బరువు

౫౨ టన్నులు, మందము (దళసరి) తొమ్మిదంగుళములు.

చీనాదేశ మేలిన ప్రభువులలో చీనాజాతి (అనగా మంచూజాతి కాదు) ప్రభుండగు యుంగ్‌లో అను పేరుగల చక్రవర్తి పాలనమున ఆయన ఆజ్ఞ మేరకు ఆయన పరిశీలన క్రిందనే ఐదు ఘంటలు పోతపోయబడినవట. ఈ భూపతి ౧౪౦౩ లో సింహాసన మధిష్ఠించినవాఁడు. గొప్ప పరిపాలకుండని పేరొందినవాఁడు. న్యాయశాస్త్రమును శాసనమొనర్చినవాఁడు.

ఈ ఐదు ఘంటలలో పేర్కొనఁదగిన ఘంట పీకింగ్ నగరము జుట్టియున్న కోటగోడల వెలుపట అడ్డముగా పడి, సగము భూమియందు పూడియున్నది. దీనిబరువు ఏబదిటన్నుల కధికముండునని అంచనా వేయబడినది. కొంటెరూపము లోకటిగ నేయున్నవి కొలతలును సరిగా నెఱిఁగిని. తక్కిన మూడు ఘంటలంగూర్చి తెలియరాకున్నది.

పిదపఁ జెప్పఁదగినది, జపాను దేశమున క్యోటో పురమున, దైబుట్సు అనంబడు దేవళమున వ్రేలాడదీయఁబడి పనిచేయుచున్న ఘంట ఇది ౧౬౧౪ లో పోతపోయఁబడినది. పదునాలుగడుగుల ఎత్తుకలది. అడ్డుకొలత తొమ్మిదడుగులు, దీనిబరువు ౬౩ టన్నులు.

పిదపఁ జెప్పఁదగినది, ఆ క్యోటో పురమందే చియోనిన్ అనంబడుమఠమున వ్రేలాడదీయఁబడిన ఘంట ఈమఠము బౌద్ధశాఖ జపాన్ జోడో శాఖలది. ఒకమంటపమున వ్రేలాడదీయఁబడినది. ఎత్తు ౧౧ అడుగులు, అడ్డుకొలత ౯ అడుగులు. ఇది ౯౪ టన్నుల బరువుకలది కఱ్ఱలతో మోది ప్రయోగించుచున్నారు. పేర్కొన గొప్ప ఘంట జపానుదేశమందలి నారా పట్టణమున గలదందురు. కాని దానిఁగూర్చి సరిగా తెలియరాకున్నది.

ఘంట సింగయ్యకవి - నందిమల్లయ్యకవి చూడుఁడు.

ఘంటాకర్ణ శివలింగము - వాలుకాదేవి చూడుఁడు.

ఘంటాకర్ణునకు అష్టాక్షరీ మంత్రోపదేశము — ఘంటాకర్ణ మహాదేవుఁడు గొప్పశివభక్తుఁడు. ఇతని వైష్ణవమంత్రముపదేశించుట వెఱ్ఱితనమని భావము.

ఘంటా వేదిక — శిల్పశాస్త్రమున దేవాలయశిల్పమనంబడు విమాననిర్మాణమునందు చెప్పఁబడిన సప్తవేదికలలో నొకటి. (విమానలక్షణము చూడుఁడు). ఈవేదికయందు మహానాశికలు, క్షుద్రనాశికలు, కోతులు, సింహములు, గండభేరుండాదిపక్షులు, ఘంటాకారముగఁ జిత్రించిన నది ఘంటా వేదిక యనంబడుననియు, పురుషవిమానములం దీవేదికకు అగ్నిహోత్రుఁడును, స్త్రీవిమానములందు ఇంద్రుఁడును, మిశ్రవిమానములం దీశ్వరుఁడును, నంకరవిమానమునందు జలమును అధిదేవతలనియు, అన్ని విమానములయందు ఘంటావేదికయందు జమదగ్నిఋషి యనియుఁ జెప్పఁబడినది.

ఘంటాశుల గోత్రము — ఘంటాస్థూలకుల చూడుఁడు.

ఘంటాస్థూలకుల గోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములు చూడుఁడు). ఘంటాస్థూలకుల గోత్రము- ద్వ్యార్షేయ (౭) గోత్రము, తొల్లింటి సంస్కృతగోత్రము పల్లవస, పల్లవగణము, ఆపస్తంబసూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథము ఆర్యప్రవరఖండ, గణేశుఁడు దేవత, పల్లవాంబ భార్య, కృష్ణాతీరము లభస్థానము, పుష్టినరస్సు లటాకము, జపము కోటి

దీపములు ౨౦, క్షేత్రసంఖ్య ౭౦, స్వర్ణ దానము, అరటిపండ్లు వర్జనీయము.

ఘట్టము — హిందూస్థానీ భాషయందు ఘాట్ అనెదరు. జలములందు స్నానమాడ తీరమునుండి నీటిలోనికిం గట్టంబడిన మెట్లవరుస (రేవుస) కు ఘట్టమనిపేరు. ఇంకను వ్యాసుండు భారతము రచించుతరి అచ్చటచ్చట శ్లోకములందు కథాసందర్భార్థము చిత్రమైన కాఠిన్యముం గల్గి అన్యార్థము స్ఫురించుచుండునటుల ఒక్కొక శ్లోకమును రచించుచు నడపెనట. అట్టిగడ్డుశ్లోకములను వ్యాసఘట్టములనుచున్నారు.

ఘటారోహిణ న్యాయము- కుండపై నెక్కిన అది చిటికిపోవును. కాని యభ్యాసము వలన కుండపై అతిసున్నితముగా నృత్యమొనర్చు వారును కలరు. చాలానేర్పరి యని భావము.

ఘటికాసిద్ధి — అంజనాద్యష్టసిద్ధులు చూడుఁడు.

ఘటీయంత్రన్యాయము — కూప యంత్రఘటికాన్యాయము చూడుఁడు.

ఘటోత్కచుఁడు — పాండవ ద్వితీయుండగు భీమసేనునకు హిడింబాసురుని చెలియలగు హిడింబయందు గల్గిన సుతుఁడు. భారత యుద్ధమున నొకరాత్రి ఒక అక్షౌహిణిదండును వధించి అర్జునునిపై కర్ణుఁడు వదలినశక్తిచే (అస్త్రమున) నిహతుఁడాయెను. కుమారుఁడంజనపర్వుఁడు. ఈతనిశిరమును శ్రీకృష్ణుని యాజ్ఞమేర కిటకుం దెచ్చి ఘటోత్కచుని స్వస్థానమగు నీయాశ్రమ స్థానమున సమాధియొనర్చినటుల చెప్పఁబడినది. అందుపై నొక దేవస్థానము నిర్మింపఁబడి అందాతనియాకారముంజిత్రించి యొక శివలింగమును బ్రతిష్ఠించిరందురు. ఆగ్రా, అయోధ్య, సంయుక్త రాష్ట్రములలోని ఆల్మోడా (కాళీకుమాన్నను) లోని చంపావతీపట్టణ పరిసరముల నున్నది.

ఘడవాలు జిల్లా — ఘడవాలు నగరము ప్రధానస్థానము (ఆగ్రా ప్రోవిన్సు చూడుఁడు).

ఘడవాల్సంస్థానము (Gharwal State) — ఇది రక్షితసంస్థానము. తొల్లింటి పేరు అరుణోదదేశము లేక చతురశీతిలింగదేశము. ఇప్పటి రాజధాని తెహిరీపురము. (అరుణోద దేశము, ఆగ్రాప్రోవిన్సు చూడుఁడు).

ఘనలోల గోత్రము — ఘనశ్రీల కులగోత్రము చూడుఁడు.

ఘనశీల గోత్రము — ఘనశ్రీలకుల గోత్రము చూడుఁడు

ఘనశ్రీలకుల గోత్రము — ఆర్య వైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్య గోత్రములు చూడుఁడు). ఘనశ్రీలకులగోత్రము ఏకాక్షేయ (౩౧) గోత్రము తొల్లింటి సంస్కృత గోత్రము కౌండిన్యస, కుండినగణము, ఆపస్తంబ సూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథమాద్య ప్రవరఖండ, గౌతమేశుఁడు దేవత, కలశాంబ భార్య, కైలాసాద్రి తపస్థానము, కమలజలధి తటాకము, జకము లక్ష, దీపములు ౬౦, క్షేత్ర సాంఖ్య ౮౦, తులాభారము దానము, గురుగు కాయలు వర్జనీయము.

ఘనీభవించిన (మంచు) జలపాతము, లేక హిమపాతము — ప్రపంచమునందు చూడఁదగిన గొప్పవింతలలో నొకటి. ఇది నైసర్గికదృశ్యము. చలికాలమునందు సైతము మంచురూపమున జారి పడుచుండుంగాని ఘనీభవించినదని నిలచియుండదు. టిబెట్టుదేశమునందలి చుంబిలోయలో నున్నది. ఫారీనుండి పదిమైళ్ళ దూరము. ఏటేట అక్టోబరునెలకొదినములందు బిగుసుకొనిపోయి వేసవివఱకు కట్టై యుండును.

తక్కినకాలమున (ఏటి) జలపాతమై పడుచుండును. ఇది తొంబదియడుగుల ఎత్తునుండి పడు జలపాతము. క్రీ. వె. ౧౯౦౮ లో జల మధికమై ముప్పది యడుగుల వెడల్పున పడుచుండె నని యందురు.

సముద్రపునీటిమట్టముపై పదునాల్గువేల అడుగుల ఎత్తునయుండుట ప్రాంతముల చెట్టుచేమలు లేవు. వేసవియందు చిన్న మొక్కలు కొన్ని పుట్టి పూవులం బూచెడిని.

ఘర్ఘరానది — దీని నిప్పుడు ఘాగ్రా యనియు, గోగ్రా యనియు నను చున్నారు. కుమాఊపర్వతములందు జనించి సరయూనది యందు సంగమించునది. దీనిప్రశంస పద్మపురాణము భూమిఖండము ౨౮ యందు కలదు. కురుక్షేత్రమం దున్నది. గోగ్రానది గంగానదియందు చప్రాపట్టున సంగమించునది యొకటి కలదు.

ఘర్ముఁడు — అత్రిసంతతి చంద్రవంశ క్షత్రియుఁడు, గాంధారనృపతి, తండ్రి గాంధారుఁడు, కుమారుని పేరు ధృతుఁడు.

ఘాగ్రా (ఘర్ఘరా) నది - ఘర్ఘరానది చూడుఁడు

ఘాజీపూర్ జిల్లా — ఘాజీపూరునగరము ప్రధానస్థానము. (ఆగ్రా పోవిన్సు చూడుఁడు.)

ఘాట్రామేశ్వరక్షేత్రము — ఆగ్రా అయోధ్యసంయుక్తరాష్ట్రములలోని ఆల్మోడా (లేక, కాళీకుమాఊ) డివిజనులో నున్నది. ఆల్మోడానుండి డెబ్బదిరెండుమైళ్ళ దూరము. ఇట సరయూనదియందు రామగంగానదియు, ఇంచుక ఎగువను సుర్మాల్గోరా యను నదియును సంగమించెడిని. సంగమమునదరినే శ్రీరామప్రతిష్ఠితమగు రామనాథశివలింగము కలదందురు. దీనినే ఘాట్రామేశ్వర మని వాడుచున్నారు. బాగేశ్రీగ్రామము ఇటకు సమీపము.

ఘానిక గోత్రము — భరద్వాజఉపగణము చూడుఁడు.

ఘూరానది — పాంచాలదేశమున సింధునదియందు కలియు విపాశ (బీయాస్) శతద్రు (సెట్లెజ్)నదులసంయుక్తప్రవాహమునకుం బేరును. ఇది సింధునదియందు కలియును.

శతద్రు విపాశనదులు కలసిన సంయుక్తనదీ ప్రవాహప్రాంత సీమకును ఈపేరు వాడుచున్నారు (ఘూరాయని).

ఘూరాపురి — ఎలిఫెంటా ద్వీపమున బొంబై నుండి ఆరుమైళ్లదూరమున నున్నది. దీనికి పురియనియుం బేరుండెనట. క్రీ. వె. మూఁడు మొదలు పది శతాబ్దముల మధ్యకాలమున యాత్రాస్థలముగ నుండెను.

ఘుణాక్షర న్యాయము – కఱ్ఱపై కొరుకుచు చిన్న గాడివలె వేళ్ళేఱు ఆకారము లుగ దానిం దిని, కాని చోరాల్చునట్టిపురుగునకు ఘుణమని పేరు. అట్టిపని యొకప్పుడు అక్షర రూపముగ నగును.

ఎవ్వరో ఏదోపనిచేసిన అది యొకప్పు డొక రీతిగ బరిణమించుతరి దానిఁగూర్చి వాడెడి న్యాయము.

ఘూర్జరదేశము — ఘూర్జర దేశమును, గుజరాతుదేశమును ఒకటియని పొర బడరాదు. ఇవి వేఱ్వేఱుదేశములని తోచెడిని.

ఘూర్జర దేశమునకు క్రీ. వె. ఆరు మొదలు తొమ్మిదవ శతాబ్దకాలముదనుక విమలపురము రాజధానిగ నుండెననియు, విమలపురము అర్బుద శిఖరమునకు (Mount Abu) పశ్చిమముగా ఏబదిమైళ్ళ దూరమున నుండినదనియు తెలియు చున్నది. దీనిప్రశంస స్కాందపురాణ శ్రీమాలా మాహాత్మ్యమున గాననగుచున్నది.ఇంకను బొంబై గెజటీర్ ౧వ వాల్యూము, ౧వ భాగము, P. 461 యందు ఘూర్జరదేశముం గూర్చి వివరణము కలదు. ఘూర్జరదేశముగుండా సబర్మతీ వృత్రఘ్ని లేక, వేత్రవతీనదులు ప్రవహించుచునని చెప్పం బడినది. వృత్రఘ్ని సబర్మతియందు సంగమించును. దీని నిప్పుడు వేత్రాకునది యనుచున్నారు. ఖండే శము తొల్లి యొకప్పుడు మాళవలోనిదై యుండి నది, ఘూర్జరమున చేరిపోయియున్నది. క్రీ వె. ఏడవశతాబ్దకాలమున హ్యూయనత్స్యాంగు ఈదేశ ముందర్శించుతరి (బొంబై రాష్ట్రములో నిప్పుడున్న) ద్వీపకల్పమునకు సౌరాష్ట్ర మని పేరువాడుకయుం దుండెంగాని ఘూర్జరమను పేరు వ్యాపించియుండ నట్లు ఆయనవ్రాఁతనుండి తెలియుచున్నది.

ఇప్పటి మార్వాల్ జిల్లా ప్రాంతమునకు మాత్రము ఘూర్జరమను పేరుండినదని తర్వాత పరిశీలనవలన తేలుచున్నది. వలభీనగరము (తొల్లింటి వలభద్రపురము) ఈదేశమునకు రాజ ధానియై యుండెనట. దానిని వంశరాజు అను నామాంతరము గల బాణరాజు కలహమున పాడయ్యెననియు, పిదపగల్గిన జలప్రళయము క్రీ వె ౭౮౬ ప్రాంతమున పూర్తిగ నాశన మాయెననియు, పిదప నాగసగరులనే అన హిల్లాపురము నిర్మింపఁబడి రాజధానిగ జేయం బడెననియు చెప్పఁబడినది. అనహిల్లాపురము క్రీ. వె. ౧౨ వ శతాబ్దకాలముదనుక రాజధానిగ నుండెనట. ఇట పరిపాలించిన కుమారపాలుఁడను నృపతి జైనమతమును స్వీకరించెనట. ఈతని యాస్థానముననే హేమచంద్రుఁడను విద్వాంసుఁడై యుండెనట. ఈతండును జైనుఁడే. హేమచం ద్రుని కాలము క్రీ వె. ౧౦౮౮-౧౧౭౨ అని కొందఱు లెక్కించుచున్నారు. అనహిల్లా ప్రస్తు తము బరోడారాజ్యమున పటాణ సబుడివిమను నందలి పటాణకడ నని పోల్పఁబడినది. ఇచట నూటఎన్మిది జైనదేవస్థానములు కలవు. ఎక్కువ మంది జైనులుకలరు. మరియు నిచట జైనగ్రంథ పుస్తకభాండాగారములు కొన్ని గలవు. అందు

కాటియాకు పుస్తకములు, జైనగ్రంథములు, అమూల్యములగునవి కలవనియు ప్రతీతి కలదు. అనహిల్లప్రక్కగ ప్రవహించునదికి సరస్వతి యని పేరుండెనట. కాని ఇది యే సరస్వతియో తెలియ రాకున్నది.

అనర్తపురము పేష్వోకిష్ణుకు రాజధాని యని చెప్పఁబడినది బహుశః ఈప్రాంతభూములే యొకప్పు డనర్తదేశమను పేరం బరగుట అటుగా ఘూర్జరదక్షిణసీమలు అనర్త లేక, సౌరాష్ట్ర యని పేరం బరగుతరి అనర్తపురము రాజధానియై యుండనోపు. ఇది కుశస్థలియనఁ బరగిన ద్వారక గనో లేక, ఆపరిసరములనుండు పురముగనో నుండియుండును. క్రీ. శె. ౯౪౯-౯౬౧ సంవత్సరములనాఁటి రాగి రేకుశాసనములందిది అనర్త పురమని పేర్కొనఁబడినది దీనిని హ్యూయాన త్స్యాంగు దర్శించినటుల వ్రాసికొనియున్నాఁడు.

అనర్తపురమును పరిసరములును ఘూర్జర శాఖలలోని ఒకశాఖవారగు నగరబ్రాహ్మణు లకు మూలస్థానమగుట దీనికిప్పుడు నగరమని వాడుకపేరు కలదు. కుమారపాలభూపతి అనర్త పురముం జుట్టి కోటగట్టెనని శాసన మిటగలదు. కాని యానందపురమను నామాంతరము గల తొల్లింటి ద్వారక లేక, కుశస్థలింగూర్చిన క్రొత్త సంగతులు లేశము తెలియరాకున్నవి. తొల్లింటి ద్వారక సముద్రాక్రాంతమై పోవ ఆప్రాంతతీర మున నిప్పటిద్వారక నిర్మింపఁబడినదని ప్రతీతి బలముగ గలదు. ఇప్పటి ద్వారక నవీననిర్మిత మగుట నిస్సంశయాంశము.

అనర్తపురమును రాజధానిగ కొండవధ్రువ సేనుఁడను రాజు ఘూర్జరమును ఏలెననియు, ఆయన యాస్థానపండితుఁడు భద్రబాహుస్వామి కల్పసూత్రముల రచించెననియు, అది క్రీ. పె. ౪౧౧ సంవత్సరప్రాంతమనియు, డాక్టరు స్టీవెన్సన్ పండితుఁడు కల్పసూత్ర పీఠికయందు వ్రాసి యున్నాఁడు.

బాద్నగర్ శిలాశాసనములందు ఘూర్జర మేలిన నృపతులు మూలరాజు మొదలు కుమార పాలునివఱకు కొంత వివరణము కలదని తెలియు చున్నది.

గుజరాతీదేశమేలిన నృపాలురలో పేర్కొనం దగినవారు క్రీ. పె. ౧౧౩౨వ సంవత్సరమునాఁటి ఒకశాసనమున కొంత చేరకినది. అందు గోవింద భూపతియు(సౌరాష్ట్రాలంకారబిరుదముగలవాఁడు) ఆయనసుతుఁడు లతేశ్వరభూపతియు, ఆతని సుతుఁడు (కర్క) ఖడ్గనృపతియు పేర్కొనంబడిరి. మరికొన్ని పరిశీలనలు ఖడ్గభూపతి గోవిందుని మొదవతరము వాఁడని చెప్పుచున్నవి. ఈతఁడు క్రీ. పె. ఏడవశతాబ్దమధ్యకాలమువాఁడట. పిదప సాహువంశనృపతులు అధిపతులైరి

ఘూర్జరదేశమునందలి పంచ పురాతన శివలింగములు - ఇవి ఘూర్జర దేశమున గుజరాతీలచే పంచ శివదేవస్థానములుగ వాడంబడుచున్నవి. ఈయైదింటిని ఒకయాత్రగ సంచటివా రాచరించెదరు. యాత్ర నూరుమైళ్లగు నందురు. ప్రపంచప్రదక్షిణ మొనర్చిన ఫలము గల్గి చంద్రలోకనివాస సౌఖ్యపదవి కర్హత గల్గు ననియు దీని ఫలము చెప్పంబడినదట.

౧. కుబ్లేశ్వర (మహాదేవ్) శివలింగము - వ్యారాతాలూకాలో నున్నది.

౨. కేదారేశ్వర శివలింగము - బార్డోలీ తాలూకాలో నున్నది.

3. కపిలేశ్వర శివలింగము- నవాసారీజిల్లాలో నున్నది.

౪. కనకేశ్వర శివలింగము - పాల్సనా తాలూకాలో నున్నది.

౫. కాంతారేశ్వర శివలింగము - చోర్యాశి తాలూకాలో నున్నది.

కొందఱు భిక్షులు నడచుచును, కొందఱు పర్విడుచును వీటిం దర్శింతురట. వారియందిరువది గంటలలో యాత్రసల్పువారుం గలరట.

ఘూర్జరబ్రాహ్మణులు — పంచ ద్రావిడశాఖలలో నొకశాఖ. (బ్రాహ్మణులు చూడుఁడు). ఘూర్జరనృపతి పాలించిన రాజ్యమునకు ఘూర్జరమని పేరయ్యెననియు, ఆదేశపు విప్రులు ఘూర్జరులని పేరందిరనియుఁ జెప్పఁబడినది. (ఘూర్జరదేశము చూడుఁడు). వీరికి గుజరాతీ బ్రాహ్మణులనియు వాడుకనామము కలదు గాని, గుజరాతని పేరుగల పురముతో సంబంధము మాత్రము కాదు వీరియందు వేర్వేఱు కాలములందు చీలిన యుపశాఖలు ఇరువదితొమ్మిది గానవచ్చెడిని.

౧. అగస్త్రవాల్ శాఖ- అగస్త్యమహర్షి శిష్యసంబంధులై పేరందినశాఖ, యజుర్వేదులు. వీరు కత్తియవాడ్, అహమ్మదాబాద్ ప్రాంతముల గానిపించుచున్నారు.

౨. అనావల్ శాఖ- వీరికి ఖాతేలాబ్రాహ్మణులనియు, మహాస్త్రాన్నాఖ బ్రాహ్మణులనియు వాడుకనామములు కలవు. సూరతు పురమునుండి నలుబదిమైళ్లి దూరమునంగల అనావల్ పుర ప్రాంతవాసులగుట ఈ పేరందిరట. పెక్కండ్రు సేద్యవృత్తిగలవారు.

3. అష్టయముంగళశాఖ- మార్వాడీదేశమునను, పాలమ్పూరు ప్రాంతములను గానవగుచున్నారు.

౪. కపిలబ్రాహ్మణశాఖ- సామవేదులు. కపిలసంతతి గోత్రములవారు. శ్రీవిద్యోపాసకులు. శాక్తేయమతము ప్రధానమతము. సూరతు, ఋరోడా ప్రాంతముల గానంబడియెదరు.

౫. ఖదాయతు బ్రాహ్మణశాఖ- ఋగ్వేదులు కొందఱును, యజుర్వేదులు కొందఱును గలరు. బొంబై రాజధాని ఖ రేదామండలములోని ఖదాయతుపుర ప్రాంతవాసులగుట నీపేరందిరని చెప్పుదురు.

౬. ఖేడావాల్ బ్రాహ్మణశాఖ- యజుర్వేదులు. బొంబాయిరాజధానిలోని ఖేడాపుర ప్రాంతవాసులగుట నీపేరందిరట.

౭. గయావళులు- యజుర్వేదులు. కాశీలోని గంగాపుత్రులును, ప్రయాగలోని ప్రాగ్వాలులును, వీరును తొల్లింట ఒకేశాఖవారనియు, చిరకాలముక్రిందటనే వేఱై పూర్వసంబంధములు పాటింపక యున్నారనియు వాడుకకలదు. గయలోని గయావళులు ద్వైతమతము నవలంబించి యున్నారు వీరు చాల ధనికులని ప్రతీతికలదు. ఖేదామండలములో కొందఱు ద్వైతమతస్థులుగను కొందఱు స్మార్తులుగను కానవగుచున్నారు.

౮. గుగలీ- బ్రాహ్మణశాఖ కృష్ణవిగ్రహముల నర్చించు పూజారులుగనున్నారు. వీరిలో కొందఱు వల్లభాచార్య సాంప్రదాయము నాచరించువారు. బొంబాయిప్రాంతమున గానవగుచున్నారు.

౯. గోమతీవాల్ శాఖ - గోతమర్షి వలన పేరందినవారట. యజుర్వేదులు.

౧౦. చోవిస- బ్రాహ్మణశాఖ. ఋగ్వేదులు కొందఱును, కృష్ణయజుర్వేదులు కొందఱును, సామవేదులు కొందఱును, నైయున్నారు. బరోడారాజ్యమున ముఖ్యముగను, నర్మదానదీ తీరములందునను గానవగుచున్నారు.

౧౧. ఝాలోరాశాఖ బ్రాహ్మణులు- యజుర్వేదులు, ఉదయపూర్ రాజ్యమునందలి ఝాలోర్పుర ప్రాంతనివాసులై యీపేరందినవారట.

౧౨. తపోధన్ శాఖ- తపతీనదీతీర ప్రాంతము లందు సూరత్పుర ప్రాంతములందు గానవచ్చు చున్నారు శివార్చకులుగను, సేద్యవృత్తిగలవారుగను పెక్కుండ్రు గానవచ్చుచుందురు.

౧3. తలాజీయశాఖ- శుక్లయజుర్వేదులు, మాధ్యందిన శాఖవారు

౧౪. దధీచులు దధీచిమహర్షి సంతతివారమందురు. వీరిలో పెక్కుండ్రు గురువులుగను, కొందఱు భిక్షుకులుగను, కొందఱు వ్యవసాయ వృత్తిగలవారుగను ఉన్నారు.

౧౫. నర్మిపుర బ్రాహ్మణులు - ఋగ్వేదులు, శుక్లయజుర్వేదులునై యున్నారు వల్లభాచార్య సాంప్రదాయ మతముగలవారు శ్రీకృష్ణాలయములం దర్చకులుగ తరుచుగ గానవచ్చుచుందురు.

౧౬. నాందోద్రా శాఖ- ఋగ్వేదులుకొందఱు యజుర్వేదులు కొందఱు, సామవేదులు కొందఱుగ నున్నారు. రాజపిప్పల సంస్థానరాజ్యము, ధరంపూర్ సంస్థానరాజ్యములను, ఆప్రాంతములందు వీరు గానవచ్చుచుందురు. ఆసంస్థానాధిపతులు వీరిశాఖకుంజెందిన వారిశిష్యులని యందురు

౧౭. పారాశర్యులు- పరాశరశిష్య సంతతివారై పేరొందిరట. కత్తియవాడు ప్రాంతము, జోధ్పూరు ప్రాంతములందు గానవచ్చెదరు.

౧౮. శ్రీతవాల్ శాఖ- యజుర్వేదులు, కత్తియవాడు ప్రాంతమున అరుదుగ గానబడు చున్నారు.

౧౯. భార్గవ బ్రాహ్మణులు- శుక్లయజుర్వేదులు, మాధ్యందినశాఖ. భృగుమహర్షి శిష్య సంతతివారై యీపేరొందిరట.

౨౦. మొతాలబ్రాహ్మణులు- ఋగ్వేదులు, యజుర్వేదులుగను ఉన్నారు. సూరత్ నగరము నుండి ౧౫ మైళ్ళ దూరమునందున్న మొతాల్పుర ప్రాంతవాసులై ఈ పేరందిరట.

౨౧. యాజ్ఞకవాల్ - బ్రాహ్మణులు, సూరత్ ప్రాంతమున గానంబడుచున్నారు. కొందఱు ఋగ్వేదులుగను, కొందఱు యజుర్వేదులుగ నున్నారు.

౨౨. రజవాల్ శాఖ- యజుర్వేదులు, బొంబాయి రాజధాని ఖేడాపుర ప్రాంతమున గానబడెదరు.

౨3. వడులబ్రాహ్మణులు - కత్తియవాడు ప్రాంతముల గానంబడియెదరు.

౨౪. వళాంద్ర బ్రాహ్మణులు- యజుర్వేదులు స్మార్తశాఖ, శ్రీవిద్యోపాసకులై శాక్తేయులుగ నుందురు. బొంబాయిరాజధానిలోని అహమ్మదాబాదు ఖేడాపురముల ప్రాంతముల గానబడుచున్నారు.

౨౫ వాల్మీకి బ్రాహ్మణులు- శ్రోత్రియులనియు, వేదవిద్యానిధులనియు పేరుగాంచినవారు వాల్మీకి మహర్షి సంతతివారమని చెప్పుదురు.

౨౬. శ్రీమాలీలు-వీరిది పూర్వవైష్ణవమతము. మాఘకవి ఈ శాఖకుం జెందినవాడందురు. వీరిలో ఇంకను చాల తెగలు కలవందురు (వీరు రామానుజీయ శ్రీవైష్ణవులుకారు).

౨౭. ఔదీచ్యబ్రాహ్మణులు - వేదవిద్యానిపుణులని పేరొందినవారు. వీరి యందు యజుర్వేదాధ్యయనము, సామవేదాధ్యయనము ప్రధానములు. వీరియందు ౧. సిద్ధపురి ఔదీచ్యులనియు, ౨ సిహోరాఔదీచ్యులనియు, 3. తొల్కియ ఔదీచ్యులనియు మూడు అంతశ్శాఖలు కలవు. వారు పజ్త్రిభోజనము లొనర్తురు గాని సంబంధబాంధవ్యముల మానుకొనిరని తెలిసెడిని.

౨౮. జంబూబ్రాహ్మణులు- కణ్వశాఖ, కౌతుమశాఖ, పిప్పలశాఖ, అశ్వలాయన శాఖలను

వాళ్లు శాఖలలో నొకదానికిం జెందియుందురు. ఒరోచి ప్రాంతమునంగల జంబూసార్ అనంబడు పురప్రాంతవాసులై యుంట నీశాఖవారి కీపేరు గల్గెనట.

౫. సజోద్రాబ్రాహ్మణశాఖ- వీరు సామవేదులు, వ్యవసాయము వీరిప్రధానవృత్తియట. వీరింగూర్చి ఇంకనేమియు తెలియరాకున్నది. వీరు చాల తక్కువమందియే యున్నారని తెలిసెడిని.

ఘెట్టో (Ghetto)— యూదుల నివాసమునకు ప్రత్యేకింపంబడిన పట్టణభాగమున కీపేరు వర్తించెడిని. వెనుక (మధ్య కాలము లందు) ఐరోపా దేశములవారు యూదులను అం దఱివలెనే క్రైస్తవులతోపాటు నివసింప నీయక వారికై యేర్పరుపంబడిన ప్రత్యేకస్థానము (ఘెట్టో) లం జుట్టు గోడలంబెట్టి రాత్రులందునను, పండుగ పర్వములందునను, ఆదివారములందునను పైకి రానీయక నిర్బంధము విధించి ఘెట్టోల ద్వారములకుం దాళములం దగుల్చుచుండిరి. ఇది రోమను పదము గాన ఇటలీయం దీనిర్బంధము ప్రారంభమై యుండునని పెక్కండ్రు తలంచుచున్నారు. ఘెట్టోనిర్బంధము క్రీ. వె. ౧౯ శతాబ్ద మధ్య కాలముతో నంతమయ్యెను. ఇప్పటికిని ఘెట్టోలు వాడంబడుచున్నవి.

ఘోంటకకులగోత్రము — ఇంచుపతుల చూడుఁడు.

ఘోటక బ్రహ్మచర్య వ్రతము— అనగా కలసిరానంత కాలము నియమమును, కలసివచ్చిన పిదప వ్రతభంగమునకు సిద్ధమును దెల్పు సామెత (త్రికరణశుద్ధి చూడుఁడు).

ఘోటముఖ గోత్రము – అశ్మరథ్య గణము చూడుఁడు.

ఘోర అంగిరస్సు — అంగిరస్సు చూడుఁడు.

ఘోషమణి — నకులుని శంఖము. ధనుర్విద్య చూడుఁడు. నకులుఁడు చూడుఁడు.

ఘోస్టిసిజమ్ (Ghosticism) — Simon magho అను నాతఁడు ఈఅభిప్రాయమతమునకుఁ గర్త. తనమతమునందే నిజమున్నదనియు తక్కినవన్నియు నిరసించబడవలసినవే యని మతము.

చంచలి (కూర) **చెట్టు**—లా. Marsilea quadrifolia (తీయచంచలి), Oxalis corniculata (పుల్లచంచలి), ఆంగ్ల. Indian sorrel, సం. క్షుద్రామ్లా (పుల్లచంచలి). కొందఱు ఆమ్లలోని శాంగేరి యని తీయచంచలిని వాడిరికాని నైఘంటికము కానేరదు. చాంచలి తీయచంచలి యనియు, పుల్లచంచలి యనియు ద్వివిధము. ఇంకను కుచంచలి యని వేఱొక అధమపుజాతి యొకటి కలదు. అందు తీయచంచలి బలముగల్గించి ఆరుచి దోషము నశించును. మూలవ్యాధి, శ్లేష్మము (రాత్రులందు కానుపడని నేత్రరోగము), గుల్మవాయు (కడుపుబ్బ రోగము), వీటిని గల్గించు ఆరోగ్యకరమైన పదార్థము. ఆకు పసరు తేలు విషమును హరించును.

దీనికి విరుగుడు చంద్రపుచెక్క చూర్ణము లేక కషాయము అని చెప్పఁబడినది.

పుల్లచంచలి- ఈ చంచలి జాతియందిది యుత్తమజాతిగ నెంచఁబడెడిని. ఇది భోజన పదార్థముగ వాడఁబడుచున్నది. దీనిని పులిచింత యని కొన్ని సీమలందు వాడుదురట. దీని సమూలరస కషాయములుగాని, చూర్ణముగాని వాడుచున్నారు.

వాతము నడంచి జఠరదీప్తిని గల్గించి అగ్నిమాంద్య రోగమును (Dyspepsia) ను నిర్మూలింపఁగల శక్తి దీనికిం గలదనియు, మూత్రమును వెడలించి వీర్యవృద్ధిఁ గల్గించి శరీరమందలి వైసర్గికపు వేడిని స్థిరపఱ్చునదియు, గ్రహణి, సంగ్రహణి రోగములను నిర్మూలించుశక్తి దీనికిం గలదనియు, గర్భరోగములపై చక్కగ పనిఁజేయుననియు, ఎఱ్ఱనిపుండ్లపై దీని యాకు నూరి కట్టిన మంట, పోటు అడగి మాన్పట్టుననియు, తలకు పూసిన పైత్యపు తలనొప్పి మానునదియు, పులిపిరికాయలు హరించుననియు, కండ్లపై గట్టిన కండ్ల ఎఱుపులు, పోటు మొదలగు నేత్ర రోగములు హరించుననియు, కండ్ల పొరలు, దుర్మాంసము గూడ నివారణమగుననియు చెప్పఁబడినది.

ఇంక కుచంచలిం గూర్చి యంతగా తెలియరాదు (కుచంచలి చూడుఁడు).

చంచుజాతి వారు — కొరవజాతి చూడుఁడు.

చంద్రచెట్టు— చంద్రచెట్టు తెల్లచంద్ర, ఎఱ్ఱచంద్రయని ద్వివిధము. ఏదియైనను చంద్ర చెట్టు జిగురునందు బలమును, వీర్యవృద్ధియు, దంతముల పటుత్వమును, అభివృద్ధిపరచు గుణము, చంద్రచెట్టు వేళ్ళనుండి తీసినరసము సర్వదోషములను హరించి క్రిమి, అజీర్తి, కడుపులోని బల్ల, నోటిపూత, శరీరము వలపైపోవుట మొదలగు పలురోగముల నివారించునని చెప్పఁబడినది. దీనిపుల్లలతో దంతధావన మొనర్చుచుండిన దంతరోగములు మాని,పండ్లుగట్టిపడ జేయును. ఇవి చంద్రసామాన్య గుణములు

తెల్లచంద్రచెట్టు-లా Mimosa Catechu, Accacia catechu. సం శ్వేత, ఖదిర (సామాన్యముగ ఖదిరయనిన చంద్ర). దీని చెక్కరసము లేక కషాయము చేయగనుండి నోటిపెంట రక్తము పడుట, గర్భస్రావము, వ్రణములను నివారించి, జ్వరము, దద్రు, కఫము, వాతములపై చక్కని పని జేయునందురు.

తక్కిన ఎఱ్ఱజాతి చంద్రకు ప్రత్యేకనామము లేదు. సంఖదిర యని వాడుదురు. దీనిచెక్కరసము లేక కషాయము లేక చూర్ణము ఆకలిం గల్గించి ఆమవాతము, ఆమవికారముల నడఁచి, అజీర్తినివారించి, ఉబ్బురోగము, జలోదరము మొదలగు ఉదరరోగములు, జ్వరములు, దంతరోగములు, పాండువు, పైత్యరోగము, మేహము,

వాపులు, విసర్పి, బొల్లి (శ్వేతకుష్ఠు) నివారించు నని యందురు.

చందకకుల గోత్రము— ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి (వైశ్యగోత్రములు చూడుఁడు)

చందకకుల గోత్రము- ఏకోన్నైయ (౭౭) గోత్రము- సంస్కృత గోత్రము మానసలస, ముసల గణము, ధౌమ్యర్షి, అపస్తంబ సూత్రము, యజు శ్శాఖ, ప్రమాణ గ్రంథ మాద్యప్రవరఖండ, సమానగోత్రములు జంభసూదనస, ధౌమ్యస, చిత్రేశుఁడు దేవత, చిత్రాంబ భార్య, యమునా తీరము తపస్థానము, చిత్రాబ్ది తటాకము, జపము పదిలక్షలు, దీక్షములు ౨౧, క్షేత్రసంఖ్య ౨౧, నువ్వులు, కృష్ణాజినము దానము, తెల్లచెరకు వర్జనీయము.

చందన వృక్షము — చందనము ప్రసిద్ధ సుగంధ ద్రవ్యము. మనదేశమునందు చందనము నెఱుఁగని వారుండరు. ఇది తెలుపు, పసుపు, ఎరుపు రంగుల గంధములనిచ్చు చెక్కలు గలచెట్లుగ త్రివిధమై యుండును. ఇందు తెలుపు, పసుపు రంగులించుక భేదము మాత్రము గల్గి యుంట వాటిఁబాటింప జనదనియు, ఒకేజాతిగ నెన్నదగిన దనియు పెక్కండ్రు వాదించుచున్నారు. ఇది ఇట్లుండ ఇందధమపు జాతిదగు కుచందనమని యొకజాతి కలదు. అది సులభముగ నడవులందు పెరుగును. అసలు చందనమువలె అంటున పెంచ వలసిన యావశ్యకత లేదు.

మంచిగంధము లేక శ్రీచందనము- ఇది సువాసనకై గంధమునీయు, దీని బల్లల నపు రూపముగ పెట్టెలను, దువ్వెనలు మొదలగునవి చేయుదురు. ఈచెట్టు పెంపకముచాల కష్టసాధ్యము. ఒకసంవత్సరము వయస్సునకుఁ పెంపఁబడిన నక్కిరి మొక్కలను గోలెముల కెత్తుకొని సిద్ధ పర్చుకొని మంచిగంధపు విత్తులను మొరక గోలెము లందు విత్తి మొలకలంద్రోసి నాటింతురు. ఇది చింతచెట్టుం బోలి పప్పుజాతిగింజనుండి వెలు వడునదిగాన పప్పుబద్దలలోని యాహారమువలన పోషింపఁబడుచు క్రిందకు వేళ్ళుతన్నక మొం డెమువలె కొంచము పెరుగును. ఇంతలో నా నక్కిరి మొక్కల మొదళ్ళకు చిన్న గోయివలె రంధ్రము పొడిచి అం దీమంచిగంధపుమొక్క మొదలుందోపి చుట్టు మైనము నలంది కట్టుఁగట్టి భద్రపర్చి గాయము మాన్పుదురు. ఆరెండును కలసిపోవు యదనున నక్కిరిమొక్క తలనచటికిం గోసి గాయము మానజేతురు. ఇంతటికి నక్కిరి మొదలుపై మంచిగంధపు పై భాగమును చెట్టుగ నేర్పడును. దానిని పరిశీలనయందుంచి పెంచి కొంత ముదిరినతరి భూమియందు నాటి తోట వేయుదురు మంచిగంధపుమొక్కకు వేళ్ళుం డవు ఇతరజాతి (ముఖ్యముగ నక్కిరి) చెట్టు వేళ్ళతో బీల్చుకొను రసమాహారముగ గైకొ నుచు పెరుగు వృక్షము. మంచిగంధపు ప్రాను సర్పముల కాశ్రయము. కాన నీచెట్టుగల తావున పాములు మెండుగనుండును. వాటింబట్టి చంపుచుండవలయును. మంచిగంధపు కఱ్ఱకు విలువ యెక్కువ గలదుగాన చెట్టు రమా రమి పదిహేనువందల రూప్యములవరకు అమ్ముడుపోవును. ఈ వనములు మైసూరు రాజ్యమున విస్తారముగ పెంచబడుచున్నవి. అచట మంచిగంధముకఱ్ఱతో చేయఁబడిన కుర్చీలు మొదలగునవి కూడ గాననయ్యెడిని.

లా. **Santalam alba.** ఆంగ్ల. **Sandal-wood tree.** సం. చందనం, భోగీవల్లభం, శ్రీగంధం, శ్వేతచందనమ్, శ్రీచందనం. మంచి గంధపుచెక్క రస కషాయము చూర్ణము లేక మంచిగంధపు నూనెలందు చలవజేసి కండ్లకు

చల్లదనము గల్గించుగుణమును, చర్మవ్యాధుల నివారించు గుణమును, రక్తమును శుభ్రపఱచు గుణమును కలవని చెప్పఁబడినది. మరియును క్రిమి, కుష్ఠువు, గంధస్వరోగము, చర్మవ్యాధులు, తాపము, తాపజ్వరము, పాండురోగము, మేహము, ప్రమేహము, రక్తపైత్యము, విద్రధి (నాభివ్రణము), శగరోగము, స్త్రీల కుసుమ రోగము నివారించుగుణముకలదని చెప్పఁబడినది.

రక్తచందనము- ఎఱ్ఱజాతి. దీనితో పిల్లలాటకొను బొమ్మలు, భరిణలు మొదలగునవి చేయుదురు. ఈ జాతి విత్తనములనుండి మొక్కలు మొలచి పెరుగుంగాని అంటుకట్టవలసినది లేదు. దీనికి లాటిన్భాషయందు Pterocarpus santalinus ఆంగ్లమున Red sandalwood, సంస్కృతమున చందనస్తము, తామ్రవృక్షము, తామ్రసారం, తామ్రాభం, లోహిత, లోహిత చందనం, లోహితజం, హరిచందనము రక్త చందనము కల్క అరగదీసి పైపట్టువేసిన ఇలుకు, బెణుకు నొప్పుల నివారించును. కాళ్లు, చేతులు, కండ్ల మంటల నివారించును. చర్మమును శుభ్రపఱచును. కాలినపుండ్లు, సర్పి మొదలగు చర్మవ్యాధు లడంచును. గుండెల నొప్పి నివారించును.

రక్తచందనపు చెక్క రస కషాయ చూర్ణములు లోనికిచ్చిన అనుకూలమైన చలవ కేయును. కాలినమంటలు, అతిసారము, కుష్టు, ఉన్మాదము, మదము, దాహము, పైత్యము, రక్తపైత్యము, సర్పి, రక్తోద్రేకము, శ్వేతకుష్టు, విషమజ్వరము, శ్లేష్మదోషము, అతిసారము, మూత్రకృచ్ఛ్రము, మలమూత్ర నిరోధముల నివారించునని చెప్పఁబడినది.

ఇంక మిగిలిన యధమపుజాతి కుచందన వృక్షము లడవిజాతివి. ఇవియు రక్తచందనము వలెనే విత్తులేనాటిన మొక్కలగుంగాని అంటు గట్టనవసరముండదు. ఇది ఒకమోస్తరు మంచి గంధమునబోలిన పరిమళము గల్గియుండుంగాని గంధపుగుణములం బూర్తిగ గల్గియుండదు. మంచిగంధము గల్గించు దోషములకు తేనె, పటికపంచదార విరుగుడులని చెప్పఁబడినది.

చందనగిరి (మలయగిరి)- మళయాళముపై పుగల మలయగిరిని ఈపేరున త్రికాండ శేషమునుండి వాడియున్నారు. దక్షిణదిశనుండి వచ్చు చల్లనిగాలి నీదేశమున మలయమారుత మందురు.

చందనన్యాయము — శ్రీచందనము నకొనమునందొక భాగమున అలందినను అంతటా అలందినట్లే పరిణమించునని భావము. సుగంధ ద్రవ్య మొకింత ఎచటనైనాసినను అంతటా రాసినట్లు పరిణమించును. ఇట్టి సాదృశ్యములం దెల్పుతరి నీన్యాయము వాడుచుందురు.

చందనానది — ఘూర్జరదేశమున సబర్మతీనది కీపేరు కలదందురు. (పద్మపురాణము చూడుడు). బంగాళదేశపు సంతాల్పరగణాలలో నొక చందనానది కలదు. ఇది గంగానదిలో చేరును. దీని ప్రశంస రామాయణము కిష్కింధ కాండము ౧౧-౨౦ యందుకలదు. (అంగదేశము చూడుడు.)

చందనావతిదేశము — ఇది ఇప్పటి బరోడా సంస్థానప్రాంతసీమగ తలంపబడుచున్న రాజ్యము.

చందకుల గోత్రము— చంద్రవంశిష్ఠ చూడుడు.

చందూశాఖక్షత్రియులు — చౌహానులు చూడుడు.

చంద్రకళలు — కళలు చూడుడు.

చంద్రకళాహస్తము - హస్తాభినయము చూడుడు, భరతశాస్త్రము చూడుడు.

చంద్రకాంతచెట్టు —లా. Mirabilis Jalappa. ఆంగ్ల. Four O'clock flower tree. సం. చంద్రకాంతిపుష్పవృక్షః,సంధ్యారాగవృక్షః అని కొందఱు వాడిరి. అనుదినము సాయంత్రము పుష్పించుచుండునది. గుంపనుండి మొలచును. మూడునాలుగు సంవత్సరములు కాలము బ్రతుకుచెట్టు. పూదోటలందేగాక పెరళ్లయందు కూడ పెంచుదురు. దీనియందు పలురంగుల పూవులుగల జాతులుకలవు. దీని యాకుల నాముదమురాసి వెచ్చఁజేసి యవిగాని, దీనికుంపఁజితుకఁగొట్టి ఆముదమున వెచ్చఁజేసి యదిగాని కురుపులు, వాపులు, శగగడ్డలు మొదలగువాటిపై వేసికట్టిన యవి యడఁగిపోవుననియు, లేక త్వరగా చితుకుననియు, ఎఱ్ఱగు పూవులుగల చంద్రకాంతమూలమునందారంగు శగరోగము నివారించు శక్తి (యోనికిచ్చిన) కలదనియు చెప్పఁబడినది.

చంద్రకాంతమణి (Moonstone) — తెల్లరంగునకు తిరుగుచు రంగులులేని స్వచ్ఛతగొంతవఱకు (అర్ధస్వచ్ఛత) గల్గి యుండు మణి. సింహళద్వీపము మొదలగు తావుల గనులందు దొరకెడిని. ఎండకుం జూపిన పైతొక్కవలచిన ముంజబోలి ధాతువు గల్గియుండును. ఇది ఫెల్స్పార్ జాతికిం జెందినది.

చంద్రకుల గోత్రము — చంద్రకులము చూడుఁడు, చంద్రవంశము చూడుఁడు.

చంద్రకేతుఁడు (చంద్రవక్త్రుఁడు) — సూర్యవంశక్షత్రియుఁడు. శ్రీరాముని తమ్ముఁడగు లక్ష్మణుని రెండవ కుమారుఁడు. ఇతనికి చంద్రవక్త్రుఁడనియుం బేరుకలదు.

చంద్రగిరి దుర్గము — తాళికోట యుద్ధమునకుం బిదప విజయనగర రాజ్యమేలు

చుండిన భూపతులకు చంద్రగిరి నివాసమయ్యెను. శత్రువులకు దుర్భేద్యమగుచంద్రగిరిదుర్గము ఇప్పుడు క్రింద కానబడ కున్నది కొండపైనున్న దుర్గము సరిగానే యున్నది. క్రింద నొక చిన్న సరస్సును, రాజమందిరమును, రాణులనివాసమని చెప్పఁబడు రెండు ఇతర మేడలును కలవు. ఇవి కఱ్ఱలేకుండ రాతితోనే కట్టఁబడినవి. వాసములు సహా రాతివే అమర్పఁబడినవి. పిదప తలుపులు ద్వారబంధములు కఱ్ఱవి అమర్పఁబడి రాజ నివాసము శ్రావెలుస్సు బాగళ్లాయై యున్నది. ఈ ప్రదేశము తిరుపతికి సమీపమున చిత్తూరు మండలమున నున్నది. గ్రామము కానరాదు. కాని కలిపదురు దూరమున ఫొట్టు వాలెమను పేరు కలదు M. & S. M. R. చిన్నలైనుపైనున్న చంద్రగిరి స్టేషను నుండి రెండు మైళ్లుండును.

చెన్నపురియున్న భూప్రదేశము నీస్టిండియా కంపెనీవారికిచ్చిన పత్రము చంద్రగిరి నుండే పుట్టినదట

చంద్రగిరి శిఖరము —(శ్రావణ బెళగోళము) గిరిపంచకము చూడుఁడు.

చంద్రగుప్త మహారాజు — నవనందులకుంబిదప మగధదేశాధీశుఁడు.మురకుమారుఁడు. వీరి సంతతిని మౌర్యులందురు. మౌర్యుల కీర్తుఁడు మూలపురుషుఁడు, సుప్రసిద్ధుఁడు. (బింబిసారుఁడు, మగధరాజ్యము చూడుఁడు).

చంద్ర గ్రహణము — గ్రహణములు చూడుఁడు.

చంద్ర చంద్రికా న్యాయము— చంద్రుఁడు వెన్నెల వినా భావ సంబంధము గలవి

ఒకటి లేనిదీ రెండవది యుండదు. వీటిని వేఱు పఱచుట దుస్తరము (వీలుకాని పని).

అన్యోన్య సంబంధ పదార్థములం గూర్చి ఈ న్యాయము వర్తించును.

మఱియు దీప దీపికా (కాంతి) న్యాయమును ఇట్టిదియె.

చంద్ర తీర్థము — దక్షిణ దేశమున కావేరీనది జన్మస్థానము కూర్మపురాణము ౨-౩౫ యందు దీని ప్రశంస కలదు.

చంద్ర నాగోరుపురము—తొల్లింటి పేరు చంద్రనగరము. ఫ్రెంచివారిది. (బంగాళా దేశము చూడుఁడు).

చంద్రపరిక్రమము(Lunar Cycle)- దీనిని Metonic Cycle అని యనుటయుం గలదు. ఇది పందొమ్మిది సంవత్సరముల పరిమాణ కాలముగలదిగ చెప్పఁబడినది. ఇందు ౨౩౫ పౌర్ణములుండునని అథెన్సు (గ్రీసుదేశము) పుర వాసియగు మీటన్ పండితుఁడు కనుగొనెనట ఇది క్రీస్తునుపు ఐదవ శతాబ్దకాలమునాఁడని చెప్పఁ బడినది జూలియన్ కేలండరుమేరకు పందొమ్మిది వత్సరములలో ఒకటిన్నరగంట తేడా కన్పించు చున్నది

చంద్రపరివేషము (Halo) — ఒక్కొక ప్పుడు చంద్రుని చుట్టుకొని చిన్నదిగనో, పెద్దది గనో వలయాకారముగ ఒక యావరణము గుండ్రముగా సున్నవలె గాన్పించును దీనిని చంద్రుఁడు గుడికట్టెనందురు. ఇది చిన్నదిగా (చంద్రునకు దగ్గఱగా) నుండిన వర్షములు సమీ పించుచున్నవనియును, పెద్దదిగా (చంద్రునకుఁగొంత దూరముగా) నుండిన వర్షములు కొంత విలంబ ముగా (ఆలస్యముగా) గురియుననియు తలంతురు. ఆకాశమునందలి పరిస్థితులవలన నీటియావిరి కొంచెముదట్టమై ఒక్కొకప్పుడు భూమినుండి దూరముగా పైని యాకాశమున గాలియందేర్పడి యుండును. దట్టమైన ఆవిరికణములు, జలబిందు వుగగాని, మంచుముక్కగగాని అగునంతబలము చాలకయు, నీటియావిరికణములకన్న బలపడియు నుండును వీటిగుండా నగుపడుదృశ్యము ఒక లస్టరునుండి వ్రేలాడు అగ్రపుకణిక (మూడు పలకలది) గుండా నగుపడు దృశ్యమువలెనె యగుట వంగియు, అప్పుడప్పుడు కొన్ని విశేషము లగు రంగులంగల్గియుండొచును. చుట్టునువంగియె యుంట వలయాకారము (Circle) గ కన్పిం చును రంగులు కన్పించుటకును, కన్పించక తెల్లరంగే గన్పించుటకును, దూరము, గాలి, వాకరగానుండుట మొదలగునవి కారణములు. ఆకాశమందలి పరిస్థితులు గాలివలన మాఱినచో నీవలయాకారమును అదృశ్యమగును. దీనికిపైగా ఒకప్పుడు పలుచనిమేఘము కల్గినను దానికి క్రిందుగనున్న పరిస్థితి మారుదనుక నీవలయమట్లే యగుపడుచుండును.

చంద్రపురము (చందువాడ్) — దీని నిప్పుడు ఫిరోజాబాద్ అనుచున్నారు. కనూజ భూపాలుండగు జయచంద్రుఁడు క్రీ. శ. ౧౧౯౩ సంవత్సరమున మహాబుద్దీన్గోరీతో సంగరమున మడసినతావు. దీని తొల్లింటిపేరు జయచంద్ర పురమును ఫిరోజాబాదుగా మార్చఁబడినది. మరియు మధ్యరాష్ట్రములలోని చాందాపురము నకుఁ దొల్లింటిపేరు చంద్రపురమని యుండెను.

చంద్రప్రభునాథుఁడు — జైనతీర్థ కరులలో నొకఁడు; (తీర్థకరులు చూడుఁడు). చంద్రప్రభునాథుఁడు- వీరిచిహ్నము చంద్రుఁడు. ఇక్ష్వాకువంశక్షత్రియుఁడు. తండ్రి మహాసేన రాజు. తల్లిపేరు లక్ష్మణాదేవి. జన్మస్థానము

చందపురి. పొడవు ౧౫౦ ధనస్సులు. (ధనస్సు మూడున్నరమూర). శ్వేతవర్ణము. ఆయువు పది లక్షలు. గణధర్ సంఖ్య ౯౩. నిర్వాణస్థానము సుమేరుశిఖరము (శిఖరీజీ లేక అర్బుద శిఖరము). తొంబదికోట్ల సాగర్.

చంద్రబింబములు — భూమిపైకి గన్పించునది ఒకే చంద్రబింబము. జ్యూపిటర్ అనంబడు గోళముపైకి నాల్గుచంద్రబింబములును, శాటర్న్ అనంబడు గోళముపైకి ఎన్మిది చంద్రబింబములును, చుట్టు చాల పెద్దదియగు ఒక

పరివేషముం గన్పడుననియు, యూరేనస్‌గోళముపైకి గన్పించునవి ఆరు చంద్రబింబములును, నెప్ట్యూను గోళముపైకి గన్పించునది ఒక చంద్రబింబమనియు పరిశీలనల వలన తేలుచున్నది. చంద్రబింబములనిన ఆయా గోళములకు (భూమికి చంద్రుడువలెనే) సమీపముగ దానింజుట్టి తిరుగుచు సూర్యకాంతిని తాకికొని వెన్నెలగా రాత్రియం దాగోళముపై ప్రసరింపజేయు ఉపగోళములని ఎఱుంగునది.

చంద్రభాగానది — జీలమ్, చీనాబ్ నదుల సాముదాయిక ప్రవాహమునకు చంద్రభాగ యనిపేరు. కాని యిక్కాలమున సర్వసాధారణముగ జీలమునదితో కలియకపూర్వము గూడ యానదిని చీనాబ్ అనుచున్నారు.

చంద్రమశిష్ట గోత్రము ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యుల గోత్రములు చూడుడు). చంద్రమశిష్ట గోత్రము-గ్యార్షేయగోత్రము (3). దీని (చంద్రకళ) సంస్కృతగోత్రము జాతుకర్ణ్యస, జతుకర్ణ్య గణము, ఆపస్తంబయజుశ్శాఖ, ప్రమాణగ్రంథ మాద్యప్రపాఠకాంత, శ్రీకేశుడు దేవత, పొన్నమాంబ భార్య, తోతాద్రిశృంగము తపస్థానము, పున్నాగసరస్సు తటాకము, జపము కోటి, దీపములు 3౯, క్షేత్రములు ౪౭, అశ్వదానము, శంకుపూసలు, లత్తుగ, చాదనము వర్జనీయములు.

చంద్రము — గంగాసింధూరము చూడుడు.

చంద్రవక్త్రుడు — చంద్రకేతుడు చూడుడు.

చంద్రశర్మ — తండ్రి విష్ణుశర్మ ఈతనికి బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర జాతులవారగు నల్వురు భార్యలుకలరనియు, బ్రాహ్మ.వరరుచియును, క్షత్రి. విక్రమాదిత్యుడును, వైశ్య. భట్టియును, శూద్ర భర్తృహారియు సుతులుగ బడసెనని.

అందు వరరుచి గొప్పవిద్వాంసుడు. పాణిని సూత్ర (వ్యాకరణశాస్త్రము) ములవృత్తి వ్రాసిన వాడు విక్రమాదిత్యుడు మాళవ (అవంతి) దేశాధీశుడగు గొప్పమహారాజు, విద్యాపోషకుడు (అవంతిచూడుడు) (విక్రమాదిత్యుడు చూడుడు). భట్టి ఆ యాస్థానపు ప్రధానమంత్రి యయ్యెను. భర్తృహరి, కొంతకాలము విక్రమాదిత్యునకుం బిదప రాజ్యమేలెంగాని యోగియైన వాడు. భర్తృహరి సుభాషిత మీతనిరచన.

చంద్రశేఖర పురము—(చిట్టగాంగు) ఇది కొంతకాలమునకు మారి చటలాయనియు పిదప చిట్టిగాంగుగను మారెనట. ఆసాంలోనిది. ఇది క్షేత్రము ఇటగల సీతకుండము కడ చంద్రశేఖర పర్వతముననున్న శివలింగమును, భవాని దేవస్థానమును ౫౧ శక్తిపీఠములలో నొకటిగ వారాహితంత్రము ౩౧ యందు వివరింపబడినది. యాత్రాస్థలము. దీనిని కొందఱు చటుపురమనుచున్నారు. (చూడుడు).

చంద్రాతిథి గోత్రము — ఆత్రేయ గణము చూడుడు.

చంద్రాదిత్య పురము — యదు (యాదవ) వంశనృపతియగు శ్రీధార్మప్రహారుఁడను నృపతికి రాజధానియై యుండినటుల తెలియుచున్నది. ఇప్పుడు బొంబాయిరాష్ట్రములోని నాశికజిల్లాలోని చాన్డోర్ అను పేరంబరఁగుచున్నది.

చంద్రావతీనది — ఇది అంగదేశము నందలి చాపానగరముకడ గంగానదిలో సంగమించును. దీనినిప్పుడు అంధేలా యనుచున్నారు. ఒకప్పుడు చందర్ అని పేరుండెనట. (అంగదేశము చూడుఁడు).

చంద్రావతీ పురము — చేది దేశమున దొకప్పుడు శిశుపాల నృపతికి రాజధానిగ నుండెనట.

Central India లోని లలితపూర్ జిల్లా యందు చందేరియను పేరంబరగుచున్నది (అనూప దేశము చూడుఁడు).

చంద్రాశ్వుడు (లేక దండాశ్వుడు లేక ధృఢాశ్వుడు) — ఇక్ష్వాకు సంతతి సూర్యవంశ క్షత్రియుడు తండ్రి కువలాశ్వుడు కుమారుడు హర్యశ్వుడు.

చంద్రిక — వెన్నెల చూడుఁడు.

చంద్రుఁడు (గోళము) (Moon) — చంద్రుఁడు భూమినాశ్రయించి దానిచుట్టి తిరుగుచుండుగోళము. భూమిచుట్టి తిరిగి యథాస్థానము

చేరుటకు ౨౭.౩౩ రోజులు పట్టునని జ్యోతిషవేత్తలు లెక్కించియున్నారు. ఇందుకు ౨,౩౮,౮౦౦ మైళ్ళ దూరము, చంద్రుని Diameter ౨,౧౬౦ మైళ్ళని చెప్పఁబడినది. తనకు తానై గిరగిర తిరుగుచు భూమిచుట్టి తిరుగుచుండునదిగ చెప్పఁబడినది.

చంద్రుఁడు భూమిచుట్టి వచ్చుకాలము నొక (చాంద్రమానమున) మాసముగ చెప్పఁబడినది. ఆంధ్రదేశమున మతసంబంధకృత్యాచాంద్రమానమే విధింపఁబడినది. చాంద్రమాసములు పండ్రెండగుచో, అనగా పండ్రెండుపౌర్ణములు పండ్రెండు అమావాస్యలు గడచువఱకు ఒక సంవత్సరమగును. ఇది సర్వసాధారణముగ నడచుచుండు పద్ధతి. ఒక్కొకతరి పదమూఁడుమాసములు సంవత్సరముగ సంభవించును. దీనిని అధికమాస మందురు. వేఱొకతరి పదునొకండు మాసములకే సంవత్సరము పూర్తియగును. అట్టి లేనిమాసమును నష్టమాస మనెదరు (కాలము చూడుఁడు).

మహమ్మదీయమతస్థులకు చాంద్రమానసంవత్సరమే ప్రధానము. వారిపండుగ లీలెక్కనే యేటేట లెక్కింపఁబడుచుండును. చంద్రగోళము భూమి నాశ్రయించి భూమిచుట్టి తిరుగుచుండుట యా భూమిచే నాకర్షింపఁబడుచుండుటయో, లేక తాను భూమినాకర్షించుచుండుటయో, లేక రెండును కల్గియుండవలెనని భావము. భూమిని (అందు ముఖ్యముగా తన కెదురుగ సమీపము నందుండిన భాగమును) ఆకర్షించుచుండుటవలన ఆభాగమునందలి జలములు ఆకర్షణశక్తికిలోనై సముద్రములందు పోటుకల్గుచుండును. అనఁగా అచట నీరుపొంగుటయు, ఇతరతావుల నీరచటికి చేరుటయు సంభవించును. పొంగినతావుకు పోటనుచున్నారు తక్కిన తగ్గిపోయిన తావులకు పాటనుచున్నారు. (పోటుపాటు చూడుఁడు)

చంద్రునకు స్వంతమగుకాంతి లేదు. సూర్యకిరణములు చంద్రునిపైఁ బడి ప్రతిఫలించి భూమిపైఁ బడినవెల్గునే వెన్నెలయందురు. అమావాస్యదినమున భూమిచుట్టి తిరుగుట పగటియందు మనకు గానరాకుండగాన, రాత్రియందు పశ్చిమగోళార్ధసంచారియగుట, రాత్రియందు చంద్రుని వెన్నెల మనకుండక చీకటిరాత్రిగనే

యుండెడిని. పౌర్ణమియందట్లుగాక పగలు పశ్చిమ గోళార్ధసంచారియై రాత్రియంతయు మనగోళార్ధమున సంచరించుచుండగాన మనకు వెన్నెలం గాంచ నగును. అమావాస్యదినమున పగలు భూమికిని సూర్యునకును నడుమగ చంద్రుం డేగుటసంభవించుచేని, అత్తరి సూర్యకిరణములు భూమిపైం సరిగా పడక అంతయో కొంతయో అడ్డుకల్గును, దానిని సూర్యగ్రహణమందురు. పౌర్ణమినాంటి రాత్రి సూర్యునకును చంద్రునకును భూమి నడుమగ నడచుట సంభవించుచేని అత్తరి సూర్యకిరణములు చంద్రనిపైం సరిగా పడుట అంతయో కొంతయో అడ్డుకల్గును, దానిని చంద్రగ్రహణమందురు

అమావాస్యకు అమావాస్యకు నడుమ ౨౯.౫౩ రోజుల కాల ముండును. పలనన సూర్యుడు కొంచెమ్ముముందునకుం జనియుండుట నీకాలాధిక్యత గల్గెడిని. కాని తిరుగుచు నేగుటకు వలయు కాలము ౨౭.౩౨ రోజులని ముందే చెప్పంబడినది. దాని నతిక్రమించుటకు చంద్రునకు రమారమి రెండుదినములు కావలసియుండును.

చంద్రునియందు బయళ్ళేగాక పర్వతములు విస్తారముగనే కలవని కనిపెట్టంబడినది దూరదర్శిని యంత్రపరికరమూలమున చక్కగను జాగ్రతగను పరిశీలించిన నొకయగ్ని పర్వతశిఖరము ముప్పదివేలయడుగుల ఎత్తు కలదనియు, అగ్ని పర్వతముయొక్క ఒకముఖరంధ్రము అరువది మొదలు ఎనుబదివఱకు మైళ్ల అడ్డుకొలత గలది కలదనియు గానవచ్చెడిని.

చంద్రుని తిరుగుట లెక్క (Cycle) పందొమ్మిది సంవత్సరములని తేలినది. క్రొత్త Cycle ప్రారంభమున ఒకేనెలయందు అమావాస్యయు పౌర్ణమియు ఒకేవారమున కల్గును.

చంద్రుడు భూమిచుట్టి తిరుగుటయందు ఎల్లప్పుడు ఒకేవైపును భూమికెదురనుండునటుల తిరుగుచుండును

చంపకచతుర్ధశి — జ్యేష్ఠశుద్ధచతుర్దశికీపేరు గలదు. ఈదినమున సంపంగిపూలతో శివార్చన సల్పవలయునని చెప్పంబడినది.

చంపకదేశము (చంపారన్) — ఇప్పుడు చంపారన్ అనుపేరం బరగుచు మధ్యరాష్ట్రముల లోని రాజిమ్ పురమునకుత్తరముగ నైదుమైళ్ల దూరమున నున్న కాంపుగ గ్రామము. ఇది బౌద్ధులకు, జైనులకు యాత్రాస్థలమై యున్నది. పద్మపురాణము ౧౦ సర్గయందు దీనిప్రశంస కలదు. చంపకపురము హంసధ్వజుని రాజధానిగ జైమిని భారతము ౧౭ అధ్యాయమున చెప్పంబడినది.

ఇంకను పాండిచ్చేరిసమీపములో చంపారన్ అనం బడు వేరొక తావు గలదుగాని అది దీనికిసరిపోవుట లేదు శక్తిసంగమతంత్రమను గ్రంథమున ఏడవ యధ్యాయమునగల ప్రశంసకు సరిపోవుచున్నది.

చంపనత్త పురము — దక్షిణకోసల చూడుడు.

చంపమహారాజు — చంద్రవంశ క్షత్రియుడు. పృథులాశ్వ మహారాజు (అంగదేశాధీశుడు) కుమారుడు. (అంగదేశము చూడుడు).

చంపయువన దేశము— (చంపాదేశము చూడుడు). హ్యూయనత్స్యాంగు సయాందేశప్రాంతమని వ్రాసియున్నాడు.

చంపాదేశము — ఇప్పటి భరతదేశపు పశ్చిమోత్తర దిశను ఇప్పటి చంపా (చంబా) సంస్థాన రాజ్యమని పోల్చుచున్నారు. కాంగరా, త్రిగర్త, కాష్ఠవాట దేశముల నడుమగ నుండునని తలంపంబడుచున్న దేశము. కొందఱు చంపాదేశము సయాందేశ ప్రాంతమని తలంచిరిగాని

హ్యూయనత్సాంగు చంపయువన దేశమని వ్రాసి యుంట అది సరికాదని తేలుచున్నది

చంపానది — ఇది అంగ, మగధదేశముల నడుమ సరిహద్దుగ నుండెనని కేంబ్రిడ్జి ఎడిషన్ జాతకములందు, చాంపేయ జాతకమున (౪ సంపుటము ౨౮౧ పుట) చెప్పఁబడినది. ౧౦౬ పుటయందుకూడ కలదు. దీనిప్రశంస పద్మపురాణ సృష్టి ౧౧ యందు కలదు

చంపా పురము — తొల్లిటి అంగదేశపురాజధాని కర్ణునకిదియే రాజధానిగ నుండెను. (అంగదేశము చూడుఁడు)

చంపారణ్యము (చంపారన్) — బెంగాల్ నాగపూర్ రయిల్వే కలకత్తా [illegible] లైను మీదనున్న రాయపూర్ జంక్షను నుండి అబహార్పూరు చిన్నలైనుపై కడనున్న అబహారన్పూరు నుండి రాజిమ్ అను ప్రదేశమునకు పోవలెను. రాజిమ్ నుండి ఉత్తరముగ నై[illegible] మైళ్ళదూరమున చంపారణ్యము కలదు దీని నిప్పుడు చంపారన్ అని వాడుచున్నారు. చంపారణ్యము బౌద్ధమతగ్రంథ సుప్రసిద్ధమగు పవిత్రారణ్యము. ఇది తపస్థలమని చెప్పఁబడినది.

చంపారణ్యమును జైనులు, బౌద్ధులు కూడ గౌరవించుచున్నారు. ఇరుసంఘములకిది యాత్రాస్థలమై యున్నది (చంపకదేశము చూడుఁడు, అరణ్యములు చూడుఁడు).

చంపారంజిల్లా — చంపారను పురము (చంపారణ్యము) ప్రధానస్థానము. (బీహారదేశము చూడుఁడు).

చంపావతి — కూర్మాచల దేశమునకు ప్రధాననగరమై యుండెను. ఇది గొప్పక్షేత్రము. క్రాంతేశ్వర శివలింగము, హింగుళాదేవి మొదలగు పెక్కుక్షేత్రములు కలవు. మహాభారత వనపర్వము ౮౭ నందు దీనిప్రశంస కలదు.

చంపావతీదేవి (సిద్ధురాలు) — ఈ మహాత్మురాలు సుప్రసిద్ధ శివభక్తుఁడగు బాణాసురుని కుమార్తె. అనిరుద్ధుని భార్యయగు ఉషాదేవికి అక్క. ఈమె యోగినియై గొప్ప తపంబొనర్చి సిద్ధురాలయ్యెను ఈమె యాశ్రమము నేటికిని ఈమెపేరన బరగు చంపావతీ పురమున బాలేశ్వర దేవాలయావరణమున గలదు. ఇది ఈమెసమాధి పరిసరములై యుండనోపు. (నాగనాథయోగి చూడుఁడు)

ఆగ్రా, అయోధ్య, సంయుక్త రాష్ట్రముల లోని అల్మోడా (లేక కాళీకుమార్ సీమ) పరగణాపట్టి అస్సెయిలోని చంపావతీ పురము ఈమహనీయురాలి పేరనె బరగుచున్నది.

చంపాషష్ఠి — భాద్రపద శుద్ధషష్ఠి. ఆదివారము విశాఖా నక్షత్రము వైధృతి నామ యోగము కూడిన నాదినమును చంపాషష్ఠి యనెదరు

చంపుఁడు — ఈపేరుగలవారిద్దరు గలరు. హరితుని కుమారుఁడొక చంపుఁడు, ఇతని సుతునిపేరు సుదేవుఁడు. అంగదేశాధీశుఁడగు పృథులాక్షుని కుమారుఁడు చంపుఁడు. ఇతఁడు నిర్మించిన పురము చంపా నగరము.

చంబ (తీగ లేక పాదు) — సం. ఖడ్గశింబ, స్థూలశింబ. కాయలకూర వేడిచేసి ధాతువృద్ధి నిచ్చును. అపథ్యపదార్థము. వాతము, పైత్యము, శ్లేష్మము, మూలవ్యాధి, వికారము, జఠరమాంద్యము, మలబద్ధము, దృష్టి బలము తగ్గుట మొదలగు దుర్గుణములు చేయును.

ఇందు అడవిచమ్మ యని ఒక తీగె కలదు. ఆకు రసము కర్ణరోగముల శాంతింపఁ జేయును.

కాయ శైత్యాధిక్య మొనర్చును. రెండును రమారమి ఒకేజాతిగదో చెప్పిని. చమ్మచిక్కుడు జాతిలోనిదని తలంపఁబడు చున్నది.

చంబా స్టేటు (సంస్థాన రాజ్యదేశము)— పంజాబులోని బ్రిటీషు రక్షిత సంస్థానములు ౩౪ లో నొకటి. కాశ్మీరము జమ్మునకుం దూర్పున నున్నది. చంబాపురము రాజధాని. కొండల రాజ్యము. దీని తొల్లింటి పేరు చంపాదేశమం దురు. కొందఱు చంపాదేశము సయాం ప్రాంత మని వాదము సాగించిరికాని హ్యూయనత్స్యాంగు అది చంపాయవనదేశమని వ్రాసియుంట నిరాధారమని తేలినది. (కాంగరా, త్రిగర్త, కాష్టవాడ రాజ్యముల ప్రాంత దేశము).

చకర్నగర్—ఏకచక్రపురము చూడుఁడు.

చక్కిలాలు తింటావా చద్ది తింటావా అంటే, రెండూ తింటాను తరువాత భోంచేస్తానన్నదట- (అనగా తిండిపోతని భావము).

చక్రతీర్థము — ఇవి పలుచోట్ల పెక్కులు గాన నయ్యెడిని. అందు ముఖ్యములు

౧. కురుక్షేత్రమున రామహ్రదము లేక ద్వైపాయన హ్రదమున నొక చక్రతీర్థము. (దీనిం గూర్చిన ప్రశంస భారతమునగలదు).

౨. గుజరాతు నందు ప్రభాసతీర్థముకడ గోమతి నదియందు. దీనిం గూర్చి ద్వారకా మహాత్మ్య మున ప్రశంస కలదు.

౩. గోదావరి పుట్టు జన్మించు త్ర్యంబక క్షేత్ర మునుండి ఆరుమైళ్ల దూరమున నొకటి కలదు.

౪. కాశీయందు మణికర్ణికా కుండమునకు చక్రతీర్థమని చెప్పఁబడినది.

౫. రామేశ్వరమున దేవాలయమున రెండవ ప్రాకారమున నొక చక్రతీర్థము కలదు.

౬. ఆంధ్ర దేశమున నర్సాపురము కడ నంత ర్వేది యందు సముద్రమున నొకటి కలదు.

౭. శ్రీజగన్నాథమున (ఉత్కళదేశము) నొక చక్రతీర్థము కలదు.

చక్రధర్మి గోత్రము— నిధృవ గణము చూడుఁడు.

చక్రభ్రమణ న్యాయము — ఇట కుమ్మరవాని చక్రమునకు అర్థము అది తిరుగుట యని తాత్పర్యము

జీవన్ముక్తులు సైతము పూర్వకర్మ పూర్తిగ అనుభవమగు వఱకు జీవించి యుండవలెం గాని ముక్తినందరని యీన్యాయము వాడెదరు.

చక్రమూలకుల గోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి (వైశ్య గోత్రములు చూడుఁడు).

ఏకాక్షేయ (౫౦) గోత్రము. సాస్కృత గోత్రము చక్రపాణిస, చక్రపాణిగణము, అపస్తంబసూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథ మాద్యప్రవరఖండ, చక్రేశుఁడు దేవత, రామాంబ భార్య, బ్రహ్మావర్తము తపస్థానము, రామసరస్సు తటాకము, జపము కోటి, దీపములు ౭౦, క్షేత్ర సాఖ్య ౭౦, ఛత్రదానము, చక్రవర్తి కూర వర్జనీయము.

చక్రరేఖ — పురుష సాముద్రికము చూడుఁడు, స్త్రీ సాముద్రికము చూడుఁడు.

చక్రవర్తి (కూర) చెట్టు — లా. Chenopodium album. సం. వాస్తుకీ. ఇందు తెల్లచక్రవర్తికూరకు జ్వరఘ్ని, వాస్తుకీ యను పేర్లు కలవు. ఇది తెలుపు, ఎఱుపు, నలుపు మూడుభేదముల జాతులు గలదిగాని అన్నియు

సమానగుణములు గలదియే. దీని యాకు (కూర) త్రిదోషహరమై మూలవ్యాధినణచి, విషదోషమును, నులిపురుగులను నివారించి, జఠరపుష్టి, బలము గల్గించుననియు, వేడిచేసి అగ్నిమాంద్యము, ఆమవికారము, అరుచిదోషముల నణంచియు, సంగ్రహణిరోగము నిర్మూలించుననియు చెప్పఁబడినది. మరియు నిది కొన్ని తత్వములందు ఎక్కువ వేడిచేసి విరేచనబద్ధము గల్గించును. దీనికి విరుగుడు చంద్రచెక్కచూర్ణము, రసము లేక కషాయము నని చెప్పఁబడినది.

చక్రవర్తులు లేక మహారాజులు - షట్చక్రవర్తులు- భరతఖండము నేలిన ప్రసిద్ధసార్వభౌములు ౧. హరిశ్చంద్రచక్రవర్తి, ౨ నలచక్రవర్తి, 3. పురుకుత్సచక్రవర్తి, ౪ పురూరవచక్రవర్తి, ౫ సగరచక్రవర్తి, ౬ కార్తవీర్యార్జునచక్రవర్తి. వీరిని మహారాజులనియు ననుట గలదు.

షోడశమహారాజులు- ౧ మరుత్తు, ౨. సుహోత్రుఁడు, 3. శిబి, ౪ శ్రీరాముఁడు, ౫. దిలీపుఁడు, ౬. మాంధాత, ౭. యయాతి, ౮. అంబరీషుఁడు, ౯. గయుఁడు, ౧౦. రంతిదేవుఁడు, ౧౧. భరతుఁడు, ౧౨. పరశురాముఁడు, ౧3. శశిబిందుఁడు, ౧౪ పృథువు, ౧౫. అనంగుఁడు, ౧౬. భగీరథుఁడు. వీరలను చక్రవర్తులనియుం గూడ నందురు.

చక్రవాకీ చక్రవాకన్యాయము — చక్రవాకపక్షుల దంపతులు పగలెల్లకాలము కలసియుండి రాత్రి వేళ విడిపోయి మేలుకొంచిన విరహవేదన నొందుచు ఉదయమున తిరిగి కలుసుకొనుచుండును. ఇట్టి నిత్యవియోగ నిత్య సంయోగములకీన్యాయము వాడుచుందురు.

చక్రహస్తము — హస్తాభినయము చూడుఁడు, భరతశాస్త్రము చూడుఁడు.

చక్రాసనము (లేక వర్తులాసనము)- యోగశాస్త్రమునం జెప్పఁబడిన యాసనములలో నొకటి. నిలుచుండి రెండుచేతులతోను రెండు పాదాంగుష్ఠములను పట్టుకొని ముందుకువంగి యుండుట. ఈ యభ్యాసము వలన కుండలినీ ప్రబోధము సిద్ధించునని చెప్పఁబడినది.

చక్రుఁడు — అత్రి చంద్ర యాదవవంశక్షత్రియుఁడు, తండ్రి శ్రీకృష్ణుఁడు, తల్లి సత్యభామ, సోదరులు ప్రద్యుమ్నాదులు. (శ్రీకృష్ణుఁడు చూడుఁడు)

చటకన్య మాంసంభాగశతమ్ — ఇది సంస్కృతభాషయందలి శ్లోకోక్తి. పిచిక మాంసము నూరు భాగములనుటయందు స్వల్పాతిస్వల్పమనియు, నిరుపయోగమనియు భావము.

చటులా (చిట్టిగాంగు) పురము — చంద్రశేఖరపురము చూడుఁడు. దీని తొల్లింటి పేరు చంద్రశేఖరపురమని కొందఱనుచున్నారు. (మూఁడురు).

చటాయన గోత్రము - శాండిలగణము చూడుఁడు.

చటాయని గోత్రము — ఆర్ష్టిషేణగణము చూడుఁడు.

చచ్చత్పుట తాళము — తాళములు చూడుఁడు.

చచ్చినంత కలగంటె చెంద్రాళే మేల్కొన్నట్లు — ఆంధ్రలోకోక్తి.

చచ్చినపాప (పసిబిడ్డ) కండ్లు చేరడేసి అన్నట్లు — ఆంధ్రలోకోక్తి.

చచ్చేవానికి సముద్రము మోకాలి లోతే —(అనగా తెగింపుతో నిర్భయుఁడై యుండునని భావము) ఆంధ్రలోకోక్తి

చతురంగుఁడు - అంగదేశాధీశుఁడగు రోమపాద మహారాజపుత్త్రుఁడు (అతిరథుఁడు చూడుఁడు)

చతురశీతిలింగదేశము - అరుణోద దేశము చూడుఁడు. ఇప్పటి గడవాలు సంస్థానము.

చతురహస్తము — హస్తాభినయము చూడుఁడు. భరత శాస్త్రము చూడుఁడు

చతురామ్లములు — ఆయుర్వేద వైద్యశాస్త్రమున అమ్లవేతసము, వృక్షామ్లము, నిమ్మ, గజనిమ్మలకు చతురామ్లములని పేరు

చతురగోత్రము — కణ్వ ఉపగణము చూడుఁడు.

చతురూషణములు—త్రికటుకములు అనగా శొంఠి, పిప్పలి, మిరియములు, పిప్పలి మూలము (గుబ్బ) వీటి కాయుర్వేద వైద్య శాస్త్రమున చతురూషణము లనిపేరు

చతురోపాయములు - ఉపాయములు చూడుఁడు

చతుర్జాతకములు— ఆయుర్వేద వైద్యశాస్త్రమున ఆకుపత్రిక, యాలకులు, దాల్చినచెక్క, నాగకేసరాలకు చాతుర్జాతకము లనిపేరు.

చతుర్దశ చాటువులు — చాటువులు చూడుఁడు.

చతుర్దశ భువనములు — భువనములు చూడుఁడు.

చతుర్దశ భువనలోకములు — ఊర్ధ్వలోకములు ఏడు-౧. భూలోకము, ౨. భువర్లోకము, 3. సువర్లోకము, ౪ మహర్లోకము, ౫. జనలోకము, ౬ తపోలోకము, ౭ సత్యలోకము

అధోలోకములు ఏడు- ౧ అతలము, ౨. వితలము, 3. సుతలము, ౪. రసాతలము, ౫ మహాతలము, ౬. తలాతలము, ౭ పాతాళము. రెండుగలసి పదునాల్గు లోకములు

చతుర్దశ మనువులు — మనువులు చూడుఁడు

చతుర్దశ మహారత్నములు-ఇవి చక్రవర్తి కుండదగిన మహైశ్వర్య బలములు అత్రి సంతతిలోని చంద్రవంశమున, యాదవులలో క్రోష్టు సంతతిలోని చిత్రరథుని పుత్త్రుఁడగు శశిబిందు మహారాజు కుండెనని చెప్పఁబడినది. అవి సజీవ రత్నములనియు, నిర్జీవ రత్నములనియు రెండు విధములు. (రత్నమనఁగా నిట జాతి శ్రేష్ఠ సంజ్ఞయని ఎఱుఁగునది)

శ్లో॥ భార్యాపుత్త్రో పురోహితశ్చైవ। సేనాని రథకృచ్చయః। పత్త్యశ్వకలభా శ్చైతి। ప్రాణినస్సప్త కీర్తితాః॥

శ్లో॥ చక్రంరథో మణిఃఖడ్గమ్ చర్మరత్నం చపంచమం। కేతుర్నిధిశ్చసప్తైవ। ప్రాణహీనాని చక్షతే।

పతియుంట- ౧. భార్య, ౨. పుత్త్రులు, 3 హితులు, ౪. సైన్యాధిపతులు

చతుర్దశ విద్యలు — విద్యలు చూడుఁడు.

చతుర్దశ శైవభేదమతములు-ఇవి శైవ మతభేదములుగ చెప్పఁబోవుచున్నను ఆరాధ్యుల మతముతో గాని, వీరశైవుల మనుకొను లింగాయతులు జంగముల మతముగాని, ఏసంబంధము గలవిగా గనపడుటలేదు. ఈమతముల వారొక్క విభూతి, రుద్రాక్షధారణాది బాహ్య లక్షణములను మాత్రము గలిగి యున్నారు.

వీరి సిద్ధాంతమేమో తెలియరాదు. వీరి గ్రంథములు ఆగమములని చెప్పుటయేగాని అవి ఇతరులకు లభించుటయును లేదు. వీరియందువిద్వాంసులు లేనిచే వీరి మతవిధులు వీరాచరించుట వలననే గాక అన్యత్రా తెలియరాకున్నవి.

౧ సమిశ్రితశైవము ౨. మహావ్రతశైవము, 3 శివసమవాది శైవము, ౪ ఐక్యవాదిశైవము, ౫ సంక్రాంతివాది శైవము, ౬. ప్రవాహేశ్వరవాది శైవము, ౭ అవికారవాది శైవము (దీనిని కపాలి మత మందురు), ౮. ఊర్ధ్వశైవము, ౯ అనాది శైవము, ౧౦ మహాశైవము, ౧౧. గుణశైవము, ౧౨ క్రియాశైవము, ౧3 చతుష్పాద శైవము, ౧౪ శుద్ధశైవము అనునవి

చతుర్దశారణ్యములు—౧. నైమిశారణ్యము. ౨ బదరికారణ్యము, 3 దండకారణ్యము, ౪. సైంధవారణ్యము, ౫. కామ్యకారణ్యము ౬. బృందావనము. ౭ కదళికావనము ౮ మహారణ్యము. ౯ దేవతారణ్యము ౧౦ కేదారారణ్యము. ౧౧ ఆనందవనము, ౧౨ గంధమాదనము, ౧౩ పితౄరణ్యము, ౧౪ మహా (ప్ర) రణ్యము

చతుర్థికా — నాల్గుతులముల పరిమాణమునకు ఫలపరిమాణమనియు, చతుర్థికా పరిమాణమనియు పేరు. ఇంకను కొందఱు ఎనిమిది తులముల ప్రమాణమనియున్నారు

చతుర్బీజములు — ఆయుర్వేద వైద్యశాస్త్రమున మెంతులు, ఆశ్యాలు, వాము, నల్లజీలకఱ్ఱలకు చతుర్బీజములందురు.

చతుర్ముఖము— తాళములు చూడుడు.

చతుర్విధ జన్మములు — ౧. అండజములు - గ్రుడ్లనుండి పుట్టు పక్షులు మొదలగు వాని జన్మములు. ౨. స్వేదజజన్మ- చెమట నుండి పుట్టు నల్లులు, పేలు మొదలగువాటి జన్మములు. 3. జరాయుజములు- సంచులనుండి జన్మించు మనుష్యులు, పశువులు మొదలగువాటి జన్మములు. ౪. ఉద్భిజ్జములు- భూమిని పెకలించుకొని పుట్టు మొక్కలు, పైరులు మొదలగునవి.

చతుర్విధ పురుషార్థములు — పురుషార్థములు చూడుడు

చతుర్విధ ప్రమాణములు (కొలత, తూనికలు)— ప్రమాణచతుష్టయము చూడుడు.

చతుర్విధ బౌద్ధమతపక్షములు— ౧ సత్తు లేక సత్పక్షము, ౨ అసత్తు లేక అసత్పక్షము, 3 సదసత్తు లేక సదసత్పక్షము, ౪ సదసద్విలక్షణపక్షము.

చతుర్విధ బౌద్ధములు- ౧. యోగాచారము-గురుఁడు చెప్పుట-యోగము, శిష్యుఁడు బోధపఱచుకొనుట ఆచారము అర్థములు చెప్పిన రీతినే బోధపఱచుకొనువారు యోగాచారులు. ౨ సౌత్రాంతిక బౌద్ధము- సూత్రములందు గల నిర్మార్థమును పాటించుట ప్రధానముగాగల్గి గురుబోధనైనను అతిక్రమించుటకు వెఱచువారు సౌత్రాంతిక బౌద్ధులు. 3. మాధ్యమిక బౌద్ధము- యోగాచారములంగ కొంతసమ్మతము చాలకుండియు, సౌత్రాంతికార్థములకొఱకు యోగాచారములం తిరస్కరించ ధైర్యము చాలకుండియు మధ్యస్థితియుండుచుండువారు మాధ్యమిక బౌద్ధులు. ౪. వైభాషిక బౌద్ధము- యోగాచారమును బహిరంగముగ తిరస్కరించియోగాక విభాషలాడి తిరుగబడినవారు వైభాషిక బౌద్ధులు.

చతుర్విధ వాద్యములు — వాద్యములు చూడుడు.

చతుర్విధ శాంతములు — సాధన చతుష్టయము చూడుడు.

చతుర్విధ సంగీతములు — వాదములు చూడుడు.

చతుర్విధ క్షీరములు — ౧ ఆవు పాలు- ఇవి గుమ్మపాలు (పితికినవేడి నురుగు చల్లారకుండ నుండుతరి) అమృతతుల్యమై యుండును. పిదప కాచినవి శ్లేష్మము. ఇవి వృద్ధులశరీరముల కనుకూలమని చెప్పబడినది. ౨. గేదెపాలు- ఇవి గుమ్మపాలు దోషము గుమ్మ చల్లారినతోడనే అమృతతుల్యమై యుండుననియు, పిదప కాచినవి శ్లేష్మమనియు, ఇవి గాయములు తగిలియున్న రోగుల కనుకూలమనియు చెప్పబడినది. ౩ మేకపాలు- ఇవి కాగి వేడిగా నున్నపుడు అమృతతుల్యమై యుండుననియు, అంతకుపూర్వముగాని పిదపగాని యోగ్యములు కావనియు, ఇవి పిల్లలకు అనుకూలమనియు చెప్పబడినది ౪. గొఱ్ఱపాలు- ఇవి కాచి చల్లార్చినపిదప అమృతతుల్యముగ నుండుననియు, మరియు శ్వాసరోగము గలవారికి గొఱ్ఱపాలనుకూలమై యుండుననియు చెప్పబడినది.

ఈసందర్భమున మొగశిశువు తల్లికడ చను బాలు మొగశిశువున కనుకూలించుననియు, అవి లఘువుగా పథ్యమైయుండుననియు, ఆడశిశువు తల్లికడ చనుబాలు ఆడశిశువుల కనుకూలించుననియు, అవి గురుత్వమై అపథ్యమై (అన్యులగు మొగశిశువులకని భావము) యుండుననియుం చెప్పబడినది.

చతుర్వింశతి గాయత్రీముద్రలు - గాయత్రీముద్రలు చూడుడు.

చతుర్వింశతి గుణములు — గుణములు చూడుడు.

చతుర్వింశద్యవతారములు — ౧. యజ్ఞవరాహ, ౨ సుయజ్ఞ, ౩ కపిల, ౪. దత్తాత్రేయ, ౫ కుమార, ౬. నరనారాయణ, ౭. ధృవ, ౮. పృథుచక్రవర్తి, ౯ ఋషభ, ౧౦ హయగ్రీవ. ౧౧. మత్స్య, ౧౨ కూర్మ, ౧౩. నృసింహ, ౧౪ హరి, ౧౫. వామన, ౧౬. హంస, ౧౭. మన్వంతర, ౧౮ ధన్వంతరి, ౧౯. పరశురామ, ౨౦. శ్రీరామ, ౨౧. శ్రీకృష్ణ, ౨౨ వ్యాస, ౨౩ బౌద్ధ, ౨౪. కలికి అవతారములు విష్ణుదేవుని చతుర్వింశద్యవతారములని చెప్పబడినవి.

చతుర్వింశతి తత్త్వములు - యోగశాస్త్రసంబంధమగు నిరువదినాల్గు తత్త్వములు చెప్పబడినవి ౧ పృథివీతత్త్వము, ౨ జలతత్త్వము, ౩ అగ్నితత్త్వము, ౪ వాయుతత్త్వము, ౫ ఆకాశతత్త్వము, ౬. గంధతత్త్వము, ౭ రసతత్త్వము, ౮. రూపతత్త్వము, ౯ స్పర్శతత్త్వము, ౧౦. శబ్దతత్త్వము, ౧౧. ఘ్రాణతత్త్వము, ౧౨. జిహ్వతత్త్వము, ౧౩ చక్షుస్తత్త్వము, ౧౪. త్వక్తత్త్వము, ౧౫. శ్రోత్ర తత్త్వము, ౧౬. పాయుతత్త్వము, ౧౭. ఉపస్థత్త్వము, ౧౮ పాదతత్త్వము, ౧౯ పాణి తత్త్వము, ౨౦. వాక్తత్త్వము, ౨౧. మనస్తత్త్వము, ౨౨ ప్రకృతి తత్త్వము, ౨౩ మహత్తత్త్వము, ౨౪. అహంకారతత్త్వము అనగా పంచభూత తత్త్వములు, పంచతన్మాత్ర తత్త్వములు, పంచ జ్ఞానేంద్రియ తత్త్వములు, పంచ కర్మేంద్రియ తత్త్వములు, మనస్తత్త్వము, ప్రకృతి తత్త్వము, మహత్తత్త్వము, అహంకార తత్త్వమును. ఈ ఇరువదినాల్గు తత్త్వములు మాత్రము యోగ శాస్త్రమున నంగీకరింపబడినవి.

చతుర్వ్యూహన్యాయము — చతుర్వ్యూహము లనేక తావులయందు వేజ్వేఱుగ

చెప్పఁబడినవి. వైష్ణవ సిద్ధాంతమున వాసుదేవ వ్యూహము, సంకర్షణవ్యూహము, ప్రద్యుమ్న వ్యూహము, అనిరుద్ధవ్యూహము చతుర్వ్యూహ ములని చెప్పఁబడినవి. సాంఖ్య పాతంజలదర్శనములందు హేయము, హానము, హేయహేతువు, హానోపాయము చతుర్వ్యూహములని చెప్పఁబడినవి. వైద్యశాస్త్రమున రోగము, ఆరోగ్యము, నిదానము, భైషజ్యము అనునవి చతుర్వ్యూహములు.

చతుర్వేదవిత్ న్యాయము — నాల్గు వేదవిత్ అన నాల్గు వేదముల నెఱింగినవాఁడని యర్థము. ఇట్లనుటయుగా నాల్గు వేదములు చదివి ఎఱిఁగినవాఁడని యర్థముకాని, వేదములు నాలుగున్నవనుటమాత్ర మెఱిఁగినవాఁడుకాఁడని భావము.

చతుర్హస్తశాఖ క్షత్రియులు — క్షత్రియకులము చూడుము క్షత్రియులు చూడుము

చతురశ్రజాతి తాళములు — సంగీతశాస్త్రమున సప్తతాళములందుగల ఐదు జాతులలో నొకటి జాతి (లఘు) ప్రమాణము చూడుము

చతురశ్ర వర్ణము — తాళములు చూడుడు.

చతుష్పాద శైవము — ఇది చతుర్ధా శైవ భేదములలో నొకటి (చూడుడు). ఈ మతమున త్రిపదార్థములు సులభ్రయము శివసమవాయి శైవమునందువలెనే యుండును. చర్యా పాదము, క్రియాపాదము, యోగ పాదము, జ్ఞానపాదము ననుబడు (ఆగ మోక్తి) నాల్గుపాదములచే ని మతమునకు చతుష్పాదశైవమని పేరయ్యెనట. గురునివలన దీక్షనంది పై నాల్గుపాదములందు చెప్పఁబడిన దానిని సాధించి నిష్ఠగలవాఁడై పశువు పతియందైక్యమగుటయే ముక్తియని చెప్పఁబడినది.

చతుష్పీఠ పర్వతము - దీనినాంగ్లులు అస్సియారేంజి అనెదరు. ఉత్కలదేశమున కటకంజిల్లాలో జాజిపుర ప్రాంతమునుండి భువనేశ్వరమువరకు వ్యాపించియున్నది (ఉత్కల దేశము చూడుడు ఖండగిరి గుహలు చూడుడు).

చతుష్షష్టి కళలు - విద్యలు చూడుడు.

చతుష్షష్ట్యుపచారములు — ఉపచారములు చూడుడు

చతుష్షష్టి తంత్ర గ్రంథములు - ఈ తంత్రములు శివప్రోక్తములు ఇవి అరువది నాలుగు. ఇందు పదునెన్మిది ప్రధానములనియు తక్కినవి యుపవిద్యలనియుఁ గొందఱు చెప్పెదరు. ఇవి వేదములకుముందే యుండినవని చెప్పఁబడినది

౧ మహామాయా శంబరము, ౨. యోగినీజాల శంబరము, ౩ తత్త్వశంబర తంత్రము, ౪ సిద్ధభైరవతంత్రము, ౫. కంకాళభైరవము, ౬ కాలాగ్నిభైరవము, ౭ అగ్నిభైరవతంత్రము, ౮. శక్తిభైరవతంత్రము, ౯. యోగినీభైరవము, ౧౧ మహాభైరవతంత్రము, ౧౧ ప్రధానభైరవము, ౧౨ బ్రాహ్మీతంత్రము, ౧౩ మాహేశ్వరీతంత్రము, ౧౪ కౌమారీతంత్రము, ౧౫. వైష్ణవీతంత్రము, ౧౬. వారాహీతంత్రము, ౧౭. ఇంద్రాణీతంత్రము, ౧౮. చాముండా తంత్రము, ౧౯ శివదూతీతంత్రము, ౨౦. యమళాష్టకము, ౨౧. చంద్రజ్ఞానతంత్రము, ౨౨. మాలినీవిద్య, ౨౩ సమ్మోహనము, ౨౪. మహాసమ్మోహనము, ౨౫. వామాజుష్టతంత్రము, ౨౬. వాతూలము, ౨౭. వాతూలోత్తరము, ౨౮. కాముక

తంత్రము, ౨౯. హృద్భేదము, ౩౦. తంత్రభేదము, ౩౧. గుహ్యతంత్రము, ౩౨. కలావాదతంత్రము, ౩౩. వాత్స్యాయనాదికము, ౩౪. కలాసారము, ౩౫. కుండికామతము, ౩౬. మతోత్తరతంత్రము, ౩౭. వీణాతంత్రము, ౩౮. త్రోతలతంత్రము, ౩౯. త్రోతలోత్తరము, ౪౦. పంచామృతము, ౪౧ రూపభేదము, ౪౨ భూతోడ్డామరము, ౪౩ కులసారము, ౪౪. కులోడ్డీశము, ౪౫. కులచూడామణి, ౪౬. సర్వజ్ఞానోత్తమము, ౪౭. మహాకాళీమతము, ౪౮. అరుణేశతంత్రము, ౪౯. మోదినీశతంత్రము, ౫౦. వికుంఠేశ్వర తంత్రము, ౫౧. పూర్వతంత్రము, ౫౨ పశ్చిమతంత్రము, ౫౩. దక్షిణతంత్రము, ౫౪. ఉత్తరతంత్రము, ౫౫. నిరుత్తరతంత్రము, ౫౬. విమలతంత్రము, ౫౭. విమలోదతంత్రము, ౫౮. దేవీమతతంత్రము, ౫౯. ంభాగమపంచకము, ౬౦ వశిష్ఠసంహిత, ౬౧. సనకసంహిత, ౬౨. శుకసంహిత, ౬౩. సనందనసంహిత, ౬౪ సనత్కుమారసంహిత.

చతుష్షష్టి తంత్రములు, ౬౪ — ౧ అవ్యాజపాలినీ తంత్రము, ౨. రాజ్యలక్ష్మి ప్రసాదక తంత్రము, ౩. సర్వసామ్రాజ్యతంత్రము, ౪ అంగారగమనతంత్రము, ౫. రాజ్యోపాంగ తంత్రము, ౬. శ్రీబాలరాజతంత్రము, ౭ చామరద్వంద్వ తంత్రము, ౮. బ్రహ్మర్షి రాజతంత్రము, ౯. ధీరతంత్రము, ౧౦ గ్రామపాలనతంత్రము, ౧౧. మిత్రలక్ష్మిప్రయోగతంత్రము, ౧౨ గర్గపాలన తంత్రము, ౧౩. ప్రాణలక్ష్మిప్రయోగ తంత్రము, ౧౪. ప్రభాలక్ష్మిప్రయోగతంత్రము, ౧౫. తోయలక్ష్మిప్రయోగతంత్రము, ౧౬. గంధలక్ష్మిప్రయోగతంత్రము, ౧౭. పుష్పలక్ష్మిప్రయోగ తంత్రము, ౧౮. కామరూపతంత్రము, ౧౯. కలాజీవనికాతంత్రము, ౨౦. కుంజకంబల తంత్రము, ౨౧. కనకప్రయోగతంత్రము, ౨౨. బోధినీతంత్రము, ౨౩ సత్యలక్ష్మిప్రయోగతంత్రము, ౨౪ పాంసకా తంత్రము, ౨౫. ప్రజ్ఞాలక్ష్మిప్రయోగతంత్రము, ౨౬. ఖేటకతంత్రము (ఢాలు), ౨౭. చాప తంత్రము, ౨౮. లేపతంత్రము, ౨౯. శిల్ప తంత్రము, ౩౦. భీమలక్ష్మిప్రయోగతంత్రము, ౩౧. మణిస్థానప్రయోగతంత్రము, ౩౨ పాతాళగమన తంత్రము, ౩౩. మోహినీ తంత్రము, ౩౪. స్ఫులింగలక్ష్మితంత్రము, ౩౫. శంఖమర్దనతంత్రము, ౩౬ చక్రాయుధ ప్రయోగతంత్రము, ౩౭ భైరవాదిప్రయోగతంత్రము, ౩౮. సూక్ష తంత్రము, ౩౯. లేఖతంత్రము, ౪౦ పృథ్వీతంత్రము, ౪౧ అశ్వతంత్రము, ౪౨. గజతంత్రము, ౪౩ గోగతుకతంత్రము, ౪౪ ఐశ్వర్యలక్ష్మి తంత్రము ౪౫ శల్యతంత్రము, ౪౬ గంగ్రలక్ష్మిప్రయోగతంత్రము, ౪౭. జీవనీతంత్రము, ౪౮. గిరితంత్రము, ౪౯ వనతంత్రము, ౫౦. స్థానాపత్య ప్రయోగతంత్రము, ౫౧ శ్రీపర్వదండినీతంత్రము, ౫౨ విఘ్నవిచ్ఛేదతంత్రము, ౫౩ భరతతంత్రము, ౫౪ శృంగవాద్యప్రయోగతంత్రము, ౫౫. పరవాహన తంత్రము, ౫౬ స్తంభిని తంత్రము, ౫౭ దాహినీతంత్రము, ౫౮ మారిణీతంత్రము, ౫౯. ద్వేషిణీతంత్రము, ౬౦. ఆకర్షణతంత్రము, ౬౧ ఉచ్చాటనతంత్రము, ౬౨. శోషిణీతంత్రము, ౬౩ మృతసంజీవనీతంత్రము, ౬౪ నాగమేఖలికా తంత్రము.

చతుష్షష్టి విద్యలు — విద్యలు చూడుడు.

చతుస్తాళము — తాళములు చూడుడు.

చతుస్సమములు — చందనము, అగరు, కస్తూరి, కుంకుమ పూవులతో చతుస్సమములని పేరు ఇంకను కొందఱు జాజికాయ, లవంగాలు, జీలకఱ్ఱ, వెలిగారములకు చతుస్సమములనియున్నారు.

చదరంగము ఆట — ఇది ప్రపంచ మంతయు వెలసి ఏదో ఒకపేరున అన్ని దేశముల వారిచే ఆడఁబడుచున్న సుప్రసిద్ధమగు ఆట. ఆంగ్ల దేశమున Chess అనఁబడుచున్నది. ఇట్లే వేర్వేఱు దేశములందు వేర్వేఱు పేరులు కలవు.

వరుసకు ఎనిమిదిగదుల చొప్పున ఎనిమిదివరుస లుగల్గిన అరువదినాల్గు గదులుగల పలకపై నీయాట రెండు ఏనుఁగులు, రెండు గుఱ్ఱములు, రెండు శకటములు, ఒక మంత్రి, ఒక రాజు, ఒక్కొక పక్షమునకుండును. వీటి యొక్కొకదానికి కుట ఒక్కొక బంటు చొప్పున పక్షమునందు ఎనిమిది బంట్లుండును ఇట్లొక్కొక పక్షమునందుట ఇరు పక్షములందు ముప్పదిరెండు పరికరములతో నీయాట ఆడఁబడును. (పటము చూడుఁడు)



ఇట్టిఆటను సర్వసాధారణముగ మస్తుఆట యనియు, నిస్మస్తుఆట యనియు ద్వివిధముఁగ నాడుచుందురు. ఆరెండువిధములగు ఆటలకు ముఖ్యసూత్రములను మున్ముందుగా వివరించుట సమంజసము.

ఏనుఁగు- ఒకఎత్తు (Move) లో ఏదేనియొక దెసకు తిన్నగా ముందునకు, వెన్కకు ఉభయ పక్షములకు ఎంతదూరమైనను పోగలదు. తన కడ్డమువచ్చినవాటిని జంపగలదు. ఏనుఁగు ఐమూలగదులకు పోవఁజాలదు. ఏనుఁగుతోరాజు నొకపర్యాయము పెండ్లాడునియు, మహాయనియు నుకుప్పు మన్నారు.

గుఱ్ఱము- ఒకఎత్తు (Move) లో ఐమూల గదితరువాత తిన్ననిగదిలోనికిగాని లేక, ముందు తిన్ననిగదితరువాత ఐమూలగదికిగాని దాటించ వలసిన జంతువు. అనగా ఇట్లు దాటుటకు తా నాగు గది ఖాళీగానుండి యుండవలెనని ఎఱుం గునది. ఇట్లు దాటుచు ఏదిశకైనా పోవగలు గును. తా నాగు గదియందున్న జంతువుంగాని, బంటుంగాని, రాజు మంత్రులంగాని జంపు

గలుగును. గుఱ్ఱముదాటుతరి ఆగుగది ఖాళీగా నుండవలయునేగాని దాని యివతలి (మధ్య) గది ఖాళీగా నుండనక్కరలేదు. గుఱ్ఱముతో రాజు నెదుర్చుతరి వేసిరాజనియు, మహా యనియు నుడువుచున్నారు.

శకటు- ఒకఎత్తు (Move) నందు ఐమూల గదులలో నెంతదూరమైనను పోగలదు. అనఁగా అన్ని దిక్కులకు ఐమూలగా పోవగలదు. తానెదు ర్కొనిన జంతువుం జంపగలదు. ఇది రాజు నెదు ర్కొనినతరి మహా యనియు, వేసిరాజనియు నను చున్నారు.

మంత్రి- ఏనుఁగువలెను, శకటువలెను, ఎత్తు లలో (Move) నడవగలదు. ఇది పరరాజు నెదుర్కొనుతరి వెర్రాజనియు, మహాయనియు నుడువుచున్నారు.

రాజు- తిన్నగా ముందు వెనుకలకును ఐమూల గదులకును ఒకేగది నడచును అనఁగా ఒకఎత్తున ఎన్నివిదిశలలో నేదిశకైనను ఒకేగదికిఁ జనును. ప్రతిఆటయందు పగవారు రాజు అనకపూర్వము ఒకపర్యాయము గుఱ్ఱమువలె ఒకేదాటు దాటఁ గలదు. కాని, పగవారెదుర్కొని "రాజు" అను టతో నీగుఱ్ఱపుదాటుశక్తి యు నశించి పోవును పగవారిపక్షమువారెవ్వరైనను రాజు నెదుర్చు చుందురు. ఏలనన రాజు పడిపోయిన నాటయె కట్టిపోవును. కాన తనబలము రాజును భద్ర ముగ నుండునట్లు చూచుకొనుచుండవలెను. రాజుపగవారిం జంపగలదుగాని, పోవుట ఎదు ర్కొనుట శ్రేయముగాదనియు, రాజుపై రాజెన్నఁ డెదుర్కొనఁ నపాయమనియు చెప్పుదురు.

ఇతరశత్రు జంతుబాధలు కేవలము దరిని లేకుం డినతరినే రాజు చంపంగల్గి యుండుంగాని కానిచో చంపవీలులేదని భావము.

సిదప వివరింపఁదగినది బాటుగూర్చియై యున్నది. దీనికిఁ జాల పద్ధతులు కలవు. చదరం గపు టాటయందు ఇతరులకన్న బాటుగూర్చియె ఎక్కువగా నెఱుఁగవలసినవి కలవు.

బాటు- ఒకఎత్తు (Move) నందు ఎదుటనున్న ఒకేగది కేగును. ఇది వెనుకకు రాలేదు. శత్రుని ఎదురుగనుండుతరి చంపలేదు గాని ఎదుట ఐమూలనాటపు గదియందుండ జంపి అటకేగి నిలచును అనఁగా తనగదికిం దగిలియున్న ఎదుటి మూలగదియని భావము ఇది రాజునెదుర్కొను టకు త్రోసి రాజనియు, మహాయనియు వెల్కు చున్నారు. ఇది త్రివిధములుగ నెదుర్కొనవల యును

౧ సాధారణత్రోసి రాజు ఒకే బాటుతో రాజునెదుర్కొని త్రోసిరాజు అని ఆట కట్టుట.

౨ రెట్టింపు (డబుల్) త్రోసి రాజు- రెండు బాటు వరుసగా ప్రక్క-ప్రక్క గదులలో నుండి (అనఁగా నొకటి వెనుక నొకటిగ గాదని భావము) ఒకబాటుతో "త్రోసిరాజు" అని రాజు ప్రక్క గదిలోనికిఁ దప్పుకొనినతరి ప్రక్కనున్న రెండవ బాటుతో తిరుగ త్రోసి రాజని ఆటఁగట్టునట్లు చేయుట.

3. ఉయ్యాలత్రోసి రాజు- రెండుబాట్లు ప్రక్కగా ప్రక్క-ప్రక్క గదులలో నడుమనొక గది ఖాళీయుండునటుల నుంచి ఒకబాటుతో వరుసగా రెండుసార్లు "త్రోసిరాజు" అనినపిదప రెండవ బంటుతో తిరిగి త్రోసిరాజుఅని ఎత్తునడపి ఆట కట్టుట.

ఇంకనీబాటు ఏనుఁగుకు ముందుగ నుండునది (ఏనుఁగులేకుండినతరి) ముందునకు తిన్నగ నడచి ఎదుటికడ గదికిం జేరునేని అంతటితో దానిశరీరము మారి ఏనుఁగుగనై ఆఎదుటికడ గదియందు నిలచును. ఆటయందలి స్వపక్షమున రెండేనుఁగు

లలో ఏదేనుంగు లేకపోయిన ఇల్లుమారగలదు. రెండేనుంగులునిలచి యుండినయెడల ఇల్లుజరుగనేరదు.

బంటు గుఱ్ఱముకెదురుగ నుండునది (గుఱ్ఱము లేకుండినయెడల) ముందునకు తిన్నగ నడచి ఎదుటి కడగడికిం జేరునేని అంతటితో దానిశరీరము మారి ఏనుంగుగనై ఆ ఎదుటికడ గడియందు నిలచును. ఆటయందలి ప్రథమమున రెండు గుఱ్ఱములలో గుఱ్ఱము లేకపోయిన నిట్లు మారగలుగు. బంటుల గుఱ్ఱముగ మారినతోడనే ఆకడ గడియందు నిలువక ఒక ఎత్తున గుఱ్ఱపుదాటు ఎదుటను నిలుగడికిం దాటవలసి యుండును.

బంటు- శకటమునకెదురుగ నుండునది ఆ వైపున (అట్లుగా కానీ శకటమునకు ముందుగా నుండినదియో ఆశకటము లేకుండినయెడల) ముందునకు తిన్నగ నడచి ఎదుటి కడగడికిం జేరునేని అంతటితో దానిశరీరము మారి శకటముగనై ఆ ఎదుటి కడగడియందు నిలచెడిని. ఇట్లే రెండు శకటములును ఒకే పక్షమున నుండియు, ఒకటిగా దాటినవనియు, ఇరువైపుల శకటములు నేత్యేకముగ నెన్నబడవలసి యుండునవియు నెఱుంగునది. ఏనుంగులు, గుఱ్ఱములు అట్లుగాక రెండింటిలో నేది లేకపోయినను దాని ఎదుటి బంటు (ఎదుటి కడగడి చేరుచో) ఆజాతువుగ మారును గాని శకటము సందర్భమున ఎదుటి ఎదుటిబంటు ఆశకటముగనే మారునని మనసునందుంచుకొనవలయును గాని రెండవ శకటము ఉన్నను లేకున్నను దానిలో నేదైన ధము కలదిగ నుండనేరదు. ఈసందర్భముబట్టి ఏశకటము ముందరి బంటు ఆశకటముగనే మారునని చెప్పబడినది.

బంటు- రాజునకుగాని మంత్రికిగాని ఎదురుగ నుండునది ఆపక్షపు మంత్రి లేకుండినయెడల ముందునకు తిన్నగ నడచి ఎదుటి కడగడికిం జేరునేని అంతటితో దాని శరీరము మారి మంత్రిగనై ఆ ఎదుటి కడగడియందు నిలచును. మంత్రి లేకుండిన తరినే ఇట్లు జరుగునని ఎఱుంగునది.

ఏనుంగుగాని, గుఱ్ఱముగాని, శకటముగాని, మంత్రిగాని జీవించి యుండుతరి వాటి ఎదుట నుండిన బంట్లు ఎదుటివైపు కడగడికిం జేరవలసివచ్చుతరి (ఆబంటు దేనికి ఎదుట నుండునదియో ఆజాతువు గాని, మంత్రిగాని జీవించి యుండెనేని) అంతటితో (నాగడికిం జేరుటతో) ఆబంటు చచ్చినదిగా లెక్కింపబడి తీసివేయబడవలెను. మఱియు ఆ యెదుటి గడికి ఒక దాని జంపనేగుటయుం జెల్లదు. అచట చచ్చుటకే యేగవలెను. ఏయితర కార్యమును జరుగదని భావము.

ఇట్టి పద్ధతుల మేరకు నడచు చదరంగముఆట ఎత్తుగాను ఇరుపక్షులవారును ప్రథమమున మూడు ఎత్తులు వేయునగుచు ఇట్లువేయుచుండు వారి యిష్టమువచ్చినవాటిని గదిపి మూడెత్తులు వేయవచ్చును. ఈచదరంగముఆట మస్తుఆటయనియు, నిర్మస్తుఆటయనియు ద్వివిధము.

మస్తుఆట యన రాజునకు సహాయముగ (దూరముగనైనను సరే) ఒక జాతువుగాని, మంత్రిగాని, బంటుగాని సహాయముగ నుండునట్లుల మిగిల్చి పిదప రాజునెదుర్కొని ఆటగట్టివేయవలసియుండును. అది బంటే యగుచో చదరంగపు పద్ధతులమేరకు ఆబంటు జాతువుగ మారువరకు ఎత్తులునడపుచు జాతువుగ మారిన పిదప రాజునెదుర్కొనవలయును. అట్టితరి రాజొక్క సమయమున తిట్టులో (కదలలేని నిర్బంధమున) బెట్టి బంటు కదలకతీరని విధిని నిర్బంధించి కదలునట్లుచేసి దానిని జాతువుగ మార్చుచుందురు.

నిర్మస్తు ఆటయందు రాజున కేసహాయముండునట్లు చేయునియమములేదు. ప్రత్యక్షముగ రాజునెదుర్కొని ఆటకట్టనగును. కొన్నిసీమలందు మస్తుఆటయు, మరికొన్ని సీమలందు నిర్మస్తు ఆటయు ప్రచారమునందియుంట గాననగుచున్నది.

చదివినవానికన్న చాకలియె నెరవన్నట్లు — ఆంధ్రలోకోక్తి.

చదువవేస్తే ఉన్నమతీ పోయినదట — ఆంధ్రలోకోక్తి.

చదువుల సోమలింగయ్య కవి - ఆంధ్రకవులలో నాథునికులంను చరిగణింపఁబడిన వాఁడు. నియోగి శైవుఁడు. గారుత్మతస్యతిస గోత్రుఁడు, తండ్రిపేరు వేంకటచలమయ్య, ఆరాధ్యులు. తల్లి అన్నపూర్ణమ్మ. గొప్పకవి. రసవంతమై నిర్దుష్టమగు కవిత చెప్పఁగలవాఁడు

రచించినది మదనసాయక విలాసమనెడి ప్రబంధము. ఇది చాలరసవంతముగ నున్నది. దీనిని శ్రీశైల మల్లికార్జున స్వామికి కృతి సమర్పించెను.

చద్దికూడుతినినభార్య మగనిఆకలి నెఱుగదన్నట్లు — ఆంధ్రలోకోక్తి.

చనశిష్ట గోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యుల గోత్రములు చూడుఁడు).

చనశిష్టస గోత్రము, ఏకార్షేయ (౨౭) గోత్రము, దీనిని చనసష్ట యనియు, చనసిష్ట యనియు గూడ నందురు. సంస్కృత గోత్రము జాభిస, జభిగణము, శాండిల్యి, ఆపస్తంబ యజుశ్శాఖ, ప్రమాణగంథ మాధ్యప్రవరఖండ, సమానగోత్రములు, జాభేయస, శాండిల్యస, దుర్గేశుఁడు దేవత, ధర్మాంబ భార్య, రజతాద్రి తపస్థానము, ధర్మాంబుధి తటాకము (ధర్మ సరస్సు), జపములక్ష, దీపములు ౭౮, క్షేత్ర సంఖ్య ౫౦, ఏనుఁగు దానము, చేమలు వర్జనీయము.

చనిపోవుట — జనన మరణములు చూడుఁడు.

చనుబాల చెట్టు — లా. Cassia absus దీనింగూర్చి యేమియు దెలియరాక.. దీనివిత్తులు లోనికిచ్చిన విరేచనము జేయుననియు, నీళ్ళతోనూరి పైనపట్టువేసిన తామర మొదలగు చర్మవ్యాధులు నివారణమగుననియు నందురు.

చన్నచర్ల (గడ్డ) చెట్టు — దీనిని నాగేటికూప, నాగేటిగడ్డ, కనిగుడ్డుగడ్డ యని గూడ వాడుచున్నారు. సంస్కృతపుపేరు కనికాకీ, హావిసీ, రంగపుష్పా యని కొందఱు చున్నారు. ఇది శీఘ్రముగ శరీరమున వ్యాపించి వేడిచేసి నులిపురుగులం జంపుననియు, స్త్రీలకు గర్భస్రావము గల్గించుననియు, పైత్యముజేసి, కుష్ఠు, మూలవ్యాధి, వ్రణములు, శూలలు, నివారించుననియు నందురు.

చన్నికుల గోత్రము — చన్నకుల చూడుఁడు.

చన్నిశుల గోత్రము (చన్నికుల గోత్రము) — చన్నకుల చూడుఁడు

చపలభస్మము — ఇది యొక రాతి భస్మము. శాస్త్రోక్తముగఁ జేయఁబడవలెను. ఈ భస్మము లోనికిచ్చిన వాత,పైత్య, మేహసంబంధ రోగముల నివారించి అగ్నిదీప్తిఁగల్గించి మిక్కిలి వీర్యవృద్ధి జేయునని చెప్పబడినది.

చప్పి - చప్పిడి — విసర్పి చూడుఁడు.

చమత్కార పురము— దీనికి ఆనంద పురమనియు, బారానగర్ అనియు పేర్లు కలవు. గుజరాతు దేశములోనిది. ఇచట అచలేశ్వర శివలింగము కలదు.

ఇది నాగర బ్రాహ్మణుల నివాసమై యుండి యొకప్పుడు నాగరమనియును, నాగరపుర మనియుం బేర్కొంచెనట.

చమత్కారపురము తొల్లి యొకప్పు డనర్త దేశపు ప్రధాన నగరమై యుండెనట. ఇది

పాటకమను పేరంబరగు పవిత్ర క్షేత్రము. సిద్ధపూర్ నుండి ఆగ్నేయముగా డెబ్బదిమైళ్ల దూరము. దీనిం గూర్చిన ప్రశంస స్కాందపురాణము నాగర ఖండమున గలదు.

చమసోద్భేదము (తీర్థము)— సిరోద్భేదము చూడుడు.

చమూ — చమూ యను సంస్కృత పదమునకు సేన యని యర్థము. అది ౨౧౮౭౦ ఏనుగులు, ౨౧౮౭౦ రథములు ౬౫౬౧౦ అశ్వదళము, ౧౦౯౩౫౦ పదాతిదళమునని నిర్వచింపబడినది. (అక్షౌహిణి చూడుడు) చమూపతి యనిన నిట్టి సైన్యదళమున కధికారియని భావము

చమ్మ (కాయ) తీగ — ఈ పాగ కాయలను చమ్మకాయలందురు ఇది చిక్కుడు జాతిలోనిదని తోచెడిని కొందఱు దీనికి సంస్కృతపుపేరు చంపరో, శంబరో యనియు, దాని వికారరూపమే చమ్మయాయెననియు నందురు గాని సరిగా తెలియరాకున్నది కాయలు లేతగ నుండుతరి భోజనపదార్థముగ వాడుదురు వేడియు, పైత్యము జేయును. త్రిదోషములు, మూలశంఖవ్యాధి, దృష్టిమాంద్యము, ఆకలి మందగించుట, మలబద్ధకములంగల్గించు నపథ్యకరమైనది. దీనికి విరుగుడు చంద్రచెక్క చూర్ణము, నువ్వులచెట్టు కాల్చిన క్షారము సని చెప్పుదురు.

చరకుల గోత్రము — శమనకుల చూడుడు.

చరపంచకము — చరించునవి. ఖేచరులు = పక్షులు, భూచరులు = మనుష్య, పశు, వనచరులు=మృగాదులు, జలచరులు= మత్స్య, తిమింగలాదులు, ధీచరులు=దేవతలు.

చరణాద్రి — సంయుక్తరాష్ట్రముల లోని ఇప్పటి చునార్ అనంబడుపురముకడనున్న పర్వతము. దీనిపై నొక కోట కట్టంబడినది. దానిని తొల్లింట కాలమున పాలవంశపురాజులు కట్టిరట. వారు బంగాళ, బీహారముల క్రీ. శ. ౮ వ శతాబ్ద మధ్యకాలమునుండి పండ్రెండవ శతాబ్దము వఱకుం బాలించిరట. అందు కొంత కాలము భర్తృహరి యోగియై వసించిన తావుం జూపుదరు. అతడు క్రీ. శ. ౯౧౧-౯౧౩ సంవత్సరములలో మరణించెనందురు. కొంతకాలమునకు ఇప్పటి బుందెల్ఖండనంబడు మహోబాకా నుండి పరెంచిన చందేల్వంశపు క్షత్రియులాక్ర మించి యేలిరట పిదప మహమ్మదీయులకును తర్వాతి నాంగ్లేయులకును వశమాయెనట.

చరికొండ ధర్మనకవి — ఆంధ్రకవి. మధ్యకవులందు పరిగణింపబడినవాడు. నియోగి బ్రాహ్మణుడు. ఆపస్తంబ సూత్రము, కౌండిన్యసగోత్రము తండ్రిపేరు తిమ్మరాజు, తల్లిపేరు మాచమ్మ ఇతనికి శతలేఖనీసురత్రాణుడని బిరుదముండెను శతఘంటావధాన మొనర్చినవాడు. విష్ణుభక్తుడు. రచించినది చిత్రభారతము. దీనిని నిమ్మలపల్లి పెద్దనామాత్యునకుం గృతినిచ్చినవాడు కృతిపతి కాశ్యపనగోత్రుడు, తండ్రిపేరు మాదన. అతడు మానభూనాధునకు మంత్రిగ నుండెను.

చరిత్ర (History) — సాధారణముగ చరిత్రమన దేశములయొక్క రాజకీయ సంబంధమగునట్టియు దానితో సంబంధించి మత, సాంఘిక, ఆర్థిక పరివర్తనములు, యుద్ధములు, దండయాత్రలు, జయాపజయములు, రాజకీయమునందలి మార్పులు మొదలగువాటిచరిత్రలను History లని వాడెదరు. History యనిన నన్నిటిం దెల్పు చరిత్రయని యర్థము.

చరిత్ర (లేక చారిత్రక పురము) జగన్నాథము పూరీ — ఉత్కళ దేశము

లోని శ్రీ జగన్నాథము లేక ఇప్పుడాంగ్లులచే పూరీ యనఁబడుచున్న పట్టణము. ఇది దీనికి తొల్లింటిపేర నియు, శ్రీకృష్ణనిర్యాణానంతరము జగన్నాథుని దేవాలయము నిర్మింపఁబడి ప్రసిద్ధికి వచ్చినపిదప జగన్నాథుని పేరు వాడుకలోనికి వచ్చెననియు, ఇది పురుషోత్తమ క్షేత్రమగుట ఆంగ్లుల ప్రారంభకాలమున పూరీ యనిపేరుకలిగెననియు కన్నింగ్హామ్ పండితుఁడు వ్రాసెను. దీనికప్పటికి చారిత్రకపురమనియో, చరిత్రపురమనియో పేరుండెనట. (జగన్నాథము దేవస్థానము చూడుఁడు).

చర్పరి తాళము — తాళములు చూడుఁడు

చర్ది — వమనములు గల్గుచు తినిన పదార్థములు లోన నిముడక నుండుగోగమునకు చర్దియని పేరు. ఇది అజీర్తిసంబాధము వించుకఁ గల్గియుండునని తలంపఁబడుచున్నది. తినుటకు వాంఛ మెండుగ నుండెడిని.

చర్మములు పదును చేయుట (Tanning) — తోళ్లు లేక పశువుల చర్మములను పదునుచేయుటకు తొల్లింట భరతదేశమున వస, పసపు, నూనె మొదలగునవి వాడుచుండిరి. వీటితో పదునుచేసిన చర్మములు చిరకాలము నిలచునవికాని వెంట్రుక లూడిపోవుమాట లోపముగా నుండెను. ఇటీవల ఆంగ్లవిధానము భరతదేశమున వాడుకలోనికిరా, చర్మములు చిరకాలము నిలుచుచున్నను రోమములూడక నిలచియుంటయు, చర్మములకు చక్కనివన్నెయు రంగులు విచిత్రాకార విశేషమునుగల్గుచుండుచు. ఇంక కొక్క విశేషమింపు గమనింపఁదగినది కలదు. పచ్చిచర్మము క్రుళ్లునట్లు రాకపూర్వమే పదునుచేయు పనులనాదినే రోమములునిలచుట గల్గుచుండును లేకున్న చర్మమునందలి వెంట్రుకలు నిలువక రాలిపోవుట సంభవించును. వగరు, ఘాటు గల కొన్ని చెట్ల పట్టలు చెక్క కషాయములు, కరక్కాయలు పదనుచేయుట యందుపయోగించుచుండెడివారట. ఇప్పుడాంగ్ల విధానమున Tannic acid నుపయోగించు చున్నారుగాన్ననే తోళ్లు పదునుచేయుట కాంగ్లమున Tanning అనెదరు. ఇంక పిదప నచ్చులలో పెట్టి నొక్కి విచిత్రరూపముల వాటిపైఁ గన్పించునట్టుల జేయుదురు వీటికి యంత్రములు కలవు. చర్మములను Skins అనియు వాటికి పదునిడినపిదప Leather అనియు ఆంగ్లనామములు

చర్మపు ముడతలు (Wrinkles) — మన శరీర చర్మములకు సాగునట్టి గుణము గలదు. ఈ సాగునట్టిగుణము అవసరమువెంబడి ముడుచుకొనుటకన్న నెక్కువయని కనిపెట్టఁబడినది. ఇంకను మనము బాల్యమున ఎదుగుతరిని సాగునట్టి గుణమేగాక చర్మము పెరుగునని (Grow) కనిపెట్టఁబడినది.

నిండు జవ్వనమున చర్మము చక్కగ సాగియుండును. మనః క్లేశ మధికమైనను లేక వార్ధక్యపు నిరసము తలచూపినను మన శరీరము లోపలిభాగము Tissues వృథాయగుచు అర్వారీతిని నిలువజాలక క్షీణించి తగ్గిపోనారంభించును. దానితో పై చర్మము (Skin) చేయునది లేక ఏలగు తావులందెల్ల ప్రేలాడుచు ముడుతలు (Wrinkles) పడును.

ఇంకను వేడినీళ్లయందు మనచేయిని ముంచి వేడిగల్గించితిమేని గూర్పు సాగి (Expand)

లోని రక్తము వాటిలోనికిం జేరుటచేత కొంత లావుయగును. పై చర్మము నుత తగురీతిని సాగును. పరిస్థితులు చల్లారి రక్తము లోనికి తిరిగిపోవుటయు, గూళ్లు తిరిగి ముడుచుకొనుటయుఁ గల్గినతరి సాగిన చర్మమున సన్నని ముడతలు గాననగును. కాని యవి త్వరితముగనే సర్దుకొని అదృశ్యమగును.

చర్మస్వతి (రామేశ్వర సంగమము) — చర్మన్వతి పర్ణాశనదిలో సంగమమునకు రామేశ్వర సంగమమని పేరు.

చర్మరోగములు — ఆంగ్ల. Skin disease. గజ్జి, చిడుము, పొక్కులు, సర్పి, తామర, తీట, మొలగజ్జి, కళ్లికలు, దద్రు, సురదలు, కుష్ఠు, సవాయి మొదలగు వ్యాధులు మొదలగున వన్నియు చర్మసంబంధ రోగములనఁబడును. చిట్లపిరంగియు చర్మ రోగమే.

చర్వితచర్వణన్యాయము — చేసిన పనిసేతిరిగి చేయుట కీన్యాయము వాడుచుందురు.

చలన — (అదురుట లేక అదరు పాటు శాస్త్రము). అదరుటవలన గలుగు ఫలములు గొప్ప అనుభవము వలన గల్గినవిగఁ జెప్పఁబడినవి. ఇవి వేత్వేఱవయవము లదరుటంబట్టి యుండును.

౧. కుడిపార్శ్వము-శాంతి, ౨. ఎడమకణత-మృష్టాన్నభోజనము, ౩. నడినెత్తి-మృష్టాన్నభోజనము, ౪. కుడిచెంప-చేటు, ౫. ఎడమచెంప-వ్యావహారికము తటస్థించును, ౬. నొసలు-వ్యవహారము కల్గి సఖ్యతయగును, ౭. కుడిచెవి-ఆభరణప్రాప్తి, ౮. ఎడమచెవి - కార్యజయము, ౯.కుడికంటికొన క్రిందిభాగము-మేలు, ౧౦.కుడికంటికొన పైభాగమున-కీడు, ౧౧.ముక్కు-రక్తము గండ్లబాచు చికాకు, ౧౨. రెండుకండ్లు-మంచిది, ౧౩. పై పెదవి-కలహము, ౧౪. క్రింది పెదవి- భోజనసౌఖ్యము, ౧౫. గడ్డము- లాభప్రాప్తి, ౧౬. కుడిచెక్కిలి-ధనలాభము, ౧౭.ఎడమచెక్కిలి- చోరభయము, ౧౮. కుడిభుజము-(స్త్రీలకు) శుభము, ౧౯. ఎడమభుజము-(స్త్రీలకు) పుత్రులకుచేటు ౨౦. కుడిప్రక్క, ఎడమప్రక్క (స్త్రీలకు) అగ్నిభయము ౨౧. అరచేయి పుత్రలాభము, ౨౨. ఉదరము, చేతులు, మోఁచేయి, అరచేయి యదరిన-వాహనప్రాప్తి, ధనప్రాప్తి, ౨౩. కుడితొడ-సంపద, ౨౪. ఎడమతొడ-రాజభయము, ౨౫. మోకాళ్లు అదరిన-రోగభయము, ౨౬. కాళ్లు అదరిన ఆభరణప్రాప్తి, ౨౭. పైకాళ్లు లేక మీఁగాళ్లు (పాదముల పై భాగము) అదరిన-ధాన్యలాభము, ౨౮. అరికాళ్లు అదరిన మొదల శుభము లింట సంభవించును

చలిమిడి చెట్టు —దీనిం గూర్చి యంతగా తెలియరాదు.

దీనివేరు ఆకురసము చలవచేసి రక్తముపడా, మూలశంక రోగమును అడంచి కాసనునివారించి, లోని విషమును, విషదోషములను హరించు నందురు.

చలియందు ఊపిరి బయటకు విడచుతరి నీటియావిరి గాననగుట- మనము లోనికిం బీల్చు గాలి చల్లగా నుండును. అది లోనికేగి మన శరీరమందలి వేడితో సంబంధమువలన తానును వేడెక్కును. ఊపిరి బయటకు వదలునపుడు వేడిగాలియె వచ్చుచు బయటపడి మహావాయు మండలిలోఁ జేరుకొనును.

మనశరీరము నందునను, చలికాలమున బయటి మహావాయు మండలి యందునను, నీటి కణము లుండును. అవి మన లోని వేడిని, బయటకు వచ్చు మన ఊపిరి వేడిని అవిరియై అవియె మన నోటినుండి వచ్చుతరిని మన నోటివద్ద గాననగుచుండును. కాని నిజముగు మన యూపిరి వాయువే గాన గానరాదు. మనకు గనబడునది నీటియావిరియె.

చలుభి గోత్రము — శండిల గణము చూడుడు.

చలువపందిరిలోని కుండలకు కన్నములు పొడిచేవాఁడు— (చలువ పందిరి=దాహమిచ్చు పాక) అనగా ధర్మ కార్యములకు హానిచేయువాఁడని భావము. ఆంధ్రలోకోక్తి

చలువ (తోక) మిరియములతీగె లేక చెట్టు — దీని పూర్వోత్తరములు సరిగా తెలియవు. కాని ఇవి అన్నిచోటుల దొర కెడిని. లా. Cubeba officinalis. శరీరమునకు ముఖ్యముగ నరములకు బలమిచ్చి అగ్నిమాంద్య రోగము నడంచి, గ్రహణి, శెగరోగము, మూత్ర నిరోధము, సీరుచురుకు, మేహముల నడంచునని చెప్పఁబడినది దీనిం దాంబూలముతో నమలుటయు గలదు.

చల్లకువచ్చి ముంత దాచనేల — (అనగా మజ్జిగ అడుగుకొనుటకువచ్చి గొంపోవుటకు తెచ్చిన పాత్రను దాచుకొని చూపకుండి నట్లు) ఆంధ్రలోకోక్తి.

చల్లగడ్డలు లేక సఫేదు మిస్రీ- లా. Asparagus larmentosus. హింది. సఫేదుముశీరీ. ఇవి దుంపలు. వీనిచూర్ణము మేహ శాంతిజేసి దేహపుష్టి, బలము, వీర్యపుష్టింగల్గించు నందురు. కొన్ని దేశములలో బంగాళాదుంపలవలె ఆహార పదార్థముగ నుపయోగింతురని తెలియు చున్నది.

చళ్లపిళ్ల నరసకవి – ఆంధ్రకవులలో నాధునికులందు పరిగణింపఁబడినవాఁడు. వెలనాటి బ్రాహ్మణుఁడు. ఆపస్తంబసూత్రము. భారద్వాజస గోత్రము. తండ్రిపేరు కామయ్య. పిఠాపురపు ప్రభువగు రావునీలాద్రి నృపుని యాస్థానకవిగ నున్నవాఁడు. రచించినది యామినీపూర్ణతిలకా విలాసమను ప్రౌఢ ప్రబంధము. ఇందు శబ్దాలంకారములు అధికము. రసహీనము.

చస్తున్నతరి సంధ్యమంత్రము — ఆంధ్రలోకోక్తి.

చక్షు నది — దీనికి బక్షు అని నామాంతర గలదు. ఆంగ్లులు ఆక్సిస్‌నది యనిరెదరు. చక్షు నదింగూర్చిన ప్రశంస మత్స్యపురాణము ౧౦౧ అధ్యాయముననను, బ్రహ్మాండపురాణము ౫౧ వ అధ్యాయముననను కలదు. ఇది శాకద్వీపము గుండా ప్రవహించు నదిగా జెప్పఁబడినది

చక్షుర్దీపన్యాయము — దీపము నేత్రములుకూడ యుండినగాని రాత్రులందు వెలుతురుండియు ప్రయోజనము లేదు. చీకటియందు దీపములేకుండిన వెలుతురే యుండదు. ఉండినను నేత్రదృష్టిలేకున్న ప్రయోజనముండదు. కాన రెంటింగల్గియుండుట ముఖ్యమని భావము.

చక్షువు — తండ్రి అనువు పితామహుఁడు యయాతి మహారాజు

చక్షుష్మతీనది — ఇక్షుమతీ నదికీపేరుండెను. దీనిప్రశంస వరాహపురాణము ౧౫౯ యందునను, మత్స్యపురాణము ౧౧౩ యందునను కలదు.

చ్యవనప్రాశము — ఇది యొక దివ్యౌషధము. అశ్వినీదేవతలు చ్యవనమహాముని వార్ధక్యముపోయి యౌవనము సిద్ధించుటకై కల్పించిన సిద్ధౌషధ యోగము. శర్యాతిపుత్రిక యగు సుకన్య యను సాధ్వి భర్తయగు చ్యవనునితో నాశ్రమములోనుండగా నొకనాఁడశ్వినీదేవతలు సుకన్య యొంటరిగా నుండుటంజూచి యామె సతీత్వమును శోధింపసాగిరి. ఈసంగతి సుకన్య తనభర్తతో చెప్పెను. సుకన్య తన భర్తతోఁగలసి యశ్వినీకుమారులయొద్దకుపోగా వారొక నదిలో

స్నానముచేయుచుండిరి. చ్యవనుఁడును కూడ వచ్చి ఆనదిలోన స్నానముచేయుటకై దిగెను. స్నానము చేసి లేచినవెంటనే ముగ్గురును సమానరూపములతో నుండిరి. ఆముగ్గురిలో తన భర్తయెవరో సుకన్యను తెల్పుమనిరి. సుకన్య తన పాతివ్రత్య మహిమచే నిజభర్తను గుర్తింపఁగలిగెను. అశ్వినీ కుమారులు ఆదంపతుల ననుగ్రహించి చ్యవనుని వార్ధక్యముపోయి స్థిరముగా యౌవనము నిల్చుటకై యీ చ్యవనప్రాశమను ఔషధము రచించియిచ్చిరి. కావున దానికి చ్యవనప్రాశ మని పేరువచ్చెను.

చ్యవనమహాముని — భృగుపుత్రుఁడగు ఋషి. భార్యపేరు సుకన్య. ఆమె శర్యాతిపుత్రిక యని చెప్పఁబడినది. కుమారుఁడు ప్రమతి. (చ్యవనప్రాశము చూడుఁడు, సుకన్య చూడుఁడు). చ్యవనమహర్షి గొప్ప తపస్వియు, యాగము నొనర్చినవాఁడనియు, సోమపానముఁ గల్పించినతఁడే యనియుఁ జెప్పఁబడినది.

చ్యవనర్షి ఆశ్రమములు — ౧. బీహారములోని షహాబాద్ మండలమున చౌసా యను తావున నొకటి. దీనింగూర్చి స్కాందపురాణ అవంతీఖండ ౧౭౭ అధ్యాయమున ప్రశంసింపఁబడినది. ౨. సాత్పురకొండలపైనున్న యరణ్యమున పూర్ణానదీతీరమున నొక యాశ్రమముండెనట. దీనిం గూర్చిన ప్రశంస పద్మపురాణము పాతాళఖండము ౮ అధ్యాయమునఁ గలదు. ౩. జయపూర్ రాజ్యమున రాజపుత్రస్థానము నల్వారమునకు దక్షిణముగా నాలుమైళ్లు దూరమున ఢోశీ యనఁబడుచోట నొక యాశ్రమముండెను. ఇట నొక యనూపదేశ రాజపుత్రికవలన ఋషినేత్రములు పొడిచివేయఁబడెననియు, పిదప నాతఁడామెను బెండ్లియాడెననియు జెప్పఁబడినది. ౪. గంగానదీతీరమున రాయబరేలీ జిల్లా యందలి చిలన్నా యను తావుకడ నొక యాశ్రమముండెననియు అట నశ్వినీదేవతా కుమారుల (కవలసోదరుల) వలన నీఋషి తిరిగి యౌవనవంతునిగ నొనర్పఁబడెననియుఁ జెప్పఁబడినది.

చాందాపురము — చంద్రపురము చూడుఁడు.

చాందేరీ (చంద్రావతీపురము) — అనూపదేశము చూడుఁడు.

చాంద్రమానము — చంద్రుఁడు భూమిం జుట్టితిరుగు చూపును బట్టి కాలమును లెక్కించుటను చాంద్రమాన మనెదరు. ఇది వింధ్యపర్వతమునకు దక్షిణమునను, ఉత్కలదేశమునకు పశ్చిమమునను గల దేశములందు వాడుకయందున్నది. ఆంధ్రదేశ మీమానమునే లెక్కించుచున్నది. అరవదేశమున సౌర (సూర్య) మానమును, ఉత్తరహిందూస్థానమున బార్హస్పత్య (బృహస్పతి) మానమును పరిగణింపఁబడుచున్నది (చూడుఁడు).

సంధ్యావందనాదుల సంకల్పములందు "అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన...సంవత్సరే...అయనే...ఋతౌ...మాసే...పక్షే...తిథౌ అను నవి యాంధ్రదేశమున వచింపబడుచుండెను. ఇట్లే అన్యదేశములవారును తమతమ దేశోచిత మానములను వచించి, సంవత్సరాదులను

నడుపుచుందురు. చాంద్రమానసంవత్సరమునందలి సంవత్సరములు ప్రభవాది షష్టిసంవత్సరములై యున్నవి. వీటియందుగల పండ్రెండుమాసములు చైత్రాది ద్వాదశమాసములే చంద్రుడు షోడశ కలాపరిపూర్ణుడై సంపూర్ణ తేజంబునుబరగు దినమగు పౌర్ణమినాటి నక్షత్రనామ మాసల కిడి యున్నారు (మాసములుచూడుడు). మాసమున తొలుత శుక్లపక్షమును, పిదప కృష్ణపక్షమును నడచి చంద్రకళలు శేషమును కాన్పింపని అమావాస్యను నెలయందు కడదినముగ బరిగణించెదరు.

చాంద్రమానమానము — చంద్రుని గమనమును బట్టి లెక్కించుకొనునది చాంద్రమానము. చాంద్రమాన మాసములు రెండు విధములుగ పరిగణింపబడుచున్నవి (మాసములు చూడుడు). ౧ ముఖ్యలేక అమాంతపరిగణనము, ౨ గౌణ లేకపౌర్ణమ్యాంతపరిగణనము.

ఆర్యభట్ట సిద్ధాంతము మేరకు చాంద్రమాన సంవత్సరపుపరిమితి 3౫౪ దినముల ౮ గంటల ౪ నిముషముల (Minutes) 3౪ సెకండ్లని చెప్పంబడినది. ఈసంఖ్యలు భరతదేశపు ఘటికావిఘటికలను ఆంగ్లవిధానపు గంటలు, మినిట్లు, సెకండ్లుగ మార్చంబడిన లెక్కగనెఱుంగవలయును. సంవత్సరమునకుపండ్రెండు మాసములని యెల్లరు తలంచుచుందురు. కాని యివి సమమాససంవత్సరమనియు అధికమాస సంవత్సరమనియు నష్ట లేక లుప్త మాసమనియు త్రివిధములు.

సమమాసవత్సరమున పండ్రెండు పౌర్ణములు పండ్రెండమావాస్యలును, అధికమాసవత్సరమున పదమూడు పౌర్ణములు పదమూడమావాస్యలును లుప్తమాస వత్సరమున పదునొకండు పౌర్ణములు పదునొకండమావాస్యలును కల్గు చుండెడివి.

ఇట్టి చాంద్రమానవత్సరమందలి మాసముల న్నియు నొకేపరిమాణముగలవిగానుండవు. చంద్ర సూర్యులగమనవేగములంబట్టి త్రివిధములుగ నుండెడివి, ఎక్కువగనగుతరి దిన ౨౯ గంట ౧౯ మిని 3౦ లును, మధ్యరకముగనుండుతరి దిన ౨౯ గం ౧౨ మిని ౪౪ గను తక్కువనుండుతరి దిన ౨౯ గంట ౭ మిని ౨౦ గను ఉండును. (సౌరమానమాసముచూడుడు, అధికమాసముచూడుడు, నష్ట మాసముచూడుడు)

చాంద్రాయణ గోత్రము — సాకృతి ఉపగణము చూడుడు

చాంద్రాయణ వ్రతము —ఇది చంద్రుని వృద్ధిక్షయముల ననుసరించి తాను తిను నాహారము హెచ్చించుకొనుటగాని, తగ్గించుకొనుటగాని చేయునట్టి వ్రతము. పూర్ణిమ నాడు పూర్తిగా భుజించి కృష్ణప్రతిపత్తిథి మొదలు దిన దినము నొక్కొక్క కబలము వంతున భోజనము తగ్గించుచు తుదకు అమావాస్య నాడు ఉపవాసము చేయు వ్రతవిధాన మొకటి. రెండవ విధమగు చాంద్రాయణ వ్రతము కృష్ణపక్షములో నుపవసించుటయు, శుక్ల పక్షములో భుజించుటయు నాచారముగాగలది యని చెప్పంబడినది.

చాంక్రాయణగోత్రము — నిధృవ గణము చూడుడు.

చాగ(చెట్టు) తీగ—లా. Sanseviera zeylanica, సం. దహనీ, మధుస్రేణీ, మూర్వా. దీని గుంప రసము వేడిచేసి, కఫవాతము, కుష్ఠు, దగ్గు, దద్రు, వ్రణములు, వ్యాద్రోగము, క్షయలను నివారించు పనియు, దీని లేతయాకుల రసము పసిబాలుర కిచ్చిన లోని శ్లేష్మము పడి పోవుననియు చెప్పబడినది. చాగదుంపల తైలము పైకి రాసిన వ్రణములు మాన్పట్టు నందురు.

చాచపుటతాళము — తాళములు చూడుము.

చాటుధార పద్యములు — చాటువులు చూడుడు.

చాటువులు, చాటుధారలు (చతుర్దశచాటువులు) — ౧ ముక్తము- ఒక పద్యము, ౨. శ్లోక్యము- మూడు పద్యములు, 3. వారధిమాల- నాల్గుపద్యములు, ౪. పంచరత్నములు- ఐదుపద్యములు, ౫ వారణమాల- ఎన్మిదిపద్యములు, ౬. నవరత్నములు- తొమ్మిది పద్యములు, ౭ అవతారమాల- పదిపద్యములు, ౮ భాస్కరమాల- పన్నెండు పద్యములు, ౯. శశికళ- పదునారు పద్యములు, ౧౦. నక్షత్రమాల- ఇరువది తారావళి యిరువది నాలుగు ఇది ౨౭ పద్యముల సముదాయము, ౧౧. రాగమాల- ముప్పదిరెండు పద్యములని కొందఱును, డెబ్బదియారు పద్యములని కొందఱును అనుచున్నారు (౭౬ కర్తారాగములు)(3౨ తెలియదు). ౧౨. విద్యామాల- ౫౪ పద్యములు, ౧3 తత్వమాల- తొంబదియారు పద్యములు, ౧౪. శతకము- నూరు పద్యములు.

చాడ్లియాశాఖ క్షత్రియులు — క్షత్రియకులము చూడుడు.

చాణక్యుడు — ఇతనికి కౌటిల్యుడనియు విష్ణుగుప్తుడనియు పేరులుండెనట. (మగధరాజ్యము చూడుడు, "చాణక్య" మహామంత్రి చూడుడు).

చాతకజీమూతన్యాయము—చాతకపక్షికి నితరస్థలములందు నీరు దొరకినను మేఘములందలి నీటినే కోరును. అనగా తన ఈప్సితము ముందర తక్కినవి కోరగావని భావము.

చాతుర్భద్రకములు — ఆయుర్వేద వైద్యశాస్త్రమున శొంఠి,అతివస, తుంగముస్తలు, తిప్పతీగ వీటికి చాతర్భద్రకములనియు, కిరాతాదిగణము అనగా నేలవేము, తిప్పతీగవేళ్లు, తుంగముస్తలు, శొంఠి వీటికి చాతుర్భద్రకములనిపేరు.

చాతుర్జాతము – ఏలకులు, లవంగాలు, దాల్చినిచెక్క, నాగకేసరాలు గాని, ఏలకులు, లవంగాలు, ఆకుపత్రికము, నాగకేసరాలు గాని, ఏలకులు, దాల్చినచెక్క, ఆకుపత్రికము, నాగకేసరాలు గాని, వీటిని చాతుర్జాతకములు లేక చాతుర్జాతములందురు. వీటిచూర్ణము శ్లేష్మరోగములు, వాతరోగములు, అగ్నిమాంద్యరోగము, నివారించి మేహశాంతి, పైత్యశాంతి గల్గించి విస్మయముగకు వేడిగల్గించునని చెప్పబడినది.

చాతుర్మాస్య ఏకాదశులు – ఏకాదశి తిథులు చూడుడు.

చాతుర్థికము లేక చాతుర్థికగణము ఆయుర్వేదవైద్యశాస్త్రమున ఉశీరిక, కరక, చిత్రమూలము, పిప్పళ్లకు (నాల్గింటికి) పేరు.

చాతుర్మాస్య ద్వితీయ — ఆషాఢబహుళ ద్వితీయ. నేడు మొదలు కార్తీకబహుళ ద్వితీయవరకు యతులకు (నాల్గునెలలు)పర్వదినములు గాన చాతుర్మాస్యలనంబరగుచు వ్రతదినములుగ సంచారమొనర్పక నొకచోటనే నిలచి ఆదినములు (వ్రతదినములుగ) గడపెదరు. కార్తీకబహుళ ద్వితీయ చాతుర్మాస్యలందు కడదినము గాన నాడు యతులకావ్రతము ముగియును. (పండుగలు,పర్వములు,వ్రతదినములు చూడుడు).

చాదరాసికూర - లా. Pharnaceum mollugo. సం. నిర్ఝరా యని కొందఱనెదరు. వేడిచేసి మూత్రకృచ్ఛ్రము, మూలవ్యాధి, శ్లేష్మపైత్యము నడంచి నిద్రపట్టించును. ప్రసవస్త్రీల మైలరక్తము వెడలించును. నులిపురుగులం జంపును. నేత్రదృష్టిం దగ్గించి మందగించును.

దీనికివిరుగుడు వెలగచెక్క, విరిగిచెక్క నని యందురు.

చాదరాసిజాతికిం జెందిన పెట్టిచాదరాసి కూడ గలదు. దీనియాకురసము విరేచనము జేయును. స్త్రీల ఋతురక్తమును వెడలించును. దీనియాకునూరి పైనివేసికట్టిన పుండ్లకుళ్లు నివారణమై మాన్పట్టును.

చానల్ ద్వీపములు — బ్రిటను దేశమునకును, ఫ్రాన్సు దేశమునకును నడుమ నుండు ఇంగ్లీషుఛానల్ నందున్న ద్వీపముల సమూహము. ఇందు జర్సెగు, ఎర్న్సు, ఎల్డర్నె, సార్కనంబడు నాల్గును ముఖ్యమైనవి. తక్కినవి చిన్నవి పెక్కులుకలవు. ఇందుకొన్ని బ్రిటీషు ప్రభుత్వమునకును, తక్కినవి కొన్ని ఫ్రెంచి ప్రభుత్వమునకును చెందియున్నవి.

చాంగరి గోత్రము — నిధృవగణము చూడుడు.

చాపములు- కార్ముకములు చూడుడు.

చాపరేఖ — పురుష సాముద్రికము చూడుడు. స్త్రీసాముద్రికము చూడుడు.

చాపచిరిగితే చదరంత — ఆంధ్ర లోకోక్తి.

చామ (దుంపల) చెట్టు — లా. Colocasia antiquorum. ఆంగ్ల. Coces సం. వింతుండా (శాకః). చామదుంపలు, ఆకులు, కాడలు భోజన పదార్థము. చామ నలుపు, తెలుపురంగుల భేదముచే ద్వివిధము. ఇంకను అడవిచామయని పేరుగల అధమపుజాతి ఇందొకటి కలదది దురదగల్గి యుండునది. కాన దానిని తినుచువారరు.

దుంపలయందు ఇంచుక వేడిజేసి వీర్యముకు బలముసంగి రక్తవృద్ధిం గల్గించును. విరేచన బద్దము, శ్లేష్మప్రకోపము గల్గించును. అధికముగ బుచ్చుకొనిన వాతప్రకోపము, అజీర్తి గల్గించి వాతమును రేపును

ఆకులు, కాడలు- మూలవ్యాధి, అగ్నిమాంద్యము, మూత్రకృచ్ఛ్రము, మూత్ర మలబద్ధముల నడంచి విరేచనము గల్గించును. కాడలనూరి కట్టిన గాయములు మానును. పుండ్లు, గడ్డలు, చెవిలోపుండ్లు కాడలరసముచే నివారించనగును. చామగల్గించు దోషములకు పులుసు, చంద్ర చెక్క చూర్ణము విరుగుడులని చెప్పబడినది. చారకందయని వేఱొక దుంపజాతియు దీనింబోలి యుండుంగాని అది వేఱుజాతి.

చామరద్వయము — పురుష సాముద్రికము చూడుడు. స్త్రీసాముద్రికము చూడుడు.

చామరరేఖ — పురుషసాముద్రికము చూడుడు, స్త్రీసాముద్రికము చూడుడు.

చామలచెట్టు — చామల గడ్డి పంట యనంబడును ఇది నల్లని చామలు, తెల్లని చామలు అని రెండుభేదములుగలది. పాతమండి చామలు ఇంక శ్రేష్ఠమందురు. అన్నిటికి గుణమొక్కటియే. Millet Panicum అనియు, ఆంగ్ల. Millit అనియు నందురు

దీనిని బియ్యముచేసి అన్నమువండియు, రొట్టె జేసియు వాడుటకలదు. అన్న మించుక గురుత్వముగ నుండి బలముగల్గించి శ్లేష్మము, రక్తపైత్యము, సంగ్రహణి, అజీర్తి, మలబద్ధముల నడంచి కడుపులో నొప్పి, మూత్రములో సుద్దయుం గల్గించును. దీనికివిరుగుడు పాలు, నెయ్యి, పేలపిండి, దానిమ్మపండ్ల రసము, బెల్లము, పంచదార యని చెప్పబడినది.

చామోయిస్‌చర్మము చామోయిస్ మృగము ఐరోపా దక్షిణసీమలను అందు

ముఖ్యముగ స్విజర్లాండు ఆల్ప్సుపర్వతప్రదేశము నను, ఆశియాఖండపు పశ్చిమసీమలందునను వసించు మృగము. అది మాచును లక్ష్యము చేయక పర్వతచరియయందు రెండడుగుల ఎత్తు వఱకు నెగిరి దాటుచు పరుగిడుచుండు మృగము. దీనిని వేటాడి చర్మమును పదనుచేసిన నది మెత్తని పట్టువలె నగును. అద్దములు మొదలగునవి తుడుచుటకు పనికివచ్చును. జేబుగడియారము లకు దీనితో సంచులు చేయుదురు. విలువగ నమ్ముడుపోవు చర్మము.

చామోరు పురము— చంద్రాదిత్య పురము చూడుడు.

చారకి గోత్రము — కుశిక గణము చూడుడు.

చారణులు- దేవతలలో నొక తెగవారు.

చారపప్పు చెట్టు (మొరలిచెట్టు) — చారపప్పు ప్రసిద్ధ ఫలహార పదార్థము. పండును మొరలి పండనియెదరు. ఇది అడవులం దుండు చెట్టు. పండు మిక్కిలి వేడిచేసి వాతము పడచును లా॰ Celtis orientalis. సం. ఖరస్కంధవృక్షః, తాపసేష్టః, ప్రియాలః, ప్రియాలకః

చారపప్పు వీర్యవృద్ధినిచ్చి పైత్యము చేయు నని చెప్పబడినది. దీనికి కరకపిందెల రసము లేక గసాయము, లేక కరక్కాయల బెరడు, నువ్వుల నూనెయు దీనికి విరుగుడని కొందఱు తలంచు చున్నారు.

చారిత్రకులు లేక కథకులు —

౧. నందికేశ్వరుడు- పరశివ తత్త్వమును, శివ ధర్మమును కృతయుగమున లోకమునకు వెల్లడించెను.

౨. సనకుడు- బ్రహ్మలోకమునందు పర బ్రహ్మ తత్త్వమును దెల్పిన వాడు.

3. వేదవ్యాస మహర్షి- ద్వాపరాంతమున సమస్త పురాణ గాథలు రచించిన వాడు. మఱియు వేదములను విభజించి వెల్లడించెను.

౪. సూతుడు - వ్యాసశిష్యుడు. శౌన కాది మహర్షి బృందమునకు సమస్త పురాణ గాథలం దెల్పుచు ప్రసంగించు చుండిన వాడు.

చారువు లేక చారువదుడు — పూరుసంతతి క్షత్రియుడు. మనస్యుని సుతుడు.

చారుదేష్ణుడు — అత్రి,చంద్ర,యాదవ క్షత్రియుడు. తండ్రి శ్రీకృష్ణుడు. తల్లి రుక్మిణీ దేవి. సోదరులు ప్రద్యుమ్నాదులు (శ్రీకృష్ణుని చూడుడు).

చారువదుడు — చారువు చూడుడు.

చార్లెమాన్ చక్రవర్తి - (Charlemagne) — ఈపదమునకు Charles the Great అని యర్థము. క్రైస్తవులకు ఈయన చాల హితకరుడు గాన వారీతని నతిగౌరవ ప్రపత్తితో గౌరవించుచుందురు. కావున నీ మహాపాదయుని చరిత్ర చరిత్రాత్మకముగ వివరింపబడుట సమంజసము. ఫ్రాంకులనంబడు జాతివారిం గూర్చి ఐరోపాచరిత్రల నెఱింగిన వారెఱింగియెయుందురు. వారు తొలుత జర్మనీ, ఫ్రాన్సు దేశభాగములందును, ఆప్రాంతసీమలందు వసించుచుండిరి. Pepin అను పేరుగల నాయకునిక్రింద వారు ఐకమత్యముంగల్గి క్రీ. శ. ఏడవ శతాబ్దాంతకాలమున నొక రాజ్యముగ నేర్పడి యుండిరి. ఆయునకుంబిదప నాయనసుతుండగు Charles Martel వారి ప్రభువయ్యెను.

మూరులు ఐరోపాదేశము నాక్రమింప బయలుదేరిన యుద్ధతను నెదుర్కొనినది చార్లెస్ మార్టెల్ భూపతియే. ఇటనె వారికి పరాభవము ప్రారంభమయ్యెను. ఫ్రాంకులు మూరుల నోడించి యరికట్టిరి. క్రైస్తవులు దేవునిసమ్మట

యని చార్లెస్మార్టెలు ప్రభునకు బిరుదమర్పించిరి. ఆయన యవసానమున తనరాజ్యమును తన సుతు లిద్దరకుం బంచియొసంగంగాని, పెద్దకుమారుఁడు తపస్వియై రాజ్యభాగమును తమ్మునకు వదలి వేసెను. కాన రెండవసుతుఁడగు పెపిన్ రాజ్య మంతకును ప్రభువయ్యెను. ఇది క్రీ. శ. ౭౫౧, ఈతని రాజధాని Soissons అనియు, ఈతని పట్టాభిషేకము తండ్రి మరణించిన పిదప పందొమ్మిదవ సంవత్సరమున ననియుఁ జెప్పఁ బడినది.

ఈ పెప్పిన్భూపతికిం బిదప నీతని సుతుఁడగు నీ వ్యాసనాయకుఁడు ఛార్లెసు రాజ్యమునకు వచ్చెను. ఈతనికి ఛార్లెమాన్ చక్రవర్తి యని పేరు. రోమన్ దేశపు పోపు దేశికుండీతనికిం గిరీట మిడి, ఈతని రక్షణకు లోఁబడియెను. పట్టాభిషేకము క్రీ. శ. ౮౦౦ సవంబరు ౨౫ తేది క్రిస్టమసుపండుగనాఁడని చెప్పంబడినది. రోమను చక్రవర్తులకు, సామ్రాజ్యమునకు నితఁడే మూల పురుషుఁడును ప్రారంభము నని చెప్పఁబడినది. ఈతని రాజధానిపురము Aix-la-Chapelle అని తెలియుచున్నది.

ఛార్లెమాగ్నే చక్రవర్తి వ్రాయ చేతగాని వాఁడని యొక ప్రతీతికలదు. ఈయన విద్యాభి వృద్ధికి, కళలకు చాలఁ బ్రయత్నించి తన ప్రజల నభివృద్ధికిం దెచ్చినవాఁడు. జన్మతః ఫ్రాంకనియు, రోమన్ చక్రవర్తియనియు వాడుకకలదు. ఫ్రాంకులను, శాక్సనులను, లోంబార్డులను వశపఱచుకొనెనట. మాగ్యారులు, స్లరాసినులు ఈయనకు లోఁబడిరట. తన వయస్సు అర్హతకు మించిన దూరదృష్టితో పాలించిన రాజకీయ చతురతం గల్గినవాఁడు.

చార్వాకమతము (లోకాయితమతము)- చారు అనగ మనోహర మనియు, వాక్ అనగ మాటయనియు నర్థము. ఈమతము లోకాయిత మతమనియొడను, దేహాత్మవాదిమతము, ఇంద్రి యాత్మవాదిమతముతోను సంబంధము కలది. దీని కీపేరును చార్వాకసూత్రములు రచించిన బృహస్పతి యొసంగెనని వాడుక గలదు. ఇది నిరీ శ్వరమతము, వేదబాహ్య (లేక అవైదిక) మతము లలో నిదియొకటి. అవైదికమతములందు వేద మును (ఋగ్యజుస్సామాథర్వణాత్మకమగు వేద ము) ప్రమాణముగాఁ గైకొనక, వేదమతముల లక్షణధర్మములనుమాత్రము గైకొనుచు వాడు చుందురు దీనిని నాస్తికమతములలో నొకటిగ జెప్పియున్నారు. చార్వాకుఁడు లేక, లోకాయి తుఁడు బృహస్పతి శిష్యుండని కొందఱు పరిశీలకు లనుచున్నారు.

లోకాయితమతమునకుం గర్త బృహస్పతి యని వాడుకగలదు. ఈబృహస్పతి దేవగురుం డగు బృహస్పతియేనా యని శంకపొడమెడిని. ఈమతము బృహస్పతియొక్క నిజాభిప్రాయ మనియు, చార్వాకుండను నొకఋషి దీని నుద్ధ రించి వ్యాపింపఁజేసెననియు, మాధవాచార్యుని సర్వదర్శనసంగ్రహమునందుంట గాకున్న నీబృహస్పతి వేఱని యనువారమే. కాని ఈ చార్వాకమత మును పురాతనమతమేనని తోఁచెడిని. కొన్ని మతములను విమర్శించియు నిరసించియు, సంస్క రణరూపమున రచించినమతమై యుండనోపు. ఈమతమునకు ముఖ్యవిరోధి యద్వైతమతము కాకున్న నద్వైతమతమున కీచార్వాకసిద్ధాంత ముపైఁ బ్రబలవైరభావముండి యుండవలయును. శ్రీమద్రామాయణమున వనవాస మొనర్చు శ్రీరామునకుఁ జార్వాకుఁడు తనసిద్ధాంతముం జదివి వినిపించునటుల వాల్మీకి వ్రాసియుంట చార్వాకుఁడు శ్రీరాముని సమకాలికుఁడేమో నని సంశయము కలుగఁగలదు.

ఈమతము నందీశ్వరుఁ డంగీకరింపఁబడలేదు; జగత్తు సృష్టింపఁబడను లేదు. జగత్తును దాని విధానమును నైసర్గికములని చెప్పఁబడినవి. ఒక్క ప్రత్యక్షప్రమాణము తప్ప నితర ప్రమాణముల నీ మతస్థు లొప్పుకొనరుగాన, దృశ్యములగు పృథివి, జలము, అగ్ని, వాయువు అను నాల్గు భూతములే యంగీకరింపఁబడినవి. ఇవి సత్యములనియు, నశించునవి కావనియు చెప్పఁబడినది. ఆత్మయనునదియు వేఱేయున్నదని యంగీకరింపఁబడలేదు. చతుర్భూతములచే శరీరేంద్రియములు కల్పింపఁబడినవనియు, వానికూడికయె ఆత్మ లేక, ప్రాణ మని యితరమతస్థులు దేనిననుచున్నారో యదియగునదనియు, శరీరేంద్రియనాశనవిశ్లేషములే మృతియనంబడుననియు, కాన శరీరమున ప్రాణమనంబడునది వేఱుగ నొకటి యుండదనియు చార్వాకమతసిద్ధాంతము.

ఇందువలననే "నేను" అను అహంభావము శరీరమునకే యన్వయించును గాని, వేఱొకదానికిం గాదు. ఆత్మజ్ఞానమని యితరమతస్థులను జ్ఞానము దేహేంద్రియసంబంధజ్ఞానము. ఈజ్ఞానము శరీరము వృద్ధియగుటతో వృద్ధియగును. క్షీణించుచుండును. మృతికిం బిదప ప్రాణియుండదుగాన, పునర్జన్మమనునది యీమతమున తలంపఁబడలేదు. ప్రపంచమునకుం దప్ప స్వర్గనరకములనం బడునవియు నంగీకరింపఁబడలేదు. తాననుభవించిన సుఖసంతోషములే స్వర్గానుభవమువంటివి. కష్టములు, దుఃఖములు, వేదనలు నరకానుభవము వంటివి. ఈమతమునఁ బురుషార్థములలో అర్థము, కామముమాత్ర మంగీకరింపఁబడినవి గాని, ధర్మము, మోక్షము నను రెండును అంగీకరింపఁబడలేదు. జీవించియుండువారికే పురుషశబ్దము వర్తించును.

ఈచార్వాక మతమున నదృష్టమనునది యొకటి యుండునని అంగీకరింపఁ బడలేదు. ఈ సిద్ధాంతము మేరకు స్త్రీజాతి, పురుషజాతి యనిరెండుజాతులే యంగీకరింపఁబడుట, బ్రాహ్మణ క్షత్రియాది వర్ణములు పాటింపఁబడలేదు. మృతికిం బిదపఁ జరుగఁగలదేదియు తలంపఁబడలేదు.

అగ్నియం దుష్ణమును, ఉదకమునందు శీతలమును ఎటువంటి నైసర్గికలక్షణములో అటువంటి నైసర్గికలక్షణ విధానమే జగద్విధానము గాన అంగతనకు సుఖసౌఖ్యము లనుభవించుటకై ప్రయత్నించుటదక్క నేబాధ్యతలు లేవు. ఆత్మ యనంబడునదే లేదుగాన బంధమోక్షములు తలంపఁబడనేలేదు. నిరీశ్వర మతముగాన దర్శనాదిక విధానము భక్తి. దేవస్థానములు, దేశికత్వము నను నవి తలంపఁబడనేలేదు. ఇంక సృష్టికర్తలేని కారణమున సృష్టింగూర్చి తలంపఁబడలేదు. పదార్థమొక్క నైసర్గికమగు జగత్తుకన్న వేఱుగానరాదు. ఈమతమునకు చార్వాక సూత్రములును శబరస్వామి వ్రాసిన భాష్యమును కలవు విధి నిషేధములులేని మతమునందు మత గ్రంథములుండుటయు నిష్ప్రయోజనమే.

చాలనీ న్యాయము — జల్లించు నప్పుడు గట్టిగింజలు క్రిందపడి పొల్లు పైకి తేలును.

అర్హా పరీక్షయందు బయలు బడుట భావము.

చాలుక్య క్షత్రియులు — అర్బుద పర్వతముపై ఋషులచే నొనర్పఁబడిన తపోహోమాదులవలన బ్రహ్మాంశమున జనించినటులఁ జెప్పఁబడినవారు. వీరికి చలూకశాఖ వారనియు, సోలంకి శాఖ వారనియుం గూడ నాదుక నామములు కలవు. ఆది కాలమున ఋషులచే వీరికి అన్హిలాపుర రాజ్య మొసంగఁబడినది.

అన్హిలా పురమున చిరకాలము పాలించి వీరి సంతతి వారు వాతాపీ పురము (ఇప్పటి బాదామీ) పురమునకు వీరి రాజధానిని మార్చు కొనిరని తలంపంబడు చున్నది.

వీరిలోని అంతశ్శాఖలం గూర్చి అంతగా తెలియరాకున్నది. బాఘేలుశాఖ చాళుక్యరాజులు ఇప్పుడు బాగల్ఖండనంబడు చున్న రాజ్యమున స్థిరపడిరి. వారి పాలనమువలనే ఆదేశమున కాపేరు గల్గెను. సిద్ధిరాజా యను పేరు గల ప్రభుని తండ్రి నాఁడట స్థిరపడిరని చెప్పఁబడినది. గుజరాతీ దేశమున బఘేలారాజు వంశస్తులు పెక్కండ్రు చిన్న చిన్న సంస్థానాధిపతులై ప్రభువులుగ నున్నారు.

వీరికి మూలపురుషుఁడు జయసింగని బలమగు ప్రతీతి కలదు. అనేక పాటలందాసంగతి ఉత్తర హిందూ దేశమునఁ గాన్పించు చుండెడిని.

మేవాడునందొక ప్రభువు సిద్ధిరాజసంతతి వాఁడు కలడు. ఆయనకడ మూలపురుషుఁడగు జయసింహుని యుద్ధశంఖము కలదని చూపుచున్నారు. ఇది రూప్నగరునందు చూడనగును. సిద్ధిరాజయసింగు శాలివాహన ౧౧౪౦-౧౨౦౧ పాలించినటుల శాసనములనుండి స్థిరపడియున్నది. ఈయనపాలనకాలమున El. Ebrisi అను పేరు గల న్యూబియన్ జాగ్రఫర్ వీరి యాస్థానమును దర్శించి సత్కరింపఁబడెనని చెప్పఁబడినది. సిద్ధిరాజయసింగు మూలపురుషుండగు జయసింహ మహారాజునకు తరువాత నేడవ భూపతియని లెక్కింపఁబడినవాఁడు, సుప్రసిద్ధుడు. ఈయనకు లోఁబడిన సామంతప్రభు లిరువదియిద్దరుండిరట.

జయసింహమహారాజు భోజరాజ సుతను బరిణయమైనవాఁడనియు, ఆయన పౌత్రుఁడు ఒకటవ పులికేశి అశ్వమేధయాగ మొనర్చిన వాడనియు, ఆయన పౌత్రుఁడు రెండవ పులికేశి యనియు, రెండవపులికేశి కనిష్ఠసోదరుఁడు కుబ్జవిష్ణువర్ధనుఁడు వేగిదేశాధిపతి యామెనని యు, చరిత్రలు తెల్పుచున్నవి. (వేగిదేశము చూడుడు). అన్హిలాపురమున ప్రభువై యుండిన మూలరాజా యనుభూపతిని పదచ్యుతుం జేసి జయసింహుఁడు రాజ్యమాక్రమించినటుల పాటలు కలవు. అది నిజమగుచో క్రీ. శ. ౯౭౩ సంవత్సరమగునని కొందఱు తలంచుచున్నారు. జయసింహునకు జయసింగుసోలంకియని పేరు పాటలందు వాడఁబడినది. వీరి వంశము పరిపాలనయందు కుమారపాలుండను భూపతి కడపటిదినములందు పటుత్వముం గోల్పోయి తరువాతి ప్రభువగు బ్లో మూలదేవ్రనికాలమున (క్రీ. శ. ౧౧౮౭) అంతమయ్యెనని చెప్పఁబడినది.

కల్యాణపురమున రాజ్యమేలిన బిజ్జలదేవు బఘేలా వంశస్థుఁడనియు సిద్ధిరాజు వంశపువాఁడనియు వాదుక కలదు. ఈయనకడనే బసవేశ్వరుఁడు మంత్రిగ నుండినవాఁడు. వీరిది బల్లిక వంశమనియుంగూడ చెప్పఁబడినది. బఘేలా బల్లికగా మారెనో లేక ఇంక నిజమెద్దియో పరిశీలన జరగవలయును. బిజ్జలుఁడు జైన మతస్థుఁడు. (కుంతలదేశము చూడుఁడు).

వీరిలోని మధ్యాని శాఖ చళుక్యరాజులు భారద్వాజగోత్రులనియు, సామవేదులనియు, గోర్లోకేతినీయులనియు, సరస్వతీనదీతీర వాసులనియు, కిమోజదేవి మైపాల్ (బహుశః మహీపాల) పుత్రులనియు ఆదేశమునకు "తీతుర్వాగ జెనారని (Zone of three threads) పేరుండెననియు పాటలందు కలదు. మరియు నా సందర్భముననే కపిలేశ్వర దేవయనియు, కర్దమాన్రీకేశ్వరనియుంగూడ పేళ్లు కలవు.

కలనల్ జేమ్సు టాడ్ అను చరిత్రకారుడు పరిశీలన మొనర్చి వీరాదిని లాహోరు ప్రాంతవాసులై యుండిరనియు, లాంగుహాస్, తోగ్రాస్ అను మహమ్మదీయులు వీరివారేననియు, పిమ్మటను మహమ్మదీయులై యుండురనియు నభిప్రాయపడిర

యున్నాడు. వీరిప్పుడు ముల్తాన్ ప్రాంత నివాసులై యున్నారు.

రహాతోరు శాఖ వారికి రాష్ట్రకూటు లనియు పేరుకలదు. వీరు కనూజు రాష్ట్రమును స్వాధీన పఱచుకొని కొంతకాల మేలినవారు. అంతకు పూర్వము రాష్ట్రకూటులు గంగానదీ తీరమున నూరు రాష్ట్రములు పాలించుచుండిన వారని తెలియుచున్నది. కనూజరహాతోరులు (రాష్ట్రకూటులు) పురిహార రాజులకుం గొంతకాలము సామంతులుగ నుండిరనియుం జెప్పఁబడినది.

చాల్కోగ్రాఫీ (Chalcography) – రాగిమొదలగు లోహపు రేకులపై (ముద్రణ యంత్రమునందిడి ముద్రించుటకుగాను) వివిధ రూపములను, అక్షరములను చిత్రించు కళ. దీనిని Engraving art అనియెదరు. ఈవిద్య ఇటలీ దేశములోని Florence నగరమున క్రీ. శ. పదునేనవ శతాబ్దమున నొక బంగారుపనివానిచే ప్రారంభింపఁబడినదట. పిదప ఉక్కు రేకులు చాల కాలము మనుటకి నిపెట్టబడినదిగాని, చెక్కుట కష్టతరముగాన రాగి రేకులపై పలుచని ఉక్కు పూతపూసి యుపయోగించు చున్నారు.

చావు రెండుసార్లు రాదు — ఆంధ్ర లోకోక్తి

చాషగోత్రము — హిమోదకశుప గణము చూడుడు.

చానరాయణి గోత్రము — సాంకృతి ఉపగణము చూడుడు.

చాహైరా క్షత్రియులు – చౌహానులు చూడుడు.

చాహూమారెనాఖ క్షత్రియులు - క్షత్రియకులము చూడుడు.

చాళుక్యభీమవరము — తొల్లి యొక పడు పశ్చిమచాళుక్యులు వేగిదేశమును పేర నాంధ్రదేశభాగ మేలుకాలమున చళుక్యభీమ నృపతి తనరాజధానిని ఈపురమున నేర్పఱచుటం జేసి దీనికి చళుక్యభీమవరమని పేరు ప్రసిద్ధంబయ్యెనట. ఇది యాతనికిని కుమారభీమనృపతికి రాజధానిపురములై యుండెనట. ఇది యిప్పటి చామర్లకోట కెనుటనున్న భీమవరమను చిన్న గ్రామము. ఆదిగ (శాల్వ వెంబడినే రాజమహేంద్ర వరమువైపున) మానేనిపురమువఱకు వ్యాపించి యుండెనట. అటనేగల యొక ప్రాచీనదేవళ మానాటిదే యందురు.

వేములవాడ భీమకవిని నిరాదరణ జేసినకతన నాపురము నేలం గలియునని నాతఁడు శపించెననియు, నది పాడగుచుండ ప్రజలు యిప్పటి భీమవరమునకునుచుట్టుప్రక్కలకుం జెదరిపోయిరనియు నచటివారు చెల్పుదురు. తొల్లింటి శ్యామలకోట దుర్గ మాపట్టణము వెలుపల నుండెనిదట. రాను రాను కోటనోయి గ్రామమేర్పడి, శ్యామలకోట మారి చామర్లకోట యాయెనట. ఈసంగతు లాగ్రామస్థులు చెప్పుచుందురు. శ్రీనాథమహాకవి తనపద్యములందు చళుక్యభీమవరమని వ్రాసిన దీపురముం గూర్చియేనట.

చాళుక్యులు — ఒకప్పుడు మహారాష్ట్రమైయుండిన కుంతలదేశ మేలిరి. వీరికాలమున రాజ్యము విస్తరించెను. వీరియందు ఒకటవ పులికేశియనువాఁడు రెండవపులికేశి బలాఢ్యుండని చెప్పఁబడినవాఁడు. కనూజభూపతియగు రెండవ శిలాదిత్యుఁ డనంబడిన హర్షవర్ధను నోడించినవాఁడనియుఁ జెప్పఁబడినది. వీరు ఏడవశతాబ్దమున తూర్పుచాళుక్యు లనియు, పశ్చిమ చాళుక్యులనియు యిరుదెగలుగనైరి. తూర్పువా రచ్చటనే రాజ్య మేలుచుండిరి. పశ్చిమచాళుక్యులు అనఁగా రెండవపులికేశి సోదరుఁడు (మొదటి పులికేశి మనుమలలో రెండవవాఁడు) విష్ణువర్ధ

నుడు వేంగిపురము, రాజమహేంద్రవరము రాజధానులుగ ఆంధ్రదేశభాగమగు కృష్ణాగోదావరీ నదుల మధ్యపుపల్లపుభూముల నాక్రమించి ఏలినవాఁడు. ఇతని సుతుఁడు రాజరాజ నరేంద్రుఁడు. వీరు పల్లవులం జయించి రాజ్య మాక్రమించిరనియు, వీరు చోళులచేఁ బోడి రాజ్యముగోల్పోయిరనియుఁ జెప్పఁబడినవి. వీరు పశ్చిమచాళుక్యులు.

తూర్పుచాళుక్యులలో కడపటివాఁ డగు కీర్తివర్మ నోడించి క్రీ. శ. ౭౫౩ రాష్ట్రకూటనృపతియగు దంతిదుర్గనృపాలుఁడు మహారాష్ట్రసింహాసన మెక్కెను. క్రీ. శ ౯౭౩ లో తిరుగ చాళుక్యులు పాలనకు వచ్చిరి. ఇత్తరి మాన్యఖేటము రాజధాని.

క్రీ. శ. ౧౦౪౨-౧౦౬౮ రాజ్య మేలిన అహవమల్లుఁ డను ఒకటవసోమేశ్వరనృపతి రాజధానిని మాన్యఖేటము నుండి కల్యాణమునకు మార్చెను. ఇది కుంతలములోనిదిగాన నప్పటికి కుంతలము ఇందుల చేరియుండెనని తేలుచున్నది అతని సుతుఁడు త్రిభువనమల్లుఁడు అనంబడిన రెండవవిక్రమాదిత్యుఁడు, క్రీ. శ. ౧౦౭౬-౧౧౨౬ రాజ్యమేలినవాఁడు. పిదప రెండవ తైలపుని పాలనము ౧౧౫౬ వఱకు నడచెను. అతనిమంత్రి బిజ్జలుఁడు రాజ్య మాక్రమించి రాజై క్రీ. శ. ౧౧౬౭ వఱకు నేలిన జైనుఁడు. ఇతనికడనే సుప్రసిద్ధుండగు బసవేశ్వరుఁడు మంత్రిగ నుండెను

చాక్షుష మనువు — తండ్రి విశ్వకర్మ యని భాగవతమునగలదు. తండ్రి రిపుంజయుఁడని తల్లి బృహతీదేవియనియు, బ్రహ్మాంశజన్ముండనియు మరికొన్ని తావులం జెప్పఁబడినది. మార్కండేయ పురాణమున తండ్రి మిత్రుండనియు, తల్లి గిరిభద్రయనియు, భార్య నడ్వలాదేవియనియు, విధాతయే యీతనికిచాక్షుసుఁడను నామమిడెననియు, కుమాళ్లు శతద్యుమ్న, ఊరు, పూరు, తపస్వి, శుచి, అగ్నిష్టోమ, అతిరాత్రి, ప్రద్యుమ్న, స్వచ్ఛపి, సత్యవాక్కులను పదిమంది యనియు, విష్ణుభక్తుఁడనియు చెప్పఁబడినది. ఇతనికాలమున మనోజవుఁడ వాసు, ఇంద్రుఁడు, సుమేధు, విరజ, హవిష్మంత, ఉన్నత, మధు, సహిష్ణు, విమలు లను ఋషులు మహర్షిత్వము వహించిరి. ఆషాఢశుద్ధ దశమి చాక్షుస మన్వాది.

చింతకులగోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములు చూడుఁడు.

చింతకులగోత్రము (చింత్యము), త్ర్యార్షేయ గోత్రము, సంస్కృత గోత్రము, సాత్యన తేత సాత్యవ్రతస, సత్యగణము, అప స్తంబ యజుశ్శాఖ, సప్రమాణ్యగంధ మాద్య ప్రవరఖండే, ప్రణవే శంకు దేవత, చింతామణి భార్య, సింహాచలము తపస్థానము, చిన్నామణి సరస్సు తటాకము జపము కోటి, దీపములు ౩౯, క్షేత్రసంఖ్య ౨౯, చిత్రవస్త్రదానము, చింత, అల్లము, నల్లజీడి వర్జనీయములు.

చింతకుంట కోదండరామ కవి — ఆంధ్ర కవులలో నాధునికులంను పరిగణింపఁబడిన

వాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. నందవరీక శాఖ.

ఈతఁడు రామునిభాస్కరుని తన వంశీకునిఁగఁ జెప్పికొనియెను. క్రీ. శ. ౧౭౮౦ ప్రాంతమున నీకవి జీవించియుండిన వాఁడు. రచించినది సునందా పరిణయము, ప్రదీప చరిత్రము.

చింత చెట్టు చచ్చినా పులుపు చావదు — పులుపున కాశ్రయమైన చింత చెట్టు చచ్చినను చచ్చుఁగాని పులుపు జగమున లేకపోదని భావము చింతచెట్టు చచ్చియు పులుపుంగోల్పోవనియు స్ఫురించెడిని. ఆ-క్ర లోకోక్తి.

చింతచెట్టు — లా. Tamarindus Indica ఆంగ్ల. Tamarind tree, సం. అమ్ల వృక్షః, అమ్లికా, తింతిశః, తింతిడః, తింతిడీకః, తింతిడీకః, తింతిడీకా, తింత్రిణీ, తింతిలికా. చింత చెట్టు ఆంధ్రభూమియందు నందరెఱింగిన చెట్టు. చింతపండును భోజనపదార్థముగ సంవత్సరము పొడవునను నిల్వయుంచి విక్రయింతురు. చింత పండువలననే ఈచెట్టునకు ప్రసిద్ధిగల్గెను.

చింతపండు క్రొత్తది ఎఱుపురంగు గల్గియుండి అపథ్యమై యుండుననియు, ప్రాతబడినచో నల్ల రంగుగమారి పథ్యమనియు చెప్పఁబడుచున్నది. కాని, పెక్కండ్రు వైద్యులు అసలు చింతపండేస్థితియందున్నను అపథ్యమె యనియెదరు. చింత పండునందు వాతదోషమును, పైత్యదోషమును అడఁచి విరేచనము వెడలించి, శ్లేష్మమును ప్రకోపింపజేయు గుణముగలదు. కండ్లకు నష్టము జేయును. చింతపండు ప్రాతది అభిఘాత (బడలిక వలనగల్గిన) జ్వరము నడఁచునని చెప్పఁబడినది.

చింతచెట్టుపువ్వు- వాతమును, రక్తాతిసార దోషమును అడఁచును. చింతఆకులను లేతపరువునగోసి భోజనపదార్థముగ వాడుదురు. ఇది మేహశాంతిజేసి కడుపును శుభ్రపఱచును. అతి వేడిచేయును. మూలవ్యాధి ఉపశమము తగ్గించును. అగ్నిమాంద్యము గల్గించును. నేత్రదృష్టిని బలహీనపఱచును. ఈచింతచిగురు నెండించి పొడుము జేసిందానిని చింతగార అనెదరు. కొందరు చింత పొట్టునుటయుం గలదు. మిగుల పథ్యమనియు, శ్రమ, భ్రమ, బడలిక దాహము, పైత్యవికారముల నడంచుటకును ఈచింతగాయ కషాయముం గలదందురు.

చింతకాయలు రక్తమును విఱచు ననియు నందురు. చింతగింజలు ఉష్ణము, పైత్యము జేసి గఫము, క్రిమి, గ్రహణి, రక్తగ్రహణి, వీర్యనష్టములు నడంచి బలముగల్గించును. చింతఆకుల రసము కామిలరోగమును శమింపఁ జేయుననియు, రేగుబండు, నువ్వులనూనె, పసుపు దీనికి విరుగుడులని చెప్పఁబడినది.

చింతమతిన్న గోత్రము — అందేరకుల మూకుఁడు.

చింత్రలపల్లి వీరరాఘవ కవి— ఆంధ్ర కవులలో నాథునికులందు పరిగణింపఁబడినవాఁడు, నియోగి బ్రాహ్మణుఁడు, ఆశ్వలాయన సూత్రము, తండ్రిపేరు వేంకటరాజు, తాత పేరు వీరరాఘవయ్య

వీరరాఘవకవి పెక్కు సంస్థానముల గొప్ప మర్యాదల నందిన వాఁడు. ఆశుకవిత్వమును, శతకములు చెప్పుటయు, అవధానము లొనర్చుటయు నీతనికి జెలగాటల వంటివి.

రచించినది మధురవాణీవిలాసము గ్రంథము. దీనిని శ్రీవేంకటేశ్వర స్వామికిం గృతి సమర్పించెను. ఇంకను చంద్రాంగదోపాఖ్యానమను ప్రబంధమును రచించెను. ఈతఁడు తుంగభద్రా నదీ తీర ప్రదేశముల నెక్కడనో కాపుర ముండెనందురు.

చింతలపూడి యెల్లనార్య కవి — రాధామాధవ కవి చూడుడు.

చింత్యకుల గోత్రము — చింతకుల చూడుడు.

చింతాపూర్ణీ క్షేత్రము— పంజాబు దేశములోని జలంధర్ ప్రాంతములందు హోషి యార్పూర్ మండలమున చింతాపూర్ణగిరిపై నున్న యిట భిన్నమస్తకాదేవి దేవస్థానము కలదు. ఇది దేశప్రసిద్ధమగు క్షేత్రము ఇట దేవాల యమున పిండామూర్తి విగ్రహమునకు వెనుకగా నున్నది.

ఈ తావు సముద్రపు మట్టముపై 3౦౼౼ అడుగుల యెత్తు.

చింతామణిం పరిత్యజ్య కాచమణి గ్రహణ న్యాయము — ఉన్నత పదవిని వదలి అధమస్థితిం గైకొనుట యని భావము

చింతాలకులగోత్రము—అందేరకుల చూడుడు.

చింతిత గోత్రము — కుశిక గణము చూడుడు.

చికిత్సాంగములు — అంగములు చూడుడు.

చికీర్ష గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుడు.

చికెన్పాక్సు వ్యాధి— ఆటలమ్మ వ్యాధి చూడుడు.

చిక్కుడు (పాదున్న) **తీవచెట్టు** — చిక్కుడుకాయలు కూర భోజన పదార్థము గాన పేరందినది. మాఘ మాసమున ఆదివారము లందనను, రథసప్తమి దినమునను స్త్రీలు సూర్యుని చిక్కుడు పూవులం బూజింతురు. చిక్కుడునం దనేక రకములు కలవు. అందు వెన్నెల చిక్కుడు, బియ్యపు చిక్కుడు, ఎఱ్ఱ చిక్కుడు, తెల్ల చిక్కుడు, నల్ల చిక్కుడు, పెంకు చిక్కుడు రాజులచిక్కుడు నను నవి ముఖ్యములు.

ఇంకను తీగయై ప్రాకక చిన్న తుప్పవలె ప్రాకి బలిసి కాచు చుట్టజాతి చిక్కుడు రకములు పెక్కు కలవు. వీటి నాంగ్లమున Beans అని యెదరు. ఇవిగాక ప్రత్యేకజాతులగు కంది చిక్కుడు, ఆనప చిక్కుడు, గోల్కొండ చిక్కుడు నను విస్తార భేదముగల ప్రత్యేక జాతి చిక్కుడులు కలవు. ఇంకను చమ్మకాయల పాదులును ఈచిక్కుడు జాతికిం జేరినవియె మఱియు గొంగళి చిక్కు డని పేరుగల పాదున నూగుతోనుండు కాయలు గాచెడిని. ఇది అడవి జాతిగ నెంచి భోజన పదార్థముగ వాడక విసర్జింతురు. గోరుచిక్కుడు ప్రత్యేక జాతిగాని ఈచిక్కుడుతో నేసంబాధము లేనిది.

ఇన్నివిధములుగ దనరుచున్నను చిక్కుడు కాయలు లోని గింజలందుగల గుణమొక్కటియె యందురు ఇందు రాజుల చిక్కుడు ఉత్తమ జాతియనియు, పెంకు చిక్కుడు అధమపు జాతి గను ఎంచబడెడిని తీగగ పాకుప్రాకు జాతుల చిక్కుడు మనదేశమున వర్షకాలమున మొలచి నాల్గు మాసములు గడచినవెనుక పూచి వేసవి కాలము వ్యాపించు వఱకు కాచు చుండెడిని. కాని తుప్పవలెం బెరిగి పొట్టిగనై కాచు బీదుసు చిక్కుడు చల్లని పరిస్థితు లమరిన ఎల్లప్పుడును కాచుచుందురు.

చిక్కుడు కాయలందు మూత్రము వెడలించు టయు, మూత్రమున సుద్దం బుట్టించుటయు, పురు షులందు వీర్యవృద్ధియు, పిల్లతల్లులందు క్షీర వృద్ధియుం గల్గించుటయు, గురుత్వముగ నుండి ఇంచుక అజీర్తియు, విరేచన బద్ధమును గల్గించు టయు, కడుపులో వాతము, విదాహము గల్గిం

చుటయు గుణములని చెప్పఁబడినవి. చిక్కుడు గింజల పైపొట్టునందు గర్భమున వాయువుంజేర్చి కడుపుబ్బరము గల్గించు గుణమును, లోని పప్పు బద్దలందు శైత్యోద్రేకము, వీర్యవృద్ధి, బలము గల్గించు గుణమును గలదందురు

అధికముగ బుచ్చుకొనిన నేత్రములకు దృష్టికి జబ్బు గల్గించుచు దృష్టి బలమును దగ్గించునని చెప్పఁబడినది. చిక్కుడు గల్గించు దోషములకు విరుగుడు వాము, సొంఠి, కరక్కాయపిందెల చూర్ణము లవంగములు, పుదీనా, తెల్లయుత్తరేణిచెట్టు సమూలము కాల్చిన బూడిదె, చిక్కుడును లేతకాయలప్పుడు ఉడికించి వార్చుటయును, ముదురు కాయలప్పుడు గింజల పైపొరం దీసివైచి ఉడికించి వార్చుటయు దోషపరిహారము లగును.

చిజ్జుళ తిమ్మభూపాలుడు-ఈతఁడు క్రీ. వె. ౧౭౦౦ ప్రాంతమున కృష్ణానదీ తీరమున ప్రాకుటూరీ పురము నేలినవాఁడట. వేమారెడ్డి వంశజుఁడట

రచించినది అనర్ఘ్య రాఘవమను చంపూ కావ్యము. ఇది మురారి ప్రణీతమగు అనర్ఘ్య రాఘవమును మాతృకగా జైకొని రచించె నందురు. ఏదియైనను తిమ్మభూపాలుని చంపూ కావ్యము మిక్కిలి ప్రౌఢమై నేటికిని నిరుపమాన గౌరవము నొంది యున్నది

చిట్టిగాంగు పురము— చంద్రశేఖర పురము చూడుము

చిట్టి అంకుడు చెట్టు—అంకుడుచెట్టు చూడుము.

చిత్తము శివునిపైనిభక్తి చెప్పుల పైని—

చిత్త విభ్రమ సన్నిపాతము— సన్నిపాత దోషము చూడుము.

చితాభూమి(చిద్భూమి)-దీనిని వైద్య నాథ క్షేత్రమందురు. ఆదేశస్థులు దియోఘర్ (దేవగృహము) అనుచున్నారు. వంగదేశము లోని సంతాల్పరగణా లోనిది. ఇది ద్వాదశ మహా లింగములలో నొకటి యని శివపురాణము ౧-౩౮-౪౪ వివరింపఁ బడినది. ఇచటి పార్వతీ దేవి దేవస్థానము ౫౨ శక్తి పీఠములలో నొకటి. హృదయ పీఠము, శివపురాణమున దీనిని పంపా పురము లేక పార్వతీ పురమనియు పేర్కొనఁ బడినది పార్వతీపురము నానాటికి, పార్లీ పురమనియు, పార్లీగ్రామమనియు, పాలూగాల్ అనియు మార్పులం జెందెనట. ఇది రావణ భూపతి ప్రతిష్ఠించిన శివలింగము. ఇది తొల్లింట హారీతకీ వన మను పేరుగల భూమి.

ఇచటి తూర్పుదెసగా నాలుమైళ్ల దూరమున త్రికూట పర్వతము కలదు. ఇచట నొక నీటి యూట స్నాన తీర్థముగ నున్నది. మఱియు నిచటి కారుమైళ్ల దూరముననె రావణుఁడు తపం బొనర్చిన తపోవనమును, అందొక పర్వతమున తపస్వి వసించిన నైసర్గిక కందరమును (Natural cave) గలవు కేతకీ వనము చూడుము.

చిత్తా నక్షత్రము—ఇదిముత్యమువలె కాంతిగల్గిన ఏకనక్షత్రము. దీనికింకను ఇంద్ర మనియు, త్వష్టృదైవత్య మనియు, త్వాష్ట్ర మనియు, సురవర్థక మనియు పర్యాయ నామ ములు చెప్పఁబడినవి.

త్వష్ట్రుండధి దేవత, రాక్షస గణ నక్షత్రము, తిర్యఙ్ముఖము, స్త్రీ స్వభావము, వ్యాఘ్రము, ఆడకొంగ, బిల్వవృక్షము ఈనక్షత్ర సంబంధము లనియు ప్రవేశించిన ఇరువది ఘడియల పైత్యా

జ్యము (విషఘుటికల) నియు, నలువదినాల్గు ఘుడియలపై యమృత ఘటికలనియు, మృధు స్వభావ నక్షత్ర మనియుఁ జెప్పఁబడినది.

చిత్తూరు జిల్లా—ఆంధ్ర దేశము లోనిది. చెన్నపురి రాజధానికిఁ జేరియున్నది. చిత్తూరు ముఖ్య పట్టణము. తిరుపతి పెద్దపట్టణము. ఈప్రాంతమున కొండపై గల తిరుమల దేవస్థానము సుప్రసిద్ధము. తిరుపతి నారింజ పండ్లకు పేరొందినది. కాళహస్తి గొప్ప క్షేత్రము పట్టణము నై యున్నది. (శ్రీ కాళహస్తి చూడుఁడు). ఈప్రాంతము అంటుమామిడి పండ్లకు పేరొందినది ఇట సువర్ణముఖీ నది జన్మస్థానము కలదు. పాకల వేళోక పట్టణము.

చిత్రకవి అనంతకవి — ఆంధ్రకవులలో మధ్యకవులలోను పేర్కొనఁబడినవాఁడు ఆర్వేలనియోగి బ్రాహ్మణుఁడు. భరద్వాజ సగోత్రుఁడు కాత్యాయనసూత్రము, తండ్రిపేరు చిత్రకవి. పెద్దనకవి కుమారుఁడు రమణకవి సాంబవిలాసము ప్రబంధము రచించినవాఁడు.

అనంతకవి రచించినవి-ఇందుమతీపరిణయము ప్రబంధము రచించెను. మఱియు రామరాజభూషణుఁడు రచించిన హరిశ్చంద్రనలోపాఖ్యానమునకు వ్యాఖ్య వ్రాసెను. గండికోటదుర్గమునధ్యక్షుఁడుగ నుండిన పెమ్మసాని చినతిమ్మరాజున కాస్థానకవి. క్రీ. వె. ౧౬౧౮ ప్రాంతము వాఁడు

చిత్రకవి పెద్దనకవి — ఆంధ్రకవులలో మధ్యకవులందు పరిగణింపఁబడినవాఁడు ఆర్వేలనియోగి బ్రాహ్మణుఁడు. భరద్వాజ సగోత్రుఁడు. కాత్యాయనసూత్రము. కుమారుఁడు అనంతకవి ఇందుమతీపరిణయమును, మనుమఁడు రమణకవి సాంబవిలాసమును రచించిరి.

పెద్దనకవి రచించినది సర్వలక్షణసారసంగ్రహమను లక్షణగ్రంథము క్రీ. వె. పదునారవ శతాబ్దాంతమునందుండిన కవియని తెలియుచున్నది.

చిత్రకవి రమణకవి — ఆంధ్రకవులలో మధ్యకవులుగా పరిగణింపఁబడినవాఁడు ఆర్వేలనియోగి బ్రాహ్మణుఁడు. భరద్వాజ సగోత్రుఁడు. కాత్యాయన సూత్రము. తండ్రిపేరు అనంతకవి. తాత పెద్దనకవి. తల్లి పేరు ఓబళాంబ. రచించినది సాంబవిలాసము. ఇది సుయోధన సుతయగు లక్షణను శ్రీకృష్ణసుతుండైన సాంబునికిచ్చి చేసినపరిణయచరిత్రము ఇంక రామాయణమొకటి విద్వత్కవి కర్ణరసాయన సకల వర్ణనాపూర్ణ రామాయణ మను పేర రచించెను. మరియు అభిమన్యువిలాసము, కుమారగురువిలాసము అను ప్రబంధములును రచించెను. గొప్ప విద్వత్కవి

చిత్రకవి సింగరార్యకవి— ఆంధ్రకవులలో నాధునికులుగా పరిగణింపఁబడినవాఁడు. ఆర్వేలనియోగి బ్రాహ్మణుఁడు కుమారుఁడు నాగసింహార్యకవి రచించినది పండిపెద్ది కృష్ణస్వామి రచించినట్లుచెప్పఁబడిన బిల్హణీయమనియు, సింగరార్యుని యనంతరము నాగసింహార్యుఁడు తలలుమార్చి కృష్ణస్వామినరచించినట్లు దిద్దెననియు ఒకప్రతీతికలదు. అది రావుబహద్దూర్ కందుకూరి వీరేశలింగం పంతులుగారును అంగీకరించియున్నారు.

చిత్రకుఁడు — అత్రి చంద్ర యాదవ క్షత్రియుఁడు. తండ్రి వృష్ణి శేక, పృశ్నిసోదరుఁడు శ్వఫల్కుఁడు.

చిత్త (కార్తె) చిత్తగించి, స్వాతి (కార్తె) చల్లజేసి, (చల్లనగల్గనట్లు వర్షించి) విశాఖ (కార్తె) విశిరికొడితే

(పెద్దవాన కురిస్తే) చేను కంకిలో కావలతినన్ని ధాన్యము పండుతానన్న దట — ఆంధ్రలోకోక్తి.

చిత్రకూట (పర్వత) ము (రామగిర్యాశ్రమము) — పయోష్ణీనదీతీరము. దీనినిప్పుడు పైశునీ యనుచున్నారు మఱియు మందాకినీ యనియు గూడ వాడుకయుండెను. శ్రీరామ, సీతామహాదేవు లిట కొంతకాలము వసించిరని రామాయణ అయోధ్యాకాండ 56 వ అధ్యాయమున చెప్పఁబడినది. కానదే దీనికి రామగిర్యాశ్రమని మహాకవి కాళిదాసు తన మేఘసందేశపు ప్రథమశ్లోకమున వ్రాసియున్నాఁడు G I P Railway చిత్రకూట్ స్టేషనుకు నాలుగుమైళ్ళదూరమున బుందేల (బుండెల్ఖండ్) ఖండమునం దున్నది

ఇది యాత్రాస్థలము పర్వతపరిక్రమమార్గము క్రీ శ 1725-26 సంవత్సరముల రాను చంద్రకున్వారను పేరుగల పన్నామహారాజు నిర్మించెను. ఆ దారి ప్రక్క దేవస్థానములు, సప్తతీర్థములు కలవు. అవి కోటితీర్థము, దేవిగంగ, హనుమద్ధార, పాటకశైలతీర్థము, అనసూయాతీర్థము, గుప్తగోదావరీతీర్థము, భరతకుండము అనునవి 33 దేవస్థానములు వేర్వేరు గుట్టలపై పర్వతముచుట్టి యున్నవి అందు ప్రధాన దేవస్థానము చరణపాదుక యనఁబడు తావున శ్రీరామ సీత లక్ష్మణుల పాదముల గురుతులు (అనూపదేశము చూడుఁడు.)

చిత్రకేతుఁడు — యాదవసంతతి క్షత్రియుఁడు. తండ్రి దేవభాగుఁడు పెదతండ్రి వసుదేవుఁడు. (ఈతఁడు కృష్ణపుత్రుఁడట)

వేఱొక చిత్రకేతుఁడు సౌరసేనదేశపు నరపాలుఁడు గలఁడు. ఈతఁడు నారదాంగీరసుల నుండి జ్ఞానోపదేశమునంది జ్ఞానియై, దేవత్వమంది విద్యాధరాధిపతియై యుండెననియు, అత్తరి కారణాంతరబద్ధుఁడై శివాపరాధ మొనర్చి శపింపఁబడి రాక్షసత్వము వహించి వృత్రాసురుఁడై జన్మించెననియుఁ జెప్పఁబడినది. వృత్రాసురు నింద్రుఁడు చంపుటతో నాశాప విముక్తి యయ్యెనని చెప్పఁబడినది

చిత్రగుప్తుఁడు — యమునికడనుండు యుద్యోగి, మనుజుల పాపపుణ్యములను యమునకెఱిఁగించుచుండువాఁడని చెప్పఁబడినది.

చిత్రంతవి గోత్రము— కుశికగణము చూడుఁడు.

చిత్రమూలపు చెట్టు — లా. Plumbago Zeylanicum - Plumbago rosea Capensis - ఆంగ్ల. Ceylon Ladwart - సం అగ్ని, అగ్నికః, అగ్నిముఖ, చిత్రకః చిత్రపాఠి చిత్రభానుః, చిత్రాంగః (ఎఱ్ఱచిత్రమూలము), దహనః, చిత్రమూలము, ఎఱ్ఱపూవుల జాతి, తెల్లపూవుల జాతి, నీలిపూవుల జాతి, యని మూడు భేదములు కలది ఇందెఱ్ఱపూవులజాతి శ్రేష్ఠమనియు బలముగఁ బని జేయుననియుఁ జెప్పఁబడినది.

చిత్రమూలపువేరు, రసముగాని, కషాయముగాని, ఎండించిచేసిన చూర్ణముగాని వైద్యులుపయోగింతురు. ఇది తగిలినచోట పుండు చేయు గుణముగలది. కావ దీనిని ప్రత్యేకముగ లోనికీయక ఇతరఔషధములతో కల్పి వాడుచుందురు. వేరుపైచెక్క బియ్యపుగంజితో నూరి పైన పట్టు వేసిన అడ్డగర్రలు, బిళ్ళలు (సుఖవ్యాధులు) పైపట్టువేసిన నివారించుననియు, తీరని వాతపునొప్పులుగల తావులగానను, పక్షవాత దోషమున పడిపోయిన అవయవపు కీళ్ళయందునను, కుష్ఠరక మొదిగనగుచుండు రక్తవిరేచనము లగుచుండుతరి నాభిచుట్టునను పట్టువేసిన పుండుచేసి

బాధనివర్తించుననియు, వేరుచెక్క నీటితో ముద్దగ నూరి, నూనెయందు వేసి కాచి పైకిమర్దనాచేసిన కటివాతము ధనుర్వాతము మొదలగు వాత నొప్పులు శమించుననియు, చిత్రమూలపు ఆకు నూరి వేసినను కంఠనొప్పి, అడ్డగఱ్ఱలు, బిళ్ళలు నివారణమగుననియుఁ జెప్పఁబడినది మఱియు చిత్రమూలపు వేరువలన విషమజ్వరము, అజీర్ణ జ్వరము, పురాణజ్వరములను పోఁగొట్టు శక్తి కలదనియు, వాతములు, ద్వంద్వరోగములు, కడుపులోనిబల్లలు, అగ్నిమాంద్యము, మొదలగు ఉదరరోగములును, సమస్తవాతములు, గ్రహణులు, కఫదోషములు, మూలవ్యాధులు ఉబ్బు రోగము, దద్రు, వ్రణములు, శ్వాసలు, శూలలు నివారించుననియుఁ జెప్పఁబడినది ఆకు మిక్కిలి (లోనికిచ్చిన) క్రిమివాతముల వేడిచేసిహాని చేసెను.

చిత్రరథుఁడు — పాండవసంతతి క్షత్రియుఁడు. తండ్రి ఉశ్రుఁడు, పితామహుఁడు నిమి. లేక నేమిచక్రుఁడు. కుమారుఁడు శుచిరథుఁడు యదు సంతతియందు భేరుశంకుని కుమారుఁడు (శశిబిందువు తండ్రి) అణు సంతతియందు దివిరథుని కుమారుఁడు చిత్రరథుఁడు, కౌరవులలో నొక చిత్రరథుఁడుకలఁడు అంగారపర్ణుఁడు చూడుఁడు.

చిత్రరథానది — ఇదియొక చిన్ననది. ఉత్తరపినాకినియందు సంగమించును. మహాభారతము భీష్మపర్వము ౯ అధ్యా దీనిప్రశంసకలదు. ఉత్తరపినాకినీనది నెల్లూరుకడ పెన్నయనంబడుచు ఆనకట్టుంగల్గియున్నది.

చిత్రరేఖ — బాణాసురుని కుమార్తెయగు ఉషయొక్క చెలికత్తె తండ్రి కబాంధుఁడు (బాణాసురునికడ మంత్రి). ఈమె చిత్తరువులు వ్రాయుటయందు నేర్పరియనియు అనిరుద్ధుని రూపచిత్రమీమెయే లిఖించెననియుం జెప్పఁబడినది.

చిత్రరోగము — ఇది కుష్ఠరోగ భేదములలో నొకటి.

చిత్రలఘు — సంగీతశాస్త్రమున జాతి (లయ) ప్రాణమున చెప్పఁబడిన దశలఘువులలో నొకటి. తొమ్మిదక్షరము లకాలము. జాతి (లయ) ప్రాణము చూడుఁడు

చిత్రవాహనుఁడు — (మలధ్వజమహారాజు) ఈతనికి మలయధ్వజుఁడనియుఁ బేరుకలదు. దక్షిణ పాండ్యదేశాధీశుఁడు కుమార్తె చిత్రాంగద (అర్జునునిభార్య). ఈమెకుమారుఁడు బభ్రువాహనుఁడు మలయధ్వజుఁడు చూడుఁడు

చిత్రవిగ్రహములు (ప్రతిమలు)- ఇవి దేవాలయములపై సలంకారమున చిత్రింపఁబడు ప్రతిమలు (శిల్పశాస్త్రము చూడుఁడు).

విగ్రహములు- వీట్లకు శిల్పశాస్త్రమున ప్రతిమలనిపేరు. ఇవి దేవతా విగ్రహములనియు, రాజవిగ్రహములనియు, జంతుచిత్రములనియు, చిత్రములనియు, నాల్గు తెరగులు. దేవతావిగ్రహములు, దేవాలయములందు ప్రతిష్ఠింపఁబడి పూజింపఁబడునవి రాజవిగ్రహములు నరపాలుర యొక్కయు, ఋష్యాదులయొక్కయు, దేవతల యొక్కయు విగ్రహములు. ఇవి అలంకారమునకై దేవాలయములందు పైభాగములను, మంటపములందునను, గోపురములపైనను చిత్రింపబడునవి. జంతుచిత్రములు అలంకారార్థము చిత్రింపబడు పశుపక్షిమృగాది జంతువుల చిత్రములు, ఇంక చిత్రములన పుష్ప, ఫల, లతా వృక్షాదుల రూపములలంకారార్థము చిత్రింపఁబడునవి.

మనుష్యాకారవిగ్రహ- అవయవ పరిమాణములు. కుడిచేతి మధ్యమవ్రేలిగోరు ఎంతవుండ వలయునో తెలుసుకొని నిర్ణయించుకుని దానికి రెట్టివ్రేలికణుపుగను, వ్రేలికణుపును మూఁడింటిచే

గణించగా వచ్చినది మధ్య వ్రేలియొక్క ప్రమాణమని యెఱుగునది విగ్రహములు విగ్రహావయవపరిమాణములు- లెఖ ఇట్లే.

విగ్రహముల అవయవములంగొలుచు లెక్కయందు ఒక అంగుళము గోధుమ, అంగుళము వ్రేలికొన కణుపును, నాల్గంగుళములు కుడిచేతి మధ్యవ్రేలును రచించియున్నారు ఇట్లుగతి హస్తము యిరువదినాలుగంగుళము లుండెడిని. పురుష (మనుష్య) ప్రమాణము తొంబదిరెండంగుళములును, స్త్రీవిగ్రహముయొక్క ప్రమాణము నూటయెనిమిదంగుళములును యుండుట లోకప్రసిద్ధము

పురుషులకు- శరీరప్రమాణము ౯౬ అంగుళములు. ఇందు శిరస్సు మొదలు నాభివఱకు ఊర్ధ్వకాయమనబడునది. ౪౮ అంగుళము లుండెడిని నాభి మొదలు పాదములవఱకు అధఃకాయ మనబడును దాని ప్రమాణము నలుబది యంగుళము లుండెడిని హృదయము మొదలు మొలవఱకు పదునారంగుళము లుండెడిని అట నుండి అధఃకాయము తయు తక్కి, ఇది పాదము సర్వసాధారణము. నిస్సంగుళములును, ముక్కు రెండంగుళములును, చెవులు మూడంగుళములును, కంఠము నాల్గంగుళములును వాటి వెడల్పులు అందు సగముగను యుండెడిని

స్త్రీలకు- స్త్రీవిగ్రహములకు (సాముద్రిక శాస్త్ర) ప్రమాణము శిరస్సు మొదలు పాదములవఱకు నూటయెనిమిదంగుళము లుండెడిని. అందు శిరస్సు మొదలు నాభివఱకు ౪౮ అంగుళములును, నాభినుండి క్రిందికి పాదములవఱకు ౬౦ అంగుళము లుండుట యాచారమై యున్నది. మఱియు పురుషావయవములకన్న చేతులు, పాదములు, పిక్కలు మొదలగు స్త్రీ అవయవములు తక్కువగ నుండవలయును. ఆ యా అవయవముల పాదప్రమాణము సగము వెడలుపని యెఱుగునది. పరిమాణములయందలి దోషలోపములు వికృతాకారిగఁ జేయును

అండజములు (పక్షుల) ప్రమాణములు—— వేఱ్వేఱుజాతుల పక్షులప్రమాణములు అనుభూతబుద్ధివలన నెంచుకొనవలయును. ఒక్కొక్కప్పుడు పెద్దవిగ గాని, చిన్నవిగ గాని చిత్రింపదలంచినచో నిష్క్రమవిధులం బాటించవలయును

ముక్కు ప్రమాణముకు రెండురెట్లు శిరస్సును, శిరస్సునకు రెండురెట్లు మెడయు, మెడకు రెండురెట్లు ఉదరము, మెడ యెంతయుండునో అంత తోకయును, శిరస్సెంతయుండునో అంత పిక్కలు, ముక్కెంతయుండునో అంత గోరు, ఉదర మెంతయుండునో అంత ఱెక్క యుండు నని యెఱుగునది

జంతువులు, మృగములు, పశువులు- వీట్ల రూపపరిమాణములను బుద్ధిచే నూహించుకొనవలయును వీటి అవయవప్రమాణములు- పిక్కలు రెండును కలసియైన కొలతను పగా పిక్క యుండును. పిక్కయొక్క నాలుగురెట్లు జంఘములు, తొడకు ఎనిమిదిరెట్లు ఉదరము, ముఖము మూరెడు, పిక్కలపై నుండి చేతులు ముఖముతో సగము. తోక వెనుకటి కాళ్ల మోకాళ్లవఱకు నుండి ఆ కాళ్ల డెక్కలవఱకు నుండెడిని. కొమ్ములు రెండు డెక్కలంత ప్రమాణము, కొమ్ము లెంతెంత యుండునో చెవులును అంతంతే యుండెడిని.

సర్పములు వీటి రూపపరిమాణములు- శిరమునకు రెట్టింపు మెడయును, దానికి నాలుగురెట్లు కడుపుపొడవును, దానికి సమముగ తోకయు, పాములచిత్రములం దుండవలయును. కడుపుయొక్క చుట్టుకొలత యెంతయుండునో విప్పిన పడగ అంతకు మించి యుండరాదు. తగ్గియె యుండవలయును. కడుపుకొననుండి తోకకడకు

క్రమక్రమముగ సన్నగిలుచు పోవలయును. పరిమాణములలోపము దోషము, వికృతాకార రూపము గల్గించెడిని

చిత్రసేనగోత్రము — పీతహవ్య లేక, యాస్కగణము చూడుడు

చిత్రసేనుడు — వైవస్వతమనువు పుత్రులలో నొకడగు నరిష్యంతుని కుమారుడు. (వైవస్వతమనువు చూడుడు)

కర్ణునికుమారుడు (అంగరాజు) చిత్రసేనుడు భారతయుద్ధమున నకులునిచే నిహతుడైనవాడు మగధభూపతి యగు జరాసంధుని మిత్రుడు డిచికుడని వానిపేరు చిత్రసేనుడు. సుయోధనుని తమ్ములలో నొకడు చిత్రసేనుడు కలడు పాండవమధ్యముండగు నర్జునునకు స్నేహితుడగు చిత్రసేనుడను పేరుగల గంధర్వుడు కలడు. పాండవులు ద్వైతవనమున నుండుతరి యొకసరోవరతీరమున సద్యస్కందమను క్రతువు ధర్మరాజొనర్చుచుండ దుర్యోధనాదులు తమ యైశ్వర్యప్రదర్శన మొనర్ప, ఘోషమాత్ర స్త్రీలతోసహా వెడలి, ఆసరోవరతీరముననే గంధర్వునిచే స్త్రీలతోసహా కట్టబడి నిర్బంధింపఁబడిన కతన ధర్మరాజు విడిపించెనని, భారతయుద్ధమున చెప్పఁబడిన ఆగంధర్వునిపేరు చిత్రసేనుడు.

చిత్రాంగదుఁడు — అత్రి చంద్ర పూరువు, కురుసంతతి క్షత్రియుఁడు, తండ్రి శంతన మహారాజు, తల్లి దాశరాజు, పెంపుకుమారితురు సత్యవతి, సోదరులు భీష్ముఁడు, విచిత్రవీరుఁడు. ఇతఁడు ధృతరాష్ట్రుని పెదతండ్రి. బాల్యమునందే చిత్రాంగదుఁ డను గంధర్వునిచే నిహతుఁడైన వాఁడు. మరియు దుర్యోధనుని తమ్ములలో నొకనికిని, చిత్రాంగదునిచంపిన గంధర్వునకును చిత్రాంగదనామములే.

ఇంకను పాండ్యభూపాలుని కుమార్తెయు, అర్జునుని భార్యయు నగు వనితపేరు చిత్రాంగద. ఈమె కుమారుఁడు బభ్రువాహనుఁడు, తండ్రి చిత్రవాహనుఁడు లేక, మలయధ్వజమహారాజు.

చిత్రాంగనాన్యాయము — పటమునందు చిత్రింపఁబడిన స్త్రీవిగ్రహము సర్వాంగ మనోహరమై కన్పించుచున్నను, అంగు నిజ మేమియు లేదని భావము. మనోహరమగు వట్టి భ్రమంగూర్చి యీన్యాయము వాడుచుందురు.

చిత్రాంగి — రాజరాజనరేంద్రుని రెండవ భార్య. కుమారుడు సారంగధరుని కాలు చేతులు నరకించినదని చెప్పఁబడినది ఈ కథ కల్పితమనియు, నిజము కాదనియు పరిశీలకులు అను చున్నారు.

చిత్రోత్పలానది — దీనికి చిత్రోపల యనియు పేరుకలదు. ఉత్కల (ఓఢ్ర) దేశము నందు కటకమను పట్టణపరిసరమున ప్రవహించును. మహానదియొక్క ఒక శాఖానది. దీనింగూర్చిన ప్రశంసలు మహాభారత భీష్మ పర్వ ౯ అధ్యాయమునను, మార్కండేయపురాణము ౫౭ అధ్యాయమునను గలవు.

చిదంబరము—ఇది పుణ్యక్షేత్రము. దక్షిణ దేశమునందు కలదు. ఇట శివలింగమగు నటేశ్వరస్వామి ఆకాశలింగ మని చెప్పఁబడు చున్నది. నిజముగా నిట లింగము లేదు. ఒక పీఠముపై వేయఁబడిన తెఱకు వెనుక గోడకుఁ దాపబడియున్న శిలాఫలకమునం గల రాతి తళుకులె లింగాకారముగ మెఱయు చుండును వేఱొక సంపుటమున నొక లింగము కలదు అది వజ్రలింగమందురు. దీనికి అన్నపుమెతుకులు పూజించి అభిషేకాదుల నొనర్తురు. మఱికొన్ని బంగారు విగ్రహములు కలవు విష్ణు దేవాల

యము, శివదేవాలయము నిరుగు పొరుగు లగ నొకే యావరణము నుండుట, ఇట విశేషొల్పె డిని. కనకసభయందు నాట్యములు ౧౦౮ యు ప్రదర్శింపబడి చిత్రింపబడినవి

దేవాల యావరణము ముప్పది యెకరముల పరిమితికలది. అనేక మంటపములు, సహస్ర స్తంభ మంటపము మొదలగు పెక్కు కట్టడములు కలవు. వీటిని తిరుప్పణివారు (నాటి కోటిచోళ్లు) జీర్ణోద్ధారణము చేసి బలముగ నిర్మించి యున్నారు దేవస్థానపు శిలాశాసనములపై బ శాసన మను నేరుగుడినదని జూపుచున్నవి ఇచట శివ లింగము చేయున్నను ... మను తయారుగుబాటు ... మాకదు

చిదంబర మందిరములు కొక అనేక విద్యాలయము నిర్మించి అన్నాములు ... గారు ధనమిచ్చి నెలకొల్పి యున్నారు అ తాప్పునకు అన్నామలై నగరమని పేరు. తొల్లింటి అప్పయ్యదీక్షితులను మహాశివభక్తుడును విద్వత్కవి ... కమునే వసి చను నిటనే ...

చిదురుపెళ్ల గోత్రము — చిత్రూపకులగోత్రము చూడుడు.

చిత్రూపకులగోత్రము — ఆర్య వైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి (వైశ్య గోత్రములు చూడుడు) చిత్రూపకులగోత్రము-సకాశ్యప (౯౨) గోత్రము దీనిని చిదురుపెళ్లి అనియు నందురు సంస్కృతగోత్రము త్రైత్రేయుం శత్రింగణము, పవిత్రపాణియుంపి, అపస్తంబ యజుశ్శాఖ, ప్రవరాణాం గ్నమాద్యప్రవరఖాండ, సమానగోత్రములు మతంగస, పవిత్రపాణిస, చిత్రేయుడు దేవత, చింతామణి భార్య, ప్రయాగ తపస్థానము, చింతామణిసరస్సు తటాకము, జకము అశ్వదముబు, దీపములు ౪౦, క్షేత్ర సంఖ్య ౧౮, ఛత్ర దానము, చేమంతిపిత్రికూర వర్జనీయములు

చిద్భూమి — చితాభూమి చూడుడు.

చిన్న ఆంటిలీ ద్వీపములు (Lesser Antilles) — ఇవి పశ్చిమార్ధగోళమున పసిఫిక్కు మహాసముద్రమునందు వెస్టిండీసు దీవుల కుంజెందిన మూడు ద్వీపసమూహములలో నొక ద్వీపసమూహము (వెస్టిండీసుదీవులు చూడుడు). ఇందు విర్జిన్‌ద్వీపము ఉత్తరమునను, మధ్యను లీవర్డుద్వీపము, దక్షిణమున విండువర్డు ద్వీపములును కలవు. వాటివాటిగూర్చి వేర్వేరు తావులందు గనందగును.

చిన్నఆసియా దేశము — ఏష్యాటిక టర్కీ యను చూడుడు.

చిన్నగండకీనది - అశవతి చూడుడు.

చిన్న టిబెట్టు దేశము — బాల్టిస్తానము చూడుడు

చిన్న పాముననైనను పెద్ద కట్టితో గొట్టవలయును — ఆంధ్రలోకోక్తి.

చిన్న పుస్తకము (World's Smallest Book) — ఇంగ్లాండు దేశమునందలి ఆక్సుఫర్డులోని Bodleian లైబ్రరిలో నున్నది దానిని Mr Henry, H. Chamberlainఅను వారొసంగియుండిరి. ఆయన అమెరికాదేశపు కవి పుంగవుండు. అందలికథ Rubaiyat of Omar Khayyam 46 Quatrains ఆంగ్లభాషలోని కనువదింపబడిన గ్రంథము. అమెరికా సంయుక్త రాష్ట్రములలోని Worcester Massachusetts నందు ముద్రింపబడినది. పుస్తకమున ౩౮ ఇంచియన్నేపరు పుటలు కలవు తోలుతో బైండు (అట్ట) చేయుబడినది. ఐనను దీనితూనిక ఒకటిన్నర గ్రెయినులు మాత్రము కలదట. ఒక

పోస్టేజిస్టాంపునందు సగము పరిమాణముండు ననియు, సరియగుకొలత Six-Six-Tenths of an inch by Three-Sixteenths of an inch అని చెప్పఁబడినది. పుటలందు ముద్రింపఁబడిన ప్రదేశము, ప్రతిపుట యందు One Sixty eight of a square inch అనియు, ఏడు సంవత్సరముల కాలమున ముద్రింపఁబడినదనియు, ఈముద్రణము రాగిరేకులపై Photo engraving నుండి చిత్రించి ముద్రించిరనియు తెలిసెడిని.

చిన్ని చెట్టు—లా. Acalypha betulina దీనిం గూర్చి యాతగా దెలియరాదు. కాని ఇది పాలచెట్టువంటి యొక జాతి చెట్టనియు, ఆకులు కోలగనుండి ఇంచుక సువాసనం గల్గి యుండు ననియు, దీని పూవులలోని మకరందమును తేనె టీఁగలు గొంపోయి ఈచెట్టు లేక పారచెట్టు బొర్రలందు జేర్చి నిల్వయుంచ నది బిగిసి ఎండి చిన్నిపూదేనె యనఁ (Crystal honey) బడా ర్థము అగుననియు, అది పలుకులవలె గట్టిగను, అతిమధురముగను ఉండునని యు కొందఱు చెదురు.

ఆకుల కషాయము శరీర తత్వమును బాగు పఱచి అగ్నిమాంద్యము నడంచి గర్భమందలి గుల్మము (బల్లం) గరగించు గుణముగలదందురు. చిన్నిపూఁదేనెకు మధుశర్కర యనిపేరు. ఇది ఉన్మాదము, గ్రహణి, జ్వరము, మేహము, రక్తపైత్యము, వాతదోషము లడంచి బలమిచ్చు నని చెప్పఁబడినది. చాల విలువగలది.

చిన్నిపూదేనె (Chrystal honey)—బొర్రలు, తొర్రలు విడిచిన పాలచెట్లతోట పరిసరముల విస్తారము పూవులుగల తోటలుండునేని అనగా తేనె లభించు పూవులుగల చెట్లుండునేని తేనెటీఁగ లాపాలచెట్ల బొర్రలందు కూడ బెట్టెడిని. అవి అచట పాటనే ఆరిపోయి తళ తళ లాడు పలుకులుగా నేడిపోయి యాగుండును. వాటింబట్టి తెచ్చుకొనవలె దానికి చిన్నిపూతేనె యని పేరు. ఇది చాల అపురూపపు వస్తువు. విస్తారము దొరకనే దొరకదు.

చిప్ప గడ్డి—ఇది గడ్డిజాతులలో నొకటి. తేలికగ నుండును. కారము, చేదు గుణములు గల్గి యుండుననియు, క్రిమిరోగము, జంతు వాతము మొదలగు వాతదోషములు, శ్లేష్మము, హృద్రోగముల శమింపజేయు శక్తి దీని కషాయమునకుఁ గలదనియు నందురు.

చిమ్మపూడి అమరేశ్వర కవి—ఆంధ్ర కవులందు పూర్వకవులలో పేర్కొనఁ బడిన వాఁడు. ఈతనిని సుప్రసిద్ధకవిగా అనంతామాత్యకవి, ప్రౌఢకవిమల్లన మొదలగు వారు తమగ్రంథములందు అతని నుతించి పేర్కొని యున్నారు.

ఈతఁడు రచించినది విక్రమసేన మను పద్య కావ్యము. రా. బ. కందుకూరి వీరేశలింగం పంతులుగారు ఈ యమరేశ్వరుని నన్నెచోడుని తరువాతి కాలము ..... నుండి మున్నూటయేబది సంవత్సరములకు ముందనియు, తరువాతనో యుండిన వానినిగ తలంచిరి. ఈగ్రంథమును సరిగా దొరకుట లేదు.

చిరకారి- ఋషి. మేధాతిథి కుమారుఁడు. శాంతిపర్వమున దూరాలోచన మొనర్చు వాఁడని చెప్పఁబడినది.

చిరగడము దుంప చెట్టు— ఇది బాగాళా దుంపలం బోలి యుండునుగాని దానిపై చిన్న చిన్న నారపోచలవంటి వేళ్లుండును. భోజన పదార్థము.

ఇది గురుత్వముగ నుండి ఇంచుక చలవ జేసి శ్లేష్మమును ప్రకోపించును. ఇది కందమూలము దుంపలంత అపథ్యకారి కాదందురు.

చిరంజీవులు — ౧ అశ్వత్థామ, ౨ బలిచక్రవర్తి, ౩ ఆంజనేయుడు, ౪ విభీషణుడు. ౫ కృపాచార్యుడు, ౬ వ్యాసర్షి, ౭. పరశురాముడు వీరిని సప్తచిరంజీవులని యందురు.

చిర్రతలిచెట్టు — ఇందు తెల్లచింతలి, ఎర్రచింతలి, నల్లచింతలి యని మూడు భేదములు కలవు. అన్నియు నొకేగుణమని తెలియుచున్నది. చెక్క చూర్ణముగను రసముతీసియు, కషాయము పెట్టియు వాడుదురు వేడిచేయును. వాతమును శూలరోగమును హరించును

చిరాయువు లేక శతాయువు — అత్రిసంతతి చంద్రవంశక్షత్రియుడు పురూరవ చక్రవర్తి కుమారుడు సోదరులు ఆయువు, శ్రీమంతుడు, ఆవవసుడు, శృతాయువు అనువారలు.

చిర్రాపుంజి — షిల్లాంగ్ నుండి ముప్పదిమూడు మైళ్ల దూరమున నున్నది. ఇది Wettest place in Asia అని చెప్పదగినది. తావున సగటు అంగుళముల వర్షము కురియుచున్నది. ఒక నెలదినము చిర్రాపుంజియందు వర్షించుచున్నదని చెప్పవలయును. ౧౮౬౧ లో ౯౦౫ అంగుళముల వర్షము కురిసినదని లెక్కవేయబడినది. తొల్లి యొకస్థానమై ఖాసి జయంతీ పర్వతసీమలకు ప్రధానస్థానమైయుండెను. వర్షాధిక్యముచే ప్రభుత్వోద్యోగులు కచేరీలు షిల్లాంగునకు మార్పబడియెను. చిర్రాపుంజి కొండలతోత్తుగా పైకిలేచి వర్షపుగాలుల నడ్డుపెట్టుచుండును. ఈ తావుచుట్టు పల్లపుప్రదేశములకు కొండలోయలు కలవు. దట్టముగ పెరిగిన అరణ్యసీమలమయమై గన్పించెడిని. ఎత్తగు తావులనుండి చూచిన పిట్టలు సమతల మగుపడియెడిని. చిర్రాపుంజి వర్షాధిక్యతకు పేరొందినది.

చిరింజి (పప్పు) చెట్టు — వేడి చేయును. దేహపుష్టి, వీర్యపుష్టి జేసి మేహశాంతి గల్గించును. దీనికి కరక్కాయ పిందెలు విరుగుడు.

చిరివేరు చెట్టు — లా. Olden Landia umbellata. ఆంగ్ల. Chayroot plant, Indian madder. దీనిని సిరివేరు అనుటయు గలదు. దీనివేరునందు గాఢమగు రంగుకలదు కాన బట్టలకు రంగువేయుదురు ఈ చెట్టు ఆకులు కోలగనుండి నేలప్రాకునట్లుండునని చెప్పబడినది దీని సమూలరసము లేక కషాయము లేక చూర్ణము శ్లేష్మమును వెడలించి ఉబ్బసపుదగ్గు, కాస, శ్వాస, క్షయరోగముల శాంతింపజేయును జలుబు, సమస్త విషములు, సమస్త చర్మరోగములు నివారించును. ఉబ్బసమునకు దీనిఆకుల నూరించినచూర్ణము గోధుమ పిండియందు చేర్చి రొట్టెలు గాల్చిపెట్టుదురు. చిరివేరు రంగుబట్టలు హేమంత శశిరఋతువులందు అనుకూలముగ నుండుననియు, శ్లేష్మమును, వాతమును అడంచునదనియు జెప్పబడినది.

చిర్రికూరచెట్టు — లా. Amaranthus campeotria. సం. గ్రంధిలః, తండులః. దీనియాకుకూర వేడిచేసి త్రిదోషముల నడంచి ఆకలిని అగ్నిదీప్తిని కల్గించును. దీనిరసము లేక సమూలకషాయము, అందు ముఖ్యముగ వేరు రసము విషరక్తమును శుభ్రపఱచి రక్తపైత్యమును, వాతమును హరించును. తత్వమును మార్చి మూత్రబద్ధము, రసదోషమును, వసనాభి విషమును హరించి ఆకలిని హెచ్చించి నేత్రములకు బలమొసంగునని చెప్పబడినది. చంద్ర చెక్క చూర్ణము, పెరుగు దీనికి విరుగుడులు.

చిరోగ్రాఫీ (Chirography) — వివిధములగు దస్తావేజుల మామూలువిధానమున

ప్రాయు నేర్పు (కళ) అనగా దస్తావేజులను వ్రాయువిధానముల నన్నింటిని ఎఱింగియుండుకళ.

చిరోపోడీ (Chiropody) — కొన్ని శరీరవ్యాధులం గుదుర్చుటకు చేతులకు, కాళ్లకు ఔషధములనంటించి కుదుర్చు వైద్యవిధాన కళ

చిరోమేన్సీ (Chiromancy) లేక (Palmistry) — హస్తసాముద్రికము. దీనిని Palmistry అనియు నందురు. హస్తమునందలి రేఖలుబట్టి ఫలములను, గుణదోషముల నెఱుంగ జేయు కళ.

చిలకతల్లి (బాగానుతల్లి) — ఈరెండు పదములు బుద్ధిమంతురాలగు ఆడపిల్లను హెచ్చరించుటకు ముద్దు మురిపెములతో వాడుచుందురు.

చిల్టన్హండ్రెడ్సు చీపు కనిష్టే బిల్ పదవి—బ్రిటీషు పార్లమెంటు సభ్యులు పదవి. రాజీనామా సాంప్రదాయము చూడుడు.

చిలుక (కూర) చెట్టు-లా Hingtsha repens. ఆంగ్ల Olus plant. సం హిలమోచిక యని కొందఱనెదరు. అగునేని ఇది బ్రహ్మిలో భేదము గావలయును లేక జలబ్రహ్మి యను పేరు గావలయును ఇది సరిగా దెలియ రాకున్నది.

దీని సమూల రసముగాని, కషాయముగాని, సర్వదోషముల హరించుననియు, ఆకలి, బుద్ధి బలపడుననియు, కడుపులోని బల్లలు, జ్వరములు, నివారణమై శరీరత్రాణ బలపడుననియు నందురు. చిలుకకూర చెట్టు తెల్లనిది, ఎఱ్ఱనిది, నల్లనిది యని త్రివిధ భేదములు. అన్నిటికీ గుణమొక్కటియే. కొందఱు దీనిని కూరగ వండి తినెదరని తెలిసెడిని.

చిలుకపలుకులు — చిలుకలు పలుకుట మనతో సంభాషించుట యని కొందఱు తలంచి భ్రమపడుచుందురు పరిశీలించిన నిది భ్రమయెగాని నిజముకానేరదు. చిలుకలు ఒక ధ్వనివంటి ధ్వనిని తాపులను పలుకనేర్చుకొనగలవు ఈశక్తి దానికి మనుష్యులంబోలిన నాలుక జిహ్వేంద్రియ ముండుటవలన గల్గునది గాని మనుష్యులవలె దానికి మేధావయవము లేదు

కాన దానిమాటలు దానికే యర్థముకాకుండ ఇతరులవలెనె పల్కు Imitation పల్కులుగాని సాభిప్రాయాన్వయముం కల మాటలుకానేరవు. కాని చిలుకలు చాల ముదిరిన పైని తాను మాటాడినచో తనకు మంచి యాహారపదార్థముల నిచ్చుదురనియు, ఇతరులు తన మాటలకు వినోదింతురనియు, కొంతవరకు గ్రహింపగలుగును. అట్టిశక్తి తన కలవడిన మాటలనన్నిటింగాని జ్ఞాపకమునకు వచ్చిన గొన్నిటింగాని వచించును అందేమాటలైనను ప్రమాదవశమున కాకతాళన్యాయముగ నొకప్పుడు సందర్భానుసార వచనము లగునేని చిలుకమాటలకర్థయుక్తమని తలంచి ఎన్నోగింతురు.

చిల్లికుండలో నీళ్లు నింపడము యిల్లంతాకారడానికిగాని కుండ నిండడమునకు గాదు — ఆంధ్రలోకోక్తి.

చిల్లిగవ్వను వెతకబోయిన తరి చింతామణిజీవరత్నముదొరకినట్లు- ఆంధ్రలోకోక్తి.

చిలుక ద్వాదశి-కార్తీక శుద్ధ ద్వాదశి క్షీరాబ్ధి ద్వాదశి చూడుడు. పండుగలు చూడుడు. యోగీశ్వర ద్వాదశి చూడుడు.

చీకటికొన్నాళ్లు వెన్నెలకొన్నాళ్లు- ఆంధ్ర లోకోక్తి.

చీకటి మ్రాను — తమాలవృక్షము చూడుడు.

చీకటిలో జీవరత్నపరీక్ష — ఆంధ్ర లోకోక్తి.

చీట్ల పేక ఆట (Playing Cards)— ఆంధ్రదేశమున చీట్లపేకఆట తెలియనివారు చాల అరుదు. పేకకట్టయందు గల ముఖ్యలక్షణము ఇవి నాల్గు తెగలుగ నెగకు పదమూడు పేకలు గల్గియుండును ఇస్పేటు (Spade), కిలావరు (Club) నల్ల రంగు తెగలును, కల్లావరు నుస్తు లుగల్గియు. డైమాను (Diamond) ఆటీను (Heart) రెండు తెగలు, ఎర్రరంగు గుర్తు లు గల్గియు నాల్గు తెగలుగ నుండును. తెగయందుగల పదమూడుముక్కలలో రాజు (King), రాణి (Queen), జాకీ (Jack or knane) అనుబడు పేకలును, పది, తొమ్మిది, ఎనిమిది, ఏడు, ఆరు, ఐదు, నాల్గు, మూడు, రెండు, ఒకటి గుర్తులుగల పేకలుగలసి పదమూడు పేకలుగల ...ఒక గుర్తుగల పేకను ఆసు (Ace) అనియు ... ఇవి అన్నియెక్కువ ... అంగా ... ఎక్కువ ...

పేకలాటను గూర్చిన ఆంధ్రవాఙ్మయమునందే ప్రారంభమై క్రీ. శ. పదునాల్గవ శతాబ్ద మధ్య కాలమున ఐరోపాదేశములోనికిం గూడ చేర్చం బడినదని వాడుకగలదు. పేకలను అనేక పేర లతో ననేకవిధములుగ నాడుదురు బ్రిడ్జి ఆట యనియు, వేలం ముక్కాట నాల్గు ఆటయనియు (Auction Bridge) ...కమటయనియు, విష్టు (Whist) ఆట యనియు. మానాపు (రన్నారు) ఆటయనియు, ఎత్తుళ్లు, అడ్డాట, ఐను మూడు రెండుపల్లాట, లండన్ ఆసు, లిటరేచరు, తమలపాకు ఆట, క్లియరెన్సు ఆట, నోట్రంపు ఆట, కోడిగ పక్షి ఆట (దీనినే రహితాస్ ఆట) మొదలగు విధాలముల ఆటలెన్నియోకలవు.

చీనా తురుష్కస్థానము (Eastern Turkistan) ఇది టిబెట్టుదేశమునకు వాయువ్య దిశగానున్న తురుష్కస్థానభాగము తియనుషా నుకు దక్షిణమున నున్నది ఇదియొక గొప్ప పీఠ భూమి తూర్పువైపు తప్ప తక్కిన దిశలందు ఎత్తగు పర్వతములచేం జుట్టంబడినది. ఈదేశపు వర్తకమంతయు కార్వానాపై నడచుచుండును. దేశమున యార్కండుపురము కాష్గారుపురము వర్తకస్థానములు.

ఒకప్పుడు యాకూబ్బేగను మహమ్మదీయుడు కొంతమందిగ ...దేశాదుజనులం గూర్చుకొని హఠాత్తుగా చీనాయుద్యోగులపైంబడి మడియించి తాను ప్రభువునని కొంతకాలము దీనినేలి తాను సుల్తానునని ప్రకటించుకొను యదనున చంపి వేయంబడియెను. దేశము ...గ చీనావారి రాజ్యమునందే చేరి వారిచే పరిపాలింపంబడు చున్నది. (తురుష్కస్థానము చూడుడు.)

చీనాదేశపు గొప్ప గోడ — (Great wall of China) ఇది మధ్యకాలము లందు ప్రపంచమందలి గొప్ప వింతలలో నొకటిగ నెన్నంబడినది పొడవు ౧౫౦౦ మైళ్లనియు, దీనియందలి Loops మఱియొక వేయిమైళ్లుండు ననియు, ఇరువదియైదు వేల కావలిగోపురము లుండెననియు చెప్పంబడినది. క్రీ. పూ. మూడవ శతాబ్దాంతకాలమున, ట్సిన్ భూపతియగు షిన్ చొంగు చక్రవర్తి దీని నిర్మింపజేసెనట. ఆయనకు షీహ్వాంగ్‌టీ యని వాడుకపేరుండెనట. ఉత్తరదిశనుండి వచ్చు దోపిడిగాండ్రగు తార్తా

ఱులనుండి తన దేశమును రక్షించుటకు దీనిం గట్టించెనట. ఇప్పుడు పాడగుచున్నను ఎక్కువ భాగము బలవత్తరమై నిలచియేయున్నది.

చీనాదేశపు ప్రభుత్వము - ఆసియా ఖండములోని ప్రజాప్రభుత్వదేశము. నలుబది రెండులక్షల తొంబదియేడు వేల చతురపు మైళ్లు వైశాల్యమనియు, నలుబదియొక కోటి నలుబది లక్షల పదునొకండు వేల ఆరువందల జనసంఖ్య యనియుం జెప్పంబడినది.

చీనాదేశపు సామెతలు — అమ్ముట మనస్సులో నుంచుకొని ఆవస్తువును బేరమాడవలెను. ఆపదలగాధములు సంతోషము చాల మెరక. ఆలస్యంగా చేసేదే అంతమైనపని. ఇరుగు పొరుగులం జూచుకొని ఇంటిలో కాపురము చెయ్యవలెను. ఎలుగుబంటి నల్లగానున్నదని కాకి వెక్కిరించినదట. ఏసూదికీ రెండు మొనలుండవు. ఒక కుక్క దేనినో చూచి యఱస్తే తక్కిన కుక్కలు దాన్ని చూచి అఱవడం ఆరంభిస్తవి. కడవెళ్ళయినా భూమిలో మిగిలితే గతికి చిగర్చక మానదు. కనకమే మంచిదైతే కాల్చుకు నెరుస్తుందా? కట్టుగంట కంగున మ్రోగది కాదు. కష్టపడి సంపాదిస్తూంటే కమ్మునిండా తింటూ ఘనంగా బ్రతకవచ్చును. కాగితము, కలము, సిరా కూడ ఖడ్గమువంటి ఆయుధములే నని నమ్ము. గొప్పమాటలు గోడలు దాటవుగాని, చెడ్డ వార్తలు జగమంతా ప్రాకుతవి. చంద్రునికి గుండ్రదనము, జలదము (మేఘము) లకు స్థిర నివాసము ఎంతకాలముండునవి? చమురులేని దీపములోనివత్తి చరచర కాలిపోతుంది. చవకగా దొరికేవి మంచివవుతాయా? మంచివి చవకగా దొరకుతాయా? దారుతెలిసినవాడు దూరం తిరగడు. నవ్వుముఖంలేనివాడు అంగడికి అర్హుడు కాడు. నావలందేల్చేదీనీరే ముంచేదినీరే. నోరు తెరవడంకంటె చెవులు తెరవడం శతధా మేలు. పటాలములంపెంచుట పగవారిగుడ్ల కప్పజెప్పుటకే. పుట్టనివారు చచ్చినవారు పుణ్యపురుషులన్నట్లు. పెద్ద కెరటములవెనక చిన్న కెరటముల వలె పెద్దవారివెనక చిన్నవారు ముందుకు వచ్చుచుందురు. పెద్దచెట్లకు సుడిగాలి పెనుభూతము. మనతప్పు లితరులవలన మనమెఱుగుట సుకరము. ముసలితనమువలను చగావుకుంటున్నా ముగిపనదశ లేము. మూగవు అంగడులలో బేరమాడి ధనకనుక్కుంటే మూఢుడైనా మోసపోడు. మేఘములు చెదరిపోయినా వర్షపునీరు నిలిచియే యుండును. సేవకు లింటిలో లేనట్లైతే చేసేపను లుండిపోవుట తప్పనిదే.

చీనాదేశము (China Proper) — ఆసియాఖండమున చీనామహారాజ్యములోని యొక దేశము. బహుశః ఇండియాదేశమంత వైశాల్యముగలదనియు, అంతకన్న జనాభా యెక్కువ యున్నదనియు తలంపబడుచున్నది. దేశము పర్వతములలోయలు కొండలమయమై, ఎక్కువ భాగము వ్యవసాయముక్రింద నున్న దేశము. దేశము పశ్చిమమునకు ఏటవాలుగ నుండును. పర్వతశిఖరము లెప్పుడు మంచుతోఁ గప్పబడి యుండునవి. ఉత్తరమున పెల్లింగుపర్వతములు, నాన్లింగుపర్వతములు దక్షిణమునను గల ముఖ్యమగు పర్వతపఙ్క్తులు. చీనాదేశమున పెద్దనదియగు గాంగ్సీ లేక, యాంగ్సికియాంగునది పూర్వవాహినియై యెల్లోసముద్రమున సంగమించును. హోయాంగ్హోనది అనేకసారులు తనప్రవాహమును మార్చుచు, తనవఱదముంపులచే దేశమునకుం గొప్పనష్టములం గల్గించుచున్నది. ఇప్పుడు పేఛిల్ సంయుక్తాగ్రగుడమున సంగమించుచున్నది. దీనిని చీనావారు చీనావారి దుఃఖప్రవాహ మనియెదరు.

పీహోనది (తెల్లనది) ఉత్తరమునకుం జని అవియు పిఖిల్ సంయుక్తాగ్రగుడమునంకుం జేసు కొనుచున్నని దక్షిణమున కేంటన్నది కలదు. పీకిన్నది మొదలు యాంగ్సెనదివఱకు ఒక పెద్ద కాలువ త్రవ్వంబడినది కలదు అది ౨౦౦ మైళ్ల పొడవు గలది. ఇది ప్రపంచమున నెక్కువ పొడవైన కాల్వయనవచ్చు. చీనాప్రజలు విస్తారము మంది పడవలయందే నగరులపైంగాని, కాలువలందుగాని, సముద్రముననుగాని జీవించుచుండువారని సామెతగా చెప్పుట సుప్రసిద్ధము

ఉత్తరసీమలందు చలి యధికము దక్షిణ భాగములు వేడిగానుండును ఎట్లున్నను శీతోష్ణములు చూచుచు అధికములుగనే యుండును దేశము North Temperate zone నందు ఉండుటచే ఈశీతోష్ణస్థితులు స్పష్టములుగనే తెలియును. ఎట్లైనను దక్షిణమున ఉష్ణాధిక్యతయు, అప్పుడప్పుడు సంభవించు సుడిగాలి, తుపానులును, దేశమున ముఖ్యముగ చెప్పదగినవి ఉత్తరమున శీతలాధిక్యముచే పీహోనది యేట మూండు నెలలు మంచుగా బిగిసిపోయి యుండును.

చీనాదేశమున రాక్షసబొగ్గుగనులు విశేషముకలవు. ఒక్కతావున రాక్షసబొగ్గుగన్న ప్రదేశ మొకటి ౨౦,౦౦౦ చతురపుమైళ్లది కలదని చెప్పంబడినది. ఇది ప్రపంచమున పెద్దరాక్షసబొగ్గు ప్రదేశము కాయోలిన్ అను పేరుగల చీనామన్ను (China clay) చీనా సామానుచేయ నుపయోగించునట్టి చాల విలువగల గనులు కలవు రాగిగనులును, జింకు (తుత్తనాగము) గనులు, పాదరసము గనులు పశ్చిమపు కొండలందు సమృద్ధిగ నున్నవి. ఇనుపగనులు దేశమున విస్తారముగ నిదివరకే కలవు. ధాన్యము, తేయాకు దేశమున ముఖ్యమైన పంటలు, పత్తి, చెఱకు, నీలిమందు, దక్షిణమునను; గోధుములు, బార్లీధాన్యము, జొన్నలు, ఉత్తరముననను కొంతవఱకు పైరుచేయంబడుచున్నవి. భూమి సారవంతమై జలముగల్గియుంట, పంటలు జనబాహుళ్యమునకు సమృద్ధియనిపించుగాని లోపముండదు. వెదురు దేశమంతటను సమృద్ధిగ గల్గి మిగుల నుపయోగించుచున్నది. చీనాదేశపు కాగితములు వెదురుతోనే చేయంబడుచుండునవి. క్రొవ్వొత్తులకు క్రొవ్వును, కర్పూరపు చెట్లనుండి కర్పూరమును విస్తారముగ దేశమున చేయంబడుచున్నవి. చీనాదేశము ఎక్కువ వ్యవసాయదేశమగుట అడవి మృగములు నశించిపోయినవి. పందులు, చేపలు ఆహారపదార్థములు విస్తారము పెంచంబడుచున్నవి గుఱ్ఱములు చాలతక్కువ. పశువులును సమృద్ధిగలేవు. బంగారుచేపలు, వెండిచేపలు, (Gold fish, Silver fish) ఈదేశము మాతృస్థానముగగలవియె. చీనావారు మంగోలియా జాతి తెగవారు, మంగోలియా తెగవారైయున్నారు. గట్టివారు, బుద్ధిసూక్ష్మత, పని పాటలందు ఓపిక శ్రద్ధకలిగి నిమగలవారు. పొదుపు, మితవ్యయములుగల్గి, తృప్తితో మెలంగువారు పూర్వాచారపరులు

చీనాభాష Monosyllabic భాషగ చెప్పంబడినది. అనగా ఒక ఉచ్చారణయందొకతటి నుచ్చరించదగిన మాటలుగల్గినది. కాని ఉచ్చారణలు, మిశ్రమ ఉచ్చారణల మయమైయుండును. ఇతర భాషలందువలె వీరిభాషయందు పెద్దమాటలు స్వతంత్రముగ నర్థమిచ్చునవి యుండక మాటల సంపుటుల వాక్యములుగనుండును. మఱియు నీ భాష నిలువునా పఙ్క్తులనువ్రాయుదురు. చీనావారాదికాలముననే విస్తారము నాగరికులైరి. అచ్చుయంత్రములు, కాగితములు యూరోపుదేశముల కెఱుకంబడనికాలముననే వాడుచుండిరి. మేరినర్సు కంపసు (దిక్కులజూపుయంత్రము) ను కనిపెట్టి

చేసినది చీనావారే. విద్యాధికులు వీరియందు కలరు. ఏనను పనిపాటులంజేయుటకు ఇతరజాతులవలె లజ్జపడి తమగౌరవమునకు తక్కువయని తలంచరు. ప్రభుత్వ మిటీవల రిపబ్లికుగా జేయంబడినది. వెనుకటి ప్రభుకుటుంబము మంచూ జాతివారుగ నుండిరి. వెనుక Great Wall of China ఈదేశముననే నిర్మింపఁబడినది (చూడుఁడు)

శ్రీ శ. ౧౮౯౪ లో చీనా జపానులకు కలహము లుకల్గి ఫార్మోజా ద్వీపమును, పెస్కాడోర్సు దీవులను, జపానువారిచేతంబడెను పిదప మరి కొన్నిదీవులు, భూములు, ఇంగ్లాండు, జర్మనీ, ఫ్రాన్సుల పాలయ్యెను. రష్యాఈదేశముపైకి న్నువైచి యుండినట్లుండెను. శ్రీ శ. ౧౯౦౨ లో వర్తకపురేవులందతికి తెరువంబడియెను. చీనావారు బౌద్ధమతస్థులు. కంఫ్యూటస్సు మతమీ దేశముననే జనించినది (కంఫ్యూటస్సు మతము చూడుఁడు). పట్టునేతపని పోర్సిలెయిన్సామానులు చేతపని, లక్కసామాను పూతపని (Lucquered ware work) వీరిచేయని చెప్పవచ్చును. ప్రపంచమున అచ్చులనేర్పునందు వీరిని మించినవారు లేరందురు. చీనాదేశము పరిపాలనకు పదునెన్మిది ప్రోవిన్సులుగా జేయంబడినది

పీకిన్ నగరము దేశమున ముఖ్యపట్టణము. పీకిన్ననిన ఉత్తరపు రాజస్థానమని యర్థము. పీహోహో నదీతీరమున ఏమలక్షలు జనాభా యనెదరు. ఇది తార్తారు నగరము, చీనానగరమునను రెండు పురములుగ నున్నది. తార్తారు నగరముననె తొల్లింట రాజనివాస భవనములు, ఉద్యానవనములు ఉండెను. తొల్లింట నిది చీనారాజ్యమున కంతకు రాజధానిగ నుండిన నగరము. వర్తకస్థలము. దీనికి పియిహోనదీతీరముననయున్న టీన్సిన్పురము రేవు స్థానము. ఇందు లక్షజనులు కలరు టీన్సినను ఆగ్నేయమున కడనేయున్న చిఫూపురము వర్తకస్థానము

హాంకోనగరము- ఇది యాంగ్సీనదిపై నున్న రేవుపట్టణము. గొప్ప వర్తకస్థలము సముద్రమున నడచు ఓడలు ఇచ్చటికి నదియానురాగల లోతున్నది గాన నిచటకు వచ్చును. ఇచటికి సముద్రమేడు వందల మైళ్ళుండును. హానునది యాంగ్సీనదిలో నీ పురముకడనే సంగమించును హానునదికిని, యాంగ్సీనదికిని నడుమ సంగమము కడ హిహెయోన్యాంగుపురము కలదు అదియు వర్తకస్థానమే. హాన్యాంగనిన సంగమమనియర్థము. హాంకోనగరము కెనరుగనే యాంగ్సీనది కవ్వలి తీరమున వూచాగనంబడు పెద్ద పట్టణముకలదు. అదియు వర్తకమునడచు తావుగనే యున్నది. యాంగ్సీనదియందు ముఖద్వారమునుండి వెయ్యి మైళ్లవరకు ఓడలు నడచును. అట ఇచ్ఛాంగను పురమున్నది.

షాంగ్హై నగరము- విదేశవర్తకస్థానము. ఐరోపా వర్తకు లిట విశేషముగ గలరు. నాల్గు లక్షల జనులుగల వర్తకస్థానము

నాన్కింగుపురము- ఇది తొల్లింటి చీనా మహారాజ్యపు రాజధానిగ నుండినది. నాన్కింగనిన దక్షిణరాజస్థానమని యర్థము బట్టలనేత అధికమై చేరందియున్నది

కేంటను పురము- దక్షిణముగా నున్నది. వర్తకస్థలము. విదేశవర్తకమిట నధికము. ఆంగ్ల వర్తకులున్న తావు. ఇది కేంటనునదీ ముఖద్వారమున నున్న పురము. తేయాకు వర్తక మిట యధికము.

ఇంకను అమోయిపురము, ఫూచౌపురము (ఇది ఫార్మోజాద్వీపమున కెదురుగ నున్నది), నింగ్పోపురము (ఇది చూసాన్ద్వీపమున కెదురుగ నున్నది, ఇట పట్టువర్తక మధికము),

కేంటన్ పురమునకు తూర్పుగానున్న స్వాటోపురమును రేవుపట్టణములు వర్తకస్థానములునై యున్నవి.

మాకావోద్వీపము- పోర్చుగీసువారిది. హాంకాంగ్ ద్వీపము బ్రిటిషువారిది. ఇవి కాంటన్ పురమునకు దక్షిణముగానున్నవి. షాంఘైజపానువారికి [illegible] యున్నది.

క్రీ. శ. [illegible] లో [illegible] అనుబడు ప్రదేశము బ్రిటిషువారికి కిచ్చివేసిరి. [illegible] లో [illegible] ప్రదేశము [illegible] తూర్పు [illegible] ప్రదేశము బ్రిటిషువారికి [illegible] భాగము [illegible] యిచ్చినది.

చీనాబాదము— [illegible]

చీనా-మహాచీనాదేశము— ఇప్పుడు ఆంగ్లులచే China అని పిలువబడుచున్న మహారాజ్యము మన ప్రాచీన గ్రంథములలో మహాచీనా యను పేరుతో [illegible] పేరుగల [illegible] క్రైస్తవ [illegible] చీనావారు. [illegible] భారతదేశ బౌద్ధమత [illegible] మహాచీనా కేగిరని చెప్పబడినది. క్రీ. శ. [illegible] వ సంవత్సరమని లెక్కింప [illegible] నాల్గవ శతాబ్దకాలమున బౌద్ధమతము దేశము నలుదు వ్యాపించె క్రీ. శ. 3?? సంవత్సరమున అప్పటి చక్రవర్తి యగు హియాన్ వు [illegible] బౌద్ధదేవాలయమును కట్టించెనట.

చీనా మహారాజ్యము — ఆసియా ఖండమున నున్న గొప్పరాజ్యము. ఉత్తరమున సైబీరియాదేశము, తూర్పున పసిఫిక్కు మహాసముద్రము కొరియాదేశము. దక్షిణమున ఇండో చైనీస్పెనిన్సులా ఇండియాదేశము. పశ్చిమమున టర్కిస్థానము ఎల్లలుగా గలది నలుబదినాలుగు లక్షల చతురపుమైళ్ల వైశాల్యమని చెప్పబడినది. ర,౦౦౦ లక్షల జనాభా అంచనా వేయబడినది. [illegible] సామ్రాజ్యమైయుండి ఇటీవల రిపబ్లికుగా చేయబడినది. ఇందు చీనాదేశము, మంచూరియా, మంగోలియా, టిబెట్టు, తూర్పు టర్కిస్థానములును చేరియున్న(మహారాజ్యము మాటుకు).

చీపురుపుల్లల (దుబ్బు) చెట్టు
ఆంగ్ల Broom Grass — దీనిపుల్లలు గట్టిగ నుండి కడచు కుంచె గట్టి యుండుటచేత కట్టలుగకట్టి కసవు, తుక్కు, చిమ్ముటకు ఇండ్లయందుపయోగింతురు. దానికి చీపురుకట్ట యని వాడుదురు సంస్కృతమున సమ్మార్జని యనిపేరు. దీనివేరు (రసము) నానా విషముల నివారించు గుణముకలదని చీపురు పుల్లలాకేసి విప్పి కట్టుదురు. చీపురుజాతి యందు కొండచీపురు అని పేరుగల బలమగు పుల్లలుగలది కలదు. దానిపుల్లలు ఎక్కువవలముగ నుండి కసవుడు కుంచె కొంత మృదుత్వముగ [illegible] మామూలు దేశవాళీ చీపురుకడ్డంపు ముల్లేసవు. దీనిని కట్టలుగకట్టి ఇండ్లూడ్చుకొన నుపయోగింతురు. దీనివేళ్ల రసము లేక కషాయము అజీర్తిరోగము, కాస, మేహవాతము, విషూచిరోగము, [illegible], వ్యాధిరోగము వీనికి నిదానించి నివారించుచున్నారు.

చీమగంగాయాత్ర – చాల ఆలస్యముని తెల్పుటకు వాడుసామెత.

చీమలు — చీమలు సర్వసాధారణముగ సందర్శింపగల [illegible]వులు. వీటియందు ౨,౦౦౦ జాతులు కలవని చెప్పబడినది. రెక్కలు గల చీమలు వీటికి అధిపతులు. రెక్కలుగల చీమల యాదేశముమేరకు తక్కినవి పనిచేయుచుండును. పరిశీలనల వలన చీమలందు బానిసత్వపు

చీమలు కూడ కలవని తెలియుచున్నది. చీమ లంత పట్టుదలయు, శ్రద్ధ, బాధ్యత మెండు. తెల్లజాతి చీమలను చెదయందురు. ఎఱ్ఱజాతికి పుల్లెలందురు. నల్లచీమలు పెద్దవి. చలిచీమలను వేతోకజాతి పిరికిజాతి చీమలందురు చచ్చినవాటి మాంసముందినివేయు ఆచారముకలదని చెప్ప బడినది.

చీలకుల గోత్రము — శిలకుల చూడుడు.

చుంబనములు — కామశాస్త్రము చూడుడు.

చుక్కినది — ఛతూద్రీనది చూడుడు.

చుట్టములకు దూరము, నీటికి చేరువ చాలా శ్రేయస్కరము — ఆంధ్రలోకోక్తి.

చునార (దుర్గము) పురము — కొల్లింటి చరణాద్రి పర్వతముకడ నున్న చునార్‌పురము.

చుటియానాగపూర — ఝూర ఖండదేశము చూడుడు, ఛోటానాగపూర్ చూడుడు.

చూడచుట్టము (మొక్కదైవము లేనట్లు — (దీనావస్థయనిభావము). ఆంధ్ర లోకోక్తి.

చూడచుంచు, చేసేవిపందికొక్కు చేష్టలు — ఆంధ్రలోకోక్తి.

చూడగా చూడగా గుఱ్ఱం గాడిదగా మారినదట - ఆంధ్రలోకోక్తి.

చూళి-ఋషి. బ్రహ్మదత్తుని తండ్రి. (కన్యా కుబ్జము చూడుడు).

చూళిక భాష — పైశాచికభాషలోని భేదము. అష్టభాషలలో నొకటి. (భాష ఎన్నివిధములు చూడుడు).

చూళికాపైశాచి భాష — షట్ప్రాకృతభాషలలో నొకటి. (ప్రాకృత భేదములు చూడుడు).

చెంగల్పట్టు జిల్లా— ఆంధ్రదేశము లోను, అరవదేశములోనున్న జిల్లా. కాంచీపురము పెద్ద పట్టణము, గొప్ప క్షేత్రముపై యున్నది. చెంగల్పట్టు న్యాయస్థానములున్న తావు. (సైదాపేట చెన్నపట్టణముకసనే యున్నది). కలెక్టరున్న తావు. తిరుకషికుంద్రము (పక్షితీర్థము) సుప్రసిద్ధ క్షేత్రము. పల్లవరము, సెంటు తామస్మౌంటు చెన్నపురియొక్క సైన్యస్థానములు. పులికట్టు సరస్సుతీరమందున్న పులికట్టు చదురంగపట్నము (పూర్వము డచ్చివారిది), పొన్నేరి (మహావలిపురము) యితరపట్టణములు దీనిని సెవెన్ పెగోడాసు అనుచున్నారు.

చెంగలికోష్టు చెట్టు (చెంగల్వకోష్టు)-లా Aplotaxis auriculata అనియు Sausseerea lippa ఆంగ్ల Costus సం. కుష్ఠః, పాకజా, పాకలం, హారిభద్రకం, హారిభవ్యకమ్ దీనికి చెంగలికోష్టనియు, చెంగల్వకోష్టనియు, కోష్టనియు కూడ వాడుకపేర్లుకలవు దీనివేరును జెంగల్వకోష్టని యందురు. చూర్ణము లేక కషాయము ఇంచుక సుగంధముతో నుండి వేడిచేసి త్రిదోషములను హరించును. ధాతుపుష్టి, వాతముజేసి, దోషజ్వరము (Typhus fever) పై చక్కగ పనిజేయును. మఱియు గుల్మ, జ్వరములు, ద్రగు (దురదలు), మూలవ్యాధి, విషదోషము, విసర్పి వీటి నడంచును.

చెకుముకిరాయి— దీని నిమ్మపబిళ్లతో కొట్టిన నిప్పురవ్వలుకల్గి ఎగురును. చెకుముకిరాయి చాల గట్టిరాయి గాన నినుముతో సంఘట్టనమున రాపిడిదెబ్బకొయొక్క వడి ఇనుమునం దగ్నిగామారి యట్లు వెడలుచుండునని కనిపెట్టంబడినది. కాలినదారముల గుంపును దీనికడకుం జేర్చి అందాయగ్ని పడంజేసి దానిని చుట్ట కాల్చుట మొదలుగాఁగల పనులకు ఆదికాలము నుండియు నుపయోగించుచున్నారు. అగ్గిపుల్లలు లేనికాలమున దీనివాడుక యధికముగ నుండెను.

చెక్కు (Cheque) — పద్ధతుల మేరకు చెక్కు అనగా Bill of exchange అని భావము. తనిఖీచేయఁబడిన లెక్కయని యర్థము బాంకి లేక ప్రొజకీలగుండా సొమ్ము ఒకరినుండి ఇంకొకరి వశమగును.

చెక్ లేక చెక్కు-Cheque (వాణిజ్య సంబంధపరిభాషాపదము)-Chequeలో వివరింపబడిన సొమ్మును వివరింపబడిన ఆసామీకి గాని అతనిఆర్డరు పొందినవారికిగాని యిమ్మని ఒక Banker పైకి వ్రాసిన ఒక Order పత్రము. ఇట్టి చెక్కుపై ఏమూలవాటమున "& Co." అని వ్రాసినదానిని Crossed Cheque అనియెదరు. ఇవి రెండువిధములు. ఊరకనే & Co. అని వ్రాయఁబడినది General Crossed Cheque అనియు, ఫలానాబాంకి అని వివరించి & Co. వ్రాసిన Special Crossed Cheque అనియు నందురు. Crossed Cheque ఒక బాంకివారిద్వారా వసూలు కాబడవలయుంగాని అన్యత్రా వీలుండదు. వివరింపఁబడిన సొమ్మును యిది తెచ్చువానికి Bearer యిమ్మని వ్రాసిన చెక్కులకు Cheque to bearer అని పేరు.

చెట్టు ఎక్కించి నిచ్చెన తీసివేస్సే మహోత్ముఁడు — ఆంధ్రలోకో క్తి.

చెట్టు చెడేకాలమునకు కుక్కమూతిపిందెలు — ఆంధ్రలోకో క్తి.

చెట్టునరికి వెనవేసుకొన్నట్లు— ఆంధ్రలోకో క్తి.

చెట్టు నాటినవాఁడు నీరు పోయఁడా? — ఆంధ్రలోకో క్తి.

చెట్టు ముందా విత్తు ముందా?— (లోకమునకు గల్గినది అని భావము.) ఇది తేలని మొండివాదమని భావము.

చెళ్ళెక్కు చేపలు — సింహళద్వీపపు తూర్పుతీరమున, ఒకతంపరయందలి ద్వీపమునం దున్న బట్టికాలోవాపుర పరిసరసీమలందు ఈజాతి చేపలు కలవనియు, అవి ప్రాకుకొనుచు నీటినుండి వెడలివచ్చి పరిసరములనున్న రాళ్ళపైకి చెట్లపైకి నెగ్రాకుననియు, చెప్పంబడినది. ఆంధ్రమున చేపలు చెట్టెక్కినవను ఉక్తిని వాడుచుందురు.

చెట్టై వంగనిది మ్రానై వంగునా? — ఆంధ్రలోకోక్తి.

చెట్లకొమ్మలు - చెట్లు తమయాకుల గుండా సూర్యరస్మి సహాయమున Carbon Dioxide అనంబడు వాయువును పీల్చుకొనవలసియుండును. కాన ఆరోగ్యకరమగు వృక్షము తనకు వలసినంత కార్బనువాయువును గైకొనుటకు తనబలమునకు వీలగునన్ని యాకులను గల్గించుకొనుచుండును. ఈయాకు లన్నియు కొమ్మలయం దుండుంగాన నాకొమ్మలను వీలగునంత యెక్కువయెండయుం డుండునటుల వ్యాపించుటకు వలయుతావులం గల్గించుకొనునని తేలుచున్నది. ఇది నైసర్గికముగ గల్గియుండవలసినస్థితి.

ఇంక గాలివాటులు, రోగములు, ఆటంకములు మొదలగువాటికి లోబడియే ఈపరిస్థితులు చెట్టులకుం గల్గుచుండునని తలంపవలయును. వేర్వేఱు జాతులచెట్లకు వేర్వేఱు విధానముల కొమ్మలుంటగాని, కొమ్మలేలేకుంటగాని స్వతస్సిద్ధస్వభావమై యుండును. ఏది ఎట్లున్నను ఆకులు ఎండ వీలగునంతపూర్తిగ ననుభవింపం వీలగునట్లుండుట దీని ప్రధానధర్మముగ తలంప [illegible]

చెడిపోయినవానికిచ్చినగోవును దానమిచ్చినట్లు — ఆంధ్రలోకోక్తి.

చెడి స్నేహితునింటికి జేరవచ్చుం గాని చెల్లెలింటికి చేరరాదన్నట్లు — ఆంధ్రలోకోక్తి.

చెడుబాద్వీపము — లోవను బర్మాదేశము చూడుడు.

చెన్నమరాజు చెన్నమరాజు కవి — ఆంధ్రకవులలో మధ్యకవులందు పరిగణింపంబడినవాండు. నందవరీక నియోగి బ్రాహ్మణుండు, ఆత్రేయసగోత్రము, తండ్రి శేషయామాత్యుండు. కవి పెమ్మసాని తిమ్మరాజున కాశ్రితుండు. తిమ్మరాజు ఆర్వీటిశ్రీరంగరాయులకడను, పిదప వేంకటపతిరాయులకడ మంత్రిగ నుండినవాండు. కవియొక్క ముత్తాత లక్ష్మీపతి. శ్రీనాథమహాకవి శిష్యుండని చెప్పుకొనెను.

రచించినది చారుచంద్రోదయ మను ప్రబంధము. ఈతని కాలము క్రీ. శ. ౧౫౭౪-౧౬౧౪ మధ్యనని తేలుచున్నది.

చెన్నరాజధాని రాజ్యము — దీనిని చెన్నపురిరాజధానియనియు, ఆంగ్లభాషయందు మద్రాసుప్రెసిడెన్సీయనియు, ప్రభుత్వోద్యోగులు ప్రెసిడెన్సి ఆఫ్ పోర్టుసెయింటు జార్జియనియు నాడుచున్నారు. ఇండియాదేశమునకుం దక్షిణపుకడనున్న దేశము. ఇందు ఆంధ్రదేశము, అరవదేశము, కన్నడదేశము, మలయాళదేశముచు భాగములుగ కల్పంబడినవి. వైశాల్యము ౧౪౧,౦౦౦ అని చెప్పంబడినది. సముద్రతీరపు పొడవు ౧,౮౦౦ మైళ్లుండునని చెప్పుచున్నారు. ఇందు కొంతభాగము దక్కన్పీఠభూమియందుగూడ కలసియున్నది. తూర్పుకనుమలు పడమటకనుములు (పూర్వాచల, సహ్యాచలములు), ముఖ్యపర్వతములు. ఇవి దక్షిణమున పళనికొండలయందు

కలియును. అందే ఉదకమండలమను సుప్రసిద్ధ సమశీతోష్ణప్రదేశము కలదు. ఆపర్వతమునకు నీలగిరియని ప్రత్యేకనామము కలదు. ఇట్లే వీటి వేర్వేఱుశాఖలకు వేర్వేఱు నామములు కలవు. గంజాముమండలములోని మహేంద్రగిరి విశాఖపట్టణముకడనున్న సింహాద్రి (సింహాచలపర్వతము), కృష్ణామండలములోని శోభనాచలము, బెజవాడకడనున్న ఇంద్రకీలాద్రి, నెల్లూరుమండలములోని యాదగిరి, చిత్తూరుమండలములోని శేషాద్రి, కర్నూలుమండలములోని శ్రీశైలము (పర్వతము), వేలూరుమండలములోని అరుణాచలము, చెంగల్పట్టుజిల్లాలోని వేదగిరి, సేటు ఘామాసుమారుగా, సేలముజిల్లాలోని శివరాయకొండలు, తంజావూరుజిల్లాలోని తీర్థమలై, తిరువాన్కూరురాజ్యములోని పూనమలై, మధురకడనున్న యానమలై మొదలగు ప్రత్యేకప్రత్యేక నామములు లెక్కకు మిక్కిలి దేశమున కలవు. వీటియందలి శిఖరములకును ఇట్టిపేళ్లే కలవుగాని అంతగా చెప్పందగిన ఎత్తుగల శిఖరములు దేశమున లేవు.

మహేంద్రతనయానది, వంశధారానది, నాగావళి (తొల్లింటి లాంగుల్యానది) శారదానది, వరాహానది, గోదావరీనది, కృష్ణవేణీనది, ఉత్తరసర్కారులందు ప్రవహించుచు సస్యానుకూల పరిస్థితులం గల్గించుచున్నవి. ఉత్తరపినాకిని (పెన్న), పాలేరు, దక్షిణపినాకినీ, కావేరీనది, తామ్రపర్ణీనది, తుంగభద్రా నదులు రాజ్యమున ముఖ్యములగు నదులు.

మహేంద్రగిరియం దుత్పన్నమైన కతన, మహేంద్రతనయానది పేరొందినది. వంశారణ్య సంజాతయగుట వంశధార పేరొందినది. లాంగలి (నాగలి) నుండి లాంగుల్యయు, తెల్లనినీటగల్గి పాలేరును, కవేరుండను ఋష్యాశ్రమ సంజాతయగుట కావేరియును, ఎఱ్ఱభూములగుండా నడచుచు తామ్రపర్ణియు, తుంగానది భద్రానదులు కలసిన సంయుక్తప్రవాహాయగుట తుంగభద్రయు పేరందియున్నవి. భవాని, అమరావతీనదులు కావేరియందు సంగమించు ఉపనదులు. కృష్ణావేణీనదులు కలసి కృష్ణవేణియైనది. (ఇండియా దేశము చూడుడు). పశ్చిమసముద్రతీరములందు ౧౫౦ అంగుళములును, తూర్పు సముద్రతీరములందు ౪౦ అంగుళములవరకును, పీఠభూమియగు, కడప, కర్నూలు, బళ్లారి మండలములందు ౩౦ అంగుళములును ఏటేట వర్షించును

ఉదకిస్వాస్థ్యముగల తావులందు వరిపంట సమృద్ధిగగలదు. చెరకును పైరుచేయంబడుచుండును. లేనితావుల జొన్నలు, రాగులు, మిరపకాయలు మొదలగు మెట్టపంటలు పైరగును. చెట్లవేళ్ళకు జలము చెమ్మతగులు తావులందు కొబ్బరితోటలును, లేని తావుల నంటుమామిడి తోటలును పెంచబడుచున్నవి. గోదావరీ ప్రాంతముల బత్తాయి నారింజలు, కృష్ణాప్రాంతముల దేశవాళీ నారింజలు, జలసమృద్ధిగల తావులందు నిమ్మలు, అనటులు పెంచబడుచున్నవి. తంజావూరు తిరుచనాపల్లి మండలముల అనటులు కొబ్బరితోట లధికముగా గలవు.

సగటున తంజావూరు మండలము, గోదావరి జిల్లా పల్లపుప్రదేశము, కృష్ణా పల్లపుప్రదేశము పెద్ద వరిపొలములుగను, తిరునల్వేలి, కర్నూలు, కృష్ణాజిల్లా మెరకలు ప్రత్తిపొలములుగను, దక్షిణ ఆర్కాడు నెల్లూరులు నీలిమందు చేలుగను గోదావరిలంకలు భవానిలంకలు మధుర భూములు పొగాకు గుడ్డెలుగనూ చెప్పబడినవి. పశ్చిమసముద్రతీరము కొబ్బరితోటలుగ చెప్పబడినది.

ఆంధ్రదేశమున ఆంధ్రమును, అరవదేశమున అరవమును, మళయాళ దేశమున మళయాళమును, కన్నడదేశమున కన్నడము, తులు, కొంకణభాషలును వాడుకయం దున్నవి. మైలు చౌకమున ౨౭౦ మంది వసించుచున్నారని లెక్కింపఁబడినది. ప్రజలందు పసునారవవంతు మహమ్మదీయులు, క్రైస్తవులు ఇతరతాఫులందు వలెనే కలరు.

ఈరాజధానియందు డివిషనులులేవు. దేశమంతయు జిల్లాలుగ విభజింపంబడి యున్నది.

చెన్నపట్టణ మొకప్రత్యేకజిల్లాగా చేయఁబడినది. ౧. గంజాముజిల్లా, ౨. విశాఖపట్టణము జిల్లా, 3. తూర్పుగోదావరిజిల్లా, ౪. పశ్చిమ గోదావరిజిల్లా, ౫. కృష్ణాజిల్లా, ౬. గుంటూరు జిల్లా, ౭. నెల్లూరుజిల్లా, ౮. చెంగల్పట్టుజిల్లా, ౯. చిత్తూరుజిల్లా, ౧౦ వేలూరుజిల్లా, ౧౧. కడపజిల్లా, ౧౨ కర్నూలుజిల్లా, ౧3. బళ్లారిజిల్లా, ౧౪. అనంతపురంజిల్లా, ౧౫. దక్షిణార్కాడు జిల్లా, ౧౬. తంజావూరుజిల్లా, ౧౭ తిరుచునాపల్లి జిల్లా, ౧౮. సేలంజిల్లా, ౧౯. కోయంబత్తూరు, జిల్లా, ౨౦. మధురజిల్లా, ౨౧. తిరునల్వేలిజిల్లా, ౨౨. నీలగిరిజిల్లా, ౨3. మలబారుజిల్లా, ౨౪. దక్షిణకన్నడముజిల్లా, ౨౫. రామనాథ జిల్లా.

చెన్నకుల గోత్రము — చన్నకుల చూడుఁడు.

చెన్నూరి శోభనాద్రికవి — ఆంధ్ర కవులలో నాధునికులందు పరిగణింపఁబడినవాఁడు. నియోగి బ్రాహ్మణుఁడు. తండ్రిపేరు రామచంద్రుఁడు. రచించినది శృంగారసుధాసముద్ర పూర్ణచంద్రోదయము. ఇందలి కథ బిల్హణీయములోనిది. చాల ప్రౌఢకావ్యము.

చెప్పినబుద్ధీ కట్టినచద్దీ ఎంతకాలము నిలచెడిని? — ఆంధ్రలోకోక్తి.

చెప్పు తట్టు (ఆకు) చెట్టు (చెప్పుతట్టాకుచెట్టు) - దీనిని ఆంగ్లమున Asarabacca Plant అనెదరు దీనివేరునందు ఉష్ణముగల్గించి వాతము, సన్నిపాతము, వాతజ్వరములను శమింపఁజేయు శక్తిగలదనియు, వెఱ్ఱికుక్కవిషము హరించుటకిది మంచిమందనియుఁ జెప్పఁబడినది.

చెప్పులు (కాలిజోళ్లు) కిర్రు — కాలిచెప్పుల అట్టలొకటికొకటి రాసికొనుట వలనకల్గెడి ధ్వనికి కిర్రు అని పేరు ఈకిర్రు చేతితోఁ గుట్టబడిన పాదరక్షలందు నడమంతరి పాదముల యొత్తిడివలన కలుగుచుంట సర్వసాధారణమే

యంత్రము చేకుట్టబడిన జోళ్ల అడుగుమట్టుల పొరకు పొరకు మధ్యను ఫ్రెంచిచాక్ (French Chalk) గాని, బ్లాకులెడ్ (Black lead)గాని పులిమి చక్కని పాలిశికలుగని యడుగుపొరను గుదర్చి కుట్టెదరుగాన నీజోళ్లు కిర్రుపెట్టి ధ్వనిచేయవు.

చెప్పులజోడైనను పాతగిలినకొలది చర్మము (Leather) నందలి పటిమ జెడియు, ప్రమాదవశమున నీటం దడిసియు, మురికిపట్టియు, రాపిడివలనగల్గు ధ్వనిం జేయఁజాలకుండెడిని.

చెప్పులు తొడుగుకొనిన వానికి భూమియంతా తోలుతో కప్పఁబడినదిగానే యుండును – ఆంధ్రలోకోక్తి.

చెప్పేవానికి సిగ్గులేకపోతే వినేవానికైనా వినుగుండవలసివచ్చును- ఆంధ్రలోకోక్తి.

చెంబేలీ (చమేలీ) చెట్టు — ఇది పూవులంబూచు చెట్టు. బహుశః తురుష్కుల ప్రభుత్వ కాలమునాఁడు రప్పింపఁబడినదిగాఁ దోఁచెడిని.

పరిమళముగలపుష్పములం బూచెడిని. తుప్పగా తీగెలం బ్రాకునది. పుష్పములను మెదడునకు బల మొసంగి వాతమును హరించుగుణము కల దందురు.

చెముడు చెట్టు — చెముడుచెట్టు పేరున పెక్కు భేదములగుచెట్టులు, గానవచ్చె డిని. కాని కాడలంగల్గి లోన పాలంబోలిన తెల్లని రసముం గలవానిని సర్వసాధారణముగ చెముడు చెట్టని వాడుదురు. ఇందు గాంచనగు మన్న భేదజాతులు- కోలచెముడు, తిరుగుడుచెముడు, బ్రహ్మ (లేక, బొమ్మ) చెముడు, పలకచెముడు, నాగచెముడు. ఆకుచెముడు ఇంకను కత్తిగుండు చెట్టును ఈచెముడుజాతిలోనిదే.

కాడలచెముడు- దీనిని పాలచెముడనియు నందురు లా. Euphorbia terucalli. ఆ-గ్ల. Milk hedge tree. సం. సమంతదుగ్ధా, స్నుక్ద్రళః, స్నుహా, స్నుహీ. దీనిపాలను చెముడు పాలనియెదరు. అవి కొంతవఱకు ఆయుర్వేద వైద్యోపయోగముం గల్గియున్నను, అపాయకర ములుగాన జాగ్రతగ వాడవలసి యుండును. చెముడుపాలు మెత్తనిచోట్ల శరీరమునందు రాచిన పొక్కును. లోపలికిచ్చుటచే మోతాదెక్కువ యగునేని అధికవిరేచనములం జేయును నరము లకు చాల నష్టము నొసగును. కాన వైద్యులు చాల జాగ్రతగాని వాడవలయును. సుకుమార శరీరములకు చెముడు వాడరాదని నిషేధించ బడినది

చెముడుపాలు ఒకచుక్కలో సగము తులము వెన్నతోంగల్పి లోనికిచ్చిన విరేచనము లగు ననియు, ఆకులను దగ్గుచుఅపుగుణము కల దనియు, రాచపుండు ప్రారంభదశయందే చెముడు పాలు పైని అరకుండ పోయుచుండిన అది హరించిపోవుననియు, కీళ్ళనొప్పులకు పైనిరాసిన నిమ్మళించుననియు, లేక కాడలపాలుకన్న ముదిరిన నట్టువాదలిపాలు ఎక్కువ బలకరముగ పనిచేయు ననియు, పండుకాడలు వెచ్చచేసి రసముపిండి చెవిలో పోసిన చెవిలోని కురుపులు, పోటు నివారణమగుననియు, చెముడుకాడల నొడబెట్టి కాల్చి భస్మముచేసి తేనెతోగాని, పంచదారతో గాని లోనికిచ్చిన వేడిచేసి వాతము జయించి శూలనొప్పులు, దగ్గులు నివారణమగుననియుం జెప్పంబడినవి.

చెముడు పాలుగాని, చెక్క లేక రసముగాని, కషాయముగాని, మిక్కిలి వేడిచేసి, కడుపులోని బల్లలు మొదలగు గుల్మరోగములు, అష్టోదర ములు, అగ్నిమాంద్యము, ఉబ్బు, కఫము, కర్ణ (చెవి) వాతము, గ్రంథివాతము (కీళ్లవాతపట్లు), పాండురోగము, శ్వాస, శూలలపై చక్కగ పని చేసి నివారించునవియుం జెప్పంబడినవి. దీనిదోష ములకు విరుగుడు- కలకండపానకము, తంగేడు చిగుళ్లరసము, నీరుల్లిపాయలరసము, పొక్కిన పొక్కులపై వెన్నయు, చింతాకురసము పూయు టవలన మానునని చెప్పంబడినది.

కోలచెముడు- దీనిని పలకల చెముడనియు నందురు. ఇది తిన్నగ పైని స్తంభములవలె లేచి ముండ్లు గల్గియుండునుగాన తోటకంచెలకు వేయుచుందురు లా. Euphorbia antiquorum. సం యామ్యకంటకా, కొందఱు సమస్త దుగ్ధా యనియు వాడియున్నారు. బొమ్మచెము డని కొందఱనెదరు. కోలచెముడు పాలు లేక రసము వేడిచేసి గాఢవిరేచనములు గల్గించును. దీనియందుగల దుర్గుణములు తాపమును, వాంతు లను గల్గించును. తేలుకాటుపైన దుద్దిన విషము హరించి బాధనివారణమగును. మర్దనాచేసిన మెదడునందలి రోగములు, ఉన్మాదము (పిచ్చి), వ్రణములు, వాతదోషపు నొప్పులు, అక్షిలో

వాతము, వాపులు నివారణమగుననియు, మరియు నిందు ఆపాదోషము, ఉదరరోగములు, గుల్మలు, కపోదరము, కడుపుబ్బరము, శూలలు, ప్రమేహము, ప్లీహ, కఫదోషము, పాండురోగము, జ్వరములు మాత్రమేగాక కుష్ఠరోగముపైం గూడ మంచి పనిచేయునని చెప్పఁబడినది. కాడల చెముడుపాల గుణములం గూడ గల్గియుండు నందురు.

తిరుగుడిచెముడు- ఇది అరుదుగ గానఁగుచుండు జాతి. లా. Euphorbia tortilis. ఆంగ్ల. Twisted Spurge. ఇది కత్తిమందు చెట్టు పోలికంగల్గియు, త్రాడువలె చుట్టుకొని పెరుగును. కాని తీగజాతికాదు. దీనిపాలయందు పొక్కు గుణము కలదు. తిరుగుడుచెముడు పాలు పైనబూసిన కుష్ఠరోగపుమచ్చలు, కుష్ఠపుండ్లు మానునని యు, వేరుకషాయము శూలనొప్పుల నడంచుననియు, కాడలనునూరి యాముద్దను పైన కట్టువేసిన తామర, గజ్జి,చిడుము, పల్లికలు మొదలగు సమస్త చర్మవ్యాధులు నివారణమగుననియు, పాలు ఆముదముతోఁ గల్పి మర్దనచేసిన కటివాతపు నొప్పులు, పురాణ వాతనొప్పులు నివారణమగుననియు, పాలనెండబెట్టి చూర్ణము చేసి తాటిబెల్లముతోఁ జేర్చి లోనికిచ్చిన నంత అపాయకరముగాదనియు, మిత్తమున నియ్యది గాఢవిరేచనకారి యనియుం జెప్పఁబడినది.

బ్రహ్మచెముడు- ఇది మట్టలుగ పెరిగి ముండ్లు గల్గియుండుంగాన తోటలకంచెల కుపయోగించుచుందురు. దీనియందు చెముడు సామాన్యగుణములే యుండును. దీనిమట్టల ముండ్లుం దీసిపైది మట్టలనించుకగాల్చి ఆవుల కాహారముగ నిచ్చిన విస్తారము పాలిచ్చును. అనఁటితోటలం దెరువుగ చెట్లునాటి గోతులందిడిన అనఁటి బాగుగపెరిగి పెద్దకాయలంగాచును. ఈజాతిచెముడుకు సున్నపు ఘాటు నాశకరము. దీనిని లాటిన్భాషయందు Cactus indicus అనియు, Opuntia dellenii అనియు నందరు. ఆంగ్లమున Prickly pear. హిందూస్థాని దేశభాషలందు చప్పల్ సెండ్ అనివాడుదురు. దీనికి మట్టలెతప్ప ఆకులు వేఱుగనుండవు. మట్టలకడన పూవులంబూచి కాచెడిని. దీనిని చెవ్వుచెముడనియు, నాగజెముడనియు కొన్ని దేశములందు వాడుదురట. సంస్కృతపుపేరు సరిగా తెలియరాదు నాగతాళి యని కొందఱు వాడియున్నారు. దీనిమట్టల రసముగాని, వేరురసముగాని గ్రంథులు, రక్తస్రావము, వాతగుల్మల నివారించుననియు, మట్టల గుంజుగాని పూలరేకులు నూరి కట్టిన, గడ్డలు పగిలి చితుకుననియు, వ్రణములు మానుననియు, మంటలు పోటు అడఁగుననియు, పడ్లగుంజు శగ రోగము నివారించి మేహశాంతి యొనర్చుననియు అందురు.

నాగచెముడు- ఇది చిన్నచెట్టు. పొడుగుగా మట్టలుండును. వాటిపై పాముమోస్తరు వన్నె లుండుఁగాన నీపేరు గల్గెను. దీనివేరు లేక మట్టలరసము చిక్కలి వేడిచేసి విరేచనములం గల్గించును. దీనిని పూదోటలందు అలంకారముగ నాటుచుందురు.

ఆకుచెముడు- లా. Euphorba nerii-folia సం. సుకేచన స్వాసజవ్వా, దళస్నుహి. ఆకురసము చేదు, వెగటులంగల్గి చిక్కలి వేడి చేయును. మలమూత్రముల వెడలించును. పురాణ జ్వరములు, ఆహిక జ్వరములు వీటివలన గల్గిన ఉబ్బు ఉదరము మొదలగు తావులపేరు కొని వెడలని దుష్ట ద్రవములను, దుష్ట పదార్థములను, దర్మ్మలములను వెడలించును. కఫవాతము, ప్లీహము, రక్తవాతము, మూలకంఠ వ్యాధి, పిల్లలకుం గల్గెడి బాలపాపచిన్న రోగము

పీట్లను శమింపజేయును. కాళ్ల చేతుల నరముల బిగదీసికొనిపోవు వాతములను (వేపనూనెతో గల్పి పైనిమర్దనచేసిన శమింపఁ) జేయును. అధికముగ లోనికి పుచ్చుకొనిన ఎక్కిలి కాక, పైత్యము నుద్రేకించి ప్రేగులకు కీడుగల్గించును దారుణముగ విరేచనములు జేయును వికారము గల్గించును.

చెఱకుతీపి అని వేళ్లుసహా నమలి మ్రింగుదురా? (అత్యాశ యని భావము). ఆంధ్రలోకోక్తి.

చెఱకు — చెఱకు నెగురుగెడలవంటి గడలుగ పెరుగు వృక్షము.

ఇది సాదాచెఱకు లేక తెల్లచెఱకు అనియు, ఎఱ్ఱరంగుగల చెఱకు అనియు, అడవిచెఱకు అనియు, నామాలచెఱకు అనియు నాల్గురకాలుగలు. లా. Saccharum officinarum ఆంగ్ల. Sugarcane స. ఇక్షు, మధుతృణ యనిపేర్లు చెఱకునుండి పంచదార, బెల్లము చేయుదురుగాన ఎక్కువ విలువగల పంటగా తలంపఁబడుచున్నది. ఇది సమానము ఉష్ణదేశములందంతటను పండును చెఱకు గుంపులు లేక కణుపులనుండియే విత్తనమై చెఱకుగడలుద్భవిల్లును. చెఱకునకు భూమియు దెక్కువ సత్తువయు, విస్తారము నీరును ఉండవలయును.

చెఱకు కణుపులు తినుటకు రుచిగానుండవు పీటియందలి రసమునకు విదాహము గల్గించుటయు, గురుత్వముగ నుండి విరేచనబద్ధము గల్గించుటయు, వాతపైత్య శ్లేష్మముల నభివృద్ధి జేయుటయు గుణములు. చెఱకునకు వెన్నువేయు సంవటివఱకు ముదరనీయరు. వెన్నుపైచిన చెఱకునందలి రసమునకు రుచి చెడును. ముదిరి వెన్నువేసిన చెఱకును విత్తనముగ జేయుదురు. తెల్లచెఱకు రసము వేడిచేసి చలవచేయును. రక్తపరిశుద్ధత గల్గించును. మలమూత్రములం జక్కగ వెడలించి పొట్టను శుభ్రపఱచి జిహ్వాదోషమునుసడల్చి ధాతుపుష్టియు వాతశ్లేష్మముల నభివృద్ధిపఱచును. చెఱకురసము నిల్వయుండిన యపథ్యకారియగును. చెఱకురసము కాచినది గురుత్వముగ నుండి పైత్యవాతమునుహరించును. మలబద్ధము, శ్లేష్మమును పెంచును. ఎఱ్ఱచెఱకునందు వాతముచేయుగుణము కలదు. తక్కిన లక్షణము లన్నిరకముల చెఱకులకు సమానమే.

కుష్ఠురోగము, ప్రమేహము, అగ్నిమాంద్యము, జలోదరము, పీనస, కఫము, దవడతీపు, గుల్మము, జ్వరము, ఉబ్బు, భగంధరము ఈ రోగములుగలవారు చెఱకు తినరాదని చెప్పఁబడినది. అడవిచెఱకు ఎందునకు పనికిరానిది. దీనికి దెయ్యపుచెఱకనియు పేరుకలదు. (అరవమున పేయిక్కరంబు). ఇది నీటివారలందు పెరుగును. చెఱకుగడలవలెనేయుండి నిరుపయోగకరమైనది

అడవి చెఱకునకు వేణునిస్వన యనియు, వనయిక్షుయనియుం బేర్లుకలవు. దీని రసము కొంచెము తీపిగనుండి ధాతువృద్ధి, బలము, ఆమవృద్ధి జేయును. మేహ, శ్లేష్మ, క్షయలను వృద్ధినందించెడిని.

చెఱకురసమునకు అల్లము, సోపు విరుగుడులందురు. ఆయుర్వేద శాస్త్రవేత్తలు చెఱకును ౧. ఇక్షువు, ౨. కాంతారము, 3. కాశము (కాశిచెఱకు), ౪. నేపాళము (ఎఱ్ఱచెఱకు), ౫. పౌండ్రకము (నామాల చెఱకు), ౬. శితపర్వకము, ౭. ఆరణ్యకము (అడవి చెఱకు లేక దెయ్యపుచెఱకు అరవమున పేయిక్కరంబు) అని సప్తవిధములుగ విభజించిరి.

చెరుకువండినతావునకు చీమలు అవేచేరుకుంటవి — ఆంధ్రలోకోక్తి.

చెరువు నిండితే కప్పలకు కరువా? (లేక కప్పలు తామే చేరుకుంటవి) — ఆంధ్ర లోకోక్తి.

చెవిటివానికడ శంఖము పూరించినట్లు -(ప్రయోజనములేని పనియనిభావము) ఆంధ్రలోకోక్తి.

చెవ్వాకు — ఆదికాలమున దక్షిణ దేశమున స్త్రీలు చెవుల తమ్మెల రంధ్రములం దిడికొనుచుండిన రంగువేసిన తాటియాకుచుట్టకు పేరు.

చేకొణిద చెట్టు — దీనింగూర్చి యంతగా తెలియరాదు. దీనివేరు, ఆకులరసము జ్వరములను, వాతరోగములను, నివారించు నని యందురు.

చేగోళ్ళ గో(త్రము — క్షేమకుండల కుల చూడుండు.

చేటా — బౌద్ధులు చేతీయ లేక చేతీయ గిరిని చేటాయని వాడిరి. (చేతీయగిరి చూడుండు. చేతీయనగరము చూడుండు).

ఛత్రములు — భరతభూమియందు తొల్లింటి కాలమున ఇప్పుడు ఛత్రములు వాడ బడునట్లు విల్లు, అంబులు ధరింపఁబడుచున్నవి. పిదప నృపాలురు అధికార సూచకముగ రాజ దండమును, భటులు ఈటెలును, పిదప దండము (బాణాకర్ర) లను ధరించుచుండెడివారు. ఉద్యో గులు ధరించుట లేదు. సామంతులు ఖడ్గములను ధరించువారు.

ఫ్రాన్సుదేశమున తొల్లింటి కాలమున రాజ పరిపాలనముండుటరి రాజసన్మానముగల యధి కారులు ఛత్రములం ధరించియుండువారు. ఇవి నారి ఆజ్ఞలనిచ్చు నధికార చిహ్నముగ పరిగణిం పఁబడుచుండునవి. పిదప నీఛత్రములు గొప్పవారి ఔన్నత్యసూచకముగ వాడఁబడినవి.

పదునేడవ శతాబ్దాంత కాలమున ఛత్రములం బూనుట బ్రిటీషు ద్వీపములందు ప్రారంభమై అతిత్వరితముగ వ్యాపకముం గాంచెను. అచట ఛత్ర సంపన్నతను సూచించు చుండునది. రానురాను బ్రిటీషు సీమలందు సర్వసమాన భావము ప్రబలినకొలది ఎల్లరు ఛత్రములనో, గొడుగులనో చేతంబట్టి ఏగుట పరిపా టయ్యెను అదియె భరతదేశమునను ప్రారంభ మయ్యెను. కొన్నివిధముల బలమగు ఛత్ర నడకయందు సహాకారిగగూడ నున్నది. పటాలము నందును, రక్షక సైనికులు (Police) ను సన్నపు పేపబెత్తములను చేతంబూనెదరు.

చేతియద్దకము (Block printing by hand) - కలంకారి పరిశ్రమ చూడుండు.

చేతి(వేళ్ల నీడలు — చేతి వేళ్లను వివిధాకారములు మలిచిపట్టి వాటి దీపపు నీడ నొక తెల్లబట్ట తెరపైంబడునట్లు దీపమునమర్చి తెరకవ్వలనుండి చూచువారలకు వివిధాకార

ములుగ గన్పడునట్లు ప్రదర్శించుట సనాతనముగ భారతదేశమున వ్యాపించియున్నది. ఈ విద్య ఇటీవల కొంత తగ్గినను ఆంధ్రదేశమున నచ్చటచ్చట గానంబడుచునే యుండును.

పాశ్చాత్యదేశములందు కూడ నీ విద్య గలదని వినగాము. ఈవిద్య కొంతముతేదు. ఊహాపోహాలకోలది చక్కని యభ్యాస మొనర్చి లెక్కలేని మృగ పక్షి కీటకాదుల యాకారములను నీడగా తెరయందు ప్రదర్శించి చూపనగుచున్నది. ఈవిద్యను బుద్ధికొలది యోచించి యభ్యసించి యభివృద్ధికర్చుకొనవలెను.

చేతి(వేళ్ల సంజ్ఞల ఆంగ్లాక్షరములు — చేతి(వేళ్లతో నాంగ్లాక్షరములను సంజ్ఞలుగా చెల్పు పద్ధతి ఐరోపాదేశములందు వాడుకగలది. ఇది ముఖ్యముగ నాంగ్లసీమలందు చెవిటవారికిగాని, మూగవారికిగాని ఉపయోగింపజేయుచుందురు. ఇందు ఆంగ్లాక్షరములు ఇరువదిఆరును కలవు. మంచికి చెడ్డకు రెండు సంజ్ఞలున్నవిగాని ఫుల్‌స్టాపు, కామా, సెమికోలన్ మొదలగువాటికిగాని, అంకెలకుంగాని సంజ్ఞలు కానరావు. మరియు నిందు పెద్ద అక్షరములు, చిన్న అక్షరములు అను భేదములును అచ్చు అక్షరములు, వ్రాత అక్షరములు అను భేదములును చెప్పంబడియుండలేదు.

చేతియగిరి — చేటా చూడుడు.

చేతియ నగరము (చైత్యగిరి) — తొల్లింటి దశార్ణదేశపు ముఖ్యపట్టణము. (చూడుడు). ఇప్పుడు భోపాలసంస్థానపు రాజ్యమున నాంచిస్తూపముకడ భిల్సాపురికి మూడుమైళ్ల దూరమున నున్నది. వేత్రవతీ (బేట్వా) నది. విశాలీ (బీస్) నదితో సంగమించుచోటున నున్న చిన్న పాడుపడిన గ్రామము.

చేది (కుశుడు) — యాదవసంతతి చంద్రవంశక్షత్రియుడు. విదర్భుని మూడవకుమారుడు. ఈతనినుండి ఈతడేలిన దేశమునకు చేదిదేశమని పేరయ్యెనట. (చేదిదేశము చూడుడు). పితామహుడు జ్యామఘుడు. ఈచేదినృపతికి కుశుడనియుంబేరుకలదు. ఈతని సోదరుండగు రోమపాదుని సంతతివాడొక చేదినృపాలుడు కలడు. ఆతడు కడు ప్రసిద్ధిమంతుడు. ఆతనిసంతతివారికి చైద్యులని పేరు. వీరు యాదవులలోనివారగు ఒకశాఖ.

చేది దేశము — అనూపదేశము చూడుడు.

చేది పురము — అనూపదేశము చూడుడు

చేదిషుడు — అత్రి, చంద్ర, పూరు, కురు సంతతి క్షత్రియుడు. ఉపరిచరవసువు యొక్క కడపటి కుమారుడు. సోదరులు బృహద్రథుడు,కుసుంబుడు, మత్స్యుడు, ప్రత్యగ్రుడు.

చేదు గోత్రము — నిధృవగణము చూడుడు.

చేపపిల్లలకీత నేర్పనక్కరలేదు — ఆంధ్రలోకోక్తి

చేపలదృష్టి - మొగలనీటియందుండు చేపలను తీరమునందుండు మనుష్యులు చూడగలరు గాని, అవి చూడజాలవని చేపలంబట్టువారు చిరకాలము నుండి తలంచుచుండిరి. ఇటీవలి పరిశీలనలవలన నది సరికాదనియు పల్లపునీటియందుండు చేపలు సైతము వృత్తాకారమున నీటియందు గన్పట్టు వెలుగుకుండా అవి లోని ఇతరజంతువులనే గాక తీరమునందలివారిని నీడ ప్రతిఫలించుటనుండి ఆకాశమున నెగురు పక్షులంగూడ చూడగల్గునని తెలుచున్నది. చేపల నేత్రములు అన్నిటిం గూడ

చూడగలవు. వెలుతురు సహాయము వాటికిం గూడ సహాయకారిగాబోలును.

చేపపొలుసు — చేపలలో పెక్కు జాతులు కలవనుట యందఱెఱింగినదే. అందేవో కొన్నిజాతులకు తప్ప తక్కిన యన్నిజాతుల చేపలకు అద్దము వలె కొంత స్వచ్ఛమగు నొక పొరవంటి పలుచని పొలుసులు లేక బిళ్లల సముదాయము (Semi Transparent Thin Plates) దాని నిజమగు చర్మమునకుం బైకప్పుగానుండియుండును. ఈచర్మమును చిన్నచిన్న గూళ్లసముదాయమె. ఆగూళ్లనడుమ రంధ్రములును, అందు ఒకవిధమగు జిడ్డుపదార్థమును గల్గియుండును. ఈజిడ్డుపదార్థమే చేప చేతియందుంచుకొనుతఱి చేతినుండి జాఱిపోవఁజేయునది. ఇంకను నీటియందే వసించు జంతువుగాన చేపలకీపొరయు, ఇందలి జిడ్డును నీటియందు రక్షణములై యుండును. మరియు నీబిళ్లలు రాత్రియందు తళతళ మెరయుచు వెలుగిచ్చునట్లుండి చేపలకు గాత్రులందగుపడఁజేయును.

చేపలు —

చేపలు చల్లని రక్తము గలవి. ఎముకలు కలవి చేపలందు నరములుండును గాని అవి ఇతర శరీరములతో పోల్చిచూచిన చాలతక్కువ. నరములు తక్కువగ నుండుటంజేసి చైతన్యము, స్పృహయు చాలతక్కువ యని తేలుచున్నది. బాధననుభవించుటలో శరీరపీడకన్న మనస్సుయొక్క వేదన ఎక్కువ కారణమని స్పష్టపడిన యీకాలమున చేపలు అల్పచైతన్య వంతములు (Less sensitive) గాన బాధలనంతగా ననుభవించనివని స్ఫురించుచున్నను బాధ, ప్రేమ, దుఃఖములు కేవలము చేపలకుండవని చెప్పవీలులేదు.

చేపలు గ్రుడ్లనీని వాటింగాచుకొనియుండును. తల్లిచేప గుడ్లను చూచుచుండుట వలననే పొదుగబడి చేపపిల్లలు పెరిగి పెద్దవియై తమమేతం దాగడించుకొనశక్తి గలవి యగునని మనపూర్వులు కనిపెట్టిరి.

చేపలునీటియందు మున్గుచున్నండులకు స్నానఫలమా?– ఆంధ్రలోకోక్తి.

చేమకూర వేంకటరాజ కవి — ఆంధ్రకవులలో మధ్యకవులంగా పేర్కొనంబడినవాఁడు. నియోగి బ్రాహ్మణుఁడు. తండ్రిపేరు లక్ష్మణామాత్యుఁడు. ఈకవి క్రీ. వె. ౧౭ వ శతాబ్ద మధ్యకాలము నాటివాఁడని తలంపఁబడుచున్నాఁడు. ఇతఁడు తంజావూరు రాజధానిగ రాజ్యమేలిన అచ్యుతేంద్ర రఘునాథ రాజుకడ యాస్థాన కవి. రచించినవి సారంగధర చరిత్రము, విజయవిలాసము నను గ్రంథములు, మహాప్రబంధములు, జాతీయములతోను, సామెతలతోను శబ్దాలంకారములతోను దనరుచు రసవంతమై రుచికరమై యున్నవి సారంగధర చరిత్రమున శ్లోకము చక్కగ వర్ణింపఁబడుటయు, సంయోగవర్ణనలు లేకుంటయు, తనప్రభువు నిజముగ నేర్చినట్లున్నదనియు, అనుభవములేని కావ్యమనియు వినోదముగనని మెచ్చుకొనెనట. దానికాకవి విజయవిలాసము రచించెనట. ఇందు మువ్వూరు సంయోగములు వర్ణింపఁబడినవి రంజకమైన ప్రబంధ వర్ణనలు ధోరణిగల గ్రంథములు.

చేమంతి (పువ్వుల) చెట్టు–ఆంగ్ల. Chamomile plant లేక Christamus flower plant. దీని పేరు రసము, ఆకురసము, కషాయము సమధాతువుగ నూర్ధ్వశ్వాసరోగము, ఉబ్బుజాడ్యము, కఫరోగము, క్రిమిరోగము, గుల్మము, జ్వరములు, పైత్యదోషము, మల

మూత్రబద్ధము, మూలవ్యాధిరోగముల నడంచి నరములకు బలమొసంగి స్త్రీల ఋతుబద్ధమును నివారించును. పూవుల రసమునందు, పూవుల చూర్ణమునందు, పూవుల కషాయమందునను ఇవియే గుణములు. చేమంతిపూవులంబట్టి పెద్ద పూవులం బూచునది, చిన్నపూవులం బూచునది, వివిధవర్ణములపూవులంబూచునది పెక్కుజాతులు గలవు. మరియును పసుపుపచ్చరంగు, తెల్ల రంగు, ఎరుపురంగు ఇవికలసిన మిశ్రవర్ణముల రంగులు గల్గి, చేమంతిపూవులంబట్టి చేమంతులు పలుజాతులై యున్నను అన్నిటికిం గుణమొకటియే యని వైద్యులనెదరు మొత్తమున చేమంతి పూల రెక్కలంగు సమశీతోష్ణము గల్గించి కండ్లకు చలువజేయు గుణము కలదనియు, పైత్యము తలత్రిప్పు నివారించునియు, నీటి రసము లేక ఎండ రెక్కల కషాయము వాడనగు ననియు నందురు.

చెవ్యము — ఇది మిరియపుచెట్టు పేరని వాడుకకలదు సంస్కృతమున కోలా, చవ్యా, చవికా యనియు వాడుకయందు తెలుగున చెవ్యము, శేవ్యము ననికూడ పేర్లు కలవు ఆంగ్లమున Pepper chaba అనియు నందురు కషాయములందు వాడుదురు

చెవ్యమునందు అగ్నిదీప్తి నధికపఱచి సర్వ జ్వరములనుజయించి వాతపైత్యములను శమింపఁ జేసి బలము, వీర్యవృద్ధిం గల్గించుగుణములు గల వనియు, అతిసారము అగ్నిమాంద్యము, ఉబ్బు, కఫము, క్రిమిరోగము, పాండురోగము, మూల వ్యాధి, వాతము, శూల, హృద్రోగములపై చక్కనిపని యొనర్చుననియుఁ జెప్పఁబడినది.

చేరదేశము — ఇప్పటి మైసూరురాజ్య మందలి భాగమును కోయంబత్తూరు, సేలము, దక్షిణోత్తరమలయాళసీమలును తిరువాన్కూరు, కొచ్చిరాజ్యములు కలసి తొల్లింటి యాదికాల మున చేరదేశమని పేరం బరగెనని తలంపఁబడు చున్నది. క్రీ. పె. మూడవ శతాబ్దము మొదలు ఏడవ శతాబ్దమున అంతముదనుక కొంత దేశము క్షీణించిరో, అభివృద్ధినందిరో చేర దేశమని పేరుండినట్లుల తెలియుచున్నది. మరియు నొకప్పు డీకాలమధ్యకాలములనే దక్షిణకొంక ణముగూడ చేరెనట. మలయాళ, కన్నడ (తిరువా న్కూరుసహా) ములు కేరళమనియు, ఉత్తరమున గోవా, దక్షిణమున కన్యాకుమారియగ్రము ఎల్ల లనియు నందురు. దీనికే వేఱొకకాలమున చేర దేశమని పేరయ్యెనందురు.

అశోకుని శాసనములందు నీ ప్రాంతదేశము నకుఁ గేరళపుత్రమనియు, స్కందపురము ప్రధాన నగరమనియు కలదు. క్రీ. పె. రెండవశతాబ్దము వాఁడగు టోలమీచరిత్రకారుఁడు "కరోౖవా" ప్రధాననగరమని వ్రాసియున్నాఁడు. ఇందువలన కోయంబత్తూరుజిల్లాలోని కరూరు రాజధానియని తేలుచున్నది. ఇది కావేరిలో కలియు చిన్ననది యగు అమరావతిపైన నున్న పట్టణము. దీనికి వంచిపురమనియుం బేరుండెను ఇప్పుడు కరూ రను పేరం బరగుచున్నది. పిదప తలకాడు రాజధానియయ్యెను. ఇందే క్రీ. పె మూఁడు మొదలు తొమ్మిదవ శతాబ్దమువఱకు గంగ వంశపురాజు లీదేశము నేలిరి. తలకాడిప్పుడు పాడుపడి దళవాయిపురమను పేరం బరగుచు మైసూరురాజ్యమందలి శ్రీరంగపట్టణమునకు తూర్పుగా ముప్పదిమైళ్ళ దూరమున నున్నది. ఆనవాళ్ళు బాగుగ గలవు.

క్రీ. పె. పదియవ శతాబ్దమునుండి చోళులు లేక, హొయసలబళ్ళారిరాజులు రాజధానిని తల కాడునుండి ద్వారావతికి మార్చిరి. పిదప ద్వారావతి ద్వారసముద్రముగ మారి దోర

సముద్రముగనై ఇప్పుడు హాలెబిడ్ అనంబరగుచు మైసూరురాజ్యమున హిసన్ జిల్లాలో నున్నది. మైసూరురాజులు ఈప్రాంతసీమను తనరాజ్యమునకుం జేర్చుకొనుట క్రీ. వె. ౧౩౩౮ సంవత్సరమని తెలిసినది.

చేరల గోత్రము — శండిలగణము చూడుడు.

చేలక గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుడు.

చేలగంగ — కావేరీనది చూడుడు.

చేలోపత్తిపంట చేలోఉండగానే బట్టలనేతకాలోచించునట్లు — ఆంధ్రలోకోక్తి

చేష్టాశకునములు — ఒక కార్యాలోచన మొనర్చుతఱిని లేక కార్యప్రారంభమున కార్యాచరణకుతగుతరిని లేక ప్రశ్నించుతఱి, నీ చేష్టాశకునము లెఱుంగదగినవిగా చెప్పఁబడినవి. తత్కాలమున కార్యపుయజమాని చూచునవిగను, ప్రశ్నించువారు చూచునవిగను ఉండెడివి.

శిరస్సు- తాకకుండగ జూచుట కార్యమునకు జయము, తలగోకికొనుట చెఱుపు.

చెవులు- కుడిచెవితాకుట శుభము, ఎడమచెవి కార్యహాని, రెండుచెవులు కీడు.

కనులు- కుడికన్నునంటుట జయము, ఎడమకన్ను నష్టము.

నాశికము- ముక్కుందాకుట వ్యాధికరము.

మీసములు- ఎడమమీసము దాకిన దిగ్విజయము, కుడిమీసము మోసము.

కంఠముందాకుట శుభప్రదము.

గడ్డముందాకుట కార్యహాని.

ఉరము- గొప్ప ఫలప్రదము. అందుం గుడిరొమ్ము సౌఖ్యము, ఎడమరొమ్ము కష్టము.

కడుపుందాకుట- సంతోషప్రదము, నడుము రోగము.

పురుషాంగమును ముట్టుట- కార్యహాని, వస్త్రముందాకుట మేలు

వీపు-వీపును కుడిచేతందాకిన బంధుదర్శనము.

చరణములు- పెనచుకుని నిలచుటంజూడ అపశకునము, భూమికి మడిమలానించినిలచుట కార్యహాని, పాదముల తొడలపై నిడుకొని కూర్చుండుట మేలు, ఒకకాలు నేలనానినిలచుట ప్రయాణసూచకము.

చేతివ్రేళులు మెటికెలువిరచుట కార్యసిద్ధి గుర్ఘటము, గోకుకొనిన కార్యహాని, వ్రేళ్లతో నెడమభుజముందాకిన కార్యనష్టము, వ్రేళ్లతో తలవెంట్రుకలం దాకుట పట్టుట చెఱుపు అని చెప్పఁబడినది.

ఇంకను చేష్టాశకునములందు కార్యారంభమున పుల్లలు విరచుటంజూచుట కార్యహానియనియు, మునికోల మున్నగునవి నేలగీయుటంజూచుటయు తాటినారవడకుటం జూచుటయు, కష్టముల సూచకమనియు, చూరు, పెండె, వాసము మొదలగువాటిపై జేయానించియుంటయు దేనినేని జీల్చుచుంటయు, నోటనేపుల్లనేని నిడుకొనియుంటయుజూడ నశుభకరములని చెప్పఁబడినది. చింతతోనేదేని యోచింపనారంభించుట తగదనియు, గోఁతుగూర్చుని ప్రశ్నించుట కీడనియు, కోపమడంచుకొనజాలక గొణుగుచు నడుగుట శుభమనియు జెప్పఁబడినది.

భోజనముచేసి వేడుక, రాజసములతో కార్యాచరణమునకుం గడంగుటయు, ప్రశ్నించుటయు, కార్యసిద్ధిప్రదములనియు, దూతయైవచ్చినవాఁడు ఎడమవైపుననిలచి యటంగూర్చుని కుడివైపునకుంబోయిన నాకార్యము జయముం గాంచుననియు ఋషులనిరి.

సంతుష్టాంతరంగుఁడై నగుచుగాని, నీటిం దాకుతరిగాని, తాంబూలము వేయుతరిగాని కార్యాలోచన ప్రారంభము ప్రశ్నించుటయు శుభప్రదములని. మరికొందఱి మతమున వగ్గుతరి నుమియుతరిం గూడ శుభశకునకాలమే యని. కార్యారంభ కాలమున పూవులు, పండ్లు, తాంబూలము, చందనము నెయ్యి, పెరుగు, అద్దము వీనిం గాంచుట కార్యసిద్ధినిచ్చు శకునము లని చెప్పఁబడినది.

చేసికొనిన వారికి చేసికొన్నంత ఆంధ్రలోకోక్తి.

చేసికొనేవే అనుభవించుడము - ఆంధ్రలోకోక్తి.

చైకేత గోత్రము — విధృవ గోత్రము చూడుఁడు

చైతకి గోత్రము — కపి ఉపగణము చూడుఁడు

చైతన్య చరితామృతము — చైతన్య దేవుని జీవచరిత్రము, కొలకి క్వేగము చూడుఁడు.

చైతన్యదేవుని తలవెంట్రుకలు— కొలకక్వేపము చూడుఁడు.

చైతన్యమతనిషేధములు — విష్ణుదేవుండగు హరియె పరమేశ్వరుఁడను నమ్మకము నందు సంశయము గల్గుటయు, భక్తిని హరియగు విష్ణుదేవునియందు కన్న అన్యులందు వ్యాపింపఁ జేయుటయు, కామక్రోధాది అరిషడ్వర్గమునకు లొంగిపోవుటయు, అష్టమదములం గల్గియుండుటయు ఇవి నాల్గు నిషేధ కార్యములని చెప్పఁబడినది.

చైతన్యము (Sensation)— చైతన్యము నొకసుప్రసిద్ధ ఆంగ్ల పండితుఁడు "Feeling or mental state resulting from the action of external stimulation due to some bodily organ connected by nerve fibres with the brain" అని నిర్వచించి యున్నాఁడు. దీనిని విభజించుట దుస్తర మనుచున్నారు ఇందు Quality, Intensity, Duration లు కలవందురు. మఱియు నిది సంతోష, దుఃఖ, ఆశ్చర్య, భయాత్మకమై యుండునని కొందఱని రుచి, స్పర్శము, గంధము, శీతోష్ణసిద్ధులు ఇందుకలవని కొందరనిరి.

సాంఖ్యుల తంత్రమున చైతన్య సిద్ధాంతము కలదు. అందు చైతన్యము, పరిజ్ఞానము (Knowledge) నకు మూలమని చెప్పఁబడినది. అనగా ఊహాలు, జ్ఞాపకములు, యోచన, కారణములు, అభ్యాసములు చైతన్య సంబంధములే యని భావము.

చైతన్య మతము — ఇది వైష్ణవ మతములలో నొకటి. కర్త చైతన్యమహాప్రభు మతాచార్యుఁడు ఈయనకు తలిదండ్రులిడిన మొల్లింటిపేరు విశ్వంభరబాబు. ఈయనకుఁ గౌరాంగుఁడనియుం బేరుకలదు తండ్రి పేరు జగన్నాథమిశ్రుఁడు. తల్లిపేరు శచీదేవి. సోదరుఁడు విశ్వరూపుఁడు. ఈతఁడు సన్యాసియై

పోయెను. భార్య వల్లభాచార్యుని పుత్రికయగు లక్ష్మీదేవి. ఈమె మరణానంతరము పెండ్లాడిన రెండవభార్య విష్ణుప్రియ.

చైతన్యుడు పండితుడు గొప్ప త్యాగి. వైరాగ్య బోధ నొసగిన గురుడు ప్రయాగ వాసియగు ఈశ్వర పురియను యోగీశ్వరుడు. వైష్ణవ ధర్మములం బోధించిన గురువు నిత్యానందుడను భక్తుడు విద్యాగురువు నవద్వీపవాసియగు వాసుదేవ సార్వభౌమ పండితుడు. జన్మస్థలము నవద్వీపము. పరమేశ్వరుని సన్నిధికిం జేరుకొనిన తావు శ్రీజగన్నాథము.

చైతన్యుడు అన్ని జాతులవారును ఎక్కువ తక్కువలు లేక ఉపదేశమునకు పాత్రులనియు, విష్ణుదేవుడే దేవుడనియు, మోసమెఱుగని విశ్వాసమును, అవ్యభిచారభక్తియుం గలిగి పరమేశ్వరుని సేవించవలయుననియు బోధించిన వాడు. ఈ రెండును ముక్తిమార్గములుగ చెప్పబడినవి. చైతన్యమతమున కర్మమార్గమునకు తావేలేదు.

దేవుడు జగత్కర్తయనియు, నియామకుండనియు, దుర్గుణములుగలవారిని శిక్షించువాడనియు, శిష్టపాలకుడనియు, రక్షకుడనియు, తన మనస్సున నిస్సంశయముగ నాటించుకొనుట. మోస మెఱుగని విశ్వాసము గను, అనన్యభావప్రీతి యనగా నితర దైవములం దించుకైనను వ్యాపింపనీయక చక్కగ నిరోధింపబడి రాధాకృష్ణులయందే వ్యాపింపజేయబడిన భక్తి (నిశ్చలభక్తి) అవ్యభిచారభక్తి గనునిర్వచింపబడినది. ఇవియే ముక్తి సాధనోపాయములు. చైతన్యమతమున సంసారము విడచుట నిరర్థకమని చెప్పబడినది. కృష్ణుడే పరమాత్ముడగు విష్ణుదేవుడు, రాధయే పరమేశ్వరుని శక్తి. పరోపకార బుద్ధియే మానవ ధర్మము. స్వార్థపరత్వమును పరోపకారము కొఱకు తగ్గించుకొనుటయే సాధకము. భాగవతము, పారాయణగ్రంథము (భగవద్గీతయు ధర్మనిధులు నెఱిగించునదిగాన గౌరవించదగినదే) చైతన్యులు ౧౦౮ తులసిపూసలుగల మాలను ధరింతురు. కంఠమునుజుట్టి గొలుసుగ తులసిమాలధరించుటయుంగలదు. ముఖమున గోపీచందనము ధరింతురు. ఎవ్వరేని యెదురగుతరి "హరిబోలో" "హరియనుము" అనుచుందురు. కృష్ణనామమును సదాస్మరించుచుందురు. విష్ణుదేవునితోపాటు చైతన్యదేవుంగూడ పూజింతురు.

చైతన్యుని బోధయందు ఇంద్రియములకులోనై సంసార వ్యామోహముచేత పుట్టినది (భార్య పుత్ర మిత్రాదులందును) ప్రీతిగ నిర్వచింపబడినది. ఇంద్రియనిగ్రహముచేత సంసార వ్యామోహమును తిరస్కరించి స్వార్థబుద్ధినివిడచి తనప్రీతిమమతలను పరమేశ్వరుండగు కృష్ణునియెడలను, శక్తియగు రాధయెడలను ఉంచవలయునని చెప్పబడినది. వీనివలననే ముక్తి లభించుట. ఇంద్రియనిగ్రహము భక్తికావశ్యకము. కామ క్రోధాది యరిషడ్వర్గమును, కులమదము, బలమదము, ధనమదము, రూపమదము, విద్యామదము, తపోమదము, రాజ్యమదము, యౌవన మదమునను అష్టమదములం గూర్చి జాగ్రత్తగొని నిరోధించవలయుననియుం జెప్పబడినది. ఈమతమున ౧.ఇంద్రియనిగ్రహము, ౨.సంసారము నందుండియే ముక్తిని సాధించుట, 3. ఆవ

స్వస్వరూపము, అష్టపదములను నిరోధించుట, ౮. ఆత్మ దేహముతో గూడియుండుటవలన గల్గు దోషముల నెఱుగ్గొనుట, ౯. స్వాధీనారాహిత్యయుత పరోపకారము, చైతన్యవైష్ణవపంచ ధర్మములుగ జెప్పఁబడినవి.

చైతన్యవైష్ణవమతమున పరమేశ్వరుండగు మహావిష్ణువు ౧. స్వయంరూపమహావిష్ణువనియు, ౨. తదేకాత్మరూపమహావిష్ణువనియు, 3 ఆవేశరూపమహావిష్ణువనియుఁ ద్రివిధములుగ నెంచఁబడుచున్నాడు.

౧ స్వయంరూపమహావిష్ణువు- (ఇది ద్వివిధము) ౧ శుద్ధస్వయంరూపము- ఇది బ్రహ్మానందస్వరూపము ౨ స్వయంప్రకాశరూపము- (ఇది ప్రభావ, విభావములచే ద్వివిధము) ౧ ప్రభావము- బలరామరూపము. ౨ విభావము- (ఇది ఐశ్వర్యమనియు, మాధుర్యమనియు ద్వివిధము) ౧ ఐశ్వర్యము- దీనికి పురాలసాక్షణమనియుం జేసు. మఱియు నిది ద్వారకచతుర్భుజబలరామత్వమనియు, బృందావన ద్విభుజబలరామత్వమనియు- ద్వివిధము ౨. మాధుర్యము- ఇది ఆశ్రమవిగ్రహత్వము.

౨ తదేకాత్మరూపమహావిష్ణువు- (ఇది ౧. విలాసము, ౨. స్వాంశ యని ద్వివిధము.) ౧ విలాసము- ఇది ఆదిచతుర్వ్యూహము. ద్వితీయచతుర్వ్యూహము అని ద్వివిధము. చతుర్వ్యూహములు- ౧. వాసుదేవ లేక, శ్రీకృష్ణవ్యూహము, ౨. సంకర్షణ లేక, రౌహిణేయవ్యూహము, 3. ప్రద్యుమ్న లేక, మకరధ్వజవ్యూహము, ౪. అనిరుద్ధవ్యూహము పనిపిట్లయం దినువది నాల్గు విగ్రహములు చెప్పఁబడినవి. (విష్ణుదేవతావిగ్రహములు చూడుఁడు.) ౨ స్వాంశ- ఇది ౧. పురుషత్వము, ౨. గుణము, 3. లీలావతారములు, ౪. మన్వంతరావతారములు, ౫. యుగావతారములు, ౬. అర్చావతారవిగ్రహములు నని ఆరువిధములు.) ౧. పురుషత్వము- ఇది ౧. కారణార్ణవశాయివిష్ణువనియు, ౨. గర్భోదకశాయివిష్ణువనియు, 3. క్షీరోదకశాయివిష్ణువనియుం ద్రివిధము. ౨. గుణము- బ్రహ్మత్వమనియు, విష్ణుత్వమనియు, మహేశ్వరత్వమనియుం ద్రివిధము. 3. లీలావతారములు- విష్ణుదేవుని లీలావతారము లీమతక్రిత్యా ఇరువదియొకటి చెప్పఁబడినవి. ౧. విధాత, ౨. యజ్ఞవరాహ, 3. నారద, ౪. నరనారాయణ, ౫. కపిలసిద్ధ, ౬. దత్తాత్రేయ, ౭. యజ్ఞ, ౮. ఉరుక్రమ (ఋషభ), ౯ పృథుచక్రవర్తి, ౧౦. మత్స్యావతార, ౧౧. కూర్మావతార, ౧౨ ధన్వంతరి, ౧౩. మోహిని, ౧౪ నృసింహ, ౧౫. వామన (ఉపేంద్ర), ౧౬. భార్గవ (పరశురామ), ౧౭. వ్యాస, ౧౮. శ్రీరామ, ౧౯. బలరామ, ౨౦. శ్రీకృష్ణ, ౨౧. బుద్ధ,

౪. మన్వంతరావతారములు (పదునాలుగు.)

౧. స్వయంభువ	మన్వంతరమున యజ్ఞావతారము	
౨ స్వారోచి	,,	విభుఅవతారము
3. ఉత్తమ	,,	శక్తిసేనావతారము
౪. తామస	,,	హరిఅవతారము
౫. రైవత	,,	వైకుంఠావతారము
౬. చాక్షుష	,,	అజితావతారము
౭. వైవస్వత	,,	వామనావతారము
౮. సావర్ణిక	,,	సార్వభౌమావతారము
౯. దక్షసావర్ణి	,,	ఋషభావతారము
౧౦. బ్రహ్మసావర్ణి	,,	విష్వక్సేనావతారము
౧౧. ధర్మసావర్ణి	,,	ధర్మసేతుఅవతారము
౧౨. రుద్రసావర్ణి	,,	సుధామావతారము
౧3. దేవసావర్ణి	,,	యోగేశ్వరావతారము
౧౪. ఇంద్రసావర్ణి	,,	బృహద్భానుఅవతారము

[illegible]

[illegible]

[illegible]

౨. తదేకాత్మ [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

(ఇవి [illegible]

౧ [illegible]

వము- [illegible]

[illegible]

[illegible]

చతు[illegible]

బలరామత్వ[illegible] ద్వివిధము ౨ మూర్త్యము- ఇది ఆర్చ మవిగ్రహత్వము

౨ తదేకాత్మ[illegible]విష్ణుప్- (ఇవి ౧. విలాసము, ౨ స్వాం[illegible] ద్వివిధము) ౧ విలాసము- ఇది ఆదిచతుర్వ్యూహము ద్వితీయచతుర్వ్యూహము అని ద్వివిధము చతుర్వ్యూహములు- ౧ వాసుదేవ శే[illegible], శ్రీకృష్ణవ్యూహము, ౨. సంకర్షణ శే[illegible], [illegible]వ్యూహము, 3. ప్రద్యుమ్న శే[illegible] [illegible]వ్యూహము, ౪. అనిరుద్ధవ్యూహము [illegible] వాల్గు విగ్రహములు చెప్పఁబడినవి. (విష్ణుదేవతా విగ్రహములు [illegible]) ౨ స్వాం[illegible]- ఇవి ౧. పురుషత్వము, ౨. గుణము, 3. లీలావతారములు, ౪. మన్వంతరావతారములు, ౫ యుగా[illegible]

[illegible] ౨ [illegible] [illegible]త్వ[illegible]యము, [illegible] మహా[illegible] [illegible]ము 3. [illegible]వతారము ౪. [illegible] [illegible] ౧ [illegible], ౨. యజ్ఞవరాహ, 3. నారద, [illegible]నారాయణ, ౫. కపిల[illegible], [illegible] [illegible] [illegible], [illegible] [illegible]), [illegible], ౧౦. [illegible], [illegible], ౧౧ [illegible]. ౧3 [illegible] ౧౪ [illegible] [illegible] ౧. భార్గవ ([illegible]), ౧౮. [illegible], ౧౯ శ్రీరాము, ౨౦. [illegible], ౨౧. శ్రీకృష్ణ ౨౨ బుద్ధ

౪. మన్వంతరావతారములు ([illegible])

౧	స్వాయంభువమన్వంతరము	[illegible]	యజ్ఞావతారము
౨	స్వారోచి	,,	[illegible]
3	[illegible]	,	[illegible]
౪	తామస	,,	[illegible]వతారము
౫	రైవత	,	[illegible]వతారము
౬	చాక్షుష	,,	[illegible]
౭	వైవస్వత	,,	వామనావతారము
౮	సావర్ణి	,	సార్వభౌమావతారము
౯	దక్షసావర్ణి	,,	[illegible]వతారము
౧౦.	బ్రహ్మసావర్ణి	,,	విష్వక్సేనావతారము
౧౧	ధర్మసావర్ణి	,,	ధర్మసేతుఅవతారము
౧౨.	రుద్రసావర్ణి	,,	సుధామావతారము
౧3.	దేవసావర్ణి	,,	యోగేశ్వరావతారము
౧౪.	ఇంద్రసావర్ణి	,,	బృహద్భానుఅవతారము

[illegible] తెలిదిగ్రములెడవ

చైతన్యము (Sensation)—చైతన్యము నాకను ప్రసిద్ధ ఆంగ్ల పండితుఁడు "Feeling or mental state resulting from the action of external stimulation due

[illegible] విశ్వంభరబాబు ఈయనకుం [illegible]గారాంగుఁడనియుం పేరుకలదు. తండ్రి పేరు జగన్నాథమిశ్రుఁడు. తల్లిపేరు శచీదేవి. సోదరుఁడు విశ్వరూపుఁడు. ఇతఁడు సన్యాసియై